కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహిత
వేదార్థదీపికా సహితము

చతుర్థ కాండము

చతుర్థ సంవుటము

వ్యాఖ్యాన కర్త:

శిరోమణి, భాషాప్రవీణ,

తర్కవ్యాకరణ పూర్వోత్తర మీమాంసావిశారద

శ్రీ రామవరపు కృష్ణమూర్తిశాస్త్రి

ప్రచురణ:

పి హెచ్. వేంకటపతిరాజు, ఐ. ఏ. ఎస్.,

కార్యనిర్వహణాధికారి,

తిరుమల తిరుపతి దేవస్థానములు,

తిరుపతి.

1989

కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహిత

వేదార్థదీపికా సహితము

చతుర్థ కాండము


చతుర్థ సంపుటము

వ్యాఖ్యాన కర్త:

శిరోమణి, భాషాప్రవీణ,

తర్కవ్యాకరణ పూర్వోత్తర మీమాంసావిశారద

శ్రీ రామవరపు కృష్ణమూర్తిశాస్త్రి



ప్రచురణ:

సిహెచ్. వేంకటపతిరాజు, ఐ.ఏ.ఎస్.,

కార్యనిర్వహణాధికారి,

తిరుమల తిరుపతి దేవస్థానములు,

తిరుపతి.

1989

Kṛṣṇa Yajurvedīya Taittirīya Saṁhita
With Telugu Commentary Vedārthadīpika

Edited, Translated and Commented by
Siromani Ramavarapu Krishnamurti Sastry

T. T. D. Religious Publications Series No 346

Frist Edition :

Copies :

Price Rs.

Published by :

Sri Ch. VENKATAPATHI RAJU, I. A. S.,
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati.

Printed at :
Tirumala Tirupati Devasthanams Press, Tirupati.

ముందుమాట

వేదం ఒక ఆప్తవాక్యం. ఆ ఆప్తుడు స్థావర జంగమాత్మకమైన సర్వజగత్తునూ సృష్టించిన పరమేశ్వరుడే. ఆప్తవాక్యం ప్రమాణం అన్నారు శాస్త్రకారులు. ప్రత్యక్షాది ప్రమాణాలవల్ల తెలియని వాటిని కూడా ఆప్తవాక్యం వల్ల తెలుసుకోవచ్చు. స్వర్గం, మోక్షం అనేవి ప్రత్యక్షానుమాన ప్రమాణాలచేత తెలియబడటంలేదు. మానవునకు అవశ్యగమ్యాలైన స్వర్గమోక్షాలనూ, వాటిని పొందుటకై తగిన మార్గాలనూ విస్తృతంగా వివరించింది వేదమే. పరమేశ్వరుని అస్తిత్వాన్ని ప్రబోధించిందీ వెదమే.

వేదము, ఆమ్నాయము, శ్రుతి అను పదాలలోనే ఒక అపూర్వమైన పవిత్రత గోచరిస్తుంది. అందువల్లనే వేద ధర్మ ప్రబోధకమైన భారతానికి ఆమ్నాయ పదాన్ని జోడించి భారతామ్నాయమనీ, భారతం పంచమవేదమనీ వ్యవహరిస్తున్నారు విద్వాంసులు. మనుధర్మ శాస్త్రాదులకు గానీ, మహాపురాణాదులకు గానీ వేదం వినా స్వయం నత్తాక ప్రతిపత్తే లేదు. మహాభారతం లాగా వేదం కూడా అనేకులకు అనేక రీతులుగా అనుభూతిని కలిగిస్తోంది. కావ్యనాటకాలంకారాది సాహిత్యమంతా అందులో నిక్షిప్తమై ఉండటంవల్ల అది ఒక మహాకావ్యం అనిపిస్తుంది. ధర్మశాస్త్రాలలోని సారం అందులో నిగూఢమై ఉండటంచేత, అది ఒక ధర్మశాస్త్రంగా గోచరిస్తుంది. ధర్మాధర్మాలన్నీ సోదాహరణంగానూ, కథారూపంగానూ ప్రతిపాదించటం వల్ల అది ఒక ఇతిహాసమనీ, మహాపురాణమనీ భావన కలుగుతుంది.

గృహస్థుని నుండి ముముక్షువు వరకూ గల వివిధ అంతస్తులవారికీ అవసరాలైన అనేక విషయాలు వేదంలో గుప్తములై ఉన్నాయి. ఈనాడు కొందలు మేధావులకు మాత్రమే అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానానికి కూడా వేదమే ఆలంబన మనటం అతిశయోక్తికానేరదు. ఇప్పుడు మనం ఉపయోగిస్తున్న అత్యంతాధునికాలైన విమానాలే గాక వివిధ యంత్ర పరికరాలకు కూడా ఇదివరకెప్పుడో శ్రీకారం చుట్టారు మన ప్రాచీన భారతీయులు. వేదంలోని ప్రతి అక్షరం, ప్రతి స్వరం మహామహిమోపేతమై ఉంది. ఈ సత్యం వేదంలోని ఇంద్ర త్వష్టల కథను పరిశీలనం చేస్తే స్పష్టమౌతుంది. ఇట్టి విజ్ఞాన ఖనియైన వేదం ప్రాచీన సంస్కృత భాషలో ఉంది. మరి ఆ వేదార్థాన్ని తెలుగులో వెలుగులోనికి తీసుకవస్తే అది ఆంధ్ర ప్రజానీకానికి మహోపకారక మౌతుంది.

ఈ భావనతోనే తిరుమల తిరుపతి దేవస్థానం కీ. శే. నేమాని వేంకట నరసింహశాస్త్రిగారు తెలుగులో పద్య రూపంలో అనువదించిన 'ఋగ్వేదమును' సమూలంగా ప్రచురించి ఆంధ్రులకు అందజేస్తున్నది. మరొకప్రక్క డాక్టరు యస్. బి. రఘునాథాచార్యులవారి సారథ్యంలో అథర్వవేదానువాదం ముద్రణ సాగుతున్నది. ఇక వేద విభాగంలో ద్వితీయ శ్రేణిలో ఉన్న యజుర్వేదాన్ని తెలుగులో వెలుగులోకి తీసుక రావాలనే సంకల్పంతో దేవస్థానం ఇప్పుడు ప్రముఖ విద్వాంసులు, శిరోమణి శ్రీరామవరపు కృష్ణమూర్తిశాస్త్రి గారు తెలుగులో ప్రతిపదార్థ తాత్పర్య మంత్ర వినియోగ విశేషాలతో విపులంగా వ్రాస్తున్న వేదార్థ దీపికా వ్యాఖ్యానంతో కూడ కృష్ణయజుర్వేదాన్ని స్వరసహితంగ వెలువరిస్తున్నది. ఈ ప్రయత్నంలో ఇది చతుర్థ కాండాత్మకమైన చతుర్థ సంపుటం. మిగిలిన సంపుటాలను కూడ అనతికాలంలో ఆంధ్రపాఠక మహాశయులకు అందజేయటానికి అవిరళకృషి చేస్తున్నాము.

వేదవాఙ్మయం ఒక అగాధ క్షీరసాగరం. నిర్విరామ మథనంతో అనర్ఘ రత్నాలను వెలికిదీసి అందించవలసిన పవిత్ర కర్తవ్యం అందరి మీదా వున్నది. ఈ విషయంలో ప్రతి ఒక్కరి సహకారం లభించగలదన్న ఆకాంక్షతో దేవస్థానం ముందుకు సాగుతున్నది. ఆపరం మీది. అనుగ్రహం శ్రీనివాసునిది.

సిహెచ్. వేంకటపతిరాజు, ఐ.ఏ.ఎస్.,
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి
జూలై 26, 1989.

ఓం

అ ము ఖ ము

వేదము భారతీయ సంస్కృతీ వల్లరికి మూలకందము. అది సర్వవిజ్ఞానమునకును ఆకరము. ధర్మాధర్మ నిరూపణము దానికి వరమావధి. అయినను షడంగములకును, షడ్దర్శనములకును, వివిధ కళలకుమ సంబంధించిన వివిధ విషయములు అందు వివరించఁబడినవి. కనుకనే జగద్గురువులగు ఆది శంకరాచార్యులు తాము రచించిన బ్రహ్మసూత్ర భాష్యము నందు శాస్త్రయోనిత్వాధికరణములో ఋగ్యజు స్సామాథర్వ రూపమగు వేదరాశి అనేక విద్యాస్థానోపబృంహిత మనియు, దేవ తిర్యఙ్మనుష్య వర్ణాశ్రమాది ప్రవిభాగ హేతు వనియు, సర్వార్థావద్యోతక మనియు, సర్వజ్ఞ కల్పమనియు ప్రశంసించినారు. ఈ అఖండ వేదరాశిని ఋగ్యజుస్సామాథర్వ భేదముచే నాలుగు వేదములుగా బాదరాయణ మహర్షులు వేఱు చేసి యుండుటచే వారికి వేదవ్యాసులను సార్థక నామ మేర్పడినది. యజుర్వేదము మఱల కృష్ణ శుక్ల భేదముచే రెండుగా విభక్త మైనది. ఋక్కులు యజుస్సులు సంకీర్ణములై (కృష్ణములై) యున్న వేదము కృష్ణయజుర్వేద మనియు, ఆ ఋగ్యజుస్సులు వేఱు వేఱుగా (శుక్లములై) ఉన్నది శుక్ల యజుర్వేద మనియు సంప్రదాయజ్ఞుల నిర్వచనము. ఛందోబద్ధము లైనవి ఋక్కులు. ఛందో నియమము లేనివి యజుస్సులు. స్వర వర్ణానుపూర్వులు యజుస్సులకు ప్రాణములవఁటివి. మంత్రమను పదము ఋగ్యజుస్సులకు సాధారణము. యజుస్సులందలి స్వరము రసవత్తరమై కర్ణపేయముగ నుండును.

వేదము కాలాతీతాదులవలె నిత్యమై యింతకాలము నిలిచి యుండుటకు స్వర వర్ణానుపూర్వులే కారణ మనవచ్చును.

మంత్రో హీనః స్వరతో వర్ణతో వా
మిథ్యాప్రయుక్తో న తదర్థ మాహ।
స వాగ్వజ్రో యజమానం హినస్తి
యథేన్ద్రశత్రుః స్వరతోఽపరాధాత్॥

అని పతంజలి మహర్షి తమ వ్యాకరణ మహాభాష్యమునందు ప్రవచించినారు. అనఁగా మంత్రము నుచ్చరించునపుడు స్వర విపర్యాసము కాని, వర్ణ వివర్యాసము కాని ఉండరాదనియు, విపర్యాసము కలిగినచో ఆ మంత్ర రూపమైన వాక్కు వజ్రాయుధమై విపర్యాసముతో నుచ్చరించిన యజమానుని సంహరించుననియు, ఇంద్రశత్రువైన వృత్రుఁడు తన విరోధియైన ఇంద్రుని సంహరించుటకై హోమము చేయునపుడు షష్ఠీ సమాస స్వర సహితముగ ఉచ్చరించవలసిన "స్యాహేన్ద్రశత్రు ర్వర్ధస్వ" అను మంత్రమును బహువ్రీహి సమాస స్వరయుక్తముగ నుచ్చరించుటచే యజమానుఁడైన వృత్రుడు హతుఁడగుట యిందుకు నిదర్శన మనియు అర్థము. ఈ విషయము నేను రచించిన వేదార్థ దీపికయందు (కాం 2, ప్ర. 5) విపులీకరించఁబడినది.

నాలుగు విధములైన పురుషార్థములలో మోక్ష మనెడి నాల్గవ పురుషార్థము ముఖ్య మైనది. ఆ మోక్షమును సంపాదించుటకు ధర్మాచరణ మావశ్యకము. 'ధర్మాదర్థశ్చ కామశ్చ మోక్షశ్చ పురుషర్షభ' అని వ్యాస భగవానులు చెప్పి యున్నారు. 'చోదనాలక్షణార్థో ధర్మః' అని జైమిని మహర్షి చెప్పియుండెను. ఆ ధర్మము కర్మరూపము. వేదబోధితములైన కర్మల నాచరించు సర్వత కలవారు ఆ కర్మలను యథావిధిగ అనుష్ఠించినచో జగత్తు అన్నపానాది సమృద్ధమై సుభిక్షముగ నుండునని వేదమున పలుతావులందు ప్రతిపాదించఁబడినది. కర్మలను నిష్కామముగ ననుష్ఠించువారు పాప విముక్తులై చిత్తశుద్ధి కలిగి వేదాంత విజ్ఞానమును సంపాదించి అందు కనుగుణముగ ప్రవర్తించి మోక్ష మనెడి తురీయ పురుషార్థమును పొందఁగలుగుదురని ఉపనిషత్తులు చెప్పుచున్నవి. వ్యాస భగవానులు చెప్పిన విధముగ ధర్మమువలననే లౌకికములైన అర్థకామములను, ఆముష్మికమైన మోక్షమును పొందవచ్చును. కనుక వేదమునకుఁ గల ప్రాధాన్యము మహత్తమ మైనది.

రుద్రాధ్యాయము: దాని వైశిష్ట్యము

కృష్ణయజుర్వేదములోని చతుర్థ కాండమున అగ్నిచయన కర్మ ప్రతిపాదిత మగుటచే దానికి అగ్నికాండ మను వ్యవహార మేర్పడినది. అందలి పంచమ ప్రపాఠకమునకు రుద్రాధ్యాయమని, ఆ ప్రపాఠక మంతయు నమశ్శబ్దములతో కూడియుండుటచే దానికి నమకమని లౌకిక వ్యవహారము కూడ కలదు. అగ్నిచయన కర్మకు సంబంధించిన చితియందు ఈ రుద్రాధ్యాయమును పఠించుచు ఈశ్వరుని యొక్క రుద్రమూర్తుల నుద్దేశించి హోమము చేయుట ఇందలి ప్రధానాంశము. ఈశ్వరుని మూర్తులలో అగ్ని ఒక మూర్తి. ఆ మూర్తి ఉగ్రరూపము కలిగియుండును. ఆ ఉగ్రమూర్తిని శాంతింపఁ జేయుటకై ఈ హోమము విధించఁబడినది. "నమో రుద్రేభ్యో యే పృథివ్యాం యేఽన్తరిక్షే యే దివి" అను మంత్రము రుద్రులలో కొందఱు భూమియందును, కొందఱు అంతరిక్షమునందును, మఱికొందఱు దివియందును శత సంఖ్యాకులుగాను, సహస్ర సంఖ్యాకులుగాను ఉందురనియు, వారి కందఱకు అంజలితో కూడిన నమస్కారమనియు ఈ మంత్రము చెప్పుచున్నది. ఈ రుద్రాధ్యాయమునకు జ్ఞాన హేతుత్వము కలదని ఉపనిషత్తులందు చెప్పఁబడినది. ఇది కర్మప్రకరణమున ఉండుటవలన దీనికి కర్మాంగత్వము కూడ కలదని అంగీకరించఁబడినది.

శతరుద్రీయ జపముచే అమృతత్వము లభించునని జాబాలురు (మునులు) వక్కాణించియున్నారు. స్మృత్యాగమ పురాణాదులందు రుద్రాధ్యాయ ప్రశంస బహుముఖముగ చేయఁబడినది. ఆ విషయము రుద్రకల్పమునందు విస్తరముగ అభిహిత మైనది. ప్రపంచమునందలి సర్వపదార్థములు రుద్ర రూపముగా వర్ణింపఁబడినవి. కనుకనే సకలోపనిషత్తుల సార మీ రుద్రాధ్యాయ మనవచ్చును. అందువలన కృష్ణయజుర్వేద సంహితకు నాభిస్థానమైన ఈ పంచమ ప్రపాఠకము సర్వ వేదములకే శిరోభూషణ మనవచ్చును. యాజ్ఞికులు దీనిని యజ్ఞోపయోగి కాండ మనియు, ఉపాసకులు ఉపాసనా కాండ మనియు, తత్త్వజిజ్ఞాసువులు జ్ఞాన కాండ మనియు భావించుచున్నారు. దీనిని బట్టి ఇందలి విషయము ఎంత అమూల్యమో గ్రహింపవచ్చును. "ఇతి వేదా స్త్రయ స్త్రయా" అని అమర నిఘంటువు నందు చెప్పఁబడినవిధముగ ఋగ్యజుస్సామవేదము లకు మూఁడింటికిని త్రయి యని పేరు. ఆ త్రయిలో నిది మధ్యమము. ఈ యజుర్వేద సంహితలోని ఏడు కాండములలో చతుర్థ కాండము మధ్యమము. అందలి యీ పంచమ ప్రపాఠకములో సర్వజన తారకమును, దివ్యమునైన 'నమశ్శివాయ' వంచాక్షరీ మంత్రము కలదు. అట్టి పంచాక్షరీ మంత్రమునకు ఆకర మగుటయే దీని ప్రశస్తికి కారణమని అభిజ్ఞుల అభిప్రాయము.

సృష్టికాలమున మహాదేవుని శరీరము ఘోర మనియు, కార్యరూపమున అది శివత్వము నొందుననియు చెప్పుచుందురు. భక్తులు శతరుద్రాధ్యాయమును పఠించుచు ఘోరాఘోర నామములు గల శివుని శాంతింపఁజేయుచుందురు. "యా తే రుద్ర శివా తనూ రఘోరాఽపాపకాశినీ", 'ఓ రుద్రదేవా! నీ తనువు శివ, అఘోర, మఱియు అపాపకాశిని' - అని రుద్రాధ్యాయములోని యీ మంత్రము చెప్పుచున్నది. అనఁగా అగ్నిరూపుఁడైన రుద్రునకు హింసకమైన శరీరమొకటి, అనుగ్రహించు శరీరము మఱొకటియు కలవు. హింసక మైనది ఘోరము. అనుగ్రహించునది అఘోరము. ఇది హింసించునది కానిది. మఱియు హింసారూప పాపమును (అనిష్టమును) ప్రకాశింపఁజేయునట్టిది. "తయా నస్తనువా శంతమయా గిరిశన్తాభిచాకశీహి" గిరిశంతుఁడవైన ఓ రుద్రదేవా! ఆ శివతమమైన నీ తనువును ప్రకాశింపఁజేసి నన్ను సుఖవంతుని చేయుమని భావము.

ఈ రుద్రాధ్యాయమందు రెండు మొదలు తొమ్మిది వఱకును గల అనువాకములలో భక్తులు మహాదేవుని విశ్వరూపమును ప్రశంసింతురు. అపుడు శివుఁడు సంతృప్తుఁడై శాంతుఁడగును. దశమైకాదశానువాకములలో భక్తులు తమ కభయ మిమ్మని శివుని ప్రార్థింతురు. శివుఁడు చేసిన అద్భుత కృత్యము లెన్నియో కలవు. ఈ రుద్రాధ్యాయమందలి శివ రూప వర్ణనములే శివపురాణమందలి శివకథలుగా పరిణమించెను. ఇందు వర్ణించఁబడిన శివుని విశ్వరూపత్వము, విశ్వవ్యాపకత్వము, విశ్వకారణత్వము మున్నగునవి ఏకేశ్వరత్వ విజ్ఞానమును, క్రమముగ జీవేశ్వరైక్య జ్ఞానమును కలిగించునవియై అద్వైతభావమున కాలవాల మగుచున్నవి.

ఆరణ్యకమునందు పరమేశ్వరుఁడు ఆదిత్య రూపుఁడుగా వర్ణింపఁబడియుండెను. ఈ రుద్రాధ్యాయమునందు కూడ పరమేశ్వరుఁడైన రుద్రుఁడు ఆదిత్య రూపుఁడుగా వర్ణించఁబడుట కనఁబడుచున్నది. "అసౌ యస్తామ్రో అరుణ ఉత బభ్రుఃసుమఙ్గలః। యే చేమాగ్ం రుద్రా అభితో దిక్షు శ్రితాఃసహస్రశోఽవైషాగ్ం హేడ ఈమహే" 'రుద్రుఁడు మండలస్థుఁడైన ఆదిత్య రూపుఁడే. ఆ మండలస్థుఁడైన ఆదిత్యుఁడు ఉదయకాలమునందు అత్యంత రక్తవర్ణము కలిగియుండును. ఉదయానంతరము కొంచెము రక్తవర్ణము కలిగియుండును. తదనంతరము పింగళ వర్ణము (గోరోచనముఁవంటి వర్ణము) కలిగియుండును, ఇంకను ఆ యా కాలములందు ఆ యా వర్ణములు కలిగియుండును. ఈ విధముగ నానావర్ణుఁడగుచు అప్పుడప్పుడు అంధకారాదులను పోఁగొట్టుటచే అత్యంత మంగళ స్వరూపుఁడై యుండును. ఇట్టి ఆదిత్య రూపుఁడే రుద్రుఁడు. మఱియు భూమికి అంతటను ప్రాచ్యాది దిక్కులందు ఉన్నట్టి రశ్మిరూపులైన రుద్రులు అనేక సహస్ర సంఖ్యాకులుగా నున్నారు. ఈ ఆదిత్య రూప రుద్రునియొక్కయు, ఆదిత్య రశ్మి రూప రుద్రులయొక్కయు క్రోధ సదృశమైన తీక్ష్ణత్వమును భక్తి నమస్కారాదులచే నివారించుచున్నాము. అని యీ విధముగ ఆదిత్యుఁడు, ఆదిత్య రశ్మలు కూడ రుద్రరూపులుగ ఇచట వర్ణించఁబడిరి.

రుద్రాధ్యాయమునందు పదునొకండు అనువాకములు కలవు. ప్రథమానువాకమునందు భగవంతుఁడైన రుద్ర దేవునియొక్క ప్రధాన-తనువును గుఱించి బహువిధములుగా ప్రశంస చేయఁబడినది. జగన్నిర్వాహ హేతువులైన ఆ రుద్రదేవుని లీలావిగ్రహములు ఎనిమిది ఆనువాకములచే ప్రశంసించఁబడినవి. అందు ద్వితీయానువాకమున లీలార్థ దేవతా మూర్తి, తృతీయానువాకమున చోరమూర్తి, చతుర్థానువాకమున నానాజాతి మూర్తియు ప్రధానముగ స్తుతి చేయఁబడెను. పంచమానువాకమునుండి నవమానువాకము వఱకుఁగల అయిదు అనువాకములందలి సర్వ యజుస్సులచేత పరమేశ్వరుఁడు సర్వస్వరూపుఁడను విషయమును ప్రతిపాదించుటకై ఒక్కొక్క యజుస్సుచేత స్థావరము, జంగమము అయిన ఒక్కొక్క రూప మభిహిత మైనది. ఒక్కొక్క మంత్రముగా ఆమ్నాత మైనది.

రుద్రుఁడు సాధారణ చోరమూర్తిగాఁగాక చోరులలో గల అవాంతరభేదములు, అనఁగా-వంచకుఁడు, పరివంచకుఁడు, స్తేనుఁడు, స్తాయువు, నిచేరువు, పరిచరుఁడు, అసిమంతుఁడు, నృకావి, ముష్ణంతుఁడు, అసిమంతుడు, నక్తంచరుఁడు, ప్రకృంతుఁడు, ఉష్ణీషి, గిరిచరుఁడు, కులుంచుఁడు, తస్కరుఁడు ఇత్యాది భేదములతో ఒప్పుచున్న చోరుఁడుగాను, చోర నాయకుఁడుగాను వర్ణించఁబడినాఁడు. "నమఃకకుభాయ నిషఙ్గిణే స్తేనానాం పతయే నమో నమో నిషఙ్గిణ ఇషుధిమతే తస్కరాణాం పతయే నమో నమో వఞ్చతే పరివఞ్చతే స్తాయూనాం పతయే నమఃఇత్యాది మంత్ర భాగ మంతయు పైని పేర్కొనఁబడిన విషయమునే తెలియఁజేయుచున్నది. వంచక, పరివంచక, స్తేనాదుల లక్షణములు, లేదా- స్వభావములు రుద్రాధ్యాయమునకు వ్యాఖ్యానమైన వేదార్థదీపికయందు విశదీకరించఁబడినవి. జగత్సృష్టయగు పరమేశ్వరుని రుద్రమూర్తిని చోరమూర్తిగ వర్ణించుట ఆక్షేపణీయము కాదా? దానివలన ఆ మహామహుని మహత్త్వమును కించపఱచుట కాదా? అనవచ్చును. దీనికి సమాధానము వేదార్థదీపికయందు ఆ ప్రకరణమునందే ఈ విధముగ చెప్పఁబడినది.

రుద్రుఁడు లీలచే నటునివలె ఆ యా వేషమును ధరించుచుండును. అతఁడు సర్వజగత్స్వరూపుఁడు కనుక ఎవరు ఎచ్చట ఏ విధముగ సంచరించుచుందురో, అచ్చట ఆ విధముగ రుద్రుఁడు వర్తించుచుండును. కావున రుద్రునకు సర్వస్వరూపత్వము ననుసంధానము చేయుటకు మంత్రములచే ఇట్లు చెప్పఁబడుచుండెను. రుద్రుఁడు స్తేనాదుల శరీరములందు జీవరూపముతోను, ఈశ్వర రూపముతోను రెండు విధములుగ వర్తించుచుండును. అచ్చట జీవరూపము స్తేనాది శబ్దములకు వాచ్యార్థము. ఆ యర్థమే శాస్త్రములందు నిందించఁబడినది. ఇక ఈశ్వర రూపము ఏది కలదో, అది స్తేనాది శబ్దములచే లక్షించే చెప్పఁబడుచున్నది. అనఁగా ఉపలక్షింపఁబడుచున్నది. తదనుసంధానము పాపక్షయ హేతువుగా పరమ పురుషార్థమని లక్ష్యార్థ వివక్షచే మంత్రములందు లౌకిక శబ్దములు ప్రయుక్తము లైనవి. "శాఖాగ్రే చన్ద్రమాఃశాఖాగ్రమున చంద్రుఁడు" అను వాక్యమునందువలె ఉపలక్షక వాచ్యార్థము ద్వారా లక్ష్యార్థమును సామాన్యులు కూడ శీఘ్రగతిని బాగుగ తెలిసికొనుటకు సాధ్య మగును. అందువలన లక్ష్యార్థమే వివక్ష చేయవలసియున్నను, సుఖముగ తెలిసికొనుటకై ముఖ్యార్థ వాచక శబ్దములు ప్రయోక్తవ్యములు.

"నమః పూర్వజాయ చావరజాయ చ నమో మధ్యమాయ చాపగల్భాయ చ నమో జఘన్యాయ చ బుధ్న్యాయ చ నః సోభ్యాయ ప్రతిసర్యాయ చ నమో యామ్యాయ చ క్షేమ్యాయ చ" ఈ యజుస్సులందు శివుడు సృష్ట్యాదియందు (జగదాదియందు) హిరణ్యగర్భ రూపుడుగా పుట్టినవాడు గాను, అవరమైన జగదవసాన కాలమందు సంహరించుటకై కాలాగ్న్యాది దేవ మనుష్య తిర్యగాది రూపమున పుట్టినవాడు గాను అభివర్ణించబడినాడు. మఱియు అతడు సోభ్యుడు గాను, యామ్యుడు గాను, క్షేమ్యుడు గాను వర్ణించబడినాడు. ఉభాభ్యాం పుణ్యపాపాభ్యాం సహ వర్తత ఇతి సోభః. తత్ర భవః సోభ్యః. పుణ్యపాపములతో కూడిన మనుష్య లోకమునందు పుట్టినవాడని యర్థము. కనుకనే "పుణ్యేన పుణ్యం లోకం జయతి ఫాపేన పాప ముభాభ్యామేవ మనుష్య లోకమ్" -'పుణ్యముచే పుణ్యలోకమును, పాపముచే పాప లోకమును, ఆ రెండిటిచే మనుష్యలోకమును పొందునని ఆథర్వణికులు చెప్పుచున్నారు.

శివుడు యామ్యుడు. అనగా- యమలోకమునందు పాపులను శిక్షించునట్టి శిక్షక రూపుడని యర్థము. ఆ విధముగనే క్షేమ్యుడు కూడ. మోక్షమున కర్తుడైన వాని రూపుడుగా వర్ణించబడినాడు. తదనంతర యజుస్సునందు శ్లోక్యుడు గాను, అవసాన్యుడు గాను వర్ణించబడినాడు. శ్లోక్యుడనగా- వైదిక మంత్ర ప్రతిపాద్యుడుగా వేదమంత్రములందు పుట్టినవాడు. అవసాన్యుడనగా వేదాంత ప్రతిపాద్యుడుగా వేదాంతములందు పుట్టినవాడు. శ్లోకాః-వైదిక మన్త్రాః. తత్ప్రతిపాద్యత్వేన తత్ర భవః శ్లోక్యః అని వ్యుత్పత్తి. అవసానమ్-వేదాన్తాః. తత్ప్రతిపాద్యత్వేన తత్ర భవః అవసాన్యః అని వ్యుత్పత్తి. "నమః శివాయ చ శివతరాయ చ" -'రుద్రుడు శివుడుగాను, శివతరుడుగాను ఈ యజుస్సునందు అభిహితుడైనాడు. శివుడనగా స్వయముగ నిష్మల్మషుడని, శివతరుడనగా తన భక్తులను గూడ నిష్కల్మషులనుగ చేయువాడనియు అర్థము. "నమః పార్యాయ చావార్యాయ చ" -'సంసారముయొక్క పరతీరమునందు ముముక్షువులచే ధ్యేయుడుగనుండువాడు (పార్యుడు)గాను, సంసార మధ్యమున కామ్యఫల ప్రదుడుగ ఉండువాడు (అవార్యుడు)గాను ఈశ్వరుడు వర్ణించబడెను.

ఇంకను పరమేశ్వరుడు "నమః ప్రతరణాయ చోత్తరణాయ చ నమ ఆతార్యాయ చాఽఽలాద్యాయ చ నమ శష్ప్యాయ చ ఫేన్యాయ చ నమః సికత్యాయ చ ప్రవాహ్యాయ చ" అని అభివర్ణించబడినాడు. ఈ యజుస్సులు అష్టమానువాకములోనివి. ఈ అష్టమానువాకము 'నమః సోమాయ చ రుద్రాయ చ" తో ప్రారంభమగును. రుద్రాధ్యాయములోని పదునొకండు అనువాకములలోను ఈ అష్టమానువాకమునకు వైదిక కర్మానుష్ఠాన పరులు అధిక ప్రాధాన్యము నిచ్చుచుందురు. మహేశ్వరుడు ప్రకృష్ట మంత్ర జపాది రూపమున పాప తరణ హేతువుగాను, తత్త్వజ్ఞాన రూపమున సర్వ సంసారమునుండి ఉద్ధరించుటలో హేతువుగాను, కామ్యఫల ప్రదుడుగాను వర్ణించబడినాడు. "తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి" అను శ్రుతి చెప్పిన విధముగ కామ్యఫలప్రదుడుగానే గాక, తత్ఫల భోక్తగా కూడ వర్ణించబడినాడు.

అంతియ కాక మహేశుడు శష్ప్యుడుగాను, ఫేన్యుడుగాను, సికత్యుడుగాను, ప్రవాహ్యుడు గాను వర్ణించబడినాడు. ఏ పురుషుడు శ్రద్ధ గలవాడగుచు స్నానాదికమునం దాసక్తి కలవాడై నిరంతరము గంగాతీరమునందు వర్తించుచుండునో, తద్రూపుడైన ఈశ్వరుడని శష్ప్య ఫేన్య సికత్య ప్రవాహ్య శబ్దముల తాత్పర్యము. ఈ అనువాకమునందే మఱియొక చోట రుద్రుడు హంత గాను, హనీయసుడు గాను వర్ణించబడినాడు. లోకమునందు ఎవడు ఎచ్చట విరోధిని చంపుచున్నాడో, అచ్చట అతని రూపమున ఈ రుద్రుడే హంత యట! కనుకనే "మయైవైతే నిహతాః పూర్వమేవ నిమిత్త మాత్రం భవ సవ్యసాచిన్"-'ఓ సవ్యసాచీ! వీరందఱు పూర్వమే నాచే చంపబడిరి. నీవు నిమిత్తమాత్రముగ నుండుము' అని ఈశ్వరుడు (శ్రీకృష్ణభగవానుడు) అర్జునితో అనెను. ఈ విధముగ పరమ వేదాంతములైన గీత, బ్రహ్మ సూత్రములు, పరోపనిషత్తులు ప్రబోధించిన వేదాంత సారమంతయు ఈ రుద్రాధ్యాయమునందు నిక్షిప్తమై యుండుటచే దీని కింతటి ప్రాధాన్యము, ప్రాచుర్యము ప్రాప్తించినవి. ఇందువలననే నమక చమకములకు కలసి రుద్రోపనిషత్తు అను పేరు ప్రసిద్ధమైనది.

చతుర్థకాండమునందు అగ్నిచయన కర్మకు సంబంధించిన మంత్రము లామ్నాతము లగుటచే కర్మకాండ మనబడుచున్నను ఈ కాండమునందలి పంచమ ప్రపాఠకమునందు (రుద్రాధ్యాయమునందు) పలె షష్ఠ ప్రపాఠకమునందు

కూడ సకలోపనిషత్సారమైన వేదాంతము అనేక సన్నివేశములందు ప్రవచించఁబడుట విశేషము. షష్ఠ ప్రపాఠకమునందలి ద్వితీయానువాకమున "య ఇమా విశ్వా భువనాని జుహ్వదృషిర్హోతా నిషసాదా పితా నః। స ఆశిషా ద్రవిణ మిచ్ఛమానః పరమచ్ఛదో వర ఆ వివేశ" అను మంత్రము వేదాంత ప్రబోధమున కొక ఉదాహరణము.

పరమేశ్వరుఁడు ప్రళయ కాలమునందు ఈ పృథివ్యాది లోకముల నన్నింటిని ఆహుతి నగ్నియం దుంచిన విధముగ తనయందు సంహరించుచు (లయింపఁజేయుచు) అతీంద్రియ ద్రష్టగాను, సర్వజ్ఞుఁడు గాను, సంసార హోమకర్త గాను, మాకు తండ్రిగాను స్వయముగ నుండెను. ప్రళయకాలము రాఁగానే పరమేశ్వరుడు సర్వ లోకములను సంహరించి మనకుకూడ సంహర్తయు, మఱల సృష్టయు నగుచు స్వయముగ ఒక్కఁడుగా నుండెనని పైమంత్రము చెప్పుచున్నది. ఈ విషయమునే సర్వోపనిషత్తులు "ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీన్నాన్యత్కించన మిషత్సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్" అని చెప్పుచున్నవి. అటువంటి పరమేశ్వరుడు "బహు స్యాం ప్రజాయేయేతి"-'మఱల సృష్టించవలెననెడి' ఇచ్ఛచే ధనోపలక్షితమైన జగద్భోగము నపేక్షించినవాఁడై తనదియేయైన పరమార్థ రూపము నావరించుచు తాను సృష్టించిన శరీరమునొక్క మధ్యమున గల హృదయ పుండరీకమునందు జీవరూపమున ప్రవేశించెనని పైమంత్రమునొక్క ఉత్తర భాగము చెప్పుచున్నది. ఈ విషయ మంతయు ఉపనిషత్తునందు - "సోఽకామయత। బహు స్యాం ప్రజాయేయేతి। స తపోఽతప్యత। ఈ విధముగ సకలోపనిషత్సార మంతయు ప్రబోధిత మగుటచే ఈ చతుర్థకాండమునకు ఒక వైశిష్ట్య మేర్పడినది.

మఱియొక ఉదాహరణము:- "న తం విదాథ య ఇదం జజానాన్యద్యుష్మాక మన్తరం బభూవ। నీహారేణ ప్రావృతా జల్ప్యా చాసుతృప ఉక్థశాస శ్చరన్తి," ఓ జీవులారా! మీరు ఈ విశ్వమును సృష్టించిన విశ్వకర్మను (పరమేశ్వరుని) తెలిసికొనలేరు. 'నేను దేవదత్తుఁడను, నేను యజ్ఞదత్తుఁడను' అని యీ విధముగ మనము అందఱము కూడ ఆత్మయైన విశ్వకర్మను తెలిసికొనుచున్నామని చెప్పునట్టిది అసత్యము. అహంప్రత్యయ గమ్యమైన జీవరూపము విశ్వకర్మయైన పరమేశ్వరునిది కాదు. మఱిమనఁగా- మీకు అహంప్రత్యయ గమ్యుఁడైన జీవునికంటె అతిరిక్తము, సర్వ వేదాంత వేద్యమునైన ఈశ్వర తత్త్వము కలదు. అయినను జీవరూపమువలె ఎందుకు తెలిసికొనలేము? అని అడిగినచో సమాధానమును వినుఁడు-

నీహార సదృశమైన అజ్ఞానముచే ఆవరింపఁబడినవాఁడై ఈశ్వర తత్త్వమును తెలిసికొనలేకున్నాఁడు. నీహారము సృష్టికి ఆవరకముగా ఉన్నది. కనుక అది కేవలము అసత్తు కాదు. కాష్ఠ పాషాణాది రూపాంతరముతో బాగుగ బంధించుటకు యోగ్యము కాదు కనుక అది సత్తును కాదు. ఈ విధముగనే అజ్ఞానము కూడ ఈశ్వర తత్త్వమునకు ఆవరకముగ ఉన్నది. కనుక అత్యంతము అసత్తు కాదు. బాధమాత్ర నివర్త్యము కనుక, అది కేవలము సత్తు కూడ కాదు. ఇటువంటి అనిర్వచనీయమైన అజ్ఞానముచే జీవులైన మిరందఱు బాగుగ ఆవరించఁబడియున్నారు. కాని 'నేను దేవదత్తుఁడను. ఈ క్షేత్రము నాది' అని యీ విధముగ అసత్యమును పలుకుచున్నారు. మఱియు ఏదో ఒక విధముగ ప్రాణములను పోషించుకొని ఆ మాత్రముచే తృప్తి పఁగుచున్నారు. కాని పరమేశ్వర తత్త్వమును తెలిసికొనుటకై ప్రవర్తించుట లేదు. అందువలన అజ్ఞాన మిథ్యాజ్ఞాన పరాధీనులైన మీకు తత్త్వజ్ఞానము లేదని ఈ మంత్రము ప్రబోధించుచున్నది. ఈ విధముగ సకలోపనిషత్సార మంతయు ప్రబోధిత మగుటచే ఈ చతుర్థకాండమునకు ఒక వైశిష్ట్య మేర్పడినది.

శ్రీయఃపతియగు శ్రీనివాసుని యనుగ్రహముచే యజుర్వేద ప్రాజెక్టును నెలకొల్పి అనితర సాధ్యమైన ఈ యజుర్వేద ముద్రణాది భారమును శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానము నిర్వహించుటకై ఆమోదింపఁజేసిన, ఆస్తిక శిరోమణులు, ఆర్షవాఙ్మయమునందు అత్యంతాదరాభిమానులు, అప్పటి టి. టి. డి. కార్యనిర్వహణాధికారులును అయిన శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్, ఐ.ఏ.యస్., గారికిని, ఈ ప్రణాళికను నిరాతంకముగ కొనసాగించుము అనతికాలములోనే ఈ యజుర్వేద చతుర్థ సంపుటము నావిర్భవింపఁజేసిన శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానముల కార్యనిర్వహణాధికారులు శ్రీ సిహెచ్. వేంకటపతి రాజు, ఐ.ఏ.యస్., గారికిని నా నమోవాక శతంబులు. నన్ను దేవస్థానమువారికి పరిచితుని చేసి తాము కూడ ఈ వేదార్థ రచనా వ్యాసంగమున భాగస్వామ్యమును వహించి ఈ కార్యక్రమము అవిచ్ఛిన్నముగ కొనసాగుటకు కారణభూతులును, ఇప్పుడు కీర్తిశేషులును అయిన కళాప్రపూర్ణ, డాక్టర్. శ్రీ దివాకర్ల వేంకటావధాని, యం.ఏ.,పిహెచ్.డి. గారికి కృతజ్ఞతా పూర్వకములైన సంస్మృతులు. (కీ. శే. వేంకటావధానిగారు వేదార్థ రచనా వ్యాసంగమున భాగస్వామ్యము వహించి ద్వితీయ సంపుటములో (II Volume) మూఁడు ప్రపాఠకములను మాత్రమే వ్యాఖ్యానించి 1986 అక్టోబరులో దివంగతులైనారని తెలుపు

టకు విచారించుచున్నాను. అనఁగా మొత్తము 82 ప్రపాఠకములలోను మూఁడు ప్రపాఠకములు మాత్రమే (211 పేజీలు.(వ్రాసి బహుకార్య వ్యాపృతు లగుటచేతను అనారోగ్య కారణము చేతను ఆ పైని వ్రాయుటకవకాశము లేక అంతటితో ముగించి నారు. ఆ మాత్రమే వ్రాసినట్లు 1988 జనవరి 28వ తేదిని తాము దేవస్థానముల వారికి ఒక లేఖ వ్రాసి యిచ్చినారు.)

ఈ కార్యక్రమము ఆచరణ సాధ్య మగుటలో అనవరతము నిర్విరామముగ కృషి చేసి అనేక విధముల ప్రోత్సాహము నిచ్చి ఈ వేదార్థము వెలుఁగులోకి వచ్చుటకు కారణ భూతులైన డాక్టర్. శ్రీ రావుల సూర్యనారాయణమూర్తి, యమ్.ఏ., బి.ఇడి., డి. లిట్., టి. టి. డి. ప్రజాసంబంధ శాఖాధికారి గారికిని, ఈ వేదార్థ ముద్రణాదికమును వటుతరముగ వర్యవేక్షించుచు నాకు అనేక విధముల సహకారము నందఁజేసిన సప్తగిరి సంపాదకులు శ్రీ కె. సుబ్బారావు, యమ్.ఏ.గారికిని కృతజ్ఞతా పూర్వక నమస్సులు. ముద్రణములోని లోపములను సరిచేయుటలోను ఇతరములైన ముద్రణపు కార్యములలోను నాకు బహుముఖముగ సలహాల నొసంగుచు నా కార్యభారమును తాము కొంత వహించుచు సహాయపడిన విద్వాన్ శ్రీ ముది వర్తి కొండమాచార్యులు గారికి నా హార్దములైన అభివందనములు. ఈ యజుర్వేదార్థ ముద్రణమునకు ఒక ప్రత్యేకతను సంతరింపఁజేసి, ఈ యజుర్వేదార్థ ప్రథమ ద్వితీయ తృతీయ సంపుటములవలె ఈ చతుర్థ సంపుటమును కూడ సర్వాంగ సుందరముగ రూపొందించిన శ్రీ యమ్. విజయకుమార్ రెడ్డి, టి. టి. డి. ప్రెస్, మేనేజరు గారికి కృతజ్ఞతా పూర్వక సాధు వాదములు. వారి సిబ్బందికి ఆశీఃపూర్వకములైన నా శుభాకాంక్షలు.

తిరుపతి,
21-6-1989

శిరోమణి, భాషాప్రవీణ,
తర్క వ్యాకరణ పూర్వోత్తర మీమాంసా విశారద
రామవరపు కృష్ణమూర్తిశాస్త్రి

— పారిభాషిక పదార్థ సంగ్రహము —

పదము	అర్థము
అగ్ని	: త్రవ్యటకై ఉపయోగించు వదను కల కాష్ఠవిశేషము.
బాహువు	: మనికట్టువఱకుఁ గల భాగము.
హస్తము	: అంగుళులతోఁ గూడిన మిగిలిన భాగము.
ప్రాదేశము	: చూపుడువ్రేలిని బొట్టనవ్రేలిని చాఁచి వట్టిన కొలత.
అరత్ని	: చిటికెనవ్రేలు చాఁచిన పిడికూర.
వ్యామము	: బార.
ఉఖ	: మట్టితో నిర్మించఁబడు పాత్రవిశేషము.
అర్మకపోలము	: కనుఱెప్పయొక్క రోమము.
రాస్న	: భాండమునొక్క కంఠమునందలి రశనవంటి గీత.
శకృత్తు	: మలము.
అవటము	: గార్హపత్యాగ్నికి అగ్రభాగమునఁ గల గుంట.
భేదము	: ఒక వస్తువు సంపూర్ణముగ రెండుగా చీలుట.
స్ఫుటనము	: ఒకవస్తువుయొక్క లేశము మాత్రము వేఱగుట.
కవ్యము	: 'స్వధా' అని ఉచ్చరించుచు పితృదేవతల కీయఁదగిన అన్నము.
హవ్యము	: 'స్వాహా' అని ఉచ్చరించుచు దేవతల కీయఁదగిన అన్నము.
ఉక్థములు	: స్తోత్రవాచకమైన మంత్రవిశేషములు.
స్తేనులు	: గూఢముగ సంచరించు చోరులు.
తస్కరులు	: వెలువల స్పష్టముగ సంచరించు చోరులు.
ప్రకటులు	: అరణ్యమున మార్గమధ్యమునందు ప్రత్యక్షముగనే బాటసారుల వస్తువుల నపహరించి పారిపోవు చోరులు.
అతిప్రకటులు	: ప్రకటచోరులకంటెను నిర్భయముగ గ్రామములందే చౌర్యము చేయువారు.
జంభ్యములు	: దంష్ట్రలకు ముందుభాగమున ఉండి వెలుపలకు కనఁబడునట్టి సాధారణ దంతములు.
దంష్ట్రలు	: దంతవక్త్ర మధ్యమందు పోకచెక్కలను కూడ నమలుటకు సమర్థమైన పదను కల దంతవిశేషములు.
అరాతి	: దానము చేయవలసిన ధనము లభించియు ఆ లభించిన ధనమును దానము చేయనివాఁడు.
ద్వేషి	: కార్యవిఘాతము చేయువాఁడు.

నిందకుఁడు	:	వాగ్దౌర్జన్యము మాత్రము చేయువాఁడు. అనఁగా— దూషించువాఁడు.
శిక్యపాశము	:	ఉట్టిత్రాడువంటిది.
ద్రోణి	:	ఎద్దులు నీరు త్రాగుటకై ఉపయోగించు దొన్నె.
యుగము	:	బండి మొదలగువాని కాఁడి.
కీనాశులు	:	కర్షకులు.
వ్యూహము	:	ప్రోఁగు.
జ్యోతిస్సు	:	బాహ్యప్రభ.
వర్చస్సు	:	శరీరగత కాంతి.
ఉపచారము	:	ఒకదానియందుండు ధర్మమును మఱియొకదానియందు ఆరోపించుట.
సలిలము	:	తనయందు పడినవస్తువును లీనమగునట్లు చేసికొను బహుళ జలము.
సర్ణికము	:	ప్రవాహ రూపమున ప్రవించు స్వభావము కల జలము.
సతీకము	:	ప్రవాహమునందే సద్భావమునొందిన జలవిశేషము.
స్పృకాపులు	:	వజ్రముచే స్వశరీరమును రక్షించుకొనువారు.
స్తాయువులు	:	తమవారుగా ఉండి రాత్రి కాని, పగలు కాని ఇతరులకు తెలియకుండ ద్రవ్యము నపహరించువారు.
నిచేరువు	:	తన యజమానుని గృహమునందు ఎప్పుడు అపహరించఁగలనా? అను బుద్ధితో నిరంతరము సంచరించు శీలము కలవాఁడు.
అరణ్యులు	:	బాటసారులను బాధించి వారి ద్రవ్యము నపహరించుటకై అరణ్యమున వర్తించువారు.
జిఘాంసంతులు	:	ప్రాణులను చంప నిశ్చయించుకొనట్టి చోరులు.
మృష్టంతులు	:	వ్యవసాయము చేయుచు తమ యజమానుని ధాన్యముల నపహరించు చోరులు.
నక్తంచరులు	:	రాత్రులందు వీథులలో తిరుగుచు వీథులలో పోవుచున్న ప్రాణులను బాధించునట్టి చోరులు.
ఉష్ణీషి	:	తలపాగను ధరించువాఁడని సామాన్యార్థము గ్రామవాసియైన జనునివలె తల పాగను తలకు చుట్టుకొని గ్రామప్రజలలో ప్రవేశించి ఉంటున్న చోరుఁడని విశేషార్థము.
గిరిచరులు	:	కొండపైని కట్టెలను సంపాదించుకొనువారి వస్త్రాదికము నపహరించు చోరులని విశేషార్థము. కొండపైని తిరుగువారని సామాన్యార్థము.
పుంజిష్టులు	:	పక్షుల గుంపులను చంపువారు.
నిషాదులు	:	మత్స్యములను చంపువారు. (మత్స్యఘాతినో నిషాదాః. పక్షిపుఞ్జానాం ఘాతకాః పుఞ్జిష్టాః అని విద్యారణ్యము)
సూర్మి	:	మండుచున్న ఇనుప ప్రతిమ.
సప్త సమిధలు	:	అశ్వత్థము, ఉదుంబరము, పలాశము, శమి, వికంకతము, అశనిహతవృక్షము, పుష్కరపర్ణము— ఇవి అగ్నియందు వేల్చఁబడు సమిధలు.

సప్తజిహ్వాలు : కాలి, కరాలి, మనోజవ, సులోహిత, సుధూమ్రవర్ణ, స్ఫులింగిని, విశ్వరుచి– ఇవి అగ్నికిఁ గల జిహ్వాలు.

సప్త మంత్రములు : సమిత్సంపాదనార్థములైన "అశ్వో రూవం కృత్వా యదశ్వత్థేఽతిష్ఠ"ఃఇత్యాది మంత్రములు.

సవధామములు : ఆహవనీయము, గార్హపత్యము, దక్షిణాగ్ని, సభ్యము, అవసథ్యము, ప్రాజాపత్యము, ఆగ్నీధ్రీయము అను స్థానములు సోమయాగమునందు వహ్నిధారకములు.

మరుద్గణములు : 1 ఈదృజ్, అన్యాదృజ్, ఏతాదృజ్, ప్రతిదృజ్, మితఃసంమతఃసంభరాఃఇది ప్రథమ మరుద్గణము.

2 శుక్రజ్యోతిఃచిత్రజ్యోతిఃసత్యజ్యోతిఃజ్యోతిష్మాన్సత్యఃశ్రుతపాఃఅత్యంహాఃఇది ద్వితీయ మరుద్గణము.

3 శ్రుతజిత్సత్యజిత్సేనజిత్సుషేణఃఅస్యమిత్రఃదూరేఅమిత్రఃఇది మూఁడవ మరుద్గణము.

4 శ్రుతఃసత్యఃధ్రువఃధరుణఃధర్తావిధర్తావిధారయఃఇది చతుర్థ మరుద్గణము.

5 ఈదృక్షాసఃఏతాదృక్షాసఃసదృక్షాసఃప్రతిసదృక్షాసఃఇది పంచమ మరుద్గణము.

హస్తఘ్నము : ధానుష్కులు హస్తరక్షణము నిమిత్తము తమ ఎడమచేతికి ధరించు ఒక విధమైన చర్మవిశేషము.

చతుర్థ కాండము

విషయసూచిక


విషయము	పుట
ప్రథమ ప్రపాఠకము	
1. అభ్యాదానాభిధానము	— 1
2. మృదాక్రాంత్యభిధానము	— 9
3. ఖననాభిధానము	— 17
4. మృదాహరణాభిధానము	— 21
5. ఉఖా నిర్మాణాభిధానము	— 27
6. ఉఖా సంస్కారాభిధానము	— 33
7. పంచ పశ్వంగభూత సామిధేన్యభిధానము	— 37
8. ఆప్రీనామక ప్రయాజ యాజ్యాభిధానము	— 41
9. అగ్న్యుత్పాదనాభిధానము	— 49
10. అగ్ని ధారణాభిధానము	— 55
11. యాజ్యా పురోనువాక్యలు	— 61
ద్వితీయ ప్రపాఠకము	
1. ఉఖాగ్ని స్థాపనము	— 67
2. అగ్న్యుపస్థానము	— 73
3. చయనార్థ దేవయజన పరిగ్రహము	— 79
4. గార్హపత్య చయనాభిధానము	— 84
5. ఆహవనీయ చయనార్థ భూకర్షణము	— 89
6. ఆహవనీయ చయనార్థౌషధివాపాభిధానము	— 97
7. ఆహవనీయ చయనార్థ లోష్టక్షేపము	— 103
8. రుక్మాద్యుపధానాభిధానము	— 111
9. ఇష్టకోపధానము	— 116
10. పురుష శీర్షాద్యుపధానము	— 123
11. యాజ్యానువాక్యాభిధానము	— 129
తృతీయ ప్రపాఠకము	
1. అపాస్యేష్టకాభిధానము	— 133
2. ప్రౌఢభృదిష్టకాభిధానము	— 135
3. అపానభృదిష్టకాభిధానము	— 141
4. అశ్విన్యాదీష్టకాభిధానము	— 145
5. వయస్యాఖ్యేష్టకాభిధానము	— 149
6. స్వయమాతృణ్ణాదీష్టకాభిధానము	— 151
7. బృహతీష్టకాభిధానము	— 154
8. అక్షణ్వయాస్తోమియేష్టకాభిధానము	— 156
9. సృష్టిష్టకాభిధానము	— 161
10. వ్యష్టినానాకేష్టకాభిధానము	— 165
11. అనపత్యాదీష్టకాభిధానము	— 172
12. యాజ్యానువాక్యాభిధానము	— 175
చతుర్థ ప్రపాఠకము	
1. పంచమ చితిశేష స్తోమభాగాభిధానము	— 187
2. నాకసదిష్టకాభిధానము	— 191
3. చోడాఖ్యేష్టకాభిధానము	— 193
4. ఛందోభిధేష్టకాభిధానము	— 198
5. సయుజాదీష్టకాభిధానము	— 208
6. విశ్వజ్యోతిరాదీష్టకాభిధానము	— 211
7. భూయస్కృదాదీష్టకాభిధానము	— 215
8. ఇంద్రతన్వాఖ్యేష్టకాభిధానము	— 218
9. యజ్ఞతన్వాఖ్యేష్టకాభిధానము	— 220
10. నక్షత్రేష్టకాభిధానము	— 223
11. ఋతవ్యాఖ్యేష్టకాభిధానము	— 227
12. యాజ్యాపురోనువాక్యాభిధానము	— 231
పంచమ ప్రపాఠకము	
1. చిత్యగ్ని హోమోక్తి	— 239
షష్ఠ ప్రపాఠకము	
1. పరిషేచన వికర్షణాద్యభిధానము	— 281
2. సూక్తములచే హోమాద్యభిధానము	— 289
3. అగ్నిప్రణయనాభిధానము	— 297
4. అప్రతిరథ సూక్తాభిధానము	— 303

	విషయము	పుట
5.	అగ్నిస్థాపనాభిధానము	— 310
6.	రథసజ్జీకరణాభిధానము	— 317
7.	హోమాభిధానము	— 327
8.	అశ్వస్తోమీయ మంత్రములు	— 333

పంచమ ప్రపాఠకము

1.	వసుధారాద్యభిధానము	— 344
2.	వాజప్రసవీయ హోమాభిధానము	— 364
3.	అగ్నియోగాభిధానము	— 369
4.	విహవ్యాభ్యేష్టకాభిధానము	— 375
5.	అశ్వమేధసంబంధి యాజ్యానువాక్యలు	— 382
6.	చతుర్థకాండ గత విషయ సమీక్ష	— 388

అంకితము



ఓమ్

తద్రుద్రాయ ప్రచేతసే మీఢుష్టమాయ తవ్యసే। వోచేమ శంతమగ్ం
హృదే। సర్వ్యేహ్యష రుద్రస్తస్మై రుద్రాయ నమో అస్తు।
ఓం శాన్తిః శాన్తిః శాన్తిః॥

శ్రియఃపతిః స్వికరోతు శ్రేయోదాం బహుళార్థకామ్।
వేదార్థదీపికాం వ్యాఖ్యాం తురీయాం బృహతీమిమామ్॥

సీ. ఘనసార కస్తూరికా పుంద్రకమువాని డంబైన మణి కిరీటంబువాని
చెప్ప చోద్యంబైన గొవ్వపొమ్ములవాని కనకాంబరము మేనఁగట్టువాని
పద్మావతీ ప్రాణవల్లభుండగువాని నమృత స్వరూపుడై యలరువాని
ఈరేడు జగముల కేలిక యగువాని నజముఖాదులకు దిక్కైనవాని

గీ. ఏడు కొండలవాని మమ్మేలువాని శ్రీనివాసుని గొలిచి యీచిన్ని పొత్త
మప్పనముసేతు వేదవేదాంత వేద్య దనమ ముక్తి ప్రదాయకుఁ డతఁడుగానఁ.

రామవరపు కృష్ణమూర్తిశాస్త్రి

శ్రీః

అథ చతుర్థం కాణ్డమ్।

తత్ర ప్రథమప్రపాఠకే ప్రథమోఽనువాకః

హరిః ఓమ్

మూలము: [1]యుఞ్జానః ప్రథమం మనస్తత్త్వాయ సవితా ధియః। అగ్నిం జ్యోతిర్నిచాయ్య పృథివ్యా అధ్యాభరత్। [2]యుక్ష్వాయ మనసా దేవాన్త్సువర్యతో ధియా దివమ్। బృహజ్జ్యోతిః కరిష్యతః సవితా ప్రసువాతి తాన్। [3]యుక్తేన మనసా వయం దేవస్య సవితుః సవే। సువర్గేయాయ శక్త్యై। [4]యుఞ్జతే మన ఉత యుఞ్జతే ధియో విప్రా విప్రస్య బృహతో విపశ్చితః। వి హోత్రా దధే వయునావిదేక ఇన్ (ఇ)మహీ దేవస్య సవితుః పరిష్టుతిః। [5]యుజే వాం బ్రహ్మ పూర్వ్యం నమోభిర్వి శ్లోకా యన్తి పథ్యేవ సూరాయ। శృణ్వన్తి విశ్వే అమృతస్య పుత్రా ఆ యే ధామాని దివ్యాని తస్థుః। [6]యస్య ప్రయాణ మన్వన్య ఇద్యయుర్దేవా దేవస్య మహిమాన మర్చతః యః పార్థివాని వి మమే స ఏతశో రజాగ్ంసి దేవః సవితా మహిత్వనా। [7]దేవ సవితః ప్ర సువ యజ్ఞం ప్ర సువ (అ)యజ్ఞపతిం భగాయ దివ్యో గన్ధర్వః। కేతపూః కేతం నః పునాతు వాచస్పతి ర్వాచమద్య స్వదాతి నః [8]ఇమం నో దేవ సవితర్యజ్ఞం ప్ర సువ దేవాయువగ్ం సఖివిదగ్ం సత్రాజితం ధనజితగ్ం సువర్జితమ్। [9]ఋచా స్తోమగ్ం సమర్ధయ గాయత్రేణ రథం

తరమ్। బృహద్గాయత్రవర్తని। [10]దేవస్య త్వా సవితుః ప్రసవేఽశ్వినోర్బాహుభ్యాం పూష్ణో హస్తాభ్యాం గాయత్రేణ ఛన్దసాఽఽదదే ఒజ్గిరస్వ దభ్రిరసి నారిః (౩)అసి పృథివ్యాః సదస్థా దగ్నిం పురీష్య మజ్గిరస్వదా భర త్రైష్టుభేన త్వా ఛన్దసా ఽఽదదే ఒజ్గిరస్వ [11]దృభ్రిరసి నారిరసి త్వయా వయగ్ం సధస్థ ఆఒగ్నిగ్ం శకేమ ఖనితుం పురీష్యం జాగతేన త్వా ఛన్దసాఽఽదదే ఒజ్గిరస్వ [12]ద్ధస్త ఆధాయ సవితా బిభ్రదభ్రిగ్ం హిరణ్యయీమ్। తయా జ్యోతి రజస్రమిదగ్నిం ఖాత్వీ న ఆ భరాఽఽనుష్టుభేన త్వా ఛన్దసాఽఽదదే ఒజ్గిరస్వత్ ॥౪॥

(ఇద్యజ్ఞం ప్ర సువ నారిరానుష్టుభేన త్వా ఛన్దసా త్రీణి చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే ప్రథమప్రపాఠకే ప్రథమోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారికః తృతీయ కాండమునందు సోమశేషము తఱుగా వర్ణించఁబడినది. ఈ చతుర్థ కాండమునందు అగ్నిచయనమునకు అంగములైన మంత్రములు పాఠము చెప్పఁబడుచున్నది. అవాంతర విశేషములు వినియోగమునందు చూపఁబడుము. అగ్ని కాండ మనెడి ఈ చతుర్థ కాండము ఏడు ప్రపాఠకములతో కూడియున్నది. ఉఖాసంభరణమునకు సంబంధించిన మంత్రములు ఈ ప్రథమ ప్రపాఠకమునం దామ్నాతము లైనవి. ఈ ప్రథమ ప్రపాఠకమునందు పదునొకండు అనువాకములు కలవు. ఈ పదునొకండు అనువాకములందు వరుసగా అభ్యాదానము మృదాక్రాంతి ఖననము హరణము ఉఖానిర్మాణము సంస్కారము సామిధేనులు ఆప్రీనామక ప్రయాజయాజ్యలు అగ్న్యుత్పాదనము అగ్నిధారణము యాజ్యానువాక్యలు చెప్పఁబడినవి. (ఇది భాష్యకారోపోద్ఘాతము.) 'అభ్యాదాన ప్రతిపాదకమైన ఈ ప్రథమానువాకమునందు ప్రథమమున హోమ మంత్రములు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: సవితా=ప్రేరకుఁడైన పరమేశ్వరుఁడు, ప్రథమమ్=ప్రథమమున, మనః=మనస్సును, యుఞ్జానః=అగ్ని చయన విషయమున లగ్నము చేయుచున్న వాఁడై, ధియః=ఇష్టకాది విషయములైన జ్ఞానములను, తత్త్వాయ=విస్తరింపఁజేసి, అగ్నిమ్=చీయమానమైన అగ్నిని, జ్యోతిః=ఫలసహితములైన కర్మలను ప్రకాశింపఁజేయు సాధనముగా, నిచాయ్య=నిశ్చయించి, పృథివ్యాః అధి=భూమియొక్క ఉపరిభాగమువందు, అభరత్=తీసికొనివచ్చెను.

తాత్పర్యము: ప్రేరకుఁడైన వరమేశ్వరుఁడు ప్రథమమున తన మనస్సును అగ్నిచయన విషయమున లగ్నము చేసి, అగ్నిచయనమున కంగములైన ఇష్టకల విషయ జ్ఞానమును విస్తరింపఁజేసి, అనంతరము అగ్నిచయనము నందు చీయమానాగ్నిని ఫలసహిత కర్మలను ప్రకాశింపఁజేయు సాధనముగ నిశ్చయించి, ఆ యగ్నిని ఈ భూమిమీఁదకు తెచ్చెను. అనంతరము ఆ అగ్నిని ఉఖాలక్షణ పృథివియందు స్థాపించుటకు, ఉఖానిర్మాణమునకు ముందు ఈ హోమమును చేయుచున్నానని భావము. హోమ సాధనమైన జుహువునందు ఎనిమిది మారులు ఆజ్యమును గ్రహించి "యుఞ్జానః ప్రథమం మనః" అను యజుస్సుచేతను. "తత్త్వాయ సవితా ధియః" ఇత్యాదులైన ఎనిమిది ఋక్కులచేతను హోమము చేయవలెను. "తత్త్వాయ....అధ్యాఽభరత్" అనునది గాయత్రీ చ్ఛందస్కమైన ఋక్కు. "యుఞ్జానః ప్రథమం మనః" అనునది మాత్రము యజుస్సు. "తత్త్వాయ" ఇత్యాదికము ప్రథమ ఋక్కు.

2. అర్థము: సవితా=ప్రేరకుఁడైన వరమేశ్వరుఁడు, సువర్యతః=స్వర్గప్రాప్తికై ఉద్యతములును, బృహత్ జ్యోతిః=ప్రౌఢమైన చీయమానాగ్నిని, ధియా=తత్తదిష్టకాది విషయకమైన బుద్ధిచే (ప్రజ్ఞచే), దివం కరిష్యతః=ప్రకాశించుచున్నదిగా చేయుటకు ఉద్యతములులైన, దేవాన్ తాన్=(క్రీడాపరము లగుటచే) చపలములైన ఆ ఇంద్రియ విశేషములను, మనసా=మనస్సుచే, యుక్త్వాయ=విషయములనుండి నియమించి (నివర్తింపఁజేసి), ప్రసువాతి=ప్రకర్షగా ప్రేరణ చేయుచున్నాఁడు.

తాత్పర్యము: ప్రేరకుఁడైన పరమేశ్వరుఁడు, చపలములైన నా ఇంద్రియ విశేషములను విషయములందు ప్రవర్తింపకుండ నియమించి ప్రకర్షగా ప్రేరణ చేయుచున్నాఁడు. ఆ నా యింద్రియములు స్వర్గప్రాప్తికై ఉద్యతము లైనవి. ఈ చయన కర్మయందు చీయమానమైన ప్రౌఢమైన అగ్నిని తత్తదిష్టకాది విషయక ప్రజ్ఞచే ప్రకాశించునదిగా చేయుటకు ఉద్యతము లైనవి. (ఇది రెండవ ఋక్కు.)

3. అర్థము: వయమ్=మేము, సవితుః దేవస్య=ప్రేరకుఁడైన వరమేశ్వరునియొక్క, సవే (సతి)=ప్రేరణ కలుగుచుండఁగా, యుక్తేన=విషయములనుండి నియమితమైన, మనసా=మనస్సుచే, సువర్గేయాయ=స్వర్గమునందు కీర్తించఁబడుచున్న అగ్నిని సంపాదించుటకై, శక్త్యై సామర్థ్యముకొఱకు, భూయాస్మ=అగుదుము గాక. ('శక్తా భూయాస్మేతి శేషః' ఇతి విద్యారణ్యమ్.)

తాత్పర్యము: పూర్వోక్త విధముగ సవితృదేవుఁడు ఇంద్రియములను ప్రేరించుచుండుట వలన ఆ సవితయొక్క ప్రేరణ ఉండఁగా విషయములనుండి నియమించఁబడిన మనస్సుచే స్వర్గమునందు కీర్తించఁబడుచున్న అగ్నిని సంపాదించుటకై సమర్థుల మగుదుము గాక. ఆత్మార్థమున బహువచనము. అగుదును గాక అని యర్థము. (ఇది మూఁడవ ఋక్కు.)

4. అర్థము: బృహతః=ప్రభూతాగ్నిచయనోద్యోగముచే అభివృద్ధుఁడగు, విపశ్చితః=ప్రయోగాభిజ్ఞుఁడునైన, విప్రస్య=బ్రాహ్మణుఁడైన యజమానుని సంబంధులైన, హోత్రాః=హోమశీలురైన, విప్రాః=బ్రాహ్మణులైన ఋత్విజులు, మనః యుఞ్జతే=ప్రథమమున తమ మనస్సును విషయములనుండి నివర్తింపఁజేసి సావధానముగ చేయుచున్నారు. ఉత=మఱియు, ధియః=ఇష్టకాది విషయక జ్ఞానములను, యుఞ్జతే=సంపాదించుచున్నారు. వయునావిత్=ఋత్విగ్యజమానుల అభిప్రాయము నెఱిఁగిన, ఏకః ఇత్=నవిత ఒక్కఁడే, విదధే=ఈ సర్వమును నిర్మించెను. సవితుః దేవస్య=సవితృ దేవునియొక్క, పరిష్టుతిః=సర్వవేదములందు శ్రూయమాణమైన స్తుతి, మహీ హి=గొప్పది కదా!.

తాత్పర్యము: అగ్నిచయన కర్తకు సంబంధించిన ఋత్విజులు ప్రథమమున తమ మనస్సును విషయములనుండి నివర్తింపఁజేసి సావధానముగఁ జేసికొనుచున్నారు. వారు హోమశీలురు. అనఁగా కర్మయందు అలసత్వము లేనివారు.

బ్రాహ్మణులు, మఱియు వారు అగ్నిచయన కర్మయందు అంగములైన ఇష్టకల విషయములైన జ్ఞానములను సంపాదించుచున్నారు. ఎన్ని ఇష్టకలు కావలెనో, వానిని ఏ యే విధముగ ఉపధానము చేయవలెనో తెలిసినవారు. (ఉపధానము=పఱచుట.) యజమానుఁడు అగ్నిచయనమున కై చేసిన ప్రయత్నము మహత్తర మైనది. అతఁడు బ్రాహ్మణుఁడు. చయన ప్రయోగముమ తెలిసినవాఁడు. సవిత్ర దేవుడు మహామహిమో పేతుఁడుగా అన్ని వేదములందు స్తుతింపఁబడుటవలన అతఁడొక్కఁడే ఈ సర్వమును నిర్మించె ననుటలో ఆశ్చర్యము లేదు. (ఇది నాల్గవ ఋక్కు.)

5. అర్థము: హే దంపతీ!=ఓ యజమాన దంపతులారా!, వామ్=మీ నిమిత్తము, పూర్వ్యామ్=పురాతన మహర్షులచే అనుష్ఠించఁబడిన, బ్రహ్మ=పరివృఢమైన అగ్నిచయన మనెడి కర్మను, నమోభిః=నమస్కార-పూర్వకములైన ఇష్టకోపధానాదులచే, యుజే=సంపాదించుచున్నాను. (తథా సతి=అట్లు కాఁగా), పథ్యా సూరాః ఇవ=గీర్వాణ మార్గమైన అంతరిక్షమునందు సూర్యరశ్ములవలె, శ్లోకాః=యజమానుని కీర్తులు, వియన్తి=(భూమి యందు) వివిధముగ ప్రసరించును. అమృతస్య=ప్రజాపతియొక్క, పుత్రాః=పుత్రులైన, యే=ఏ దేవతలు, దివ్యాని ధామాని=దివ్యములైన స్థానములను, ఆ తస్థుః=పొందిరో, విశ్వే=ఆ సర్వదేవతలు, శృణ్వన్తి=యజమానుని కీర్తిని విందురు.

తాత్పర్యము: ఓ యజమాన దంపతులారా! మీ నిమిత్తము పూర్వ మహర్షులు అనుష్ఠించిన అగ్నిచయన మనెడి మహత్తర కర్మను సంపాదించుచున్నాను. సంపాదించిన పిమ్మట దేవమార్గమైన అంతరిక్షమునందు సూర్యరశ్ములు ప్రసరించు విధముగ యజమానుని కీర్తులు భూమియందు వ్యాపించును. మఱియు ప్రజాపతి పుత్రులైన ఏ దేవతలు దివ్యమైన స్థానములను పొందిరో, ఆ సర్వ దేవతలు యజమాన కీర్తిని విందురు. (ఇది పంచమ ఋక్కు.)

6. అర్థము: యస్య=ఏ సూర్యునియొక్క, ప్రయాణమ్=ప్రవృత్తిని, అన్యే=ఇతర దేవతలు, దేవస్య=ఈ సూర్య దేవుని యొక్క, మహిమానమ్=మహిమను, అర్చతః=పూజించుచున్నవారై, అను యయుః ఇత్=అనుసరించుచునే యున్నారో, యః=ఏ సవిత్ర దేవుఁడు, పార్థివాని=పృథివి సంబంధములైన రజస్సులను (పరమాణువులను), విమమే=విశేషముగ లెక్కించి నిశ్చయించెనో, సః సవితా దేవః=ఆ సవిత్ర దేవుఁడు, మహిత్వనా=మహత్వముచే, ఏతశః=వ్యాపించినవాఁడు.

తాత్పర్యము: ఇతర దేవతలు సూర్యదేవుని మహిమను పూజించుచున్నవారై ఆ సూర్యుని ప్రవృత్తి నవశ్యము అనుసరించుచునే యున్నారు. సూర్యుఁడు పృథివీ గతములైన పరమాణువులను లెక్కించి నిశ్చయించినవాఁడు. ఆ సూర్య దేవుఁడు మహిమచే వ్యాపించినవాఁడు. (ఇది షష్ఠ ఋక్కు.)

7. అర్థము: హే సవితః దేవ!=ఓ సవిత్రదేవా!, భగాయ=సౌభాగ్యముకొఱకు, యజ్ఞమ్=యజ్ఞమును, ప్రసువ=ప్రేరణ చేయుము. యజ్ఞపతిమ్=యజమానుని, ప్రసువ. దివ్యః=స్వర్గనివాసయగు, కేతపూః గన్ధర్వ!=వరకీయ చిత్తమునందలి జ్ఞానమును శోధన చేయునట్టి గంధర్వుఁడు, నః=మాయొక్క, కేతమ్=చిత్తమునందలి జ్ఞానమును, పునాతు=శోధించుఁగాక. వాచస్పతిః=బృహస్పతి, అద్య=ఈ కర్మయందు, నః=మాయొక్క, వాచమ్=వాక్కును, స్వదాతి=స్వాదువుగాఁ జేయుఁగాక. కేతం=వరకీయ చిత్తే వర్తమానం, పునాతి=శోధయతీతి, కేతపూః.

తాత్పర్యము: ఓ సవిత్రదేవా! సౌభాగ్యము సిద్ధించుటకై యజ్ఞమును, యజమానుని కూడ ప్రేరణ చేయుము. స్వర్గ నివాసియు, వరకీయ చిత్తమునందలి జ్ఞానమును శోధించువాఁడునగు గంధర్వుఁడు నా చిత్తమునందలి జ్ఞానమును భ్రాంతిరహిత మగునట్లు శోధించుఁగాక. బృహస్పతి ఈ అగ్నిచయన కర్మయందు మా వాక్కును స్వాదువుగాఁ జేయుఁగాక. (ఇది సప్తమ ఋక్కు.)

8. అర్థము: హే సవితః దేవ!=ఓ సవితృదేవా!, దేవాయువమ్=దేవతలతో కూడి యున్నదియు, సఖివిత్తమ్=తనను నిష్పాదన చేయుటచే సఖుఁడైన యజమానుని తెలిసికొనినదియు, సత్రాజితమ్=ద్వాదశాహాది సత్రయాగము లను స్వాధీనములుగా చేసికొనినదియు, ధనజితమ్=ఫలరూపమున ధనమును సంపాదించునదియు, సువర్జి తమ్=ఫలరూపమున స్వర్గమును సంపాదించునదియునగు, నః=మాయొక్క, ఇమం యజ్ఞమ్=ఈ అగ్ని చయన రూప యజ్ఞమును, ప్రసువ=ప్రేరణ చేయుము.

తాత్పర్యము: ఓ సవితృదేవా! నీవు మా యీ అగ్నిచయనాఖ్య యజ్ఞమును ప్రేరణ చేయుము. ఈ యజ్ఞమునందు మనుష్యులే గాక దేవతలు కూడ కలరు. దీనిని నిష్పన్నము చేయువాఁడు యజమానుఁడు కావున అతఁడు ఈ యజ్ఞమునకు సఖుఁడు. అట్టి సఖుఁడైన యజమానుని తెలిసికొనినది. ద్వాదశాహాది సత్రయాగ ములు సప్తమ కాండమునందు వివరించఁబడును. ఆ సత్రయాగములందు ఈ అగ్నిచయమునందలి చీయహీనాగ్నియొక్క అపేక్ష కలదు కావున, ఆ సత్రయాగములను ఈ అగ్నిచయన యజ్ఞము వశపఱచు కొన్నది. ఈ యజ్ఞమువలన ధనము స్వర్గము ఫలములుగా లభించును కావున, ఇది ధనజితము సువర్జితము నైనది. (ఇంతవఱకు ఏడు ఋక్కులను చెప్పి ప్రతి యిచటి యజుస్సును ఎనిమిదవ హోమ మంత్రముగాఁ జెప్పినది. అగ్నిచయనము కొఱకు ఇచట ఆమ్నాతములైన ఈ యెనిమిది మంత్రములకు పంచమకాండము నందు బ్రాహ్మణము చెప్పఁబడినది. ఈ మంత్రములు సావిత్రము అనఁబడును. "సావిత్రాణి జుహోతి ప్రసూత్యై" అను బ్రాహ్మణము "యుఞ్జానః" ఇత్యాది మంత్రములచే హోమము చేయవలెనని హోమ మును విధించినది.)

9. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, ఋచా=స్తోత్ర హేతువైన సామమున కాధారమైన ఋక్కుచేత, స్తోమమ్=ఋగా వృత్తి రూపము కాని, ఋక్సంఘాత రూపము కాని అయిన స్తోత్రమును, సమర్ధయ=సమృద్ధముగాఁ జేయుము. గాయత్రేణ=గాయత్ర సామముతో కూడ, రథంతరమ్=రథంతర సామమును, గాయత్రవర్తని బృహత్=గాయత్ర సామ సహితమైన 'బృహత్' సామమును, సమర్ధయ=సమృద్ధముగాఁ జేయుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! ఋక్కుచే స్తోత్రమును, గాయత్ర సామముతో కూడ రథంతర సామమును, గాయత్ర సామ సహితమైన 'బృహత్' సామమును సమృద్ధముగాఁ జేయుము. గాయత్ర సామైవ వర్తనీమార్గః యస్య బృహత్సామ్నః సః బృహత్ గాయత్రవర్తనీ. బృహత్సామము గాయత్ర సామమే మార్గముగా కలది యని యర్థము. మిగిలిన విషయము అర్థమునందే వివరించఁబడినది. (ఈ మంత్రము చెప్పుచు మఱల నాలుగు మారులు జుహువులోనికి ఆజ్యమును గ్రహించి హోమము చేయవలెను.)

10. అర్థము: [1]హే అభ్రేః=ఓ అభ్రీ!, సవితుః దేవస్య=సవితృ దేవునియొక్క, ప్రసవే (సతి)=ప్రేరణ ఉండఁగా, అశ్వినోః=అశ్వినీ దేవతలయొక్క, బాహుభ్యామ్=బాహువులచేతను, పూష్ణః=పూషదేవునియొక్క, హస్తా భ్యామ్=హస్తములచేతను, గాయత్రేణ ఛన్దసా (యుక్తః సన్)=గాయత్ర ఛందస్సుతో కూడినవాఁడ నగుచు, అఙ్గిరస్వత్=అంగిరస ఋషులువలె, ఆదదే=నిన్ను గ్రహించుచున్నాను. (త్వమ్=నీవు), అభ్రిః అసి=ఖనన హేతువైన కాష్ఠవిశేషము అగుచున్నావు. నారిః=శత్రువులు లేనిదానవు, అసి=అగుచున్నావు. (శత్రురహితే హే అభ్రేః=శత్రురహితమైన ఓ అభ్రీ!) పృథివ్యాః=భూమియొక్క, సధస్థాత్=ఉత్సంగము నుండి, పురీష్యమ్ అగ్నిమ్=మట్టికి అర్హమైన అగ్నిని, అఙ్గిరస్వత్=అంగిరసులవలె, ఆభర=తెమ్ము.

తాత్పర్యము: ఇచట అగ్నిచయన కర్మకొఱకు ఉఖను (పాత్రవిశేషమును) నిర్మించుటకు మట్టిని త్రవ్వవలెను. త్రవ్వుటకు వలసిన కల ఒకానొక కాష్ఠవిశేషము నుపయోగింతురు. ఆ కాష్ఠవిశేషమే అభ్రి యనఁబడును. ఆ అభ్రి యిచట సంబోధించఁబడినది. ఓ యభ్రీ! దేవ వైద్యులైన అశ్వినీ దేవతలయొక్క బాహువులచేతను, పూషదేవుని యొక్క హస్తములచేతను గాయత్రీచ్ఛందస్సుతో కూడినవాఁడనై సవితృ దేవుని ప్రేరణ కలుగుచుండఁగా అంగిరసులవలె నిన్ను గ్రహించుచున్నాను. అంగిరసులు నిన్ను గ్రహించినవిధముగ నేను నిన్ను గ్రహించుచున్నానని యర్థము. నీవు ఖనన హేతువైన కాష్ఠవిశేష మగుచున్నావు. త్రవ్వునపుడు పాషాణాది కములచే అడ్డగించఁబడవు కనుక, నీవు శత్రువులు లేనిదానవు. అటువంటి నీవు పాంశురూప తుష్క మృత్తున కర్హమైన అగ్నిని అంగిరసులువలె తెమ్ము. మట్టిని తెచ్చి ఉఖను చేసి ఆ ఉఖయందు అగ్ని స్థాపించఁబడును కావున అగ్ని పురీష్యముగా (మృత్తున కర్హ మైనదిగా) వర్ణించఁబడినది. ఇచట మృత్తునకు అగ్నికి అభేదోపచారము చేయఁబడినది. ఇచట అభ్రిని హస్తములలోనికి తీసికొనుటలోను, మృత్తును తెచ్చుటలోను అంగిరో దృష్టాంతము చూపఁబడినది. మనికట్టు వఱకుఁ గల భాగము బాహువు. అంగుళులతో కూడిన మిగిలిన భాగము హస్తము. ఇది మొదటి యజుస్సు.

11. అర్థము: హే అభ్రేః=ఓ అభ్రీ!, త్వా=నిన్ను, త్రైష్టుభేన ఛన్దసా=త్రిష్టుప్ ఛందస్సుతో కూడినవాఁడనై, అఙ్గిరస్వత్=అంగిరస ఋషులువలె, ఆదదే=తీసికొనుచున్నాను. త్వమ్, అభ్రిః, అసి. నారిః, అసి.

తాత్పర్యము: ఓ అభ్రీ! త్రిష్టుప్ ఛందస్సుతో కూడివాఁడనై అంగిరసులువలె నిన్ను గ్రహించుచున్నాను. నీవు అభ్రివి. నారివి. ఇది రెండవ యజుస్సు.

12. అర్థము: (హే అభ్రేః=ఓ అభ్రీ!, త్వమ్=నీవు,) బభ్రిః=భరించుటయందు నేర్పరివి, అసి=అగుచున్నావు., నారిః, అసి. త్వయా=నీచేత, వయమ్=మేము, పథస్తే=పృథివియొక్క ఉత్సంగమునందు, ఆ=అంతటను, అగ్నేమ్=అగ్నికి సంబంధించిన, పురీష్యమ్=మట్టిని, ఖనిష్యామ=త్రవ్వుటకు, శకేమ=సమర్థుల మగుదుము. జాగతేన ఛన్దసా=జగతీ చ్ఛందస్సుతో కూడినవాఁడనై, త్వా=నిన్ను, అఙ్గిరస్వత్=అంగిరసులువలె, ఆదదే=తీసికొనుచున్నాను.

తాత్పర్యము: ఓ అభ్రీ! నీవు మృత్తును సంపాదించుటయందు నేర్పరివి. నీవు అభ్రివి. నారివి. అట్టి నీచేత మేము పృథివియొక్క ఉత్సంగమునందు అంతటను అగ్ని కర్హమైన మట్టిని త్రవ్వుటకు సమర్థుల మగుదుము. జగతీ చ్ఛందస్సుతో కూడినవాఁడనై నిన్ను అంగిరసులువలె తీసికొనుచున్నాను. ఇది మూఁడవ యజుస్సు.

14. అర్థము: సవితా=ప్రేరకుఁడైన వరమేశ్వరుఁడు, హిరణ్యయీమ్=సువర్ణ నిర్మితమైన, అభ్రిమ్=అభ్రిని, హస్తే=హస్తమునందు, ఆధాయ=స్థాపించి, బిభ్రత్=పోషించెను. తయా=ఆ సువర్ణమయమైన అభ్రితో కూడిన దానవై, అజస్రమ్ ఇత్=ఎల్లపుడును, జ్యోతిః=ప్రకాశించుచున్నట్టి, అగ్నిమ్=అగ్నిగా ఉపచరింపఁబడిన మృత్తును, ఖాత్వీ=త్రవ్వి, నః=మాకొఱకు, ఆభర=తెమ్ము. ఆనుష్టుభేన ఛన్దసా=అనుష్టుప్ ఛందస్సుతో కూడినవాఁడనై, త్వా=నిన్ను, అఙ్గిరస్వత్=అంగిరసులవలె, ఆదదే=తీసికొనుచున్నాను.

తాత్పర్యము: ప్రేరకుఁడైన వరమేశ్వరుఁడు సువర్ణ నిర్మితమైన అభ్రిని హస్తమునందు స్థాపించి పోషించెను. ఓ అభ్రీ! నీవు ఆ సువర్ణమయమైన అభ్రితో కూడినదానవై ఎల్లపుడును ప్రకాశించుచున్నట్టి అగ్నిగా ఉపచరితమైన మట్టిని త్రవ్వి మాకొఱకు తెమ్ము. అనుష్టుప్ ఛందస్సుతో కూడినవాఁడనై నిన్ను అంగిరసులువలె తీసికొనుచున్నాను. ఇది వాగ్లవ యజుస్సు. "చతుర్భిరభ్రిమా దత్తే" అను బ్రాహ్మణము ఈ నాలుగు యజుస్సులను వదించుచు అభ్రిని హస్తములలోనికి తీసికొనవలెనని విధించినది. ఈ విషయమునే కల్పసూత్రము "దేవస్య త్వా సవితుఃప్రసవ ఇతి చతుర్భిరభ్రిమా దత్తే వైష్ణవీం కల్మాషీం సుషిరామసుషిరాం వోభయతఃష్టు మనత్య

రంభ్లుం వా ప్రాదేశమాత్రీ మరత్నిమాత్రీం వ్యామమాత్రీ మపరిమితాం వా।" అని వివరించెను. ఈ అభి వెదురుచెట్టునకు సంబంధించినది కాని, గువ్వగుత్తికచెట్టునకు (కపోతాంఘ్రివృక్షమునకు) సంబంధించినది కాని అయి యుండవలెను. నల్లనిదిగాఁగాని. తద్భిన్నముగాఁగాని ఉండ వలెను. దీని ఒక అంచు కాని, రెండు అంచులు కాని పదనుగా నుండవలెను. ఇది ప్రాదేశమాత్రము పరిమితి (చూపుడు వ్రేలిని బొట్టన వ్రేలిని చాఁచి పట్టిన కొలఁత) కలది కాని, అరత్ని (చిటికెన వ్రేలు చాఁచిన పిడిమూర) పరిమితి కలది కాని, వ్యామ (బార) పరిమితి కలది కాని, అపరిమితముగాఁగాని ఉండవలెనని యీ సూత్రమున కర్థము. ఈ అనువాకమునందు "యుఞ్జానః" ఇత్యాదులైన ఎనిమిది ఋక్కులచే ఒక హోమము, "ఋచా స్తోమమ్" ఇత్యాదికముచే మఱల ఇంకొక హోమము "దేవస్య" ఇత్యాదులైన నాలుగు యజుస్సులచే అభ్యాదానము చెప్పఁబడినవి. ఇచట మొత్తము పదుమూఁడు మంత్రము లామ్నాతము లైనవి.

ప్రథమానువాకము సమాప్తము

అథ చతుర్థకాణ్డే ప్రథమప్రపాఠకే ద్వితీయోఽనువాకః।

మూలము: [1]ఇమామగృభ్ణన్రశనామృతస్య పూర్వ ఆయుషి విదథేషు కవ్యా। తయా దేవాఃసుతమా బభూవు
ర్ఋతస్య సామన్త్సరమారపన్తీ। [2]ప్రతూర్తం వాజిన్నాద్రవ వరిష్ఠామను సంవతమ్। దివి తే
జన్మ పరమ మన్తరిక్షే నాభిఃపృథివ్యామధి యోనిఃి। [3]యుఞ్జాథాగ్ం రాసభం యువమస్మి
న్నామే వృషణ్వసూ అగ్నిం భరన్తమస్మయుమ్। [4]యోగేయోగే తవస్తరం వాజేవాజే హవా
మహే। సఖాయ ఇన్ద్రమూతయే। [5]ప్రతూర్వన్ (గ)ీహ్యవక్రామన్నశస్తి రుద్రస్య గాణపత్యా
న్మయోభూరేహి। ఉర్వన్తరిక్ష మన్విహి స్వస్తిగవ్యూతి రభయాని కృణ్వన్। [6]పూష్టా సయుజా
సహ। పృథివ్యా సదస్థాదగ్నిం పురీష్య మఙ్గిరస్వ దచ్ఛేహ్య[7]గ్నిం పురీష్య మఙ్గిరస్వ దచ్ఛేమో
[8]ఽగ్నిం పురీష్య మఙ్గిరస్వ ద్ధరిష్యామో [9]ఽగ్నిం పురీష్య మఙ్గిరస్వ ద్ధరామః। [10]అన్వగ్ని
రుషసా మగ్రమఖ్య మన్వహాని ప్రథమో జాతవేదాఃి। అను సూర్యస్య (ఎ)పురుత్రా చ రశ్మీనను
ద్యావాపృథివీ ఆ తతాన। [11]ఆగత్య వాజ్యధ్వనఃి సర్వా మృధో వి ధూనుతే। అగ్నిగ్ం
సధస్థే మహతి చక్షుషా ని చికీషతే। [12]ఆక్రమ్య వాజిన్పృథివీ మగ్నిమిచ్ఛ రుచా త్వమ్।
భూమ్యా వృత్వ్యాయ నో బ్రూహి యతఃి ఖనామ తం వయమ్। [13]ద్యాస్తే పృష్ఠం పృథివీ
సధస్థ మాత్మాన్తరిక్షగ్ం, సముద్రస్తే యోనిఃి। విఖ్యాయ చక్షుషా త్వమభితిష్ఠ (ఒ)పృతన్యతఃి।
[14]ఉత్క్రామ మహతే సౌభగాయాస్మా దాస్థానా ద్ధ్రువిణోదా వాజిన్। వయగ్ం స్యామ సుమతౌ

పృథివ్యా అగ్నిం ఖనిష్యన్త ఉపస్థే ఆస్యాः। [15]ఉదక్రమీ ద్ధ్విణోదా వాజ్యర్వాఽకः స లోకగ్ం సుకృతం పృథివ్యాः। తతः ఖనేమ సుప్రతీక మగ్నిగ్ం సువో రుహాణా అధి నాక ఉత్తమే। [16]అపో దేవీరుప సృజ మధుమతీ రయక్ష్మాయ ప్రజాభ్యः। తాసాగ్ం స్థానాదుజ్జిహతా మోషధయः సుపిప్పలాः। [17]జిఘర్మి (ళ)అగ్నిం మనసా ఘృతేన ప్రతిక్ష్యన్తం భువనాని విశ్వా। పృథుం తిరశ్చా వయసా బృహన్తం వ్యచిష్ఠ మన్నగ్ం రభసం విదానమ్। [18]అ త్వా జిఘర్మి వచసా ఘృతేనారక్షసా మనసా తజ్జుషస్వ। మర్యశ్రీः స్పృహయద్వర్ణో అగ్నిర్నాభిమృశే తనువా జర్భృషాణः। [19]పరి వాజపతిः కవి రగ్ని ర్హవ్యాన్యక్రమీత్। దధద్రత్నాని దాశుషే। [20]పరి త్వాఽగ్నే పురం వయం విప్రగ్ం సహస్య ధీమహి। ధృషద్వర్ణం దివేదివే భేత్తారం భఙ్గురావతः। [21]త్వమగ్నే ద్యుభిస్త్వ మాశుశుక్షణి స్త్వమద్భ్యస్త్వ మశ్మనస్పరి। త్వం వనేభ్యస్త్వమోషధీభ్యస్త్వం నృణాం నృపతే జాయసే శుచిः ॥౨॥

(ప్రతూర్వ న్నార్యస్య తిష్ఠ జిఘర్మి భేత్తారం విగ్ంశతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే ప్రథమప్రపాఠకే ద్వితీయోఽనువాకः।

వేదార్థదీపిక

అవతారిక: ప్రథమానువాకమునందు అభ్యాదానము చెప్పఁబడినది. ఈ ద్వితీయానువాకమునందు మృదాక్రాంతి చెప్పఁబడు చున్నది. అగ్నిచయన కర్మయందు అగ్నిని ఉంచుట కవసరమైన ఉఖను నిర్మించుటకు కావలసిన మట్టి కల ప్రదేశమును అశ్వముచే త్రొక్కింపఁజేయుదురు. మృదాక్రాంతి యనఁగా అశ్వముచే మృత్తును ఆక్రమింపఁజేయుట యని యర్థము. మట్టిని త్రొక్కించుటకై అశ్వమును, ఆ తీసికొనిరాఁబడు మట్టిని మోయుటకై గర్దభమును ఋత్విగ్యజమానులు తమతో గూడ ఆ ప్రదేశమునకుఁ గొనిపోవుట కూడ ఈ యనువాకమునందు వర్ణించఁబడును.

1. అర్థము: పూర్వే=పురాతనులైన మహర్షులు, కవ్యా విదథేషు=జ్యోతిష్టోమాది యజ్ఞములందు, ఋతస్య=అశ్వము యొక్క, ఆయుషి=ఆగమనము, (నిమిత్తే సతి=నిమిత్త మగుచుండఁగా,) ఇమాం రశనామ్=ఈ అశ్వరశనను, అగృభ్ణన్=గ్రహించిరి. యా=ఏ రశన, ఋతస్య సామన్=యజ్ఞముయొక్క సమాప్తి కొఱకు, పరమ్=ఋత్విగ్యజమానులయొక్క ప్రవృత్తిని, ఆరపన్తీ=చెప్పుచున్నదై, (భవతి=అగుచున్నదో), తయా=ఆ రశనచే, దేవాఃదేవతలు, సుతమ్=సోమయాగమును, ఆ బభూవుఃపొందిరి. (రశన=త్రాడు. అశ్వమును బంధించుట కుపయోగించఁబడునది.)

తాత్పర్యము: పూర్వము ఋషులు జ్యోతిష్టోమాది యజ్ఞములందు అశ్వమును బంధించి తెచ్చుటకై ప్రథమమున ఆ అశ్వ బంధనమైన త్రాటిని తీసికొనిరి. అందువలన రశనాగ్రహణమునందు అశ్వాగమనము నిమిత్తముగా వర్ణించఁబడినది. ఆ అశ్వబంధనమైన త్రాడు (రశన) యజ్ఞసమాప్తి పర్యంతము ఋత్విగ్యజమానుల ప్రవృత్తిని తెలియఁజేయునట్టిది. అట్టి రశనచే పూర్వము దేవతలు సోమయాగమును పొందిరి. ఋతశబ్దము ఇచట యజ్ఞవాచక మగుచు యజ్ఞసాధనమైన అశ్వమునకు ఉపలక్షక మగుచున్నది. "షో౨ న్తకర్మణి" అను ధాతువునుండి పుట్టిన సామన్ శబ్దము అవసాన వాచక మైనది. (ఋత్విగ్యజమానులు ఈ మంత్రమును పఠించుచు అశ్వరశనను గ్రహించవలెను.)

2. అర్థము: హే వాజిన్=ఓ అశ్వమా!, వరిష్ఠామ్=శ్రేష్ఠమైన, సంవతమ్ అను=ఖనన యోగ్యమైన భూమిని ఉద్దేశించి, ప్రతూర్తమ్=మిక్కిలి శీఘ్రముగ, ఆద్రవ=రమ్ము. తే=నీకు, దివి=ద్యులోకమునందు, పరమమ్=ఉత్కృష్ట మైన, జన్మ=పుట్టుక, (ప్రసిద్ధమ్=ప్రసిద్ధ మైనది). అన్తరిక్షే=అంతరిక్షమునందు, నాభిఃనాభ్యుపలక్షిత మైన) సర్వశరీరము, (ప్రసిద్ధఃవృథివ్యామ్ అధి=భూమిపై ని, యోనిఃనివాస స్థాన

4. అర్థము: సఖాయఃసఖులమైన ఋత్విగ్యజమానులము, యోగే యోగేఆ యా కర్మయందు, తవస్తరమ్బలవత్తర మైనదియు, ఇన్ద్రియమ్ఇంద్రియ ప్రదమునైన అశ్వమును, ఊతయేరక్షణమ్కొఱకు, వాజే వాజేతత్తదన్నప్రాప్తికై, హవామహే=ఆహ్వానించుచున్నాము.

తాత్పర్యము: పరస్పరము సఖ్యమును పొందిన ఋత్విగ్యజమానులమైన మేము రక్షణము కొఱకు తత్తదన్నప్రాప్తికై అశ్వమును ఆహ్వానించుచున్నాము. ఈ యశ్వము ఆ యా కర్మలం దావశ్యక మగుటచే బలవత్తర మైనది. ఇంద్రియప్రద మైనది. (ఈ మంత్రమును పఠించుచు ఋత్విగ్యజమానులు అశ్వమును ముందుం చుకొని ఖనన ప్రదేశము నంతటను తిరుగవలెను.)

5. అర్థము: (హే అశ్వఃఓ అశ్వమా!, త్వమ్నీవు,) ప్రతూర్వన్శత్రువులను హింసించుచు, ఆశస్తిఃశత్రువులచే కల్పించఁబడిన అపకీర్తులను, అవక్రామన్నివారించుచు, ఏహిరమ్ము. (కించమఱియు), రుద్రస్యక్రూరదేవునియొక్క, గాణపత్యాత్ప్రభుసమూహ పతిత్వమునుండి, (ఆగత్యవచ్చి), మయోభూఃమాకు సుఖమును భావించుచున్నదానవై, ఏహిరమ్ము. స్వస్తిగవ్యూతిఃగోసమూహమునందు శ్రేయస్సు కలుగునట్లు ఉంటున్నదానవై, అభయానిం కృణ్వన్వ్యాఘ్రాదులవలన భయపరిహారమును చేయుచు, ఉరువిస్తీర్ణమైన, అన్తరిక్షమ్ అనుఅంతరిక్షమును చూచి, ఇహివెళ్లుము.

తాత్పర్యము: ఓ అశ్వమా! నీవు విరోధులను హింసించుచు, విరోధి కల్పితమైన అపకీర్తిని తొలఁగించుచు రమ్ము. మఱియు రుద్రదేవునకుఁ గల పశుపతిత్వమునుండి వచ్చి మాకు సుఖమును కోరుచున్నదానవై రమ్ము గోసమూహమునకు శ్రేయస్సును కలుగఁజేయుచు, వ్యాఘ్రాదులవలన భయము కలుగకుండునట్లు చేయుచు విశాలమైన అంతరిక్షమును చూచి వెళ్లుము. (4, 5, 6 మంత్రములకు వినియోగము 4 వ మంత్ర వ్యాఖ్యాన మున చెప్పఁబడినదియే.)

6. అర్థము: హే అశ్వఃఓ అశ్వమా!, పృథివ్యాఃపృథివియొక్క, సధస్థాత్ఖనన యోగ్యమైన ప్రదేశమునుండి, పురీష్యమ్ అగ్నిమ్అగ్ని హేతువైన మట్టిని, అచ్ఛపొందుటకు, సయుజాసహాయభూతుఁడైన, పూష్టా సహపూషదేవునికో కూడ, అఙ్గిరస్వత్అంగిరసులువలె, ఇహి వెళ్లుము.

తాత్పర్యము: ఓ యశ్వమా! ఖననయోగ్యమైన సమస్త మృత్తికయు కలిగియున్న భూమియొక్క ప్రదేశమునుండి అగ్ని హేతువైన మట్టిని పొందుటకు అంగిరసులువలె సహాయభూతుఁడైన పూషదేవునితో కూడ వెళ్లుము.

7. అర్థము: పురీష్యమ్ అగ్నిఁమ్అగ్ని హేతువైన మృత్తును, అచ్ఛపొందుటకు, అఙ్గిరస్వత్అంగిరసులువలె, ఇమఃవెళ్లుచున్నాము.

తాత్పర్యము: అగ్ని హేతువైన మృత్తికను పొందుటకు అంగిరసులువలె ఋత్విగ్యజమానులమైన మేము వెళ్లుచున్నాము. (ఋత్విగ్యజమానులు పురీష్యమును తెచ్చుటకై పోవుచుండఁగా మార్గమధ్యమున శత్రువును కలిసినప్పుడు ఈ మంత్రమును పఠించవలెను. శత్రువు కనఁబడకున్నను శత్రువును కలిసినట్లు మనస్సుచే నిర్ణయించు కొని ఈ మంత్రమును పఠించవలెను.)

8. అర్థము: పురీష్యమ్ అగ్నిమ్, అఙ్గిరస్వత్, భరిష్యామఃసంపాదించఁగలము.

తాత్పర్యము: అగ్ని హేతువైన మృత్తును సంపాదించఁగలము అని ఋత్విగ్యజమానులు ఈ మంత్రమును పఠించుచు వల్మీకాగ్రమును నమస్కరించవలెను. పురీష్యాగ్నిని తెచ్చుకొనుటకు ప్రజాపతియొక్క అనుజ్ఞను పొంద వలెను. అది యెట్లనఁగా:- పృథివి ప్రజాపతి స్వరూప మనియు, వల్మీకాగ్రము పృథివికి శ్రోత్ర మనియు "శ్రోత్రగ్ం హ్యేతత్పృథివ్యాఃl యద్వల్మీకఃl" శ్రుతి చెప్పినది. వల్మీకాగ్రము నెదుట ఈ మంత్రమును పఠించుచు నమస్కరించినచో, ప్రజాపతియొక్క చెవిలో చెప్పి మృత్తికను సంపాదించిన ట్లగునని భావము. ఈ విషయము పంచమ కాండము ప్రథమ ప్రపాఠకమున వివరించఁబడును.

9. అర్థము: అగ్నిం పురీష్యమ్, అఙ్గిరస్వత్, భరామఃl=సంపాదించుచున్నాము (సంపాదించితిమి).

తాత్పర్యము: మృత్తికను తీసికొని తిరిగివచ్చునపుడు ఈ మంత్రమును పఠించవలెను. కనుకనే పూర్వమంత్రమున 'భరిష్యామఃl' అని, మృత్తును సంపాదించి తిరిగి వచ్చునప్పుడు పఠించవలసిన ఈ మంత్రమున 'భరామఃl' అనియు ఆమ్నాత మైనది.

10. అర్థము: (అయమ్) అగ్నిఃl=ఈ అగ్ని, ఉషసామ్=ఉషఃకాలములయొక్క, అగ్రమ్=ఉపక్రమమును, అన్వఖ్యత్=క్రమముగ ప్రకాశింపఁజేసెను. జాతవేదాఃl=(ఈ) అగ్ని, ప్రథమఃl=ముఖ్యఁడగుచు, అహ్నాం=అహస్సు లను, అన్వఖ్యత్=క్రమముగ ప్రకాశింపఁజేసెను. (కించ=మఱియు,) సూర్యస్య=సూర్యునియొక్క, పురుత్రా=బహుశము (అనేకము) లైన, రశ్మీన్=కాంతులను, అన్వఖ్యత్=క్రమముగ ప్రకాశింపఁజేసెను. చ=మఱియు, ద్యావాపృథివీ=ద్యావాభూములను, అను=అనుక్రమముగ, ఆ తతాన=అంతటను వ్యాపించెను.

తాత్పర్యము: ఈ తెచ్చునట్టి మట్టితో నిర్మించెడి ఉఖాపాత్రమునందు స్థాపించఁబడు అగ్ని ఉషఃకాలముల ఉపక్రమమును ప్రకాశింపఁజేసెను. ఈ యగ్ని ముఖ్యఁడగుచు అహస్సులను కూడ క్రమముగ ప్రకాశింపఁజేసెను. సూర్య రశ్ముల ననేకములను క్రమముగ ప్రకాశింపఁజేసెను. ఇంతియ కాక ద్యావాభూముల నంతటను వ్యాపించెను. (ఈ మంత్రమును పఠించుచు వల్మీకాగ్రము చుట్టు తిరుగవలెను. ఈ మంత్రముచేత ఉషఃకాలాదుల ఆవిర్భావము క్రమముగ సిద్ధించుచున్నదని తెలియుచున్నది.)

11. అర్థము: అయం వాజీ=ఈ అశ్వము, అధ్వనఃl=మార్గమునుండి, ఆగత్య=వచ్చి, సర్వాఃl మృధఃl=సమస్తములైన మార్గశ్రమాది బాధకములను, విధూనుతే=నశింపఁజేయుచున్నది. (ధూళి కూడ ఉన్నట్టి స్థానము సధస్థము). మహతి=విస్తీర్ణమైన, సధస్థే=(ఖనన ప్రదేశమైన) సధస్థమునందు, చక్రుషా=చక్షుస్సుచే, (దృష్ట్వా=చూచి), అగ్నిమ్=అగ్ని హేతువైన మట్టిని, ని చికీషతే=అధికముగ సంపాదించుటకు ఇచ్ఛయించుచున్నది.

తాత్పర్యము: ఈ అశ్వము మార్గమునుండి వచ్చి మార్గశ్రమాదులైన సర్వ బాధకములను విదిలించుచున్నది. (నశింపఁజేయుచున్నది). విస్తీర్ణమైన సధస్థమునందు చక్షుస్సుతో చూచి అగ్ని హేతువైన మృత్తికను అధికముగ సంపాదించవలెనని యిచ్ఛయించుచున్నది. (ఈ మంత్రమును పఠించుచు అశ్వముచే సధస్థము నాక్రమింపఁజేయవలెను.)

12. అర్థము: హే వాజిన్!=ఓ అశ్వమా!, పృథివీమ్=భూమిని, ఆక్రమ్య=ఆక్రమించి (పాదస్పర్శచే పరిక్షించి), త్వమ్=నీవు, రుచా=స్వీయ తేజస్సుచే (మానస జ్ఞానముచే), అగ్నిమ్=అగ్ని హేతువైన మృత్తును, ఇచ్ఛ=నిశ్చయించుము. భూమ్యా వృత్వ్యాయ=భూమితో కూడ వరణమును చేసి (పృథివిని అడగి), నఃl=మాకు, బ్రూహి=చెప్పుము. యతఃl=ఏ ప్రదేశమునుండి, (సా=ఆ మృత్తు, ఉభ్యతే=పొందఁబడుచున్నదో), తమ్=ఆ ప్రదేశమును, వయమ్=మేము, ఖనామ=త్రవ్వుదుము.

తాత్పర్యము: ఓ అశ్వమా! నీవు పాదస్పర్శచే భూమిని పరీక్షించి మానస జ్ఞానముచే అగ్ని హేతువైన మృత్తును నిశ్చయించుము. భూమిని అడిగి ఈ ప్రదేశము అగ్ని హేతువైన మృత్తునకు యోగ్యమైనదని మాకు చెప్పుము. అప్పుడు మేము ఆ ప్రదేశమును త్రవ్వుదుము. (వినియోగము పూర్వమంత్ర వ్యాఖ్యానమున చెప్పఁబడినది.)

13. అర్థము: హే వాజిన్!=ఓ అశ్వమా!, ద్యౌ!=ద్యులోకము, తే=నీకు. పృష్ఠమ్=పృష్ఠము. పృథివీ=భూలోకము, సధస్థమ్=అగ్నితో కూడ ఉండుటకు నీకు ప్రదేశము. అన్తరిక్షమ్=అంతరిక్షము, ఆత్మా=మధ్యశరీర వర్తియగు జీవాత్మ. సముద్రః=సముద్రము, తే=నీకు, యోనిః=జన్మకారణము. చక్షుషా విఖ్యాయ=చక్షుస్సుచే తెలిసికొని (చూచి), పృతన్యతః=యుద్ధము చేయవలెనని యిచ్ఛయించునట్టి శత్రువులను, త్వమ్=నీవు, అభితిష్ఠ=పాదముచే ఆక్రమించి నశింపఁజేయుము.

తాత్పర్యము: ఓ అశ్వమా! ద్యులోకము నీకు పృష్ఠభాగము. భూలోకము అగ్నితో కూడ నీవు ఉండునట్టి ప్రదేశము. అంతరిక్షము మధ్యశరీరమునం దుండునట్టి జీవాత్మ. "అప్సుయోనిర్వా అశ్వః" అను శ్రుతిబలన సముద్రము నీ జన్మకు కారణమని స్పష్ట మగుచున్నది. ఈ విధముగ స్తుతింపఁబడుచున్న నీవు ఉత్సాయోగ్యమైన మృత్తును చూచి సంగ్రామము చేయవలెనని యిచ్ఛయించునట్టి రాక్షసాది శత్రువులను (ఆ మృత్తునందు గూఢరూపమున ఉన్నవారిని) పాదముతో ఆక్రమించి నశింపఁజేయుము. (ఈ మంత్రమును పఠించుచు అశ్వపృష్ఠమును సమ్మార్జనము చేయవలెను.)

14. అర్థము: హే వాజిన్!=ఓ అశ్వమా!, ద్రవిణోదాః=ధనము నొసఁగునట్టి, త్వమ్=నీవు, మహతే సౌభగాయ=యజమానునియొక్క గొప్ప అభివృద్ధికొఱకు, అస్మాక్ ఆస్థానాత్=ఈ ప్రదేశమునుండి. ఉత్క్రమ=ఉత్క్రమించుము (పైకి లెమ్ము). అస్యాః=ఈ భూమియొక్క, ఉపస్థే=ఉపరిభాగమున, అగ్నిమ్=అగ్ని హేతువైన మృత్తును, ఖనిష్యన్తః=త్రవ్వుటకు ఉద్యుక్తులమైన, వయమ=మేము, పృథివ్యాః=భూమియొక్క, సుమతౌ=అనుగ్రహబుద్ధియందు, స్యామ=ఉందుము.

తాత్పర్యము: ఓ అశ్వమా! ధనము నొసఁగునట్టి నీవు యజమానునియొక్క మహాభివృద్ధికై ఈ ఖనన ప్రదేశమునుండి పైకి లెమ్ము. మేము ఈ భూమి కుపరిభాగమున త్రవ్వుట కుద్యుక్తులమై యున్నాము. అట్టి మేము ఈ పృథివియొక్క అనుగ్రహ చిత్తమునం దుందుము. (ఈ 14, 15 మంత్రములను పఠించుచు ఖనన ప్రదేశమునుండి అశ్వముఖమును పైకి ఎత్తవలెను.

15. అర్థము: ద్రవ్ణిోదాః=యాగము మూలమున ధనము నొసఁగునదియు, వాజీ=ఆ విధముగనే అన్నము నిచ్చునదియు, అర్వా=గమన కుశలమునైన, అయమ్=ఈ అశ్వము, ఉదక్రమీత్=ఉత్క్రమించెను. సః=ఆ లేచిన అశ్వము, సుకృతమ్=ఆక్రమణముచే రాక్షసాదులను నశింపఁజేసి సుష్ఠుగా జేయఁబడిన, పృథివ్యాః=పృథివి సంబంధియగు, లోకమ్=ఖననప్రదేశమును, అకః=చేసినది. ఉత్తమే=సుఖ సహితమును, నాకే=దుఃఖ రహితమునైన, సువి=స్వర్గమునందు, అధిరోహాణాః=అధిరోహింప నిచ్ఛ కలవారమై, తతః=ఆ ప్రదేశము నుండి, సుప్రతీకమ్=సుముఖమైన, అగ్నిమ్=అగ్నియోగ్యమైన మృత్తును, ఖనేమ=త్రవ్వుదుము.

తాత్పర్యము: ఈ యశ్వము ఈ ప్రదేశమునుండి పైకి లేచినది. ఇది యాగముద్వారా ధనము నొసఁగునది. అన్నము నొసఁగునది. గమన స్వభావము కలది. పైకి లేచిన ఆ యశ్వము ఈ ప్రదేశము నాక్రమించి అచట నిగూఢముగ ఉన్నటువంటి రాక్షసాదులను తొలఁగించి ఈ ప్రదేశమును అగ్ని యోగ్య మృత్తు కలదిగా చేసినది. స్వర్గము నధిరోహింప నిచ్ఛ కలవారమై మేము సుముఖమైన అగ్నియోగ్య మృత్తును త్రవ్వుదుము. స్వర్గము సుఖయుక్తము, దుఃఖరహితము నైనది. (వినియోగమును పూర్వమంత్రమువలె గ్రహించవలెను.)

16. అర్థము: దేవీ:=ప్రకాశించు స్వభావము కలవియు, మధుమతీ:=మధురములైనగు, అప:=ఉదకములను, ప్రజాభ్య:=ప్రజలకొఱకు, అయక్ష్మాయ=ఆరోగ్యముకొఱకు, ఉపసృజ=ఈ ప్రదేశమునందు చల్లుచున్నాను. (వర్తమానార్థమున లోడ్లకారము ఛాందసము.) తాసామ్=ఆ ఉదకములయొక్క, స్థానాత్=స్థానమునుండి, సుపిప్పలా:=మంచివలపములు కల, ఓషధయ:=ఓషధులు, ఉజ్జిహతామ్=మొలచుగాక.

తాత్పర్యము: యజమానుడనైన నేను ప్రకాశించునవియు, మధురములైన ఉదకములను ప్రజల ఆరోగ్యముకొఱకు ఈ ఖననప్రదేశమునందు చల్లుచున్నాను. ఆ ఉదకముల స్థానమునుండి సత్ఫలవంతములైన ఓషధులు మొలచుగాక. (యజమానుడు ఈ మంత్రమును చదువుచు ఖననప్రదేశమునందు ఉదకమును చల్లవలెను. కల్పసూత్రకారుడు మాత్రము "అపో దేవీ రుపసృజేత్యశ్వస్య పదేఽప ఉపసృజ్య" అని అశ్వపాదమునందు ఉదకములను చల్లవలెనని చెప్పియుండెను.)

17. అర్థము: సర్వా భువనాని ప్రతిక్ష్యన్తమ్=సర్వ లోకములందు ప్రత్యేకముగ నివసించుచున్నట్టియు, తిరశ్చా పృథుమ్=తిర్యక్పరిమాణముచే విస్తృత మైనట్టియు, వయసా బృహన్తమ్=కాలముచే ప్రౌఢ మైనట్టియు, వ్యచిష్టమ్=వివిధ (భక్ష్య భోజ్యాది) రూపమున అతిశయముగ పూజింపదగిన, అన్నమ్=అన్నమును, విదానమ్=పొందుచున్నట్టియునగు, అగ్నిమ్=అగ్నిని, మనసా=మనస్సుచే, (ధ్యాయన్=ధ్యానించుచు), ఘృతేన=ఆజ్యముచే, జిఘర్మి=దీపింపజేయుచున్నాను.

తాత్పర్యము: నేను "తిరశ్చా పృథుమ్" ఇత్యాది విశేషణ విశిష్టమైన అగ్నిని మనస్సుచే ధ్యానించుచు దీపింపజేయుచున్నాను. ఇచట వయశ్శబ్దము కాలమునకు ఉపలక్షకము. 'పృథుమ్' అను పదముచే బహుదేశవ్యాప్తియు, 'వయసా' అను పదముచే బహుకాల వ్యాప్తియు చెప్పబడినవి. అన్నము స్వాదువు కనుక పూజ్యమని భావము. (అశ్వపాదమునందు బంగారమును ఉంచి 17, 18 మంత్రములను చదువుచు ఆ హిరణ్యముపైని ఒక ఆహుతిని హోమము చేయవలెను.)

18. అర్థము: హే అగ్నే:=ఓ యగ్నీ, త్వామ్=నిన్ను, వచసా=మంత్రరూప వాక్కుచేతను, ఘృతేన=ఆజ్యముచేతను, ఆ జిఘర్మి=అంతటను తడుపుచున్నాను. త్వమ్=నీవు, అరక్షసా=క్రౌర్యరహితమైన, మనసా=చిత్తముతో, తత్=ఆ ఆజ్యమును, జుషస్వ=సేవించుము (త్రాగుము). అయమ్ అగ్ని:=ఈ అగ్ని, మర్యశ్రీ:=మర్త్యులచే ఆశ్రయణీయుడు. స్పృహయద్వర్ణ:=స్పృహణీయ రూపుడు. నాభిమృశ=స్పృశించుట కశక్యుడు. తనువా=ఘృతపానముచే పుష్టమైన శరీరముచే, జర్భృషాణ:=అత్యంత హృష్టుడు.

తాత్పర్యము: ఈ యగ్ని మనుష్యులచే ఆశ్రయణీయుడు. యజమానులచే స్పృహణీయ రూపుడు. స్పృశించుట కశక్యుడు. ఆహుతి రూపమైన ఆజ్యమును త్రాగుటచే పుష్టి నొందిన శరీరముచే అత్యంతము హర్షించిన వాడు. ఓ యగ్నీ! అటువంటి నిన్ను ఈ మంత్రముచేతను, ఆజ్యముచేతను తడుపుచున్నాను. (వినియోగము 17వ మంత్రమున చెప్పబడినది.)

19. అర్థము: వాజపతి:=అన్నమునకు పాలకుడును, కవి:=విద్వాంసుడునగు, అగ్ని:=(ఈ) అగ్ని, దాపుషే=హవిస్సు నొసగిన యజమానునికొఱకు, రత్నాని=రమణీయములైన ధనములను, దధత్=సంపాదించుచు, హవ్యాని=హవిస్సులను, వర్యక్రమీత్=అంతటను స్వీకరించెను.

తాత్పర్యము: ఈ యగ్ని తనకు హవిస్సు నొసగిన యజమానునికొఱకు రమణీయములైన ధనములను సంపాదించుచు హవిస్సులను సంపూర్ణముగ స్వీకరించెను. ఈ యగ్ని అన్నమునకు పాలకుడు. విద్వాంసుడు. (అశ్వపాదముమీద ఉన్న హిరణ్యమును తీసి 19, 20, 21 మంత్రములను పఠించుచు అభిచేత ఖనన ప్రదేశమును అంతటను గీయవలెను.)

20. అర్థము: హే సహస్య అగ్నే=బలపంతుఁడవైన ఓ యగ్నీ!, వయమ్=మేము, పురమ్=అపేక్షిత ఫలములను పూరించువాఁడవును, విప్రమ్=బ్రాహ్మణ జాత్యభిమానివియు, ధృషద్వర్ణమ్=శత్రువులను భయపెట్టునట్టి స్వరూప విశేషము కలవాఁడవును, భఙ్గురావతః=నశింపఁజేయఁదగిన పాపము కల రాక్షసాదికమునకు, భేత్తారమ్=భేదకుఁడవునగు, త్వా=నిన్ను, వరిధీమహి=అంతటను స్వీకరించుచున్నాము.

తాత్పర్యము: బలవంతుఁడవైన ఓ యగ్నీ! మేము నిన్ను అంతటను స్వీకరించుచున్నాము. నీవు అపేక్షితములైన ఫలములను పూరించువాఁడవు (కలుగఁజేయువాఁడవు). బ్రాహ్మణ జాత్యభిమానివి. నీ స్వరూపము శత్రువులకు భీతిని కలుగఁజేయునది. పాపము నశింపఁజేయఁదగినది. అట్టి పాపము కలవారు రాక్షసులు. ఆ రాక్షసులకు నీవు నాశకుఁడవు. (వినియోగము పూర్వమంత్రమున చెప్పఁబడినది.)

21. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, త్వమ్=నీవు, ద్యుభిః=స్వర్గములచే (స్వర్గము) నిమిత్తములుగా), జాయసే=పుట్టుచున్నావు. త్వమ్=నీవు, ఆశుశుక్షణిః=ఆర్ద్రమైన భూమిని శీఘ్రముగ ఎండింపఁజేయువాఁడవుగా, జాయసే. త్వమ్, అద్భ్యః=ఉదకములనుండి, (వర్షధారలనుండి అశని రూపమున) జాయసే. త్వమ్ అశ్మనస్పరిపాషాణముల సంఘట్టనముచే పాషాణముపైని, జాయసే. త్వమ్, వనేభ్యః=వెదుళ్ల సంఘర్షణముల వలన, జాయసే. నృణాం నృపతే!=సర్వ నరులకు పాలకుఁడవైన ఓ యగ్నీ!, త్వమ్, శుచిః=శుద్ధి హేతువుగా, జాయసే=పుట్టుచున్నావు.

తాత్పర్యము: యజ్ఞకర్తలు స్వర్గమును పొందుటకై యాగముల ననుష్ఠించుటకు యజ్ఞశాలలందు అగ్నిని ప్రతిష్ఠింతురు. కనుక అగ్ని స్వర్గ నిమిత్తముగా పుట్టుచున్నాఁడు. తడిసిన భూమిమీఁది తడి యాఱుటకై అగ్నిని పుట్టింతురు. వర్షము కురియునప్పుడు పిడుగుపాటు జరుగుచుండును. కనుక వర్షోదకములనుండి అశని రూపమున అగ్ని జనించుచున్నాఁడు. ఒక పాషాణముపైని మఱియొక పాషాణముతో గట్టిగా కొట్టినచో అప్పుడా పాషాణముపైని అగ్ని పుట్టుచున్నాఁడు. అరణ్యమున వెదుళ్లు బండొంటితో రాచుకొనుటచే ఆ వెదుళ్లనుండి అగ్ని పుట్టుచున్నాఁడు. మనుష్యులు తమ గృహములందు శుద్ధినిమిత్తము అగ్నిని ప్రతిష్ఠించుచుందురు. కనుక అగ్ని ప్రతిగృహమునందు శుద్ధినిమిత్తము పుట్టుచున్నాఁడని తాత్పర్యము. (వినియోగము 19 వ మంత్రమున చెప్పఁబడినది.)

ద్వితీయానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే ప్రథమప్రపాఠకే తృతీయోఽనువాకః।

మూలము: 1దేవస్య త్వా సవితుః ప్రసవేఽశ్వినో ర్బాహుభ్యాం పూష్ణో హస్తాభ్యాం పృథివ్యాః సధస్థేఽగ్నిం పురీష్య మఙ్గిరస్వ త్ఖనామి। 2జ్యోతిష్మన్తం త్వాఽగ్నే సుప్రతీక మజస్రేణ భానునా దీద్యానమ్। శివం ప్రజాభ్యోఽహిగ్ంసన్తం పృథివ్యాః సధస్థేఽగ్నిం పురీష్య మఙ్గిరస్వ త్ఖనామి। 3అపాం పృష్ఠమసి సప్రథా ఉర్వగ్నిం భరిష్య దపరావపిష్ఠమ్। వర్ధమానం మహా ఆ చ పుష్కరం దివో మాత్రయా వరిమ్ణా ప్రథస్వ 4శర్మ చ స్థః (౧)వర్మ చ స్థో అచ్ఛిద్రే బహులే ఉభే। వ్యచస్వతీ సం వసాథాం భర్తమగ్నిం పురీష్యమ్। 5సం వసాథాగ్ం సువర్విదా సమీచీ ఉరసా త్మనా। అగ్నిమన్త ర్భరిష్యన్తీ జ్యోతిష్మన్త మజస్రమిత్। 6పురీష్యోఽసి విశ్వభరాః। అథర్వా త్వా ప్రథమో నిరమన్థదగ్నే। 7త్వామగ్నే పుష్కరా దధ్యథర్వా నిరమన్థత। మూర్ధ్నో విశ్వస్య వాఘతః। 8తము త్వా దధ్యఙ్ఙృషిః పుత్ర ఈధే (౨)అథర్వణః పురన్దరమ్। 9తము త్వా పాథ్యో వృషా సమీధే దస్యుహన్తమమ్। ధనంజయగ్ం రణేరణే। 10సీద హోతః స్వ ఉ లోకే చికిత్వాన్త్సాదయా యజ్ఞగ్ం సుకృతస్య యోనౌ। దేవావీ ర్దేవాన్హవిషా యజాస్యగ్నే బృహద్యజమానే వయోధాః। 11ని హోతా హోత్రషదనే విదాన స్త్వేషో దీదివాగ్ం అసదత్సుదక్షః। అదబ్ధవ్రతప్రమతి ర్వసిష్ఠః సహస్రంభరః శుచిజిహ్వో అగ్నిః। 12సగ్ం సీదస్వ మహాగ్ం అసి శోచస్వ (౩)దేవవీతమః। వి ధూమమగ్నే అరుషం మియేధ్య సృజ ప్రశస్త

ధర్మతమ్। [13]జనిష్వా హి జేన్యో అగ్రే అహ్నాగ్ం హితో హితేష్వరుషో వనేషు। దమేదమే
సప్త రత్నా దధానోఽగ్ని ర్హోతా నిషసాదా యజీయాన్। ॥౪॥

(త్థ ఈధే శోచస్వ సప్తవిగ్ంశతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే ప్రథమప్రపాఠకే తృతీయోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: ద్వితీయానువాకమునందు మృదాక్రమణము చెప్పఁబడినది. ఈ తృతీయానువాకమునందు మృత్ఖననము చెప్పఁబడు చున్నది.

1. అర్థము: హే అగ్నే!, సవితుః దేవస్య, ప్రసవే సతి, అశ్వినోః, బాహుభ్యామ్, పూష్ణః, హస్తాభ్యామ్, పృథివ్యాః, సధస్థే, పురీష్యమ్, అగ్నిం త్వా, అఙ్గిరస్వత్, ఖనామి=త్రవ్వుచున్నాను. (అర్థము స్పష్టము. పూర్వోక్తము.)

తాత్పర్యము: ఓ యగ్నీ!, ప్రేరకుఁడైన సవితృదేవుని అనుజ్ఞతో, వృథివియొక్క ఉపరిప్రదేశమునందు అగ్ని హేతు మృత్తువైన నిన్ను అంగిరస ఋషులవలె త్రవ్వుచున్నాను. (ఈ ప్రథమ ద్వితీయ మంత్రములను పఠించుచు ఖననప్రదేశమును త్రవ్వవలెను.)

2. అర్థము: హే అగ్నే, పృథివ్యాః, సధస్థే, జ్యోతిష్మన్తమ్=జ్వాలాయుక్తమును, సుప్రతీకమ్=సుముఖమును, అజస్రేణ భానునా=నిరంతరము ఉంటున్న రశ్మిచే, దీద్యానమ్=ప్రకాశించుచున్నట్టియు, ప్రజాభ్యః=ప్రజలకొఱకు, శివమ్=శాంతమైనట్టియు, అహింసన్తమ్=హింసను చేయనట్టియు, పురీష్యమ్ అగ్నిం త్వా=పాంసుయోగ్యమైన అగ్నివైన నిన్ను, అఙ్గిరస్వత్=అంగిరస ఋషులువలె, ఖనామి=త్రవ్వుచున్నాను.

తాత్పర్యము: ఓ యగ్నీ! పృథివియొక్క ఉపరిభాగమునందు పాంసుయోగ్యమైన అగ్నివైన నిన్ను అంగిరస ఋషులు పూర్వము త్రవ్వినవిధముగ త్రవ్వుచున్నాను. అగ్ని నుంచుట కాధారమైన ఉఖకు కారణమైన మట్టిని త్రవ్వుచున్నానని యర్థము. అగ్ని మృత్తులకు ఇచట అభేదోపచారము చేయఁబడినది. ఈ యగ్ని నిరంతరము రశ్మితో ప్రకాశించువాఁడు. ప్రజలకొఱకు శాంతుఁడు. కనుకనే హింసను చేయనివాఁడు. సుముఖుఁడు. (వినియోగము పూర్వమంత్ర వ్యాఖ్యానమునందు చెప్పఁబడినది.)

3. అర్థము: హే పుష్కరపర్ణ!=ఓ పుష్కరపర్ణమా!, సప్రథాః=సవిస్తారమును, ఉరు అగ్నిం భరిష్యత్=అగ్నిసాధన మృత్తును బహుల మగునట్లు భరింప సమర్థమును, అపరావపిష్ఠమ్=అతిశయముగ వినాశము లేనిదియు, వర్ధమానమ్=వృద్ధితో కూడినదియు, మహః=పూజనీయమును, పుష్కరమ్=పుష్టికరమునగు, త్వమ్=నీవు,

తాత్పర్యము: ఓ యగ్నీ! అథర్వఋషి నిన్ను మెట్టతామరాకుపై ని నిశ్శేషముగ మథించెను. ఆ పుష్కరపర్ణము శిరస్సువలె ప్రశస్తమైనది. సర్వజగత్తును వహించునది. అనఁగా ఈ పుష్కరపర్ణము అగ్నిమంథన యజ్ఞనిష్పాదనాది ద్వారా సర్వ జగత్తును నిర్వహించునది యని యర్థము. (వినియోగము పూర్వవత్తు.)

4. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, అథర్వణః=అథర్వ ఋషియొక్క, పుత్రః=పుత్రుడైన, దధ్యఙ్ ఋషిః='దధ్యఙ్'

అపామ్=ఉదకములయొక్క, పృష్ఠమ్ అసి=పృష్ఠభాగమువలె ఉపరిభాగమునందు, ఉంటున్నదాన వగుచున్నావు. చ=మఱియు, మాత్రయా=పరిమాణముచే, దివః=ఆకాశముకంటెను, పరిణా=ఆధిక్యముతో, ఆ ప్రథస్వ=అంతటను విస్తృతము కమ్ము. (పుష్కరపర్ణము=మెట్టతామరాకు.)

తాత్పర్యము: ఓ పుష్కరపర్ణమా! నీవు ఉదకముల పైభాగమున పృష్ఠభాగమువలె ఉంటున్నదానవు. నీవు విస్తారమైన దానవు. కనుకనే అగ్నిసాధన మృత్తును బహుళ మగునట్లు భరించుటకు సమర్థ మైనదానవు. ఎక్కువగ వినాశము లేనిదానవు. ఉదక సంబంధమువలన అనుదినము వృద్ధినొందుచున్నదానవు. నిర్లిప్తముగా నుండుటచే పూజింపఁదగినదానవు. అగ్నినిష్పాదనము మూలమున పుష్టిని చేయుదానవు. అటువంటి నీవు పరిమాణమున ఆకాశముకంటెను ఆధిక్యముతో అంతటను విస్తృత-మగుము. (ఈ మంత్రమును చదువుచు మెట్టతామరాకును తెచ్చి మట్టి నుంచుటకై దానిని దొప్పగా చేయవలెను.)

4. అర్థము: హే కృష్ణాజిన పుష్కరపర్ణే!=ఓ కృష్ణాజిన పుష్కర పర్ణములారా!, అచ్ఛిద్రే=రంధ్ర రహితములును, బహులే=విస్తీర్ణములును, వ్యచస్వతీ=(దొప్పలవలె) ఆచ్ఛాదన ప్రకారము కలవియునగు ఉభే=ఉభయులు, శర్మ చ స్థః=సుఖకారిణులును అగుచున్నారు. వర్మ చ స్థః=కవచమువలె రక్షకములును అగుచున్నారు. సంవసాథామ్=మృత్తును బాగుగ ఆచ్ఛాదించుఁడు. పురీష్యమ్ అగ్నిమ్=అగ్ని హేతువైన మృత్తును, భర్తమ్=భరించుఁడు (ధరించుఁడు).

తాత్పర్యము: ఓ కృష్ణాజిన పుష్కరపర్ణములారా! మీరు ఉభయులు సుఖకారులు, కవచమువలె రక్షకులును అగుచున్నారు. మీరు రంధ్రము లేనివారు. దొప్పలవలె ఆచ్ఛాదన పద్ధతి కలవారు. అటువంటి మీరు అగ్ని హేతువైన ఈ మృత్తును ధరించి ఆచ్ఛాదించుఁడు. (ఈ 4, 5 మంత్రములను పఠించుచు కృష్ణాజినమును ప్రాఙ్ముఖముకలదానినిగా మృత్తనన ప్రదేశమునకు ఉత్తర భాగమునందు పఱచి దానిపైని పుష్కరపర్ణమును ఉత్తానముగా ఉంచవలెను.)

5. అర్థము: (హే కృష్ణాజిన పుష్కరపర్ణే!=ఓ కృష్ణాజిన పుష్కరపర్ణములారా!,) సువర్విదా=స్వర్గమును తెలిసినవారును (స్వర్గలాభ సాధనములును), సమీచీ=మృద్బంధనముకొఱకు అనుకూలురునైన మీరు, అజస్రమిత్=నిరంతరమును, జ్యోతిష్మన్తమ్=ప్రకాశించుచున్న, అగ్నిమ్=అగ్ని హేతువైన మృత్తును, అన్తః=సోదరమునందు, భరిష్యన్తీ=ధరింపఁజేయుచున్నవారై, తన్వా=స్వయముగనే, ఊరసా=ఊరస్సదృశమైన మీ స్వరూపముచేత, సం వసాథామ్=బాగుగ ఆచ్ఛాదించుఁడు.

తాత్పర్యము: ఓ కృష్ణాజిన పుష్కరపర్ణములారా! మీరు ఉభయులు అగ్ని హేతువైన ఈ మృత్తును మీ ఉదరమునందు ధరింపఁజేయుచు పరాపేక్ష లేనివారై ఊరస్సువంటి మీ స్వరూపముచేత ఆచ్ఛాదించుఁడు. అగ్ని నిరంతరమును ప్రకాశించునట్టి వాఁడు. మీరు స్వర్గప్రాప్తికి సాధనములు. మృద్బంధనమునకు అనుకూలురు. (వినియోగము పూర్వమంత్రోక్తమే.)

6. అర్థము: (హే ఖనన ప్రదేశ!=ఓ ఖనన ప్రదేశమా!, త్వమ్=నీవు,) పురీష్యః=బహుల పాంసువునకు (ధూళికి) యోగ్యమైన దానవు, విశ్వభరాః=సమస్తమైన ఉఖారూపమును భరించుదానవును, అసి=అగుచున్నావు. హే అగ్నే!=ఓ యగ్నీ!, అథర్వా=అథర్వనామకుఁడైన ఋషి, ప్రథమః=ఇతరులకంటె పూర్వుఁడగుచు, త్వా=నిన్ను, నిరమన్థత్=నిశ్శేషముగ మథించెను.

తాత్పర్యము: ఓ ఖనన ప్రదేశమా! నీవు బహులమైన ధూళికి యోగ్యమైనదానవు. కనుకనే సమస్తమైన ఉఖారూపమును భరించుదానవు. ఓ యగ్నీ! ఇతరులకంటె ముందుగా అథర్వుఁడను ఋషి నిన్ను నిశ్శేషముగ మథించెను. (ఈ మంత్రమును పఠించుచు మృత్తనన ప్రదేశమును అభిమంత్రించవలెను.)

7. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, అథర్వా=అథర్వ నామకుఁడైన ఋషి, త్వా=నిన్ను, మూర్ధ్నఃశిరస్సు (ఉత్తమాంగము) వలె ప్రశస్త మైనదియు, విశ్వస్య=సర్వజగత్తునకు, వాఘతఃవాహకమునైన, పుష్కరాత్ అధి=పుష్కర పర్ణముపైని, నిరమన్థత=నిశ్శేషముగ మథించెను.

తాత్పర్యము: ఓ యగ్నీ! అథర్వఋషి నిన్ను మెట్టతామరాకుపైని నిశ్శేషముగ మథించెను. ఆ పుష్కరపర్ణము శిరస్సు వలె ప్రశస్త మైనది. సర్వజగత్తును వహించునది. అనఁగా ఈ పుష్కరపర్ణము అగ్నిమంథన యజ్ఞ నిష్పాదనాది ద్వారా సర్వ జగత్తును నిర్వహించునది యని యర్థము. (వినియోగము పూర్వవత్తు.)

8. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, అథర్వణఃఅథర్వ ఋషియొక్క, పుత్రఃపుత్రుడైన, దధ్యఙ్ ఋషిఃదధ్యఙ్ అను పేరు కల ఋషి, వృత్రహణమ్=వైరినాశకుఁడవును, పురందరమ్=మూఁడు అసుర పురములను నశింపఁజేసినవాఁడవునగు, తమ్ ఉ త్వా=ఆ నిన్నే, నిరమన్థత=నిశ్శేషముగ మథించెను.

తాత్పర్యము: ఓ యగ్నీ! అథర్వ ఋషి కుమారుఁడైన 'దధ్యఙ్' అను ఋషి పూర్వోక్తుఁడవైన నిన్నే నిశ్శేషముగ మథించెను. నీవు వైరినాశకుఁడవు. నీవు రుద్రరూపముతో త్రిపురాసురుల పట్టణములను నశింపఁజేసిన వాఁడవు. (వినియోగము పూర్వోక్తమే.)

9. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, వృషా=శ్రేష్ఠుఁడైన, పాథ్యఃపాథ్య నామకుఁడైన ఋషి, దస్యుహన్తమమ్=తస్కరులను అతిశయముగ సంహరించినవాఁడవును, రణే రణే=ప్రతి యుద్ధమునందు, ధనఞ్జయమ్=ధనమును జయించినవాఁడవునగు, తమ్ ఉ త్వా=ఆ నిన్నే, సమీధే=ప్రజ్వలింపఁజేసెను.

తాత్పర్యము: ఓ అగ్నీ! శ్రేష్ఠుఁడైన పాథ్యుఁడను ఋషి అథర్వఋషి, అతని కుమారుఁడును నిశ్శేషముగ మథించిన ఆ నిన్నే ప్రజ్వలింపఁజేసెను. నీవు తస్కర సంహర్తవు. యుద్ధములందు ధనఁజయుఁడవు. (వినియోగము పూర్వోక్తమే. ఈ 6, 7, 8, 9 మంత్రములు గాయత్రీ ఛందోయుక్తములు.)

10. అర్థము: హే హోతఃహోమ నిష్పాదకుఁడవైన అగ్నీ!, చికిత్వాన్=అభిజ్ఞుఁడవైన నీవు, లోకే ఉ=ఉత్తరవేది రూపమైన స్వీయ స్థానమునందే, సీద=కూర్చుండుము. యజ్ఞమ్=ఈ యజ్ఞమును, సుకృతస్య యోనౌ=పుణ్యకర్మకు యోగ్యమైన స్థానమునందు, సాదయా=స్థాపించుము. దేవావీఃదేవప్రియుఁడవైన నీవు, దేవాన్=దేవతలఁను, హవిషా=హవిస్సుచేత, యజాసి=పూజించుచున్నావు. హే అగ్నే!=ఓ అగ్నీ!, యజమానే=యజమానునియందు, బృహత్ వయఃదీర్ఘాయువును, ధాఃస్థాపించుము.

తాత్పర్యము: హోమనిష్పాఁడకుఁడవైన ఓ అగ్నీ! అభిజ్ఞుఁడవైన నీవు ఉత్తరవేది రూపమైన స్వీయ స్థానమునందే కూర్చుండుము. ఈ యజ్ఞమును పుణ్యకర్మకు యోగ్యమైన స్థానమునందు స్థాపించుము. దేవప్రియుఁడవైన నీవు హవిస్సుచే దేవతలను పూజించుచున్నావు. ఓ యగ్నీ! యజమానునకు దీర్ఘాయువు నొసఁగుము. (ఇఁకనుండి త్రిష్టుప్ ఛందోయుక్తములైన నాలుగు ఋక్కులు చెప్పఁబడినవి. వానిలో ఇది ప్రథమ ఋక్కు. వినియోగము పూర్వోక్తమే.)

11. అర్థము: హోతా=దేవతలను ఆహ్వానించువాఁడును, విదానఃస్థానమును తెలిసినవాఁడును, త్వేషాదీప్తిమంతుఁడును, దీదివాన్=దేవతలకు హవిస్సు నొసఁగువాఁడును, సుదక్షఃఅత్యంత కుశలుఁడును, అదబ్ధవ్రత ప్రమతిఃవినాశము పొందని కర్మయందు ప్రకృష్టమైన మతి కలవాఁడును, (కర్మ షష్టము కానివిధముగ చూచువాఁడని భావము.) వసిష్ఠఃఅతిశయముగ వసింవఁజేయువాఁడును, సహస్రంభరఃసహస్ర సంఖ్యాకములైన హవిస్సులను పోషించువాఁడును, శుచిజిహ్వఃశుద్ధమైన హోమయోగ్య జ్వాల కలవాఁడుసగు, అగ్నిఃఈ అగ్ని, హోతృషదనేహోమనిష్పాదకునకు యోగ్యమైన ఉత్తరవేదిరూప స్థానమునందు, న్యసదత్అతిశయముగ కూర్చుండెను.

తాత్పర్యము: హోతృత్వాది విశేషణ విశిష్టుడైన అగ్ని హోమనిష్పాదకునకు యోగ్యమైన స్థానమునందు దృఢముగా కూర్చుండెను. అగ్ని విశేషణములు అర్థమునందే వివరించబడినవి. (వినియోగము పూర్వోక్తమే. త్రిష్టుప్ ఛందోయుక్తములైన ఋక్కులలో ఇది రెండవది.)

12. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, (త్వమ్=నీవు, అస్మిన్=ఈ పుష్కరపర్ణమునందు,) సం సీదస్వ=బాగుగ ఉప వసించుము. మహాన్ అసి=నీవు (అనేక క్రతువులకు హేతు వగుటచే) గొప్పవాడ వగుచున్నావు. దేవ వీతమః=దేవతలను గూర్చి ఎక్కువగా వెళ్లునట్టి నీవు, శోచస్వ=దీపించుము. మియేధ్య ప్రశస్తః=యజ్ఞార్హుడవు ప్రశస్తుడవునగు, హే అగ్నే!=ఓ యగ్నీ!, అరుషమ్=ఉగ్రము కానిదియు, దర్శతమ్=చూచుటకు శక్యమైనదియునగు, ధూమమ్=పొగను, వి సృజ=విశేషముగ సృజించుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు ఈ పుష్కరపర్ణమునందు కూర్చుండుము. నీవు అనేక క్రతువులకు హేతు వగుటచే గొప్ప వాడ వగుచున్నావు. ఎక్కువగా దేవతలయొద్దకు వెళ్లునట్టి నీవు దీపించుము. యజ్ఞార్హుడవును, ఉత్కృష్టుడవునగు ఓ యగ్నీ! ఉగ్రము(భయంకరము)కానిదియు, చూచుటకు తగినదియునైన ధూమమును ఎక్కువగా సృజించుము. ఇది మూడవ ఋక్కు. వినియోగము పూర్వోక్తమే.

13. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, జైత్యః=జయశీలుడవును, హితేషు=హిత మొనర్చినవారివిషయమై, హితః=హితుడవును, వనేషు=వనములందు, అరుషః=కోవరహితుడవునగు, త్వమ్=నీవు, అహ్నామ్=అహస్సుల యొక్క, అగ్రే=ప్రారంభమున(ప్రభాతకాలమున), జనిష్వా=పుట్టుము. సప్తసప్తసంఖ్యాకములును, రత్నా=రత్నసమానములునగు, యజీయాన్=జ్వాలావిశేషములను, దధానః=ధరించుచున్నవాడును, హోతా=దేవహోతయునగు, అగ్నిః=ఈ అగ్ని, దమేదమే=యజమానులయొక్క ప్రతిగృహమునందు, నిషసాదా=ఉపవసించెను.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీవు ప్రభాతకాలమునందు పుట్టుము. నీవు హిత మొనర్చునట్టి దేవతలకు, ఋత్విగ్యజమానులకును హితుడవు. నానావిధ ఫల పుష్పోపేతములైన వృక్షములు కల వనములందు కోవరహితుడవు. అనగా దావానల రూపమున ఆ వనములను దహించనివాడవని యర్థము. ఈ యగ్ని యజమానులయొక్క ప్రతిగృహమునందును కూర్చుండెను. ఈ యగ్ని రత్నసమానములైన ఏడు జ్వాలావిశేషములను ధరించిన వాడు. కనుకనే సప్తజిహ్వుడని యితనికి వ్యవహారము. దేవతలకు హోత. (ఇది నాల్గవ త్రిష్టుప్ ఋక్కు. వినియోగము పూర్వోక్తమే.

తృతీయానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే ప్రథమప్రపాఠకే చతుర్థోఽనువాకః।

మూలము: [1]సం తే వాయుర్మాతరిశ్వా దధాతూత్తానాయై హృదయం యద్విలిష్టమ్। దేవానాం యశ్చరతి ప్రాణథేన తస్మై చ దేవి వషడస్తు తుభ్యమ్। [2]సుజాతో జ్యోతిషా సహ శర్మ వరూథమాఽసదః సువః। వాసో అగ్నే విశ్వరూపగ్ం సం వ్యయస్వ విభావసో। [3]ఉదు తిష్ఠ స్వధ్వరావా నో దేవ్యా కృపా। దృశే చ భాసా బృహతా సుశుక్వనిరాఽగ్నే యాహి సుశస్తిభిః (౧)[4]ఊర్ధ్వ ఊ షు ణ ఊతయే తిష్ఠా దేవో న సవితా। ఊర్ధ్వో వాజస్య సనితా యదఞ్జిభి ర్వాఘుద్భి ర్విహ్వయామహే। [5]స జాతో గర్భో అసి రోదస్యోరగ్నే చారుర్విభృత ఓషధీషు। చిత్రః శిశుః పరితమాగ్ంస్యక్తుభిః ప్ర మాతృభ్యో అధి కనిక్రదద్గాః। [6]స్థిరో భవ వీడ్వఙ్గ ఆశుర్భవ వాజ్య ర్వన్। పృథుర్భవ సుషద స్త్వమగ్నేః పురీషవాహనః। [7]శివో భవ (౨)ప్రజాభ్యో మానుషీభ్య స్త్వమఙ్గిరః। మా ద్యావాపృథివీ అభి శూశుచో మాఽన్తరిక్షం మా వనస్పతీన్। [8]ప్రేతు వాజీ కనిక్రదన్నానదద్రాసభః పత్వా। భరన్నగ్నిం పురీష్యం మా పాద్యాయుషః పురా। [9]రాసభో వాం కనిక్రదత్సుయుక్తో వృషణా రథే। స వామగ్నిం పురీష్యమాశు ర్దూతో వహాదితః। [10]వృషాఽగ్నిం వృషణం భరన్నపాం గర్భగ్ం సముద్రియమ్। అగ్న ఆయాహి (౩)వీతయ ఋతగ్ం సత్యమ్। [11]ఓషధయః ప్రతి గృహ్ణీతా మగ్నిమేతగ్ం శివ మాయన్త మభ్యత్ర యుష్మాన్। వ్యస్యన్విశ్వా అమతీ రరాతీ ర్నిషిదన్నో అప దుర్మతిగ్ం హనత్। [12]ఓషధయః

ప్రతి మోదధ్వమేనం వుష్ప్వావతీః సుపిప్పలాః। అయం వో గర్భ ఋత్వియః ప్రత్నగ్ం సధ స్థమాసదత్ ॥౪॥ (సుశస్తిభిః శివో భవ యాహి షట్త్రిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే ప్రథమ ప్రపాఠకే చతుర్థోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: తృతీయానువాకమునందు మృత్ఖననము చెప్పఁబడినది. ఈ చతుర్థానువాకమునందు మృదాహరణము (మట్టిని తెచ్చుట) చెప్పఁబడుచున్నది.

1. అర్థము: హే పృథివి!=ఓ భూమీ!, ఊత్తానాయై=ఊర్ధ్వాభిముఖముగ ఉన్నట్టి, తే=నీయొక్క, యత్ హృదయమ్=హృదయ సదృశమైన యే ఖనన స్థానము, విలిష్టమ్=విశేషముగ అల్పముగ చేయఁబడినదో, తత్=ఆ ఖనన స్థానమును, మాతరిశ్వా=అంతరిక్షమునందు ఉంటున్న, వాయుః=వాయువు, సందధాతు=బాగుగ చేయుఁగాక. యః=ఏ వాయువు, దేవానామ్=దేవతలలో, ప్రాణథేన=ప్రాణభావముతో, చరతి=సంచరించుచున్నాఁడో, హే దేవి!=ఓ భూదేవీ!, తస్మై=ఆ వాయుదేవునికొఱకు, తుభ్యం చ=నీకొఱకును, వషట్ అస్తు=ఈ తృణసహిత జలము హుత మగుఁగాక.

తాత్పర్యము: ఓ పృథివీ! ఊర్ధ్వాభిముఖముగ ఉన్నట్టి నీయొక్క హృదయ సదృశమైన అల్పముగాఁ జేయఁబడిన ఖనన స్థానమును తృణాది పూరణ సహితమైన ఈ జలప్రక్షేపణముచే వాయువు యథాపూర్వముగ బాగుగఁ జేయుఁగాక. వాయువు సర్వప్రాణులకు పరిమిత పరిచ్ఛేదమును చేయునట్టి అంతరిక్షమునందు సంచరించువాఁడు. దేవతలలో ప్రాణభావముతో సంచరించువాఁడు. ఓ భూదేవీ! అట్టి ఆ వాయువుకొఱకు, తృణసహితమైన ఈ జలము హుత మగుఁగాక. (ఈ మంత్రమును పఠించుచు మట్టిని త్రవ్విన చోట ఉదకము నించవలెను.)

2. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, సుజాతః=బాగుగ పుట్టిన నీవు, జ్యోతిషా సహ=నీ కాంతితో కూడ, శర్మ=సుఖకరముగ, సువః=స్వర్గసదృశమైన, వరూథమ్=కృష్ణాజిన నిర్మితమైన గృహమును, అసదః=పొందుము. హే విభావసో!=దీప్తియే ధనముగాఁ గల ఓ యగ్నీ!, విశ్వరూపమ్=బహుప్రకార రూపమైన, వాసః=కృష్ణాజిన రూప వస్త్రమును, సంవ్యయస్వ=బాగుగ ధరించుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! మంచి పుట్టుక కల నీవు నీ కాంతితో కూడ సుఖకరముగ స్వర్గసదృశమైన కృష్ణాజినరూప గృహమును పొందుము. దీప్తియే ధనముగాఁ గల ఓ యగ్నీ! బహురూపములతో ఉన్న కృష్ణాజినరూప వస్త్రమును బాగుగ ధరించుము. (కృష్ణాజినమును బాగుగ పైకి ఎత్తి ఈ మంత్రము నుచ్చరించుచు పట్టుప్రాడుతో కాని, దర్భల ప్రాడుతో కాని పురీష్యాగ్ని నుంచిన కృష్ణాజినమును మూట కట్టవలెను. ఇచట అగ్ని యనఁగా అగ్ని హేతువైన మట్టియని యర్థము. అగ్ని మృత్తుల కభేదోపచారము చేయఁబడినది.)

3. అర్థము: స్వధ్వరాః=బాగుగ యాగమును నిర్వహింపఁజేయునట్టి, హే అగ్నే!=ఓ అగ్నీ!, ఉదుత్తిష్ఠ=పైకి లెమ్ము. నః=మమ్ము, దేవ్యా=దేవసస్వభావము కల, కృపా=కృపచే, (తృతీయార్థమున ప్రథమ.) అవా (అవ)=పాలిం

చుము. బృహతా భాసా=ప్రౌఢమైన తేజస్సుతో, సుశుక్వనిః=బాగుగ కాంతులను (కిరణములను) పొందిన వాఁడ వగుచు, సుశస్తిభిః=శోభన కీర్తులతో కూడ, దృశే=సర్వప్రాణులు చూచుటకై, ఆయాహి=రమ్ము.

తాత్పర్యము: బాగుగ యాగమును నిర్వహించఁజేయునట్టి ఓ యగ్నీ! పైకి లెమ్ము. లేచి మమ్ము కృపతో పాలించుము. ఓ యగ్నీ! నీవు ప్రౌఢతేజస్సుతో బాగుగ కిరణములను పొందినవాఁడ వగుచు మంచి కీర్తులతో కూడ సర్వ ప్రాణులు చూచుటకై రమ్ము. ఈ ఋక్కును, 4 వ ఋక్కును పఠించుచు యజమానుఁడు పైకి లేవ వలయును.)

4. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, నః=మాయొక్క, ఊతయే=రక్షణముకొఱకు, సవితా దేవః న=సూర్యదేవుఁడువలె, ఊర్ధ్వః ఊ సు తిష్ఠా=ఊర్ధ్వుఁడవే అగుచు ఉండుము. ఊర్ధ్వః=ఊర్ధ్వుఁడవైన నీవు, వాజస్య సనితా=అన్న దాత వగుము. యత్=ఏ కారణమువలన, అఞ్జిభిః=మంత్రాభివ్యంజకులైన, వాఘద్భిః=హవ్యవాహకులగు ఋత్విక్కులచే, (త్వా=నిన్ను, వయమ్=మేము,) విహ్వయామహే=అనేక విధములుగ ఆహ్వానించుచున్నామో; (తత్=ఆ కారణమువలన, ఊర్ధ్వో ఏవ=ఊర్ధ్వమునందే, తిష్ఠ=ఉండుము; అని అన్వయము.)

తాత్పర్యము: ఓ యగ్నీ! మంత్రముల నభివ్యక్తములుగా చేయువారును, హవిస్సును వహించువారునగు ఋత్విక్కులచే మేము నిన్ను వివిధముగ ఆహ్వానించుచున్నాము. కనుక నీవు మమ్ము రక్షించుటకై ఊర్ధ్వభాగమున ఉండి రక్షించు సూర్యదేవుఁడువలె ఊర్ధ్వముననే ఉండుము. ఊర్ధ్వముననే ఉండి అన్నదాత వగుము. (ఇది రెండవ ఋక్కు. వినియోగము పూర్వోక్తము.)

5. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, చారుః=పూజనీయుఁడవును, ఓషధీషు విభృతః=ఓషధులందు బాగరాగ్ని రూపుఁడ వగుచు విశేషముగ పోషించఁబడినవాఁడవునగు, సః త్వమ్=ఆ నీవు, రోదస్యోః=ద్యావాభూములకు, గర్భః సన్=గర్భ మగుచు, జాతః అసి=పుట్టినవాఁడ వగుచున్నావు. చిత్రః=నానావర్ణములైన జ్వాలలచే విచిత్ర రూపుఁడవును; శిశుః=ఇప్పుడే పుట్టుటచే శిశువును, తమాంసి=చీఁకట్లను, పర్యక్తః=పోఁగొట్టుట కభివ్యక్తుఁడవునగు, త్వమ్=ఏవు, మాతృభ్యః=తల్లులైన ఓషధులకొఱకు, అధి కనిక్రదత్=అధికముగ అఱచుచు, ప్రగాః=ప్రకర్షగా వెళ్ళుము.

తాత్పర్యము: ఓ అగ్నీ! చార్వాది విశేషణ విశిష్టుఁడవైన నీవు ద్యావాభూములకు గర్భ మగుచు ఇప్పుడే పుట్టినవాఁడ వగుచున్నావు. నీవు నానావర్ణ జ్వాలలచే విచిత్రరూపము కలవాఁడవు. ఇప్పుడే పుట్టుటచే శిశువవు. చీఁకట్లను పోఁగొట్టుటకై అభివ్యక్తుఁడ వైనవాఁడవు. అటువంటి నీవు లోకమునందు శిశువు తల్లిని ఉద్దేశించి ఏడ్చుచు స్వగృహమునకు వెళ్ళువిధముగ తల్లులైన ఓషధులకొఱకు అధికముగ ఆక్రందనము చేయుచు ప్రకర్షగా వెళ్ళుము. (ఈ మంత్రమును పఠించుచు పురీష్యాగ్ని నుంచిన కృష్ణాజినమును తీసికొనవలెను.)

6. అర్థము: హే అర్వన్!=గమన కౌశల్యము కల, [హే గర్దభ!=ఓ గర్దభమా! (గాడిద)], అగ్నేః=అగ్నికి హేతువైన, పురీషవాహనః=మృత్తును వహించునట్టి, త్వమ్=నీవు, స్థిరః=చలనము లేని దానవు, భవ=కమ్ము. వీడ్వఙ్గః=దృఢశరీరము కలదానవు, ఆశుః=వేగము కలదానవు, వాజీ=అన్న హేతువును, భవ=అగుము. పృథుః=విస్తీర్ణ పృష్ఠభాగము కలదానవు, శుషదః=పురీష్యాగ్నికి సుఖాసనమును, భవ=అగుము.

తాత్పర్యము: పురీష్యాగ్ని (మట్టిని) ఉంచిన కృష్ణాజినపు మూటను గాడిదపైని ఉంచితీసికొనివెళ్ళవలెను. కనుక గాడిద పురీషవాహన మగును. ఓ గర్దభమా! నీవు చలనము (కంపము) లేనిదానవుగ నుండుము. వేగము కల దానవు, శరీర దార్ఢ్యము కలదానవును, అన్న హేతువు నగుము. ఆ విధముగనే విస్తీర్ణ పృష్ఠము కలదానవును, పురీష్యాగ్నికి సుఖాసనమును అగుము. (ఇయర్తి=గచ్ఛతీతి అర్వా=గమన కుశలః. ఈ మంత్రము నుచ్చరించుచు పురీష్యాగ్ని గాడిదయొక్క వీపుపైని ఉంచవలెను.)

7. అర్థము: హే అఙ్గిరః!=ఓ అగ్నీ!, త్వమ్=నీవు, మానుషీభ్యః ప్రజాభ్యః=మనూత్పాదితులైన మృగ గవాది సర్వవిధ ప్రజలకొఱకు, శివః=శాంతుఁడవు, భవ=కమ్ము. (కించ=మఱియు, త్వమ్=నీవు,) ద్యావాపృథివీ అభి=ద్యావాభూముల నుద్దేశించి, మా శుచః=శోకమును పొందవద్దు. అన్తరిక్షమ్ అభి=అంతరిక్షము నభిలక్షించి, మా శుచః. వనస్పతీన్ అభి=వృక్షముల నుద్దేశించి, మా శుచః.

తాత్పర్యము: అగ్ని పూర్వము అంగిరస ఋషులచే సంపాదించఁబడుటవలనఁ గాని, అంగసౌష్ఠవము కలిగియుండుటవలనఁ గాని, అంగిరశ్శబ్ద వాచ్యుఁడగుచున్నాఁడు. అటువంటి ఓ యగ్నీ! మనూత్పాదితులైన సర్వవిధ ప్రజల కొఱకు శాంతుఁడవు కమ్ము. మఱియు నీవు ద్యావాభూమ్యాదుల నుద్దేశించి శోకింపకుము. (ఈ మంత్రమును పఠించుచు గార్దభముపై నుంచఁబడిన పురీష్యాగ్నిని అభిమంత్రించవలెను.)

8. అర్థము: వాజీ=(ఈ)అశ్వము, కనిక్రదన్=సంతోషముచే హేషాశబ్దమును చేయుచు, ప్ర ఏతు=ప్రథమమున వెళ్లుఁగాక. రాసభః=గాడిద, నానదత్=హర్షముచే శబ్దము చేయుచు, పథ్యా=గమన శీలమై, పురీష్యమ్ అగ్నిమ్=పురీష్యాగ్నిని, భరన్(అపి)=భరించుచున్నను, ఆయుషః పురా=స్వకీయమైన ఆయువుకంటె పూర్వము, మా పాది=మరణించకుండుఁగాక.

తాత్పర్యము: ఈ తురగము సంతోషముతో హేషా శబ్దము చేయుచు (సకిలించుచు) ముందు పోవుఁగాక. పిమ్మట గార్దభము సంతోషముతో ధ్వని చేయుచు గమనశీలము కలదియై దాహకమైన పురీష్యాగ్నిని భరించుచున్నదైనను తనకు విధి నిర్దేశించిన అయువుకంటె ముందుగా అపమృత్యువుచే మరణించకుండుఁగాక. (ఈ 8, 9, 10 ఋక్కులను పఠించుచు ఋత్విగ్యజమానులు ముందు అశ్వమును, దానివెనుక గార్దభమును నడిపించుకొనుచు రావలెను.)

9. అర్థము: హే వృషదాః!=సేచన సమర్థములైన ఓ అశ్వ గర్దభములారా!, వామ్=మీలో, రాసభః=గార్దభము, కనిక్రదత్=హర్షముచే మిక్కిలి శబ్దము చేయుచు, రథే=రథసదృశమైన మృద్భారమునందు, సుయుక్తః=బాగుగ ప్రయుక్తమైనది. వామ్=మీలో, సః=అటువంటి గర్దభము, దూతః=రాజప్రేషిత దూతవలె, ఆశుః=శీఘ్రగామియై, ఇతః=ఈ ప్రదేశమునుండి, పురీష్యమ్ అగ్నిమ్=అగ్ని హేతువైన మృత్తును, వహాత్=వహించుఁగాక.

తాత్పర్యము: సేచన సమర్థములైన ఓ అశ్వగర్దభములారా! మీ ఇద్దరిలో ఈ గార్దభము సంతోషముతో ఎక్కువగా శబ్దము చేయుచు రథమువంటి మృద్భారమునందు (మృత్తుయొక్క బరువునందు) బాగుగ ప్రయోగించఁబడినది. మీ యిద్దఱిలోను అటువంటి గార్దభము రాజుచే పంపఁబడిన దూతవలె శీఘ్రగామి యగుచు ఈ ప్రదేశము నుండి పురీష్యాగ్నిని వహించుఁ గాక. (వినియోగము పూర్వోక్తము. ఇది రెండవ ఋక్కు.)

10. అర్థము: వృషా=సేచన సమర్థమైన గార్దభము, అపాం గర్భమ్=ఉదకములకు గర్భస్థానమును, సముద్రియమ్=సముద్రమునందు పుట్టినట్టియు, వర్షణమ్=ఫలాభివర్షణ సమర్థమును అయిన, అగ్నిమ్=పురీష్యాగ్నిని, భరన్=వహించుచు, (గచ్ఛతు=వెళ్ళుఁగాక.) హే అగ్నే!=అటువంటి ఓ యగ్నీ!, వీతయే=ప్రజననాదికముకొఱకు, ఋతం సత్యం చ ప్రతి=భూమిని స్వర్గమును గూర్చి, ఆయాహి=రమ్ము.

తాత్పర్యము: సేచన సమర్థమైన గార్దభము ఉదకములకు గర్భమును, సముద్రోత్పన్నమును, ఫలాభివర్షియునగు పురీష్యాగ్నిని వహించుచు వెళ్ళుఁగాక. అగ్ని మేఘములలోని ఉదకములలో విద్యుద్రూపమున ఉండును. కావున అగ్ని ఉదకముల గర్భముగా వర్ణించఁబడెను. సముద్రమునందు బడబాగ్ని రూపమున నుండును.

కనుక సముద్రియమని చెప్పఁబడెను. అటువంటి అగ్నీ! నీవు ప్రజననాదికముకొఱకు ద్యావాభూములను గూర్చి రమ్ము. అవశ్యముగ కలిగెడి కృష్యాది ఫలమునకు హేతు వగుటచే ఋత శబ్దముచే పృథివి వివక్ష చేయఁబడినది. అవశ్యముగ సంభవించునట్టి కర్మఫలమునకు హేతు వగుటచే సత్య శబ్దముచే స్వర్గము వివక్షింపఁబడినది. (ఇది మూఁడవ ఋక్కు. వినియోగము పూర్వోక్తమే.)

11. అర్థము: హే ఓషధయఃఁ=హే ఓషధులారా!, అత్ర=ఈ ప్రదేశమునందు, యుష్మాన్ అభి=మిమ్ము అభిముఖముగాఁ జేసికొని, ఆ యస్తమ్=వచ్చుచున్నట్టియు, శివమ్=శాంతమునైన, ఏతమ్ అగ్నిమ్=ఈ అగ్నిని, ప్రతిగృహ్ణీత=స్వీకరించుఁడు. (అయమ్=ఈ యగ్ని,) అరాతీఃశత్రు సమానములైన, విశ్వాఃఅమతీఃరోగజన్యములైన సర్వబాధలను, వ్యస్యన్=పరిహరించుచు, యుష్మాసు=మీయందు, నిషీదన్=కూర్చున్నవాఁడై, నఃమా యొక్క, దుర్మతిమ్=ప్రమాదాలస్యాదియుక్తమైన దుష్టబుద్ధిని, అపహనత్=పోఁగొట్టుఁగాక.

తాత్పర్యము: ఓ ఓషధులారా! ఈ ప్రదేశమునందు మీ కభిముఖముగ వచ్చుచున్న శాంతమైన ఈ యగ్నిని స్వీకరించుఁడు. ఈ యగ్నియు శత్రుసమానములైన రోగజన్య బాధల నన్నింటిని పరిహరించుచు మీ యందు కూర్చుండి మా దుర్మతిని పోఁగొట్టుఁగాక. ("ఓషధయఃఁ" ఇత్యాది ఋక్కులను రెండింటిని పఠించుచు విహార ప్రదేశమున కుత్తరదిశయందు పరిశ్రితములును, పుష్పవంతములును, ఫలవంతములునైన ఓషధులందు పరిష్యాగ్నిని ఉంచవలెను. ఇది ప్రథమ ఋక్కు.)

12. అర్థము: పుష్పావతిఃప్రశస్త పుష్పములు కలవియు, సుపిప్పలాఃశోభన ఫలోపేతములునగు, ఓషధయఃఁ!=ఓ ఓషధులారా!. వీనం ప్రతి=ఈ యగ్నిని గూర్చి, మోదధ్వమ్=సంతోషించుఁడు. అయమ్=ఈ యగ్ని, వఃమీకు, ఋత్వియఃగర్భఃఋతుకాలీన గర్భమై, ప్రత్నమ్=పురాతనమైన, సధస్థమ్=గర్భయోగ్య స్థానమును, ఆసదత్=పొందెను.

తాత్పర్యము: ప్రశస్త పుష్పవంతములు, శోభన ఫలోపేతములునైన ఓ ఓషధులారా! ఈ యగ్నిని గూర్చి సంతుష్టులు కండు. ఈ యగ్ని మీకు ఋతుకాలీన గర్భమై పురాతనమైన గర్భయోగ్య స్థానమును పొందినవాఁడు. (వినియోగము పూర్వోక్తము. ఇది రెండవ ఋక్కు.)

చతుర్థానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే ప్రథమప్రపాఠకే పఞ్చమోఽనువాకః।

మూలము: [1]వి పాడసా పృథునా శోశుచానో బాధస్వ ద్విషో రక్షసో అమీవాః। సుశర్మణో బృహతః శర్మణి స్యామగ్నేరహగ్ం సువస్య ప్రణీతౌ। [2]ఆపో హి ష్ఠా మయోభువస్తా న ఊర్జే దధాతన। మహే రణాయ చక్షసే। [3]యో వః శివతమో రసస్తస్య భాజయతేహ నః। ఉశతీరివ మాతరః। [4]తస్మా అరం గమామ వో యస్య క్షయాయ జిన్వథ। ఆపో జనయథా చ నః। [5]మిత్రః (౧)సగ్ంసృజ్య పృథివీం భూమిం చ జ్యోతిషా సహ। సుజాతం జాతవేదస మగ్నిం వైశ్వానరం విభుమ్। [6]అయక్ష్మాయ త్వా సగ్ంసృజామి ప్రజాభ్యః। విశ్వే త్వా దేవా వైశ్వానరాః సగ్ంసృజన్త్వానుష్టుభేన ఛన్దసాఽఙ్గిరస్వత్। [7]రుద్రాః సంభృత్య పృథివీం బృహజ్జ్యోతిః సమీధిరే। తేషాం భానురజస్రా ఇచ్ఛుక్రో దేవేషు రోచతే। [8]సగ్ంసృష్టాం వసుభీ రుద్రై ర్దీక్షాయై కర్మణ్యాం మృదమ్। హస్తాభ్యాం మృద్వీం కృత్వా సినీవాలీ కరోతు (౨)తామ్। [9]సినీవాలీ సుకపర్దా సుకురీరా స్వపశా। సా తుభ్యమధితే మహ ఓఖాం దధాతు హస్తయోః। [10]ఉఖాం కరోతు శక్త్యా బాహుభ్యా మదితిర్ధియా। మాతా పుత్రం యథోపస్థే సాఽగ్నిం బిభర్తు గర్భ ఆ। [11]ముఖస్య శిరోఽసి [12]యజ్ఞస్య పదే స్థః। [13]వసవస్త్వా కృణ్వన్తు గాయత్రేణ ఛన్దసాఽఙ్గిరస్వ త్పృథివ్యసి రుద్రాస్త్వా కృణ్వన్తు త్రైష్టుభేన ఛన్దసాఽఙ్గిరస్వ దన్తరిక్షమసి (౩)ఆదిత్యాస్త్వా కృణ్వన్తు జాగతేన ఛన్దసాఽఙ్గిరస్వ ద్ద్యౌరసి విశ్వే త్వా దేవా వైశ్వానరాః కృణ్వన్త్వానుష్టుభేన

చన్దసాఽఙ్గిరస్వద్ధ్రువోఽసి ధారయా మయి ప్రజాగ్ం రాయస్పోషం గౌపత్యగ్ం సువీర్యగ్ం సజాతాన్యజమానాయా[14]దిత్యై రాస్నాఽస్య[13]దితిస్తే బిలం గృహ్ణాతు పాత్ర్యేన చన్దసాఽఙ్గిరస్వత్। [16]కృత్వాయ సా మహీముఖాం మృన్మయీం యోనిమగ్నయే। తాం పుత్రేభ్యః సం ప్రాయచ్ఛదదితిః శ్రపయానితి ॥ 4 ॥

(మిత్రః కరోత్వన్తరిక్షమసి ప్ర చత్వారి చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే ప్రథమప్రపాఠకే పఞ్చమోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: చతుర్థానువాకమునందు మృదాహరణము చెప్పఁబడినది. ఈ పంచమానువాకమునందు ఉఖానిర్మాణము చెప్పఁబడుచున్నది. ఉఖా=మట్టితో నిర్మించఁబడు పాత్రవిశేషము. దీనియందు అగ్నిని ఉంచుదురు.

1. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, పృథునా=విస్తృతమైన, పాజసా=బలముచే, శోశుచానఃదీపించుచున్న, (త్వమ్=నీవు), ద్విషఃశత్రువులను, రక్షసఃరాక్షసులను, అమీవాఃరోగములను, విబాధస్వ=విశేషముగ బాధించుము. అహమ్=నేను, సుశర్మణఃమంచి సుఖము కలిగినట్టియు, బృహతఃప్రౌఢమును, సుహవస్య=సుఖముగ ఆహ్వానింప శక్యుఁడునగు, అగ్నేః=అగ్నియొక్క, ప్రణీతౌ=పరిచర్య యందలి, శర్మణి=సుఖమునందు, స్యామ్=ఉందును.

తాత్పర్యము: ఓ యగ్నీ! విస్తృతబలముతో దీపించుచున్న నీవు శత్రువులను, రాక్షసులను, రోగములను విశేషముగ బాధించుము. నీవు మంచి సుఖము కలవాఁడవు. ప్రౌఢుఁడవు. సుఖముగ ఆహ్వానించుటకు సాధ్యుఁడవు. అటువంటి నీయొక్క పరిచర్య జరుగుచుండఁగా కలిగెడి సుఖమునందు నేను ఉండెదను. (ఈ మంత్రమును పఠించుచు పురీష్యాగ్నిని కట్టిన మూటను ఊడఁదీయవలెను.)

2. అర్థము: హే అపఃఓ ఉదకములారా!, (యూయం)హి=మీరే, మయోభువఃసుఖమును కలుగఁజేయువారు, స్థఃకండు. తాఃఅటువంటి మీరు, నఃమమ్ము, ఊర్జే=భవదీయ రసానుభవము కొఱకు, దధాతన=స్థాపించుఁడు. (కించ=మఱియు), మహే=గొప్పదియు, రణాయ=రమణీయమునగు, చక్షసే=దర్శనముకొఱకు, దధాతన=స్థాపించుఁడు.

తాత్పర్యము: ఓ ఉదకములారా! మీరే సుఖమును కలుగఁజేయువారు కండు. అటువంటి మీరు మమ్ము భవదీయ రసాను భవముకొఱకు స్థాపించుఁడు. మఱియు, మహోంతమును, రమణీయమునగు దర్శనముకొఱకు స్థాపించుఁడు. మమ్ము పరతత్త్వ సాక్షాత్కార యోగ్యులనుగాఁ జేయుఁడని భావము. ఉదకములు స్నాన పానాది హేతువు లగుటచే సుఖోత్పాదకము లగుట ప్రసిద్ధము. (ఈ మంత్రమును పఠించుచు ఊడఁదీసిన మూటలోని పురీష్యాగ్నిపైని ఉదకములను చల్లవలెను.

3. అర్థము: వఃమీకు, శివతమఃశాంతతమమైన, యఃరసఃఏ రసము, (అస్తి=కలదో,) ఇహఈ కర్మయందు, నఃమమ్ము, తస్యఆ రసమునకు, ఉశతీఃప్రీతియుక్తులైన, మాతరఃఇవతల్లులవలె, ధాజయతపొందించుఁడు.

తాత్పర్యము: మీకు శాంతతమమైన (సుఖైక హేతువైన) రసము ఏది కలదో, ఈ కర్మయందు మాకు ఆ రసమును ప్రేమ కల తల్లులు తమ పత్యలకు స్తన్యరసము నందించువిధముగ పొందించుఁడు. (వినియోగము పూర్వ మంత్రోక్తమే.)

4. అర్థము: యస్యఏ రసముయొక్క, క్షయాయనివాసముచేత, (తృతీయార్థే చతుర్థీ.) జిన్వథమీరు సంతృప్తి లగుచున్నారో, తస్మైఆ రసముకొఱకు, వఃమిమ్ము, అరమ్మిక్కిలి, గమామపొందుదుము. చమఱియు, హే ఆపఃఓ ఉదకములారా!, (యూయమ్=మీరు,) నఃమమ్ము, జనయథాప్రజోత్పాదకులనుగా చేయుఁడు.

తాత్పర్యము: ఏ రసము ఉండుటచే మీరు తృప్తి లగుచున్నారో, ఆ రసముకొఱకు మిమ్ము అత్యంతము పొందుదుము. మఱియు ఓ ఉదకములారా! మీరు మమ్ము ప్రజోత్పాదకులనుగాఁ జేయుఁడు. (వినియోగము పూర్వోక్తమే.)

5. అర్థము: మిత్రఃమిత్ర నామక దేవుఁడు, పృథివీమ్విస్తృతమైన, భూమిమ్(ఈ)మృత్తును, చఉదకములను, జ్యోతిషా సహఅర్మకపాలాదికముతో కూడ, సంసృజ్యబాగుగ కలిపి, జాతవేదసమ్పుట్టిన సర్వప్రాణిని తెలిసినట్టియు, వైశ్వానరమ్సర్వమానవ సంబంధియు, విభుమ్సర్వ యజమాన గృహములందు వ్యాపించినవాఁడునగు, అగ్నిమ్అగ్ని శబ్దోపలక్షితమైన ఉఖమ, సుజాతమ్బాగుగ నిర్మిత మైనదిగా, (అకరోత్చేసెను.

తాత్పర్యము: అందఱకు అప్తుఁడైన మిత్ర దేవుఁడు విస్తృతమైన మృత్తును ఉదకములను దార్ఢ్యముకొఱకు అర్మకపాలాదిక ములతో మేళనము చేసి మంచి ఉఖమ నిర్మించెను. ఇచట ఉఖ అగ్నిశబ్దోపలక్షితము. అర్మకపాలము అనఁగా:-కనుఱెప్పయొక్క రోమము. అర్మకపాలాదికమును మృత్తుతో మేళవింపఁజేసి నిర్మించిన ఉఖ దృఢముగ నుండును. ఈ విషయము "మిత్రఃసంసృజ్య ---అజలోమభిః" అను కల్పసూత్రమునందు వివరించఁబడినది. ఈ అగ్ని పుట్టిన సర్వమానవులను గుర్తెఱిఁగినవాఁడు కనుక విశ్వమానవ సంబంధి. ప్రతి యజ్ఞకర్తయొక్క గృహమునందును ఉన్నవాఁడు కనుక వ్యాప్తుఁడు. (ఈ 5, 6 మంత్రములను పఠించుచు పురీష్యాగ్నిని అర్మకపాలములు, సీసము, వేణ్యంగారము మున్నగు పదార్థములతో కలుపవలెను.)

6. అర్థము: హే అగ్నేఃఓ పురీష్యాగ్నీ!, త్వానిన్ను, ప్రజాభ్యఃప్రజలయొక్క, (షష్ఠ్యర్థే చతుర్థీ.) అయక్ష్మాయరోగాభావముకొఱకు, సంసృజామిఅర్మకపాలాదులతో కలుపుచున్నాను. వైశ్వానరాఃసర్వపురుషోపకారులగు విశ్వే దేవాఃసర్వదేవతలు, ఆనుష్టుభేన ఛన్దసాఅనుష్టుప్ ఛందస్సుతో (కూడినవారై), త్వానిన్ను, అఙ్గిరస్వత్అంగిరస ఋషులవలె, సంసృజన్తుకలుపుదురు గాక.

తాత్పర్యము: ఓ పురీష్యాగ్నీ! ప్రజలకు రోగములు లేకుండుటకై నిన్ను అర్మకపాలాదులతో కలుపుచున్నాను. సర్వ పురుషోపకారులగు సర్వదేవతలును అనుష్టుప్ ఛందస్సుతో కూడినవారై అనఁగా– అనుష్టుప్ ఛందోయుక్తమైన మంత్రమును పఠించుచున్నవారై పూర్వము అంగిరస ఋషులు కలిపినవిధముగ నిన్ను కలుపుదురుగాక. (వినియోగము పూర్వోక్తము.)

7. అర్థము: రుద్రాః=రుద్రు లనెడి దేవతలు, పృథివీమ్=ఉఖానిష్పాదికయగు మృత్తును, సంభృత్య=బాగుగ మర్దించి, బృహత్ జ్యోతిః=ప్రౌఢమైన అగ్నిని, సమీధిరే=బాగుగ దీపింపఁజేసిరి. తేషామ్=ఆ రుద్రులయొక్క, అయమ్=ఈ యగ్ని, భానుః=భాసమానమై, అజస్రః ఇత్=నిరంతరమే అయి, శుక్రః=దీప్తియుక్తమై, దేవేషు=దేవతలందు, రోచతే=ప్రకాశించుచున్నది.

తాత్పర్యము: రుద్రు లనెడి దేవతలు ఉఖానిష్పాదకమైన మట్టిని మృదువుగా అగునట్లు హస్తములతో బాగుగ మర్దించి ప్రౌఢాగ్నిగా దీపింపఁజేసిరి. ఆ రుద్రులయొక్క ఈ యగ్ని భాసమానమును, విచ్ఛిత్తి లేనిదిగనే దీప్తియుక్తమునై దేవతలందు శోభించుచున్నది. (ఈ మంత్రమును పఠించుచు పూర్వోక్తమైన మృత్తును చిన్నదిగాఁ జేయవలెను.)

8. అర్థము: ధీరైః=బుద్ధిమంతులైన, రుద్రైః=రుద్రులచేతను, వసుభిః=వసువులచేతను, సంసృష్టామ్=బాగుగ కలుపఁబడినదియు, కర్మణ్యామ్=కర్మయోగ్యమైనదియునగు, మృదమ్=మృత్తును, సినీవాలీ=సినీవాలి దేవత, హస్తాభ్యామ్=హస్తములతో, మృద్వీం కృత్వా=మృదువుగా చేసి, తామ్=ఆ మృత్తును, కరోతు=ఉఖనుగా చేయుఁగాక.

తాత్పర్యము: పూర్వమంత్రమునందలి రుద్ర శబ్దము వసువులకు కూడ ఉపలక్షకము. బుద్ధిమంతులైన రుద్రులు వసువులు కర్మయోగ్యమైన ఉఖగా కలిపిన మృత్తును సినీవాలి దేవత మఱల తన హస్తములతో మృదువుగాఁ జేసి ఆ మృత్తును ఉఖనుగాఁ జేయుఁగాక. (ఈ మంత్రమును పఠించుచు మట్టిని యజమానునకు ఈయవలెను.)

9. అర్థము: యా=ఏ, సినీవాలీ=సినీవాలి దేవత, సుకపర్దా=స్త్రీలకు ఉచితమైన కేశబంధ విశేషము కలదియో, సుకురీరా=స్త్రీలు శృంగారమునకై శిరస్సునందు ధరించునట్టి మంచి జాలకము కలదియో, స్వోపశా=మంచి శయనమునకు సాధనములైన మంచి అవయవ విశేషముల సమూహము కలదియో, సా=ఆ సినీవాలి, హే మహీ అదితేః=ప్రౌఢయైన ఓ భూమిదేవీ!, తుభ్యమ్=నీయొక్క, (షష్ఠ్యర్థే చతుర్థీ.) హస్తయోః=హస్తములందు, ఉఖామ్=ఉఖను, ఆ దధాతు=అంతటను ఉంచుఁగాక.

తాత్పర్యము: ప్రౌఢయైన ఓ భూమిదేవీ! సుకపర్దాది విశేషణ విశిష్టయైన సినీవాలి దేవత నీ చేతులందు ఉఖను ఉంచుఁగాక. (ఈ మంత్రమును పఠించుచు అధ్వర్యుఁడు సంస్కృతమైన మట్టిని యజమానున కీయవలెను. ఇది ద్వితీయ మంత్రము.)

10. అర్థము: (ఇయమ్) అదితిః=ఈ అదితి, ధియా=బుద్ధికౌశలముచేతను, బాహుభ్యామ్=హస్తకౌశలముచేతను, శక్త్యా=శరీరబలముచేతను, (ఇమామ్) ఉఖామ్=ఈ ఉఖను, కరోతు=చేయుఁగాక. మాతా=తల్లి, ఉపస్థే=ఉత్సంగమునందు (తొడయందు), పుత్రం యథా=పుత్రునివలె, సా=ఆ అదితి, గర్భే=తన ఉత్సంగమునందు, అగ్నిమ్=అగ్నిని, ఆ=కర్మపరిసమాప్తి పర్యంతము, బిభర్తు=భరించుఁగాక.

తాత్పర్యము: ఈ అదితి(భూమిదేవి)బుద్ధికౌశలముతోను, హస్తనైపుణ్యముతోను, శరీరబలముతోను ఉఖను చేయుఁగాక. లోకమునందు తల్లి తన కుమారుని తన ఒడిలో నుంచుకొని భరించువిధముగ, ఆ అదితి ఈ యగ్నిని తన యుత్సంగమునందు కర్మసమాప్తి పర్యంతము భరించుఁగాక. (వినియోగము 9, వ మంత్రమున చెప్పఁబడినదియే. ఇది మూఁడవ ఋక్కు.)

11. అర్థము: (హే మృత్పిణ్డ!=ఓ మృత్పిండమా!, త్వమ్=నీవు,) మఖస్య=యజ్ఞమునకు, శిరః=శిరస్థానము, అసి=అగుచున్నావు.

తాత్పర్యము: ఓ మృత్పిండమా! నీవు యజ్ఞమునకు శిరస్థాన మగుచున్నావు. (ఈ మంత్రమును పఠించుచు పూర్వోక్త మైన మృత్తును ముద్దగాఁ జేయవలెను. మృత్పిండము=మట్టిముద్ద.)

12. అర్థము: (హే కృష్ణాజిన పుష్కరపర్ణే!=ఓ కృష్ణాజిన పుష్కర పర్ణములారా!, యువామ్=మీరు ఉభయులు,) యజ్ఞస్య=యజ్ఞమునకు, వదే=పాఁ రూపములు, స్థః=అగుచున్నారు.

తాత్పర్యము: ఇచట కృష్ణాజినము మెట్టతామరాకు యజ్ఞముయొక్క పాదములుగా వర్ణించఁబడినవి. ఈ మంత్రమును పఠించుచు కృష్ణాజినమును పుష్కర వర్ణమును స్పృశించవలెను.)

13. అర్థము: (హే ఊర్జే!=ఓ ఊర్జా!,) [1]త్వా=నిన్ను, వసవః=వసు దేవతలు, గాయత్రేణ ఛన్దసా=గాయత్రీ చ్ఛందో యుక్తమైన మంత్రముచే, అఙ్గిరస్వత్=అంగిరస ఋషులవలె, కృణ్వన్తు=చేయుదురు గాక. పృథివీ అసి=నీవు పృథివీ రూప మగుచున్నావు. [2]రుద్రాః=రుద్ర దేవతలు, త్వా, త్రైష్టుభేన ఛన్దసా=త్రిష్టుప్ ఛందోయుక్త మంత్రముచే, అఙ్గిరస్వత్, కృణ్వన్తు. అన్తరిక్షమ్ అసి=నీవు అంతరిక్ష రూప మగుచున్నావు. [3]ఆదిత్యాః=ఆదిత్య దేవతలు, త్వా, జాగతేన ఛన్దసా=జగతీ చ్ఛందోయుక్తమైన మంత్ర ముచే, అఙ్గిరస్వత్, కృణ్వన్తు. ద్యౌః అసి=నీవు ద్యులోక రూప మగుచున్నావు. [4]వైశ్వానరాః=సర్వ పురుషోపకారకులైన, విశ్వే దేవాః=సర్వదేవతలు, త్వా, ఆనుష్టుభేన ఛన్దసా=అనుష్టుప్ ఛందోయుక్త మంత్ర ముచే, అఙ్గిరస్వత్, కృణ్వన్తు. దిశః అసి=నీవు దిక్స్వరూప మగుచున్నావు. (హే ఊర్జే!=ఓ ఊర్జా!, త్వమ్=నీవు,) ధ్రువా=దృఢమైనదానవు, అసి=అగుచున్నావు. మయి=అధ్వర్యుఁడనైన నాయందు, యజమానాయ=యజమానునికొఱకును, ప్రజామ్=సంతానమును, రాయస్పోషమ్=ధన సమృద్ధిని, గౌపత్యమ్=పశుస్వామిత్వమును, సువీర్యమ్=మంచి సామర్థ్యమును, సజాతాన్=సజాతులను, ధారయా (ధారయ)=స్థాపించుము.

తాత్పర్యము: ఓ ఊర్జా! వస్వాది దేవతలు నిన్ను గాయత్ర్యాది ఛందోయుక్తములైన మంత్రములను పఠించుచు చేయుదురు గాక. నీవు పృథివ్యంతరిక్ష ద్యులోక దిక్స్వరూప మగుచున్నావు. నీవు దృఢమైనదానవు కావున అధ్వర్యుఁడనైన నాయందు; యజమానుని యందును ప్రజాదికమును స్థాపించుము. ఈ మంత్రసముదాయ మున నాలుగు యజుస్సులు కలవు. "ధ్రువాఽసి" అనునట్టి అంత్యభాగమును ప్రతి యజుస్సునందును సఘన్వయించుకొనవలెను. (ఈ యజుస్సులను పఠించుచు యజమానుఁడు ఊర్జను అనుమంత్రించ వలెను.)

14. అర్థము: హే రేవతీ=ఓ రేవతీ!, త్వమ్=నీవు, అదిత్యై=భూమిరూపమైన ఊర్జకు, (షష్ఠ్యర్థే చతుర్థీ.) రాస్నా=కాంచీగుణ స్థానీయమైన రశనవు, అసి=అగుచున్నావు. (రాస్నా=భాండముయొక్క కంఠమునందలి రశనవంటి గీత. రశనా=త్రాడు.)

తాత్పర్యము: తాత్పర్యము స్పష్టము. (నిర్మితమైన ఊర్జయొక్క కంఠముదగ్గఱ గీత గీయవలెను.)

15. అర్థము: (హే ఊర్జే!=ఓ ఊర్జా!,) అదితిః=భూమి, అఙ్గిరస్వత్=అంగిరస ఋషులవలె, పాఙ్క్తేన ఛన్దసా సహ=పంక్తి చ్ఛందోయుతమైన మంత్రము (ను చదువుచు) తో కూడ, తే=నీకు, బిలమ్=అంతశ్ఛిద్రమును, గృహ్ణాతు=చేయుఁగాక. (గృహ్ణాతు=కరోతు. ధాతూనా మనేకార్థత్వాత్.)

తాత్పర్యము: స్పష్టము. (ఈ మంత్రమును పఠించుచు ఉఖకు అంతశ్ఛిద్రమును చేయవలెను.)

16. అర్థము: సా అదితిః=ఆ అదితి, మృణ్మయీమ్=మృత్కార్యమును, అగ్నయే యోనిమ్=అగ్నికి కారణమును, మహీమ్=గొప్పదియునగు, ఉఖామ్=ఉఖను, కృత్వాయ=చేసి, తామ్=ఆ ఉఖను, పుత్రేభ్యః=పుత్రతుల్యులైన శ్రవణకారుల కొఱకు, "శ్రపయాన్ ఇతి"=వక్వము చేయుఁడని, సంప్రాయచ్ఛత్=బాగుగ ఒసఁగెను.

తాత్పర్యము: ఆ అదితి ఉఖను చేసి దానిని పక్వము చేయుఁడని శ్రపఁకారుల కొసఁగెను. ఉఖ మృణ్మయము. అగ్నికి కారణము. శ్రపఁకారులు భూదేవికి పుత్రసదృశులు. ఈ మంత్రమును పఠించుచు ఉత్తర దిశయందలి శాలపైని ఉంచవలెను. ఇచట శ్రపణ మనఁగా మృత్తుతో చేయఁబడిన ఉఖను కాల్చుట యని అర్థము.)

పంచమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే ప్రథమ ప్రపాఠకే షష్ఠోఽనువాకః

మూలము: [1]వసవస్త్వా ధూపయన్తు గాయత్రేణ ఛన్దసాఙ్గిరస్వ ద్రుద్రాస్త్వా ధూపయన్తు త్రైష్టుభేన ఛన్దసాఙ్గిరస్వ దాదిత్యాస్త్వా ధూపయన్తు జాగతేన ఛన్దసాఙ్గిరస్వద్విశ్వే త్వా దేవా వైశ్వానరా ధూపయన్త్వానుష్టుభేన ఛన్దసాఙ్గిరస్వ దిన్ద్రస్త్వా ధూపయన్త్వఙ్గిరస్వ ద్విష్టుస్త్వా ధూపయన్త్వఙ్గిరస్వ ద్వరుణస్త్వా ధూపయత్వఙ్గిరస్వ [2]ఽదితిస్త్వా దేవీ విశ్వదేవ్యావతీ పృథివ్యాః సధస్థే ఒఙ్గిరస్వ త్తనత్వవట [3]దేవానాం త్వా పత్నీః (ఁ)దేవీర్విశ్వదేవ్యావతీః పృథివ్యాః సధస్థేఒఙ్గిరస్వ ద్ధధూతాఖే [4]ధిషణాస్త్వా దేవీర్విశ్వదేవ్యావతీః పృథివ్యాః సధస్థే ఒఙ్గిరస్వ దభీన్ధతాముఖే గ్నాస్త్వా దేవీర్విశ్వదేవ్యావతీః పృథివ్యాః సధస్థేఒఙ్గిరస్వ చ్ఛ్రిన్వయన్తూఖే వరూత్రయో జనయస్త్వా దేవీర్విశ్వదేవ్యావతీః పృథివ్యాః సధస్థేఒఙ్గిరస్వ త్వచస్తూఖే। [5]మిత్రైతాముఖాం పచైషా మా భేది। ఏతాం తే పరి దదామ్యభిత్త్యై। [6]అభీమామ్ (అ)మహినా దివం మిత్రో బభూవ సప్రథాః। ఉత శ్రవసా పృథివీమ్। [7]మిత్రస్య చర్షణిధృతః శ్రవో దేవస్య సానసిమ్। ద్యుమ్నం చిత్ర శ్రవస్తమమ్। [8]దేవస్త్వా సవితోద్వపతు సుపాణిః స్వఙ్గురిః। సుబాహురుత శక్త్యా। [9]అపద్యమానా పృథివ్యాశా దిశ ఆ పృణ। ఉత్తిష్ఠ బృహతీ భవోర్ధ్వా తిష్ఠ ధ్రువా త్వమ్। [10]వసవస్త్వా ఒఒచ్ఛ్వన్దన్తు గాయత్రేణ ఛన్దసాఒఙ్గిరస్వ ద్రుద్రాస్త్వాఒఒచ్ఛ్వన్దన్తు త్రైష్టుభేన ఛన్దసాఒఙ్గిరస్వ దాదిత్యాస్త్వా ఒఒచ్ఛ్వన్దన్తు జాగతేన ఛన్దసాఒ ఙ్గిరస్వద్విశ్వే త్వా దేవా వైశ్వానరా ఆ చ్ఛ్వన్దన్తస్త్వా

నుష్టుభేన ఛన్దసాఽఙ్గిరస్వత్ ॥3॥ (పత్నీరిమాగ్ం రుద్రాస్త్వాఽఽచ్ఛృన్దన్త్వేకాన్నవిగ్ంశతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే ప్రథమప్రపాఠకే షష్ఠోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: పంచమానువాకమునందు ఉఖానిర్మాణము చెప్పఁబడినది. ఈ షష్ఠానువాకమునందు ఉఖాసంస్కారము చెప్పఁబడుచున్నది. ఉఖాసంస్కార మనఁగా ఉఖకు అగ్నిసంస్కారము.

1. అర్థము: [1](హే ఊఖేః=ఓ ఊఖాఃl,) త్వా=నిన్ను, వసవఃఅష్టవసువులు, గాయత్రేణ ఛన్దసా=గాయత్రీ ఛ్ఛందో యుక్తమయిన మంత్రముచే, అఙ్గిరస్వత్=అంగిరస ఋషులవలె, ధూపయన్తు=ధూమముచే సంస్కరింతురు గాక. [2]త్రైష్టుభేన ఛన్దసా=త్రిష్టుప్ ఛందోయుక్తమైన ఛందస్సుచే, అఙ్గిరస్వత్, రుద్రాఃఏకాదశ రుద్రులు, త్వా, ధూపయన్తు. [3]ఆదిత్యాఃద్వాదశ ఆదిత్యులు, త్వా, జాగతేన ఛన్దసా=జగతీ ఛ్ఛందోయుక్తమైన మంత్రముచే, అఙ్గిరస్వత్, ధూపయన్తు. [4]వైశ్వానరాఃసర్వనరులకు సంబంధించిన, విశ్వేదేవాఃసర్వదేవతలు, త్వా, ఆనుష్టుభేన ఛన్దసా=అనుష్టుప్ ఛందోయుక్తమైన మంత్రముచే, అఙ్గిరస్వత్, ధూపయన్తు. [5]ఇన్ద్రఃఇంద్రుఁడు, త్వా, అఙ్గిరస్వత్, ధూపయతు. [6]విష్ణుఃవిష్ణువు, త్వా, అఙ్గిరస్వత్, ధూపయతు. [7]వరుణఃవరుణ దేవుఁడు, త్వా, అఙ్గిరస్వత్, ధూపయతు.

తాత్పర్యము: ఓ ఊఖాఃl అష్టవసువులు, ఏకాదశ రుద్రులు మొదలగు దేవతలు గాయత్ర్యాది ఛ్ఛందోయుక్తములైన మంత్రములను పఠించుచు అంగిరస ఋషులవలె నిన్ను ధూమముచే సంస్కరింతురు గాక. (ఇవి ఏడు మంత్రములు. ఈ ఏడు మంత్రములను పఠించుచు అశ్వశకృత్తులవలన పుట్టిన ధూమముచే ఊఖను సంస్కరించవలెను. శకృత్తు=మలము.)

2. అర్థము: హే అవటఃఓ అవట ప్రదేశమాఃl, విశ్వదేవ్యావతీ=సర్వదేవతలకు యోగ్యములైన ఉపచారములు కలిగినట్టి, అదితిఃదేవీ=అదితి దేవి, త్వా=నిన్ను, పృథివ్యాఃసధస్థే=భూమికి పైని, అఙ్గిరస్వత్=అంగిరస ఋషులువలె, ఖనతు=త్రవ్వఁగాక.

తాత్పర్యము: ఓ అవట ప్రదేశమాఃl అదితిదేవి నిన్ను భూమికి ఉపరిభాగమున అంగిరసులవలె త్రవ్వఁగాక. అదితిదేవి సర్వదేవతలకు యోగ్యములైన ఉపచారములు కలది. (ఈ మంత్రమును పఠించుచు గార్హపత్యాగ్నికి అగ్రభాగమునఁగల అవటమును త్రవ్వవలెను.)

3. అర్థము: హే ఊఖేః=ఓ ఊఖాఃl, విశ్వదేవ్యావతీఃసర్వదేవతలకు యోగ్యములైన ఉపచారములు కల, దేవానాం పత్నీఃదేవతల భార్యలు, పృథివ్యాఃభూమియొక్క, సధస్థేఉపరితలమున, త్వా=నిన్ను, అంగిరస్వత్=అంగిరసులవలె, దధతు=స్థాపింతురు గాక.

తాత్పర్యము: ఓ ఊఖాఃl, దేవతల భార్యలు నిన్ను భూమికి ఉపరితలమున అంగిరసులవలె స్థాపింతురు గాక. దేవతల భార్యలు సర్వదేవతల కర్తములైన ఉపచారములు కలవారు. దేవతలకు తగిన ఉపచారములు చేయువారని అర్థము. (ఈ మంత్రమును పఠించుచు పూర్వోక్తమైన అవటమునందు ఊఖను స్థాపించవలెను.)

4. అర్థము: హే ఊఖే!=ఓ ఊఖా!, ధిషణాః=విద్యాభిమానులును, విశ్వదేవ్యావతీః=సర్వదేవతల కర్తములైన ఉపచారములు కలవారునగు, దేవీః=దేవతలు, త్వా=నిన్ను, అఙ్గిరస్వత్=అంగిరసులవలె, పృథివ్యాః=భూమియొక్క, సధస్థే=ఉత్సంగమునందు, అభీన్ధతామ్=అంతటను జ్వలింపఁజేయుదురు గాక. విశ్వదేవ్యావతీః, గ్నాః దేవీః=ఛందోభిమాని దేవతలు, త్వా, పృథివ్యాః, సధస్థే, అఙ్గిరస్వత్, శ్రపయన్తు=పక్వ మగునట్లు చేయుదురు గాక. హే ఊఖే!, వరూత్రయః=హోతృ ప్రశాస్త్రాది సప్త ఋత్విక్కులందు అభిమానము కల దేవతలు, త్వా=నిన్ను, పచన్తు=పక్వము చేయుదురు గాక. విశ్వదేవ్యావతీః జనయః పత్నీ్నః=సర్వదేవతార్థోపచారములు కల "పేనేన్ద్రిస్య" ఇత్యాద్యనువాక్యోక్త దేవపత్నులు, పృథివ్యాః సధస్థే, త్వా, అఙ్గిరస్వత్, పచన్తు=పక్వ వరీక్ష చేయుదురు గాక.

తాత్పర్యము: ఈ మంత్రమునందు విద్యాభిమాని దేవతలు, ఛందోభిమాని దేవతలు, హోతృ ప్రశాస్త్రాది సప్త ఋత్విజుల నభిమానించు దేవతలు, దేవపత్నులు అని చతుర్విధ దేవతలు చెప్పఁబడిరి. 'విశ్వదేవ్యావతీః' అనునది ఛందోఽభిమానిదేవతలకు, దేవపత్నులకు విశేషణము. ఓ ఊఖా! విద్యాభిమాని దేవతలు నిన్ను జ్వలింపఁ జేయుదురు గాక. ఛందోభిమాని దేవతలు పక్వమగునట్లుగాఁ జేయుదురు గాక. హోతృ ప్రశాస్త్రాదుల నభిమానించు దేవతలు నిన్ను పక్వ మగునట్లు చేయుదురుగాక. దేవపత్నులు నీకు సంబంధించిన పక్వత్వమును పరీక్షింతురు. ఈ నాలుగు మంత్రములందును అంగిరస ఋషులు ఉపమానముగా చెప్పఁబడిరి. ఊఖను జ్వలింపఁజేయుట అనఁగా – ఊఖాపాత్రము కాల్చఁబడుటకు దానిలోపల వెలుపలఁ గూడ అగ్నినుంచి జ్వలింపఁ జేయుట అని యర్థము. పక్వ మగుట యనఁగా కాల్చఁబడుట అని యర్థము. (ఈ నాలుగు మంత్రములను పఠించుచు ఊఖయందు అగ్ని నుంచవలెను.)

5. అర్థము: హే మిత్ర!=సర్వప్రాణులకు హితకారివైన ఓ దేవా!, ఏతామ్ ఊఖామ్=ఈ ఊఖను, పచ=పక్వముగాఁ జేయుము. ఏషా=ఈ ఊఖ, మా భేది=భిన్నము కాకుండుఁ గాక. ఏతామ్=ఈ ఊఖను, అభిత్త్యై=పగులకుండుటకై, తే=నీకొఱకు, వరిదదామి=రక్షించుటకై ఇచ్చుచున్నాను.

తాత్పర్యము: సర్వప్రాణి హితకారివైన ఓ దేవా! నీవు ఈ ఊఖను పక్వము చేయుము (కాల్చుము). ఈ ఊఖ పగులకుండుఁగాక. పగులకుండుటకై ఈ ఊఖను రక్షించుటకొఱకు నీకు ఒసఁగుచున్నాను.

6. అర్థము: ప్రథాః=విస్తృత కీర్తి కల, మిత్రః=మిత్రదేవుఁడు, మహినా=మహిమచేత, దివమ్=ద్యులోక సదృశమైన దియు, ఉత=మఱియు, శ్రవసా=శ్రవణముచేత, పృథివీమ్=పృథివీ సదృశ మైనదియునగు, ఇమామ్=ఈ ఊఖను, అభి బభూవ=అంతటను పొందెను.

తాత్పర్యము: మిత్ర దేవుఁడు ఈ ఊఖను అంతటను పొందెను. మిత్రదేవుఁడు విస్తృత కీర్తి కలవాఁడు. ఊఖ ద్యులోక పదృశ మహిమ కలది. మఱియు శ్రవణముచేత పృథివీ సదృశ మైనది. వినియోగము పూర్వమంత్రమున చెప్పఁబడినదియే.

7. అర్థము: చర్షణీధృతః=మనుష్యులకు ధారయితయైన, మిత్రస్య దేవస్య=మిత్రదేవునకు, శ్రవః=శ్రవణయోగ్యమైన కీర్తి, (మహత్=గొప్పది, అస్తి=కలదు.) సానసిమ్=ఫలదాన శీలము కలదియు, ద్యుమ్నమ్=ధనము నొసఁగునదియు, చిత్రశ్రవస్తమమ్=అతిశయముగ చిత్రమైన కీర్తి కల ఊఖారూపమును, (సః=ఆ మిత్రుఁడు, పచతు=పక్వము చేయుఁగాక.)

తాత్పర్యము: సర్వమనుష్యులు సూర్యునివలన మనుగడము కొనసాగించుచున్నారు. కనుక సూర్యదేవుఁడు మనుష్యులకు ధారయిత. అట్టి సూర్యదేవునకు శ్రవణయోగ్యమైన మహాకీర్తి కలదు. అట్టి సూర్యదేవుఁడు ఈ ఊఖారూపమును వక్వము చేయుఁగాక. ఈ ఊఖ ధనము నొసఁగునది. చిత్రమైన అధిక కీర్తి కలది. (వినియోగము పూర్వమంత్రమువలెనే గ్రహించఁదగినది.)

8. అర్థము: హే ఊఖే!=ఓ ఊఖా!, సుపాణిః=శోభన హస్తములు కలవాఁడును, స్వఙ్గురిః=శోభనములైన వ్రేళ్లు కలవాఁడును, ఊత=మఱియు, సుబాహుః=శోభన బాహువులు కలవాఁడునగు, సవితా దేవః=సవితృ(సూర్య) దేవుఁడు, త్వా=నిన్ను, శక్త్యా=తనశక్తిచే, ఉద్వపతు=అవటమునుండి పైకి తీసికొనివచ్చుఁగాక.

తాత్పర్యము: ఓ ఊఖా!, సవితృదేవుఁడు తన శక్తిచే నిన్ను అవటమునుండి పైకి తీసికొనివచ్చుఁగాక. సవిత మంచి హస్తములు వ్రేళ్లు బాహువులును కలవాఁడు. మణిబంధమునకు ఉభయ పార్శ్వములందు ఉన్నట్టి భాగములు పాణిశబ్దముచేతను బాహుశబ్దముచేతను చెప్పఁబడుచున్నవి. శోభనాః అఙ్గులయః యస్య అసౌ=స్వఙ్గురిః. రేఫాదేశము ఛాందసము. (ఈ మంత్రమును పఠించుచు పక్వమైన ఊఖను అవటమునుండి పైకి తేవలెను.)

9. అర్థము: హే ఊఖే!=ఓ ఊఖా!, పృథివి=భూమియందు, త్వమ్=నీవు, అపద్యమానా=భంగము నొందనిదానవై, ఆశాః=ప్రాచ్యాది దిక్కులను, దిశః=ఆగ్నేయాది దిక్కులను, ఆ వృణ=అంతటను పూరించుము. ఉత్తిష్ఠ=పైకి లెమ్ము. బృహతీ=ప్రౌఢమైనదానవు, భవ=కమ్ము. ఊర్ధ్వా=ఊర్ధ్వముఖి వగుచు, ధ్రువా=స్థిరమై, తిష్ఠ=ఉండుము.

తాత్పర్యము: ఓ ఊఖా!, భూమియందు నీవు భంగపడనిదానవై ప్రాచ్యాది దిక్కులను, ఆగ్నేయాది దిక్కులను అంతటను పూరించుము. అవటము నుండి పైకి లెమ్ము. లేచి ప్రౌఢవు కమ్ము. అటువంటి నీవు ఊర్ధ్వముఖి వగుచు స్థిరముగ నుండుము. (ఈ మంత్రమును పఠించుచు ఊఖను ఉత్తర దిక్కున మట్టియందు ఉంచవలెను.)

10. అర్థము: హే ఊఖే!=ఓ ఊఖా!, వసవః=వసునామక దేవతలు, త్వా=నిన్ను, గాయత్రేణ ఛన్దసా=గాయత్రీ ఛందోయుక్త మంత్రముచే (మంత్రమును పఠించుచు), అఙ్గిరస్వత్=అంగిరస ఋషులవలె, ఆచ్ఛృన్దన్తు=తడుపుదురు గాక. రుద్రాః=రుద్రనామక దేవతలు, త్రైష్టుభేన ఛన్దసా=త్రిష్టుప్ ఛందోయుక్త మంత్రముచే, అఙ్గిరస్వత్, త్వా, ఆచ్ఛృన్దన్తు. ఆదిత్యాః=ఆదిత్యదేవతలు, అఙ్గిరస్వత్, త్వా, జాగతేన ఛన్దసా, ఆచ్ఛృన్దన్తు. వైశ్వానరాః విశ్వే దేవాః=సర్వమానవ సంబంధులైన సర్వదేవతలు, ఆనుష్టుభేన ఛన్దసా=అనుష్టుప్ ఛందోయుక్తమైన మంత్రముచే, అఙ్గిరస్వత్, త్వా ఆచ్ఛృన్దన్తు.

తాత్పర్యము: ఓ ఊఖా!, వస్వాది దేవతలు గాయత్ర్యాది ఛందోయుక్తములైన మంత్రములను పఠించుచు అంగిరస ఋషులు తడిపినవిధముగ నిన్ను తడుపుదురు గాక. (ఈ మంత్రసముదాయమునందు నాలుగు మంత్రములు కలవు. నాలుగు మంత్రభాగములను పఠించుచు మేఁకపాలతో ఊఖను తడువవలెను.)

షష్ఠానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే ప్రథమప్రపాఠకే సప్తమోఽనువాకః।

మూలము : [1]సమాస్త్వాఽగ్న ఋతవో వర్ధయన్తు సంవత్సరా ఋషయో యాని సత్యా। స దివ్యేన దీదిహి రోచనేన విశ్వా ఆ భాహి ప్రదిశః పృథివ్యాః। [2]సం చేధ్యస్వాగ్నే ప్ర చ బోధయైనముచ్చ తిష్ఠ మహతే సౌభగాయ। మా చ రిషదువసత్తా తే అగ్నే బ్రహ్మాణస్తే యశసః సన్తు మాఽన్యే। [3]త్వామగ్నే వృణతే బ్రాహ్మణా ఇమే శివో అగ్నే (౧)సంవరణే భవా నః। సపత్నహా నో అభిమాతిజిచ్చ స్వే గయే జాగృహ్యప్రయుచ్ఛన్। [4]ఇహైవాగ్నే అధి ధారయా రయిం మా త్వా ని క్రన్పూర్వచితో నికారిణః। క్షత్తర్మగ్నే సుయమమస్తు తుభ్యముపసత్తా వర్ధతాం తే అనిష్టృతః। [5]క్షత్తర్మాగ్నే స్వాయుః సగ్ం రభస్వ మిత్రేదాగ్నే మిత్రధేయే యతస్వ। సజాతానాం మధ్యమస్థా ఏధి రాజ్ఞామగ్నే విహవ్యో దీదిహీహ। [6]అతి (౨)నిహో అతి స్రిధోఽత్యచిత్తి మత్యరాతిమగ్నే।విశ్వా హ్యగ్నే దురితా సహస్వాథాస్మభ్యగ్ం సహవీరాగ్ం రయిం దాః। [7]అనాధృష్యో జాతవేదా అనిష్టృతో విరాడగ్నే క్షత్రభృద్దీదిహీహ। విశ్వా ఆశాః ప్రముఞ్చ న్మానుషీర్భియః శివాభిరద్య పరి పాహి నో వృధే। [8]బృహస్పతే సవితర్బోధయైనగ్ం సగ్ంశితం చిత్సన్తరాగ్ం సగ్ం శిశాధి। వర్ధయైనం మహతే సౌభగాయ (౩)విశ్వ ఏనమనుమదన్తు దేవాః। [9]అముత్ర భూయాదధ యద్యమస్య బృహస్పతే అభిశస్తేరముఞ్చాః। ప్రత్యౌహతా మశ్వినా మృత్యు మస్మాద్దేవానామగ్నే భిషజా శచీభిః। [10]ఉద్వయం

తమసస్పరి పశ్యన్తో జ్యోతిరుత్తరమ్। దేవం దేవత్రా సూర్యమగన్మ జ్యోతిరుత్తమమ్ ॥౪।

(ఇమే శివో అగ్నే ఽతి సౌభగాయ చతుస్త్రిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే ప్రథమప్రపాఠకే సప్తమోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: షష్ఠానువాకమునందు ఉఖాసంస్కారము చెప్పఁబడినది. ఈ సప్తమానువాకమునందు పంచపశ్వంగభూతములును, అగ్నికములైన పది సామిధేనులు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, సమాఃసంవత్సరము, సంవత్సరాఃఋతవఃసంవత్సరావయవములైన ఋతువులు మాసములు, అర్ధమాసములు, ఋషయఃమంత్రద్రష్టలు, యాని సత్యా (సన్తి)=ఏ సత్యవచనములు కలవో, తే సర్వేఽపివా రందఱును, త్వా=నిన్ను, వర్ధయన్తు=వృద్ధి నొందింతురు గాక. (తైఃవర్ధితఃత్వమ్=వారిచే వృద్ధి నొందించఁబడిన నీవు), దివ్యేన=ద్యులోకార్హమైన, రోచనేన=తేజస్సుచేత, సందీదిహి=బాగుగ దీపించుము. (కించ=మఱియు, త్వదీయ దీప్త్యా=నీ దీప్తిచే,) పృథివ్యాఃపృథివి సంబంధములైన, విశ్వాఃప్రదిశఃసమస్తములైన ప్రాచ్యాది దిక్కులను, అగ్నేయాద్యవాంతర దిక్కులను, ఆ భాహి=అంతటను ప్రకాశింపఁజేయుము.

తాత్పర్యము: ఓ అగ్నీ!, సంవత్సరములు, తదవయవములైన ఋతువులు, మాసములు, అర్ధమాసములు, మంత్రద్రష్టలు, సత్యవచనములు నిన్ను వృద్ధి నొందింతురు గాక. వర్ధితుఁడవైన నీవు ద్యులోకార్హమైన తేజస్సుచే దీపించుము. మఱియు నీ దీప్తిచే పృథివీ సంబంధములైన ప్రాచ్యాది దిక్కులను, అగ్నేయాది దిక్కులను అంతటను భాసింపఁజేయుము. (ఇది ప్రథమ ఋక్కు.)

2. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, త్వమ్=నీవు, సమిధ్యస్వ చ=స్వయముగను దీపించుము. ఏనమ్=ఈ యజమానుని, ప్రబోధయ చ=కర్మానుష్ఠానమునకై ప్రబుద్ధుని చేయుము కూడ. చ=మఱియు, మహతే సౌభగాయ=(యజమానుని యొక్క) మహాసౌభాగ్యము కొఱకును, ఉత్తిష్ఠ=ఉద్యుక్తుఁడవు కమ్ము. హే అగ్నేః ఓ యగ్నీ!, తే ఉపసత్తా చ=నీయొక్క పరిచారకుఁడును, మా రిషత్=హింసించఁబడకుండుఁ గాక. తే=త్వత్సంబంధులైన, బ్రహ్మాణఃబ్రాహ్మణులు. (ఋత్విగ్యజమానులు), యశసఃకీర్తిమంతులు, సన్తు=అగుదురు గాక. అన్యే=త్వత్పరిచర్యా విముఖులు, మా భూవన్=కీర్తిమంతులు కాకుందురు గాక.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు స్వయముగ కూడ దీప్తుఁడవు కమ్ము. ఈ యజమానుని కర్మానుష్ఠానముకొఱకు ప్రబోధితునిగ కూడ చేయుము. యజమానునియొక్క మహాసౌభాగ్యమునకై ఉద్యుక్తుఁడవు కమ్ము. ఓ యగ్నీ! నీ పరిచారకుఁడు కూడ హింసింపఁబడకుండుఁ గాక. ఇంకను బ్రాహ్మణులైన త్వదీయ ఋత్విగ్యజమానులు యశస్వంతు లగుదురు గాక. నీకు పరిచర్య చేయని యితరులు కీర్తిమంతులు కాకుందురు గాక.

3. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, ఇమే బ్రాహ్మణాఃఋత్విగ్యజమానులైన ఈ బ్రాహ్మణుల్లు, త్వామ్=నిన్ను, వృణతే=ఆరాధించుచున్నారు. హే అగ్నే!=ఓ యగ్నీ!, నఃమాయొక్క, సంవరణే=అపరాధములను ఆచ్ఛాదించుటయందు (కప్పిపుచ్చుటయందు), శివఃశాంతుఁడవు, భవా(భవ)=కమ్ము. చ=మఱియు, నఃమాకు, సపత్నహా=శత్రుఘాతుకుఁడవు, అభిమాతిజిత్=పాపజయకారివి, (భూత్వా=అయి), స్వే గయే=స్వకీయ గృహమునందు, అప్రయుచ్ఛన్=ప్రమాదమును చేయనివాఁడ వగుచు, జాగృహి=సావధానుఁడవు కమ్ము.

తాత్పర్యము: ఓ యగ్నీ! ఈ ఋత్విగ్యజమానులు నిన్ను సేవించుచున్నారు. ఓ యగ్నీ! మా యపరాధములను వెల్లడించకుము. మాకు వైరిఘాతుకుఁడవు, పాపమును జయించు (పోఁగొట్టు) వాఁడవునై స్వగృహమునందు ప్రమాదమును చేయనివాఁడ వగుచు సావధానుఁడవు కమ్ము. (మా హితమును విచారించుమని యర్థము. ఇది మూఁడవ సామిధేని ఋక్కు.)

4. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ, ఇహైవ=ఈ గృహమునందే, రయిమ్=ధనమును, అధిధారయా (ధారయ)=అధికముగ సంపాదించుము. పూర్వచితఃపూర్వము అగ్నిచయనము చేసినవారు, (అస్మాన్ ప్రతి=మమ్ముఁగూర్చి,) నికారిణఃనిరాకర్తలై, త్వా=(మేము చయనము చేయుచున్న) నిన్ను, మా నిక్రన్=నిరాకరించకుందురు గాక. హే అగ్నే!=ఓ అగ్నీ!, తుభ్యమ్=నీ(యొక్క) కొఱకు, క్షత్త్రమ్=బలము, సుయమమ్=సుస్థితము అగుఁగాక. తే=నీయొక్క, ఉపసత్తా=పరిచారకుఁడు, అనిష్టృతఃఎవనిచేతను హింసింపఁబడనివాఁడై, వర్ధతామ్=వృద్ధి నొందుఁగాక.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు ఈ గృహమునందే ధనము నధికముగ సంపాదించుము. మాకంటె పూర్వము అగ్నిచయనము చేసినవారు మమ్ము నిరాకరించక ఇప్పుడు మేము చయనము చేయుచున్న నిన్ను నిరాకరించకుందురు గాక. నీ బలము సుస్థిత మగుఁగాక. నీ పరిచారకుఁడు ఎవని చేతను ఏ మాత్రమును హింసింపఁబడని వాఁడగుచు వృద్ధి నొందుఁగాక. (ఇది నాల్గవ సామిధేనీ ఋక్కు.)

5. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, క్షత్త్రేణ=(నీ) బలముచేత, స్వాయుఃశోభనమైన (మా) ఆయువును, సంరభస్వసంరక్షించుము. హే అగ్నే!=ఓ యగ్నీ!, మిత్రధియేమిత్రులమైన మమ్ము నిలఁబెట్టుటయందు, మిత్రేణఅనుగ్రహాయుక్త చిత్తముతో, యతస్వ=ప్రయత్నించుము. సజాతానామ్=సజాతులైన బ్రాహ్మణులయొక్క, మధ్యమ(స్థఃస్థా=మధ్యప్రదేశమునందున్నవాఁడవు, ఏధి=అగుము. హే అగ్నే!=ఓ యగ్నీ!, (త్వమ్=నీవు,) ఇహ=ఈ భూమియందు, రాజ్ఞామ్=రాజులయొక్క, విహవ్యఃవివిధ యజ్ఞముల ప్రవర్తకుఁడ వగుచు, (ఏధి. "అస్త=భువి" ఇతి ధాతోఃలోటి మధ్యమ పురుషై కవచనమ్.)

తాత్పర్యము: ఓ అగ్నీ! శోభనమైన మా ఆయువును సంరక్షించుటయందు అప్రమత్తుఁడ వగుము. మిత్రులమైన మమ్ము నిలఁబెట్టుటయందు అనుగ్రహ యుక్తమైన మనస్సుతో ప్రయత్నించుము. బ్రాహ్మణులు అగ్నితో కూడ ప్రజాపతినుండి పుట్టుటచే అగ్నికి బ్రాహ్మణులు సజాతు లగుదురు. అట్టి సజాతులైన బ్రాహ్మణుల మధ్యమందుండుము. అనఁగా బ్రాహ్మణులను పూజించుము. రాజుల సంబంధములైన వివిధ కర్మలను ప్రవర్తింపఁజేయుచున్నవాఁడ వగుచు అతిశయముగ దీపించుము. (హూయతే అత్రేతి హవాఃయజ్ఞాఃవివిధాశ్చ తే హవాశ్చ విహవాఃవిహవాన్ అర్హతీతి విహవ్యఃవివిధ యజ్ఞ ప్రవర్తకఃఇది వంచమ ఋక్కు.)

6. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, నిహః=దురితములను, అతి సహస్వ=అతిశయముగ నశింపఁజేయుము. ద్విషః=రోగవిశేషములను, అతి సహస్వ=అధికముగ నశింపఁజేయుము. అచిత్తిమ్=కర్మజ్ఞాన విషయమైన అజ్ఞానమును, అతి సహస్వ=అధికముగ నశింపఁజేయుము. అరాతిమ్=(కర్మవిఘ్నకారియైన) శత్రువును, అతి సహస్వ. (కిం బహునాఁ=వేయేల) హే అగ్నే, విశ్వా (విశ్వాని) దురితా (ని) హి=సమస్తములైన అనిష్ట కారణములను కూడ, అతి సహస్వ. అథ=అనంతరము, అస్మభ్యమ్=మాకొఱకు, సహవీరామ్=వీరులైన పుత్రులతోఁ గూడిన, రయిమ్=ధనమును, దాఃఒసఁగుము.

తాత్పర్యము: ఓ అగ్నీ! నికృష్టములైన శ్వ సూకరాది జన్మల ప్రాప్తికి హేతువులైన దురితములను, శరీర శోషణాది హేతువులైన రోగవిశేషములను, కర్మానుష్ఠాన విషయమైన అజ్ఞానమును, కర్మవిఘ్న కారియైన శత్రువును అత్యంతము నశింపఁజేయుము. వేయేల సమస్తములైన అనిష్ట కారణములను కూడ నశింపఁజేయుము. అనంతరము వీరులైన పుత్రులతోఁ గూడిన ధనమును మాకొసఁగుము. ('హి' శబ్దః అపిశబ్దార్థకః. ఇది షష్ఠ ఋక్కు.)

7. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, అనాధృష్యః=ఎవనిచేతను హింసింపఁబడనివాఁడవును, జాతవేదాః=ఉత్పన్న సమస్త జగత్తును తెలిసినవాఁడవును, అనిష్టృతః=హింసింపఁబడనివాఁడవును, విరాట్=వివిధముగ ప్రకాశించువాఁడవును, క్షత్త్రభృత్=బలమును ధరించువాఁడవునగు నీవు, ఇహ=ఈ జన్మయందు, దీదిహి=దీపించుము. సః=అటువంటి నీవు, శివాభిః=శాంతములైన అనుగ్రహ దృష్టులతో, విశ్వాః ఆశాః=నిషిద్ధాచరణ విషయములైన ఆశలను, మానుషీః భయాః=మనుష్య సహజములైన భయములను, ప్రముఞ్చన్=ప్రకర్షగ నివారించుచు, అద్య=ఈ కర్మయందు, నఃమమ్ము, వృధే=అభివృద్ధికొఱకు, పరిపాహి=పరిపాలించుము.

తాత్పర్యము: ఓ అగ్నీ!, నీవు ఈ కర్మయందు దీపించుము. నీవు ఇఁకముందు ఎవనిచేతను హింసింపఁబడనివాఁడవు. పూర్వము ఎవనిచేతను హింసించఁబడనివాఁడవు. వివిధముగ ప్రకాశించువాఁడవు. బలవంతుఁడవు. ఓ అగ్నీ! అటువంటి నీవు శాంతములైన అనుగ్రహ దృష్టులతో నిషిద్ధాచరణ విషయములైన సమస్త తృష్ణలను, మనుష్య సహజములైన భయములను ప్రకర్షగ నివారించుచు ఈ కర్మయందు అభివృద్ధికై మమ్ము పరిపాలించుము. (ఇది సప్తమ సామిధేనీ ఋక్కు.)

8. అర్థము: బృహస్పతే! సవితః!=బృహస్పతి సవితృ దేవతల సదృశుఁడవైన ఓ యగ్నీ!, ఏనమ్=ఈ యజమానుని, బోధయ=కర్మయందు బుద్ధిమంతునిగా చేయుము. సంశితం చిత్=పూర్వమే నిశిత బుద్ధి కలవాఁడైనను ఇతనిని, సంతరాం సంశిశాధి=మరల కూడ బాగుగ అనుశాసనవంతునిగ చేయుము. ఏనమ్=ఈ యజమానుని, మహతే సౌభగాయ=మహాసౌభాగ్యముకొఱకు, వర్ధయ=వృద్ధి నొందించుము. విశ్వే దేవాఃసర్వదేవతలు, ఏనమ్=ఈ యజమానుని, అనుమదన్తు=ఇతఁడు యోగ్యుఁడని సంతసింతురు గాక.

తాత్పర్యము: బృహస్పతి సవితృదేవ సదృశుఁడవైన అగ్నీ! ఈ యజమానుని కర్మానుష్ఠానమునందు బుద్ధిమంతునిగా చేయుము. పూర్వమే నిశిత బుద్ధిసంపన్నుఁడైనను, ఇతనిని మఱల కూడ బాగుగ అనుశాసనవంతునిగ చేయుము. ఇతనిని మహాసౌభాగ్యముకొఱకు వృద్ధి నొందించుము. సర్వదేవతలు కూడ ఈ యజమానుఁడు యోగ్యుఁడని సంతోషింతురు గాక. (ఈ సామిధేనీ ఋక్కులు అగ్నేయములు కావున బృహస్పతి సవితృ శబ్దములు ఇచట అగ్నిపరములు. ఇది అష్టమ ఋక్కు.)

9. అర్థము: హే బృహస్పతే!=బృహస్పతి సదృశుఁడవైన ఓ యగ్నీ!, అముత్రభూయాత్=స్వర్గమునందు చిరావస్థానము నిమిత్తముగ, అధ=ఇప్పుడు, యమస్య అభిశస్తేఃయమసంబంధి హింసా నిమిత్త పాపమునుండి, (అస్మాన్=మమ్ము.) అముఞ్చఃయత్=విడిపించితివి కనుక, (అస్మాకమ్=మాకు, పరలోకవిషయే=పరలోక

విషయమున్న, చిన్తా నాస్తి=దిగులు లేదు.) హే అగ్నే!=ఓ యగ్ని!, దేవానాం భిషజా అశ్వినా=దేవతల వైద్యులైన అశ్వినీ దేవతలు, శచీభిః=స్వీయశక్తులచేత, అస్మాత్=ఈ యజమానునినుండి, మృత్యుమ్=అపమృత్యువును, ప్రత్యేహతామ్=నిరాకరింతురు గాక.

తాత్పర్యము: బృహస్పతి సదృశుడవైన ఓ యగ్ని! స్వర్గలోకమునందు చిరకాల ముండుట కారణముగ ఇప్పుడు యముడు హింసించుటకు నిమిత్తమైన పాపమునుండి మమ్ము విడిపించితివి. కనుక మాకు పరలోక విషయమైన చింత లేదు. ఓ యగ్ని! దేవతలకు వైద్యులైన అశ్వినీ దేవతలు తమ సామర్థ్యములచేత ఈ యజమానుని నుండి ఈ లోకమునందు అపమృత్యువును పోగొట్టుదురు గాక. (ధకారయుక్తః అధ శబ్దః 'ఇదానీమ్' ఇత్యేతస్మిన్నర్థే వర్తతే. ఇది నవమ సామిధేనీ ఋక్కు.)

10. అర్థము: వయమ్=మేము, తమసః=తమస్సుకంటె, ఉత్తరమ్=శ్రేష్ఠమైన, జ్యోతిః=అగ్ని సంబద్ధమైన జ్యోతిస్సును, ఉత్=ఉత్కర్షతో, పరి పశ్యన్తః=అంతటను చూచుచున్నవారమై, దేవత్రా=దేవతల(యందు)మధ్యమున, సూర్యం దేవమ్=సూర్యరూపమున ఉంటున్న, ఉత్తమం జ్యోతిః=అగ్ని సంబద్ధమే అయిన ఉత్తమ జ్యోతిస్సును, అగన్మ=పొందితిమి.

తాత్పర్యము: జ్యోతిస్సు తమోవినాశకము కావున తమస్సుకంటె ఉత్కృష్ట మైనది. అట్టి ఉత్కృష్ట తేజస్సును మేము ఉత్కర్షతో అంతటను చూచుచున్నవారమై దేవతల మధ్యమున సూర్యరూపమున ఉంటున్న అగ్ని సంబద్ధమే అయిన జ్యోతిస్సును పొందితిమి. (ఇది దశమ సామిధేనీ ఋక్కు.)

సప్తమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే ప్రథమప్రపాఠకే ఽష్టమోఽనువాకః।

మూలము: [1]ఊర్ధ్వా అస్య సమిధో భవన్త్యూర్ధ్వా శుక్రా శోచీగ్ంష్యగ్నేః। ద్యుమత్తమా సుప్రతీకస్య సూనోః। [2]తనూనపాదసురో విశ్వవేదా దేవో దేవేషు దీవ్యన్। పథ ఋఽనక్తి మధ్వా ఘృతేన। [3]మధ్వా యజ్ఞం నక్షసే ప్రీణానో నరాశగ్ంసో అగ్నే। సుకృద్దేవః సవితా విశ్వవారః। [4]అచ్ఛాయమేతి శవసా ఘృతేనేడానో వహ్నిర్నమసా। అగ్నిగ్ం స్రుచో అధ్వరేషు ప్రయత్సు। [5]స యక్షదస్య మహిమానమగ్నేః సః (ఇ)ఈ మన్ద్రాసు ప్రయసః। వసుశ్చేతిష్ఠో వసుధాతమశ్చ। [6]ద్వారో దేవీరన్వస్య విశ్వే వ్రతా దదన్తే అగ్నేః। ఉరువ్యచసో ధామ్నా పత్యమానాః। [7]తే అస్య యోషణే దివ్యే న యోనావుషాసానక్తా। ఇమం యజ్ఞమవతా మధ్వరం నః। [8]దైవ్యా హోతారా వూర్ధ్వ మధ్వరం నోఽగ్నే ర్జిహ్వామభి గృణీతమ్। కృణుతం నః స్విష్టిమ్। [9]తిస్రో దేవీర్బర్హిరేదగ్ం సదన్త్విడా సరస్వతీ (ఎ)భారతీ। మహీ గృణానా। [10]తన్నస్తురీప మద్భుతం పురుక్షు త్వష్టా సువీరమ్। రాయస్పోషం వి ష్యతు నాభిమస్మే। [11]వనస్పతేఽవ సృజా రరాణస్త్మనా దేవేషు। అగ్నిర్హవ్యగ్ం శమితా సూదయాతి। [12]అగ్నే స్వాహా కృణుహి జాతవేద ఇన్ద్రాయ హవ్యమ్। విశ్వే దేవా హవిరిదం జుషన్తామ్। [13]హిరణ్యగర్భః సమవర్తతాగ్రే భూతస్య జాతః పతిరేక ఆసీత్। స దాధార పృథివీం ద్యామ్ (ఇ)ఉతేమాం కస్మై దేవాయ హవిషా విధేమ। [14]యః ప్రాణతో నిమిషతో మహిత్వైక ఇద్రాజా జగతో బభూవ। య ఈశే

అస్య ద్విపద శ్చతుష్పదః కస్మై దేవాయ హవిషా విధేమ। [15]య ఆత్మదా బలదా యస్య విశ్వ ఉపాసతే ప్రశిషం యస్య దేవాః। యస్య ఛాయాఽమృతం యస్య మృత్యుః కస్మై దేవాయ హవిషా విధేమ। [16]యస్యేమే హిమవన్తో మహిత్వా యస్య సముద్రగ్ం రసయా సహా (ళ)ఆహుః। యస్యేమాః ప్రదిశో యస్య బాహూ కస్మై దేవాయ హవిషా విధేమ। [17]యం క్రన్దసీ అవసా తస్తభానే అభ్యైక్షేతాం మనసా రేజమానే। యత్రాధి సూర ఉదితౌ వ్యేతి కస్మై దేవాయ హవిషా విధేమ। [18]యేన ద్యౌరుగ్రా పృథివీ చ దృఢే యేన సువః స్తభితం యేన నాకః। యో అన్తరిక్షే రజసో విమానః కస్మై దేవాయ హవిషా విధేమ। [19]ఆపో హ యన్మహతీ ర్విశ్వమ్ (ఽ)ఆయన్దక్షం దధానా జనయన్తీ రగ్నిమ్। తతో దేవానాం నిరవర్తతాసురేకః కస్మై దేవాయ హవిషా విధేమ। [20]యశ్చిదాపో మహినా పర్యపశ్యద్దక్షం దధానా జనయన్తీ రగ్నిమ్। యో దేవేష్వధి దేవ ఏక ఆసిత్కస్మై దేవాయ హవిషా విధేమ ॥౬॥

(అగ్నేః స సరస్వతీ ద్యాగ్ం సహ విశ్వం చతుస్త్రిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే ప్రథమప్రపాఠకే ఒష్టమోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: సప్తమానువాకమునందు అగ్నిచయనాంగమైన పశువునందు సామిధేనీ ఋక్కులు అభిహితము లైనవి. ఈ అష్టమానువాకమునందు 'ఆప్రీ' నామకములైన ప్రయాజ యాజ్యలు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: సుప్రతీకస్య=సుముఖుఁడైన, సూనోః=పుత్రునివలె హితకారియునగు, అస్య అగ్నేః=ఈ అగ్నియొక్క, సమిధః=సమిన్నామక దేవతలు, ఊర్ధ్వాః భవన్తి=మా శ్రేయస్సుకొఱకు ఊర్ధ్వస్థ లగుదురు గాక. తక్రా=

భాస్వరములును, ద్యుమత్తమా=అతిశయముగ దీప్తి కలవియునగు, శోచీంషి=జ్వాలారూపములు, ఊర్ధ్వా భవన్తి=ఉత్తమములు అగుఁగాక.

తాత్పర్యము: ప్రయాజల కన్నింటికి అగ్నివిశేషములే దేవతలు. ఆ దేవతలలో ప్రథమ ప్రయాజ దేవతను ఈ సమిచ్ఛబ్దము చెప్పుచున్నది. సమిత్ అనుటకు బదులుగా 'సమిధః' అని బహువచనము ప్రయుక్తమైనది. సుముఖుఁడును, పుత్రునివలె హితకారియునగు ఈ అగ్నియొక్క స్వరూపవిశేషమైన సమిన్నామక ధేవుఁడు మాశ్రేయస్సుకొఱకు ఉద్యుక్తుఁ డగుఁగాక. జ్వాలాస్వరూపములు ఉత్తమము లగుఁగాక. ఆ జ్వాలారూపములు భాస్వరములు. దీప్తిమంతములు. శోచిశ్శబ్ద విశేషణములైన 'ఊర్ధ్వా' ఇత్యాది శబ్దములు ఊర్ధ్వాని, శుక్రాణి, ద్యుమత్తమాని, అని ఉండవలెను. ఛాందసములు. (ఇది ప్రథమ ప్రయాజ ఋక్కు.)

2. అర్థము: అసురః=ప్రాణముల నొసఁగువాఁడును, విశ్వవేదాఃవిశ్వమును, తెలిసినవాఁడును, దేవః=ద్యోతనాత్మకుఁడును, దేవేషు దేవఃదేవతలలోను అధికుఁడైన దేవుఁడునగు, తనూనపాత్=శరీర పాలకుఁడైన అగ్ని, మధ్వా=మధురమైన, ఘృతేన=ఆజ్యముతో, పథఃస్వర్గసాధనములైన హవిస్సులను, ఆనక్తు=తడిసినవిగా చేయుఁగాక.

తాత్పర్యము: అగ్నులలో నొకఁడైన తనూనపాదగ్ని స్వర్గసాధనములైన హవిస్సులను మధురమైన ఆజ్యముతో తడుపుఁగాక. ఆ తనూనపాదగ్ని ప్రాణముల నొసఁగువాఁడు. విశ్వమును తెలిసినవాఁడు. ద్యోతనాత్మకుఁడు. దేవతలలో కూడ నధికుఁడు. (ఇది ద్వితీయ ప్రయాజ ఋక్కు.)

3. అర్థము: హే అగ్నేః=ఓ అగ్నీ!, (త్వమ్=నీవు,) సుకృత్=వైకల్యమును పరిహరించు వాఁడును, దేవఃద్యోతనాత్మకుఁడును, సవితాఃమమ్ము కర్మయందు ప్రేరణ చేయువాఁడును, విశ్వవారఃసర్వదురిత నివారకుఁడునగు, నరాశంసఃనరులచే కొనియాడఁదగినవాఁడు) నరాశంస నామకుఁడవై, మధ్వా=మధురమైన ఘృతముచే, ప్రీణానఃతృప్తుఁడ వగుచు, యజ్ఞమ్=(ఈ) యజ్ఞమును, నక్షసేపొందుచున్నావు (నిర్వర్తింపఁజేయుచున్నావు).

తాత్పర్యము: ఓ యగ్నీ!, నీవు నరాశంసుఁడవై మధురమైన ఆజ్యముచే తృప్తుఁడ వగుచు ఈ యజ్ఞమును నిర్వర్తింపఁజేయుచున్నావు. నీ నరాశంసరూపము వైకల్యమును పరిహరించునది. ద్యోతనాత్మకము. మమ్ము కర్మయందు ప్రేరించునది. సర్వదురితములను నివారించునది. (ఇది తృతీయ ఋక్కు.)

4. అర్థము: ఈడానఃఈడాన నామకుఁడైన, అయమ్ అగ్నిఃఈ యగ్ని, శవసా (యుక్తస్సన్)=బలముతో కూడినవాఁడగుచు, అచ్ఛ=యజ్ఞము నొందుటకు, ఏతి=వెళ్లుచున్నాఁడు. (తమ్) అగ్నిమ్=ఆ యగ్నిని, అధ్వరేషు ప్రయత్సు=యజ్ఞములు ప్రవృత్తము లగుచుండఁగా, స్రుచఃఘృతేన=జుహూనిష్ఠమైన ఆజ్యముచేతను, నమసా=నమస్కారముచేతను, (పరిచరేమ=సేవింతుము.)

తాత్పర్యము: ఒకానొక అగ్నికి 'ఈడాన' అను పేరు కలదు. స్తుతిప్రియుఁడగుటచే ఆ యగ్నికి ఈడాన నామధేయమేర్పడినది. ఈ ఈడాన నామకుఁడైన అగ్ని బలయుక్తుఁ డగుచు యజ్ఞమును పొందుటకు వెళ్లుచున్నాఁడు. యజ్ఞములు ప్రవర్తించుచుండఁగా జుహువు (స్రుక్కు) నందలి ఆజ్యముచేతను, నమస్కారముచేతను ఆ యగ్నిని సేవింతుము. (ఇది చతుర్థ ప్రయాజ ఋక్కు.)

5. అర్థము: సఃప్రసిద్ధుఁడైన బర్హిర్నామకుఁడైన అగ్ని, అస్య అగ్నేఃఈ సామాన్యరూపుఁడైన అగ్నియొక్క, మహిమానమ్=మహిమను, యక్షత్=పూజించుఁగాక. సఃఈ=ఆ బర్హిర్నామకుఁడైన అగ్నియే, మన్ధాసు=

హర్షమును కలిగించునట్టి స్తుతిరూప ఋక్కులందు, ప్రయసఃప్రయాసము కలవాఁడు. (కించమఱియు, అయమ్ఈ బర్హిర్నామకాగ్ని, వసుఃప్రాణులను నిలఁబెట్టువాఁడు. చేతిష్ఠఃఎక్కువగ తెలిసినవాఁడు. వసుధాతమశ్చయజమానుని నిమిత్తము ద్రవ్యము నతిశయముగ నుంచువాఁడు కూడ.

తాత్పర్యము: "బర్హిరగ్న ఆజ్యస్య వేతు" అను మంత్రమునందు ప్రసిద్ధుఁడగుటవలన బర్హిర్నామకాగ్ని ప్రసిద్ధవాచకమైన తచ్ఛబ్దముచే నివట పరామర్శించఁబడుచున్నాఁడు. బర్హిర్నామకుఁడైన ఒకానొక అగ్ని సామాన్యరూపుఁడైన ఈ యగ్నియొక్క మహిమను పూజించుఁగాక. ఆ బర్హిరగ్నియే సంతోష జనకములైన స్తుతిరూప ఋక్కులందు ప్రయాసము కలవాఁడు (అధిక పరిచర్యాయుక్తుఁడు). మఱియు నీ బర్హిరగ్ని ప్రాణులను నిలఁబెట్టువాఁడు. అధికముగ తెలిసినవాఁడు. యజమానునికొఱకు అతిశయముగ ద్రవ్యమును కలిగింపఁజేయువాఁడు. (ఇది పంచమ ప్రయాజ ఋక్కు.)

6. అర్థము: ఉరుప్యచసఃవిస్తీర్ణ గతులు కలదియు, ధామ్నా వచ్యమానాఃతేజస్సుచే పొందఁబడుచున్నదియు (తేజస్వినియు) నగు, ద్వారఃదేవీఃఅభిస్త్రీమూర్తిధారియగు ఒకానొక అగ్ని నమసరించి, విశ్వేసర్వ యజమానులు, అస్య అగ్నేఃఈ అగ్నికి సంబంధించినవియగు, వ్రతా (ని)కర్మలను (హవిస్సును), దదన్తేఇచ్చుచున్నారు.

తాత్పర్యము: అగ్నికిఁ గల అనేక మూర్తులలో ద్వార్నామక స్త్రీమూర్తి కూడ ఒకటి కలదు. అగ్నియొక్క ఆ స్త్రీమూర్తి విస్తీర్ణ గతి కలది (అంతటను వ్యాపించునది). తేజస్విని. అట్టి స్త్రీమూర్తిరూపమైన ఏ యగ్ని ఈ యగ్నికి ప్రథమమున వ్రతము నాచరించెనో, ఆ అగ్నిమూర్తి నమసరించి సర్వయజమానులు ఈ యగ్నికి సంబంధించిన వ్రతములను చేయుచున్నారు (హవిస్సు నిచ్చుచున్నారు. ఇది షష్ఠ ప్రయాజ ఋక్కు. 'ద్వారఃదేవీఃి' అని పూజార్థమున బహువచనము ప్రయుక్తమైనది.)

7. అర్థము: దివ్యేన=ద్యులోకస్థమూర్తులువలె, యోషణే=పరస్పరము మిశ్రితములైన, ఉషసానక్తా=ఉషఃకాలరూపము రాత్రిరూపమునైన (ఉషోనామకము రాత్రినామకమునైన మూర్తులు, యే=ఏవి), అస్య=ఈ అగ్నికి, (స్తఃకలవో,) తే=ఆ మూర్తులు, నఃమాయొక్క, ఇమం యజ్ఞమ్=ఈ యజ్ఞమును, యోనౌ=ఈ స్థానమునందు, అధ్వరమ్=హింసా రహిత మగునట్లుగ, అవతామ్=రక్షించుఁగాక.

తాత్పర్యము: అగ్నికి ఉషఃకాలరూపమైన మూర్తి ఒకటి, రాత్రిరూపమైన మూర్తి ఒకటియు కలవు. ఆ రెండు మూర్తులు ద్యులోకస్థ మూర్తులవలె పరస్పరము మిశ్రితములై మాయొక్క ఈ యజ్ఞమును హింసారహిత మగునట్లు రక్షించుఁగాక. (ఇది సప్తమ ప్రయాజ ఋక్కు.)

8. అర్థము: హే దైవ్యా హోతారౌ!=హోతృశబ్దాభిధేయులైన ఓ దైవ్యాగ్నులారా!, అగ్నేఃఈ సామాన్యాగ్నియొక్క, జిహ్వామ్ అభిజ్వాల నభిలక్షించి ప్రవృత్తమైన, ఊర్ధ్వమ్=ఉచ్ఛ్రితమైన, నఃమాయొక్క, అధ్వరమ్=ఈ యజ్ఞమును, గృణీతమ్=ప్రఖ్యాపనము చేయుఁడు. నఃమా నిమిత్తము, స్విష్టిమ్=శోభనమైనదానినిగా, కృణుతమ్=చేయుఁడు. దైవ్యా=దైవ్యౌ.

తాత్పర్యము: హోతృత్వము దైవ్యము మానుషము అని రెండు విధములుగా నున్నది. అగ్ని దేవతల యజ్ఞమునందు హోత కావున ఒక అగ్నివిశేషమునకు హోత్రగ్ని అను పేరు కలదు. అట్టి దైవ్య హోత్రగ్నులారా! అగ్ని మూర్తి విశేషములకు సాధారణ రూపుఁడైన ఈ యగ్నియొక్క జ్వాల నభిలక్షించి ఊర్ధ్వాభిముఖమైయున్న మా యీ యజ్ఞమును ప్రఖ్యాపనము చేయుఁడు. మఱియు మా కొఱకు ఈ యజ్ఞమును వైగుణ్యమును పరిహరించి శోభన మైనదిగాఁ జేయుఁడు. (ఇది అష్టమ ప్రయాజ ఋక్కు.)

9. అర్థము: మహీ గృణానా=గొప్పదియు, ప్రఖ్యాపనము చేయుచున్నదియునైన, ఇడా సరస్వతి భారతీ=ఇడ, సరస్వతి, భారతి అను పేరులు కల, తిస్రః దేవీః=అగ్నియొక్క మూఁడు స్త్రీమూర్తులు, ఇదం బర్హిః=ఈ యజ్ఞమును, ఆ సదన్తు=పొందుదురు గాక. (ఆ + ఇదమ్=ఏదమ్.)

తాత్పర్యము: గొప్పవియు, ప్రఖ్యాపనము చేయుచున్నవియునైన ఇడ, సరస్వతి, భారతి, అను మూఁడు స్త్రీమూర్తులు అగ్నికి కలవు. అగ్నియొక్క ఆ మూఁడు స్త్రీమూర్తులు ఈ యజ్ఞమును పొందుదురు గాక. 'మహీ' 'గృణానా' అనునవి 'ఇడా సరస్వతీ భారతీ' అను పదములకు ప్రత్యేకముగ విశేషణములు. (ఇది నవమ ప్రయాజ ఋక్కు.)

10. అర్థము: త్వష్టా='త్వష్ట' యను పేరు కల ఒకానొక యగ్ని, అస్మై (అస్మాసు)=మాయందు, తత్=ఆ ఐశ్వర్యమును, విష్యతు=విశేషముగ సంపూర్ణముగ చేయుఁగాక. తత్=ఆ ఐశ్వర్యము, నః=మా కొఱకు, తురీపమ్=శీఘ్రముగనే పొందఁబడుచున్నది. అద్భుతమ్=గవాశ్వాది బాహుల్యముచే ఆశ్చర్యరూప మైనది. పురుక్షు=బహుమనుష్యులచే ప్రశంసించఁబడునది. సువీరమ్=శోభన (వీర) పుత్రులు కలది. రాయస్పోషమ్=ధన పుష్టి కలది. నాభిమ్=రథచక్రమునందలి ఆకులకు నాభివలె సర్వబంధువులకు ఆశ్రయ మైనది.

తాత్పర్యము: అగ్నులలో 'త్వష్ట' యను అగ్ని కలఁడు. ఆ త్వష్టృనామకాగ్ని యథోక్త విశేషణ విశిష్టమైన ఆ యైశ్వర్యమును మాయందు సంపూర్ణముగఁ జేయుఁగాక. (ఇది దశమ ప్రయాజ ఋక్కు.)

11. అర్థము: హే వనస్పతేః=వనస్పతి నామకుఁడవైన ఓ యగ్నీ!, (త్వమ్=నీవు,) రరాణాఃదానశీలుఁడ వగుచు, దేవేషు=దేవతలందు, హవ్యమ్=మేమొసఁగిన హవిస్సును, త్మనా=స్వయముగనే, అవ సృజా (జ)=స్థాపించుము. అగ్నిఃఈ అగ్ని, శమితా=దురితోపశాంతికి కర్త యగుచు, హవ్యమ్=హవిస్సును, సూదయా (య) తి=స్థాపించుఁగాక.

తాత్పర్యము: అగ్ని మూర్తులలో 'వనస్పతి' అను అగ్ని ఒకఁడు కలఁడు. ఓ వనస్పతీ నామకాగ్నీ! నీవు దానశీలుఁడ వగుచు మాచే యజించఁదగిన దేవతలందు మేము ఒసఁగిన హవిస్సును స్థాపించుము. మాచే ప్రార్థించఁబడిన ఈ వనస్పతి నామకాగ్ని దురితము నుపశమింపఁజేయుచు మేము ఇచ్చిన హవిస్సును దేవతలందు స్థాపించుఁగాక. (ఇది ఏకాదశ ప్రయాజ ఋక్కు.)

12. అర్థము: జాతవేదఃఉత్పన్న ప్రపంచము నెఱిఁగిన, హే స్వాహా అగ్నే!=స్వాహా నామకుఁడవైన ఓ యగ్నీ!, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, హవ్యమ్=ఈ హవిస్సును, స్వాహా కృణుహి=స్వాహుతము చేయుము. విశ్వే దేవాఃసర్వ దేవతలును, ఇదం హవిఃఈ హవిస్సును, జుషన్తామ్=సేవింతురు గాక.

తాత్పర్యము: అగ్నులలో 'స్వాహా' నామకుఁడైన అగ్ని యొకఁడు కలఁడు. అతఁడు పుట్టిన సర్వప్రపంచమును తెలిసిన వాఁడు. అటువంటి ఓ స్వాహా నామకాగ్నీ! ఇంద్రునికొఱకు ఈ హవిస్సును బాగుగ హుత మైనదిగా చేయుము. సర్వ దేవతలు కూడ అప్పు డప్పుడు మేము ఇచ్చుచున్నట్టి ఈ హవిస్సును సేవింతురు గాక. (ఇది ద్వాదశ ప్రయాజ ఋక్కు. ప్రయాజలు ఏకాదశ సంఖ్యాకములే అయినను ప్రథమ ద్వితీయ మంత్రములు పురుష భేదముచే వ్యవస్థితము లగుటచే ఈ ప్రయాజ మంత్రముల సంఖ్య ద్వాదశ యగుట విరుద్ధము కాదు.)

13. అర్థము: హిరణ్యగర్భఃబ్రహ్మాండమునందు గర్భరూపముగనున్న ప్రజాపతి, భూతస్య=పుట్టఁబోవు ప్రాణిజాతమునకు, అగ్రేపూర్వము, సమవర్తత=శరీరధారియై ఉండెను. సఃఆ ప్రజాపతి, జాతఃఉత్పన్నమాత్రుఁడై,

ఏకః=ఒక్కఁడే, పతిః=పుట్టఁబోవు సర్వజగత్తునకు పతిగా, ఆసీత్=ఉండెను. సః (ఏవ)=అతఁడే, పృథివీమ్=విస్తీర్ణమైన, ద్యామ్=దివిని, ఉత=మఱియు, ఇమామ్=ఈ భూమిని, దాధార=ధరించెను. కస్మై దేవాయ=అటువంటి ప్రజాపతికొఱకు, హవిషా=ఆఘారరూప హవిస్సుచే, విధేమ=పరిచర్య చేయుదుము.

తాత్పర్యము: హిరణ్య మనఁగా ఇచట బ్రహ్మాండమని యర్థము. ఆ బ్రహ్మాఁడ రూపమైన హిరణ్యమునందు గర్భరూపమున ఉన్న ప్రజాపతి సర్వ ప్రాణి సముదాయము పుట్టుటకు పూర్వము స్వయముగ శరీరధారియై యుండెను. ఆ ప్రజాపతి పుట్టుచునే ఒక్కఁడే పుట్టఁబోవు సర్వజగత్తునకు పతి(ప్రభువు)గానుండెను. అతఁడు విస్తీర్ణమైన దివిని, ఈ భూమిని వహించెను. అట్టి ప్రజాపతి దేవునికొఱకు ఆఘారరూప హవిస్సుచే పరిచర్య చేయుదుము. (ఈ మంత్రమును పఠించుచు స్రుక్కునందలి ఆజ్యమును ఆఘార హోమము చేయవలెను.

14. అర్థము: యః=ఏ ప్రజాపతి, ఏకః ఇత్=ఒక్కఁడే, ప్రాణతః=శ్వాసరూప ప్రాణయుక్తమును, నిమిషతః=చక్షుర్నిమేషయుక్తమునగు, జగతః=జగత్తునకు, మహిత్వా=స్వ మహిమచేత, రాజా=రాజుగా, బభూవ=ఆయెనో, యః=ఏ ప్రజాపతి, అస్య=ఈ, ద్విపదః=రెండు పాదములు కలిగియుండు మనుష్యాదికమునకు, చతుష్పదః=నాలుగు పాదములు కలిగియుండు గవాదికమునకు, ఈశే=నియమన సమర్థుఁడగుచున్నాఁడో, (తాదృశాయ=అటువంటి), కస్మై దేవాయ=ప్రజాపతి దేవునికొఱకు, హవిషా=ఆఘారరూప హవిస్సుచే, విధేమ=పరిచరింతుము.

తాత్పర్యము: ప్రజాపతి యొక్కఁడే శ్వాసయుక్తమును, ఱెప్పపాటుతో కూడినదియునగు సర్వ ప్రపంచమునకు రాజుగానుండెను. ఆ ప్రజాపతియే ద్విపాదులగు మనుష్యాదులను, చతుష్పాత్తులగు గవాదులను నియమింప సమర్థుఁడగుచున్నాఁడు. అటువంటి ప్రజాపతి దేవునికొఱకు ఆఘారరూప హవిస్సుచే పరిచర్య చేయుదుము. (ప్రజాపతి దేవతాకమైన పశువును విశసనము చేసిన పిమ్మట ఆ పశువుయొక్క వపను, పురోడాశమును, హవిస్సును హోమము చేయవలెను. ఆ హోమసందర్భమున ఇచట యాజ్యానువాక్యా రూపములైన ఆఱు ఋక్కులు అభిహితము లైనవి. వానిలో వపా హోమమున రెండు ఋక్కులను, ఆజ్యరూప హవిర్హోమమున రెండు ఋక్కులను, పఠించవలెను. వానిలో ఇది ప్రథమ ఋక్కు.)

15. అర్థము: యః=ఏ ప్రజాపతి, ఆత్మదాః=శరీరములందు జీవరూపమున ఆత్మ నొసఁగువాఁడో, బలదాః=సామర్థ్యము నిచ్చువాఁడో, యస్య=ఏ ప్రజాపతియొక్క, ప్రశిషమ్=ఆజ్ఞను, విశ్వే=సర్వమనుష్యులు, ఉపాసతే=సేవించుచున్నారో (అనుసరించుచున్నారో), యస్య=ఏ ప్రజాపతియొక్క, ప్రశిషమ్=ఆజ్ఞను; దేవాః=దేవతలు, ఉపాసతే; అమృతమ్=మోక్షరూప మరణాభావము, మృత్యుః=మరణము, యస్య=ఏ ప్రజాపతికి, ఛాయా=నీడవలె స్వాధీన మైనవో, తాదృశాయ, కస్మై దేవాయ, హవిషా, విధేమ.

తాత్పర్యము: ప్రజాపతి సర్వశరీరములందు జీవరూపమున ఆత్మనొసఁగును. సామర్థ్యము నొసఁగును. ఆ ప్రజాపతియొక్క ఆజ్ఞను సర్వమనుష్యులు దేవతలును అనుసరింతురు (అతిక్రమించరు). మోక్షరూప మరణాభావము, ప్రాణుల మరణము ప్రజాపతికి నీడవలె స్వాధీనము లైనవి. అటువంటి ప్రజాపతి దేవునికొఱకు ఆఘారరూప హవిస్సుచే పరిచర్య చేయుదుము. (వినియోగము పూర్వోక్తము. ఇది ద్వితీయ ఋక్కు.)

16. అర్థము: ఇమే హిమవన్తః=ఈ హిమవత్పర్వముఖములైన పర్వతములు, యస్య=ఏ ప్రజాపతియొక్క, మహిత్వా=మహిమచేత, (వర్తన్తే=ఉంటున్నవో;) రసయా సహ=భూమితో కూడ (ఉన్నటువంటి), సముద్రమ్=సముద్రమును, యస్య=ఏ ప్రజాపతికి, ఆహుః=స్వాధీనమని చెప్పుచున్నారో; ఇమాః=ఈ కనఁబడుచున్న, ప్రదిశః=ప్రాచ్యాది దిశలు, యస్య=ఏ ప్రజాపతికి, ఆహుః=అధీనములుగా చెప్పుచున్నారో, యస్య=ఏ ప్రజాపతియొక్క, బాహూ=బాహువులు, (ధర్మాధర్మౌ=ధర్మాధర్మములో), తాదృశాయ, కస్మై, దేవాయ, హవిషా, విధేమ.

తాత్పర్యము: ఈ హిమవంతము మొదలగు పర్వతములు ప్రజాపతియొక్క మహిమచే ఉంటున్నవి. భూమితో కూడి యున్న సముద్రము, ఈ కనబడుచున్న ప్రాచ్యాది దిశలు ప్రజాపతికి స్వాధీనములని చెప్పుచున్నారు. ప్రజాపతియొక్క బాహువులు ధర్మాధర్మములు. అటువంటి ప్రజాపతి దేవునికొఱకు ఆఘారరూప హవిస్సుచేత పరిచర్య చేయుదుము. (వినియోగము పూర్వోక్తము. ఇది తృతీయ ఋక్కు.)

17. అర్థము: తస్తభానే=దేవ మనుష్యుల అవస్థితికై స్తంభించినవియు, రేజమానే=ప్రకాశించుచున్నవియునగు, క్రన్దసీ=ద్యావాభూములు, అవసా=రక్షణము నిమిత్తముచే, యమ్=ఏ ప్రజాపతిని, మనసా=మనస్సుచే, అపశ్యేతామ్=అంతటను చూచినవో, సూరః=సూర్యుడు, యత్రాధి=ఏ ప్రజాపతి నాశ్రయించి, ఉదితౌ వ్యేతి=ఉదయవిషయమున వివిధముగ వెళ్లుచున్నాడో, తాదృశాయ, కస్మై దేవాయ, హవిషా, విధేమ. ప్రజాపతి రోదనమువలన ఉత్పన్నము లగుటచే ద్యావాభూములకు క్రన్దసీ అను పేరువచ్చినది.

తాత్పర్యము: మనుష్యులు దేవతలును ఉండుటకై ప్రకాశించుచున్న ద్యావాభూములు కదలిక లేనివై ఉండి రక్షణమునిమిత్తము మనస్సుచే ప్రజాపతిని చూచినవి. ఈ ప్రజాపతి మమ్ము రక్షించుగాక యని నియమమును చేసిన వని యర్థము. సూర్యుడు ప్రజాపతి నాశ్రయించి ఉదయవిషయమున వివిధముగ పోవుచున్నాడు. అటు వంటి ప్రజాపతి దేవునికొఱకు ఆఘారరూప హవిస్సుచే పరిచర్య చేయుదుము. (వినియోగము పూర్వోక్తము. ఇది చతుర్థ ఋక్కు.)

18. అర్థము: ఉగ్రాః=పుణ్యరహితులైన ప్రాణులచే పొందరాని, ద్యౌః=దివి, పృథివీ చ=పృథివియు, యేన=ఏ ప్రజాపతిచే, దృఢే=దృఢముగా చేయబడినవో, సువః=స్వర్గసుఖము, యేన=ఏ ప్రజాపతిచే, స్తభితమ్=పుణ్యకర్మలందు వ్యవస్థ చేయబడినదో, నాకః=దుఃఖ రహితమైన మోక్షము, యేన=ఏ ప్రజాపతిచే, (జ్ఞానిషు స్తభితః=జ్ఞానులందు వ్యవస్థీకృతమో), యః=ఏ ప్రజాపతి, అన్తరిక్షే=అంతరిక్షమునందు, రజసః=రజోగుణ ప్రధానమైన యక్ష గంధర్వాదికమునకు, విమానః=నిర్మాతయో, తాదృశాయ, కస్మై దేవాయ, హవిషా, విధేమ.

తాత్పర్యము: ద్యావాభూములను పుణ్యరహితులకు పొందరానివిగా ప్రజాపతి దృఢీకరించెను. ప్రజాపతి స్వర్గసుఖము పుణ్యవంతులకే లభ్య మగునట్లు పరిమితము చేసెను. దుఃఖరహితమైన మోక్షము జ్ఞానులకే చెందునట్లు నియమము చేసెను. అంతరిక్షమునందు రజోగుణ ప్రధానులైన యక్షగంధర్వాదులకు ప్రజాపతియే నిర్మాత. అటువంటి ప్రజాపతి దేవునికొఱకు ఆఘారరూప హవిస్సుచే పరిచర్య చేయుదుము. (వినియోగము పూర్వోక్తము. ఇది పంచమ ఋక్కు.)

19. అర్థము: దక్షమ్=అగ్నిచయనమునందు కుశలుడైన యజమానుని, దధానాః=ధరింపఁ(ఉత్పాదింపఁ)జేసినవియు, అగ్నిమ్=చేతవ్యమైన అగ్నిని, జనయన్తీః=ఉత్పాదింపఁజేసినవియునగు, ఆపః=ఉదకములు, యత్=ఏ ప్రజాపతి యొక్క అనుగ్రహమువలన, మహతీః=గొప్పవియై, విశ్వమ్ ఆయన్=విశ్వాకారమును పొందినవో, తతః=ఆ ప్రజాపతినుండి, దేవానామ్=దేవతలకు, అసుః=జీవన హేతువైన ప్రాణము, ఏకః=ఒకటి, నిరవర్తత=నిష్పన్నమైనది. తాదృశాయ, కస్మై దేవాయ, హవిషా, విధేమ.

తాత్పర్యము: ఉదకములు ప్రజాపతి యనుగ్రహమువలన గొప్పవియై విశ్వాకారము నొందినవి. అనఁగా ప్రజాపతి యనుగ్రహమువలన ఉదకములు బ్రహ్మాండమైనవని అర్థము. కనుకనే "అప ఏవ ససర్జాఽఽదౌ తాసు వీర్యమవాసృజత్। తదణ్డమభవద్ధైమమ్" "ప్రథమమున ప్రజాపతి ఉదకములను సృష్టించి ఆ ఉదకములందు వీర్యము నుంచెను. అది బ్రహ్మాండమైనది" అని స్మృతి చెప్పుచున్నది. ఆ ఉదకములు అగ్నిచయనమును చేయుటకు నేర్పరియైన యజమానుని; చేతవ్యమైన అగ్నిని పుట్టింపఁజేసినవి. ఆ ప్రజాపతినుండి సర్వదేవతలకు జీవన హేతువైన ప్రాణ మొకటి నిష్పన్నమైనది. అటువంటి ప్రజాపతి దేవుని ఆఘారరూప హవిస్సుచే పరిచరింతుము. (వినియోగము పూర్వోక్తము. ఇది షష్ఠ ఋక్కు.)

20. అర్థము: యశ్చిత్=ఏ ప్రజాపతియే, దక్షమ్,దధానాః, అగ్నిమ్, జనయన్తీః, ఆపః(అపః)=విశ్వాకారముగ పరిణతములైన ఉదకములను, మహినా=స్వమహిమచే, పర్యపశ్యత్=(ఉదకముల కట్టి సామర్థ్యము కలుగుటకై కటాక్షముచే)మాచెనో, యః=ఏ ప్రజాపతి, దేవేమ=దేవతలలో, అధిదేవః=అధిక దేవుఁడుగా, ఆసీత్=ఆయెనో, తాదృశాయ, కస్మై దేవాయ, హవిషా, విధేమ.

తాత్పర్యము: పూర్వమంత్రోక్త విశేషణ విశిష్టములైన ఉదకముల కట్టిసామర్థ్యము కలుగుటకై ప్రజాపతి తనమహిమచే ఆ ఉదకములను కటాక్షముతో వీక్షించెను. అతఁడు దేవతలలో అధిక దేవుఁడు . అటువంటి ప్రజాపతి దేవుని ఆహూరహవిస్సుచే సేవింతుము. (వినియోగము పూర్వోక్తము. పూర్వోక్తవిషయమునసే ఇది వికల్పితమైన మఱియొక యాజ్య. ఋక్కు.)

అష్టమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే ప్రథమ ప్రపాఠకే నవమోఽనువాకః

మూలము: [1]ఆకూతిమగ్నిం ప్రయుజగ్ం స్వాహా మనో మేధామగ్నిం ప్రయుజగ్ం స్వాహా చిత్తం విజ్ఞాత మగ్నిం ప్రయుజగ్ం స్వాహా వాచో విధృతిమగ్నిం ప్రయుజగ్ం స్వాహా ప్రజాపతయే మనవే స్వాహాఽగ్నయే వైశ్వానరాయ స్వాహా విశ్వే దేవస్య నేతుర్మర్తో వృణీత సవ్యం విశ్వే రాయ ఇషుధ్యసి ద్యుమ్నం వృణీత పుష్యసే స్వాహా [2]మా సు భిత్థా మా సు రిషో దృగ్ంహస్వ వీడయస్వ సు। అమ్బ ధృష్ణు వీరయస్వ (ం)అగ్నిశ్చేదం కరిష్యథః। [3]దృగ్ంహస్వ దేవి పృథివి స్వస్తయ ఆసురీ మాయా స్వధయా కృతాఽసి। జుష్టం దేవానా మిదమస్తు హవ్య మరిష్టా త్వముదిహి యజ్ఞే అస్మిన్। [4]మిత్రైతాముఖాం తపైషా మా భేది। ఏతాం తే పరిదదా మ్యభిత్యై। [5]ద్వ్యన్నాః సర్పిరాసుతిః ప్రత్నో హోతా వరేణ్యః। సహసస్పుత్రో అద్భుతః। [6]వరస్యా అధి సంవతోఽవరాగ్ం అభ్యా (ఆ)తర। యత్రాహమస్మి తాగ్ం అవ। [7]పరమస్యాః పరావతో రోహిదశ్వ ఇహాఽఽగహి। పురీష్యః పురుప్రియోఽగ్నే త్వం తరా మృధః। [8]సీద త్వం మాతురస్యా ఉపస్థే విశ్వాన్యగ్నే వయునాని విద్వాన్। మైనామర్చిషా మా తపసాఽభి శూశుచోఽన్తరస్యాగ్ం శుక్రజ్యోతిర్వి భాహి। [9]అన్తరగ్నే రుచా త్వముఖాయై సదనే స్వే। తస్యాస్త్వగ్ం హరసా తపఞ్జాతవేదః శివో భవ। [10]శివో భూత్వా మహ్యమగ్నేఽథో సీద శివస్త్వమ్। శివాః కృత్వా దిశః సర్వాః స్వాం యోనిమిహాఽసదః ॥ 3 ॥

(వీరయస్వాఽఽతప న్విగ్ంశతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే ప్రథమప్రపాఠకే నవమోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: ఆష్టమానువాకమునందు ఆప్రీనామకములైన ప్రయాజలు, యాజ్యానువాక్యలు అభిహితము లైనవి. ఈ నవమానువాకము నందు అగ్న్యుత్పాదనము చెప్పఁబడుచున్నది.

1. అర్థము: [1]ఆకూతిమ్=అస్మదీయానుష్ఠాన విషయ సంకల్పమును, ప్రయుజమ్=ప్రేరణ చేయునట్టి, అగ్నిమ్=అగ్ని నుద్దేశించి, స్వాహా=ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక. [2]మనఃఅనుష్ఠేయ స్మరణ సాధనమైన మనస్సును, మేధామ్=ధారణ సామర్థ్యరూప మేధను, ప్రయజమ్=ప్రేరణ చేయునట్టి, అగ్నిమ్=అగ్ని నుద్దేశించి, స్వాహా. [3]చిత్తమ్=ఆవిజ్ఞాతమైన అనుష్ఠానముయొక్క జ్ఞాన సాధనమైన చిత్తమును, విజ్ఞాతమ్=(ఆ చిత్తముచే) జ్ఞాతమైన అనుష్ఠానమును, ప్రయుజమ్=ప్రేరణ చేయునట్టి, అగ్నిమ్=అగ్ని నుద్దేశించి, స్వాహా. [4]వాచఃమంత్రపాఠరూప వాక్కుయొక్క, విధృతిమ్=విధారణమును, ప్రయుజమ్=ప్రేరణ చేయునట్టి, అగ్నిమ్=అగ్ని నుద్దేశించి, స్వాహా. [5]మనవేమనుష్యులకు జనకుఁడైన, ప్రజాపతయే=ప్రజాపతికొఱకు, స్వాహా. [6]వైశ్వానరాయవైశ్వానరుల ననుగ్రహించునట్టి, అగ్నయేఅగ్నికొఱకు, స్వాహా. [7]విశ్వే (విశ్వస్య)=విశ్వాత్మకుఁడును, నేతుఃజగన్నిర్వాహకుఁడునగు, దేవస్యదేవునియొక్క, సవ్యమ్=అనుగ్రహమును, మర్తఃమరణము కలిగియుండు మనుష్యుఁడు, వృణీతయాచించవలెను. విశ్వేవిశ్వాత్మకమైన, రాయఃధనమునకు, ఇషుధ్యసిఈవు నియంత వగుచున్నావు; ఇతి స్తుత్యాఅను స్తుతిచే. పుష్యసేయజ్ఞ పోషణమునకై, ద్యుమ్నమ్=ధనమును, వృణీతయాచించవలెను. స్వాహాఈ హవిస్సు నీకు హుత మగుఁగాక.

తాత్పర్యము: అగ్నిదేవుఁడు యజ్ఞకర్తృనుల యజ్ఞానుష్ఠాన విషయ సంకల్పమును ప్రేరణ చేయువాఁడు. అనుష్ఠించపల సినదానిని స్మరించుటయందు సాధనమైన మనస్సును, ధారణ సామర్థ్యరూప మేధను ప్రేరణ చేయువాఁడు. తెలియని అనుష్ఠానమును తెలియఁజేయుటయందు సాధనమైన చిత్తమును, ఆ చిత్తముచే జ్ఞాతమైన అనుష్ఠానమును ప్రేరణ చేయువాఁడు. మంత్రపాఠరూప వాక్కుయొక్క విధారణమును ప్రేరణ చేయువాఁడు. అట్టి అగ్ని నుద్దేశించి ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక. మనుష్యులకు జనకుఁడైన ప్రజాపతికొఱకు, సర్వనరుల ననుగ్రహించునట్టి అగ్నికొఱకును ఈ హవిస్సు బాగుగ హుత మగుఁగాక. స్వాహాంతమువఱకు గల ఆఱు మంత్రములు ఇచట చెప్పఁబడినవి. ఈ దీక్షాహుతులను హోమము చేయుటకు పూర్వము చేయఁదగిన అనుష్ఠానము చేసి అనంతరము "ఆకూత్యై ప్రయుజేఽగ్నయే స్వాహా." ఇత్యాది పంచ మంత్రములచే అయిదు ఆహుతులను హోమము చేసి, "ఆకూతిమగ్నిం ప్రయుజగ్ం స్వాహా ఇత్యాదులైన ఆఱు అగ్న్యాహుతులను హోమము చేయవలెను. అనంతరము "విశ్వే దేవస్య నేతుఃఇత్యాది మంత్రముచే పూర్ణాహుతి చేయవలెను.

విశ్వాత్మకుఁడును, జగన్నిర్వాహకుఁడునగు దేవు నుద్దేశించి "ఓ దేవా!, నీవు విశ్వాత్మకమైన ధనమునకు నియంతవు. అట్టి నీకు ఈ హవిస్సు హుత మగుఁగాక" యజ్ఞపోషణమునకై ధనమును యాచించవలెను. ఇది పూర్ణాహుతి మంత్రముయొక్క భావము. ఈ పైని చెప్పఁబడిన ఆఱు హోమములచేత యజమానునకు దీక్షారూపమైన సంస్కారము చేయవలెనని "షడ్భిర్దీక్షయతి" అను శ్రుతి చెప్పినది. ఈ పూర్ణాహుతి మంత్రము ఏడవది.

2. అర్థము: హే ఊర్జే!=ఓ ఊర్జా!, త్వమ్=నీవు,) మా భిత్థా(త్థ)=భిన్నము కావలదు. సు=అభిన్నత్వము బాగుగ చేయవలెను. మా రిషః=స్ఫుటనముచేఁగూడ హింసించఁబడవలదు. సు=అస్ఫుటనము బాగుగ చేయవలెను. దృంహస్వ=భిన్నము కాకుండుటకై దృఢము కమ్ము. సువీడయస్వ=స్ఫుటనాభావమునకై బాగుగ దృఢము కమ్ము. హే ధృష్టు! హే అమృ!=ధైర్యయుక్తమైన మాతృ సమానవగు ఓ ఊర్జా!; వీరయస్వ=వీరునివలె నాచరించుము. అగ్నిః చ=అగ్నియు, (త్వం చ=నీవును, మిలిత్వా=కలసి,) ఇదమ్=ఈ మత్సంబంధియగు కర్మను, కరిష్యథః=చేయఁగలరు.

తాత్పర్యము: ఓ ఊర్జా! నీవు పగులవద్దు. వగులకుండునట్లు బాగుగ చేయవలెను. స్ఫుటితమైనను హింసితము కావలదు. స్ఫుటితము కాకుండునట్లు బాగుగ చేయవలెను. (ఒక వస్తువు సంపూర్ణముగ రెండుగా చీలుట భేద మనఁబడును. ఒక వస్తువుయొక్క ఛేశము మాత్రము వేఱగుట స్ఫుటన మనఁబడును.) భేదము స్ఫుటనము అను ఉభయమును నీకు కలుగరాదని అర్థము. స్ఫుటితము కాకుండుటకై నీ యంగములను దృఢముగా చేసికొనుము. ధైర్యము కలదానవును, మాతృసమానమునగు ఓ ఊర్జా! నీవు వీరునివలె నాచరించుము. అగ్నియు నీవును కలసి ఈ మా కర్మను చేయఁగలరు. (ఈ మంత్రమును, "దృఁంహస్వ దేవి" అను మూఁడవ మంత్రమును వఱించుచు ఊఖను ఆహవనీయమునందు ఉంచవలెను.)

3. అర్థము: హే పృథివి! హే దేవి!=పృథివీకార్యమును, దేవతా రూపమునగు ఓ ఊర్జా!, స్వస్తయే=యజమానునికొఱకు, దృంహస్వ=దృఢము కమ్ము. త్వమ్=నీవు, ఆసురీ మాయా=శంబరాద్యసుర నిర్మిత మాయవలె, స్వధయా=అన్నము నిమిత్తముగా యాగసిద్ధికై, కృతా అసి=చేయఁబడినదాన వగుచున్నావు. ఇదం హవ్యమ్=ఈ అన్నము, దేవానామ్=దేవతలకు, జుష్టమ్=ప్రియము, అస్తు=అగుఁగాక. త్వమపి=నీవును, అరిష్టా=హింసితము కానిదానవై, అస్మిన్ యజ్ఞే=ఈ యజ్ఞమునందు, ఉదిహి=లెమ్ము. ఊఖ మృత్కార్య మగుటచే పృథివిగాను, మంత్ర నిష్పాద్య మగుటచే దేవిగాను వర్ణించఁబడినది.

తాత్పర్యము: ఊర్జా! నీవు పృథివివి. దేవివి కూడ. అట్టి నీవు యజమానునికొఱకు దృఢముగా నుండుము. అసుర నిర్మిత మాయ అచింత్య రచనా యుక్తమైన చిత్ర వస్తువుగా శీఘ్రముగా అయి భాసించు విధముగ నీవు కూడ ద్విస్తనత్వాది రచనా యుక్తమై అన్నము నిమిత్తముగ యాగసిద్ధికై నిష్పన్న మగుచున్నావు. నీ ముఖము నుండి వెలువడునట్టి ఈ హవిస్సు దేవతలకు ప్రియ మగుఁగాక. నీవు దేనిచేతను హింసింపఁబడనిదానవై ఈ యజ్ఞమునందు లెమ్ము. "పితృభ్యః స్వధా", "దేవేభ్యః స్వాహా" అని శ్రుతియందుండుటచే పితృదేవతల కీయఁదగిన యన్నము కవ్య మనియు, అది 'స్వధా' శబ్దోచ్చారణముచే పితృదేవతలకు ఈయఁబడుననియు, దేవతల కీయఁదగిన యన్నము హవ్య మనియు, అది స్వాహా శబ్దోచ్చారణముచే దేవతల కీయఁబడుననియు, వైదిక కర్మలందు ప్రసిద్ధము. అయినను ఇచట అభిహితమైన 'స్వధా' శబ్దమునకు అన్నము మాత్రము అర్థమని గ్రహించవలెను. ఊఖ స్వధచే చేయఁబడినదని ఇచట చెప్పఁబడినది. స్వధ (అన్నము) నిమిత్తము చేయఁబడు యజ్ఞము సిద్ధించుటకై అని భావము. యజ్ఞఫలము స్వర్గాదికమైనను, అన్నసమృద్ధి కూడ యజ్ఞఫలములలో నొకటియని శ్రుతియందు పలుతావులందు చెప్పఁబడినది. వినియోగము పూర్వమంత్రోక్తమే.

4. అర్థము: హే మిత్ర!=ఓ మిత్ర (సూర్య) దేవా!, ఏతామ్ ఊర్జామ్=ఈ ఊఖను, తప=తప్తము చేయుము. ఏషా ఊర్జా=ఈ ఊఖ, మా భేది=భేదించఁబడకుండుఁగాక. అభిత్యై=(ఊఖకు) భంగము కలుగకుండుటకై, ఏతామ్=ఈ ఊఖను. తే=నీ కొఱకు (నీ హస్తమునందు), పరి దదామి=అంతట నుంచుచున్నాను.

తాత్పర్యము: ఓ మిత్రదేవా! ఈ ఋఖను తప్తము చేయుము. ఇది పగులకుండుఁగాక. పగులకుండుటకై ఈ ఋఖను నీ హస్తమునం దుంచుచున్నాను. (ఈ మంత్రమును పఠించుచు ఋఖకు చుట్టు ప్రదక్షిణముగ అంగారములను (మండుచున్న బొగ్గులను) పోసి ఆ అంగారములచే ఋఖను కాల్చవలెను.

5. అర్థము: (అయమ్ అగ్నిః=ఈ పుట్టఁబోవు అగ్ని,) ద్రవ్నాః='ధు' శబ్దాభిధేయములైన వృక్షములు అన్నముగా కలవాఁడు. పర్ణరాసుతిః=తనయందు ఆహారముగా ఉంచఁబడిన నేయి కలవాఁడు. ప్రత్నః=పురాతనుఁడు. హోతా=దేవతల నాహ్వానించువాఁడు. వరేణ్యః=కోరఁ(వరించఁ)దగినవాఁడు. సహసస్పుత్రః=(బలముగ మథించుట వలన పుట్టుటచే) బలమునకు పుత్రుఁడు. అద్భుతః=ఆశ్చర్యరూపుఁడు. (పూర్వోక్తమైన ఋఖయందు చూర్ణరూపమైన క్రుముకమును నేతితో తడిపి దానిని, ముంజగడ్డిని ఉంచవలెను. క్రుముకము=అల్పమైన కాష్ఠశకలము. తాత్పర్యము స్పష్టము.)

6. అర్థము: వరస్యాః=ఉత్కృష్టమైన, సంవతః అధి=ఇష్టికి అధిష్ఠానమైన, (త్వమ్=నీవు), అవరాన్=నికృష్టులైన మమ్ము, అభ్యాతర=అభిముఖముగ వచ్చి రక్షించుము. యత్ర=ఏ బంధువులందు, అహమ్=నేను, అస్మి=ఉంటున్నానో, తాన్=ఆ బంధువులను, అవ=రక్షించుము.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీవు ఉత్కృష్టమైన ఇష్టికి అధిష్ఠాన భూతుఁడవు. అట్టి నీవు నికృష్టులమైన మమ్ము, నేను ఏ బంధువులలో నుంటున్నానో, ఆ బంధువులను కూడ రక్షించుము. (ఈ మంత్రమును పఠించుచు పుల్లవెఱఁగ చెట్టు పుల్లను (సమిధను) ఋఖయం దుంచవలెను.)

7. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, రోహిదశ్వః=లోహిత వర్ణము కల అశ్వము కలవాఁడవును, పురీష్యః=ఋఖాహేతువైన పాంసువున కర్తఁడవును, పురుప్రియః=యజమానులకు ఇష్టుఁడవునగు, త్వమ్=నీవు, పరమస్యాః పరావతః=అత్యంత దూరదేశమునుండి, ఇహ=ఇచ్చటకు, ఆగహి=రమ్ము. మృధః=శత్రువులను, తరా(ర)=అతిలంఘించుము. (తాత్పర్యము స్పష్టము. ఈ మంత్రమును పఠించుచు జమ్మిపుల్లను (సమిధను) ఋఖయందు ఉంచవలెను.)

8. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, విశ్వాని వయునాని విద్వాన్=సర్వజ్ఞానోపాయములను తెలిసిన, త్వమ్=నీవు, అస్యాః మాతుః=మాతృసమానమైన ఈ ఋఖయొక్క, ఉపస్థే=ఉత్సంగమునందు, సీద=కూర్చుండుము. ఏనామ్=ఈ ఋఖను, అర్చిషా=నీ దీప్తిచే, మా తపసా యవిష్ఠ=అధికముగ తపింపఁజేయకుము. తపసా=సంతాపముచే, అభి మా తపిష్ఠ=అధికముగ తపింపఁజేయకుము. అస్యామ్=ఈ ఋఖయందు, అన్తః=లోపల, శుక్రజ్యోతిః=నిర్మల ప్రకాశము కలవాఁడ వగుచు, విభాహి=విశేషముగ దీపించుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు సర్వజ్ఞానోపాయములను తెలిసినవాఁడవు. అటువంటి నీవు మాతృసమానమైన ఈ ఋఖయొక్క ఒడియందు కూర్చుండుము. ఈ ఋఖను నీ దీప్తిచే అత్యంతము దీపింపఁజేయకుము. అధిక తాపముచే అంతటను తపింపఁజేయకుము. అగ్నియొక్క అర్చిస్సువలన తాపము ఏర్పడును. కనుక అర్చిస్సు కారణము. తత్కార్యము తపము. కారణమువలన తాపము కలుగును. కార్యమువలన ఆ తాప మధిక మగును. ఆ ఋభయమును చేయవలదని భావము. ఈ ఋఖయందు లోపల నిర్మల ప్రకాశము కలవాఁడ వగుచు విశేషముగ దీపించుము. (ఋఖయం దుత్పన్నుఁడైన అగ్నిని ఈ 8, 9, 10 ఋక్కులచే ప్రార్థించవలెను. ఇది ప్రథమ ఋక్కు.)

9. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, త్వమ్=నీవు, ఋఖాయై (యాః) అన్తః=ఋఖయొక్క లోపల, స్యే సదనే=స్వ స్థానమునందు, రుచా=దీప్తితో, (యుజ్యస్వ=కూడియుండుము.) హే జాతవేదః!=ఓ యగ్నీ! త్వమ్=నీవు, తస్యాః=ఆ ఋఖకు, హరసా=తేజస్సుచేత, తపన్=జ్వలించుచు, శివః భవ=సుఖకరుఁడ వగుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు ఉఖయొక్క లోపల స్వస్థానమునందు దీప్తితో కూడియుండుము. ఉత్పన్నమైన జగత్తు నెఱింగిన ఓ యగ్నీ! తేజస్సుచే జ్వలించుచు ఆ ఉఖకు సుఖకరుఁడ వగుము. (వినియోగము పూర్వోక్తము. ఇది ద్వితీయ ఋక్కు.)

10. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు, మహ్యమ్=నాకొఱకు, శివఃశాంతుఁడవు, భూత్వా=అయి, అథో=పిమ్మట, శివః (సన్)=అందఱిని గూర్చి శాంతుఁడ వగుచు, సీద=కూర్చుండుము. సర్వాః దిశః=అన్ని దిక్కులను, శివాఃశాంతములుగా, కృత్వా=చేసి, ఇహ=ఈ ఉఖయందు, స్వాం యోనిమ్=స్వకీయ స్థానమును గూర్చి, ఆసదఃవచ్చి కూర్చుండుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు నాకొఱకు, అందఱికొఱకును శాంతుఁడ వగుచు కూర్చుండుము. సర్వదిక్కులను శాంతములుగా చేసి ఈ ఉఖయందు నీ స్థానమును గూర్చి వచ్చి కూర్చుండుము. (వినియోగము పూర్వోక్తము. ఇది తృతీయ ఋక్కు.)

నవమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే ప్రథమప్రపాఠకే దశమోఽనువాకః।

మూలము: [1]యదగ్నే యాని కాని చాఽఽతే దారూణి దధ్మసి। తదస్తు తుభ్యమిద్ఘృతం తజ్జుషస్వ యవిష్ఠ్య।
[2]యదత్త్యుపజిహ్వికా యద్వ్రశ్చతి అతిసర్పతి। సర్వం తదస్తు తే ఘృతం తజ్జుషస్వ యవిష్ఠ్య।
[3]రాత్రిగ్ం రాత్రి మప్రయావం భరన్తోఽశ్వాయేవ తిష్ఠతే ఘాసమస్మై। రాయస్పోషేణ సమిషా
మదన్తో ఽగ్నే మా తే ప్రతివేశా రిషామ। [4]నాభా (౧)పృథివ్యాః సమిధాన మగ్నిగ్ం రాయ
స్పోషాయ బృహతే హవామహే। ఇరంమదం బృహదుక్థం యజత్రం జేతారమగ్నిం పృతనాసు
సాసహిమ్। [5]యాః సేనా అభీత్వరీ రావ్యాధినీ రుగణా ఉత। యే స్తేనా యే చ తస్కరా స్తాగ్ంస్తే
అగ్నేఽపి దధామ్యాస్యే। [6]దగ్ంష్ట్రాభ్యాం మలిమ్లూజ్జమ్భ్యైస్తస్కరాగ్ం ఉత। హనూభ్యాగ్ం
స్తేనాన్భగవ స్తాగ్ంస్త్వం ఖాద సుఖాదితాన్। [7]యే జనేషు మలిమ్లవః స్తేనాస స్తస్కరా వనే।
యే (అ)కక్షేష్వఘాయవ స్తాగ్ంస్తే దధామి జమ్భయోః। [8]యో అస్మభ్య మరాతీయాద్యశ్చ
నో ద్వేషతే జనః। నిన్దాద్యో అస్మాన్దిప్సాచ్చ సర్వం తం మస్మసా కురు। [9]సగ్ంశితం మే
బ్రహ్మ సగ్ంశితం వీర్యం బలమ్। సగ్ంశితం క్షత్త్రం జిష్ణు యస్యాహమస్మి పురోహితః।
[10]ఉదేషాం బాహూ అతిరముద్వర్చ ఉదూ బలమ్। క్షిణోమి బ్రహ్మణామిత్రా నున్నయామి
(౨)స్వాగ్ం అహమ్। [11]దృశానో రుక్మ ఉర్వ్యా వ్యద్యౌహు ర్మర్షమాయుః శ్రియే రుచానః।
అగ్నిరమృతో అభవ ద్వయోభి ర్యదేనం ద్యౌరజనయ త్సురేతాః। [12]విశ్వా రూపాణి ప్రతి

ముచ్ఛతే కవిః ప్రాసావీద్భద్రం ద్విపదే చతుష్పదే। వి నాకమఖ్య త్సవితా వరేణ్యోఽను
ప్రయాణ ముషసో వి రాజతి। [13]నక్తోషాసా సమనసా విరూపే ధాపయేతే శిశుమేకగ్ం సమీచీ।
ద్యావా క్షామా రుక్మః (ళ) అన్తర్వి భాతి దేవా అగ్నిం ధారయ న్ద్రవిణోదాః। [14]సుపర్ణోఽసి
గరుత్మాన్ త్రివృత్తే శిరో గాయత్రం చక్షుః స్తోమ ఆత్మా సామ తే తనూ ర్వామదేవ్యం బృహద్ర
థంతరే పక్షౌ యజ్ఞాయజ్ఞియం పుచ్ఛం ఛన్దాగ్ంస్యఙ్గాని ధిష్ణియాః శఫా యజూగ్ంషి నామ।
[15]సుపర్ణోఽసి గరుత్మాన్దివం గచ్ఛ సువఃపత ॥౫॥
(నాభా వనే యే నయామి క్షామా రుక్మోఽష్టాత్రిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తై త్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే ప్రథమప్రపాఠకే దశమోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: నవమానువాకమునందు అగ్న్యుత్పాదనము అభిహిత మైనది. ఈ దశమానువాకమునందు అగ్నిధారణము చెప్పఁబడు చున్నది.

1. అర్థము: హే అగ్నేః=ఓ అగ్నీ!, తే=నీకొఱకు, యాని కాని చ దారూణి=ఏవియో కొన్ని కాష్ఠములను, ఆ(నీయ)=తీసికొనివచ్చి, దధ్మసితి యత్=ధరించుచున్నామనుట యేది కలదో, తత్=అది యంతయు, తుభ్యమ్=నీకొఱకు, ఘృతమ్ ఇత్=ఆజ్యమే, అస్తు=అగుఁగాక. హే యవిష్ఠ్య!=ఓ యువతముఁడా!, తత్=ఆ దారు సముదాయమును, జుషస్వ=భక్షించుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీ కొఱకు అరణ్యమునందు పడిన ఏ యే కాష్ఠములను తెచ్చి యుంచినామో, ఆ కాష్ఠసముదాయ మంతయు నీకు నేయిగానే ప్రియ మగుఁగాక. ఓ యువతముఁడా! ఆ దారుజాతమును భక్షించుము. (ఇచట దారుశబ్దమునకు కుఠారచ్ఛేద రహితము చీల్చఁబడనిదియునగు కాష్ఠము అర్థము. ఈ యగ్ని నూతనముగ పుట్టుటచే యువతముఁడుగా సంబోధించఁబడినాఁడు. అరణ్యమున సహజముగ రాలి పడిన మేఁడి మొదలగు కాష్ఠములను ఈ 1, 2, 3, 4, 5 ఋక్కులను పఠించుచు అగ్నియందు ఉంచవలెను. ఇది ప్రథమ ఋక్కు.)

2. అర్థము: (హే అగ్నే.) యత్=ఏ దారువును, ఉపజిహ్వికా=అల్పజ్వాల, అత్తి=భక్షించుచున్నదో, వమ్రిఃపిపీలిక వంటి అల్పజీవము, యత్=ఏ దారువును, అతిసర్పతి=అతిశయముగ పొందుచున్నదో, తత్=అది యంతయు,

తే=నీకొఱకు ఘృతమ్=ఆజ్యమువలె ప్రియము, అస్తు=అగుఁగాక. హే యవిష్ఠ్య! తత్ జుషస్వ=ఓ యువతముఁడా! దానిని భక్షించుము.

తాత్పర్యము: జిహ్వాః అనఁగా మహాజ్వాలలు. తత్సమీపవర్తియగు అల్పజ్వాల ఉపజిహ్విక యనఁబడును. ఓ యగ్నీ! మేము మహారణ్యము నుండి తెచ్చిన దారువులలో (కాష్ఠములలో) ఏ కాష్ఠమును మహారణ్యమునందు దావాగ్ని యొక్క ఉపజిహ్విక భక్షించుచున్నదో (దహించుచున్నదో), చీమవంటి అల్పజీవి ఏ కాష్ఠమును అతిశయముగ పొందుచున్నదో, అనఁగా కాష్ఠావయవములందు అచ్చటచ్చట సారమును భక్షించుచున్నదో, అది యంతయు నీకు నేయివలె ఇష్టమగుఁగాక. ఓ యువతముఁడా! ఆ సర్వమును భక్షించుము. (వినియోగము పూర్వోక్తమే. ఇది ద్వితీయ ఋక్కు.)

3. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ! తే=నీకు, ప్రతివేశాః=సమీపస్థులమైన మేము, రాయస్పోషేణ=ధనపుష్టిచేతను, ఇషా=అన్నముచేతను, సమ్పద న్తః=బాగుగ తుష్టులమును, రాత్రిం రాత్రిమ్=ప్రతిదినమును, అప్రయావమ్=పృథగ్భావమును చేయక, తిష్ఠతే=గుఱ్ఱపు శాలయందు ఉంటున్న, అశ్వాయ=అశ్వముకొఱకు, ఘాసమివ=గడ్డినివలె, అస్మై=ఈ యగ్నికొఱకు, ఘాసమ్=సమిధ అనెడి భక్ష్యమును, భర న్తః=సంపాదించుచున్నవారమునై, మా రిషామ=హింసను పొందుటలేదు.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీకు-సమీపమున నున్నవారమైన మేము ధనపుష్టిచేతను, అన్నముచేతను సంతుష్టుల మగుచును, అశ్వశాలయం దుంటున్న అశ్వముకొఱకు ఒకదినము కూడ విడువక గడ్డినొసఁగుచున్న విధముగ ఈ అగ్నికొఱకు ప్రతిదినము అనఁగా ఒక్క దినము కూడ విడువక సమిధ రూపమైన భక్ష్యము నొసఁగుచున్నవార మగుచును హింసను పొందుట లేదు. (వినియోగము పూర్వోక్తము. ఇది తృతీయ ఋక్కు.)

4. అర్థము: పృథివ్యాః=పృథివీవికారమైన ఉఖయొక్క, నాభా (నాభౌ)=మధ్యమందు, సమిధానమ్=బాగుగ జ్వలించుచున్నవాఁడును, ఇరంమదమ్=సమృద్రూపమైన అన్నముచే సంతోషించుచున్నవాఁడును, బృహదుక్థమ్=ప్రౌఢములైన ప్రశంసన రూపములైన ఉక్థములు కలవాఁడును, యజత్రమ్=యాగహేతువును, జేతారమ్=రాక్షసాదుల విషయమున జయశీలుఁడును, పృతనాసు అగ్నిమ్=యుద్ధములందు-అగ్రభాగమున వెళ్లువాఁడును, సాసహిమ్=మా యపరాధములను ఎక్కువగ సహించువాఁడునగు, అగ్నిమ్=ఈ యగ్నిని, వయమ్=మేము, బృహతే=ప్రౌఢమైన, రాయస్పోషాయ=ధనసమృద్ధికొఱకు, హవామహే=ఆహ్వానించుచున్నాము.

తాత్పర్యము: మేము పూర్వోక్త విశేషణ విశిష్టుఁడైన ఈ యగ్నిని ధనసమృద్ధికొఱకు ఆహ్వానించుచున్నాము. అగ్ని విశేషణములు స్పష్టముగ వివరించఁబడినవి. ఇరయా=అన్నేన, మాద్యతీతి ఇరంమదః. తమ్ ఇరంమదమ్. ఉక్థ మనఁగా స్తోత్రవాచకములైన మంత్రవిశేషములు. శేషము స్పష్టము. (వినియోగము పూర్వోక్తము. ఇది చతుర్థ ఋక్కు.)

5. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, యాః సేనాః=ఏ పరకీయ సేనలు, అభీత్వరీః=అభిముఖముగ పో నుద్యుక్తములో, ఆవ్యాధినీః=అంతటను మమ్ము పీడించుచున్నవియో, ఉగణాః=ఉత్కృష్ట గణములతో కూడినవియో, ఉత=మఱియు, యే=ఎవరు, స్తేనాః=గుప్తచోరులో, యే=ఎవరు, తస్కరాః చ=ప్రకట చోరులునో, తాన్=వారి నందఱను, తే=నీయొక్క, ఆస్యే=ముఖమునందు, అపిదధామి=ఉంచుచున్నాను (ప్రక్షేపించుచున్నాను).

తాత్పర్యము: ఓ యగ్నీ! పూర్వోక్త విశేషణ విశిష్ట సేనలను, ఉభయవిధములైన చోరులను నీ ముఖమునందు బాగుగ ఉంచుచున్నాను. గూఢముగ సంచరించు చోరులు స్తేనులనియు, బాహ్యమున స్పష్టముగ సంచరించు చోరులు తస్కరులనియు అర్థము. శేషము స్పష్టము. (వినియోగము ప్రథమ మంత్రోక్తము. ఇది పంచమ ఋక్కు.)

6. అర్థము: హే భగవః=పూజనీయుఁడవైన ఓ యగ్నీ!, దంష్ట్రాభ్యామ్=తీక్ష్ణ దంత విశేషములచే, మలిమ్లూన్=మలిమ్లు శబ్ద వాచ్యులైన చోరులను, జమ్భ్యైః=జమ్భ్య శబ్ద వాచ్యములైన పదను గల దంతములచే, తస్కరాన్=ప్రకట చోరులను, హనూభ్యామ్=అంతర్లీనములై యుండునట్టి దవడలచే, స్తేనాన్=బందిపోటు లనెడి చోరులను, తాన్=వారి నందఱను, సుఖాదితాన్=పునర్జీవన రహితు లగునట్లుగా, త్వమ్=నీవు, ఖాద=భక్షించుము.

తాత్పర్యము: గుప్తులు ప్రకటులు అని చోరులు రెండు విధములుగ నున్నారు. ప్రకటులు అతిప్రకటులు అని ప్రకట చోరులు మఱల రెండు విధములుగఁ గలరు. [1]అరణ్యమునందు మార్గమధ్యమున ప్రత్యక్షముగనే బాటసారుల వస్తువుల నపహరించి పారిపోవువారు ప్రకటులు. [2]ప్రకట చోరులకంటెను నిర్భయముగ గ్రామములందే వచ్చి చౌర్యము చేయువారు అతిప్రకటులు. వీరిని బందిపోటు దొంగలని యందురు. వీరు మలిమ్లు శబ్ద వాచ్యులు. [3]గుప్త చోరులను స్తేనులని యందురు. రెండు విధములుగనున్న ప్రకటచోరులను తస్కర శబ్దవాచ్యులుగా సాధారణముగ వ్యవహరించఁబడుచున్నారు. మలం=పాపాధిక్యమ్ ఏషామ్ అస్తీతి మలినాః. మలినాః భూత్వా మ్లోచయన్తి=చౌర్యం కుర్వన్తీతి మలిమ్లవః. ఇది ఊకారాంతమైన మలిమ్లు శబ్దము.

దంతవంక్తుల మధ్యమందు పోకచెక్కలను కూడ నమలుటకు సమర్థమైన పదను గల దంతవిశేషములు దంష్ట్రి లనఁబడును. ఆ దంష్ట్రిలకు ముందుభాగమున ఉండి వెలుపలకు కనఁబడునట్టి సాధారణ దంతములు జంభ్యము లనఁబడును. అంతర్లీనములైన దవడలు హనూ శబ్దవాచ్యములు. ఓ పూజనీయుఁడవైన యగ్నీ! మలిమ్లు శబ్దవాచ్యులైన బందిపోటు లనఁబడు తస్కరులను దంష్ట్రిలచే పీడించి, జంభ్య శబ్ద వాచ్యములైన దంతములచే ప్రకటు లనఁబడు తస్కరులను కూడ పీడించి హనువులచే స్తేను లనఁబడు గుప్తచోరులను బాధించి వారిని అందఱను పునర్జీవన రహితు లగునట్లుగా భక్షించుము. (ఈ మంత్రమును పఠించుచు అశ్వత్థ వృక్షసంబంధియైన సమిధను అగ్నియం దుంచవలెను.)

7. అర్థము: జనేషు=గ్రామమునందలి జనులయందును, వనే=వనమునందును, యే=ఏ, మలిమ్లవః=మలిమ్లు శబ్దవాచ్యులను, స్తేనాసః=స్తేన శబ్దవాచ్యులను, తస్కరాః=తస్కర శబ్ద వాచ్యులనగు చోరులు, సన్తి=కలరో, క్షేమ=పొదలందు, అఘాయవః=హింసనరూప పాపమును కోరునట్టి, యే=ఏ వ్యాఘ్రాదులు, సన్తి=కలవో, తాన్=వారి నందఱను, తే=నీయొక్క, జమ్భయోః=దంతములందు, దధామి=ఉంచుచున్నాను.

తాత్పర్యము: ఓ యగ్నీ! పూర్వోక్తులైన త్రివిధ చోరులను, పొదలందు సంచరించునవియు హింసనమును కోరు నవియు నగు వ్యాఘ్రాదులను నీ దంతములందు ఉంచుచున్నాను. (ఈ మంత్రమును పఠించుచు పుల్ల వెలఁగచెట్టు యొక్క పుల్లను (సమిధను) అగ్నియం దుంచవలెను.

8. అర్థము: యః జనః=ఏ జనుఁడు, అస్మభ్యమ్=మాకొఱకు, అరాతీయాత్=అరాతిత్వమును కోరుచున్నాఁడో, యః చ=ఏ జనుఁడైతే, నః=మమ్ము, ద్వేషతే=ద్వేషించుచున్నాఁడో, యః=ఎవఁడు, నిన్దాత్=నిందించుచున్నాఁడో, చ=మఱియు, అస్మాన్=మమ్ము, దిప్సాత్=హింసింపఁగోరుచున్నాఁడో, తం సర్వమ్=ఆ సమస్తవిధమైన జనుని, మస్మసా కురు=చూర్ణముగా చేయుము. మస్మసా=చూర్ణము చేయునపుడు కలిగెడి శబ్దముయొక్క అనుకరణము.

తాత్పర్యము: పూర్వము చోరులలోఁ గల భేదములు చూపఁబడినవి. ఇచట శత్రువులలోఁ గల భేదములు చూపఁబడుచున్నవి. అరాతులు, ద్వేషులు, నిందకులు అని శత్రువులు మూఁడు విధములుగా నున్నారు. [1]దానము చేయవలసిన ధనము లభించియు ఆ లభించిన ధనమును దానము చేయనివాఁడు అరాతి యనఁబడును. [2]కార్యవిఘాతము చేయువాఁడు ద్వేషి యనఁబడును. [3]హాద్దౌర్జన్యము మాత్రము చేయువాఁడు అనఁగా

దూషించువాఁడు నిందకుఁ డనఁబడును. ఈ మువ్వురు గాక చంపవలెనని ఇచ్ఛయించువాఁడు (హంతకాముఁడు) నాల్గవ శత్రువు. ఓ యగ్నీ! ఈ నాలుగు రకములుగా నున్నటువంటి మా శత్రువులను చూర్ణముగా చేయుము. (ఈ మంత్రమును పఠించుచు జమ్మిపుల్లను (సమిధను) అగ్నియం దుంచవలెను.)

9. అర్థము: మే=నాయొక్క, బ్రహ్మ=బ్రాహ్మణ్యము, సంశితమ్=బాగుగ తీక్ష్ణముగ చేయఁబడినది అనఁగా శాస్త్రీయ మార్గవర్తిగా చేయఁబడినది (అస్తు=అగుఁగాక). తథా=ఆ విధముగా, మే=నాయొక్క, వీర్యమ్=ఇంద్రియ శక్తి, బలమ్=శరీరమునందు కలిగెడి శక్తి (ఉభయము), సంశితమ్=బాగుగా స్వకార్య క్షమము, అస్తు=అగుఁగాక. అహమ్=నేను, యస్య=ఏ క్షత్త్రియునకు (రాజునకు), పురోహితఃపురోహితుఁడనో, తత్ క్షత్త్రమ్=నాయొక్క ఆ క్షత్త్రియ శక్తి, జిష్ణు=జయశీల మగునట్లుగా, సంశితమ్, అస్తు.

తాత్పర్యము: ఓ యగ్నీ! నా బ్రాహ్మణ్యము బాగుగ శాస్త్రీయ మార్గవర్తిగా చేయఁబడిన దగుఁగాక. నా ఇంద్రియశక్తి, శారీరకమైన శక్తి, ఈ ఉభయము బాగుగ స్వకార్యక్షమ మగుఁగాక. నేను ఏ క్షత్త్రియుఁడైన రాజునకు పురోహితుఁడనో, ఆ క్షత్త్రియశక్తి జయశీలమై బాగుగ స్వకార్య క్షమ మగుఁగాక. (ఈ 9వ మంత్రమును 10వ మంత్రమును యజమానునిచే పఠింపఁజేయుచు అధ్వర్యుఁడు రెండు మేడిపుల్లలను (సమిధలను) అగ్నియం దుంచవలెను. ఇది ప్రథము ఋక్కు.

10. అర్థము: ఏషామ్=స్వకీయులైన ఈ రాజబ్రాహ్మణాదులయొక్క, బాహూ=బాహువులను, ఉదతిషరమ్=ఉత్కర్షగా వృద్ధి నొందించిన వాఁడ నగుచున్నాను. వర్చఃకాంతిని, బలమ్=శారీరక శక్తిని, ఉదతిషరమ్=ఉత్కర్షతో వృద్ధి నొందించినవాఁడ నగుచున్నాను. అహమ్=నేను, బ్రహ్మణా=మంత్రసామర్థ్యముచేత, అమిత్రాన్=శత్రువులను, క్షిణోమి=క్షీణించిన వారినిగా చేయుచున్నాను. స్వాన్=స్వకీయులను (మదీయులను), ఉన్న యామి=ఉత్కర్షను పొందించుచున్నాను.

తాత్పర్యము: అస్మదీయులైన రాజ బ్రాహ్మణాదులలో ఒక్కొక్కరి బాహువులను ఉత్కర్షతో వృద్ధి నొందించినవాఁడ నగుచున్నాను. "నా చేతినే పై చేతినిగా ఉంచినాను. లేదా-నా చేయియే పై చేయి" అను లోకోక్తి కలదు. ఇదియు అటువంటిదియే. ఆ విధముగానే కాంతిని, శారీరక బలమును ఉత్కర్షతో వృద్ధి నొందించినవాఁడ నగుచున్నాను. నేను మంత్ర సామర్థ్యముచే శత్రువులను క్షీణులుగాను, స్వకీయులను ఉత్కర్షవంతులుగాను చేయుచున్నాను. (వినియోగము పూర్వమంత్రోక్తమే. ఇది రెండవ ఋక్కు.)

11. అర్థము: దృశానఃదర్శనీయమైన, రుక్మఃసువర్ణాభరణ విశేషము, దుర్వర్ణమ్=తిరస్కరింపఁదగనిదియైన, ఆయుఃజీవనమును, శ్రియే=ఆశ్రయించుట కొఱకు, రుచానఃకోరుచున్నదియై, ఉర్వ్యా=గొప్ప దీప్తితో, వ్యద్యౌత్=విశేషముగ ప్రకాశించెను. అగ్నిఃఆటువంటి సువర్ణరూపుఁడైన అగ్ని, వయోభిఃహవీరూపములైన అన్నములచే, అమృతఃఅమరుఁడు, అభవత్=అయెను. యత్=ఏ కారణమువలన, ఏనమ్=ఈ యగ్నిని, ద్యౌఃద్యులోకవాసియైన దేవగణము, సురేతాఃసన్=మంచి రేతస్సు కలదగుచు, అజనయత్=పుట్టించెనో,

తాత్పర్యము: దర్శనీయ రూపము కలిగిన ఫలకాకారముగ సువర్ణ నిర్మితమైన ఆభరణ విశేషము తిరస్కరింపఁదగని జీవనమును కోరుచు గొప్ప దీప్తితో విశేషముగ ప్రకాశించెను. ద్యులోక నివాసియైన దేవగణము మంచిరేతస్సు కలదై ఈ యగ్నిని పుట్టించెను. కనుక సువర్ణాభరణ రూపమైన అగ్ని హవీరూపములైన అన్నములచే అమృతుఁడయ్యెను. రుక్మము అగ్నిధారణాంగము కనుక అగ్నిగా ఉపచరించఁబడినది. (యజమానుఁడు పైని ఇరువదిఒకటి స్ఫోటములు (బొబ్బలు) కలిగి ఫలకాకారమైన సువర్ణాభరణమును పొడవైన దారములో గ్రుచ్చి దానిని కంఠమునందు ధరించవలెను. ఆ ఆభరణము ఇచట వర్ణించఁబడినది.)

12. అర్థము: కవిః=విద్వాంసుఁడును, వరేణ్యః=శ్రేష్ఠుఁడునగు, సవితా=సూర్యుఁడు, విశ్వా(ని) రూపాణి=సమస్తములైన జగద్రూపములను, ప్రతి ముఞ్చతే=తనయందు స్వీకరించుచున్నాఁడు (ప్రకాశింపఁజేయుచున్నాఁడు). ద్విపదే=మనుష్యునికొఱకు, చతుష్పదే=పశువులకొఱకును, భద్రమ్=స్వ స్వ ప్రకాశనరూపమైన శ్రేయస్సును, ప్రాసావీత్=సంపాదించెను. నాకమ్=స్వర్గమును, వ్యఖ్యత్=విశేషముగ ప్రకాశింపఁజేసెను. ఉషసః ప్రయాణమ్ అను=ఉషఃకాలము అతీత మగుచుండఁగా, విరాజతి=విశేషముగ ప్రకాశించుచున్నాఁడు.

తాత్పర్యము: సూర్యదేవుఁడు సమస్త జగత్తులను ప్రకాశింపఁజేయుచున్నాఁడు. మనుష్యులకు పశువులకును స్వ స్వ ప్రకాశన రూపమైన శ్రేయస్సును సంపాదించెను. స్వర్గమును విశేషముగ ప్రకాశింపఁజేసెను. ప్రతిదినము ఉషఃకాలము అతీతము కాఁగానే బాగుగ ప్రకాశించుచున్నాఁడు. ఆ సూర్యదేవుఁడు విద్వాంసుఁడు. శ్రేష్ఠుఁడును. (పూర్వము విధించిన శిక్యపాశమును (ఉట్టిత్రాడు వంటిది) ఈ మంత్రమును పఠించుచు ఊడఁదీయవలెను.)

13. అర్థము: నక్తోషాసా=రాత్రియు పగలును, సమనసా=ఏకమతి యుక్తములు, విరూపే=విలక్షణ రూపము కలవియు, సమీచీ=అనుకూలములు నగుచున్నవియై, ఏకం శుభమ్=శుభమైన ఒక అగ్నిని, ధాపయేతే=యజమాన కర్తృకమైన అగ్నిధారణమును సంపాదించినవి. ద్యావా=ద్యులోకమునందు, క్షామా=భూలోకమునందు, అన్తః=ఆ రెండు లోకముల మధ్యమ భాగమైన అంతరిక్షమునందును, రుక్మః=సువర్ణ రూపుఁడైన ఈ అగ్ని, విభాతి=విశేషముగ ప్రకాశించుచున్నాఁడు. దేవాః=యజమానుని ప్రాణములు, ద్రవిణోదాః=యాగము ద్వారా ధనము నొసఁగుచున్నవియై, అగ్నిమ్=ఈ యగ్నిని, ధారయన్=ధరించినవి.

తాత్పర్యము: రాత్రియు పగలును అనుకూలము లగుచు ఒక అగ్నిరూప శుభమును యజమానునిచే ధరింపఁజేయుచున్నవి. రాత్రి నల్లఁగాను, పగలు తెల్లఁగాను ఉండుటచే పరస్పరము విలక్షణ రూపములు కలవి. ఈ అగ్ని ముల్లోకములందును ప్రకాశించుచున్నాఁడు. యాగము ద్వారా ధనరూప ఫలమును ఇచ్చునట్టి యజమానుని ప్రాణములు ఈ అగ్నిని ధరించినవి. దివ్యన్తి=విహరన్తీతి దేవాః=ప్రాణాః ఇత్యర్థః. (ఈ మంత్రమును పఠించుచు కృష్ణాజినమును తీసివేయవలెను.)

14. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, త్వమ్=నీవు, గరుత్మాన్=గరుత్మంతునివలె, సుపర్ణః=పక్షిరూపుఁడవు, అసి=అగుచున్నావు. త్రివృత్=త్రివృత్ స్తోమము, తే=పక్షిరూపుఁడవైన నీకు, శిరః=శిరస్సు (శిరస్థానీయము). గాయత్రమ్=గాయత్ర నామక సామము, చక్షుః=నీకు చక్షు స్థానీయము. స్తోమః=పంచదశాది స్తోమము, ఆత్మా=జీవాత్మ స్థానీయము. వామదేవ్యం సామ=వామదేవ్య నామకమైన సామము, తే=నీకు, తనూః=శిరోవ్యతిరిక్త శరీరము. బృహద్రథంతరే=బృహత్ రథంతర నామకములైన సామములు, పక్షౌ=రెక్కలు. యజ్ఞాయజ్ఞియమ్=యజ్ఞాయజ్ఞీయ నామకమైన సామము, పుచ్ఛమ్=పుచ్ఛస్థానీయము. ఛన్దాంసి=గాయత్ర్యాది ఛందస్సులు, అఙ్గాని=అంగస్థానీయములు. ధిష్ణియాః=హోత్రియాది ధిష్ణియములు, శఫాః=నీకు శఫస్థానీయములు. యజూంషి=యజుస్సులు, నామ=నీకు నామస్థానీయములు. శఫము=గుఱ్ఱము లోనగువాని గొరిసె. ధిష్ణియములు=సౌమిక వేదియందు హోత్రాదులు కూర్చుండు స్థానములు.

తాత్పర్యము: అగ్నిచయన కర్మయందు అగ్ని పక్షిరూపమున చీయమానుఁడని "వయసాం వా ఏష ప్రతిమయా చీయతే యదగ్నిః" అను శ్రుతి చెప్పుటచే ఇచట అగ్ని పక్షిరాజైన గరుత్మంతునివలె పక్షిరూపమున వర్ణించఁబడెను. పక్ష్యాకారమునకుఁ గల అవయవములు "త్రివృత్తే శిరః" ఇత్యాదికముచే నిరూపించఁబడినవి. త్రివృదాది స్తోమములు, గాయత్రము వామదేవ్యము బృహద్రథంతరములు మొదలగు సామములు, గాయత్ర్యాది చ్ఛందస్సులు పూర్వము వివరించఁబడినవి. ఈ మంత్రమును పఠించుచు ఉభయందలి అగ్నిని చూడవలెను. తాత్పర్యము స్పష్టము.)

15. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, త్వమ్=నీవు,) గరుత్మాన్=గరుత్మంతుఁడువలె, సువర్ణఃపక్షిరూపుఁడవు, అసి=అగుచున్నావు. దివమ్=ఆకాశమును గూర్చి, గచ్ఛ=పొమ్ము. సువఃస్వర్గమును, పత=పొందుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు గరుత్మంతునివలె పక్షిరూపుఁడ వగుచున్నావు. కావున ఆకాశమును గూర్చి పొమ్ము. అటనుండియు స్వర్గమును పొందుము. (ఈ మంత్రమును పఠించుచు ఉఖ్యాగ్నిని తీసికొని పైకి లేవవలెను.)

దశమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే ప్రథమప్రపాఠక ఏకాదశోఽనువాకః।

మూలము: [1]అగ్నే యం యజ్ఞమధ్వరం విశ్వతః పరిభూరసి। స ఇద్దేవేషు గచ్ఛతి। [2]సోమ యాస్తే మయో భువ ఊతయః సన్తి దాశుషే। తాభిర్నోఽవితా భవ। [3]అగ్నిర్మూర్ధా భువః। [4]త్వం నః సోమ యా తే ధామాని। [5]తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి। ధియో యో నః ప్రచోదయాత్। [6]అచిత్తీ యచ్చకృమా దైవ్యే జనే దినైర్దక్షైః ప్రభూతీ పురుషత్వతా (౧)దేవేషు చ సవితర్మానుషేషు చ త్వం నో అత్ర సువతాదనాగసః। [7]చోదయిత్రీ సూనృతానాం చేతన్తీ సుమతీనామ్। యజ్ఞం దధే సరస్వతీ। [8]పావీరవీ కన్యా చిత్రాయుః సరస్వతీ వీరపత్నీ ధియం ధాత్। గ్నాభిరచ్ఛిద్రగ్ం శరణగ్ం సజోషాః। దురాధర్షం గృణతే శర్మ యగ్ంసత్। [9]పూషా గా అన్వేతు నః పూషా రక్షత్వర్వతః। పూషా వాజగ్ం సనోతు నః। [10]శుక్రం తే అన్యద్యజతం తే అన్యత్ (౨)విషురూపే అహనీ ద్యావేవాసి। విశ్వా హి మాయా అవసి స్వధావో భద్రా తే పూషన్నిహ రాతిరస్తు। [11]తేఽవర్ధన్త స్వతవసో మహిత్వనాఽనాకం తస్థురురు చక్రిరే సదః విష్ణు ర్యద్ధా ఽఽవద్వృషణం మదచ్యుతం వయో న సీదన్నధి బర్హిషి ప్రియే। [12]ప్ర చిత్రమర్కం గృణతే తురాయ మారుతాయ స్వతవసే భరధ్వమ్। యే సహాగ్ంసి సహసా సహన్తే (౩)రేజతే అగ్నే పృథివీ మఖేభ్యః। [13]విశ్వే దేవా విశ్వే దేవాః। [14]ద్యావా నః పృథివీ ఇమగ్ం సిధ్రమద్య దివిస్పృశమ్। యజ్ఞం దేవేషు యచ్ఛతామ్। [15]ప్ర పూర్వజే పితరా నవ్యసిభిర్గీర్భిః కృణుధ్వగ్ం

సదనే ఋతస్య। ఆ నో ద్యావాపృథివీ దైవ్యేన జనేన యాతం మహి వాం వరూథమ్।
[16]అగ్నిగ్ం స్తోమేన బోధయ సమిధానో అమర్త్యమ్। హవ్యా దేవేషు నో దధత్। [17]స హవ్య
వాడమర్త్యం ఉశిగ్దూతశ్చనోహితః। అగ్నిర్ధియా సమృణ్వతి। [18]శం నో భవన్తు వాజేవాజే ॥ ౪ ॥
(పూరుషత్వతా యజతం తే అన్యత్సహస్రే చనోహితోఽష్టౌ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే ప్రథమప్రపాఠక ఏకాదశోఽనువాకః। ॥ ౧౧ ॥

యుఞ్జాన ఇమామగృభ్ణన్దేవస్య తం తే వి పాజసా వసవస్త్వా సమాస్త్వోర్జా అస్యోఽఉకూతిం
యదగ్నే యాన్యగ్నే యం యజ్ఞమేకాదశ। ॥ ౧౧ ॥
(యుఞ్జానో వర్మ చ స్థ ఆదిత్యాస్త్వా భారతీ స్వాగ్ం అహగ్ం షట్చత్వారిగ్ంశత్ ॥ ౪౬ ॥

హరిః ఓమ్

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే ప్రథమః ప్రపాఠకః ॥ ౧ ॥

వేదార్థదీపిక

అవతారిక: దశమానువాకమునందు అగ్నిధారణము అభిహిత మైనది. ఈ యేకాదశానువాకమునందు చాతుర్మాస్యగతమైన వైశ్వదేవ పనెడి ప్రథమ పర్వమునందు విహితములైన హవిస్సులకు యాజ్యా పురోనువాక్యలు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ, అధ్వరమ్=హింసా రహితమైన, యం యజ్ఞమ్=ఏ యజ్ఞమును, విశ్వతః=అంతటను, పరిభూః అసి=పొందినవాఁడ వగుచున్నావో, సః ఇత్=అ యజ్ఞమే, దేవేషు=దేవతలయందు, గచ్ఛతి= పోవుచున్నది.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు పొందిన హింసా రహిత యజ్ఞమే దేవతలను పొందుచున్నది. ఇది ప్రథమమైన ఆజ్య భాగమునకు చోదక ప్రాప్త పురోనువాక్య నవవదించి శ్రుతి విధించిన మఱియొక పురోనువాక్య.

2. అర్థము: హే సోమ!=ఓ సోమదేవా!, దాశుషే=హవిస్సు నొసఁగునట్టి యజమానునికొఱకు, మయోభువఃఁ=సుఖమును భావన (కలుగ)చేయునట్టి, తే=నీకు, యాఃఁ ఊతయఃఁ=ఏ రక్షణ ప్రకారములు, సన్తి=కలవో, తాభిఃఁ=వాని చేత, నఃఁ=మాకు, అవితా=రక్షకుఁడవు, భవ=కమ్ము.

తాత్పర్యము: ఓ సోమదేవా! నీవు హవిస్సు నొసఁగునట్టి యజమానునకు సుఖము కలుగవలెనని భావించువాఁడవు. అటువంటి నీకుఁ గల రక్షణ విధానములచేత మాకు రక్షకుఁడవు కమ్ము. అందలి రెండవ ఆజ్యభాగమునకు ఇది పురోనువాక్య.

3. అర్థము: "అగ్నిర్మూర్ధా" అనునది పురోనువాక్య. "భువో యజ్ఞస్య" అనునది యాజ్య. ఈ ఉభయము ఇష్టి సంబంధమైన హౌత్రకాండమునం దామ్నాత మైనది. అది "చక్షుషీ వా ఏతే యజ్ఞస్య" అను అనువాకము నందు వ్యాఖ్యానించఁబడినది.

తాత్పర్యము: "త్వం నఃఁ సోమ విశ్వతఃఁ" అనునది పురోనువాక్య. "యా తే ధామాని" అనునది యాజ్య. ఈ ఉభయము "స ప్రత్నవాన్ని కావ్య" అనెడి అనువాకమునందు వ్యాఖ్యానించఁబడినది. "సౌమ్యం చరుమ్" అను హవిస్సునందలి యాజ్యాపురోనువాక్యలకు ఈ రెండును ప్రతీకలు.

5. అర్థము: యఃఁ సవితా=ఏ సవితృదేవుఁడు, నఃఁ=మాయొక్క, ధియఃఁ=బుద్ధులను, ప్రచోదయాత్=ప్రేరణ చేయుచున్నాఁడో, తత్సవితుఃఁ దేవస్య=ఆ సవితృదేవునియొక్క, వరేణ్యమ్=శ్రేష్ఠమైన, భర్గఃఁ=తేజస్సును, ధీమహి=ధ్యానింతుము.

తాత్పర్యము: మా బుద్ధులను ప్రేరణ చేయునట్టి సవితృదేవునియొక్క శ్రేష్ఠమైన తేజస్సును ధ్యానింతుము. "సావిత్రం ద్వాదశకపాలమ్" అని విధించఁబడిన హవిస్సున కిది పురోనువాక్య.

6. అర్థము: పూరుషత్వతా=దేహేంద్రియ సంఘాతము నేనే అనెడి తాదాత్మ్య భ్రాంతి, ప్రభూతీ=మిక్కిలి దృఢమైనది. అచిత్తీ=కర్తవ్యాకర్తవ్యములందలి అజ్ఞానముచేత, దీనైఃఁ=దీనత్వమును పొందినవియు, దక్షైఃఁ=స్వ స్వ వ్యాపార కుశలములునైన ఇంద్రియములచేత, దైవ్యే జనే=దేవతా సంబంధియైన శరీరమునందు, యత్=ఏ పాపమును, చకృమ=చేసితిమో, హే సవితఃఁ!=ఓ సవితృదేవా!, త్వమ్=నీవు, దేవేషు చ=దేవతలందును, మానుషేషు చ=మనుష్యులందును, అత్ర=ఈ కర్మయందు, నఃఁ=మమ్ము, అనాగసఃఁ=పాపరహితుల మగువారినిగా, సువతాత్=ప్రేరింపుము.

తాత్పర్యము: దేహేంద్రియముల సముదాయమే నేనే అనెడి భ్రాంతి ప్రతి వ్యక్తియందు దృఢముగా నుండును. ఆ స్థితియందు సహజముగ తమతమ వ్యాపారములందు అతినిపుణములైన ఇంద్రియములు కర్తవ్యాకర్తవ్య విషయక జ్ఞానము లేకుండుటచే విషయ లంపటత్వమువలన దీనములై యుండును. అటువంటి ఇంద్రియము లచే దేవతా సంబంధియగు శరీరమునందు మేము ఏ పాపమును చేసితిమో, ఓ సవితృదేవా! నీవు దేవతలందును, మనుష్యులందును ఈ కర్మయందు మేము పాపరహితుల మగువిధమున మమ్ము ప్రేరణ చేయుము(ప్రోత్సహించుము). పూర్వోక్త హవిస్సున కిది యాజ్య.

7. అర్థము: సూనృతానామ్=ప్రియవాక్యములను, (కర్మణి షష్ఠీ విభక్తిః.) చోదయిత్రీ=ప్రేరణ చేయునదియు, సుమతీనామ్=శోభన బుద్ధిమంతులమైన మాయొక్క, (కృత్యమ్=కృత్యమును), చేతన్తీ=తెలిసికొనుచున్నదియు నగు, సరస్వతీ=సరస్వతీ దేవి, ఇమం యజ్ఞమ్=ఈ యజ్ఞమును, దధే=ధరింపఁజేసినది.

తాత్పర్యము: సరస్వతీదేవి ప్రియవాక్యములను ప్రేరణ చేయునది. బుద్ధిమంతులమైన మేము చేయు వనిని తెలిసికొను నది. అట్టి సరస్వతీ దేవి మాచే ఈ యజ్ఞమును వహింపఁజేసినది. "సారస్వతం చరుమ్" అను హవిస్సున కిది పురోనువాక్య.

8. అర్థము: పావీరవీ=పాలకులను, వీరులను పుట్టించునదియు, కన్యా=కమనీయురాలును, చిత్రాయుః=విచిత్ర జీవనము కలదియు, వీరపత్నీ=వీరులను పాలించునదియు, గ్నాభిః=ఛందస్సులతో, (యుక్తా=కూడినదియునగు,) సరస్వతీ=సరస్వతీదేవి, సజోషా=యజమానునితో సమాన ప్రీతి కల దగుచు, గృణతే=స్తోత్రము చేయు యజమానునికొఱకు, అచ్ఛిద్రమ్=అవిచ్ఛిన్నమైనదియు, శరణమ్=రక్షకమును, దురాధర్షమ్=ఇతరులచే భయపెట్ట నశక్యమునగు, శర్మ=సుఖమును, యంసత్=ఒనఁగుఁగాక.

తాత్పర్యము: పావీరవీత్యాది విశేషణ విశిష్టయైన సరస్వతి యజమానునితో సమాన ప్రీతి కల దగుచు స్తుతించునట్టి యజమానునికొఱకు అచ్ఛిద్రాది విశేషణ విశిష్టమైన సుఖము నొనఁగుఁగాక. పూర్వోక్త హవిస్సునకు ఇది యాజ్య.

9. అర్థము: పూషా=(ఈ)పూషదేవుఁడు, నః=మాయొక్క, గాః అన్వేతు=(అను+ఏతు.)వెనుకవై పున రక్షణమునకై పోవుఁగాక. పూషా=పూషదేవుఁడు, అర్వతః=అశ్వములను, రక్షతు=రక్షించుఁగాక. పూషా=పూషదేవుఁడు, నః=మాకొఱకు, వాజమ్=అన్నమును, సనోతు=సంపాదించుఁగాక.

తాత్పర్యము: ఈ పూషదేవుఁడు రక్షణమునకై మా వెనుక పోవుఁగాక. అశ్వములను రక్షించుఁగాక. మా కొఱకు ధనమును సంపాదించుఁగాక. "పౌష్ణం చరమ్" అను హవిస్సున కిది పురోనువాక్య.

10. అర్థము: హే పూషన్=ఓ పూషదేవా!, తే=నీయొక్క, శుక్రమ్=శుద్ధ స్వరూపము, అన్యత్=అనేక ప్రకార మైనది. తే=నీయొక్క, యజతమ్=పూజనము, అన్యత్=బహువిధ మైనది. అహనీ=నీచే నిష్పన్నములైన అహస్సు రాత్రియు, విషురూపే=నానారూపములు కలవి. ద్యౌరివ=ఆకాశమువలె, అసి=ఏకరూప మగుచున్నావు. హే స్వధావః!=అన్నవంతుఁడవైన ఓ పూషదేవా!, విశ్వాః మాయాః హి=మాయొక్క సర్వచిత్తవృత్తులను కూడ, అవసి=రక్షించుచున్నావు. ఇహ=ఈ కర్మయందు, తే=నీయొక్క,రాతిః=ఫలప్రదానము, భద్రా=సమీచీనము; అస్తు=అగుఁగాక.

తాత్పర్యము: పూషుఁడనఁగా సూర్యుఁడు. ఆ సూర్యుఁడు ఉదయించునపుడు రక్తవర్ణముతోను, మధ్యాహ్న కాలమందు శ్వేతరూపముతోను ప్రకాశించుచుండును. కనుక సూర్యుని శుద్ధ స్వరూపము అనేక ప్రకారము. సూర్యుని ప్రాతఃకాలమందు "మిత్రస్య చర్షణీ ధృతః" అను మంత్రముచేతను, మధ్యాహ్నకాలమునందు "ఆదేవ్యేన రజసా వర్తమానః" అను మంత్రముచేతను పూజించుచుందురు. కనుక సూర్యుని పూజించుట కూడ అనేకవిధము. సూర్యునిచే ఏర్పడుచున్న అహోరాత్రులలో అహస్సు ప్రకాశోపేతముగాను, రాత్రి తమోయుక్తముగాను ఉండును. కనుక అహోరాత్రులు విభిన్న రూపములు కలిగియున్నవి. పూషుఁడు ఇటువంటి చిత్రకార్యకారియైనను పక్షపాతము లేకుండుటచే ఆకాశమువలె ఏకరూపుఁడగుచున్నాఁడు. మీయన్తే పదార్థాః యాభిః చిత్తవృత్తిభిః తాః చిత్తవృత్తయః మాయాః ఇత్యుచ్యన్తే. ఈ వ్యుత్పత్తిచే మాయా శబ్దము చిత్తవృత్తి వాచక మైనది. 'స్వధా' శబ్దము కవ్యదాన వాచక మైనను, ఇచట అన్నసామాన్య వాచకము. 'రాతిః' అనఁగా ఫలము నొనఁగుట. ఓ పూషదేవా! నీవు మా చిత్తవృత్తుల నన్నింటిని రక్షించుచున్నావు. నీవు ఈ కర్మయందు ఫలము నొనఁగుట సమీచీన మైనది. పూర్వోక్త హవిస్సునకు ఇది యాజ్య.

11. అర్థము: స్వతవసః=స్వాధీనమైన బలము కల, తే=ఆ మరుద్దేవతలు. మహిత్వనా=స్వ మహిమచే, అవర్ధన్త=వృద్ధి నొందిరి. నాకమ్=స్వర్గమును, ఆతస్థుః=పొందిరి. ఊరు సదః=స్వర్గమునందు గొప్పస్థానమును, చక్రిరే=చేసిరి. వృషణమ్=కోరికలను వర్షించునదియు, మదచ్యుతమ్=హర్షకారణమునగు, యత్=మరుత్సంబంధియగు ఏ యజ్ఞమును, విష్ణుః హ=విష్ణువే, ఆవత్=పాలించెనో, (తస్మిన్=ఆ,) ప్రియే=ఇష్టమైన, బర్హిషి=యజ్ఞమునందు, అధి=అధిష్ఠించి, వయః న=పక్షులవలె, సీదన్=ఉంటున్నారు.

తాత్పర్యము: మరుద్దేవతలు స్వాధీన బలము కలవారై తమమహిమచే వృద్ధి నొందిరి. స్వర్గమును పొంది అచట యజమానునికొఱకు గొప్ప స్థానమును చేసిరి. మరుత్సంబంధియైన యజ్ఞమును విష్ణువే పాలించెను. ఆ యజ్ఞము కోరికల నొసఁగునది. హర్షకారణ మైనది. మరుద్దేవతలు తమ కిష్టమైన ఆ యజ్ఞమునందు పక్షులు వృక్ష శాఖలందు కూర్చుండు విధముగ అధిష్ఠించి యుండిరి. స్వమ్=స్వాధీనమ్, తవఃబలం, యేషాం తే స్వతవసఃమారుతం ఫ్లక్షకపాలమ్" అను హవిస్సునకు ఇది పురోనువాక్య.

12. అర్థము: హే ఋత్విగ్యజమానాఃఓ ఋత్విగ్యజమానులారా!, యే=ఏ మీరు, సహసా=మరుద్దేవతలయొక్క బలము చేత, సహాంసి=వైరిబలములను, సహన్తే=తిరస్కరించుచున్నారో, తే=ఆ మీరు, గృణతే=హవిర్ధానముకొఱకు స్తుతించుచున్నదియు, తురాయ=శీఘ్రగామియు, స్వతవసే=స్వాధీన బలము కలదియునగు, మారుతాయ=మరుత్సమూహము కొఱకు, చిత్రమ్=వివిధమైన, అర్కమ్=అర్చనమును(పూజను), ప్రభరధ్వమ్=ప్రకర్షతో సంపాదించుఁడు. ఇయం పృథివీ=ఈ భూమి, మఖేభ్యఃమరుద్దేవతల యజ్ఞములకొఱకు, రేజతే=కంపించుచున్నది. హే అగ్నే!=ఓ యగ్నీ!, (త్వమేవ=నీవే, తత్ ఆశ్చర్యమ్=ఆ ఆశ్చర్యమును, పశ్య=చూడుము.)

తాత్పర్యము: ఓ ఋత్విగ్యజమానులారా! మీరు మరుద్దేవతలయొక్క బలముచేత వైరిబలములను పరిభవించుచున్నారు. అటువంటి మీరు మరుత్సమూహముకొఱకు వివిధమైన అర్చనమును సంపాదించుఁడు. మరుత్సమూహము తమకు హవిస్సు నొసఁగుటకై స్తుతించుచున్నది. శీఘ్రగామి. స్వాధీన బలము కలది ఈ మరుద్దేవతల సంబంధములైన యజ్ఞములు ఏ విధముగ నిర్విఘ్నముగ సమాప్తి చేయఁబడవలెనుఅని ఈ భూమి కంపించుచున్నది. ఓ యగ్నీ! నీవే ఆ ఆశ్చర్యమును స్వయముగ చూడుము. పూర్వోక్త హవిస్సునకు ఇది యాజ్య.

13. అర్థము: "విశ్వే దేవా ఋతావృధఃఅనునది పురోనువాక్య. "విశ్వే దేవాఃశృణుత" ఇది యాజ్య. ఈ ఉభయము "నవో నవో భవతి" అనెడి అనువాకమునందు వ్యాఖ్యానించఁబడినది.

14. అర్థము: ద్యావా పృథివీద్యు దేవతయు, పృథివీ దేవతయు, ఈ దేవతా ద్వయము, అద్యఈ దివమునందు, సిధ్రమ్=ఫలసాధకమును, దివిస్పృశమ్ దివిస్పర్శయుక్తమునగు, నఃమాయొక్క, ఇమం యజ్ఞమ్=ఈ యజ్ఞమును, దేవేషుదేవతలందు, యచ్ఛతామ్=సమర్పించుఁగాక.

తాత్పర్యము: ద్యు దేవతయు పృథివీ దేవతయు ఫలసాధకమును స్వర్గస్పర్శ యుక్తమునగు మా యీ యజ్ఞమును దేవతలందు సమర్పింతురు గాక. "అగ్నౌ ప్రాస్తాఽఽహుతిఃసమ్యగాదిత్య ముపతిష్ఠతే" అను న్యాయము ననుసరించి యజ్ఞము స్వర్గస్పర్శ కలదిగా వర్ణించఁబడినది. "ద్యావాపృథివ్య మేకకపాలమ్" అను హవిస్సునకిది పురోనువాక్య.

15. అర్థము: ప్రపూర్వజేప్రథమోత్పన్నములైన ద్యావా పృథువులు, పితరౌమాతాపితృ సమానములు. (హే ఋత్విగ్యజమానాఃఓ ఋత్విగ్యజమానులారా!,) ఋతస్యయజ్ఞముయొక్క, సదనేస్థానమునందు, నవ్యసీభిఃఅత్యంత నూతనములైన, గీర్భిఃమంత్రరూప వాక్కులచేత, కృణుధ్వమ్=ద్యావా భూముల స్తుతిని చేయుఁడు. హే ద్యావాపృథివీ!=ఓ ద్యావా భూములారా!, దైవ్యేన జనేన (సహ)=దేవసంబంధి జనముతో కూడ, నఃమమ్ముఁగూర్చి, ఆయాతమ్=రండు. వామ్=మీ యొక్క, వరూథమ్=యజ్ఞగృహము, మహిపూజింపఁదగినది.

తాత్పర్యము: ప్రథమమున ఉత్పన్నములైన ద్యావా భూములు "ద్యౌఃపితాపృథివీ మాతా" అను ప్రత్యంతరమునుసరించి మాతాపితృ సమానములు. ఓ ఋత్విగ్యజమానులారా! యజ్ఞముయొక్క స్థానమునందు అత్యంత

నూతనములైన మంత్రరూప వాక్కులచేత ద్యావాభూములను స్తుతించుఁడు. ఓ ద్యావాభూములారా! మీరు దేవసంబంధి జనముతో కూడ రండు. మీ యజ్ఞగృహము పూజింపఁదగినది. పూర్వోక్త హవిస్సునకు ఇది యాజ్య.

16. అర్థము: (హే యజమానః=ఓ యజమానుఁడా!, త్వమ్=నీవు,) అగ్నిం సమిధానః=అగ్నిని జ్వలింపఁజేయుచు, అమర్త్యమ్=మరణ రహితుఁడైన స్విష్టకృదగ్నిని, స్తోమేన=స్తోత్రముచే, "నః=మాయొక్క, హవ్యా=హవిస్సులను, దేవేషు=దేవతలయందు, దధత్=స్థాపించుము" ఇతి=అని, బోధయ=బోధించుము.

తాత్పర్యము: ఓ యజమానుఁడా! నీవు అగ్నిని ప్రజ్వలింపఁజేయుచు మరణ రహితుఁడైన స్విష్టకృదగ్నిని స్తోత్రముచే సంతోషపఱచి "ఓ స్విష్టకృదగ్నీ! మా హవిస్సులను దేవతలయందు స్థాపించు" మని ప్రబోధించుము. ఆ ప్రకరణమునందే స్విష్టకృదగ్ని కిది పురోనువాక్య.

17. అర్థము: హవ్యవాట్=హవిస్సును వహించువాఁడును, అమర్త్యః=మరణ రహితుఁడును, ఉశిక్=అనుగ్రహ పూర్వకముగ మమ్ము కోరువాఁడును, దూతః=దేవతల ఆజ్ఞ నాచరించువాఁడును, చనోహితః=మనుష్యులకు(యజమానులకు) హితుఁడునగు, సః=ఆ స్విష్టకృదగ్ని, ధియా=కరుణా యుక్తమైన బుద్ధితో, సమృణ్వతి=బాగుగ ఇచ్చటకు వచ్చుచున్నాఁడు (వచ్చుఁగాక).

తాత్పర్యము: స్విష్టకృదగ్ని దయాయుతమైన బుద్ధితో ఇచ్చటకు వచ్చుఁగాక. ఆ స్విష్టకృదగ్ని హవ్యమును వహించువాఁడు. మరణ రహితుఁడు. అనుగ్రహ పూర్వకముగ మమ్ము కోరువాఁడు. దేవతలయొక్క అభీష్టమును చేయువాఁడు. ఆ ప్రకరణమునందే స్విష్టకృదగ్నికి ఇది యాజ్య.

18. అర్థము: "శం నో భవన్తు వాజినః" అనునది పురోనువాక్య. "వాజే వాజే ఒవత వాజినః" అనునది యాజ్య. ఈ ఉభయము "దేవస్యాహగ్ం సవితుః ప్రసవే" అనెడి అనువాకమునందు వ్యాఖ్యానించఁబడినది.

ఏకాదశానువాకము సమాప్తము.

చతుర్థకాండమునందు ప్రథమప్రపాఠకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే ద్వితీయః ప్రపాఠకః।

తత్ర ప్రథమోఽనువాకః।

హరిః ఓమ్

మూలము: [1]విష్ణోః క్రమోఽస్యభిమాతిహా గాయత్రం ఛన్ద ఆ రోహ పృథివీమను వి క్రమస్వ నిర్భక్తః స యం ద్విష్మో విష్ణోః క్రమోఽస్యభిశస్తిహా త్రైష్టుభం ఛన్ద ఆ రోహాన్తరిక్షమను వి క్రమస్వ నిర్భక్తః స యం ద్విష్మో విష్ణోః క్రమోఽస్యరాతీయతో హన్తా జాగతం ఛన్ద ఆ రోహ దివమను వి క్రమస్వ నిర్భక్తః స యం ద్విష్మో విష్ణోః (౧)క్రమోఽసి శత్రూయతో హన్తా ఽఽనుష్టుభం ఛన్ద ఆ రోహ దిశోఽను వి క్రమస్వ నిర్భక్తః స యం ద్విష్మః। [2]అక్రన్దదగ్నిస్తనయన్నివ ద్యౌః క్షామా రేరిహద్వీరుధః సమఞ్జన్। సద్యో జజ్ఞానో వి హిమిద్ధో అఖ్యదా రోదసీ భానునా భాత్యన్తః। [3]అగ్నేఽభ్యావర్తిన్నభి న ఆ వర్తస్వాఽఽయుషా వర్చసా సన్యా మేధయా ప్రజయా ధనేన। [4]అగ్నే (౨)అఙ్గిరఃశతం తే సన్త్వావృతః సహస్రం త ఉపావృతః। తాసాం పోషస్య పోషేణ పునర్నో నష్టమా కృధి పునర్నో రయిమా కృధి। [5]పునరూర్జా ని వర్తస్వ పునరగ్న ఇషాఽఽయుషా పునర్నః పాహి విశ్వతః। [6]సహ రయ్యా ని వర్తస్వాగ్నే పిన్వస్వ ధారయా। విశ్వప్స్న్యా విశ్వతస్పరి। [7]ఉదుత్తమం వరుణ పాశమస్మదవాధమమ్ (౩)వి మధ్యమగ్ం శ్రథాయ। అథా వయమాదిత్య వ్రతే తవానాగసో అదితయే స్యామ। [8]ఆ త్వాఽహార్ష మన్తరభూర్ధ్రువస్తిష్ఠావిచాచలిః। విశస్త్వా సర్వా వాఞ్ఛన్త్వస్మ్రాష్ట్రమధి

క్రియ। [9]అగ్రే బృహన్నుషసామూర్ధ్వో అస్థాన్నిర్జగ్మివాన్తమసో జ్యోతిషాఽగాత్। అగ్నిర్మానునా రుశతా స్వఙ్గ ఆ జాతో విశ్వా సదమ్మన్యప్రాః। [10]సీద త్వం మాతురస్యాః (4) ఉపస్థే విశ్వాన్యగ్నే వయునాని విద్వాన్। మైనామర్చిషా సా తపసాఽభి శూశుచోఽన్తరస్యాగ్ం శుక్రజ్యోతిర్వి భాహి। [11]అన్తరగ్నే రుచా త్వముఖాయై సదనే స్వే। తస్యాస్త్వగ్ం హరసా తపఞ్జాతవేదః శివో భవ। [12]శివో భూత్వా మహ్యమగ్నేఽథో సీద శివస్త్వమ్। శివాం కృత్వా దిశః సర్వాః స్వాం యోనిమిహాఽసదః। [13]హగ్ంసఃశుచిష ద్వసురన్తరిక్షసద్ధోతా వేదిషదతిథిర్దురోణసత్। నృషద్వరసదృతసద్వ్యోమస దబ్జా గోజా ఋతజా అద్రిజా ఋతం బృహత్ ॥౨॥

(దివమను విక్రమస్వ నిర్ఋర్తిః స యం ద్విష్మో విష్ణో ర్దనేనాగ్నేఽధమ మస్యాః శుచిషత్షోడశ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే ద్వితీయ ప్రపాఠకే ప్రథమోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: ప్రథమ ప్రపాఠకమునందు ఉఖ్యాగ్ని సంపూర్ణముగ ప్రతిపాదించఁబడినది. ఈ ద్వితీయ ప్రపాఠకమునందు చయనార్థము దేవయజనగ్రహము వివరింపఁబడుచున్నది. ఈ ద్వితీయ ప్రపాఠకమున పదునొకండు అనువాకములు కలవు. ఈ ప్రథమానువాకమునండు ఆసందియందు ఉఖాగ్ని స్థాపనము విధింపఁబడుచున్నది.

1. అర్థము: [1]హే ప్రథమ పాదవిన్యాస!=ఓ ప్రథమ పాదవిన్యాసమా!, త్వమ్=నీవు, అభిమాతిహా=పాపభూతియైన, విష్ణోః=విష్ణురూపుఁడైన యజమానునియొక్క, క్రమః=పాదవిన్యాసము, అసి=అగుచున్నావు. గాయత్రం ఛన్దః=గాయత్రీ ఛందస్సును, ఆ రోహ=అనుగ్రాహకముగ స్వీకరించుము. (వయమ్=మేము,) యమ్=ఏ శత్రువును, ద్విష్మః=ద్వేషించుచున్నామో, సః=ఆ శత్రువు, నిర్ఋత్యాః=ఈ ప్రదేశమునుండి తొలఁగించఁబడినాఁడు. పృథివీమను=భూ దేవతారూపమైన ఈ ప్రదేశమును, విక్రమస్వ=విశేషముగ పొందుము. [2]హే ద్వితీయ పాదవిన్యాస!, త్వమ్, అభిశస్తిపా=మిథ్యాపవాదమును నశింపఁజేయునట్టి, విష్ణోః, క్రమః, అసి. త్రైష్టుభం ఛన్దః=త్రిష్టుప్ ఛందస్సును, ఆ రోహ=అనుగ్రాహకముగ స్వీకరించుము. (తతః=పిమ్మట,) అన్తరిక్షమను=అంతరిక్ష దేవతారూప మయిన ఈ ప్రదేశమును, విక్రమస్వ=విశేషముగ

పొందుము. యమ్=ఏ మిథ్యాపవాదరూప శత్రువును, వయమ్, ద్విష్మః, సః=ఆ శత్రువు, నిర్భక్తః=ఈ అంతరిక్ష ప్రదేశమునుండి తొలఁగించఁబడినాఁడు.

[3]హే తృతీయ పాదవిన్యాసః, త్వమ్, అరాతీయతః=అరాతిత్వమును కోరుచున్నవానికి, హన్తా=నాశకమైన, విష్ణోః, క్రమః, అసి. జాగతం ఛన్దః=జగతీచ్ఛందస్సును, ఆ రోహ=అనుగ్రాహకముగ స్వీకరించుము. తతః, దివమను=ద్యులోక దేవతారూపమైన ప్రదేశమును, వి క్రమస్వ. యమ్=ఏ అరాతిత్వమును కోరునట్టి శత్రువును, వయమ్, ద్విష్మః, సః=ఆ శత్రువు, నిర్భక్తః=ఈ ద్యులోక దేవతా రూప ప్రదేశమునుండి తొలగింపఁబడినాఁడు. [4]హే చతుర్థ పాదవిన్యాసః, త్వమ్, శత్రూయతః=ప్రహారముచేత శత్రుత్వమును కోరువానికి, హన్తా=నాశకమైన, విష్ణోః, క్రమః, అసి. ఆనుష్టుభం ఛన్దః=అనుష్టుప్ ఛందస్సును, ఆ రోహ=అనుగ్రాహకముగ స్వీకరించుము. తతః, దిశః అను=దిగ్దేవతా రూపములైన ఈ ప్రదేశములను, వి క్రమస్వ. యమ్=ప్రహారముచే శత్రుత్వమును కోరువానిని ఎవనిని, వయమ్, ద్విష్మః, సః, నిర్భక్తః=దిగ్దేవతారూపములైన ఈ ప్రదేశముల నుండి తొలఁగింపఁబడినాఁడు.

తాత్పర్యము: విష్ణు వనఁగా సమస్త యజ్ఞప్రయోగమును వ్యాపించియుండునట్టి యజమానుఁడని యర్థము. లేదా పరమేశ్వరాభేదోపచారముచేత యజమానుఁడు విష్ణువుగా చెప్పఁబడినాఁడు. పాదవిన్యాస మనఁగా అడుగుము ముందు భాగమున ఉంచుట. యజమానుఁడు తదుపరి యజ్ఞాంగము నాచరించుటకై ముందుకు నడచునపుడు అడుగులు వేయును. ఒక్కొక్క అడుగును వేయుట అనఁగా క్రమముగ మూఁడు లోకములను, పిమ్మట సర్వదిక్కులను ఆక్రమించుట యని యర్థము. త్రివిక్రమావతారమున విష్ణువు పృథివ్యాది లోకముల నాక్రమించిన విధముగ ఈ యజమానుఁడు పృథివ్యాది లోకముల నాక్రమించుచున్నాఁడని భావము.

ఈ యజుస్సునందు నాలుగు భాగములు కలవు. ప్రతి భాగమునకు ప్రథమమున "విష్ణోః క్రమోఽసి" అని యున్నది. ఓ ప్రథమ పాదవిన్యాసమా! నీవు పాపమును నశింపఁజేయునట్టి విష్ణువైన యజమానుని యొక్క పాదవిన్యాస మగుచున్నావు. "పాప్మా వా అభిమాతిః" అని శ్రుతి చెప్పుచున్నది కనుక అభిమాతి శబ్దమునకు పాపమని అర్థము. అటువంటి గాయత్రీ చ్ఛందోఽభిమాని దేవతానుగ్రహమును పొంది పిమ్మట ఈ భూదేవతారూప ప్రదేశమును విశేషముగ పొందుము. మేము ద్వేషించుచున్న పాపము అను శత్రువు ఈ ప్రదేశమునుండి తొలఁగించఁబడినాఁడు. అనఁగా ఈ ప్రదేశము నిర్దుష్టము కనుక నీవు ఈ ప్రదేశమును పొందుము అని యజమానుఁడు ఒక అడుగును ముందుకు వేయవలెను. దీనిచే ఒక్కొక్క పాదవిన్యాసము ఒక్కొక్క లోకరూపముగా వర్ణించఁబడినదని స్పష్ట మగుచున్నది. గాయత్ర్యాది ఛందోభిమాని దేవతలు ఆ పాదవిన్యాసములను అనుగ్రహించువారు.

రెండవ పాదవిన్యాసము మిథ్యాపవాద మనెడి శత్రువును నశింపఁజేయునది. మూఁడవ పాదవిన్యాసము అరాతిత్వమును కోరు శత్రువును నశింపఁజేయునది. దానము చేయఁదగినదానిని దానము చేయనివాఁడు అరాతీయుఁడని భావము. చతుర్థ పాదవిన్యాసము హంతకుఁడగు శత్రువును సంహరించునది. ఈ శత్రువు ఒకనిని కొట్టి చంపి తద్రూపమున శత్రుత్వమును కోరువాఁడు. ఈ యజుస్సులోని నాలుగు భాగములను పఠించుచు వరుసగా నాలుగు పాదవిన్యాసములను చేయవలెను (నాలుగు అడుగులను వేయవలెను). ఈ నాలుగు పాదవిన్యాసములను పృథివ్యాది లోకరూపములుగా భావన చేయవలెను. మిగిలిన మూఁడు భాగములయొక్క తాత్పర్యము స్పష్టము. ఏవ కాండము ద్వితీయ ప్రపాఠకమున ఈ విషయము విపులీకరించఁబడును.

2. అర్థము: (అయమ్) అగ్నిః=ఈ అగ్ని, జజ్ఞానః=ఉత్పన్నుఁడగుచున్నవాఁడై, సద్యః ఈమ్=అప్పుడే (వెంటనే), ఇద్ధః=దీపించుచున్నవాఁడగుచు, వ్యఖ్యత్=జగత్తును ప్రఖ్యాపనము చేయుచున్నాఁడు. రోదసీ అన్తః=ద్యావాభూముల మధ్యభాగమున, భానునా=కాంతిచే, ఆభాతి=అంతటను స్వయముగ ప్రకాశించుచున్నాఁ

డును. క్షామా=(దాహకమును) అస్మద్విరుద్ధమును, రేరిహత్=అత్యంతము ఆస్వాదించుచు, వీరుధఃపుష్ప ఫల సమృద్ధ లతలనువలె అస్మదనుకూలములను, సమజ్జన్=బాగుగ అభివ్యక్తము చేయుచు, త్వనయన్ ద్యౌరివ=సస్యశోషభీతి నివారణమునకై గర్జించుచున్న ద్యులోకస్థ మేఘమువలె, అక్రన్దత్=అస్మదనిష్ట నివారణమునకై గర్జించుఁగాక.

తాత్పర్యము: ఈ అగ్ని పుట్టినవెంటనే దీపించుచు వివిధ జగత్తును ప్రఖ్యాపనము చేయుచున్నాఁడు. మఱియు ద్యావాభూముల మధ్యమున కాంతిచే స్వయముగ అంతటను ప్రకాశించుచున్నాఁడు. కనుక ఇంతటి మహత్త్వము కల ఈ యగ్ని, ద్యులోకమునందలి మేఘము సస్యశోషభీతిని నివారించుటకై గర్జించు విధముగ మా అనిష్టములను నివారించుటకై గర్జించుఁగాక. మేఘము దాహకమైన దావాగ్నిని చల్లార్చి, పుష్పఫల సమృద్ధమైన లతాదికమును బాగుగ నభివ్యక్తము చేయును. ఈ యగ్ని మాకు విరుద్ధమైనదానిని నశింపఁజేయుచు మాకు అనుకూలములైన వానిని బాగుగ అభివ్యక్తము చేయును. (ఈ మంత్రమును చదువుచు యజమానుఁడు ముందుకు నడవవలెను.)

3. అర్థము: అభ్యావర్తిన్=అభిముఖముగ మరలుటకు (తిరుగుటకు) శీలము కల, హే అగ్నే!=ఓ యగ్ని! ఆయుషా=అపమృత్యు రహిత రూపమైన ఆయువుతోడను, వర్చసా=కాంతితోడను, (బలముతోడను కాని), సన్యా=ధనదానముతోడను, మేధయా=శ్రుతార్థ ధారణ శక్తితోడను, ప్రజయా=సంతానముతోడను, ధనేన=సంపాదితవ్యమైన దానితోను, నఃమమ్ము అభిలక్షించి, ఆవర్తస్వ=మరలుము (తిరుగుము).

తాత్పర్యము: ఓ యగ్ని! నీవు అభిముఖముగ తిరుగు (మఱలు) స్వభావము కలవాఁడవు. అటువంటి నీవు ఆయురాదికముతో కూడ మా కభిముఖముగ తిరుగుము. ధనము=సంపాదించఁదగినది. సనిఃసంపాదితమైనదానిని బంధువులకు దానము చేయునట్టి శక్తి. (ఈ ఋక్కుతో కూడ నాలుగు ఋక్కుల నుచ్చరించుచు యజమానుఁడు ప్రదక్షిణముగ తిరుగవలెను. ఇది ప్రథమ ఋక్కు.)

4. అర్థము: హే అఙ్గిరఃఅగ్నే!=అంగసౌష్ఠవము కల ఓ యగ్ని!, తే=నీకు, ఆవృతఃఆవృతులు, శతం సన్తు=శత సంఖ్యాకము లుండుఁగాక. తే=నీకు, ఉపావృతఃఉపావృతులు, సహస్రం సన్తు=సహస్ర సంఖ్యాకము లుండుఁగాక. తాసామ్=ఆ శత సహస్ర సంఖ్యాకములైన ఆవృతి శక్తులయొక్క, పోషస్య=సమృద్ధికి కూడ, పోషేణ=అయుత లక్షాది సంఖ్యాకాభివృద్ధిచే, నఃమాయొక్క, నష్టమ్=నష్టమైన ధనమును, పునఃమఱల, ఆకృధి=ఆవృతి చేయుము. పునఃమఱల, నఃమాకు, రయిమ్=పూర్వము సంపాదించని ధనమును, ఆకృధి=అంతటను సంపాదించఁబడినదిగా చేయుము.

తాత్పర్యము: ఓ యగ్ని! నీవు ఆంగ సౌష్ఠవము కలవాఁడవు. అటువంటి నీకు ఆవృతులు శత సంఖ్యాకములుగాను, ఉపావృతులు సహస్ర సంఖ్యాకములుగాను ఉండుఁగాక. మా యందలి స్నేహముచేత నీవు మఱల మఱల ఆవర్తించుము. స్వయముగ తాను మరలుట (తిరుగుట) ఆవృత్ అనఁబడును. సమీపమునందలి పురుషులకుఁ గాని, ద్రవ్యవిశేషములకుఁ గాని ఆవర్తనము ఉపావృత్ అనఁబడును. ఆ శత సహస్ర సంఖ్యాకములైన ఆవృతి శక్తులను అయుత లక్షాది సంఖ్యాకములుగ సమృద్ధములు చేయుము. ఆ సమృద్ధిచేత నష్టమైన మా ధనమును ఆవృతము చేయుము. ఇంతకు పూర్వము మేము సంపాదించని ధనమును కూడ అంతటను సంపాదించుము. అన్నివిధములచేతను నీ ఆవృతులచేత మాకు ధనమును ఆవృతము (అభివృద్ధిగ) చేయుము. (వినియోగము పూర్వము ఉక్తము. ఇది ద్వితీయ ఋక్కు.)

5. అర్థము: హే అగ్నే!=ఓ యగ్ని!, (త్వమ్=నీవు,) ఊర్జా సహ=క్షీరాది రసముతో కూడ, నివర్తస్వ=ఇచ్చటకు రమ్ము. ఇషా=అన్నముతోను, ఆయుషా=ఆయువుతో కూడను, పునఃమఱల, నివర్తస్వ=ఇచటకు రమ్ము. నఃమమ్ము, పునఃకృతాత్=మఱల మఱల చేయఁబడిన, విశ్వతఃపాపాత్=సమస్త పాపమునుండి, పాహి=రక్షించుము.

తాత్పర్యము: ఓ అగ్నీ!, నీవు క్షీరాది రసముతో కూడను, అన్నముతోను, ఆయువుతో కూడను మఱల ఇచటకు రమ్ము. మేము మాటి మాటికి చేసిన సమస్త పాపమునుండి మమ్ము రక్షించుము. (వినియోగము పూర్వోక్తము. ఇది తృతీయ ఋక్కు.)

6. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, రయ్యా సహ=ధనముతో కూడ, నివర్తస్వ=మరలుము. విశ్వప్స్న్యా=అందఱచే (భక్షింప) త్రాగఁబడునట్టి, ధారయా=వృష్టిధారచే, విశ్వతస్పరి=సమస్తములైన తృణ ధాన్య లతా పాద వములయొక్క ఊపరిభాగమున, పిన్వస్వ=తడుపుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! ధనముతో కూడ రమ్ము. అందఱచే త్రాగఁబడునట్టి వర్షధారచేత సమస్తములైన తృణధాన్యా దులపైని తడుపుము. ("ప్సా=భక్షణే" అను ధాతువునుండి 'విశ్వప్స్న్యా' శబ్దము ఉత్పన్న మైనది. విశ్వైః=సర్వైః, ప్స్యాయతే=భక్ష్యతే ఇతి విశ్వప్స్న్యా. వినియోగము పూర్వోక్తము. ఇది నాల్గవ ఋక్కు.)

7. అర్థము: హే వరుణ!=ఓ వరుణదేవా!, ఉత్తమం పాశమ్=ఉత్తమాంగము (శిరస్సు) నందు స్థాపితమైన నీయొక్క పాశమును, ఉత్ (కృష్య)=పైకి తీసి, వి శ్రథాయ=విశేషముగ నశింపఁజేయుము. అధమం పాశమ్=అధమాంగమైన పాదప్రదేశమునందు స్థాపితమైన నీ పాశమును, అవకృష్య, వి శ్రథాయ. మధ్యమం పాశమ్=మధ్యమ ప్రదేశమునందు స్థాపితమైన నీ పాశమును, వి శ్రథాయ. అథా=పాశత్రయ వినాశానంతరము, హే ఆదిత్య!=ఆదిత్య సదృశుఁడవైన ఓ వరుణదేవా!, వయమ్=మేము, అనాగసః=పాపరహితుల మగుదుము, తవ=నీయొక్క, వ్రతే=కర్మయందు, అదితయే=అఖండత్వముకొఱకు, స్యామ=యోగ్యుల మగుదుము.

తాత్పర్యము: ఓ వరుణదేవా! శిరస్సునందు స్థాపితమైన నీ పాశమును పైకి తీసి (లాగి) నశింపఁజేయుము. పాద ప్రదేశమునందు స్థాపితమైన నీ పాశమును క్రిందికి లాగి నశింపఁజేయుము. మధ్యప్రదేశమునందు స్థాపిత మైన నీ పాశమును ఛేదించుము. పాశత్రయ వినాశానంతరము మేము పాపరహితుల మగుదుము నీ కర్మ యందు అఖండత్వముకొఱకు అనఁగా అవిచ్ఛిన్నముగ నీ కర్మను కొనసాగించుటకొఱకు యోగ్యుల మగు దుము. (శ్రథాయ=శ్రథయ. అథా=అథ. (ఈ మంత్రమును వఠించుచు శిక్యాపాశము నూడఁదీయ వలెను.)

8. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వా=నిన్ను, అహార్షమ్=తీసికొంటిని. (త్వం చ=నీవును,) అన్తః=ఊఖయొక్క మధ్యమమున, అభూః=ఉంటివి. అవిచాచలిః=అత్యంతము చలన రహితుఁడవును, ధ్రువః=స్థిరుఁడవునై, తిష్ఠ=ఉండుము. సర్వాః విశః=సమస్త ప్రజలు, త్వా=నిన్ను వాఞ్ఛన్తు=కోరుదురు గాక. అస్మిన్=ఈ యజమానునియందు, రాష్ట్రమ్=రాష్ట్రమును, అధిశ్రయ=అధికముగ స్థాపించుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! ఊఖయొక్క మధ్యమమున ఉన్నటువంటి నిన్ను లాగితిని. నీవును చలన రహితుఁడవును స్థిరుఁడవునై యుండుము. సర్వప్రజలు నిన్ను వాంఛింతురు గాక. ఈ యజమానునియందు అధికముగ రాష్ట్రమును స్థాపించుము. (ఈ మంత్రమును వఠించుచు అగ్నిని ఊఖనుండి తీయవలెను.)

9. అర్థము: రుశతా=తమస్సును హింసించునట్టి, భానునా=కాంతిచే, స్వఙ్గః=శోభన శరీరుఁడైన, (అయమ్) అగ్నిః=ఈ అగ్ని, బృహన్=పెద్దవాఁడగుచు, ఉషసామ్=ఉషస్సులయొక్క, అగ్రే=ఎదుట (ముఖమున), ఊర్ధ్వః ఆస్థాత్=నిలుచుండెను. జ్యోతిషా=స్వీయ తేజస్సుచేత, తమసః=తమస్సునుండి, నిర్ఘృష్వాన్=బయలువెడ లినవాఁడై, అగాత్=వచ్చెను. జాతః=పుట్టినవాఁడై, విశ్వా (ని) సద్మాని=సర్వ స్థానములను, ఆప్రాః=తన తేజస్సుచే అంతటను పూరించెను.

తాత్పర్యము: ఈ ఉఖాగ్ని, తమస్సును పోఁగొట్టునట్టి కాంతిచే శోభన శరీరుఁడై పెద్దవాఁడగుచు ఉషస్సుల ముఖభాగమున నిలుచుండెను. స్వీయ తేజస్సుచే తమస్సునుండి వెలుపలకు వచ్చెను; ఇతఁడు పుట్టఁగానే, సర్వస్థానములను తన తేజస్సుచే అంతటను పూరించెను. (ఈ మంత్రముచే యజమానుఁడు ఉఖాగ్నిని సేఖించవలెను.)

10, 11, 12. అర్థతాత్పర్యములు: ఈ మంత్రములకు అర్థతాత్పర్యములను ప్రథమ ప్రపాఠకమునందలి శివ అనువాకమునందు వరుసగా 8, 9, 10 మంత్రముల వ్యాఖ్యానమునందు చూడవలెను. (ఈ మంత్రములను పఠించుచు ఉఖాగ్నిని ఆసందియందు (ఉఖయందు) ఉంచవలెను.)

13. అర్థము: హంసః-స్వయముగ ఆహవనీయాది ప్రదేశములందు పోవువాఁడును, లేదా శత్రువును హింసించువాఁడును, ("హన-హింసాఽఽగత్యోః" అను ధాతువునుండి హంస శబ్దము పుట్టినది.) శుచిషత్-పరిశుద్ధమైన యజన ప్రదేశమునందు ఉండువాఁడును, వసుః-యజమానుని నివసింపఁజేయువాఁడును, అన్తరిక్షసత్-అంతరిక్షమునందు ధూమజ్వాలారూపమున ఉండువాఁడును, హోతా=దేవతల నాహ్వానించువాఁడును, వేదిషత్-యజ్ఞసంబంధియైన వేదియందు ఉండువాఁడును, అతిథిః దురోణసత్-అతిథి సమానుఁడై యజమాన గృహములందు ఉండువాఁడును, నృషత్-మనుష్యులందు జఠరాగ్ని రూపమున ఉండువాఁడును, వరసత్-శ్రేష్ఠమైన శ్రోత్రియ గృహమునం దుండువాఁడును, ఋతసత్-యజ్ఞమునందు (నిష్పాదకుఁడుగా) ఉండువాఁడును, వ్యోమసత్-ఆకాశమున సూర్యరూపమున ఉండువాఁడును, అబ్జాః-వృష్టిధారా రూపములైన ఉదకములందు విద్యుద్రూపముతో పుట్టువాఁడును, గోజాః-(గోవుయొక్క) గో కార్యమైన ఆజ్యమునందు జ్వాలారూపమున వ్యక్తమగువాఁడును, ఋతజాః-యజ్ఞముకొఱకే పుట్టినవాఁడును, అద్రిజాః-పర్వతమునందు దావానల రూపమున పుట్టువాఁడునగు, అగ్నిః-అగ్ని, బృహత్-బ్రౌఢమైన, ఋతమ్-అగ్నిచయనోపేతమైన యజ్ఞమును, (నిష్పాదయతు-నిష్పన్నము చేయుఁగాక.)

తాత్పర్యము: హంసాది విశేషణ విశిష్టుఁడైన ఈ అగ్ని బ్రౌఢమైన అగ్నిచయనముతో కూడిన యజ్ఞమును నెఱవేర్చుఁగాక. (వినియోగము పూర్వమంత్రోక్తమే. ఇది నాల్గవ ఋక్కు.)

ప్రథమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే ద్వితీయప్రపాఠకే ద్వితీయోఽనువాకః।

మూలము: [1]దివస్పరి ప్రథమం జజ్ఞే అగ్ని రస్మద్ద్వితీయం పరి జాతవేదాః। తృతీయమప్సు నృమణా అజస్ర మిన్ధాన ఏనం జరతే స్వాధీః। [2]విద్మా తే అగ్నే త్రేధా త్రయాణి విద్మా తే సద్మ విభృతం పురుత్రా। విద్మా తే నామ పరమం గుహా యద్విద్మా తముత్సం యత ఆజగన్థ। [3]సముద్రే త్వా నృమణా అప్స్వన్త ర్నృచక్షా ఈధే దివో అగ్న ఊధన్। తృతీయే త్వా (౧) రజసి తస్థివాగ్ంసం మృతస్య యోనౌ మహిషా అహిన్వన్। [4]అక్రన్దదగ్నిః స్తనయన్నివ ద్యౌః క్షామా రేరిహ ద్వీరుధః సమఞ్జన్। సద్యో జజ్ఞానో వి హిమిద్ధో అఖ్యదా రోదసీ భానునా భాత్యన్తః। [5]ఉశిక్పావకో అరతిః సుమేధా మర్తేష్వగ్ని రమృతో ని ధాయి। ఇయర్తి ధూమ మరుషం భరిభ్రదుచ్ఛుక్రేణ శోచిషా ద్యామినక్షత్। [6]విశ్వస్య కేతు ర్భువనస్య గర్భ ఆ (౨) రోదసీ అపృణా జ్జాయమానః। వీడుం చిదద్రి మభిన త్పరాయఞ్జనా యదగ్ని మయజన్త పఞ్చ। [7]శ్రీణామూధారో ధరుణో రయీణాం మనీషాణాం ప్రార్పణః సోమగోపాః। వసోః సూనుః సహసో అప్సు రాజా విభాత్యగ్ర ఉషసా మిధానః। [8]యస్తే అద్య కృణవద్భద్రశోచే ఽపూపం దేవ ఘృతవన్త మగ్నే। ప్ర తం నయ ప్రతరాం వస్యో అచ్ఛాభిద్యుమ్నం ధేవ భక్తం యవిష్ఠ। [9]ఆ (౩)తం భజ సౌశ్రవసేష్వగ్న ఉర్ధదర్ధ ఆ భజ శశ్వదమానే। ప్రియః సూర్యే ప్రియో అగ్నా భవాత్యుజ్జాతేన భినదదుజ్జనిత్వైః। [10]త్వామగ్నే యజమానా అను

10

తాత్పర్యము: ఓ యగ్నీ! దివస్పరీత్యాది పూర్వమంత్రమునందు ఆదిత్యాగ్ని బడబానల రూపములు మూఁడు మూఁడు విధములుగా చెప్పఁబడినవి. ఆ నీ మూఁడు రూపములను మేము తెలిసికొనఁగోరుదుము. మఱియు, నీకు గార్హపత్యము ఆహవనీయము అన్వాహార్యము పచనము ఆగ్నీధ్రీయము శామిత్రము అనెడి ప్రదేశము లందు సంపాదించఁబడిన అవస్థానమును తెలిసికొనఁగోరుదుము. ఇంకను "అగ్నే దేవేద్ధ మన్విద్ధ మన్ద్ధి జిహ్వా" అను మంత్రమునందు అభిహిత మైనదియు, ఉత్కృష్టమును, గోప్యమునైన నీ నామమును

ద్యూన్విశ్వా వసూని దధిరే వార్యాణి। త్వయా సహ ద్రవిణ మిచ్ఛమానా వ్రజం గోమన్త
ముశిజో వి వవ్రుఃి [11]దృశానో రుక్మ ఉర్వ్యా వ్యద్యౌద్దుర్మర్ష మాయుఃి శ్రియే రుచానఃి।
అగ్నిి రమృతో అభవ ద్వయోభి ర్యదేనం ద్యౌ రజనయ త్సురేతాఃి ॥౪॥
(తృతీయే త్వా గర్భ ఆ యవిష్ఠాఽఽయ చ్చత్వారి చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే ద్వితీయప్రపాఠకే ద్వితీయోఽనువాకఃి।

వేదార్థదీపిక

అవతారిక: ప్రథమానువాకమునందు అగ్నిని ఆసందియందు స్థాపించుట చెప్పఁబడినది. ఈ ద్వితీయానువాకమునందు ఆ యగ్నిని ప్రార్థించుట (తచగ్న్యుపస్థానము) చెప్పఁబడుచున్నది. ఈ యనువాకమునందలి పదునొకండు ఋక్కులచేతను అగ్న్యుపస్థానము చేయవలెను.

1. అర్థము: అగ్నిఃి=అగ్ని, ప్రథమమ్=ప్రథమ పర్యాయము, దివస్పరి=ద్యులోకమునకు ఉపరిభాగమునందు, జజ్ఞే=సూర్య రూపమున పుట్టెను. అన్మత్పరి=అస్మదీయ (మనుష్య) లోకమున కుపరిభాగమున, ద్వితీయం జజ్ఞే=ప్రసిద్ధ వహ్ని రూపమున రెండవ పర్యాయము పుట్టెను. అప్సు=సముద్ర జలములందు, తృతీయం జజ్ఞే=బడబానల రూపమున మూఁడవ పర్యాయము పుట్టెను. అజస్రమ్=ఎల్లప్పుడు (మూఁడు జన్మములందును), స్రుమడాఃి=యజమానులందు (మనుష్యులందు) అనుగ్రహ బుద్ధి కల, (ద్వితీయార్థమున ప్రథమ,) ఏనమ్=ఈ యగ్నిని, ఇన్ధానఃి=దీపింపఁజేయుచున్నవాఁడును, స్వాధీఃి=స్వాధీన చిత్తుఁడునై, జరతే=జరాపర్యంతము, (పరిచరతి=పరిచర్య చేయవలెను.)

తాత్పర్యము: అగ్ని ప్రథమ పర్యాయము ద్యులోకమునకు పైని సూర్యరూపమునను, రెండవ పర్యాయము మనుష్య లోకమునకు పైని ప్రసిద్ధ వహ్ని రూపమునను, మూఁడవ పర్యాయము సముద్రమునందు బడబానల రూపమునను ఉద్భవించెను. అగ్ని తన మూఁడు జన్మములందును యజమానులందు అనుగ్రహ బుద్ధి కలవాఁడు. ఇటువంటి అగ్నిని యజమానుఁడు పురోడాశాదులచే దీపింపఁజేయుచు స్వాధీన చిత్తుఁడై పరిచర్య చేయవలెను. (యజమానుఁడు ఈ అనువాకమునందలి పదునొకండు ఋక్కులచేతను అగ్నిని ప్రార్థించవలెను. ఇది ప్రథమ ఋక్కు.)

2. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, త్రేధా=దివస్పరిత్యాది మంత్రమునందు మూఁడు విధములుగ చెప్పఁబడిన, తే=నీయొక్క, త్రయాణి=త్రి సంఖ్యాకములైన ఆదిత్యాది రూపములను, (వయమ్=మేము) విద్మా=తెలిసికొనఁగోరుదుము. తే=నీకు, పురుత్రా=గార్హపత్యాహవనీయాది ప్రదేశములందు, బిభృతమ్=సంపాదించఁబడిన, సద్మా=స్థానమును, విద్మా. తే=నీయొక్క, వరమమ్=ఉత్కృష్టమును, గుహా=గోప్యమునైన, నామ=

"అగ్నే దేవేద్ధ మన్విద్ధ" ఇత్యాది మంత్ర ప్రతిపాద్యమైన నామమును, విద్మా. యతః=వృష్టిరూపమైన ఏ ప్రస్రవణమునుండి, యత్=ఏ రూపము, ఆజగన=వచ్చెనో, తమ్ ఉత్సమ్=ఆ వృష్టి ప్రస్రావమును (ప్రవాహమును), విద్మా. (విద్మా=విద్మ. గుహా=గుహ్యమ్.)

తాత్పర్యము: ఓ యగ్నీ! దివస్పరీత్యాది పూర్వమంత్రమునందు ఆదిత్యాగ్ని బడబానల రూపములు మూఁడు నూఁడు విధములుగా చెప్పఁబడినవి. ఆ నీ మూఁడు రూపములను మేము తెలిసికొనఁగోరుదుము. మఱియు, నీకు గార్హపత్యము ఆహవనీయము అన్వాహార్యము పచనము అగ్నీధ్రియము శామిత్రము అనెడి ప్రదేశము లందు సంపాదించఁబడిన అవస్థానమును తెలిసికొనఁగోరుదుము. ఇంకను "అగ్నే దేవేద్ధ మన్విద్ధ మన్వగ్ని జిహ్వ" అను మంత్రమునందు అభిహిత మైనదియు, ఉత్కృష్టమును, గోవ్యమునైన నీ నామమును తెలిసికొనఁగోరుదుము. వృష్టి రూప ప్రస్రావమునుండి నీవు విద్యుద్రూపమున వచ్చితివి. ఆ వృష్టి రూప ప్రస్రావమును తెలిసికొనఁగోరుదుము. (వినియోగము పూర్వోక్తము. ఇది ద్వితీయ ఋక్కు.)

3. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ, నృమణాః=కర్మానుష్ఠానపరులైన ఋత్విజులయందు అనుసంధాన కారణమైన చిత్తము కలవాఁడను, నృచక్షాః=వేదపారంగతులైన పురుషుల మధ్యమున మంత్రములను విస్పష్టముగ ఉచ్చరించు వాఁడను అయిన (యజమానః అహమ్=యజమానుఁడనగు నేను,) సముద్రే=సముద్రమునందు, తస్థివాంసమ్=బడబానలరూపమున ఉంటున్నవాఁడవును, దివః=ద్యులోకమునకు, ఊధన్=ఊధస్థానీయమును, తృతీయే=సముద్ర వృష్టి నపేక్షించి తృతీయ స్థానమును, రజసి=రంజనాత్మకమునైన తేజోమండలమునందు, తస్థివాంసమ్=సూర్యరూపమున ఉంటున్నవాఁడవునగు, త్వా=నిన్ను, ఈధే=దీపింపఁజేయుచున్నాను. మహిషాః=మహాత్ములైన యజమానులు, ఋతస్య=యజ్ఞసంబంధియైన, యోనౌ=వేదిస్థానమునందు, త్వా=నిన్ను, అహిన్వన్=సంతోషపఱచుచున్నారు.

తాత్పర్యము: ఓ యగ్నీ! యజమానుఁడనైన నేను నిన్ను దీపింపఁజేయుచున్నాను. మహాత్ములైన యజమానులు యజ్ఞ వేదియందు నిన్ను సంతోషపఱచుచున్నారు. మిగిలిన అంశములు అర్థమునందే వివరించఁబడినవి. (వినియోగము పూర్వోక్తము. ఇది తృతీయ ఋక్కు.)

4. అర్థము: ఈ మంత్రము ప్రథమానువాకమునందు వ్యాఖ్యానించఁబడినది. వినియోగము పూర్వోక్తము. ఇది చతుర్థ ఋక్కు. ప్రథమానువాకమున ఇది రెండవ మంత్రము.

5. అర్థము: ఉశిక్=అనుగ్రహ పూర్వకముగ మమ్ము కోరువాఁడును, పావకః=శోధకుఁడును, అరతిః=యాగరహితములైన కర్మలందు ప్రీతి లేనివాఁడును, సుమేధాః=శోభనమైన సేవకాభిప్రాయ ధారణ శక్తి కలవాఁడును, అమృతః=మరణ రహితుఁడునగు, అగ్నిః=అగ్ని, మర్తేషు=మనుష్యులందు, నిధాయి=ఉంచఁబడినాఁడు. అరుషమ్=చక్షురాద్యుపద్రవ రహితమైన (రోష రహితమైన), ధూమమ్=ధూమమును, భరిభ్రత్=అతిశయముగ ధరించుచు, ఊర్ధ్వ ఇయర్తి=ఊర్ధ్వముగ ప్రసరింపఁజేయుచున్నాఁడు. శుక్రేణ=నిర్మలమైన, శోచిషా=ప్రభారూపమైన తేజస్సుచేత, ద్యామ్=ద్యులోకమును, ఇనక్షత్=వ్యాపించుచున్నాఁడు.

తాత్పర్యము: ఉశిక్ పావకాది విశేషణ విశిష్టుఁడైన అగ్ని మనుష్యులందు ఉంచఁబడినాఁడు. ఆ యగ్ని నేత్రాదులకు ఉపద్రవము లేనివిధముగ ధూమము (పొగ)ను ధరించుచు ఊర్ధ్వభాగమున ప్రసరింపఁజేయుచున్నాఁడు. మఱియు నిర్మల ప్రభారూప తేజస్సుచే దివిని వ్యాపించుచున్నాఁడు. వినియోగము ప్రథమ మంత్ర వ్యాఖ్యానమున చెప్పఁబడినది. ఇది పంచమ ఋక్కు.

6. అర్థము: విశ్వస్య కేతుః=విశ్వమును తెలిసినవాఁడును, భువనస్య గర్భః=సముద్రమునకు గర్భమువలె లోపల నున్న వాఁడును, జాయమానః=పుట్టుచున్నవాఁడే యగుచు, రోదసీ=ద్యావాభూములను, అపృణాత్=అంతటను తన తేజస్సుచే పూరించుచున్నాఁడు. యత్=ఎప్పుడు, వళ్చ జనాః=యజమానునితో కూడ పంచసంఖ్యక

ఋత్విగ్గ్రూపులైన జనులు, అగ్నిమ్=అగ్నిని, అయజన్త=యజించిరో, తదానీమ్=అప్పుడు, పరాయన్=ఆహుతి రూపమున ఆదిత్య సమీపమునకు పోవుచు, వీడుం చిత్=దృఢమే అయిన, అద్రిమ్=పర్వత సదృశమైన మేఘఘనను, అభినత్=భేదించెను.

తాత్పర్యము: అగ్ని విశ్వమును తెలిసినవాఁడు. సముద్రమునకు గర్భమువలె సముద్ర మధ్యమున బడబానల రూపమున ఉన్నవాఁడు. తాను పుట్టుచునే తన తేజస్సుచే ద్యావాభూములను పూరించుచున్నవాఁడు. యజమానునితో కూడ అయిదుగురు ఋత్విజులు పూజించు (హోమము చేయు) సమయమున ఈ యగ్ని ఆహుతి రూపమున ఆదిత్య సమీపమునకు పోవుచు దృఢమైనదియు, పర్వత సదృశమునైన మేఘమును భేదించెను. "అగ్నౌ ప్రాస్తాఽఽహుతిః సమ్యగాదిత్య ముపతిష్ఠతే। ఆదిత్యా జ్జాయతే వృష్టిః" అను స్మృతి ఈ యర్థమునే చెప్పుచున్నది. (వినియోగము ప్రథమ మంత్ర వ్యాఖ్యానోక్తమే. ఇది షష్ఠ ఋక్కు.)

7. అర్థము: శ్రీణామ్=గవాశ్వాది సంపదలను, ఉదారః=ఉత్కర్షతో పొందించువాఁడును, రయీణామ్=ధనములను, ధరుణః=ధరింపఁజేయువాఁడును, మనీషాణామ్=స్వర్గాది ఫలములను, ప్రార్పణః=పొందించువాఁడును, సోమగోపాః=యజమానుఁ డనుష్ఠించఁదగిన సోమయాగమును రక్షించువాఁడును, వసోః=నివాస హేతువైన, సహసః=మథన వేగరూప బలమునకు, సూనుః=పుత్రుఁడును, అప్సు=వృష్టిరూపములైన ఉదకములందు, రాజా=విద్యుద్రూపమున దీపించువాఁడునగు అగ్ని, ఉషసామ్ అగ్రే=ప్రాతఃకాలమున, ఇధానః=అగ్ని హోత్రులచే దీపింపఁజేయఁబడినవాఁ డగుచు, విభాతి=విశేషముగ ప్రకాశించుచున్నాఁడు.

తాత్పర్యము: "శ్రీణాముదారః" ఇత్యాది విశేషణ విశిష్టుఁడైన అగ్ని ప్రాతఃకాలమునందు అగ్నిహోత్రులచే జ్వలింపఁ జేయఁబడినవాఁ డగుచు విశేషముగ ప్రకాశించుచున్నాఁడు. మథన వేగరూప బలమునకు పుత్రుఁడనఁగా అరణిని వేగముగను బలముగను మథించినపుడు అగ్ని పుట్టుటచే బలపుత్రుఁడని యర్థము చెప్పఁబడినది. (వినియోగము ప్రథమ మంత్ర వ్యాఖ్యానోక్తము. ఇది సప్తమ ఋక్కు.)

8. అర్థము: హే భద్రశోచే అగ్నే దేవః=మంగళకరమైన కాంతి కల ఓ అగ్నిదేవా!, తే=నీకు, అద్య=ఈ దినమున, ఘృత వస్తమ్=ఉపస్తరణమును అభిఘారణమును కలిగియున్న, అపూపమ్=పురోడాశమును, యః=ఏ యజమానుఁడు, కృణవన్=చేయుచున్నాఁడో, హే యవిష్ఠ!=యువతముఁడవైన ఓ యగ్నే!,దేవభక్తమ్=దేవతలందు భక్తియుక్తుఁడగు, తమ్=పురోడాశమును చేసిన ఆ యజమానుని, ప్రతరామ్=ప్రకృష్టతరముగ, వస్యః=నివాస కారణమైన, అభిద్యుమ్నమ్=అభిమత ధనమును, అచ్ఛ=పొందుటకు, ప్రనయ=ప్రకర్షతో ప్రేరణ చేయుము.

తాత్పర్యము: ఓ యగ్నే! నీవు మంగళకరమైన కాంతి కలవాఁడవు. యువతముఁడవు. ఈ దినమున నీకు ఉపస్తరణము అభిఘారము కలిగియున్న పురోడాశమును చేసిన యజమానుఁడు దేవతలందు భక్తి కలవాఁడు. అట్టి యజమానుని ప్రకృష్టతరముగ నివాస హేతువైన అభిమత ధనమును పొందుటకు ప్రేరణ చేయుము. (వినియోగము పూర్వోక్తము. ఇది అష్టమ ఋక్కు.)

9. అర్థము: నిశ్రవసేమ=శోభన కీర్తికి కారణములైన కర్మలందు, తమ్=పూర్వోక్తుఁడైన ఆ దేవభక్తుని, ఆభజ=నిరంతరము కర్మానుష్ఠాయిగా చేయుము. ఉక్థే ఉక్థే=నిష్క్రెవల్య ప్రఉగాది రూపమైన ఆ యా శస్త్రము, శస్యమానే సతి=పఠించఁబడిన దగుచుండఁగా, తమ్=ఆ దేవభక్తుని, ఆభజ=నిరంతరము ప్రేరణ చేయుము. అయమ్=ఈ యజమానుఁడు, సూర్యే=సూర్యునియందు, ప్రియః=ఇష్టుఁడు, భవాతి=అగుఁగాక. అగ్నౌ (అగ్నౌ)=అగ్నియందు కూడ, ప్రియః=ఇష్టుఁడు, భవాతి(భవతి)=అగుఁగాక. జాతేన=పుట్టిన కుమారునితో, ఉద్భినదత్=అభివృద్ధి నొందుఁగాక. జనిత్వైః=పుట్టఁబోవు పుత్రులతో కూడ, ఉద్భినదత్=అభివృద్ధిని పొందుఁగాక.

తాత్పర్యము: ఓ యగ్నీ! శోభన కీర్తి కారణములైన కర్మలందును, నిష్కైవల్య ప్రఉగాది రూపమైన ఆ యా శస్త్రము పఠించఁబడు నప్పుడును పూర్వోక్తుఁడైన ఆ దేవభక్తుని నిరంతరము కర్మలను అనుష్ఠించువానినిగాఁ జేయుము. ఈ యజమానుఁడు సూర్యునియందును అగ్నియందును ప్రీతి కలవాఁడగుఁగాక. ఆ విధముగనే పుట్టిన కుమారునితోను, పుట్టఁబోవు పుత్రునితోను అభివృద్ధి నొందుఁగాక. (వినియోగము పూర్వోక్తము. ఇది నవమ ఋక్కు.)

10. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, యజమానాః=యజమానులు, అను ద్యూన్=ప్రతిదినము, త్వామను=నిన్నే అనుసరించుచున్నవారై, వార్యాణి=కోరఁదగిన, విశ్వా వసూని=సర్వ ధనమును, దధిరే=ధరించిరి. త్వయా సహ=నీతో కూడ ఉంటున్న, యజమానాః=యజమానులు, ద్రవిణమ్=ఇంకను అధికమైన ధనమును, ఇచ్ఛమానాః=కోరుచున్నవారును, ఉశిజః=ధన సాధ్య కర్మలను కోరుచున్నవారునై, గోమన్తం వ్రజమ్=బహు గోవులతో కూడిన గో నివాసమును, వివ్రుః=విశేషముగ వఠించిరి.

తాత్పర్యము: ఓ యగ్నీ! యజమాను లందఱు ప్రతిదినము నిన్నే అనుసరించుచున్నవారై కోరఁదగిన సర్వ ధనములను పొందిరి. నీతో కూడ ఉంటున్న యజమానులు ఇంకను అధిక ధనమును, ధన సాధ్యములైన కర్మలను కోరుచున్నవారై బహు గో యుక్తమైన గో నివాసమును విశేషముగ వరించిరి. (వినియోగము పూర్వోక్తము. ఇది దశమ ఋక్కు.)

11. అర్థము: దృశానః=దర్శనీయుఁడును, రుక్మః=సువర్ణ సదృశుఁడునగు, అగ్నిః=అగ్ని; దుర్మర్షమ్=ఇతరులచే తిరస్కార్యము కానట్టి, ఆయుః=జీవనమును, శ్రియే=ఆశ్రయించుటకై, రుచానః=కోరుచున్నవాఁడై, ఉర్వ్యా=గొప్ప కాంతితో, వ్యద్యౌత్=విశేషముగ ప్రకాశించెను. ఏనమ్=ఈ యగ్నిని, ద్యౌః=ద్యులోక వాసియైన దేవగణము, సురేతాః=మంచిరేతస్సు కలదగుచు, అజనయత్ యత్=పుట్టించెను కనుక, అయమ్=ఈ యగ్ని, అమృతః=మరణ రహితుఁడు, అభవత్=ఆయెను.

తాత్పర్యము: ఈ యగ్ని దర్శనీయుఁడు. స్వర్ణసదృశుఁడు. ఇతఁడు తిరస్కరింపఁదగని జీవనమును కోరుచు తన గొప్ప కాంతిచే విశేషముగ ప్రకాశించెను. ద్యులోక నివాసియైన దేవగణము మంచి రేతస్సు కలదియై ఇతనిని పుట్టించెను. కనుక ఇతఁడు హవీరూపములైన అన్నములచే అమృతుఁడయ్యెను. (వినియోగము పూర్వోక్తము. ఇది ఏకాదశ ఋక్కు.)

ద్వితీయానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే ద్వితీయప్రపాఠకే తృతీయోఽనువాకః।

మూలము: 1అన్నపతే ఽన్నస్య నో దేహ్యనమీవస్య శుష్మిణః। ప్ర ప్రదాతారం తారిష ఊర్జం నో ధేహి
ద్విపదే చతుష్పదే 2ఉదు త్వా విశ్వే దేవా అగ్నే భరన్తు చిత్తిభిః। న నో భవ శివతమః
సుప్రతీకో విభావసుః। 3ప్రేదగ్నే జ్యోతిష్మాన్యాహి శివేభి రర్చిభి స్త్వమ్। బృహద్భి ర్భానుభి
ర్భాసన్మా హిగ్ంసి స్తనువా ప్రజాః। 4సమిధాఽగ్నిం దువస్యత ఘృతైర్బోధయతాతిథిమ్।
ఆ (ఇ)అస్మిన్హవ్యా జుహోతన। 5ప్రప్రాయ మగ్నిర్భరతస్య శృణ్వే వియత్సూర్యో న రోచతే
బృహద్భాః। అభి యః పూరుం పృతనాసు తస్థౌ దీదాయ దైవ్యో అతిథిః శివో నః। 6ఆపో
దేవీః ప్రతి గృహ్ణీత భస్మైతత్స్యోనే కృణుధ్వగ్ం సురభావు లోకే। తస్మై నమన్తాం జనయః
సుపత్నీర్మాతేవ పుత్రం బిభృతా స్వేనమ్। 7ఆప్స్వగ్నే సధిష్టవ (ఒ)సౌషధీరను రుధ్యసే।
గర్భే సఞ్జాయసే పునః। 8గర్భో అస్యోషధీనాం గర్భో వనస్పతీనామ్। గర్భో విశ్వస్య
భూతస్యాగ్నే గర్భో అపామసి। 9ప్రసద్య భస్మనా యోనిమపశ్చ పృథివీమగ్నే। సగ్ంసృజ్య
మాతృభి స్త్వం జ్యోతిష్మా న్పునరాసదః। 10పునరాసద్య సదన మపశ్చ పృథివీమగ్నే। శేషే
మాతు ర్యథోపస్థేఽన్తరస్యాగ్ం శివతమః। 11పునరూర్జా (౩)ని వర్తస్వ పునరగ్న ఇషాఽఽ
యుషా। పునర్నః పాహి విశ్వతః। 12సహ రయ్యా ని వర్తస్వాగ్నే పిన్వస్వ ధారయా।
విశ్వప్స్న్యయా విశ్వతస్పరి। 13పునస్త్వాఽఽదిత్యా రుద్రా వసవః సమిన్ధతాం పునర్బ్రహ్మాణో

వసునీథ యజ్ఞైః। ఘృతేన త్వం తనువో వర్ధయస్వ సత్యాః సన్తు యజమానస్య కామాః।

[14]బోధా నో అస్య వచసో యవిష్ఠ మగ్ంహిష్ఠస్య ప్రభృతస్య స్వధావః। పీయతి త్వో అనుత్వో గృణాతి వన్దారుస్తే తనువం వన్దే అగ్నే। [15]స బోధి సూరి ర్మఘవా వసుదావా వసువతిః। యుయోధ్యస్మ ద్ద్వేషాగ్ంసి ॥ ౪॥ (ఆ తవోర్జా॒ను షోడశ చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే ద్వితీయప్రపాఠకే తృతీయోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారికః: ద్వితీయానువాకమునందు అగ్న్యుపస్థానము చెప్పఁబడినది. ఈ తృతీయానువాకమునందు చయనము నిమిత్తము దేవయజన పరిగ్రహము చెప్పఁబడుచున్నది. అవఁగా ఉఖ్యాగ్నిని చయన ప్రదేశమునకుఁ గొనిపోవుట. చయనము చేయుటకై దేవయజన ప్రదేశమును గ్రహించుట యని భావము.

1. అర్థము: అన్నపతేః=అన్నమునకు ప్రభువైన, హే అగ్నే!=ఓ యగ్నీ!, అనమీవస్య=రోగరహితమును, శుష్మిణః=బల హేతువునగు, అన్నస్య=అన్నముయొక్క, (ప్రాప్తిమ్=ప్రాప్తిని,) నః=మా కొఱకు, దేహి=ఒసఁగుము. ప్రదాతారమ్=ప్రకర్షగా హవిస్సు నొసఁగునట్టి యజమానుని, ప్రతారిష=దురితమునుండి ప్రకర్షగా తరింపఁ జేయుము. నః=మాయొక్క, ద్విపదే=మనుష్యునికొఱకు, చతుష్పదే=పశువుకొఱకును, ఊర్జమ్=బలమును, ధేహి=సంపాదించుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు అన్నపతివి. కనుక రోగరహితమును, బల హేతువునగు అన్నమును మా కొసఁగుము. అధికముగ హవిస్సు నిచ్చునట్టి యజమానుని పాపమునుండి సంపూర్ణముగ తరింపఁజేయుము. మా మనుష్యులకు పశువులకు బలమును కలుగఁజేయుము. (వ్రతసమయమునందు ఈ మంత్రమును పఠించుచు మేడి పుల్లను (సమిధను) అగ్నియం దుంచవలెను.)

2. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, విశ్వే దేవాః=ప్రాణరూపులైన సర్వదేవతలు, చిత్తిభిః=ఉద్యమన కుశలములైన ధీవృత్తులచే, ఉత్ ఉ=ఊర్ధ్వముగానే, త్వా=నిన్ను, భరన్తు=భరింతురు గాక. సః=అటువంటి నీవు, నః=మాకు, శివతమః=మిక్కిలి శాంతుఁడవును, సుప్రతీకః=సుముఖుఁడవును, విభావసుః=ప్రభచే నివసింపఁ జేయువాఁడవును, భవ=అగుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! ప్రాణ రూపులైన సర్వదేవతలు ఉద్యమన కుశలములైన ధీవృత్తులచే నిన్ను ఊర్ధ్వముగానే భరింతురు గాక. అటువంటి నీవు మాకు మిక్కిలి శాంతుఁడవును, సుముఖుఁడవును, ప్రభచే నివసింపఁజేయువాఁడవు నగుము. (ఈ మంత్రమును పఠించుచు ఉఖ్యాగ్నిని పైకి ఎత్తవలెను.)

3. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, శివేభిః=శాంతములైన, అర్చిభిః=జ్వాలలచేత, జ్యోతిష్మాన్=ప్రకాశయుక్తుఁడవైన, త్వమ్=నీవు, ప్రేద్యాహి=దేవయజన ప్రదేశమును గూర్చి తప్పక వెళ్లుము. బృహద్భిః=ప్రౌఢములైన, భానుభిః=రశ్ములచేత, భాసన్=జగత్తును భాసింపఁజేయుచు, తనువా=దాహకమైన స్వీయ శరీరముచేత, ప్రజాః=ప్రజలను, మా హింసీః=హింసింపకుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! శాంతములైన జ్వాలలచే ప్రకాశము కలవాఁడవైన నీవు దేవయజన ప్రదేశమునకు తప్పక వెళ్లుము. ప్రౌఢములైన రశ్ములచేత జగత్తును భాసింపఁజేయుచు దాహకమైన నీ శరీరముచే ప్రజలను హింసింపకుము. (ఈ మంత్రమును పఠించుచు దేవయజన ప్రదేశమునకు వెళ్ళవలెను.)

4. అర్థము: (హే ఋత్విగ్యజమానాః!=ఓ ఋత్విగ్యజమానులారా!,) అగ్నిమ్=ఈ అగ్నిని, సమిధా=నేతితో తడిసిన సమిధచే, దువస్యత=పరిచర్య చేయుఁడు. ఘృతైః=ఆజ్యములచేత, అతిథిమ్=అతిథునివలె, బోధయత=ఉద్దీపింపఁజేయుఁడు. అస్మిన్=ఈ అగ్నియందు, హవ్యా(ని)=హవిస్సులను, ఆ జుహోతన=సాకల్యముగ హోమము చేయుఁడు.

తాత్పర్యము: ఓ ఋత్విగ్యజమానులారా! ఈ యగ్నిని ఘృతముచే తడిసిన సమిధచే సేవ చేయుఁడు. మఱియు ఇతని కిష్టములైన ఘృతములచే అతిథినివలె ఈ యగ్నిని ఉద్దీపింపఁజేయుఁడు. అనంతరము హవిస్సులను సాకల్యముగ హోమము చేయుఁడు. (ఈ మంత్రమును పఠించుచు నేతితో తడిసిన సమిధను అగ్నియం దుంచవలెను.)

5. అర్థము: అయమ్ అగ్నిః=ఈ యగ్ని, భరతస్య=హవిస్సును భరించిన యజమానునియొక్క, (ఆహ్వానమ్=ఆహ్వానమును), ప్ర ప్రశృణ్వే=అతిప్రకర్షతో వినుఁగాక. యత్=ఏ కారణమువలన, యః=ఏ అగ్ని, సూర్యః న=సూర్యునివలె, భాః=భాసమానుఁడగుచు, బృహత్=అత్యంతము, రోచతే=దీపించుచున్నాఁడో; యః=ఏ యగ్ని, వృతనాసు=సంగ్రామములందు, పురుమ్=జయపూర్తిని, అభితస్థౌ=అంతటను చేయుచున్నాఁడో; దైవ్యః=దేవతలకు హితుఁడును, శివః=పరమ మంగళ రూపుఁడునైన, సః=ఆ యగ్ని, నః=మాకు, అతిథిః=అతిథివలె, దీదాయ=వచ్చుఁగాక.

తాత్పర్యము: ఈ యగ్ని హవిస్సును భరించియున్న యజమానునియొక్క ఆహ్వానమును అతిప్రకర్షగా వినుఁగాక. ఈ యగ్ని సూర్యునివలె అధికముగ భాసమానుఁడై ఎక్కువగా దీపించుచున్నాఁడు. సంగ్రామములందు అంతటను సంపూర్ణ జయమును కలుగఁజేయుచున్నాఁడు. దేవతలకు హితుఁడు. పరమ మంగళ స్వరూపుఁడు. ఇటువంటి ఈ యగ్ని మాకు అతిథివలె వచ్చుఁగాక. (యజమానుఁడు రాజైనచో ఈ త్రిష్టుప్ఛందోయుక్తమైన ఋక్కును పఠించుచు సమిధను అగ్నియుంచుఁచవలెను.)

6. అర్థము: హే దేవీః ఆపః=దేవతారూపములైన ఓ ఉదకములారా!, భస్మ=ఊష్యాగ్నికి పైని ఏర్పడిన భస్మమును, ప్రతిగృహ్ణీత=స్వీకరించుఁడు. ఏతత్=ఈ స్వీకరించఁబడిన భస్మమును, స్యోనే=సుఖకరమును, సురభావు=సుగంధయుక్తమే అయినదియునగు, లోకే=స్థానమునందు, కృణుధ్వమ్=స్థాపించుఁడు. సుపత్నీః (సుపత్న్యః)=శోభన పతి కలవియు, జనయః=అగ్నికి తల్లులునైన ఉదకములు, తస్మై=ఆ అగ్నికొఱకు, నమన్తామ్=పాలించుటకు సావధానము లగుఁగాక. హే ఆపః=ఓ ఉదకములారా!, మాతా పుత్రమివ=తల్లి పుత్రునివలె, ఏనమ్=ఈ యగ్నిని, సు బిభృతా=బాగుగా పోషించుఁడు. (దీపింపఁజేయుఁడు).

తాత్పర్యము: దేవతా రూపములైన ఓ ఉదకములారా! ఊష్యాగ్నికి పైని ఏర్పడిన భస్మము (బూడిద)ను స్వీకరించుఁడు. స్వీకరించి ఆ భస్మమును సుఖకరమును, సుగంధయుక్తమునైన స్థానమునందు స్థాపించుఁడు. ఉదకములు

వరుణుఁడు భర్తగా కలవి. "ఆపో వరుణస్య పత్న్యః ఆసన్" అను శ్రుతివలన ఈ విషయము తెలియు చున్నది. బడబాగ్నికి విద్యుద్రూపాగ్నికి ఉదకములు తల్లులు. అటువంటి ఉదకములు ఆ యగ్నిని పాలించుటకు సావధానము లగుఁగాక. ఓ ఉదకములారా! తల్లి పుత్రుని పోషించువిధముగ ఈ యగ్నిని బాగుగ పోషించుఁడు. అనఁగా బాగుగ దీపింపఁజేయుఁడు. (ఈ ఱుక్కుతో కూడ మూఁడు ఱుక్కులను పఠించుచు ఉఖ్యాగ్నిపైని ఏర్పడిన భస్మమును ఉదకములందు ఉంచవలెను. ఇది ప్రథమ ఱుక్కు.)

7. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, తవ=నీయొక్క, సధిః=బలము, అప్సు=ఉదకములందు, (వర్తతే=ఉంటున్నది.) సః=అటువంటి నీవు, ఓషధీః=వ్రీహి యవాద్యోషధులను, అనురుధ్యసే=అనుసరించుచున్నావు. గర్భే=అరణుల గర్భమునందు, స్థితః సన్=ఉన్నవాఁడవై వగుచు, పునః=మఱల మఱల, సఞ్జాయసే=బాగుగ పుట్టుచున్నావు.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీయొక్క భస్మరూపమైన బలము ఉదకములందు ఉంటున్నది. అటువంటి నీవు జాతరాగ్ని రూపమున వ్రీహి యవాద్యోషధులను స్వీకరించుటవలన ఆ ఓషధుల ననుసరించుచున్నావని యర్థము. నీవు అరణుల గర్భమునందు ఉన్నవాఁడవై మఱల బాగుగ పుట్టుచున్నావు. (వినియోగము పూర్వోక్తము. ఇది ద్వితీయ ఱుక్కు.)

8. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, త్వమ్=నీవు, ఓషధీనామ్=ఓషధులకు, గర్భః అసి=గర్భ మగుచున్నావు. వనస్పతీనామ్=వనస్పతులకు, గర్భః, అసి. విశ్వస్య భూతస్య=సర్వ ప్రాణి జాతమునకు, గర్భః, అసి. అపామ్=ఉదకములకు, గర్భః, అసి.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు భేషజ రూపమైన ఓషధి విశేషమునందు పుట్టుచుండుటచే ఓషధులకును, అరణులనుండి పుట్టుచుండుటచే వనస్పతులకును, ప్రాణుల జఠర ప్రదేశమునం దుండుటచే సర్వప్రాణులకును, ఉదకములందు బడబ విద్యుద్రూపములతో నుండుటచే ఉదకములకును గర్భ మగుచున్నావు. (వినియోగము పూర్వోక్తము. ఇది తృతీయ ఱుక్కు.)

9. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు, భస్మనా=భస్మముతో కూడ, యోనిమ్=కారణమైన, పృథివీమ్=భూమిని, అపశ్చ=ఉదకములను, ప్రసద్య=పొంది, మాతృభిః=తల్లులైన ఉదకములతోను, భూమితోను, సంసృజ్య=ఏకీభవించి, జ్యోతిష్మాన్=మిక్కిలి జ్యోతీరూపుఁడ వగుచు, పునః=మఱల (అనంతరము), ఆసదః=స్వీయ స్థానమైన ఉఖయందు కూర్చుండుము.

తాత్పర్యము: ఓ అగ్నీ!, నీవు భస్మముతో కూడ, నీకు కారణములైన భూమిని ఉదకములను పొంది, తల్లులైన ఉదకములతోను, భూమితోను ఏకీభవించి, బాగుగ జ్యోతిస్స్వరూపుఁడ వగుచు అనంతరము స్వస్థానమైన ఉఖయందు కూర్చుండుము. (ఈ 9, 10 ఱుక్కులను పఠించుచు భస్మముతో కూడ అగ్నిని తీసికొని భస్మమును నొక్కివైచి ఉఖయందు అగ్ని నుంచవలెను. ఇది ప్రథమ ఱుక్కు.)

10. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, పునః=మఱల, సదనమ్=స్వస్థానమైన, అపః=ఉదకములను, పృథివీమ్=భూమిని, ఆసద్య=పొంది, పునః=మఱల, మాతుః=తల్లియొక్క, ఉపస్థే యథా=ఒడియందువలె, అస్యామ్=ఈ ఉఖయందు, అన్తః=మధ్యమందు, శివతమః=శాంతతముఁడవై, శేషే=శయనించుచున్నావు.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు మఱల కూడ స్వస్థానములైన ఉదకములను భూమిని పొంది, మఱల తల్లియొక్క ఒడియందువలె ఈ ఉఖయొక్క మధ్యమందే శాంతతముఁడవై శయనించుచున్నావు. (వినియోగము పూర్వోక్తము. ఇది ద్వితీయ ఱుక్కు.)

11. అర్థ తాత్పర్యములు: ప్రథమానువాకమున ఈ మంత్రము వ్యాఖ్యానించఁబడినది. (ఈ మంత్రమును పఠించుచు భస్మము తీసిన ఉఖయందు అగ్ని నుంచవలెను.)

12. అర్థ తాత్పర్యములు: ఈ మంత్రము ప్రథమానువాకమున వ్యాఖ్యానించఁబడినది. (వినియోగము పూర్వోక్తమే.)

13. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వా=నిన్ను, ఆదిత్యాఃఆదిత్యులు, రుద్రాఃరుద్రులు, వసవఃవసువులు, పునఃమఱల, సమిన్ధతామ్=బాగుగ జ్వలింపఁజేయుదురు గాక. హే వసునీథఃధనములను పొందించునట్టి ఓ యగ్నీ!, బ్రహ్మాణఃబ్రాహ్మణులు (ఋత్విజులు), యజ్ఞైఃయజ్ఞములచే, త్వా=నిన్ను, పునఃసమిన్ధతామ్=మఱల బాగుగ జ్వలింపఁజేయుదురు గాక. త్వమ్=నీవు, ఘృతేన=ఆజ్యముచేత, (తుష్టస్సన్=సంతుష్టుఁడవగుచు,) తనువఃమా శరీరములను, వర్ధయస్వ=వృద్ధి నొందించుము. యజమానస్య=యజమానునియొక్క కామాఃకోరికలు, సత్యాఃసన్తు=యథార్థములగుఁగాక.

తాత్పర్యము: ఓ యగ్నీ!, ద్వాదశాదిత్యులు, ఏకాదశ రుద్రులు, అష్టవసువులు ఉపశమించిన నిన్ను మఱల బాగుగ జ్వలింపఁజేయుదురు గాక. ఆ విధముగనే ఋత్విజులు యజ్ఞ నిమిత్తముగ నిన్ను మఱల బాగుగ జ్వలింపఁజేయుదురు గాక. నీవు ఘృతముచే సంతుష్టుఁడవగుచు మా శరీరములను వృద్ధి నొందించుము. సహజముగ నీవు తుష్టుఁడవు కాఁగా యజమానుని కోరికలు యథార్థములగుఁగాక. (ఫలించుఁగాక. ఈ మంత్రమును పఠించుచు ఉఖ్యాగ్నిని మఱల ప్రజ్వలింపఁజేయవలెను.)

14. అర్థము: స్వధావఃఅన్నవంతుఁడవును, యవిష్ఠయువతముఁడవునగు, హే అగ్నే!=ఓ యగ్నీ!, నఃమాయొక్క, మంహిష్ఠస్యఅతిశయముగ అభివృద్ధి హేతువును, ప్రభృతస్యప్రకృష్టముగ ఆదరముతో సంపాదించఁబడినదియునగు, అస్య వచసఃఈ స్తుతిరూప వాక్కునకు, బోధాతాత్పర్యమును తెలిసికొనుము. త్వఃస్తుతించునట్టి ఒక యజమానుఁడు, పీయతివృద్ధిగా(అధికముగా) చెప్పుచున్నాఁడు. త్వఃఒకఁడు, అనుగృణాతిఅనుకూలమును (ఉచితమును) చెప్పుచున్నాఁడు. హే అగ్నేఃఓ యగ్నీ!, వన్దారుఃఅభివందన వరుఁడనైన నేను, తేనీయొక్క, తనువమ్శరీరమును, వన్దేనమస్కరించుచున్నాను. ఇచట స్వధా శబ్దముచే అన్నము ఉపలక్షిత మైనది.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు అన్నవంతుఁడవు. యువతముఁడవు. అటువంటి నీవు అతిశయముగ అభివృద్ధి హేతువును, ఎక్కువ ఆదరముతో సంపాదించఁబడినదియునగు స్తుతిరూపమైన నా వాక్కుయొక్క తాత్పర్యమును తెలిసికొనుము. నిన్ను స్తుతించు ఇద్దఱు యజమానులలో ఒక యజమానుఁడు ఉచితోక్తి నుల్లంఘించి నిందారూపమునఁ గాని, అతి ప్రశంసా రూపమునఁ గాని, యేదియో ఒకటి చెప్పుచున్నాఁడు. ఇంకొక యజమానుఁడు ఉచితమునే చెప్పుచున్నాఁడు. కావున మా అభిప్రాయమును తెలిసికొనుము. అభివందన పరుఁడనైన నేను నీ శరీరమును నమస్కరించుచున్నాను. "ఓ ప్యాయీ=వృద్ధౌ" అను ధాతువునుండి 'పీయతి' శబ్దము ఉత్పన్న మైనది. 'త్వ' శబ్దము ఏక శబ్దార్థకము. (ఈ మంత్రమును పఠించుచు ఉఖ్యాగ్నిని సేవించవలెను. ఇది ప్రథమ ఋక్కు.)

16. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, సూరిఃవిద్వాంసుఁడవును, మఘవాఅన్నవంతుఁడవును, వసుదావాఅన్నము నొసఁగువాఁడవును, వసుపతిఃధనపతివియునైన, సఃఆ నీవు, బోధిమా అభిప్రాయమును తెలిసికొనుము. (తానృశఃత్వమ్అటువంటి నీవు,) ద్వేషాంసిశత్రుకృతములైన ద్వేషములను, అస్మత్మానుండి, యుయోధివేఱుచేయుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు విద్వాంసుఁడవు. అన్నము కలవాఁడవు. అన్నప్రదుఁడవు. ధనపతివి. అటువంటి నీవు మా అభిప్రాయమును తెలిసికొనుము. శత్రుకృతములైన ద్వేషములను మానుండి వేఱుచేయుము. (వినియోగము పూర్వోక్తము. ఇది ద్వితీయ ఋక్కు.)

తృతీయానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే ద్వితీయప్రపాఠకే చతుర్థోఽనువాకః।

మూలము: [1]అపేత వీత వి చ సర్పతాతో యేఽత్ర స్థ పురాణా యే చ నూతనాః। అదాదిదం యమో ఽవసానం పృథివ్యా అక్రన్నిమం పితరో లోకమస్మై। [2]అగ్నేర్భస్మాస్యగ్నేః పురీషమసి [3]సంజ్ఞానమసి కామధరణం మయి తే కామధరణం భూయాత్। [4]సం యా వః ప్రియా స్తనువః సం ప్రియా హృదయాని వః। అత్మా వో అస్తు (ఇ)సంప్రియః సంప్రియా స్తనువో మమ। [5]అయగ్ం సో అగ్నిర్యస్మిన్త్సోమమిన్ద్రియగ్ం సుతం దధే జఠరే వావశానః। సహస్రియం వాజ మత్యం న సప్తిగ్ం ససవాన్త్సన్త్స్యసే జాతవేదః।[6]అగ్నే దివో అర్ణమచ్ఛా జిగాస్యచ్ఛా దేవాగ్ం ఊచిషే ధిష్ణియా యే। యాః పరస్తా ద్రోచనే సూర్యస్య యాశ్చావస్తా దుపతిష్ఠన్త ఆపః। [7]అగ్నే యత్తే దివి వర్చః పృథివ్యాం యదోషధీషు(ఒ)అప్సు వా యజత్ర। యేనాన్తరిక్ష ముర్వాతతన్థ త్వేషః స భానురర్ణవో నృచక్షాః। [8]పురీష్యాసో అగ్నయః ప్రావణేభిః సజోషసః। జుషన్తాగ్ం హవ్య మాహుత మనమీవా ఇషో మహిః। [9]ఇడామగ్నే పురుదగ్ంసగ్ం సనిం గోః శశ్వత్తమగ్ం హవమానాయ సాధ। స్యాన్నః సూనుస్తనయో విజావాఽగ్నే సా తే సుమతి ర్భూత్వస్మే। [10]అయం తే యోనిర్ఋత్వియో యతో జాతో అరోచథాః। తం జానన్ (ఈ)అగ్న ఆ రోహాథా నో వర్ధయా రయిమ్। [11]చిదసి తయా దేవతయా ఒఙ్గిరస్వద్ధ్రువా సీద। [12]పరిచిదసి తయా దేవతయా ఒఙ్గిరస్వద్ధ్రువా సీద। [13]లోకం పృణ ఛిద్రం పృణాథో

సీద శివా త్వమ్। ఇన్ద్రాగ్నీ త్వా బృహస్పతి రస్మిన్యోనా వసీషదన్। [14]తా అస్య సూదదోహసః

సోమగ్ం శ్రీణన్తి పృశ్నయః। జన్మన్దేవానాగ్ం విశస్త్రిష్వా రోచనే దివః ॥౪॥

(అస్త్రోషధీషు జానన్నష్టాచత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే ద్వితీయ ప్రపాఠకే చతుర్థోఽనువాకః। ॥౮॥

వేదార్థదీపిక

అవతారిక: తృతీయానువాకమునందు ఉత్తాగ్నిని చయన ప్రదేశమునకు గొనిపోవుట చెప్పఁబడినది. ఈ చతుర్థానువాకమునందు గార్హపత్య చయనము చెప్పఁబడుచున్నది.

1. అర్థము: హే యమభృత్యాఃl=ఓ యమభటులారా!, అత్ర=ఈ దేవయజన స్థానమునందు, పురాణాఃl=పురాతనులైన, యే (యూయమ్)=ఏ మీరు, స్థ=ఉంటున్నారో, నూతనాశ్చ=నూతనులునైన, యే=ఏ మీరు, స్థ=ఉంటున్నారో, తే సర్వేపి=ఆ మీ రందఱును, అతఃl=ఈ ప్రదేశమునుండి, అపేత=తొలఁగి పొండు. వీత=మిక్కిలి దూరము పొండు. విసర్పత చ=ఇచటి సాన్నిధ్యమునుపరిత్యజించి వివిధముగ వెళ్లుఁడు. పృథివ్యాఃl=భూమియొక్క, ఇదమ్ అవసానమ్=ఈ స్థానమును, యమఃl=యముఁడు, (అస్మభ్యమ్=మాకొఱకు), అదాత్=ఇచ్చెను. పితరశ్చ=పితృదేవతలును, అస్మై=ఈ యజమానునికొఱకు, ఇమం లోకమ్=ఈ చయన స్థానమును, అక్రన్=చేసిరి.

తాత్పర్యము: యముఁడు సర్వభూమి కధిపతి యగుటచే భృత్యులు పృథివియం దంతటను సంచరించుచుందురు. వారిని తొలఁగి పొండని ఈ మంత్రము వివరించుచున్నది. ఓ యమభటులారా! మీలో ప్రాచీనులు కాని, నవీనులు కాని యెవరు ఈ దేవయజన ప్రదేశమునందు ఉంటున్నారో, ఆ మీ రందఱు ఈ దేవయజన ప్రదేశమునుండి తొలఁగి పొండు. అత్యంత దూరమునకు వెళ్లుఁడు. ఈ ప్రదేశముయొక్క సాన్నిధ్యమును పరిత్యజించి వివిధముగ పొండు. ఈ పృథివీ స్థానమును యముఁడు మా కొసఁగెను. పితృదేవతలు కూడ ఈ యజమానునికొఱకు ఈ చయన స్థానమును చేసిరి. (దీక్షా పరిమితి అయిన పిమ్మట ఈ మంత్రమును పఠించుచు గార్హపత్య చితియొక్క స్థానమును వ్యామమాత్రమును చతురస్రమునైన పరిమండలమును త్రవ్వవలెను.)

2. అర్థము: (హే సికతాస్వరూపఃl=ఓ సికతాస్వరూపమా!, త్వమ్=నీవు,) అగ్నేఃl=అగ్నికి, భస్మ=భాసకము, అసి=అగుచున్నావు. అగ్నేఃl=అగ్నియొక్క, (అవస్తోనాయ=ఊనికికై), పరీషమ్=పాంసురూపము, అసి=అగుచున్నావు. సికతా=ఇసుక. పాంసువు=దుమ్ము.

తాత్పర్యము: ఓ సికతాస్వరూపమా! నీవు అగ్నిని భాసింపఁజేయుదానవు. అగ్ని ఉండుటకై పాంసురూప స్థాన మగుచున్నావు. (ఈ మంత్రమును పఠించుచు ఆ త్రవ్విన ప్రదేశమున ఇసుకను చల్లవలెను.)

3. అర్థము: (హే ఊషస్వరూప!=ఓ ఊషస్వరూపమా!, త్వమ్=నీవు,) సంజ్ఞానమ్=పశు సంబంధియైన సమ్యక్‌జ్ఞానము, అసి=అగుచున్నావు. కామధరణమ్=కోరికలను ధరింపఁజేయుదానవు, అసి=అగుచున్నావు. తే=నీ యొక్క, కామధరణమ్=కామధరణ సామర్థ్యము, మయి=నాయందు, భూయాత్=ఉండుఁగాక. (ఊషము చవుడు: ఊషరము=చవిటి నేల.)

తాత్పర్యము: ఓ ఊషస్వరూపమా! నీవు పశు సంబంధియగు మంచి జ్ఞాన మగుచున్నావు. పశువులు వాసనచేత ఊషర ప్రదేశమును తెలిసికొని అచటఁ గల లవణోదకమును త్రాగుటకు వెళ్లును. ఈ ఊషము యజ్ఞ సంబంధి అంశము కనుక యజ్ఞముద్వారా ఊషము కామధారక మగుచున్నది. కనుక నీకుఁ గల కామధరణ సామర్థ్యము నాయందు ఉండుఁగాక. (ఈ మంత్రమును పఠించుచు త్రవ్విన ప్రదేశమున ఊషమును చల్లి వలెను.)

4. అర్థము: హే సికతోషాః!=ఓ సికతోషములారా!, వః=మీకు, యాః ప్రియాః తనువః=ఏ ఇష్టమునైన శరీరములు, (స్యుః=ఉండునో, తాః=అవి,) సంసృజ్యన్తామ్=పరస్పరము కలసికొనుఁగాక. వః=మీయొక్క, ప్రియా (ణి)=ఇష్టములైన, హృదయాని=హృదయములు కూడ, సంసృజ్యన్తామ్=పరస్పరము కలసికొనుఁగాక. వః=మీయొక్క, ఆత్మాపి=ఆత్మ కూడ, సంప్రియః=బాగుగ ఇష్ట మైనది, అస్తు=అగుఁగాక. (అపి చ=మఱియు,) మమ=నాయొక్క, తనువః=శరీరములు, సంప్రియాః=బాగుగ ఇష్టమైనవి, సన్తు=అగుఁగాక.

తాత్పర్యము: ఓ సికతోషములారా! మీ ప్రియములైన శరీరములు ప్రియములైన హృదయములు కూడ పరస్పరము కలసి కొనుఁగాక. మీ యాత్మయు సంప్రియ మగుఁగాక. నా శరీరములు సంప్రియములు అగుఁగాక. (పైని చెప్పిన ప్రదేశమున చల్లిన ఇసుకను ఊషమును పరస్పరము కలుపవలెను.)

5. అర్థము: యస్మిన్=ఏ గార్హపత్య చితిరూపమైన అగ్నియందు, వావశానః=కోరిక కలిగియున్న, ఇన్ద్రః=ఇంద్రుఁడు, సుతమ్=అభిషుతమైన, సోమమ్=సోమమును, జఠరే=తన యుదరమునందు, దధే=ధరించెనో, సః=అటు వంటి, అయమ్=ఈ యగ్ని, (ఇదానీమ్=ఇప్పుడు, ఇష్టకాభిః=ఇష్టకలచే, చీయతే=చీయుమానుఁడగుచున్నాఁడు.) హే జాతవేదః!=ఓ యగ్ని!, అత్యమ్=శీఘ్రగమన నిపుణమైన, సప్తిం న=అశ్వమువలె, సహస్రియమ్=సహస్ర సంఖ్యాక ధనముతో సమానమైన అన్నమును, వనవాన్ వన్=ఇచ్చినవాఁడ వగుచు, స్తూయసే=యజమానులచే స్తుతింపఁబడుచున్నావు.

తాత్పర్యము: ఇంద్రుఁడు గార్హపత్యాగ్నియందు కోరిక కలవాఁడై అభిషుతమైన సోమమును తన జఠరాగ్నియందు ధరించి యుండెను. ఆ గార్హపత్యాగ్నియే ఇప్పుడు ఇష్టకలచే చీయుమానుఁడగుచున్నాఁడు. ఓ యగ్ని! సత్వర గమన కుశలమైన అశ్వమువలె సహస్ర సంఖ్యాక ధనముతో సమానమైన అన్నము నొసఁగినవాఁడ వగుచు యజమానులచే స్తుతింపఁబడుచున్నావు. ("అయగ్ం సో అగ్నిః" అను సూక్తమునందలి నాలుగు ఋక్కులను పఠించుచు, నాలుగు ఇష్టకలను (ఇటుకలను) పూర్వము త్రవ్వఁబడిన చతురస్రాకార మండలమునందు ప్రాగ్దిక్కునందు ఉంచవలెను. ఇది ప్రథమ ఋక్కు.)

6. అర్థము: హే అగ్నే!=ఓ ఇష్టకారూపుఁడవైన అగ్ని!, దివః=ద్యులోక సమీపమునుండి, అర్ణమ్=ఉదకమును, అచ్ఛా=అభిముఖముగ, జిగాసి=పొందుచున్నావు. యే ధిష్ణియాః=ఏ దేవతలు ధిష్ణియములు ఆధారముగఁ గలవారో, తాన్ దేవాన్=ఆ దేవతలను గూర్చి, అచ్ఛా=అభిముఖముగ, ఊచిషే='హవిస్సును స్వీకరించుఁ'డని పలుకుచున్నావు. సూర్యస్య=సూర్యునియొక్క, రోచనే=దీప్తిరూపమైన మండలమునందు, యాః=ఏ ఉదకములు, పరస్తాత్=ఊర్ధ్వప్రదేశమునందు, ఉపతిష్ఠన్తే=ఉంటున్నవో, చ=మఱియు, యాః=ఏ ఉదకములు, అవస్తాత్=అధోభాగమునందు, ఉపతిష్ఠన్తే=ఉంటున్నవో, తాః ఆపః=ఆసమస్తములైన ఉదకములు, త్వయి ఉపహితే=నీవు సమీపస్థుఁడవగుచుండఁగా, ఇహ=ఇచ్చటకు, ఆగమిష్యన్తి=రాఁగలవు.

తాత్పర్యము: ఇష్టకారూపుఁడవైన ఓ యగ్నీ!, నీవు ద్యులోక సమీపమునుండి అభిముఖముగ ఉదకమును పొందుచున్నావు. ఈ ధిష్ణియ (స్థాన) ములందు ఉన్నటువంటి దేవతలతో "హవిస్సును స్వీకరించుఁడని అభిముఖముగ పలుకుచున్నావు. దీప్తిరూపమైన సూర్యమండలమునకు ఊర్ధ్వప్రదేశమునందును, అధోభాగమునందును గల ఉదకము లన్నియు నీవు ఉపహితుఁడవగుచుండఁగా ఇచ్చటకు రాఁగలవు. (వినియోగము పూర్వోక్తము. ఇది ద్వితీయ ఋక్కు.)

7. అర్థము: హే యజత్ర అగ్నే!=యాగనిష్పాదకుఁడవైన ఓ యగ్నీ!, తే=నీయొక్క, యత్ వర్చః=ఏ తేజస్సు, దివి=ద్యులోకమునందు, (సూర్యరూపమునను,) పృథివ్యామ్=భూమియందు, (అగ్నిజ్వాలా రూపమునను, వర్తతే=ఉంటున్నదో,) ఓషధీషు=ఓషధులయందు, (తత్ఫల పరిపాక కాలాకారమునను,) అప్సు=ఉదకములందు, (బడబానల రూపమునను,) యత్=ఏ తేజస్సు, వర్తతే=ఉంటున్నదో, యేన=ఏ నీ విద్యుద్రూప తేజస్సుచే, ఉరు=విస్తీర్ణమైన, అన్తరిక్షమ్=అంతరిక్షమును, ఆతతన్థ=అంతటను విస్తరింపఁజేసితివో, త్వేషః=దీప్తిమంతమైన, సః=ఆ నీ తేజస్సమూహము, భానుః=భాసకమును, అర్ణవః=సముద్ర రూపమున విస్తీర్ణమును, నృచక్షాః=మనుష్యులను ప్రఖ్యాపనము చేయునదియు అయినది. (తథావిధ తేజోరూపామ్ ఇష్టకామ్ ఉపదధామి=అటువంటి తేజోరూపమైన ఇష్టకను ఉంచుచున్నాను.)

తాత్పర్యము: యాగమును నిష్పన్నము చేయునట్టి ఓ యగ్నీ! నీ తేజస్సు ద్యులోకమునందు సూర్యరూపమునను, భూమియందు అగ్నిజ్వాలా రూపమునను, ఓషధులందు తత్ఫల పరిపాక కాలాకారమునను, ఉదకములందు బడబానల రూపమునను ఉంటున్నది. విద్యుద్రూపమైన నీ తేజస్సుచే విస్తీర్ణమైన అంతరిక్షమును అంతటను విస్తరింపఁజేసినావు. దీప్తిమంతమైన అటువంటి నీ తేజస్సమూహము ఇతరమును భాసింపఁజేయునది. సముద్ర రూపమున విస్తీర్ణ మైనది. మనుష్యులను ప్రఖ్యాపనము చేయునది. అటువంటి తేజోరూపమైన ఇష్టకను ఉంచుచున్నానని భావము. (వినియోగము పూర్వోక్తము. ఇది తృతీయ ఋక్కు.)

8. అర్థము: పురీష్యాసః=పాంసురూపమునందు ఉద్భవించినవియు, ప్రావణేభిః=ప్రకర్షతో బాగుగ సేవించు శీలము గల మనస్సులతో, సజోషసః=పరస్పరము సమాన ప్రీతి కలవియు, అనమీవాః=రోగ రహితములును, ఇషః=అభీష్టప్రాప్తి హేతువులును, మహీః=ప్రౌఢములునైన, అగ్నయః=అగ్నులు, ఆహుతమ్=అంతటను హుతమైన, హవ్యమ్=హవిస్సును, జుషన్తామ్=భుజించుఁగాక (త్రాగుఁగాక). అటువంటి అగ్నిరూపమైన ఇష్టకము ఉంచుచున్నాము అని యర్థము.

తాత్పర్యము: పూర్వోక్త విశేషణ విశిష్టులైన అగ్నులు అంతటను హుతమైన హవిస్సును భుజించుఁగాక. (వినియోగము పూర్వోక్తము. ఇది చతుర్థ ఋక్కు.)

9. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, ఇడామ్=ప్రశంసనీయుఁడును, పురుదంసమ్=బహుధా దర్శనీయుఁడును, శశ్వత్తమమ్=అవిచ్ఛిన్నముగ ఉంటున్నవాఁడునగు, గోః పనిమ్=గవాది పశు దాతను, హవమానాయ=హోమము చేయుటకు ప్రవృత్తుఁడగు యజమానునికొఱకు, సాధ=సంపాదించుము. (కించ=మఱియు,) నః=మాకు, తనయః=పౌరసుఁడును, విజావా=వివిధములను కలిగించువాఁడునగు, సూనుః=కుమారుఁడు, స్యాత్=నీ యనుగ్రహమువలన కలుగుఁగాక. హే అగ్నే!, తే=నీకు, సా సుమతిః=అటువంటి అనుగ్రహ బుద్ధి, అస్మే=మాయందు, భూతు (భవతు)=ఉండుఁగాక.

తాత్పర్యము: ఓ యగ్నీ! హోమము చేయుటకు ప్రవృత్తుఁడైన యజమానునికొఱకు గవాది పశువులను ఒసఁగు నతనిని సంపాదించుము. ఆ గవాది పశుదాత సర్వులచే ప్రశంసింపఁదగినవాఁడును, అవిచ్ఛిన్నముగ ఉంటున్న

హాఁడును, బహుధా దర్శనీయుఁడునై ఉండవలెను. ఇంకను నీ యనుగ్రహమువలన మాకు బొరసుఁడైన కుమారుఁడు కలుగుఁగాక. ఆ కుమారుఁడు వివిధములను ఉత్పత్తిచేయువాఁడు, లేదా వివిధ సంతాన జనకుఁడుగా కావలెను. ఓ యగ్నీ! మాయందు నీకు అటువంటి అనుగ్రహ బుద్ధి ఉండుఁగాక. 'సూను' శబ్దము పుత్ర సామాన్య వాచకము కావున దత్త పుత్రాది వ్యావృత్తికొఱకు తనయ శబ్దము విశేష వివక్షచే ప్రయుక్త మైనది. (ఈ ఋక్కును 10 వ ఋక్కును పఠించుచు పూర్వము ఉంచఁబడిన ఇష్టకలకు తూర్పున రెండు ఇటుకలను ఉంచవలెను. ఇది ప్రథమ ఋక్కు.)

10. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, అయమ్=ఈ ఇష్టకారూప పదార్థము. తే=నీకు, యోనిః=ఉత్పత్తి హేతువు. ఋత్వియః=ఋతుకాలీన స్త్రీపురుష సంగమ తుల్యము. యతః=ఏ యిష్టకారూప యోనినుండి, జాతః=పుట్టిన నీవు, అరోచథాః=దీప్తిమంతుఁడ వైతివో, తమ్=అటువంటి యిష్టకారూప యోనిని, జానన్=తెలిసికొనుచున్నవాఁడ వగుము, ఆరోహ=ఆరోహించుము (పొందుము). అథ=అనంతరము, నః=మాకు, రయిమ్=ధనమును, వర్ధయా(య)=వృద్ధి నొందించుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! ఈ యిష్టక నీకు ఉత్పత్తి హేతువు. ఋతుకాలమునందలి స్త్రీ పురుషుల సంగమము వంటిది. నీవు ఇష్టకనుండి పుట్టి దీప్తిమంతుఁడ వైతివి. కనుక అటువంటి ఇష్టకను తెలిసికొనుచు పొందుము. మాకు ధనమును వృద్ధి నొందించుము. (వినియోగము పూర్వోక్తము. ఇది ద్వితీయ ఋక్కు.)

11. అర్థము: (హే ఇష్టకే!=ఓ ఇష్టకా!,) చిత్ అసి=నీవు భోగములను సంపాదించుదాన వగుచున్నావు. తయా దేవతయా=నిన్నభిమానించిన ఆ దేవతచే, (అనుగృహీతా=అనుగ్రహించఁబడిన, త్వమ్=నీవు,) అఙ్గిరస్వత్=అంగిరస మునులచే ఉపహితమైన ఇష్టకవలె, ధ్రువా=స్థిరమై, సీద=ఉండుము.

తాత్పర్యము: ఓ ఇష్టకా! నీవు భోగములను సంపాదించుదానవు. నీవు ఏ దేవతచే అభిమానించఁబడితివో, ఆ దేవతచే అనుగ్రహించఁబడిన నీవు అంగిరసమునులు ఉంచిన ఇష్టక స్థిరమై యున్నవిధముగ స్థిరమై యుండుము. (పూర్వోక్త చతురస్రాకార పరిమండలమునకు పశ్చిమ దిక్కువందు రెండు ఇటుకలను సమీచీనములుగాఁగాని అడ్డముగాఁగాని ఈ మంత్రమును 12 వ మంత్రమును పఠించుచు ఉంచవలెను.)

12. అర్థము: (హే ఇష్టకే!=ఓ యిష్టకా!, త్వమ్=నీవు,) పరిచిత్=అంతటను భోగములను సంపాదించుదానవు, అసి=అగుచున్నావు, తయా దేవతయా, అనుగృహీతా, త్వమ్, అఙ్గిరస్వత్, ధ్రువా, సీద. అర్థము పై మంత్రమున చెప్పఁబడినది.

తాత్పర్యము: తాత్పర్యము, వినియోగము 11 వ మంత్రవ్యాఖ్యానమున వివరించఁబడినవి.

13. అర్థము: హే ఇష్టకే!=ఓ యిష్టకా!, లోకమ్=అవశిష్ట స్థానమును, పృణ=పూరించుము. ఛిద్రమ్=రంధ్రమును, పృణ=పూరించుము. అథో=మఱియు, త్వమ్=నీవు, శివా=శాంతమై, సీద=ఉండుము. ఇన్ద్రాగ్నీ=ఇంద్రాగ్నులు, బృహస్పతిః=బృహస్పతి, అస్మిన్ యోనౌ=ఈ స్థానమునందు, త్వా=నిన్ను, అసీషదన్=సాదనము చేసిరి (ఉంచిరి).

తాత్పర్యము: ఓ యిష్టకా! గార్హపత్య చయనార్థమైన ప్రదేశమునందు (చతురస్రాకార పరిమండలమునందు) పూర్వోక్తము లైన ఇష్టకలచే ఆక్రమించఁబడని అవశిష్ట స్థానమును పూరించుము. రెండు ఇష్టకల మధ్యమున వ్యవధానము లేనివిధముగ రంధ్రమును పూరించుము. అత్యంతము శ్లిష్టమై యుండుము. మఱియు నీవు శాంతమై యుండుము. ఇంద్రాగ్నులు బృహస్పతి అను దేవతలు ఈ స్థానమునందు నిన్ను ఆసాదించిరి (ఉంచిరి). ('లోకంపృణ' నామకములైన పదుమూఁడు ఇష్టకలను గార్హపత్య చయన ప్రదేశమునందు పూర్వోక్తములైన

ఇష్టకలచే ఆక్రమించఁబడని స్థానమునందు ఉపధానము చేయవలెను. ఉపధానము=సమీపమున ఉంచుట. వీనితో కూడ మొత్తము ఏకవింశతి యిష్టకలు అయినవి. ఈ పదుమూఁడింటిలో రెండు ఇష్టకలను అనఁగా "లోకం పృణ" అను మంత్రముచే ఒక ఇష్టకను, "తా అస్య సూదదోహసః" అను మంత్రముచే ఒక యిష్టకను ఉంచవలెను. లోకమ్=ఇష్టకానాక్రాంతమ్ అవశిష్టం దేశమ్, పూరయన్తీతి, లోకంపృణాః. ఇష్టకలచే ఆక్రమించఁబడని అవశిష్ట ప్రదేశమును పూరించునవి కనుక ఈ యిష్టకలకు లోకంపృణములని వ్యవహార మేర్పడినది.

14. అర్థము: దివఃన్వర్గమునకు, రోచనే=ప్రకాశకమైన, అస్య=ఈ యజమానునియొక్క, జన్మన్(ని)జన్మము, (నిమిత్తభూతే సతి=నిమిత్త మగుచుండఁగా) దేవానామ్=దేవతల సంబంధములైన, విశఃప్రజారూపములు, పృశ్నయఃగో సదృశములు, సూదదోహసఃఅన్నమును కలుగఁజేయునవియునగు, తాఃఆ యిష్టకలు, త్రిష్వాప్రాతస్సవనాదులం దంతటను, సోమమ్=సోమమును, శ్రీణన్తిపక్వము చేయుచున్నవి.

తాత్పర్యము: యజమానుని జన్మము స్వర్గప్రకాశము. ఈ యిష్టకలకు ఆ యజమాన జన్మము నిమిత్తము. ఇవి దేవతలకు సంబంధించినవి. ప్రజారూపములు. గో సదృశములు. అన్నమును కలుగఁజేయునవి. అట్టి యా యిష్టకలు ప్రాతస్సవనాదులందు అంతటను సోమమును పక్వము చేయుచున్నవి. నిరంతరము సోమపాక హేతువులని యర్థము. (వినియోగము పూర్వోక్తము. ఇది రెండవ బుక్కు.)

చతుర్థానువాకము సమాప్తము.

అథ చతుర్థ కాణ్డే ద్వితీయప్రపాఠకే పఞ్చమోఽనువాకః

మూలము: [1]సమీతగ్ం సం కల్పేథాగ్ం సంప్రియౌ రోచిష్ణూ సుమనస్యమానౌ। ఇషమూర్జమభి సంవసానౌ సం వాం మనాగ్ంసి సం వ్రతా సము చిత్తాన్యాకరమ్। [2]అగ్నే పురీష్యాధిపా భవా త్వం నః। ఇషమూర్జం యజమానాయ ధేహి। [3]పురీష్య స్త్వమగ్నే రయిమా న్పుష్టిమాగ్ం అసి। శివాః కృత్వా దిశః సర్వాః స్వాం యోని మిహాసదః। [4]భవతం నః సమనసౌ సమోకసౌ (౧)అరేపసౌ। మా యజ్ఞగ్ం హిగ్ంసిష్టం మా యజ్ఞపతిం జాతవేదసౌ శివౌ భవత మద్య నః। [5]మాతేవ పుత్రం పృథివీ పురీష్య మగ్నిగ్ం స్వే యోనావభారుఖా। తాం విశ్వైర్దేవై ర్ఋతుభిః సంవిదానః ప్రజాపతి ర్విశ్వకర్మా వి ముఞ్చతు। [6]యదస్య పారే రజసః శుక్రం జ్యోతి రజాయత। తన్నః పర్షదతి ద్విషోఽగ్నే వైశ్వానర స్వాహా। [7]నమః సు తే నిర్ఋతే విశ్వరూపే (౨)అయస్మయం వి చృతా బన్ధమేతమ్। యమేన త్వం యమ్యా సంవిదానోత్తమం నాకమధి రోహయేమమ్। [8]యత్తే దేవీ నిర్ఋతి రాబబన్ధ దామ గ్రీవాస్వవిచర్త్యమ్। ఇదం తే తద్వి ష్యామ్యాయుషో న మధ్యాదథా జీవః పితుమద్ధి ప్రముక్తః। [9]యస్యాస్తే అస్యాః క్రూర ఆసఞ్జుహోమ్యేషాం బన్ధానా మవసర్జనాయ। భూమిరితి త్వా జనా విదు ర్నిర్ఋతిః (౩)ఇతి త్వాఽహం పరి వేద విశ్వతః। [10]అనున్వన్త మయజమాన మిచ్ఛస్తేనస్యాత్యాం తస్కరస్యాన్వేషి। అన్యమస్మదిచ్ఛ సాత ఇత్యా నమో దేవి నిర్ఋతే తుభ్యమస్తు। [11]దేవీమహం నిర్ఋతిం వన్ద

మానః పితేవ పుత్రం దసయే ఎచోభిః। విశ్వస్య యా జాయమానస్య వేద శిరః శిరః ప్రతి
స్తూరీ వి చష్టే। [12]నివేశనః సంగమనో వసూనాం విశ్వా రూపాఒభి చష్టే (ళ)శచీభిః। దేవ
ఇవ సవితా సత్యధర్మేన్ద్రో న తస్థౌ సమరే పథీనామ్। [13]సం వర్త్రా దధాతన నిరాహావా
న్క్రోతన। సిఞ్చామహ అవటముద్రిణం పయం విశ్వాఒహాఒదస్త మక్షితమ్। [14]నిష్క్రతా
హవ మవటగ్ం సువర్త్రగ్ం సుషిచనమ్। ఉద్రిణగ్ం సిఞ్చే అక్షితమ్। [15]సీరా యుఞ్జన్తి
కవయో యుగా వి తన్వతే పృథక్। ధీరా దేవేషు సుమ్నయా। [16]యునక్త సీరా వి యుగా
తనోత కృతే యోనౌ వపతేహ (ఽ)బీజమ్। గిరా చ శ్రుష్టిః సభరా అసన్నో నేదీయ ఇత్సృణ్యా
పక్వమాఒయత్। [17]లాఙ్గలం పవీరవగ్ం సుశేవగ్ం సుమతిత్సరు। ఉదిత్కృషతి గామవిం
ప్రఫర్వ్యం చ పీవరీమ్। ప్రస్థావద్రథవాహనమ్। [18]శునం నః ఫాలా వి తుదన్తు భూమిగ్ం
శునం కీనాశా అభి యన్తు వాహాన్। శునం పర్జన్యో మధునా పయోభిః శునాసీరా శునమస్మాసు
ధత్తమ్। [19]కామం కామదుఘే ధుక్ష్వ మిత్రాయ వరుణాయ చ। ఇన్ద్రాయాగ్నయే పూష్ణ
ఓషధీభ్యః ప్రజాభ్యః। [20]ఘృతేన సీతా మధునా సమక్తా విశ్వైర్దేవైరనుమతా మరుద్భిః।
ఊర్జస్వతీ పయసా పిన్వమానా ఉస్మాన్త్సీతే పయసా ఒభ్యవవృత్స్వ ॥౬॥

(సమోకసౌ విశ్వరూపే విదుష్కృతరభి చష్ట ఇహ మిత్రాయ ద్వావిగ్ంశతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే ద్వితీయప్రపాఠకే పఞ్చమోఒనువాకః। ॥౧౧॥

వేదార్థదీపిక

అవతారిక: చతుర్థానువాకమునందు గార్హపత్య చయన మభిహిత మైనది. ఈ పంచమానువాకమునందు ఆహవనీయ చయనమునకై భూమి కర్షణము (భూమిని దున్నుట) చెప్పఁబడుచున్నది.

1. అర్థము: హే అగ్నీ!=ఓ అగ్నులారా!, సంప్రియౌ=బాగుగ పరస్పరము ప్రీతి కలవారును, రోచిష్ణూ=దీపించుచున్నవారును, సుమనస్యమానౌ=పరస్పరము మంచి మనస్సు కలవారును, ఇషమ్=అన్నమును, ఊర్జమ్=రసమును, అభి సంవసానౌ=అంతటను బాగుగ సంపాదించుచున్నవారునగు, (యువామ్=మీరు), సమితమ్=కలసియుండుఁడు (కలసినవారు కండు). సంకల్పేథామ్=బాగుగ యజ్ఞమును నిష్పన్నము చేయుఁడు. వామ్=మీయొక్క, మనాంసి=మనోజన్యములైన సంకల్పములను, సమాకరమ్=సంగతములుగా చేయుచున్నాను. వ్రతా=కర్మలను, సమాకరమ్=సంగతములుగా చేయుచున్నాను. చిత్తాని=కర్మవిషయ జ్ఞానములను, సమాకరమ్.

తాత్పర్యము: పూర్వానువాకమునందు అభిహితమైన గార్హపత్యచితియందు ఉఖ్యాగ్నిని ఉంచుసమయమున ఇద్దఱు అగ్నులు కలరు. పూర్వసిద్ధుఁడైన అగ్ని ఒకఁడు. ఉఖ్యాగ్ని ఇంకొకఁడు. ఆ అగ్నులు ఇద్దఱు ఇచట సంబోధించఁబడుచున్నారు. ఓ అగ్నులారా! మీరు ఉభయులు కలసి యుండుఁడు. కలసియు బాగుగ యజ్ఞనిష్పాదనమును చేయుఁడు. మీరు సంప్రియా విత్యాది విశేషణ విశిష్టులు. మీ ఉభయుల మానసిక సంకల్పములను, కర్మలను, కర్మవిషయ జ్ఞానములను సమకూరునట్లు చేయుచున్నాను. (ఇటనుండి నాలుగు ఋక్కులను పఠించుచు గార్హపత్య చితియందు ఉఖ్యాగ్నిని ఉంచవలెను. ఇది ప్రథమ ఋక్కు.)

2. అర్థము: హే పురీష్య! అగ్నే!=పాంసుయుక్తాగ్నితో మిళితమైయున్న అగ్న్యిస్వరూపమా!, త్వమ్=నీవు, నః=మాకు అధిపా=అధికముగ పాలయితవు, భవ=అగుము. యజమానాయ=యజమానుని కొఱకు, ఇషమ్=అన్నమును, ఊర్జమ్=రసమును, ధేహి=సంపాదించుము.

తాత్పర్యము: ఓ ఉభయాగ్ని స్వరూపమా! నీవు మాకు అధికముగ పాలకుఁడవు కమ్ము. అటువంటి నీవు యజమానునకు అన్నమును రసమును సంపాదించుము. (వినియోగము పూర్వోక్తము. ఇది ద్వితీయ ఋక్కు.)

3. అర్థము: హే అగ్నే=ఓ ఉభయాగ్ని స్వరూపమా!, త్వమ్=నీవు, పురీష్యః=పురీషార్హుఁడవు, రయిమాన్=ధనవంతుఁడవు, పుష్టి మాన్=పుష్టికరవాఁడవును, అసి=అగుచున్నావు. సర్వాః దిశః=సర్వ దిక్కులను, శివాః=శాంతములనుగా, కృత్వా=చేసి, ఇహ=ఈ చితియందు, స్వామ్=స్వకీయమైన, యోనిమ్=స్థానమును, ఆసదః=పొందుము.

తాత్పర్యము: ఓ ఉభయాగ్ని స్వరూపమా! పాంసువును కర్తుఁడవు. ధనము పుష్టియు కలవాఁడవు. అటువంటి నీవు సర్వ దిక్కులను శాంతములుగా చేసి ఈ చితియందు నీ స్థానమును పొందుము. (వినియోగము ఉక్తము. ఇది తృతీయ ఋక్కు.)

4. అర్థము: హే అగ్నీ!=ఓ ఉభయాగ్నులారా!, యువామ్=మీరు ఉభయులు, నః=మమ్ముఁగూర్చి, సమనసౌ=సమాన మనస్సు కలవారును (విప్రతిపత్తి రహితులును), సమోకసౌ=సమాన నివాస స్థానము కలవారును, అరేపసౌ=పాపచిత్త రహితులునై, యజ్ఞమ్=యజ్ఞమును, మా హింసిష్టమ్=హింసించవలదు. యజ్ఞపతిమ్=యజ్ఞకర్తను, మా హింసిష్టమ్. అద్య=ఈ కర్మయందు, హే జాతవేదసౌ!=ఓ అగ్నులారా!, నః=మమ్ముఁగూర్చి, శివౌ=శాంతులు, భవతమ్=అగుఁడు.

తాత్పర్యము: ఓ ఉభయాగ్నులారా! మీరు ఉభయులు సఖ మనస్కులు, సమాన నివాస స్థానము కలవారును, పాప రహిత చిత్తము కలవారునై ఈ యజ్ఞమునకు యజ్ఞకర్తకు హింసను చేయకుండు. ఓ జాతవేదసులారా! మీరు ఈ కర్మయందు మమ్ముంగూర్చి శాంతులు కండు. (వినియోగము పూర్వోక్తము. ఇది చతుర్థ ఋక్కు.)

5. అర్థము: పుత్రమ్=పుత్రుని, మాతేవ=తల్లివలె, పృథివీ ఊఖా=పృథివీ రూపయైన ఊఖ, పురీష్యమ్ అగ్నిమ్=పురీష్యాగ్నిని, స్వే యోనౌ=స్వకీయ గర్భస్థానమునందు, అభాఃభరించినది. తామ్=ఆ ఊఖను, విశ్వైఃదేవైఃఋతుభిఃసంవిదానఃసర్వదేవతలతోను, ఋతువులతోను ఐకమత్యమును పొందిన వాడును, విశ్వకర్మా=సృష్టికర్త కలవాడునగు, ప్రజాపతిఃప్రజాపతి, విముఞ్చతు=శిక్యపాశమునుండి విముక్తను చేయుగాక.

తాత్పర్యము: లోకమునందు తల్లి పుత్రుని గర్భమునందు భరించుచున్నవిధముగ పృథివీ రూపయైన ఊఖ పురీష్యాగ్నిని తన గర్భస్థానమునందు భరించినది. ఆ ఊఖను ప్రజాపతి శిక్యపాశమునుండి విముక్తను చేయుగాక. ప్రజాపతి సర్వదేవతలతోను, ఋతువులతోను ఐకమత్యమును పొందినవాడు. సృష్టిరూపమైన కర్మ కల వాడు. (ఈ ఋక్కును పఠించుచు శిక్యపాశమునుండి ఊఖను విడదీయవలెను.)

6. అర్థము: రజసఃరజస్సదృశమైన ధూమముయొక్క, ప్రాదేఃఅవసానమునందు, అస్యఈ అగ్నికి, శుక్రమ్=నిర్మలమైన, యత్ జ్యోతిఃఏ జ్యోతిస్సు, అజాయత=కలిగెనో, తత్=ఆ జ్యోతిస్సు, ద్విషఃద్వేషించువారిని, అతిఅతిక్రమించి, నఃమమ్ము, వర్షత్=సంతోషింపజేయుగాక. హే వైశ్వానరాగ్నే!=ఓ వైశ్వానరాగ్ని!, స్వాహా=నీ శిక్యము ఆహుత మగుగాక.

తాత్పర్యము: రజస్సదృశమైన ధూమము పోయిన పిమ్మట అగ్నికి నిర్మలమైన తేజస్సు ఆవిర్భవించును. ఆ నిర్మల తేజస్సు ద్వేషించువారి నతిక్రమించి నమ్ము సంతోషింపజేయుగాక. ఓ వైశ్వానరాగ్ని! నీ శిక్యము బాగుగ ఆహుత మైనది. (ఈ వైశ్వానరి ఋక్కును పఠించుచు శిక్యమును తీసికొనవలెను. వైశ్వానర శబ్దము కల ఋక్కు వైశ్వానరి యనబడును.)

7. అర్థము: విశ్వరూపేవిశ్వరూపయుక్తమైన, హే నిర్ఋతే!=ఓ నిర్ఋతి దేవతా!, తేనీకొఱకు, నమఃనమస్కారము. అయస్మయమ్=లోహనిర్మితమైన, ఏతం బన్ధమ్=ఈ బంధమును, విచృతావిమోచనము చేయుము. త్వమ్=నీవు, యమేనఅగ్నితోను, యమ్యాపృథివితోను, సంవిదానాఐకమత్యమును పొందినదాన వగుచు, ఇమమ్=ఈ యజమానుని, నాకమ్=దుఃఖమాత్ర రహితమైన స్వర్గమును, అధిరోహయపొందించుము.

తాత్పర్యము: దక్షిణ పశ్చిమ దిక్కుల మధ్యమునగల అవాంతర దిక్కునకు నిర్ఋతి దిక్కు అని పేరు. ఆ దిక్కు నభిమానించి యుండునట్టి దేవత నిర్ఋతి దేవత యనబడును. ఆ దేవత బహువిధ రూపములు కలది. అట్టి నిర్ఋతి దేవతా! నీకు నమస్కారము. లోహనిర్మితమైన (శృంఖలమువలె దృఢమైన) ఈ బంధమును (స్వర్గప్రాప్తి ప్రతిబంధకమైన పాపమును) నశింపజేయుము. పిమ్మట నీవు అగ్నితోను పృథివితోను ఐకమత్యమును పొందినదాన వగుచు ఈ యజమానుని స్వర్గము నధిరోహింపజేయుము. ఆ స్వర్గము నాక రూప మైనది. అనగా సర్వసుఖోపేతము, దుఃఖరహితము నైనది. (నిర్ఋతి దేవతాకములును తుషపక్వములును, నల్లనివియునైన మూడు ఇష్టకలను, శిక్యమును, రుక్మనూత్రమును, ఆపందిని తీసికొని నిర్ఋతిదిక్కునకు వచ్చి ఈ మంత్రమును పఠించుచు స్వతస్సిద్ధమైన ఇరిణమునందుగాని, భూచ్ఛిద్రమునందుగాని శిక్యము నుంచవలెను.

8. అర్థము: హే యజమానాఃఓ యజమానుఁడా!, తే=నీయొక్క, గ్రీహాసు=కంఠ ప్రదేశములందు, నిర్ఋతిఃదేవీ=నిర్ఋతిదేవి, యత్ దామ=ఏ స్వకీయ పాశమును, అవిచ ర్త్యమ్=నశింపఁజేయు సాధ్యము కానివిధముగ, ఆ బబన్ధ=అంతటను బంధించెనో, తే=నీయొక్క, తత్ ఇదమ్=ఆ ఈ పాశమును, విష్యామి=విమోచనము చేయుచున్నాను. తత్=ఆ విమోచనము, ఆయుషఃమధ్యాత్=ఆయువుయొక్క మధ్యభాగమునుండి, న=కాదు. అథ=పాశవిమోకానంతరము, త్వమ్=నీవు, జీవఃచిరంజీవి వగుము, ప్రముక్తఃసర్వప్రతి బంధములచే విడువఁబడినవాఁడవై, పితుమ్=అన్నమును, అద్ధి=భక్షించుము.

తాత్పర్యము: ఓ యజమానుఁడా! నీ కంఠభాగములందు నిర్ఋతి దేవత నశింపఁజేయ సాధ్యము కానివిధముగ బంధించిన పాశమును ఊడఁదీయుచున్నాను. ఈ విమోచనము నీ ఆయువు యొక్క మధ్యభాగమునుండియే కాదు. నమస్తాయువునందు ఈ పాశవిమోకము కలదు. పాశవిమోకానంతరము నీవు చిరంజీవి వగుచు సర్వప్రతి బంధములనుండి విముక్తుఁడవై అన్నమును భక్షించుము. (శిక్యజాలములచే మూఁడు ఇష్టకలను ఆచ్ఛా దించవలెను. అర్థక్రమము ననుసరించి ఈ మంత్రము "యస్యాస్తే" ఇత్యాదులైన మూఁడు ఋక్కుల కనంతరము ఉండవలెను. అనఁగా ఆ మూఁడు మంత్రముల వినియోగానంతరము ఈ వినియోగమని భావము.)

9. అర్థము: హే నిర్ఋతేఃఓ నిర్ఋతి దేవీ!, యస్యాఃఅస్యాఃతే=ఏ ఈ నీయొక్క, క్రూరే=ఉగ్రరూపమైన, ఆసన్=ఆస్యము (ముఖము) నందు, ఏషాం బన్ధానామ్=యజమానునియొక్క పరలోక ప్రాప్తి ప్రతిబంధకములైన ఈ పాపములయొక్క, అపసర్జనాయ=వినాశముకొఱకు, జుహోమి=ఆహుతివలె ఇష్టకల నుపధానము చేయు చున్నానో, త్వా=అటువంటి నిన్ను, జనాఃపామరులైన జనులు (శాస్త్రసంస్కార రహితులు), భూమిఃఇతి=భూమియని, విదుఃతెలిసికొనుచున్నారు. అహమ్=నేను, త్వా=నిన్ను, విశ్వతఃఅన్నివిధములచేత, నిర్ఋతిఃఇతి=నిర్ఋతి దేవియని, పరివేద=బాగుగ తెలిసికొనుచున్నాను.

తాత్పర్యము: ఓ నిర్ఋతి దేవీ! యజమానునియొక్క పరలోకప్రాప్తి ప్రతిబంధకములైన పాపముల వినాశమునకై ఉగ్ర రూపమైన నీ ముఖమునందు ఆహుతులవలె ఇష్టకలను ఉపధానము చేయుచున్నాను (ఉంచు చున్నాను). శాస్త్రసంస్కారము లేని పామర జనులు నిన్ను భూమియని తెలిసికొనుచున్నారు. నేను మాత్రము శాస్త్రజ్ఞానముచే నిన్ను నిర్ఋతి దేవతయని (నిర్ఋతి అనునది దేవతా నామధేయమని) అన్ని విధములచేతను బాగుగ తెలిసికొనుచున్నాను. సర్వదేవతా సాధారణాత్ దేవయజనాత్ నిఃనిష్కృష్య స్వకృతే ప్రదరాదౌ ఋతిఃప్రాప్తిఃయస్యాఃసా, 'నిర్ఋతి'ఃఇతి వ్యుత్పత్త్యర్థః. సర్వదేవతలకు సాధారణమైన దేవయజనము నుండి వేఱుచేసి స్వకృతమైన ప్రదరాదియందు ప్రాప్తి కలది యని వ్యుత్పత్త్యర్థము. ("యస్యాస్తే అస్యాఃక్రూరే" ఇత్యాదులైన మూఁడు ఋక్కులను పఠించుచు శిక్యపాశము నభిలక్షించి నల్లని ఇష్టకలను ఉపధానము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.)

10. అర్థము: హే నిర్ఋతేఃఓ నిర్ఋతి దేవీ!, అసున్వన్తమ్=సోమయాగము ననుష్ఠించనివానిని, అయజమానమ్=హవిర్యజ్ఞమును చేయనివానిని, ఇచ్ఛ=గ్రహించుట కిచ్ఛయించుము. స్తేనస్య=ప్రచ్ఛన్న చోరునియొక్కయు, తస్కరస్య=ప్రకట చోరునియొక్కయు, ఇత్యామ్=గతిని, అన్వేషి=అనుసరించుము. (అనుసరించి ఆ ఉభయులను పట్టుకొనుము.) అస్మత్=మాకంటె, అన్యమ్=ఇతరుని, ఇచ్ఛ=ఇచ్ఛయించుము. సా=అది, తే=నీకు, ఇత్యా=గతి. హే నిర్ఋతే దేవి!=ఓ నిర్ఋతి దేవీ!, తుభ్యమ్=నీకొఱకు, నమఃనమస్కారము, అస్తు=అగుఁగాక.

తాత్పర్యము: ఓ నిర్ఋతి దేవీ! సోమయాగమును, హవిర్యజ్ఞమును చేయనివానిని పట్టుకొనుట కిచ్ఛయించుము. ప్రచ్ఛన్న చోరుని ప్రకట చోరుని అన్వేషించి పట్టుకొనుము. మేము సోమయాగమును, హవిర్యజ్ఞమును చేయు

వార్థము. అటువంటి మమ్ముఁ గాక ఇతరుని పట్టుకొనుటకు కోరుము. ఆ దుష్టశిక్ష నీకు గతి (ఆచరించఁ దగినది). ఓ నిర్ఋతి దేవీ! నీకు నమస్కారము. (వినియోగము పూర్వోక్తము. ఇది ద్వితీయ ఋక్కు.)

11. అర్థము: యా సూరీ=విదుషియైన ఏ నిర్ఋతిదేవి, జాయమానస్య విశ్వస్య=పుట్టిన సర్వస్తేన తస్కరాదికమునొక్క, శిరః శిరః=ఒక్కొక్క శిరస్సును, ప్రతి (గృహ్య)=హస్తముతో పట్టుకొని, వేద=నీ యపరాధమును తెలిసికొనుచున్నానని, విచష్టే=విశేషముగ చెప్పుచున్నదో, తాం నిర్ఋతిం దేవీమ్=ఆ నిర్ఋతి దేవిని, వన్దమానః=నమస్కరించుచున్నవాఁడనై, అహమ్=నేను, వచోభిః=స్తుతిరూపములైన వాక్యములచేత, పితా పుత్రమివ=తండ్రి కుమారునివలె, దసయే=స్వాధీనము చేసికొనుచున్నాను.

తాత్పర్యము: తండ్రి దుశ్శీలుఁడైన కుమారుని, "ఓ నాయనా!, ఓ వత్సా!" అని ఉపలాలన వాక్కులనే స్వాధీనుని చేసికొనువిధముగ నేను నిర్ఋతి దేవిని నమస్కరించుచు స్తుతివాక్యములచే స్వాధీన పఱుచుకొనుచున్నాను. ఆ నిర్ఋతి దేవి ప్రపంచమునందలి ఒక్కొక్క స్తేనుని, తస్కరుని, చేతితో శిరస్సునందు పట్టుకొని "నీ యపరాధమును నేను తెలిసికొనుచున్నాను" అని విశేషముగ చెప్పుచుండును. (వినియోగము పూర్వోక్తము. ఇది తృతీయ ఋక్కు.)

12. అర్థము: సత్యధర్మా=అవశ్యము రాఁగల ఫలముతోఁ గూడిన అగ్నిహోత్రాది లక్షణమైన ధర్మము కలవాఁడును, ఇన్ద్రియః=పరమైశ్వర్యవంతుఁడునగు, అయమ్=ఈ యగ్ని, నివేశనః=యజమానులను వారి వారి గృహములందు నివసింపఁజేయువాఁడును, వసూనాం సంగమనః=ప్రజా పశురూప ద్రవ్యములను పొందించువాఁడు నగుచు, సవితా దేవః ఇవ=సూర్యదేవుఁడు సర్వమును ప్రకాశింపఁజేయువిధముగ, శచీభిః=స్వకీయ సామర్థ్యములచేత, విశ్వా(ని) రూపాణి=సర్వరూపములను, అభిచష్టే=అంతటను ప్రకాశింపఁజేయుచున్నాఁడు. పథీనామ్=(పరిపంథుల) శత్రువులయొక్క, సమరే=యుద్ధమునందు. (ఎదుట), న తస్థౌ=ఉండుట లేదు.

తాత్పర్యము: సత్యధర్మేత్యాది విశేషణ విశిష్టుఁడైన ఈ యగ్ని యజమానులను తమ తమ గృహములందు నివసింపఁజేయుచు, ద్రవ్యముల నొసంగుచును సూర్యుఁడు సర్వ ద్రవ్యములను ప్రకాశింపఁజేయువిధముగ స్వశక్తులచేత సర్వరూపములను అంతటను ప్రకాశింపఁజేయుచున్నాఁడు. ఇతఁడు శత్రువుల సమాగమమునందు స్వయముగ వచ్చి ఎదుట ఉండుట లేదు. ఈ యగ్నియొక్క పేరును వినఁగానే శత్రువులు పారిపోవుచున్నారని యర్థము. (ఈ మంత్రమును పఠించుచు గార్హపత్యాగ్నిని కాని, ఆహవనీయాగ్నిని కాని సేవించవలెను).

13. అర్థము: (హే కర్షకాః=ఓ కర్షకులారా!,) వరత్రాః=చర్మమయములైన త్రాళ్లను, సం దధాత=బాగుగ స్థాపించుఁడు. ఆహోవాన్=ద్రోణీవిశేషములను, నిష్కృతోతన=నిష్పన్నము చేయుఁడు. విశ్వా అహా=అన్ని అహస్సులందు, అదన్తమ్=హింసించఁబడనిదియునగు, అవటమ్=కూపమును, ఉద్రిణమ్=బహులోదకయుక్తమైనదిగా, సిఞ్చామహై=సెలయూట కలదిగా చేయుదుము. ద్రోణి=ఎద్దులు నీరు త్రాగుటకై ఉపయోగించు దొన్ని.

తాత్పర్యము: ఓ కర్షకులారా! చర్మమయములైన త్రాళ్లను స్థాపించుఁడు. ద్రోణీవిశేషములను సిద్ధము చేయుఁడు. ఉదకము ముద్ధరించుటకై చర్మమయములైన త్రాళ్లతో ద్రోణీవిశేషములను కట్టి వానిచే కూపము నందలి బురదను ఎత్తివేసి ఆ కూపమును ఉదక సమృద్ధి కలదిగాను, సెలయూట కలదిగాను చేయుదుము. ఆ కూపము ఎల్లప్పుడు అంచులు విఱిగి పడనివిధముగ నున్నది. గ్రీష్మకాలమునందు కూడ శోషించనిది.

14. అర్థము: నిష్కృతాహవమ్=నిష్పాదితములైన ద్రోణులు కలదియు, సువరత్రమ్=దృఢములైన చర్మమయములైన త్రాళ్లు కలదియు, సుషేచనమ్=యోగ్యములైన ఉదకోద్ధరణ సాధన పాత్రములు కలదియు, ఉద్రిణమ్=

ఉదకము కలదియు, అక్షితమ్=అపక్షయ రహితము నైన, అవటమ్=అవటమును, సిఞ్చే=ఉదకముతో నింపుచున్నాను.

తాత్పర్యము: కొయ్యతోఁగాని, ఱాతితోఁగాని నిర్మించఁబడిన ద్రోణియొక్క లోపలఁగల అవకాశ రూపమే ఇచట అవట శబ్దమున కర్థము. కూపమును త్రవ్వినప్పుడు అందు ప్రథమమున వచ్చునట్టి ముఱికినీటిని ద్రోణులతో తోఁడి పైకి తీసి పాఱఁబోయుదురు. ఆ ద్రోణుల పార్శ్వ భాగములు ఛిద్రసహితములుగ నిర్మితములై యుండును. కూపమునుండి నీటిని పైకి తీయుటకై ఉపయోగించెడి ద్రోణులకు దృఢములైన చర్మమయములైన త్రాళ్లను ఉపయోగింతురు. ఉదకమును తోఁడి పాఱఁబోయుటకు సాధనములైన పాత్రముల నుపయోగింతురు. ఈ యర్థములే 'నిష్కృతాహవ' మిత్యాది విశేషణములచే చెప్పఁబడినవి. (ఈ మంత్రమును పఠించుచు కూపరూపమైన అవటమునుండి నీటిని ద్రోణులలోనికి తీయవలెను.)

15. అర్థము: ధీరాః=ధైర్యవంతుల్లును, దేవేషు=దేవతల విషయమున, సుమ్నయా=సుఖమును కోరువారునగు, కవయః=కృషికర్మయందు విద్వాంసులు, సీరా=నాఁగలిని, యుఞ్జన్తి=సన్నద్ధము చేయుదురు గాక. యుగా=యుగములను, వితన్వతే=(మూఁడు కాని. ఆఱు కాని కక్ష్యలందు ఒక్కొక్కదానిని) విస్తరింపఁజేయుదురు గాక. యుగము=బండి మొదలగువాని కాఁడి.

తాత్పర్యము: కృషికర్మ పండితులు నాఁగలిని సన్నద్ధము చేయవలెను. యుగములను ఒక్కొక్కదానిని విస్తరింపఁజేయవలెను. (15, 16 ఋక్కులను పఠించును నాఁగలిని సన్నద్ధము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.)

16. అర్థము: హే కర్షకాః!=ఓ కర్షకులారా,! సీరా=నాఁగలిని, యునక్త=సన్నద్ధము చేయుఁడు. యుగా=యుగములను, వితనోత=విస్తరింపఁజేయుఁడు. కృతే=కర్షణముచే యోగ్యమైన, ఇహ యోనౌ=ఈ స్థానమునందు, గిరా=ఆశీర్వాదరూప మంగళ వాక్యముతో, యుక్తమ్=కూడినదైన, బీజమ్=విత్తనమును, పపత=నాటుఁడు (విత్తుఁడు). భృష్టిః=అచట నిప్పన్నమైన చెట్టు, నః=మాకొఱకు, సభరా=ఫలభార యుక్తము, అసత్=అగుఁగాక. పక్వమ్=ఫలము, నేదీయః ఇత్=అల్పకాల నిష్పాద్యమే అయి, స్పద్యా=కొడవలిచే, (లూనం సత్=కోయఁబడినదై,) నః=మమ్ముఁగూర్చి, ఆయత్=వచ్చుఁగాక.

తాత్పర్యము: ఓ కర్షకులారా! నాఁగలిని సన్నద్ధము చేయుఁడు. నాఁగలి కాఁడిని విస్తరింపఁజేయుఁడు. దున్నుటచే యోగ్యమైన ఈ స్థానమునందు ఆశీర్వాద రూపమైన మంగళ వాక్యముతో కూడిన విత్తనమును నాటుఁడు. అచట ఎర్పడిన బోది లేని చెట్టు మాకొఱకు ఫలభారయుక్త మగుఁగాక. ఫలము అల్పకాల నిష్పాద్యమేయై లవన సాధనమైన కొడవలిచే కోయఁబడినదై మా సమీపమునకు వచ్చుఁగాక. (వినియోగము పూర్వోక్తము. ఇది ద్వితీయ ఋక్కు.)

17. అర్థము: పవీరవమ్=వజ్రమువలె అతితీక్ష్ణమును, సుశేవమ్=కర్షకులు ఉపయోగించుటకు శక్యమైనదియు, సుమతిత్వరు=ఇది మంచిది యని తలఁచఁబడినదియై విచ్ఛిద్య గమన విశేషము కలదియునైన, లాఙ్గలమ్=నాఁగలి, ఉదిత్కృషతి=పెద్ద మట్టిగడ్డలు పైకి వచ్చునట్లుగా దున్నుఁగాక. (అనేన=ఈ కర్షణముచే, యజమానః=యజమానుఁడు,) ప్రథర్వ్యమ్=ప్రథమ వయస్సు కలదియు, పీవరీమ్=పుష్టి కలదియునైన, గామ్=గోవును, అవిం చ=గొఱ్ఱెను, ప్రస్థావత్=ప్రథవాహనమ్=ప్రయాణ సమర్థమైన రథమును వహించుటకు యోగ్యమైన అశ్వాదికమును, (ప్రాప్నోతి=పొందుచున్నాఁడు.)

తాత్పర్యము: నాఁగలి పెద్ద మట్టిగడ్డలు వచ్చునట్లుగా భూమిని దున్నుఁగాక. నాఁగలి వజ్రమువలె తీక్ష్ణమైనది. అతితీక్ష్ణమగుటచే భూమిని భేదించుటవలన కర్షకులు అనాయాసముగ ఉపయోగించుటకు శక్యమైనది. ఇది మంచిదని

కర్షకులు, అనాయాసముగ ఉపయోగించుటకు శక్య మైనది. ఇది మంచిదని కర్షకులచే భావించబడినది. భూమి నిమ్నోన్నత మగుటచే కుంఠపడిన గమనవిశేషము కలది. ఈ దున్నుటచే ఫలాధిక్యము కలుగఁగా యజమానుఁడు ప్రథమ వయస్సులో నున్నదియు, పుష్టి కలదియునైన గోవును, అవిని, ప్రయాణ సమర్థ మైన రథమును వహించుటకు సమర్థమైన అశ్వాదికమును పొందుచున్నాఁడు. (ఈ 16, 17 ఋక్కులను పఠించుచు నాఁగలితో భూమిని దున్నవలెను. ఇది ప్రథమ ఋక్కు.)

18. అర్థము: నః=మాకు, శునమ్=సుఖముగా, ఫాలాః=నాఁగలియొక్క ముఖభాగములు, భూమిమ్=భూమిని, వితుదన్తు=విశేషముగ దున్నుఁగాక. కీనాశాః=కర్షకులు, వాహాన్=ఎద్దులను, శునమ్=సుఖముగా, అభియన్తు=అంతటను ప్రేరణ చేయుచున్నవారై పోవుదురు గాక. వర్జన్యః=మేఘము, శునమ్=సుఖముగా, మధునా (యుక్తైః)=మధుర రసముతో కూడిన, పయోభిః=ఉదకములతో, (వృష్టిమ్=వర్షమును, ఉత్సృజతు=విడుచుఁగాక. హే శునాసీరాః!=ఓ వాయ్వాదిత్యులారా!, యువామ్=మీరు,) శునమ్=సుఖమును, అస్మాసు=మాయందు, ధత్తమ్=స్థాపించుఁడు.)

తాత్పర్యము: నాఁగలియొక్క ముఖభాగములు మాకు సుఖము కలుగునట్లుగా భూమిని విశేషముగ దున్నుఁగాక. కర్షకులు ఎద్దులను సుఖముగా అంతటను ప్రేరణ చేయుచు పోవుదురు గాక. మేఘము సుఖకరముగ మధుర రసోపేతములైన ఉదకములను వర్షించుఁగాక. ఓ వాయ్వాదిత్యులారా! మీరు మాయందు సుఖమును స్థాపించుఁడు. (వినియోగము పూర్వోక్తము. ఇది ద్వితీయ ఋక్కు.)

19. అర్థము: హే కామదుఘే!=కోరఁబడిన భోగములను సంపాదించునట్టి ఓ లాంగలపద్ధతీ!, మిత్రాయ=సూర్యునికొఱకు, వరుణాయ=వరుణునికొఱకు, ఇన్ద్రాయ=ఇంద్రునికొఱకు, అగ్నయే=అగ్నికొఱకు, పూష్ణే=పూషదేవతకొఱకు, ఓషధీభ్యః=ఓషధులకొఱకు, ప్రజాభ్యః చ=ప్రజలకొఱకును, కామమ్=భోగమును, దుహ్వ=సంపాదించుము. లాంగలపద్ధతి=నాఁగటిచాలు.

తాత్పర్యము: ఓ లాంగలపద్ధతీ! నీవు మిత్రాది దేవతలకు, ఓషధులకు, ప్రజలకును భోగమును సంపాదించుము. (ఈ మంత్రమును పఠించుచు కర్షకులు నాఁగలితో దున్నునప్పుడు ప్రదక్షిణముగ తిరుగుచు మూఁడేసి నాఁగటిచాలులు కలయునట్లుగా దున్నవట్లు చేయవలెను. దున్నునపుడు చేయవలసిన విశేషము ఇచట చెప్పఁబడినది.)

20. అర్థము: సీతా=నాఁగటిచాలు, మధునా=మధురమైన, ఘృతేన=నేతిచే, సమక్తా=బాగుగ ఆర్ద్రముగ చేయఁబడినదియై, విశ్వైః దేవైః=సర్వదేవతలచేత, మరుద్భిః=మరుద్గణములచేతను, అనుమతా=సమీచీనమైనదిగా అంగీకరించఁబడినది. (సా=ఆ నాఁగటిచాలు, పునః=మఱల,) ఊర్జస్వతీ=రసవంతమును, పయసా=జలముచే, పిన్వమానా=తడుపఁబడినదియై, వర్తతే=ఉంటున్నది. హే సీతే!=ఓ లాంగలపద్ధతీ!, పయసా=జలముచే, పిన్వమానా=తడుపఁబడిన, త్వమ్=నీవు, అస్మాన్=మమ్ముఁగూర్చి, అఘ్న్యావృత్వ్యా=అంతటను ఆవృత్తమగుము.

తాత్పర్యము: ఈ నాఁగటిచాలు మధురమైన నేతిచే ఆర్ద్రముగ చేయఁబడినది. కనుకనే సర్వదేవతలచేత, మరుద్గణములచేతను సమీచీన మైనదని అంగీకరించఁబడినది. ఆ నాఁగటిచాలు మఱల నీటిచే తడువఁబడినదియు రసవంతమునైయుంటున్నది. ఓ లాంగలపద్ధతీ! జలముచే తడుపఁబడిన నీవు మమ్ముఁగూర్చి అంతట నావృత్తమగుము. (ఈ మంత్రమును చదువుచు నాఁగటిచాలులయొక్క లోపలిభాగములను స్పృశించవలెను.)

పంచమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే ద్వితీయప్రపాఠకే షష్ఠోఽనువాకః।

మూలము: [1]యా జాతా ఓషధయో దేవేభ్య స్త్రియుగం పురా। మన్దామి బభ్రూణా మహగ్ం శతం ధామాని సప్త చ। [2]శతం వో అమ్బ ధామాని సహస్రముత వో రుహః। అధా శతక్రత్వో యూయమిమం మే అగదం కృత। [3]పుష్పావతీః ప్రసూవతీః ఫలినీ రఫలా ఉత। అశ్వా ఇవ సజిత్వరీర్వీరుధః పారయిష్ణవః। [4]ఓషధీరితి మాతరస్తద్వో దేవీరుప బ్రువే। రపాగ్ంసి విఘ్నతీరిత రపః (ఇ)చాతయమానాః। [5]అశ్వత్థే వో నిషదనం పర్ణే వో వసతిః కృతా। గోభాజ ఇత్కిలాసథ యత్సనవథ పూరుషమ్। [6]యదహం వాజయన్నిమా ఓషధీర్హస్త ఆదధే। ఆత్మా యక్ష్మస్య నశ్యతి పురా జీవగృభో యథా। [7]యదోషధయః సంగచ్ఛన్తే రాజానః సమితావివ। విప్రః స ఉచ్యతే భిషగ్రక్షోహామీవచాతనః। [8]నిష్కృతిర్నామ వో మాతాఽథా యూయగ్ం స్థ సంకృతీః। సరాః పతత్రిణీః (అ)స్థన యదామయతి నిష్కృత। [9]అన్యా వో అన్యామవత్వన్యాఽన్యస్యా ఉపావత। తాః సర్వా ఓషధయః సంవిదానా ఇదం మే ప్రావతా వచః। [10]ఉచ్ఛిష్మా ఓషధీనాం గావో గోష్ఠాదివేరతే। ధనగ్ం సనిష్యన్తీనా మాత్మానం తవ పూరుష। [11]అతి విశ్వాః పరిష్ఠాస్తేన ఇవ వ్రజమక్రముః। ఓషధయః ప్రాచుచ్యవుర్యత్కిం చ తనువాగ్ం రపః। [12]యాః (ఇ)త ఆతస్థు రాత్మానం యా ఆవివిశుః పరుఃపరుః। తాస్తే యక్ష్మం వి బాధన్తాముగ్రో మధ్యమశీవ। [13]సాకం యక్ష్మ ప్ర పత శ్యేనేన కికిదీవినా। సాకం వాతస్య

ద్రాఙ్యా సాకం నశ్య నిహాకయా। [14]అశ్వాపతీగ్ం సోమవతీ మూర్జయన్తీ ముదోజసమ్। ఆ
విత్సి సర్వా ఓషధీరస్మా అరిష్టతాతయే। [15]యాః ఫలినీర్యా అఫలా అపుష్పా యాశ్చ పుష్పిణీః।
బృహస్పతి ప్రసూతాస్తా నో ముఞ్చన్త్వగ్ంహసః। [16]యాః (4)ఓషధయః సోమరాజ్ఞీః
ప్రవిష్టాః పృథివీమను। తాసాం త్వమస్యుత్తమా ప్ర ణో జీవాతవే సువ। [17]అవపతన్తీ రవదన్దివ
ఓషధయః పరి। యం జీవమశ్రవామహై న స రిష్యాతి పూరుషః। [18]యాశ్చేద ముపశృణ్వన్తి
యాశ్చ దూరం పరాగతాః। ఇహ సంగత్య తాః సర్వా అస్మై సం దత్త భేషజమ్। [19]మా
వో రిషత్ఖనితా యస్మై చాహం ఖనామి వః। ద్విపచ్చతుష్పదస్మాకగ్ం సర్వమస్త్వనాతురమ్।
[20]ఓషధయః సం వదన్తే సోమేన సహ రాజ్ఞా। యస్మై కరోతి బ్రాహ్మణ స్తగ్ం
రాజన్పారయామసి ॥ 3 ॥ (రపః పత్రిణీర్యా అగ్ంహసో యాః ఖనామి వోఽష్టాదశ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే ప్రథమప్రపాఠకే షష్ఠోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: పంచమానువాకమునందు అగ్నిక్షేత్ర కర్షణము అభిహిత మైనది. ఈ షష్ఠానువాకమునందు ఓషధివాపము (ఓషధులు నాటుట) చెప్పఁబడుచున్నది.

1. అర్థము: త్రియుగమ్=శరద్వసంతాది కాలత్రయము నుద్దేశించి, పురా=పూర్వము (సృష్ట్యాదియందు), దేవేభ్యః=దేవతల (సమీపము) నుండి, యాః ఓషధయః=ఏ ఓషధులు, జాతాః=పుట్టినవో, బభ్రూణామ్=ప్రాణులను భరింప సమర్థములైన (లేక-పరిపాకముచే పింగళవర్ణము కల) ఆ ఓషధులయొక్క, శతం ధామాని=శత సంఖ్యాకములైన జాతిభేదములను, సప్త చ=సప్తసంఖ్యాకములైన గ్రామ్యములు ఆరణ్యములునైన ధాన్య విశేషములను, (అవేక్ష్య=చూచి,) అహమ్=నేను, మన్దామి=సంతోషించుచున్నాను.

తాత్పర్యము: సృష్ట్యాదియందు మూఁడు కాలములందును దేవతల సమీపమునుండి పుట్టిన ఓషధులు శతసంఖ్యాకములైన జాతిభేదములను, ప్రత్యేకముగ ఆరణ్యములు గ్రామ్యములు అను భేదముచే సప్త సంఖ్యాకములైన ధాన్యభేదములను కలిగియున్నవి. ఆ ఓషధుల జాతిభేదములను ధాన్యభేదములను చూచి నేను సంతోషించుచున్నాను. (ఒకటవ ఋక్కునుండి పదునాల్గవ ఋక్కువఱకుఁ గల ఋక్కులను పఠించుచు పూర్వము దున్నఁబడియున్న అగ్ని క్షేత్రమునందు ఓషధులను విత్తవలెను. ఇది ప్రథమ ఋక్కు.)

2. అర్థము: హే అమ్బ!=మాతృస్థానీయములైన ఓ ఓషధులారా!, వః=మీయొక్క, ధామాని=జాతిభేదములు, లేక=క్షేత్రములు, శతమ్=శత సంఖ్యాకములు, (సన్తి=కలవు.) ఉత=మఱియు, వః=మీయొక్క, రుహఃఁ=అంకురములు, సహస్రమ్=సహస్ర సంఖ్యాకములు, (సన్తి=కలవు.) ఇచట శత సహస్ర శబ్దములచే అపరిమితత్వము ఉపలక్షింపఁబడుచున్నది. అథ=ఈ విధముగ బహుభేదములు కలిగియుండఁగా, శతక్రత్వఃఁ=(శతసంఖ్యాకములుగ క్రతువులను నిష్పన్నము చేయుచున్న) శత సంఖ్యాక క్రతువులు కల, యూయమ్=మీరు, మే=నాకు సంబంధించిన, ఇమమ్=ఈ యజమానుని, అగదమ్=క్షుత్పిపాసాది రోగరహితునిగ, కృత(కురుత)=చేయుఁడు.

తాత్పర్యము: మాతృస్థానీయులైన ఓషధులారా! మీయొక్క జాతిభేదములు లేదా క్షేత్రములు, మఱియు అంకురములు అపరిమితములు. ఈ విధముగ బహుభేదము లుండఁగా, క్రతువులు శతసంఖ్యాకములుగ మీచే నిష్పన్నము లగుచున్నవి. అటువంటి మీరు నా యీ యజమానుని క్షుత్పిపాసాది రోగములు లేనివానినిగ చేయుఁడు. (వినియోగము పూర్వోక్తము. ఇది ద్వితీయ ఋక్కు.)

3. అర్థము: (కాశ్చిత్ ఓషధయఃఁ=కొన్ని ఓషధులు,) పుష్పావతీఃఁ=పుష్పములు మాత్రము కలిగియుండునవి. (కాశ్చిత్=కొన్ని ఓషధులు,) ప్రసూవతీఃఁ=ప్రథమమున పుష్పములు కలిగి పిమ్మట ఫలము కలుగువఱకు ఉండునవి. (కాశ్చిత్,) ఫలినీఃఁ=పుష్పము లేకుండ కేవలము ఫలముతో కూడియుండునవి. ఉత=మఱియు, (కాశ్చిత్,) అఫలాఃఁ=ఫలము, తద్ధేతువైన పుష్పమును లేనివై యుండునవి. (కాశ్చిత్,) వీరుధఃఁ=లతా రూపములైన ఓషధులు, పారయిష్ణవఃఁ=ఫలపాక పర్యంతము గాక, బహుసంవత్సరావసానము శీలముగా కలవి. (ఇవి నాగవల్లీ ప్రభృతులు.) అశ్వాఃఁ ఇవ=అశ్వములవలె, సజిత్వరీఃఁ=ఫలపర్యంత లక్షణమైన జయశీలము కలవి. అశ్వములు యుద్ధమునందు గుంపులుగా ఏర్పడి శీఘ్రముగ పోయి జయమును సంపాదించునవి. ఈ సమస్తములైన ఓషధులు కూడ ఇటువంటివియే.

తాత్పర్యము: ఇచట ఓషధులు నానావిధ లక్షణములచేత ప్రశంసించఁబడినవి. తాత్పర్యము అర్థమునందే వివరించఁబడినది. (వినియోగము పూర్వోక్తము. ఇది తృతీయ ఋక్కు.)

4. అర్థము: హే మాతరఃఁ దేవీఃఁ!=మాతృసమానలైన ఓ ఓషధి దేవతలారా!, యూయమ్=మీరు, ఓషధీరితి=ఓషధులగుటవలన, వఃఁ=మిమ్ము, ఉపబ్రువే=ప్రార్థించుచున్నాను. రపాంసి=పాపములను, విష్ణుతీఃఁ=నశింపఁజేయుచున్నవారును, రవఃఁ=పాపఫలమైన దుఃఖమును కూడ, చాతయమానాఃఁ=నశింపఁజేయుచున్నవారు నగుచు, ఇత=పొందుఁడు.

తాత్పర్యము: తల్లులవంటి ఓషధి దేవతలారా! మీరు ఓషధులగుటవలన అనఁగా ఫలపాకము మీయందు స్థాపించఁబడుచున్నందువలన మిమ్ము ప్రార్థించుచున్నాను. పాపములను, పాప ఫలమైన దుఃఖమును కూడ నశింపఁజేయుచున్నవారగుము పొందుఁడు. (వినియోగము పూర్వోక్తము. ఇది చతుర్థ ఋక్కు. ఓషఃఁ=దాహఃఁ (ఫలపాకఃఁ), ధీయతే=స్థాప్యతే, యాను తాఃఁ, 'ఓషధయఃఁ' అని వ్యుత్పత్తి.)

5. అర్థము: హే ఓషధి దేవతాః!=ఓ ఓషధి దేవతలారా! వః=మీకు, అశ్వత్థే=రావిచెట్టునందు, నిషదనమ్=స్థానము, కృతమ్=చేయఁబడినది. పర్ణే=మోదుగు చెట్టునందు, వసతిః=నివాస కారణమైన గృహము, వః=మీకు, కృతా=చేయఁబడినది. గోభాజః ఇత్=భూమిని పొందియుండువారే అయి, అసథ కిల=ఉంటున్నారని ప్రసిద్ధి. యత్=ఏ కారణమువలన, పూరుషమ్=మనుష్యుని, సనవథ=అన్నదానముచేత పోషించుచున్నారో, తత్=ఆ కారణమువలన, ఏతత్=ఈ స్థావర రూపమున అవస్థానము.

తాత్పర్యము: ఓ ఓషధి దేవతలారా! మీకు రావిచెట్టునందు, మోదుగుచెట్టునందును నివాసము చేయఁబడినది. (ఓషధి దేవత అధిష్ఠించి యుండుటచేతనే లోకమునందు అశ్వత్థవృక్షము ప్రదక్షిణ నమస్కారాదులచే పూజింపఁబడుచున్నది. మోదుగుచెట్టు ఇధ్మాది రూపమున కర్మసాధన మైనది.) ఇటువంటివారైనను మీరు భూమిని పొందినవారే అయి ఉంటున్నారని అనఁగా-స్థావర రూపమున ఉంటున్నారని లోకమునందు ప్రసిద్ధి. మీరు మానవుని అన్నదానముచే పోషించుచున్నారు. కనుక మీకు ఈ స్థావర రూపమున అవస్థానము. (వినియోగము పూర్వోక్తము. ఇది పంచమ ఋక్కు.)

6. అర్థము: యత్=ఎప్పుడు, అహమ్=నేను, వాజయన్=అన్నమును కోరుచు, ఇమాః=ఈ ఓషధులను, హస్తే=హస్తమునందు, ఆదధే=ఉంచుకొనుచున్నానో, (తదానీమేవ=అప్పుడే), యక్ష్మస్య=క్షుధాది రోగముయొక్క, ఆత్మా=స్వరూపము, పురా=భోజనమునకు పూర్వమే, జీవగృభః యథా=చెవుల పిల్లి వలె, నశ్యతి=నష్టసదృశ మగుచున్నది.

తాత్పర్యము: నేను అన్నమును తినఁబోవుచు చేతిలో ఈ ఓషధుల నుంచుకొనఁగానే ఆఁకలి మొదలగునదైన రోగము యొక్క స్వరూపము భోజనమునకు పూర్వమే నష్టప్రాయ మైనది. ఎట్లనఁగా-లోకమునందు జాలరులు చెవులపిల్లి మొదలగు జంతువులను పట్టుకొనఁబోవునప్పుడు చెవులపిల్లి తనను పట్టుకొనుటకు పూర్వమే భయపడి చెవులతో నేత్రములను కప్పుకొని నేలను అంటుకొని చనిపోయినదివలె నుండును. ఇచట క్షుధాది రోగ స్వరూపము కూడ చేతిలోని ఓషధులను చూడఁగానే భోజనమునకు పూర్వమే నష్టప్రాయ మగునని భావము. (వినియోగము పూర్వోక్తము. ఇది షష్ఠ ఋక్కు.)

7. అర్థము: రాజానః=రాజులు, సమితౌ ఇవ=సమితియందువలె, ఓషధయః=ఓషధులు, యత్ సంగచ్ఛన్తే=ఫలము నొసఁగుటకై క్షేత్రసంగతము లైనచో, విప్రః=మేధావియైన, యః=ఏ పురుషుఁడు, రక్షోహా=రాక్షసోపద్రవ రూప రోగమును నశింపఁజేయువాఁడును, అమీవచాతనః=రోగములను నశింపఁజేయువాఁడు నగునో, సః=అతఁడు, భిషక్=చికిత్సకుఁడుగా, ఉచ్యతే=చెప్పఁబడుచున్నాఁడు.

తాత్పర్యము: యుద్ధమునందు శత్రుసేనను జయించుటకు పరస్పరము అనుకూలులై రాజులు సమితియందు కలిసికొను విధముగ ఓషధు లన్నియు ఫలము నొసఁగుటకై ఎప్పుడు క్షేత్రమునందు కలిసికొనునో, అప్పుడు క్షేత్ర సంగతములైన ఓషధులు పరిపక్వములు కాఁగా రసవీర్య భావనాభిజ్ఞుఁడైన మేధావి పక్వములైన ఈ ఓషధులచే రక్షోనాశకమైన పురోడాశమును చేసి రాక్షసోపద్రవరూప రోగమును, ఓషధిజన్య పథ్యాదులచే రోగములను నశింపఁజేయును. అట్టివాఁడు 'భిషక్' అని చెప్పఁబడుచున్నాఁడు. (వినియోగము పూర్వోక్తము. ఇది సప్తమ ఋక్కు.)

8. అర్థము: హే ఓషధయః!=ఓ ఓషధులారా!, వః=మీకు, నిష్కృతిః నామ=క్షుధాది వినాశనమే, మాతా=తల్లివలె ఉత్పత్తి నిమిత్తము. అథ=అందువలన, యూయమ్=మీరు, సంకృతీః=బాగుగ స్వకార్యమునందు సమర్థములు, స్థ=కండు. సరాః=క్షుధాదులను తొలఁగించుచున్నవారును, పత్రిణీః=పత్రమునుండి ప్రత్యాగమనమ్ముతో కూడినవారును, స్థన=కండు. యత్=ఏ క్షుధాదికము, ఆమయతి=రోగమువలె బాధించు చున్నదో, తత్=దానిని, నిష్కృత=నశింపఁజేయుఁడు. పత్రము=ఆకు. క్షుత్=ఆఁకలి.

తాత్పర్యము: ఓషధులారా! తల్లివలె ఉత్పత్తి నిమిత్తమైన క్షుధాదికమును నివారింపఁజేయుటకే మీయొక్క ఉత్పత్తి. అందువలన మీరు స్వకార్యమునందు బాగుగ సమర్థములు కండు. క్షుధాదికమును తొలఁగించుచున్న వారును, పత్రమునుండి ప్రత్యాగమనముతో కూడినవారును అగుఁడు. రోగమువలె బాధించునట్టి క్షుధాది కమును నశింపఁజేయుఁడు. (వినియోగము పూర్వోక్తము. ఇది అష్టమ ఋక్కు.)

9. అర్థము: హే ఓషధయః!=ఓ ఓషధులారా!, వః=మీలో, అన్యా=ఒకానొక ఓషధివ్యక్తి, అన్యామ్=ఇతరమైన ఓషధి వ్యక్తిని, అవతు=రక్షించుఁగాక. అన్యా=రక్షించఁబడిన ఆ ఇతర ఓషధివ్యక్తి, అన్యస్యాః ఉపావత=రక్షిం చిన ఆ ఓషధి సమీపమును చేరి దానిని రక్షించుఁగాక. (ఇచట పరస్పర రక్షకత్వము ఉచిత మైనది.) తాః సర్వాః ఓషధయః!=అటువంటి ఓ సర్వోషధులారా!, సంవిదానాః=పరస్పరము ఐకమత్యమును పొందిన వా రై, మే=నాయొక్క, ఇదం వచః=ప్రార్థనారూప వాక్యమును, ప్రావత(త)=ప్రకర్షగా రక్షించుఁడు.

తాత్పర్యము: ఓ ఓషధులారా! మీలో ఒక ఓషధివ్యక్తి మఱియొక ఓషధివ్యక్తిని రక్షించుఁగాక. ఆ విధముగనే ఆ రక్షిం చఁబడిన ఓషధివ్యక్తి రక్షించిన ఓషధివ్యక్తి సమీపమునకు వచ్చి ఆ రక్షించిన ఓషధివ్యక్తిని రక్షించుఁగాక. సామూహికముగ చేయుటవలన పరస్పర రక్షకత్వము ఉచితమే. అటువంటి ఓ సర్వోషధులారా! మీరు పరస్పరము ఐకమత్యమును పొందినవారై నా యీ ప్రార్థనను బాగుగ రక్షించుఁడు. (వినియోగము పూర్వోక్తము. ఇది నవమ ఋక్కు.)

10. అర్థము: హే పూరుషః!=ఓ యజమానుఁడా!, తవ=నీయొక్క, ఆత్మానమ్=శరీరమును, సనిష్యన్తీనామ్=ధనమును వలె ఇచ్చుటకు కోరుచున్నట్టి, ఓషధీనామ్=ఓషధులయొక్క, శుష్మాః=తదుపభోగ జన్యములైన బలవిశేష ములు, గావః=గోవులు, గోష్ఠాదివ=గోవుల నివాస స్థానమునుండివలె, ఉదీరతే=వెలుపలకు పోవుచున్నవి.)

తాత్పర్యము: ఓ యజమానుఁడా! గోవులు తమ నివాస స్థానమునుండి అరణ్యప్రదేశమునకు ప్రోవువిధముగ ఓషధుల ననుభ వించుటవలన కలిగిన బలవిశేషములు వెలుపలకు పోవుచున్నవి. ఆ ఓషధులు నీయొక్క శరీరాకారముగ పరిణతిని చెందినవై నీ శరీరమును ధనమునువలె ఇచ్చుటను కోరునట్టివి. (వినియోగము పూర్వోక్తము. ఇది దశమ ఋక్కు.)

11. అర్థము: పరిష్టాః=శరీరము పైని ఉన్నవై ఉదర మధ్యమందు ప్రవేశించిన, విశ్వాః ఓషధయః=సమస్తములైన ఓషధులు, అతి=అజీర్ణాది దోషము నతిక్రమించి, స్తేనః=చోరుఁడు, వ్రజమివ=గోశాలనువలె, అక్రముః=దేహమునందు ఆక్రమించినవి. తనువామ్=శరీరముల సంబంధియైన, యత్ కిం చ రపః=జ్వర శిరోవ్యాధి గుల్మాతిసారాది రూపమైన పాపఫలము ఏది కలదో, తత్=ఆ సర్వ పాపఫలమును, ఓషధయః=ఓషధులు, ప్రాచుచ్యవుః=నశింపఁజేసినవి.

తాత్పర్యము: శరీరము పైని ఉండి పిమ్మట ఉదర మధ్యమున ప్రవేశించిన ఓషధులు గుప్త చోరుఁడు గోష్ఠమును రాత్రి కాలమున ప్రవేశించి గోవు నపహరించుటకై సావధానుఁడై గో శాలను వ్యాపించువిధముగ అజీర్ణాది దోష మును ఎంఫించి (పోఁగొట్టి) దేహమునం దంతటను వ్యాపించినవి. శరీరములకు సంబంధించిన జ్వర శిరో వ్యాధి గుల్మాతిసారాది రూప పాపఫలము ఏది కలదో, ఆ సమస్తమును ఓషధులు నశింపఁజేసినవి. (వినియోగము పూర్వోక్తము. ఇది ఏకాదశ ఋక్కు.)

12. అర్థము: (హే పురుషః!=ఓ యజమానుఁడా!,) తే=నీయొక్క, ఆత్మానమ్=శరీరమును; యాః=ఏ ఓషధులు, ఆతస్థుః=ఆక్రమించి ఉంటున్నవో, యాః=ఏ ఓషధులు, పరుఃపరుః=తత్తత్పర్వమును, ఆవివిశుః=ప్రవేశించి నవో, తాః=ఆ ఓషధులన్నియు, తే=నీయొక్క, యక్ష్మమ్=రోగమును, ఉగ్రః=మధ్యమశీరివ=ఉగ్రుఁడైన రాజువలె, విభాధన్తామ్=విశేషముగ నశింపఁజేయుఁగాక.

తాత్పర్యము: ఓ యజమానుఁడా! ఏ ఓషధులు నీ శరీరమునందు ప్రవేశించి ఉంటున్నవో, ఏ ఓషధులు రసరూపమున నీ శరీరముయొక్క ప్రతి పర్వమునందు ప్రవేశించినవో, ఆ ఓషధు లన్నియు ఉగ్రుఁడైన రాజువలె నీ రోగమును విశేషముగ నశింపఁజేయుఁగాక. ఇచట 'ఉగ్రః మధ్యమశీరివ' అనునది దృష్టాంతము. మధ్యమేన=స్వకీయ పరకీయ పక్షపాత రహితేన శాస్త్రీయమార్గేణ, శేతే=వర్తతే ఇతి, మధ్యమశీఃరాజా. రాజు 'ఆత్మీయుఁడు పరకీయుఁడు' అను పక్షపాతము లేకుండ దుష్టులను ఉగ్రుఁడై దండించు విధముగ ఓషధులు నీ రోగమును నశింపఁజేయుఁగాక అని భావము: (వినియోగము పూర్వోక్తము. ఇది ద్వాదశ ఋక్కు.)

13. అర్థము: హే యక్ష్మ!=ఓ రాజయక్ష్మాది రోగమా!, కికిదీవినా=శ్లేష్మజన్య రోగముతోను, శ్యేనేన=పిత్తజన్య రోగముతోను, సాకమ్=కూడ, ప్రపత=ప్రకర్షగ నష్ట మగుము. వాతస్య=వాతరోగముయొక్క, ధ్రజ్యా సాకమ్=వ్యాప్తితో కూడ, నశ్య=నష్ట మగుము. నిహాకయా=పీడావిశేషముతో కూడను, నశ్య=నష్ట మగుము.

తాత్పర్యము: ఓ రాజయక్ష్మాది రోగమా! పైని చెప్పఁబడిన రోగముతో కూడ నీవు సంపూర్ణముగ నశించుము. కికిదీవిః. శ్లేష్మావరుద్ధ కంఠజన్య ధ్వనికి కికిశబ్దము అనుకరణము. కికినా=ధ్వనివిశేషేణ, దీవ్యతి=వ్యవహరతీతి, కికిదీవిఃశ్లేష్మజన్య రోగవిశేషము. శ్యేనఃశ్యేనవత్ తీవ్రతరత్వాత్ పిత్తజన్యో రోగవిశేషః. ఒక బాధ కలిగినపుడు 'హా! కష్టమ్' అని చేయునట్టి శబ్దము 'నిహాక' యనఁబడును. (వినియోగము పూర్వోక్తము. ఇది త్రయోదశ ఋక్కు.)

4. అర్థము: అశ్వావతీమ్=అశ్వములు కల ఓషధిని, సోమవతీమ్=సోమయాగము కల ఓషధిని, ఊర్జయన్తీమ్=బలమును గాని, ప్రాణచేష్టను గాని చేయు ఓషధిని, ఉదోజసమ్=ఉత్కృష్టమైన అష్టమధాతు రూపమైన ఓజస్సు కల ఓషధిని, సర్వాః ఓషధీఃసర్వౌషధులను, (అహమ్=నేను), అస్మై అరిష్టతాతయే=ఈ యజమానునియొక్క హింసా రాహిత్యమునకై, అవిత్సి=పొందితిని.

తాత్పర్యము: ఒక ఓషధిజాతి అశ్వములు కలది. ఓషధి సమృద్ధి ఉండఁగా ధనమువలన అశ్వములు లభించునని యర్థము. ఒకానొక ఓషధిజాతి సోమయాగము కలది. ధాన్యసమృద్ధి యుండఁగా సోమయాగమును చేయుటకు సౌధ్య మగునని యర్థము. ఒక ఓషధిజాతి బలమును గాని, ప్రాణచేష్టను గాని చేయునది. మఱియొక ఓషధి జాతి వలన అష్టమ ధాతురూపమైన ఓజస్సు కలుగును. ఈ యజమానునకు హింస పోవుటకై నేను ఆ సమస్తములైన ఓషధిజాతి విశేషములను పొందియున్నాను. (వినియోగము పూర్వోక్తము. ఇది చతుర్దశ ఋక్కు.)

15. అర్థము: యాఃఏ ఓషధులు, ఫలినీఃఫలయుక్తములో, యాఃఏ ఓషధులు, అఫలాఃఫలరహితములో, యాఃఏ ఓషధులు, అపుష్పాఃపుష్పరహితములో, చమఱియు, యాఃఏ ఓషధులు, పుష్పిణీఃపుష్పయుక్తములో, తాఃఅవి, బృహస్పతి ప్రసూతాఃబృహస్పతిచే ప్రేరింపఁబడినవై, నఃమమ్ము, అంహసఃపాపమునుండి, ముఞ్చన్తువిడిపించుఁగాక.

తాత్పర్యము: ఓషధులు కొన్ని ఫలవంతములు, కొన్ని ఫలరహితములు, కొన్ని పుష్పరహితములు, కొన్ని పుష్పవంత ములుగాను ఉండును. ఆ ఓషధులన్నియు బృహస్పతియొక్క ప్రేరణ పొందినవై మమ్ము పాపమునుండి విడిపించుఁగాక. (మొదటి పదునాలుగు ఋక్కులు ఓషధివాపమునకై చెప్పఁబడినవి. ఆ విషయముననే ఇంకను ఆఱు ఋక్కులు చెప్పఁబడుచున్నవి. అనఁగా ఈ ఆఱు ఋక్కులను కూడ పఠించుచు పూర్వోక్త మైన అగ్నిక్షేత్రమునందు ఓషధులను విత్తవలెను. ఇది ప్రథమ ఋక్కు.)

16. అర్థము: సోమరాజ్ఞీ=సోమము రాజుగాఁ గల, యాఃఓషధయఃఏ ఓషధులు, పృథివీమను=పృథివి ననుసరించి, ప్రవిష్టాఃప్రవేశించినవో, హే ఓషధీ!=విత్తఁబడుచున్న ఓ ఓషధీ!, తాసామ్=ఆ ఓషధులలో, త్వమ్=నీవు, ఉత్తమా=శ్రేష్ఠము, అసి=అగుచున్నావు. (అతఃఈ కారణమువలన,) నఃమమ్ము, జీవాతవే=జీవనౌషధముకొఱకు, ప్రసువప్రకర్షగ ప్రేరణ చేయుము.

తాత్పర్యము: సోమము రాజుగాఁగల (ప్రధానముగాఁగల) ఓషధులు కొన్ని భూమియందు కలవు. ఇప్పుడు విత్తఁబడుచున్న ఓ ఓషధీ! ఆ ఓషధులలో నీవు ఉత్తమమైనదానవు. కనుక మమ్ము జీవనౌషధముకొఱకు ప్రేరణ చేయుము. (వినియోగము పూర్వోక్తము. ఇది ద్వితీయ ఋక్కు.)

17. అర్థము: యమ్=ఏ, జీవమ్=జీవుని (పురుషుని), అశ్నవామహైవ్యాపించి (పొంది) యున్నామో, సఃపూరుషఃఆ పురుషుఁడు, నరిష్యాతినశించఁడు. ఇతిఅని, దివఃపరిస్వర్గముయొక్క ఉపరితన ప్రదేశమునుండి, అవపతన్తీఃక్రింద భూమియందు పడుచున్న, ఓషధయఃఓషధి రూపములైన జలబిందువులు, అవదన్చెప్పినవి.

తాత్పర్యము: ద్యులోకమునుండి పడిన వర్షబిందువులు భూమియందు ఓషధులుగా పుట్టుచున్నవని, "యావన్తఃస్తోకా అవాపద్యన్త! తావతీ రోషధయోఽజాయన్త" అను అగ్నిహోత్ర బ్రాహ్మణమునందు చెప్పఁబడినది. "మేము ఏ పురుషుని పొంది యున్నామో, ఆ పురుషుఁడు నశించఁ" డని ద్యులోకముయొక్క ఉపరిభాగమునుండి క్రింద భూమియందు పడి ఓషధులుగా పుట్టిన ఆ జలబిందువులు చెప్పుచున్నవి. (వినియోగము పూర్వోక్తము. ఇది తృతీయ ఋక్కు.)

18. అర్థము: యాఃఏ ఓషధి దేవతలు, ఇదమ్=ఈ నా ప్రార్థనా రూపమైన వాక్యమును, ఉపశృణ్వన్తిసమీపమున వినుచున్నారో, యాశ్చఏ ఓషధి దేవతలు, దూరం పరాగతాఃదూరముగ పోయినవారై, (ఈషత్) శృణ్వన్తికొంచెము వినుచున్నారో, తాఃసర్వాఃఆ ఓషధి దేవత లందఱు, ఇహఈ కర్మయందు, సంగత్యకలసి, ఆస్మైఈ యజమానునికొఱకు, భేషజమ్=క్షుధాది రోగ చికిత్సను, సంధత్తబాగుగ చేయుదురుగాక.

తాత్పర్యము: దగ్గర ఉండి నా ప్రార్థనను వినుచున్న ఓషధి దేవతలును, దూరమున ఉండి కొంచెముగ నా ప్రార్థనను వినుచున్న ఓషధి దేవతలును ఈ కర్మయందు కలసినవారై ఈ యజమానునకు క్షుధాది రోగ చికిత్సను చేయుదురు గాక. (వినియోగము పూర్వోక్తము. ఇది చతుర్థ ఋక్కు.)

19. అర్థము: హే ఓషధయఃఓ ఓషధులారా!, వఃమిమ్ము, ఖనితాత్రవ్వినయతఁడు, మా రిషత్నశించకుండుఁగాక. అహం చనేనును, యస్మైఎవనికొఱకు, వఃమిమ్ము, ఖనామిత్రవ్వుచున్నానో, సోఽపిఅతఁడు కూడ, మా రిషత్నశించకుండుఁగాక. అస్మాకమ్=మా సంబంధియగు, ద్విపత్=మనుష్యుఁడు కాని, చతుష్పత్=పశువు కాని, సర్వమ్=సర్వ ప్రాణిజాతము, అనాతురమ్=రోగరహితము, అస్తుఅగుఁగాక.

తాత్పర్యము: ఓ ఓషధులారా! చికిత్సనిమిత్తము మీ మూలమును (వేరును) తీసికొనుటకై మిమ్ము త్రవ్వు నతఁడు నశించకుండుఁగాక. నేనును ఎవనియొక్క చికిత్సనిమిత్తము మిమ్ము త్రవ్వుచున్నానో, అతఁడు కూడ నశించకుండుఁగాక. వేయేలఃమాకు సంబంధించిన మనుష్యుఁడు కాని, పశువు కాని, సర్వ ప్రాణిజాతము నశించకుండుఁగాక. (వినియోగము పూర్వోక్తము. ఇది పంచమ ఋక్కు.)

20. అర్థము: యస్మైఏ రోగికొఱకు, బ్రాహ్మణఃబ్రాహ్మణుఁడు, కరోతిఅస్మదీయ మూలాదికముచే చికిత్సను చేయుచున్నాఁడో, హే రాజన్!ఓ సోమరాజా!, తమ్ఆతురుఁడైన అతనిని, (వయమ్మేము), పారయా

మసి=వ్యాధినుండి తరింపఁజేయుదుము, ఇతి=అని, ఓషధిదేవతలు, సోమేన రాజ్ఞా సహ=తమ సోమరాజుతో కూడ, సంవదన్తే=సంవాదమును చేయుచున్నారు.

తాత్పర్యము: ఓ సోమరాజా! ఏ రోగియొక్క వ్యాధిని పోఁగొట్టుటకై బ్రాహ్మణుఁడు మా పేళ్లు మొదలగువానితో చికిత్స చేయుచున్నాఁడో, ఆ రోగిని మేము ఆ వ్యాధినుండి తరింపఁజేయుదుమని, ఓషధి దేవతలు తమస్వామి యైన సోమరాజుతో సంవాదము చేయుచున్నారు. (వినియోగము పూర్వోక్తము. ఇది షష్ఠ ఋక్కు.)

షష్ఠానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే ద్వితీయప్రపాఠకే సప్తమోఽనువాకః।

మూలము: [1]మా నో హిగ్ంసిజ్జనితా యః పృథివ్యా యో వా దివగ్ం సత్యధర్మా జజాన। యశ్చాపశ్చన్ద్రా బృహతీ ర్జజాన కస్మై దేవాయ హవిషా విధేమ। [2]అభ్యవర్తస్వ పృథివి యజ్ఞేన పయసా సహ। వపాం తే అగ్నిరిషితోఽవ సర్పతు। [3]అగ్నే యత్తే శుక్రం యచ్చన్ద్రిం యత్పూతం యద్యజ్ఞియమ్। తద్దివేభ్యో భరామసి। [4]ఇషమూర్జ మహమిత ఆ (౧)దద ఋతస్య ధామ్నా అమృతస్య యోనేః। ఆ నో గోషు విశత్వోషధీషు జహామి సేదిమనిరా మమీవామ్। [5]అగ్నే తవ శ్రవో వయో మహి భ్రాజన్త్యర్చయో విభావసో। బృహద్భానో శవసా వాజముక్థ్యం దధాసి దాశుషే కవే। [6]ఇరజ్యన్నగ్నే ప్రథయస్వ జన్తుభిరస్మే రాయో అమర్త్య। స దర్శతస్య వపుషో వి రాజసి పృణక్షి సానసిగ్ం రయిమ్। [7]ఊర్జో నపాజ్జాతవేదః సుశస్తిభి ర్మన్దస్వ (౨) ధీతిభిర్హితః త్వే ఇషః సం దధు ర్భూరిరేతస శ్చిత్రోతయో వామజాతాః। [8]పావకవర్చాః శుక్రవర్చా అనూనవర్చా ఉదియర్షి భానునా। పుత్రః పితరా విచర న్నుపావస్యుభే పృణక్షి రోదసీ। [9]ఋతావానం మహిషం విశ్వచర్షణిమగ్నిగ్ం సుమ్నాయ దధిరే పురో జనాః। శ్రుత్కర్ణగ్ం సప్రథస్తమం త్వా గిరా దైవ్యం మానుషా యుగా। [10]నిష్కర్తార మధ్వరస్య ప్రచేతసం క్షయన్తగ్ం రాధసే మహే। రాతిం భృగూణా ముశిజం కవిక్రతుం పృణక్షి సానసిమ్ (౩) రయిమ్। [11]చిత్తిః స్థ పరిచిత్తి ఊర్ధ్వచిత్తిః శ్రయధ్వం తయా దేవతయాఽఙ్గిరస్వద్ధ్రువాః సీదత।

[12]ఆ ప్యాయస్వ సమేతు తే విశ్వతః సోమ వృష్ణియమ్। భవా వాజస్య సంగథే। [13]నం తే పయాగ్ంసి సము యన్తు వాజాః నం వృష్ణియాన్యభిమాతిషాహః। ఆప్యాయమానో అమృతాయ సోమ దివి శ్రవాగ్ంస్యుత్తమాని ధిష్వ ॥౪॥ (ఆ మప్దస్వ సానసిమేకాన్నచత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే ద్వితీయప్రపాఠకే సప్తమోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: షష్ఠానువాకమునందు ఓషధివాప మభిహిత మైనది. ఈ సప్తమానువాకమునందు లోష్ట క్షేపాదికము చెప్పఁబడుచున్నది. అహవనీయాగ్నిచయనమునకై భూమిని దున్నుటను గూర్చి పూర్వము చెప్పఁబడినది. దున్నినప్పుడు ఆ ఆహవనీయాగ్ని క్షేత్రమునుండి వెలుపల పడిన లోష్టము (మట్టిగడ్డ)లను మఱల ఆహవనీయాగ్నిక్షేత్రమునందు పడవేయవలెనని భావము. లోష్టక్షేపము=మట్టిగడ్డను ఉంచుట.

1. అర్థము: యఃఏ ప్రజాపతి, పృథివ్యాఃభూమికి, జనితాఉత్పాదకుఁడో, యఃవాఏ ప్రజాపతి అయితే, సత్యధర్మాణ(వ్యర్థముకాని) సత్యమైన ధారణశక్తి కలవాఁడగుచు, దివమ్దివిని, జజానపుట్టించెనో, చఇంకను, యఃఏ ప్రజాపతి, చన్ద్రాఃఆహ్లాదకరములును, బృహతీఃబహుళములునగు, అపఃఉదకములను, జజానపుట్టించెనో, (తాదృశఃఅటువంటి ప్రజాపతి,) నఃమమ్ము, మా హింసీత్హింసించవద్దు. కస్మై దేవాయఅటువంటి ప్రజాపతి దేవునికొఱకు, హవిషాహవిస్సుచేత, విధేమపరిచర్య చేయుదుము.

తాత్పర్యము: ప్రజాపతి సత్యధర్మాఁడగుచు పృథివిని, దివిని, ఆహ్లాదకరములును, బహుళములునైన ఉదకములను సృజించెను. అటువంటి ప్రజాపతి దేవుని హవిస్సుచే సేవింతుము. (ఇంతకు ముందు దున్నఁబడిన అగ్నిచయన క్షేత్రమునుండి వెలుపల పడిన మట్టిగడ్డలను ఈ నాలుగు ఋక్కులను పఠించుచు నాలుగు దిక్కులనుండి తీసి ఆ క్షేత్రములోపల పడవేయవలయును. ఇది ప్రథమ ఋక్కు.)

2. అర్థము: హే పృథివిఃఓ పృథివీ, యజ్ఞేనయజ్ఞముతోను, వయసా చతత్ఫలభూత వయస్సుతోను, సహకూడ, అభ్యావర్తస్వఅభిముఖముగ రమ్ము. ఇషితఃఇచ్ఛావంతుఁడైన, అగ్నిఃఅగ్ని, తేనీయొక్క, వపామ్వపా సదృశమైన ఈ ప్రదేశమును, అవనర్షతుపొందుఁగాక.

తాత్పర్యము: ఓ భూమీ! అనుష్ఠేయమైన యజ్ఞముతోను, తత్ఫలభూత వయస్సుతోను కూడ మా కభిముఖముగ రమ్ము. కోరిక కలిగియున్న ఈ యగ్ని వపాసదృశమైన నీ యీ ప్రదేశమును పొందుఁగాక. (వినియోగము పూర్వోక్తము. ఇది ద్వితీయ ఋక్కు.)

3. అర్థము: హే అగ్నేఃఓ అగ్నీ!, తేనీయొక్క, యత్ఏ యంగము, శుక్రమ్ధీప్తిమంతమో, యత్ఏ యంగము, చన్ద్రమ్ఆహ్లాదకరమో, యత్ఏ యంగము, పూతమ్శుద్ధ మైనదో, యత్ఏ యంగము, యజ్ఞియమ్యజ్ఞార్హమో, తత్ఆ సమస్తమైన లోష్టరూపాంగమును, దేవేభ్యఃదేవతలకొఱకు, భరామసిసంపాదించుచున్నాము.

తాత్పర్యము: ఓ యగ్నీ! లోష్టరూపమైన నీ సర్వ విధమైన అంగమును దేవతల నిమిత్తము సంపాదించుచున్నాము. నీ లోష్టరూపాంగము దీప్తి కలది. ఆహ్లాదకరము. శుద్ధ మైనది. యజ్ఞార్హమైనది. (వినియోగము పూర్వోక్తము. ఇది తృతీయ ఋక్కు.)

4. అర్థము: ఋతస్య=యజ్ఞమునకు, ధామ్నః=స్థానమైనదియు, అమృతస్య=అమృతమునకు, యోనేః=కారణమైనది యునగు, ఇతః=ఈ ప్రదేశమునుండి, ఇషమ్=అన్నరూపమును, ఊర్జమ్=రసరూపమునైన లోష్టమును (మట్టిగడ్డను), అహమ్=నేను, ఆదదే=స్వీకరించుచున్నాను. సః=ఆ లోష్టము, నః=మాయొక్క, గోషు=గోవులందును, ఓషధీషు=ఓషధులందును, ఆ విశతు=వచ్చి ప్రవేశించుఁగాక. అనిరామ్=అన్నరహితమును, అమీవామ్=రోగయుక్తమునైన, సేదిమ్=భూమిని, జహామి=పరిత్యజించుచున్నాను.

తాత్పర్యము: ఈ ప్రదేశము యజ్ఞమునకు స్థాన మైనది. అమృతమునకు కారణమైనది. అట్టి ఈ ప్రదేశమునుండి నేను లోష్టమును స్వీకరించుచున్నాను. ఈ లోష్టము మా గోవులందు ఓషధులందును ప్రవేశించుఁగాక. అన్న రహితమును రోగయుక్తమునైన భూమిని పరిత్యజించుచున్నాను. (వినియోగము పూర్వోక్తము. ఇది చతుర్థ ఋక్కు.)

5. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, తవ శ్రవః=నీకు సంబంధించినదిగా వినఁబడుచున్న, వయః=అన్నము, మహి=అధికము, అస్తి=కలదు. హే విభావసో!=దీప్తియే ధనముగాఁ గల ఓ యగ్నీ!, అర్చయః=నీ కాంతులు, ప్రభాన్తి=దీపించుచున్నవి. బృహద్భానో!=గొప్ప కాంతులు కల, హే కవే!=విద్వాంసుఁడవైన ఓ యగ్నీ!, దాశుషే=హవిస్సు నొసఁగునట్టి యజమానునికొఱకు, ఊర్జ్యమ్=శస్త్రాగ్నిదులతో కూడిన యజ్ఞమున కర్హమైన, వాజమ్=అన్నమును, శవసా=నీ బలముచేత, దధాసి=ధరించుచున్నావు.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీకు సంబంధించినదిగా వినఁబడుచున్న అన్నము చాల కలదు. నీ కాంతులు దీపించుచున్నవి. ఓ యగ్నీ! నీవు దీప్తియే ధనముగాఁ గలవాఁడవు. గొప్ప కాంతులు కలవాఁడవు. యజమానుని అభిప్రాయమును తెలిసినవాఁడవు. అటువంటి నీవు హవిస్సు నొసఁగు యజమానునికొఱకు శస్త్రాగ్నిదులతో కూడిన యజ్ఞమునకు అర్హమైన అన్నమును నీ బలముచే ధరించుచున్నావు. వీయతే=ప్రాణిభిః అశ్యతే ఇతి, వయః=అన్నము. ప్రాణులచే తినఁబడుచున్నది అను వ్యుత్పత్తిచే వయశ్శబ్దము అన్నవాచకము. (ఈ ఋక్కుతో కూడ ఆఱు ఋక్కులను పఠించుచు అగ్నిచయన క్షేత్రమునందు ఇసుకను చల్లవలెను. ఇది ప్రథమ ఋక్కు.)

6. అర్థము: హే అమర్త్య!=మరణ రహితుఁడవైన ఓ యగ్నీ!, జన్తుభిః=ప్రాణులచే, ఇజ్యన్=దీపించుచున్నవాఁడవగుచు, అస్మే=మాయందు, రాయః=ధనములను, ప్రథయస్వ=విస్తరింపఁజేయుము. సః=అటువంటి నీవు, దర్శతస్య=దర్శనీయమైన, వపుషః=చిత్యాగ్ని రూపమైన శరీరముయొక్క, (మధ్యే=మధ్యమందు,) విరాజసి=విశేషముగ దీపించుచున్నావు. సాసనిమ్=బహువిధ దానార్హమైన, రయిమ్=ధనమును, పృణక్షి=మాకొఱకు పూరించుము.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీవు మరణము లేనివాఁడవు. అటువంటి నీవు పురోడాశాది హవిస్సుల నొసఁగుచున్న ప్రాణులచే దీపించుచున్నవాఁడవగుచు మాయందు ధనములను విస్తరింపఁజేయుము. అటువంటి నీవు దర్శనీయమైన నీ చిత్యాగ్ని శరీర మధ్యమందు విశేషముగ దీపించుచున్నావు. చిత్యాగ్ని రూపమున విశేషముగ ప్రకాశించుచున్నావని భావము. బహువిధముగ దానము చేయుట కర్హమైన ధనమును మాకొఱకు పూరించుము. (వినియోగము పూర్వోక్తము. ఇది ద్వితీయ ఋక్కు.)

7. అర్థము: ఊర్జః నపాత్=అన్నమును నశింపఁజేయనివాఁడనైన, భో జాతవేదః!=ఓ అగ్నీ!, ధీతిభిః హితః=దీప్తులతో కూడినవాఁడ వగుచు, సుశస్తిభిః=శోభన స్తుతులచే, మన్దస్వ=సంతోషింపుము. చిత్రోతయః=విచిత్రములైన రక్షణములు కలవారును, వామజాతాః=సేవింపఁదగిన దేశమునందు (లేక, కులమునందు) పుట్టినవారునగు యజమానులు, భూరిరేతసః=గొప్ప సారము కల, ఇషః=అన్నరూపములైన ఆహుతులను, త్వే=నీయందు, సందధుః=బాగుగ సంపాదించిరి.

తాత్పర్యము: అన్నమునకు వినాశకారివి కానట్టి ఓ యగ్నీ! దీప్తులతో కూడినవాఁడ వగుచు నీవు శోభన స్తుతులచే సంతోషింపుము. నీవు యజమానులకు విచిత్రములైన రక్షణములను చేసినావు. ఆ యజమానులు యోగ్యమైన దేశమునందు కులమునందును పుట్టినవారు. అట్టి యజమానులు మంచి సారము కల అన్నరూపములైన ఆహుతులను నీయందు సంపాదించినారు (ఉంచినారు). (వినియోగము పూర్వోక్తము. ఇది తృతీయ ఋక్కు.)

8. అర్థము: హే అగ్నే!, పావకవర్చాః=శోధకమైన దీప్తి కలవాఁడవును, శుక్రవర్చాః=నిర్మల దీప్తి కలవాఁడవును, అనూనవర్చాః=సంపూర్ణదీప్తి కలవాఁడవునగు, (త్వమ్=నీవు), భానునా=కాంతిచే, ఉత్ ఇయర్షి=ఉత్కర్షను పొందుచున్నావు. పుత్రః=పుత్రుఁడు, పిత్రా=తండ్రినివలె, ఉభే రోదసీ=ద్యావాభూములను రెండింటిని, విచరన్=పరిచరించుచు, ఉపావసి=సమీపమునకు వచ్చి రక్షించుచున్నావు. పృణక్షి చ=ఆ ద్యావాభూముల సంపూర్తిని కూడ చేయుచున్నావు.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు శోధించునట్టి దీప్తి కలవాఁడవు. నిర్మలమైన దీప్తి కలవాఁడవు. సంపూర్ణమైన దీప్తి కలవాఁడవు. అటువంటి నీవు కాంతిచే ఉత్కర్షను పొందుచున్నావు. శాస్త్రీయ మార్గమున సుశిక్షితుఁడైన పుత్రుఁడు తండ్రికి సేవ చేయువిధముగ ఓ యగ్నీ! నీవు ద్యావాభూములను రెండింటిని పరిచరించుచు దగ్గఱకు వచ్చి రక్షించుచున్నావు. మఱియు ఆ ద్యావాభూములకు సంపూర్తిని కూడ చేయుచున్నావు. (వినియోగము పూర్వోక్తము. ఇది చతుర్థ ఋక్కు.)

9. అర్థము: మానుషాః జనాః=మానవ జాతియులైన ఋత్విగ్యజమానులు, పురః=పూర్వము, ఋతావానమ్=సత్యవంతుఁడవును, మహిషమ్=గొప్పవాఁడవును, విశ్వచర్షణిమ్=సర్వజనులు పరిచారకులుగాఁ గలవాఁడవును, శ్రుత్కర్ణమ్=వినునట్టి చెవులు కలవాఁడవును, (విజ్ఞాపన చేయఁబడిన విషయమును చెవితో విని వెంటనే సంపాదించువాఁడని అర్థము.) సప్రథస్తమమ్=కీర్తిమంతుఁడవు నగు, అగ్నిం త్వా=అగ్నివైన నిన్ను, దైవ్యమ్=దేవతలకొఱకు హితునిగా, యుగా గిరా=యోగ్యమైన స్తుతిరూప వాక్కుచేత, సుమ్నాయ=సుఖముకొఱకు, ఆత్ర=ఇచట, దధిరే=స్థాపించిరి.

తాత్పర్యము: ఓ యగ్నీ! ఋత్విగ్యజమానులు పూర్వకాలమున నిన్ను దేవతలకు హితునిగా యోగ్యమైన స్తుతిరూప వాక్కు చేత సుఖముకొఱకు ఇచట స్థాపించిరి. నీవు 'ఋతావానమ్' ఇత్యాది విశేషణ విశిష్టుఁడవు. (విశేషణార్థము అన్నియు అర్థమునందే వివరించఁబడినవి. వినియోగము పూర్వోక్తము. ఇది పంచమ ఋక్కు.)

10. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, త్వమ్=నీవు, అధ్వరస్య=యజ్ఞమునకు, నిష్కర్తారమ్=నిష్పాదకుఁడును, ప్రచేతసమ్=ప్రకృష్ట చిత్తముతో కూడినవాఁడును, మహి రాధసే=హవిర్లక్షణమైన గొప్ప అన్నముకొఱకు, క్షయన్తమ్=నివసించుచున్నవాఁడును (హవిస్సు సొసఁగుట కిచట నివసించుచున్నవాఁడును), రాతిమ్=దాతయు, భృగూణామ్=తపస్వంతులైన మహర్షులలో, ఊశిజమ్=కమనీయుఁడును (అత్యంత తపోయుక్తుఁడును), కవిక్రతుమ్=విద్వాంసులకువలె కర్మానుష్ఠానము కలవాఁడును (చేయవలసిన దంతయు తెలిసికొనియే అనుష్ఠించువాఁడును), సానసిమ్=దానశీలుఁడునగు యజమానుని, రయిమ్=ధనమును, పృణక్షి=పొందించుచున్నావు.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు 'నిష్కర్తారమ్' ఇత్యాది విశేషణ విశిష్టుడైన యజమానునకు ధనమును కలుగఁజేయుచున్నావు. (శేషము అర్థమునందే వివరించఁబడినది. వినియోగము పూర్వోక్తము. ఇది షష్ఠ ఋక్కు.)

11. అర్థము: హే శర్కరాః!=ఓ శర్కరలారా! యూయమ్=మీరు, చితః స్థ=భూమియందు చల్లఁబడినవారు కండు. పరిచితః స్థ=అంతటను చల్లఁబడినవారు కండు. ఊర్ధ్వచితః=ఉపరిభాగమున ప్రక్షిప్తములు కండు. శ్రయధ్వమ్=చిత్యగ్నిని సేవించుఁడు. తయా దేవతయా=మీలోఁగల ఆ శర్కర దేవతతో కూడ, యూయమ్=మీరు, ధ్రువాః=స్థిరము లగుచు, అఙ్గిరస్వత్=అంగిరసుల చయనమునందు స్థిరమై యున్నవిధమున, సీదత=ఇచట ఉండుఁడు. (శర్కర=గులకరాయి.)

తాత్పర్యము: ఓ శర్కరలారా! మీరు భూమియందు ప్రక్షిప్తములై యుండుఁడు. అంతటను ప్రక్షిప్తములై యుండుఁడు. భూమికి పైభాగమున ప్రక్షిప్తములై యుండుఁడు. అటువంటి మీరు ఈ చిత్యగ్నిని సేవించుఁడు. మీలో ఏ శర్కరకు ఏ దేవతయో, ఆ దేవతతో కూడ అంగిరసుల చయనమునందు స్థిరములై యున్నవిధమున స్థిరములై ఇచట ఉండుఁడు. (ఈ ఋక్కును పఠించుచు గులకఱాలను ఆహవనీయ చితికి ఆయతనముగ ఉంచవలెను.)

12. అర్థము: హే సోమ!=ఓ సోమమా!, త్వమ్=నీవు, ఆప్యాయస్వ=వృద్ధి నొందించుము. తే=నీయొక్క, వృష్ణియమ్=రేతస్సును, విశ్వతః=సమస్తమైన వృష్ణియమునుండి, సమేతు=బాగుగ పొందుఁగాక. వాజస్య=అన్నము యొక్క, సంగథే=సంగమనమునందు, భవా=నిమిత్త మగుము.

తాత్పర్యము: ఓ సోమమా! నీవు అంతటను వృద్ధి నొందించుము. నీ రేతస్సు సమస్తమైన ఆహారమునుండి బాగుగ పొందుఁగాక. అన్నముయొక్క సంగమనమునందు నీవు నిమిత్త మగుము. (ఈ మంత్రమును పఠించుచు ఇసుకను వ్యూహము చేయవలెను.)

13. అర్థము: హే సోమ!=ఓ సోమమా!, అభిమాతిషాహః=పాపమును తిరస్కరించునట్టియు, తే=నీయొక్క పయాంసి=క్షీరాదులు, సమయన్తు=సంప్రాప్తము లగుఁగాక. వాజాః=అన్నములు, సంయన్తు=సంప్రాప్తము లగుఁగాక. త్వమపి=నీవు కూడ, ఆప్యాయమానః=వృద్ధినొందుచున్నవాడవై, అమృతాయ=యజమానునియొక్క అమరత్వము (దేవతాత్వము) కొఱకు, దివి=ద్యులోకమునందు, శ్రవాంసి=వినుటకు ప్రియములైన, ఉత్తమాని=విచిత్రములైన అన్నములను, ధిష్వ=సంపాదించుము.

తాత్పర్యము: ఓ సోమమా! పాపమును తిరస్కరించునట్టి నీయొక్క క్షీరాదులు, అన్నములు, రేతస్సులును సంప్రాప్తము లగుఁగాక. క్షీరాది సమృద్ధి కలుగుచుండఁగా నీవు కూడ వృద్ధి నొందుచున్నవాడవై యజమానునకు దేవతాత్వము సిద్ధించుటకై ద్యులోకమునందు వినుటకు ప్రియములైన విచిత్రములైన అన్నములను సంపాదించుము. (చయనకర్త రాజు అయినచో ఈ త్రిష్టుప్ ఛందోయుక్తమైన ఋక్కును పఠించుచు ఇసుకను వ్యూహముగా చేయవలెను. వ్యూహము=ప్రోఁగు.)

సప్తమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే ద్వితీయప్రపాఠకే ఽష్టమోఽనువాకః।

మూలము: [1]అభ్యస్థాద్విశ్వాః పృతనా అరాతీ స్తదగ్నిరాహ తదు సోమ ఆహ। బృహస్పతిః సవితా తన్న ఆహ పూషా మాఽధాత్సుకృతస్య లోకే। [2]యదక్రన్దః ప్రథమం జాయమాన ఉద్యన్త్సముద్రాదుత వా పురీషాత్। శ్యేనస్య పక్షా హరిణస్య బాహూ ఉపస్తుతం జనిమ తత్తే అర్వన్। [3]అపాం పృష్ఠమసి యోనిరగ్నేः సముద్ర మభితः పిన్వమానమ్। వర్ధమానం మహః (౧)ఆ చ పుష్కరం దివో మాత్రయా వరిణా ప్రథస్వ। [4]బ్రహ్మ జజ్ఞానం ప్రథమం పురస్తాద్వి సీమతः సురుచో వేన ఆవः। స బుధ్నియా ఉపమా అస్య విష్ఠాः సతశ్చ యోని మసతశ్చ వివः। [5]హిరణ్యగర్భः సమవర్తతాగ్రే భూతస్య జాతः పతిరేక ఆసీత్। స దాధార పృథివీం ద్యాముతేమాం కస్మై దేవాయ హవిషా విధేమ। [6]ద్రప్సశ్చస్కన్ద పృథివీమను (అ)ద్యామిమం చ యోనిమను యశ్చ పూర్వः। తృతీయం యోనిమను సంచరన్తం ద్రప్సం జుహోమ్యను సప్త హోత్రాः। [7]నమో అస్తు సర్పేభ్యో యే కే చ పృథివీమను। యే అన్తరిక్షే యే దివి తేభ్యः సర్పేభ్యో నమः। [8]యేఽదో రోచనే దివో యే వా సూర్యస్య రశ్మిషు। యేషామప్సు సదः కృతం తేభ్యः సర్పేభ్యో నమः। [9]యా ఇషవో యాతుధానానాం యే వా వనస్పతీగ్ంరను। యే వాఽవటేషు శేరతే తేభ్యः సర్పేభ్యో నమः ॥౩॥ (మహోఽను యాతుధానానా మేకాదశ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే ద్వితీయప్రపాఠకే ఽష్టమోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: సప్తమానువాకమునందు లోష్ట సమసనాదికము అభిహిత మైనది. ఈ అష్టమానువాకమునందు రుక్మాద్యుపధానము చెప్పవలసి యున్నది. ప్రథమమున ఇచట అశ్వాక్రమణము చెప్పఁబడుచున్నది. ప్రథమమున ఇచట అశ్వాక్రమణము చెప్పఁబడుచున్నది.

1. అర్థము: (అయమ్ అశ్వఃఈ అశ్వము), విశ్వాఃపృతనాఃసమస్తములైన ప్రతిపక్ష సేనలను, అరాతీఃఈయఁదగినదానిని ఈయనివారిని, అభ్యస్థాత్పాదముచే అభిక్రమించి ఉండుఁగాక. తత్ఆ అభిక్రమణమును, అగ్నిఃఅగ్ని, ఆహఅనుమోదించుఁగాక. తత్ఆ అభిక్రమణమును, సోమఃఉసోముఁడు కూడ, ఆహఅనుమోదించుఁగాక. బృహస్పతిఃబృహస్పతి, మేనాకొఱకు, తత్ఆ అభిక్రమణమును, ఆహఅనుమోదించుఁగాక. సవితాసవితృ దేవుఁడు, తత్, ఆహ. పూషాపూషదేవుఁడు, సుకృతస్య లోకేపుణ్యమునకు ఫలమైన స్వర్గలోకమునందు, మానన్ను, అధాత్స్థాపించుఁగాక.

తాత్పర్యము: దాతవ్యమైన ధనాదికమును దానము చేయనివారు అరాతులు. ఈ గుఱ్ఱము శత్రుసేనలను అరాతులను పాదముచే అణఁచి ఉండుఁగాక. ఈ అభిక్రమణమును నాకొఱకు అగ్ని, సోమ బృహస్పత్యాది దేవతలు ఆమోదింతురు గాక. పూషదేవుఁడు పుణ్యఫలమైన స్వర్గలోకమునందు నన్ను స్థాపించుఁగాక. (ఈ మంత్రమును పఠించుచు అశ్వముయొక్క దక్షిణ పాదముచే దర్భస్తంబమును త్రొక్కించవలెను.)

2. అర్థము: హే అర్వన్ఓ అశ్వమా!, యత్ఏ కారణమువలన, సముద్రాత్సముద్రమునుండి, ఉద్యన్పుట్టుచు, వాలేదా, పురీషాత్పుంస్త్వశక్తి కల అశ్వమునుండి కాని, జాయమానఃఏవపుట్టుచున్నదానవే అగుచు (పుట్టుచునే), ప్రథమమ్ప్రథమమున, అక్రన్దఃశబ్దమును చేసితివో, తత్ఆ కారణమువలన, తే జనిమనీ జన్మము, శ్యేనస్యడేఁగయొక్క, పక్షాఱెక్కలవలె, హరిణస్యలేడియొక్క, బాహూపాదములవలె, ఉపస్తుతమ్స్తుతించఁబడినది.

తాత్పర్యము: ఓ అశ్వమా! నీవు సముద్రోవలక్షితమైన ఉదకమునుండి పుట్టినావని "అప్సు యోనిర్వా అశ్వఃఁ" అను శ్రుతి చెప్పుచున్నది. లేదా, పుంస్త్వశక్తి కలిగిన అశ్వమునుండి పుట్టినావు. అటువంటి నీవు ఆ విధముగ పుట్టుచునే "అహో! నేను అగ్న్యాదులకు కారణ మగుచున్నాను" అని గొప్ప శబ్దము చేసినావు కనుక, శీఘ్రోత్పతన హేతువు లగుటచే డేఁగయొక్క ఱెక్కలు అందఱచే స్తుతింపఁబడుచున్నవిధముగను, శీఘ్రగమన హేతువు లగుటచే లేడియొక్క పాదములు అందఱచే స్తుతింపఁబడుచున్నవిధముగను నీ జన్మము అందఱచే స్తుతింపఁబడుచున్నది. (అశ్వమును ప్రదక్షిణము చేయించి మఱల దాని కుడి పాదముచే దర్భస్తంబమును త్రొక్కించవలెను.)

3. అర్థము: (హే పుష్కరపర్ణఃఓ పుష్కరపర్ణమా!, త్వమ్నీవు), అపామ్ఉదకములయొక్క, పృష్ఠమ్పృష్ఠమువలె ఉపరిభాగమున ఉన్నదానవు, అసిఅగుచున్నావు. అగ్నేఃఅగ్నికి, యోనిఃకారణము, అసిఅగుచున్నావు. సముద్రమ్ అభితఃసముద్రమువంటి తటాక జలమున కంతటను, ప్రీన్వమానమ్ప్రీతికరమును, వర్ధమానమ్ప్రతిదినము వృద్ధియుక్తమును, మహఃపూజనీయమును, పుష్కరమ్పుష్టికరమునగు, త్వమ్నీవు, మాత్రయాపరిమాణముచే, దివఃవరిణాఆకాశముకంటెను అధిక్యముచే, ఆప్రథస్వఅంతటను విస్తృత మగుము. పుష్కరపర్ణముతామరాకు.

తాత్పర్యము: ఓ పుష్కరపర్ణమా! నీవు ఉదకములయొక్క పృష్ఠమువలె ఉపరిభాగమున ఉంటున్నావు. సముద్రము వంటి తటాకజలమునకు ప్రీతికరమైనదానవు. "త్వామగ్నే పుష్కరాదధ్యథర్వా నిరమన్థత" అను మంత్రము అగ్ని పుష్కరపర్ణము పైని మథించఁబడినట్లు చెప్పుచున్నది. కావున నీవు అగ్నికి యోనివి. ఉదకము

లందు పుట్టి ప్రతిదినము వృద్ధి నొందుచున్నదానవు. తామరాకుపైని ఉదకము తామరాకునకు అంటుకొనదు. కనుక నిర్లిప్తముగా నుండుటచే పూజింపఁదగినదానవు. అగ్నిని పుట్టించుట మూలమున పుష్టిని చేయు దానవు. పరిమాణమున ఆకాశముకంటెను అధికముగ అంతటను విస్తరించుము. (ఈ మంత్రమును పఠించుచు అశ్వపాదమునందు పుష్కరపర్ణమును ఉత్తానముగా నుంచవలెను.)

4. అర్థము: ప్రథమమ్=ఆదియందు, జజ్ఞానమ్=పుట్టిన, ఇదమ్=ఈ రుక్మస్వరూపము, బ్రహ్మ=మిక్కిలి మహనీయమైనది. పురస్తాత్=పూర్వ (తూర్పు)దిక్కునందు, అపస్థితః=ఉన్నటువంటి, వేనఃకమనీయుఁడైన సూర్యుఁడు, సీమతఃసర్వప్రదేశమునందు, రుచఃశోభన కిరణములను, వి ఆవఃవిశేషముగ ఆవరింపఁజేసెను. సఃఆ సూర్యుఁడు, అస్యఈ రుక్మమునకు, ఉపమాఃఉపమానములుగా, విష్ఠాఃవిశేషముగ ఉన్నటువంటి, బుధ్నియాఃపృథివీరూప మూలమునందుఁ గల పదార్థములను, సతఃవిద్యమానమైన ఘట పటాదికమునకు, యోనిమ్కారణమైన మృదాదికమును, అసతశ్చఅవిద్యమానమైన నరవిషాణాదికమునకును, యోనిమ్కారణమైన మనుష్య మూర్ధాదికమును, వివఃవివరింపఁజేసెను. (ప్రకాశింపఁజేసెను). అటువంటి సూర్యునితో సదృశమైన ఈ రుక్మము ప్రకాశించుచున్నదని భావము. రుక్మముబంగారము.

తాత్పర్యము: ఆదియందు పుట్టిన ఈ రుక్మము మహనీయమై సూర్యునితో సమానముగ ప్రకాశించుచున్నది. సూర్యుఁడు తూర్పుదిక్కున నుండి శోభనములైన తన కిరణములను సర్వ ప్రదేశమునందు ప్రసరింపఁజేసెను. ఈ రుక్మమునకు ఉపమానములుగా ఉన్న పదార్థములను కూడ ప్రకాశింపఁజేసెను. లోకమునందు 'సత్' అని, 'అసత్' అని పదార్థములు కలవు. ఘటపటాదులు సత్ పదార్థములు. నరవిషాణము (మనుష్యుని కొమ్ము) అసత్ పదార్థము. సత్ పదార్థమైన ఘట పటాదికమునకు మృదాదికము కారణము. అసత్ పదార్థమైన నరవిషాణాదికమునకు మనుష్య మూర్ధాదికము కారణము. కొమ్ము తలనుండి పుట్టును కనుక శిరస్సు కారణ మగుచున్నది. సూర్యుఁడు ఆ సత్పదార్థ కారణమైన మృదాదికమును, అసత్పదార్థ కారణమైన మనుష్యుని మూర్ధాదికమును ప్రకాశింపఁజేయుచున్నాఁడు. అట్టి సూర్యునితో సమానముగ ఈ రుక్మము ప్రకాశించుచున్నదని భావము. (ఈ మంత్రమును పఠించుచు పూర్వోక్తమైన తామరాకుపైని ఒత్తిడి లేకుండునట్లు బంగారము నుంచవలెను.)

5. అర్థము: హిరణ్యగర్భఃబ్రహ్మాండమునందు గర్భరూపమున ఉన్నటువంటి ప్రజాపతి, భూతస్యపుట్టిన ప్రాణిజాతము యొక్క, అగ్రేపుట్టుటకు పూర్వము, సమవర్తతఉండెను. సఃఅతఁడు, జాతఃసన్పుట్టినవాఁడగుచునే ఏకఃఒక్కఁడే, పతిఃపతిగా, ఆసీత్ఉండెను. సఃఅతఁడు, పృథివీమ్విస్తీర్ణమైన, ద్యామ్దివిని, ఉతమఱియు, ఇమామ్ఈ భూమిని, దాధారధరించెను. (తాదృశాయ=అటువంటి), కస్మై దేవాయప్రజాపతి దెవునికొఱకు, హవిషాహవిస్సుచే, విధేమపరిచర్య చేయుదుము.

తాత్పర్యము: హిరణ్య మనఁగా బ్రహ్మాండము. ఆ బ్రహ్మాండమునందు గర్భ రూపమున ప్రజాపతి ఉండెను. ఆ ప్రజాపతి ఈ పుట్టిన సర్వప్రాణి సముదాయము పుట్టుటకు పూర్వము ఉండెను. అతఁడు పుట్టఁగానే, సర్వ జగత్తునకు పతిగా నుండెను. ఆ ప్రజాపతి విస్తీర్ణమైన దివిని, ఈ భూమిని ధరించెను. అటువంటి ప్రజాపతి దేవుని కొఱకు హవిస్సుచే పరిచర్య చేయుదుము. (ఈ మంత్రమును పఠించుచు హిరణ్మయమైన పురుషాకారమును తూర్పుగాను, ఉత్తానముగాను ప్రాజ్ముఖముగాను ఉంచవలెను).

6. అర్థము: ద్రవ్యఃహిరణ్మయ పురుషునియొక్క అవయవ లేశము, పృథివీమ్ అనుపృథివి ననుసరించి (పృథివియందు), చస్కన్దపడెను. ద్యామ్ద్యులోకమును, ఇమం యోనిమ్ఈ అంతరిక్ష రూప స్థానమును, యశ్చ పూర్వఃవృథివి ననుసరించి పడెనని ఏ స్థానవిశేషము చెప్పఁబడెనో, తమపిఆ స్థానమును కూడ, అనుసంచరతిఅనుసరించుచున్నది. తృతీయం యోనిమ్మూఁడవదియగు ద్యులోకరూపమైన ఆదిత్య

స్థానమును, అను సంచరన్తమ్=అనుసరించునున్న, ద్రప్సమ్=ద్రప్సమును, సప్తహోత్రాఃహోమ యోగ్యములైన ఏడు దివ్రూపములైన స్థావములయందు, (సప్తమ్యర్థే ప్రథమా.) అను=అనుక్రమముగ, జుహోమి=హుతమైనదివలె మనస్సుచే భావన చేయుచున్నాను.

తాత్పర్యము: ద్రవ్యాంతర సంఘట్టనముచే విఱిగిన హిరణ్మయ పురుషునియొక్క అవయవలేశము ద్రప్సము. అది భూమి యందు పడినదియై ద్యులోకమునందు, అంతరిక్షమునందు భూలోకమునందు కూడ సంచరించుచున్నది. ద్యులోక రూపమైన ఆదిత్యస్థానమునందు కూడ సంచరించుచున్నది. ఈ విధముగ మూఁడు స్థానములందును సంచరించుచున్న ద్రప్సమును అది పడిన దిక్కు గాక, మిగిలిన హోమయోగ్యములైన సప్త దిక్కులందును హుతమైనదానినిగా మనస్సుచే భావన చేయుచున్నాను. ''అగ్నౌ ప్రాస్తాఽఽహుతిఃసమ్యగాదిత్య ముపతిష్ఠతే। ఆదిత్యా జ్జాయతే వృష్టి ర్వృష్టేరన్నం తతఃప్రజాః'' అనుస్మృతి వాక్యము "द्यामिमं च యోని" మిత్యాదికముచే అభివ్యక్త మగుచున్నది. (ఈ మంత్రమును పఠించుచు హిరణ్మయ పురుషుని అభిమర్శించవలెను.)

7. అర్థము: యే కే చ=ఏ కొన్ని సర్పములు, పృథివీమను=పృథివి ననుసరించినవో, తేభ్యఃసర్పేభ్యఃఆ సర్పముల కొఱకు, నమఃనమస్కారము. యే=ఏ సర్పములు, అన్తరిక్షే=అంతరిక్షమునందు, వర్తన్తే=ఉంటున్నవో, యే=ఏ సర్పములు, దివి=ద్యులోకమునందు, సన్తి=కలవో, తేభ్యఃసర్పేభ్యఃఆ సర్పములకొఱకు, నమఃనమస్కారము.

తాత్పర్యము: భూలోకమునందును అంతరిక్ష రూప యక్ష గంధర్వాది లోకమునందును గల సర్పములకొఱకు, ద్యులోకమునఁ గల రాహువు మొదలగు సర్పములకొఱకును నమస్కారము. (ఈ 7, 8, 9 ఋక్కులను పఠించుచు హిరణ్మయ పురుషుని అభిమంత్రించవలెను.)

8. అర్థము: దివఃరోచనేఅంతరిక్షమునకు భాసకమైన, అదఃస్వర్గలోకమునందు, యే=ఏ సర్పములు, సన్తి=కలవో, యే వా=ఏ సర్పములైతే, సూర్యస్య రశ్మిషుసూర్యునియొక్క కిరణములందు, (అదృశ్యమానాఃవర్తన్తేకనఁబడనివియై ఉంటున్నవో,) యేషామ్=ఏ సర్పములకు, అప్సు=ఉదకములందు, సదఃస్థానము, కృతమ్=చేయఁబడినదో, తేభ్యఃసర్పేభ్యఃఆ సర్పములకొఱకు, నమఃనమస్కారము.

తాత్పర్యము: అంతరిక్ష భాసకము స్వర్గలోకము. అట్టి స్వర్గలోకమునందుఁ గల సర్పములకు, సూర్యుని కిరణములందు మనకు అదృశ్యమానములై ఉన్న సర్పములకు, ఉదకములందు స్థానము కల్పించఁబడి ఆ ఉదక స్థానమునందు నివసించుచున్న సర్పములకును నమస్కారము. (వినియోగము పూర్వోక్తము. ఇది ద్వితీయ ఋక్కు.)

9. అర్థము: యాఃఏ సర్పజాతులు, యాతుధానానామ్=రాక్షసులకు, ఇషవఃబాణరూపములై, వర్తన్తే=ఉంటున్నవో, యే వా=ఏ సర్పములైతే, వనస్పతీన్ అను=చందనాది వృక్షములను చుట్టుకొని, వర్తన్తే=ఉంటున్నవో, యే వా=ఏ సర్పములైతే, అవటేషు=బిలములందు, శేరతే=నిద్రించుచున్నవో, తేభ్యఃసర్పేభ్యఃఆ సర్పముల కొఱకు, నమఃనమస్కారము.

తాత్పర్యము: కొన్ని సర్పజాతులకు చెందిన సర్పములను రాక్షసులు బాణములుగా ఉపయోగించుచుందురు. కొన్ని సర్పములు చందనాది వృక్షములను చుట్టుకొని యుండును. కొన్ని సర్పములు బిలములందు నిద్రించుచుండును. ఆ సమస్తములైన సర్పములకు నమస్కారము. (వినియోగము పూర్వోక్తము. ఇది తృతీయ ఋక్కు. ఈ 7, 8, 9 మంత్రములు స్పష్టార్థము లగుటచే ఈ మంత్రములను బ్రాహ్మణము వ్యాఖ్యానించలేదు.)

అష్టమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే ద్వితీయప్రపాఠకే నవమోఽనువాకః।

మూలము: ధ్రువాఽసి ధరుణాఽస్తృతా విశ్వకర్మణా సుకృతా। మా త్వాం సముద్ర ఉద్వధీన్మా సుపర్ణో వ్యథమానా పృథివీం దృగ్ంహ। ప్రజాపతిస్త్వా సాదయతు పృథివ్యాః పృష్ఠే వ్యచస్వతీం ప్రథస్వతీం ప్రథోఽసి పృథివ్యసి భూరసి భూమిరస్యదితిరసి విశ్వధాయా విశ్వస్య భువనస్య ధర్త్రీ పృథివీం యచ్చ పృథివీం దృగ్ంహ పృథివీం మా హిగ్ంసీ ర్విశ్వస్మై ప్రాణాయాపానాయ వ్యానాయోదానాయ ప్రతిష్ఠాయై (౧)చరిత్రాయాగ్నిస్త్వాఽభి పాతు మహ్యా స్వస్త్యా ఛర్దిషా శంతమేన తయా దేవతయాఽఙ్గిరస్వ ధ్రువా సీద। కాణ్డాత్కాణ్డాత్ప్ర రోహన్తీ పరుషఃపరుషఃపరి। ఏవా నో దూర్వే ప్ర తను సహస్రేణ శతేన చ। యా శతేన ప్రతనోషి సహస్రేణ విరోహసి। తస్యాస్తే దేవీష్టకే విధేమ హవిషా వయమ్। అషాఢాఽసి సహమానా సహస్వారాతీఃసహస్వారాతీయతః। సహస్వ పృతనాఃసహస్వ పృతన్యతః। సహస్రవీర్యా (అ)అసి సా మా జిన్వ। మధు వాతా ఋతాయతే మధు క్షరన్తి సిన్ధవః। మాధ్వీర్నఃసన్త్వోషధీః। మధు నక్తముతోషసి మధుమత్పార్థివగ్ం రజః। మధు ద్యౌరస్తు నఃపితా। మధుమాన్నో వనస్పతి ర్మధుమాగ్ం అస్తు సూర్యః। మాధ్వీర్గావో భవన్తు నః। మహీ ద్యౌఃపృథివీ చ న ఇమం యజ్ఞం మిమిక్షతామ్। పిపృతాం నో భరీమభిః। తద్విష్ణోఃపరమమ్ (౩)పదగ్ం సదా పశ్యన్తి సూరయఃదివీవ చక్షురాతతమ్। ధ్రువాఽసి పృథివి సహస్వ పృతన్యతః। స్యోనా

దేవేభి రమృతేనా2గాఃl [13]యా స్తే అగ్నే సూర్యే రుచ ఉద్యతో దివమాతస్థ్వన్తి రశ్మిభిఃl తాభిఃసర్వాభీ రుచే జనాయ నస్కృధిl [14]యా వో దేవాఃసూర్యే రుచో గోష్వశ్వేషు యా రుచఃl ఇన్ద్రాగ్నీ తాభిఃసర్వాభీ రుచం నో ధత్త బృహస్పతేl [15]విరాట్ (4)జ్యోతిరధారయ త్సమ్రాడ్జ్యోతి రధారయ త్స్వరాడ్జ్యోతి రధారయత్l [16]అగ్నే యుక్ష్వా హి యే తవాశ్వాసో దేవ సాధవఃl అరం వహన్త్యాశవఃl [17]యుక్ష్వా హి దేవహూతమాగ్ం అశ్వాగ్ం అగ్నే రథీరివl నిహోతా పూర్వ్యఃసదఃl [18]ద్రప్సశ్చస్కన్ద పృథివీమను ద్యామిమం చ యోనిమను యశ్చ పూర్వ్యఃl తృతీయం యోనిమను సంచరన్తం ద్రప్సం జుహోమ్యను సప్త (ఽ)హోత్రాఃl [19]అభూదిదం విశ్వస్య భువనస్య వాజినమగ్నే ర్వైశ్వానరస్య చl అగ్నిర్జ్యోతిషా జ్యోతిష్మాన్రుక్మో వర్చసా వర్చస్వాన్l [20]ఋచే త్వా ఋచే త్వా [21]సమిద్భవన్తి సరితో న ధేనాఃl అన్తర్హృదా మనసా పూయమానాఃl ఘృతస్య ధారా అభి చాకశీమిl హిరణ్యయో వేతసో మధ్య ఆసామ్l [22]తస్మిన్త్సుపర్ణో మధుకృత్కులాయీ భజన్నాస్తే మధు దేవతాభ్యఃl తస్యా ఽఽసతే హరయఃసప్త తీరే స్వధాం దుహానా అమృతస్య ధారామ్ ॥౬॥

(ప్రతిష్ఠాయై సహస్రవీర్యా వరమం విరాట్ సప్త తీరే చత్వారి చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తై త్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే ద్వితీయప్రపాఠకే నవమోఽనువాకఃl

వేదార్థదీపిక

అవతారిక: అష్టమానువాకమునందు చక్రాద్యుపధానము అభిహిత మైనది. ఈ నవమానువాకమునందు స్వయమాతృణ్ణాదులైన ఇష్టకలయొక్క ఉపధానము చెప్పఁబడుచున్నది. 'స్వయమాతృణ్ణ' మనునది ఇష్టకల నామధేయము. ఉపధానము=ఉంచుట.

1. అర్థము: (హే స్వయమాతృణ్ణే!=ఓ 'స్వయమాతృణ్ణము' అను పేరు కల ఓ ఇష్టకా!,) ధరుణా=భూమిరూపముచే విశ్వమును ధరింపఁజేయుచున్నదానవును, అస్కృతా=ఎవనిచేతను హింసించఁబడనిదానవును, విశ్వకర్మణా=జగత్కర్తచేత, సుకృతా=బాగుగ నిర్మించఁబడినదానవునగు, త్వమ్=నీవు, ధ్రువా=స్థిరమైనదానవు, అసి=అగుచున్నావు. సముద్రః=సముద్రుఁడు, త్వా=నిన్ను, మా ఉద్వధీత్=తన ఉదర మధ్యమందు నిమజ్జన (ముంచుట) లక్షణమైన వధను చేయకుండుఁగాక. సుపర్ణః=పక్షిరాజైన గరుత్మంతుఁడు, మోద్వధీత్=సర్పోద్ధరణ సమయమున నిన్ను తీసికొని దూరమున పడవేయుట అనెడి వధను చేయకుండుఁగాక. (ఏవం సతి=ఇట్లు ఉండఁగా,) అవ్యథమానా=భయము లేనిదానవై, పృథివీమ్=భూమిని, దృంహ=దృఢముగా చేయుము.

తాత్పర్యము: అగ్నిచయన కర్మయందు అగ్నికి నలుదిక్కులందు ఇష్టకలను కల్పోక్తవిధముగ పఱచవలెను (ఉంచవలెను). ఆ యిష్టకలలో స్వయమాతృణ్ణము లనెడి ఇష్టకలను ఉపధానము చేయుట ఇచట చెప్పఁబడినది. తాత్పర్యము అర్థమునందే వివరించఁబడినది. (ఈ మంత్రమును పఠించుచు స్వయమాతృణ్ణ మనెడి ఇష్టక నభిమర్శించి అశ్వముచే ఆఘ్రాణింపఁజేయవలెను.)

2. అర్థము: హే స్వయమాతృణ్ణే!=ఓ స్వయమాతృణ్ణ మనెడి ఇష్టకా!, వ్యచస్వతీమ్=విస్తారమైనదానవును, ప్రథస్వతీమ్=విరివియైనదానవునగు, త్వా=నిన్ను, ప్రజాపతిః=ప్రజాపతి, పృథివ్యాః=పృథివియొక్క, పృష్ఠే=ఉపరి భాగమునందు, సాదయతు=ఉంచుఁగాక. (త్వమ్=నీవు), ప్రథః అసి=ఈ చితికి విస్తారరూప మగుచున్నావు. నీచే చితి విస్తార మగుచున్నదని భావము. పృథివీ అసి=పృథివియందు పుట్టుటచే పృథివి వగుచున్నావు. భూః అసి=సుఖములను కలుగఁజేయుదానవు (సుఖానాం భావయిత్రీ) అగుచున్నావు. భూమిః అసి=మృణ్మయ పృథివ్యభిమాని భూమిదేవత వగుచున్నావు. అదితిః అసి=అఖండనీయ మగుచున్నావు. విశ్వధాయాఃవిశ్వమును పోషించుదానవు, అసి. విశ్వస్య భువనస్య=సర్వలోకమును, ధర్త్రీ=ధరింపఁజేయుదానవు, అసి.

పృథివీమ్=పృథివిని, యచ్ఛ=నియతముగా చేయుము. పృథివీమ్=పృథివిని, దృంహ=దృఢముగా చేయుము. పృథివీమ్=భూమిని, మా హింసీఃహింసింపకుము. (ప్రాణినామ్=ప్రాణులయొక్క,) విశ్వసై=సమస్తమైన, ప్రాణాయ అపానాయ వ్యానాయ ఉదానాయ=ప్రాణాపాన వ్యానోదానాఖ్య వాయువృత్తి లాభముకొఱకు, చరిత్రాయ=శాస్త్రీయమైన ఆచరణము లభించుటకొఱకు, ప్రతిష్ఠాయై=స్వగృహ స్థితి లాభముకొఱకు, (ప్రాణుల కివి యన్నియు సిద్ధించుటకొఱకు) అగ్నిఃఅగ్ని, త్వా=నిన్ను, అభి=అంతటను, మహ్యా స్వస్త్యా=మహనీయమైన యోగక్షేమ సంపత్తిచేత, శంతమేన ఛర్దిషా=అత్యంత సుఖకారియైన దీప్తివిశేషముచేతను, పాతు=రక్షించుఁగాక. అఙ్గిరస్వత్=అంగిరసుల చయనానుష్ఠానమునందు స్థిరముగ ఉన్నవిధముగ, తయా దేవతయా=నీకు స్వామినియైన ఆ దేవతచేత, అనుగృహీతా=అనుగ్రహించఁబడిన, త్వమ్=నీవు, ధ్రువా=స్థిరమైనదానవై, సీద=ఇచట కూర్చుండుము.

తాత్పర్యము: ఇచట స్వయమాతృణ్ణ మనెడి ఇష్టక వర్ణించఁబడినది. ఆ విషయ మంతయు అర్థమునందే వివరించఁబడినది. (ఈ మంత్రమును పఠించుచు స్వయమాతృణ్ణ మనెడి ఇష్టకను చిత్యగ్ని మధ్యమున ఉంచవలెను. అనఁగా

అగ్నిరూప బ్రాహ్మణుని హస్తమునం దుంచిన ట్లగును. స్వతస్సిద్ధముగ రంధ్రములు గల ఇష్టక స్వయ మాతృష్ణ మనఁబడును. అష్టమానువాకమునఁదు పుష్కరపర్ణాదులను ఇష్టకలుగా భావన చేసి తదుపధానము చెప్పఁబడెను.)

3. అర్థము: హే దూర్వే!=ఓ గఱికా!, త్వమ్=నీవు, కాణ్డాత్ కాణ్డాత్=ఆ యా స్తంబము (కాండము) నుండి, పరుషఃపరుషఃపరి=ఆ యా పర్వము (గనుపు) యొక్క పైని, ప్రరోహన్తీ=ప్రకర్షగా పుట్టుచున్నదానవై, (వర్తసే=ఉంటున్నావు.) ఏవా=ఈ విధముగ, నఃమాకొఱకు, శతేన=శత సంఖ్యాకముగను, సహస్రేణ చ=సహస్ర సంఖ్యాకముగను, ప్ర తనుత్వదీయ భేదముచే నీ రూపమును విస్తృతము చేయుము.

తాత్పర్యము: కాండ పదము స్తంబవాచకము. అనఁగాఁ- బోదె లేని చెట్టు. లేదా, 'కాఁడ' అనియు చెప్పవచ్చును. పరుశ్శబ్దము పర్వవాచకము. 'గనుపు' అని యర్థము. 'దూర్వ' అనఁగాఁ- గఱిక. గఱిక కాఁడయొక్క ప్రతి పర్వము నుండి పుట్టును. ఈ విషయమే ఇచట వర్ణించఁబడినది. ఓ గఱికా! నీవు ఆ యా కాఁడనుండి ఆ యా పర్వముయొక్క పై భాగమున ప్రకర్షగ పుట్టుచున్నావు. అటువంటి నీవు మా కొఱకు శత సంఖ్యా కముగను సహస్ర సంఖ్యాకముగను త్వదీయ భేదముచే నీ స్వరూపమును విస్తృతము చేయుము. (ఈ మంత్రమును పఠించుచు దూర్వ (గఱిక) అనెడి ఇష్టకను అగ్నియం దుంచవలెను.)

4. అర్థము: హే దూర్వే!=ఓ దూర్వేష్టకా!, యా=ఏ నీవు, శతేన=శత సంఖ్యాక స్వరూపముచే, ప్రతనోషి=అత్యంతము విస్తరించుచున్నావో, సహస్రేణ=సహస్ర సంఖ్యాకమైన ఆకారముచే, విరోహసి=అనేకవిధములుగ పుట్టు చున్నావో. హే ఇష్టకే దేవిః=ఓ ఇష్టకారూపమైన దేవీ!, తే=అటువంటి నీకు, వయమ్=మేము, హవిషా=హవిస్సుచే, విధేమ=పరిచర్య చేయుదుము.

తాత్పర్యము: ఓ దూర్వేష్టకా! నీవు శత సంఖ్యాకమైన స్వరూపముచే అత్యంతము విస్తరించుచున్నావు. సహస్ర సంఖ్యాకమైన ఆకారముచే అనేక విధములుగ పుట్టుచున్నావు. ఓ ఇష్టకారూపమైన దేవీ! ఆటువంటి నీకు మేము హవిస్సుచే పరిచర్య చేయుదుము. (ఈ మంత్రమును కూడ పఠించుచు గఱిక అనెడి ఇష్టకను అగ్నియం దుంచవలెను.)

5. అర్థము: హే ఇష్టకే!=ఓ ఇష్టకా!, త్వమ్=నీవు, అషాఢా=ఎవరిచేతను తిరస్కరించఁబడనిదానవై, సహమానా=విరోధు లను పరిభవింపఁజేయుచున్నదానవు, అసి=అగుచున్నావు. అరాతీఃశత్రువులను, సహస్వ=పరిభవించుము. అరాతీయతఃశత్రువులుగా కావలెనని కోరుచున్నవారిని, సహస్వ=పరిభవించుము. అరాతయఃమాకు దాతవ్యమైన ధనాదికమును ఈయనివారు. అరాతీయతఃపూర్వము అరాతులు కానివారై ఇప్పుడు అరా తిత్వమును కోరుచున్నవారు.

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు ఎవరిచేతను తిరస్కరించఁబడనిదానవై విరోధులను పరిభవించుచున్నావు. నీవు అరాతులను, అరాతిత్వమును కోరుచున్నవారిని పరిభవించుము. ఊఖానిర్మాణ కాలమునందు నిర్మించఁబడిన ఇష్టక 'అషాఢ' యనఁబడును. అనఁగా ఊఖానిర్మాణ సమయమున ఊఖకై ఉపయోగించఁగా మిగిలిన మృత్తుతోనే చతుర స్రాకారముగను, అంతటను మూఁడు వ్రేళ్లతో గీయఁబడిన మూఁడు గీతలు కలదిగాను మంత్రోచ్చారణ రహితముగ నిర్మించఁబడిన యిష్టక 'అషాఢ' యని కల్పసూత్రకారుల సిద్ధాంతము. (ఇటువంటి లక్షణములు కల ఇష్టకను ఈ 5, 6 మంత్రములను పఠించుచు అగ్నియం దుంచవలెను.)

6. అర్థము: హే ఇష్టకే!=ఓ ఇష్టకా!, పృతనాఃవైరిసేనలను, సహస్వ=పరిభవించుము. పృతన్యతఃసేనను కోరుచున్న శత్రువులను, సహస్వ=పరిభవించుము. సహస్రవీర్యా=సహస్ర సంఖ్యాకమైన సామర్థ్యము కలదానవు, అసి=అగుచున్నావు. సా=అటువంటి నీవు, మా=నన్ను, జిన్వ=సంతోషపఱుచుము.

తాత్పర్యము: ఓ ఇష్టకా! నీవు శత్రుసేనలను, సేనలను కోరుచున్నట్టి శత్రువులను పరిభవించుము. సహస్ర సంఖ్యాకమైన సామర్థ్యము కలదానవు. అటువంటి నీవు నన్ను సంతోషపఱచుము. (వినియోగము పూర్వోక్తము. ఇది ద్వితీయ ఋక్కు.)

7. అర్థము: ఋతాయతే=తనకు యజ్ఞమును కోరుచున్న యజమానునికొఱకు, వాతాః=వాయువులు, మధు=మధుర రసమును, క్షరన్తి=స్రవింపఁజేయుచున్నవి. సిన్ధవః=సముద్రములు, మధు=మధుర రసమును, క్షరన్తి=స్రవింపఁజేయుచున్నవి. ఓషధయః=ఓషధులు, నః=మాకొఱకు, మాధ్వీః=మధుర రసోపేతములు, సన్తు=అగుఁగాక.

తాత్పర్యము: తనకు యజ్ఞమును కోరుచున్న యజమానునికొఱకు వాయువులు, సముద్రములు మధుర రసమును స్రవింపఁజేయుచున్నవి. ఓషధులు మాకొఱకు మధుర రసోపేతములు అగుఁగాక. (ఈ 7, 8, 9 ఋక్కులను పఠించుచు జీవముతో కూడియున్న కూర్మమున తేనెతో కలసిన దధిచే అభ్యంజనము చేయవలెను. అనఁగా మధుమిశ్రిత దధిని కూర్మము పైని వేయవలెను. కూర్మము=తాఁబేలు.)

8. అర్థము: నక్తమ్=రాత్రియందు, మధు=మధుర రసము, నః=మాకు, అస్తు=కలుగుఁగాక. ఉత=మఱియు, ఉషసి=ప్రభాతకాలమునందు, మధు, అస్తు. పార్థివమ్=పృథివీ సంబంధియైన, రజః=రజస్సు (ధూళి), మధుమత్=మాధుర్యముతో కూడినది, అస్తు. నః=మాకు, పితా=పితృస్థానీయమైన, ద్యౌః=దివి, మధు=మధుర రసోపేతము, అస్తు=అగుఁగాక.

తాత్పర్యము: రాత్రియందు, ప్రభాత కాలమందును మాకు మధుర రసము ఉండుఁగాక. పృథివీ సంబంధియైన రజస్సు అంతయు మధుర రసోపేత మగుఁగాక. మాకు పితృ స్థానీయమైన దివి మధుర రసోపేత మగుఁగాక. (వినియోగము పూర్వోక్తము. ఇది ద్వితీయ ఋక్కు.)

9. అర్థము: వనస్పతిః=అశ్వత్థ వృక్షాదికము, నః=మాకొఱకు, మధుమాన్=మధుర రసోపేతము, అస్తు=అగుఁగాక. సూర్యః=సూర్యుఁడు, మధుమాన్=మధుర రసోపేతుఁడు, అస్తు=అగుఁగాక. గావః=గోవులు, నః=మాకొఱకు, మాధ్వీః=మధుర రసోపేతములు, భవన్తు=అగుఁగాక.

తాత్పర్యము: అశ్వత్థాది రూపమైన వనస్పతి, మాకొఱకు మధుర రసోపేతము అగుఁగాక. సూర్యుఁడు కూడ సంతాప రాహిత్య లక్షణమైన మధుర రసము కలవాఁడగుఁగాక. గోవులు మాకొఱకు మధుర రసోపేతములు అగుఁగాక. (వినియోగము పూర్వోక్తము. ఇది తృతీయ ఋక్కు.)

10. అర్థము: మహీ=గొప్పదియైన, ద్యౌః=దివి, పృథివీ చ=భూమియు, నః=మాయొక్క, ఇమం యజ్ఞమ్=ఈ యజ్ఞమును, మిమిక్షతామ్=ఫలవర్షముచే తడుపుఁగాక. భరీమభిః=భరణ శక్తులచే, నః=మమ్ము, పిపృతామ్=పూరించుఁగాక.

తాత్పర్యము: మహనీయములైన ద్యావాభూములు మా యీ యజ్ఞమును ఫలవంతముగాఁ జేయుఁగాక. మమ్ము భరింపఁదగిన సామర్థ్యము కలవారినిగాఁ జేయుఁగాక. (పూర్వము 'స్వయమాతృణ్ణ' యనెడి ఇష్టక నుపధానము చేయవలెనని చెప్పఁబడినది. ఆ స్వయమాతృణ్ణేష్టకకు ప్రాగ్దిక్కునందు జీవించియున్న కూర్మమును ప్రాఙ్ముఖముగా నుంచవలెను.)

11. అర్థము: సూరయః=వేదాంతపారంగతులైన విద్వాంసులు, దివి=ఆకాశమునందు (నిరావరణమునందు), చక్షురివ=చక్షుస్సువలె, ఆతతమ్=వ్యాప్తమైన, విష్ణోః=విష్ణువుయొక్క, పరమం పదమ్=ఉత్కృష్టమైన స్థానమును, సదా=ఎల్లప్పుడు, పశ్యన్తి=చూచుచున్నారు.

తాత్పర్యము: వేదాంత పారంగతులైన విద్వాంసులు విష్ణు స్థానమును సర్వదా చూచుచుందురు. ఆ విష్ణుస్థానము నిరావరణ రూపమైన ఆకాశమునందు వ్యాప్తమైన చక్షుస్సువంటిది. (ఈ మంత్రమును పఠించుచు ముసలమును (రోఁకలిని) ఉపధానము చేయవలెను.

12. అర్థము: హే పృథివి!=పృథివీ కార్యమైన ఓ ఉఖా!, (త్వమ్=నీవు,) ధ్రువా=స్థిరమైనదానవు, అసి=అగుచున్నావు, పృతన్యతఃఁ=యుద్ధము చేయఁ గోరుచున్న శత్రువులను, సహస్వ=పరిభవించుము. దేవేభిఃఁ=దేవతలచేత, అమృతేన=అమృతముతో సమానమైన ఘృతముచే, స్యోతా=పూరించఁబడినదాన వగుచు, ఆగాఃఁ=వచ్చితివి.

తాత్పర్యము: ఉఖ పృథివీ కార్యము కనుక 'పృథివీ' శబ్దముచే ఉఖ చెప్పఁబడుచున్నది. ఓ ఉఖా! నీవు స్థిరమైనదానవు. సంగ్రామము చేయ నిచ్ఛయించుచున్న శత్రువులను తిరస్కరించుము. దేవతలచే అమృత సమానమైన ఘృతముచే పూరించఁబడినదాన వగుచు వచ్చితివి. (ఈ ఋక్కును పఠించుచు అగ్నిమధ్యమున ఉఖ నుంచవలెను.)

13. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, సూర్యే=సూర్యమండలమునందు, ఉద్యతఃఁ=ఉదయించుచున్న, తే=నీయొక్క, యాఃఁ రుచఃఁ=ఏ దీప్తులు, రశ్మిభిఃఁ=రశ్మిస్వరూపముచే, దివమ్=స్వర్గమును, ఆతన్వన్తి=అంతటను వ్యాపించుచున్నవో, తాభిఃఁ సర్వాభిఃఁ=ఆ సర్వ దీప్తులచే, నఃఁ=మాయొక్క, జనాయ=జనుఁడైన యజమానునికొఱకు, రుచే కృధి=ప్రకాశమును చేయుము.

తాత్పర్యము: రాత్రియందు ప్రకాశించుచున్న అగ్నిదీప్తులే సూర్యోదయ కాలమున సూర్యరశ్మి లగుచున్నవి. కనుకనే ఈ విషయము అగ్నిహోత్రబ్రాహ్మణమునందు "ఉద్యన్తం వావా ఽఽదిత్య మగ్ని రను సమారోహతి" అని సమామ్నాత మైనది. ఓ యగ్నీ! సూర్యమండలమునందు ఉదయించుచున్న నీ యొక్క దీప్తులు స్వర్గమునం దంతటను రశ్మిరూపమున వ్యాపించుచున్నవి. ఆ దీప్తులచే మా యజమానునికొఱకు ప్రకాశమును చేయుము. (ఈ 13, 14 ఋక్కులను పఠించుచు 'ప్రబాహుక్' అను ఇష్టకయందు రెండు హిరణ్య శకలములను (బంగారపు ముక్కలను) ఉంచి 'వామభృత్' అను ఇష్టక నుపధానము చేయవలెను.)

14. అర్థము: హే దేవాఃఁ!=ఓ దేవతలారా!, వఃఁ=మీకు సంబంధించినవైన, సూర్యే=సూర్యమండలమందు, (వర్తమానాఃఁ=ఉంటున్న,) యాఃఁ రుచఃఁ=ఏ దీప్తులు, సన్తి=కలవో, గోషు=గోవులందు, అశ్వేషు=అశ్వములందు, యాఃఁ రుచఃఁ=ఏ దీప్తులు, సన్తి=కలవో, హే ఇన్ద్రాగ్నీ!=ఓ ఇంద్రాగ్నులారా!, హే బృహస్పతే!=ఓ బృహస్పతీ, తాభిఃఁ సర్వాభిఃఁ=ఆ అన్ని దీప్తులచే, నఃఁ=మాకొఱకు, రుచమ్=ప్రకాశమును, ధత్త=సంపాదించుఁడు.

తాత్పర్యము: ఓ దేవతలారా! సూర్యమండలమునందు మీకు సంబంధించిన దీప్తులేవి కలవో, ఆ విధముగ గోవులందు, అశ్వములఁదును ఏ దీప్తులు కలవో, ఓ యింద్రాగ్ని బృహస్పతులారా! ఆ సర్వదీప్తులచే మా కొఱకు ప్రకాశమును సంపాదించుఁడు. (వినియోగము పూర్వోక్తము. ఇది ద్వితీయ ఋక్కు.)

15. అర్థము: విరాట్=విశేషముగ ప్రకాశించునట్టి 'రేతస్సిక్' అను ప్రథమేష్టక, జ్యోతిఃఁ=జ్యోతిస్సును, అధారయత్=(మమ్ము అనుగ్రహించుటకై) ధరింపఁజేసెను. సమ్రాట్=బాగుగ ప్రకాశించునట్టి 'రేతస్సిక్' అను ద్వితీయేష్టక, జ్యోతిఃఁ=జ్యోతిస్సును, అధారయత్. స్వరాట్=స్వయముగనే ప్రకాశించునట్టి 'రేతస్సిక్' అను తృతీయేష్టక, జ్యోతిఃఁ, అధారయత్.

తాత్పర్యము: 'రేతస్సిక్' అను పేరు గల ఇష్టకలు మూఁడు కలవు. అందులో ప్రథమేష్టక విరాట్=విశేషముగ ప్రకాశించునది. రెండవది సమ్రాట్=బాగుగ ప్రకాశించునది. మూఁడవది స్వయముగనే ప్రకాశించునది. ఈ మూఁడు ఇష్టకలు మమ్ము అనుగ్రహించుటకై తేజస్సును సంపాదింపఁజేసినవి. (ఈ మంత్రమును పఠించుచు ఈ చెప్పఁబడిన 'రేతస్సిక్' నామకములైన మూఁడు ఇష్టకల నుపధానము చేయవలెను.)

16. అర్థము: హే అగ్నే! దేవ!=ఓ అగ్నిదేవా!, తవ=నీయొక్క, యే అశ్వాసః=ఏ కొన్నియో అశ్వములు, సాధవః=సాధువు (దాంతము) లగుచు, ఆశవః=శీఘ్రగాములై, అరం వహన్తి హి=సమర్థముగ వహించుచున్నవి కదా!. తాన్=ఆ యశ్వములను, యుక్ష్వా=కూర్చుము.

తాత్పర్యము: ఓ అగ్నిదేవా! నీకుఁ గల అశ్వములలో కొన్ని యశ్వములు సాధుపు లగుచు (బహిరింద్రియ నిగ్రహము కలవగుచు) శీఘ్రగాములై సమర్థముగ రథమును వహించుచున్నవి కదా!. ఆ యశ్వములను సమకూర్చుము. (ఈ 16, 17 ఋక్కులను పఠించుచు ఉఖయందు హోమము చేయవలెను.)

17. అర్థము: హే అగ్నే!=ఓ అగ్ని!, (త్వమ్=నీవు,) దేవహూతమాన్=దేవతలను అతిశయముగ ఆహ్వానించువారిని, రథీః (రథినః)=రథికులు, అశ్వానివ=అశ్వములనువలె, హి=ఈ కర్మయందు, యుక్ష్వా=సమకూర్చుము. (కించ=మఱియు, త్వమ్=నీవు,) పూర్వ్యః=పురాతనుఁడవైన, హోతా=హోమ నిష్పాదకుఁడవై, నిషదః=ఈ యాగస్థానమునందు, కూర్చుండుము.

తాత్పర్యము: ఓ యగ్ని!, నీవు దేవతలను అతిశయముగ ఆహ్వానించువారిని రథస్వామి అశ్వములను కూర్చువిధముగ ఈ కర్మయందు సమకూర్చుము. మఱియు నీవు పూర్వపు హోమ నిష్పాదకుఁడవై ఈ యాగస్థానమునందు కూర్చుండుము. (వినియోగము 16వ మంత్రవ్యాఖ్యానమున చెప్పఁబడినది. ఇది ద్వితీయ ఋక్కు.)

18. అర్థము: ఈ మంత్రమునకు అర్థ తాత్పర్యములను అష్టమానువాకమునందలి 6, వ మంత్ర వ్యాఖ్యానమునందు చూడవలెను. (ఈ మంత్రమును పఠించుచు అగ్నియందు ఉపధేయమైన పురుష శిరస్సునందలి ఆ యా భాగములందు హిరణ్యశకలముల ఉంచవలెను.)

19. అర్థము: ఇదమ్=ఈ హిరణ్యము, విశ్వస్య భువనస్య=సర్వ ప్రాణి సమూహమునకు, వైశ్వానరస్య=సమస్త నరులకు స్వామియైన, అగ్నేః చ=అగ్నికిని, వాజమ్=అన్నము, అభూత్=ఆయెను. అగ్నిః=ఈ యగ్ని, జ్యోతిషా హిరణ్య జ్యోతిస్సుచేత, జ్యోతిష్మాన్=స్వయముగ జ్యోతిస్సు కలవాఁడు, అభూత్=ఆయెను. రుక్మః=ప్రకాశించుచున్న అగ్ని, వర్చసా=హిరణ్య కాంతిచే, వర్చస్వాన్=వర్చస్సు కలవాఁడు, అభూత్=ఆయెను.

తాత్పర్యము: ఈ హిరణ్యము సర్వ ప్రాణులకు అన్న మైనది. ఆ విధముగ సర్వ నరులకు స్వామియైన అగ్నికి కూడ అన్న మైనది. ఈ అగ్ని హిరణ్య జ్యోతిస్సుచే స్వయముగ కూడ జ్యోతిస్సు కలవాఁడును, ప్రకాశించుచున్నవాఁడై హిరణ్య వర్చస్సుచే స్వయముగ కూడ వర్చస్సు కలవాఁడును ఆయెను. జ్యోతిః=బాహ్య ప్రభ. వర్చః=శరీరగత కాంతి. (వినియోగము పూర్వోక్తము. ఇది ద్వితీయ ఋక్కు.)

20. అర్థము: (హే హిరణ్య శకల!=ఓ హిరణ్య శకలమా!), త్వా=నిన్ను, ఋచే=స్తోత్రరూపమైన ఋక్కుకొఱకు, దక్షిణాక్షి గోలకే=పురుష శిరస్సుయొక్క దక్షిణాక్షి గోలకమందు, ప్రత్యస్యామి=ఉంచుచున్నాను. (హే హిరణ్య శకల!=ఓ హిరణ్య శకలమా!,) త్వా=నిన్ను, రుచే=దీప్తికొఱకు, వామాక్షిగోలకే=పురుష శిరస్సుయొక్క వామాక్షి గోలకమందు, ప్రత్యస్యామి=ఉంచుచున్నాను.

తాత్పర్యము: అగ్నిచయనమునకు సంబంధించిన అగ్నియందు పురుష శీర్షము ఉపధానము చేయవలెనని పంచమ కాండమందు చెప్పఁబడును. ఆ ఉపధానము చేయఁబడు పురుష శిరస్సుయొక్క దక్షిణ నేత్ర గోలకమునందు స్తోత్ర రూపమైన ఋక్కుకొఱకు ఒక హిరణ్య శకలమును, దీప్తికొఱకు వామాక్షి గోలకమునందు ఒక హిరణ్య శకలమును ఉంచుచున్నానని భావము. "ఋచే త్వా రుచే త్వా" అను నివి రెండు యజుస్సులు. (ఉపధానము చేయఁబడు పురుష శిరస్సుయొక్క రెండు నేత్ర గోలకములందు రెండు హిరణ్య శకలముల నుంచవలెను.)

21. అర్థము: ధేనాఃఁపానయోగ్యములైన దధి మధ్వవయవములు, సరితఃన=నదులవలె, సమిత్=బాగుగ, ప్రవన్తి=ప్రవహించుచున్నవి. తే=అవి, అన్తఃశరీర మధ్యమందు, హృదా=మనస్సుచేత, పూయమానాఃశోధింపఁబడుచున్నవై, ఘృతస్య ధారాఃఆజ్యముయొక్క ధారలుగా, సంపద్యన్తే=సంపన్నము లగుచున్నవి. తాఃఆ ధారలను, అభి చాకశీమి=అంతటను ప్రకాశింపఁజేయుచున్నాను. ఆసామ్=ఈ ఘృతధారలయొక్క, మధ్యే=మధ్యమందు, హిరణ్మయఃసువర్ణమయమువలె తేజోరూపమైన పురుష శిరస్సు, వేతసఃజలప్రవాహ మధ్యగత వేతస వృక్షమువలె, (అవభాసతే=ప్రకాశించుచున్నది.)

తాత్పర్యము: ఈ మంత్రమును పఠించుచు పూర్వోక్త పురుషశిరస్సును మధుమిశ్రితమైన దధితో పూరించవలెనని ఈ మంత్రముయొక్క వినియోగము. మధుమిశ్రితమైన దధిని పురుషశిరస్సుపైని పోయుటచే నదీప్రవాహము వలె ఈ దధి మధ్వవయవములు శిరస్సుపైని ప్రవహించుచున్నవి. శరీరమధ్యవర్తియైన హృదయ పుండరీకవర్తియగు నంతఃకరణముచే శోధించఁబడిన ఆ దధి మధ్వవయవములు ఆజ్యధారలుగా ఏర్పడుచున్నవి. ఆ ధారలను నేను అంతటను ప్రకాశింపఁజేయుచున్నాను. ఆ ధారల మధ్యమున సువర్ణమయమువలె తేజోరూపమైన పురుష శిరస్సు జలప్రవాహ మధ్యమున ఉన్న వేతసవృక్షమువలె ప్రకాశించుచున్నది.

22. అర్థము: తస్మిన్=ఆ వేతస వృక్ష స్థానీయమైన పురుష శిరస్సునందు, సువర్ణఃశోభనములైన ఱెక్కలు కలదియు, కులాయా=నివాస స్థానము కలదియునగు, మధుకృత్=ఒకానొక మధుకరము. (తేనెటీఁగ), దేవతాభ్యఃదేవతలకొఱకు, మధు=మధువును (తేనెను), భజన్=సంపాదించుచు, ఆస్తే=ఉంటున్నది. తస్య=ఆ పురుష శిరస్సుయొక్క, తీరే=సమీపమునందు, హరయఃసప్త=మధువును సేకరించు స్వభావము కల ఏడు మధుకరములు, స్వధామ్=స్వధాకారోప లక్షిత భోగ్యవస్తు రూపమైన, అమృతస్య=మధువుయొక్క, ధారామ్=ధారను, దుహానాఃస్రవింపఁజేయుచున్నవై, ఆసతే=ఉంటున్నవి.

తాత్పర్యము: లోకమునందు మధుకర మొకటి ఒకానొక వృక్షమునందు తన నివాసమునకై ఒక గూఁడును నిర్మించుకొని, మధువును సంపాదించుకొనుచుండును. అచట మధువు నిమిత్తము చేయఁబడిన పెద్దదియైన కులాయము యొక్క ఛిద్ర రూపములైన నాడులందు మఱికొన్ని మధుకరములు చేరి స్వశక్త్యనుసారముగ మధువును సంపాదించుకొనుచుండును. ఆ విధముగ ఇచట పురుష శిరస్సునందు ఒక మధుకరము నివాసము నేర్పఱచుకొని దేవతలకొఱకు మధువును సంపాదించుచు ఉంటున్నది. ఈ మధుకరము మంచి ఱెక్కలు కలది. కులాయము కలది. శిరస్సునకు ఏడు రంధ్రము లుండును. ఆ సప్త చ్ఛిద్రములందు ఏడు మధుకరములు మధుహరణ శీలములై ఉంటున్నవి. అవి స్వధాకారోపలక్షితమైన మధువును ధారగా స్రవింపఁజేయుచుండును. పురుష శిరస్సునందు ప్రాణసమృద్ధి సంపాదనమునకై హిరణ్య శకల ప్రక్షేపము పూర్వము చెప్పఁబడినది. ప్రాణములు సమృద్ధము లగుచుండఁగా చేతనమైన జీవాత్మను సంపాదించి ఆ జీవాత్మకు మధుకర రూపత్వమును సంపాదించి దానిచే పురుషశిరము ప్రశంసించఁబడినది. ఇది యంతయు రూపక కల్పనచే సంపాదించఁబడినది. (ఈ విధముగ ప్రశంసించఁబడిన పురుష శిరస్సును ఈ మంత్రమును చదువుచు తీసికొనవలెను. పురుష శిరస్సును ఉపధానము చేయుటకై ఈ పురుష శీర్షాదానము చెప్పఁబడినదని భావము.)

నవమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే ద్వితీయప్రపాఠకే దశమోఽనువాకః।

మూలము: [1]ఆదిత్యం గర్భం పయసా సమఙ్క్ష్వ త్వష్టా రూపైః సమజనద్ధి సప్తభిః। [2]తస్యాస్తే దేవీ రదితిర్యదా వ్రతే రణన్గావో న యవసే వివేషతి। [3]తస్మా ఆదిత్యం గర్భం పయసా సమఙ్క్ష్వ తం మాతా విశ్వరూపీ బిభర్తు। [4]తం ధాతా ధాతా రాయస్పోషం యజమానాయ దధాతు। [5]తం త్వష్టా త్వష్టా రాయస్పోషం యజమానాయ దధాతు। [6]తం సవితా సవితా రాయస్పోషం యజమానాయ దధాతు। [7]తం సోమః సోమో రాయస్పోషం యజమానాయ దధాతు। [8]తం మరుతో మరుతో రాయస్పోషం యజమానాయ దధాతు। [9]తం బృహస్పతిర్బృహస్పతిర్రాయస్పోషం యజమానాయ దధాతు। [10]తం మిత్రో మిత్రో రాయస్పోషం యజమానాయ దధాతు। [11]తం వరుణో వరుణో రాయస్పోషం యజమానాయ దధాతు। [12]తం త్వష్టా త్వష్టా రాయస్పోషం యజమానాయ దధాతు। [13]తం విష్ణుర్విష్ణూ రాయస్పోషం యజమానాయ దధాతు। [14]తం విశ్వే దేవా విశ్వే దేవా రాయస్పోషం యజమానాయ దధాతు। [15]తం ద్యావాపృథివీ ద్యావాపృథివీ రాయస్పోషం యజమానాయ దధాతు। [16]తం సర్వా ఓషధయః సర్వా ఓషధయో రాయస్పోషం యజమానాయ దధాతు। [17]తం సర్వే పశవః సర్వే పశవో రాయస్పోషం యజమానాయ దధాతు। [18]తం సర్వే ఛన్దాంసి సర్వే ఛన్దాంసి రాయస్పోషం యజమానాయ దధాతు। [19]తం సర్వే యజ్ఞాః సర్వే యజ్ఞా రాయస్పోషం యజమానాయ దధాతు। [20]తం సర్వే భూతాని సర్వే భూతాని రాయస్పోషం యజమానాయ దధాతు। [21]తం సర్వే సర్వే రాయస్పోషం యజమానాయ దధాతు। [22]తం ప్రజాపతిః ప్రజాపతీ రాయస్పోషం యజమానాయ దధాతు। [23]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [24]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [25]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [26]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [27]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [28]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [29]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [30]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [31]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [32]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [33]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [34]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [35]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [36]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [37]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [38]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [39]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [40]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [41]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [42]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [43]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [44]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [45]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [46]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [47]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [48]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [49]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [50]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [51]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [52]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [53]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [54]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [55]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [56]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [57]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [58]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [59]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [60]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [61]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [62]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [63]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [64]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [65]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [66]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [67]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [68]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [69]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [70]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [71]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [72]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [73]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [74]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [75]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [76]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [77]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [78]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [79]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [80]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [81]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [82]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [83]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [84]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [85]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [86]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [87]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [88]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [89]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [90]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [91]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [92]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [93]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [94]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [95]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [96]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [97]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [98]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [99]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు। [100]తం మా మా రాయస్పోషం యజమానాయ దధాతు।

[9]యో అగ్నిరగ్నే స్తపసోఽధి జాతః శోచత్పృథివ్యా ఉత వా దివస్పరి। యేన ప్రజా
విశ్వకర్మా వ్యానట్తమగ్నే హేడః పరి తే వృణక్తు। [10]అడా హ్యగ్నేరజనిష్ట గర్భాత్సా వా
అపశ్య జ్జనితారమగ్రే। తయా రోహమాయన్నుప మేధ్యాస స్తయా దేవా దేవతామగ్ర ఆయన్।
శరభ మారణ్యమను తే దిశామి తేన చిన్వాన స్తనువో ని షీద ॥౪॥
(అగ్నే మా హిగ్ంసిరగ్నే మోష్ఠమారణ్యమను శరభం నవ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే ద్వితీయప్రపాఠకే దశమోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: నవమానువాకమునందు స్వయమాతృణ్ణాద్యుపధానము చెప్పఁబడినది. ఈ దశమానువాకమునందు పశుశీర్షోపధానము చెప్పవలసియున్నది.

1. అర్థము: (హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు,) చీయమానః=చీయమానుఁడ వగుచు, ఆదిత్యమ్=అదితి దేవతా సంబంధియైన, విశ్వరూపమ్=విశ్వరూపమును, సహస్రస్య ప్రతిమామ్=పశు సహస్ర తుల్యమునైన, గర్భమ్=గర్భసదృశమైన పురుష శిరస్సును, పరివృఙ్ధి=అంతటను వర్జించుము. హరసా=జ్వాలారూపమైన నీ తేజముచే, మా అభిమృక్షః=స్పృశించవద్దు. తమ్=ఆ గర్భమును, శతాయుషమ్=శతాయువు కలదానినిగా, కృణుహి=చేయుము.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీయందు ఉంచఁబడుచున్న ఈ పురుష శిరస్సును అంతటను విడువుము. జ్వాలారూపమైన నీ తేజస్సుచే తాఁకవద్దు. సర్వమును దహించుచున్నను ఈ పురుష శీర్షమును దహించవద్దు. ఈ దాహాభావముచే ఆ గర్భమునుగాని, యజమానుని గాని శతాయువుగా చేయుము. గర్భము అదితి దేవతా సంబంధి. పశు సహస్రమునకు సమాన మైనది. విశ్వరూపము. (ఈ మంత్రమును పఠించుచు పురుష శిరస్సును అగ్నియందు ఉపధానము చేయవలెను.)

2. అర్థము: హే సహస్రాక్ష!=సహస్ర సంఖ్యాక జ్వాలారూప చక్షువులు కల ఓ యగ్నీ!, హే మేధ!=ఓ యజ్ఞ నిష్పాదకుఁడా!, ఆచీయమానః=అంతటను (పశుశీర్షములచే) వృద్ధి నొందుచున్నవాఁడవై, పశూనామ్=గ్రామ్యములు ఆరణ్యములునైన పశువులలో, ఇమం ద్విపాదమ్=పురుష మూర్ధరూపమైన ఈ ద్విపాత్తైన గ్రామ్యపశువును, మా హింసీః=హింసింపకుము (దహింపకుము). తే=నీకొఱకు, ఆరణ్యమ్=అరణ్య సంబంధియగు, మయుమ్=కృష్ణమృగమును, అనుదిశామి=పురుష శీర్షము ననుసరించి ఇచ్చుచున్నాను. తేన=ఆ మయు భక్షణముచే, తనువః=జ్వాలారూప శరీరములను, చిన్వానః=పోషించుచు, నిషీద=ఈ యజ్ఞస్థానమునందు కూర్చుండుము.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీవు జ్వాలారూపములైన సహస్ర చక్షువులు కలవాఁడవు. యజ్ఞనిష్పాదకుఁడవు. అటువంటి నీవు పశువుల శిరస్సులచే వృద్ధి నొందుచున్నవాఁడవై గ్రామ్యములును, ఆరణ్యములునైన పశువుల మధ్యమున ఈ పురుష శీర్ష రూపమైన గ్రామ్య ద్విపాత్పశువునకు దాహరూప హింసను చేయకుము. భక్షించవలెనను కోరిక నీకు ఉన్నచో, భక్షణయోగ్యమును, ఆరణ్యకమునైన కృష్ణమృగమును పురుష శీర్షము ననుసరించి నీ కొసఁగుచున్నాను. ఆ కృష్ణమృగ భక్షణముచే జ్వాలారూపములైన నీ తనువులను పోషించుకొనుచు ఈ యజ్ఞస్థానమునందు కూర్చుండుము. (పురుష శీర్షోపధానానంతరము ఈ మంత్రముచే అగ్నిని ప్రార్థించవలెను.)

3. అర్థము: హే అగ్నే:=ఓ అగ్నీ!, వాతస్య ధ్రాజిమ్=వాయువుయొక్క గతి స్వరూప మైనదియు, వరుణస్య నాభిమ్=వరుణునకు నాభిస్థానీయమును, సరిరస్య మధ్యే=సముద్ర జలముయొక్క మధ్యమందు, జజ్ఞానమ్=వడవా రూపమున పుట్టినదియు, నదీనాం శిశుమ్=నదులకు శిశువును, హరిమ్=తనపైని అధిష్ఠించిన పురుషుని తీసి కొనిపోవునదియు, అద్రిబుద్ధమ్=క్షుద్రపాషాణములచే తెలియఁజేయఁబడునదియునగు, అశ్వమ్=అశ్వమును, మా హింసీ:=జ్వాలచే దహింపకుము. పరమే వ్యోమన్=ఉత్కృష్ట రక్షణ స్థానమునందు, (ఏనమ్=ఈ అశ్వమును, స్థాపయ=స్థాపించుము.) మయువు=కృష్ణమృగము. మృగవిశేషము.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీ వీ యశ్వమును జ్వాలచే దహింపకుము. వివిధ రోగములనుండి రక్షణము అదాహమని అర్థము. అశ్వమునకు సహస్ర సంఖ్యాకములుగ రోగములు కలవు. ఆ సర్వరోగములనుండి పాలనమని భావము. రక్షించఁబడిన అశ్వమునకు మఱల ఉపద్రవము రాకుండునట్లు చేయుట రక్షణమునకు పరమత్వము. అటువంటి పరమ రక్షణ స్థానమునం దీ యశ్వము నుంచుము. ఈ యశ్వము వాయువువలె శీఘ్రగామి. ఉదకముల కధిపతియైన వరుణునకు నాభి స్థానీయ మైనది. స్వోదర మధ్యవర్తియగు నాభి వస్త్రప్రావరణాదికముచే రక్షించఁబడును. కనుక ఆ విధముగ ప్రియమగుటచే వరుణునిచే పాలింపఁదగినది. ఈ ప్రియత్వము నభిలక్షించియే "ప్రజాపతి ర్వరుణాయాశ్వ మనయత్" అని శ్రుతియందు చెప్పఁబడినది. అశ్వమేధ కాండమునందు కూడ "వారుణో వా అశ్వః" అని ఆమ్నాత మైనది.

మఱియు ఈ యశ్వము సముద్ర జలమధ్యమందు వడవా రూపమున పుట్టినది. కనుకనే "అప్సుయోనిర్వా అశ్వః" అని శ్రుతి చెప్పుచున్నది. నదులకు శిశు వైనది. నదులకు సముద్రుఁడు పతి కదా:. సముద్రజల మధ్యమందు పుట్టినదని చెప్పుటచే సముద్రున కశ్వము అపత్య మగుచున్నది. అందువలననే సముద్రుని భార్యలు అశ్వమునకు తల్లులు కనుక అశ్వము నదులకు శిశు వైనది. అశ్వము తనపై నధిరోహించిన పురుషుని గమ్యస్థానమునకు తీసికొనిపోవునట్టిది. అశ్వము మార్గమధ్యమున పరుగిడుచుండఁగా అశ్వఖురములచే పాషాణములు చూర్ణములుగాఁ చేయఁబడును. చూర్ణములైన ఆ పాషాణములను చూచి ఆ మార్గమున అశ్వము వెళ్లినదని తెలిసికొనుచున్నాము. కనుక అశ్వము అద్రిబుద్ధము. అద్రిభిః=క్షుద్రపాషాణైః, బోధితుం శక్యతే ఇతి, అద్రిబుద్ధమ్. (ఈ మంత్రమును పఠించుచు అశ్వ శిరస్సును అగ్నియందు ఉపధానము చేయవలెను.)

4. అర్థము: పశూనామ్=చతుష్పాత్తులైన పశువులలో, ఏకశఫమ్=ఒక గొరిసె కలదియు, కనిక్రదమ్=హేషారవ రూపమున అత్యంతము క్రందనము (అఱపు) కలదియు, వాజినేషు=శీఘ్రగతి కలప్రాణులలో, వాజినమ్=అత్యంత శీఘ్రగతి కలదియునగు, ఇమమ్=ఈ అశ్వమును, మా హింసీ:=హింసింపకుము. ఆరణ్యం గౌరమ్=అరణ్య సంబంధియైన సింహమును, తే=నీకొఱకు, అనుదిశామి=వెంటనే ఇచ్చుచున్నాము. తేన=ఆ సింహ భక్షణము చేత, తనువ:=జ్వాలారూపములైన నీ శరీరములను, చిన్వానా:=పోషించుకొనుచు; నిషీదా=ఈ యజ్ఞ స్థానము నందు కూర్చుండుము.

తాత్పర్యము: ఓ యగ్నీ!, చతుష్పాత్తులైన పశువులలో ఒక గొరిసె కల ఈ యశ్వమును హింసింపకుము. భక్షించవలెనని కోరిక ఉన్నచో అరణ్యకమైన సింహమును వెంటనే నీ కొసఁగుచున్నాను. ఆ సింహభక్షణముచే జ్వాలారూపములైన నీ శరీరములను పోషించుకొనుచు ఈ యజ్ఞస్థానమునందు కూర్చుండుము. ఈ యశ్వము హేషారవముతో ఎక్కువగ అఱచుచుండునది. శీఘ్రగతి గల ప్రాణులలో అత్యంతము శీఘ్రగామి. (ఇది అశ్వశిరస్సునకు సంబంధించిన ఉపస్థాన మంత్రము.)

5. అర్థము: పూర్వచిత్తౌ=పూర్వులైన మహర్షుల బుద్ధియందు (పూజ్యమ్=పూజ్యఁడుగా, వర్తమానమ్=ఉంటున్నవాఁడును), అజస్రమ్=ఎల్లప్పుడు, ఇన్దుమ్=పరమైశ్వర్యముతో కూడినవాఁడును, అరుషమ్=మర్మసంఘాతమును, భురణ్యుమ్=భరించు(పాలించు)చున్నవాఁడునగు, అగ్నిమ్=అగ్నిని, నమోభిఃనమస్కారములతో, (యుక్తఃకూడియున్న, అహమ్=నేను,) ఈడే=స్తుతించుచున్నాను. సఃఆ యగ్ని, (ఆదిత్యరూపేణ=ఆదిత్య రూపముతో, స్థిత్వా=ఉండి,) సర్వభిఃపర్వదినములైన అమావాస్యాది తిథులచేత, ఋతుశఃఆ యా ఋతువునందు, కల్పమానఃకర్మలను సంపాదించుచు, (వర్తతేఉంటున్నాఁడు. తాదృశ హే అగ్నేఃఅటువంటి ఓ యగ్నే!,) అదితిమ్=అఖండనీయముగ, విరాజమ్=ప్రకాశించుచున్న, గామ్=ఈ ఋషభ శిరస్సును, మా హింసీఃహింసింపకుము. "ఇది=పరమైశ్వర్యే" అను ధాతువునుండి ఇన్దు శబ్దము ఉత్పన్నము.

తాత్పర్యము: అగ్ని పూర్వులైన మహర్షులబుద్ధులచే ధ్యానింపఁబడువాఁడు. సదా పరమైశ్వర్య యుక్తుఁడు. యజమానుని మర్మములను (కిటుకులను) శత్రువులు వెల్లడించనట్లు కాపాడువాఁడు. అటువంటి అగ్నిని నమస్కార పూర్వక ముగ నేను స్తుతించుచున్నాను. ఆ యగ్ని ఆదిత్యరూపముతో ఉండి పర్వదినములైన అమావాస్యాది తిథులచే ఆ యా ఋతువులందు కర్మలను సంపాదించుచు ఉంటున్నాఁడు. అటువంటి ఓ అగ్నీ! అఖండనీయముగ విరాజిల్లుచున్న ఈ ఋషభ శిరస్సును హింసింపకుము. (ఈ మంత్రము ఋషభ శిరస్సును ఉపధానము చేయునప్పుడు పఠించవలసినది.)

6. అర్థము: హే అగ్నేఃఓ అగ్నీ!, సముద్రమ్=బాగుగ ఉన్నత మైనదియు, శతధారమ్=స్వజాతీయ ధేనువు మూలమున శతసంఖ్యాక క్షీరధారలు కలదియు, ఉత్సమ్=(కనుకనే) జలప్రవాహ సదృశమైనదియు, భువనస్యభువనముయొక్క, మధ్యే=మధ్యమందు, వ్యచ్యమానమ్=సేవించఁబడుచున్నదియు, ఘృతం దుహానామ్=స్వజాతీయ ధేనుక్షీరాదిద్వారా ఘృతదోహన యుక్తమును, అదితిమ్=అఖండనీయము నగు, ఇమమ్=ఈ ఋషభ శిరస్సును, జనాయ=యజమానునికొఱకు, మా హింసీఃహింసింపకుము. పరమే వ్యోమన్=ఉత్తమ రక్షణమందు (ధేహి=ఉంచుము.) తే=నీ కొఱకు, ఆరణ్యమ్=అరణ్య సంబంధియగు, గవయమ్=గో సదృశమైన మృగవిశేషమును, అనుదిశామి=వెంటనే ఇచ్చుచున్నాను. తేన=ఆ గవయమృగ భక్షణముచేత, తనువఃశ, చిన్వానఃశ, నిషీద.

తాత్పర్యము: ఓ అగ్నీ! యజమానార్థము ఈ ఋషభ శిరస్సును హింసింపకుము. ఉత్తమమైన వివిధ రక్షణమునందుంచుము. శేషము సుగమము. ఇది ఋషభ శిరస్సునకు సంబంధించిన ఉపస్థాన మంత్రము.

7. అర్థము: హే అగ్నేఃఓ అగ్నీ!, త్వష్టుఃరూపనిర్మాతయైన త్వష్టయొక్క అనుగ్రహమువలన, వరూత్రిమ్=వరణీయ రూపముతో కూడినదియు, వరుణస్యఅనిష్ట నివారకుఁడైన అగ్నికి, నాభిమ్=నాభిస్థానీయమును, పరస్మాత్=శ్రేష్ఠమైన, రజసఃజగద్రంజనమైన ప్రజాపతియొక్క ఉరస్సునుండి, జజ్ఞానామ్=పుట్టినదియు, మహిమ్=గొప్పదియు, సాహస్రిమ్=సహస్ర మూల్యము కలదియు, అసురస్య మాయామ్=స్వర్భానువనెడి అసుర సంబంధిగా నిర్మిత మైనదియునగు, అవిమ్=పొట్టేలు తలను, మా హింసీఃహింసింపకుము. పరమే వ్యోమన్=ఉత్తమ రక్షణమందు, ధేహి=ఉంచుము.

తాత్పర్యము: ఓ అగ్నీ! ఈ పొట్టేలు తలను హింసింపకుము. దీనినిఉత్తమ రక్షణమునందుంచుము. ఇది రూపనిర్మాత యైన త్వష్టయొక్క అనుగ్రహమువలన వరణీయ రూపముతో కూడినది. అనిష్టమును పోఁగొట్టునట్టి అగ్నికి నాభిస్థానీయ మైనది. శ్రేష్ఠమును, జగత్తును రంజింపఁజేయునదియునైన ప్రజాపతియొక్క ఉరస్సునుండి పుట్టినది. సహస్ర మూల్యము కలది. స్వర్భానువను అసురునకు సంబంధిగా నిర్మితము. ఇది వృష్ణి శిరస్సుయొక్క ఉపధానమంత్రము. వృష్ణి=పొట్టేలు.)

8. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, వరుణస్య మాయామ్=అనిష్ట నివారకుఁడైన అగ్నికి సంబంధిగా నిర్మించఁబడినదియు, ద్విపదామ్=మనుష్యులయొక్క, చతుష్పదామ్=గవాది పశువులయొక్కయు, త్వచమ్=త్వక్సదృశ మైన దియు, త్వష్టుఃత్వష్ట్ర ప్రజాపతినుండి, (ఉత్పద్యమానానామ్=పుట్టుచున్న,) ప్రజానామ్=ప్రజలలో, ప్రథమం జనిత్రమ్=ప్రధానమైనదిగా పుట్టినదియునగు, ఇమామ్ ఊర్ణాయుమ్=వృష్ఠి శిరోరూపమైన ఈ అవిని (పొట్టేలును), మా హింసీఃహింసింపకుము. పరమే వ్యోమన్=ఉత్తమమైన రక్షణమునందు, (ధేహి=ఉంచుము.) తే=నీ కొఱకు, ఆరణ్యమ్ ఉష్ట్రమ్=అరణ్య సంబంధియగు ఒంటెను, అనుదిశామి=వెంటనే ఇచ్చుచున్నాను. తేన=ఆ ఉష్ట్రభక్షణముచే, తనువఃజ్వాలారూపములైన శరీరములను, చిన్వానఃపోషించుకొనుచు, నిషీద=ఈ యజ్ఞస్థానమునందు కూర్చుండుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! ఈ వృష్ఠి శిరోరూపమైన అవిని హింసింపకుము. దీనిని ఉత్తమ రక్షణమునం దుంచుము. ఈ పొట్టేలు అనిష్ట నివారకుఁడైన అగ్నికి సంబంధిగా నిర్మితమైనది. శరీరము త్వక్కుచే (చర్మముచే) ఆవృతమైన విధముగ మనుష్యులు శీతబాధను నివారించుకొనుటకై పొట్టేలు చర్మముతో నిర్మితమైన కంబలిచే తమశరీర ములఁ నాచ్ఛాదించుకొందురు. అట్లే అశ్వములు ఎద్దులు మున్నగు చతుష్పాత్తులైన జంతువులు బరువును మోయునప్పుడు మెత్తఁదనమునకై వానిపృష్ఠభాగమున కంబలిని కప్పుదురు. ఈ కారణముచే త్వక్సదృశ మని చెప్పఁబడినది. త్వష్ట్రప్రజాపతి సమీపమునుండి పుట్టుచున్న ప్రజల మధ్యమున ప్రధాన మైనదిగా సృష్టించఁబడినది. ఇచట పొట్టేలునకుఁ గల ప్రాధాన్యము వీర్యవత్త్వ రూపమైనది. "తస్మాత్తే వీర్యావన్తో వీర్యాద్ధ్యసృజ్యన్త" విరాట్పురుషునియొక్క బాహువులనుండి పుట్టిన సర్వప్రాణులను వీర్యవంతులనుగా ఈ శ్రుతి చెప్పుచున్నది. ఓ యగ్నీ! భక్షించవలెనని కోరిక ఉన్నచో నీకు వెంటనే ఆరణ్యకమైన ఒంటెను ఒనఁగుచున్నాను. ఆ ఉష్ట్రభక్షణముచే జ్వాలారూపములైన శరీరములను పోషించుకొనుచు ఈ యజ్ఞస్థానము నందు కూర్చుండుము. ఇది వృష్ఠిశిరస్సుయొక్క ఉపస్థాన మంత్రము.

9. అర్థము: యఃఅగ్నే!=ఏ యగ్నీ, అగ్నేః=ప్రజాపతినుండి, తపసఃఅధి జాతఃసృష్టిసంకల్పరూపమైన తపస్సు నాధారముగ పుట్టినవాఁడై, పృథివ్యాఃఉపరి=భూమి కుపరిభాగమునందు, ఉత వా=మఱియు, దివస్పరి=స్వర్గమున కుపరిభాగమునందును, శోచాత్=తాపమును కలుగఁజేయుచున్నాఁడో, యేన=ఏ బస్త (మేఁక పోతు) రూపమున, విశ్వకర్మా=జగత్తును సృష్టించిన విశ్వకర్మ, ప్రజాఃపశువులను ప్రజలను, వ్యానట్=వ్యాపించెనో, హే అగ్నే!=ఓ యగ్నీ!, తే=అటువంటి నీయొక్క, హేడఃకోపము, తమ్=ఆ మేఁకపోతును, పరివృణక్తు=అంతటను విడువఁబడినదిగా చేయుము. నశింపఁజేయవలదని అర్థము.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు ప్రజాపతియొక్క సృష్టిసంకల్పరూపమైన తపస్సునుండి పుట్టినవాఁడవై భూమిపైని, స్వర్గము పైని తపించుచున్నావు. (తాపమును కలుగఁజేయుచున్నావు.) సృష్టికర్తయగు విశ్వకర్మ బస్తరూపమున ప్రజలను పశువులను వ్యాపించియుండెను. ఓ యగ్నీ! అటువంటి నీ కోపము విశ్వకర్మయొక్క సృష్టికి కారణమైన మేఁకపోతును హింసింపకుము. "తతోఽజస్తూపరఃసమభవత్తగ్ం స్వాయై దేవతయా అలభత తతో వై స ప్రజాఃపశూనసృజత" అను శ్రుతి ప్రజాపశు సృష్టికి బస్తమును సాధనముగ చెప్పినది. పరివృణక్తు=పరివర్జితం కరోతు. (ఇది బస్త శిరస్సుయొక్క ఉపధాన మంత్రము. బస్తము=మేఁకపోతు.)

10. అర్థము: హి=ఏ కారణమువలన, అజా=మేఁక, అగ్నేః=అగ్నియొక్క, గర్భాత్=ఉదరమునుండి, అజనిష్ట=పుట్టెనో, సా వై=ఆ మేఁకయే, అగ్రే=ఉత్పత్త్యనంతరము, జనితారమ్=స్రోత్పాదకుఁడైన ప్రజాపతిని, అపశ్యత్=చూచెను. తయా=ఆ మేఁకచే, మేధ్యాసఃయజ్ఞయోగ్యులైన యజమానులు, రోహమ్=స్వర్గమును, ఉపా

యన్=సమీపముననే (విలంబము లేకుండగనే) పొందిరి. (కిం చ=మఱియు,) దేవాఃదేవతలు, అగ్రే=పూర్వజన్మమందు, తయా=ఆ మేఁకచేత, (కర్మాణి=కర్మలను, అనుష్ఠాయ=ఆచరించి,) దేవతామ్=దేవత్వమును, ఆయన్=పొందిరి. తే=నీకొఱకు, ఆరణ్యమ్=అరణ్య సంబంధియగు, శరభమ్=సింహఘాతియగు శరభ మృగమును, అనుదిశామి=వెంటనే ఒసఁగుచున్నాను. తేన=ఆ శరభ భక్షణముచే, తనువఃనీ శరీరములను, చిన్వానఃపోషించుకొనుచున్న వాఁడవై, నిషీద=ఈ యజ్ఞస్థానమునందు కూర్చుండుము.

తాత్పర్యము: మేఁక పూర్వము అగ్నియొక్క ఉదరమునుండి పుట్టినది. ఆ మేఁకయే ప్రజాపతినుండియు పుట్టినది. కనుకనే "స ఆత్మనో వపా ముదక్ఖిదత్తామగ్నౌ ప్రాగృహ్ణత్తతోఽజస్తూపరఃసమభవత్" అను శ్రుతి "ప్రజాపతి తన శరీరమునుండి వపను తీసి దానిని అగ్నియందు పడవైచెను. దానినుండి మేఁక పుట్టెను" అని చెప్పియుండుటచే మేఁకకు ప్రజాపతి కూడ జనకుఁడని తెలియుచున్నది. ఆ మేఁక స్వోత్పాదకుఁడైన ప్రజాపతిని ఉత్పత్త్యనంతరమే చూచెను. ఈ విధముగ ప్రశస్తమైన మేఁకచేత యజ్ఞము చేయుట కర్తలైన యజమానులు విలంబము లేకుండనే స్వర్గమును పొందుచున్నారు. మఱియు ఇప్పుడు ఉన్నటువంటి దేవతలు పూర్వ జన్మమునందు ఆ మేఁకచే కర్మలనాచరించి దేవత్వము నొందిరి. ఈ బస్త శిరస్సుయొక్క మహిమ ఇంత గొప్పది. ఓ యగ్నీ! సింహమును చంపునట్టి క్రూరమైన 'శరభ' మృగమును నీ కొసఁగెదను. ఆ శరభమృగ భక్షణముచే నీ శరీరములను పోషించుకొనుచు ఈ యజ్ఞ స్థానమునందు కూర్చుండుము. (ఇది బస్త శిరస్సునకు సంబంధించిన ఉపస్థాన మంత్రము.)

దశమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే ద్వితీయప్రపాఠక ఏకాదశోఽనువాకః।

మూలము: [1]ఇన్ద్రాగ్నీ రోచనా దివః పరి వాజేషు భూషథః। తద్వాం చేతి ప్ర వీర్యమ్। [2]శ్నథద్వృత్రముత
సనోతి వాజమిన్ద్రాయో అగ్నీ సహురీ సపర్యాత్। ఇరజ్యన్తా వసవ్యస్య భూరేః సహస్తమా
సహసా వాజయన్తా। [3]ప్ర చర్షణిభ్యః పృతనా హవేషు ప్ర పృథివ్యా రిరిచాథే దివశ్చ। ప్ర
సిన్ధుభ్యః ప్ర గిరిభ్యో మహిత్వా ప్రేన్ద్రాగ్నీ విశ్వా భువనాఽత్యన్యా। [4]మరుతో యస్య హి
(ఁ)క్షయే పాథా దివో విమహసః। స సుగోపాతమో జనః। [5]యజ్ఞైర్వా యజ్ఞవాహసో విప్రస్య
వా మతీనామ్। మరుతః శృణుతా హవమ్। [6]శ్రియసే కం భానుభిః సం మిమిక్షిరే తే రశ్మిభిస్త
ఋక్వభిః సుఖాదయః। తే వాశీమన్త ఇష్మిణో అభీరవో విద్రే ప్రియస్య మారుతస్య ధామ్నః।
[7]అవ తే హేడ ఉదుత్తమమ్। [8]కయా నశ్చిత్ర ఆ భువదూతీ సదావృధః సఖా। కయా
శచిష్ఠయా వృతా। [9]కో అద్య యుఙ్క్తే ధురి గా ఋతస్య శిమీవతో భామినో దుర్హృణాయూన్।
ఆసన్నిష్మాన్నృతస్పావో మయోభూన్య ఏషాం భృత్యామృణధత్స జీవాత్। [10]అగ్నే నయాఽఽ
దేవానాగ్ం [11]శం నో భవన్తు వాజేవాజే [12]అస్వగ్నే సధిష్టవ సౌషధీరను రుధ్యసే। గర్భే
సఞ్జాయసే పునః। [13]వృషా సోమ ద్యుమాగ్ం అసి వృషా దేవ వృషవ్రతః। వృషా ధర్మాణి
దధిషే। [14]ఇమం మే వరుణ తత్త్వా యామి [15]త్వం నో అగ్నే స త్వం నో అగ్నే ॥3॥

(హి వృతా మ ఏకాదశ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే ద్వితీయప్రపాఠక ఏకాదశోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: దశమానువాకమునందు పశు శిరస్సుల ఉపధానము చెప్పఁబడినది. ఈ ఏకాదశానువాకమునందు యాజ్యానువాక్యలు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: దివఃఁ=ద్యులోకమునకు, రోచనాఁ=భాసకులైన, హే ఇన్ద్రాగ్నీ!ఁ=ఓ ఇంద్రాగ్నులారా!, వాజేషు=హవీరూపము లైన అన్నములందు, (భాగమ్=భాగమును,) పరిభూషథఃఁ=అంతటను పొందుచున్నారు. తత్=ఆ కారణము వలన, వామ్=మీయొక్క, వీర్యమ్=సామర్థ్యము, ప్రచేతఃఁ=లోకమునం దందఱిచేతను ప్రకర్షగ తెలియఁబడినది.

తాత్పర్యము: ద్యులోకమును భాసింపఁజేయునట్టి ఓ యింద్రాగ్నులారా!, మీరు హవిస్సు లనెడి అన్నములందు భాగమును పొందుచున్నారు. కనుక లోకమునందు అందఱు మీ సామర్థ్యమును తెలిసికొనియున్నారు. (చాతుర్మాస్యలందలి) వరుణప్రఘాస మనెడి పర్వమునందు "ఐన్ద్రాగ్న మేకాదశకపాలం నిరుప్తీ మామిక్షాం వారుణీ మామిక్షాం కాయ మేకకపాలమ్" అని నాలుగు హవిస్సులు విహితము లైనవి. అందు ఇంద్రాగ్నులు దేవతలుగాఁ గల పురోడాశ హవిస్సునకు ఇది పురోనువాక్య.)

2. అర్థము: యఃఁ=ఏ యజమానుఁడు, సహూరీఁ=సమానమైన ఆహ్వానము కలవారును, భూరేఃఁ=గొప్పదియైన, వసవ్యస్యఁ=ఈశ్వరత్వమును, ఇరజ్యన్తాఁ=పొందినవారును, సహసాఁ=స్వకీయ బలముచేత, సహస్తమాఁ=పరబలము నతిశయముగ పరిభవించువారును, వాజయన్తాఁ=తమకు అన్నమును కోరువారునగు, ఇన్ద్రాగ్నీఁ=ఇంద్రాగ్నులను, సపర్యాత్=సేవించుచున్నాఁడో, సఃఁ=ఆ యజమానుఁడు, వృత్రమ్=శత్రువును, శ్నథత్=నశింపఁజేయుచున్నాఁడు. ఉతఁ=మఱియు, వాజమ్=అన్నమును, సనోతిఁ=అందఱకు ఇచ్చుచున్నాఁడు.

తాత్పర్యము: ఇంద్రాగ్నులు సమానాహ్వానము కలవారు. గొప్ప ఈశ్వరత్వమును పొందినవారు. తమ బలముచేత వర బలమును తిరస్కరించువారు. తమకు అన్నమును కోరుచున్నవారు. అట్టి ఇంద్రాగ్నులకు సపర్య చేయుట వలన యజమానుఁడు శత్రువును నశింపఁజేయుచున్నాఁడు. అందఱకు అన్నము నొసఁగుచున్నాఁడు. (పూర్వోక్తమైన పురోడాశ హవిస్సునకు ఇది యాజ్య.)

3. అర్థము: హే ఇన్ద్రాగ్నీ!ఁ=ఓ ఇంద్రాగ్నులారా!, (యువామ్=మీరు,) పృతనాఁ=సంగ్రామములందు, హవేషుఁ=హవిస్సును స్వీకరించుటకై న ఆహ్వానములందును, చర్షణిభ్యఃఁ=సంచరించుచున్న మనుష్యులకంటె, ప్రరిరిచాథేఁ=అతిరిక్తులగుచున్నారు. సర్వమనుష్యులను అతిక్రమించి యుంటున్నారని యర్థము. పృథివ్యాఃఁ=భూమికంటెను, దివశ్చఁ=ద్యులోకముకంటెను, ప్రరిరిచాథే. పృథివిని దివిని అతిక్రమించి యుంటున్నారని యర్థము. సిన్ధుభ్యఃఁ=సముద్రములకంటెను, ప్రరిరిచాథే. గిరిభ్యఃఁ=పర్వతములకంటెను, ప్రరిరిచాథే. కిం ఖహునాఃఁ=వేయేల?. అత్యన్యాఁ=అత్యంతము ఇతరములైన, విశ్వా భువనాఁ=సర్వలోకములను, మహిత్వాఁ=స్వకీయ మహిమచేత, ప్రరిరిచాథేఁ=అతిక్రమించి యుంటున్నారు.

తాత్పర్యము: ఓ యింద్రాగ్నులారా! మీరు ఉభయులు హవిస్సును స్వీకరించుటకై ఆహ్వానించువారును, యుద్ధములలో పాల్గొనువారునగు సర్వ మనుష్యులను అతిక్రమించియుంటున్నారు. ఆ విధముగనే పృథివిని, దివిని, సము

ద్రములను పర్వతములను అతిక్రమించి ఉంటున్నారు. వేయేలఁ అత్యంతము ఇతరములైన సర్వలోకములను మీ మహిమచేత అతిక్రమించి ఉంటున్నారు. (పూర్వోక్త పురోడాశ హవిస్సునకే ఇది వికల్పితమైన యాజ్య.)

4. అర్థము: విమహసఃవిశిష్టమైన తేజస్సు కలిగిన, హే మరుతఃఓ మరుత్తులారా!, దివఃద్యులోకమునుండి, (ఆగతాఃయూయమ్వచ్చిన మీరు,) యస్యఏ యజమానునియొక్క, క్షయే హిగృహమునందైతే, పాథారక్షణమును చేయుచున్నారో, సఃజనఃఆ యజమానుఁడు, సుగమోపాతమఃఅతిశయముగ రక్షకుఁడు, (భవతుఅగుఁగాక.)

తాత్పర్యము: విశిష్ట తేజస్సు కల ఓ మరుత్తులారా! దివినుండి వచ్చిన మీరు యజమానుని గృహమునందు రక్షణమును కల్పించినారు. కనుక ఆ యజమానుఁడు అత్యంతను రక్షకుఁడగుఁగాక. (మరుద్దేవతాకమైన ఆమిక్ష యనెడి హవిస్సునకు ఇది పురోనువాక్య.)

5. అర్థము: యజ్ఞవాహసఃయజ్ఞమును వహించునట్టి, హే మరుతఃఓ మరుత్తులారా!, యజ్ఞైఃవాయజ్ఞములచేతనైనను, హవమ్నా యాహ్వానమును, శ్రుణుతా(త)వినుఁడు. వాలేదా, విప్రస్యయజమానునియొక్క, మతీనామ్చిత్తవృత్తులయొక్క, (అనుగ్రహాయఅనుగ్రహముకొఱకు,) హవమ్, శ్రుణుత.

తాత్పర్యము: యజ్ఞమును వహించునట్టి ఓ మరుత్తులారా!, యజ్ఞముల నిమిత్తముగాఁగాని, యజమానునియొక్క చిత్తవృత్తుల ననుగ్రహించుటకుఁగాని నా ఆహ్వానమును వినుఁడు. (పూర్వోక్త మరుద్దేవతాక హవిస్సున కిది వికల్పితమైన పురోనువాక్య.)

6. అర్థము: తేఆ మరుత్తులు (వాయువులు), కం శ్రియసేప్రాణులచే ఆశ్రయించఁబడుటకొఱకు, భానుభిఃసూర్యరశ్ములతో కూడినవారగుచు, సంమిమిక్షిరేమేఘవృష్టిచే భూమిని బాగుగ తడుపుటకు ఇచ్ఛయించుచున్నారు. తేఆ మరుత్తులు, ఋక్వభిఃయాజ్యా పురోనువాక్యరూప ఋక్కులచే, (స్తుతాఃసన్తఃస్తుతించఁబడినవారగుచు,) సుఖాదయఃశోభనమైన హవిస్సును భక్షించినవారు. తేఆ మరుత్తులు, వాశీమన్తఃఉత్సాహ జనిత ఘోషరూప బహువిధ శబ్దము కలవారును, ఇష్మిణఃస్వగృహములను గూర్చి వెళ్లినవారును, అభీరవఃభయము లేనివారునై, ప్రియస్యప్రియమైన, మారుతస్యమరుత్సంబంధియైన, ధామ్నఃస్థానమును, (ద్వితీయార్థే షష్ఠీ.) విద్రేపొందిరి.

తాత్పర్యము: పూర్వోక్తులైన వాయువులు పురోభాగమున వీచుచున్నవారై సుఖముగ ప్రాణులచే ఆశ్రయింపఁబడుటకొఱకు సూర్యరశ్ములతో కూడినవారగుచు మేఘవృష్టిచే భూమిని తడుపుటకు ఇచ్ఛయించుచున్నారు. ఆ మరుత్తులు యాజ్యా పురోనువాక్య రూపములైన ఋక్కులచే స్తుతించఁబడినవారగుచు శోభనమైన హవిస్సును భక్షించినవారు. అందువలన ఆ మరుత్తులు ఉత్సాహమువలన కలిగిన ఘోషరూపములైన బహువిధ శబ్దములు కలవారును, స్వగృహములను గూర్చి వెళ్లినవారును, తమ కార్యము సిద్ధించుటచే విఘ్నకారులైన అసురులవలన భయము లేనివారునై ప్రియమైన తమ స్థానమును పొందిరి. (పూర్వోక్త మరుద్దేవతాక హవిస్సున కిది యాజ్య.)

7. అర్థము: "అప తే హేడ". ఇది పురోనువాక్య. "ఉదు త్తమమ్". ఇది యాజ్య. ఈ ఉభయము "వైశ్వానరో న ఊత్యా" అను అనువాకమునందు వ్యాఖ్యాతము. ("వారుణీ మామిక్షామ్" అను వరుణ దేవతాకమైన ఆమిక్షా రూప హవిస్సు యొక్క యాజ్యాపురోనువాక్యలకు ఇవి ప్రతీకములు.)

8. అర్థము: కయా ఊతీ (త్యా)=ప్రజాపతి సంబంధియైన రక్షణముచే, సదావృధఃఎల్లప్పుడు వృద్ధి నొందుచున్నదియు, సఖా=సఖివలె ప్రియ మైనదియునైన, చిత్రఃవిచిత్రమైన ఈ యజ్ఞము, నఃమమ్ముఁగూర్చి, ఆభువత్=వచ్చినది. సఃఆ యజ్ఞము, కయా=ప్రజాపతి సంబంధమైన, శచిష్ఠయా=అతిశయితమైన శక్తితో, వృతా=కూడియున్నది.

తాత్పర్యము: 'కా' అనునది ప్రజాపతి వాచకము. స్త్రీలింగము. ఊతి శబ్దము రక్షణ వాచకము. విచిత్రమైన ఈ యజ్ఞము ప్రజాపతియొక్క రక్షణముచే మాకు లభించినది. ఇది సదా వృద్ధి నొందునట్టిది. సఖివలె ప్రియ మైనది. మఱియు అతిశయితమైన ప్రజాపతియొక్క శక్తితో కూడియున్నది. (పూర్వోక్త వారుణ హవిస్సున కిది యాజ్య.)

9. అర్థము: కఃప్రజాపతి, అద్యఈ దినమున, ఋతస్య ధురియజ్ఞముయొక్క అగ్రభాగమునందు, శమీవతఃకర్మయుక్తములును, ధామినఃస్వార్థప్రకాశకములును, దుర్ధృషాయూన్దుఃఖమును పోఁగొట్టు స్వభావము కలవియు, ఆసన్నిషూన్మా ముఖమును పొందునవియు, హృత్స్వసఃస్తుతింపఁబడిన వారియొక్క హృదయములం దుంటున్నవియు, మయోభూన్సుఖమును కలుగఁజేయునవియునగు, గాఃస్తుతిరూపము లైన మా వాగ్విశేషములను, యుజ్ఞే-తన మనస్సునందు సంధానము చేయుచున్నాఁడు. యఃఏ యజమానుఁడు, ఏషామ్ఈ వాక్కులయొక్క, భృత్యామ్భరణక్రియను, ఋణధత్వృద్ధి చేయుచున్నాఁడో, సఃఆ యజమానుఁడు, జీవాత్చిరకాలము జీవించుఁగాక.

తాత్పర్యము: ప్రజాపతి ఈ దినమున యజ్ఞము ప్రవృత్తమగు సమయమునందు స్తుతిరూపములైన మా వాక్కులను తన మనస్సునందు సంధానము చేయుచున్నాఁడు. మా వాగ్విశేషములు కర్మయోగ్యములు. స్వార్థమును తెలియఁ జేయునవి. దుఃఖమును పోఁగొట్టునవి. మా ముఖమును పొందునవి. స్తుతింపఁబడినవారి హృదయములందు ఉండునవి. ఈ వాగ్విశేషములచే మాటిమాటికి స్తుతించుచున్న యజమానుఁడు చిర కాలము జీవించుఁగాక. (పూర్వోక్త హవిస్సునకు ఇది యాజ్య.)

10. అర్థము: "అగ్నే నయ సుపథా". ఇది పురోనువాక్య. "అ దేవానామపి పన్థామ్". ఇది యాజ్య. ఈ ఉభయము "ఉభావామిన్ద్రాగ్నీ" అను అనువాకమునందు వ్యాఖ్యాతము. (ఈ రెండును స్విష్టకృత్తుయొక్క యాజ్యానువాక్యలకు ప్రతీకములు.)

11. అర్థము: "శం నో భవన్తు వాజినో హవేషు". ఇది పురోనువాక్య. "వాజేవాజేఽవత వాజినః." ఇది యాజ్య. ఈ ఉభయము "దేవస్యాహగ్ం సవితుః" అను అనువాకమునందు వ్యాఖ్యాతము. (ఆమిక్షా నిష్పాదియైన వాజిన హవిస్కుయొక్క యాజ్యా పురోనువాక్యలకు ఇవి ప్రతీకములు.)

12. అర్థము: హే అగ్నే!ఓ యగ్నీ!, తవనీయొక్క, సధిఃబలము, అప్సుఉదకములందు, (వర్తతేఉంటున్నది. సఃత్వమ్అటువంటి నీవు,) ఓషధీఃఓషధులను, అనురుధ్యసేఅనుసరించుచున్నావు. గర్భేఅరఁటుల గర్భమునందు, సన్ఉన్నవాఁడవై, పునఃమఱల, జాయసేపుట్టుచున్నావు.

తాత్పర్యము: ఓ యగ్ని! నీ బలము ఉదకములందు ఉంటున్నది. అటువంటి నీవు వ్రీహి యవాదులైన ఓషధులను జాతరాగ్ని రూపమున స్వీకరించుటవలన వాని సమసరించుచున్నావు. అరణుల గర్భమునం దున్నవాడ వగుచు మాటిమాటికి పుట్టుచున్నావు. (అవభృథమునందు ప్రథమాజ్యభాగమునకు ఇది పురోనువాక్య.)

13. అర్థము: హే సోమ!=ఓ సోమదేవా!, త్వమ్=నీవు, వృషా=కోరికలను వర్షించువాడవు, ద్యుమాన్=దీప్తిమంతుడవును, అసి=అగుచున్నావు. హే దేవ=ఓ సోమదేవా!, వృషా ఇతి=నీవు కోరికలను వర్షించువాడ వగుటవలన, వృష వ్రతః=వర్షించుట నిమిత్తము వ్రతము కలవాడవు. వృషా=వర్షింపజేయువాడ వగుటవలన, ధర్మాణి=పుణ్యములను, దధిషే=ధరింపజేయుచున్నావు.

తాత్పర్యము: ఓ సోమదేవా! నీవు కోరికలను వర్షించువాడవు. దీప్తిమంతుడవును. కోరికలను వర్షించువాడవు కనుకనే కోరికలను వర్షించునిమిత్తము కర్మ కలవాడవు. నీవు కోరికలను వర్షించువాడవు కనుకనే పుణ్యములను ధరింపజేయుచున్నావు. (అవభృథమునందు ద్వితీయాజ్యభాగమున కిది పురోనువాక్య.)

14. అర్థము: "ఇమం మే వరుణ శ్రుధీ" ఇది పురోనువాక్య. "తత్త్వా యామి బ్రహ్మణా వన్దమానః". ఇది యాజ్య. ఈ ఉభయము "ఇన్ద్రం వో విశ్వతస్పరీన్ద్రం నరః" అను అనువాకమునందు వ్యాఖ్యాతము. (ఇవి వరుణ దేవతాకములైన యాజ్యానువాక్యలకు ప్రతీకములు.)

15. అర్థము: "త్వం నో అగ్నే వరుణస్య." ఇది పురోనువాక్య. "స త్వం నో అగ్నేభవ." ఇది యాజ్య. ఈ ఉభయము "ఆయుర్దా అగ్నే" అను అనువాకమునందు వ్యాఖ్యాతము. (ఇవి అగ్ని వారుణ స్విష్టకృత్తుయొక్క సంయాజ్యలకు ప్రతీకములు.)

ఏకాదశానువాకము సమాప్తము.

ద్వితీయ ప్రపాఠకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే తృతీయః ప్రపాఠకః।

తత్ర ప్రథమోఽనువాకః।

హరిః ఓమ్

మూలము: [1]అపాం త్వేమన్త్సాదయామ్యపాం త్వోద్మన్త్సాదయామ్యపాం త్వా భస్మన్త్సాదయామ్యపాం త్వా జ్యోతిషి సాదయామ్యపాం త్వాఽయనే సాదయా[2]మ్యర్ణవే సదనే సీద సముద్రే సదనే సీద సలిలే సదనే సీదాపాం క్షయే సీదాపాగ్ం సధిషి సీదా[3]పాం త్వా సదనే సాదయామ్యపాం త్వా సధస్థే సాదయామ్యపాం త్వా పురీషే సాదయామ్యపాం త్వా యోనౌ సాదయామ్యపాం త్వా పాథసి సాదయామి [4]గాయత్రీ ఛన్ద స్త్రిష్టుప్ఛన్దో జగతీ ఛన్దోఽనుష్టుప్ఛన్దః పఙ్క్తి శ్ఛన్దః ॥౧॥ (యోనౌ పఞ్చదశ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే తృతీయప్రపాఠకే ప్రథమోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: ద్వితీయ ప్రపాఠకమునందు చయనమునకు సంబంధించిన చితిక్షేత్రము నిరూపించఁబడినది. ఈ తృతీయ ప్రపాఠకమునందు పంచ చితులు చెప్పఁదగి యున్నవి, వానిలో ప్రథమ చితికి సంబంధములైన అపస్య నామకములైన ఇష్టకలు ఈ ప్రథమానువాకమునందు చెప్పఁబడుచున్నవి. ఈ తృతీయ ప్రపాఠకమునందు పదుమూఁడు అనువాకములు కలవు. అందు మొదటి పండ్రెండు అనువాకములలో పంచ చితులు నిరూపించఁబడును. త్రయోదశానువాకమునందు యాజ్యానువాక్యలు చెప్పఁబడును.

1. అర్థము: హే ఇష్టకే!=ఓ యిష్టకా!, త్వా=నిన్ను, అపామ్ ఏమన్=జలసంబంధియైన ప్రవాహాది గమన ప్రకారమునందు, సాదయామి=ఉంచుచున్నాను. హే ఇష్టకే!=ఓ యిష్టకా!, త్వా=నిన్ను, అపామ్ ఓద్మన్=అలల రూపమైన ఉదకమునందు, సాదయామి=ఉంచుచున్నాను. హే ఇష్టకే!, త్వా, అపాం భస్మన్=ఉదకములకు భాసకమైన శుక్లరూపమునందు, సాదయామి. హే ఇష్టకే!, త్వా, అపాం జ్యోతిషి=ఉదకములయొక్క ప్రకాశ నిర్మలత్వమునందు, సాదయామి. హే ఇష్టకే!, త్వా, అపామ్ అయనే=ఉదక సంబంధమైన నదీ కూపాద్యాధారమునందు, సాదయామి.

తాత్పర్యము: చయన కర్మయందు అయిదు చితులుండును. వానిలో ప్రథమ చితికి సంబంధించిన అపాస్య నామకములైన ఇష్టకల నుపధానము చేయవలెను. ఇందు అయిదు మంత్రములు కలవు. "అపాం త్వోమన్థ్సాదయామి" అనునది ఒక మంత్రము. ఇట్లే మిగిలిన నాలుగు మంత్రములు "అపాం.....సాదయామి" అని యీ విధముగ నున్నవి. ఈ అయిదు మంత్రములను పఠించుచు చితికి తూర్పుదిక్కునందు అపాస్యేష్టకల నుపధానము చేయవలెను. ఈ యిష్టకోపధాన మంత్రములు అన్నియు అప్పబ్ద ఘటితములై యుండుటచే ఈ యిష్టకలు అపాస్య నామకములైనవి. తాత్పర్యము స్పష్టము.

2. అర్థము: హే ఇష్టకే!=ఓ ఇష్టకా!, త్వమ్=నీవు, అర్ణవే సదనే=సముద్రమువలె ప్రౌఢమైన తటాకాది రూప స్థానమునందు, సీద=కూర్చుండుము. హే ఇష్టకే!, త్వమ్, సముద్రే సదనే=సముద్ర రూప స్థానమునందు, సీద=కూర్చుండుము. హే ఇష్టకే!, త్వమ్, సలిలే సదనే=జల సామాన్యరూప స్థానమునందు, సీద. హే ఇష్టకే, త్వమ్=అపాం క్షయే=ఉదకములు క్షీణించిన శుష్క తటాకాది స్థానమునందు, సీద. హే ఇష్టకే!, త్వమ్, అపాం సధిషి=ఉదకముల సంబంధియగు వర్షోపలము(వడగల్లు)నందు, సీద.

తాత్పర్యము: తాత్పర్యము అర్థమునందే వివరించబడినది. ఈ అయిదు మంత్రములను పఠించుచు చితికి దక్షిణ దిక్కునందు ఆయిదు ఇష్టకలను ఉపధానము చేయవలెను (ఉంచవలెను). ఇచట సలిల శబ్దముచే అనిర్ధారిత విశేషమైన జలమాత్రాధారము ఉపలక్షించబడినది. సధీ=సహ జలేన, ధీయతే=మేఘే స్థాప్యతే ఇతి, సధీ. జలముతో కూడ మేఘమునందు స్థాపించబడుచున్నది. 'వడగల్లు' అని యర్థము.

3. అర్థము: హే ఇష్టకే!, త్వా=నిన్ను, అపాం సదనే=ఉదకములకు స్థానమైన నద్యాదికమునందు, సాదయామి=ఉంచుచున్నాను. హే ఇష్టకే!, త్వా, అపాం సధస్థే=ఉదక సంబంధియైన మేఘమునందు, సాదయామి. హే ఇష్టకే!, త్వా, అపాం పురీషే=నదీగతములైన ఉదకములకు సంబంధించిన ఇసుకయందు, సాదయామి. హే ఇష్టకే!, త్వా, అపాం యోనౌ=ఉదకములకు కారణమైన అగ్నియందు, సాదయామి. హే ఇష్టకే!, త్వా, పాథసి=ఉదకములకు నిలయమైన సముద్రమునందు, సాదయామి.

తాత్పర్యము: ఓ యిష్టకా! నిన్ను నద్యాదులందు స్థాపించుచున్నాను. అద్భిః సహ విద్యుదాదయః యత్ర మేఘే తిష్ఠన్తి సః అయం మేఘః సధస్థః=ఉదకములతో కూడ విద్యుత్తు మున్నగునవి మేఘమునం దుండును అని వ్యుత్పత్త్యర్థము. యోని శబ్దమునకు జలకారణమైన అగ్ని అర్థము. "అగ్నేరాపః" అను శ్రుతి ప్రమాణము. పీయతే జలం జీమూతైః అత్రేతి పాథః=సముద్రము. సముద్రమునందలి జలము మేఘముచే గ్రాహగబడునని వ్యుత్పత్త్యర్థము. (ఈ మంత్రముల నైదింటిని పఠించుచు అయిదు ఇష్టకలను చితికి పశ్చిమ దిక్కునందు ఉంచవలెను.)

4. అర్థము: హే ఇష్టకే!, త్వమ్=నీవు, గాయత్రీ ఛన్దాః=గాయత్రీ ఛందోరూపము, అసి=అగుచున్నావు. హే ఇష్టకే!, త్వమ్, త్రిష్టుప్ ఛన్దాః=త్రిష్టుప్ ఛందోరూపము, అసి. హే ఇష్టకే!, త్వమ్, జగతీ ఛన్దాః=జగతీ ఛందోరూపము, అసి. హే ఇష్టకే!, త్వమ్, అనుష్టుప్ ఛన్దాః=అనుష్టుప్ ఛందోరూపము, అసి. హే ఇష్టకే!, త్వమ్, పఙ్క్తిః ఛన్దాః=పంక్తి ఛందోరూపము, అసి.

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు గాయత్రీ త్రిష్టుప్ జగత్యనుష్టుప్పంక్తి ఛందస్సుల రూప మగుచున్నావు. (ఈ మంత్రములను పఠించుచు చితికి ఉత్తరపుదిక్కునందు అయిదు ఇష్టకల నుంచవలెను. ఈ ప్రథమానువాకమునందలి మంత్రములకు వ్యాఖ్యానరూపమైన బ్రాహ్మణము ఏతదిష్టకోపధాన విధాయకము పంచమ కాండమునందలి ద్వితీయ ప్రపాఠకగత దశమానువాకమునందు కలదు. ఈ విషయ మచట విపులముగ వ్రాయబడును.

ప్రథమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే తృతీయప్రపాఠకే ద్వితీయోఽనువాకః।

మూలము: ¹అయం పురో భువస్తస్య ప్రాణో భావాయనో వసన్తః ప్రాణాయనో గాయత్రీ వాసన్తీ గాయత్రియై గాయత్రం గాయత్రా దుపాగ్ంశు రుపాగ్ంశో స్త్రివృత్త్రివృతో రథంతరగ్ం రథంతరా ద్వసిష్ఠ ఋషిః ప్రజాపతి గృహీతయా త్వయా ప్రాణం గృహ్ణామి ప్రజాభ్యో²ఽయం దక్షిణా విశ్వకర్మా తస్య మనో వైశ్వకర్మణం గ్రీష్మో మానస స్త్రిష్టగ్గ్రీష్మో త్రిష్టుభ ఐడమైడా దన్తర్యామో ఽన్తర్యామా త్పళ్ఛదశః పళ్ఛదశా ద్బృహద్బృహతో భరద్వాజ ఋషిః ప్రజాపతి గృహీతయా త్వయా మనసా (ఽ)గృహ్ణామి ప్రజాభ్యో³ఽయం పశ్చాద్విశ్వవ్యచాస్తస్య చక్షు ర్వైశ్వవ్యచసం వర్షాణి చాక్షుషాణి జగతీ వార్షీ జగత్యా ఋక్ష మమృక్షమాళ్ఛుక్రః శుక్రాత్సప్త దశాః సప్తదశా ద్వైరూపం వైరూపా ద్విశ్వామిత్ర ఋషిః ప్రజాపతి గృహీతయా త్వయా చక్షుర్గృహ్ణామి ప్రజాభ్య ⁴ఇద ముత్తరాత్సువస్తస్య శ్రోత్రగ్ం సౌవగ్ం శరచ్ఛ్రైత్ర్యనుష్టు ప్ఛారద్యనుష్టుభః స్వారగ్ం స్వారాన్మన్థీ మన్థిన ఏకవిగ్ంశ ఏకవిగ్ంశా ద్వైరాజం వైరాజా జ్జమదగ్నిర్ఋషిః ప్రజాపతి గృహీతయా (ఽ)త్వయా శ్రోత్రం గృహ్ణామి ప్రజాభ్య ⁵ఇయముపరి మతి స్తస్యై వాజ్మాతీ హేమన్తో వాచ్యాయనః పఙ్క్తిర్హైమన్తీ పఙ్క్త్యై నిధనవ న్నిధనవత ఆగ్ర యణ ఆగ్రయణా స్త్రిణవత్రయస్త్రిగ్ంశౌ త్రిణవత్రయస్త్రిగ్ంశాభ్యాగ్ం శాక్వరరైవతే శాక్వర రైవతాభ్యాం విశ్వకర్మర్షిః ప్రజాపతి గృహీతయా త్వయా వాచం గృహ్ణామి ప్రజాభ్యః ॥ 3 ॥

(త్వయా మనో జనదగ్నిర్ఋషిః ప్రజాపతిగృహీతయా త్రిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే తృతీయప్రపాఠకే ద్వితీయోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: ప్రథమానువాకమునందు అపస్యేష్టకోపధాన మంత్రములు చెప్పఁబడినవి. ఈ ద్వితీయానువాకమున ప్రాణభృదిష్ట కోపధాన మంత్రములు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: పురఃపూర్వ(తూర్పు)దిక్కునందు, అయం భువఃఅం ప్రజాపతి, (వర్తతేఉంటున్నాఁడు. హే ఇష్టకేః ఓ యిష్టకా!, త్వమ్నీవు, తద్రూపాఆ ప్రజాపతి స్వరూపము, అసిఅగుచున్నావు,) తస్యభువశ్శబ్దాభిధేయుఁడైన ఆ ప్రజాపతియొక్క, ప్రాణఃప్రాణము, భౌవాయనఃభౌవాయన శబ్ద వాచ్యము. భువస్య అపత్యం భౌవాయనఃప్రాణము భువునకు (ప్రజాపతికి) అపత్యముగా ఉపచరిత మగుటవలన భౌవాయన మైనది. వసన్తఃవసంత ఋతువు, ప్రాజాయనఃశ్వాసవృత్తిరూప ప్రాణమునకు అపత్యముగా ఉపచరిత మైనది. ప్రజాపతియొక్క ప్రాణమునకు వసంత ఋతువు అపత్యమువంటిదని భావము. గాయత్రీఛందోరూప గాయత్రి, వాసన్తీవసంతర్తు సంబంధిని. గాయత్రైఛ్యగాయత్రి సంబంధియైన సామము, గాయత్రమ్గాయత్ర మనఁబడును. ఉపాంశుఃఉపాంశుగ్రహము, గాయత్రాత్గాయత్ర సామముండి, (ఉత్పన్నఃఇవఉత్పన్నమువంటిది.) త్రివృత్త్రివృత్ స్తోమము, ఉపాంశోఃఉపాంశు గ్రహమునుండి ఉత్పన్నమువంటిది. రథంతరమ్రథంతర సామము, త్రివృతఃత్రివృత్ స్తోమమునుండి ఉత్పన్నమువంటిది. వసిష్ఠఃఋషిఃవసిష్ఠ మహర్షి, రథంతర సామమునుండి ఉత్పన్నునివంటివాఁడు. హే ఇష్టకేఃఓ యిష్టకా!, ప్రజాపతి గృహీతయాయథోక్త ప్రకారముగ ప్రజాపతి ప్రాణ వసంతాది రూప మైన ఉపచారముచే, ప్రజాపతిచే గ్రహించఁబడిన, త్వయానీచే, ప్రజాభ్యఃప్రజల (ప్రాణసిద్ధి) కొఱకు, ప్రాణమ్ప్రాణమును, గృహ్ణామిగ్రహించుచున్నాను. ప్రజలకు ప్రాణము సిద్ధించుటకై నిన్ను ఉపధానము చేయుచున్నానని భావము.

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు ప్రజాపతి స్వరూప మగుచున్నావు. ఇచట ప్రజాపతియొక్క ప్రాణము ప్రజాపతియొక్క అపత్యముగా (సంతానముగా) ఉపచారము చేయఁబడినది, ఉపచార మనఁగా ఒకదానియందుండు ధర్మమును మఱియొకదానియం దారోపించుట. ఇట్లే వసంతాదులు ఉపచరితములు. గాయత్ర సామముండి ఉత్పన్నము కాదు. ఉత్పన్నమువంటిది. ఇట్లే త్రివృత్ స్తోమము రథంతర సామము, వసిష్ఠ ఋషి కూడ. ఓ యిష్టకాఃయథోక్త విధముగ ప్రజాపతి ప్రాణ వసంతాది రూపోపచారముచే ప్రజాపతి గృహీత మైన నీచేత సర్వప్రజలకొఱకు ప్రాణమును గ్రహించుచున్నాను. సర్వప్రజల ప్రాణసిద్ధికొఱకు నిన్ను ఉపధానము చేయుచున్నానని అర్థము. (ఒక్కొక్క దిక్కునందు పదేసి ఇష్టకలచొప్పున నాలుగు దిక్కులందు నలుబది ఇష్టకలను, మధ్యదేశమునందు పది ఇష్టకలను ఉపధానము చేయవలెను. ఈ "అయం భువఃఁ" అను మంత్రమును పఠించుచు చితికి తూర్పుదిక్కునందు పది యిష్టకలను ఉపధానము చేయుచు ఈ ఒక్క మంత్రమునే ఆవృత్తి చేసి పఠించవలెను.)

2. అర్థము: అయం విశ్వకర్మా=ఈ ప్రజాపతి, దక్షిణా=దక్షిణ దిక్కునందు, వర్తతే=ఉంటున్నాఁడు. (హే ఇష్టకే=ఓ యిష్టకా!, త్వమ్=నీవు, తద్రూపా అసి=ఆ ప్రజాపతి స్వరూప మగుచున్నావు.) తస్య=ఆ విశ్వకర్మ సంబంధి యగు, మనః=మనస్సు, వైశ్వకర్మణమ్=(అపత్యోపచారముచే) వైశ్వకర్మణ మగును. గ్రీష్మః=గ్రీష్మ ర్తువు, మానసః=విశ్వకర్మ సంబంధి మనస్సునకు అపత్యముగా ఉపచరితమై మానస మగుచున్నది. త్రిష్టుప్=త్రిష్టుప్ ఛందోదేవత, గైష్మీ=అపత్యోపచారముచే గైష్మీ యగుచున్నది. ఐడమ్=ఐడ మను సామవిశేషము, త్రైష్టుభః=త్రిష్టుప్ ఛందోరూప దేవతా సంబంధి. ఐడాత్=‘ఐడ’ సామమునుండి, అన్తర్యామః=అంతర్యామ గ్రహము, ఉత్పన్నః ఇవ=ఉత్పన్నమువంటిది. అన్తర్యామాత్=అంతర్యామ గ్రహమునుండి, పఞ్చదశః=పంచదశ స్తోమము, ఉత్పన్నః ఇవ=ఉత్పన్నము వంటిది. పఞ్చదశాత్=పంచదశ స్తోమమునుండి, బృహత్=బృహత్సామము, ఉత్పన్నః ఇవ=ఉత్పన్నమువంటిది. బృహతః=బృహత్సామమునుండి, భరద్వాజః ఋషిః=భరద్వాజ ఋషి, ఉత్పన్నః ఇవ=ఉత్పన్నుని వంటివాఁడు. హే ఇష్టకే!=ఓ యిష్టకా!, ప్రజాపతిగృహీతయా=యథోక్త ప్రకారముగ ప్రజాపతి మనో గ్రీష్మాది రూపోప చారముచే ప్రజాపతి గృహీతమైన, త్వయా=నీచేత, ప్రజాభ్యః=సర్వప్రజలకొఱకు, మనః గృహ్ణామి=మన స్సును గ్రహించుచున్నాను. సర్వప్రజల మనస్సిద్ధికొఱకు నిన్ను ఉపధానము చేయుచున్నానని యర్థము.

తాత్పర్యము: విశ్వాని కర్మాణి జగద్వ్యాపార రూపాణి యస్యాసౌ విశ్వకర్మా=ప్రజాపతిః. జగద్వ్యాపార రూపములైన సర్వకర్మలు కలవాఁడు కనుక ప్రజాపతి విశ్వకర్మ శబ్దాభిధేయుఁడు. ఆ ప్రజాపతి ఈ దక్షిణ దిక్కునందు ఉంటున్నాఁడు. ఓ యిష్టకా! నీవు ఆ ప్రజాపతి స్వరూప మగుచున్నావు. పూర్వమంత్రమునందలి ప్రాణ వసంతాది పరంపరవలె ఇచట మనో గ్రీష్మాది పరంపర యని గ్రహించవలెను. ఓ యిష్టకా! యథోక్త ప్రకార ముగ ప్రజాపతి మనో గ్రీష్మాది పరంపరచే గృహీతమైన నిన్ను సర్వ ప్రజల మనస్సిద్ధికొఱకు ఉపధానము చేయుచున్నాను. (ఈ మంత్రమును పది పర్యాయములు పఠించుచు దక్షిణ దిక్కునందు పది యిష్టకలను ఉపధానము చేయవలెను.)

3. అర్థము: అయం విశ్వవ్యచాః=ఈ ప్రజాపతి, పశ్చాత్=పశ్చిమ దిక్కునందు, వర్తతే=ఉంటున్నాఁడు. హే ఇష్టకే!=ఓ ఇష్టకా!, త్వమ్=నీవు, తద్రూపా అసి=ఆ ప్రజాపతి స్వరూప మగుచున్నావు. తస్య=ఆ విశ్వవ్యచసుని (ప్రజాపతి) యొక్క, చక్షుః=చక్షుస్సు, వైశ్వవ్యచసమ్=అపత్యోపచారముచే వైశ్వవ్యచస మగు చున్నది. వర్షాణి=వర్షర్తువులు, చాక్షుషాణి=అపత్యోపచారముచే చాక్షుషము లగుచున్నవి. (వర్షర్తువు చాక్షుష మగుచున్నది.) జగతీ=జగతీ ఛ్ఛందోదేవత, వార్షీ=వార్షి (వర్షర్తు సంబంధిని)యగుచున్నది. ఋక్షమమ్=ఋక్షమ్నీసామము, జగత్యాః=జగతీ ఛ్ఛందోదేవతా సంబంధి యగుచున్నది. ఋక్షమాత్=ఋక్షమ సామమునుండి, శుక్రః=శుక్రగ్రహము, ఉత్పన్నః ఇవ=ఉత్పన్నమువంటిది. శుక్రాత్=శుక్రగ్రహము నుండి, సప్తదశః=సప్తదశ స్తోమము, ఉత్పన్నః ఇవ=ఉత్పన్నమువంటిది. సప్తదశాత్=సప్తదశ స్తోమమునుండి, వైరూపమ్=వైరూప సామము, ఉత్పన్నమివ=ఉత్పన్నమువంటిది. వైరూపాత్=వైరూప సామమునుండి, విశ్వామిత్రః ఋషిః=విశ్వామిత్ర ఋషి, ఉత్పన్నః ఇవ=ఉత్పన్నునివంటి వాఁడు. హే ఇష్టకే!=ఓ ఇష్టకా!, ప్రజాపతి గృహీతయా=యథోక్త విధముగ ప్రజాపతి చక్షు ర్వర్షా పరం వరచే గృహీతమైన, త్వయా=నీచేత, ప్రజాభ్యః=ప్రజలకొఱకు, చక్షుః=చక్షుస్సును, గృహ్ణామి=గ్రహించు చున్నాను. సర్వప్రజల చక్షుస్సిద్ధికొఱకు నిన్ను ఉపధానము చేయుచున్నానని యర్థము.

తాత్పర్యము: విశ్వం=సర్వం జగత్, వ్యచతి=వ్యాప్నోతీతి విశ్వవ్యచాః=ప్రజాపతిః. విశ్వమును వ్యాపించువాఁడు కనుక ప్రజాపతి విశ్వవ్యచశ్శబ్ద వాచ్యుఁడగుచున్నాఁడు. అట్టి ప్రజాపతి ఈ పశ్చిమ దిక్కునందు ఉంటున్నాఁడు.

ఓ యిష్టకా! నీవు ఆ ప్రజాపతి స్వరూప మగుచున్నావు. పూర్వమంత్రమున ప్రజాపతి మనో గ్రీష్మాది వరంపరవలె ఇచట ప్రజాపతి చక్షు ర్వర్షా పరంపర గ్రాహ్యము. ఓ యిష్టకా! యథోక్త విధముగ ప్రజాపతి చక్షు ర్వర్షాది వరంపరచే గ్రహించఁబడిన నిన్ను సర్వ ప్రజల చక్షుస్సిద్ధికొఱకు ఉపధానము చేయుచున్నాను. (ఈ మంత్రమును ఆవృత్తిచే పది పర్యాయములు వఠించుచు పది యిష్టకలను వశ్చిమ దిక్కునందు ఉపధానము చేయవలెను.)

4. అర్థము: ఇదం సువఃఈ ప్రజాపతి శరీరము, ఉత్తరాత్ఉత్తర దిక్కునందు, వర్తతేఉంటున్నది. హే ఇష్టకేః ఓ యిష్టకా!, త్వమ్నీవు, తద్రూపా అసిఆ ప్రజాపతి శరీర రూప మగుచున్నావు. తస్యసువశ్శబ్దాభిధేయుఁడైన ప్రజాపతియొక్క, శ్రోత్రమ్శ్రోత్రము, సౌవమ్అపత్యత్వోపచారముచే సౌవ మగుచున్నది. శరత్శరత్ ఋతువు, శ్రౌత్రీఅపత్యత్వోపచారముచే శ్రౌత్రి యగుచున్నది. అనుష్టుప్అనుష్టుప్ ఛందో దేవత, శారదీఅపత్యత్వోపచారముచే శారది యగుచున్నది. అనుష్టుభఃఅనుష్టుప్ ఛందస్సునుండి, స్వారమ్'స్వార' మనెడి సామము, ఉత్పన్నమివఉత్పన్నమువంటిది. స్వారాత్స్వార సామమునుండి, మన్థీమంథి గ్రహము, ఉత్పన్నఃఇవఉత్పన్నమువంటిది. మన్థినఃమంథిగ్రహమునుండి, ఏకవింశఃఏకవింశ స్తోమము, ఉత్పన్నఃఇవఉత్పన్నమువంటిది. ఏకవింశాత్ఏకవింశ స్తోమమునుండి, వైరాజమ్వైరాజ సామము, ఉత్పన్నమివఉత్పన్నము వంటిది. వైరాజాత్వైరాజ సామమునుండి, జమదగ్నిఃఋషిఃజమదగ్ని ఋషి, ఉత్పన్నఃఇవఉత్పన్నునివంటివాఁడు. హే ఇష్టకేఃఓ యిష్టకా, ప్రజాపతి గృహీతయాయథోక్త విధముగ ప్రజాపతి శ్రోత్ర శరదాది పరంపరచే గృహీతమైన, త్వయానీచే, ప్రజాభ్యఃప్రజలకొఱకు, శ్రోత్రమ్శ్రోత్రమును, గృహ్ణామిగ్రహించుచున్నాను. ప్రజల శ్రోత్ర సిద్ధికొఱకు నిన్ను ఉపధానము చేయుచున్నానని అర్థము.

తాత్పర్యము: సౌతిసర్వం జగత్ ప్రేరయతీతి, సువఃప్రజాపతి శరీరమ్. సర్వ జగత్తును ప్రేరణచేయువాఁడనెడి వ్యుత్పత్తిచే సువశ్శబ్దము ప్రజాపతి వాచక మగుచున్నది. 'సువస్' అను శబ్దము నపుంసక మగుటచే తద్విశేషణమైన ఇదం శబ్దము నపుంసకముగా ప్రయుక్త మైనది. కనుకనే ప్రజాపతి శరీరమని అర్థము చెప్పఁబడినది. సువశ్శబ్ద వాచ్యుఁడైన ఈ ప్రజాపతి ఉత్తర దిక్కునందు ఉంటున్నాఁడు. ఓ యిష్టకా! నీవు ఆ ప్రజాపతి శరీర స్వరూప మగుచున్నావు. సువశ్శబ్దాభిధేయుఁడైన ప్రజాపతి సంబంధియైన శ్రోత్రము సౌవ మనఁబడుచున్నది. తత్సంబంధియైన శరదృతువు శ్రౌత్రి యనఁబడుచున్నది. తత్సంబంధినియైన అనుష్టుప్ ఛందోదేవత శారది యనఁబడుచున్నది. అనుష్టుప్ ఛందోదేవతా సంబంధి స్వారనామక సామము. మంథి గ్రహమునుండి ఏకవింశ స్తోమము, ఏకవింశ స్తోమమునుండి వైరాజ సామము, వైరాజ సామము నుండి జమదగ్ని ఋషియు ఉత్పన్నులుగా వర్ణించఁబడినారు. ఓ యిష్టకా! యథోక్త విధముగ ప్రజాపతి శ్రోత్ర శరదాది పరంపరచే గ్రహించఁబడిన నిన్ను సర్వ ప్రజల శ్రోత్ర సిద్ధికొఱకు ఉపధానము చేయుచున్నాను. (పూర్వమువలెనే ఈ మంత్రము నావృత్తిచే పది పర్యాయములు వఠించును పది యిష్టకలను ఉత్తర దిక్కునందు ఉపధానము చేయవలెను.)

5. అర్థము: ఇయం మతిఃఈ ప్రజాపతి తనువు, ఉపరిఊర్ధ్వదిక్కునందు, వర్తతేఉంటున్నది. హే ఇష్టకేఃఓ యిష్టకా!, త్వమ్నీవు, తద్రూపాఆ ప్రజాపతి స్వరూపము, అసిఅగుచున్నావు. తస్యైమతి నామధేయుఁడైన ఆ ప్రజాపతి సంబంధియైన, వాక్వాక్కు, మాతీతస్యాపత్యం స్త్రీ అనునర్థమున అపత్య త్వోపచారముచే మాతి యనఁబడును. హేమన్తఃహేమంత ఋతువు, వాచ్యాయనఃవాచఃఅపత్యమ్'

అను నర్థమున, వాచ్యాయనః=వాచ్యాయన శబ్ద వాచ్య మగును. పఙ్క్తిః=పంక్తి చ్ఛందో దేవత, హైమన్తీ= 'హేమన్తస్య అవత్యం స్త్రీ' అను నర్థమున హైమంతి యగును. నిధనవత్=నిధనవత్' అను సామ విశేషము, పఙ్క్త్యై=పంక్తిచ్ఛందో దేవతా సంబంధి. ఆగ్రయణః=ఆగ్రయణ నామక గ్రహము, నిధనవతః= నిధనవత్సామ సంబంధి. ఆగ్రయణాత్=ఆగ్రయణ గ్రహమునుండి, త్రిణవ త్రయస్త్రింశౌ='త్రిణవము' 'త్రయస్త్రింశము' అను స్తోమములు, ఉత్పన్నావివ=ఉత్పన్నములవంటివి. త్రిణవ త్రయస్త్రింశాభ్యామ్=త్రిణవ త్రయస్త్రింశ స్తోమములనుండి, శాక్వర రైవతే=శాక్వర రైవత సామములు, ఉత్పన్నావివ= ఉత్పన్నముల వంటివి. శాక్వర రైవతాభ్యామ్=శాక్వర రైవత సామములనుండి, విశ్వకర్మా ఋషిః=విశ్వ కర్మయను ఋషి, ఉత్పన్నఃఇవ=ఉత్పన్నుని వంటివాఁడు. హే ఇష్టకేః=ఓ యిష్టకా!, ప్రజాపతి గృహీతయా=యథోక్త విధముగ ప్రజాపతి వాఘ్మేమంతాది వరంపరచే గ్రహించఁబడిన, త్వయా=నీచేత, ప్రజాభ్యఃప్రజలకొఱకు, వాచమ్=వాక్కును, గృహ్ణామి=గ్రహించుచున్నాను. సర్వప్రజల వాక్సిద్ధికొఱకు నిన్ను ఉపధానము చేయుచున్నానని అర్థము.

తాత్పర్యము: మన్యతే=కృత్స్నం జగత్ జానాతీతి, మతిఃప్రజాపతిః. సర్వజగత్తును తెలిసినవాఁడను అర్థమున మతి శబ్దము ప్రజాపతి వాచక మైనది. మతి శబ్దము స్త్రీలింగము కనుక ప్రజాపతి తనువని అర్థము చెప్పఁబడినది. ఓ యిష్టకాఃమతి శబ్దాభిధేయుఁడైన ప్రజాపతి ఊర్ధ్వ దిక్కునందు ఉంటున్నాఁడు. నీవు ఆ ప్రజాపతి స్వరూప మగుచున్నావు. యిథోక్త విధమున ప్రజాపతి వాక్ హేమంతాది వరంపరచే గ్రహించఁబడిన నిన్ను సర్వప్రజల వాక్సిద్ధికొఱకు ఊర్ధ్వ దిక్కునందు ఉపధానము చేయుచున్నాను. ఈ అనువాకము నందలి అయిదు మంత్రములలో చెప్పఁబడిన నవ పదార్థములకు లోకప్రసిద్ధమైన జన్యజనకభావ సంబంధము లేదు. అయినను మంత్రార్థముగా మనస్సుచే భావన చేయుటకై ఈ విధముగ చెప్పఁబడినది. ఈ అయిదు మంత్రములందును ఇష్టకే, వర్తతే, ఉత్పన్నఃఇవ ఇత్యాది పదములు కొన్ని అధ్యాహారము చేసి మంత్రార్థము వ్రాయఁబడినది. (ఈ మంత్రమును ఆవృత్తిచే పది పర్యాయములు పఠించుచు పది యిష్టకలను ఊర్ధ్వదిక్కున కభిముఖముగ ఉపధానము చేయవలెను.)

ద్వితీయానువాకము సమాప్తము

అథ చతుర్థకాణ్డే తృతీయప్రపాఠకే తృతీయోఽనువాకః।

మూలము: [1]ప్రాచీ దిశాం వసన్త ఋతూనా మగ్నిర్దేవతా బ్రహ్మ ద్రవిణం త్రివృత్స్తోమః స ఉ పఞ్చదశ వర్తని గ్రీష్మ్యవిర్వయసాం కృతమయానాం పురోవాతో వాతః సానగ ఋషి [2]ర్దక్షిణా దిశాం గ్రీష్మ ఋతూనామిన్ద్రో దేవతా క్షత్రం ద్రవిణం పఞ్చదశ స్తోమః స ఉ సప్తదశవర్తని ర్దిత్యవాడ్వయస్త్రేతాఽయానాం దక్షిణాద్వాతో వాతః సనాతన ఋషిః [3]ప్రతీచీ దిశాం వర్షా ఋతూనాం విశ్వే దేవా దేవతా విట్ (౧)ద్రవిణగ్ం సప్తదశ స్తోమః స ఉవేకవిగ్ంశవర్తని స్త్రివత్సో వయో ద్వాపరోఽయానాం పశ్చాద్వాతో వాతోఽహభూన ఋషి [4]రుదీచీ దిశాగ్ం శరదృతూనాం మిత్రావరుణౌ దేవతా పుష్టం ద్రవిణ మేకవిగ్ంశ స్తోమః స ఉ త్రిణవవర్తని స్తుర్యవాడ్వయ ఆస్కన్దోఽయానా ముత్తరాద్వాతో వాతః ప్రత్న ఋషి [5]రూర్ధ్వా దిశాగ్ం హేమన్తశిశిరా వృతూనాం బృహస్పతి ర్దేవతా వర్చో ద్రవిణం త్రిణవ స్తోమః స ఉ త్రయస్త్రిగ్ంశవర్తనిః పష్ఠవాడ్వయోఽభిభూరయానాం విష్వగ్వాతో వాతః సుపర్ణ ఋషిః [6]పితరః పితామహాః పరేఽవరే తే నః పాన్తు తే నోఽవన్త్వస్మి న్బ్రహ్మన్నస్మి న్క్షత్రేఽస్యా మాశిష్యస్యాం పురోధాయా మస్మిన్కర్మన్నస్యాం దేవహూత్యామ్ ॥౨॥ (విట్పష్ఠవాడ్వయోఽష్టావిగ్ంశతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే తృతీయప్రపాఠకే తృతీయోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: ద్వితీయానువాకమునందు ప్రాణభృదిష్టకోపధాన మంత్రములు చెప్పఁబడినవి. ఈ తృతీయానువాకమునందు అపాన భృదిష్టకలు చెప్పఁబడుచున్నవి. ప్రాణాది వాయుపంచకమునందు అపాన మనునది ఒకటి. ఆ వాయువును సిద్ధింపఁజేయు నిష్టకలు కనుక అపానభృదిష్టక లనఁబడుచున్నవి. ఏతదిష్టకోపధానము పంచమకాండమునందు విధించఁబడును. తత్తదిష్టకోపధాన మంత్రములు ఈ యనువాకమునందు చెప్పఁబడుచున్నవని యర్థము.

1. అర్థము: హే ఇష్టకేః=ఓ యిష్టకా!, త్వమ్=నీవు, దిశామ్=దిక్కులలో, ప్రాచీ=ప్రాచీ దిక్స్వరూపము, అసి=అగుచున్నావు. ఋతూనామ్=ఋతువులలో, వసన్తఃవసంత ఋతుస్వరూపము, అసి. దేవతా (దేవతానామ్)=దేవతలలో, అగ్నిఃఅగ్ని దేవతా స్వరూపము, అసి, ద్రవిణమ్ (ద్రవిణానామ్)=ధనములలో, బ్రహ్మ=బ్రాహ్మణ్య రూప ధనస్వరూపము, అసి. స్తోమఃస్తోమానామ్)=స్తోమములలో, త్రివృత్=త్రివృత్ స్తోమ స్వరూపము, అసి. సఃఊ=ఆ త్రివృత్ స్తోమము కూడ, పఞ్చదశవర్తనిఃపంచదశస్తోమ ప్రవర్తకము. (బహిష్పవమాన స్తోత్రమునందు త్రివృత్ స్తోమము ప్రవృత్త మగుచుండఁగా తదనంతర భావులైన ఆజ్య స్తోత్రములందు పంచదశ స్తోమములు ప్రవృత్తము లగును. కనుక త్రివృత్ స్తోమము పంచదశస్తోమ ప్రవర్తక మగుచున్నది. ఓ యిష్టకా! నీవు తత్ప్రవర్తక శక్తిరూప మగుచున్నావని అర్థము.) వయఃవయసామ్)=వయస్సులలో, త్ర్యవిఃసార్ధ సంవత్సరాత్మక వయోరూపము, అసి. (ఇచట త్ర్యవిశబ్దము సార్ధ సంవత్సరమునకు ఉపలక్షకము.) అయానామ్=యుగములలో, కృతమ్=కృతయుగ స్వరూపము, అసి. వాతఃవాతానామ్)=వాయువులలో, పురోవాతఃపురోవాత మనెడి వాయుస్వరూపము, అసి. ఋషిఃఋషీణామ్)=ఋషులలో, సానగఃసానగ నామక ఋషి స్వరూపము, అసి.

తాత్పర్యము: ఓ యిష్టకాఃనీవు దిక్ ఋతు దేవతాదులలో ప్రాగ్దిక్ వసంతర్త్వగ్ని దేవతాదుల స్వరూప మగుచున్నావు. ధనములు అనేక విధములు. వానిలో విశిష్ట బ్రాహ్మణ్య రూపమైన ధనము ఒకటి. శేషము అర్థమునందే వివరించఁబడినది. ఇచట త్ర్యవి శబ్దము సార్ధసంవత్సరవాచిగా ఉపలక్షిత మైనది. సాధారణముగా గొఱ్ఱెకు గర్భధారణము మొదలు ఆఱవ మాసమునందే శిశువు జనించును. త్రిసంఖ్యాకాఃఅవిజన్మకాలాఃయస్య వయసఃతద్వయఃత్ర్యవి శబ్దేన ఉచ్యతే. అనఁగా మూఁడు అవిజన్మకాలములు కల వయస్సు త్ర్యవి శబ్దమునకు అర్థము. అవి.యనఁగా గొఱ్ఱె. (ప్రాణభృదిష్టకోపధాన మంత్రమువలెనే ఈ మంత్రమును ఆవృత్తిచే వది పర్యాయములు ఉచ్చరించుచు వది యిష్టకలను తూర్పు దిక్కునందు ఉపధానము చేయవలెను. ఇది ఇష్టకోపధాన మంత్రమే కాని, ఉపధాన విధాయకము కాదు. ఈ యనువాకమందుఁగల అన్ని మంత్రములలో ఇష్టకే, త్వమ్, అసి ఇత్యాది పదముల నధ్యాహారము చేసి మంత్రార్థము వ్రాయఁబడినది.)

2. అర్థము: హే ఇష్టకేః, త్వమ్, దిశామ్, దక్షిణాఃదక్షిణ దిక్స్వరూపము, అసి. ఋతూనామ్, గ్రీష్మఃగ్రీష్మర్తు స్వరూపము, అసి. దేవతా (దేవతానామ్)=దేవతలలో, ఇన్ద్రిఃఇంద్రదేవతా స్వరూపము, అసి. ద్రవిణమ్ (ద్రవిణానామ్)=ధనములలో, క్షత్త్రమ్=విశిష్ట క్షాత్త్రిరూపమైన ధనస్వరూపము, అసి. స్తోమఃస్తోమానామ్), పఞ్చదశఃపంచదశ స్తోమ స్వరూపము, అసి. సఃఊ=ఆ పంచదశ స్తోమము కూడ, సప్తదశవర్తనిఃసప్తదశ స్తోమ ప్రవర్తకము. (నీవు తత్ప్రవర్తన శక్తిరూప మగుచున్నావు. మాధ్యందిన సవనమందు పంచదశస్తోమము ననుష్ఠించి, తదనంతరభావులైన పృష్ఠస్తోత్రములందు సప్తదశస్తోమము ననుష్ఠించవలెను. కనుక ఆ పంచదశస్తోమమే సప్తదశస్తోమ ప్రవర్తక మగుచున్నది.) వయఃవయసామ్)=వయస్సులలో, దిత్యవాట్=ద్విసంవత్సర వయోరూపము, అసి. (మేఁకలలో ఏడక మనెడి ఒకొనొక జాతికి చెందిన మేఁక కలదు. అది రెండు వత్సరములు పుంబాలుని గర్భమున వహించును. దిత్యం పురుషం బాలం,

వహతీతి=దిత్యవాట్. ఈ దిత్యవాట్ శబ్దము సంవత్సరద్వయమునకు ఉపలక్షకము. 'దిత్య' శబ్దము పుంబాల వాచకము. దితిమ్=ఖణ్డనం=భాజ్జ భఙ్గాది చాపలమ్ అర్హతీతి దిత్యః=పుంబాలః ఇత్యర్థః. సాధారణముగ బాలుఁడు రెండు సంవత్సరముల వయస్సులో పాత్రములను పగులఁగొట్టుచుండును.) అయానామ్, త్రేతా=త్రేతాయుగ స్వరూపము, అసి. వాతః (వాతానామ్)=వాయువులలో, దక్షిణాత్ వాతః=దక్షిణ దిక్కువందు సంచరించు వాయుస్వరూపము, అసి. ఋషిః (ఋషీణామ్), సనాతనః=సనాతన నామక ఋషి స్వరూపము, అసి.

తాత్పర్యము: ఓ ఇష్టకా! నీవు దిక్కులలో దక్షిణ దిక్స్వరూప మగుచున్నావు. శేషము పూర్వము వలెనే గ్రహింపఁదగినది. అర్థమునందే విశేషాంశములు వివరించఁబడినవి. పూర్వమువలెనే ఈ మంత్రమును ఆవృత్తిచే పది పర్యాయములు పఠించుచు పది యిష్టకలను దక్షిణ దిక్కునందు ఉపధానము చేయవలెను. ఈ మంత్రము ఉపధాన విధాయకము కాదు.)

3. అర్థము: హే ఇష్టకే!, త్వమ్, దిశామ్, ప్రతీచీ=పశ్చిమ దిక్స్వరూపము అసి=అగుచున్నావు. ఋతూనామ్, వర్షా=వర్షర్తు స్వరూపము, అసి. దేవతా (దేవతానామ్), విశ్వే దేవాః=విశ్వేదేవ దేవతల స్వరూపము, అసి. ద్రవిణమ్ (ద్రవిణానామ్), విట్=విశిష్ట వైశ్యత్వ రూప ధనరూపము, అసి. స్తోమః (స్తోమానామ్), సప్తదశః, అసి. సః ఊ=ఆ సప్తదశ స్తోమమే, ఏకవింశ వర్తనిః=ఏకవింశతి స్తోమ ప్రవర్తకము. నీవు తత్పృవర్తన శక్తి స్వరూప మగుచున్నావు. వయః (వయసామ్), త్రివత్సాః=వర్షత్రయ రూపము, అసి. అయానామ్, ద్వాపరః, అసి. వాతః (వాతానామ్), పశ్చాద్వాతః=పశ్చిమ దిక్కున సంచరించు వాయు స్వరూపము, అసి. ఋషిః (ఋషీణామ్), అహభూనః=అహభూన నామక ఋషి స్వరూపము, అసి.

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు దిక్కులలో పశ్చిమ దిక్స్వరూప మగుచున్నావు. ఇట్లే శేషము పూర్వమంత్రమునందు వలెనే గ్రహింపఁదగినది. తాత్పర్యము సుగమము. త్రయో వత్సాః=వత్సరాః యస్యాసౌ త్రివత్సః. తత్పరిమిత వయోరూప మగుచున్నావని అర్థము. అయన్తి=గచ్ఛన్తి తత్తత్కాలానుసారేణ వర్తన్తే ప్రాణినోఽత్రేతి అయాః=యుగరూపాః కాలవిశేషాః. ఆ యా కాలముల ననుసరించి ప్రాణులు ఈ కాలము లందు ఉంటున్నారు. కనుక 'అయ' శబ్దమునకు యుగమను నర్థము పై వ్యుత్పత్తివలన తెలియు చున్నది. పశ్చిమ దిక్కునందు సంచరించు వాయువు పశ్చాద్వాత మనఁబడును. ఇది పశ్చిమ దిక్కునందు ఉపధేయములైన ఇష్టకలకు ఉపధాన మంత్రము. (ఈ మంత్రమును ఆవృత్తిచే పది పర్యాయములు పఠించుచు వది ఇష్టకలను పశ్చిమ దిక్కునందు ఉపధానము చేయవలెను.)

4. అర్థము: హే ఇష్టకే! త్వమ్, దిశామ్, ఉదీచీ=ఉత్తర దిక్స్వరూపము, అసి=అగుచున్నావు. ఋతూనామ్, శరత్, అసి. దేవతాః (దేవతానామ్), మిత్రావరుణౌ=మిత్రావరుణ దేవతల స్వరూపము, అసి. ద్రవిణమ్ (ద్రవిణానామ్=ధనములలో, పుష్టమ్=విశిష్ట శూద్రత్వ రూప ధనస్వరూపము, అసి. స్తోమః (స్తోమానామ్), ఏకవింశః=ఏకవింశ స్తోమ స్వరూపము, అసి. సః ఊ=ఆ ఏకవింశ స్తోమము కూడ, త్రిణవ వర్తనిః=త్రిణవ స్తోమప్రవర్తకము. నీవు తత్పృవర్తన శక్తిస్వరూప మగుచున్నావు. వయః (వయసామ్)=వయస్సులలో, తుర్యవాట్=సార్ధత్రిసంవత్సరరూప వయస్స్వరూపము, అసి. అయానామ్=యుగములలో, ఆస్కన్దః=కలియుగ స్వరూపము, అసి. వాతః (వాతానామ్), ఉత్తరాత్ వాతః=ఉత్తర దిక్కునందు సంచరించు వాయు స్వరూప మగుచున్నావు. ఋషిః (ఋషీణామ్), ప్రత్నః=ప్రత్న నామక ఋషి స్వరూపము, అసి.

తాత్పర్యము: ఓ ఇష్టకా! నీవు దిక్కులలో ఉత్తర దిక్స్వరూప మగుచున్నావు. శేషము పూర్వమువలెనే గ్రహింపఁదగినది. పుష్ట శబ్దము పరిచర్యచే వర్ణత్రయ పోషక మగుటచే శూద్రజాతిని చెప్పుచున్నది. కనుకనే వాజసనేయశ్రుతి

"స శౌద్రం వర్ణ మసృజ తూష్ణిమ్" –"ఆ ప్రజాపతి పోషకమైన శూద్రవర్ణమును సృష్టించెను" అని చెప్పుచున్నది. తుర్యం చతుర్థం చతుర్థసంవత్సరోపక్రమం వహతీతి తుర్యవాట్=సార్ధ త్రి సంవత్సరరూపం వయః. నాల్గవ సంవత్సరోపక్రమమును వహించునట్టి వయస్సు అని వ్యుత్పత్త్యర్థము. నాల్గవ సంవత్సరము యొక్క ఉపక్రమ మనఁగా నాల్గవ సంవత్సరములోని పూర్వార్ధ భాగము. కనుక మూఁడు సంవత్సరముల ఆఱు మాసముల వయస్సు అని స్పష్ట మైనది. ఇది ఉత్తర దిక్కునందు ఉపధేయములైన ఇష్టకలకు మంత్రము. (పూర్వమువలెనే ఈ మంత్రమును ఆవృత్తిచే పది పర్యాయములు పఠించుచు పది ఇష్టకలను ఉత్తర దిక్కునఁదు ఉపధానము చేయవలెను.)

5. అర్థము: హే ఇష్టకేః, త్వమ్, దిశామ్, ఊర్ధ్వా=ఊర్ధ్వదిక్స్వరూపము, అసి=అగుచున్నావు. ఋతూనామ్, హేమన్త శిశిరౌ=హేమంత శిశిర ఋతువుల స్వరూపము, అసి. దేవతా (దేవతానామ్), బృహస్పతిఃబృహస్పతి స్వరూపము, అసి. ద్రవిణమ్ (ద్రవిణానామ్), వర్షఃవర్షోరూప ధనము కలదానవు, అసి. స్తోమఃస్తోమానామ్,) త్రిణవఃత్రిణవ స్తోమ స్వరూపము, అసి. సఃఉ=ఆ త్రిణవ స్తోమమే, త్రయస్త్రింశ పర్తనిఃత్రయస్త్రింశ స్తోమ ప్రవర్తకము. నీవు తత్ప్రవర్తనా శక్తి స్వరూప మగుచున్నావు. వయఃవయసామ్)=వయస్సులలో, పష్ఠవాట్=నాలుగు సంవత్సరముల వయస్స్వరూపము, అసి. అయానామ్, అభిభూఃకలియుగావసాన కాల స్వరూపము, అసి. వాతఃవాతానామ్), విష్వగ్వాతఃనానాదిక్కులందు సంచరించు వాయుస్వరూపము, అసి=అగుచున్నావు. ఋషీణామ్), సువర్ణఃఋషిఃసువర్ణ నామక ఋషి స్వరూపము, అసి.

తాత్పర్యము: ఓ యిష్టకాఃనీవు దిక్కులలో ఊర్ధ్వ దిక్స్వరూపము, ఋతువులలో హేమంత శిశిర ఋతువుల స్వరూపము అగుచున్నావు. శేషము ఈ విధముగనే గ్రహింపఁదగినది. వర్షోరూప ధన మనఁగా నాలుగువర్షములలోను ఎవఁడు బలవంతుఁడో, తద్రూప ధనస్వరూపము అగుచున్నావని అర్థము. పష్ఠేవృష్ఠే, భారం వహతీతి, పష్ఠవాట్. ఇదియే దకారాంత శబ్దముగా చెప్పఁబడినది. సాధారణముగ బలీవర్దము (ఎద్దు) నాల్గవ సంవత్సరము సంపూర్ణము కాఁగానే భారమును వహించుటకు సమర్థ మగును కనుక పష్ఠవాట్ శబ్దముచే నాలుగు సంవత్సరముల వయస్సు ఉపలక్షిత మైనది. పృష్ఠభాగమునందు బరువును మోయు బలీవర్దమని వ్యుత్పత్త్యర్థము. కృత్స్నం ధర్మమ్ అభిభవతీతి అభిభూఃసర్వధర్మమును తిరస్కరించునది కలియుగావసాన కాలము. నానాదిక్కులందు సంకీర్ణముగ సంచరించునట్టి వాయువు విష్వగ్వాత శబ్దమున కర్థము. ఇది మధ్య దేశమునందు ఉపధేయములైన ఇష్టకలకు మంత్రము. (ఈ మంత్రమును ఆవృత్తిచే పది పర్యాయములు పఠించుచు మధ్యదేశమునందు పది యిష్టకల నుపధానము చేయవలెను.)

6. అర్థము: హే పితరఃఓ పితృదేవతలారా!, హే పితామహాఃఓ పితామహులారా!, హే పరేఃఓ ప్రపితామహులారా!, హే అవరేఃఓ భ్రాతృ పుత్రాదులారా!, (ఈ దృశాఃయే భవన్తఃసన్తి=ఇటువంటి మీరు ఎవరు కలరో,) తేఆ మీరు, నఃమమ్ము, పాన్తుకర్మానుష్ఠానముకొఱకు పాలింతురు గాక. (కించమఱియు,) తేఆ మీరు, నఃమమ్ము, అవన్తుపాలన సిద్ధికై రక్షింతురు గాక. హే ఇష్టకేఃఓ యిష్టకాఃఅస్మిన్ బ్రహ్మన్ఈ బ్రాహ్మణజాతి, అస్మిన్ క్షత్త్రేఈ క్షత్త్రియజాతి, అస్యామ్ ఆశిషిఈ కోరిక, అస్యాం పురోధాయామ్ఈ రాజపౌరోహిత్యవృత్తి, అస్మిన్ కర్మణిఈ చయనరూప కర్మ, అస్యాం దేవహూత్యామ్ఈ దేవతాహ్వాన రూప క్రియయు, నిమిత్తభూతాయాం సత్యామ్నిమిత్త మగుచుండఁగా, త్వామ్నిన్ను, ఉపదధామిఉపధానము చేయుచున్నాను.

తాత్పర్యము: పితరులుతండ్రులు, పితామహులుతండ్రులయొక్క తండ్రులు, పరేతాతల తండ్రులు. ఓ పిత్రాది పితృదేవతలారాఃమీరు మమ్ము కర్మానుష్ఠానముకొఱకు పాలించుఁడు. ఆ పాలనము సిద్ధించుటకై మమ్ము రక్షించుఁడు. ఓ యిష్టకాఃఈ బ్రాహ్మణ జాత్యాదుల నిమిత్తమున నిన్ను ఉపధానము చేయుచున్నాను. పూర్వోక్తములైన అయిదు మంత్రములందును ఈ మంత్రమును అనుషంజనము చేసికొనవలెను.

తృతీయానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే తృతీయప్రపాఠకే చతుర్థోఽనువాకః।

మూలము: ధ్రువక్షితి ర్ధ్రువయోని ర్ధ్రువాఽసి ధ్రువాం యోనిమా సీద సాధ్యా। ఉఖ్యస్య కేతుం ప్రథమం పురస్తా ద్వశ్వినాఽధ్వర్యూ సాదయతామిహ త్వా। స్యే దక్షే దక్షపితేహ సీద దేవవ్రతా పృథివీ బృహతీ రరాణా। స్వాసస్థా తనువా సం విశస్వ పితేవైధి సూనవ ఆ సుశేవాఽశ్వినాఽధ్వర్యూ సాదయతామిహ త్వా। కులాయినీ వసుమతీ వయోధా రయిం నో ధత్త బహులగ్ం సువీరమ్। (౧)అపామతిం దుర్మతిం బాధమానా రాయస్పోషే యజ్ఞపతి మాభజన్తీ సువర్ధిహి యజమానాయ పోషమశ్వినాఽధ్వర్యూ సాదయతామిహ త్వా। అగ్నేః పురీషమసి దేవయానీ తాం త్వా విశ్వే అభి గృణన్తు దేవాః। స్తోమపృష్ఠా ఘృతవతీహ సీద ప్రజావదస్మే ద్రవిణాఽఽ యజస్వాశ్వినాఽఽధ్వర్యూ సాదయతామిహ త్వా। దివో మూర్ధాఽసి పృథివ్యా నాభిర్విష్టమ్భనీ దిశామధిపత్నీ భువనానామ్(అ)। ఊర్మిర్ధ్రవో అపామసి విశ్వకర్మా త ఋషి రశ్వినాఽధ్వర్యూ సాదయతామిహ త్వా। సజూర్ఋతుభిః సజూర్వీధాభిః సజూర్వసుభిః సజూరుద్రైః సజూరాదిత్యైః సజూర్విశ్వైర్దేవైః సజూర్దేవైః సజూర్దేవైర్వయోనాధై రగ్నయే త్వా వైశ్వానరాయాశ్వినాఽధ్వర్యూ సాదయతామిహ త్వా। ప్రాణం మే పాహ్యపానం మే పాహి వ్యానం మే పాహి చక్షుర్మ ఉర్వ్యా వి భాహి శ్రోత్రం మే శ్లోకయాపస్పృన్వోషధీర్జిన్వ ద్విపాత్పాహి చతుష్పాదవ దివో వృష్టిమేరయ ॥౩॥

(సువీరం భువనానాముర్వ్యా స్తప్తదశ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే తృతీయ ప్రపాఠకే చతుర్థోఽనువాకః। ॥ ౧ ॥

వేదార్థదీపిక

అవతారిక: తృతీయానువాకమునందు అపానభృత్తు లనెడి ఇష్టక లభిహితము లైనవి. అపానభృదిష్టకోపధానముతో చయన కర్మ యందలి ప్రథమ చితి సమాప్త మైనది. ఈ చతుర్థానువాకమున ద్వితీయ చితియందలి ఆశ్వినీ నామకములైన ఇష్టకలు చెప్పఁబడుచున్నవి. అశ్వినీ దేవతా యుక్తములైన మంత్రములచే ఉపధేయములైన ఇష్టకలు కావున ఆశ్వినీష్టకలని చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: హే ఇష్టకే!=ఓ యిష్టకా!, ధ్రువక్షితిః=స్థిరమైన నివాసభూమి కలదానవును, ధ్రువయోనిః=వినాశ రహితమైన ఉత్పత్తి హేతువగు మృత్తు కలదానవునగు. (త్వమ్=నీవు), ధ్రువా=స్వభావముచేతనే స్థిరమైనదానవు, అసి=అగుచున్నావు. సాధ్యా=మాచే సాధనీయమైన (ఉపధానము చేయఁబడఁదగిన), త్వమ్=నీవు, ఉఖ్యస్య=ఉఖాపాత్రమునందున్న అగ్నికి జ్ఞాపకమును, ప్రథమమ్=ఇష్టకోపధానమునకు పూర్వమే నిష్పన్న మైనది యునగు, ధ్రువాం యోనిమ్=స్థిరమైన అగ్ని క్షేత్రరూప స్థానమును, ఆ సీద=వచ్చి అధిష్ఠించుము. హే ఇష్టకే!=ఓ ఇష్టకా!, ఇహ=ఈ అగ్నిక్షేత్రమునందు, పురస్తాత్=తూర్పుదిక్కునందు, అధ్వర్యూ=దేవతల కధ్వర్యులైన, అశ్వినౌ=అశ్వినీ దేవత లుభయులు, త్వా=నిన్ను, సాదయతామ్=స్థాపింతురు గాక.

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు స్థిరమైన నివాసభూమి కలదానవు. ఇష్టక లున్నటువంటి భూమి చాంచల్యము లేకుండుటచే స్థిరమైనదని భావము. నీ ఉత్పత్తికి కారణమైన మృత్తు వినాశ రహిత మైనది. మాచే ఉపధానము చేయఁబడఁదగిన నీవు స్వరూపముచేతనే స్థిర మైనదానవు. అర్మకపాలాదులచే సంయుక్తము చేసి నిర్మించఁబడుటవలన ఇష్టకకు స్థిరత్వము ఏర్పడినదని భావము. మాచే ఉపధానము చేయఁబడఁదగిన నీవు స్థిరమైన అగ్నిక్షేత్రరూప స్థానమునందు వచ్చి కూర్చుండుము. ఈ స్థానము ఉభయందలి అగ్నిని తెలియఁజేయు నది. ఇష్టకోపధానముకంటె పూర్వమే నిష్పన్న మైనది. కావున ఓ యిష్టకా! అశ్వినీ దేవతలు ఉభయులు నిన్ను ఈ అగ్నిక్షేత్రమునందు తూర్పుదిక్కున స్థాపింతురు గాక. అశ్వినీ దేవతలు దేవతలకు అధ్వర్యులు. ఇది ఉపధానము చేయఁదగిన ఇష్టకలకు ప్రథమ మంత్రము.

2. అర్థము: హే ఇష్టకే!=ఓ యిష్టకా!, త్వమ్=నీవు. దక్షపితా=వ్యవహార నిపుణులైన పుత్రుల గృహమునందు తండ్రివలె, (లుప్తోపమ.) స్వే దక్షే ఇహ=సమర్థమైన స్వకీయ స్థానమునందు, సీద=కూర్చుండుము. పృథివీ=భూమి స్వరూపవు, బృహతీ=ప్రౌఢవు, రరాణా=రమించుదానవును, స్వాసస్థా=సుఖకరమైన ఈ స్థానమునందు ఉన్నదానవునై, దేవత్రా=దేవతలలో, తనువా=స్వకీయ శరీరముతో, సంవిశస్వ=బాగుగ స్థితి కలదానవై ఉండుము. హే ఇష్టకే!=ఓ యిష్టకా!, ఆసుశేవా=అంతటను సుఖముగ సేవించుటకు శక్యమై, సూనవే పితేవ=కుమారునికొఱకు తండ్రివలె, వీధి=ఉండుము. అస్మిన్=ఈ అగ్నిక్షేత్రమునందు, అధ్వర్యూ=దేవత లకు అధ్వర్యులైన, అశ్వినా=అశ్వినీ దేవత లుభయులు, త్వా=నిన్ను, సాదయతామ్=స్థాపింతురు గాక.

తాత్పర్యము: ఓ యిష్టకా! వ్యవహార దక్షులైన పుత్రుల గృహమునందు తండ్రి ఉండువిధముగ నీవు సమర్థమైన నీ స్థానమునందు కూర్చుండుము. నీవు మృత్తునుండి పుట్టుటచే భూమిస్వరూపవు. ప్రౌఢవు. ఉపద్రవము లేకుండుటచే రమించుదానవు. సుఖకరమైన ఈ స్థానమునందు ఉన్నదానవు. అటువంటి నీవు దేవతల మధ్య

మున స్వకీయ శరీరముతో బాగుగ స్థితి కలదానవై యుండుము. పుత్రునికొఱకు తండ్రి సేవించఁదగిన వాఁడువలె నీవు సుఖముగ సేవింపఁదగినదానవై యుండుము. దేవతల కధ్వర్యులైన అశ్వినీ దేవత లుభయులు నిన్ను ఈ అగ్నిక్షేత్రమునందు స్థాపింతురు గాక. ఉపధేయములైన అశ్వినీష్టకలకు ఇది ద్వితీయ ఱుక్కు.

3. అర్థము: హే ఇష్టకే!=ఓ యిష్టకా!, త్వమ్=నీవు, కులాయినీ=నివాస స్థానము కలదానవు, వసుమతీ=ధనము కల దానవు, వయోధాఃదీర్ఘాయువు నొసఁగుదానవు నగుచు, నఃమాకొఱకు, బహులమ్=అధికమైన, రయిమ్=ధనమును, సువీరమ్=శోభన పుత్రుని, పర్ధ=సంపాదించుము. అమతిమ్=ప్రజ్ఞామాంద్యమును, దుర్మతిమ్=పాపబుద్ధిని, అపబాధమానా=నిశ్శేషముగ నశింపఁజేయుచు, రాయస్పోషిధనపుష్టియందు, యజ్ఞపతిమ్=యజ్ఞకర్తను, ఆభజన్తీ=అంతటను పొందింపఁజేయుచు, సువఃస్వర్గలోకమునందు, యజమానాయ=యజమానునికొఱకు, పోషమ్=పుష్టిని, ధేహి=సంపాదించుము. అధ్వర్యూ, అశ్వినౌ, ఇహ, త్వా, సాదయతామ్. అశ్వినేత్యాదికము పూర్వమువలెనే.

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు నివాస స్థానము కలదానవు, ధనము కల దానవు, దీర్ఘాయువును సంపాదించుచున్నదానవు నగుచు మాకు బహులముగ ధనమును, శోభన పుత్రుని సంపాదించుము. ప్రజ్ఞామాంద్యమును, పాప బుద్ధిని నిశ్శేషముగ వశింపఁజేయుచు, యజ్ఞపతికి ధనపుష్టిని కలిగించుచు, స్వర్గలోకమున యజమానునికై పుష్టిని సంపాదించుము. దేవతల కధ్వర్యులైన అశ్వినీ దేవతలు ఈ అగ్నిక్షేత్రమునందు నిన్ను స్థాపింతురు గాక. ఉపధేయములైన అశ్వినీష్టకలకు ఇది తృతీయ ఱుక్కు.

4. అర్థము: హే ఇష్టకే!=ఓ యిష్టకా!, దేవయానీ=దేవతలను పొందుచున్న, (త్వమ్=నీవు), అగ్నేఃచిత్యాగ్నికి, పురీషమ్=పూరకమైన వస్తువవు, అసి=అగుచున్నావు. తామ్=అటువంటి, త్వా=నిన్ను, విశ్వే దేవాఃసర్వదేవతలును, అభిగృణన్తు=అంతటను కీర్తింతురు గాక. స్తోమపృష్ఠా=సర్వస్తోమ యుక్తములైన స్తోత్రములు కలదానవు, ఘృతవతీ=హోమము చేయఁబడఁబోవు ఘృతముతో కూడినదానవు నగుచు, ఇహ=ఈ స్థానమునందు, సీద=ఉండుము. అస్మే=మాకొఱకు, ప్రజావత్=పుత్ర పౌత్రాది యుక్తమైన, ద్రవిణం (ణమ్)=ధనమును, ఆయజస్వ=అంతట నొసఁగుము. అధ్వర్యూ, అశ్వినౌ, త్వా, ఇహ, సాదయతామ్. ఈ వాక్యార్థము పూర్వముక్తము.

తాత్పర్యము: ఓ యిష్టకా! దేవతలను పొందుచున్న నీవు చిత్యమైన అగ్నిని పూరించునట్టి వస్తువ వగుచున్నావు. అటువంటి నిన్ను సర్వదేవతలును అంతటను కీర్తింతురు గాక. "పృష్ఠైరుపతిష్ఠతే" -"పృష్ఠస్తోత్రములచే సేవించ వలెను" అని మున్ముందు చెప్పఁబడును. కావున స్తోమములతో కూడిన పృష్ఠస్తోత్రములు కలదానవును, హోమము చేయఁబడఁబోవు ఘృతముతో కూడినదానవు నగుచు ఈ స్థానమునందు ఉండుము. మాకొఱకు పుత్ర పౌత్రాది యుక్తమైన ధనము నంతట నొసఁగుము. దేవతలకు అధ్వర్యులైన అశ్వినీ దేవతలు నిన్ను ఈ యగ్నిక్షేత్రమునందు స్థాపింతురు గాక. ఉపధేయములైన అశ్వినీష్టకలకు ఇది చతుర్థ ఱుక్కు.

5. అర్థము: (హే ఇష్టకే!=ఓ యిష్టకా!, త్వమ్=నీవు,) దివఃమూర్ధా అసి=ద్యులోకమునకు శిరస్థానీయమైన ఆదిత్య స్వరూప మగుచున్నావు. పృథివ్యాఃనాభిఃభూమికి నాభిస్థానీయమైన మేర్వాది స్వరూపము, అసి. దిశాం విష్టమ్భనీ=ప్రాచ్యాది దిక్కులను వివిధ సాంకర్యముచే వ్యవస్థాపనము చేయుచున్నదానవు, అసి. భువనానామ్ అధిపత్నీ=సర్వభువనములను అధికముగ పాలించుదానవు, అసి. అపామ్=ఉదకములయొక్క, ఊర్మిఃతరంగ స్వరూపము, ద్రప్సఃబిందు స్వరూపమును, అసి. విశ్వకర్మా=ప్రజాపతి, తే=నీకు, ఋషిఃద్రష్ట. అధ్వర్యూ, అశ్వినా, ఇహ, త్వా, సాదయతామ్. ఈ వాక్యార్థము పూర్వోక్తము.

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు సర్వస్వరూప వగుచున్నావు. ఎట్లనఁగా:-ఆదిత్యుఁడు ద్యులోకమునకు శిరస్థానీయుఁడు, నీవు ఆ ఆదిత్యరూప మగుచున్నావు. మేర్వాది పర్వతములు భూమికి నాభిస్థానీయములు. నీవు ఆ మేర్వాది

రూప మగుచున్నావు. ప్రాచ్యాది దిక్కు లను వివిధ సాంకర్యముచే వ్యవస్థాపనము చేయుచున్నదానవు. సర్వభువనములను అధికముగ పాలించుదానవు. ఉదకములయొక్క తరంగ రూపము, బిందు రూపము నగుచున్నావు. ప్రజాపతియే నీకు ద్రష్ట. కనుక నీవు సర్వస్వరూప మగుచున్నావని భావము. దేవతల కధ్వర్యులైన అశ్వినీ దేవతలు నిన్ను ఈ అగ్నిక్షేత్రమునందు స్థాపింతురు గాక. ఉపధేయములైన అశ్వినీష్టకలకు ఇది అయిదవ ఋక్కు. ఈ ఆశ్వినీష్టకోపధాన విషయము పంచమకాండమునందలి తృతీయ ప్రపాఠకములోని ప్రథమానువాకమున వివరించఁబడును. (ఈ పూర్వోక్తములైన ఐదు మంత్రముల నుచ్చరించుచు ద్వితీయ చితియందు అయిదు ఆశ్వినీష్టకల నుపధానము చేయవలెను.)

8. అర్థము: హే ఇష్టకేః=ఓ యిష్టకాఃఁ, త్వమ్=నీవు, ఋతుభిఃవసంతాది ఋతువులతో, సజూఃసమానప్రీతి కలదానవు, అసి=అగుచున్నావు. విధాభిఃబ్రహ్మాదులతో, సజూఃసమానప్రీతి కలదానవు, అసి. వసుభిఃఅష్టవసువులతో, సజూఃఅసి. రుద్రైఃఏకాదశ రుద్రులతో, సజూఃఅసి. ఆదిత్యైఃద్వాదశాదిత్యులతో, సజూఃఅసి. విశ్వైఃదేవైఃవిశ్వేదేవతలతో, సజూఃఅసి. దేవైఃదేవతలతో, సజూఃఅసి. వయోనాధైఃఆయుష్ప్రదులైన, దేవైఃఅటువంటి సర్వదేవతలతో, సజూఃఅసి. త్వాఅటువంటి నిన్ను, వైశ్వానరాయసర్వజన హితకారియైన, అగ్నయేఅగ్నికొఱకు, (ఉపదధామిఉపధానము చేయుచున్నాను.) అధ్వర్యూ, అశ్వినా, త్వా, ఇహ, సాదయతామ్. ఈ వాక్యార్థము పూర్వోక్తము.

తాత్పర్యము: ఈ మంత్రమునందు పూర్వభాగము, ఉత్తరభాగము అని రెండు భాగములు కలవు. "సజూర్విధాభిఃఁ" అనునది అంతముగాఁ గల భాగము పూర్వభాగము. "సజూర్దేవైర్వయోనాధైఃఁ" అనునది ఉత్తరభాగము. ఈ పూర్వోత్తర భాగములు అన్నిచోట్ల అన్వయించును. ఆ సర్వదేవతలు ఆయుష్ప్రదులని యర్థము. ఓ యిష్టకాఃఁ అటువంటి దేవతలతో సమాన ప్రీతికలదానవు. వసంతాది ఋతువులతో సమాన ప్రీతి కలదానవు. వివిధం జగత్ దధతి పోషయన్తీతి విధాఃబ్రహ్మాదయఃవివిధమైన జగత్తును పోషించువారు బ్రహ్మాదులని విధాశబ్దమునకు వ్యుత్పత్త్యర్థము. వసంతాది ఋతువులకు బ్రహ్మాదులకు వస్వాదులకు ఎటువంటి ప్రీతి కలదో, నీకును అటువంటి ప్రీతి కలదు. ఓ యిష్టకాఃఁ అటువంటి నిన్ను సర్వపురుష హితకారియైన అగ్నికొఱకు ఉపధానము చేయుచున్నాను. దేవతల కధ్వర్యులైన అశ్వినీ దేవతలు నిన్ను ఈ అగ్నిక్షేత్రమునందు స్థాపింతురు గాక. ఈ మంత్రము నుచ్చరించుచు ఆశ్వినీష్టకల ననుసరించి ఋతవ్య నామకములైన అయిదు ఇష్టకల నుపధానము చేయవలెను. ఋతు శబ్ద ఘటితమైన "సజూ ర్ఋతుభిఃఁ" అను మంత్రముచే ఉపధేయములైన ఇష్టకలు కనుక ఇవి ఋతవ్యేష్టక లనఁబడుచున్నవి.

7. అర్థము: (హే ఇష్టకేఃఓ యిష్టకాఃఁ, త్వమ్నీవు,) మేనాయొక్క, ప్రాణమ్ప్రాణమును, పాహిపాలించుము. మేనాయొక్క, అపానమ్అపానమును, పాహిపాలించుము. మే, వ్యానమ్వ్యానవాయువును, పాహి. మేనాయొక్క, చక్షుఃచక్షుస్సును, ఉర్వ్యావిశాలమైన దృష్టితో, విభాహివిశేషముగ ప్రకాశింపఁజేయుము. నా చక్షుస్సును దర్శన సమర్థముగ చేయుమని అర్థము. మేనాయొక్క, శ్రోత్రమ్శ్రోత్రమును, శ్లోకయశబ్ద సంఘాతమునందు సమర్థ మైనదిగాఁ జేయుము. బహువిధ వేదశాస్త్ర శ్రవణ సమర్థముగాఁ జేయుమని యర్థము.

తాత్పర్యము: ఓ యిష్టకా నా ప్రాణాపానాదులను పాలించుము. నా చక్షుస్సును దర్శన సమర్థముగాఁ జేయుము. నా శ్రోత్రమును బహువిధ వేద శాస్త్రశ్రవణ సమర్థముగాఁ జేయుము. (ఈ మంత్రమును పఠించుచు ఋతవ్యేష్టకల ననుసరించి అయిదు ప్రాణభృదిష్టకల నుపధానము చేయవలెను.)

8. అర్థము: (హే ఇష్టకేః=ఓ యిష్టకా!, త్వమ్=నీవు,) అవః=జలములను, పిన్వ=సంతోషపఱచుము. ఓషధీః=ఓషధులను, జిన్వ=తృప్తిపఱచుము. ద్విపాత్=మనుష్య శరీరమును, పాహి=రక్షించుము. చతుష్పాత్=పశు శరీరమును, అవ=రక్షించుము. దివః=ద్యులోక సమీపమునుండి, వృష్టిమ్=వర్షమును, ఏరయ (ఆ+ఈరయ) అంతటను ప్రవర్తింపఁజేయుము.

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు జలములను, ఓషధులను తృప్తిపఱచుము. మనుష్య శరీరమును పశు శరీరమును రక్షించుము. ద్యులోక సమీపమునుండి అంతటను వర్షమును ప్రవర్తింపఁజేయుము. (ప్రౌఢభృదిష్టకోపధానానంతరము ఈ మంత్రమును పఠించుచు అపస్య నామకములైన అయిదు ఇష్టకలను ఉపధానము చేయవలెను. ఈ యిష్టకలు వర్షమును కలుగఁజేయునవి కనుక వీనికి వృష్టిసనీష్టకలని, అప్పుడ ఘటిత మంత్రముచే ఉపధానము చేయఁబడుచున్నవి కనుక, అపస్యేష్టక లనియు వీనికి పేరు కలిగినది.)

చతుర్థానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే తృతీయప్రపాఠకే పఞ్చమోఽనువాకః

మూలము: [1]త్ర్యవిర్వయ॑స్త్రిష్టుప్ఛన్దో దిత్యవాడ్వయో॑ విరాట్ఛన్దః పఞ్చావిర్వయో॑ గాయత్రీ ఛన్దస్త్రివత్సో వయ॑ ఉష్ణిహా ఛన్ద స్తుర్యవాడ్వయో॑ఽనుష్టుప్ఛన్దః పష్ఠవాడ్వయో॑ బృహతీ ఛన్ద ఉక్షా వయ॑ః సతో॑బృహతీ ఛన్ద ఋషభో వయ॑ః కకుప్ఛన్దో ధేనుర్వయో॑ జగతీ ఛన్దోఽనడ్వాన్వయ॑ః పఙ్క్తి ఛన్దశ్చన్దో బస్తో వయో॑ వివలం ఛన్దో వృష్టిర్వయో॑ విశాలం ఛన్దః పురు॑షో వయ॑స్తన్తర్యిం ఛన్దో వ్యాఘ్రో వయోఽనా॑ధృష్టం ఛన్దః సిగ్॑హో వయ॑ శ్ఛదిశ్ఛన్దో విష్టమ్భో వయోఽధి॑పతిశ్ఛన్దః క్షత్త్రం వయో మయ॑న్దం ఛన్దో విశ్వక॑ర్మా వయ॑ః పరమే॑ష్ఠీ ఛన్దో మూర్ధా వయ॑ః ప్రజా॑పతిశ్ఛన్దః ॥౧॥ (పురు॑షో వయ॑ః షడ్వింగ్॑శతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే తృతీయప్రపాఠకే పఞ్చమోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: చతుర్థానువాకమునందు ఆశ్వ్యాదులైన ఇష్టకలు చెప్పఁబడినవి. ఈ పంచమానువాకమునందు వయస్య నామకములైన ఇష్టకలు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: హే ఇష్టకే!-ఓ యిష్టకా!, త్వమ్-నీవు, త్ర్యవిః-సార్ధ సంవత్సర వయ స్స్వరూపము, అసి-అగుచున్నావు. త్రిష్టుప్ ఛన్దః-చతుశ్చత్వారింశ దక్షరాత్మక త్రిష్టుప్ఛందో రూపము, అసి-అగుచున్నావు. ఈ విధముగ మిగిలిన వాక్యములకు సమన్వయము చేసికొనవలెను. అవి శబ్దము మానషట్కమునకు ఉపలక్షకము. కావున త్ర్యవి శబ్దమునకు సార్ధసంవత్సర వయఃపరిమిత కాలము అర్థము. దిత్యవాట్ వయః-ద్వివత్సర పరిమిత కాలము. పఞ్చావిః-సార్ధ ద్వివత్సర పరిమిత కాలము. త్రివత్సః-సంవత్సరత్రయ పరిమిత కాలము. తుర్యవాట్-సార్ధ సంవత్సరత్రయ పరిమిత కాలము. పష్ఠవాట్-సంవత్సర చతుష్టయ పరిమిత కాలము. ఉక్షా-సార్ధ సంవత్సర చతుష్టయ పరిమిత కాలము. ఈ విధముగ ఋషభ, ధేను, అనడ్వాన్, బస్త, వృష్టి, పురుష, వ్యాఘ్ర, సింహ, శబ్దములు తత్తద్వయః పరిమిత కాలములకు ఉపలక్షకములు. ఇష్టక తత్తత్కాల స్వరూపమని అర్థము. ఇట్లే బృహతీ, సతోబృహతీ, కకుప్, జగతీ, పఙ్క్తి శ్ఛందస్సులు ప్రసిద్ధములు. ఇష్టక తత్తచ్ఛందస్స్వరూపమని అర్థము. వివల, విశాల, తన్తర్యి, అనాధృష్ట ఛది మొదలగు ఛందస్సులు లోక ప్రసిద్ధములు కాకున్నను శతపథ బ్రాహ్మణమునందు ప్రసిద్ధములై ఉన్నవి.

విశ్వకర్మ శబ్దము ప్రజాపతి వాచకము. తత్సాన్నిధ్యమువలన విష్టమ్భ క్షత్త్రి మూర్ధ శబ్దములు ఆ ప్రజాపతి యొక్క ఏకదేశ విశేషమును చెప్పుచున్నవి. ఇచట విశ్వకర్మ శబ్దముచే ప్రజాపత్యాయుః పరిమిత కాలము ఉపలక్షిత మగుచున్నది. విష్టమ్భ శబ్దము జగద్ధారణవాచి. ఆ శబ్దముచే ఒక సృష్టి యొక్క కాలము ఉపలక్షిత మగుచున్నది. క్షత్త్రి శబ్దము బలవాచి కనుక ఎంత కాలములో ఉత్పన్నమైన బ్రాహ్మణ్యము ప్రబల మగునో, అంతకాలము క్షత్త్రి శబ్దముచే ఉపలక్షిత మగుచున్నది. మూర్ధ శబ్దము ద్యులోకరూప మైన విరాట్ పురుషునియొక్క శిరస్సును చెప్పుచున్నది. అందువలన ద్యులోకమునకు ఎంతకాలము పరిమితమో అంతకాలము మూర్ధ శబ్దముచే ఉపలక్షిత మగుచున్నది. ఓ యిష్టకాః నీవు నానావిధ వయోరూపము, నానావిధ ఛందోరూపము నగుచున్నావని తాత్పర్యార్థము.

తాత్పర్యము: తాత్పర్యము అర్థమునందే వివరించఁబడినది. (ఈ మంత్రములను పఠించుచు వయస్య నామకములైన ఇష్టకలను ఉపధానము చేయవలెను.

పంచమానువాకము సమాప్తము

అథ చతుర్థకాణ్డే తృతీయప్రపాఠకే షష్ఠోఽనువాకః।

మూలము: [1]ఇన్ద్రాగ్నీ అవ్యథమానా మిష్టకాం దృగ్ంహతం యువమ్। పృష్ఠేన ద్యావాపృథివీ అన్తరిక్షం చ విబాధతామ్। [2]విశ్వకర్మా త్వా సాదయత్వన్తరిక్షస్య పృష్ఠే వ్యచస్వతీం ప్రథస్వతీం భాస్వతీగ్ం సూరిమతీమా యా ద్యాం భాస్యా పృథివీ మోర్వన్తరిక్షి మన్తరిక్షం యచ్ఛాన్తరిక్షం దృగ్ంహాన్తరిక్షం మా హిగ్ంసీ ర్విశ్వస్మై ప్రాణాయాపానాయ వ్యానాయోదానాయ ప్రతిష్ఠాయై చరిత్రాయ వాయుస్త్వాఽభి పాతు మహ్యా స్వస్త్యా ఛర్దిషా (౧)శంతమేన తయా దేవతయాఙ్గిరస్వద్ధ్రువా సీద। [3]రాజ్ఞ్యసి ప్రాచీ దిగ్విరాడసి దక్షిణా దిక్సమ్రాడసి ప్రతీచీ దిక్స్వ రాడస్యుదీచీ దిగధిపత్న్యసి బృహతీ దిగా[4]యుర్మే పాహి ప్రాణం మే పాహ్యపానం మే పాహి వ్యానం మే పాహి చక్షుర్మే పాహి శ్రోత్రం మే పాహి మనో మే జిన్వ వాచం మే పిన్వాఽఽత్మానం మే పాహి జ్యోతిర్మే యచ్ఛ ॥౯॥ (ఛర్దిషా పిన్వ షట్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే తృతీయప్రపాఠకే షష్ఠోఽనువాకః। ॥౬॥

వేదార్థదీపిక

అవతారిక: పంచమానువాకమునందు వయస్యాఖ్యములైన ఇష్టకలు చెప్పఁబడినవి. అంతటితో ద్వితీయ చితి సమాప్తమైనది. ఈ షష్ఠానువాకమునందు తృతీయ చితియందు ఉపధేయములైన స్వయమాతృణ్ణాదులైన ఇష్టకలు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: హే ఇన్ద్రాగ్నీ!=ఓ ఇంద్రాగ్నులారా!, యువమ్=మీరు, అవ్యథమానామ్=భంగములేని, ఇష్టకామ్=స్వయమాతృణ్ణ నామకమైన ఇష్టకను, దృంహతమ్=దృఢముగా చేయుఁడు. (ఇయమ్=ఈ యిష్టక,) పృష్ఠేన=స్వకీయమైన ఊపరిభాగముచేత, ద్యావాపృథివీ=ద్యావాభూములను, అన్తరిక్షం చ=అంతరిక్షమును, విబాధతామ్=బాధించునదివలె వ్యాపించుఁగాక.

తాత్పర్యము: ఓ ఇంద్రాగ్నులారా! మీరు భంగము లేని స్వయమాతృణ్ణ నామకమైన ఇష్టకను దృఢముగ చేయుఁడు. ఈ యిష్టక తన పైభాగముచేత లోకత్రయమును బాధించునదివలె వ్యాపించుఁగాక. (ఈ మంత్రమును పఠించుచు స్వయమాతృణ్ణేష్టకను అభిమర్శించి, అశ్వముచే వాసన చూపించి తృతీయ చితిని చయనము చేయవలెను.)

2. అర్థము: హే స్వయమాతృణ్ణే!=ఓ స్వయమాతృణ్ణేష్టకా!, విశ్వకర్మా=ప్రజాపతి, వ్యచస్వతీమ్=వ్యక్తియుక్తమును, ప్రథస్వతీమ్=విస్తారయుక్తమును, భాస్వతీమ్=దీప్తియుక్తమును, సూరిమతీమ్=విద్వాంసులైన ఋత్విక్కులతో కూడినదియునైన, త్వా=నిన్ను, అన్తరిక్షస్య=అంతరిక్షముయొక్క, పృష్ఠే=ఉపరిభాగమున, సాదయతు=ఉంచుఁగాక. యా=ఏ నీవు, ద్యామ్=ద్యులోకమును, ఆభాసి=అంతటను ప్రకాశింపఁజేయుచున్నావో, పృథివీమ్=పృథివిని, ఆభాసి=అంతటను ప్రకాశింపఁజేయుచున్నావో, ఉరు=విస్తీర్ణమైన, అన్తరిక్షమ్=అంతరిక్షమును, ఆభాసి=అంతటను ప్రకాశింపఁజేయుచున్నావో, (తాదృశీ త్వమ్=అటువంటి నీవు,) అన్తరిక్షమ్=అంతరిక్షమును, యచ్ఛ=నియమించుము. అన్తరిక్షమ్=అంతరిక్షమును, దృంహ=దృఢీకరించుము. అన్తరిక్షమ్=అంతరిక్షమును, మా హింసీ:=హింసింపకుము.

విశ్వస్మై=సమస్తమైన, ప్రాణాయ=ప్రాణవాయువృత్తి లాభముకొఱకు, అపానాయ=అపాన వాయువృత్తి లాభముకొఱకు, వ్యానాయ=వ్యాన వాయువృత్తి లాభముకొఱకు, ఉదానాయ=ఉదాన వాయువృత్తి లాభముకొఱకు, ప్రతిష్ఠాయై=స్వగృహమునందు ప్రతిష్ఠా లాభముకొఱకు, చరిత్రాయ=శాస్త్రీయాచరణముకొఱకు, వాయుః=వాయువు, త్వా=నిన్ను, అభి=అంతటను, మహ్యై=గొప్పదియైన, స్వస్త్యై=యోగక్షేమ సంపత్తిచేతను, శంతమేన భర్దిషా=సుఖకరమైన దీప్తివిశేషముచేతను, పాతు=రక్షించుఁగాక. తయా దేవతయా=నీకు స్వామినియైన ఆ దేవతచే, (అనుగృహీతా=అనుగ్రహించఁబడినదానవై,) అఙ్గిరస్వత్=అంగిరసుల చయనానుష్ఠానమునందువలె, ధ్రువా=స్థిరమైనదాన వగుచు, సీద=(ఇచట) కూర్చుండుము.

తాత్పర్యము: ఓ స్వయమాతృణ్ణేష్టకా! ప్రజాపతి నిన్ను అంతరిక్షముయొక్క ఉపరిభాగమున ఉంచుఁగాక. నీవు వ్యక్తిత్వము కలదానవు. విస్తార మైనదానవు. దీప్తి కలదానవు. విద్వాంసులైన ఋత్విజులతో కూడియున్నదానవు. నీవు పృథివ్యంతరిక్షములను ద్యులోకమును అంతటను ప్రకాశింపఁజేయుచున్నావు. అటువంటి నీవు విస్తీర్ణమైన ఈ అంతరిక్షమును గంధర్వాప్సరోగణాదులను ధరించునదిగా నియమించుము. పరోపద్రవము లేనివిధముగ దృఢీకరించుము. నీవును స్వయముగ ఈ యంతరిక్షమును హింసింపకుము. ప్రాణులకు ప్రాణాపాన వ్యానోదానాఖ్య వాయువృత్తి లాభము, స్వగృహమునందు ప్రతిష్ఠా లాభము, శాస్త్రీయాచరణమును సిద్ధించుటకై ఈ వాయువు నిన్ను గొప్ప యోగక్షేమ సంపత్తిచేతను సుఖకరమైన దీప్తివిశేషముచేతను రక్షించుఁగాక. నీకు స్వామినియైన దేవతచే అనుగ్రహింపఁబడినదానవై అంగిరసుల చయనానుష్ఠానమునందు స్థిరమై యున్నవిధముగ స్థిర మగుచు ఇచట కూర్చుండుము. (వినియోగము ప్రథమ మంత్రమున చెప్పఁబడినదియే.)

3. అర్థము: (హే ఇష్టకే!=ఓ యిష్టకా!, త్వమ్=నీవు,) రాజ్ఞీ=ప్రకాశించుచున్నదానవై, ప్రాచీ దిక్ అసి=పూర్వదిక్స్వరూపము అగుచున్నావు. విరాట్=వివిధముగ ప్రకాశించుచున్నదానవై, దక్షిణా దిక్ అసి=దక్షిణ దిక్స్వరూప మగుచున్నావు. సమ్రాట్=బాగుగ ప్రకాశించుచున్నదానవై, ప్రతీచీ దిక్ అసి=పశ్చిమ దిక్స్వరూప మగుచున్నావు. స్వరాట్=స్వయముగనే ప్రకాశించుచున్నదానవై, ఉదీచీ దిక్ అసి=ఉత్తర దిక్స్వరూప మగుచున్నావు. అధిపత్న్యై=అధికముగ పాలించుదానవై, బృహతీ దిక్ అసి=ప్రౌఢమైన ఊర్ధ్వ దిక్స్వరూప మగుచున్నావు.

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు రాజ్ఞీత్వాది విశేషణ విశిష్టవై ప్రాచ్యాది దిక్స్వరూప మగుచున్నావు. (ఈ మంత్రమును పఠించుచు దిశ్యా నామకములైన అయిదు ఇష్టకలను ఒక్కొక్కటి చొప్పున అయిదు దిక్కులందును ఉప

ధానము చేయవలెను. దిక్పద్ధ యుక్తమైన మంత్రముచే ఉపధానము చేయఁబడునవి కావున ఇవి దిశ్యేష్టక లనఁబడుచున్నవి.)

4. అర్థము: (హే ఇష్టకే!=ఓ యిష్టకా!, త్వమ్=నీవు,) మే=నాయొక్క, ఆయుఃఆయువును, పాహి=రక్షించుము. మే, ప్రాణమ్, పాహి. మే, అపానమ్, పాహి. మే, వ్యానమ్, పాహి. మే, చక్షుఃపాహి. మే, శ్రోత్రమ్, పాహి. మే, మనఃమనస్సును, జిన్వ=సంతోష పఱచుము. మే, వాచమ్=వాక్కును, పిన్వ=తృప్తి పఱచుము. మే, ఆత్మానమ్=జీవస్వరూపమును, పాహి=రక్షించుము. మే=నాకొఱకు, జ్యోతిఃతేజస్సును, యచ్ఛ=ఒసఁగుము.

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు నాయొక్క ఆయువును, ప్రాణాపానాదులను రక్షించుము. నా మనస్సును వాక్కును తృప్తిపఱచుము. నా జీవస్వరూపమును రక్షించుము. నాకు జ్యోతిస్సు నొసఁగుము. (ఈ మంత్రమును పఠించుచు పది ప్రాణభృదిష్టకలను తూర్పుదిక్కున ఉపధానము చేయవలెను.)

షష్ఠానువాకము సమాప్తము

అథ చతుర్థకాణ్డే తృతీయప్రపాఠకే సప్తమోఽనువాకః।

మూలము: 'మా ఛన్దః ప్రమా ఛన్దః ప్రతిమా ఛన్దోఽసి్రవిశ్ఛన్దః పఙ్క్తిశ్ఛన్ద ఉష్ణిహా ఛన్దో బృహతీ ఛన్దో ఽనుష్టుప్ఛన్దో విరాట్ఛన్దో గాయత్రీ ఛన్ద స్త్రిష్టుప్ఛన్దో జగతీ ఛన్దః పృథివీ ఛన్దోఽన్తరిక్షం ఛన్దో ద్యౌశ్ఛన్దః సమాశ్ఛన్దో నక్షత్రాణి ఛన్దో మనశ్ఛన్దో వాక్ఛన్దః కృషిశ్ఛన్దో హిరణ్యం ఛన్దో గౌశ్ఛన్దోఽజా ఛన్దోఽశ్వశ్ఛన్దః। అగ్నిర్దేవతా (౧)వాతో దేవతా సూర్యో దేవతా చన్ద్రమా దేవతా వసవో దేవతా రుద్రా దేవతాఽఽదిత్యా దేవతా విశ్వే దేవా దేవతా మరుతో దేవతా బృహస్పతిర్దేవతేన్ద్రో దేవతా వరుణో దేవతా ²మూర్దాఽసి రాడ్ధ్రువాఽసి ధరుణా యన్త్ర్యసి యమిత్రీషే త్వోర్జే త్వా కృష్యై త్వా క్షేమాయ త్వా యన్త్రీ రాడ్ధ్రువాఽసి ధరణి ధర్త్ర్యసి ధరిత్ర్యాయుషే త్వా వర్చసే త్వౌజసే త్వా బలాయ త్వా ॥ ౭ ॥

(దేవతాఽఽయుషే త్వా షట్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే తృతీయప్రపాఠకే సప్తమోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: షష్ఠానువాకమునందు స్వయమాతృణ్ణాదులైన ఇష్టక లభిహితము లైనవి. ఈ సప్తమానువాకమునందు బృహతీ నామకములైన ఇష్టకలు చెప్పబడుచున్నవి. ఛందోదేవతలలో బృహతీ ఛ్ందోదేవత ప్రశస్త మైనది. ఆ విధముగనే ఇష్టకలలో బృహతీ నామకములైన ఇష్టకలు ప్రశస్తము లైనవి. ఈ విషయము పంచమకాండమునందు వివరించబడును.

1. అర్థము: (హే ఇష్టకేః=ఓ యిష్టకా!, త్వమ్=నీవు,) మా ఛన్దఃమా నామక ఛందోరూపము, అసి=అగుచున్నావు. ప్రమా ఛన్దఃప్రమా నామక ఛందోరూపము, అసి=అగుచున్నావు. ఈ విధముగానే "ప్రతిమా అస్రీవిః పఙ్క్తిః ఉష్ణిహా బృహతీ అనుష్టుప్ విరాట్ గాయత్రీ త్రిష్టుప్ జగతీ పృథివీ అన్తరిక్షమ్ ద్యౌః సమాః నక్షత్రాణి మనః వాక్ కృషిః హిరణ్యమ్ గౌః అజా అశ్వః" ఈ శబ్దము లన్నియు ఆ యా ఛందో విశేషములను తెలుపునట్టి పదములు. ఓ యిష్టకా!, ప్రతిమాది ఛందోరూప మగుచున్నావు.

హే ఇష్టకే!=ఓ యిష్టకా!, త్వమ్=నీవు, అగ్నిఃదేవతా=అగ్ని దేవతారూపము, అసి=అగుచున్నావు. ఇట్లే "వాతఃసూర్యఃచన్ద్రమాఃవసవఃరుద్రాఃఆదిత్యాఃవిశ్వే దేవాఃమరుతఃబృహస్పతిఃఇన్ద్రోవరుణఃఈ పదములు ఆ యా దేవతలను తెలుపునవి. ఓ యిష్టకా! నీవు వాయ్వాది దేవతా స్వరూప మగుచున్నావు అని సమన్వయము.

తాత్పర్యము: ముప్పదియాఱు బృహతీ నామకము లైన ఇష్టకలు ఇందు చెప్పఁబడినవి. వీనిలో ఒక ద్వాదశ ఇష్టకలను తృతీయ చితికి దక్షిణమునను, ఒక ద్వాదశ ఇష్టకలను పశ్చిమ దిక్కునను, ఇంకొక ద్వాదశ ఇష్టకలను ఉత్తర దిక్కునను ఉపధానము చేయవలెను. దక్షిణమున ఇష్టకోపధానము చేయునపుడు "మా ఛన్దఃఇత్యాది మంత్రభాగమును, పశ్చిమమున ఇష్టకోపధానము చేయునపుడు "పృథివీ ఛన్దఃఇత్యాది మంత్ర భాగమును, ఉత్తరమున ఇష్టకోపధానము చేయునపుడు "అగ్నిర్దేవతాఇత్యాది మంత్రభాగమును పఠించ వలెను. పూర్వోక్తములైన ఛందస్సులలో కొన్ని వేద ప్రసిద్ధములు, కొన్ని లోకప్రసిద్ధములును కలవు. తాత్పర్యము స్పష్టము.

2. అర్థము: హే ఇష్టకే!=ఓ యిష్టకా!, త్వమ్=నీవు, మూర్ధా=శిరస్సువలె ఉత్తమవు, రాట్=ప్రకాశించుచున్నదానవును, అసి=అగుచున్నావు. హే ఇష్టకే!, త్వమ్, ధ్రువా=స్థిరమైనదానవు, ధరుణా=ధారణ హేతువును, అసి. హే ఇష్టకే!, త్వమ్, యన్త్రీ=స్వయముగ కూడ నియతవు, యమిత్రీ=అందఱకు నియమన కారిణివియు, అసి. హే ఇష్టకే!, త్వామ్=నిన్ను, ఇషే=అన్నముకొఱకు, ఉపదధామి=ఉపదానము చేయుచున్నాను. ఊర్జే=బలముకొఱకు, త్వా, ఉపదధామి. కృష్యై=సస్యని ష్పత్తికొఱకు, త్వా, ఉపదధామి. క్షేమాయ=సంపాదించఁబడిన ధనముయొక్క రక్షణముకొఱకు, త్వా, ఉపదధామి. ఈ ఏడు మంత్రములచే తూర్పుదిక్కునందు ఇష్టకలను ఉపధానము చేయవలెను.

హే ఇష్టకే=ఓ యిష్టకా!, త్వమ్=నీవు, యన్త్రీ=నియమోపేతవు, రాట్=ప్రకాశించుచున్నదానవును అసి=అగుచున్నావు. (తథా=ఆ విధముగ,) ధ్రువా=స్థిరమైనదానవు, ధరణీ=ధారణ హేతువును, అసి. ధర్త్రీ=ధారణము చేయుచు, ధరిత్రీ=భూమిరూపము, అసి. ఆయుషే=ఆయుర్వృద్ధికొఱకు, త్వా=నిన్ను, ఉపదధామి=ఉపధానము చేయుచున్నాను. వర్చసే=కాంతికొఱకు, త్వా, ఉపదధామి. ఓజసే=అష్టమధాతువృద్ధికొఱకు, త్వా, ఉపదధామి. బలాయ=తేజఃకార్యముకొఱకు, త్వా, ఉపదధామి. ఈ ఏడు మంత్రములచేత పశ్చిమ దిక్కునందు ఇష్టకలను ఉపధానము చేయవలెను.

తాత్పర్యము: తాత్పర్యము మంత్రవినియోగము అర్థమునందే ప్రాయఁబడినవి.

సప్తమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే తృతీయప్రపాఠకే ఒష్టమోఒనువాకః।

మూలము: ఆశుస్త్రివృద్భాన్తః పఞ్చదశో వ్యోమ సప్తదశః ప్రతూర్తి రష్టాదశస్తపో నవదశోఒభివర్తః సవిగ్ంశో ధరుణ ఏకవిగ్ంశో వర్చో ద్వావిగ్ంశః సంభరణ స్త్రయోవిగ్ంశో యోని శ్చతుర్విగ్ంశో గర్భాః పఞ్చవిగ్ంశ ఓజస్త్రిణవః క్రతురేకత్రిగ్ంశః ప్రతిష్ఠా త్రయస్త్రిగ్ంశో బ్రధ్నస్య విష్టపం చతుస్త్రిగ్ంశో నాకః షట్త్రిగ్ంశో వివర్తోఒష్టాచత్వారిగ్ంశో ధర్త్రశ్చతుష్టోమః ॥౧॥

(ఆశుః సప్తత్రిగ్ంశత్।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే తృతీయప్రపాఠకే ఒష్టమోఒనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: సప్తమానువాకమునందు బృహతీ నామకములైన ఇష్టక లభిహితము లైనవి. అంతటితో తృతీయ చితి సమాప్త మైనది. ఈ అష్టమానువాకమునందు చతుర్థ చితియందు ఉపధేయములైన అష్టయాస్తోమీయేష్టకలలో కొన్ని ఇష్టకలు చెప్పఁబడు చున్నవి. స్తోమవాచి శబ్దములతో కూడిన మంత్రములచే ఉపధేయములైన ఇష్టకలు స్తోమీయము లనఁబడుచున్నవి. మంత్రపాఠ క్రమమ మల్లంఘించి వక్రముగ అనుష్ఠేయము లగుటవలన అష్టయాస్తోమీయము లనఁబడుచున్నవి. ఈ విషయము పంచమకాండమునందు తృతీయ ప్రపాఠక గత తృతీయానువాకమునందు విపులముగ వివరించఁబడును.

1. అర్థము: హే ఇష్టకే!=ఓ యిష్టకా!, త్వమ్=నీవు, ఆశుః=శైఘ్ర్య గుణోపేతమైన, త్రివృత్=త్రివృత్ స్తోమరూపము, అసి=అగుచున్నావు, భాన్తః=భాసమానమైన, పఞ్చదశః=పంచదశ స్తోమరూపము, అసి. వ్యోమ=ఆకాశమువలె విశాలమైన, సప్తదశః=సప్తదశ స్తోమరూపము, అసి. ప్రతూర్తిః=మిక్కిలి శీఘ్రకారిణియైన, అష్టాదశః=అష్టాదశ స్తోమరూపము, అసి. తపః=తపస్సువంటి, నవదశః=నవదశ స్తోమరూపము, అసి. అభివర్తః=అభివర్త నామక సామ విశేషావృత్తివలన నిష్పన్నమైన, సవింశః=సవింశ నామక స్తోమ రూపము, అసి. ధరుణః=ధారకమైన, ఏకవింశః=ఏకవింశ స్తోమరూపము, అసి. వర్చః=బలహేతువైన వర్చస్సువంటి, ద్వావింశః=ద్వావింశ స్తోమరూపము, అసి. సంభరణః=సమ్యక్పోషకమైన, త్రయోవింశః=త్రయోవింశ స్తోమరూపము, అసి. యోనిః=ప్రజోత్పాదకమైన, చతుర్వింశః=చతుర్వింశ స్తోమరూపము, అసి. గర్భాః=గర్భములవంటి పఞ్చవింశః=పంచవింశ స్తోమరూపము, అసి. ఓజః=అష్టమ ధాతువువంటి, త్రిణవః=త్రిణవ స్తోమరూపము, అసి. క్రతుః=జ్యోతిష్టోమాది రూపమైన, ఏకవింశః=ఏకవింశ స్తోమ రూపము, అసి. ప్రతిష్ఠా=స్థితిహేతువైన, త్రయస్త్రింశః=త్రయస్త్రింశ స్తోమరూపము, అసి. బ్రధ్నస్య=ఆదిత్యునకు, విష్టపమ్=నివాసస్థాన రూపమైన, చతుస్త్రింశః=చతుస్త్రింశ స్తోమరూపము, అసి. నాకః=

స్వర్గాఖ్య భోగభూమివంటి, షట్త్రింశః=షట్త్రింశ స్తోమరూపము, అసి. వివర్ష్ణిః=విపరీతముగ వర్తనము కల, అష్టాచత్వారింశః=అష్టాచత్వారింశ స్తోమరూపము, అసి. ధర్ష్ణిః=ధారకమైన, చతుష్టోమః=త్రివృత్పంచదశ సప్తదశైకవింశ స్తోమరూపము, అసి=ఆగుచున్నావు.

తాత్పర్యము: త్రివృదాది శబ్దములు స్తోమవిశేష వాచకములు. ఆపు రిత్యాది పదములు ఆ యా స్తోమములకు విశేషణములు. ఈ విశేషణములలో కొన్ని గుణవాచకములు. కొన్ని ద్రవ్యవాచకములు. గుణ వాచక విశేషణములవలన గుణ సంబంధమును, ద్రవ్య వాచక విశేషణములవలన ద్రవ్య తాదాత్మ్యమును స్తోమములందు ఉపచరించి, ప్రశంసకై తత్తత్స్తోమరూపత్వము ఇష్టకకు కల్పించఁబడినది. స్తోమవాచకములైన ఈ పదునెనుమిది మంత్రములచే స్తోమరూపత్వము ఆపాదించఁబడిన పదునెనుమిది ఇష్టకల నుపధానము చేయవలెను. ఏతన్మంత్ర సాధ్యమైన ఉపధానమును విధించు బ్రాహ్మణము పంచమ కాండమునందు కలదు. త్రివృదాది స్తోమములు కొన్ని ఇచట ఆమ్నాతమైన క్రమమున అనుష్ఠించఁబడును. కొన్ని ఏతద్విపరీత క్రమమున అనుష్ఠించఁబడును. కనుకనే వీనికి అక్షయ్యస్తోమయేష్టకలని పేరు ఏర్పడినది.

అష్టమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే తృతీయప్రపాఠకే నవమోఽనువాకః।

మూలము: [1]అగ్నేర్భాగోఽసి దీక్షాయా ఆధిపత్యం బ్రహ్మ స్పృతం త్రివృత్స్తోమ [2]ఇన్ద్రస్య భాగోఽసి విష్ణోరాధిపత్యం క్షత్రగ్ం స్పృతం పఞ్చదశః స్తోమో [3]నృచక్షసాం భాగోఽసి ధాతురాధిపత్యం జనిత్రగ్ం స్పృతగ్ం సప్తదశః స్తోమో [4]మిత్రస్య భాగోఽసి వరుణస్యాఽఽధిపత్యం దివో వృష్టిర్వాతాः స్పృతా ఏకవిగ్ంశః స్తోమో[5]ఽదితైర్య భాగోఽసి పూష్ణ ఆధిపత్యమోజः స్పృతం త్రిణవः స్తోమో [6]వసూనాం భాగోఽసి (ఇ)రుద్రాణా మాధిపత్యం చతుష్పాత్స్పృతం చతుర్విగ్ంశः స్తోమ [7]ఆదిత్యానాం భాగోఽసి మరుతా మాధిపత్యం గర్భాः స్పృతాः పఞ్చవిగ్ంశः స్తోమో [8]దివస్య సవితు ర్భాగోఽసి బృహస్పతే రాధిపత్యగ్ం సమీచీర్దిశः స్పృతా శ్చతుష్టోమः స్తోమో [9]యావానాం భాగోఽస్యయావానా మాధిపత్యం ప్రజాः స్పృతా శ్చతుశ్చత్వారిగ్ంశः స్తోమ [10]ఋభూణాం భాగోఽసి విశ్వేషాం దేవానా మాధిపత్యం భూతం నిశాన్తగ్ం స్పృతం త్రయస్త్రిగ్ంశः స్తోమः ॥ ౯ ॥ (వసూనాం భాగోఽసి షట్చత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే తృతీయప్రపాఠకే నవమోఽనువాకः।

వేదార్థదీపిక

అవతారిక: అష్టమానువాకమునందు కొన్ని అష్టయాస్తోమీయ నామకములైన ఇష్టకలు చెప్పఁబడినని, శ: నవమానువాకమునందు అవశిష్టములైన అష్టయాస్తోమీయేష్టకలు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: హే ఇష్టకే!=ఓ ఇష్టకా!, త్వమ్=నీవు, అగ్నేः=అగ్నియొక్క, భాగः=హవిర్లక్షణమైన భాగము, దీక్షాయాः=దీక్షాదేవతయొక్క, ఆధిపత్యమ్=స్వామిత్వము, స్పృతమ్=దేవతలకు ప్రీతికరమైన, బ్రహ్మ=మంత్రజాతము, త్రివృత్ స్తోమः=త్రివృత్ అనెడి స్తోమము, అసి=అగుచున్నావు.

తాత్పర్యము: ఓ యిష్టకా! అగ్నియొక్క హవీరూపభాగము, దీక్షాదేవతయొక్క స్వామిత్వము, దేవతలకు ప్రీతికరమైన మంత్రజాతము, త్రివృత్ స్తోమవిశేషము, అనునవి యేవి కలవో, అవి యన్నియు నీవు అగుచున్నావు. అవశిష్టములైన అక్షయాస్తోమీయేష్టకల మంత్రములలో ఇది ప్రథమ మంత్రము.

2. అర్థము: హే ఇష్టకే!=ఓ యిష్టకా!, త్వమ్=నీవు, ఇన్ద్రియస్య=ఇంద్రునియొక్క, భాగః=హవీరూప భాగము, విష్ణోః=పరమేశ్వరునియొక్క, ఆధిపత్యమ్=స్వామిత్వము, స్పృతమ్=ప్రీతి హేతువైన, క్షత్త్రిమ్=క్షాత్త్రిబలము (లేదా క్షత్త్రియజాతి,) పఞ్చదశః స్తోమః=పంచదశాఖ్య స్తోమము, అసి=అగుచున్నావు.

తాత్పర్యము: ఓ యిష్టకా! ఇంద్రునకుఁగల హవిర్భాగము, ఈశ్వరునకుఁగల స్వామిత్వము, ప్రీతి హేతువైన క్షాత్త్రిబలము (క్షత్త్రియజాతి), పంచదశ స్తోమము, అనునవి ఏవి కలవో, అవి అన్నియు నీవు అగుచున్నావు. ఇది ద్వితీయ మంత్రము.

3. అర్థము: హే ఇష్టకే!, త్వమ్, నృచక్షసామ్=ఋత్విగాదులయొక్క, భాగః=దక్షిణా రూపమైన గవాదికము, ధాతుః=ప్రజాపతియొక్క, ఆధిపత్యమ్=స్వామిత్వము, స్పృతమ్=ప్రీతికరమైన, జనిత్రమ్=జనన శీలమైన అన్నము, సప్తదశః స్తోమః=సప్తదశాఖ్య స్తోమము, అసి=అగుచున్నావు.

తాత్పర్యము: యే మనుష్యాః నన్తః చక్షతే=వేదం వ్యక్తమ్ ఉచ్చారయన్తి, తే నృచక్షసః=ఋత్విగాదయః. మనుష్యులుగా ఉండుచు వేదమును స్పష్టముగా నుచ్చరించువారు ఋత్విగాదులని అర్థము. వారికి యజ్ఞమునందు దక్షిణగా గవాదికము లభించును. ఆ గవాదికము, పరమేశ్వరునకుఁగల స్వామిత్వము, ప్రీతికరమైన జనన శీలమగు అన్నము, సప్తదశాఖ్య స్తోమము, అనునవి యేవి కలవో, ఓ యిష్టకా! తత్సర్వము నీవు అగుచున్నావు. ఇది తృతీయ మంత్రము.

4. అర్థము: హే ఇష్టకే!, త్వమ్, మిత్రస్య=మిత్రదేవునియొక్క భాగః=హవీరూపమైన భాగము, వరుణస్య=వరుణుని యొక్క, ఆధిపత్యమ్=స్వామిత్వము, దివః=ద్యులోక సమీపమునుండి, (ఆగతాః=వచ్చిన,) స్పృతాః=ప్రీతి హేతువులైన, వృష్టిః=వర్షము, వాతాః=వాయువులును, ఏకవింశః స్తోమః=ఏకవింశ స్తోమము, అసి=అగుచున్నావు.

తాత్పర్యము: ఓ యిష్టకా! మిత్రదేవునకుఁ (సూర్యునకుఁ) గల హవిర్భాగము, వరుణదేవునకుఁ గల స్వామిత్వము, దివినుండి వచ్చిన ప్రీతికరములగు వర్షము వాయువులును, ఏకవింశ స్తోమము, అనునవి యేవి కలవో, అవి యన్నియు నీవు అగుచున్నావు. ఇది చతుర్థమంత్రము.

5. అర్థము: హే ఇష్టకే!, త్వమ్, అదిత్యై=అదితిదేవతయొక్క, భాగః=హవీరూపమైన భాగము, పూష్ణః=పూషదేవుని యొక్క, ఆధిపత్యమ్=స్వామిత్వము, స్పృతమ్=ప్రీతి హేతువైన, ఓజః=బలము (లేదా-అష్టమ ధాతువు), త్రిణవః స్తోమః=త్రిణవ స్తోమము, అసి=అగుచున్నావు.

తాత్పర్యము: ఓ యిష్టకా! అదితి దేవతయొక్క హవిర్భాగము, పూషదేవుని ఆధిపత్యము, ప్రీతి హేతువైన బలము, లేదా-అష్టమ ధాతువిశేషము, త్రిణవ స్తోమము, అనునవి యేవి కలవో, తత్సర్వము నీవు అగుచున్నావు. ఇది పంచమ మంత్రము.

6. అర్థము: హే ఇష్టకే!, త్వమ్, వసూనామ్=వసువులయొక్క, భాగః=హవీరూప భాగము, రుద్రాణామ్=రుద్రుల యొక్క, ఆధిపత్యమ్=స్వామిత్వము, స్పృతమ్=ప్రీతి హేతువైన, చతుష్పాత్=గవాశ్వాదికము, చతుర్వింశః స్తోమః=చతుర్వింశాఖ్య స్తోమము, అసి=అగుచున్నావు.

తాత్పర్యము: ఓ యిష్టకా! అష్ట వసువులకుఁగల హవిర్భాగము, ఏకాదశ రుద్రులకుఁగల స్వామిత్వము, ప్రీతిహేతువైన గవాశ్వాదికము, చతుర్వింశ స్తోమము, ఏవి కలవో, తత్సర్వము నీవు అగుచున్నావు. ఇది షష్ఠ మంత్రము.

7. అర్థము: హే ఇష్టకే!, త్వమ్, ఆదిత్యానామ్=ఆదిత్యులయొక్క, భాగః=హవిర్లక్షణ భాగము, మరుతామ్=మరుత్తుల యొక్క, ఆధిపత్యమ్=స్వామిత్వము, స్పృతాః=ప్రీతిహేతువులైన, గర్భాః=మనుష్యులయొక్కయు, పశువులయొక్కయు ఉదరగతములైన గర్భములు, పఞ్చవింశః స్తోమః=పంచవింశాఖ్య స్తోమము, అసి=అగుచున్నావు.

తాత్పర్యము: ఓ యిష్టకా! ద్వాదశాదిత్యులకుఁగల హవిర్భాగము, మరుద్గణములకుఁగల స్వామిత్వము. ద్విపాచ్చతుష్పాత్తుల ఉదరములందలి గర్భములు, పంచవింశ స్తోమము, అనునవి యేవి కలవో, అవి యన్నియు నీవు అగుచున్నావు. ఇది సప్తమ మంత్రము.

8. అర్థము: హే ఇష్టకే!, త్వమ్, సవితుః దేవస్య=ప్రేరకుఁడైన దేవునియొక్క, భాగః=హవిర్భాగము, బృహస్పతేః=బృహస్పతియొక్క, ఆధిపత్యమ్=స్వామిత్వము, స్పృతాః=ప్రీతిహేతువులైన, సమీచీః దిశః=అనుకూలులైన ప్రాణులు కల దిక్కులు, చతుష్టోమః స్తోమః=చతుష్టోమ మనెడి స్తోమము, అసి=అగుచున్నావు.

తాత్పర్యము: ఓ యిష్టకా! సవితృ దేవునకుఁ గల హవిర్భాగము, బృహస్పతికిఁ గల స్వామిత్వము, ప్రీతిహేతువులైన అనుకూల ప్రాణులు కల దిక్కులు, చతుష్టోమ నామక స్తోమము, ఏవి కలవో, అవి యన్నియు నీవు అగుచున్నావు. ఇది అష్టమ మంత్రము.

9. అర్థము: హే ఇష్టకే!, త్వమ్, యావానామ్=మాసాధిష్ఠాన దేవతలయొక్క, భాగః=హవీరూప భాగము, అయావానామ్=అర్ధమాసాధి దేవతలయొక్క, ఆధిపత్యమ్=స్వామిత్వము, స్పృతాః=ప్రీతికరులైన, ప్రజాః=ప్రజలు, చతుశ్చత్వారింశః స్తోమః=చతుశ్చత్వారింశ నామక స్తోమము, అసి=అగుచున్నావు.

తాత్పర్యము: యుతః=మిశ్రీభవతః శుక్లకృష్ణ పక్షావితి, యావాః=మాసాః. మాసమునందు శుక్లకృష్ణ పక్షములు మిశ్రమములగును కనుక యావ శబ్దము మాసవాచక మైనది. అర్ధమాసములు ఆటువంటివి కావు కనుక అర్ధమాసములు అయావము లనఁబడును. ఓ యిష్టకా! మాసాధిదేవతలకుఁ గల హవిర్భాగము, అర్ధమాసాధిదేవతలకుఁ గల స్వామిత్వము, ప్రీతికరులైన ప్రజలు, చతుశ్చత్వారింశ స్తోమము అనునవి ఏవి కలవో, అవి యన్నియు నీవు అగుచున్నావు. ఇది నవమ మంత్రము.

10. అర్థము: హే ఇష్టకే!, త్వమ్, ఋభూణామ్=దేవతలయొక్క, భాగః=హవిర్లక్షణమైన భాగము, విశ్వేషాం దేవానామ్=విశ్వేదేవతలయొక్క, ఆధిపత్యమ్=స్వామిత్వము, స్పృతమ్=ప్రీతిహేతువైన, భూతమ్=నిష్పన్నమైన, నిశాన్తమ్=గృహము, త్రయస్త్రింశః స్తోమః=త్రయస్త్రింశ నామక స్తోమము, అసి=అగుచున్నావు.

తాత్పర్యము: ఋభూ శబ్దము దేవసామాన్యవాచకము. విశ్వేదేవతలు దేవతలలో ఒకానొక గణమునకు చెందినవారు. ఓ యిష్టకా! దేవతల హవిస్సు, విశ్వేదేవతల స్వామిత్వము, ప్రీతిహేతువును నిష్పన్నమై యున్నదియునగు గృహము, త్రయస్త్రింశ నామక స్తోమము, అనునవి ఏవి కలవో, అవి యన్నియు నీవు అగుచున్నావు. ఇది దశమ మంత్రము.

వపమానువాకము సమాప్తము

అథ చతుర్థకాణ్డే తృతీయప్రపాఠకే దశమోఽనువాకః।

మూలము: ¹ఏకయాఽస్తువత ప్రజా అధీయన్త ప్రజాపతి రధిపతి రాసిత్తిసృభి రస్తువత బ్రహ్మాసృజ్యత బ్రహ్మణస్పతి రధిపతి రాసిత్పఞ్చభి రస్తువత భూతాన్యసృజ్యన్త భూతానాం పతి రధిపతి రాసిత్సప్తభి రస్తువత సప్తర్షయోఽసృజ్యన్త ధాతాఽధిపతి రాసిన్నవభి రస్తువత పితరోఽసృజ్యన్తాదితి రధిపత్న్యాసి దేకాదశభి రస్తువత ర్తవోఽసృజ్యన్తాఽర్తవోఽధిపతి రాసిత్త్రయోదశభి రస్తువత మాసా అసృజ్యన్త సంవత్సరోఽధిపతిః (౧)ఆసిత్పఞ్చదశభి రస్తువత క్షత్త్రమసృజ్యతేన్ద్రోఽధిపతి రాసిత్సప్తదశభి రస్తువత పశవోఽసృజ్యన్త బృహస్పతి రధిపతి రాసిన్నవదశభి రస్తువత శూద్రార్యౌ వసృజ్యేతా మహోరాత్రే అధిపత్నీ ఆస్తా మేకవిగ్ంశత్యాఽస్తువతైకశఫాః పశవోఽసృజ్యన్త వరుణోఽధిపతి రాసిత్త్రయోవిగ్ంశత్యాఽస్తువత క్షుద్రాః పశవోఽసృజ్యన్త పూషాఽధిపతి రాసీత్పఞ్చవిగ్ంశత్యాఽస్తువతాఽఽరణ్యాః పశవోఽసృజ్యన్త వాయు రధిపతి రాసిత్సప్తవిగ్ంశత్యాఽస్తువత ద్యావాపృథివీ వి (౨)ఐతాం వసవో రుద్రా ఆదిత్యా అను వ్యయన్తేషామాధిపత్య మాసిన్నవవిగ్ంశత్యాఽస్తువత వనస్పతయోఽసృజ్యన్త సోమోఽధిపతి రాసిదేకత్రిగ్ంశతాఽస్తువత ప్రజా అసృజ్యన్త యావానాం చాయావానాం చాఽఽధిపత్య మాసిత్త్రయస్త్రిగ్ంశతాఽస్తువత భూతాన్యశామ్య న్ప్రజాపతిః పరమేష్ఠ్యధిపతి రాసీత్ ॥౩॥ (సంవత్సరోఽధిపతిర్వి పఞ్చత్రిగ్ంశత్।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థకాణ్డే తృతీయప్రపాఠకే దశమోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: నవమానువాకమునందు అవశిష్టములైన అష్టయాస్రోమీయేష్టక లభిహితము లైనవి. ఈ దశమానువాకమునందు సృష్టి శబ్దాభిధేయములైన ఇష్టకలు చెప్పఁబడుచున్నవి. 'సృజతి' ధాతు యుక్తములైన మంత్రములచే ఉపదేయములైన ఇష్టకలు కనుక వీనికి 'సృష్టి' నామము కలిగినది.

1. అర్థము: (పూర్వే మహర్షయఃపూర్వ మహర్షులు, కదాచిత్ఒకానొకప్పుడు, యాగకాలేయాగ సమయమునందు,) ఏకయాఒక స్తోత్ర సంబంధినియగు ఋక్కుచేత, అస్తువతస్తుతించిరి. (తత్సామర్థ్యాత్ఆ స్తుతి సామర్థ్యమువలన,) ప్రజాఃప్రజలు, (తైఃఆ మహర్షులచే,) అధీయన్తహొందఁబడిరి. (తాసామ్ఆ ప్రజలకు,) ప్రజాపతిఃప్రజాపతి, అధిపతిఃస్వామిగా, ఆసీత్ఉండెను. (అథ కదాచిత్పిమ్మట ఒకానొకప్పుడు,) తిసృభిఃమూఁడు స్తోత్రీయ ఋక్కులచి, అస్తువతస్తుతించిరి. (తత్ఆ స్తుతి సామర్థ్యము వలన) బ్రహ్మబ్రాహ్మణ జాతి, (తైఃఆ మహర్షులచేత), అసృజ్యతసృజించఁబడెను. బ్రహ్మణస్పతిఃబ్రహ్మణస్పతి యని ప్రసిద్ధుఁడైన ఒక దేవుఁడు, అధిపతిఃఆసీత్ఆ బ్రాహ్మణ జాతికి స్వామి ఆయెను. పఞ్చభిఃఅస్తువతపిమ్మట ఒకానొకప్పుడు వారు అయిదు స్తోత్రీయ ఋక్కులచే స్తుతించిరి. భూతాని అసృజ్యన్తభూతములు సృజించఁబడినవి. భూతానాం పతిఃభూతానాంపతి యనెడి ఒక దేవుఁడు, అధిపతిఃఆసీత్ఆ భూతములకు స్వామి ఆయెను. సప్తభిఃఅస్తువతపిమ్మట ఒకానొకప్పుడు ఏడు స్తోత్రీయ ఋక్కులచే స్తుతించిరి. సప్తర్షయఃఅసృజ్యన్తవారిచే సప్తర్షులు సృజించఁబడిరి. ధాతా అధిపతిఃఆసీత్ఆ సప్తర్షులకు జగత్స్రష్ట అధిపతి ఆయెను. నవభిఃఅస్తువతపిమ్మట తొమ్మిది స్తోత్రీయ ఋక్కులచే స్తుతించిరి. పితరఃపితృదేవతలు, అసృజ్యన్తవారిచే సృజించఁబడిరి. అదితిఃభూమి, అధిపత్నీ ఆసీత్స్వామిని ఆయెను. ఏకాదశభిఃపదునొకండు ఋక్కులచే, అస్తువతస్తుతించిరి. ఋతవఃఋతువులు, అసృజ్యన్తసృజించఁబడెను. ఆర్తవఃఋతుపాలకుఁడైన ఒక దేవుఁడు, అధిపతిఃఆసీత్ఆ ఋతువులకు అధిపతి ఆయెను. త్రయోదశభిఃపదుమూఁడు ఋక్కులచే, అస్తువతస్తుతించిరి. మాసాఃమాసములు, అసృజ్యన్తసృజించఁబడినవి. సంవత్సరఃసంవత్సరము, అధిపతిఃఆసీత్ఆ మాసముల కధిపతి ఆయెను.

పఞ్చదశభిఃపదునైదు ఋక్కులచే, అస్తువతస్తుతించిరి. క్షత్త్రమ్క్షత్త్రియ జాతి, అసృజ్యతసృజించఁబడెను. ఇన్ద్రఃఇంద్రుఁడు, అధిపతిఃఆసీత్ఆ క్షత్త్రియజాతికి స్వామి ఆయెను. సప్తదశభిఃపదునేడు ఋక్కులచే, అస్తువతస్తుతించిరి. పశవఃపశువులు, అసృజ్యన్తసృజించఁబడినవి. బృహస్పతిఃబృహస్పతి, అధిపతిఃఆసీత్ఆ పశువులకు స్వామి ఆయెను. నవదశభిఃపందొమ్మిది ఋక్కులచే, అస్తువతస్తుతించిరి. శూద్రార్యౌశూద్రజాతి వైశ్యజాతులు. అసృజ్యేతామ్సృజించఁబడినవి. అహోరాత్రేఅహర్దేవత, రాత్రి దేవతయు, అధిపత్నీ ఆస్తామ్అధిపత్నులు అయిరి. ఏకవింశత్యాఏకవింశతి ఋక్సముదాయముచే, అస్తువతస్తుతించిరి. ఏకశఫాఃపశవఃఒక గొరిసె ఉండెడి అశ్వాది పశువులు, అసృజ్యన్తసృజించఁబడినవి. వరుణఃవరుణ దేవుఁడు, అధిపతిఃఆసీత్ఆ ఏకశఫము కలిగియుండెడి అశ్వాదులకు అధిపతి ఆయెను. త్రయోవింశత్యాఇరువదిమూఁడు ఋక్కులచే, అస్తువతస్తుతించిరి. క్షుద్రాఃపశవఃక్షుద్రము లైన పశువులు, అసృజ్యన్తసృజించఁబడినవి. పూషాపూష దేవుఁడు, అధిపతిఃఆసీత్ఆ క్షుద్ర పశువుల కధిపతి ఆయెను. పఞ్చవింశత్యాఇరువదియైదు ఋక్కులచే, అస్తువతస్తుతించిరి. ఆరణ్యాఃపశవఃఅరణ్యమునం దుండెడి వ్యాఘ్రాది పశువులు, అసృజ్యన్తసృజించఁబడెను. వాయుఃవాయుదేవుఁడు, అధిపతిఃఆసీత్ఆ ఆరణ్య పశువుల కధిపతి ఆయెను. సప్తవింశత్యాఇరువదియేడు ఋక్కులచే, అస్తువతస్తుతించిరి. ద్యావాపృథివీద్యావాభూములు, వ్యైతామ్వియుక్తము లైనవి. పూర్వము ఏకముగానున్న ద్యావాభూములు సప్తవింశతి స్తోత్ర సామర్థ్యమువలన విడిపోయిన వని అర్థము.

అను=ఆ ద్యావాభూముల ననుసరించి, వసవః=వసు గణములు, రుద్రాః=రుద్ర గణములు, ఆదిత్యాః=ఆదిత్య గణములు, వ్యాయన్=పరస్పరము విడిపోయినవి. తేషామ్=ఆ వసు రుద్రాదిత్య గణములకు, ఆధిపత్యమ్ ఆసీత్=ఆ ద్యావాభూములఁ గూర్చి స్వామిత్వము కలిగినది. నవవింశత్యా=ఇరువది తొమ్మిది ఋక్కులచే, అస్తువత=స్తోత్రము చేసిరి. వనస్పతయః=వనస్పతులు, అసృజ్యన్త=సృజించఁబడినవి. సోమః=సోమదేవుఁడు, అధిపతిః ఆసీత్=ఆ వనస్పతులకు అధిపతి ఆయెను. ఏకత్రింశతా=ముప్పదిఒక్క ఋక్కులచే, అస్తువత=స్తుతించిరి. ప్రజాః=ప్రజలు, అసృజ్యన్త=సృజించఁబడిరి. యావానాం చ=మాస దేవతలకును, అయావానాం చ=అర్ధమాస దేవతలకును, ఆధిపత్యమ్ ఆసీత్=ఆ ప్రజలను గూర్చి స్వామిత్వము కలిగెను. త్రయస్త్రింశతా=ముప్పదిమూఁడు ఋక్కులచేత, అస్తువత=స్తుతించిరి. భూతాని=ప్రాణులను, అశామ్యన్=ఆ మహర్షులు ఉపద్రవ రహితులనుగా చేసిరి. పరమేష్ఠీ=సత్యలోకమునందు ఉండునట్టి ప్రజాపతి, అధిపతిః ఆసీత్=స్వామి ఆయెను.

తాత్పర్యము: పూర్వమహర్షులు పూర్వ మొకానొకప్పుడు యాగము చేయు సమయమున స్తోత్రసంబంధినియైన ఒక ఋక్కుచే స్తోత్రము చేసిరి. ఆ స్తోత్రసామర్థ్యముచే ఆ మహర్షులచే ప్రజలు పొందఁబడిరి. అప్పుడు ప్రజలకు ప్రజాపతి అధిపతి ఆయెను. అనంతరము ఒకప్పుడు స్తోత్ర సంబంధినులైన మూఁడు ఋక్కులచే స్తుతించిరి. ఆ స్తోత్ర సామర్థ్యమువలన ఆ మహర్షులచే బ్రాహ్మణ జాతి సృజించఁబడెను. బ్రహ్మణస్పతి యనెడి ప్రసిద్ధుఁడైన ఒక దేవుఁడు ఆ బ్రాహ్మణజాతికి అధిపతి ఆయెను. ఈ విధముగనే శేషము గ్రాహ్యము. ప్రతిపదార్థము వివరణ సహితముగ వ్రాయఁబడినది. పరమే=సత్యలోకే, తిష్ఠతీతి పరమేష్ఠీ=ప్రజాపతిః. ఈ మంత్రముచే పదునేడు సృష్టి నామకములైన ఇష్టకల నుపధానము చేయవలెను. ఇది ఇష్టకోపధాన మంత్రము. "సృష్టిరుపదధాతి" అనునది ఉపధాన విధాయక మంత్రము పంచమ కాండమునందు కలదు. 'సృజతి' ధాతు యుక్తైః మన్త్రైః ఉపధేయాః ఇష్టకాః సృష్టయః.

దశమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే తృతీయప్రపాఠక ఏకాదశోఽనువాకః।

మూలము: [1]ఇయమేవ సా యా ప్రథమా వ్యౌచ్ఛదన్తరస్యాం చరతి ప్రవిష్టా। వధూర్జజాన నవగజ్జనిత్రీ త్రయ ఏనాం మహిమానః సచన్తే। [2]ఛన్దస్వతీ ఉషసా పేపిశానే సమానం యోనిమను సంచరన్తీ। సూర్యపత్నీ వి చరతః ప్రజానతీ కేతుం కృణ్వానే అజరే భూరిరేతసా। [3]ఋతస్య పన్థామను తిస్ర ఆగుస్త్రయో ఘర్మాసో అను జ్యోతిషాగుఃా। ప్రజామేకా రక్షత్యూర్జమేకా (౧)వ్రతమేకా రక్షతి దేవయూనామ్। [4]చతుష్టోమో అభవద్యా తురీయా యజ్ఞస్య పక్షావృషయో భవన్తీ। గాయత్రీం త్రిష్టుభం జగతీ మనుష్టుభం బృహదర్కం యుఞ్జానాః సువరాభరన్నిదమ్। [5]పఞ్చబిర్ధాతా వి దధావిదం యత్తాసాగ్ం స్వస్యారజనయత్పఞ్చపఞ్చ। తాసాము యన్తి ప్రయవేణ పఞ్చ నానా రూపాణి వ్రతవో వసానాఃా [6]త్రిగ్ంశత్స్వసార ఉపయన్తి నిష్కృతగ్ం సమానం కేతుం ప్రతిముఞ్చమానాఃా (౨)ఋతూగ్ం స్తన్వతే కవయః ప్రజానతీ ర్మధ్యే ఛన్దసః వరం యన్తి భాస్వతీఃా [7]జ్యోతిష్మతీ ప్రతి ముఞ్చతే నభో రాత్రీ దేవీ సూర్యస్య వ్రతాని। వి పశ్యన్తి పశవో జాయమానా నానారూపా మాతురస్యా ఉపస్థే। [8]ఏకాష్టకా తపసా తప్యమానా జజాన గర్భం మహిమాన మిన్ద్రమ్। తేన దస్యూన్వ్యసహన్త దేవా హన్తాసురాణా మభవచ్ఛచీభిఃా [9]అనానుజామనుజాం మామకర్త సత్యం వదన్త్యన్వృచ్ఛ ఏతత్। భూయాసమ్ (౩)అస్య సుమతౌ యథా యూయమన్యా వో అన్యామతి మా ప్ర యుక్త। [10]అభూన్మమ

సుమతౌ విశ్వవేదా ఆష్ట ప్రతిష్ఠా మవిదద్ధి గాధమ్। భూయాస మస్య సుమతౌ యథా
యూయమన్యా వో అన్యామతి మా ప్ర యుక్త। [11]పళ్చ వ్యుష్టీరను పళ్చ దోహా గాం
పళ్చనామ్ని మృతవోఽను పళ్చ। పళ్చ దిశః పళ్చదశేన ర్క్తాః సమానమూర్ధ్నోరభి లోక
మేకమ్(ళ)। [12]ఋతస్య గర్భః ప్రథమా వ్యుష్టిష్వపామేకా మహిమానం బిభర్తి। సూర్య
స్యైకా చరతి నిష్కృతేషు ధర్మస్యైకా సవితైకాం ని యచ్ఛతి। [13]యా ప్రథమా వ్యుచ్ఛాన్నా
ధేను రభవద్యమే। సా నః పయస్వతీ ధుక్ష్వోత్తరా ముత్తరాగ్ం సమామ్। [14]శుక్రర్షభా నభసా
జ్యోతిషాఽగాద్విశ్వరూపా శబలీ రగ్నికేతుః। సమానమర్థగ్ం స్వపస్యమానా బిభ్రతీ జరామజర
ఉష ఆఽగాః। [15]ఋతూనాం పత్నీ ప్రథమేయమాఽగాదహ్నాం నేత్రీ జనిత్రీ ప్రజానామ్।
ఏకా సతీ బహుధోషో వ్యుచ్ఛస్యజీర్ణా త్వం జరయసి సర్వమన్యత్ ॥ ఇ॥

(ఊర్జమేకా ప్రతిముళ్చమానా భూయాసమేకం పత్న్యేకాన్నవిగ్ంశతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే తృతీయప్రపాఠక ఏకాదశోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారికః దశమానువాకమునందు సృష్టి సంజ్ఞకములైన ఇష్టక లభిహితము లైనవి. ఈ ఏకాదశానువాకమునందు వ్యుష్టి సంజ్ఞకము లైన ఇష్టకలు చెప్పఁబడుచున్నవి. విశేషేణ ఉచ్యతి=తమః వినాశయతీతి వ్యుష్టిః=ఉషఃకాలః. తద్వాచక శబ్దేన ఉపధేయాః ఇష్టకాః వ్యుష్టయః. విశేషముగ తమస్సును నశింపఁజేయునది కనుక వ్యుష్టి యనఁగా ఉషఃకాలమని వ్యుత్పత్త్యర్థము. వ్యుష్టి శబ్దముతో కూడిన మంత్రములచే ఉపధానము చేయఁబడునట్టి ఇష్టకలు వ్యుష్టు లని వ్యవహరించఁబడుచున్నవి.

1. అర్థము: యా=ఇచట ఉపధీయమానమైన ఏ ఇష్టక, అస్తి=కలదో, సా ఇయమేవ=ఆ యీ వ్యుష్టిరూపమైన యిష్ట కయే, ప్రథమా=కాలములకు మొదటి దగుచు, అన్తః ప్రవిష్టా=ఆదిత్యునితోఁగూడ లోపల ప్రవేశించినదై, నవగత్ వధూ=నూతన వివాహవతియైన వధువు, జనిత్రీ యథా జజాన=ఉత్తరోత్తర ప్రజోత్పాదికగా

ఎట్లు అయినదో, తథా=ఆ విధముగ, అస్యామ్=ఈ భూమియందు, చరతి=దైనందిన ప్రభాత రూపమున సంచరించుచున్నది. త్రయః=త్రిసంఖ్యోపేతులైన, మహిమానః=మహిమోపేతులైన అగ్ని సూర్య చంద్రులు, ఏనామ్=ఈ వ్యుష్టిని, సచన్తే=ప్రభాత రూపత్వమును పొందించుచున్నారు.

తాత్పర్యము: ఇచట ఉపధీయమానమైన ఏ ఇష్టక కలదో, ఆ యీ వ్యుష్టిరూపమైన ఇష్టకయే కాలములకు మొదటిదై విశేషముగ ప్రకాశరూప యైనది. ఆదిసృష్టికాలమందలి ప్రభాతకాల స్వరూప మైనదని యర్థము. ఆ సృష్టి కాలీనమైన ప్రథమ వ్యుష్టి ఆదిత్యునితో కూడ ప్రవేశించినదై, నూతన వివాహవతియైన వధువు ఉత్తరోత్తర ప్రజోత్పాదిక యగువిధముగ, ఉత్తరోత్తర ప్రభాత నిష్పాదిక యగుచు ఈ భూమియందు దైనందిన ప్రభాత రూపముతో సంచరించుచున్నది. మహిమోపేతులైన అగ్ని సూర్య చంద్రరూపులైన మువ్వురు దేవతలు ఈ వ్యుష్టికి (ఇష్టకకు) ప్రభాతరూపత్వమును కల్పించిరి. ఈ యనువాకమునందు వ్యుష్టినామకము లైన పదునారు ఇష్టకల నుపధానము చేయునపుడు పఠించవలసిన ఋక్కులు పదునైదు కలవు. వానిలో ఇది ప్రథము ఋక్కు. ఇటువంటి వ్యుష్టిరూపమైన ఇష్టకను ఉపధానము చేయుచున్నానని భావము.

2. అర్థము: ఛన్దస్వతీ=ఛందోయుక్త మంత్రములచే స్తుతింపఁబడుటచే ఛందస్సు కలవియు, పేపిశానే=ఎక్కువగా ప్రకాశింపఁజేయునవియు, సమానం యోనిమ్ అను సంచరన్తీ=సమానమైన కాలము ననుసరించి సంచరించుచున్నవియు, సూర్యస్య=సూర్యునకు, పత్నీ=భార్యలును, ప్రజానతీ=స్వయముగ దేవతా రూపులు కనుక ప్రజ్ఞానవతులును, కేతుం కృణ్వానే=ప్రకాశము నొసఁగుటచేత ప్రాణులకు రూపజ్ఞానమును కలిగించుచున్నవియు, అజరే=జర లేనివియు, భూరిరేతసా=బహువ్యాపార కారణ భూతులునగు (ప్రభూత రేతస్కులునగు), ఉషసా=రెండు ఉషస్సులు, విచరతః=వివిధముగ సంచరించుచున్నవి.

తాత్పర్యము: వ్యుష్టి యనఁగా ఉషఃకాలమని పూర్వము చెప్పఁబడినది. ఇచట ఉపధేయమైన ఇష్టక వ్యుష్టినామకము. ఇది ఉషస్సువంటిదని యర్థము. ఉషస్సులు రెండు కలవు. సృష్టికాలీనమైన ఉషస్సు ఒకటి. ప్రతిదినము సంచరించునది రెండవ ఉషస్సు. సృష్టి కాలీనమైన ఉషస్సు ప్రళయకాలమునందు తిరోహితమైన జగత్తును ఆవిర్భవింపఁజేయునది. ప్రతిదినము సంచరించునట్టి ఉషస్సు రాత్రిగతమైన తమస్సును నివర్తింపఁజేయునది. కనుక ఈ రెండు ఉషస్సులు వివిధములైన ఆచరణములు కలవి. వ్యుష్టినామకములైన ఇష్టకలు రెండు ఈ ఉషస్సులుగా వర్ణించఁబడినవి. ఈ రెండు ఉషస్సులు ఛందోయుక్త మంత్రములచే స్తుతింపఁబడుటచే ఛందస్వతులైనవి. తమోగతములైన వస్తువులను ఎక్కువగా ప్రకాశింపఁజేయునవి. సమానమైన కాలసామాన్య మనెడి యోని ననుసరించి సంచరించునట్టివి. అనఁగా సృష్టిరూప మహాప్రభాతకాలము సృష్టికాలీనమైన ఉషస్సునకు యోని. దైనందినమైన అల్పప్రభాతకాలము ప్రతిదిన సంచారిణియైన ఉషస్సునకు యోనియని భావము. ఇవి సూర్యవత్కులుగా వ్యవహరించఁబడుచున్నవి. స్వయముగ దేవతారూపముగా ప్రజ్ఞానము కలవి. ప్రకాశము నిచ్చుటచేత ప్రాణులకు రూపజ్ఞానమును కలుగఁజేయునవి. ఒకప్పుడుమ జర లేనివి. ప్రభూత రేతస్కములు (బహువ్యాపార కారణ భూతములు). ఉషసా=ఉషసీ. భూరిరేతసా=భూరిరేతసీ. ఇది ద్వితీయ ఋక్కు. ।వథమ మంత్రమున ప్రథమేష్టక సృష్టికాలీనమైన ఉషస్సుగా వర్ణించఁబడినది. ద్వితీయ మంత్రమున ద్వితీయేష్టక ప్రతిదిన సంచారిణియైన ఉషస్సుగా వర్ణించఁబడినది.

3. అర్థము: త్రిసః=ముగ్గురు ఉషోదేవతలు, ఋతస్య=యజ్ఞముయొక్క, పన్థామ్=మార్గమును, అన్వాగుఃఅనుసరించి పొందిరి. త్రయః ఘర్మాసః=దీప్తిరూపులైన ముగ్గురు అగ్నిచంద్రాదిత్యులు, జ్యోతిషా=ప్రకాశము నొసఁగుటచేత, ఋతస్య పన్థామ్=యజ్ఞముయొక్క మార్గమును, అన్వాగుఃఅనుసరించి పొందిరి. ఏకా=ఒక ఉషోదేవత, ప్రజామ్=యజమానునియొక్క సంతానమును, రక్షతి=రక్షించుచున్నది. ఏకా=ఒక ఉషోదేవత, ఊర్జమ్=యజమానునియొక్క బలమును, రక్షతి=రక్షించుచున్నది. దేవయూనామ్=తమకు దేవతాత్వమును కోరు యజమానులయొక్క, వ్రతమ్=కర్మానుష్ఠానమును, ఏకా=ఒక ఉషోదేవత, రక్షతి.

తాత్పర్యము: ఉషోదేవతలు ముగ్గురు యజ్ఞమార్గము ననుసరించి వర్తించుచుండిరి. దీప్తి రూపులైన అగ్నిచంద్రాదిత్యులు ముగ్గురు ప్రకాశము నొసఁగుటచేత యజ్ఞమార్గము ననుసరించి వర్తించుచుండిరి. ఆ ముగ్గురు ఉషోదేవతలలో ఒక ఉషోదేవత యజమానునియొక్క ప్రజను రక్షించుచున్నది. ఒక ఉషోదేవత యజమానునియొక్క బలమును రక్షించుచున్నది. ఒక ఉషోదేవత తమకు దేవతాత్వమును కోరుచున్న యజమానుల యొక్క కర్మానుష్ఠానమును రక్షించుచున్నది.

4. అర్థము: యా తురీయా అస్తి=ఏ నాల్గవ ఉషోదేవత కలదో, యజ్ఞస్య=యజ్ఞముయొక్క, పక్షౌ=పక్ష సదృశములైన ప్రాచ్య ప్రతీచ్యాంగ రూపములైన రెండు అవయవములను, భవన్తీ=కలుగఁజేయుచున్నదియు, ఋషయః=యజ్ఞనిష్పాదకులైన ఋత్విజులను, భవన్తీ=కలుగఁజేయుచున్నదియు, బృహదర్కమ్=ప్రౌఢమైన అర్చనరూప స్తోత్రమును, భవన్తీ=సంపాదింపఁజేయుచున్నదియు, గాయత్రీం త్రిష్టుభం జగతీమ్ అనుష్టుభమ్=గాయత్రీ త్రిష్టుప్ జగత్యనుష్టుప్ఛందోదేవతలను, సువః=ఫలభూత స్వర్గమును, ఇదమ్=ఈ కర్మను, ఆభరన్=అంతటను పోషించుచున్నదియునైన, సా=ఆ ఉషోదేవత, చతుష్టోమః అభవత్=త్రివృదాది స్తోమ చతుష్టయ యుక్తమైన అగ్నిష్టోమ రూపము ఆయెను.

తాత్పర్యము: ఉషస్సు ఒక్కటియే కాని, జగద్రక్షణమునకై యోగైశ్వర్యమువలన అనేక శరీరములను స్వీకరించినపుడు అనేకోషస్సులు అగుచున్నవి. కనుక ఈ నాల్గవ ఉషోదేవత త్రివృదాది స్తోమచతుష్టయ సహితమైన అగ్నిష్టోమ రూప మైనది. ఈ నాల్గవ ఉషోదేవత ప్రాచ్య ప్రతీచ్యాంగ రూపములైన యజ్ఞావయవములను రెండింటిని, యజ్ఞ నిష్పాదకులైన ఋత్విజులను, ప్రౌఢమైన అర్చనరూప స్తోత్రమును సంపాదించుచున్నది. మఱియు గాయత్ర్యాది ఛందోదేవతలను నలుగురిని, ఫలభూత స్వర్గమును, ఈ కర్మను పోషించునది. ఇది చతుర్థ ఋక్కు.

5. అర్థము: యత్ ఇదమ్ అస్తి=ఏ యీ జగత్తు కలదో, తత్సర్వమ్=ఆ సర్వ జగత్తును, ధాతా=ప్రజాపతి, పఞ్చభిః=ఐదు ఉషస్సులతో, విదధౌ=నిర్మించెను. తాసామ్=ఆ అయిదుగురు ఉషోదేవతలకు, పఞ్చ పఞ్చ స్వస్రాః=ప్రత్యేకముగ ఐదుగురేసి చెల్లెండ్రను, అజనయత్=పుట్టించెను. తాసామ్ ఉ=వారియొక్కయు, ప్రయవేణ=ప్రకృష్టమైన మిశ్రణముచేత, పఞ్చ=ముఖ్యులైన అయిదుగురు ఉషోదేవతలు, క్రతవః=క్రతునిష్పాదికలును, వసానాః=క్రత్వంగములను వ్యాపించుచున్నవారునై, నానా రూపాణి=బహువిధ రూపములను, యన్తి=పొందుచున్నారు.

తాత్పర్యము: ప్రజాపతి ఈ పరిదృశ్యమానమైన జర్వజగత్తును అయిదుగురు ఉషో దేవతలతో నిర్మించి మఱల వారికి ప్రత్యేకముగ ఐదుగురేసి చెల్లెండ్రను పుట్టించెను. ఆ యందఱు కలయికచేత ముఖ్యులైన ఐదుగురు ఉషోదేవతలు క్రతువును నిష్పన్నము చేయుచు క్రత్వంగముల నన్నింటిని వ్యాపించుచు బహువిధ స్వరూపములను పొందుచున్నారు. ఎట్లనఁగా:- వారిలో ఒక ఉషోదేవత దైనందినమైన అగ్నిహోత్రమును నిష్పన్నము చేయుచున్నది. ఇద్దఱు ఉషోదేవతలు దర్శపూర్ణమాస కర్మలను నిష్పన్నము చేయుచున్నారు. ఒక ఉషోదేవత ఔపవసథ్య దిన కృత్యమును నిష్పన్నము చేయుచున్నది. సుత్యా దిన కృత్యమును మఱియొక ఉషోదేవత నిష్పన్నము చేయుచున్నది. ఈ విధముగ అయిదు ఉషస్సులకు ఉపయోగ ముండుటవలన ప్రకృష్ట మిశ్రణములకు ప్రకృష్టోపకారిత్వము సిద్ధించుచున్నది. క్రతువుయొక్క అవాంతర భేదములను నిష్పన్నము చేయుటచే నానారూపత్వము సిద్ధించుచున్నది. "యు=మిశ్రణామిశ్రణే" అను ధాతువునుండి యవ శబ్దము పుట్టినది. ప్రకృష్టో యవః=ప్రయవః. తేన, ప్రకృష్ట మిశ్రణమని అర్థము. ఇది పంచమ ఋక్కు. ముఖ్యములైన ఉషస్సులు అయిదు. ఒక్కొక్క ఉషస్సునకు అయిదుగురేసి చెల్లెండ్రు కలరు. కనుక, $(5\times5=25+5=30)$ ముప్పది ఉషస్సు లైనవి. ఒక మాసమునకు ముప్పది దినములు. ఒక దినమునకు ఒక ఉషస్సుకాఁగా, మొత్తము మాసమునకు ముప్పది ఉషస్సులు ఏర్పడుచున్నవి.

6. అర్థము: సమానం కేతుమ్=సమానమైన ప్రకాశరూప చిహ్నమును, ప్రతిముఞ్చమానాఃకంచుకమువలె ధరించుచున్నవియగు, త్రింశత్ స్వసారఃత్రింశత్సంఖ్యాకలైన ఆ ఉషోదేవతల అక్కాచెల్లెండ్రు, నిష్కృతమ్=ఎల్లప్పుడు చేయఁబడిన అగ్నిహోత్రాది కర్మను, ఉపయన్తి=పొందుచున్నారు. (తాశ్చ=వారును,) కవయఃవిద్వత్పురుష సమానలై, ప్రజానతీఃఆ యా దినములందు సంపాదించఁదగినదానిని తెలిసికొనుచున్నవా రగుచు, ఋతూన్=వసంతాది ఋతువులను, తన్వతే=సంపాదించుచున్నారు. మధ్యేఛన్దసఃసూర్యునియొక్క, పరి=పార్శ్వములందు, భాస్వతీఃప్రకాశించుచున్నవా రగుచు, యన్తి=ఉంటున్నారు.

తాత్పర్యము: ఒక మాసమునకు ముప్పది తిథు లుండును. ఆ ముప్పది తిథులు ఉషోదేవికి భగినులు. వారు ఎల్లప్పుడు చేయఁబడుచున్న అగ్నిహోత్రాది కర్మను పొందుచున్నారు. వారు విద్వత్పురుష సమానలు. ఆ యా దినములందు సంపాదించఁదగినదానిని తెలిసికొనుచున్నవా రై స్వయముగనే మఱల మఱల ఆవృత్తిచేత వసంతాది ఋతువులను సంపాదించుచున్నారు. అటువంటి ఉషోదేవియొక్క భగినులు సూర్యునియొక్క పార్శ్వములందు ప్రకాశించుచు ఉంటున్నారు. ఛన్దసాం=వేదానాం మధ్యే, తిష్ఠతీతి=మధ్యేఛన్దాఃసూర్యఃతస్య, మధ్యేఛన్దసఃవేదముల మధ్యమున ఉంటున్నవాఁడు సూర్యుఁడని యర్థము. "ఋగ్భిఃపూర్వాహ్ణే దివి దేవ ఈయతే, యజుర్వేదే తిష్ఠతి మధ్యే అహ్నఃసామవేదేనాస్తమయే మహీయతే, వేదైరశూన్య స్త్రిభిరేతి సూర్యఃఅని వేదమునం దామ్నాత మైనది. ఇది షష్ఠ ఋక్కు.

7. అర్థము: (ఇయమ్=ఈ ఉషోదేవి,) జ్యోతిష్మతీ=జ్యోతీ రూపములైన నక్షత్రములతో కూడియుండుటచే జ్యోతిష్మతియు, రాత్రీ=సూర్యోదయమునకు పూర్వ ముండుటచే రాత్రి రూపయు, దేవీ=దీపించుచున్నదియు నై, నభఃఆకాశమునందు ఉండునట్టి, సూర్యస్య=సూర్యునియొక్క, వ్రతాని=వ్రతమువలె నియతములైన రశ్మి జాలములను, ప్రతి ముఞ్చతే=కంచుకమువలె స్వీకరించుచున్నది. (తస్యామ్=ఆ ఉషస్సునందు,) నానా రూపాఃగో మహిషాది జాతిభేదముచే నానారూపములైన, పశవఃపశువులు, జాయమానాఃనిద్రనుండి జన్మసదృశమైన ప్రబోధమును పొందుచున్నవై, అస్యాఃమాతుఃమాతృసమానయైన ఈ భూమియొక్క, ఉపస్థే=ఉత్సంగమునందు, విపశ్యన్తి=వివిధమైన అరణ్య గమనాది వ్యవహారమును చూచుచున్నవి.

తాత్పర్యము: తాత్పర్యము అర్థమువండే వివరించఁబడినది. ఇది సప్తమ ఋక్కు.

8. అర్థము: ఏకాష్టకా=మాఘ కృష్ణాష్టమి, తపసా తప్యమానా=పుత్రునికొఱకు తపస్సు నాచరించుచున్నదై, మహిమానమ్=మహిమోపేతుఁడైన, గర్భమ్=తన ఉదరమునందుఁ గల, ఇన్ద్రమ్=ఇంద్రుని, జజాన=పుట్టించెను. తేన=ఆ యింద్రునిచేత, దేవాఃదేవతలు, దస్యూన్=తస్కరరూపులైన రాక్షసులను, వ్యసహన్త=విశేషముగ పరిభవించిరి. (సఃఆ యింద్రుఁడు,) శచీభిఃతన శక్తులచేత, అసురాణామ్=రాక్షసులకు, హన్తాసంహర్త, అభవత్=ఆయెను.

తాత్పర్యము: ఏకాష్టక యనఁగా మాఘ కృష్ణాష్టమి యని చెప్పఁబడుచున్నది. "యా మాఘ్యాఃపౌర్ణమాస్యా ఉపరిష్టాద్ద్వ్యష్టకా తస్యామష్టమీ జ్యేష్ఠయా సంపద్యతే తామేకాష్టకేత్యాచక్షతే" అని ఆపస్తంబ మహర్షి వాక్యము. ఈ మాఘ కృష్ణాష్టమి పుత్రునికొఱకు తపస్సు నాచరించి తన యుదరమునుండి మహిమోపేతుఁడైన యింద్రుని పుట్టించెను. దేవత లందఱు ఆ యింద్రునిచేత తస్కర రూపులైన రాక్షసుల నభిభవించిరి. ఆ యింద్రుఁడు తన శక్తులచే రాక్షసులకు సంహర్త ఆయెను. ఇది అష్టను ఋక్కు.

9. అర్థము: సత్యం వదన్తీ=ధర్మమును బోధించుచున్న, హే ఏకాష్టకాఃదేవ్యఃఓ ఏకాష్టకా దేవతలారాఃఅనానుజామ్=పూర్వము కర్మానుష్ఠానమున కనుకూలముగ లేనటువంటి, మామ్=నన్ను, అనుజామ్=కర్మానుష్ఠానమున కనుకూలునిగా, అకర్త=చేసిరి. (భవత్ప్రసాదాత్=మీ యనుగ్రహమువలన, సన్మార్గవృత్తిఃఅహమ్=సన్మార్గ వర్తియైన నేను,) ఏతత్=ఈ చెప్పఁబోవుదానిని, అన్విచ్ఛే=ప్రార్థించుచున్నాను. యూయమ్=మీరు,

అస్య=ఈ మీ పుత్రుఁడైన ఇంద్రునియొక్క, సుమతౌ=మంగళకర బుద్ధియందు, యథా (స్థితాఃసంతః)=ఏ విధముగ ఉన్నారో, (ఏవమ్=ఈ విధముగ, అహమపి=నేను కూడ,) భూయాసమ్=ఉండెదను. వఃమీలో, అన్యా=ఒకరు, అన్యామ్=మఱియొకరిని, అతి=అతిక్రమించి, మా ప్ర యుక్త=వ్యవహారమును చేయుట లేదు. (ఆ విధముగ నేను కూడ ఋత్విజులలో అనుకూల వ్యవహార యుక్తుఁడనై ఉండెదను.)

తాత్పర్యము: 'ఓ యజమానుఁడా! నీవు ఈ విధముగ ఈ ధర్మము ననుష్ఠించుము' అని బోధించుచున్న ఓ ఏకాష్టక దేవత లారా! ఇతఃపూర్వము కర్మానుష్ఠాన రహితుఁడనుగా ఉన్నటువంటి నన్ను ఇప్పుడు అనుష్ఠానపరుఁనిగాఁ జేసితిరి. అందువలన మీ యనుగ్రహమువలన సన్మార్గవర్తియైన నేను ఈ అపేక్షితమును కోరుచున్నాను ఆ అపేక్షితము ఏమనఁగాఃమీరు మీ కుమారుఁడైన ఇంద్రునియొక్క కల్యాణబుద్ధియందు ఏ విధముగ ఉంటున్నారో, నేను కూడ ఆ విధముగ ఉందును. మీలో ఒకరు ఇంకొకరిని అతిక్రమించి వ్యవహరించుట లేదు. కాని పరస్పరానుకూల్యముతో వ్యవహరించుచున్నారు. ఆ విధముగ నేను కూడ ఋత్విజులలో అనుకూల వ్యవహార యుక్తుఁడనై ఉందును. ఇది నవము ఋక్కు. ఆ=సమన్తాత్, కర్మానుష్ఠానస్య అనుకూలత్వేన జాయతే ఇతి, అనుజాఃతద్విపరీతఃఅనానుజాఃసంతః.

10. అర్థము: మమ=యజమానుఁడనైన నాయొక్క, సుమతౌ=భక్తియుక్తమైన బుద్ధియందు, విశ్వవేదాఃసర్వజగత్తును తెలిసిన ఈ ఉషా దేవి, అభూత్=ఉన్నది. ఇయమ్=ఈ ఉషా దెవి, గాధమ్=ప్రతిష్ఠా నిమిత్తభూత యజమానుని, అవిదద్ధి=పొందినది కనుక, ప్రతిష్ఠామ్ అష్ట=మమ్ము అనుగ్రహించుటయందు స్థైర్యమును పొందినది. "భూయాసమస్య సుమతౌ" ఇత్యాది శేషభాగము 9వ మంత్రవ్యాఖ్యానమున వ్యాఖ్యానించఁబడినది.

తాత్పర్యము: సర్వజగదభిజ్ఞయైన ఈ ఉషా దేవి నాయొక్క భక్తియుక్తమైన బుద్ధియందు ఉన్నది. ప్రతిష్ఠా నిమిత్తభూత యజమానుని పొందుటవలన ఈ ఉషా దేవి మమ్ము అనుగ్రహించుటయందు స్థిరముగ నున్నది. శేషము పూర్వమంత్ర వ్యాఖ్యానమునఁ గలదు. ఇది దశమ ఋక్కు.

11. అర్థము: పఞ్చ వ్యుష్టిఃఅను=అగ్నిహోత్ర దర్శపూర్ణమాస జౌపసర్క్య సుత్యాఖ్య కర్మ నిష్పాదికలగు ముఖ్యములైన అయిదువ్యుష్టుల (ఉషస్సుల) ననుసరించి, పఞ్చ దోహాఃతమిస్ర (చీఁకటి), జ్యోత్స్న, సంధ్యాద్వయము, అహస్సు అనెడి అయిదు దోహములు, ఉత్పన్నాఃఉత్పన్నము లైనవి. పఞ్చనామ్నీమ్=అయిదు పేరులు కల, గామ్=భూమిని, (అనూత్పన్నాం విద్యాత్=అయిదు వ్యుష్టుల ననుసరించి పుట్టినదానినిగా తెలిసికొనవలెను). పఞ్చ అను=అయిదు వ్యుష్టుల ననుసరించి, ఋతవఃవసంతాది ఋతువులు, ఉత్పన్నాఃఉత్పన్నము లైనవి. పఞ్చ దిశఃప్రాక్పశ్చిమ దక్షిణోత్తర దిక్కులు ఊర్ధ్వదిక్కు అను అయిదు దిక్కులు, అనూత్పన్నాఃఅయిదు వ్యుష్టుల ననుసరించి ఉత్పన్నము లైనవి. పఞ్చదశేన=పంచదశ స్తోమముచే, కల్పాఃసంపాదితములైన, పంచవిధ వృత్త్యుపేత స్తోత్రియములు (ఋక్కులు), అనూత్పన్నాఃఅయిదు వ్యుష్టుల ననుసరించి ఉత్పన్నము లైనవి. ఏతాఃఈ వ్యుష్టులు, (ఉషస్సులు), ఏకం లోకమ్ అభిఒక ప్రకాశమును గూర్చి, సమానమూర్ధ్నఃసమాన స్వభావము కలవి.

తాత్పర్యము: అగ్నిహోత్రము, దర్శ యాగము, పూర్ణమాస యాగము, జౌపసర్క్యము, సుత్య అనునైదు కర్మలను నిష్పాదనము చేయునవి అయిదు ముఖ్యములైన ఉషస్సులు (వ్యుష్టులు). ఈ అయిదు వ్యుష్టుల ననుసరించి పంచాత్మకమైన ఈ సర్వము ఉత్పన్నమైనది. తమిస్ర, జ్యోత్స్న, ప్రాతస్సంధ్య, సాయంసంధ్య, అహస్సు అనునవి అయిదు దోహ శబ్దాభిధేయములు. హోతృబ్రాహ్మణమునందు "ఇదం వా అగ్రే నైవ కించనాఽఽసీత్" అను అనువాకమునందు "యాఽస్య తనూరాసీత్। తామపాహత। సా తమిస్రాఽభవత్" ఇత్యాదిక ముచే ఆ దోహము లామ్నాతములైనవి. "ఏతే వై ప్రజావతేర్దోహాఃసంతః" అని ఉపసంహారమునందు చెప్పఁబడినవి. పంచాత్మకములైన ఈ దోహములు పంచ వ్యుష్టుల ననుసరించి ఉత్పన్నములైనవి.

భూమికి వసంత ఋతువునందు పుష్పవతి యనియు, గ్రీష్మర్తువునందు తాపవతి యనియు, వర్షర్తువు నందు వృష్టిమతి యనియు, శరదృతువునందు జలప్రసాదవతి యనియు, హేమంత శిశిర ఋతువులందు సైత్యవతి యనియు నామములు కలవు. కనుక భూమి పంచనామోపేత మైనది. ఇట్టి భూమియు పంచ వ్యుష్టుల ననుసరించి ఉత్పన్న మైనది. హేమంత శిశిర ఋతువులు ఒక్కటిగా వేదమున పలుతావులందు వర్ణించఁబడినవి. కనుక వసంతాది ఋతువులు అయిదును పంచవ్యుష్టుల ననుసరించి ఉత్పన్నము లైనవి. ఊర్ధ్వ దిక్కుతో కూడ ప్రాచ్యాది దిక్కులు అయిదును పంచ వ్యుష్టుల ననుసరించి ఉత్పన్నము లైనవి. పంచదశ స్తోమముచే సంపాదితములైన పంచవిధ వృత్త్యుపేత స్త్రోత్రియ ఋక్కులు అయిదు పంచ వ్యుష్టుల ననుసరించి ఉత్పన్నము లైనవి. ఈ పంచ వ్యుష్టులు ఒక ప్రకాశమును గూర్చి సమాన స్వభావము కలవి. అనఁగా ఉషస్సుల (వ్యుష్టుల) ముఖ్య స్వభావము ప్రకాశకత్వమే యని భావము. ఇచట 'మూర్ధ' శబ్దము ఉత్తమాంగవాచి యగుచు ఉపలక్షణచే స్వభావ మను నర్థమును చెప్పుచున్నది. ఇటువంటి వ్యుష్టిరూపమైన ఈ యిష్టక స్తుతించఁబడుచున్నది. ఇది ఏకాదశ ఋక్కు.

12. అర్థము: ప్రథమా వ్యుషుషీ=పూర్వోక్తములైన అయిదు ముఖ్యోషస్సులలో ప్రథమమైన ఉషఃకాల రూప వ్యుష్టి, ఋతస్య=సత్యమునొక్క, గర్భఃగర్భ సదృశమై, (ఆదిత్యేన సహ వర్తతే=ఆదిత్యునితో కూడ ఉంటున్నది.) ఏకా=ఒక ఉషస్సు, అపామ్=ఉదకములయొక్క, మహిమానమ్=మహిమను, బిభర్తి=భరించుచున్నది. ఏకా=ఒక ఉషస్సు, సూర్యస్య=సూర్యునకు సంబంధించిన, నిష్కృతేషు=సంస్కరించఁబడిన ప్రదేశములందు, చరతి=వర్తించుచున్నది. ఏకా=ఒక ఉషస్సు, ఘర్మస్య=దీపించుచున్న అగ్నికి సంబంధించిన, నిష్కృతేషు=సంస్కృతములైన ప్రదేశములందు, చరతి=సంచరించుచున్నది. ఏకామ్=ఒక ఉషస్సును, సవితా=సూర్యుఁడు, నియచ్ఛతి=దైనందిన ప్రకాశ కారిణిగా నియమించుచున్నాఁడు.

తాత్పర్యము: పూర్వమంత్రమునందు అయిదు ముఖ్యములైన ఉషస్సులు చెప్పఁబడినవి. ఆ అయిదు ఉషస్సులలో ఒక ఉషస్సు సత్యమునకు గర్భ సదృశమై ఆదిత్యునితో కూడ ఉంటున్నది. ఒక ఉషస్సు రశ్మిసహకారిణియై ఉదకముల మహిమను పోషించుచున్నది. అనఁగా ఘర్మకాలమునందు రశ్ములద్వారా జలమును తెచ్చి మేఘోదరమునందు గర్భరూప మహత్త్వమును పోషించుచున్నది. ఒక ఉషస్సు సూర్యునకు సంబంధించిన ప్రదేశములందు ప్రకాశమును కలుగఁజేయుచు ఉంటున్నది. ఒక ఉషస్సు జ్వలించుచున్న అగ్నికి సంబంధించిన ప్రదేశములందు ప్రకాశమును కలుగఁజేయుచు ఉంటున్నది. ఇంకొక ఉషస్సును సూర్యుఁడు అనుదినము ప్రకాశ కారిణిగా నియమించుచున్నాఁడు. ఇది ద్వాదశ ఋక్కు.

13. అర్థము: యా ప్రథమా=ముఖ్యులైన పంచ ఉషోదేవతలందు ఏ ప్రథమోషస్సు, వ్యౌచ్ఛత్=తమస్సును నిరాకరించినదో, సా=అటువంటి ఉషస్సు, యమే=యమస్వామిక లోకమునందు, ధేనుఃఅభవత్=ధేనువువలె ప్రీతి హేతువు అయినది. హే ఉషఃఓ ఉషోదేవీ!, సా=అటువంటి నీవు, పయస్వతీ=వర్షోదకముతో కూడిన దాన వగుచు, నఃమాకొఱకు, ఉత్తరోత్తరాం సమామ్=ఉత్తరోత్తర సంవత్సరములందు, దుహ్ర్=నిరంతరము దోహనము చేయుము.

తాత్పర్యము: పూర్వోక్త ముఖ్యోషస్సులందు ప్రకాశోత్పాదనముచే తమస్సును పోఁగొట్టిన ప్రథమోషస్సు యమలోకమునందు ప్రకాశ ప్రదానముచే ధేనువువలె ప్రీతిహేతు వైనది. ఓ ఉషోదేవీ! అటువంటి నీవు మాకొఱకు అన్ని ఉత్తరోత్తర సంవత్సరములందును ధేనువు క్షీరము నిచ్చువిధముగ నిరంతరము ప్రకాశము నొసఁగుము. ఇది త్రయోదశ ఋక్కు.

14. అర్థము: విశ్వరూపా=ప్రకాశ్యములైన సర్వరూపములు కలదియు, శబలీఃమిశ్రవర్ణము కలదియు, అగ్నికేతుఃఅగ్నులు ధ్వజస్థానీయములుగాఁ గలదియు, సమానమ్ అర్థమ్=సూర్యునితో సమానమైన ప్రయోజనమును, బిభ్రతీ=భరించుచున్నదియు, స్వపస్యమానా=తనకు శోభన కర్మలను కోరుచున్నదియునగు, ఋక్రర్షభా=

ప్రకాశరూప నక్షత్రములందు శ్రేష్ఠమైన ఉషస్సు, నభసా జ్యోతిషా=ఆకాశవర్తి ప్రకాశముతో కూడిన దగుచు, అగాత్=ఇచ్చటకు వచ్చినది. హే అజర ఉషః=జరా రహితవై న ఓ ఉషోదేవీ!, (త్వమ్=నీవు), జరామ్= చిరకాలావస్థాన లక్షణమైన జరను, అగాః=పొందితివి.

తాత్పర్యము: ప్రకాశరూప నక్షత్రములందు శ్రేష్ఠమైన ఉషస్సు ఆకాశమునందలి ప్రకాశముతో కూడినదై ఇచ్చటకు వచ్చినది. ఈ ఉషస్సు ప్రకాశ్యములై న సర్వ రూపములు కలది. సూర్యోదయమునకు పూర్వము అంధ కార లేశముతో కూడియుండుటచే మిశ్రవర్ణము కలది. ఉషఃకాలమునందు అగ్నిహోత్రులచే ప్రజ్వలింపఁ జేయఁబడిన అగ్నులే ధ్వజస్థానీయములుగాఁ గలది. అంధకార నివారణ రూపమైన ప్రయోజనము సూర్యు నకువలె ఉషస్సునకు కూడ కలదు కనుక, సూర్యునితో సమానమైన ప్రయోజనము కలది. తనకు శోభనము లై న కర్మలను కోరుచున్నది. ఓ ఉషోదేవీ! నీవు బలీ పలితాది రూప జర లేనిదానవై నను, సృష్ట్యాది నుండియు ఉండుటచే చిరకాలావస్థాన లక్షణమైన జరను పొందినదాన వగుచున్నావు. ఈ ఇష్టక అటువంటి ఉషారూప మైనది. చతుర్దశ ఋక్కు.

15. అర్థము: ఋతూనాం పత్నీ=వసంతాది ఋతువులను పాలించునదియు, అహ్నాం నేత్రీ=అహస్సుల నయనమునకు హేతువును, ప్రజానాం జనిత్రీ=ప్రజలను పుట్టింపఁజేయునదియునగు, ఇయం ప్రథమా=ఈ ప్రథమోషస్సు, అగాత్=ఈ కర్మయందు వచ్చినది. హే ఉషః!=ఓ ఉషోదేవీ!, త్వమ్=నీవు, ఏకా సతీ=స్వరూపముచే ఒక్కదాన వగుచు, బహుధా=దినభేదముచే బహుప్రకారవై, వ్యుచ్ఛసి=తమస్సును తొలఁగించుచున్నావు. (ఈదృశీ) త్వమ్=ఇటువంటి నీవు, అజీర్ణా=బలీ పలితాది జరా రహితవై, సర్వమ్ అన్యత్=ఇతరమైన మనుష్య శరీరాదికమును సర్వమును, జరయసి=జీర్ణముగాఁ జేయుచున్నావు.

తాత్పర్యము: ముఖ్య పంచ ఉషస్సులలో ప్రథమోషస్సు ఈ కర్మయందు వచ్చినది. ఉషఃకాలము నిరంతరము ఆవృత్త మగుచుండుటచే ఋతువు లేర్పడుచున్నవి. కావున ఈ ఉషస్సు ఋతువులను పాలించునది. ప్రకాశము కొనఁగుటచే అహస్సుల నయనమునకు హేతు వై నది. ఉషఃకాలావృత్తిచే నవమాస గర్భధారణాదులవలన ప్రజ పుట్టుచున్నది. ఓ ఉషోదేవీ! స్వరూపముచే నీవు ఒక్కవైవే యగుచు దినభేదముచే బహుప్రకారవై తమస్సును తొలఁగించుచున్నావు. ఇటువంటి నీవు బలీ పలితాది రూప జర లేనిదానవై ఇతరమైన మనుష శరీరాదికమును సర్వమును జీర్ణ మైనదిగా చేయుచున్నావు. ఇది పంచదశ ఋక్కు. ఈ విధముగ పదు నై దు వ్యష్టినామకములై న ఇష్టక లభిహితము లై నవి. షోడశేష్టకను శ్రుత్యంతరమున చూడవలెను.

ఏకాదశానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే తృతీయప్రపాఠకే ద్వాదశోఽనువాకః।

మూలము: [1]అగ్నే జాతాన్ప్ర ణుదా నః సపత్నా న్ప్రత్యజాతా ఞ్జాతవేదో నుదస్వ। అస్మే దీదిహి సుమనా అహేడన్తవ స్యాగ్ం శర్మన్త్రివరూథ ఉద్భిత్। [2]సహసా జాతాన్ప్ర ణుదా నః సపత్నా న్ప్రత్యజాతా ఞ్జాతవేదో నుదస్వ। అధి నో బ్రూహి సుమనస్యమానో వయగ్ం స్యామ ప్ర ణుదా నః సపత్నాన్। [3]చతుశ్చత్వారిగ్ంశ స్తోమో వర్చో ద్రవిణగ్ం [4]షోడశ స్తోమ ఓజో ద్రవిణం [5]పృథివ్యాః పురీషమసి (౧)అప్సో నామ। [6]ఏవశ్ఛన్దో వరివశ్ఛన్దః శమ్భూశ్ఛన్దః పరిభూశ్ఛన్ద ఆచ్ఛచ్ఛన్దో మనశ్ఛన్దో వ్యచశ్ఛన్దః సిన్ధుశ్ఛన్దః సముద్రం ఛన్దః సలిలం ఛన్దః సంయచ్ఛన్దో వియచ్ఛన్దో బృహచ్ఛన్దో రథంతరం ఛన్దో నికాయశ్ఛన్దో వివధశ్ఛన్ద గిరశ్ఛన్దో భ్రజశ్ఛన్దః సష్టుప్ఛన్దో ఽనుష్టుప్ఛన్దః కకుచ్ఛన్ద స్త్రికకుచ్ఛన్దః కావ్యం ఛన్దో ఽబ్జపం ఛన్దః (ఆ) పదపఙ్క్తిశ్ఛన్దో ఽక్షరపఙ్క్తిశ్ఛన్దో విష్టారపఙ్క్తిశ్ఛన్దః క్షురో భుర్జాన్ఛన్దః ప్రచ్ఛచ్ఛన్దః పక్ష శ్ఛన్ద ఏవశ్ఛన్దో వరివశ్ఛన్దో వయశ్ఛన్దో వయస్కృచ్ఛన్దో విశాలం ఛన్దో విష్పర్ధాశ్ఛన్ద శ్ఛదిశ్ఛన్దో దురోహణం ఛన్ద స్తన్ద్రీం ఛన్దో ఽబ్జాబ్జం ఛన్దః ॥3॥ (అస్యబ్జపం ఛన్ద స్త్రయస్త్రిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే తృతీయప్రపాఠకే ద్వాదశోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: ఏకాదశానువాకమునందు వ్యుష్టి నామకములైన ఇష్టకలు చెప్పఁబడినవి. ఆ ఇయిష్టకోపధానముతో చతుర్థ చితి సమాప్తమైనది. పంచమ చితియందు ఉపధేయములైన అసపత్న నామకములైన ఇష్టకలు ఈ ద్వాదశానువాకమువందు చెప్పఁబడుచున్నవి. శత్రు వినాశకము లగుటచే ఈ యిష్టకలకు అసపత్నము లని పేరు ఏర్పడినది.

1. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, నః=మాయొక్క, జాతాన్ సపత్నాన్=పుట్టిన శత్రువులను, ప్రణుదా(ద)=ప్రకర్షగ నశింపఁజేయుము. హే జాతవేదః=పుట్టిన సర్వమును తెలిసిన ఓ అగ్నీ!, అజాతాన్ సపత్నాన్=పుట్టని శత్రువులను, ప్రతి నుదస్వ=పుట్టకుండునట్లు నిరాకరించుము. సుమనాఃమంచి మనస్సు కల, (త్వమ్=నీవు), అహేడన్=కోపించనివాఁడవును, త్రివరూథః=గృహత్రయోపేతుఁడవును, ఉద్భిత్=అనుష్ఠేయ కర్మోత్పాదకుఁడవు నగుచు, అస్మే=మమ్ము, దీదిహి=ప్రకాశింపఁజేయుము. తవ (ప్రసాదాత్)=నీయొక్క అనుగ్రహముబలవ, శర్మన్ స్యామ్=సుఖవంతుఁడ నగుదును.

తాత్పర్యము: ఓ యగ్నీ! ఇంతకు పూర్వము పుట్టియున్న శత్రువులను, ప్రకర్షగ నశింపఁజేయుము. జాతమైన సర్వమును తెలిసిన ఓ యగ్నీ! ఇఁక ముందు పుట్టుటకు సిద్ధముగా నున్నటువంటి శత్రువులను ఉత్పత్తి ప్రతిబంధముచే (పుట్టకుండునట్లు) నిరాకరించుము. అనుగ్రహముతో కూడిన చిత్తము కల నీవు కోపించనివాఁడవును, 'ప్రాగ్వంశము సదస్సు హవిర్ధానము' అనెడి గృహత్రయముతో కూడినవాఁడవును, అనుష్ఠేయమైన కర్మను ఉత్పన్నము చేయువాఁడవు నగుచు మమ్ము ప్రకాశింపఁజేయుము. నీ యనుగ్రహముబలన సుఖవంతుఁడ నగుదును. (ఈ మంత్రమును పఠించుచు పంచమ చితికి తూర్పువైపున అసపత్న నామకములైన ఇష్టకల నుపధానము చేయవలెను.)

2. అర్థము: హే జాతవేదః, సహసా=బలముచేత, నః, జాతాన్, సపత్నాన్, ప్రణుదా. అజాతాన్, సపత్నాన్, ప్రతి నుదస్వ. (అర్థము పూర్వోక్తము.) సుమనస్యమానఃసామనస్యమును పొందినవాఁడ వగుచు, నః అధిబ్రూహి=మమ్ముఁగూర్చి పలుకుము. వయమ్=మేము (కూడ, త్వదనుగ్రహాత్=నీయనుగ్రహముబలన, అధికాఃఅధికులము), స్యామ=అగుదుము. నఃమాయొక్క, సపత్నాన్=శత్రువులను, ప్రణుదా(ద)=నశింపఁజేయుము.

తాత్పర్యము: పుట్టిన సర్వము నెఱిఁగిన ఓ యగ్నీ!, మాకు ఇంతకు పూర్వము కలిగిన శత్రువులను, ఇఁకముందు కలుగఁబోవు శత్రువులను నశింపఁజేయుము. మంచి మనస్సు కలవాఁడ వగుచు మమ్ముఁగూర్చి పలుకుము. మేము కూడ నీ యనుగ్రహముబలన అధికుల మగుదుము. వేయేల! మా శత్రువుల నందఱను నశింపఁ జేయుము. (ఈ మంత్రమును పఠించుచు పంచమ చితికి పశ్చిమ భాగమున అసపత్న నామకములైన ఇష్టకల నుపధానము చేయవలెను.)

3. అర్థము: (హే ఇష్టకే!=ఓ యిష్టకా!, త్వమ్=నీవు,) చతుశ్చత్వారింశః స్తోమఃఆవృత్తిచే వీర్పడిన చతుశ్చత్వారింశ స్తోమ స్వరూపము, వర్చః ద్రవిణమ్=బలరూప ధన స్వరూపమును, (అసి=అగుచున్నావు.)

తాత్పర్యము: ఋక్కులయొక్క ఆవృత్తిచే చతుశ్చత్వారింశ స్తోమము సంపన్న మగును. ఓ యిష్టకా! నీవు ఆ చతుశ్చత్వారింశ స్తోమ స్వరూపము, బలరూపమైన ధన స్వరూపము నగుచున్నావు. (ఈ మంత్రము నుచ్చరించుచు పంచమ చితికి దక్షిణ దిక్కున అసపత్న నామకేష్టకల నుపధానము చేయవలెను.)

4. అర్థము: (హే ఇష్టకే!, త్వమ్,) షోడశః స్తోమఃషోడశ స్తోమ స్వరూపము, ఓజఃఅష్టమ ధాతు రూపమైన, ద్రవిణమ్=ధన స్వరూపమును. (అసి=అగుచున్నావు.)

తాత్పర్యము: ఋక్కును పదునాఱు మారులు ఆవృత్తి చేయుటచే షోడశ స్తోమము నిష్పన్న మగును. ఇష్టక అట్టి షోడశ స్తోమ స్వరూపము, అష్టమ ధాతు రూపమైన ధన స్వరూపము నగునని భావము. (ఈ మంత్రమును పఠించుచు పంచమ చితికి ఉత్తర దిక్కున అసపత్నేష్టకల నుపధానము చేయవలెను. షోడశస్తోమము అష్టమ ధాతు పృద్ధి హేతు వగుటచే ఓజస్స్వరూపముగా వర్ణించఁబడినది.)

ఏ. అర్థము: (హే ఇష్టకా స్వరూపః=ఓ ఇష్టకా స్వరూపమా:, త్వమ్=నీవు,) పృథివ్యాః=చితిరూపమైన వృథివికి, పురీషమ్=పూరకము, అసి=అగుచున్నావు. అప్సాఃనామ=అప్సనామకము అగుచున్నావు.

తాత్పర్యము: ఓ ఇష్టకా స్వరూపమా: నీవు చితిని పూరించుదానవు, అప్స నామకము నగుచున్నావు. ప్సాతి=భక్షయతి=వినాశయతీతి, ప్సఃస ప్సాతీతి, అప్సఃనశింపఁజేయనిది యని భావము. "ప్సా=భక్షణే" అను ధాతువునుండి 'ప్సఃఅను పదము ఏర్పడినది. (ఈ మంత్రమును పఠించుచు అగ్నిమధ్యమందు పురీషవతి నామకమైన ఇష్టక నుపధానము చేయవలెను.)

6. అర్థము: హే ఇష్టకే!=ఓ ఇష్టకా:, త్వమ్=నీవు, ఏవఃఛన్దఃఏవో నామక ఛందస్స్వరూపము, అసి=అగుచున్నావు. ఈ విధముగనే 'వరివఃఛన్దఃఇత్యాదులందు కూడ అర్థమును చెప్పుకొనవలెను. ఏవఃవరివఃఇత్యాది పదములు స్వర్గలోకమునందు ఉండునట్టి ఛందో విశేష వాచకములు. ఓ యిష్టకా: నీవు ఏవఃవరివఃఇత్యాది ఛందో విశేషముల స్వరూప మగుచున్నావని తాత్పర్యము. పదవిభాగము మాత్ర మిచట వ్రాయఁబడినది.

ఏవఃఛన్దఃవరివఃఛన్దఃశమ్భూఃఛన్దఃవరిభూఃఛన్దఃఆచ్ఛత్ఛన్దఃమనఃఛన్దఃవ్యచఃఛన్దఃసముద్రమ్ఛన్దఃసలిలమ్ఛన్దఃసంయత్ఛన్దఃవియత్ఛన్దఃబృహత్ఛన్దఃరథంతరమ్ఛన్దఃనికాయఃఛన్దఃవివధఃఛన్దఃగిరిఃఛన్దఃత్రిభజిఃఛన్దఃసుష్టుప్ఛన్దఃఅనుష్టుప్ఛన్దఃకకుత్ఛన్దఃత్రికకుత్ఛన్దఃకావ్యమ్ఛన్దఃఅజ్కపమ్ఛన్దఃపదపఙ్క్తిఃఛన్దఃఅక్షరపఙ్క్తిఃఛన్దఃవిష్టారపఙ్క్తిఃఛన్దఃక్షురఃభృజ్వాన్ఛన్దఃవ్రచ్ఛత్ఛన్దఃపక్షఃఛన్దఃఏవఃఛన్దఃవరివఃఛన్దఃవయఃఛన్దఃవయస్కృత్ఛన్దఃవిశాలమ్ఛన్దఃవిష్పర్ధాఃఛన్దఃఛదిఃఛన్దఃదురోహణమ్ఛన్దఃతన్త్రిమ్ఛన్దఃఅజ్కాఙ్కమ్ఛన్దఃస.

తాత్పర్యము: ఓ యిష్టకా: నీవు 'ఏవఇత్యాది ఛందోవిశేషముల స్వరూప మగుచున్నావు. 'విరాట్అను పేరు గల నలువది యిష్టకలను ఈ మంత్రమును పఠించుచు ఈ పంచమ చితియందు ఉపధానము చేయవలెను. వీనిని చితికి నాలుగు దిక్కులందు ఒక్కొక్క దిక్కున వదేసి చొప్పున ఉపధానము చేయవలెను.

ద్వాదశానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే తృతీయప్రపాఠకే త్రయోదశో2నువాకః।

మూలము: [1]అగ్నిర్వృత్రాణి జఙ్ఘన ద్రవిణస్యుర్విపన్యయా। సమిద్ధః శుక్ర ఆహుతః। [2]త్వగ్ం సోమాసి సత్పతిస్త్వగ్ం రాజోత వృత్రహా। త్వం భద్రో అసి క్రతుః। [3]భద్రా తే అగ్నే స్వనీక సందృష్టిరస్య సతో విషణస్య చారుః। న యత్తే శోచిస్తమసా వరన్త న ధ్వస్మానస్తనువి రేప ఆ ధుః। [4]భద్రం తే అగ్నే సహసి న్యనీకముపాక ఆ రోచతే సూర్యస్య (౧)రుశద్వృశే దదృశే నక్తయా చిదరూక్షితం దృశ ఆ రూపే అన్నమ్। [5]సైనాఽనీకేన సువిదత్రో అస్మే యష్టా దేవాగ్ం ఆయజిష్ఠః స్వస్తి। అదబ్ధో గోపా ఉత నః పరస్పా అగ్నే ద్యుమదుత రేవద్దీదిహి। [6]స్వస్తి నో దివో అగ్నే పృథివ్యా విశ్వాయుర్ధేహి యజథాయ దేవ। యత్స్మహే దివిజాత ప్రశస్తం తదస్మాసు ద్రవిణం ధేహి చిత్రమ్। [7]యథా హోతర్మనుషః (౨)దేవతాతా యజ్ఞేభిః సూనో సహసో యజాసి। ఏవా నో అద్య సమనా సమానా నుశన్నగ్న ఉశతో యక్షి దేవాన్। [8]అగ్నిమీడే పురోహితం యజ్ఞస్య దేవమృత్విజమ్। హోతారగ్ం రత్నధాతమమ్। [9]వృషా సోమ ద్యుమాగ్ం అసి వృషా దేవ వృషవ్రతః। వృషా ధర్మాణి దధిషే। [10]సాంతపనా ఇదగ్ం హవి ర్మరుత స్తజ్జుషన। యుష్మాకోతీ రిశాదసః। [11]యో నో మర్తో వసవో దుర్హృణాయు స్తిరః సత్యాని మరుతః (౩)జిఘాగ్ంసాత్। ద్రుహః పాశం ప్రతి స ముచీష్ట తపిష్ఠేన తపసా హన్తనా తమ్। [12]సంవత్సరీణా మరుతః స్వర్కా ఉరుక్షయాః సగణా మానుషేషు। తేఽస్మాకా

శాన్వ్ఞ్ముళ్ళన్త్వగ్ంహసః సాంతపనా మదిరా మాదయిష్ణవః। [13]ప్రిప్రీహి దేవాగ్ం ఉశతో
యవిష్ఠ విద్వాగ్ం ఋతూగ్ంర్ఋతుపతే యజేహ। యే దైవ్యా ఋత్విజ స్తేభిరగ్నే త్వగ్ం
హోత్రాణా మస్యాయజిష్ఠః। [14]అగ్నే యదద్య విశో అధ్వరస్య హోతః పావక (4)శోచే
వేష్ట్వగ్ం హి యజ్వా। ఋతా యజాసి మహినా వి యద్భూర్ణ్వా వహ యవిష్ఠ యా తే
అద్య। [15]అగ్నినా రయి మశ్నవత్పోషమేవ దివేదివే। యశసం వీరవత్తమమ్। [16]గయస్ఫానో
అమివహా వసువిత్పుష్టివర్ధనః। సుమిత్రః సోమ నో భవ। [17]గృహమేధాస ఆ గత మరుతో
మాఒప భూతన। ప్రముళ్ళన్తో నో అగ్ంహసః। [18]పూర్వీభిర్హి దదాశిమ శరద్భి ర్మరుతో
వయమ్। మహోభిః (1)చర్షణీనామ్। [19]ప్ర బుధ్నియా ఈరతే వో మహాగ్ంసి ప్ర ణామాని
ప్రయజ్యవస్తిరధ్వమ్। సహస్రియం దమ్యం భాగమేతం గృహమేధీయం మరుతో జుషధ్వమ్।
[20]ఉప యమేతి యువతిః సుదక్షం దోషా వస్తోర్ణ్విష్మతి ఘృతాచీ। ఉప స్వైనమరమతి
ర్వసూయుః। [21]ఇమో అగ్నే వీతతమాని హవ్యాఒజస్రో వక్షి దేవతాతిమచ్ఛ। ప్రతి న ఈగ్ం
సురభీణి వియన్తు। [22]క్రీడం వః శర్ధో మారుత మనర్వాణగ్ం రథేశుభమ్ (6)। కణ్వా అభి
ప్ర గాయత। [23]అత్యాసో న యే మరుతః స్వఞ్చో యక్షదృశో న శుభయన్త మర్యాః। తే
హర్మ్యేష్ఠాః శిశవో న శుభ్రా వత్సాసో న ప్రక్రీడినః పయోధాః। [24]ప్రైషామజ్మేషు విథురేవ
రేజతే భూమిర్యామేషు యద్ధ యుఞ్జతే శుభే। తే క్రీడయో ధునయో భ్రాజదృష్టయః

స్వయం మహిత్వం పనయన్త ధూతయః। [25]ఉపహ్వరేషు యదచిధ్వం యయిం వయ ఇవ మరుతః కేన (ఽ)చిత్పథా। శ్చోతన్తి కోశా ఉప వో రథేష్వా ఘృతముక్షతా మధువర్ణ మర్చతే। [26]అగ్నిమగ్నిగ్ం హవీమభిః సదా హవన్త విశ్పతిమ్। హవ్యవాహం పురుప్రియమ్। [27]తగ్ం హి శశ్వన్త ఈడతే స్రుచా దేవం ఘృతశ్చుతా। అగ్నిగ్ం హవ్యాయ వోఢవే। [28]ఇన్ద్రాగ్నీ రోచనా దివః శ్రథద్వ్రుత [29]మిన్ద్రగ్ం వో విశ్వతస్పరిన్ద్రగ్ం నరో [30]విశ్వకర్మ న్హవిషా వావృధానో విశ్వకర్మ న్హవిషా వర్ధనేన ॥ ౮ ॥

(సూర్యస్య మనుషో మరుతః పావక మహోభీ రథేశుభం కేన షట్చత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే తృతీయప్రపాఠకే త్రయోదశోఽనువాకః।

అపాం త్వేమన్నయం పురః ప్రాచీర్ధ్రువక్షితి త్ర్యవిరిన్ద్రాగ్నీ మా ఛన్ద ఆశుస్త్రివృదగ్నేర్భాగో ఽస్యేకయేయమేవ సా యాఽగ్నేజాతానగ్నిర్వ్రుత్రాణి జఘ్నత్రయోదశ ॥ ౧౩ ॥

(అపాం త్వేన్ద్రాగ్నీ ఇయమేవ సా దేవతాతా షట్త్రిగ్ంశత్ ॥ ౩౬ ॥)

హరిః ఓమ్।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే తృతీయః ప్రపాఠకః ॥ ౩ ॥

వేదార్థదీపిక

అవతారికః ద్వాదశానువాకమునందు అసపత్నములు విరాట్టులును అనెడి ఇష్టక లభిహితము లైనవి. ఁత్రయోదశానువాకము అంత్యానువాక మగుటచే ఇచట యాజ్యా పురోనువాక్యలు చెప్పఁబడుచున్నవి. చాతుర్మాస్యములందు సాకమేధ మనెడి తృతీయ పర్వమునందు "అగ్నయేఽనీకవతే పురోడాశ మష్టాకపాలం నిర్వపతి సాకగ్ం సూర్యేణోద్యతా" ఇత్యాది హవిస్సు లామ్నాతము లైనవి. వానిలో ప్రథమమైన ఆజ్యభాగమునకు పురోనువాక్య "అగ్నిర్వ్రుత్రాణీ" త్యాదిక ముచే చెప్పఁబడుచున్నది.

1. అర్థము: పృత్రాణి=కర్మానుష్ఠాన నివారకములైన పాపములను, జఙ్ఘనత్=అతిశయముగ నశింపఁజేసినవాఁడును, విపన్యయా=మేము చేసిన విశిష్ట స్తుతిచే, ద్రవిణస్యుః=మాకొఱకు ధనేచ్ఛ కలవాఁడును, సమిద్ధః=బాగుగ ప్రజ్వలించినవాఁడును, శుక్రః=ప్రకాశించుచున్నవాఁడును, ఆహుతః=అంతటను మాచే పిలువఁబడినవాఁడును, లేదా, ఈ ఆజ్యముచే అంతటను హోమము చేయఁబడినవాఁడునునగు, అగ్నిః=(ఈ) అగ్ని, (అస్మాన్=మమ్ము, అనుగృహ్ణాతు=అనుగ్రహించుఁగాక.)

తాత్పర్యము: స్పష్టము. ఇది పురోనువాక్య.

2. అర్థము: హే సోమ!=ఓ సోమరాజా!, త్వమ్=నీవు, సత్పతిః=బాగుగ అనుష్ఠించఁబడిన కర్మలకు పతివి, అసి=అగుచున్నావు. (కించ=మఱియు,) త్వమ్=నీవు, రాజా=దీప్తిమంతుఁడవు. ఉత=మఱియు, వృత్రహా=పాపమును పోఁగొట్టువాఁడవు. (చ=మఱియు,) త్వమ్=నీవు, భద్రః క్రతుః=(ఫలప్రదుఁడ వగుటచే) మంగళకర క్రతువు, అసి=అగుచున్నావు.

తాత్పర్యము: ఓ సోమరాజా! నీవు బాగుగ అనుష్ఠించఁబడిన కర్మలకు పతివి. దీప్తిమంతుఁడవు. పాపములను నశింపఁజేయువాఁడవు. మఱియు నీవు ఫలప్రదుఁడవు, క్రతునిష్పాదకుఁడవు నగుటచే మంగళకరమైన క్రతుస్వరూపుఁడ వగుచున్నావు. ఇది రెండవ ఆజ్యభాగమునకు పురోనువాక్య.

3. అర్థము: స్వనీకః=మంచి సైన్యము కల, హే అగ్నే!=ఓ యగ్నీ!, తే=నీయొక్క, (చరిత్రాణి=చరిత్రములు), భద్రా(ణి)=మంగళకరములు. త్వమ్=నీవు, సందృక్=యజమానాదులను బాగుగ చూచుచున్నావు. లేదా, యజమానాదులచే బాగుగ చూడఁబడుచున్నావు. ఘోరస్య=ఉగ్రమును, సతః=సర్వదా ఉంటున్నదియు నగు, విషూచస్య=అంతటను వ్యాప్తమైన జ్వాలా సమూహమునకు, చారుః=ప్రవర్తకుఁడవు (మా యనిష్టము నివారించునట్టి నిరంతర జ్వాలా సమూహమును ప్రవర్తింపఁజేయువాఁడవు). తే=నీ యొక్క, శోచిః యత్=ప్రకాశన మేది కలదో, తత్=అది, తమసా=తమస్సుచే, న వరన్త=ఆవరించఁబడుటలేదు. ధ్వస్మానః=ధ్వంస హేతువులైన రాక్షసులు, తనువి=నీ శరీరమునందు, రేపః=ప్రహార రూపమైన (కొట్టుటవలన కలిగెడి) పాపమును, న ఆధుః=సంపాదించలేదు.

తాత్పర్యము: ఓ సైన్యవంతుఁడవైన అగ్నీ! నీ చరిత్రములు మంగళకరములు. ఎట్లనఁగా:- నీవు యజమానాదులను బాగుగ చూచుచున్నావు. లేదా, నీవు యజమానాదులచే బాగుగ చూడఁబడుచున్నావు. ఉగ్రమును, సర్వదా విద్యమానమునగు బహుల జ్వాలా సమూహమును ప్రవర్తింపఁజేయువాఁడవు. నీ ప్రకాశనము చీఁకటిచే ఆవరించఁబడదు. ధ్వంసము చేయునట్టి రాక్షసులు నీ శరీరమును ప్రహరించి (కొట్టి) ఆ ప్రహార రూపమైన పాపమును సంపాదించనే లేదు. రాక్షసులు నిన్ను ప్రహరించలేరని అర్థము. కనుక నీ చరిత్రములు మంగళకరము అని పైని చెప్పఁబడినది. సైన్యవంతుఁడైన ప్రధానాగ్నియొక్క హవిస్సున కిది పురోనువాక్య. జ్వాలలే అగ్నియొక్క సైన్యము.

4. అర్థము: సహసిన్!=బలవంతుఁడవైన, హే అగ్నే!=ఓ యగ్నీ!, రుశత్=హింసకమైన సర్పాదికమును, దృశే=(మార్గమునందు) చూచుటకొఱకును, (రాత్రౌ=రాత్రియందు, భోజన సమయే=భోజన సమయమునందు,) రూపే=ఎదుట ఉంచఁబడిన పాత్రమునందు, అరూక్షితమ్=మక్షికాద్యుపద్రవ రహితమైన, అన్నమ్=అన్నమును, ఆ దృశే=అంతటను చూచుటకొఱకును, సూర్యస్య=సూర్య సదృశుఁడవైన, తే=నీయొక్క, అనీకమ్=జ్వాలారూపమైన సైన్యము, నక్తయా చిత్=గాఢాంధకారావృతమైన రాత్రియందు కూడ, దదృశే=ప్రాణులచే చూడఁబడుచున్నది.

తాత్పర్యము: బలవంతుఁడవైన ఓ యగ్నీ! గాఢాంధకారముతో కూడియున్న రాత్రియందు కూడ ప్రాణులు మార్గమున నడచునపుడు హింసకమైన సర్పాదికమును గుర్తించుటకును, రాత్రియందు భోజన సమయమున ఎదుట ఉన్న పాత్రమునందలి అన్నము మక్షికాద్యుపద్రవ రహితమని తెలిసికొనుటకును సూర్య సదృశుఁడవైన నీయొక్క జ్వాలారూప సైన్యమును చూచుచుందురు. ఇది పూర్వోక్త హవిస్సునకు యాజ్య.

5. అర్థము: హే అగ్నీ!=ఓ అగ్నీ!, ఏనా అనీకేన=ఈ జ్వాలా సమూహముచేత, సువిదత్రః=బాగుగ తెలిసికొనువాఁడవును, అస్మే=మాకొఱకు, దేవాన్=దేవతల నుద్దేశించి, యష్టా=యాగమును నిష్పన్నము చేయువాఁడవును, స్వస్తి=నిర్విఘ్నముగ, ఆయజిష్ఠః=సమస్త యాగ పరిసమాప్తిని చేయువాఁడవును, అదబ్ధః=ఎవనిచేతను హింసింపఁబడనివాఁడవును, గోప్తా=యజ్ఞరక్షకుఁడవును, ఉత=మఱియు, నః=మమ్ము, పరస్పాః=అతిశయముగ రక్షించువాఁడవునగు, సః=ఆ నీవు, ద్యుమత్=దీప్యమానమును, ఉత=మఱియు, రేవత్=బహుధన యుక్తమునగు గృహక్షేత్రాదికమును, దీదిహి=ప్రకాశింపఁజేయుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు దివ్యమానము, బహుధనయుక్తమునైన మా గృహక్షేత్రాదికమును ప్రకాశింపఁజేయుము. నీవు నీ జ్వాలా సమూహ మనెడి సేనచేత సర్వమును బాగుగ తెలిసికొనువాఁడవు. మా కొఱకు దేవతల నుద్దేశించి యాగమును నిష్పన్నము చేయువాఁడవు. నిర్విఘ్నముగను అతిశయముగను సమస్త యాగ మును పరిసమాప్తము చేయువాఁడవు. ఎవనిచేతను హింసింపఁబడనివాఁడవు. యజ్ఞమును రక్షించు వాఁడవు. మఱియు మమ్ము బాగుగ పరిపాలించువాఁడవు. పూర్వోక్త హవిస్సునకే. ఇది వికల్పితమైన యాజ్య. సః + ఏనా=స ఏనా. 'సైనా' అనుప్రయోగము ఛాందసము.

6. అర్థము: హే అగ్నీ!=ఓ యగ్నీ!, యజధాయ=యాగానుష్ఠానమునకై, దివః=ద్యులోకమునందు, పృథివ్యాః=భూలోకమునందును, నః=మాకొఱకు, స్వస్తి=నిర్విఘ్నముగ, విశ్వాయుః=సంపూర్ణమైన ఆయువును, ధేహి=సంపాదించుము. హే దేవః దివిజాతః=స్వర్గమునందు పుట్టిన ఓ యగ్నిదేవా!, యత్ ద్రవిణమ్=ఏ ధన మును, సీమహి=మేము సేవించుదుమో, ప్రశస్తమ్=శ్రేష్ఠ మైనదియు, చిత్రమ్=మణిముక్తాదిరూపమునైన, తత్=ఆ ధనమును, అస్మాసు=మాయందు, ధేహి=సంపాదించుము. 'దివః పృథివ్యాః' అను పదములు సప్తమ్యర్థమున షష్ఠ్యంతములు.

తాత్పర్యము: ఓ యగ్నీ! యాగానుష్ఠానమునకై మేము భూలోకమున ఉన్నప్పుడు భూలోకమునందును, ద్యులోకమున ఉన్నప్పుడు ద్యులోకమునందును మా కొఱకు నిర్విఘ్నముగ సంపూర్ణాయువును సంపాదించుము. స్వర్గ నముత్పన్నుఁడవైన ఓ యగ్నిదేవా! శ్రేష్ఠమును, మణిముక్తాది రూపమునైన మేము సేవించునట్టి ధన మును మా కొఱకు సంపాదించుము. ఇది స్విష్టకృదగ్నికి పురోనువాక్య.

7. అర్థము: సహసః సూనోః=మన్థనరూప బలమునకు పుత్రుఁడవైన, హే హోతః=దేవతల నాహ్వానించునట్టి ఓ యగ్నీ!, మనుషః యథా=మనుష్యులనువలె, దేవతాతా(దేవతాతీన్)=దేవతలను కూడ, యజ్ఞేభిః=యజ్ఞములచే, యజాసి=పూజించుచున్నావు. ఏవా=ఈ విధముగనే, హే అగ్నే!=ఓ యగ్నీ!, నః=మాయొక్క, అద్య=ఈ కర్మయందు, సమనాః=దేవతలతో సమాన మనస్సు కలవాఁడవును, ఊశన్=ఆస్థా యుక్తుఁడవునగు నీవు, సమానాన్=నీతో సమానులును, ఊశతః=ఆస్థా యుక్తులునైన, దేవాన్=దేవతల నుద్దేశించి, యక్షి=యాగము చేయుము.

తాత్పర్యము: అగ్ని అరణి మంథనమువలన పుట్టినవాఁడు కావున మంథన రూప బలమునకు పుత్రుఁడుగా ఇచట వర్ణించఁ బడెను. అగ్ని యజ్ఞములందు దేవతల నాహ్వానించువాఁడు. అటువంటి ఓ యగ్నీ! నీవు అనుగ్రహముతో మనుష్యులను పాలించుచున్నవిధముగ దేవతలను కూడ యజ్ఞములచే పూజించుచున్నావు. ఈ విధముగనే ఓ యగ్నీ! నీవు మా యజ్ఞకర్మయందు దేవతలను యజించుము. నీవు దేవతలతో సమానుఁడవు. ఆస్థ కలవాఁడవు. దేవతలు నీతో సమానులు. ఆస్థ కలవారు. అనఁగా నీయందు ప్రీతి కలవారు. ఇచట ఇతర

యజమాన పాలనము, తదీయ దేవయజనమును దృష్టాంతములు. స్వకీయ దేవయజనము దార్ష్టాంతికము. దేవ శబ్దమునకు స్వార్థమున 'తాతి' ప్రత్యయమ్ము చేయఁగా 'దేవతాతిః' అను శబ్దము ఏర్పడినది. ద్వితీయా విభక్తియందు 'దేవతాతిన్' అని ఉండవలెను. 'దేవతాతా' అను ప్రయోగము ఛాందసము. ఇది పూర్వోక్త స్విష్టకృదగ్నికి యాజ్య.

8. అర్థము: పురోహితమ్=పురోదేశమైన ఆహవనీయమునందు స్థాపించఁబడినవాఁడును, యజ్ఞస్య=అనుష్ఠించఁబథుచున్న యజ్ఞమునకు, ఋత్విజమ్=ఋత్విక్కు నిష్పాదకుఁడును, దేవమ్=ప్రకాశించుచున్నవాఁడును, హోతారమ్=దేవతల నాహ్వానించువాఁడును, రత్నధాతమమ్=మణి ముక్తాదులను సంపాదించువాఁడునునగు, అగ్నిమ్=(ఈ)అగ్నిని, ఈడే=స్తుతించుచున్నాను.

తాత్పర్యము: పురోహితేత్యాది విశేషణ విశిష్టుఁడైన ఈ అగ్నిని నేను స్తుతించుచున్నాను. "మరుద్భ్యఃసాంతపనేభ్యో మధ్యందినే చరుమ్" అనుచోట ప్రథమాజ్యభాగమునకు ఇది పురోనువాక్య.

9. అర్థము: హే సోమ!=ఓ సోమరాజా!, (త్వమ్=నీవు,) వృషా=కోరికలను వర్షించువాఁడవు, ద్యుమాన్=దీప్తిమంతుఁడవును, అసి=అగుచున్నావు. హే దేవ!=ఓ సోమదేవా!, యత్ త్వం వృషా=నీవు కోరికలను వర్షించువాఁడవగుటవలన, వృషవ్రతః=వర్షనిమిత్తమైన కర్మ కలవాఁడవు. వృషా యత్ త్వమ్=నీవు కోరికలను వర్షించువాఁడ వగుటవలన, ధర్మాణి=పుణ్యములను, దధిషే=ధరింపఁజేయుచున్నావు.

తాత్పర్యము: ఓ సోమరాజా! నీవు కోరికలను వర్షించువాఁడవు. దీప్తిమంతుడవు. కోరికలను వర్షించువాఁడ వగుటవలన నీవు వర్షనిమిత్తమైన కర్మ కలవాఁడవు. అందువలననే నీవు పుణ్యములను సంపాదింపఁజేయుచున్నావు. ఇది రెండవ ఆజ్యభాగమునకు పురోనువాక్య.

10. అర్థము: సాంతపనాఃశత్రువులను తపింపఁజేయునట్టి, హే మరుతఃఓ మరుద్గణములారా!, రిశాదసఃహింసించువారిని నశింపఁజేయునట్టి, (యూయమ్=మీరు,) యుష్మాకోతీమీయొక్క రక్షణము కొఱకు, యత్ ఇదం హవిఃఈ హవిస్సు ఏది కలదో, తత్=దానిని, జుజుష్టన=సేవించుఁడు.

తాత్పర్యము: శత్రువులను తపింపఁజేయు మరుద్గణములారా! మేము ఒసఁగునట్టి ఈ హవిస్సును క్షుద్బాధనుండి మిమ్ము రక్షించుకొనుటకై సేవించుఁడు. మీరు హింసించువారిని భక్షించువారు (నశింపఁజేయువారు). ప్రధాన హవిస్సున కిది పురోనువాక్య.

11. అర్థము: వసవఃనివాసహేతువులైన, హే మరుతఃమరుద్గణములారా! యఃమర్తఃఏ మనుష్యుఁడు, దుర్హృణాయుఃదుష్టమైన కోపము కలవాఁడగుచు, సత్యాని=శపథములను, తిరఃకృత్య=తిరస్కరించి, నఃమమ్ము, జిఘాంసాత్=హింసించుట కిచ్ఛయించునో, సఃద్రుహఃఆ ద్రోహి, పాశమ్=మీ బంధనపు త్రాటిని, ప్రతి ముచీష్టవిడుచుఁగాక. తమ్=ఆ ద్రోహిని, తపిష్ఠేన=అత్యధికమైన, తపసా=సంతాపముచేత, హన్తనా (న)=హింసించుఁడు.

తాత్పర్యము: వాస హేతువులైన ఓ మరుత్తులారా! ఏ మనుష్యుఁడు దుష్టక్రోధుఁడగుచు (పాపబుద్ధి కలవాఁడగుచు) మాకు అనిష్టమును చేయనని చేసిన శపథములను తిరస్కరించి మమ్ము హింసించుటకు ఇచ్ఛయించునో, ఆ ద్రోహి తన కంఠమునందు మీ పాశమును బంధించుకొనుఁగాక. ఆ ద్రోహిని అత్యంత సంతాపముచేత హింసించుఁడు. పూర్వోక్త ప్రధాన హవిస్సున కిది యాజ్య.

12. అర్థము: సంవత్సరీణాఃసంవత్సర పర్యంతము రక్షకులును, స్వర్కాఃబాగుగ పూజింపఁదగినవారును, ఉరుక్షయాఃవిస్తీర్ణ గృహములు కలవారును, సగణాఃసప్తగణములతో కూడినవారును, సాంతపనాఃబాగుగ శత్రువు

లకు సంతాపమును కలుగఁజేయువారును, మదిరాఃసంతుష్టులును, మాదయిష్ణవఃసంతోషపఱచువారును నగు, తే మరుతఃఆ మరుద్దేవతలు, అంహసఃపాపిష్ఠములైన (అత్యంత నిర్బంధ హేతువులైన), పాశాన్బంధనపు త్రాళ్లను, అస్మత్మానుండి, అపనీయతొలఁగించి, మానుషేషువిరోధి జనులయందు, ప్రముఞ్చన్తుకంఠములందు బంధింతురు గాక.

తాత్పర్యము: ప్రసిద్ధులైన మరుద్దేవతలు తమకు సంబంధించిన పాపిష్ఠ బంధనపుత్రాళ్లను శత్రుజనుల కంఠములందు బంధింతురు గాక. ఆ మరుద్దేవతలు ఒకమారు చేసిన యాగముచే సంతుష్టులై సంవత్సర పర్యంతము రక్షకులుగా నుండెడివారు. బాగుగ పూజింపఁదగినవారు. విస్తీర్ణ గృహములు కలవారు. "సప్తగణా వై మరుతఃʼʼ అను శ్రుతి ననుసరించి సప్తగణములతో కూడినవారు. శత్రువులకు బాగుగ తాపమును కలుగఁజేయువారు. స్వయముగ సంతుష్టులు. మమ్ము కూడ సంతోషపఱచువారు. ఇది ప్రధాన హవిస్సునకు వికల్పితమైన యాజ్య.

13. అర్థము: యవిష్ఠ హే అగ్నే!యువతముఁడవైన ఓ యగ్నే!, ఊశతఃకోరుచున్నటువంటి, దేవాన్దేవతలను, పిప్రీహిఅతిశయముగ తృప్తిపఱచుము. హే ఋతుపతేఃసూర్యస్వరూపముతో కాలమును పరిపాలించునట్టి ఓ యగ్నే!, త్వమ్నీవు, ఋతూన్కాలవిశేషములను, విద్వాన్తెలిసినవాఁడవు. (తత్ఆ కారణము వలన,) ఇహఉచిత కాలమునందు, యజయాగము చేయుము. దైవ్యాఃఋత్విజఃయేదేవతలలోని ఋత్విజులు ఎవరో, తేభిఃఆ దేవ ఋత్విజులతో కూడ, త్వమ్నీవు, అస్యఈ యజమాన సంబంధులగు, హోత్రాణామ్ఋత్విజులలో, ఆయజిష్ఠఃఅంతటను అతిశయించిన యష్టవు, (అసిఅగుచున్నావు.)

తాత్పర్యము: యువతముఁడవైన ఓ యగ్నే! నీవు కోరుచున్న దేవతలను తృప్తిపఱచుము. నీవు సూర్య స్వరూపముతో కాలమును పాలించువాఁడవు. అట్టి నీవు కాలవిశేషములను తెలిసినవాఁడవు కనుక, ఉచితమైన కాలమునందు యాగము చేయుము. "అగ్నిర్హోతా। అశ్వినాఽధ్వర్యూ। త్వష్టాఽగ్నీత్" దేవతల యజ్ఞములందు అగ్ని హోత యనియు, అశ్వినీ దేవతలు అధ్వర్యు లనియు, త్వష్టృప్రజాపతి ఆగ్నీధ్రుఁడనియు ఈ శ్రుతివలన తెలియుచున్నది. కావున దేవతలలోఁ గల ఋత్విజులతో కూడ నీవు ఈ యజమానునకు సంబంధించిన ఋత్విజులలో అంతటను అతిశయించిన యష్ట వగుచున్నావు. అచటనే ఇది స్విష్టకృదగ్నికి పురోనువాక్య.

14. అర్థము: హోతఃహోమకర్తవు, పావకఃశోధకుఁడవు, శోచేఃదీప్యమానుఁడవునగు, హే అగ్నే!ఓ యగ్నే!, విశఃఅనుష్ఠితమైన, అధ్వరస్యయాగసంబంధమైన, యత్ఏ హవిస్సు, అస్తికలదో, తత్ఆ హవిస్సును, అద్యఇప్పుడు, వేఃభక్షించుము. త్వమ్నీవు, యజ్యో హియాగకర్త వగుటవలన, ఋతా (తే)(మా)యజ్ఞమునందు, మహినామహిమచే, యజాసిదేవతలను తృప్తిపఱచుచున్నావు. విభూఃయత్విశిష్టుఁడ వగుటవలన, హే యవిష్ఠఓ యువతమా!, తేనీకు, అద్యఈ కర్మయందు, యా హవ్యా (యాని హవ్యాని)ఏ హవిస్సులు, (అస్మాభిః దీయన్తేమాచే ఈయఁబడుచున్నవో, తానిఆ హవిస్సులను,) వహవహించుము.

తాత్పర్యము: ఓ స్విష్టకృదగ్నే! నీవు హోమకర్తవు. శోధకుఁడవు. దీపించుచున్నవాఁడవు. అటువంటి నీవు మేము అనుష్ఠించిన యీ యజ్ఞమునకు సంబంధించిన హవిస్సును ఇప్పుడు భక్షించుము. నీవు యాగకర్తవు కనుక మా యీ యజ్ఞమునందు మహిమచే దేవతలను తృప్తిపఱచుచున్నావు. నీవు విశిష్టుఁడవు కనుక, ఓ యువతమాగ్నే! నీకు మేము ఒసఁగునట్టి హవిస్సులను స్వీకరించుము. ప్రధాన హవిస్సునకే ఇది యాజ్య.

5. అర్థము: సర్వఃజనఃసర్వజనుఁడు, అగ్నినాఁ(ఈ) అగ్నిచేత, యశసమ్కీర్తికరమును, వీరవత్తమమ్అతిశయముగ వీరులైన పుత్రులు కలదియునగు, రయిం పోషమేవధనపుష్టినే, దివే దివేప్రతిదినమునందును, అశ్నవత్పొందుచున్నాఁడు.

తాత్పర్యము: సర్వజనుఁడు ఈ యగ్నిచేత ధనమును పొందుచున్నాఁడు. కేవలము ధనస్వరూప మాత్రమునే గాక, ప్రతిదినమునందు ధనపుష్టినే పొందుచున్నాఁడు. ఆ ధనపుష్టి కీర్తికరము. అతిశయముగ వీరులైన పుత్రులు కలది. "మరుద్భ్యో గృహమేధిభ్యః సర్వస్యాం దుగ్ధే సాయం చరుమ్" అను చోట ప్రథమాజ్య భాగమున కిది పురోనువాక్య.

16. అర్థము: హే సోమ!=ఓ సోమదేవా!, నః=మమ్ము, గయస్ఫానః=గృహములను వృద్ధి పొందించువాఁడవును, అమీవహా=రోగములను పోఁగొట్టువాఁడవును, వసువిత్=ధనమును పొందించువాఁడవును, పుష్టివర్ధనః=గవాదులందు పుష్టిని వృద్ధిపొందించువాఁడవును, సుమిత్రః=మంచి యజమానరూప మిత్రుఁడు కలవాఁడవును, భవ=అగుము.

తాత్పర్యము: ఓ సోమదేవా! నీవు మావిషయమున గృహములను పొందించుము. రోగములను నశింపఁజేయుము. ధనమును లభింపఁజేయుము. గవాదులందు పుష్టిని వృద్ధిచేయుము. మంచి యజమానుఁ డనెడి మిత్రుఁడు కలవాఁడవు కమ్ము. ఇది రెండవ ఆజ్యభాగమునకు పురోనువాక్య.

17. అర్థము: గృహమేధాసః=గృహమునందు చేయఁబడుచున్న యజ్ఞము కలవారగు, హే మరుతః!=ఓ మరుద్దేవతలారా!, (యూయమ్=మీరు,) నః=మమ్ము, అంహసః=పాపమునుండి, ప్రముఞ్చ్తస్థ=అతిశయముగ విడిపించుచున్నవారై, ఆగత=రండు. మా అప భూతన=తొలఁగిపోవలదు.

తాత్పర్యము: గృహమునందు చేయఁబడుచున్న యజ్ఞము కల ఓ మరుద్దేవతలారా! మమ్ము పాపమునుండి అధికముగ విడిపించుచున్నవారై ఈ కర్మయందు రండు. ఒకప్పుడును తొలఁగి పోవలదు. ప్రధాన హవిస్సున కిది పురోనువాక్య.

18. అర్థము: హే మరుతః!=ఓ మరుద్దేవతలారా!, వయమ్=మేము, పూర్వీభిః=అనాది కాలమునుండి ప్రవృత్తములైన వియు, మహోభిః=మహనీయములుగాన, శరద్భిః=సంవత్సరములచేత, చర్షణీనామ్=మనుష్యులైన ఋత్విజులలో, (స్థిత్వా=ఉండి,) దదాశిమ హి=హవిస్సు నిచ్చుచున్నాము కదా!. (కావున మీరు ఈ కర్మయందు రండు.)

తాత్పర్యము: ఓ మరుద్దేవతలారా! యజమానులమైన మేము అనాది కాలమునుండి ప్రవృత్తములైనవియు, వ్రీహ్యాది సంపూర్ణతచే మహనీయములైనవియునగు సంవత్సరములచేత ఋత్విజులలో ఉండి మీకు హవిస్సు నిచ్చుచున్నాము కనుక మీరు ఈ కర్మయందు రండు. పూర్వోక్త హవిస్సునకే ఇది యాజ్య.

19. అర్థము: హే మరుతః!=ఓ మరుత్తులారా!, బుధ్నియా (ని)=అనాది కాలమునుండి ప్రవృత్తములైన, వః=మీయొక్క, మహాంసి=తేజస్సులు, ప్రేరతే=ప్రకర్షతో ప్రవృత్తము లైనవి. ప్రయజ్యవః=ప్రకృష్టమైన యాగముతోకూడిన మీరు, నామాని="గృహమేధినః, మరుతః" ఇత్యాదులైన మీ నామములను, ప్ర తిరధ్వమ్=ప్రకర్షముతో వెల్లడించుఁడు. సహస్రియమ్=సహస్ర సంవత్సరార్హమైనదియు, గృహమేధీయమ్=గృహమేధులైన మిమ్ము ఉద్దేశించి, దమ్యమ్=ఈయఁబడుచున్నదియునగు, ఏతం భాగమ్=ఈ పురోడాశరూప భాగమును, జుషధ్వమ్=సేవించుఁడు.

తాత్పర్యము: ఓ మరుద్దేవతలారా! అనాది కాలమునుండి ప్రవృత్తములైన మీ తేజస్సులు ప్రకర్షముతో ఉంటున్నవి. గొప్ప యాగముతో కూడిన మీరు "గృహమేధీ, మరుత్" ఇత్యాదికములైన మీ పేర్లను ప్రఖ్యాపించుఁడు. మీరు మేము ఇచ్చుచున్న ఈ పురోడాశరూప భాగమును సేవించుఁడు. ఈ పురోడాశము సహస్ర నామక యాగమున కర్హమైనది. పూర్వోక్త హవిస్సునకే ఇది వికల్పితమైన యాజ్య.

20. అర్థము: యువతిఃఁమంత్రముచే మిశ్రితమును, హవిష్మతీఁహవిస్సుతో కూడినదియు, ఘృతాచీఁఘృతముచే పుష్ట మైనదియునగు ఈ ఆహుతి, దోషావస్తోఃఁరాత్రియందు పగటియందును, సుదక్షమ్ఁమిక్కిలి నిపుణుఁడైన, యమ్ఁఏ స్విష్టకృదగ్నిని, ఉపైతిఁపొందుచున్నదో, ఏనమ్ఁఈ స్విష్టకృదగ్నిని, అరమతిఃఁవిశ్రాంతి రహితుఁడైన, వసూయుఃఁధనము నిచ్ఛయించుచున్న యజమానుఁడు, స్వా హవిషాఁస్వీయ హవిస్సుచే, ఉపైతిఁపొందు (సేవించు) చున్నాఁడు.

తాత్పర్యము: ఆజ్యముతో నిండియున్న ఈ ఆహుతి మంత్రపూర్వకముగ రాత్రియందు పగటియందును స్విష్టకృదగ్ని యందు ఉంచఁబడుచున్నది. యజమానుఁడు ధనేచ్ఛ కలవాఁడై ఒకప్పుడును విశ్రాంతి లేకుండ తన హవిస్సుచే ఆ స్విష్టకృదగ్నిని సేవించుచున్నాఁడు. అచటనే స్విష్టకృదగ్నికి ఇది పురోనువాక్య.

21. అర్థము: హే అగ్నే!ఁఓ యగ్నీ!, వీతతమాని=అత్యంత మనోహరములైన, ఇమఃఁ (ఇమాని) హవ్యా(ని)ఁఈ హవిస్సులను, దేవతాతిమ్ అచ్ఛఁదేవతల నభిముఖముగ పొందుటకు, అజస్రఃఁవిశ్రాంతి లేనివాఁడవై, వక్షిఁవహించుము. నఃఁమాయొక్క, సురభీణిఁసుగంధ యుక్తములైన హవిస్సులను, ప్రతీమ్ఁప్రత్యేక ముగనే, వియన్తుఁదేవతలు భక్షింతురు గాక.

తాత్పర్యము: ఓ యగ్నీ! అత్యంత మనోహరములైన ఈ హవిస్సులను దేవతల నభిముఖముగ పొందుటకై నిరంతరము వహించుము. అస్మత్సంబంధములైన సుగంధయుక్త హవిస్సులను ప్రత్యేకముగనే దేవతలు భక్షింతురు గాక. పూర్వోక్త స్విష్టకృదగ్నికి ఇది యాజ్య.

22. అర్థము: హే కణ్వాఃఁకణ్వ ప్రభృతులైన ఓ వేదాచార్యులారా!, వఃఁమీకు, క్రీడమ్ఁక్రీడాకారణమును, మారుతమ్ఁమరుత్తుల సంబంధియు, అనర్వాణమ్ఁశత్రువులచే తిరస్కరించఁబడనిదియు, రథేష్ఠమ్ఁరథప్రేరణము నందు సమర్థమునగు, శర్ధఃఁబలమును, అభిఁఅంతటను, ప్రగాయతఁవైదిక స్తోత్రములచే ప్రకర్షముగ గానము చేయుఁడు.

తాత్పర్యము: కణ్వప్రభృతులైన వేదాచార్యులారా!, 'క్రీడం మారుతమ్' ఇత్యాది విశేషణ విశిష్టమైన బలమును అంతటను వైదిక స్తోత్రములచే ప్రకర్షముగ గానము చేయుఁడు. "భ్రాతృవ్యో వా అర్వా" అను శ్రుతి అర్వన్ శబ్దమును భ్రాతృవ్యార్థకముగ పేర్కొనినది. "మరుద్భ్యః క్రీడిభ్యః పురోడాశగ్ం సప్తకపాలం నిర్వపతి సాకగ్ం సూర్యేణోద్యతా" అని చెప్పఁబడిన హవిస్సునకు ఇది పురోనువాక్య.

23. అర్థము అత్యాసఃఁనఁసతత గమన శీలము కలిగిన అశ్వములవలె, స్వఞ్చఃఁశోభన గమనము కలవారును, యక్ష దృశఃఁమర్యాఃఁనఁయాగదర్శనార్థులైన మర్త్యులవలె, (ఔత్సుక్యేన అత్ర సమాగతాఃఁఉత్సుకతతో ఇచటకు వచ్చినవారును,) హర్మ్యేష్ఠాఃఁశిశవఃఁనఁప్రాసాదము నారోహించిన రాజబాలకులవలె, శుభ్రాఃఁపర్వతము లందు సంచరించుచున్నవారును, వత్సాసఃఁనఁఅత్యంత బాలవత్సములవలె, ప్రక్రీడినఃఁప్రకర్షముగ క్రీడించు చున్న వారును, పయోధాఃఁమేఘములందు జలము నుంచుచున్నవారునగు, యే మరుతఃఁఏ వాయుదేవ తలు, శుభయన్తఃఁ(తమ సంచారముచే సర్వజగత్తును) అలంకరించుచున్నారో, (తేఁఆ వాయుదేవతలు, అస్మాన్ అనుగృహ్ణన్తుఁమమ్ము అనుగ్రహింతురు గాక.)

తాత్పర్యము: తమసంచారముచే సర్వజగత్తును అలంకరించుచున్న వాయుదేవతలు మమ్ము అనుగ్రహింతురు గాక. ఆ వాయుదేవతలు సతత గమన శీలము కలిగిన అశ్వములవలె శోభన గతులు కలవారు. యాగమును దర్శించు టకై వచ్చిన మర్త్యులవలె ఉత్సాహముతో ఇచటకు వచ్చినవారు. ప్రాసాదముల నారోహించిన రాజబాలకుల వలె పర్వతములందు సంచరించువారు. అత్యంత బాలవత్సములు శీఘ్రముగ అటునిటు పరుగిడుచుండువిధ మున ప్రకర్షముగ అచటచట సంచరించుచున్నవారు. మేఘముల నుత్పాదింపఁజేసి ఆ మేఘములందు జలము నుంచువారు. పూర్వోక్త హవిస్సునకు ఇది యాజ్య.

24. అర్థము: యద్ధ=ఏ వాయుదేవతలైతే, యామేషు=జలనియామకములైన మేఘములందు, యుఞ్జతే=జలమును సమకూర్చుచున్నారో, క్రీడయః=క్రీడాపరులును, ధునయః=కంపయుక్తులును, భ్రాజదృష్టయః=విద్యుద్రూప దీప్తి దృష్టిగా గలవారును, ధూతయః=శత్రువుల కంపనమునకు హేతువులునగు, తే=ఆ వాయుదేవతలు, మహిత్వమ్=తమ మహిమను, స్వయం వనయన్త=స్వయముగనే వ్యవహరించుచున్నారు. లేదా, స్తుతించుచున్నారు. ఏషామ్=ఈ వాయుదేవతలయొక్క, అజ్మేషు=గమనములందు, భూమిః=భూమి, విధురేవ=భర్తృ రహిత స్త్రీవలెనే, రేజతే=కంపించుచున్నది.

తాత్పర్యము: వాయుదేవతలు జలనియామకములైన మేఘములందు జలమును సమకూర్చుచున్నారు. ఆ వాయుదేవతలు క్రీడాపరులు. చలించువారు. విద్యుద్రూపమైన దీప్తి దృష్టిగా గలవారు. శత్రువుల కంపనమునకు హేతువులు. అట్టి వాయుదేవతలు తమ మహిమను స్వయముగనే స్తుతించుచున్నారు. ఇటువంటి వాయుదేవతలు పయనించుచుండగా భూమి భర్తృ రహితయైన స్త్రీవలె కంపించుచున్నది. పూర్వోక్త హవిస్సునకు ఇది మఱియొక పురోనువాక్య.

25. అర్థము: హే మరుతః=ఓ వాయుదేవతలారా!, యత్=ఎప్పుడు, వయః ఇవ=పక్షులవలె, యూయమ్=మీరు, కేనచిత్ పథా=ఒకానొక మార్గముచేత, ఉపహ్వరేషు=దగ్గఱకు చేరి కొట్టదగిన మేఘములయందు, యయిమ్=గతిని, అచిధ్వమ్=సంపాదించితిరో, (తదానీమ్=అప్పుడు,) కోశాః=ధనపూర్ణ గృహ సదృశములైన జలపూర్ణ మేఘములు, వః=మీయొక్క, రథేషు=రథములు, ఉప ఆ=సమీపమునకు రాగా; శ్చోతన్తి=జలమును స్రవింపజేయుచున్నవి. (యూయమపి=మీరు కూడ,) అర్చతే=పూజించుచున్న యజమానునికొఱకు, మధువర్ణమ్=మధుర రసోపేత జలమును, ఆ ఉక్షత=అంతటను చల్లుడు.

తాత్పర్యము: ఓ వాయుదేవతలారా! పక్షులవలె మీరు ఏదియేని ఒక మార్గముచే సమీపించి జలముతో నిండిన మేఘమును కొట్టినప్పుడు ధనముతో నిండిన గృహములవంటి జలముతో నిండియున్న మేఘములు మీ రథములు దగ్గఱకు రాగానే జలమును స్రవించును. మీరు కూడ పూజించుచున్న యజమానునికొఱకు మధుర రసముతో కూడియున్న జలమును అంతటను చల్లుడు. పూర్వోక్త హవిస్సునకే ఇది వికల్పితమైన యాజ్య.

26. అర్థము: విశ్పతిమ్=ప్రజాపాలకుడును, హవ్యవాహమ్=దేవతలకై హవిస్సును వహించువాడును, పురుప్రియమ్=బహు యజమానులకు ప్రీతి హేతువునగు, అగ్నిమ్ అగ్నిమ్=ఆ యా యాగమునందలి స్విష్టకృదగ్నిని, హవీమభిః=ఆహ్వానపరములైన హవిస్సులచే, (యజమానాః=యజమానులు,) సదా=ఎల్లపుడు, హవన్త=ఆహ్వానించుచున్నారు.

తాత్పర్యము: యజమానులు స్విష్టకృదగ్నిని సర్వదా హవిస్సులచే ఆహ్వానించుచున్నారు. స్విష్టకృదగ్ని ప్రజాపాలకుడు. దేవతలకై హవిస్సును వహించువాడు. అనేక యజమానులకు ప్రీతిహేతువు. పూర్వోక్త స్విష్టకృదగ్నికే ఇది పురోనువాక్య.

27. అర్థము: శశ్వన్తః=నిరంతరము అనుసరించి ఉంటున్న ఋత్విజులు, ఘృతశ్చుతా=ఆజ్యము స్రవించుచున్న, స్రుచా సహితాః=స్రుక్కుతో కూడినవారై, తమ్ అగ్నిమ్=ఆ యగ్నిదేవుని, హవ్యాయ వోఢవే=హవిస్సును వహించుటకై, ఈడతే హ=స్తుతించుచున్నారు కదా!

తాత్పర్యము: నిరంతరము అగ్ని ననుసరించి ఉంటున్న ఋత్విజులు ఆజ్యము ప్రవించు స్రుక్కును కలిగియున్నవారై హవిస్సును వహించుటకై అగ్నిదేవుని స్తుతించుచున్నారు కదా! పూర్వోక్త స్విష్టకృదగ్నికి ఇది యాజ్య.

28. అర్థము: "ఇన్ద్రాగ్నీ రోచనా దివః" ఇది "ఇన్ద్రాగ్నీ రోచనా దివః" ఇత్యాది పురోనువాక్యకు ప్రతీక. "శ్నథద్వృత్రమ్" ఇది "శ్నథద్వృత్రమ్" ఇత్యాది యాజ్యకు ప్రతీక. "ఐన్ద్రాగ్న మేకాదశకపాల మైన్ద్రం చరుం వైశ్వకర్మణ మేకకపాలమ్" అని మూఁడు హవిస్సు లామ్నాతము లైనవి. వానిలో ఐన్ద్రాగ్న హవిస్సునకు సంబంధించిన యాజ్యా పురోనువాక్యలకు ఇవి ప్రతీకలు.

29. అర్థము: "ఇన్ద్రం వో విశ్వతస్పరి" ఇది "ఇన్ద్రం వో విశ్వతస్పరి" ఇత్యాది పురోనువాక్యకు ప్రతీక. "ఇన్ద్రం నరః" ఇది "ఇన్ద్రం నరః" ఇత్యాది యాజ్యకు ప్రతీక. ఇవి ఐంద్ర హవిస్సునకు సంబంధించిన యాజ్యానువాక్యలకు ప్రతీకలు. ఈ ఉభయము "ఇన్ద్రం వో విశ్వతస్పరి హవామహే" అనెడి అనువాకమునందు వ్యాఖ్యానించఁబడినది.

30. అర్థము: "విశ్వకర్మ న్హవిషా వావృధానః" ఇది "విశ్వకర్మ న్హవిషా" ఇత్యాది పురోనువాక్యకు ప్రతీక. "విశ్వకర్మ న్హవిషా వర్ధనేన." ఇది "విశ్వకర్మ న్హవిషా వర్ధనేన" ఇత్యాది యాజ్యను ప్రతీక. ఇవి వైశ్వకర్మణ హవిస్సునకు సంబంధించిన యాజ్యా పురోనువాక్యలకు ప్రతీకలు. ఈ ఉభయము "యా ఇమా విశ్వా భువనాని జుహ్వత్" అనెడి అనువాకమునందు వ్యాఖ్యానించఁబడినది.

త్రయోదశానువాకము సమాప్తము.

చతుర్థాష్టకమునందు తృతీయ ప్రపాఠకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే చతుర్థః ప్రపాఠకః।

తత్ర ప్రథమోఽనువాకః।

హరిః ఓమ్

మూలము: [1]రశ్మిరసి క్షయాయ త్వా క్షయం జిన్వ ప్రేతిరసి ధర్మాయ త్వా ధర్మం జిన్వాన్వితిరసి దివే త్వా దివం జిన్వ సంధిరస్యన్తరిక్షాయ త్వాఽన్తరిక్షం జిన్వ ప్రతిధిరసి పృథివ్యై త్వా పృథివీం జిన్వ విష్టమ్భోఽసి వృష్ట్యై త్వా వృష్టిం జిన్వ ప్రవాఽస్యహ్నే త్వాఽహర్జిన్వానువాఽసి రాత్ర్యై త్వా రాత్రిం జిన్వోశిగసి (౧)వసుభ్యస్త్వా వసూఞ్జిన్వ ప్రకేతోఽసి రుద్రేభ్యస్త్వా రుద్రాఞ్జిన్వ సుదీతిరస్యాదిత్యేభ్యస్త్వా ఽఽదిత్యాఞ్జిన్వౌజోఽసి పితృభ్యస్త్వా పితౄఞ్జిన్వ తన్తురసి ప్రజాభ్యస్త్వా ప్రజా జిన్వ పృతనాషాడసి పశుభ్యస్త్వా పశూఞ్జిన్వ [3]రేవదస్యోషధీభ్య స్త్వోషధీర్జిన్వాభిజిదసి యుక్ష్వైన్ద్ర్యా త్వేన్ద్రం జిన్వాధిపతిరసి ప్రాణాయ (౨)త్వా ప్రాణం జిన్వ యన్తాఽస్యపానాయ త్వాఽపానం జిన్వ సగ్ంసర్పోఽసి చక్షుషే త్వా చక్షుర్జిన్వ వయోధా అసి శ్రోత్రాయ త్వా శ్రోత్రం జిన్వ త్రివృదసి [4]ప్రవృదసి సంవృదసి వివృదసి సగ్ంరోహోఽసి నీరోహోఽసి ప్రరోహోఽస్యనురోహోఽసి [5]వసుకోఽసి వేష్శ్రిరసి వస్యష్టిరసి ॥ 3 ॥ (ఉశిగసి ప్రాణాయ త్రిచత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే చతుర్థప్రపాఠకే ప్రథమోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: తృతీయ ప్రపాఠకమునందు చయనకర్మకు సంబంధించిన పంచ చితులు చెప్పఁబడినవి. ఈ చతుర్థ ప్రపాఠకమునందు పంచమ చితియొక్క శేషభాగము సర్వము విధించఁబడుచున్నది. ఈ ప్రథమానువాకమునందు స్తోమభాగ నామకములైన ఇష్టకలు చెప్పఁబడుచున్నవి. త్రిసృదాది స్తోమయుక్తములైన బహిష్పవమానాది స్తోత్రములను పొందునట్టి "రశ్మిరసి" త్యాది మంత్రములు స్తోమభాగము లనఁబడును. ఈ స్తోమభాగాఖ్యములైన "రశ్మిరసి"త్యాది మంత్రములచే ఉపధేయములైన ఇష్టకలు కూడ స్తోమభాగ నామకము లగును.

1. అర్థము: (హే ఇష్టకే!=ఓ యిష్టకా!, త్వమ్=నీవు,) రశ్మిః=ఆదిత్య రశ్మిరూపము, అసి=అగుచున్నావు. (అతః=ఇందువలన,) క్షయాయ=నివాస సిద్ధికై, త్వా=నిన్ను, ఉపదధామి=ఉపధానము చేయుచున్నాను. (త్వం చ=నీవును, అస్మాకమ్=మాకు,) క్షయమ్=నివాసమును, ప్రిణయ=సంపాదించుము. ప్రేతిః=ప్రకృష్ట గతి కల దానవు, అసి=అగుచున్నావు. త్వా=నిన్ను, ధర్మాయ=విహిత కర్మానుష్ఠానముకొఱకు, ఉపదధామి=ఉపధానము చేయుచున్నాను. ధర్మమ్=విహిత కర్మానుష్ఠానమును, జిన్వ=సంపాదించుము. అన్వితిః=అనుకూల గతి కలదానవు, అసి=అగుచున్నావు. త్వా=నిన్ను, దివే=స్వర్గముకొఱకు, ఉపదధామి. దివమ్=స్వర్గమును, జిన్వ=సంపాదించుము. సంధిః=ద్యావాపృథువుల మధ్యదేశము, అసి. అన్తరిక్షాయ=గంధర్వలోక భాగము కొఱకు, త్వా=నిన్ను, ఉపదధామి. అన్తరిక్షమ్, జిన్వ. ప్రతిధిః=భూలోక భాగము, అసి. త్వా, పృథివ్యై=భూలోకభాగము కొఱకు, ఉపదధామి. పృథివీమ్, జిన్వ. విష్టమ్భః=మేఘ స్వరూపము, అసి. వృష్ట్యై=వర్షముకొఱకు, త్వా, ఉపదధామి. వృష్టిమ్, జిన్వ. ప్రవా=ఉషఃకాల స్వరూపము, అసి. అహ్నే=అహస్సిద్ధికొఱకు, త్వా, ఉపదధామి. అహఃఅహస్సును, జిన్వ=సంపాదించుము (కలుగఁజేయుము).

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు ఆదిత్య రశ్మ్యాది స్వరూప మగుచున్నావు. నిన్ను మాయొక్క నివాసాదుల సిద్ధికొఱకు ఉపధానము చేయుచున్నాను. కావున మాకు నివాసాదులను సంపాదించుము. ఈ మంత్రమును పఠించుచు చితికి తూర్పుదిక్కున ఏడు స్తోమభాగేష్టకల నుపధానము చేయవలెను. మిగిలిన తాత్పర్యము సులభము. సంధి యనఁగా ద్యావాభూముల మధ్యవర్తి దేశము. అదియే గంధర్వాది లోకభాగమైన అంతరిక్షము. ధర్మమనఁగా వేద విహిత కర్మానుష్ఠానము. విశేషేణ స్తభ్యతే=ధార్యతే జలమత్రేతి విష్టమ్భః=మేఘము. మేఘమునందు విశేషముగ జలము ధరింపఁబడియుండును. ప్రథమం వాతి=గచ్ఛతి=ప్రవర్తతే ఇతి, ప్రవా=ఉషఃకాలము. అహస్సు ఉషఃకాలముతో ఆరంభ మగును. అనఁగా సూర్యోదయమునకు పూర్వమే ఉషఃకాలము ప్రవృత్త మగునని భావము.

2. అర్థము: (హే ఇష్టకే!=ఓ యిష్టకా!, త్వమ్=నీవు,) అనువా=సాయంసంధ్యా రూపము, అసి=అగుచున్నావు. రాత్రియై=రాత్రి సిద్ధించుటకై, త్వా=నిన్ను, ఉపదధామి=ఉపధానము చేయుచున్నాను. రాత్రిమ్=రాత్రిని, జిన్వ=సంపాదించుము. ఊశిక్=వసువులచే కోరఁబడినదానవు, అసి=అగుచున్నావు. (అతః=ఇందువలన), వసుభ్యః=వసువుల ప్రీతికొఱకు, త్వా, ఉపదధామి. వసూన్=వసుదేవతలను, జిన్వ=సంతోషపఱచుము. ప్రకేతః=రుద్రులయొక్క, ప్రకేత(కోరిక) స్వరూపము, అసి. (అతః,) రుద్రేభ్యః=రుద్రుల ప్రీతికొఱకు, త్వా, ఉపదధామి. రుద్రాన్=రుద్రులను, జిన్వ=సంతోషపఱచుము. సుదీతిః=శోభన దీప్తిరూపము, అసి=అగుచున్నావు. (అతః,) ఆదిత్యేభ్యః=ఆదిత్యుల ప్రీతికొఱకు, త్వా, ఉపదధామి. ఆదిత్యాన్=ఆదిత్యులను, జిన్వ=సంతోషపఱచుము. ఓజః=పితృదేవతలయొక్క అనుగ్రహ సమర్థరూప బల స్వరూపము, అసి. అతః, పితృభ్యః=పితృదేవతల ప్రీతికొఱకు, త్వా, ఉపదధామి. తన్తుః=పుత్ర పౌత్రాది సాంతత్య రూపము, అసి. అతః, ప్రజాభ్యః=పుత్ర పౌత్రాదుల సిద్ధికొఱకు, త్వా, ఉపదధామి. ప్రజాః=పుత్ర పౌత్రాది ప్రజలను, జిన్వ=సంపాదించుము. పృతనాషాట్=పరకీయ సేనను పరిభవించుదానవు, అసి. అతః, పశుభ్యః=గవాది పశువుల సిద్ధికొఱకు, త్వా, ఉపదధామి. పశూన్=గవాది పశువులను, జిన్వ=సంపాదించుము.

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు సాయంసంధ్యా స్వరూప మగుచున్నావు. కనుక రాత్రి సిద్ధించుటకొఱకు నిన్ను ఉపధానము చేయుచున్నాను. రాత్రిని కలుగఁజేయుము. నీవు అష్టవసువులచే కోరఁబడుధాన వగుచున్నావు. కనుక వసువుల ప్రీతికొఱకు నిన్ను ఉపధానము చేయుచున్నాను. వసువులను సంతోషపఱచుము. రుద్రుల కోరికవు అగుచున్నావు. కనుక నిన్ను రుద్రుల ప్రీతికొఱకు ఉపధానము చేయుచున్నాను. రుద్రులను సంతోషపఱచుము. శోభన దీప్తి స్వరూపము అగుచున్నావు. కనుక ఆదిత్యుల ప్రీతికొఱకు నిన్ను ఉపధానము చేయుచున్నాను. ఆదిత్యులను సంతోషపఱచుము. పితృదేవతలయొక్క అనుగ్రహ సమర్థమైన ఋక స్వరూప మగుచున్నావు. కనుక పితృదేవతల ప్రీతికొఱకు నిన్ను ఉపధానము చేయుచున్నాను. పితృదేవతలను సంతోషపఱచుము. నీవు పుత్ర పౌత్రాది సంతత సిద్ధి స్వరూప మగుచున్నావు. కనుక పుత్ర పౌత్రాదుల సంతత సిద్ధికొఱకు నిన్ను ఉపధానము చేయుచున్నాను. పుత్ర పౌత్రాదులను సంతోషపఱచుము. తమ గవాది పశువుల నపహరించుటకై వచ్చిన పరకీయ సేన పృతన యనఁబడును. అట్టి సేనను పరిభవించు దానవగుచున్నావు. కనుక గవాది పశువుల రక్షణముకొఱకు నిన్ను ఉపధానము చేయుచున్నాను. గవాది పశువులను సంతోషపఱచుము. ఈ ఏడు మంత్రములను పఠించుచు పంచమ చితికి దక్షిణ దిక్కునందు ఏడు స్తోమభాగేష్టకల నుపధానము చేయవలెను. అను=సూర్యాస్తమయాత్ పశ్చాత్, వాతి=చరతి=ప్రయాతీతి అనువా=సాయంసంధ్యా. సూర్యాస్తమయానంతరము ప్రవర్తించునది కనుక అనువ యనఁగా సాయం సంధ్య యని వ్యుత్పత్త్యర్థము. పృతనా=స్వకీయ గవాది పశువుల నపహరించుటకు వచ్చిన పరకీయ సేన. పృతనాం సహతే=అభిభవతీతి, పృతనాషాట్=పృతనను అభిభవించునది.

౩. అర్థము: (హే ఇష్టకే!=ఓ యిష్టకా!, త్వమ్=నీవు,) రేవత్=ఓషధి సాధ్యమైన ధన మనెడి జీవన స్వరూపము, అసి=అగుచున్నావు. అతః=ఇందువలన, త్వా=నిన్ను, ఓషధీభ్యః=ఓషధుల సిద్ధికొఱకు, ఉపదధామి=ఉపధానము చేయుచున్నాను. ఓషధీః=ఓషధులను, జిన్వ=సంపాదించుము. అభిజిత్=శత్రువుల నభిభవించునట్టి, యుక్త గ్రావా=పాషాణ సదృశ వజ్రాయుధమును చేతియందు గ్రహించిన ఇంద్ర స్వరూపము, అసి. అతః, ఇన్ద్రాయ=ఇంద్రుని ప్రీతికొఱకు, త్వా=నిన్ను, ఉపదధామి. ఇన్ద్రమ్=ఇంద్రుని, జిన్వ=సంతోషపఱచుము. అధిపతిః=చక్షురాదులైన ఇంద్రియములనధిష్ఠించి పాలించునట్టి శ్వాసరూప ప్రాణవాయు స్వరూపము, అసి. అతః, త్వా, ప్రాణాయ=ప్రాణవాయువుకొఱకు, ఉపదధామి. ప్రాణమ్, జిన్వ=సంతోషపఱచుము. యన్తా=బహిర్నిర్గతమైన శ్వాస వాయువును మఱల అంతఃప్రవేశమునకై నియమించునట్టి అపాన మనెడి వాయువిశేష స్వరూపము, అసి. అతః, అపానాయ=అపానవాయు ప్రీతికొఱకు, త్వా, ఉపదధామి, అపానమ్=అపాన మనెడి వాయువిశేషమును, జిన్వ=సంతోషపఱచుము. సర్పసర్పిః=దృష్టిస్వరూపము, అసి. అతః, చక్షుషే=దృష్టి సిద్ధికొఱకు, త్వా, ఉపదధామి. చక్షుః=దృష్టిని, జిన్వ=సంపాదించుము. వయోధాః=శ్రోత్రేంద్రియ శక్తి స్వరూపము, అసి. అతః, త్వా, శ్రోత్రాయ=శ్రోత్రేంద్రియ శక్తికొఱకు, ఉపదధామి. శ్రోత్రమ్=శ్రోత్రేంద్రియ శక్తిని, జిన్వ=సంపాదించుము. త్రివృత్=మిథునీభావ స్వరూపము, అసి=అగుచున్నావు.

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు ఓషధి సాధ్యమైన జీవన రూప ధనస్వరూప మగుచున్నావు. కనుక ఓషధుల సిద్ధికొఱకు నిన్ను ఉపధానము చేయుచున్నాను. ఓషధులను సంపాదించుము. రాఃఅస్య అస్తీతి రేవత్=ధనము కల దని వ్యుత్పత్తి. మిగిలిన తాత్పర్యము ఈ విధముగనే గ్రహించఁదగినది. వెలుపలకు వెలువడునట్టి శ్వాసరూప వాయువిశేషము ప్రాణ మనఁబడును. వెలుపలకు వెలువడిన శ్వాసవాయువును అంతఃప్రవేశమునకై నియమించునట్టి వాయువిశేషము అపాన మనఁబడును. సమ్యక్ సర్పయతి=బలేన ప్రవర్తయతి మాం చయన ధనస్వీకరణాయేతి సంసర్పిః=దృష్టిః. చయన ధనమును స్వీకరించుటకై నన్ను బలముతో ప్రవర్తింపఁజేయునది దృష్టియని యర్థము. వయఃఇవ ధావతీతి వయోధాః. పక్షివలె పరుగిడునది. అనఁగా:— పక్షి అచ్చటచ్చటకు వెళ్ళి స్వకార్యమును సాధించుకొనును. ఆ విధముగ శ్రోత్రేంద్రియశక్తి ఆ యా శబ్దమును పొంది నిశ్చయించును. అట్టి శ్రోత్రేంద్రియశక్తి స్వరూపమని అర్థము. త్రిభిః ఆవృతఃఅవయవ

విశేషాః యస్య మిథునీభావస్య సః త్రివృత్=పుమాన్, యోషిత్, సఙ్గశ్చేతి అవయవ త్రయమ్. పురుషుఁడు స్త్రీ, ఉభయుల సంగమము అను మూఁడు అవయవములు కలది మిథునీభావమని సమాసార్థము. ఇష్టక అట్టి మిథునీభావరూపముగ వర్ణించఁబడినది. ఈ ఏడు మంత్రములను పఠించుచు పంచమ చితికి పశ్చిమ దిక్కు నందు ఏడు స్తోమభాగేష్టకలను ఉపధానము చేయవలెను.

4. అర్థము: హే ఇష్టకే!=ఓ యిష్టకా!, త్వమ్=నీవు, ప్రవృత్=ప్రవృత్స్వరూపము, అసి=అగుచున్నావు. సంవృత్=సంవృత్స్వరూపము, అసి. వివృత్=వివృత్స్వరూపము, అసి. సంరోహాః=సంరోహ స్వరూపము, అసి. నీరోహాః=నీరోహ స్వరూపము, అసి. ప్రరోహాః=ప్రరోహ స్వరూపము, అసి. అనురోహాః=అనురోహ స్వరూపము, అసి.

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు ప్రవృదాది స్వరూప మగుచున్నావు. ప్రవృత్=స్త్రీపురుషుల సంసర్గానంతరము కలుగునట్టి ప్రవృత్తి. సంవృత్=ప్రవృత్త్యనంతరము కలిగెడి సమ్యగ్వ్యాపారము. వివృత్=ఆ వ్యాపారమునకు పిమ్మట కలిగెడి వివృత్తి. సంరోహాః=సంభోగానంతరము క్షేత్రమునందు బీజము నుంచుట. నీరోహాః=క్షేత్రమునందు ఉంచఁబడిన బీజము నిశ్శేషముగ గర్భాశయమునందు వ్యాపించుట. ప్రరోహాః=గర్భాశయమునందు వ్యాప్త మైన బీజము శరీరాకారముగ పరిణమించుట. అనురోహాః=పరిణామము చెందిన శరీరాకారమునకు పుత్రాది రూపమున అనుకూల ప్రాదుర్భావము. ఈ ఏడు మంత్రములను పఠించుచు పంచమ చితికి ఉత్తర దిక్కు నందు స్తోమభాగేష్టకల నుపధానము చేయవలెను.

5. అర్థము: హే ఇష్టకే!=ఓ ఇష్టకా!, త్వమ్=నీవు, వసుకః=ధనవంతుఁడైన పుత్రస్వరూపము, అసి=అగుచున్నావు. వేషశ్రీః=ప్రాప్తమైన ధనమును వృద్ధి చేయుదానవు, అసి. వస్యష్టిః=ప్రాప్త ధనాభివృద్ధిచే జీవించునట్టి స్వరూపము, అసి.

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు వసుకాది స్వరూప మగుచున్నావు. వసు=ధనమ్ అస్య అస్తీతి వసుకః=ధనీ పుత్రః=ధనవంతుఁడైన పుత్రుఁడు. వేషః=వ్యాప్తం ధనమ్. వేషమ్=ప్రాప్తం ధనం శ్రయతే=సేవతే ఇతి వేషశ్రీః=ప్రాప్త ధనము నభివృద్ధి చేయునట్టిది. వసినః=అభివృద్ధస్య ధనస్య, అష్టిః=భోజనం యస్యాసౌ వస్యష్టిః=ధనమును సంపాదించి, దానిని వృద్ధి చేసి, ఆ అభివృద్ధిచే జీవించునట్టిది. ఇచట ఇష్టక వసుకాది త్రయ స్వరూపముగ వర్ణించఁబడినది. ఈ మూఁడు మంత్రములను పఠించుచు వంచమ చితియొక్క మధ్యప్రదేశము నందు స్తోమభాగేష్టకల నుపధానము చేయవలెను.

ప్రథమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే చతుర్థప్రపాఠకే ద్వితీయోఽనువాకః

మూలము: [1]రాజ్ఞ్యసి ప్రాచీ దిగ్వసవస్తే దేవా అధిపతయోఽగ్నిర్హేతీనాం ప్రతిధర్తా త్రివృత్త్వా స్తోమః పృథివ్యాగ్ం శ్రయత్వాజ్యముష్ణ మవ్యథయ త్తన్భ్నాతు రథంతరగ్ం సామ ప్రతిష్ఠిత్యై [2]విరాడసి దక్షిణా దిగ్రుద్రాస్తే దేవా అధిపతయ ఇన్ద్రో హేతీనాం ప్రతిధర్తా పఞ్చదశస్త్వా స్తోమః పృథివ్యాగ్ం శ్రయతు ప్రఉగముష్ణ మవ్యథయ త్తన్భ్నాతు బృహత్సామ ప్రతిష్ఠిత్యై [3]సమ్రాడసి ప్రతీచీ దిక్ (౧)ఆదిత్యాస్తే దేవా అధిపతయః సోమో హేతీనాం ప్రతిధర్తా సప్తదశస్త్వా స్తోమః పృథివ్యాగ్ం శ్రయతు మరుత్వతీయముష్ణ మవ్యథయ త్తన్భ్నాతు వైరూపగ్ం సామ ప్రతిష్ఠిత్యై [4]స్వరాడస్యుదీచీ దిగ్విశ్వే తే దేవా అధిపతయో వరుణో హేతీనాం ప్రతిధర్తైకవిగ్ం శస్త్వా స్తోమః పృథివ్యాగ్ం శ్రయతు నిష్కేవల్యముష్ణ మవ్యథయ త్తన్భ్నాతు వైరాజగ్ం సామ ప్రతిష్ఠిత్యా [5]అధిపత్న్యసి బృహతీ దిఙ్మరుత స్తే దేవా అధిపతయః (౨)బృహస్పతి ర్హేతీనాం ప్రతిధర్తా త్రిణవత్రయస్త్రిగ్ంశౌ త్వా స్తోమౌ పృథివ్యాగ్ం శ్రయతాం వైశ్వదేవాగ్ని మారుతే ఉక్థే అవ్యథయన్తీ స్తభ్నీతాగ్ం శాక్వరరైవతే సామనీ ప్రతిష్ఠిత్యా [6]అన్తరిక్షాయర్షయస్త్వా ప్రథమజా దేవేషు దివో మాత్రయా వరిణా ప్రథన్తు విధర్తా చాయమధిపతిశ్చ తే త్వా సర్వే సంవిదానా నాకస్య పృష్ఠే స్వర్గే లోకే యజమానం చ సాదయన్తు ॥ 3 ॥

(ప్రతీచీ దిఙ్మరుత స్తే దేవా అధిపతయ శ్చత్వారిగ్ంశచ్చ।)

॥ ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే చతుర్థప్రపాఠకే ద్వితీయోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: ప్రథమానువాకమునందు స్తోమభాగ నామకములైన ఇష్టకలు చెప్పఁబడినవి. ఈ ద్వితీయానువాకమునందు 'నాకసత్' అనెడి ఇష్టకలు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: హే ఇష్టకే!=ఓ యిష్టకా! త్వమ్=నీవు, రాజ్ఞీ=విరాజిల్లుచున్న, ప్రాచీ దిక్=ప్రాగ్దిక్స్వరూపము, అసి=అగుచున్నావు. తే=నీకు, వసవః దేవాఃవసుదేవతలు, అధిపతయఃపాలకులు. అగ్నిఃఅగ్ని దేవుఁడు, హేతీనామ్=పరకీయములైన ఆయుధములకు, ప్రతిధర్తా=నిరాకర్త. త్రివృత్ స్తోమఃత్రివృత్ అనెడి స్తోమము, త్వా=నిన్ను, పృథివ్యామ్=పృథివియందు, శ్రయతు=స్థాపించుఁగాక. ఆజ్యమ్ ఉక్థమ్=ఆజ్య నామకమైన శస్త్రము, త్వా=నిన్ను, అవ్యథయత్=బాధారహితముగ చేయుచు, స్తభ్నాతు=దృఢముగ చేయుఁగాక. రథంతరం సామ=రథంతర సామము, ప్రతిష్ఠిత్యై=నీయొక్క ప్రతిష్ఠకొఱకు, (భవతు=అగుఁగాక.)

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు విరాజిల్లుచున్న ప్రాగ్దిక్స్వరూప మగుచున్నావు. అష్టసంఖ్యాకులైన వసుదేవతలు నిన్ను పాలించువారు. అగ్నిదేవుఁడు నీకు ఉపద్రవమును కలుగఁజేయునట్టి పరకీయములైన ఆయధములను నిరాకరించును. త్రివృత్స్తోమము నిన్ను పృథివియందు స్థాపించుఁగాక. "ప్ర వో దేవాయాగ్నయే" ఇత్యాదికమైన ఆజ్యనామక శస్త్రము నిన్ను బాధా రహితముగ చేయుచు దృఢముగఁ జేయుఁగాక. రథంతర సామము నీవు చిరకాలము ఉండుటకు అగుఁగాక. ఈ మంత్రమును పఠించుచు పంచమ చితికి తూర్పు దిక్కునందు నాకసత్తు లనెడి ఐదు ఇష్టకలను ఉపధానము చేయవలెను.

2. అర్థము: హే ఇష్టకే!=ఓ యిష్టకా!, త్వమ్=నీవు, విరాట్=విశేషముగ రాజిల్లుచున్న, దక్షిణా దిక్=దక్షిణ దిక్స్వరూపము, అసి=అగుచున్నావు. తే=నీకు, రుద్రాః దేవాఃఏకాదశ రుద్రదేవతలు, అధిపతయఃపాలకులు. ఇన్ద్రఃఇంద్రుఁడు, హేతీనామ్=ఉపద్రవ కరములైన పరకీయాయుధములకు, ప్రతిధర్తా=నిరాకర్త. పఞ్చదశఃస్తోమఃపంచదశ స్తోమము, త్వా=నిన్ను, పృథివ్యామ్=పృథివియందు, శ్రయతు=స్థాపించుఁగాక. ప్రఉగమ్ ఉక్థమ్="వాయురగ్రేగాఃఇత్యాదిక ప్రఉగ నామక శస్త్రము, అవ్యథయత్=బాధా రహితముగ చేయుచు, స్తభ్నాతు=దృఢముగఁ జేయుఁగాక. బృహత్ సామ='బృహత్' అను సామము, ప్రతిష్ఠిత్యై=నీయొక్క ప్రతిష్ఠకొఱకు (నీవు చిరకాలము ఉండుటకొఱకు), భవతు=అగుఁగాక.

తాత్పర్యము: పూర్వ మంత్ర తాత్పర్యమువలెనే ఈ మంత్రమునకు తాత్పర్యమును గ్రహించవలెను. తత్తన్నామ దేవతా సంబంధులైన త్రివృత్ పంచదశాద్యి స్తోమములు "సమిధ మా తిష్ఠ" అను చోటనే వ్యాఖ్యానించఁబడినవి. ఈ ద్వితీయ మంత్రమును పఠించుచు పంచమ చితికి దక్షిణ దిక్కునందు ఐదు 'నాకసత్' అను ఇష్టకలను ఉపధానము చేయవలెను.

3. అర్థము: హే ఇష్టకే!=ఓ ఇష్టకా!, త్వమ్=నీవు, సమ్రాట్=బాగుగ రాజిల్లుచున్న, ప్రతీచీ దిక్=పశ్చిమ దిక్స్వరూపము, అసి=అగుచున్నావు. తే=నీకు, ఆదిత్యాఃద్వాదశ ఆదిత్య దేవతలు, అధిపతయఃపాలకులు. సోమఃసోమ దేవుఁడు, హేతీనామ్=ఉపద్రవ కరములైన పరకీయాయుధములకు, ప్రతిధర్తా=నిరాకర్త. సప్తదశఃస్తోమఃసప్తదశ స్తోమము, త్వా=నిన్ను, పృథివ్యామ్=భూమియందు, శ్రయతు=స్థాపించుఁగాక. మరుత్వతీయమ్ ఉక్థమ్="ఆ త్వా రథం యథోతయఃఅనెడి మరుత్వతీయ నామక శస్త్రము, అవ్యథయత్=నిన్ను బాధా రహితముగ చేయుచు, స్తభ్నాతు=దృఢముగఁ జేయుఁగాక. వైరూపం సామ=వైరూప మనెడి సామము, ప్రతిష్ఠిత్యై=నీయొక్క ప్రతిష్ఠకొఱకు (నీవు చిరకాలము ఉండుటకొఱకు), భవతు=అగుఁగాక.

తాత్పర్యము: తాత్పర్యము పూర్వమువలెనే గ్రహింపఁదగినది. ఈ తృతీయ మంత్రమును పఠించుచు పంచమ చితికి పశ్చిమ దిక్కునందు ఐదు 'నాకసత్' అను ఇష్టకలను ఉపధానము చేయవలెను.

4. అర్థము: హే ఇష్టకే!=ఓ యిష్టకా!, త్వమ్=నీవు, స్వరాట్ ఉదీచీ దిక్=స్వయముగ రాజిల్లుచున్న ఉత్తర దిక్స్వరూపము, అసి=అగుచున్నావు. తే=నీకు, విశ్వే దేవాః=విశ్వేదేవతలు, అధిపతయః=పాలకులు. వరుణః=వరుణ=దేవుఁడు, హేతీనామ్=ఉపద్రవకరములైన వరకీయాయుధములకు, ప్రతిధర్తా=నిరాకర్త. ఏకవింశః స్తోమః=ఏకవింశ నామక స్తోమము, త్వా=నిన్ను, పృథివ్యామ్=భూమియందు, శ్రయతు=స్థాపించుఁగాక. నిష్కేవల్యమ్ ఉక్థమ్="అభి త్వా శూర నోనుమః" ఇత్యాదిక నిష్కేవల్య నామక శస్త్రము, అవ్యథయత్=నిన్ను బాధారహితముగ చేయుచు, స్తభ్నాతు=దృఢీకరించుఁగాక. వైరాజం సామ=వైరాజ మనెడి సామము, ప్రతిష్ఠిత్యై=నీయొక్క ప్రతిష్ఠకొఱకు (నీవు చిరకాలము ఉండుటకై), భవతు=అగుఁగాక.

తాత్పర్యము: పూర్వమువలెనే తాత్పర్యము గ్రహించఁదగినది. ఈ చతుర్థ మంత్రమును పఠించుచు పంచమ చితికి ఉత్తర దిక్కునందు 'నాకసత్' అను ఐదు ఇష్టకలను ఉపధానము చేయవలెను.

5. అర్థము: హే ఇష్టకే!=ఓ ఇష్టకా!, త్వమ్=నీవు, అధిపత్నీ=అధికముగ పాలించునట్టి, బృహతీ దిక్=బ్రౌఢయైన ఊర్ధ్వ దిక్స్వరూపము, అసి=అగుచున్నావు. తే=నీకు, మరుతః దేవాః=మరుత్తు లనెడి దేవతలు, అధిపతయః=పాలకులు. బృహస్పతిః=దేవగురువైన బృహస్పతి, హేతీనామ్=ఉపద్రవకరములైన వరకీయాయుధములకు, ప్రతిధర్తా=నిరాకర్త. త్రిణవ త్రయస్త్రింశౌ స్తోమౌ=త్రిణవ త్రయస్త్రింశ నామకములైన స్తోమములు, త్వా=నిన్ను, పృథివ్యామ్=భూమియందు, శ్రయతామ్=స్థాపించుఁగాక. వైశ్వదేవాగ్నిమారుతే ఉక్థే=వైశ్వదేవము, అగ్నిమారుతము అను శస్త్రములు, అవ్యథయన్తీ=నిన్ను బాధారహితముగ చేయుచు, స్తభ్నీతామ్=దృఢీకరించుఁగాక. శాక్వర రైవతే సామనీ=శాక్వరము, రైవతము అను సామములు, ప్రతిష్ఠిత్యై=నీయొక్క ప్రతిష్ఠకొఱకు (నీవు చిరకాలము ఉండుటకొఱకు) భవతామ్=అగుఁగాక.

తాత్పర్యము: పూర్వమువలెనే తాత్పర్యము గ్రహించఁదగినది. "తత్సవితు ర్వృణీమహే" ఇత్యాదికము వైశ్వదేవ నామక శస్త్రము. విశ్వేదేవతలు దేవతలుగాఁగల శస్త్రమని అర్థము. "వైశ్వానరాయ పృథుపాజసే" ఇత్యాదికము అగ్నిమారుత నామక శస్త్రము. అగ్ని, మరుత్తులు దేవతలుగాఁగల శస్త్రమని అర్థము. ఈ పంచమ మంత్రమును పఠించుచు పంచమ చితియొక్క మధ్యభాగమున ఒక నాకసదిష్టకను ఉపధానము చేయవలెను.

6. అర్థము: దేవేషు=దేవతలలో, ప్రథమజాః=ప్రథమమున జనించిన, ఋషయః=నారదాది ఋషులు, విధర్తా చ=ఇష్టకల నిష్పాదయితయు, అయమ్ అధిపతిశ్చ=ఈ ఇష్టక పాలకుఁడును, త్వా=నిన్ను (ఇష్టకను), అన్తరిక్షాయ=అంతరిక్షముకొఱకు (అంతరిక్షమును వ్యాపించుటకై), వరిణా=వరణీయమైన, దివః మాత్రయా=ఆకాశముయొక్క పరిమాణముచే, ప్రథన్తు=విస్తరింపఁజేయుదురు గాక. తే సర్వే=వారు అందఱు, సంవిదానాః=పరస్పరము ఐకమత్యము పొందినవారై, నాకస్య పృష్ఠే=స్వర్గసదృశమైన ఈ క్షేత్రముయొక్క ఉపరిభాగమునందు, త్వా=నిన్ను, సాదయన్తు=ఉంచుదురు గాక. యజమానం చ=యజమానుని కూడ, స్వర్గే లోకే=స్వర్గలోకమునందు, సాదయన్తు.

తాత్పర్యము: దేవతలలో ప్రథమమున జన్మించిన నారదాది ఋషులు, ఇష్టక నిష్పాదయిత, ఇష్టక పాలకుఁడును ఇష్టకవైన నిన్ను ఆకాశమును వ్యాపించుటకై వరణీయమైన ఆకాశ పరిమాణముతో విస్తరింపఁజేయుదురు గాక. ఆ నారదాది మహర్షులు మొదలగు వారందఱును పరస్పరము ఐకమత్యము పొందినవారై స్వర్గసదృశమైన ఈ క్షేత్రముయొక్క ఉపరిభాగమున నిన్ను ఉంచుదురు గాక. యజమానుని కూడస్వర్గలోకమునందు ఉంచుదురు గాక. ఈ మంత్రము పూర్వోక్త మంత్రముల వలెనే తృతీయమందును అనుషంజనీయము. ఈ మంత్రములచే దేవతలు నాకము (స్వర్గము) ను పొందిరి. కనుక ఈ మంత్రములు నాకసన్నామకములైనవి. నాకసన్నామక మంత్రములచే ఉపధేయములైన ఇష్టకలు కూడ నాకసన్నామకములైనవి.

ద్వితీయానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే చతుర్థప్రపాఠకే తృతీయోఽనువాకః।

మూలము: [1]అయం పురో హరికేశః సూర్యరశ్మిస్తస్య రథగృత్సశ్చ రథౌజాశ్చ సేనానిగ్రామణ్యో పుఞ్జిక స్థలా చ కృతస్థలా చాప్సరసౌ యాతుధానా హేతీ రక్షాగ్ంసి ప్రహేతి [2]రయం దక్షిణా విశ్వకర్మా తస్య రథస్వనశ్చ రథచిత్రశ్చ సేనానిగ్రామణ్యో మేనకా చ సహజన్యా చాప్సరసౌ దక్షవః పశవో హేతిః పౌరుషేయో వధః ప్రహేతి [3]రయం పశ్చాద్విశ్వవ్యచాస్తస్యరథప్రోతశ్చాసమరథశ్చ సేనానిగ్రామణ్యో ప్రమ్లోచన్తీ చ (౧)అనుమ్లోచన్తీ చాప్సరసౌ సర్పా హేతిర్వ్యాఘ్రాః ప్రహేతి [4]రయ ముత్తరాత్సంయ ద్వసుస్తస్య సేనజిచ్చ సుషేణశ్చ సేనానిగ్రామణ్యో విశ్వాచీ చ ఘృతాచీ చాప్సరసావాపో హేతిర్వాతః ప్రహేతి [5]రయ ముపర్యర్వా గ్వసుస్తస్య తార్క్ష్య శ్చారిష్టనేమిశ్చ సేనానిగ్రామణ్యా వుర్వశీ చ పూర్వచిత్తిశ్చాప్సరసౌ విద్యుద్దేతి రవస్ఫూర్జ న్ప్రహేతి [6]స్తేభ్యో నమస్తే నో మృడయన్తు తే యమ్ (ఆ)ద్విష్మో యశ్చ నో ద్వేష్టి తం వో జమ్భే దధా[7]మ్యాయోస్త్వా సదనే సాదయామ్యవత శ్ఛాయాయాం నమః సముద్రాయ నమః సముద్రస్య చక్షసే [8]పరమేష్ఠీ త్వా సాదయతు దివః పృష్ఠే వ్యచస్వతీం ప్రథస్వతీం విభూమతీం ప్రభూమతీం పరిభూమతీం దివం యచ్ఛ దివం దృగ్ంహ దివం మా హిగ్ంసీ ర్విశ్వస్మై ప్రాణాయాపానాయ వ్యానాయోదానాయ ప్రతిష్ఠాయై చరిత్రాయ సూర్యస్త్వాఽభి పాతు మహ్యా స్వస్త్యా ఛర్దిషా శంతమేన తయా దేవతయాఽఙ్గిరస్వద్ధువా సీద। [9]ప్రోథదశ్వో న

యవ॑నే అవిష్యన్యదా మహః సంవర॑ణా॒ద్వ్యస్థాత్। ఆద॑స్య॒ వాతో॒ అను॒ వాతి॑ శో॒చిర॑ధ॒స్మ॑ తే
ప్ర॑వ॒ణం కృ॒ష్ణమ॑స్తి ॥3॥ (ప్రమో॑చ॒న్తీ చ॒ యగ్ం స్వస్త్యా॒ష్టావిగ్ం॑శతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే చతుర్థప్రపాఠకే తృతీయో॒ఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: ద్వితీయానువాకమునందు నాకసదిష్టకలు చెప్పఁబడినవి. ఈ తృతీయానువాకమునందు చోడ నామకములైన ఇష్టకలు చెప్పఁబడుచున్నవి. పూర్వోక్తములైన నాకసదిష్టకలపైని ఈ చోడ నామకేష్టకోపధానము చేయవలెను. "చూడ=సంవరణే" అను ధాతువునుండి పుట్టిన చోడ శబ్దమునకు సంవరణ మని అర్థము. నాకసదిష్టకలపైని రంధ్రమును ఆచ్ఛాదించు వవి కనుక ఈ యిష్టకలకు చోడ నామము ఏర్పడినది.

1. అర్థము: అయమ్=ఈ యగ్ని, హరికేశః=హరిణ్యవర్ణ కేశ సమాన జ్వాలలు కలవాఁడును. సూర్యరశ్మిః=సూర్య సమాన రశ్మి కలవాఁడునై, పురః=తూర్పుదిక్కునందు, (వర్తతే=ఉంటున్నాఁడు). తస్య=ఆ యగ్నికి, రథగృత్సః చ=రథగృత్స నామకుఁడును, రథౌజాః చ=రథౌజ నామకుఁడునగు, సేనాని గ్రామణ్యౌ=సేనా నాయక గ్రామనాయకులును, ముఖ్యౌ (వరిచారకౌ=ముఖ్యపరిచారకులుగా, ఆస్తామ్=ఉండిరి). పుఞ్జికస్థలా చ=పుంజికస్థలయు, కృతస్థలా చ=కృతస్థలయు అను, అప్సరసౌ=అప్సరసలు, పరిచారికే=పరిచారికలుగా, ఆస్తామ్. హేతిః=క్రూర తీక్ష్ణ హేతి స్వరూపులైన, యాతుధానాః=రాక్షస జాతివిశేషములు, ప్రహేతిః=అతి క్రూరమును, అతితీక్ష్ణమునైన ఆయుధ స్వరూపులైన, రక్షాంసి=రక్షోజాతి విశేషములు, ఆసన్=ఉండిరి. హే ఇష్టకే!=ఓ యిష్టకా!, త్వమ్=నీవు, తదగ్నే స్వరూపా=ఆ యగ్ని స్వరూపవు.

తాత్పర్యము: తూర్పుదిక్కునందు ఒక అగ్ని కలఁడు. ఆ యగ్ని బంగారు రంగు కల కేశములవంటి జ్వాలలు కలవాఁడు. మఱియు సూర్యరశ్మివంటి రశ్మి కలవాఁడు. అతనికి రథగృత్సుఁడను సేనానాయకుఁడు, రథౌజుఁ డనెడి గ్రామనాయకుఁడును ముఖ్య పరిచారకులుగా నుండిరి. పుంజికస్థల కృతస్థల అను పేర్లు కల ఇద్దఱు అప్స రసలు పరిచారికలుగా నుండిరి. మఱియు యాతుధానులు రక్షస్సులు అను రాక్షస జాతివిశేషములు అతనికి కలరు. వారిలో యాతుధానులు క్రూరము తీక్ష్ణమునైన హేతి (ఆయుధ విశేష) స్వరూపులు. రాక్షసులు అతిక్రూరము అతి తీక్ష్ణమునైన ప్రహేతి (ఆయుధ విశేష) స్వరూపులు. ఓ యిష్టకా! నీవు ఈ సర్వము కలిగియుండిన అగ్నిస్వరూపవు. ఈ మంత్రము నుచ్చరించుచు ద్వేషింపఁదగిన శత్రువును మనస్సునఁ దలఁచుచు పంచమ చితికి తూర్పుదిక్కున నాకస దిష్టకలపైని అయిదు చోడ నామకములైన ఇష్టకల నుప ధానము చేయవలెను.

2. అర్థము: విశ్వకర్మా=అగ్నిహోత్రాది సర్వకర్మలు కల, అయమ్=ఈ యగ్ని, దక్షిణా (దక్షిణస్యామ్)=దక్షిణ దిక్కు నందు, (స్థితః=ఉన్నవాఁడు). తస్య=ఆ యగ్నికి, రథస్వనః చ=రథస్వన నామకుఁడును, రథచిత్రః చ=రథచిత్ర నామకుఁడును అను, సేనాని గ్రామణ్యౌ=సేనానాయక గ్రామనాయకులును, మేనకా చ=మేనకయు, సహజన్యా చ=సహజన్యయు అను, అప్సరసౌ=అప్సరసలును, (ఆసన్=ఉండిరి). దష్టవః=దంశన శీలములైన, పశవః=వ్యాఘ్రాది పశువు లనెడి, హేతిః=ఆయుధము, పౌరుషేయః=యుద్ధమునందు పురుష సంబంధియగు, వధః=వధరూపమైన, ప్రహేతిః=ప్రకృష్టమైన ఆయుధమును, అస్తామ్=ఉండెను. హే ఇష్టకే!, త్వమ్, తదగ్నిరూపా, అసి.

తాత్పర్యము: దక్షిణ దిక్కునందు అగ్నిహోత్రాది కర్మలు కలిగిన అగ్ని యుండెను. ఆ యగ్నికి రథస్వనుఁ డనెడి సేనానియు, రథేచిత్రుఁడను గ్రామనాయకుఁడును, మేనక, సహజన్య అనెడి అప్సరసలు నుండిరి. మఱియు కాటువేయు స్వభావము కల వ్యాఘ్రాది పశువుల రూపమైన ఆయుధమును, యుద్ధమునందు పురుషుఁడు చేయు వధ రూపమైన ప్రకృష్టమైన ఆయుధమును ఉన్నవి. ఓ ఇష్టకా! నీవు ఈ సర్వము కలిగియుండిన అగ్నిస్వరూపవు. ఈ మంత్రమును పఠించుచు పూర్వమువలెనే పంచమ చితికి దక్షిణ దిక్కునందు నాకస దిష్టకలపై ని చోడనామకములైన అయిదు ఇష్టకల నుపధానము చేయవలెను.

3. అర్థము: విశ్వవ్యచాఃవిశ్వమును వ్యాపించునట్టి (పొందునట్టి), అయమ్-ఈ యగ్ని, పశ్చాత్-పశ్చిమ దిక్కునందు, (స్థితఃఉన్నవాఁడు). తస్య-ఆ యగ్నికి, రథప్రోతః చ-రథప్రోత నామకుఁడును, అసమరథః చ-అసమ రథ నామకుఁడును అను, సేనాని గ్రామణ్యౌ-సేనానాయక గ్రామనాయకులును, ప్రమ్లోచన్తీ చ-ప్రమ్లోచంతి నామకురాలును, అనుమ్లోచన్తీ చ-అనుమ్లోచంతి నామకురాలును అగు, అప్సరసౌ-అప్సరసలు, (ఆసన్-ఉండిరి). సర్పాఃసర్పము లనెడి, హేతిఃఆయుధము, వ్యాఘ్రాఃవ్యాఘ్రము లనెడి, ప్రహేతిఃప్రహేతి (ఆయుధ విశేషము), (ఆస్తామ్-ఉండెను). హే ఇష్టకేః, త్వమ్, తదగ్నిరూపా, అసి.

తాత్పర్యము: పశ్చిమ దిక్కునందు విశ్వమునం దంతటను వ్యాపించియున్న అగ్ని ఉండెను. ఆ యగ్నికి రథప్రోతుఁడను సేనానియు, అసమరథుఁడను గ్రామనాయకుఁడును, ప్రమ్లోచంతి, అనుమ్లోచంతి అను అప్సరసలును ఉండిరి. మఱియు సర్పములు హేతిగాను, వ్యాఘ్రములు ప్రహేతిగాను ఉన్నవి. ఓ యిష్టకా! నీవు తదగ్ని స్వరూపవు. ఈ మంత్రమును పఠించుచు పూర్వమువలెనే శత్రువును మనసుచే తలఁచుచు పంచమ చితికి పశ్చిమ దిక్కునందు నాకస దిష్టకలపై ని అయిదు చోడనామ కేష్టకలను ఉపధానము చేయవలెను.

4. అర్థము: సంయద్వసుఃప్రాప్తమైన ధనము కల, అయమ్-ఈ యగ్ని, ఉత్తరాత్-ఉత్తర దిక్కునందు, వర్తతే-ఉంటున్నాఁడు. తస్య-ఆ అగ్నికి, సేనజిత్ చ-సేనజిత్ నామకుఁడును, సుషేణఃచ=సుషేణ నామకుఁడును అగు సేనాని గ్రామణ్యౌ-సేనానాయక గ్రామనాయకులును, విశ్వాచీ చ-విశ్వాచి నామకురాలును, ఘృతాచీ చ-ఘృతాచి నామకురాలును అగు, అప్సరసౌ-అప్సరసలు, (ఆసన్-ఉండిరి). ఆపఃఉదకములు అను, హేతిఃహేతి అను ఆయుధము, వాతఃవాయురూపమైన, ప్రహేతిఃప్రహేతి అను ఆయుధమును, (ఆస్తామ్-ఉండెను). హే ఇష్టకేః, త్వమ్, తదగ్నిరూపా, అసి.

తాత్పర్యము: ఉత్తర దిక్కునందు సంయద్వసు వనెడి అగ్ని ఉండెను. ఆ అగ్నికి సేనజిత్ అను సేనానియు, సుషేణుఁడను గ్రామణియు, విశ్వాచి, ఘృతాచి అను అప్సరసలును ఉండిరి. మఱియు ఉదకములు హేతిగాను, వాయువు ప్రహేతిగాను ఉన్నవి. ఓ యిష్టకా! నీవు తదగ్నిరూపవు. ఈ మంత్రమును పఠించుచు పంచమ చితికి ఉత్తర దిక్కునందు నాకస దిష్టకలపై ని అయిదు చోడనామకేష్టకల నుపధానము చేయవలెను.

5. అర్థము: అయమ్-ఈ, అర్వాగ్వసుఃవైద్యుతాగ్ని, ఉపరి-ఊర్ధ్వ దిక్కునందు, వర్తతే-ఉంటున్నాఁడు. తస్య-ఆ యగ్నికి, తార్క్ష్యఃచ-తార్క్ష్య నామకుఁడును, అరిష్టనేమిఃచ-అరిష్టనేమియు అను, సేనాని గ్రామణ్యౌ-సేనానాయకుఁడు గ్రామనాయకుఁడును, ఊర్వశీ చ=ఊర్వశి నామకురాలును, పూర్వచిత్తిఃచ-పూర్వచిత్తి నామకురాలును అగు, అప్సరసౌ-అప్సరసలు, ఆసన్-ఉండిరి. విద్యుత్-విద్యుత్తు, హేతిఃహేతిగాను, అవస్ఫూర్జన్-అశని, ప్రహేతిఃప్రహేతిగాను, ఆస్తామ్-ఉన్నవి.

తాత్పర్యము: అర్వాక్-అధోముఖముగ, వసునఃమేఘమునుండి భూమియందు పడుటవలన, విద్యుత్సంబంధియగు అగ్ని అని అర్వాగ్వసు శబ్దమున కర్థము. అట్టి వైద్యుతాగ్ని ఊర్ధ్వ దిక్కునందు ఉంటున్నాఁడు. ఆ యగ్నికి తార్క్ష్య నామకుఁడైన సేనానియు, అరిష్ట నామకుఁడైన గ్రామణియు, ఊర్వశి పూర్వచిత్తి అను అప్సరస

లును ఉండిరి. మఱియు భయహేతువైన ప్రకాశము కల విద్యుత్తు హేతిగాను, మారకమైన అశని ప్రహేతిగాను ఉండెను. ఈ మంత్రమును పఠించుచు పూర్వమువలెనే శత్రువును మనస్సున తలఁచుచు పంచమ చితికి ఊర్ధ్వ దిక్కునందు నాకస దిష్టకలపైని అయిదు చోడనామకములైన ఇష్టకలను ఉపధానము చేయవలెను.

6. అర్థము: తేభ్యఃపూర్వమంత్రమునందు చెప్పఁబడిన ఆ అగ్ని సేనాని గ్రామణులు అప్సరసలు హేతి ప్రహేతుల కొఱకు, నమఃనమస్కారము. తే-ఆ అగ్న్యాదులు, నఃమమ్ము, మృడయన్తుసుఖింపఁజెయుదురు గాక. యమ్-ఏ శత్రువును, తే వయమ్-ఆ మేము, ద్విష్మఃద్వేషించుచున్నామో, యఃచ-ఏ శత్రువు కూడ, నఃమమ్ము, ద్వేష్టి-ద్వేషించుచున్నాఁడో, తమ్-ఆ వైరిని, వఃమీయొక్క, జమ్భే-తెఱవఁబడిన ముఖము నందు, దధామి-స్థాపించుచున్నాను.

తాత్పర్యము: పూర్వమంత్రములందు చెప్పఁబడిన ఆ అగ్ని సేనాని గ్రామణులకు అప్సరసలకు హేతి ప్రహేతులకు నమస్కారము. వా రందఱు మమ్ము సుఖపెట్టుదురు గాక. మాచే ద్వేషించఁబడువాఁడును, మమ్ము ద్వేషించువాఁడును అగు శత్రువును మీ యనుగ్రహమును పొందిన నేను తెఱవఁబడిన మీ ముఖమునందు స్థాపించుచున్నాను. పూర్వోక్తములైన అయిదు మంత్రములందు ఈ మంత్రమును అనుషంగము చేసికొనవలెను.

7. అర్థము: అవతఃసర్వజగత్తును రక్షించునట్టి, ఆయోఃనిరంతరము పయనించువాఁడగు సూర్యునినుండి, ఛాయాయాం, సత్యామ్చల్లఁదనము చేయఁబడిన దగుచుండఁగా, హే ఇష్టకేఃఓ ఇష్టకా!, త్వా-నిన్ను, సదనే-ఈ స్థానమునందు, సాదయామిఉంచుచున్నాను. సముద్రాయసముద్ర సదృశుఁడైన ఆదిత్యుని కొఱకు, నమఃనమస్కారము. సముద్రస్యసముద్రునకు, చక్షసే-ప్రకాశకుఁడగు సూర్యునికొఱకు, నమఃనమస్కారము.

తాత్పర్యము: సూర్యుఁడు నిరంతరము పోవువాఁడు. ఏతి-నిరంతరం గచ్ఛతీతి ఆయుఃసూర్యుఁడు అని వ్యుత్పత్త్యర్థము. సర్వ జగత్తును రక్షించువాఁడు. ఓ యిష్టకా! ఆ సూర్యునినుండి చల్లఁదనము చేయఁబడిన దగుచుండఁగా నిన్ను ఈ స్థానమునం దుంచుచున్నాను. సముద్ర సదృశుఁడును, సముద్ర ప్రకాశకుఁడునగు సూర్యునకు నమస్కారము. ఈ మంత్రమును పఠించుచు స్వయామతృణ్ణ నామకమైన ఇష్టకను అభిమర్శించి అశ్వముచే ఆఘ్రాణింపఁజేయవలెను.

8. అర్థము: హే ఇష్టకేఃఓ యిష్టకా!,, పరమేష్ఠీబ్రహ్మ, వ్యచస్వతీమ్అభివ్యక్తి కలదానవును, ప్రథస్వతీమ్విస్తారము కలదానవును, విభూమతీమ్వివిధ భూతనోత్పాదన శక్తికల దానవును, ప్రభూమతీమ్ప్రభుత్వ శక్తి కలదానవును, పరిభూమతీమ్వరసైన్యమును పరాభవింప శక్తి కలదానవునగు, త్వా-నిన్ను, దివఃపృష్ఠే-స్వర్గమునకు ఉపరిభాగమునందు, సాదయతుఉంచుఁగాక. దివమ్-స్వర్గభోగమును, యచ్చయజమానునకు నియతముగాఁ జేయుము. దివం దృంహద్యులోకభోగమును దృఢముగాఁ జేయుము. దివమ్-స్వర్గభోగమును, మా హింసీఃనశింపఁజేయకుము. విశ్వస్మైసమస్తమైన, ప్రాణాయప్రాణవృత్తి లాభముకొఱకు, అపానాయఅపాన వృత్తి లాభముకొఱకు, వ్యానాయవ్యానవృత్తి లాభముకొఱకు, వ్యానాయవ్యానవృత్తి లాభముకొఱకు, ఉదానాయఉదానవృత్తి లాభముకొఱకు, ప్రతిష్ఠాయైస్వగృహమునందు స్థితి లాభముకొఱకు, చరిత్రాయశాస్త్రీయాచరణముకొఱకు, సూర్యఃసూర్యుఁడు. త్వా-నిన్ను, మహ్యై స్వస్త్యైగొప్పదియైన యోగక్షేమ సంపదచేతను, శంతమేనఅత్యంత సుఖకారియగు, ధర్దిషాదీప్తివిశేషముచేతను, అభిఅంతటను, పాతురక్షించుఁగాక. తయా దేవతయానీకు స్వామియైన ఆ దేవతచే, అను గృహీతాఅనుగ్రహించఁబడిన, త్వమ్నీవు), అఙ్గిరస్వత్అంగిరసుల చయనానుష్ఠానమునందువలె, ధ్రువాస్థిరమైనదావ వగుచు, సీదకూర్చుండుము.

తాత్పర్యము: ఓ యిష్టకా! ఉత్కృష్టమైన సత్యలోకమునం దుండునట్టి బ్రహ్మ వ్యచస్వతీత్యాది విశేషణ విశిష్టయైన నిన్ను స్వర్గలోకమునకు ఉపరితలమున ఉంచుఁగాక. నీవు స్వర్గభోగమును యజమానాధీన మగునట్లు నియతము చేయుము. ద్యులోకమునందు భోగమును దృఢముగాఁ జేయుము. ద్యులోక భోగమును నశింపఁజేయకుము. ప్రాణాపాన వ్యానోదానములు వాయువిశేషములు. ప్రాణులకు అట్టి ప్రాణాపానాది వాయువృత్తి లాభము, స్వగృహమునందు స్థితి లాభము, శాస్త్రీయాచరణము సిద్ధించుటకై సూర్యుఁడు గొప్పదియైన యోగక్షేమ సంపదచేతను, అత్యంత సుఖకరమగు దీప్తివిశేషముచేతను నిన్ను అంతటను పాలించుఁగాక. నీకు స్వామియైన దేవతచే అనుగ్రహించఁబడిన నీవు అంగిరో మహర్షుల చయనానుష్ఠానమునందు స్థిరమై ఉన్నవిధముగ స్థిరముగ కూర్చుండుము. ఈ మంత్రమును పఠించుచు పూర్వోక్త స్వయమాతృణ్ణ నామకమైన ఇష్టకను అగ్ని మధ్యమందు ఉపధానము చేయవలెను.

9. అర్థము: (అశ్వః=గుఱ్ఱము), యదా=ఎప్పుడు, మహః సంవరణాత్=గొప్పదియైన అశ్వశాలా రూపమైన సంవృత స్థానమునుండి, వ్యస్థాత్=వెలుపలకు నిర్గమించునో, తదా=అప్పుడు, యవసే=పచ్చిగడ్డికొఱకు, ఆవిష్యన్=పోఁబోవుచు, శబ్దం కరోతి=శబ్దమును చేయును. సః అశ్వః న=ఆ అశ్వమువలె, అయమ్=ఈ యగ్ని, ప్రోథత్=జాజ్వల్యమానుఁడై శబ్దమును చేయుచున్నాఁడు. ఆత్=అనంతరము, అస్య=శబ్దము చేయుచున్న ఈ అగ్నియొక్క, శోచిః అను=దీప్తి ననుసరించి, వాతః=వాయువు, వాతి=ప్రవర్తించుచున్నది. హే అగ్నే!=ఓ యగ్నీ!, అధ=నీ జ్వాలకు వాయుసంయోగము కలిగిన యనంతరము, తే=నీయొక్క, ప్రజనమ్=అరణ్య గమన స్థానము, కృష్ణమ్=కృష్ణవర్ణము కలది, అస్తి స్మ=అయినది.

తాత్పర్యము: అశ్వము గొప్పదియగు అశ్వశాలనుండి వెలుపలకు వెళ్లినపిమ్మట పచ్చిగడ్డికొఱకు అరణ్యమునకు పోఁబోవుచు గొప్ప శబ్దము చేయును. అట్టి అశ్వమువలెనే ఈ యగ్ని జాజ్వల్యమానుఁడై ధ్వని చేయుచున్నాఁడు. అనంతరము ఈ శబ్దము చేయుచున్న అగ్నియొక్క దీప్తి ననుసరించి వాయువు ప్రవర్తించు (వీచు) చున్నది. ఓ అగ్నీ! నీ జ్వాలకు వాయు సంయోగము కలిగిన యనంతరము నీవు అరణ్యమున సంచరించిన స్థాన మంతయు నల్లఁగానే భాసించుచున్నది. వాయు సహాయముతో అగ్ని అరణ్యమున ప్రజ్వలించినప్పుడు ఆ ప్రదేశ మంతయు దగ్ధమై నల్లఁబడునని భావము. ఈ మంత్రమునందలి ధకారాంతమైన అధ శబ్దము ఆనంతర్య వాచకము.

తృతీయానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే చతుర్థప్రపాఠకే చతుర్థోఽనువాకః।

మూలము: [1]ఆగ్నిర్మూర్ధా దివః కకుత్పతిః పృథివ్యా అయమ్। అపాగ్ం రేతాగ్ంసి జిన్వతి। [2]త్వామగ్నే పుష్కరా దధ్యథర్వా నిరమన్థత। మూర్ధ్నో విశ్వస్య వాఘతః। [3]అయమగ్నిః సహస్రిణో వాజస్య శతినస్పతిః। మూర్ధా కవీ రయీణామ్। [4]భువో యజ్ఞస్య రజసశ్చ నేతా యత్రా నియుద్భిః సచసే శివాభిః। దివి మూర్ధానం దధిషే సువర్షాం జిహ్వామగ్నే చకృషే హవ్యవాహమ్। [5]అబోధ్యగ్నిః సమిధా జనానామ్ (1)ప్రతి ధేనుమివాఽఽయతీ ముషాసమ్। యహ్వా ఇవ ప్ర వయాముజ్జిహానాః ప్ర భానవః సిస్రతే నాకమచ్ఛ। [6]అవోచామ కవయే మేధ్యాయ వచో వన్దారు వృషభాయ వృష్ణే। గవిష్ఠిరో నమసా స్తోమమగ్నౌ దివీవ రుక్మ ముర్వ్యఞ్చ మశ్రేత్। [7]జనస్య గోపా అజనిష్ట జాగృవిరగ్నిః సుదక్షః సువితాయ నవ్యసే। ఘృతప్రతీకో బృహతా దివిస్పృశా ద్యుమద్వి భాతి భరతేభ్యః శుచిః। [8]త్వామగ్నే అఙ్గిరసో (2)గుహా హిత మన్వ విన్ద చ్ఛిశ్రియాణం వనేవనే। స జాయసే మథ్యమానః సహో మహత్త్వామాహుతసహసస్పుత్ర మఙ్గిరః। [9]యజ్ఞస్య కేతుం ప్రథమం పురోహిత మగ్నిం నరస్త్రిషధస్థే సమిన్ధతే। ఇన్ద్రేణ దేవైః సరథగ్ం స బర్హిషి సిదన్ని హోతా యజథాయ సుక్రతుః। [10]త్వాం చిత్రశ్రవస్తమ హవన్తే విక్ష జన్తవః। శోచిష్కేశం పురుప్రియాగ్నే హవ్యాయ వోళ్హవే। [11]సఖాయః సం వః సమ్యఞ్చమిషమ్। (3)స్తోమం చాగ్నయే। వర్షిష్ఠాయ క్షితీనా మూర్జో నప్త్రే సహస్వతే। [12]సగ్ం

సమిద్యువసే వృషన్నగ్నే విశ్వాన్యర్య ఆ। ఇడస్పదే సమిధ్యసే స నో వసూన్యా భర।
[13]ఏనా వో అగ్నిం నమసోర్జో నపాతమా హువే। ప్రియం చేతిష్ఠ మరతిగ్ం స్వధ్వరం విశ్వస్య
దూత మమృతమ్। [14]స యోజతే అరుషో విశ్వభోజసా స దుద్రవత్స్వాహుతః। సుబ్రహ్మా
యజ్ఞః సుశమీ (ళ)వసూనాం దేవగ్ం రాధో జనానామ్। [15]ఉదస్య శోచిరస్థాదాజుహ్వానస్య
మీఢుషః। ఉద్ధూమాసో అరుషాసో దివిస్పృశ సమగ్నిమిన్ధతే నరః। [16]అగ్నే వాజస్య గోమత
ఈశానః సహసో యహో। అస్మే ధేహి జాతవేదో మహి శ్రవః। [17]స ఇధానో వసుష్కవి
రగ్నిరీడేన్యో గిరా। రేవదస్మభ్యం పుర్వణీక దీదిహి। [18]క్షపో రాజన్నుత త్మనాఽగ్నే వస్తో
రుతోషసః। స తిగ్మజమ్భ (ఒ)రక్షసో దహ ప్రతి। [19]ఆ తే అగ్న ఇధీమహి ద్యుమన్తం
దేవాజరమ్। యద్ధ స్యా తే పనీయసి సమిద్దీదయతి ద్యవీషగ్ం స్తోతృభ్య ఆ భర। [20]ఆ తే
అగ్న ఋచా హవిః శుక్రస్య జ్యోతిషస్పతే। సుశ్చన్ద్ర దస్మ విశ్వతే హవ్యవాట్తుభ్యగ్ం
హూయత ఇషగ్ం స్తోతృభ్య ఆ భర। [21]ఉభే సుశ్చన్ద్ర సర్పిషో దర్వీ శ్రీణీష ఆసని। ఉతో
న ఉత్పూర్యాః (ఒ)ఉక్థేషు శవసస్పత ఇషగ్ం స్తోతృభ్య ఆ భర। [22]అగ్నే తమద్యాశ్వం
న స్తోమైః క్రతుం న భద్రగ్ం హృదిస్పృశమ్। ఋధ్యామా త ఓహైః। [23]అధా హ్యగ్నే
క్రతోర్భద్రస్య దక్షస్య సాధోః। రథీర్ఋతస్య బృహతో బభూథ। [24]అభిష్టే అద్య గీర్భిర్గృణన్
న్ోఽగ్నే దాశేమ। ప్ర తే దివో న స్తనయన్తి శుష్మాః। [25]ఏభిర్నో అర్కైర్భవా నో అర్వాఙ్

(౭)సువర్న జ్యోతిః। అగ్నే విశ్వేభిః సుమనా అనీకైః। [26]అగ్నిగ్ం హోతారం మన్యే దాస్వ
న్తం వసోః సూనుగ్ం సహసో జాతవేదసమ్। విప్రం న జాతవేదసమ్। య ఊర్ధ్వయా స్వధ్వరో
దేవోదేవాచ్యా కృపా। ఘృతస్య బిభ్రిష్టిమను శుక్రశోచిష ఆజుహ్వానస్య సర్పిషః। [27]అగ్నే త్వం
నో అన్తమః। ఉత త్రాతా శివో భవ వరూథ్యః। [28]తం త్వా శోచిష్ఠ దీదివః। సుమ్నాయ
నూనమీమహే సఖిభ్యః। [29]వసురగ్నిర్వసుశ్రవాః। అచ్ఛా నక్షి ద్యుమత్తమో రయిం దాః ॥౭॥
(జనానా మగ్నిరస ఇషగ్ం సుశమీ తిగ్మజమ్భ పుపూర్యా అర్వాఙ్ వసుశ్రవాః పళ్భి చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే చతుర్థ ప్రపాఠకే చతుర్థోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: తృతీయానువాకమునందు అయిదు చోదులైన ఇష్టకలు చెప్పబడినవి. ఈ చతుర్థానువాకమునందు ఛందో నామకములైన ఇష్టకలు చెప్పబడుచున్నవి. "అగ్నిర్మూర్ధా దివః" ఇత్యాది గాయత్ర్యాది ఛందోయుక్తములైన మంత్రములచే ఉపధేయములైన ఇష్టకలు కూడ ఛందోనామకేష్టకలుగా వ్యవహరించబడుచున్నవి.

1. అర్థము: అయమ్ అగ్నిః=ఈ యగ్ని, దివః=ద్యులోకమునకు, కకుత్=(ఆదిత్య రూపమున) ఉచ్ఛ్రితమైన, మూర్ధా=శిరస్థానీయుఁడు. పృథివ్యాః=భూమికి, పతిః=పాలకుఁడు. అపాం రేతాంసి=ఉదక కార్యములైన స్థావర జంగమ శరీరములను, జిన్వతి=సంతోషపఱచుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ యగ్ని ఆదిత్య రూపముతో ద్యులోకమునకు పైని ఉండుటచే ద్యులోకమునకు మూర్ధ స్థానీయుఁడు. పృథివికి దాహ పాకాదికారి యగుటచే పాలకుఁడు. మఱియు ఉదక కార్యములైన స్థావర జంగమ శరీరములను జాఠరాగ్ని రూపమున తృప్తిపఱచుచున్నాఁడు. గాయత్రీ చ్ఛందో యుక్తములైన "అగ్నిర్మూర్ధా" ఇత్యాది మంత్రములను మూఁడింటిని పఠించుచు పంచమ చితికి తూర్పుదిక్కునందు మూఁడు ఛందోభిధేష్టకలను ఉపధానము చేయవలెను. మొదటి మూఁడు గాయత్రీ ఋక్కులలో ఇది ప్రథమ ఋక్కు.

2. అర్థము: హే అగ్నే!=ఓ యగ్ని!, అథర్వా=అథర్వ నామకుఁడైన ఋషి, మూర్ధ్నః=ఉత్తమాంగము (శిరస్సు) వలె ప్రశస్తమును, విశ్వస్య వాఘతః=సర్వజగత్తును వహించునట్టి, పుష్కరాత్ అధి=తామరాకుపైని, త్వామ్=నిన్ను, నిరమన్థత్=నిశ్శేషముగ మథించెను.

తాత్పర్యము: ఓ యగ్నీ! అథర్వ ఋషి వన్నపత్రము (తామరాకు) పైని నిమ్ను నిశ్శేషముగ మథించెను. (మథించి పుట్టించెను). పుష్కర పర్ణము శిరస్సువలె ప్రశస్తమైనది. అగ్నిమంథన యజ్ఞనిష్పాదనాదిద్వారా సర్వ జగత్తును నిర్వహించుచున్నది. ఇది ద్వితీయ ఋక్కు.

3. అర్థము: అయమ్ అగ్నిః=బాగుగ ప్రజ్వలించుచున్న ఈ అగ్ని, సహస్రిణః=సహస్ర సంఖ్యాకమును, శతినః=శతసంఖ్యాకమునగు, వాజస్య=అన్నమునకు, పతిః=పతి. మూర్ధా=శిరస్సువలె ఉత్తముఁడు. కవిః=విద్వాంసుఁడు. తాదృశః=అట్టి అగ్ని, రయీణామ్=ధనములకు, దాతా భవతు=దాత యగుఁగాక.

తాత్పర్యము: ఈ ప్రజ్వలించుచున్న అగ్ని శత సంఖ్యాకమును, సహస్ర సంఖ్యాకమునగు అన్నమునకు పతి. శిరస్సువలె ఉత్తముఁడు. విద్వాంసుఁడు. అటువంటి అగ్ని ధనదాత అగుఁగాక. ఇది తృతీయ ఋక్కు.

4. అర్థము: అయమ్=ఈ అగ్ని, భువః=భూలోకమునకు, యజ్ఞస్య=యజ్ఞమునకు, రజసః చ=ఆ యజ్ఞమునందు ప్రవర్తకమైన గుణమునకును, నేతా=నిర్వాహకుఁడు. తాదృశ హే అగ్నేః=అటువంటి ఓ అగ్నీ!, యత్రా=ఏ దివియందు, నియుద్భిః=రథమునందు మిక్కిలి కూర్చఁబడిన, శివాభిః=ఉత్తమములైన అశ్వజాతులచే, సచసే=బాగుగ తెలిసికొనుచున్నావో, తస్యాం దివి=ఆ దివియందు, సువర్షామ్=స్వర్గమునందు సర్వదా ఉంటున్న, మూర్ధానమ్=శిరస్సువలె ఉన్నత స్థితిని, దధిషే=ధరించుచున్నావు. హే అగ్నేః=ఓ యగ్నీ!, త్వమ్=నీవు, హవ్యవాహమ్=హవిస్సును పొందించునట్టి, జిహ్వామ్=జ్వాలను, చకృషే=చేయుచున్నావు. ('సోమపా' శబ్దమువలె 'సువర్షా' శబ్దము పుంలింగము.)

తాత్పర్యము: ఈ యగ్ని భూలోకమునకు, అచట అనుష్ఠేయమైన యజ్ఞమునకును, ఆ యజ్ఞమునందు ప్రవర్తకమైన గుణమునకును నిర్వాహకుఁడు. అటువంటి ఓ అగ్నీ! నీవు ద్యులోకమునందు సూర్యరూపమున ఉండి రథమునందు నియుక్తములైన ఉత్తమములైన అశ్వజాతులచే బాగుగ తెలిసికొనుచున్నావు. ఆ ద్యులోకమునందు సర్గమునందు సర్వదా ఉంటున్నటువంటి శిరస్సువలె ఉన్నతమైన స్థితిని ధరించుచున్నావు. ఓ యగ్నీ! నీవు దేవతలకు హవిస్సును పొందించునట్టి జ్వాలను చేయుచున్నావు. త్రిష్టుప్ ఛందోయుక్తములైన "భువో యజ్ఞస్య" ఇత్యాదులైన మూఁడు ఋక్కులచే పంచమ చితికి దక్షిణ దిక్కునందు మూఁడు ఛందోభిధేష్టకలను ఉపధానము చేయవలెను. ఇది ప్రథమ త్రిష్టుప్ ఋక్కు.

5. అర్థము: జనానామ్=ఋత్విగ్జనులయొక్క, సమిధా=సమిధచేత, అగ్నిః=ఈ అగ్ని, ఆయతీమ్ ఉషాసం ప్రతివచ్యచున్న ఉషఃకాలమును గూర్చి, ధేనుమివ=ధేనువునువలె, అబోధి=బోధితుఁడు (ప్రజ్వలింపఁజేయఁబడినవాఁడు) ఆయెను. ధానవః=బుధ్యమానుఁడైన (జ్వలింపఁజేయఁబడిన) అగ్నియొక్క రశ్మలు, వయాంయహ్వాఃఇవ=పక్షులలో పెద్ద పక్షులవలె, ప్రోజ్జిహానాః=ప్రకర్షముగ పైకి పోవుచున్నవై, నాకమ్ అచ్ఛ=స్వర్గము నభిముఖముగ పొందుటకు, ప్రసిస్రతే=అతిశయముగ ప్రసరించుచున్నవి.

తాత్పర్యము: ఉషఃకాలము రాఁగానే పాలు పితుకుటకై శయనమునుండి ధేనువును లేపుచున్నవిధముగ ఋత్విజులు సమిధను హోమముచేసి దానిచే అగ్నిని జ్వలింపఁజేయుచున్నారు. ఆ జ్వలింపఁబడుచున్న అగ్నియొక్క రశ్మలు పక్షులలో పెద్ద పక్షులవలె ప్రకర్షముగ పైకి పోవుచున్నవై స్వర్గము నభిముఖముగ పొందుటకు అతిశయముగ ప్రసరించుచున్నవి. ఇది ద్వితీయ త్రిష్టుప్ ఋక్కు.

6. అర్థము: (వయమ్=మేము,) మేధ్యాయ=యజ్ఞయోగ్యుఁడును, వృషభాయ=కోరికలను వర్షించువాఁడును, గవిష్ఠరః (గవిష్ఠరాయ)=భూమియందు స్థిరముగ ఉండువాఁడునగు, కవయే=విద్వాంసుఁడైన అగ్నికొఱకు, అగ్నౌ=అగ్నివిషయమై, నమసా స్తోమమ్=నమస్కార యుక్తమైన స్తోత్రరూపమగు, వచఃవాక్కును, దివి=ద్యులోకమునందు, రుక్మమ్=ప్రకాశించుచున్నట్టి, ఉర్వ్యఞ్చమ్=విస్తీర్ణగతి కల ఆదిత్యుని, అర్షేత్ ఇవ=ఆశ్రయించునదివలె, అవోచామ=పలికితిమి.

తాత్పర్యము: ద్యులోకమునందు ప్రకాశించుచున్నవాఁడును, విస్తీర్ణ గతి కలవాఁడునగు ఆదిత్యుని సంధ్యావందనాదులందు బ్రాహ్మణులు ప్రయోగించిన ప్రార్థనావాక్యము ఏ విధముగ ఆశ్రయించుచున్నదో, ఆ విధముగ మేము విద్వాంసుఁడైన అగ్నికొఱకొఱకు అగ్నివిషయమైన నమస్కారముతో కూడిన స్తోత్రరూప వాక్యమును పలికితిమి. మేము చేయు స్తోత్రరూప వాక్యము అగ్ని నాశ్రయించును. అగ్ని యజ్ఞయోగ్యుఁడు. కోరికల నొసఁగువాఁడు. ఇది తృతీయ త్రిష్టుప్ ఋక్కు.

7. అర్థము: జనస్య=ప్రాణిజాతమునకు, గోపాఃరక్షకుఁడును, సుదక్షఃఅత్యంత కుశలుఁడును, జాగృవిఃకర్మయందు సావధానుఁడును, ఘృతప్రతీకఃఆజ్యము ముఖమునందు కలవాఁడునగు, అగ్నిఃఈ(అగ్ని), సువితాయబాగుగ దీపించిన (స్తుతియుక్తమైన), నవ్యసేకర్మకొఱకు, అజనిష్టపుట్టెను. (తాదృశఃఅయమ్ అగ్నిఃఅటువంటి ఈ యగ్ని,) బృహతాప్రౌఢమును, దివిస్పృశాద్యులోకమును తాఁకుచున్నదియునగు జ్వాలా సమూహముచేత, ద్యుమత్దీపించువాఁడును, శుచిఃశుద్ధుఁడు నగుచు, భరతేభ్యఃభరించుటయందు నేర్పరులైన యజమానులకొఱకు, విభాతివిశేషముగ ప్రకాశించుచున్నాఁడు. జగతీ చ్ఛందోయుక్తములైన మూఁడు ఋక్కులచే ఛందోనామకములైన ఇష్టకలను వంచెము చితికి పశ్చిమ దిక్కునందు ఉపధానము చేయవలెను. ఆ మూఁడు జగతీ చ్ఛందోయుక్త ఋక్కులలో ఇది మొదటిది.

8. అర్థము: హే అగ్నే!ఓ యగ్ని!, గుహాఅరణి మొదలగు గోప్య స్థానములందు, హితమ్ఉన్నవాఁడవును, వనే వనేఆ యా వనమునందు, శిశ్రియాణమ్దావాగ్నిరూపమున ఆశ్రయించి ఉన్నవాఁడవునగు, త్వామ్=నిన్ను, అఙ్గిరసఃమహర్షులు, అన్వవిన్దన్అన్వేషించి పొందిరి. సఃఅటువంటి నీవు, మహత్ సహఃఎక్కువ బలముగ, మథ్యమానఃమథించఁ బడినవాఁడ వగుచు, జాయసేపుట్టుచున్నావు. హే అఙ్గిరఃఅంగసౌష్ఠవము కల ఓ యగ్నే!, త్వామ్నిన్ను, సహసస్పుత్రమ్బలమునకు పుత్రునిగా, ఆహుఃచెప్పుచున్నారు.

తాత్పర్యము: ఓ యగ్నే! నీవు అరణి మొదలగు గోప్య స్థానములందు ఉఁటున్నవాఁడవు. మఱియు ఆ యా వనములందు దావాగ్నిరూపమున ఆశ్రయించి ఉంటున్నవాఁడవు. నిన్ను మహర్షులు వెఁకి తెలిసికొనిరి. అటువంటి నీవు ఎక్కువ బలముగ అరణిని మథించుటవలన పుట్టినావు. కనుకనే నిన్ను బలమునకు పుత్రునిగా చెప్పుచున్నారు. ఇది రెండవ జగతీ చ్ఛందోయుక్త ఋక్కు.

9. అర్థము: త్రిషధస్థేదేవయజనమునందు, నరఃఋత్విజులు, యజ్ఞస్య కేతుమ్యజ్ఞమును తెలిసినవాఁడును, ప్రథమమ్యాగోపక్రమమునందు సంపన్నుఁడును, పురోహితమ్పురోదిశవర్తియునగు, అగ్నిమ్అగ్నిని, సమిన్ధతేబాగుగ జ్వలింపఁజేయుచున్నారు. సుక్రతుఃశోభన క్రతు నిష్పాదకుఁడైన, సఃఆ యగ్ని, యజథాయయాగసిద్ధికై, హోత్రాదేవతల నాహ్వానించువాఁ డగుచు, ఇన్ద్రేణఇంద్రునితోను, దేవైఃదేవతలతోను కూడ, సరథమ్రథముతో కూడుకొనునట్లుగ, బర్హిషి(ఈ) యజ్ఞమునందు, నిషీదత్కూర్చుండెను.

తాత్పర్యము: మూఁడు పవస్థానములు కల దేవయజనమునందు ఋత్విజులు అగ్నిని బాగుగ జ్వలింపఁజేయుచున్నారు. ఈ యగ్ని యజ్ఞమును తెలిసినవాఁడు. యజ్ఞముయొక్క ఉపక్రమమునందే ఉండువాఁడు. పురోదేశమున ఉండువాఁడు. శోభన క్రతు నిష్పాదకుఁడైన ఆ యగ్ని యాగసిద్ధికై దేవతల నాహ్వానించుచు రథముతో కూడియుండునట్లుగ ఈ యజ్ఞమునందు కూర్చున్నవాఁడు. ఇది మూఁడవ జగతీ చ్ఛందోయుక్త ఋక్కు.

10. అర్థము: చిత్రశ్రవస్తమఃఅతిశయముగ విచిత్రమైన కీర్తికలవాఁడవును, పురు ప్రియఃయజమానులకు ఇష్టుఁడవు నగు ఓ యగ్నే!, విక్షుప్రజలయందు, జన్తవఃఇవ(ఇవ)జంతువులవలె, (జనాఃజనులు), శోచిష్కేశమ్జ్వాలలే కేశములుగాఁ గలవాఁడవైన, త్వామ్=నిన్ను, హవ్యాయ వోఢవేహవిస్సును వహించుటకొఱకు, హవన్తేఆహ్వానించుచున్నారు.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు అతిశయముగ విచిత్రమైన కీర్తికలవాఁడవు. యజమానులకు ఇష్టుఁడవు. అటువంటి ఓ అగ్నీ! ప్రజలలో జంతువులవలె జనులు నిన్ను హవిస్సును వహించుటకై ఆహ్వానించుచున్నారు. నీవు జ్వాలలే కేశములుగాఁ గలవాఁడవు. అనుష్టుప్ ఛందోయుక్తములైన మూఁడు ఋక్కులచే మూఁడు ఛందో నామకములైన ఇష్టకలను పంచమ చితికి ఉత్తర దిక్కునందు ఉపధానము చేయవలెను. ఇది మొదటి అనుష్టుప్ ఋక్కు.

11. అర్థము: హే సఖాయః=వరస్పరము సఖ్యము కలిగియున్న ఓ ఋత్విగ్యజమానులారా!, వः=మీకు, అగ్నిः=అగ్ని, సమ్యఞ్చమ్=అపేక్షితమైన (అభీష్టమైన), ఇషమ్=అన్నమును, సంవాదయతు=సంపాదించుఁగాక. యూయం చ=మీరును, క్షితీనామ్=రక్షకులలో, వర్ష్ఠాయ=వృద్ధతముఁడును, ఊర్జः నప్త్రే=బలమును నశింపఁజేయని వాఁడును, సహస్వతే=స్వయముగ బలము కలవాఁడునగు, అగ్నయే=అగ్నికొఱకు, స్తోమమ్=స్తోత్రమును, సంపాదయత=సంపాదించుఁడు.

తాత్పర్యము: పరస్పరము సఖ్యము కలిగియున్న ఓ ఋత్విగ్యజమానులారా! అగ్ని మీకు అభీష్టమైన అన్నమును సంపాదించుఁగాక. మీరును అగ్నికొఱకు స్తోత్రమును సంపాదించుఁడు (అగ్నిని స్తోత్రము చేయుఁడు). అగ్ని రక్షకులలో వృద్ధతముఁడు. ఇతరుల బలమును నశింపఁజేయనివాఁడు. తాను స్వయముగ బలము కల వాఁడు. ఇది రెండవ అనుష్టుప్ ఋక్కు.

12. అర్థము: వృషన్!=కోరికలను వర్షించునట్టి, హే అగ్నే!=ఓ అగ్నీ!, విశ్వాని=సర్వఫలములను, సంనమిత్=సంపాదించియే, యవసే=యజమానునియందు, సఁమిశ్రయసి=సమకూర్చుచున్నావు. అర్యः=ఈశ్వరుఁడవైన నీవు, ఆ (గత్య)=వచ్చి. ఇడస్పదే=వృథివీరూప వేదియొక్క స్థానమునందు, సమిధ్యసే=బాగుగ జ్వలింపఁజేయుఁబడుచున్నావు. సः=అటువంటి నీవు, నः=మాకొఱకు, వసూని=ధనములను, సమాహర=బాగుగ తెచ్చి యిమ్ము.

తాత్పర్యము: కోరికల నొసఁగునట్టి ఓ యగ్నీ! నీవు సర్వఫలములను సంపాదించియే యజమానునియందు సమకూర్చుచున్నావు. అటువంటి మహానుభావుఁడవైన నీవు మాకు ధనములను తెచ్చి యిమ్ము. ఇది మూఁడవ అనుష్టుప్ ఋక్కు.

13. అర్థము: హే ఋత్విగ్యజమానాः=ఓ ఋత్విగ్యజమానులారా!, ఊర్జः నపాతమ్=అన్నమును నశింపఁజేయనివాఁడును, ప్రియమ్=యజమానులకు ప్రీతి హేతువును, చేతిష్టమ్=అతిశయముగ తెలిసినవాఁడును, అరతిమ్=రోగ రహితుఁడును, స్వధ్వరమ్=మంచి క్రతువులను నిష్పన్నము చేయువాఁడును, విశ్వస్య=సర్వ జగత్తునకు, దూతమ్=దూతవలె కార్యకారియు (సర్వ గృహములందు దాహపాకాది కార్యమును చేయువాఁడును), అమృతమ్=మరణ రహితుఁడునగు, (మనుష్యులకువలె దేవతలకు శీఘ్రముగ మరణము లేదని భావము.) వः=మీకు సఁబంధించిన, అగ్నిమ్=అగ్నిని, ఏనా (ఏతేన) నమసా=ఈ నమస్కారముచేత, (యుక్తः అహమ్=కూడిన నేను), ఆహువే=ఆహ్వానించుచున్నాము.

తాత్పర్యము: ఓ ఋత్విగ్యజమానులారా! 'ఊర్జः నపాతమ్' ఇత్యాది విశేషణ విశిష్టుఁడైన మీ యగ్నిని నేను ఈ నమస్కారముచేత ఆహ్వానించుచున్నాను. శేషము అర్థమునందే వివరించఁబడినది. బృహతీ చ్ఛందో యుక్తములైన మూఁడు ఋక్కులను పఠించుచు ఛందోభిధేష్టకల నుపధానము చేయవలెను. ఆ ఋక్కులలో ఇది మొదటిది.

14. అర్థము: అరుషः=రోష రహితుఁడును, విశ్వభోజసాం=జగత్తు భోజనీయముగాఁ గలవాఁడునగు, (విశ్వమును దహించువాఁడు కనుక అగ్నికి విశ్వము భుజింపఁదగినదని భావము.) సः=ఆ యగ్ని, యోజతే=ప్రస్తుత కర్మను

సమకూర్చుచున్నాఁడు. స్వాహుతః=యజ్ఞ కర్మయందు బాగుగ ఆహ్వానించఁబడినవాఁడును, సుబ్రహ్మా=యోగ్యుఁడైన ఋత్విగ్రూప బ్రహ్మ కలవాఁడును, యజ్ఞః=యజనీయుఁడును. (యజ్ఞమునందు పూజింపఁదగినవాఁడును), సుశమీ=బాగుగ పాపమును శమింపఁజేయుఁవాడునునగు, సః=ఆ యగ్ని, వసూనామ్=నివాసమును కోరునట్టి ప్రాణులకు, దేవమ్=వ్యవహార కారణమైన, రాధః=అన్నమును, దుద్రవత్=సంపాదించుఁగాక.

తాత్పర్యము: కోపము లేనివాఁడనఁగా యజమానునందు స్నేహము కలవాఁడని యర్థము. విశ్వమును దహించువాఁడు కనుక అగ్నికి విశ్వము భోజనీయ మైనది. అట్టి అగ్ని ఈ యజ్ఞకర్మను కూర్చుచున్నాఁడు. మఱియు 'స్వాహుతః' ఇత్యాది విశేషణ విశిష్టుఁడైన ఆ యగ్ని నివాసార్థులైన ప్రాణులకు వ్యవహార కారణమైన అన్నమును సంపాదించుఁగాక. ఇది ద్వితీయ బృహతీ చ్ఛందో ఋక్కు.

15. అర్థము: ఆజుహ్వానస్య=అంతటను హోమ నిష్పాదకుఁడును, మీఢుషః=వృష్టి సేచన సమర్థుఁడునగు, అస్య=ఈ అగ్ని యొక్క, శోచిః=దీప్తి, ఊర్ధ్వస్థాత్=పైకి లేచినది. ఊర్ధ్వమానసః=పైకి లేపిన ధూమము కలవారును, అరుషాసః=రోష రహితులును; దివిస్పృశః=ఆకాశమును స్పృశించువారునగు (ఉన్నతులునగు), నరః=ఋత్విగ్యజమానులు, అగ్నిమ్=అగ్నిని, సమిన్ధతే=బాగుగ దీపింపఁజేయుచున్నారు.

తాత్పర్యము: అగ్ని అంతటను హోమ నిష్పాదకుఁడు. ఆహుతి మూలమున వృష్టి కురియుటకు కారణ భూతుఁడు. అట్టి అగ్నియొక్క దీప్తి పైకి లేచినది. ఋత్విగ్యజమానులు అగ్నిని దీపింపఁజేయుచుండఁగా ధూమములు పైకెగయుచున్నవి. వారు రోష రహితులు. అనఁగా చక్షురాద్యుపద్రవము కలుగఁజేయనివారు. ఆకాశమును స్పృశించువారు. అనఁగా ఉన్నతులు. ఇది తృతీయ బృహతీ ఋక్కు.

16. అర్థము: సహసః=బలమునకు, యహో=పుత్రుఁడవును, జాతవేదః=ఉత్పన్న జగత్తును బాగుగ తెలిసినవాఁడవునగు, హే అగ్నే!=ఓ యగ్ని!, గోమతః=గోవులతో కూడియున్న, వాజస్య=అన్నమునకు, ఈశానః=ఈశ్వరుఁడవగు, (త్వమ్=నీవు,) అస్మే=మాయందు, మహి=గొప్పదియైన, శ్రవః=కీర్తిని, ధేహి=సంపాదించుము.

తాత్పర్యము: ఓ యగ్ని! నీవు బలముగ అరణిని మథించుటవలన పుట్టిన వాఁడవు కనుక బలసూనుఁడవు. సమృద్ధమైన అన్నమనెడి ఐశ్వర్యము కలవాఁడవు. ఉత్పన్నమైన సర్వ జగత్తును బాగుగ తెలిసినవాఁడవు. అటువంటి నీవు మాకు గొప్ప కీర్తిని సంపాదించుము. ఉష్ణిక్ ఛందో యుక్తములైన మూఁడు ఋక్కుల నుచ్చరించుచు ఛందోభిధేష్టకల మవధానము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

17. అర్థము: పూర్వజీకః=బహు సైన్యము కలిగిన ఓ యగ్ని!, ఇధానః=దీపించుచున్నవాఁడవును, వసుః=నివాస హేతువును, కవిః=విద్వాంసుఁడవును, అగ్నిః=ప్రథమమున యజ్ఞావవర్తకుఁడవును (అగ్రజీవియు,) గిరా=మంత్రరూప వాక్కుచేత, ఈడేన్యః=స్తుతింపఁదగినవాఁడవునగు, సః=అటువంటి నీవు, అస్మభ్యమ్=మాకొఱకు, రేవత్=ధనయుక్తమైన గృహక్షేత్రాదికమును, దీదిహి=ఒసఁగుము.

తాత్పర్యము: బహు సైన్యము కల ఓ యగ్ని! 'ఇధానః' ఇత్యాది విశేషణ విశిష్టుఁడవైన నీవు మాకు ధనముతో కూడిన గృహక్షేత్రాదికము నొసఁగుము. ఇది రెండవ ఉష్ణిక్ ఋక్కు.

18. అర్థము: హే అగ్నే!=ఓ అగ్ని!, వస్తోః=అహస్సులను, ఉత=మఱియు, ఉషసః=ఉషఃకాలములను, క్షపః=నశింపఁజేయుము. హే రాజన్!=దీపించుచున్న ఓ యగ్ని!, త్మనా ఉత=స్వయముగ కూడ, క్షపః=నశింపఁజేయుము. హే తిగ్మజమ్భ!=తీక్ష్ణ జ్వాలలు కల ఓ యగ్ని!, సః=అటువంటి నీవు, రక్షసః ప్రతి=రాక్షసులను, దహ=భస్మము చేయుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! అహస్సులను, మఱియు ఉషఃకాలములను కూడ నశింపఁజేయుము. ద్వితీయా విభక్తి అత్యంత సంయోగవాచి కనుక సమస్తములైన ఉషఃకాలములందును రాక్షసులను నశింపఁజేయుమని అర్థము. కేవలము స్వకీయ సేనచేత రాక్షస నాశము చేయుటయే కాక, ఓ దీవ్యమానాగ్నీ! నీవు స్వయముగ కూడ రాక్షసులను నశింపఁజేయుము. తీక్ష్ణజ్వాలలు కల ఓ యగ్నీ! రాక్షసులను భస్మము చేయుము. ముఖ విదారణ వాచియైన జంభ శబ్దము ఇచట జ్వాలా వాచకముగ ఉపలక్షణచే చెప్పఁబడినది. ఇది మూఁడవ ఉష్ణిక్ ఋక్కు.

19. అర్థము: హే అగ్నే దేవ!=ఓ అగ్నిదేవా!, అజరమ్=జరా రహితుఁడవైన, తే=నిన్ను, (ద్వితీయార్థే షష్ఠీ.) ద్యుమన్తమ్=దీప్తిమంతునిగా, ఇధీమహి=ప్రజ్వలింపఁజేయుచున్నాము. యత్=ఏ కారణమువలన, వనీయసి=అతిశయముగ స్తుతియుక్తమైన, స్యా సమిత్ హ=ఆ (అచేతనమైన) సమిధ కూడ, ద్యవి=ప్రతిదినము, (త్వామ్=నిన్ను,) దీదయతి=ప్రకాశింపఁజేయుచున్నదో! (త్వం చ=నీవును,) ఇషమ్=అన్నమును, స్తోతృభ్యఃస్తుతించునట్టి ఋత్విక్కులకొఱకు, ఆభర=సంపాదించుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! జరా రహితుఁడవైన నిన్ను దీప్తిమంతునిగ అంతటను ప్రజ్వలింపఁజేయుచున్నాము. అతిశయముగ స్తుతియుక్తమైన అచేతనమైన ఆ సమిధ కూడ ప్రతిదినము నిన్ను ప్రకాశింపఁజేయుచున్నది కనుక, చేతనులమైన మేము నిన్ను దీపింపఁజేయుచున్నామని వేఱుగ చెప్పవలయునా? నీవును స్తుతించునట్టి ఋత్విక్కులకొఱకు అన్నమును సంపాదించుము. వంక్తి చ్ఛందోయుక్తములైన మూఁడు ఋక్కుల నుచ్చరించుచు ఛందోభిధేష్టకల నుపధానము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

20. అర్థము: ఋక్రస్య జ్యోతిషఃపతే!=ఋద్ధ జ్యోతిస్సునకు పాలకుఁడవును, సుశ్చన్ద్ర!=బాగుగ ఆహ్లాదమును చేయువాఁడవును, దస్మ!=పాపక్షయ కరుఁడవును, విశ్వతే!=ప్రజాపాలకుఁడవును, హవ్యవాట్!=హవిస్సును వహించువాఁడవునగు, హే అగ్నే!=ఓ యగ్నీ!, తే ఋచా=నీకు సంబంధించిన మంత్రముచేత, తుభ్యమ్=నీకొఱకు, హవిఃహవిస్సు, ఆ హూయతే=అంతటను హోమము చేయఁబడుచున్నది. స్తోతృభ్యఃఇషమ్ ఆభరస్తుతించు ఋక్కుల కొఱకు అన్నమును సంపాదించుము.

తాత్పర్యము: 'ఋక్రస్య జ్యోతిషస్పతే' ఇత్యాది విశేషణ విశిష్టుఁడవైన ఓ యగ్నీ! నీకు హవిస్సు అంతటను హోమము చేయఁబడుచున్నది. నీవు స్తుతించు ఋత్విక్కులకు అన్నమును సంపాదించుము. ఇది ద్వితీయ ఋక్కు.

21. అర్థము: హే సుశ్చన్ద్ర!=బాగుగ ఆహ్లాదమును కలుగఁజేయునట్టి ఓ అగ్నీ!, ఆసని=నీ ముఖమునందు, సర్పిషఃఆజ్యమునకు సంబంధించిన, దర్వి=దర్వి సదృశములైన వెలిదొడలను, శ్రీణీషే=పాకము చేయుచున్నావు. (వెలిదొడలు నిండుటకొఱకు నీచే ఆజ్యము త్రాగఁబడినదని అర్థము.) ఉతో=మఱియు, హే శవసస్పతే!=ఓ బలాధిపతీ!, ఉక్థేషు=శస్త్రములు (స్తోత్రములు) కలిగియున్న యజ్ఞములందు, నఃమమ్ము, ఉత్సుపూర్యఉత్కర్షముతో పొందించుము. స్తోతృభ్యఃస్తోతము చేయునట్టి యజమానులకొఱకు, ఇషమ్=అన్నమును, ఆభర=సంపాదించుము.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీవు బాగుగ ఆహ్లాదమును కలిగించువాఁడవు. వెలిదొడలు నిండుటకొఱకు నీవు ఆజ్యమును త్రాగితివి. బలమున కధిపతివైన ఓ అగ్నీ! స్తోత్రములు కలిగియున్న యజ్ఞములందు మమ్ము ఉత్కర్షముగ పొందించుము. స్తుతించు యజమానులకొఱకు అన్నమును సంపాదించుము. ఇది మూఁడవ ఋక్కు.

22. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, హృదిస్పృశమ్=మనస్సునకు ప్రియుఁడవును, భద్రమ్=మంగళ స్వరూపుఁడవునగు, తమ్=అటువంటి నిన్ను, ఓహైఃసమూహ రూపములైన, తే స్తోమైఃనీ స్తోత్రములచేత, అశ్వంన=అశ్వమును వలెను, క్రతుం న=క్రతువును వలెను, ఋధ్యామా (మ)=సమృద్ధునిగా చేయుదుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! హృద్యుఁడవును, మంగళ స్వరూపుఁడవునగు నిన్ను నీకు సంబంధించిన సామూహిక స్తోత్ర ములచేత అశ్వమును వలెను, క్రతువును వలెను సమృద్ధునిగా చెయుదుము. అశ్వమునకు పచ్చిగడ్డి నాహార ముగా పెట్టి దానిని సమృద్ధముగా చేయుదురు. జ్యోతిష్టోమాది క్రతువును సర్వయాగానుష్ఠానముచే సమృ ద్ధముగా చెయుదురు. ఆ విధముగ అని భావము. అక్షరపంక్తి చ్ఛందోయుక్తములైన నాలుగు ఋక్కు లను పఠించుచు ఛందోభిధేష్టకల నుపధానము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

23. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ, అధా=అస్మదీయ స్తోత్రానంతరము, భద్రస్య=మంగళరూపమును, దక్షస్య=తన ఫలము నిచ్చుటచే సమర్థమును, సాధోః=సాధ్యమును, ఋతస్య=సత్యమును (అమోఘ ఫల ప్రదమును), బృహతః=ప్రౌఢమునగు, క్రతోః=అనుష్ఠించఁబడుచున్న క్రతువునకు, రథీః=సారథివి (నిర్వాహకుఁడవు), బభూథ హి=అయితివి కదా! వర్గచతుర్థాక్షరాంతమైన 'అధా' అను అవ్యయము ఇచట ఆనంతర్యార్థకము.

తాత్పర్యము: ఓ యగ్నీ! అస్మదీయ స్తోత్రములకు పిమ్మట నీవు భద్రస్యేత్యాది విశేషణ విశిష్టమును, అనుష్ఠించఁబడు చున్నదియునగు క్రతువునకు సారథి వైతివి కదా! ఇది రెండవ ఋక్కు.

24. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, అద్య=ఈ కర్మయందు, అభిః గీర్భిః=ఈ మంత్రరూప వాక్కులచేత, గృణన్తః=స్తుతించుచున్న మేము, తే=నీకొఱకు, దాశేమ=హవిస్సు నొసఁగుచున్నాము. తే=నీయొక్క, శుష్మాః=ప్రబలములైన జ్వాలలు, దివః న=ద్యులోకమునందలి మేఘములువలె, ప్ర స్తనయన్తి=ప్రకర్షముగ శబ్దము చేయుచున్నవి. 'దాశేమ' ఇది వర్తమానార్థమున లిఙంతముగ ప్రయుక్తమైనది.

తాత్పర్యము: ఓ యగ్నీ! ఈ కర్మయందు ఈ మంత్రములచే నిన్ను స్తుతించుచున్న మేము నీకు హవిస్సు నొసఁగు చున్నాము. ప్రబలములైన నీ జ్వాలలు ద్యులోకమునందలి మేఘములవలె శబ్దము చేయుచున్నవి. ఇది తృతీయ ఋక్కు.

25. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, విశ్వేభిః అనీకైః=సర్వసైన్యములతో, (సహితః=కూడుకొనినవాఁడవును,) సుమనాః=మంచి మనస్సు కలవాఁడవునై, ఏభిః=ఈ, నః అర్కైః=మాయొక్క పూజలచే, నః=మమ్ముఁగూర్చి, సువః జ్యోతిః న=స్వర్గలోక ప్రకాశ రూపుఁడైన ఆదిత్యునివలె, అర్వాఙ్ భవా (వ)=సమీపస్థుఁడవు కమ్ము. ఇది చతుర్థ ఋక్కు.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీవు సర్వసైన్యములతో కూడి మంచి మనస్సు కలవాఁడవై ఇప్పుడు మేము చేయుచున్న పూజల చేత మాకు స్వర్గలోక ప్రకాశ రూపుఁడైన ఆదిత్యునివలె సమీపస్థుఁడవు కమ్ము.

26. అర్థము: వసోః దాస్వన్తమ్=ధనము నొసఁగుచున్నవాఁడును, సహసః సూనుమ్=బలమునకు పుత్రుఁడును, విప్రం న జాతవేదసమ్=బ్రాహ్మణ కులీనుని ఉత్పన్న పుత్రాద్యభిజ్ఞునివలె, జాతవేదసమ్=పుట్టిన జగత్తును తెలిసిన వాఁడునగు, అగ్నిమ్=(ఈ) అగ్నిని, హోతారమ్=దేవతల నాహ్వానించువానినిగా, మన్యే=తలఁచుచున్నాను. యః=ఏ అగ్నిదేవుఁడు, ఊర్ధ్వయా, అత్యున్నతమైన, దేవాచ్యా=దేవతలను గూర్చి పోవుచున్న, కృపా (కృపయా)=జ్వాలచేత, స్వధ్వరః=బాగుగ యాగ నిష్పాదకుఁడు, (భవతి=అగుచున్నాడో, సః=ఆ అగ్ని,) శుక్రశోచిషః=శుద్ధమైన దీప్తి కలదియు, ఆజుహ్వానస్య=అంతటను హోమము చేయఁబడుచున్నదియునగు, ఘృతస్య=ఆజ్యమొయొక్క, విభ్రాష్టిమ్ అను=విశేషముగ దీప్తి ననుసరించి, దీప్యతే=దీపించుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ యగ్నిని దేవతల నాహ్వానించువానినిగా తలఁచుచున్నాను. ఈ యగ్ని ధనదాత. బలపుత్రుఁడు. ఉత్పన్న పుత్రాదులను గుర్తెఱిఁగిన బ్రాహ్మణ కులీనుడు. ఉత్పన్న జగత్తును గుర్తెఱిఁగినవాఁడు. దేవత లను గూర్చి పోవుచున్న అత్యున్నత జ్వాలచే బాగుగ యాగనిష్పాదనము చేయుచున్న ఈ యగ్ని శుద్ధ

దీప్తియుక్తమును, అంతట హోమము చేయఁబడుచున్నదియునగు (ప్రవించు స్వభావము కలదియునగు) ఘృతముయొక్క దీప్తి ననుసరించి దీపించుచున్నాఁడు. అతిచ్ఛందో యుక్తమైన ఈ ఋక్కును పఠించుచు ఛందోభిధేష్టక నుపధానము చేయవలెను.

27. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు, నః=మాకు, అన్తమః=సమీపస్థుఁడవు, భవ=అగుము. ఊత=మఱియు, త్రాతా=రక్షకుఁడవు, శివః=మంగళకరుఁడవు, వరూథ్యః=గృహమునందు నిత్యము సంనిహితుఁడవును, భవ=కమ్ము.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు మాకు సమీపస్థుఁడవును, రక్షకుఁడవును, మంగళకరుఁడవును, మఱియు గృహమునందు నిత్యము సంనిహితుఁడవు నగుము. ద్విపద చ్ఛందోయుక్తములైన మూఁడు ఋక్కులను పఠించుచు ఛందోభిధేష్టకల నుపధానము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

28. అర్థము: హే శోచిష్ఠ! దీదివః!=శుద్ధతముఁడవు, దీపించుచున్నవాఁడవునగు ఓ యగ్నీ!, సఖిభ్యః=సఖులైన మాయొక్క, (షష్ట్యర్థే చతుర్థీ.) సుమ్నాయ=సుఖముకొఱకు, నూనమ్=నిశ్చయముగ, తం త్వా=పూర్వోక్త గుణయుక్తుఁడవైన నిన్ను, ఈ మహే=పొందుచున్నాము.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు శుద్ధతముఁడవు. దీపించుచున్నవాఁడవు. నీకు సఖులైన మాయొక్క సుఖముకొఱకు పూర్వోక్త గుణయుక్తుఁడవైన నిన్ను నిశ్చయముగ పొందుచున్నాము. ఇది రెండవ ఋక్కు.

29. అర్థము: అగ్నిః=(ఈ) అగ్ని, వసుః=ధనవంతుఁడు. వసుశ్రవాః=వసు రుద్రాదులచే ఆదరముగ వినఁబడుచున్నవాఁడు. హే తాదృశాగ్నే! అటువంటి ఓ యగ్నీ!, అచ్ఛ(చ్ఛ)=స్వాభిముఖుఁడవై, నక్షి=మమ్ము పొందుము. ద్యుమత్తమః=మిక్కిలి కాంతిమంతుఁడవై, రయిమ్=ధనమును, దాః=ఒసఁగుము.

తాత్పర్యము: వసు రిత్యాది విశేషణ విశిష్టుఁడవైన ఓ యగ్నీ! స్వాభిముఖుఁడవై మమ్ము పొందుము. మిక్కిలి కాంతిమంతుఁడవై మాకు ధనము నొసఁగుము. ఇది తృతీయ ఋక్కు.

చతుర్థానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే చతుర్థప్రపాఠకే పఞ్చమోఽనువాకః।

మూలము: [1]ఇన్ద్రాగ్నిభ్యాం త్వా సయుజా యుజా యునజ్మ్యహూరాభ్యాం తేజసా వర్చసోక్థేభిః స్తోమేభి శ్ఛన్దోభీ రయ్యై పోషాయ సజాతానాం మధ్యమస్థేయాయ మయా త్వా సయుజా యుజా యున[2]జ్మ్యమ్బా దులా నితత్ని రభ్రయన్తీ మేఘయన్తీ వర్షయన్తీ చుపుణీకా నామాసి ప్రజాపతినా త్వా విశ్వాభిర్ధీభిరుప దధామి [3]పృథివ్యుదపురమన్నేన విష్టా మనుష్యాస్తే గోప్తారోఽగ్నిర్వియత్తోఽస్యాం తామహం ప్ర పద్యే సా (౧)మే శర్మ చ వర్మ చా[4]స్త్వధిద్యౌ రన్తరిక్షం బ్రహ్మణా విష్టా మరుతస్తే గోప్తారో వాయు ర్వియత్తోఽస్యాం తామహం ప్ర పద్యే సా మే శర్మ చ వర్మ చాస్తు [5]ద్యౌరపరాజితాఽమృతేన విష్టాఽఽదిత్యాస్తే గోప్తారః సూర్యో వియత్తోఽస్యాం తామహం ప్ర పద్యే సా మే శర్మ చ వర్మ చాస్తు ॥౫॥

(సాఽష్టాచత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే చతుర్థప్రపాఠకే పఞ్చమోఽనువాకః। ॥౧॥

వేదార్థదీపిక

అవతారిక: చతుర్థానువాకమునందు ఛందో నామకములైన ఇష్టక లభిహితము లైనవి. ఈ పంచమానువాకమున సయుజాది నామకము లైన ఇష్టకలు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: హే ఇష్టకే!-ఓ యిష్టకా!, ఇన్ద్రాగ్నిభ్యామ్-ఇంద్రాగ్నులతో, త్వా-నిన్ను, సయుజా-కలుపునట్టి, యుజా-సంబంధముచే, త్వా-నిన్ను, యునజ్మి-(ఈ క్షేత్రమునందు కూడియుండునట్లు) చేయుచున్నాను. ఆహూరాభ్యామ్-ఆహూరాహుతులతో, త్వా, యునజ్మి, తేజసా-కాంతితో, త్వా, యునజ్మి. వర్చసా-ధనముతో, త్వా, యునజ్మి. ఉక్థేభిః-శస్త్రములతో, త్వా, యునజ్మి. స్తోమేభిః-స్తోత్రములతో, త్వా, యునజ్మి. ఛన్దోభిః-గాయత్ర్యాది ఛందస్సులతో, త్వా, యునజ్మి. రయ్యై-ధనముకొఱకు, పోషాయై-పుష్టికొఱకు, సజాతానామ్-జ్ఞాతులలో, మధ్యమస్థేయాయ-ముఖ్యుఁడనుగ ఉండుటకొఱకును, మయా-నాతో కూడ, సయుజా-కలుపునట్టి, యుజా-సంబంధముచే, త్వా-నిన్ను, ఇహ-ఈ క్షేత్రమునందు, యునజ్మి-యుక్తముగా చేయుచున్నాను.

తాత్పర్యము: ఓ యిష్టకా! ఇంద్రాగ్నులతో నిన్ను కలుపునట్టి సంబంధము ఏది కలదో, ఆ సంబంధముచే నేను నిన్ను ఈ క్షేత్రమునందు యుక్తమైన దానినిగా చేయుచున్నాను. ఇట్లే అహోరాదులతో నిన్ను కలుపునట్టి సంబంధముచే నిన్ను ఈ క్షేత్రమునందు యుక్తముగా చేయుచున్నాను. ధనముకొఱకు, పుష్టికొఱకు, జ్ఞాతులలో ముఖ్యుఁడనుగా ఉండుటకొఱకును నాతో కూడ నిన్ను కలుపునట్టి సంబంధముచే నిన్ను ఈ క్షేత్రమునందు కూడియుండునట్లుగా చేయుచున్నాను. ఇందలి ఎనిమిది మంత్రములను పఠించుచు సయుజ నామకములైన అష్టకల నుపధానము చేయవలెను.

2. అర్థము: (అమ్బా, దులా, నితత్నిః, అభ్రయన్తీ, మేఘయన్తీ, వర్షయన్తీ, చుపుణీకా, ఇవి కృత్తికా దేవతల నామధేయములు. హే ఇష్టకే!=ఓ యిష్టకా! త్వమ్=నీవు,) అమ్బా దులా నితత్నిః అభ్రయన్తీ మేఘయన్తీ వర్షయన్తీ చుపుణీకా నామా=అంబేత్యాది కృత్తికా దేవతల స్వరూపము, అసి=అగుచున్నావు. త్వా=(అటువంటి) నిన్ను, ప్రజాపతినా=ప్రజాపతిచే, (ప్రేరితాభిః=ప్రేరితములైన,) విశ్వాభిః ధీభిః=సర్వబుద్ధులచేతను, ఉపదధామి=ఉపధానము చేయుచున్నాను.

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు అంబా దులేత్యాది కృత్తికల స్వరూప మగుచున్నావు. అటువంటి నిన్ను ప్రజాపతి ప్రేరితములైన సర్వబుద్ధులచే ఉపధానము చేయుచున్నాను. ఈ మంత్రములను పఠించుచు కృత్తికేష్టకల నుపధానము చేయవలెను.

3. అర్థము: హే ఇష్టకే!=ఓ యిష్టకా!, అన్నేన=అన్నముతో, విష్టా=సంపూర్ణమైన, పృథివీ=భూమి, ఉదపురమ్=ఉదక సంపూర్ణమైనది. మనుష్యాః=మనుష్యులు, తే=నీకు, గోప్తారః=రక్షకులు. అస్యామ్=ఈ పృథివియందు, అగ్నిః=అగ్ని, వియత్తః రక్షణముకొఱకు విశేషముగ ప్రయత్నించినవాఁడు. తామ్=అటువంటి పృథివీ రూపమైన నిన్ను, అహమ్=నేను, ప్రపద్యే=పొందుచున్నాను. సా=అటువంటి ఇష్టక, మే=నాకు, శర్మ=గృహస్థానము, చ=మఱియు, వర్మ=కవచ స్థానీయము, అస్తు=అగుఁగాక.

తాత్పర్యము: ఓ యిష్టకా! ఈ పృథివి అన్నోదకములతో సంపూర్ణమై యున్నది. నీవు తత్పృథివీ స్వరూపవు. మనుష్యులు నీకు రక్షకులు. ఈ పృథివియందు రక్షణమునకై అగ్ని విశేషముగ ప్రయత్నించినవాఁడు. అటువంటి పృథివీ రూపవైన నిన్ను నేను పొందుచున్నాను. అటువంటి ఇష్టక యజమానుఁడనైన నాకు గృహస్థానము, రక్షణమునకై కవచ స్థానీయము నగుఁగాక. "పృథివ్యుదపురమన్నేన" అధిద్యౌర న్తరిక్షమ్" "ద్యౌరపరాజితాఽమృతేన" అను ఈ మూఁడు మంత్రములను పఠించుచు మూఁడు ఇష్టకలను ప్రథమ మధ్యమోత్తమ చితులందు ఉపధానము చేయవలెను.

4. అర్థము: హే ఇష్టకే!=ఓ ఇష్టకా!, బ్రహ్మణా=ప్రౌఢ జనముతో, విష్టా=కూడినదియు, అధిద్యౌ=దివికంటె అధికమైనదియునగు, తే=నీయొక్క, (పూః=పురము,) అన్తరిక్షమ్=అంతరిక్ష మనెడి పేరు కలది. మరుతః=మరుద్గణములు, తే=నీకు, గోప్తారః=రక్షకులు. అస్యామ్=ఈ పురియందు, వాయుః=వాయువు, వియత్తః=విశేషముగ రక్షణమునకై ప్రయత్నించినవాఁడు. తామ్=అటువంటి అంతరిక్షరూపమైన నిన్ను, అహమ్=నేను, ప్రపద్యే=పొందుచున్నాను. సా=ఆ యిష్టక, మే=నాకు, శర్మ=గృహస్థానము, చ=మఱియు, వర్మ చ=కవచ స్థానీయమును, అస్తు=అగుఁగాక.

తాత్పర్యము: ఓ యిష్టకా! అంతరిక్ష నామకమైన నీ పురము దివికంటె అధిక మైనది. ప్రౌఢజనముతో కూడినది. మరుత్తులు నీకు రక్షకులు. ఈ అంతరిక్షమునందు మరుత్తులలో ఒక ముఖ్యవాయువు రక్షణమునకై విశేషముగ ప్రయత్నించినవాఁడు. అట్టి అంతరిక్ష రూపమైన నిన్ను నేను పొందుచున్నాను. ఆ యిష్టక యజమానుఁడనైన నాకు గృహస్థానము, కవచ స్థానీయము నగుఁగాక. వినియోగము పూర్వమంత్ర వ్యాఖ్యానమున చెప్పఁబడినది.

5. అర్థము: అమృతేన=అమృతముతో, విష్టా=కూడినదియైన, ద్యౌ:=ద్యులోకరూపమైన, హే ఇష్టకే:=ఓ యిష్టకా: తే=నీయొక్క, పూ:=పురము, అపరాజితా=ఎవనిచేతను పరాజితము కానిది. అదిత్యా:=ద్వాదశ సంఖ్యాకులైన ఆదిత్యులు, తే=నీకు, గోప్తార:=రక్షకులు. అస్యామ్=ఈ దివియందు, సూర్య:=ద్వాదశాదిత్యులలో ముఖ్యుడైన సూర్యుడు, విత్తత:=రక్షణమునకై విశేషముగ ప్రయత్నించినవాడు. తామ్=అట్టి ద్యులోక రూపమైన నిన్ను, అహమ్=నేను, ప్రపద్యే=పొందుచున్నాను. సా=ఆ యిష్టక, మే=నాకు, శర్మ=గృహ స్థానము, చ=మఱియు, వర్మ చ=కవచ స్థానీయమును, అస్తు=అగుఁగాక.

తాత్పర్యము: అమృతముతో కూడియున్న ద్యులోక రూపమైన ఓ యిష్టకా: నీ పురము ఎవనిచేతను పరాజితము కానిది. ద్వాదశాదిత్యులు నీకు రక్షకులు. ఆ ద్వాదశాదిత్యులలో ముఖ్యుడైన ఒక సూర్యుడు ఈ దివియందు రక్షణమునకై విశేషముగ ప్రయత్నించినవాడు. అట్టి ద్యులోక రూపమైన నిన్ను నేను పొందుచున్నాను. ఆ యిష్టక యజమానుడనైన నాకు గృహస్థానము, రక్షణమునకై కవచ స్థానీయము నగుఁగాక. విని యోగము శివ మంత్రవ్యాఖ్యానమున వివరించఁబడినది.

పంచమానువాకము సమాప్తము

అథ చతుర్థకాణ్డే చతుర్థప్రపాఠకే షష్ఠోఽనువాకః।

మూలము: [1]బృహస్పతిస్త్వా సాదయతు పృథివ్యాః పృష్ఠే జ్యోతిష్మతీం విశ్వస్మై ప్రాణాయాపానాయ విశ్వం జ్యోతిర్యచ్ఛాగ్నిస్తేఽధిపతి [2]ర్విశ్వకర్మా త్వా సాదయత్వన్తరిక్షస్య పృష్ఠే జ్యోతిష్మతీం విశ్వస్మై ప్రాణాయాపానాయ విశ్వం జ్యోతిర్యచ్ఛ వాయుస్తేఽధిపతిః [3]ప్రజాపతిస్త్వా సాదయతు దివః పృష్ఠే జ్యోతిష్మతీం విశ్వస్మై ప్రాణాయాపానాయ విశ్వం జ్యోతిర్యచ్ఛ పరమేష్ఠీ తేఽధిపతిః [4]పురోవాతసనిరసి రస్యభ్రసనిరసి విద్యుత్సనిః (౧)అసి స్తనయిత్నుసనిరసి వృష్టిసనిర[5]స్యగ్నేర్వ్యన్యసి దేవానా మగ్నేయాన్యసి [6]వాయోర్వ్యన్యసి దేవానాం వాయోర్యాన్య[7]స్యన్తరిక్షస్య యాన్యసి దేవానా మన్తరిక్షయాన్య[8]స్యన్తరిక్ష మస్యన్తరిక్షాయ త్వా [9]సలిలాయ త్వా సర్ణీకాయ త్వా సతీకాయ త్వా కేతాయ త్వా ప్రచేతసే త్వా వివస్వతే త్వా దివస్త్వా జ్యోతిష ఆదిత్యేభ్యస్త్వ[10]ర్చే త్వా రుచే త్వా ద్యుతే త్వా భాసే త్వా జ్యోతిషే త్వా [11]యశోదాం త్వా యశసి తేజోదాం త్వా తేజసి పయోదాం త్వా పయసి వర్చోదాం త్వా వర్చసి ద్రవిణోదాం త్వా ద్రవిణే సాదయామి తేనర్షిణా తేన బ్రహ్మణా తయా దేవతయా ఽఙ్గిరస్వద్ధ్రువా సీద ॥ ౭ ॥ (విద్యుత్సనిర్ద్యుతే త్రీణ్యకాన్న్యూనత్రిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే చతుర్థప్రపాఠకే షష్ఠోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: పంచమానువాకమునందు సయుజాదులైన ఇష్టకలు చెప్పఁబడిలవి. ఈ షష్ఠానువాకమునందు విశ్వజ్యోతిరాదులైన ఇష్టకలు చెప్పఁబడుచున్నవి. 'విశ్వ' శబ్దోపేతములైన మంత్రములచే ఉపదేయములైన ఇష్టకలు కనుక ఇవి విశ్వజ్యోతిర్నామకము లైనవి. ఈ అనువాకమునందలి మొదటి మూఁడు మంత్రములు 'విశ్వ' శబ్దోపేతము లగుటచే ఇవి విశ్వజ్యోతిషము లనఁబడుచున్నవి.

1. అర్థము: హే ఇష్టకే!=ఓ యిష్టకా!, జ్యోతిష్మతీ=ప్రకాశవతివైన, త్వా=నిన్ను, ప్రజాపతిః=ప్రజాపతి, విశ్వసై్మ=సర్వ ప్రాణి సమూహముయొక్క, (షష్ఠ్యర్థే చతుర్థీ.) ప్రాణాయ=ప్రాణవృత్తి లాభముకొఱకు, అపానాయ=అపానవృత్తి లాభముకొఱకు, పృథివ్యాః=భూమియొక్క, పృష్ఠే=ఉపరిభాగమునందు, సాదయతు=స్థాపించుఁగాక. విశ్వమ్=సర్వ స్వర్గ ప్రకాశకమైన, జ్యోతిః=జ్యోతిస్సును, యచ్ఛ=నియమించుము. తే=నీకు, అగ్నిః=అగ్నిదేవుఁడు, అధిపతిః=పాలకుఁడుగా, అస్తి=కలఁడు.

తాత్పర్యము: ఓ యిష్టకా! ప్రకాశము కల నిన్ను ప్రజాపతి సర్వ ప్రాణులయొక్క ప్రాణాపాన వృత్తి లాభమునకై భూమియొక్క ఉపరిభాగమునందు స్థాపించుఁగాక. సమస్త స్వర్గ ప్రకాశకమైన జ్యోతిస్సును నియమించుము. నీకు అగ్నిదేవుఁడు అధిపతిగా ఉంటున్నాఁడు. ఈ మంత్రమును పఠించుచు విశ్వజ్యోతిర్నామకమైన ఇష్టకను ప్రథమ చితియందు ఉపధానము చేయవలెను.

2. అర్థము: హే ఇష్టకే!, విశ్వకర్మా=విశ్వకర్మ, జ్యోతిష్మతీమ్, త్వా, అన్తరిక్షస్య=అంతరిక్షముయొక్క, పృష్ఠే=ఉపరిభాగమునందు, విశ్వసై్మ, ప్రాణాయ, అపానాయ, సాదయతు. విశ్వమ్, జ్యోతిః, యచ్ఛ. వాయుః=వాయుదేవుఁడు, తే, అధిపతిః, అస్తి. అర్థము పూర్వమంత్ర వ్యాఖ్యానమున చెప్పఁబడినది. తాత్పర్యము స్పష్టము. ఈ మంత్రమును పఠించుచు విశ్వజ్యోతిర్నామకమైన ఇష్టకను మధ్యమ చితియందు ఉపధానము చేయవలెను.

3. అర్థము: హే ఇష్టకే!, జ్యోతిష్మతీమ్, త్వా, ప్రజాపతిః, విశ్వసై్మ, ప్రాణాయ, అపానాయ, దివః=ద్యులోకముయొక్క, పృష్ఠే,సాదయతు. విశ్వమ్, జ్యోతిః, యచ్ఛ. తే, పరమేష్ఠీ=బ్రహ్మ, అధిపతిః, అస్తి. అర్థ తాత్పర్యములు ప్రథమ మంత్రమువలెనే గ్రహించవలెను. ఈ మంత్రమును పఠించుచు విశ్వజ్యోతిర్నామకమైన ఇష్టకను పంచమ చితియందు ఉపధానము చేయవలెను.

4. అర్థము: హే ఇష్టకే!, త్వమ్=నీవు, పురోవాతసనిః=పురోవాతము నొసఁగుదానవు, అసి=అగుచున్నావు. అభ్రసనిః=మేఘము నొసఁగుదానవు, అసి=అగుచున్నావు. విద్యుత్సనిః=మెఱపు నొసఁగుదానవు, అసి=అగుచున్నావు. స్తనయిత్నుసనిః=ఉఱుము నొసఁగుదానవు, అసి=అగుచున్నావు. వృష్టిసనిః=వర్షము నొసఁగుదానవు, అసి=అగుచున్నావు.

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు పురోవాతమును, మబ్బును, మెఱపును, ఉఱుమును, వర్షమును ఇచ్చుదానవు. వర్షపాతమునకు ముందుగా వాయువు వీచును. పిమ్మట ఆకాశము మేఘావృతమై మెఱపులతోను, ఉఱుములతోను వర్షము కుఱియును. ఇచట ఉపధేయమైన ఇష్టక పురోవాతాదుల నొసఁగునట్టిదిగా వర్ణించఁబడినది. 'వృష్టిసని' శబ్దముతో కూడిన మంత్రములచే ఉపధేయములైన ఇష్టకలు వృష్టిసను లనఁబడును. ఇందు ఐదు మంత్రములు కలవు. ఈ ఐదు మంత్రముల నుచ్చరించుచు వృష్టిసని నామకములైన ఇష్టకల నుపధానము చేయవలెను. పురోవాతము మబ్బు మెఱపు ఉఱుము వర్షించుట అను ఈ అయిదు కలసి వర్షరూప మగును.

5. అర్థము: హే ఇష్టకే!, త్వమ్=నీవు, అగ్నేః యానీ అసి=చీయమానాగ్నిని పొందించుదాన వగుచున్నావు. (ఇది ఒక మంత్రము.) హే ఇష్టకే!, త్వమ్, దేవానామ్=దేవతలకు, అగ్నేయానీ=అగ్నేయానివి, అసి=అగుచున్నావు. (హే అగ్నే! త్వం యానీ=ప్రాపకః అసిత్యేతాదృ గుచ్చారణం యస్యా మిష్టకాయాం సేయమ్ అగ్నేయా నీ=ఓ యగ్నీ నీవు ప్రాపకుఁడ వగుచున్నావు, అనునట్టి ఉచ్చారణము కలది ఇష్టక యని యర్థము. ఇది రెండవ మంత్రము.)

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు చీయమానాగ్నిని పొందించుదాన వగుచున్నావు. ఈ మంత్రముచేత యజమానునకు అగ్ని ప్రాప్తి చెప్పఁబడినది. ఓ యగ్నీ! నీవు ప్రాపకుఁడ వగుచున్నావనెడి ఉచ్చారణము కలది ఇష్టక. ఓ యిష్టకా! నీవు దేవతలకు అటువంటి దాన వగుచున్నావు. ఈ రెండవ మంత్రముచేత దేవతలకు అగ్ని ప్రాప్తి చెప్పఁబడినది. ఈ మంత్రములచే ఉపధేయములైన ఇష్టకలు సంయాను అనఁబడును. ఈ రెండు మంత్రముల నుచ్చరించుచు సంయానీష్టకల నుపధానము చేయవలెను.

6. అర్థము: [1]హే ఇష్టకే!=ఓ యిష్టకా!, త్వమ్=నీవు, వాయోఃయానీ అసి=వాయువును పొందించుదాన వగుచున్నావు. [11]దేవానామ్=దేవతలకు, వాయోయానీ=వాయోయానివి, అసి=అగుచున్నావు. (హే వాయో! త్వం యానీ అసిత్యేతాదృ గుచ్చారణం యస్యామిష్టకాయాం సేయం వాయోయానీ=ఓ వాయూ! నీవు ప్రాపకుఁడ వగుచున్నావనెడి ఉచ్చారణము కలది యిష్టక యని యర్థము.

తాత్పర్యము: ఇచట ప్రథమ మంత్రముచేత యజమానునకు వాయుదేవతా ప్రాప్తి, ద్వితీయ మంత్రముచేత దేవతలకు వాయు ప్రాప్తియుఁ జెప్పఁబడినవి. తాత్పర్యము స్పష్టము. ఈ రెండు మంత్రముల నుచ్చరించుచు సంయానీష్టకల నుపధానము చేయవలెను.

7. అర్థము: [1]హే ఇష్టకే!, త్వమ్, అన్తరిక్షస్య యానీ అసి=అంతరిక్షమును పొందించుదాన వగుచున్నావు. [11]దేవానామ్=దేవతలకు, అంతరిక్షయానీ=అంతరిక్షయానివి, అసి=అగుచున్నావు. (అన్తరిక్షయానీ=ఓ అంతరిక్షమా! నీవు పొందించుచున్నా వనెడి ఉచ్చారణము కలది.)

తాత్పర్యము: ఇచట ప్రథమ మంత్రముచేత యజమానునకు అంతరిక్ష ప్రాప్తియు, ద్వితీయ మంత్రముచేత దేవతలకు అంతరిక్ష ప్రాప్తియుఁ జెప్పఁబడినవి. తాత్పర్యము స్పష్టము. ఈ రెండు మంత్రముల నుచ్చరించుచు సంయానీష్టకల నుపధానము చేయవలెను.

8. అర్థము: హే ఇష్టకే!, త్వమ్, అన్తరిక్షమ్=అంతరిక్ష స్వరూపము, అసి=అగుచున్నావు. హే ద్వితీయేష్టకే!=ఓ రెండవ ఇష్టకా!, అన్తరిక్షాయ=అంతరిక్ష ప్రీతికై, త్వా=నిన్ను, ఉపదధామి=ఉపధానము చేయుచున్నాను.

తాత్పర్యము: స్పష్టము. ఈ రెండు మంత్రముల నుచ్చరించుచు సంయానీష్టకల నుపధానము చేయవలెను. యానీ శబ్దోపేతములైన మంత్రములచే ఉపధేయములైన ఇష్టకలు సంయాను అనఁబడును. సమ్యక్ యాన్తి లోకాన్ అభిః ఇతి సంయాన్యఃఈ యిష్టకలచే బాగుగ లోకములను పొందుదురని సంయానీ శబ్దము వ్యుత్పన్నమైనది. లోకమునందు నద్యాది జలములందు నావచే పరతీరమును చేరు విధముగ ఈ యిష్టకల నుపధానము చేయుటచే లోకములను బాగుగ పొందుదురని భావము.

9. అర్థము: హే ఇష్టకే!=ఓ యిష్టకా!, సలిలాయ=సలిల మనెడి జలము సిద్ధించుటకై, త్వా=నిన్ను, ఉపదధామి=ఉపధానము చేయుచున్నాను. సర్ధికాయ=సర్ధిక మనెడి జలవిశేషము సిద్ధించుటకై, త్వా, ఉపదధామి. సతీకాయ=సతీక మనెడి జలవిశేషము సిద్ధించుటకై, త్వా, ఉపదధామి. కేతాయ=జ్ఞాన సిద్ధికై, త్వా, ఉపదధామి. ప్రచేతసే=ప్రకృష్ట జ్ఞాన సిద్ధికై, త్వా, ఉపదధామి. వివస్వతే=విశేషముగ వాసహేతువైన

సూర్యప్రకాశముకొఱకు, త్వా, ఉపదధామి. దివః జ్యోతిషే=ద్యులోకవర్తి నక్షత్రాది ప్రకాశముకొఱకు, త్వా, ఉపదధామి. ఆదిత్యేభ్యః=ద్వాదశాదిత్యుల సిద్ధికొఱకు, త్వా, ఉపదధామి.

తాత్పర్యము: ఓ ఇష్టకాః సలిలాదులు సిద్ధించుటకై నిన్ను ఉపదధానము చేయుచున్నాను. ఇవి ఎనిమిది మంత్రములు. చివరి మంత్రము ఆదిత్యశబ్దోపేతము. ఆదిత్యశబ్దోపేత మంత్రములచే ఉపధేయములైన ఇష్టకలు ఆదిత్యేష్టక లనఁబడుచున్నవి. ఈ ఎనిమిది మంత్రములను పఠించుచు ఆదిత్యేష్టకల నుపధానము చేయవలెను. సలీల సర్ణిక సతీక శబ్దములు జలావాంతర విశేష వాచకములు. ఏ బహుళ జలమునందు పడిన వస్తువు లీన మగునో ఆ బహుళ జలము సలిల మనఁబడుచున్నది. ప్రవాహ రూపమున స్రవించు స్వభావము కల జలము సర్ణిక మనఁబడును. ఆ ప్రవాహమునందే సద్భావము నొందిన జలవిశేషము సతీక మనఁబడును.

10. అర్థము: హే ఇష్టకే!=ఓ యిష్టకే!, ఋచే=ఋక్సాధ్య స్తుతికొఱకు, త్వా=నిన్ను, ఉపదధామి=ఉపధానము చేయుచున్నాను. రుచే=ఆదిత్య ప్రకాశ సిద్ధికొఱకు, త్వా, ఉపదధామి. ద్యుతే=చంద్ర ప్రకాశ సిద్ధికొఱకు, త్వా, ఉపదధామి. భాసే=అగ్ని దీప్తి సిద్ధికొఱకు, త్వా, ఉపదధామి. జ్యోతిషే=నక్షత్ర ప్రకాశ సిద్ధికొఱకు, త్వా, ఉపదధామి. ఋక్=పాద బద్ధ మంత్రము.

తాత్పర్యము: ఓ యిష్టకాః ఋక్సాధ్య స్తుత్యాదులు సిద్ధించుటకై నిన్ను ఉపధానము చేయుచున్నాను. ఈ మంత్రముల నైదింటిని పఠించుచు అయిదు ఘృతేష్టకల నుపధానము చేయవలెను. ఘృతపిండములే (నేతిముద్దలే) ఘృతేష్టకలు. మృణ్మయములు కాని యిష్టకలలో వీనిని సూత్రకారుఁడు చేర్చియుండెను.

11. అర్థము: హే ఇష్టకే!=ఓ యిష్టకాః, యశోదామ్=కీర్తి నొసఁగునట్టి, త్వా=నిన్ను, యశసి=కీర్తినిమిత్తము, తేన ఋషిణా=త్వదభిజ్ఞుఁడైన ఆ ఋషితోను, తేన బ్రహ్మణా=త్వత్ప్రీతిపాదకమైన ఆ మంత్రవాక్యముతోను, తయా దేవతయా=త్వదభిమానియైన ఆ దేవతతోను, అఙ్గిరస్వత్=అంగిరసులవలె, సాదయామి=ఉంచుచున్నాను. తేజోదామ్=కాంతి నొసఁగునట్టి, త్వా=నిన్ను, తేజసి=కాంతి నిమిత్తము, తేన ఋషిణా, తేన బ్రహ్మణా, తయా దేవతయా, అఙ్గిరస్వత్, సాదయామి. పయోదామ్=క్షీరము నొసఁగునట్టి, త్వా=నిన్ను, పయసి=క్షీరము నిమిత్తము, తేన ఋషిణా, తేన బ్రహ్మణా, తయా దేవతయా, అఙ్గిరస్వత్, సాదయామి. వర్చోదామ్=బలము నొసఁగునట్టి, త్వా=నిన్ను, వర్చసి=బలము నిమిత్తము, తేన ఋషిణా, తేన బ్రహ్మణా, తయా దేవతయా, అఙ్గిరస్వత్, సాదయామి. ద్రవిణోదామ్=ధనము నొసఁగునట్టి, త్వా=నిన్ను, ద్రవిణే=ధనము నిమిత్తము, తేన ఋషిణా, తేన బ్రహ్మణా, తయా దేవతయా, అఙ్గిరస్వత్, సాదయామి. ధ్రువా=స్థిరమై, సీద=కూర్చుండుము.

తాత్పర్యము: ఓ ఇష్టకాః కీర్తిని, కాంతిని, క్షీరమును, బలమును, ధనమును ఒసఁగునట్టి నిన్ను కీర్త్యాదుల నిమిత్తము త్వదభిజ్ఞ ఋషితోను, త్వత్ప్రీతిపాదక మంత్రవాక్యముతోను, త్వదభిమానిదేవతతోను కూడ అంగిరస మహర్షులవలె నేను ఉంచుచున్నాను. స్థిరమై కూర్చుండుము. ఈ అయిదు మంత్రములను పఠించుచు యశోదేష్టకల నుపధానము చేయవలెను.

షష్ఠానువాకము సమాప్తము

అథ చతుర్థకాణ్డే చతుర్థప్రపాఠకే సప్తమోఽనువాకః।

మూ అము: [1]భూయస్కృదసి వరివస్కృదసి ప్రాచ్యస్యూర్ధ్వాఽస్యన్తరిక్షసదస్యన్తరిక్షే సీదా[2]ప్వ్షదసి శ్యేనసదసి గృధ్రసదసి సువర్ణసదసి నాకసదసి [3]పృథివ్యాస్త్వా ద్రవిణే సాదయామ్యన్తరిక్షస్య త్వా ద్రవిణే సాదయామి దివస్త్వా ద్రవిణే సాదయామి దిశాం త్వా ద్రవిణే సాదయామి ద్రవిణో దాం త్వా ద్రవిణే సాదయామి [4]ప్రాణం మే పాహ్యపానం మే పాహి వ్యానం మే (౧) పాహ్యయుర్మే పాహి విశ్వాయుర్మే పాహి సర్వాయుర్మే పాహ్యగ్నే యత్తే పరగ్ం హృన్నామ కావేహి సగ్ం రభావహై పాళ్చజన్యేష్వప్యేధ్యగ్నే [6]యావా అయావా ఏవా ఊమాః సబ్దాః సగరః సుమేకః ॥ ౭ ॥ (వ్యానం మే ద్వాత్రిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే చతుర్థప్రపాఠకే సప్తమోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: షష్ఠానువాకమునందు విశ్వజ్యోతిరాదులైన ఇష్టకలు అభిహితము లైనవి. ఈ సప్తమానువాకమునందు భూయస్కృదాదులైన ఇష్టకలు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: హే ఇష్టకే:=ఓ ఇష్టకా!, త్వమ్=నీవు, భూయస్కృత్=బాహుళ్యమును చేయుదానవు, అసి=అగుచున్నావు. వరివస్కృత్ అసి=భూమికి పూజ్యత్వమును చేయుదాన వగుచున్నావు, ప్రాచీ=తూర్పుదిక్స్వరూపము, అసి=అగుచున్నావు. ఊర్ధ్వా=ఊర్ధ్వ దిక్స్వరూపము, అసి=అగుచున్నావు. అన్తరిక్షసత్=అంతరిక్షము నందు ఉండుదానవు, అసి=అగుచున్నావు. అన్తరిక్షే=అంతరిక్షమునందు, సీద=కూర్చుండుము.

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు (అధికమును) బాహుళ్యమును చేయుదానవు. భూమికి పూజ్యత్వమును చేయుదానవు. ప్రాగ్దిక్స్వరూపము, ఊర్ధ్వదిక్స్వరూపము నగుచున్నావు. అంతరిక్షమునందు ఉండుదానవు. అంతరిక్షమునందు కూర్చుండుము. ఈ అయిదు మంత్రములను వఠించుచు భూయస్కృదిష్టకల నవధానము చేయవలెను. భూయ:=బాహుల్యం కరోతీతి భూయస్కృత్. ఎక్కువ చేయునదని వ్యుత్పత్త్యర్థము.

2. అర్థము: హే ఇష్టకే!=ఓ యిష్టకా!, త్వమ్=నీవు, అప్సుషత్=ఉదకములందు ఉంటున్నటువంటి అగ్ని స్వరూపము, అసి=అగుచున్నావు. శ్యేనసత్=డేగ రూపమున ఉన్నట్టి అగ్ని స్వరూపము, అసి=అగుచున్నావు. గృధ్ర సత్=గద్ద రూపమున ఉన్నటువంటి అగ్ని స్వరూపము, అసి=అగుచున్నావు. సువర్ణసత్=గరుడపక్షి రూపమున ఉన్నట్టి అగ్ని స్వరూపము, అసి=అగుచున్నావు. నాకసత్=స్వర్గమునందు ఉంటున్నటువంటి అగ్ని స్వరూపము, అసి=అగుచున్నావు.

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు ఉదకమునందు ఉంటున్న అగ్ని స్వరూపము అగుచున్నావు. ఆరుణ కేతుక చయనమునందు ఉత్తరవేదిని మోకాటి లోతు నీటిలో ఉంచి ఆ ఉదకములందు అగ్ని చయనము చేయబడును. కనుక అగ్ని 'అప్సుషత్' అని చెప్పబడెను. శ్యేన గృధ్ర సువర్ణ శబ్దములు పక్షి విశేష వాచకములు. ఓ యిష్టకా! నీవు ఆ యా పక్షి రూపమున ఉన్న అగ్ని స్వరూప మగుచున్నావు. స్వర్గమునందు ఉంటున్న అగ్ని స్వరూప మగుచున్నావు. ఈ అయిదు మంత్రములను పఠించుచు అగ్నిరూపేష్టకల నుపధానము చేయవలెను. అగ్నిరూపమున వర్ణించబడిన ఇష్టకలు కనుక అగ్నిరూపేష్టక లనబడుచున్నవి.

3. అర్థము: హే ఇష్టకే!=ఓ ఇష్టకా!, త్వా=నిన్ను, పృథివ్యాః=పృథివి సంబంధియైన, ద్రవిణే=ధనమునందు, సాదయామి=ఉంచుచున్నాను. త్వా=నిన్ను, అన్తరిక్షస్య=అంతరిక్ష సంబంధియైన, ద్రవిణే=ధనమునందు, సాదయామి=ఉంచుచున్నాను. త్వా=నిన్ను, దివః=ద్యులోక సంబంధియైన, ద్రవిణే=ధనమునందు, సాదయామి=ఉంచుచున్నాను. త్వా, దిశామ్=దిక్కులకు సంబంధించిన, ద్రవిణే, సాదయామి. ద్రవిణోదామ్=ధనము నొసగునట్టి, త్వా=నిన్ను, ద్రవిణే=సర్వధనమునందు, సాదయామి.

తాత్పర్యము: ఓ యిష్టకా! నిన్ను పృథివ్యాదులకు సంబంధించిన ధనమునందు, సర్వధనమున్నందును ఉంచుచున్నాను. నీవు ధనము నొసగుదానవు. ఈ మంత్రములను పఠించుచు ద్రవిణోద నామకములైన ఇష్టకల నుపధానము చేయవలెను. ద్రవిణమును (ధనమును) ఇచ్చునవి కనుక ఈ ఇష్టకలు ద్రవిణోదము లనబడుచున్నవి.

4. అర్థము: హే ఇష్టకే!=ఓ యిష్టకా!, మే=నాయొక్క, ప్రాణమ్=ప్రాణవృత్తిని, పాహి=పాలించుము. మే, అపానమ్=అపానవృత్తిని, పాహి. మే, వ్యానమ్=వ్యానవృత్తిని, పాహి. మే, ఆయుః=ఆయువును, పాహి. మే, విశ్వాయుః=స్వకీయమైన సర్వాయువును, పాహి. మే, సర్వాయుః=స్వ సంబంధి పుత్రాదుల సర్వాయువును, పాహి.

తాత్పర్యము: ఓ యిష్టకా! నాయొక్క ప్రాణాపాన వ్యాన వృత్తులను, ఆయువును, స్వ సంబంధి సకలాయువును, పుత్రాదుల సర్వాయువును పాలించుము. ఈ ఆఱు మంత్రములను పఠించుచు ఆయుష్యేష్టకల నుపధానము చేయవలెను. ఆయుశ్శబ్దోపేతములైన మంత్రములచే ఉపధేయములు. కనుక ఇవి ఆయుష్యేష్టక లనబడుచున్నవి.

5. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, తే=నీకు, వరమ్=ఉత్కృష్టమైన, హృత్='హృత్' అనెడి, యత్ నామ=ఏ పేరు, (అస్తి=కలదో, తేన సహితః=ఆ పేరుతో కూడినవాడవై,) ఏహి=నా సమీపమునకు రమ్ము. తౌ=నీవు, నేను (మన ముభయులము), సంరభావహై=కూడినవారమై చేయుచున్నాము. హే అగ్నే!=ఓ యగ్నీ!, పాహ్యస్మజన్యేష్వపి=అయిదు చితులకు సంబంధించిన సర్వ స్థానములందును, ఏధి=ఉండుము.

తాత్పర్యము: ఓ యగ్నీ!=నీకుగల 'హృత్' అను ఉత్కృష్టమైన పేరుతో కూడిన వాడవై నా సమీపమునకు రమ్ము. మనము ఉభయులము కూడిన వారమై చేయుచున్నాము. పంచ చితులకు సంబంధించిన సర్వ స్థానములందును ఉండుము.

6. అర్థము: హే ఇష్టకే!=ఓ యిష్టకా!, త్వమ్=నీవు, యావా=వసంత ఋతు స్వరూపము, అసి=అగుచున్నావు. అయావా=గ్రీష్మ ఋతు స్వరూపము, అసి. ఏవా=వర్ష ఋతు స్వరూపము, అసి. ఊమా=శరదృతు స్వరూపము, అసి. సబ్దః=హేమంత ఋతు స్వరూపము, అసి. సగరః=శిశిర ఋతు స్వరూపము, అసి. సుమేకః=సంవత్సర స్వరూపము, అసి.

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు వసంతాది షడ్ఋతువుల స్వరూపము, సంవత్సర స్వరూపము నగుచున్నావు. ఈ ఏడు మంత్రములను పఠించుచు ఏడు ఋతవ్యేష్టకల నుపధానము చేయవలెను. యావాది శబ్దములు ఋతు సంబంధు లగుటచే యావాది శబ్దోపేత మంత్రములచే నుపధేయములైన ఇష్టకలు కూడ ఋతవ్యములని చెప్పఁబడుచున్నవి.

సప్తమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే చతుర్థప్రపాఠకే ఒష్టమోఒనువాకః।

మూలము: [1]అగ్నినా॑ విశ్వాషా ట్సూర్యే॑ణ స్వరాట్క్రత్వా శచీపతీ॑ ఋషభే॑ణ త్వష్టా॑ యజ్ఞే॑న మఘువా॑ న్దక్షి॑ణయా సువర్గో॑ మన్యు॑నా॑ వృత్రహా॑ సోహో॑ర్జ్యేన తనూధా॑ అన్నే॑న గయ॑ఃపృథి॑వ్యా ఒస॑నో ద్యుగ్భి॑ర్ఋ॑న్నాదో॑ వష॑ట్కా॑రేణ॑ర్ద్ధఃసామ్నా॑ తనూపా॑ విరా॑జా॑ జ్యోతి॑ష్మాన్ బ్రహ్మ॑ణా॑ సోమ॑పా గోతి॑ర్యజ్ఞం॑ దాధార క్షత్రే॑ణ॑ మనుష్యా॑నశ్వి॑న చ॑ రథే॑న చ వ॑ర్ష్యృతుభిఃప్రభుఃసంవత్స॑రేణ॑ పరిభూ॑స్తపసా॑ ఒనా॑ధృష్టఃసూర్యఃస॑న్తనూభి॑ఃఁ॥ ౧॥ (అగ్నినైకాన్నప॑ఞ్చాశత్।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే చతుర్థప్రపాఠకే ఒష్టమోఒనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: సప్తమానువాకమునందు భూయస్కృదాదులైన ఇష్టక లభిహితము లైనవి. ఈ అష్టమానువాకమునందు ఇంద్రతనూ నామకములైన ఇష్టకలు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: హే ఇష్టకే!=ఓ ఇష్టకా!, త్వమ్=నీవు, అగ్నినా=అగ్నితో కూడ, విశ్వాషాట్=విశ్వ పాలన ప్రయాసము నంగీకరించునట్టి ఇంద్ర రూపము, (విశ్వం సహతే=తత్పాలనమ్ అఙ్గీకరోతీతి విశ్వాషాట్.) అసి=అగుచున్నావు. సూర్యేణ=సూర్యునితో కూడ, స్వరాట్=స్వయముగ రాజిల్లునట్టి ఇంద్ర రూపము. అసి=అగుచున్నావు. క్రత్వా=జ్యోతిష్టోమాది ప్రౌఢకర్మతో, (సహితఃకూడిన,) శచీపతిఃశచీదేవికి భర్తయైన ఇంద్రుని రూపము, అసి=అగుచున్నావు. ఋషభేణ=వర్షించునట్టి ధర్మముతో కూడ, త్వష్టా=రూపకర్తయైన ఇంద్ర స్వరూపము, అసి=అగుచున్నావు. ("త్వష్టా వి రూపాణి కరోతి" అను శ్రుతి త్వష్టృ ప్రజాపతి గర్భస్థ పిండమునకు రూపమును చేయువాఁడని చెప్పుచున్నది.) యజ్ఞేన=అల్పమైన పాకయజ్ఞముతో కూడిన, మఘవాన్=అన్నవంతుఁడైన ఇంద్రునిరూపము, అసి=అగుచున్నావు. మన్యునా=క్రోధముతో కూడ, వృత్రహా=శత్రు ఘాతియైన ఇంద్రునిరూపము, అసి=అగుచున్నావు.

సోహార్జ్యేన=స్నేహాతిశయముతో, (సహితఃకూడిన,) తనూధాఃశరీరధారియైన ఇంద్రునిరూపము, అసి అగుచున్నావు. అన్నేన=అన్నముతో కూడిన, గయఃగృహ విశేష రూపుఁడైన ఇంద్రునిరూపము, అసి. పృథివ్యా=పృథివితో కూడ, అసనోత్=ద్రవ్యాది దానము చేసిన ఇంద్ర రూపము, అసి. ఋగ్భిఃమంత్ర విశేషములతో (కూడిన వాఁడై), అన్నాదఃహవిర్లక్షణమైన అన్నమును భుజించునట్టి ఇంద్రునిరూపము, అసి. వషట్కారేణ=హవిష్ప్రదాన రూప హేతువుతో కూడ, ఋద్ధఃసమృద్ధుఁడైన ఇంద్రుని రూపము, అసి. సామ్నా=గానము చేయఁబడుచున్న మంత్రముతో కూడ, తనూపాఃశరీర పాలకుఁడైన ఇంద్రుని రూపము,

అసి. విరాజా=దశాక్షర ఛందస్సుతో కూడ, జ్యోతిష్మాన్=ప్రకాశవంతుఁడైన ఇంద్రుని రూపము, అసి. విరాజా=దశాక్షర ఛందస్సుతో కూడ, జ్యోతిష్మాన్=ప్రకాశవంతుఁడైన ఇంద్రుని రూపము, అసి. బ్రహ్మణా=ముఖ్యుఁడైన బ్రహ్మ యనెడి ఋత్విజునితో కూడ (లేక–మంత్రముతో కూడ,) సోమసాఃసోమపాన కర్త యైన ఇంద్రుని రూపము, అసి.

గోభిఃదక్షిణా రూపములైన గోవులతో కూడ, యజ్ఞమ్=యజ్ఞమును, దాధార=ధరించెను. అట్టి యజ్ఞ ధారకుఁడైన ఇంద్రుని రూపము, అసి. క్షత్త్రేణ=రాజుతో కూడ, మనుష్యాన్ ధాధార=మనుష్యులను ధరించెను. అట్టి ఇంద్రుని రూపము, అసి. అశ్వేన చ=అశ్వముతోను, రథేన చ=రథముతోను కూడ, వజ్రీ=వజ్రయుక్తుడైన ఇంద్రుని రూపము, అసి. ఋతుభిఃవసంతాది ఋతువులతో కూడ, ప్రభుఃఫలదాన సమర్థుఁడైన ఇంద్రుని రూపము, అసి. సంవత్సరేణ=కాలరూపమైన సంవత్సరముతో కూడ, పరిభూఃఅంతటను వ్యాపించియుండునట్టి ఇంద్రుని రూపము, అసి. తపసా=అశన వర్జన ధనదానాది రూపమైన తపస్సుచేత, అనాధృష్టఃఎవనిచేతను తిరస్కృతుఁడు కానట్టి ఇంద్రుని రూపము, అసి. తనూభిఃద్వాదశ మూర్తులతో కూడ, సూర్యఃసన్=సూర్యుఁడగుచు, వర్తమానఃఉంటున్నవాఁడగు ఇంద్రుని రూపము, అసి=అగుచున్నావు.

తాత్పర్యము: ఓ యిష్టకాఃనీవు 'విశ్వాషా' డిత్యాది విశేషణ విశిష్టుఁడైన ఇంద్రుని స్వరూప మగుచున్నావు. ఇచట ఇరువదిరెండు ఇంద్ర తనువులు (స్వరూపములు) అభిహితము లైనవి. ఇష్టక ఆ ఇంద్రుని యిరువదిరెండు స్వరూపములుగా వర్ణింపఁబడినది. కనుక ఈ యిష్టక ఇంద్ర తనూ నామక మైనది. ఈ మంత్రమును పఠించుచు ఇంద్ర తనూ నామకములైన ఇష్టకల నుపధానము చేయవలెను.

అష్టమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే చతుర్థప్రపాఠకే నవమోఽనువాకః।

మూలము: [1]ప్రజాపతి ర్మనసాఽన్ధోఽచ్ఛేతో ధాతా దీక్షాయాగ్ం సవితా భృత్యాం పూషా సోమక్రయణ్యాం వరుణ ఉపనద్ధోఽసురః క్రియమాణో మిత్రః క్రీతః శిపివిష్ట ఆసాదితో నరంధిషః ప్రోహ్యమాణో ఽధిపతి రాగతః ప్రజాపతిః ప్రణీయమానో ఽగ్నిరాగ్నీధ్రే బృహస్పతి రాగ్నీధ్రా త్పత్నీయమాన ఇన్ద్రో హవిర్ధానేఽదితిరాసాదితో విష్ణు రుపావహ్రియమాణో ఽథర్వోపోత్తో యమోఽభిషుతోఽపూతపా ఆధూయమానో వాయుః పూయమానో మిత్రః క్షీరశ్రీర్మన్థీ సక్తుశ్రీర్వైశ్వదేవ ఉన్నీతో రుద్ర ఆహుతో వాయురావృత్తో నృచక్షాః ప్రతిఖ్యాతో భక్ష ఆగతః పితృణాం నారాశగ్ంసో ఽసురాత్తః సిన్ధు రవభృథ మవప్రయ న్స్నముద్రో ఽవగతః సలిలః ప్రప్లుతః సువ రుదృచం గతః ॥౧॥ (రుద్ర ఏకవిగ్ంశతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే చతుర్థప్రపాఠకే నవమోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: అష్టమానువాకమునందు ఇంద్రతనూ నామకములైన ఇష్టక లభిహితము లైనని. ఈ నవమానువాకమునందు యజ్ఞతనూ నామకములైన ఇష్టకలు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: యఃఁ-ఏ యజమానుఁడు, మనసా-మనస్సుచేత, అన్ధఃఁ-అన్నమునకు హేతువైన యజ్ఞమును, అచ్ఛేతఃఁ-పొందుటకు వెళ్లెనో, సఃఁ-ఆ సంకల్పదశను పొందిన యజ్ఞతనువు, ప్రజాపతిఃఁ-ప్రజాపతి నామకము. హే ఇష్టకేఃఁ-ఓ ఇష్టకా!, త్వమ్-నీవు, తద్రూపా అసిఁ-ఆ యజ్ఞతనూ స్వరూప మగుచున్నావు. ఇచట సంకల్పము మొదలుకొని సమాప్తి వర్యంతము గల సోమయాగములు యజ్ఞపురుషునియొక్క తనుఃశేషములు. ఉపధేయములైన ఇష్టకలు ఆ యజ్ఞపురుషుని తనువులుగా వర్ణించఁబడినవి. ఇచట సంకల్ప దశను పొందిన యజ్ఞతనువు ప్రజాపతి నామక మనియు, ఇచట ఉపధేయమైన ఇష్టక తద్రూప మనియు చెప్పఁబడినది.

దీక్షాయామ్=యజ్ఞ దీక్షయందు, (యః విగ్రహః యజ్ఞసంబంధీ=యజ్ఞసంబంధియైన విగ్రహము (శరీరము) ఏది కలదో, సః=ఆ విగ్రహము,) ధాతా=ధాతృసదృశ మూర్తి. హే ఇష్టకే! త్వమ్, తద్రూపా అసి =ఓ ఇష్టకా! నీవు ఆ స్వరూప మగుచున్నావు. (ఈ విధముగ అన్నిచోట్ల సమన్వయము చేయవలెను.) భృత్యామ్=యజ్ఞభిక్షయందు కల యజ్ఞతనువు, సవితా=సవితృ సమాన మూర్తి. సోమక్రయణ్యామ్=సోమక్రయణియైన గోవునందుఁగల యజ్ఞతనువు, పూషా=పూష సమాన మూర్తి. ఉపనద్ధః=వస్త్రమునందు మూటగా కట్టఁబడిన సోమ మనెడి యజ్ఞతనువు, వరుణః=వరుణ సమాన మూర్తి. క్రీయమాణః=యజ్ఞమునందు కొనఁబడుచున్న సోమరూప యజ్ఞతనువు, అసురః=ఇంద్ర సమాన మైనది. (అసూన్=ప్రాణములను, రాతి=ఇచ్చుచున్నది. లేదా:— అస్యతి=క్షిపతి శత్రూనితి అసురః. శత్రువులను తొలఁగించువాఁడు ఇంద్రుఁడని వ్యుత్పత్త్యర్థము.) క్రీతః=యజ్ఞమునందు కొనఁబడిన సోమ మనెడి యజ్ఞతనువు, మిత్రః=మిత్రదేవ సమానమూర్తి.

ఆసాదితః=యజమానుని వక్షస్సునందు స్థాపించఁబడిన సోమ మనెడి యజ్ఞతనువు, శిపివిష్టః=విష్ణు సమాన మూర్తి. ప్రోహ్యమాణః=శకటముచేత యజ్ఞశాలకు (ప్రాగ్వంశమునకు) తీసికొనిపోఁబడిన సోమమనెడి యజ్ఞతనువు, నరంధిషః=అగ్ని సమానమూర్తి. (నరై ః=యజమానై ః ఆధీయతే ఇతి నరంధిషః=అగ్నిః.) ఆగతః=యజ్ఞశాలయందు ఆసందిని గూర్చి సమాగతమైన సోమరూప యజ్ఞతనువు, అధివపిః=అధికముగ పాలించునట్టి ఆహవనీయాగ్ని సమానమూర్తి. ప్రణీయమానః=యజ్ఞశాలనుండి (ప్రాగ్వంశమునుండి)ఆగ్నీధ్ర స్థానమునకు తీసికొనిపోఁబడిన సోమరూప యజ్ఞతనువు, ప్రజాపతిః=ప్రజాపతి సమానమూర్తి. ఆగ్నీధ్రే=ఆగ్నీధ్ర స్థానమునందు ఉన్నటువంటి సోమము, అగ్నిః=అగ్ని సమానమూర్తి. ఆగ్నీధ్రాత్=ఆగ్నీధ్రము నుండి, ప్రణీయమానః=హవిర్ధావమునకు తీసికొనిపోఁబడిన సోమరూప యజ్ఞతనువు, బృహస్పతిః=బృహస్పతి సమానమూర్తి. హవిర్ధానే=హవిర్ధానమునందు ప్రవేశించిన సోమరూప యజ్ఞతనువు, ఇన్ద్రిః=ఇంద్ర సమానమూర్తి. ఆసాదితః=ఆసందియందు స్థాపితమైన సోమరూప యజ్ఞతనువు, అదితిః=అదితి సమానమూర్తి.

ఉపావహ్రియమాణః=శకటమునుండి అధిషవణ ఫలకమునందలి శాలయందు దించఁబడిన సోమరూప యజ్ఞతనువు, విష్ణుః=విష్ణు సమానమూర్తి. ఉపోత్తః=వసతీ వరీ జలములచే తడుపఁబడిన సోమరూప యజ్ఞతనువు, అథర్వా=అథర్వ ఋషి సమానమూర్తి. అభిషుతః=చూర్ణముగాఁ జేయఁబడిన సోమరూప యజ్ఞతనువు, యమః=యమ సమానమూర్తి. ఆధూయమానః=అదాభ్యగ్రహ(పాత్ర)మునందు సోమాంశువులచే చలింపఁజేయఁబడిన సోమరూప యజ్ఞతనువు, అపూతపాః=ఆదిత్య సమానమూర్తి. (అపూతమ్=మూత్రాద్యుపహతం దేశమ్, పాతి=శోషయతి, విశేషేణ శుద్ధం కరోతీతి, అపూతపాః=ఆదిత్యః. మూత్రాదులచే దూషితమైన ప్రదేశమును శోషింపఁజేయువాఁడు, అనఁగా విశేషముగ శుద్ధముగాఁ జేయువాఁడు ఆదిత్యుఁడని వ్యుత్పత్త్యర్థము.) పూయమానః=దశాపవిత్రముచే శోధించఁబడిన సోమరూప యజ్ఞతనువు, వాయుః=వాయు సమానమూర్తి. క్షీరశ్రీః=మైత్రావరుణ గ్రహము(పాత్రము)నందు క్షీరముతో మిశ్రితమైన సోమరూప యజ్ఞతనువు, మిత్రః=మిత్రదేవ సమానమూర్తి. సక్తుశ్రీః=మంథి గ్రహమునందు సక్తువులతో మిశ్రితమైన సోమరూప యజ్ఞతనువు, మన్థీ=మంథిగ్రహ దేవతా రూపమైన ఇంద్ర సమానమూర్తి.

ఉన్నీతః=చమస పాత్రములందు పూరించఁబడిన సోమరూప యజ్ఞతనువు, వైశ్వదేవః=విశ్వేదేవ దేవతా సమానమూర్తి. ఆహుతః=వహ్నియందు ప్రక్షిప్తమైన (ఉంచఁబడిన) సోమరూప యజ్ఞతనువు, రుద్రః=రుద్ర సమానమూర్తి. ఆవృత్తః=భక్షించుటకై (త్రాగుటకై) సదస్సునందు తీసికొనివచ్చుటకై ప్రతినివృత్తమైన సోమరూప యజ్ఞతనువు, వాయుః=వాయు సమానమూర్తి. ప్రతిఖ్యాతః=భక్షించుటకై చూడఁబడిన సోమరూప యజ్ఞతనువు, నృచక్షాః=మనుష్యదృష్టి సమానమూర్తి. ఆగతః=(యజమానుని) ముఖమునందు ప్రవేశించిన సోమరూప యజ్ఞతనువు, భక్షః=వైశ్వానరాగ్ని సమానమూర్తి. ('భక్షయతీతి భక్షః' అను వ్యుత్పత్తిచే భక్ష శబ్దము వైశ్వానరాగ్ని వాచకము.) నరాశంసః=భక్షిత శేష మగుచు మఱల వసతీ

వరీ జలములచే తడుపఁబడిన సోమరూప యజ్ఞతనువు, పితృదాం (విగ్రహః)=పితృదేవతా సమానమూర్తి. ఆత్తఃఅవభృథమునకు పోవుటకై స్వీకరించఁబడిన సోమరూప యజ్ఞతనువు, అసుఃప్రాణ దేవతా సమానమూర్తి. అవభృథమ్ అవప్రయన్=అవభృథ కర్మకొఱకు మార్గమునందు పోవుచున్న సోమరూప యజ్ఞతనువు, సిన్ధుఃనదీదేవతా సమానమూర్తి. అవగతఃఅవభృథ ప్రదేశమును పొందిన సోమరూప యజ్ఞతనువు, సముద్రఃసముద్ర దేవతా సమానమూర్తి. ప్రప్లుతఃజలమునందు ప్రక్షిప్తమైన సోమరూప యజ్ఞతనువు, సలిలఃజలదేవతా సమానమూర్తి. ఊద్ఱచం గతఃసమాప్తి రూపమును పొందిన సోమరూప యజ్ఞతనువు, సువఃస్వర్గ నివాసి దేవతా సమానమూర్తి.

తాత్పర్యము: ఇచట యజ్ఞ సంకల్పము మొదలుకొని యజ్ఞ పరిసమాప్తి వఱకుఁగల యజ్ఞమునందలి ప్రతియొక దశావిశేషము ఒక్కొక్క యజ్ఞతనువుగా వివరించఁబడినది. ఆ దశలు ముప్పదిమూఁడు. యజ్ఞముయొక్క ఆ ముప్పది మూఁడు దశారూపములైన తనువులుగా ఇష్టకలు వర్ణించఁ బడినవి. ఈ మంత్రములను పఠించుచు ఈ యజ్ఞతనూ నామకములైన ముప్పదిమూఁడు ఇష్టకలను ఉపధానము చేయవలెను. యజ్ఞతనూ ప్రతిపాదక శబ్దోపేతములైన మంత్రములచే ఉపధేయములైన ఇష్టకలు కనుక ఈ ఇష్టకలకు యజ్ఞతనూ నామము ఏర్పడినది.

నవమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే చతుర్థప్రపాఠకే దశమోఽనువాకః।

మూలము: [1]కృత్తికా నక్షత్ర మగ్ని ర్దేవతాఽగ్నే రుచం స్థ ప్రజాపతేర్ధాతుః సోమస్యర్చే త్వా రుచే త్వా
ద్యుతే త్వా భాసే త్వా జ్యోతిషే త్వా [2]రోహిణీ నక్షత్రం ప్రజాపతి ర్దేవతా మృగశీర్షం
నక్షత్రగ్ం సోమో దేవతాఽఽర్ద్రా నక్షత్రగ్ం రుద్రో దేవతా పునర్వసూ నక్షత్ర మదితి ర్దేవతా
తిష్యో నక్షత్రం బృహస్పతి ర్దేవతాఽఽశ్లేషా నక్షత్రగ్ం సర్పా దేవతా మఘా నక్షత్రం పితరో
దేవతా ఫల్గునీ నక్షత్రమ్ (౧)అర్యమా దేవతా ఫల్గునీ నక్షత్రం భగో దేవతా హస్తో నక్షత్రగ్ం
సవితా దేవతా చిత్రా నక్షత్ర మిన్ద్రో దేవతా స్వాతీ నక్షత్రం వాయు ర్దేవతా విశాఖే నక్షత్ర
మిన్ద్రాగ్నీ దేవతా ఽనూరాధా నక్షత్రం మిత్రో దేవతా రోహిణీ నక్షత్ర మిన్ద్రో దేవతా విచృతౌ
నక్షత్రం పితరో దేవతా ఽషాఢా నక్షత్ర మాపో దేవతా ఽషాఢా నక్షత్రం విశ్వే దేవా దేవతా
శ్రోణా నక్షత్రం విష్ణు ర్దేవతా శ్రవిష్ఠా నక్షత్రం వసవః (౨)దేవతా శతభిషన్నక్షత్ర మిన్ద్రో
దేవతా ప్రోష్ఠపదా నక్షత్ర మజ ఏకపాద్దేవతా ప్రోష్ఠపదా నక్షత్ర మహిర్బుధ్నియో దేవతా
రేవతీ నక్షత్రం పూషా దేవతాఽశ్వయుజౌ నక్షత్ర మశ్వినౌ దేవతాఽపభరణీ ర్నక్షత్రం యమో
దేవతా [3]పూర్ణా పశ్చాదుత్తే దేవా అదధుః ॥ 3 ॥ (ఫల్గునీ నక్షత్రం వసవ స్త్రయస్త్రిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే చతుర్థప్రపాఠకే దశమోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: నవమానువాకమునందు యజ్ఞతనూ నామకములైన ఇష్టక లభిహితము లైనవి. ఈ దశమానువాకమునందు నక్షత్రేష్టకలు చెప్పఁబడుచున్నవి. నక్షత్ర శబ్దోపేతములైన మంత్రములచే ఉపధేయములైన ఇష్టకలు కనుక ఇవి నక్షత్రేష్టక లనఁబడుచున్నవి.

1. **అర్థము:** కృత్తికాఃఅంబ, దుల, నితత్ని మొదలగు కృత్తికల సముదాయరూపము, నక్షత్రమ్=ఒక నక్షత్రము. (తస్య=ఆ నక్షత్రమునకు,) అగ్నిఃఅగ్ని, దేవతా=స్వామిగా (వర్తతే=ఉంటున్నాఁడు. హే కృత్తికాఃఓ కృత్తికలారా!, యూయమ్=మీరు), అగ్నేఃఅగ్నియొక్కయు, ప్రజాపతేఃప్రజాపతియొక్కయు, ధాతుఃధాతయొక్కయు, సోమస్య=చంద్రునియొక్కయు, రుచఃదీప్తులుగా, స్థ=ఉంటున్నారు. హే ఇష్టకేఃఉక్త దేవతా రూపమైన ఓ ఇష్టకా!, ఋచే=స్తుతిరూప మంత్రసిద్ధికొఱకు, త్వా=నిన్ను, ఉపదధామిఉపధానము చేయుచున్నాను. రుచే=శరీర కాంతి సిద్ధికై, త్వా=నిన్ను, ఉపదధామి=ఉపధానము చేయుచున్నాను. ద్యుతే=అగ్ని దీప్తికొఱకు, త్వా, ఉపదధామి. భాసే=సూర్య దీప్తికొఱకు, త్వా, ఉపదధామి. జ్యోతిషే=చంద్ర దీప్తికొఱకు, త్వా, ఉపదధామి. (ప్రజాపతిఃపాలకుఁడైన బ్రహ్మ. ద్యుత్, భా, జ్యోతి శబ్దములు క్రమముగ అగ్ని సూర్య చంద్రుల దీప్తులను తెల్పునవి.)

తాత్పర్యము: "అంబ, దుల, నితత్ని అభ్రయంతి, వర్షయంతి, చుపుణీక," అనునవి కృత్తికా దేవతల నామధేయములు. ఆ కృత్తికల సముదాయ రూపము ఒక నక్షత్రము. ఆ కృత్తికా నక్షత్రమునకు అగ్ని స్వామిగా వర్తించుచుండెను. ఈ కృత్తికలు అగ్ని ధాతృ సోమ ప్రజాపతులకు సంబంధించిన దీప్తులు. ఓ యిష్టకాఃనీవు ఆ దేవతల స్వరూపమై ఉన్నావు. అటువంటి నిన్ను స్తుతిరూప మంత్రసిద్ధికొఱకు, శరీర కాంతి సిద్ధికొఱకు, అగ్ని సూర్య చంద్రుల దీప్తులకొఱకును ఉపధానము చేయుచున్నాను.

2. **అర్థము:** రోహిణీ నక్షత్రమ్=రోహిణి ఒక నక్షత్రము. తస్య=ఆ నక్షత్రమునకు, ప్రజాపతిఃప్రజాపతి, దేవతా=స్వామి. మృగశీర్షమ్=మృగశీర్షము, నక్షత్రమ్=ఒక నక్షత్రము. తస్య, సోమఃచంద్రుఁడు, దేవతా=స్వామి. ఆర్ద్రాఆర్ద్ర, నక్షత్రమ్=ఒక నక్షత్రము. తస్య, రుద్రఃరుద్రుఁడు, దేవతా=స్వామి. పునర్వసూపునర్వసువు, నక్షత్రమ్=ఒక నక్షత్రము. తస్య, అదితిఃఅదితి, దేవతా=దేవత. తిష్యఃపుష్యమి, నక్షత్రమ్=ఒక నక్షత్రము. తస్య, బృహస్పతిఃబృహస్పతి, దేవతా=స్వామి. ఆశ్లేషాఆశ్లేష, నక్షత్రమ్=ఒక నక్షత్రము. తస్య, సర్పాఃసర్పములు, దేవతా. మఘాః నక్షత్రమ్=మఘ ఒక నక్షత్రము. తస్య, పితరఃపితృ దేవతలు, దేవతా. ఫల్గునీపుబ్బ (పూర్వఫల్గుని), నక్షత్రమ్=ఒక నక్షత్రము. తస్య, అర్యమా=గమనయుక్తుఁడైన సూర్యుఁడు,దేవతా. ఫల్గునీఉత్తర (ఉత్తరఫల్గుని), నక్షత్రమ్=ఒక నక్షత్రము. తస్య, భగఃఆశ్రయించఁబడు సూర్యుఁడు, దేవతా. హస్తఃహస్త, నక్షత్రమ్=ఒక నక్షత్రము. తస్య, సవితాప్రేరేపించు సూర్యుఁడు, దేవతా.

చిత్రాచిత్ర, నక్షత్రమ్=ఒక నక్షత్రము. తస్య, ఇన్ద్రఃఇంద్రుఁడు, దేవతా. స్వాతీస్వాతి, నక్షత్రమ్=ఒక నక్షత్రము. తస్య, వాయుఃవాయువు, దేవతా. విశాఖేవిశాఖ, నక్షత్రమ్=ఒక నక్షత్రము. తస్య=ఇన్ద్రాగ్నీఇంద్రాగ్నులు, దేవతా. అనూరాధాఅనూరాధ, నక్షత్రమ్=ఒక నక్షత్రము. తస్య, మిత్రఃసర్వభూతములందు స్నేహయుక్తుఁడైన సూర్యుఁడు, దేవతా. జ్యేష్ఠాజ్యేష్ఠ, నక్షత్రమ్=ఒక నక్షత్రము. తస్య, ఇన్ద్రఃఇంద్రుఁడు, దేవతా. విచృతౌమూల, నక్షత్రమ్=ఒక నక్షత్రము. తస్య, పితరఃనిర్ఋతి, దేవతా. ఆషాఢాపూర్వాషాఢ, నక్షత్రమ్=ఒక నక్షత్రము. తస్య, ఆపఃఉదక దేవతలు, దేవతా. ఆషాఢాఉత్తరాషాఢ, నక్షత్రమ్=ఒక నక్షత్రము. తస్య, విశ్వే దేవాఃవిశ్వేదేవతలు, దేవతా. శ్రోణాశ్రవణము,

నక్షత్రమ్=ఒక నక్షత్రము. తస్య, విష్ణుఃవిష్ణువు, దేవతా. శ్రవిష్టా=ధనిష్ఠ, నక్షత్రమ్=ఒక నక్షత్రము. తస్య, వసవఃవసువులు, దేవతా. శతభిషక్=శతభిషము, నక్షత్రమ్=ఒక నక్షత్రము. తస్య, ఇన్ద్రోఃవరుణుఁడు, (పరమైశ్వర్య యోగముపలన ఇంద్ర శబ్దము ఇచట వరుణ వాచకము.)దేవతా. ప్రోష్ఠపదా=పూర్వాభాద్ర, నక్షత్రమ్=ఒక నక్షత్రము. తస్య, ఏకపాద్=ఒక పాదము గల, (ఏకఃపాదఃభాగస్య పాదఃఇవ పాదఃయస్య సఃఏకపాద్. ఏకాదశ రుద్రులలో ఒక రుద్రుని పేరు.) అజఃరుద్రుఁడు, దేవతా. ప్రోష్ఠపదా=ఉత్తరాభాద్ర, నక్షత్రమ్=ఒక నక్షత్రము. తస్య, అహిర్బుధ్న్యఃశివుఁడు, దేవతా. రేవతీ=రేవతి, నక్షత్రమ్=ఒక నక్షత్రము. తస్య, పూషాపూషుఁడు, (ద్వాదశాదిత్యులలో నొకఁడు.) దేవతా. అశ్వయుజౌ=అశ్విని, నక్షత్రమ్=ఒక నక్షత్రము. తస్య, అశ్వినౌ=అశ్వినులు, దేవతా. అపభరణీఃఅపభరణి, నక్షత్రమ్=ఒక నక్షత్రము. తస్య, యమఃయముఁడు, దేవతా.

తాత్పర్యము: ఈ మంత్రపాఠమునందు కృత్తికేతరములైన ఇరువదియాఱు నక్షత్రములు, ఆ యా నక్షత్రములకు ఆ యా దేవతలును చెప్పఁబడిరి. ఈ మంత్రమును పఠించుచు కల్పోక్త విధముగ నక్షత్రేష్టకలను ఉపధానము చేయవలెను.

3. అర్థము: పూర్ణా=పౌర్ణమాసి నామకమైన ఇష్టక, "ఋచే త్వా రుచే" ఇత్యాది మంత్రమును పఠించుచు, ఉపధేయా=సర్వ నక్షత్రేష్టకలకు చివర తూర్పున ఉపధానము చేయఁదగినది. "య త్తే దేవా అదధుఃఁ", ఈ మంత్ర భాగమును పఠించుచు అమావాస్యేష్టకను సర్వనక్షత్రేష్టకలకు చివర, పశ్చాత్=పశ్చిమ దిక్కునందు, ఉపదధాతి=ఉపధానము చేయవలెను.

తాత్పర్యము: పౌర్ణమాస్యమావాస్యేష్టకలు ఉపధానము చేయునపుడు పఠించవలసిన మంత్రములకు "పూర్ణా పశ్చాద్య త్తే దేవా అదధుఃఁ" అనునవి ప్రతీకములు. తాత్పర్యము అర్థమునందే వివరించఁబడినది.

దశానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే చతుర్థప్రపాఠక ఏకాదశోఽనువాకః

మూలము: [1]మధుశ్చ మాధవశ్చ వాసన్తికావృతూ [2]శుక్రశ్చ శుచిశ్చ గ్రైష్మావృతూ [3]నభశ్చ నభస్యశ్చ వార్షికావృతూ ఇషశ్చోర్జశ్చ శారదావృతూ [4]సహశ్చ సహస్యశ్చ హైమన్తికావృతూ [5]తపశ్చ తపస్యశ్చ శైశిరావృతూ [6]అగ్నే రన్తశ్శ్లేషోఽసి కల్పేతాం ద్యావాపృథివీ కల్పన్తామాప ఓషధీః కల్పన్తా మగ్నయః పృథఙ్మమ జైష్ఠ్యాయ సవ్రతాః (౧)యేఽగ్నయః సమనసోఽన్తరా ద్యావాపృథివీ శైశిరావృతూ అభి కల్పమానా ఇన్ద్రమివ దేవా అభి సం విశన్తు [7]సంయచ్చ ప్రచేతాశ్చాగ్నేః సోమస్య సూర్యస్యో[8]గ్రా చ భీమా చ పితౄణాం యమస్యేన్ద్రస్య [9]ధ్రువా చ పృథివీ చ దేవస్య సవితుర్భరుతాం వరుణస్య [10]ధర్త్రీ చ ధరిత్రీ చ మిత్రావరుణయో ర్మిత్రస్య ధాతుః [11]ప్రాచీ చ ప్రతీచీ చ వసూనాగ్ం రుద్రాణామ్ (౨)ఆదిత్యానాం [12]తే తేఽధిపతయస్తేభ్యో నమస్తే నో మృడయన్తు తే యం ద్విష్మో యశ్చ నో ద్వేష్టి తం వో జమ్భే దధామి [13]సహస్రస్య ప్రమా అసి సహస్రస్య ప్రతిమా అసి సహస్రస్య విమా అసి సహస్రస్యోన్మా అసి సాహస్రోఽసి సహస్రాయ త్వే[14]మా మే అగ్న ఇష్టకా ధేనవః సన్త్వేకా చ శతం చ సహస్రం చాయుతం చ (౩)నియుతం చ ప్రయుతం చార్బుదం చ న్యర్బుదం చ సముద్రశ్చ మధ్యం చాన్తశ్చ పరార్ధశ్చేమా మే అగ్న ఇష్టకా ధేనవః సన్తు షష్టిః సహస్ర మయుత మక్షీయమాణా ఋతస్థాః స్థర్తావృధో ఘృతశ్చుతో మధుశ్చుత ఊర్జస్వతీః స్వధావినీస్తా మే అగ్న ఇష్టకా

ధేనవ॑ స్సన్తు విరా॑జో నా॑మ కామదుఘా॑ అముత్రా॑ముష్మి॑ల్లో॑కే ॥ 4 ॥

(స॒ప్తవ॑తా రుద్రా॑ణా॑ మయుతం॑ చ పళ్చ॑చత్వారిగ్ం॑శచ్చ ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తై॒త్తి॑రీయ సంహితాయాం చతుర్థాష్టకే చతుర్థప్రపాఠక ఏకాదశో॒ఽనువాకః ।

వేదార్థదీపిక

అవతారిక: దశమానువాకమునందు నక్షత్రేష్టకలు చెప్పఁబడినవి. ఈ ఏకాదశానువాకమునందు ఋతవ్య నామకములైన ఇష్టకలు చెప్పఁబడుచున్నవి. ఋతు శబ్దోపేత మంత్రములచే ఉపధేయములైన ఇష్టకలు కనుక ఇవి ఋతవ్య నామకములని వ్యవహరింపఁబడుచున్నవి.

1. అర్థము: మధుః చ॒చైత్రమాసమును, మాధవః చ॒వైశాఖమాసమును, వాస॒న్తికౌ ఋతూ॒వసంత ఋత్వవయవములు.

తాత్పర్యము: చైత్ర వైశాఖమాసములు వసంత ఋత్వవయవములు. ఈ మంత్రముల నుచ్చరించుచు రెండు ఇష్టకలను ప్రథమ చితియందు ఉపధానము చేయవలెను.

2. అర్థము: శుక్రః చ॒జ్యేష్ఠ మాసమును, శుచిః చ॒ఆషాఢ మాసమును, గ్రైష్మా ఋతూ॒గ్రీష్మ ఋత్వవయవములు.

తాత్పర్యము: జ్యేష్ఠాషాఢ మాసములు గ్రీష్మ ఋత్వవయవములు. ఈ మంత్రములను పఠించుచు రెండు ఇష్టకలను ద్వితీయ చితియందు ఉపధానము చేయవలెను.

3. అర్థము: నభః చ॒శ్రావణ మాసమును, నభస్యః చ॒భాద్రపద మాసమును, వార్షికౌ ఋతూ॒వర్ష ఋత్వవయవములు. ఇషః చ॒ఆశ్వయుజ మాసమును, ఊర్జః చ॒కార్తిక మాసమును, శారదౌ ఋతూ॒శరదృత్వవయవములు.

తాత్పర్యము: శ్రావణ భాద్రపద మాసములు వర్ష ఋత్వవయవములు. అశ్వయుజ కార్తిక మాసములు శరదృత్వవయవములు. ఈ మంత్రములను పఠించుచు నాలుగు ఇష్టకలను మధ్యమ చితియందు ఉపధానము చేయవలెను.

4. అర్థము: సహః చ॒మార్గశీర్ష మాసమును, సహస్యః చ॒పౌషమాసమును, హైమ॒న్తికౌ ఋతూ॒హేమంత ఋత్వవయవములు.

తాత్పర్యము: మార్గశీర్ష మాసము, పౌష మాసము హేమంత ఋత్వవయవములు. ఈ మంత్రముల నుచ్చరించుచు రెండు ఇష్టకలను చతుర్థ చితియందు ఉపధానము చేయవలెను.

5. అర్థము: తపః చ॒మాఘ మాసమును, తపస్యః చ॒ఫాల్గున మాసమును, శైశిరౌ ఋతూ॒శిశిర ఋత్వవయవములు. ఈ మంత్రముల నుచ్చరించుచు రెండు ఇష్టకలను పంచమ చితియందు ఉపధానము చేయవలెను.

6. అర్థము: హే ఋతువిశేష!॒ఓ ఋతువిశేషమా!, త్వమ్॒నీవు, అగ్నే॒ఽచీయమానమైన అగ్నికి, అ॒న్తఃశ్లేషః॒లోపల కూర్చఁబడుదానవు, అసి॒అగుచున్నావు. మమ॒అగ్నిచయనము చేయుచున్న నాయొక్క, జైష్ఠ్యాయ॒

ఉత్కర్షముకొఱకు, ద్యావాపృథివీ=ఈ ద్యావాభూములు, కల్పేతామ్=స్వోచిత వ్యాపారమును సంపాదించుఁగాక. ఆపః=ఉదకములు, ఓషధీః=ఓషధులు, కల్పన్తామ్=స్వోచిత వ్యాపారమును చేయుఁగాక. సవ్రతాః=ఒక కర్మయందు ఉంటున్నటువంటి, అగ్నయః=ఆహవనీయాద్యగ్నులు, పృథక్=ప్రత్యేకముగ, కల్పన్తామ్=తమకు తమకు ఉచిత మైన వ్యాపారమును చేయుఁగాక: యే అగ్నయః=ఏ అగ్నులు, ద్యావాపృథివీ అన్తరా=ద్యావాభూముల మధ్యమందు, సమనసః=ఏక మనస్సు కలవియై, (వర్తన్తే=ఉంటున్నవో, తే సర్వే=ఆ అగ్ను లన్నియు,) శైశిరౌ ఋతూ=శిశిర సంబంధి ఋత్వవయవములను, అభికల్పమానాః=అంతటను సంపాదించుచున్నవై, దేవాః ఇన్ద్రమివ అభి=దేవతలు ఇంద్రుని అంతటను సేవించుచున్నవిధముగ, సంవిశన్తు=సేవించుఁగాక. (హే ఇష్టకే!=ఓ యిష్టకా!, ఈదృగృతు స్వరూపాం త్వామ్=ఇటువంటి ఋతుస్వరూపవైన నిన్ను, ఉపదధామి=ఉపధానము చేయుచున్నాను.)

తాత్పర్యము: ఓ ఋతువిశేష రూపమైన ఇష్టకా! గోడయొక్క గట్టితనమునకై లోపల కాష్ఠ పాషాణాదులు కూర్చఁబడువిధముగ నీవు చీయమానాగ్నికి దృఢత్వము సిద్ధించుటకై లోపల కూర్చఁబడుచున్నదాన వగుచున్నావు. అగ్నిచయనము చేయుచున్న యజమానుఁడనైన నాయొక్క ఉత్కర్షముకొఱకు ఈ ద్యావాభూములు, ఉదకములు, ఓషధులు స్వోచిత వ్యాపారమును చేయుఁగాక. ఒక కర్మయందు ఉంటున్న ఆహవనీయాద్యగ్నులు ప్రత్యేకముగ నా ఉత్కర్షముకొఱకు కృషి చేయుఁగాక. ద్యావాభూముల మధ్యమందు ఏక మనస్సు కలిగి ఉంటున్న అగ్ను లన్నియు శిశిర సంబంధి ఋత్వవయవముల నంతటను కల్పించుచున్నవియై దేవతలు ఇంద్రుని సేవించుచున్నవిధముగ సేవించుఁగాక. ఇటువంటి ఋతు స్వరూపవైన ఓ యిష్టకా! నిన్ను ఉపధానము చేయుచున్నాను. ఈ మంత్రము పూర్వోక్తములైన అన్ని మంత్రములందు అనుషంజనీయమైన మంత్రశేషము.

7. అర్థము: (హే ఇష్టకే!=ఓ యిష్టకా!, త్వమ్=నీవు,) అగ్నేః=అగ్నియొక్క, సోమస్య=చంద్రునియొక్క, సూర్యస్య=సూర్యునియొక్క, సంయత్త్వ=సంయమన కారణమును, ప్రచేతాః చ=ప్రకాశ జ్ఞాన హేతువును, (అసి=అగుచున్నావు.

తాత్పర్యము: ఓ ఇష్టకా! నీవు అగ్ని సోమ సూర్యులను నియమించు శక్తి స్వరూపవు, తత్ప్రకాశ జ్ఞాన హేతు స్వరూపవు నగుచున్నావు. ప్రతిష్ఠను పొందని యజమానుఁడు క్రతువు నారంభించుచు ఒక చితి గల అగ్నినే చయనము చేయుచు అయిదు మంత్రములచే అయిను ఇష్టకల నుపధానము చేయవలెను. అందు ఇది ప్రథమేష్టకోపధాన మంత్రము.

8. అర్థము: హే ఇష్టకే!, త్వమ్, పితృణామ్=పితృదేవతలయొక్క, యమస్య=యమునియొక్క, ఇన్ద్రస్య=ఇంద్రుని యొక్క, ఉగ్రా చ=తీవ్రమైన తాడనాది శక్తి స్వరూపవు, భీమా చ=భయంకర శక్తి స్వరూపవును, అసి=అగుచున్నావు.

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు పితృ యమేంద్రులయొక్క తీవ్ర తాడనాది శక్తిస్వరూపవు, భయంకర శక్తిస్వరూపవు నగుచున్నావు. ఇది ద్వితీయేష్టకోపధాన మంత్రము.

9. అర్థము: హే ఇష్టకే!, త్వమ్, సవితుః దేవస్య=సవితృ దేవునియొక్క, మరుతామ్=మరుద్గణములయొక్క, వరుణస్య=వరుణునియొక్క, ధ్రువా చ=స్థిరమైన శక్తిస్వరూపవును, పృథివీ చ=విస్తీర్ణ శక్తిస్వరూపవును, అసి=అగుచున్నావు.

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు సవిత్రాదులయొక్క స్థిరమైనదియు, విస్తీర్ణమైనదియునగు శక్తి స్వరూప వగుచున్నావు. ఇది తృతీయేష్టకా మంత్రము.

10. అర్థము: హే ఇష్టకే!, త్వమ్, మిత్రావరుణయోః=మిత్రావరుణ దేవతలయొక్క, మిత్రస్య=ద్వాదశాదిత్యులలో నొకఁడైన మిత్రదేవునియొక్క, ధాతుః=బ్రహ్మయొక్క, ధర్త్రీ చ=ధారణ శక్తి స్వరూపవును, ధరిత్రీ చ=పరప్రేరణరూప ధారయితృత్వ శక్తి స్వరూపవును, అసి.

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు మిత్రావరుణాది దేవతలయొక్క ధారణ శక్తి స్వరూపవు, పరప్రేరణ రూప ధారయితృత్వ శక్తి స్వరూపవు నగుచున్నావు. ఇది చతుర్థేష్టకా మంత్రము.

11. అర్థము: హే ఇష్టకే!, త్వమ్, వసూనామ్=అష్ట వసువులయొక్క, రుద్రాణామ్=ఏకాదశ రుద్రులయొక్క, ఆదిత్యానామ్=ద్వాదశాదిత్యులయొక్క, ప్రాచీ చ=ప్రాగ్దిగ్వ్యక్తినియగు శక్తి స్వరూపవును, ప్రతీచీ చ=పశ్చిమదిగ్వ్యక్తినియగు శక్తి స్వరూపవును, అసి=అగుచున్నావు.

తాత్పర్యము: ఓ యిష్టకా! వసు రుద్రాదిత్యులకు ప్రాక్పశ్చిమ దిక్కులందు ఏ శక్తి కలదో, నీవు ఆ శక్తి రూపవు అగుచున్నావు. ప్రాక్పశ్చిమ దిక్కులందుఁ గల సర్వ ప్రాణులు వసు రుద్రాదిత్యుల ఆజ్ఞ ననుసరించియే వర్తించుచుందురు. ఈ ఇష్టక అటువంటి శక్తి రూప యని భావము. ఇది పంచమేష్టకా మంత్రము.

12. అర్థము: హే ఇష్టకే!, తే=తత్తన్మంత్రోక్తులైన ఆ అగ్ని సోమాది దేవతలు, తే=నీకు, అధిపతయః=అధికముగ పాలకులు. తేభ్యః=వారికొఱకు, నమః=నమస్కారము. తే=ఆ అగ్ని సోమాది దేవతలు, నః=మమ్ము, మృడయన్తు=సుఖపెట్టుదురు గాక. తే=ఆ అగ్న్యాది దేవతలను నమస్కరించిన మేము, యమ్=ఎవనిని, ద్విష్మః=ద్వేషించుచున్నామో, చ=మఱియు, యః=ఎవఁడు, నః=మమ్ము, ద్వేష్టి=ద్వేషించుచున్నాఁడో, తమ్=ఆ ఉభయవిధ శత్రువును, వః=మీయొక్క, జమ్భే=తెఱవఁబడిన ముఖమునందు (నోటియందు), దధామి=స్థాపించుచున్నాను.

తాత్పర్యము: ఓ యిష్టకా! పూర్వము ఆ యా మంత్రములచే ప్రతిపాదితులైన ఆ అగ్ని సోమాది దేవతలు నీకు అధికముగ పాలకులు (నిన్ను అధికముగ పాలించువారు). వారికి నమస్కారము. ఆ దేవతలు మమ్ము సుఖపెట్టుదురు గాక. ఓ అగ్ని సోమాది దేవతలారా! మేము ద్వేషించువానిని, మమ్ము ద్వేషించువానిని తెఱవఁబడిన మీ నోటియందు ఉంచుచున్నాను. పూర్వోక్తములైన సర్వమంత్రములందు ఇది అనుషంజనీయమైన మంత్రము.

13. అర్థము: (హే ఇష్టకే!=ఓ ఇష్టకా! త్వమ్=నీవు, ప్రాచ్యాం దిశి=తూర్పుదిక్కునందలి,) సహస్రస్య=ఇష్టకల సహస్రమునకు, ప్రమా=తుల్యవు, అసి=అగుచున్నావు. సహస్రస్య=దక్షిణ దిక్కునందలి ఇష్టకల సహస్రమునకు, ప్రతిమా=సమానవు, అసి. సహస్రస్య=పశ్చిమ దిక్కునందలి ఇష్టకల సహస్రమునకు, విమా=తుల్యవు, అసి. సహస్రస్య=ఉత్తర దిక్కునందలి ఇష్టకల సహస్రమునకు, ఊన్మా=తుల్యవు, అసి. (హే చిత్యాగ్నే!=చయనింపఁబడుచున్న ఓ అగ్నీ!, త్వమ్=నీవు,) సాహస్రః=ఊర్ధ్వదిక్కునందు సహస్ర సంబంధివి, అసి=అగుచున్నావు. (అతః=అందువలన,) సహస్రాయ=సహస్ర సంఖ్యాక ఫలసిద్ధికొఱకు, త్వా=నిన్ను, ప్రోక్షామి=ప్రోక్షించుచున్నాను.

తాత్పర్యము: ఓ యిష్టకా! నీవు ప్రాక్పశ్చిమ దక్షిణోత్తర దిక్కునందలి ఇష్టకల సహస్రములకు సమాన వగుచున్నావు. ఓ చిత్యాగ్నీ! నీవు ఊర్ధ్వ దిక్కునందు సహస్ర సంబంధివి. కావున సహస్ర సంఖ్యాక ఫల సిద్ధికై నిన్ను ప్రోక్షించుచున్నాను. ఈ మంత్రమును పఠించుచు ఊర్ధ్వదిగభిముఖముగ నిలుచుండి బంగారపు ముక్కలచే అగ్నిని ప్రోక్షించవలెను.

14. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, ఇమాః=ఉపధానము చేయఁబడిన ఈ ఇష్టకలు, మే=నాకు, ధేనవః=ధేనువులవలె ప్రీతి హేతువులు, సన్తు=అగుఁగాక. హే అగ్నే, ఏకా చ=ఏక సంఖ్యాకమును, శతం చ=శత సంఖ్యాకము

లును, శహస్రం చ=సహస్ర (వేయి) సంఖ్యాకములును, అయుతం చ=దశ సహస్ర (పది వేలు) సంఖ్యాకములును, నియుతం చ=పది అయుతముల సంఖ్య కలవియు, ప్రయుతం చ=పది నియుతముల సంఖ్య కలవియు, అర్బుదం చ=పది ప్రయుతముల సంఖ్య కలవియు, న్యర్బుదం చ=పది అర్బుదముల సంఖ్య కలవియు, సముద్రః చ=పది న్యర్బుదముల సంఖ్య కలవియు, మధ్యం చ=పది సముద్రముల సంఖ్య కలవియు, అన్తః చ=పది మధ్యముల సంఖ్య కలవియు, పరార్ధః చ=పది అంతముల సంఖ్య కలవియు నగుచు, ఇమాః ఇష్టకాః=ఈ ఇష్టకలు, మే=నాకు, ధేనవః=ధేనువులవలె ప్రీతి హేతువులు, సన్తు=అగుఁగాక.

(హే ఇష్టకాః=ఓ ఇష్టకలారా!, యూయమ్=మీరు,) షష్టిః=అఱువది, సహస్రమ్=వేయి, అయుతమ్=పదివేలు సంఖ్య కలవా రగుచు, అక్షీయమాణాః=క్షయ రహితులును, ఋతస్థాః=యజ్ఞమునందు ఉంటున్న వారును, స్థ=కండు. ఋతావృధః=యజ్ఞమును వృద్ధి నొందించువారును, ఘృతశ్చుతః=ఆజ్యమును స్రవింపఁజేయు స్వభావము కలవారును, మధుశ్చుతః=మధుర రసమును స్రవింపఁజేయు స్వభావము కలవారును. ఊర్జస్వతీః=బలము కలవారును, స్వధావినీః=అన్నము కలవారును, స్థ=కండు. హే అగ్నే! తాః ఇమాః ఇష్టకాః=ఆ యీ ఇష్టకలు, మే=నాకు, విరాజః నామ=(అనేక విధములుగ ప్రకాశించుచున్నవియు,) విరాజ నామకములును, కామదుఘాః=కోరికలను వర్షించుచున్నవియునై, అముత్ర=స్వర్గమునందు; అముష్మిన్ లోకే=(విశేషముగ)ఇంద్రలోకమునందు, ధేనవః=ధేనువులవలె ప్రీతి హేతువులు, సన్తు=అగుఁగాక.

తాత్పర్యము: ఓ అగ్నే! ఈ ఉపహితములైన ఇష్టకలు నాకు ధేనువులవలె ప్రీతి హేతువు లగుఁగాక. ఓ యగ్నే! ఈ ఇష్టకలు ఏక శత సహస్రాది సంఖ్య కలవగుచు ధేనువులవలె నన్ను సంతోషపెట్టుఁగాక. ఓ ఇష్టకలారా! మీరు షష్ట్యాది సంఖ్య కలవా రగుచు నశించనివారును యజ్ఞమునందు ఉంటున్నవారును కండు. మఱియు యజ్ఞమును వృద్ధి నొందించువారును, నేతిని స్రవింపఁజేయు స్వభావము కలవారును, బలము కలవారును, అన్నము కలవారును కండు. విరాజ నామము కలవారై (వివిధముగ ప్రకాశించుచున్నవారై) కోరికలు నొసఁగుచు స్వర్గమునందు, విశేషముగ ఇంద్రలోకమునందును ధేనువులవలె నన్ను సంతోషపఱచుచుండు గాక. స్థ. ఇది "అస=భువి" అను ధాతువునకు లట్టునందు మధ్యమ పురుష బహువచనాంతము. లోట్టునందు మధ్యమ పురుష బహువచనార్థమున ప్రయుక్త మైనది. "ఇమా మే అగ్న ఇష్టకా ధేనవః సన్తు" అను వాక్యము ఉత్తర వాక్య సంబంధమునకై త్రిరావృత్త మైనది. యజమానుఁడు ఈ మంత్రముచే ఉపధానము చేయఁబడిన ఇష్టకలను ధేనువులుగా భావన చేయవలెను.

ఏకాదశానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే చతుర్థప్రపాఠకే ద్వాదశోఽనువాకః।

మూలము: [1]సమిద్ధిశామాశయా నః సువర్విన్మధోరతో మాధవః పాత్వస్మాన్। అగ్నిర్దేవో దుష్టరీతురదాభ్య ఇదం క్షత్రగ్ం రక్షతు పాత్వస్మాన్। [2]రథంతరగ్ం సామభిః పాత్వస్మా న్గాయత్రీ ఛన్దసాం విశ్వరూపా। త్రివృన్నో విష్ఠయా స్తోమో అహ్నాగ్ం సముద్రో వాత ఇదమోజః పిపర్తు। [3]ఉగ్రా దిశా మభిభూతి ర్వయోధాః శుచిః శుక్రే అహన్యోజసీనా। ఇన్ద్రాధిపతిః పిపృతాదతో నో మహి (ఁ)క్షత్రం విశ్వతో ధారయేదమ్। [4]బృహత్సామ క్షత్రభృ ద్వృద్ధవృష్టియం త్రిష్టుభౌజః శుభిత ముగ్రవీరమ్। ఇన్ద్ర స్తోమేన పఞ్చదశేన మధ్యమిదం వాతేన సగరేణ రక్ష। [5]ప్రాచీ దిశాగ్ం సహయశా యశస్వతీ విశ్వే దేవాః ప్రావృషాఽహ్నాగ్ం సువర్వతీ। ఇదం క్షత్రం దుష్టరమస్త్వోజోఽనాధృష్టగ్ం సహస్రియగ్ం సహస్వత్। [6]వైరూపే సామన్నిహ దచ్ఛకేమ జగత్క్షయణం విక్ష్వా వేశయామః। విశ్వే దేవాః సప్తదశేన (ఒ)వర్చ ఇదం క్షత్రగ్ం సలిలవాత ముగ్రమ్। [7]ధర్త్రీ దిశాం క్షత్రమిదం దాధారోపస్థాఽఓశానాం మిత్రవదస్త్వోజః। మిత్రావరుణా శరదాఽహ్నాం చికిత్నూ అస్మై రాష్ట్రాయ మహి శర్మ యచ్ఛతమ్। [8]వైరాజే సామన్నధి మే మనీషాఽనుష్టుభా సంభృతం వీర్యగ్ం సహః। ఇదం క్షత్రం మిత్రవదార్ద్ధ్దానుమిత్రావరుణా రక్షత మాధిపత్యైః। [9]సమ్రాడ్దిశాగ్ం సహసామ్ని సహస్వత్కృతు ర్హేమన్తో విష్ఠయా నః పిపర్తు। అవస్యవాతాఃా (ఒ)బృహతీర్ను శక్వరీరిమం యజ్ఞమవన్తు నో ఘృతాచీః। [10]సువర్వతీ సుదుఘా

నః పయస్వతీ దిశాం దేవ్యవతు నో ఘృతాచీ। త్వం గోపాః పురఏతోత పశ్చాద్బృహస్పతే యామ్యాం యుఙ్క్ష్వా వాచమ్। [11]ఊర్ధ్వా దిశాగ్ం రన్తిరాశోషధీనాగ్ం సంవత్సరేణ సవితా నో అహ్నామ్। రేవత్యామతిచ్ఛన్దా ఉ ఛన్దోఽజాతశత్రుః స్యోనా నో అస్తు। [12]స్తోమవ్రతయస్త్రిగ్ంశే భువనస్య పత్న్యా వివస్వద్యాతే అభి నః (ళ)గృణాహి। ఘృతవతీ సవిత రాధిపత్యైః పయస్వతీ రన్తిరాశా నో అస్తు। [13]ధ్రువా దిశాం విష్ణుపత్న్యఘోరాఽస్యేశానా సహసో యా మనోతా। బృహస్పతి ర్మాతరిశ్వేత వాయుః సంధువానా వాతా అభి నో గృణన్తు। [14]విష్టమ్భో దివో ధరుణః పృథివ్యా అస్యేశానా జగతో విష్ణుపత్న్యా। విశ్వవ్యచా ఇషయన్తీ సుభూతిః శివా నో అస్త్వదితి రుపస్థే। [15]వైశ్వానరో న ఊత్యా వృష్టో ది[16]వ్యను నోఽద్యానుమతి రన్వదనుమతే త్వం [17]కయా నశ్చిత్ర అ భువత్ఓ అద్యా యుఙ్క్ష్వ ॥ ౫॥

(మహి నస్తదశేనావస్యువాతా అభి నోఽను నశ్చతుర్దశ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే చతుర్థప్రపాఠకే ద్వాదశోఽనువాకః। ॥ ౧౨ ॥

రశ్మే రాజ్ఞ్యస్యయం పురో హరికేశోఽగ్నిర్మూర్ధేన్ద్రాగ్నిభ్యాం బృహస్పతి ర్ధ్రువస్యధ్రువస్యగ్నినా విశ్వాషాట్ ప్రజాపతిః కృత్తికా మధుః సమిద్దిశాం ద్వాదశ ॥ ౧౩ ॥

(రశ్మిరసి ప్రతిధేనురసి స్తనయిత్నుసనిరస్యాదిత్యానాగ్ం సప్తత్రిగ్ంశత్ ॥ ౩౭ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే చతుర్థః ప్రపాఠకః ॥ ౪ ॥

వేదార్థదీపిక

అవతారిక: ఏకాదశానువాకమునందు ఋతవ్య నామకములైన ఇష్టులు అభిహితము లైనవి. దీనితో చితులు సమాప్తము లైనవి. అంతిమమైన ఈ ద్వాదశానువాకమునందు యాజ్యా పురోనువాక్యలు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: దిశామ్=దిక్కులలో, సమిత్=బాగుగ ప్రకాశించుటకు హేతువైన, సువర్విత్=స్వర్గస్థుఁడైన సూర్యుని పొందునట్టి తూర్పుదిక్కు, ఆశయా=ధనాది విషయమైన ఆశను పూరించుటచే, నః=మమ్ము, పాతు=రక్షించుఁగాక. అతః మధోః=ఈ చైత్రమాసముకంటెను, మాధవః=వైశాఖమాసము, అస్మాన్=మమ్ము, పాతు=రక్షించుఁగాక. దుష్టరీతుః=దుఃఖకారియైన శత్రువునుండి, అదాభ్యః=హింసింపఁబడ కశక్యుఁడైన, అగ్నిః దేవః=అగ్నిదేవుఁడు, ఇదం క్షత్త్రమ్=మా యీ బలమును, అస్మాన్=మమ్ము, పాతు=రక్షించుఁగాక.

తాత్పర్యము: తూర్పుదిక్కు సూర్యోదయ స్థాన మగుటచే దిక్కులలో అది ప్రజ్వలన హేతు వైనది. ఆ తూర్పుదిక్కు ధనాది విషయమైన మా ఆశను పూరించుటచే మమ్ము రక్షించుఁగాక. చైత్ర వైశాఖ మాసములందు సూర్యుఁడు తీక్ష్ణ ప్రకాశుఁడై యుండును. ఆ రెండు మాసములలోను చైత్రమాసముకంటె వైశాఖ మాసము అధిక ప్రకాశము కలిగియుండును. ఆ వైశాఖ మాసము సంతాప భయమునుండి మమ్ము రక్షించుఁగాక. పైని ఆచ్ఛాదితమైన వస్త్రముచేతవలె శత్రువు ఇతరులను దుఃఖముచే ఆచ్ఛాదించుటచే అతఁడు దుఃఖకారి యగుచున్నాఁడు. ఆ వైరినుండి హింసించుట కశక్యుఁడైన అగ్నిదేవుఁడు మా యీ బలమును, మమ్ము రక్షించుఁగాక. "అగ్నయే గాయత్రాయ త్రివృతే రాథంతరాయ వాసన్తాయాష్టాకపాలః" అను హవిస్సునకు ఇది పురోనువాక్య.

2. అర్థము: రథంతరమ్=రథంతర సామము, సామభిః=ఇతర సామములతో కూడ, అస్మాన్=మమ్ము, పాతు=రక్షించుఁగాక. ఛన్దసామ్=ఛందస్సులలో, విశ్వరూపా=బహురూపయగు, గాయత్రీ=గాయత్రీ ఛ్ఛందస్సు, అస్మాన్, పాతు. త్రివృత్=త్రివృత్ అనెడి, స్తోమః=స్తోమము, అహ్నామ్=ఏకాహాదుల సంబంధియగు, విష్ఠయా=వివిధ స్థితితో కూడినదియై, నః=మమ్ము, పాతు. సముద్రః వాతః=సముద్ర నామకమైన వాయువు, ఇదమ్ ఓజః=మా యీ బలమును, పిపర్తు=పాలించుఁగాక. లేదా, పూరించుఁగాక.

తాత్పర్యము: రథంతర సామము ఇతర సామములతో కూడినదై మమ్ము రక్షించుఁగాక. ఛందస్సులలో గాయత్రీ ఛ్ఛందస్సు యవ మధ్య పిపీలికా మధ్యాది భేదములచే బహు రూపములు కలది. అట్టి గాయత్రీ ఛ్ఛందస్సు మమ్ము రక్షించుఁగాక. ఋగ్భేదమువలన, ఆవృత్తి భేదమువలన నిష్పన్నమైన సామసంఘము స్తోము మనఁబడును. ఆ స్తోమములలో త్రివృత్ అనెడి స్తోమము ఏకాహాదులైన అహస్సులందు వివిధముగ ప్రయోగించఁబడును కనుక బహురూప యగును. అట్టి త్రివృత్స్తోమము మమ్ము రక్షించుఁగాక. "సముద్రాయ త్వా వాతాయ స్వాహా" "సముద్రోఽసి నభస్వాన్" ఇత్యాది శ్రుతులందు ఆమ్నాతమైన సముద్ర నామక వాయువు మా బలమును రక్షించుఁగాక. పూర్వోక్త హవిస్సున కిది యాజ్య.

3. అర్థము: దిశామ్=దిక్కులలో, ఉగ్రా=భయంకరమైన దక్షిణ దిక్కు, అభిభూతిః=పాపముల సభిభవించుటయందు హేతు వైనది. పయోధాః=ఆయువుయొక్క అంతమున మృతుని యమ లోకమునందు స్థాపించునట్టిది. శుచిః=ఆషాఢమాసము, శుక్రే అహని=జ్యేష్ఠ మాస సంబంధియగు అహస్సునందు, ఓజసీనా=అతిశయించిన ఊష్మత్వ రూపమైన ఓజస్సుతో కూడినది. (హే ఇన్ద్రి:=వరమైశ్వర్య యుక్తుఁడవైన ఓ ఇంద్రా: త్వమ్=నీవు,) అధిపతిః=ఆ దక్షిణ దిక్కునకు, జ్యేష్ఠాషాఢ మానములకును స్వామివి. తాదృశః త్వమ్=అటువంటి నీవు, అతః=ఈ ఉగ్రదిక్కునుండి, అత్యుష్ణములైన జ్యేష్ఠాషాఢ మాసములనుండి, నః=మమ్ము, పిపృతాత్=రక్షించుము. విశ్వతః=సర్వముకంటె, మహి=గొప్పదియైన, ధ్రిఇదం క్షత్త్రమ్=ఈ బలమును, ధారయ=సంపాదించుము.

తాత్పర్యము: దక్షిణ దిక్కు పాపముల నభివర్ధించుటయందు హేతువైనది. ఆయువు సమాప్తము కాగానే మృతులైన వారిని యమ లోకమునందు స్థాపించునట్టిది. కనుక దక్షిణ దిక్కు ఉగ్ర (భయంకర) మైనది. జ్యేష్ఠా షాఢ మానముల సంబంధియైన అహస్సునందు ఏ ఉష్ణత్వము కలదో, దానికంటెను ఆషాఢ మాసము అతిశయముగ ఉష్ణత్వ రూపమైన ఓజస్సుతో కూడినది. పరమైశ్వర్య యుక్తుడవైన ఓ ఇంద్రా! నీవు ఆ ఉగ్ర దిక్కునకు, అత్యుష్ణములైన ఆ మానములకును స్వామివి. అట్టివంటి నీవు ఈ ఉభయమునుండి మమ్ము రక్షించుము. మఱియు సర్వముకంటె గొప్పదైన ఈ బలమును సంపాదించుము. "ఇన్ద్రాయ త్రిష్టుభాయ పఞ్చదశాయ బార్హతాయ గ్రైష్మాయైకాదశకపాలః" అను హవిస్సునకు ఇది పురోనువాక్య.

4. అర్థము: క్షత్త్రభృత్=బలమును ధరింపఁజేయునదియు, వృద్ధవృష్ణియమ్=ఉత్థిత పుంస్త్వము కలదియు, ఓజఃబలప్రదమును, శుభితమ్=శోభించుచున్నదియు, ఉగ్రవీరమ్=ఉగ్రులైన పుత్రుల నొసఁగునదియునగు, బృహత్సామ='బృహత్' అను సామము, త్రిష్టుభా=త్రిష్టుప్ ఛందస్సుతో కూడ, (అస్మాన్=మమ్ము, పిపర్తు=పాలించుఁగాక.) హే ఇన్ద్రియ=ఓ ఇంద్రా!, పఞ్చదశేన స్తోమేన=పంచదశ నామకమైన స్తోమముతోడను, సగరేణ వాతేన=సగర నామక వాయువుతోడను, (సహితఃకూడినవాఁడవై,) ఇదం మధ్యమ్=అతీతానాగతముల మధ్యమందు ఉన్నట్టి నా ఈ శరీరమును, రక్ష=పాలించుము.

తాత్పర్యము: క్షత్త్రభృదాది విశేషణ విశిష్టమైన బృహత్సామము త్రిష్టుప్ఛందస్సుతో కూడ మమ్ము రక్షించుఁగాక. ఓ ఇంద్రా! నీవు పంచదశ స్తోమముతోను, సగర నామక వాయువుతోను కూడినవాఁడ వగుచు అతీతానాగత కాలముల మధ్యమందున్న నా యీ శరీరమును పాలించుము. పూర్వోక్త హవిస్సునకు ఇది యాజ్య.

5. అర్థము: దిశామ్=దిక్కులలో, ప్రాచీ=పశ్చిమ దిక్కు, సహయశాఃమాయందు సంపాదించఁబడుచున్న యశస్సుతో కూడినదియు, యశస్వతీ=స్వయముగ యశస్సు కలదియు, సువర్వతీ=స్వర్గనివాసినియునై (సూర్యాస్తమయకాల భావియగు సూర్యునితో కూడినదియునై), అస్మాన్ పాతు=మమ్ము రక్షించుఁగాక. (తథా=ఆ విధముగ), హే విశ్వే దేవాఃఓ విశ్వేదేవతలారా!, ప్రావృషావర్షర్తువుతోను, అహ్నాం (సమూహేన)=ఆ వర్షర్తు సంబంధములైన అహస్సుల సమూహముతోను, (సహితాకూడినదై ఈ పశ్చిమదిక్కు, అస్మాన్ పాతు=మమ్ము రక్షించుఁగాక). ఇదం క్షత్త్రమ్=మమ్ము పరిపాలించునట్టి రాజశరీరము, దుష్టరమ్=శత్రువు అతిక్రమించుటకు సాధ్యము కానిది, అస్తు=అగుఁగాక. ఓజఃనా బలము, అనాధృష్టమ్=ఎవనిచేతను తిరస్కరించఁబడనిది, అస్తు=అగుఁగాక. (తథా=ఆ విధముగ,) సహస్రియమ్=సహస్ర సంఖ్యాయోగ్యమైన, సహస్వత్=ప్రబల స్థానము కలదియు, అస్తు=అగుఁగాక. ఇచట 'ప్రాచీ' శబ్దమునందలి 'ప్ర' శబ్దము 'ప్రతి' శబ్దార్థకము కనుక 'పశ్చిమ దిక్కు' అని అర్థము గ్రాయఁబడినది. 'అస్మాన్' 'పాతు' అను పదములు అధ్యాహృతములు.

తాత్పర్యము: దిక్కులలో పశ్చిమ దిక్కు యథోక్త విశేషణ విశిష్టయై మమ్ము రక్షించుఁగాక. ఈ రాజశరీరము శత్రువు ఉల్లంఘించుటకు శక్యము కానిది అగుఁగాక. బలము ఎవనిచేతను తిరస్కరించఁబడనిదియు, సహస్ర సంఖ్యాయోగ్యమైన ప్రబల స్థానము కలదియు, నగుఁగాక. "విశ్వేభ్యో దేవేభ్యో జాగతేభ్యఃసప్తదశేభ్యో వైరూపేభ్యో వార్షికేభ్యో ద్వాదశకపాలః" అను హవిస్సునకు ఇది పురోనువాక్య.

6. అర్థము: వైరూపే సామన్=వైరూప నామక సామమునందు, (ఆశితాఃవయమ్=ఆశ్రయించియున్న మేము,) ఇహ=ఈ కర్మయందు, తత్=అపేక్షితమైన ఆ ఫలమును, శకేమ=సంపాదించుటకు సమర్థుల మగుచున్నాము. జగత్యా=జగతీ చ్ఛందోదేవతచేత, (అనుగృహీతాఃఅనుగ్రహించఁబడిన, వయమ్=మేము,) ఏనమ్=ఈ యజమానుని, విక్షు=ప్రజలయందు, ఆవేశయామఃప్రవేశపెట్టుచున్నాము (ప్రజలకు స్వామినిగాఁ జేయుచున్నాము). హే విశ్వే దేవాఃఓ విశ్వేదేవతలారా!, సప్తదశేన=సప్తదశ స్తోమముచేత, (యుష్మాభిశ్చ=మీచేతను, అనుగృహీతమ్=అనుగ్రహించఁబడిన,) ఇదం క్షత్త్రమ్=మమ్ము పాలించునట్టి ఈ రాజశరీరము, వర్చఃతేజోయుక్తము, సలిలవాతమ్=సలిల నామక వాయువుచే అనుగ్రహించఁబడినదియు, ఉగ్రమ్=వైరి తిరస్కార క్షమమును, అస్తు=అగుఁగాక.

తాత్పర్యము: వైరూప సామమునందు ఆశ్రితులమైన మేము ఈ కర్మయందు అపేక్షితమైన ఫలమును సంపాదించుటకు సమర్థుల మగుచున్నాము. జగతీ చ్ఛందోదేవతచే అనుగ్రహించబడిన మేము ఈ యజమానుని ప్రజలకు స్వామినిగా చేయుచున్నాము. ఓ విశ్వేదేవతలారా! సప్తదశ స్తోమముచేతను, మీచేతను అనుగ్రహించ బడినదియు, మమ్ము పాలించునదియునగు రాజశరీరము తేజోయుక్తము, సలిల నామక వాయు విశేష ముచే అనుగ్రహించబడినదియు, వైరి తిరస్కార క్షమము నగుటగాక. పూర్వోక్త హవిస్సున కిది యాజ్య.

7. అర్థము: ఆశానామ్=కోరికలయొక్క సిద్ధికొఱకు, ఉపస్థా=సేవింపదగినదియు, దిశాం ధర్త్రి=దిక్కులలో మమ్ము ధరింపజేయునదియునగు ఉత్తర దిక్కు, ఇదం క్షత్త్రియమ్=అస్మత్పాలకమైన క్షత్త్రియు శరీరమును, దాధార=పోషించెను. (తస్యాః ప్రసాదాత్=ఆ ఉత్తర దిక్కుయొక్క అనుగ్రహమువలన,) ఓజః=మా బలము, మిత్రవత్=బహు మిత్రులతో కూడినది, అస్తు=అగుటగాక. హే మిత్రావరుణా!=ఓ మిత్రావరుణ దేవతలారా!, శరదా=శరదృతువుచేత, అహ్నామ్=శరదృతు సంబంధములైన అహస్సులను, చికిత్నా=తెలిసికొనిన, యువామ్=మీరు, అస్యై రాష్ట్రియ=ఈ రాష్ట్రముకొఱకు, మహి=గొప్పదియైన, శర్మ=సుఖమును, యచ్ఛతమ్=సంపాదించుడు.

తాత్పర్యము: ధనాది విషయములైన కోరికలు సిద్ధించుటకై సేవింపదగిన దిక్కులలోని ఉత్తర దిక్కు మమ్ము పాలించు నట్టి ఈ క్షత్త్రియు శరీరమును పోషించెను. ఆ ఉత్తర దిక్కుయొక్క అనుగ్రహమువలన మా బలము బహుమిత్రులతో కూడిన దగుటగాక. ఓ మిత్రావరుణ దేవతలారా! శరదృతువుచేత శరదృతు సంబంధము లైన అహస్సులను తెలిసికొనిన మీరు ఈ వర్తమాన రాష్ట్రముకొఱకు గొప్ప సుఖమును సంపాదించుడు. "మిత్రావరుణాభ్యా మానుష్టుభాభ్యా మేకవిగ్ంశాభ్యాం వైరాజాభ్యాగ్ం శారదాభ్యాం పయస్యా" అను హవిస్సునకు ఇది పురోనువాక్య.

8. అర్థము: వైరాజే సామన్=వైరాజ నామక సామమునందు, మే=నాయొక్క, మనీషా=బుద్ధి, అధి=ఆశ్రయించబడినది, అస్తు=అగుటగాక. వీర్యమ్=మా శరీర వ్యవహార సామర్థ్యము, సహః=వైరి తిరస్కారక బలము కూడ, అనుష్టుభా=అనుష్టుప్ఛందో దేవతచే, సంభృతమ్=సంపాదించబడినది, అస్తు=అగుటగాక. హే మిత్రావరుణా!=ఓ మిత్రావరుణ దేవతలారా!, ఇదం క్షత్త్రియమ్=ఈ రాజశరీరము, మిత్రవత్=బహు మిత్రులతో కూడినదియై, ఆర్ద్రిదాను=జల సంపూర్ణ క్షేత్రాదికము నొసగునదిగా, (యువామ్=మీరు,) ఆధిపత్యైః=ఆధిపత్యముల(అధికారముల)చేత, రక్షతమ్=పాలించుడు.

తాత్పర్యము: మా బుద్ధి వైరాజ సామమునందు ఆశ్రిత మగుటగాక. మా శరీర వ్యవహార సామర్థ్యము, వైరులను తిరస్కరించునట్టి బలము కూడ అనుష్టుప్ఛందోదేవతచేత సంపాదించబడుటగాక. ఓ మిత్రావరుణులారా! ఈ రాజ శరీరము మిత్రులతో కూడినదియై జలసంపూర్ణ క్షేత్రాదికము నొసగునట్లుగా మీరు అధికారములవలన తెలిసికొని పాలించుడు. పూర్వోక్త హవిస్సున కిది యాజ్య.

9. అర్థము: దిశామ్=దిక్కులలో, సమ్రాట్=బాగుగ రాజిల్లునట్టి ఊర్ధ్వ దిక్కు, సహసామ్ని=సామములతో కూడినదియు, సహస్వతీ=బలము కలదియునై, నః=మమ్ము, పిపర్తు=పాలించుటగాక. హేమన్తః ఋతుః=హేమంత ఋతువు, విష్ఠయా=విశిష్ట స్థితిచేత, నః=మమ్ము, పిపర్తు=పాలించుటగాక. అవస్యువాతాః=రక్షించునట్టి వాయువులు కలవియు, బృహతీః=బృహతీ నామక ఛందోయుక్తములును, శక్వరీర్ను=శాక్వర సామము నకు కారణములైన ఋక్కులు కూడ, ఘృతాచీః=ఘృతాహుతి యుక్తము లగుచు, నః=మా యొక్క, ఇమం యజ్ఞమ్=ఈ యజ్ఞమును, అవన్తు=రక్షించుటగాక.

తాత్పర్యము: దిక్కులలో విరాజిల్లునట్టి ఊర్ధ్వ దిక్కు. సామములతో కూడి బలము కలదియై మమ్ము పాలించుటగాక. హేమంత ఋతువు విశిష్ట స్థితిచే మమ్ము పాలించుటగాక. శాక్వర సామములకు కారణములైన ఋక్కులు

కూడ ఘృతాహుతి యుక్తము లగుచు మా యీ యజ్ఞమును రక్షించుఁగాక. ఈ ఋక్కులు రక్షించునట్టి వాయువులు కలవి. బృహతీ ఛ్ఛందోయుక్తములు. "బృహస్పతయే పాజ్క్యాయ త్రిణవాయ శాక్వరాయ హైమన్తికాయ చరుః" అను హవిస్సునకు ఇది పురోనువాక్య.

10. అర్థము: దిశామ్=దిక్కులకు, దేవీ=స్వామినియైన దేవి, సువర్వతీ=స్వర్గముతో కూడినది (స్వర్గము నొసఁగునది). నః=మమ్ముఁగూర్చి, సుదుఘా=కామధేనువువలె బాగుగ కామితముల నొసఁగు శీలము కలది. పయస్వతీ=క్షీరాది రసద్రవ్యములతో కూడినది. ఘృతాచీ=ఘృతమును పొందునది. హే బృహస్పతే!=ఓ బృహస్పతీ!, త్వమ్=నీవు, పురః=ముందువై పున, ఏతా=పోవువాఁడ వగుచు, గోపాః=రక్షకుఁడవు. ఉత=మఱియు, పశ్చాత్=పశ్చాద్భాగమున కూడ, గోపాః=రక్షకుఁడవు. తాదృశః త్వమ్=అటువంటి నీవు, యామ్యామ్=ఆదేశించునట్టి, వాచమ్=వాక్కును, యుఞ్జే=కూర్చుము.

తాత్పర్యము: దిక్కులకు స్వామినియైన దేవి స్వర్గము నొసఁగునది. మాకు కామితముల నొసఁగు స్వభావము కలది. కనుకనే క్షీరాది రసద్రవ్యములతో కూడియుండునది. విశేషముగ ఘృతమును పొందునది. ఓ బృహస్పతీ! నీవు ముందు వెనుకలఁగూడ (పోవువాఁడ వగుచు) రక్షకుఁడవు. అట్టి నీవు 'ఈ విధముగ వర్తించుము' అని ఆదేశించుము. పూర్వోక్త హవిస్సునకు ఇది యాజ్య.

11. అర్థము: దిశామ్=దిక్కులలో, ఊర్ధ్వా ఆశా=ఊర్ధ్వదిక్కు, రన్తిః=ప్రీతి హేతువు. ఓషధీనాం (సంపాదికా)=ఓషధులను సంపాదించునది. తాదృశీ=అటువంటి ఊర్ధ్వదిక్కు, నః=మమ్ముఁగూర్చి, స్యోనా=సుఖప్రద, అస్తు=అగుఁగాక. అహ్నామ్=అహస్సులయొక్క, సంవత్సరేణ సహ=సమూహ రూపమైన సంవత్సరముతో కూడ, సవితా=సూర్యుఁడు, సుఖప్రదః అస్తు=సుఖము నొసఁగువాఁడగుఁగాక. రేవత్ సామ=రైవత సామము, అతిచ్ఛన్దాః ఋ=అతిచ్ఛందోయుక్త ఋక్కును, ఛన్దసామ్=ఆ ఋక్కునందలి ఛందస్సును (ఈ సమూహము), నః=మాకు, అజాతశత్రుః=శత్రువులు కలుగనివిధముగ చేయునది, అస్తు=అగుఁగాక.

తాత్పర్యము: దిక్కులలో ఊర్ధ్వ దిక్కు ప్రీతి హేతువు. వర్షముద్వారా ఓషధులను సంపాదించునది. అట్టి ఊర్ధ్వదిక్కు మాకు సుఖప్రద యగుఁగాక. సూర్యుఁడు అహస్సుల సమూహ రూపమైన సంవత్సరముతో కూడ మాకు సుఖప్రదుఁ డగుఁగాక. రైవత సామము, అతిచ్ఛందోయుక్తమైన ఋక్కు, ఆ ఋక్కునందలి ఛందస్సు అను వీనియొక్క సమూహము మాకు శత్రువులు కలుగనివిధముగ చేయుఁగాక. "సవిత్ర ఆతిచ్ఛన్దసాయ త్రయస్త్రిగ్ంశాయ రైవతాయ హైశిరాయ ద్వాదశకపాలః" అను హవిస్సునకు ఇది పురోనువాక్య.

12. అర్థము: స్తోమత్రయస్త్రింశే!=త్రయస్త్రింశాఖ్య స్తోమము కలిగినట్టియు, భువనస్య పత్నీ!=భూత జాతమును పాలించునట్టియు, వివస్వద్వాతే!=వివస్వన్నామక వాయువు కలిగినట్టియు ఓ ఊర్ధ్వదిగ్దేవతాః!, నః=మమ్ముఁగూర్చి, అభిగృణాహి=హితము నుపదేశించుము. హే సవితః!=ఓ సవిత్రు దేవా!, ఇయమ్ ఆశా=ఈ ఊర్ధ్వదిక్కు, నః=మమ్ముఁగూర్చి, ఘృతవతీ=బహుల ఘృతమును సంపాదించునదియు, ఆధిపత్యైః=అధిక పాలన శక్తులతో కూర్చునదియు, పయస్వతీ=క్షీరమును సంపాదించునదియు, రన్తిః=ప్రీతి హేతువును, అస్తు=అగుఁగాక.

తాత్పర్యము: స్తోమత్రయస్త్రింశాది విశేషణ విశిష్టమైన ఓ ఊర్ధ్వదిగ్దేవతా! నీవు మాకు హితము నుపదేశించుము. ఓ సూర్యదేవా! ఈ ఊర్ధ్వ దిక్కు మమ్ముఁగూర్చి ఘృతవతీత్యాది విశేషణ విశిష్ట యగుఁగాక. (ఆ విశేషణములు అర్థమునందు వివరించఁబడినవి.) పూర్వోక్త హవిస్సున కిది యాజ్య.

13. అర్థము: దిశామ్=దిక్కులలో, విష్ణుపత్నీ=విష్ణువు పాలకుఁడుగాఁ గలదియు, అఘోరా=శాంతరూపయు, సహసః=బలమునకు, ఈశానా=నియామికయు, మనోతా=మనస్సునందు పూజింపఁబడినదియునగు, యా ధ్రువా=ఏ స్థిరమైన

సమానరూప దిక్కు, యః=ఏ, బృహస్పతిః=బృహస్పతియు, మాతరిశ్వా వాయుః=మాతరిశ్వనామక ముఖ్య వాయువు, ఉత=మఱియు, యే చ సంధువానాః వాతాః=కంపింపఁజేయునట్టి యే వాయువులును, సన్తి=కలరో, తే సర్వేఽపి=వా రందఱు, నః=మమ్ముఁగూర్చి, అభిగృణన్తు=హితమును ఉపదేశింతురు గాక.

తాత్పర్యము: దిక్కులలో సమానరూప స్థిరమైన దిక్కు సూర్యగతి సాపేక్ష గల ప్రాచ్యాది విభాగ రహిత యైనది. ఆ సమానరూప దిక్కు, బృహస్పత్యాదులును మాకు హితము నుపదేశింతురుగాక. ఆ దిక్కు విష్ణువు పాలకుఁడు గాఁగలది. శాంత స్వరూప. బలమునకు నియామిక. మనస్సునందు పూజింపఁబడినది. "అదిత్యై విష్ణు వత్న్యై చరుః" అను హవిస్సునకు ఇది పురోనువాక్య.

14. అర్థము: దివఃద్యులోకమునకు, విష్టమ్భఃఆధార మైనదియు, పృథివ్యాఃభూమిని, ధరుణఃధరింపఁజేయునదియు (నిలఁబెట్టునదియు), జగతఃఈ జగత్తునకు, ఈశానాస్వామిభూతయు, విష్ణుపత్న్యైవిష్ణువు పాలకుఁడుగాఁ గలదియు, విశ్వవ్యచాఃజగత్తును వ్యాపించి ఉండునదియు, ఇషయన్తీఅన్నమును చేయునదియు, సుభూతిఃశోభనైశ్వర్యముతో కూడినదియునగు, అదితిఃఅఖండనీయమైన దిక్సామాన్యరూప దేవత, ఉపస్థేతన ఒడియందు ఉన్నట్టి, నఃమమ్ముఁగూర్చి, శివాసుఖమును చేయునది, భవతుఅగుఁగాక.

తాత్పర్యము: ద్యులోకమునకు భూమి ఆధారము, ఆ భూమిని నిలఁబెట్టునది అఖండనీయయైన దిక్సామాన్యరూప దేవత. ఆ అదితి ఈ సర్వజగత్తునకు స్వామిని. విష్ణువు పాలకుఁడుగాఁగలది. జగత్తును వ్యాపించియుండునది. అన్నమును కలుగఁజేయునది. శోభనైశ్వర్యముతో కూడినది. అట్టి అదితి దేవత తన ఒడియందు ఉన్నట్టి మాకు సుఖమును చేయుఁగాక. పూర్వోక్త హవిస్సునకు ఇది యాజ్య.

15. అర్థతాత్పర్యములుః "వైశ్వానరో న ఊత్యా" అనునది పురోనువాక్య. "పృష్టో దివి" అనునది యాజ్య. ఇవి రెండును "అగ్నయే వైశ్వానరాయ ద్వాదశకపాలఃఁ" అను హవిస్సునకు సంబంధించిన యాజ్యా పురోనువాక్యలకు ప్రతీకములు. ఈ ఉభయము ప్రథమకాండమునందలి పంచమ ప్రపాఠకముయొక్క అంత్యానువాకమునందు వ్యాఖ్యానించఁబడినది.

16. అర్థతాత్పర్యములు: "అనుమోఽద్యానుమతిః" అనునది పురోనువాక్య. "అన్విదనుమతే త్వమ్" అనునది యాజ్య. ఇవి రెండును "అనుమత్యై చరుః" అను హవిస్సునకు సంబంధించిన యాజ్యా పురోనువాక్యలకు ప్రతీకములు. ఈ ఉభయము "ఇదం వామాస్యే హవిః" అను అనువాకమునందు వ్యాఖ్యానించఁబడినది.

17. అర్థతాత్పర్యములు: "కయా నశ్చిత్ర ఆ భువత్" అనునది పురోనువాక్య. "కో అద్య యుఙ్క్తే" అనునది యాజ్య. ఈ ఉభయము "ఇన్ద్రాగ్నీ రోచనా" అను అనువాకమునందు వ్యాఖ్యానించఁబడినది. "కాయ ఏకకపాలఃఁ" అను హవిస్సునకు సంబంధించిన యాజ్యానువాక్యలకు ఇవి ప్రతీకములు.

ద్వాదశానువాకము సమాప్తము

చతుర్థ ప్రపాఠకము పరిసమాప్తము.

అథ చతుర్థకాణ్డే పఞ్చమీ ప్రపాఠకః।

తత్ర ప్రథమోఽనువాకః।

హరిః ఓమ్

మూలము: [1]నమస్తే రుద్ర మన్యవ ఉతో త ఇషవే నమః। నమస్తే అస్తు ధన్వనే బాహుభ్యాముత తే నమః। [2]యా త ఇషుః శివతమా శివం బభూవ తే ధనుః। శివా శరవ్యా యా తవ తయా నో రుద్ర మృడయ। [3]యా తే రుద్ర శివా తనూ రఘోరాఽపాపకాశినీ। తయా నస్తనువా శంతమయా గిరిశన్తాభి చాకశీహి। [4]యామిషుం గిరిశన్త హస్తే (1)బిభర్ష్యస్తవే। శివాం గిరిత్ర తాం కురు మా హిగ్ంసీః పురుషం జగత్। [5]శివేన వచసా త్వా గిరిశాచ్ఛా వదామసి। యథా నః సర్వమిజ్జగ దయక్ష్మగ్ం సుమనా అసత్। [6]అధ్యవోచ దధివక్తా ప్రథమో దైవ్యో భిషక్। అహీగ్ంశ్చ సర్వాఞ్జమ్భయ న్త్సర్వాశ్చ యాతుధాన్యాః। [7]అసౌ యస్తామ్రో అరుణ ఉత బభ్రుః సుమఙ్గలః। యే చేమాగ్ం రుద్రా అభితో దిక్షు (2)శ్రితాః సహస్రశోఽవైషాగ్ం హేడ ఈమహే। [8]అసౌ యోఽవసర్పతి నీలగ్రీవో విలోహితః। ఉతైనం గోపా అదృశ న్నదృశ న్నుదహార్యః। ఉతైనం విశ్వా భూతాని స దృష్టో మృడయాతి నః। [9]నమో అస్తు నీలగ్రీవాయ సహస్రాక్షాయ మీఢుషే। అథో యే అస్య సత్వానోఽహం తేభ్యోఽకరం నమః। [10]ప్ర ముఞ్చ ధన్వన స్త్వ ముభయో ర్ఆర్త్న్యోర్జ్యామ్। యాశ్చ తే హస్త ఇషవః (3)పరా తా భగవో

వవ। [11]అవతత్య ధనుస్త్వగ్ం సహస్రాక్ష శతేషుధే। నిశీర్య శల్యానాం ముఖా శివో నః
సుమనా భవ। [12]విజ్యం ధనుః కపర్దినో విశల్యా బాణవాగ్ం ఉత। అనేశన్నస్యేషవ ఆభురస్య
నిషఙ్గధిః। [13]యా తే హేతి ర్మీఢుష్టమ హస్తే బభూవ తే ధనుః। తయాఽస్మా న్విశ్వతస్త్వ
మయక్ష్మయా పరి బ్భుజ। [14]నమస్తే అస్త్వాయుధాయానాతతాయ ధృష్ణవే। ఉభాభ్యాముత
తే నమో బాహుభ్యాం తవ ధన్వనే। [15]పరి తే ధన్వనో హేతి రస్మాన్వృణక్తు విశ్వతః।
అథో య ఇషుధి స్తవారే అస్మన్ని ధేహి తమ్ ॥౪॥

(హస్తే దిక్ష్వేషవ ఉభాభ్యాం ద్వావిగ్ంశతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే పఞ్చమప్రపాఠకే ప్రథమోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: చతుర్థ ప్రపాఠకమునందు ఇష్టకా చితు లన్నియు సమాప్తము లైనవి. శతరుద్రీయ మనెడి ఈ పంచమ ప్రపాఠకము నందు చిత్యగ్నిహోమము చెప్పఁబడుచున్నది. ఈ రుద్రాధ్యాయము కర్మప్రకరణమునందు ఉండుటవలన దీనికి కర్మాంగత్వము కూడ కలదని అంగీకరించఁబడినది. ఈ రుద్రాధ్యాయమునకు జ్ఞానహేతుత్వము కలదని ఉపనిషత్తులందు చెప్పఁబడినది. ఈ శతరుద్రీయ జపముచే అమృతత్వము లభించునని జాబాలురు (మునులు)వక్కాణించుచున్నారు. స్మృత్యాగమ పురాణములందు రుద్రాధ్యాయ ప్రశంస బహుముఖముగ చేయఁబడినది. ఆ విషయము రుద్రకల్పమునందు విస్తరముగ అభిహిత మైనది. ఇచట బ్రాహ్మణమునందు ఈ శతరుద్రీయము కర్మాంగముగ పర్ణించఁబడిన విధమును తెలియఁజేయుటకు శబ్దార్థ మాత్రమునకు స్ఫుటమైన వివరణము చేయఁబడుచున్నది. ఈ శతరుద్రీయమునకు సమక మను లౌకిక వ్యవహారము కలదు.

1. అర్థము: హే రుద్ర!=ఓ రుద్రదేవా!, తే=నీయొక్క, మన్యవే=కోపమునకొఱకు, నమః=నమస్కారము, అస్తు=అగుఁగాక. ఉత=మఱియు, తే=నీయొక్క, ఇషవే=బాణమునకొఱకు, నమః=నమస్కారము, అస్తు. తే=నీయొక్క, ధన్వనే=ధనువునకొఱకు, నమః, అస్తు. ఉత, తే=నీయొక్క, బాహుభ్యామ్=ధనుర్బాణోపేతములైన హస్తములకొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: ఓ రుద్రదేవా! నీ కోపమునకు, బాణమునకు, ధనువునకు, ధనుర్బాణోపేతములైన నీ హస్తములకును నమస్కారము. ఈ కోప బాణాదు లన్నియు మాయందుఁగాక మా శత్రువులందు ప్రసరించుఁగాక అని

అభిప్రాయము. "శతరుద్రీయం జుహోతి" ఇత్యాది కల్పసూత్రోక్త విధముగ "నమస్తే రుద్ర మన్యవే" ఇత్యాదులైన అనువాకములను పఠించుచు చిత్యగ్నియందు హోమము చేయవలెను. శివుడు అష్టమూర్తి. ఆ అష్ట మూర్తులలో అగ్ని కూడ ఒక మూర్తి. అనగా శివునియొక్క మూర్తులలో ఒక మూర్తియైన చిత్యగ్నియందు ఈ ఋగ్యజూరూప మంత్రములను పఠించుచు హోమము చేయవలెను. ఈ శతరుద్రీయము నందు పదునొకండు అనువాకములు కలవు. అందు ప్రథమానువాకమున పదునైదు ఋక్కులు కలవు. వానిలో ఇది ప్రథమ ఋక్కు.

2. అర్థము: హే రుద్ర!=ఓ రుద్రదేవా!, తే=నీకు సంబంధించిన, యా ఇషుః=ఏ బాణము, శివతమా=మిక్కిలి శాంతము, బభూవ=అయినదో, తే=నీ యొక్క, యత్ ధనుః=ఏ ధనువు, శాన్తం బభూవ=శాంత మైనదో, తవ=నీ యొక్క, యా శరవ్యా=ఏ అమ్ములపొది, శివా బభూవ=శాంత మైనదో, తయా=ఆ శాంతమైన ఇషువు చేతను, తేన=ఆ శాంతమైన ధనువుచేతను, తయా=ఆ శాంతమైన అమ్ముల పొదిచేతను, నః=మమ్ము, మృడయ=సుఖపెట్టుము.

తాత్పర్యము: ఓ రుద్రదేవా! శాంతములైన నీయొక్క బాణాదులచే మమ్ము సుఖపెట్టుము. భగవంతుని బాణాదులు భక్తులయందు ప్రవృత్తములు కావు కనుక వానికి శాంతత్వము సమంజసము. ఇది ద్వితీయ ఋక్కు.

3. అర్థము: హే రుద్ర!=ఓ రుద్రదేవా!, తే=నీయొక్క, యా తనూః=ఏ శరీరము, శివా=శాంత మైనదియో, (అతః ఏవ=కనుకనే,) అఘోరా=హింసించునది కానిదియో, అపాపకాశినీ=పాపమును ప్రకాశింపజేయనిదియో, హే గిరిశన్త!=కైలాసమునందు ఉండి నిత్యము ప్రాణులకు సుఖమును విస్తరింపజేయునట్టి ఓ రుద్రా!, తయా శంతమయా తనువా=శాంతమైన ఆ శరీరముచేత, నః అభి=మమ్ము అభిలక్షించి, చాకశీహి=ప్రకాశమును చేయుము."

తాత్పర్యము: "రుద్రో వా ఏష యదగ్నిః" అను శ్రుతి అగ్ని రుద్రుడే యని చెప్పుచున్నది. ఆ యగ్నిరూపుడైన రుద్రునకు హింసకమైన శరీరము ఒకటి, అనుగ్రహించు శరీరము మఱొకటియు కలవు. అనుగ్రహించు శరీరమే శాంతము. ఇది అఘోరము. అనగా హింసించునది కానిది. మఱియు హింసారూప పాపమును (అనిష్టమును) ప్రకాశింపజేయునట్టిది కానిది. (పాపం=హింసారూపమ్ అనిష్టం కాశయతీతి=ప్రకాశయతీతి= పాపకాశినీ. తాదృశీ న భవతీతి అపాపకాశినీ.) శివుడు కైలాసగిరియందు ఉండి నిత్యము ప్రాణులకు సుఖమును విస్తరింపజేయును కనుక గిరిశంతుడనబడుచున్నాడు. (గిరౌ=కైలాసే స్థిత్వా నిత్యం ప్రాణిభ్యః శమ్=సుఖం తనోతీతి గిరిశన్తః. తస్య సంబుద్ధిః హే గిరిశన్త!) ఓ రుద్రదేవా! నీ తనువు శివ. అఘోర. మఱియు అపాపకాశిని. ఓ గిరిశంతుడవైన శివా! ఆ శివతమయైన నీ తనువును ప్రకాశింపజేసి నన్ను సుఖవంతుని చేయుము. ఇది తృతీయ ఋక్కు.

4. అర్థము: హే గిరిశన్త!=ఓ శివా!, యామ్ ఇషుమ్=ఏ బాణమును, అస్తవే=శత్రువులందు ప్రయోగించుటకై, హస్తే=చేతియందు, బిభర్షి=ధరించుచున్నావో, హే గిరిత్ర!=కైలాస గిరిని పాలించునట్టి ఓ శివా!, తామ్=హస్తమునందు ధరించిన ఆ బాణమును, శివాం కురు=మాయందు శాంతమునుగాఁ జేయుము. పురుషమ్=మానుష్యని, జగత్=మనుష్య వ్యతిరిక్త గవాదికమైన జంగమ ప్రపంచమును, మా హింసీః=హింసించకుము.

తాత్పర్యము: కైలాస గిరియం దుండి నిత్యము ప్రాణులకు సుఖమును కలుగఁజేయునట్టి ఓ రుద్రదేవా! వైరులందు ప్రయోగించుటకై నీ చేతియందు ధరించిన బాణమును మాయందు శాంతమునుగాఁ జేయుము. కైలాస గిరిని పాలించుచున్న ఓ రుద్రదేవా! మావంటి మనుష్యరూప జగత్తును, మనుష్య వ్యతిరిక్త గవాదిక జంగమ జగత్తును హింసించకుము. ఇది చతుర్థ ఋక్కు.

5. అర్థము: హే గిరిశ!=కైలాస గిరియందు ఉంటున్న, ఓ రుద్రదేవా!, త్వా=నిన్ను, అచ్ఛా=పొందుటకు, శివేన=మంగళకరమైన, వచసా=స్తుతిరూప వాక్కుచేత, వదామసి=ప్రార్థించుచున్నాము. యథా=ఏ విధముగ, నః=మాయొక్క, సర్వమ్ ఇత్ జగత్=మనుష్య పశ్వాదికమైన జంగమజాత మంతయు, అయక్ష్మమ్=రోగ రహితముగను, సుమనాః=సౌమనస్యముతో కూడినదియు, అసత్=అగునో, తథా కురు=ఆ విధముగఁ జేయుము.

తాత్పర్యము: కైలాస గిరియందు ఉంటున్న, ఓ రుద్రదేవా! నిన్ను పొందుటకు మంగళకరమైన స్తుతిరూప వాక్కుచే ప్రార్థించుచున్నాము. మనుష్య పశ్వాదికమైన మా జంగమ జగత్తు అంతయు రోగ రహితముగను, సౌమనస్యముతో కూడియుండునట్లుగను చేయుము. గిరౌ=కైలాసే, శేతే=తిష్ఠతీతి గిరిశః. కైలాస గిరియందు ఉంబున్నవాఁడని వ్యుత్పత్త్యర్థము. ఇది పంచమ ఋక్కు.

6. అర్థము ప్రథమః=దేవతలలో ముఖ్యుఁడును, దైవ్యః=దేవతలను పాలించుట కర్హుఁడును, భిషక్=చికిత్సకుఁడునగు, యః అధివక్తా=అధికముగ చెప్పునట్టి ఏ రుద్రుఁడు, సర్వాన్ అహీన్ చ=సమస్తములైన సర్పవ్యాఘ్రాదులను, సర్వాః=యాతుధాన్యః చ=సమస్త రాక్షస జాతులను, జమ్భయన్=విశేషముగ నశింపఁజేయుచు, అధ్యవోచత్=నన్నుఁగూర్చి అధికముగ చెప్పెనో, (తదానీమేవ=అప్పుడే, మమ=నాకు, సర్వాధిక్యమ్=అందఱిలో ఆధిక్యము, సిధ్యతి=సిద్ధించుచున్నది.)

తాత్పర్యము: ఏ రుద్రుఁడు అధివక్తయై 'ఇతఁడు అధికుఁడని' అందఱి యెదుట నన్నుఁగూర్చి చెప్పెనో, అప్పుడే నాకు సర్వాధిక్యము సిద్ధించుచున్నది. కనుక అటువంటి రుద్రుఁడు నన్ను సర్వాధికునిగఁ జెప్పుఁగాక. ఆ అధివక్తయైన రుద్రుఁడు దేవతలలో ముఖ్యుఁడు. సర్వ దేవతలను కూడ పాలించుటకు సమర్థుఁడు. ఈ రుద్రుని ధ్యానించినఁతనే సర్వ రోగోపశమనము కలుగును కనుక చికిత్సకుఁడు. ఈ రుద్రుఁడు సమస్తములైన సర్పవ్యాఘ్రాదులను, సమస్త రాక్షస జాతులను నశింపఁజేయుఁగాక. ఇది షష్ఠ ఋక్కు.

7. అర్థము: యః=ఏ రుద్రుఁడు, అస్తి=కలఁడో, సః=అతఁడు, తామ్రః=ఉదయ కాలమున అత్యంత రక్తవర్ణము కలవాఁడును, అరుణః=ఉదయానంతరము కొంచెము రక్త వర్ణము కలవాఁడును, ఉత=మఱియు, బభ్రుః=అటుపిమ్మట పింగళ వర్ణము కలవాఁడును, సుమఙ్గలః=అత్యంతము మంగళ స్వరూపుఁడునగు. అసౌ=మండలస్థుఁడైన ఈ ఆదిత్య రూపుఁడే. చ=మఱియు, యే రుద్రాః=ఇతర రశ్మి రూపులైన ఏ రుద్రులు, (ఇమామ్) అభితః=ఈ భూమి నంతటను, దిక్షు శ్రితాః=ప్రాచ్యాది దిక్కులందు ఉంటున్నవారో, తే చ=ఆ రశ్మిరూప రుద్రులును, సహస్రశః=అనేక సహస్ర సంఖ్యాకులు. ఏషామ్=ఆదిత్య తద్రశ్మిరూపులైన సర్వ రుద్రులయొక్క, హేడః=క్రోధ సదృశ తీక్ష్ణత్వమును, అవేమహే=భక్తి నమస్కారాదులచే నివారించుచున్నాము.

తాత్పర్యము: పూర్వోక్తుఁడైన రుద్రుఁడు మండలస్థుఁడైన ఆదిత్య రూపుఁడే. ఆ మండలస్థుఁడైన ఆదిత్యుఁడు ఉదయ కాలమునందు అత్యంత రక్తవర్ణము కలిగియుండును. ఉదయానంతరము కొంచెము రక్త వర్ణము కలిగి యుండును. తదనంతరము పింగళ వర్ణము (గోరోచనమువంటి వర్ణము) కలిగియుండును. ఇంకను ఆ యా కాలములందు ఆ యా వర్ణములు కలిగియుండును. ఈ విధముగ నానావర్ణుఁడగుచు అప్పుడప్పుడు అంధకారాదులను పోఁగొట్టుటచే అత్యంత మంగళ స్వరూపుఁడైయుండును. ఇట్టి ఆదిత్యరూపుఁడే రుద్రుఁడు. మఱియు భూమికి అంతటను ప్రాచ్యాది దిక్కులందు ఉన్నట్టి రశ్మిరూపులైన రుద్రులు అనేక సహస్ర సంఖ్యాకులుగా నున్నారు. ఈ ఆదిత్యరూప రుద్రునియొక్క, ఆదిత్య రశ్మిరూప రుద్రులయొక్కయు క్రోధ సదృశమైన తీక్ష్ణత్వమును భక్తి నమస్కారాదులచే నివారించుచున్నాము. ఇది సప్తమ ఋక్కు.

8. అర్థము: యః=ఏ రుద్రుఁడు, నీలగ్రీవః=నల్లని కంఠము కలవాఁడో, (సః ఏవ=ఆ రుద్రుఁడే,) విలోహితః=విశేషముగ ఎఱుపు రంగు కలవాఁడగుచు, అసౌ=ఈ మండలవర్తియై, అవసర్పతి=ఉదయాస్తమయములను

సంపాదించుటకు ప్రవర్తించుచున్నాఁడు. ఉత=మఱియు, గోపాఃగోపాలురు కూడ, ఏనమ్=మండలవర్తియైన ఈఆదిత్యరూప రుద్రుని, అదృశన్=చూచుచున్నారు. ఉదహార్యఃఉదకములను తీసికొనిపోవు స్త్రీలు కూడ, అదృశన్=చూచుచున్నారు. (అదృశన్=పశ్యన్తి. వర్తమానార్థమున భూతకాలిక ప్రయోగము ఛాందసము.) ఉత=మఱియు, ఏనమ్=ఈ ఆదిత్యరూప రుద్రుని, విశ్వా(ని) భూతాని=గో మహిష్యాది సర్వప్రాణులు, పశ్యన్తి=చూచుచున్నారు. సఃఆ రుద్రుఁడు, దృష్టఃచూడఁబడినవాఁ డగుచు, నఃమమ్ము, మృడయాతి=సుఖవంతులనుగాఁ జేయుఁగాక.

తాత్పర్యము: రుద్రుఁడు కాలకూట విషమును త్రాగుటచే నీలగ్రీవుఁ డయ్యెను. (నీలవర్ణా గ్రీవా యస్యాసౌ నీలగ్రీవఃనల్లనివర్ణపు కంఠము కలవాఁడని సమాసార్థము.) ఆ నీలగ్రీవుఁడైన రుద్రుఁడే విశేషముగ రక్త వర్ణము కలవాఁ డగుచు ఆదిత్య రూపమున మండలవర్తియై ఉదయాస్తమయములను సంపాదించుటకు ప్రవర్తించుచున్నాఁడు. మఱియు వేద శాస్త్ర సంస్కార రహితులైన గోపాలురు, సూర్యోదయ సమయమున ఉదకమును తీసికొనిపోవునట్టి స్త్రీలును, గోమహిష్యాది సర్వప్రాణులును ఈ ఆదిత్య మండలవర్తియైన రుద్రుని చూచుచున్నారు. కైలాస వర్తియైన రుద్రుని రూపమును వేదశాస్త్రాభిజ్ఞులే చూడఁగలరుఁ ఇతరులు చూడలేరు. అందఱు చూచుటకే రుద్రుఁడు ఆదిత్య రూపమును ధరించెనని భావము. అట్టివంటి రుద్రుఁడు సర్వులచే చూడఁబడినవాఁ డగుచు మమ్ము సుఖవంతులనుగఁ జేయుఁగాక. ఇది అష్టమ ఋక్కు.

9. అర్థము: నీలగ్రీవాయ=నీలగ్రీవుఁడును, సహస్రాక్షాయ=వేయి కన్నులు కల ఇంద్ర రూపుఁడును, మీఢుషే=వర్జన్య మూర్తి ధారియునైన రుద్రునికొఱకు, నమఃనమస్కారము, అస్తు=అగుఁగాక. అథో=మఱియు, అస్య=ఈ రుద్రునకు, యే సత్వానఃఏ భృత్యరూప ప్రాణులు, (సన్తి=కలరో,) తేభ్యఃవారికొఱకు, అహమ్=నేను, నమఃనమస్కారమును, అకరమ్=చేయుచున్నాను. (వర్తమానార్థమున భూతకాలిక ప్రయోగము. 'అకరపమ్' అని లౌకిక సంస్కృత ప్రయోగము.)

తాత్పర్యము: రుద్రుఁడు పూర్వోక్తవిధముగ నీలగ్రీవుఁడు. ఇంద్రమూర్తి ధారణముచేత సహస్రాక్షుఁడు. వర్జన్యమూర్తి ధారణముచే సేచకుఁడు, అనఁగా వృష్టికర్త అయ్యెను. అట్టి రుద్రునకు నమస్కారము. మఱియు ఈ రుద్రునకు భృత్యులుగా ఉన్నట్టి సర్వప్రాణులను నేను నమస్కరించుచున్నాను. 'మీఢుషే'. అను పదము చతుర్థ్యంతమైన మీఢ్వచ్ఛబ్దము. 'మీఢ్వాన్' అని ప్రథమాంతమున ఉండును. మీఢ్వాంసమ్, మీఢ్వాంసౌ, మీఢుషఃద్వితీయావిభక్తి. ఇది నవమ ఋక్కు.

10. అర్థము: హే భగవఃమహైశ్వర్య సంపన్నుఁడవైన ఓ రుద్రాఃత్వమ్=నీవు, ధన్వనఃనీ ధనువుయొక్క, ఆర్ద్ధ్నియోఃరెండు అంచులందు, (అవస్థితామ్=ఉన్నటువంటి,) జ్యామ్=అల్లెత్రాటిని, ప్రముఞ్చ=దింపుము. చ=మఱియు, తే=నీ యొక్క, హస్తే=చేతియందు, యాఃఇషవఃఏ బాణములు, (సన్తి=కలవో,) తాఃఆ బాణములను, పరావప=పరిత్యజించుము.

తాత్పర్యము: మహైశ్వర్య సంపన్నుఁడవైన ఓ రుద్రదేవా! నీవు నీ ధనువుయొక్క రెండు అంచులందు ఉంచఁబడిన అల్లెత్రాటిని దింపుము. నీ చేతియందుఁ గల బాణములను విడువుము. ఇది దశమ ఋక్కు.

11. అర్థము: హే సహస్రాక్షఃఇంద్రరూపముచే సహస్ర సంఖ్యాకములైన అక్షులు కలవాఁడవును, శతేషుధేఃశత సంఖ్యాకములైన అమ్ముల పొదులు కలవాఁడవునగు ఓ రుద్రదేవా!, త్వమ్=నీవు, ధనుఃధనువును, అవతత్య=దింపిన అల్లెత్రాడు కలదానినిగాఁ జేసి, శల్యానామ్=బాణములందలి లోహములయొక్క, ముఖా(ని)=అగ్రములను, నిశీర్య=శీర్ణములుగాఁ జేసి, నఃమమ్ముఁగూర్చి, సుమనాఃఅనుగ్రహయుక్తుఁడవును, శివఃశాంతుఁడవును, భవ=అగుము.

తాత్పర్యము: ఇంద్ర రూపమునందు సహస్రాక్షుఁడవును, శత సంఖ్యాకములైన అమ్ములపొదులు కలవాఁడవునగు ఓ రుద్రదేవా! నీవు నీ ధనువునందలి అల్లెత్రాటిని దింపి బాణముల లోహపు టగ్రములను అమ్ములపొదులందు అధోముఖములుగాఁజేసి మాయందు అనుగ్రహ యుక్తుఁడవు, శాంతుఁడవును కమ్ము. ఇది ఏకాదశ ఋక్కు.

12. అర్థము: కపర్దినః=జటాజూటము కల రుద్రునియొక్క, ధనుః=ధనువు, విజ్యమ్=అల్లెత్రాడు లేనిది, అస్తు=అగుఁగాక. బాణవాన్=బాణములను కలిగియుండు అమ్ములపొది, విశల్యః=బహిరావిర్భూతములు కాని బాణముల లోహపు టగ్రములు కలది, అస్తు=అగుఁగాక. ఉత=మఱియు, అస్య=ఈ రుద్రునియొక్క, ఇషవః=బాణములు, అనేశన్=వేధించుట కసమర్థములు, భవన్తు=అగుఁగాక. అస్య=ఈ రుద్రునియొక్క, నిషఙ్గధిః=అమ్ములపొది, ఆభుః=కొంచెము సమర్థము, భవతు=అగుఁగాక.

తాత్పర్యము: జటాజూటము కలిగిన రుద్రునియొక్క ధనువు నందలి అల్లెత్రాడు విగత మగుఁగాక. బాణములు కలిగియుండు అంబులపొదియందలి బాణములయొక్క లోహపు టగ్రములు అధోముఖములై యుండుఁగాక. ఈ రుద్రుని బాణములు అమ్ములపొదియందు ఉంచఁబడినవై బాధించుట కసమర్థము లగుఁగాక. ఈ అమ్ములపొది బాణములను ధరించుటకు మాత్రమే సమర్థ మగుఁగాక. కాని బాణముల నాకర్షించుటకు సమర్థము కాకుండుఁగాక. లేదా ఖడ్గకోశము ఖడ్గమును ధరించుటకే సమర్థము కాని, ఖడ్గాకర్షణమునకు సమర్థము కాకుండుఁగాక. ఇది ద్వాదశ ఋక్కు.

13. అర్థము: హే మీఢుష్టమ!=అధికముగ కోరికల నభివర్షించునట్టి ఓ రుద్రా!, తే=నీకు, యా హేతిః=ఖడ్గాది రూపమైన ఏ ఆయుధము, బభూవ=ఉండెనో, తే=నీయొక్క, హస్తే=హస్తమునందు, యత్ ధనుః=ఏ ధనువు, బభూవ=ఉండెనో, అయక్ష్మయా=ఉపద్రవమును చేయనట్టి, తయా=ఆ హేతిచేత, (తేన చ=ఆ ధనువు చేతను,) త్వమ్=నీవు, అస్మాన్=మమ్ము, పరిబ్భుజ=అంతటను పాలించుము.

తాత్పర్యము: అధికముగ కోరికల నొసఁగునట్టి ఓ రుద్రా! నీకు ఏ ఖడ్గాద్యాయుధము, చేతియందు ఏ ధనువు కలవో, ఉపద్రవకారి కానట్టి ఆ హేతిచేత, ఆ ధనువుచేతను మమ్ము అంతటను పాలించుము. ఇది త్రయోదశ ఋక్కు.

14. అర్థము: హే రుద్ర!=ఓ రుద్రదేవా!, అనాతతాయ=ప్రసారితము కానిదియు (ఎక్కుపెట్టఁబడని), ధృష్ణవే=సహజముగ ప్రహరించుటకు సమర్థ మైనదియునగు, తే=నీయొక్క, ఆయుధాయ=బాణరూపమైన ఆయుధము కొఱకు, నమః=నమస్కారము, అస్తు=అగుఁగాక. ఉత=మఱియు, తే=నీయొక్క, ఉభాభ్యాం బాహుభ్యామ్=రెండు బాహువులకొఱకు, తవ=నీయొక్క, ధన్వనే=ధనువుకొఱకు, నమః=నమస్కారము, అస్తు=అగుఁగాక.

తాత్పర్యము: ఓ రుద్రదేవా! ప్రసారితము కానిదియు, స్వయముగ ప్రహరించుటకు ప్రగల్భ మైనదియునగు బాణరూప మైన నీ ఆయుధమునకు నమస్కారము. నీ రెండు బాహువులకు, నీ ధనువునకు నమస్కారము. ఇది చతుర్థ ఋక్కు.

15. అర్థము: హే రుద్ర!=ఓ రుద్రదేవా!, తే=నీయొక్క, ధన్వనః=ధనువునకు సంబంధించిన, హేతిః=బాణశల్యరూపమైన ఆయుధము, విశ్వతః=అంతటను, అస్మాన్=మమ్ము, పరివృణక్తు=విడుచుఁగాక. అథో=మఱియు, తవ=నీకు, యః ఇషుధిః=ఏ అమ్ములపొది, అస్తి=కలదో, తమ్=ఆ అమ్ములపొదిని, అస్మత్=మానుండి, దూరే=దూరమునందు, నిధేహి=ఉంచుము.

తాత్పర్యము: ఓ రుద్రదేవా!= నీ ధనువునకు సంబధించిన బాణశల్యరూపమైన ఆయుధము మమ్ము అంతటను విడుచుఁగాక (మమ్ము బాధించకుండుఁగాక). మఱియు నీ అమ్ములపొదిని మాకు దూరమున ఉంచుము. ఇది పంచదశ ఋక్కు.

ప్రథమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే పఞ్చమప్రపాఠకే ద్వితీయోఽనువాకః।

మూలము: [1]నమో హిరణ్యబాహవే సేనాన్యే దిశాం చ పతయే నమో [2]నమో వృక్షేభ్యో హరికేశేభ్యః పశూనాం పతయే నమో [3]నమః సస్పిఞ్జరాయ త్విషీమతే పథీనాం పతయే నమో [4]నమో బభ్లుశాయ వివ్యాధినేఽన్నానాం పతయే నమో [5]నమో హరికేశాయోపవీతినే పుష్టానాం పతయే నమో [6]నమో భవస్య హేత్యై జగతాం పతయే నమో [7]నమో రుద్రాయాఽఽతతావినే క్షేత్రాణాం పతయే నమో [8]నమః సూతాయాహన్త్యాయ వనానాం పతయే నమో [9]నమః (౧)రోహితాయ స్థపతయే వృక్షాణాం పతయే నమో [10]ఎమో మన్త్రిణే వాణిజాయ కక్షాణాం పతయే నమో [11]నమో భువన్తయే వారివస్కృతాయౌషధీనాం పతయే నమో [12]నమ ఉచ్చైర్ఘోషాయాఽఽక్రన్దయతే పత్తీనాం పతయే నమో [13]నమః కృత్స్నవీతాయ ధావతే సత్వనాం పతయే నమః ॥ ౨ ॥

(వనానాం పతయే నమో నమ ఏకాస్త్రిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే పఞ్చమప్రపాఠకే ద్వితీయోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: ప్రథమానువాకమునందు భగవంతుఁడైన రుద్రదేవునియొక్క ప్రధాన తనువును గుఱించి బహువిధములుగ ప్రశంస చేయఁబడినది. జగన్నిర్వాహ హేతువులైన ఆ రుద్రదేవుని లీలావిగ్రహములు ఎనిమిది అనువాకములచే ప్రశంసింపఁ బడుచున్నవి. ఈ యెనిమిది అనువాకములందుఁ గల మంత్రము లన్నియు యజుస్సులే. ఉభయతో నమస్కారములు, అన్యతరతో నమస్కారములు అని అవి రెండు విధములుగా నున్నవి. అనఁగా యజుస్సుయొక్క ఆద్యంతములందు 'నమ' శబ్దము కలిగి యున్నవి ఉభయతో నమస్కారములు. ఆదియందుఁ గాని, అంతమునందుఁ గాని 'నమ' శబ్దము కలిగి యున్నవి అన్యతరతో నమస్కారములు. ఈ యెనిమిది అనువాకములలోఁగల ప్రతియొక యజుస్సు నమస్కారాదికము, నమస్కారాంతమునై యున్నది. మిగిలిన అయిదు అనువాకములలోఁ గల ప్రతి యజుస్సు నమస్కారాదికమై యున్నది. ఈ ద్వితీయానువాకమునందు పదుమూఁడు యజుస్సులు కలవు.

1. అర్థము: హిరణ్యబాహవే-హిరణ్య నిర్మితములైన ఆభరణములు గల బాహువులు కలవాఁడును, సేనాన్యే-సంగ్రామము లందు సేనను ముందు నడిపించువాఁడునగు రుద్రునికొఱకు, నమః-నమస్కారము, అస్తు-అగుఁగాక. చ-మఱియు, దిశామ్-దిక్కులకు, పతయే-పాలకుఁడైన రుద్రునికొఱకు, నమః-నమస్కారము, అస్తు-అగుఁగాక.

తాత్పర్యము: ఈశ్వరుని బాహువులు బంగారపు ఆభరణములు కలిగియుండును. ఆ రుద్రుఁడు యుద్ధములందు సేనలను ముందు నడిపించును. మఱియు అతఁడు దిక్కులకు పాలకుఁడు, అట్టి మూర్తిని ధరించియుండు రుద్రునకు నమస్కారము. ఇది ప్రథమ యజుస్సు.

2. అర్థము: హరికేశేభ్యః-హరిత వర్ణములైన పర్ణరూప కేశములు గల, వృక్షేభ్యః-వృక్షాకార రుద్రమూర్తులకొఱకు, నమః, అస్తు. పశూనామ్-పశువులకు, పతయే-పాలకుఁడైన రుద్రునికొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: హరిత వర్ణములైన వర్ణరూప కేశములు గల వృక్షములు రుద్రుని మూర్తులుగా ఇచట వర్ణించఁబడినవి. అట్టి రుద్రమూర్తులకు నమస్కారము. రుద్రుఁడు పశువులకు పాలకుఁడు. అట్టి రుద్రునకు నమస్కారము. హరితాః-హరితవర్ణాః వర్ణరూప కేశాః యేషాం తే, హరికేశాః, తేభ్యః హరికేశేభ్యః. తకారలోపః ఛాన్దసః. ఇది ద్వితీయ యజుస్సు. హరితము-ఆకుపచ్చ వర్ణము.

3. అర్థము: సస్పిఞ్జరాయ-బాలతృణమువలె పింజర వర్ణము కలవాఁడును, త్విషీమతే-దీప్తిమంతుఁడునగు రుద్రునికొఱకు, నమః, అస్తు. పథీనామ్-శాస్త్రోక్త దక్షిణోత్తర తృతీయ మార్గములకు, పతయే-పాలకుఁడైన రుద్రుని కొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: లేఁతకసువువలె పీతరక్త సంకీర్ణ వర్ణము కలవాఁడును, దీప్తిమంతుఁడునగు రుద్రునికొఱకు నమస్కారము. పథిపతియైన రుద్రునకు నమస్కారము. 'సస్పిన్' శబ్దము బాలతృణ వాచకము. 'పిఞ్జర' శబ్దము పీత రక్త సంకీర్ణ వర్ణ వాచము. సస్పివత్ పిఞ్జరః సస్పిఞ్జరః. పృషోదరాది గణమున జేరుటవలన ఇది సాధువు. అట్లు చెప్పనిచో "సస్పిపిఞ్జరాయ" అని ఉండవలసియుండును. ఇది తృతీయ యజుస్సు.

4. అర్థము: బభ్లుశాయ-వృషభమునందు ఉండువాఁడును, వివ్యాధినే-విద్వేషులను విశేషముగ వేధించువాఁడునగు రుద్రునికొఱకు, నమః, అస్తు. అన్నానామ్-అన్నములకు, పతయే-పాలకుఁడగు రుద్రునికొఱకు, నమః, అస్తు. (బిభర్తి రుద్రమితి బభ్రుః-వృషభః. న ఏవ బభ్లుః. రలయోః అభేదః.) ఇది నాల్గవ యజుస్సు.

5. అర్థము: హరికేశాయ-నీల కేశములు కలవాఁడును, ఉపవీతినే-యజ్ఞోపవీతమును ధరించినవాఁడునగు రుద్రునికొఱకు, నమః, అస్తు. పుష్టానామ్-పరిపూర్ణ గుణములు గల పురుషులకు, పతయే-పాలకుఁడైన రుద్రునికొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: శివుఁడు నీల మూర్ధజుఁడు. మంగళార్థము యజ్ఞోపవీతమును ధరించును. అట్టి శివునకు నమస్కారము. పరిపూర్ణ గుణములు గల పురుషులకు స్వామి. అట్టి రుద్రునకు నమస్కారము. హరితాః కేశాః యస్య సః హరికేశః. తస్మై హరికేశాయ. తకారలోపః ఛాందసః. హరికేశాయ-నీలమూర్ధజాయ. అను విద్యారణ్యము ననుసరించి ఇచట హరికేశ శబ్దమునకు నీలమూర్ధజుఁడని అర్థము వ్రాయఁబడినది. మూర్ధజములు-వెంట్రుకలు. ఇది పంచమ యజుస్సు.

6. అర్థము: భవస్య=సంసారమునకు, హేత్యై=ఆయుధమైన రుద్రునికొఱకు, నమః, అస్తు. జగతామ్=జగత్తులకు, పతయే=పాలకుఁడైన రుద్రునికొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: సంసార చ్ఛేత్తయైన రుద్రునకు నమస్కారము. అనఁగా భవ బంధములను తొలఁగించువాఁడని భావము. జగత్పాలకుఁడైన రుద్రునకు నమస్కారము. ఇది షష్ఠ యజుస్సు.

7. అర్థము: ఆతతావినే=విస్తారితమైన ధనువుచే రక్షించునట్టి, రుద్రాయ=రుద్రునికొఱకు, నమః, అస్తు. క్షేత్రాణామ్=క్షేత్రములకు, పతయే=పాలకుఁడైన రుద్రునికొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: విస్తరింపఁజేయఁబడిన (ఎక్కువెట్టఁబడిన) ధనువుచే రక్షించునట్టి రుద్రునకు నమస్కారము. క్షేత్ర పాలకుఁడైన రుద్రునకు నమస్కారము. ఇది సప్తమ యజుస్సు.

8. అర్థము: సూతాయ=సారథి స్వరూపుఁడును, అహన్త్యాయ=శత్రువులచే చంప నశక్యుఁడునగు రుద్రునికొఱకు, నమః, అస్తు. వనానామ్=వనములకు, పతయే=పాలకుఁడగు రుద్రునికొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: సారథి స్వరూపుఁడును, శత్రువులచే చంపుట కశక్యుఁడునగు రుద్రునకు నమస్కారము. వనపాలకుఁడగు రుద్రునకు నమస్కారము. ఇది అష్టమ యజుస్సు. (వన్యతే=సేవ్యతే జనైరితి వనమ్=జనులచే సేవింపఁబడునది. "వన,షణ=సంభక్తౌ" అను ధాతువునుండి వన శబ్దము పుట్టినది. అడవి.)

9. అర్థము: రోహితాయ=లోహిత వర్ణుఁడును, స్థపతయే=ప్రభువునగు రుద్రునికొఱకు, నమః, అస్తు. వృక్షాణామ్=వృక్షములకు, పతయే=పాలకుఁడైన రుద్రునికొఱకు, నమః, అస్తు. (వృశ్చ్యతే=భిద్యతే ఇతి వృక్షః=ఛేదింపఁబడునది. ఓ వ్రశ్చూ=ఛేదనే" అను ధాతువునుండి పుట్టినది. చెట్టు.)

తాత్పర్యము: లోహిత వర్ణుఁడు, ప్రభువునగు రుద్రునకు నమస్కారము. వృక్ష పాలకుఁడగు రుద్రునకు నమస్కారము. ఇది నవమ యజుస్సు.

10. అర్థము: మన్త్రిణే=మంత్రాలోచన కుశలుఁడును, వాణిజాయ=వర్తకులకు స్వామియునగు రుద్రునికొఱకు, నమః, అస్తు. కక్షాణామ్=వనములందలి పొదలకు, పతయే=పాలకుఁడైన రుద్రునికొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: మంత్రాలోచన కుశలుఁడును, వర్తక స్వామియునగు రుద్రునకు నమస్కారము. వనమునందు తఱచుగా ఆకులు కలిగియుండెడి పొదలకు పాలకుఁడైన రుద్రునకు నమస్కారము. ఇది దశమ యజుస్సు.

11. అర్థము: భవస్తయే=భూమిని విస్తరింపఁజేయువాఁడును, వారివస్కృతాయ=ధనమునకు కర్తయునగు రుద్రునికొఱకు, నమః, అస్తు. ఓషధీనామ్=గ్రామ్యములు ఆరణ్యములునగు ఓషధులకు, పతయే=పాలకుఁడైన రుద్రునికొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: భూమిని విస్తరింపఁజేయువాఁడును. ధనమునకు కర్తయునగు రుద్రునకు నమస్కారము. గ్రామ్యములు ఆరణ్యములునైన ఓషధులకు పాలకుఁడైన రుద్రునకు నమస్కారము. (వరివః=ధనమ్. తస్య కర్తా వరివస్కృత్. సః ఏవ వారివస్కృతః. తస్మై వారివస్కృతాయ.) ఇది యేకాదశ యజుస్సు.

12. అర్థము: ఉచ్చైర్ఘోషాయ=యుద్ధకాలమునందు ఉచ్ఛ్రిత ధ్వని కలవాఁడును, ఆక్రన్దయతే=శత్రువులను రోదింపఁ జేయువాఁడునగు రుద్రునికొఱకు, నమః, అస్తు. పత్తీనామ్=పాదచారులైన యోధులకు, పతయే=పాలకుఁడగు రుద్రునికొఱకు, నమః, అస్తు. (ఉచ్ఛ్రితః=ఊర్ధ్వ భాగము నాశ్రయించునది.)

తాత్పర్యము: రుద్రుఁడు యుద్ధకాలమున ఊర్ధ్వ భాగమునకు పోవునంతటి పెద్ద ధ్వని చేయువాఁడు. శత్రువులను రోదింపఁజేయువాఁడు. అటువంటి రుద్రునకు నమస్కారము. పాదచారులైన యోధులను పాలించునట్టి రుద్రునకు నమస్కారము. ఇది ద్వాదశ యజుస్సు.

13. అర్థము: కృత్స్నవీతాయ=చుట్టఁబడిన సైన్యము కలవాఁడును, ధావతే=పారిపోవు శత్రుసైన్యములను వెన్నంటి పరుగిడువాఁడునగు రుద్రునికొఱకు, నమః, అస్తు. సత్వనామ్=సాత్త్వికులైన శరణాగతులకు, పతయే=పాలకుఁడగు రుద్రునికొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: రుద్రుఁడు సైన్యముతో కూడియుండువాఁడు. పారిపోవుచున్న శత్రు సైన్యములను వెన్నంటి పోవువాఁడు. అట్టి రుద్రునకు నమస్కారము. శరణాగతులైన సాత్త్వికులను పాలించునట్టి రుద్రునకు నమస్కారము. ఈ పదుమూఁడు యజుస్సులలో 'నమ' శబ్దాదికములైన వాక్యములలో సాధారణముగ రెండేసి విశేషములతోను, 'నమ' శబ్దాంతములలో ఒక్కొక్క విశేషముతోను రుద్రుని వర్ణించుట గమనార్హము. ఇది త్రయోదశ యజుస్సు.

ద్వితీయానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే పఞ్చమప్రపాఠకే తృతీయోఽనువాకః ।

మూలము: [1]నమః సహమానాయ నివ్యాధిన ఆవ్యాధినీనాం పతయే నమో [2]నమః కకుభాయ నిషఙ్గిణే స్తేనానాం పతయే నమో [3]నమో నిషఙ్గిణ ఇషుధిమతే తస్కరాణాం పతయే నమో [4]నమో పఞ్చతే పరిపఞ్చతే స్తాయూనాం పతయే నమో [5]నమో నిచేరవే పరిచరాయారణ్యానాం పతయే నమో [6]నమః సృకావిభ్యో జిఘాగ్ంసద్భ్యో ముష్ణతాం పతయే నమో [7]నమోఽసిమద్భ్యో నక్తం చరద్భ్యః ప్రకృన్తానాం పతయే నమో [8]నమ ఉష్ణిషిణే గిరిచరాయ కులుఞ్చానాం పతయే నమో [9]నమః (౧)ఇషుమద్భ్యో ధన్వావిభ్యశ్చ వో నమో [10]నమ ఆతన్వానేభ్యః ప్రతిదధానేభ్యశ్చ వో నమో [11]నమ ఆయచ్ఛద్భ్యో విసృజద్భ్యశ్చ వో నమో [12]నమోఽస్యద్భ్యో విధ్యద్భ్యశ్చ వో నమో [13]నమ ఆసీనేభ్యః శయానేభ్యశ్చ వో నమో [14]నమః స్వపద్భ్యో జాగ్రద్భ్యశ్చ వో నమో [15]నమస్తిష్ఠద్భ్యో ధావద్భ్యశ్చ వో నమో [16]నమః సభాభ్యః సభాపతిభ్యశ్చ వో నమో [17]నమో అశ్వేభ్యో ఽశ్వపతిభ్యశ్చ వో నమః ॥ ౨ ॥

(కులుఞ్చానాం పతయే నమో నమోఽశ్వపతిభ్య స్త్రీణి చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే పఞ్చమప్రపాఠకే తృతీయోఽనువాకః ।

వేదార్థదీపిక

అవతారిక: ద్వితీయానువాకమునందు ఉభయతోనమస్కారములైన కొన్ని యజుస్సులు చెప్పఁబడినవి. ఈ తృతీయానువాకమునందు అటువంటి యజుస్సులే మఱికొన్ని చెప్పఁబడుచున్నవి. వీనిలో పండ్రెండు యజుస్సులు అస్పష్టార్థములు, అయిదు యజుస్సులు స్పష్టార్థములును కలవు.

1. అర్థము: సహమానాయ=శత్రువుల నభిభవించువాఁడును, నివ్యాధినే=విరోధులను మిక్కిలి బాధించువాఁడునగు రుద్రుని కొఱకు, నమఃనమస్కారము, అస్తు=అగుఁగాక. ఆవ్యాధినీనామ్=అంతటను బాధించునట్టి శూరులైన సేన లకు, పతయే=పాలకుఁడైన రుద్రునికొఱకు, నమఃనమస్కారము, అస్తు.

తాత్పర్యము: రుద్రుఁడు శత్రువులను పరిభవించువాఁడు. మఱియు విరోధులను బాధించువాఁడు. అట్టి రుద్రునకు నమస్కారము. అంతటను బాధించునట్టి శూర సేనలకు పాలకుఁడైన రుద్రునకు నమస్కారము. ఇది ప్రథమ యజుస్సు.

2. అర్థము: కకుభాయ=శిఖర సదృశుఁడును (ప్రధానభూతుఁడును), నిషఙ్గిణే=ఖడ్గహస్తుఁడునగు రుద్రునికొఱకు, నమఃనమస్కారము, అస్తు. స్తేనానామ్=గుప్తచోరులకు, పతయే=పాలకుఁడగు రుద్రుని కొఱకు, నమఃనమస్కారము, అస్తు.

తాత్పర్యము: రుద్రుఁడు శిఖరమువంటివాఁడు. అనఁగా ప్రధానభూతుఁడు. ఖడ్గహస్తుఁడు. అట్టి రుద్రునకు నమస్కారము గుప్తచోరులకు పాలకుఁడైన రుద్రునకు నమస్కారము. రుద్రుఁడు లీలచే నటునివలె ఆ యా వేషమును ధరించుచుండును. అతఁడు సర్వ జగత్స్వరూపుఁడు కనుక, ఎవరు ఎచ్చట ఏవిధముగ సంచరించుచుందురో, అచ్చట ఆవిధముగ రుద్రుఁడు వర్తించుచుండును. కావున రుద్రునకు సర్వ స్వరూపత్వము ననుసంధానము చేయుటకు మంత్రములచే ఇట్లు చెప్పఁబడుచుండెను.

రుద్రుఁడు స్తేనాదుల శరీరములందు జీవ రూపముతోను, ఈశ్వర రూపముతోను రెండు విధములుగ వర్తించుచుండును. అచ్చట జీవరూపము స్తేనాది శబ్దములకు వాచ్యార్థము. ఆ యర్థమే శాస్త్రములందు నిందించఁబడినది. ఇక ఈశ్వర రూపము ఏది కలదో, అది స్తేనాది శబ్దములచే లక్షణచే చెప్పఁబడుచున్నది. అనఁగా ఉపలక్షించఁబడుచున్నది. తదనుసంధానము పాపక్షయ హేతువుగా పరమ పురుషార్థమని లక్ష్యార్థ వివక్షచే మంత్రములందు లౌకిక శబ్దములు ప్రయుక్తము లైనవి. "శాఖాగ్రే చన్ద్రిః"-"శాఖాగ్రమున చంద్రుఁడు" అను వాక్యమునందువలె ఉపలక్షక వాచ్యార్థము ద్వారా లక్ష్యార్థము సామాన్యులు కూడ శీఘ్ర ముగ బాగుగ తెలిసికొనుటకు సాధ్య మగును. అందువలన లక్ష్యార్థమే వివక్ష చేయవలసియున్నను, సుఖ ముగ తెలిసికొనుటకై ముఖ్యార్థ వాచక శబ్దములు ప్రయోక్తవ్యములు.

3. అర్థము: నిషఙ్గిణే=ధనువునందు సంధించుటకై హస్తమునందు పట్టుకొనఁబడిన బాణము కలవాఁడును, ఇషుధిమతే=వీపున(పృష్ఠమున)బద్ధమైన అమ్ములపొది కలవాఁడునగు రుద్రునికొఱకు, నమఃనమస్కారము, అస్తు. తస్కరాణామ్=ప్రకట చోరులకు, పతయే=పాలకుఁడగు రుద్రునికొఱకు, నమఃనమస్కారము, అస్తు.

తాత్పర్యము: నిషంగము, ఇషుధి, అమ్ము ఈ ఉభయముతో కూడిన రుద్రునకు నమస్కారము. ప్రకట చోరులకు పాలకుఁడగు శివునకు నమస్కారము. ఇది తృతీయ యజుస్సు.

4. అర్థము: వఞ్చతే=వంచనము చేయువాఁడును, పరివఞ్చతే=పరివంచనము చేయువాఁడునగు రుద్రునికొఱకు, నమఃనమస్కారము, అస్తు. స్తాయూనామ్=స్తాయువు లనెడి చోరులకు, పతయే=పాలకుఁడైన రుద్రునికొఱకు, నమఃనమస్కారము, అస్తు.

తాత్పర్యము: తన యజమానునకు ఆప్తుఁడుగా ఉండి ఆ యజమానుని క్రయ విక్రయ వ్యవహారములందు ఏదియో ఒక సమయమున ఏదియేని కొంతద్రవ్యమును మఱుఁగుపఱచుట (దాఁచుట) వంచనము. సర్వ వ్యవహారము లందు ద్రవ్యమును దాఁచుట (అపహ్నవము చేయుట) పరివంచనము. ఆ ఉభయమును చేయునట్టి వంచక రూపుఁడైన రుద్రునకు నమస్కారము. గుప్తచోరులు రెండు విధములుగ ఉన్నారు. [1]దూర ప్రదేశము నుండి వచ్చి రాత్రియందు అజ్ఞాతులుగా ఉండి ఇంటి తలుపులు తెఱచి ద్రవ్యము నపహరించువారు స్తేను లనఁబడుదురు. [2]తమవారు (స్వకీయులు)గా ఉండి రాత్రి గాని, పగలు గాని ఇతరులకు తెలియకుండ

ద్రవ్యము నపహరించువారు స్తాయువు లనఁబడుదురు. అట్టి స్తాయువులకు పాలకుఁడైన రుద్రునకు నమస్కారము. శివుఁడు వంచకుఁడా! చోర పాలకుఁడా! అను సందేహమునకు రెండవ యజుస్సుయొక్క వ్యాఖ్యానమున సమాధానము వ్రాయఁబడినది. ఇది చతుర్థ యజుస్సు.

5. అర్థము: నిచేరవే=నిచేరు స్వరూపుఁడును, పరిచరాయ=పరిచర స్వరూపుఁడునైన రుద్రునికొఱకు, నమఃస్తు. అరణ్యానామ్=అరణ్యమునందు వర్తించు చోరులకు, పతయే=పాలకుఁడైన రుద్రునికొఱకు, నమఃస్తు.

తాత్పర్యము: తన యజమానుని గృహమునందు ఎప్పుడు అపహరించఁగలనా! అను బుద్ధితో నిరంతరము సంచరించు శీలము కలవాఁడు నిచేరు వనఁబడును. అంగడివీథులు మొదలగువానియందు అంతటను అపహరించునట్టి బుద్ధితో సంచరించువాఁడు పరిచరుఁడనబడును. తదుభయ స్వరూపుఁడైన రుద్రునకు నమస్కారము. బాటసారులను బాధించి వారి ద్రవ్యము నపహరించుటకై అరణ్యమున వర్తించువారు అరణ్యులని యర్థము. అట్టి అరణ్యులకు పాలకుఁడైన రుద్రునకు నమస్కారము. ఇది పంచమ యజుస్సు.

6. అర్థము: సృకావిభ్యఃవజ్రముచే స్వ శరీరమును రక్షించుకొనునట్టి సృకావుల స్వరూపుఁడును, జిఘాంసద్భ్యఃప్రాణులను చంప నిచ్ఛయించునట్టి చోరుల స్వరూపుఁడునగు రుద్రునికొఱకు, నమఃస్తు. ముష్ణతామ్=వ్యవసాయము చేయుచు తమ యజమానుని ధాన్యముల నపహరించునట్టి చోరులకు, పతయే=పాలకుఁడగు రుద్రునికొఱకు, నమఃస్తు. "ముష=స్తేయే" అను ధాతువునుండి ముష్టచ్ఛబ్దము పుట్టినది.

తాత్పర్యము: సృకావి జిఘాంసచ్ఛబ్దముల అర్థము అర్థమునందే వివరించఁబడినది. ముష్టచ్ఛబ్దార్థము కూడ వివరించఁబడినది. తాత్పర్యము స్పష్టము. సృక శబ్దము వజ్ర వాచకము. సృకేన స్వ శరీరమ్ అవన్తి=రక్షన్తీతి సృకావినఃఇది షష్ఠ యజుస్సు.

7. అర్థము: అసిమద్భ్యఃఖడ్గధారులైన చోరుల స్వరూపుఁడును, నక్తంచరద్భ్యఃనక్తంచరులైన చోరుల స్వరూపుఁడునగు రుద్రునికొఱకు, నమఃస్తు. ప్రకృన్తానామ్=ప్రకృంతు లనెడి చోరులకు, పతయే=పాలకుఁడగు రుద్రునికొఱకు, నమఃస్తు.

తాత్పర్యము: కొందఱు చోరులు నిరంతరము ఖడ్గధారులై యుందురు. వారు అసిమంతులు. మఱికొందఱు చోరులు రాత్రులందు వీథులలో తిరుగుచు వీథులలో పోవుచున్న ప్రాణులను బాధించుచుందురు. వారు నక్తంచరులనఁబడుదురు. తదుభయ స్వరూపుఁడైన రుద్రునకు నమస్కారము. ప్రాణులను చంపియే వారి వస్తువుల నపహరించు చోరులు ప్రకృంతు లనఁబడుదురు. అట్టి ప్రకృంతులకు పాలకుఁడైన రుద్రునకు నమస్కారము. ఇది సప్తమ యజుస్సు.

8. అర్థము: ఉష్ణిషిణే=ఉష్ణిషి యైన చోర స్వరూపుఁడును, గిరిచరాయ=గిరిచరుఁడైన చోర స్వరూపుఁడునైన రుద్రునికొఱకు, నమఃస్తు. కులుఞ్చానామ్=గృహ క్షేత్రాది రూప భూమి నపహరించు చోరులకు (కులుంచులకు), పతయే=పాలకుఁడైన రుద్రునికొఱకు, నమఃస్తు.

తాత్పర్యము: తలపాగను ధరించువాఁడు ఉష్ణిషి యని సామాన్యార్థము. గ్రామవాసియైన జనునివలె తలపాగను తలకు చుట్టుకొని గ్రామ ప్రజలలో ప్రవేశించి ఉంటున్న చోరుఁడని ఇచట ఉష్ణిషిన్ శబ్దమున కర్థము. కొండపైని కట్టెలను సంపాదించుకొనువారి వస్త్రాదికము నపహరించు చోరులు గిరిచరులు. తదుభయ స్వరూపుఁడైన రుద్రునకు నమస్కారము. కులుంచు లనెడి చోరులకు పాలకుఁడైన రుద్రునకు నమస్కారము. ఇది అష్టమ యజుస్సు.

9. అర్థము: హే రుద్రాః!=ఓ రుద్రులారా!, ఇషుమద్భ్యః=భయపెట్టుటకై హస్తమునందు బాణమును ధరించినవారి స్వరూపులును, ధన్వావిభ్యః=భయపెట్టుటకై హస్తమునందు ధనువును ధరించినవారి స్వరూపులునైన, వః=మీకొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: ఓ రుద్రులారా! ఇషుమంతులు ధన్వావులునగు చోరుల స్వరూపులైన మీకు నమస్కారము. (ఇచట 'ఇషుమద్భ్య' 'ధన్వావిభ్యః' అను రెండు విశేషణములచేత రెండు వాక్యములుగా సూచించుటకై 'నమ' శబ్దము ద్విరుక్త మైనది. ఆ విశేషణముల అర్థము అర్థమునందు వివరించబడినది.) ఇది నవమ యజుస్సు.

10. అర్థము: హే రుద్రాః!=ఓ రుద్రులారా!, ఆతన్వానేభ్యః=ధనువునందు అల్లెత్రాటిని ఎక్కువెట్టునట్టివారి స్వరూపులును, ప్రతిదధానేభ్యః=ధనువునందు బాణమును పంధించువారి స్వరూపులునగు, వః=మీకొఱకు, నమః=నమస్కారము, అస్తు=అగుఁగాక.

తాత్పర్యము: ఓ రుద్రులారా! ఆతన్వాన స్వరూపులు, ప్రతిదధాన స్వరూపులునగు మీకు నమస్కారము. నమశ్శబ్ద ద్విరుక్తి పూర్వమువలెనే జ్ఞేయము. ఇది దశమ యజుస్సు.

11. అర్థము: ఆయచ్ఛద్భ్యః=ధనువునందు ఎక్కు పెట్టిన అల్లెత్రాటిని ఆకర్షించునట్టివారి స్వరూపులును, విసృజద్భ్యః=ధనువునందు సంధించిన బాణమును విడుచునట్టివారి స్వరూపులునగు, వః=మీకొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: ఓ రుద్రులారా! జ్యాకర్షణము చేయువారి స్వరూపులును, బాణ మోచనము చేయువారి స్వరూపులునగు మీకు నమస్కారము. ఇది ఏకాదశ యజుస్సు.

12. అర్థము: హే రుద్రాః!=ఓ రుద్రులారా!, అస్యద్భ్యశ్చ=విడువఁబడిన బాణమును లక్ష్యమువఱకు పోవునట్లు చేయువారి స్వరూపులును, విధ్యద్భ్యశ్చ=లక్ష్య సమీపమునకు పోయిన బాణము లక్ష్యమునందు ప్రవేశించునట్లుగా (లక్ష్యమును వధించునట్లుగా)చేయువారి స్వరూపులునగు, వః=మీకొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: స్పష్టము. ఇది ద్వాదశ యజుస్సు.

13. అర్థము: హే రుద్రాః!=ఓ రుద్రులారా!, ఆసీనేభ్యః=కూర్చున్నవారి స్వరూపులును, శయానేభ్యశ్చ=శయనించుచున్నవారి స్వరూపులునగు, వః=మీకొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: స్పష్టము. ఇది త్రయోదశ యజుస్సు.

14. అర్థము: హే రుద్రాః, స్వపద్భ్యః=నిద్రించుచున్నవారి స్వరూపులును, జాగ్రద్భ్యశ్చ=నిద్రనుండి మేలుకొనువారి స్వరూపులునగు, వః=మీకొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: స్పష్టము. ఇది చతుర్థశ యజుస్సు.

15. అర్థము: హే రుద్రాః!, తిష్ఠద్భ్యః=కదలక ఉండువారి స్వరూపులును, ధావద్భ్యశ్చ=పరుగెత్తువారి స్వరూపులునగు, వః=మీకొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: స్పష్టము. ఇది పంచదశ యజుస్సు.

16. అర్థము: హే రుద్రాః, సభాభ్యశ్చ=సభా స్వరూపులును, సభాపతిభ్యశ్చ=సభాపతి స్వరూపులునగు, వః=మీకొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: స్పష్టము. ఇది షోడశ యజుస్సు.

17. అర్థము: హే రుద్రాః, అశ్వేభ్యః=అశ్వముల స్వరూపులును, అశ్వపతిభ్యశ్చ=అశ్వ పాలకుల స్వరూపులునగు, వః=మీకొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: స్పష్టము. ఇది సప్తదశ యజుస్సు.

తృతీయానువాకము సమాప్తము

అథ చతుర్థకాణ్డే పఞ్చమప్రపాఠకే చతుర్థో ఽనువాకః।

మూలము: [1]నమ ఆవ్యాధినీభ్యో వివిధ్యన్తీభ్యశ్చ వో నమో [2]నమ ఉగణాభ్య స్తృగ్ంహతీభ్యశ్చ వో
నమో [3]నమో గృత్సేభ్యో గృత్సపతిభ్యశ్చ వో నమో [4]నమో వ్రాతేభ్యో వ్రాతపతిభ్యశ్చ వో
నమో [5]నమో గణేభ్యో గణపతిభ్యశ్చ వో నమో [6]నమో విరూపేభ్యో విశ్వరూపేభ్యశ్చ వో
నమో [7]నమో మహద్భ్యః క్షుల్లకేభ్యశ్చ వో నమో [8]నమో రథిభ్యో రథేభ్యశ్చ వో నమో
[9]నమో రథేభ్యః (ఽ)రథపతిభ్యశ్చ వో నమో [10]నమః సేనాభ్యః సేనానిభ్యశ్చ వో నమో
[11]నమః క్షత్తృభ్యః సంగ్రహీతృభ్యశ్చ వో నమో [12]నమ స్తక్షభ్యో రథకారేభ్యశ్చ వో నమో
[13]నమః కులాలేభ్యః కర్మారేభ్యశ్చ వో నమో [14]నమః పుఞ్జిష్టేభ్యో నిషాదేభ్యశ్చ వో నమో
[15]నమ ఇషుకృద్భ్యో ధన్వకృద్భ్యశ్చ వో నమో [16]నమో మృగయుభ్యః శ్వనిభ్యశ్చ వో
నమో [17]నమః శ్వభ్యః శ్వపతిభ్యశ్చ వో నమః ॥ ౧ ॥ (రథేభ్యః శ్వపతిభ్యశ్చ ద్వే చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే చతుర్థప్రపాఠకే చతుర్థో ఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: తృతీయానువాకమునందు ఉభయతో నమస్కారములైన కొన్ని యజుస్సులు చెప్పఁబడినవి. ఆ యజుస్సులకంటె భిన్నములైన మఱికొన్ని ఉభయతో నమస్కారములైన యజుస్సులు ఈ చతుర్థానువాకమునందు చెప్పఁబడుచున్నవి. ద్వితీయానువాకమునందు లీలార్థ దేవతామూర్తి ప్రధానముగ స్తుతి చేయఁబడినది. తృతీయానువాకమునందు చోరమూర్తి ప్రధానముగ స్తుతి చేయఁబడినది. ఈ చతుర్థానువాకమునందు నానాజాతిమూర్తి ప్రధానముగ స్తుతి చేయఁబడుచున్నది.

1. అర్థము: హే రుద్రాః!-ఓ రుద్రులారా!, ఆవ్యాధినీభ్యః-అంతటను బాధించుటకు సమర్థులైన స్త్రీ మూర్తి స్వరూపులును, వివిధ్యన్తీభ్యశ్చ-విశేషముగ బాధించుటకు సమర్థులైన స్త్రీమూర్తి స్వరూపులునగు, వః-మీకొఱకు, నమః-నమస్కారము, అస్తు-అగుఁగాక.

తాత్పర్యము: స్పష్టము. (ఆ=సమన్తాత్ వేద్ధుం శక్తాః స్త్రీమూర్తయః ఆవ్యాధిన్యః. విశేషేణ వేద్ధుం శక్తాః వివిధ్యన్త్యాః. తాభ్యః నమః.) ఇది ప్రథమ యజుస్సు.

2. అర్థము: హే రుద్రాః, ఉగణాభ్యః=ఉత్కృష్ట గణరూప సప్తమాతృకాది స్త్రీమూర్తి స్వరూపులును, దృగ్ంహతీభ్యః=హింసించుటకు సమర్థురాండైన దురాద్యుగ్ర దేవతా స్వరూపులునగు, వః=మీకొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: రుద్రులు ఉత్కృష్ట గణరూప సప్తమాతృకాది స్త్రీమూర్తి స్వరూపులు, హింసించుటకు సమర్థురాండైన దుర్గాద్యుగ్ర దేవతా స్వరూపులు కూడ. అట్టి రుద్రులకు నమస్కారము. ఇది ద్వితీయ యజుస్సు.

3. అర్థము: హే రుద్రాః, గృత్సేభ్యః=విషయ లంపటుల స్వరూపులును, గృత్సపతిభ్యశ్చ=విషయ లంపటులకు పాలకులునగు, వః=మీకొఱకు, నమః, అస్తు. (లంపటులు=అత్యాసక్తి కలవారు.)

తాత్పర్యము: రుద్రులు విషయ లంపటుల స్వరూపులు, వారికి పాలకులు కూడ. అట్టి రుద్రులకు నమస్కారము. ఇది తృతీయ యజుస్సు.

4. అర్థము: హే రుద్రాః, వ్రాతేభ్యః=నానాజాతీయ సంఘ స్వరూపులును, వ్రాతపతిభ్యశ్చ=నానాజాతీయ సంఘములకు పాలకులునగు, వః=మీకొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: రుద్రులు నానాజాతీయ సంఘ స్వరూపులు, నానాజాతీయ సంఘములకు పాలకులు కూడ. అట్టి రుద్రులకు నమస్కారము. ఇది చతుర్థ యజుస్సు.

5. అర్థము: హే రుద్రాః, గణేభ్యః=దేవున కనుచరులైన భూతవిశేష స్వరూపులును, గణపతిభ్యశ్చ=ఆ భూతవిశేషములకు పాలకులునగు, వః=మీకొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: రుద్రులు దేవున కనుచరులైన భూతవిశేష స్వరూపులు, ఆ భూతవిశేషములకు పాలకులు కూడ. అట్టి రుద్రులకు నమస్కారము. ఇది పంచమ యజుస్సు.

6. అర్థము: హే రుద్రాః, విరూపేభ్యః=వికృతరూపులైన నగ్న ముండాది స్వరూపులును, విశ్వరూపేభ్యశ్చ=తురంగ గజ వక్త్రాది నానావిధ రూప ధారుల స్వరూపులునగు, వః=మీకొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: రుద్రులు వికృత రూపుల స్వరూపులు, విశ్వరూప ధారుల స్వరూపులు కూడ. అట్టి రుద్రులకు నమస్కారము. (నగ్నుఁడు=దిసమొలవాఁడు. ముండుఁడు=బోడితలవాఁడు. లేదా–అంగవికలుఁడు.) ఇది షష్ఠ యజుస్సు.

7. అర్థము: హే రుద్రాః, మహద్భ్యః=అణిమాద్యైశ్వర్యోపేతుల స్వరూపులును, క్షుల్లకేభ్యశ్చ=ఐశ్వర్య రహితుల స్వరూపులునగు, వః=మీకొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: రుద్రులు అణిమాద్యైశ్వర్యవంతుల స్వరూపులు, ఐశ్వర్య రహితుల స్వరూపులు కూడ. అట్టి రుద్రులకు నమస్కారము. ఇది సప్తమ యజుస్సు.

8. అర్థము: హే రుద్రాః, రథిభ్యః=రథము నధిరోహించినవారి స్వరూపులును, అరథేభ్యశ్చ=రథ రహితుల స్వరూపులునగు, వః=మీకొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: రుద్రులు రథము నెక్కినవారి స్వరూపులు, రథము లేనివారి స్వరూపులు కూడ. అట్టి రుద్రులకు నమస్కారము. ఇది అష్టమ యజుస్సు.

9. అర్థము: హే రుద్రాః, రథేభ్యః=రథ స్వరూపులును, రథపతిభ్యశ్చ=రథ పాలకుల స్వరూపులునైన, వః=మీకొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: రుద్రులు రథస్వరూపులు, రథపాలక స్వరూపులు కూడ. అట్టి రుద్రులకు నమస్కారము. ఇది నవమ యజుస్సు.

10. అర్థము: హే రుద్రాః, సేనాభ్యః=సేనా స్వరూపులును, సేనానిభ్యశ్చ=సేనా నాయక స్వరూపులునగు, వః=మీ కొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: రుద్రులు సేనా స్వరూపులు, సేనా నాయక స్వరూపులు కూడ. అట్టి రుద్రులకు నమస్కారము. ఇది దశమ యజుస్సు.

11. అర్థము: హే రుద్రాః, క్షత్తృభ్యః=ద్వారపాలకుల స్వరూపులును, సంగ్రహీతృభ్యశ్చ=సంగ్రహీతృ స్వరూపులునగు, వః=మీకొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: రుద్రులు ద్వారపాలకుల స్వరూపులు, సంగ్రహీతృ స్వరూపులు కూడ. అట్టి రుద్రులకు నమస్కారము. ఇది యేకాదశ యజుస్సు.

12. అర్థము: హే రుద్రాః, తక్షభ్యః=వడ్లవారి స్వరూపులును, రథకారేభ్యశ్చ=రథము(తేరు)చేయువారి స్వరూపులునగు, వః=మీకొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: రుద్రులు వడ్లవారి స్వరూపులు, రథకారుల స్వరూపులు కూడ. అట్టి రుద్రులకు నమస్కారము. ఇది ద్వాదశ యజుస్సు. (వడ్లవాఁడు=వడ్రంగి.)

13. అర్థము: హే రుద్రాః, కులాలేభ్యః=కుమ్మరవారి స్వరూపులును, కర్మారేభ్యశ్చ=కమ్మరవారి స్వరూపులునగు, వః=మీకొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: స్పష్టము. (కమ్మరవాఁడు=ఇనుము పని చేయువాఁడు. కుమ్మరవాఁడు=కుండలు చేయువాఁడు.) ఇది త్రయోదశ యజుస్సు.

14. అర్థము: హే రుద్రాః, పుఞ్జిష్టేభ్యః=పక్షుల గుంపులను చంపువారి స్వరూపులును, నిషాదేభ్యః=మత్స్యములను చంపు వారి స్వరూపులునగు, వః=మీకొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: స్పష్టము. (పక్షిపుఞ్జానాం ఘాతకాః పుఞ్జిష్టాః. మత్స్యఘాతినో నిషాదాః ఇతి విద్యారణ్యమ్.) ఇది చతుర్దశ యజుస్సు.

15. అర్థము: హే రుద్రాః, ఇషుకృద్భ్యః=బాణములు చేయువారి స్వరూపులును, ధన్వకృద్భ్యశ్చ=ధనువులను చేయు వారి స్వరూపులునగు, వః=మీకొఱకు, నమః, అస్తు.

తాత్పర్యము: రుద్రులు బాణకారుల స్వరూపులు, ధనుఃకారుల స్వరూపులు కూడ. అట్టి రుద్రులకు నమస్కారము. ఇది పంచదశ యజుస్సు.

16. అర్థము: హే రుద్రాః!, మృగయుభ్యఃవేఁటకొండ్ర స్వరూపులును, శ్వనిభ్యశ్చ=శ్వని స్వరూపులునగు, వఃమీ కొఱకు, నమఃస్తు.

తాత్పర్యము: రుద్రులు వేఁటకొండ్ర స్వరూపులు, శునకములను త్రాళ్ళతో కట్టి ఆ త్రాళ్లను పట్టుకొనువారి స్వరూపులు కూడ. అట్టి రుద్రులకు నమస్కారము. ఇది షోడశ యజుస్సు. (శునాం గలేషు బద్ధానాం పాశానాం ధారకాఃశ్వనయఃఇతి విద్యారణ్యమ్.)

17. అర్థము: హే రుద్రాఃశ్వభ్యఃశునక స్వరూపులును, శ్వపతిభ్యశ్చ=శునక పాలక శ్వరూపులునగు, వఃమీకొఱకు, నమఃస్తు.

తాత్పర్యము: స్పష్టము. ఇది సప్తదశ యజుస్సు.

చతుర్థానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే పఞ్చమప్రపాఠకే పఞ్చమోఽనువాకః।

మూలము: [1]నమో భవాయ చ రుద్రాయ చ నమఃశర్వాయ చ పశుపతయే చ నమో నీలగ్రీవాయ చ శితికణ్ఠాయ చ నమఃకపర్దినే చ వ్యుప్తకేశాయ చ నమఃసహస్రాక్షాయ చ శతధన్వనే చ నమో గిరిశాయ చ శిపివిష్టాయ చ నమో మీఢుష్టమాయ చేషుమతే చ నమో హ్రస్వాయ చ వామనాయ చ నమో బృహతే చ వర్షీయసే చ నమో వృద్ధాయ చ సంవృధ్వనే చ (౧)నమో అగ్రియాయ చ ప్రథమాయ చ నమ ఆశవే చాజిరాయ చ నమఃశీఘ్రియాయ చ శీభ్యాయ చ నమ ఊర్మ్యాయ చావస్వన్యాయ చ నమఃస్రోతస్యాయ చ ద్వీప్యాయ చ ॥౧॥

(సంవృధ్వనే చ పఞ్చవిగ్ంశతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయసంహితాయాం చతుర్థకాణ్డే పఞ్చమప్రపాఠకే పఞ్చమోఽనువాకః। ॥౬॥

వేదార్థదీపిక

అవతారిక: చతుర్థానువాకమునందు ఉభయతో నమస్కార రూపములైన యజుస్సులు సమాప్తి చేయఁబడినవి. ఈ పంచమానువాకము మొదలుకొని నవమానువాకాంతము వఱకుఁగల అనువాకములందు నమస్కారోపక్రమ రూపములైన యజుస్సులు ఆమ్నాతములైనవి. ఈ పంచమానువాకమునందు ప్రథమ యజుస్సు నారంభించి పంచదశ (పదునైదు) యజుస్సులు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: [1]భవాయ చ=ప్రాణుల యుత్పత్తికి హేతువైన రుద్రునికొఱకును, నమఃనమస్కారము, అస్తు=అగుఁగాక. భవన్తి ప్రాణినోఽస్మాదితి భవఃరుద్రాయ చ=రోదన హేతువైన దుఃఖమును పోఁగొట్టునట్టి రుద్రునికొఱకును, నమఃఅస్తు. రుత్=రోదన హేతుభూతం దుఃఖం ద్రావయతీతి రుద్రఃఇది ప్రథమ యజుస్సు. [2]శర్వాయ చ=పాపమును నశింపఁజేయునట్టి రుద్రునికొఱకును, నమఃఅస్తు. పశుపతయే చ=పశు సమూహములైన అజ్ఞానులను పాలించునట్టి శివునికొఱకును, నమఃఅస్తు. ఇది ద్వితీయ యజుస్సు. [3]నీలగ్రీవాయ చ=నీలవర్ణమైన కంఠైకదేశము గల యీశ్వరునికొఱకును, శితికణ్ఠాయ చ=తెల్లనైన అవశిష్ట కంఠ ప్రదేశము గల రుద్రునికొఱకును, నమఃఅస్తు. కాలకూట ధారణేన నీలవర్ణఃగ్రీవైకదేశఃయస్యాసౌ నీలగ్రీవఃశితిఃశ్వేతవర్ణఃఅవశిష్టఃకణ్ఠప్రదేశఃయస్యాసౌ శితికణ్ఠఃఇది తృతీయ యజుస్సు. [4]కపర్దినే చ=జటా

జూటము గల రుద్రునికొఱకును, వ్యు ప్తకేశాయ చ=ముండిత కేశుఁడైన ఈశ్వరునికొఱకును, నమః, అస్తు. కపర్దః=జటాజూటః యస్యాస్తి కపర్దీ. పాశుపతాది వేషమున కపర్ది యనియు, యత్యాది వేషమున ముండిత కేశుఁడు అనియు గ్రహించవలెను. ఇది చతుర్థ యజుస్సు. [5]సహస్రాక్షాయ చ=వేయి కన్నులు గల రుద్రుని కొఱకును, శతధన్వినే చ=శత సంఖ్యాక ధనువులు కలిగిన రుద్రునికొఱకును, నమః, అస్తు. ఇంద్ర వేషమున సహస్రాక్షుఁ డనియు, సహస్ర భుజావతారిగా శతధన్వి యనియు గ్రహించవలెను. ఇది పంచమ యజుస్సు.

[6]గిరిశాయ చ=కైలాసమునందు ఉంటున్న ఈశ్వరునికొఱకును, శిపివిష్టాయ చ=విష్ణుమూర్తి ధారియైన శివునికొఱకును, నమః, అస్తు. గిరౌ=కైలాసే శేతే=తిష్ఠతీతి గిరిశః=ఈశ్వరః. "విష్ణుః శిపివిష్టః" అను శ్రుతి శిపివిష్ట శబ్దమును 'విష్ణు' వాచకముగా చెప్పుచున్నది. "పశవః శిపిః" అని మహేశ్వరమునందు శిపి శబ్దము పశువాచకముగా నుండుటవలన శిపిషు=పశుషు, విష్టః=వ్యాప్తః సేవితః అను సమాసార్థమువలన శిపివిష్ట శబ్దము ఈశ్వర వాచకముగా స్పష్ట మగుచున్నది. "శిపివిష్టాస్తు దుశ్చర్మ ఖల్వాట హరి శంకరాః" అని నానార్థ సంగ్రహము శిపివిష్ట శబ్దమునకు హరి శంకరు లర్థమని చెప్పుచున్నది. ఇది షష్ఠ యజుస్సు.

[7]మీఢుష్టమాయ చ=మేఘరూపమున అత్యంతము వర్షించునట్టి శివునికొఱకును, ఇషుమతే చ=బాణ ధారకుఁడైన శివునికొఱకును, నమః, అస్తు. ఇది సప్తమ యజుస్సు. [8]హ్రస్వాయ చ=శరీరమునందలి అల్పప్రమాణత్వముచే హ్రస్వ రూపుఁడైన శివునికొఱకును, వామనాయ చ=అంగుళ్యాద్యవయవ సంకోచ ముచే వామనుఁడునైన ఈశ్వరునికొఱకును, నమః, అస్తు. ఇది అష్టమ యజుస్సు. [9]బృహతే చ=ఆకారముచే బ్రౌఢుఁడైన శివునికొఱకును, వర్షీయసే చ=గుణములచే సమృద్ధుఁడైన రుద్రునికొఱకును, నమః, అస్తు. ఇది నవమ యజుస్సు. [10]వృద్ధాయ చ=వయస్సుచే అధికుఁడైన శివునికొఱకును, సంవృధ్వనే చ=బాగుగ స్తుతులచే వృద్ధి నొందించఁబడిన శివునికొఱకును, నమః, అస్తు. ఇది దశమ యజుస్సు.

[11]అగ్రియాయ చ=జగదుత్పత్తికి పూర్వమే ఉండుటచే అగ్రియుఁడైన శివునికొఱకును, ప్రథమాయ చ=సభయందు ముఖ్యుఁడైన ఈశ్వరునికొఱకును, నమః, అస్తు. ఇది ఏకాదశ యజుస్సు. [12]ఆశవే చ=వ్యాపించునట్టి ఈశ్వరునికొఱకును, అజిరాయ చ=గమన కుశలుఁడైన శివునికొఱకును, నమః, అస్తు. ఇది ద్వాదశ యజుస్సు. [13]శీఘ్రియాయ చ=శీఘ్రగామియైన శివునికొఱకును, శీభ్యాయ చ=ఉదక ప్రవాహము నందు ఉండువాఁడగు రుద్రునికొఱకును, నమః, అస్తు. 'శీభ' శబ్దము ఉదక ప్రవాహ వాచకము. శీభే అవస్థితః శీభ్యః. ఇది త్రయోదశ యజుస్సు. [14]ఊర్మ్యాయ చ=ఊర్మి(అల)యందు ఉన్నటువంటి ఈశ్వరునికొఱకును, అవస్వన్యాయ చ=ధ్వనిరహిత స్థిరజలమునందు ఉన్నటువంటి ఈశ్వరునికొఱకును, నమః, అస్తు. ఊర్మౌ=తరఙ్గే స్థితః ఊర్మ్యః. అవస్వనే=ధ్వనిరహితే స్థిరజలే అవస్థితః అనస్వన్యః. ఇది చతుర్దశ యజుస్సు. [15]స్రోతస్యాయ చ=ప్రవాహమునందు ఉన్నటువంటి ఈశ్వరునికొఱకును, ద్వీప్యాయ చ=జల మధ్యమందలి భూమియందు ఉన్నవాఁడగు శివునికొఱకును, నమః, అస్తు. స్రోతసి=ప్రవాహే స్థితః స్రోతస్యః. ద్వీపే=వారి మధ్యవర్తి భూమౌ స్థితః ద్వీప్యః. ఇది పంచదశ యజుస్సు. ఇచట ఒక్కొక్క యజుస్సునందుఁగల చతుర్థ్యంతములైన పదములతో 'నమ' శబ్దమును ప్రత్యేకముగ అన్వయించుటకై సముచ్చయార్థ చకారములు అమ్నాతము లైనవి.

పంచమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే పఞ్చమప్రపాఠకే షష్ఠోఽనువాకః।

మూలము: [1]నమో జ్యేష్ఠాయ చ కనిష్ఠాయ చ నమః పూర్వజాయ చాపరజాయ చ నమో మధ్యమాయ చాపగల్భాయ చ నమో జఘన్యాయ చ బుధ్నియాయ చ నమః సోభ్యాయ చ ప్రతిసర్యాయ చ నమో యామ్యాయ చ క్షేమ్యాయ చ నమ ఉర్వర్యాయ చ ఖల్యాయ చ నమః శ్లోక్యాయ చావసాన్యాయ చ నమో వన్యాయ చ కక్ష్యాయ చ నమః శ్రవాయ చ ప్రతిశ్రవాయ చ (౧)నమ ఆశుషేణాయ చాఽఽశురథాయ చ నమః శూరాయ చావభిన్దతే చ నమో వర్మిణే చ వరూథినే చ నమో బిల్మినే చ కవచినే చ నమః శ్రుతాయ చ శ్రుతసేనాయ చ ॥ ౭ ॥

(ప్రతిశ్రవాయ చ పఞ్చవిగ్ంశతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే పఞ్చమప్రపాఠకే షష్ఠోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: పంచమానువాకమునందు అన్యతో నమస్కార రూపములైన కొన్ని యజుస్సులు ఆమ్నాతము లైనవి. మఱికొన్ని ఇటువంటి యజుస్సులే ఈ షష్ఠానువాకమునందు చెప్పఁబడుచున్నవి. ఇందు పదునైదు యజుస్సులు కలవు.

1. అర్థము: [1]జ్యేష్ఠాయ చ=విద్యైశ్వర్యాదులచే అధికుఁడైనవాని స్వరూపుఁడగు శివునికొఱకును, కనిష్ఠాయ చ=విద్యైశ్వర్యాదులు లేనివాని స్వరూపుఁడగు శివునికొఱకును, నమః అస్తు=నమస్కార మగుఁగాక. ఇది ప్రథమ యజుస్సు. [2]పూర్వజాయ చ=సృష్ట్యాది(జగదాది)యందు హిరణ్యగర్భ రూపుఁడుగా పుట్టిన శివునికొఱకును, అపరజాయ చ=అపరమైన జగదవసాన కాలమునందు సంహరించుటకై కాలాగ్న్యాది రూపమున పుట్టిన శివునికొఱకును, నమః, అస్తు. ఇది ద్వితీయ యజుస్సు. [3]మధ్యమాయ చ=ఆద్యంతముల మధ్యకాలమునందు దేవ తిర్యగాది రూపమున పుట్టిన శివునికొఱకును. అపగల్భాయ చ=ప్రకర్షముగా ఏర్పడని ఇంద్రియములు గల బాలుని స్వరూపుఁడైన శివునికొఱకును, నమః, అస్తు. ఇది తృతీయ యజుస్సు. [4]జఘన్యాయ చ=గవాదుల జఘన భాగమునందు (పశ్చాద్భాగమునందు) పశ్వాది రూపమున ఉంటున్నవాఁడగు శివునికొఱకును, బుధ్నియాయ చ=వృక్షాదుల మూలమొలందు శాఖాది రూపమున పుట్టిన శివునికొఱకును, నమః, అస్తు. ఇది చతుర్థ యజుస్సు. [5]సోభ్యాయ చ=పుణ్యపాపములతో కూడిన మనుష్య లోకమునందు పుట్టినవాని స్వరూపుఁడును, ప్రతిసర్యాయ

చ=వివాహాదులలో హ స్తమునందు ధరించఁబడు రక్షాబంధమును గూర్చి అర్థుఁడైన శివునికొఱకును, నమః, అస్తు. ఉభాభ్యాం పుణ్యపాపాభ్యాం సహ వ ర్తత ఇతి సోభః=మనుష్యలోకః. తత్ర భవః సౌభ్యః. కనుకనే "పుణ్యేన పుణ్యం లోకం జయతి పాపేన పాప ముభాభ్యామేవ మనుష్యలోకమ్" ='పుణ్యముచే పుణ్యలోక మును, పాపముచే పాపలోకమును, ఆ రెండింటిచే మనుష్యలోకమును పొందునని ఆథర్వణికులు చెప్పు చున్నారు. ప్రతిసరః=వివాహాదౌ హ స్తే ధార్యమాణః హస్తావబన్ధః. తమ్ అర్హతీతి ప్రతిసర్యః. ఇది పంచమ యజుస్సు.

[6]యామ్యాయ చ=యమలోకమునందు పాపి శిక్షక రూపమున పుట్టిన శివునికొఱకును, క్షేమ్యాయ చ= మోక్షమును గూర్చి అర్థుఁడైన వానిరూపుఁడగు శివునికొఱకును, నమః, అస్తు. యమలోకే పాపి శిక్షక రూపేణోత్పన్నః యామ్యః. క్షేమః=మోక్షః. తమర్హతీతి క్షేమ్యః. ఇది షష్ఠ యజుస్సు. [7]ఊర్వర్యాయ చ= సర్వ సస్యాధ్యయైన భూమిని గూర్చి ధాన్యవిశేష రూపమున అర్థుఁడైన శివునికొఱకును, ఖల్యాయ చ= ధాన్య వివేచన ప్రదేశము(కళ్లము)ను గూర్చి అర్థుఁడైన వాఁడగు శివుని కొఱకును, నమః, అస్తు. ఇది సప్తమ యజుస్సు. [8]శ్లోక్యాయ చ=వైదిక మంత్ర ప్రతిపాద్యుఁడుగా వేద మంత్రములందు పుట్టినవాఁడగు శివునికొఱకును, అవసాన్యాయ చ=వేదాంత ప్రతిపాద్యుఁడుగా వేదాంతములందు పుట్టినవాఁడగు శివునికొఱ కును, నమః, అస్తు. శ్లోకాః=వైదిక మన్త్రాః. తత్ప్రతిపాద్యత్వేన తత్ర భవః శ్లోక్యః. అవసానమ్=వేదా న్తాః. తత్ప్రతిపాద్యత్వేన తత్ర భవః అవసాన్యః. ఇది అష్టమ యజుస్సు. [9]వన్యాయ చ=వృక్షాది రూపమున వనమునందు పుట్టినవాఁడగు శివునికొఱకును, కక్ష్యాయ చ=హృదయందు లతాది రూపమున పుట్టినవాఁడగు శివునికొఱకును, నమః, అస్తు. ఇది నవమ యజుస్సు. [10]శ్రవాయ చ=శబ్ద స్వరూపుఁడగు శివునికొఱకును, ప్రతిశ్రవాయ చ=ప్రతిధ్వని స్వరూపుఁడగు శివునికొఱకును, నమః, అస్తు. శ్రూయత ఇతి శ్రవః=శబ్దః. ప్రతి శ్రవః=ప్రతిధ్వనిః. ఇది దశమ యజుస్సు.

[11]ఆశుషేణాయ చ=శీఘ్రగామినియైన సేన కలవాని స్వరూపుఁడగు శివునికొఱకును, ఆశురథాయ చ= శీఘ్రగామియైన రథము కలవాని స్వరూపుఁడగు శివునికొఱకును, నమః, అస్తు. ఇది ఏకాదశ యజుస్సు. [12]శూరాయ చ=యుద్ధమునందు ధైర్యము కలవాని స్వరూపుఁడగు శివునికొఱకును, అవభిన్దతే చ=వైరులను సంహరించువాని స్వరూపుఁడగు శివునికొఱకును, నమః, అస్తు. ఇది ద్వాదశ యజుస్సు. [13]వర్మిణే చ=కంచుక ముతో కూడినవాని స్వరూపుఁడగు శివునికొఱకును, వరూథినే చ=గృహముతో కూడిన(ఉండిన)వాని స్వరూపుఁ డగు శివునికొఱకును, నమః, అస్తు. ఇది త్రయోదశ యజుస్సు. [14]బిల్మినే చ=యుద్ధమునందు బిలముతో కూడిన శిరోరక్షకము కలవాని స్వరూపుఁడగు శివునికొఱకును, కవచినే చ=శరీర రక్షకమైన కవచము కలవాని స్వరూపుఁడగు శివునికొఱకును, నమః, అస్తు. ఇది చతుర్దశ యజుస్సు. [15]శ్రుతాయ చ=వేదములందు ప్రసి ద్ధుఁడైన శివునికొఱకును, శ్రుతసేనాయ చ=వేదములందు ప్రసిద్ధమైన సేన కలవాఁడగు శివునికొఱకును, నమః, అస్తు. ఇది పంచదశ యజుస్సు. పంచమానువాకమునందువలెనే ఇచటఁ గూడ ఒక్కొక్క యజుస్సునందుఁ గల చతుర్థ్యంత పదములతో 'నమ' శబ్దమును ప్రత్యేకముగ అన్వయించుటకై సముచ్చయార్థ చకార ములు ప్రయుక్తము లైనవి.

షష్ఠానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే పఞ్చమప్రపాఠకే సప్తమోఽనువాకః।

మూలము: [1]నమో దున్దుభ్యాయ చాఽఽహనన్యాయ చ నమో ధృష్ణవే చ ప్రమృశాయ చ నమో దూతాయ చ ప్రహితాయ చ నమో నిషఙ్గిణే చేషుధిమతే చ నమస్తీక్ష్ణేషవే చాఽఽయుధినే చ నమఃస్వాయుధాయ చ సుధన్వనే చ నమఃస్రుత్యాయ చ పథ్యాయ చ నమఃకాట్యాయ చ నీప్యాయ చ నమఃసూద్యాయ చ సరస్యాయ చ నమో నాద్యాయ చ వైశన్తాయ చ (౧) నమఃకూప్యాయ చావట్యాయ చ నమో వర్ష్యాయ చావర్ష్యాయ చ నమో మేఘ్యాయ చ విద్యుత్యాయ చ నమ ఈధ్రియాయ చాఽతప్యాయ చ నమో వాత్యాయ చ రేష్మియాయ చ నమో వాస్తవ్యాయ చ వాస్తుపాయ చ ॥ ౭ ॥ (వైశన్తాయ చ త్రిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే పఞ్చమప్రపాఠకే సప్తమోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: షష్ఠానువాకమునందు అన్యతో నమస్కారరూపములైన యజుస్సులు పదునైదు చెప్పఁబడినవి. ఆవిధముగనే ఈ సప్తమానువాకమునందు కూడ అన్యతో నమస్కారాత్మకములైన యజుస్సులు మఱికొన్ని చెప్పఁబడుచున్నవి. ఇందు షోడశ యజుస్సులు కలవు.

1. అర్థము: [1]దున్దుభ్యాయ చ=దుందుభి(భేరి)యందు పుట్టిన శబ్ద స్వరూపుఁడగు శివునికొఱకును, ఆహనన్యాయ చ=దుందుభిని కొట్టుటయందు సాధనమైన దండమునందు తాడన రూపమున పుట్టిన శివునికొఱకును, నమఃఅస్తు. దున్దుభౌ=భేర్యాం భవఃశబ్దఃదున్దుభ్యఃఆహన్యతే=తాడ్యతే అనేనేతి ఆహననమ్=దున్దుభ్యాఘాతార్థోదణ్డఃతత్ర తాడన రూపేణ ఉత్పన్నఃఆహనన్యఃఇది ప్రథమ యజుస్సు. [2]ధృష్టవే చ=యుద్ధమునందు పారిపోనివాని స్వరూపుఁడగు శివునికొఱకును, ప్రమృశాయ చ=వరసైన్య వృత్తాంత పరామర్శకుని స్వరూపుఁడగు శివునికొఱకును, నమఃఅస్తు. ఇది ద్వితీయ యజుస్సు. [3]దూతాయ చ=వరసైన్య వృత్తాంతమును తెలియవఱచుటయందు నేర్పరియైనవాని స్వరూపుఁడైన శివునికొఱకును, ప్రహితాయ చ=యజమానునిచే పంపఁబడిన పురుషుని స్వరూపుఁడగు ఈశ్వరునికొఱకును, నమఃఅస్తు. ఇది తృతీయ యజుస్సు. [4]నిషఙ్గిణే చ=ఖడ్గయుక్తుని స్వరూపుఁడగు శివునికొఱకును, ఇషుధిమతే చ=అమ్ములపొదిని కలిగియుండిన

వాని స్వరూపుఁడగు శివునికొఱకును, నమః, అస్తు. ఇది చతుర్థ యజుస్సు. [5]తీక్ష్ణేషవే చ–తీక్ష్ణములైన బాణములను ధరించినవాని స్వరూపుఁడగు ఈశునికొఱకును, ఆయుధినే చ–బహు సంఖ్యాకములైన ఆయుధములు కలవాని స్వరూపుఁడగు శివునికొఱకును, నమః. అస్తు. ఇది పంచమ యజుస్సు.

[6]స్వాయుధాయ చ–శోభనమైన త్రిశూల మనెడి ఆయుధము కల త్రిశూలికొఱకును, సుధన్వనే చ–శోభనమైన పినాక మనెడి ధనువు కల పినాకికొఱకును, నమః, అస్తు. ఇది షష్ఠ యజుస్సు. [7]స్రుత్యాయ చ–పాద సంచార మాత్ర యోగ్యమైన క్షుద్రమార్గమునకు అర్హుఁడైనవాని స్వరూపుఁడగు శివునికొఱకును, పథ్యాయ చ–రథాశ్వాది సంచార క్షమమైన ప్రౌఢమార్గమున కర్హుఁడైనవాని స్వరూపుఁడగు శివునికొఱకును, నమః, అస్తు. (ఈశ్వరుఁడు క్షుద్ర మార్గమున సంచరించువాని స్వరూపుఁడుగాను, ప్రౌఢ మార్గమున సంచరించువాని స్వరూపుఁడుగాను ఉండునని భావము.) ఇది సప్తమ యజుస్సు. [8]కాట్యాయ చ–కాలువయందు జలరూపమున ఉండునట్టి రుద్రునికొఱకును, నీప్యాయ చ–పర్వతాగ్రమునుండి అధోముఖముగ పడుచున్న జలము గల ప్రదేశమునందలి జల స్వరూపుఁడగు శివునికొఱకును, నమః, అస్తు. కుత్సితమ్ అటతి జల మత్రేతి కాటః–అల్పప్రవాహ యోగ్యః కుల్యాప్రదేశః. తత్ర జల రూపేణ భవః కాట్యః. యస్మిన్ప్రదేశే పర్వతాగ్రా జ్జలం న్యగ్భావేన పతతి స ప్రదేశః నీపః. తత్ర జల రూపేణ అవస్థితః నీప్యః. ఇది అష్టమ యజుస్సు. [9]సూద్యాయ చ–కర్దమ(బురద)ప్రదేశమునందు జల రూపమున ఉన్నటువంటి శివునికొఱకును, సరస్యాయ చ–సరస్సునందు జల రూపమున ఉన్నట్టి శివునికొఱకును, నమః, అస్తు. సూదః–కర్దమ ప్రదేశః. తత్రత్య జలరూపః సూద్యః. ఇది నవమ యజుస్సు. [10]నాద్యాయ చ–నదియందు జలరూపమున ఉన్నట్టి శివునికొఱకును, వైశన్తాయ చ–అల్పసరస్సునందు జలరూపమున ఉన్నట్టి రుద్రునికొఱకును, నమః, అస్తు. నదీగత జలరూపః నాద్యః. అల్పసరః–పేశన్తః. తత్రత్య జలరూపః వైశన్తః. ఇది దశమ యజుస్సు.

[11]కూప్యాయ చ–కూపస్థ జలరూపుఁడైన శివునికొఱకును, అవట్యాయ చ–పల్లమునందు (లేదా, రంధ్రమునందు) జలరూపమున ఉన్న శివునికొఱకును, నమః, అస్తు. ఇది ఏకాదశ యజుస్సు. [12]వర్ష్యాయ చ–వర్షజల రూపుఁడైన శివునికొఱకును, అవర్ష్యాయ చ–వర్ష నిరపేక్ష జలరూపుఁడైన శివునికొఱకును, నమః, అస్తు. (అవర్ష్యః–వర్షాపేక్ష లేకయే సహజముగ ఉండునట్టి జలము.) ఇది ద్వాదశ యజుస్సు. [13]మేఘ్యాయ చ–మేఘములందు జలరూపమున ఉన్న ఈశ్వరునికొఱకును, విద్యుత్యాయ చ–తటిత్తుతో (మెఱపుతో) కూడ చరించునట్టి రుద్రునికొఱకును, నమః అస్తు. ఇది త్రయోదశ యజుస్సు. [14]ఈధ్రియాయ చ–నిర్మలముగ ప్రకాశించునట్టి శరత్కాల మేఘమునం దుండునట్టి శివునికొఱకును, ఆతప్యాయ చ–ఆతపముతో కూడ వర్షించిన జల స్వరూపుఁడగు రుద్రునికొఱకును, నమః, అస్తు. ఆతపేన సహ వృష్టః ఆతప్యః. ఈధ్రమ్=నిర్మలత్వేన దీప్యమానం శరదభ్రమ్. తత్ర భవః ఈధ్రియః. ఇది చతుర్దశ యజుస్సు. [15]వాత్యాయ చ=గాలితో కూడ వర్షించిన జలస్వరూపుఁడగు ఈశ్వరునికొఱకును, రేష్మ్యాయ చ–ప్రళయ కాలమందు సంభవించెడి శర్కరా పాషాణాది సహిత వృష్టి జల విశేష రూపుఁడగు రుద్రునికొఱకును, నమః, అస్తు. (శర్కర=గులకఱాయి. గండ్రయిసుక. పాషాణము=ఱాయి.) ఇది పంచదశ యజుస్సు. [16]వాస్తవ్యాయ చ=గవాశ్వాది పదార్థరూప ధనమునందు తత్కార్య రూపమున ఉండునట్టి శివునికొఱకును, వాస్తుపాయ చ–గృహ నిర్మాణార్థమైన భూమికి పాలకుఁడైన ఈశ్వరునికొఱకును, నమః, అస్తు. పూర్వానువాకములందు వలెనే ఇచటఁగూడ చకారములు ప్రయుక్తము లైనవి. తాత్పర్యము అర్థమునందే వివరించఁబడినది.

సప్తమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే పఞ్చమప్రపాఠకే ఽష్టమోఽనువాకః।

మూలము: [1]నమః సోమాయ చ రుద్రాయ చ నమస్తామ్రాయ చారుణాయ చ నమః శఙ్గాయ చ పశు
[1]పతయే చ నమ ఉగ్రాయ చ భీమాయ చ నమో అగ్రేవధాయ చ దూరేవధాయ చ నమో
హన్త్రే చ హనీయసే చ నమో వృక్షేభ్యో హరికేశేభ్యో నమస్తారాయ నమః శంభవే చ మయో
భవే చ నమః శంకరాయ చ మయస్కరాయ చ నమః శివాయ చ శివతరాయ చ (౧)
నమస్తీర్థ్యాయ చ కూల్యాయ చ నమః పార్యాయ చావార్యాయ చ నమః ప్రతరణాయ
చోత్తరణాయ చ నమ ఆతార్యాయ చాఽఽలాద్యాయ చ నమః శష్ప్యాయ చ ఫేన్యాయ
చ నమః సికత్యాయ చ ప్రవాహ్యాయ చ ॥౭॥ (శివతరాయ చ త్రిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే పఞ్చమప్రపాఠకే ఽష్టమోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: సప్తమానువాకమునందు అన్యతో నమస్కార రూపములైన యజుస్సులు కొన్ని ప్రతిపాదితము లైనవి. అటువంటి మఱికొన్ని యజుస్సులు తత్ అష్టమానువాకమునందు చెప్పఁబడుచున్నవి. ఇందు నవదశ యజుస్సులు కలవు.

1. అర్థము: సోమాయ చ=ఉమాదేవితో కూడిన శంకరునికొఱకును, రుద్రాయ చ=రోదన హేతువైన దుఃఖమును పోఁగొట్టునట్టి శంకరునికొఱకును, నమః, అస్తు. ఉమయా సహ వర్తత ఇతి సోమః. రుత్=రోదన హేతుః దుఃఖమ్. తత్ ద్రావయతి=వినాశయతీతి రుద్రః. ఇది ప్రథమ యజుస్సు. [2]తామ్రాయ చ=సూర్యోదయ కాలమునందు అదిత్య రూపమున మిక్కిలి రక్తవర్ణుడైన రుద్రునికొఱకును, అరుణాయ చ=ఊదయానంతరము కొంచెము రక్తవర్ణము కలిగియుండునట్టి రుద్రునికొఱకును, నమః, అస్తు. ఆదిత్య రూపేణ ఉదయ కాలే అత్యన్తం రక్తః తామ్రః. ఉదయాత్ ఊర్ధ్వమ్ ఈషద్రక్తః అరుణః. ఇది ద్వితీయ యజుస్సు. [3]శఙ్గాయ చ=సుఖమును పొందించునట్టి శంకరునికొఱకును, పశవతయే చ=పశుపాలకుఁడగు శివునికొఱకును, నమః, అస్తు. శమ్=సుఖం, గమయతి=ప్రాపయతీతి శఙ్గః. పశూనాం పాలయితా పశుపతిః. ఇది తృతీయ యజుస్సు. [4]ఉగ్రాయ చ=విరోధులను నశింపఁజేయుటకై క్రోధయుక్తుడైన రుద్రునికొఱకును, భీమాయ చ=దర్శన మాత్రముచే విరోధులకు భయ హేతువైన రుద్రునికొఱకును, నమః, అస్తు. విరోధినాం నాశయితుం క్రోధయుక్తః ఉగ్రః. దర్శన మాత్రేణ విరోధినాం భయ హేతుః భీమః. ఇది చతుర్థ యజుస్సు.

[5]అగ్రేవధాయ చ=పురోభాగమున వధ కలవాఁడగు శివునికొఱకును, దూరేవధాయ చ=దూరమునందు వధ కలవాఁడగు శివునికొఱకును, నమః, అస్తు. అగ్రే=పురతః వధః అస్యేతి అగ్రేవధః. దూరే=విప్రకృష్టే వధః అస్యేతి దూరేవధః. పురతో, దూరే వా వర్తమానం విరోధినమ్ అనాయాసేనైవ హన్తీత్యర్థః. సమీపమునఁగాని దూరమునఁగాని ఉన్నటువంటి విరోధిని అనాయాసముగనే సంహరించువాఁడని అర్థము. ఇది పంచమ యజుస్సు. [6]హన్త్రే చ=హంతయైన వానిరూపుఁడగు రుద్రునికొఱకును, హనీయసే చ=సంహార కాలమందు అతిశయముగ అందఱను సంహరించునట్టి రుద్రునికొఱకును, నమః, అస్తు. లోకేఽపి యో యత్ర విరోధినం హన్తి తత్ర తద్రూపేణ అయమేవ హన్తా. లోకమునందును ఎవఁడు ఎచ్చట విరోధిని చంపుచున్నాఁడో, అచ్చట అతని రూపమున ఈ రుద్రుఁడే హంతయని భావము. కనుకనే "మయైవైతే నిహతాః పూర్వమేవ నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్" –'ఓ సవ్యసాచీ! వీరందఱు పూర్వమే నాచే చంపఁబడిరి. నీవు నిమిత్తమాత్రముగ నుండుము' అని ఈశ్వరుఁడు (శ్రీకృష్ణభగవానుఁడు)అర్జునునితో అనెను.

[7]హరికేశేభ్యః=హరిత వర్ణములైన, కేశ సదృశ పర్ణములు కల, వృక్షేభ్యః=కల్పతరు ప్రభృతములైన వృక్షముల స్వరూపుఁడైన శివునికొఱకు, నమః, అస్తు. హరితవర్ణాని కేశసదృశాని పర్ణాని యేషాం తే హరికేశాః. తథావిధాః యే వృక్షాః కల్పతరు ప్రభృతయః తద్రూపోఽయం రుద్ర ఇత్యర్థః. ఇది సప్తమ యజుస్సు. [8]తారాయ=ప్రణవ ప్రతిపాద్యుఁడైన ఈశ్వరునికొఱకు, నమః, అస్తు. [9]శంభవే చ=విషయ సుఖమును కలుగఁజేయువాఁడగు శంకరునికొఱకును, మయోభవే చ=మోక్ష సుఖమును కలుగఁజేయువాఁడగు శివునికొఱకును, నమః, అస్తు. శమ్=సుఖం భావయతి=ఉత్పాదయతీతి శంభుః. మయః=సుఖం భావయతీతి మయోభూః. ఏకం విషయ సుఖమ్. అవరం మోక్ష సుఖమితి తయోర్వివేకః. ఇది నవమ యజుస్సు. [10]శంకరాయ చ=విత్తాది రూపమున లౌకిక సుఖమును కలుగఁజేయు నీశ్వరునికొఱకును, మయస్కరాయ చ=ఆచార్య శాస్త్రాది రూపమున మోక్ష సుఖమును కలుగఁజేయువాఁడగు శంకరునికొఱకును, నమః, అస్తు. ఇచట శంకర మయస్కర శబ్దములచేత సాక్షాత్సుఖకారిత్వము, శంభు మయోభూ శబ్దములచేత ఏతన్ముఖమున సుఖ కారయితృత్వమును చెప్పఁబడినవని గ్రహించవలెను. ఇది దశమ యజుస్సు.

[11]శివాయ చ=కల్యాణ రూపుఁడైన శంకరునికొఱకును, శివతరాయ చ=అత్యంతము కల్యాణ రూపుఁడగు నీశ్వరునికొఱకును, నమః, అస్తు. శివః=కల్యాణరూపః స్వయం నిష్కల్మష ఇత్యర్థః. అతిశయేన శివః=శివతరః. స్వభక్తానపి నిష్కల్మషాన్ కరోతీత్యర్థః. శివుఁడనఁగా స్వయముగ నిష్కల్మషుఁడని, శివతరుఁడనఁగా తన భక్తులను కూడ నిష్కల్మషులనుగ చేయువాఁడనియు అర్థము. ఇది ఏకాదశ యజుస్సు. [12]తీర్థ్యాయ చ=ప్రయాగాది తీర్థములందు సంనిహితుఁడైన శివునికొఱకును, కూల్యాయ చ=నదీ తీరమున ప్రతిష్ఠింపఁబడిన లింగ రూపమున ఉండునట్టి శివునికొఱకును, నమః, అస్తు. తీర్థే=ప్రయాగాదౌ సంనిహితః తీర్థ్యః. కూలే=నదీతీరే ప్రతిష్ఠాపిత లిఙ్గరూపేణ అవతిష్ఠత ఇతి కూల్యః. ఇది ద్వాదశ యజుస్సు. [13]పార్యాయ చ=సంసారమయొక్క పరతీరమునందు ముముక్షువులచే ధ్యేయుఁడుగ ఉండునట్టి శివునికొఱకును, అవార్యాయ చ=సంసార మధ్యమున కామ్యఫల ప్రదుఁడుగ ఉండునట్టి శివునికొఱకును, నమః, అస్తు. పారే=సంసార సముద్రస్య పరతీరే ముముక్షుభిః ధ్యేయత్వేన అవతిష్ఠత ఇతి పార్యః. అవారే=అర్వాక్తీరే సంసార మధ్యే కామ్యఫల ప్రదత్వేన అవతిష్ఠత ఇతి అవార్యః. ఇది త్రయోదశ యజుస్సు. [14]ప్రతరణాయ చ=ప్రకృష్ట మంత్ర జపాది రూపమున పాపతరణ హేతువైన మహేశ్వరునికొఱకును, ఉత్తరణాయ చ=తత్త్వ జ్ఞాన రూపమున సర్వ సంసారమునుండి ఉద్ధరించుటలో హేతువైన మహేశుని కొఱకును, నమః, అస్తు. ప్రకృష్టేన మన్త్ర జపాది రూపేణ పాప తరణ హేతుః ప్రతరణః. తత్త్వజ్ఞాన రూపేణ కృత్స్న సంసారోత్తరణ హేతుః ఉత్తరణః. ఇది చతుర్దశ యజుస్సు.

[15]ఆతార్యాయ చ=కామ్య కర్మానుష్ఠానముచే సంసారమునందు పునరాగమనమును గూర్చి అర్హుఁడైన వాని రూపుఁడగు (కామ్యఫల ప్రదుఁడైన) ఈశ్వరునికొఱకును, ఆలాద్యాయ చ=సంపూర్ణముగ కర్మఫలము ననుభవించునట్టి జీవునకు ప్రేరకుఁడుగా సంబంధము గల ఈశ్వరునికొఱకును, నమః, అస్తు. సంభవత్యప సంసారోత్తరణ హేతౌ తత్త్వజ్ఞానే, తదుపేక్ష్య కామ్య కర్మానుష్ఠానేన సంసారే పునరాగమనమ్ ఆతారః. తమర్హతీతి ఆతార్యః. కామ్య ఫలప్రద ఇత్యర్థః. అలమ్=సంపూర్ణం యథా భవతి తథా కర్మఫల మత్తీతి అలాదః=జీవః. "తయో రన్యః పిప్పలం స్వాద్వత్తి" ఇతి శ్రుతేః. తస్య ప్రేరకత్వేన తత్సంబంధిత్వాత్ ఆలాద్యః. ఇది పంచదశ యిజుస్సు. [16]శష్ప్యాయ చ=గంగాతీరాదులందు ఉత్పన్నమైన కుశాంకురాది బాలతృణ మును గూర్చి అర్హుఁడైన వానిరూపుఁడగు శివునికొఱకును, ఫేన్యాయ చ=నది మధ్యమందలి నురుగును గూర్చి అర్హుఁడైన వానిరూపుఁడగు శివునికొఱకును, నమః, అస్తు. శష్పమ్=బాలతృణం గఙ్గాతీరాదౌ ఉత్పన్నం కుశాఙ్కురాది. తదర్హతీతి శష్ప్యః. నదీ మధ్యగతం ఫేనమ్ అర్హతీతి ఫేన్యః. ఇది షోడశ యజుస్సు. [17]సికత్యాయ చ=ఇసుకనేలను గూర్చి (లేక మొరవనేలను గూర్చి) అర్హుఁడైన వానిరూపుఁడగు శివునికొఱకును, ప్రవాహ్యాయ చ=ప్రవాహమును గూర్చి అర్హుఁడైన శివునికొఱకును, నమః, అస్తు. సికతామ్ అర్హతీతి సికత్యః. ప్రవాహమ్ అర్హతీతి ప్రవాహ్యః. యః పురుషః శ్రద్ధాలుః సన్ స్నానాదితత్పరః నిరన్తరం గఙ్గాదితీరే వర్తతే తద్రూప ఇతి శష్ప్యాది పదానాం చతుర్ణాం తాత్పర్యార్థః. ఏ పురుషుఁడు శ్రద్ధ కలవాఁడగుచు స్నానాదికమునం దాసక్తి కలవాఁడై నిరంతరము గంగాది తీరమునందు వర్తించు చుండునో, తద్రూపుఁడైన ఈశ్వరుఁడని శష్ప్య ఫేన్య సికత్య ప్రవాహ్య శబ్దముల తాత్పర్యార్థమని గ్రహించ వలెను. చకారములు పూర్వమువలెనే వ్యుక్తములైనవి. ఇది సప్తదశ యజుస్సు.

అష్టమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే పఞ్చమప్రపాఠకే నవమోఽనువాకః।

మూలము: [1]నమ॑ ఇరిణ్యా॑య చ ప్రప॒థ్యా॑య చ నమ॑ः కిగ్ంశిలా॑య చ క్షయ॒ణా॑య చ నమ॑ः కప॒ర్దినే॑ చ పుల॒స్తయే॑ చ నమో గోష్ఠ్యా॑య చ గృహ్యా॑య చ నమ॒స్తల్ప్యా॑య చ గేహ్యా॑య చ నమ॑ः కాట్యా॑య చ గహ్వ॒రేష్ఠా॑య చ నమో హృద॒య్యా॑య చ నివేష్ప్యా॑య చ నమ॑ः పాగ్ంస॒వ్యా॑య చ రజస్యా॑య చ నమ॑ः శుష్క్యా॑య చ హరిత్యా॑య చ నమో లోప్యా॑య చోల॒ప్యా॑య చ (౧)నమ॑ ఊర్వ్యా॑య చ సూర్మ్యా॑య చ నమ॑ः పర్ణ్యా॑య చ పర్ణశద్యా॑య చ నమోఽపగురమా॑ణాయ చాభిఘ్నతే॑ చ నమ॑ ఆక్ఖిదతే॑ చ ప్రక్ఖిదతే॑ చ నమో వ॑ः కిరికేభ్యో॑ దేవా॒నాగ్ం హృద॑యేభ్యో నమో॑ విక్షీణ॒కేభ్యో॑ నమో॑ విచిన్వ॒త్కేభ్యో॑ నమ॑ నిర్హ॒తేభ్యో॑ నమ॑ ఆమీ॒వత్కేభ్య॑ः ॥ – ౯ ॥ (ఉలప్యా॑య చ త్రయస్త్రిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తై॒త్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే పఞ్చమప్రపాఠకే నవమోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: అష్టమానువాకమునందు ఆన్యతో నమస్కార రూపములైన యజుస్సులు కొన్ని ప్రతిపాదితము లైనవి. అటువంటి యజుస్సులే మఱికొన్ని ఈ నవమానువాకమువందు చెప్పఁబడుచున్నవి. ఇందు పందొమ్మిది యజుస్సులు కలవు.

1. అర్థము: [1]ఇరిణ్యాయ చ–చవుటినేలయందు పుట్టిన పదార్థ స్వరూపుఁడగు శివునికొఱకును, ప్రపథ్యాయ చ–అనేకులచే సేవించఁబడిన మార్గమునందు పుట్టిన పదార్థ స్వరూపుఁడగు శివునికొఱకును, నమః, అస్తు. ఇది ప్రథమ యజుస్సు. [2]కింశిలాయ చ–అల్పములైన రాళ్ళు కల ప్రదేశ స్వరూపుఁడైన శివునికొఱకును, క్షయణాయ చ–నివాస యోగ్య దేశ స్వరూపుఁడైన శివునికొఱకును, నమః, అస్తు. కుత్సితాః–క్షుద్రాః శిలాః యత్ర ప్రదేశే తాదృశః శార్కరిలః ప్రదేశః కింశిలః. క్షయణః–నివాసయోగ్యో దేశః. ఇది ద్వితీయ యజుస్సు. [3]కపర్దినే చ–జటాబంధము కలిగియుండు శివునికొఱకును, పుల॒స్తయే చ–భక్తుల యెదుట ఉండునట్టి శివునికొఱకును, నమః, అస్తు. కపర్దీ=జటాబన్ధవాన్. భక్తానాం పురతః తిష్ఠతీతి పుల॒స్తిః. ఇది తృతీయ యజుస్సు. [4]గోష్ఠ్యాయ

చ=గోశాలయందలి పదార్థ స్వరూపుడగు శివునికొఱకును, గృహ్యాయ చ=గృహమునందలి పదార్థ స్వరూపుడగు శివునికొఱకును, నమః, అస్తు. [5]తల్ప్యాయ చ=ఖట్వయందు (మంచమునందు) శయనించువాని స్వరూపుడగు శివునికొఱకును, గేహ్యాయ చ=ప్రాసాదమునందు ఉండునట్టివాని స్వరూపుడగు శివునికొఱకును, నమః, అస్తు. ఇది పంచమ యజుస్సు.

[6]కాట్యాయ చ=దుర్గమారణ్య విశేషమునందలి పదార్థ స్వరూపుడగు శివునికొఱకును, గహ్వరేష్ఠాయ చ=విషమమైన గిరిగుహాదికమునందు ఉండునట్టి రుద్రునికొఱకును, నమః, అస్తు. కుత్సితమ్ అటతి=కణ్టక లతాది పూర్ణతయా దుష్ప్రవేశత్వం ప్రాప్నోతీతి దుర్గమోఽరణ్య విశేషః కాటః. తత్ర భవః కాట్యః. గహ్వరే=విషమే గిరిగుహాదౌ తిష్ఠతీతి గహ్వరేష్ఠః. ఇది షష్ఠ యజుస్సు. [7]హ్రదయ్యాయ చ=అగాధ జలములందలి పదార్థ స్వరూపుడగు రుద్రునికొఱకును, నివేష్ప్యాయ చ=మంచునీటియందలి పదార్థ స్వరూపుడగు ఈశ్వరునికొఱకును, నమః, అస్తు. హ్రదేషు=అగాధజలేషు భవో హ్రదయ్యః. నివేష్పమ్=నీహారజలమ్. తత్ర భవః నివేష్ప్యః. ఇది సప్తమ యజుస్సు. [8]పాంసవ్యాయ చ=పరమాణువులందు ఉండునట్టి ఈశునికొఱకును, రజస్యాయ చ=విప్పష్ట ధూళియందు ఉంటున్న శివునికొఱకును, నమః, అస్తు. పాంసుషు పరమాణుషు అవస్థితః పాంసవ్యః. రజసి=విస్పష్టాయాం ధూల్యామ్ అవస్థితః రజస్యః. ఇది అష్టమ యజుస్సు. [9]శుష్క్యాయ చ=ఎండిన కాష్ఠములందు ఉండునట్టి పదార్థ రూపుడగు శివునికొఱకును, హరిత్యాయ చ=ఆర్ద్రమునందు (తడియందు) ఉండునట్టి పదార్థ స్వరూపుడగు ఈశ్వరునికొఱకును, నమః, అస్తు. శుష్కేషు కాష్ఠేషు భవః శుష్క్యః. హరితమ్=ఆర్ద్రమ్. తత్ర భవః హరిత్యః. ఇది నవమ యజుస్సు. [10]లోప్యాయ చ=కఠిన ప్రదేశమునందు ఉండునట్టి పదార్థ స్వరూపుడగు శివునికొఱకును, ఉలప్యాయ చ=బల్బజ తృణాదులందు(మొదవగడ్డియందు) ఉండునట్టి ఈశ్వరునికొఱకును, నమః, అస్తు. లుప్యతే తృణాదికమ్ అస్మిన్నితి లోపః=కఠిన ప్రదేశః. తత్ర భవః లోప్యమ్. ఉలపాః=బల్బజ తృణాదయః. తత్ర భవః ఉలప్యః జెల్లుగడ్డి యనియు అర్థము చెప్పవచ్చును. ఇది దశమ యజుస్సు.

[11]ఊర్వ్యాయ చ=పృథివియందలి పదార్థ రూపుడగు శివునికొఱకును, సూర్య్యాయ చ=శోభనములైన అలలు కల నదియందలి పదార్థ రూపుడగు శివునికొఱకును, నమః, అస్తు. ఊర్వ్యామ్=పృథివ్యాం భవః ఊర్వ్యః. శోభనా ఊర్మయో యస్యాం నద్యాం సేయం సూర్మిః. తత్ర భవః సూర్య్యః. ఇది యేకాదశ యజుస్సు. [12]పర్ణ్యాయ చ=ఆకులందు ఉండు పదార్థ రూపుడగు శివునికొఱకును, పర్ణశద్యాయ చ=ఎండుటాకుల సంఘాతమునందలి పదార్థ రూపుడగు శివునికొఱకును, నమః, అస్తు. పర్ణేషు=పత్రేషు భవః పర్ణ్యః. శుష్కాణాం పర్ణానాం సంఘాతః పర్ణశదః. తత్ర భవః పర్ణశద్యః. ఇది ద్వాదశ యజుస్సు. [13]అపగురమాణాయ చ=ఉద్యతాయుధుని రూపుడగు శివునికొఱకును, అభిఘ్నతే చ=ప్రహర్తృ రూపుడగు శివునికొఱకును, నమః, అస్తు. అపగురమాణః=ఉద్యతాయుధః. అభిఘ్నన్=ప్రహరన్. ఇది త్రయోదశ యజుస్సు.

[14]ఆక్ఖిదతే చ=కొంచెము దుఃఖింపఁజేయువాని రూపుడగు రుద్రునికొఱకును, ప్రక్ఖిదతే చ=మిక్కిలి దుఃఖింపఁజేయువాని రూపుడగు రుద్రునికొఱకును, నమః, అస్తు. ఆక్ఖిదన్=ఈషత్ ఖేదయన్. ప్రక్ఖిదన్=అత్యంతం ఖేదయన్. ఇది చతుర్దశ యజుస్సు. [15]హే రుద్రావతారాః=ఓ రుద్రావతారులారా, కిరికేభ్యః=భక్తులకు ధనముల నొసఁగువారును, దేవానామ్=దేవతలకు, హృదయేభ్యః=హృదయ భూతులునగు, వః=మీకొఱకు, నమః, అస్తు. కిరన్తి భక్తేభ్యో ధనానీతి కిరికాః=ఉదారాః రుద్రావతారాః. ఇది పంచదశ యజుస్సు. [16]విక్షిణకేభ్యః=ఒకప్పుడును క్షయము లేనట్టి, దేవానాం హృదయేభ్యః, వః=మీకొఱకు, నమః, అస్తు. క్షీణకేభ్యః విపరీతాః విక్షిణకాః. కదాచిదపి క్షయరహితా ఇత్యర్థః. ఇది షోడశ యజుస్సు. [17]విచిన్వత్కేభ్యః=

అపేక్షితార్థమును సంపాదించువారైన, దేవానాం హృదయేభ్యః, వః, నమః, అస్తు. విచిన్వన్తి=అపేక్షితమ్ అర్థం సంపాదయన్తీతి విచిన్వత్కాఃి. ఇది సప్తదశ యజుస్సు. [18]ఆనిర్హతేభ్యః=అంతటను నిశ్శేషముగ పాపమును నశింపఁజేయునట్టి, దేవానాం హృదయేభ్యః, వః, నమః, అస్తు. ఆ=సమన్తాత్, నిశ్శేషేణ హతం పాపం యైస్తే ఆనిర్హతాఃి. ఇది అష్టాదశ యజుస్సు. [19]ఆమీవత్కేభ్యః=అంతటను స్థూలీభావమును పొందుచున్నట్టి, దేవానాం హృదయేభ్యః, వః, నమః, అస్తు. ఆ=సమన్తాత్ మీవన్తి=స్థూలీభావం ప్రాప్నువన్తీతి ఆమీవత్కాఃి. ఇది ఏకోనవింశ యజుస్సు. తాత్పర్యము అర్థమునందే వివరించఁబడినది.

పంచమానువాకమునుండి నవమానువాకము వఱకుఁ గల అయిదు అనువాకములందు అన్యతో సమస్కార రూపములైన యజుస్సు లనేకము అభిహితము లైనవి. ఆ అన్ని యజుస్సులచేత పరమేశ్వరుఁడు సర్వస్వరూపుఁ డమవిషయమును ప్రతిపాదించుటకై ఒక్కొక్క యజుస్సుచేత స్థావరము జంగమము అయిన ఒక్కొక్క రూప మభిహిత మైనది. అనువాక భేదము క్రతువునకు బహిఃప్రయోగమునందు మంత్ర భేదాభిప్రాయముచేత చూడఁదగినది. ఒక్కొక్క అనువాకము ఒక్కొక్క మంత్రము. ఆ మంత్రములయొక్క పురశ్చరణాది ప్రకారము రుద్రకల్పమునందు చెప్పఁబడును.

నవమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే చతుర్థప్రపాఠకే దశమోఽనువాకః।

మూలము: [1]ద్రాపే అన్ధసస్పతే దరిద్రన్నీలలోహిత। ఏషాం పురుషాణా మేషాం పశూనాం మా భేర్మాఽరో మో ఏషాం కిం చనాఽఽమమత్। [2]యా తే రుద్ర శివా తనూః శివా విశ్వాహభేషజీ। శివా రుద్రస్య భేషజీ తయా నో మృడ జీవసే। [3]ఇమాగ్ం రుద్రాయ తవసే కపర్దినే క్షయద్వీరాయ ప్ర భరామహే మతిమ్। యథా నః శమసద్ద్విపదే చతుష్పదే విశ్వం పుష్టం గ్రామే అస్మిన్ (౧)అనాతురమ్। [4]మృడా నో రుద్రోత నో మయస్కృధి క్షయద్వీరాయ నమసా విధేమ తే। యచ్ఛం చ యోశ్చ మనురాయజే పితా తదశ్యామ తవ రుద్ర ప్రణీతౌ। [5]మా నో మహాన్త ముత మా నో అర్భకం మా న ఉక్షన్తముత మా న ఉక్షితమ్। మా నో వధీః పితరం మోత మాతరం ప్రియా మా నస్తనువః (౨)రుద్ర రీరిషః। [6]మా నస్తోకే తనయే మా న ఆయుషి మా నో గోషు మా నో అశ్వేషు రీరిషః। వీరాన్మా నో రుద్ర భామితో వధీర్హవిష్మన్తో నమసా విధేమ తే। [7]ఆరాత్తే గోఘ్న ఉత పూరుషఘ్నే క్షయద్వీరాయ సుమ్నమస్మే తే అస్తు। రక్షా చ నో అధి చ దేవ బ్రూహ్యధా చ నః శర్మ యచ్ఛ ద్విబర్హాః। [8]స్తుహి (౩)శ్రుతం గర్తసదం యువానం మృగం న భీమ ముపహత్నుముగ్రమ్। మృడా జరిత్రే రుద్ర స్తవానో అన్యం తే అస్మన్ని వపన్తు సేనాః। [9]పరి ణో రుద్రస్య హేతిర్వృణక్తు పరి త్వేషస్య దుర్మతి రఘాయోః। అవ స్థిరా మఘవద్భ్యస్తనుష్వ మీఢ్వస్తోకాయ తనయాయ మృడయ।

[10]మీఢుష్టమ శివతమ శివో నః సుమనా భవ। పరమే వృక్ష ఆయుధం నిధాయ కృత్తిం వసాన
ఆ చర పినాకమ్। (ళ)బిభ్రదా గహి। [11]వికిరిద విలోహిత నమస్తే అస్తు భగవః। యాస్తే
సహస్రగ్ం హేతయోఽన్య మస్మన్ని వపన్తు తాః। [12]సహస్రాణి సహస్రధా బాహువోస్తవ
హేతయః। తాసామీశానో భగవః పరాచీనా ముఖా కృధి ॥౫॥
(అస్మిగ్ం స్తనువః స్తుహి పినాక మేకాన్నా।తిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే పఞ్చమప్రపాఠకే దశమోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: ద్వితీయానువాకము మొదలుకొని నవమానువాకాంతము వఱకు ఉభయతో నమస్కార రూపములు, అన్యతో నమస్కార రూపములునైన వివిధ యజుస్సు లభిహితము లైనవి. ఇక ఈ దశమానువాకమునందు బ్రుగ్రూపములైన మంత్రములు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: ద్రాపేః=కుత్సిత గతిని పొందించువాఁడవును, అన్నసస్పతేః=అన్నమునకు పాలకుఁడవును, దరిద్రఃకేవలుఁడవును, నీలలోహిత=నీల లోహిత వర్ణములు కలవాఁడవునగు ఓ రుద్రాఃఏషాం పురుషాణామ్=ఈ మా పుత్ర పౌత్రాది పురుషుల యొక్కయు, ఏషాం పశూనామ్=ఈ మా గో మహిష్యాది పశువుల యొక్కయు, (సమూహమ్=సమూహమును,) మా భేఃభయపెట్టవలదు. ఏషామ్=ఈ చెప్పఁబడిన పురుషులలోను, పశువులలోను, కించన=ఒక్క వస్తువు కూడ, మా అరఃపోఁగూడదు. మో ఆమమత్=రోగగ్రస్తము కాఁగూడదు.

తాత్పర్యము: ఓ రుద్రాఃనీవు పాపులను నరకము నిచ్చుటచే క్లేశపెట్టువాఁడవు. భక్తుల అన్నమును పాలించువాఁడవు. స్వయముగ విరక్తుఁడవు. అనఁగా కేవలుఁడవు. ఈ విషయమునే "ఏకమేవాద్వితీయం బ్రహ్మ నేహ నానాఽస్తి కించన" అను శ్రుతి చెప్పినది. కంఠమునందు నీల వర్ణము, అన్యభాగమునందు లోహిత వర్ణము కలవాఁడవు. అటువంటి ఓ రుద్రాఃమా పుత్ర పౌత్రాదులను, మా గో మహిష్యాదులను భయపెట్ట వద్దు. ఈ పుత్ర పౌత్రాదులలోను, గో మహిష్యాదులలోను ఒక్క వస్తువు కూడ పోఁగూడదు (నశించఁగూడదు). రోగగ్రస్తమును కాఁగూడదు. ఇది ప్రథమ బుక్కు.

2. అర్థము: హే రుద్రఃఓ రుద్రదేవాఃతే=నీయొక్క, యా తనూఃఏ శరీరము, శివా=శాంత మైనదో, యా శివా=ఏ శాంతమైన శరీరము, విశ్వాహ భేషజీ=సర్వదినములందు రోగ దారిద్ర్యాదులకు ఔషధమువంటిదో, యా శివా=ఏ శాంతమైన శరీరము, రుద్రస్య=రుద్రునియొక్క, (తాదాత్మ్య ప్రాప్తయే=తాదాత్మ్యమును పొందుటకై,) భేషజీ=ఔషధరూపమో, తయా=ఆ శరీరముచే, నఃమమ్ము, జీవసే=జీవింపఁజేయుటకొఱకు, మృడ=సుఖింపఁజేయుము.

తాత్పర్యము: ఓ రుద్రదేవా! నీ యే శరీరము శాంత మైనదో, ఏ శరీరము పర్వదినములందు రోగ దారిద్ర్యాదులను నశింపఁజేయుటయందు ఔషధమువంటిది కనుక శాంత మైనదో, ఏ శరీరము రుద్రుఁడవైన నీతో తాదాత్మ్యము నొందుటకై ఔషధ రూపమై జ్ఞానము నొసఁగుటచేత జన్మ మరణాది దుఃఖమును నివారించుచున్నదో ఆ శరీరముచేత మమ్ము జీవింపఁజేయుటకై సుఖపఱుచుము. ఇది ద్వితీయ ఋక్కు.

3. అర్థము: యథా=ఏ విధముగ, నః=మాయొక్క, ద్విపదే=పుత్ర పౌత్రాది రూప మనుష్యునికొఱకు, చతుష్పదే=గో మహిష్యాది రూప పశువుకొఱకును, శమ్=సుఖము, అసత్=అగునో, (కిం చ=మఱియు,) అస్మిన్=ఈ గ్రామమునందు, విశ్వమ్=సర్వ ప్రాణిజాతము, పుష్టమ్=సుఖపూర్ణము, అనాతురమ్=ఉపద్రవ రహితమును, అసత్=అగునో, తథా=ఆ విధముగ, వయమ్=మేము, తవసే=బలయుక్తుఁడును (మే మపేక్షించినది ఇచ్చుటకు సమర్థుఁడుమ), కపర్దినే=జటా బంధ యుక్తుఁడును (తాపస వేషుఁడును), క్షయద్వీరాయ=క్షీణించుచున్న ప్రతిపక్ష పురుషుఁడు కలవాఁడునగు (అన్యథాభూత రూప పాప వినాశ హేతువునగు), రుద్రాయ=రుద్రునికొఱకు, ఇమాం మతిమ్=ఈ పూజా ధ్యానాది విషయ బుద్ధిని ప్రభరామహే=ప్రకర్షముగ పోషించుచున్నాము.

తాత్పర్యము: మా పుత్ర పౌత్రాదులకొఱకు, గో మహిష్యాది పశుసమూహముకొఱకును సుఖము కలుగుటకు, ఈ గ్రామమునందు సర్వ ప్రాణిజాతము సుఖముతో కూడినదియు, ఉపద్రవ రహితమును అగుటకు, మేము రుద్రుని కొఱకు పూజా ధ్యానాది విషయ బుద్ధిని వృద్ధిచేయుచున్నాము. రుద్రుఁడు బలయుక్తుఁడు. కనుకనే మే మపేక్షించినదానిని చేయుటకు సమర్థుఁడు. జటాబంధ యుక్తుఁడు (తాపస వేష ధారి). క్షీణించుచున్న ప్రతి పక్ష పురుషుఁడు కలవాఁడు (అన్యథాభూత రూప పాప వినాశ హేతువు). ఇది తృతీయ ఋక్కు.

4. అర్థము: హే రుద్రః=ఓ రుద్రదేవా!, నః=మమ్ము, ఇహ మృడా (మృడయ)=ఈ లోకమునందు సుఖపఱుచుము. ఉత=మఱియు, నః=మాకు, (పరలోకేఽపి=పరలోకమునందు కూడ,) మయః=సుఖమును, కృధి=చేయుము. క్షయద్వీరాయ=నశింపఁజేయఁబడిన మా పాపము కలవాఁడవగు, తే=నీకొఱకు, నమసా=నమస్కారముచే, విధేమ=పరిచర్య చేయుదుము. పితా=పాలకుఁడగు, మనుః=ప్రజాపతి, శం చ=సుఖమును, యోశ్చ=దుఃఖ పృథగ్భావమును (దుఃఖము కంటె ఇతరమును), యత్=ఏ కొంచెము, ఆయజే=సంపాదించెనో, తత్=ఆ సర్వమును, హే రుద్రః=ఓ రుద్రదేవా!, తవ=నీయొక్క, ప్రణీతౌ సత్యామ్=స్నేహాతిశయము కలుగుచుండఁగా, అశ్యామ=పొందుదుము.

తాత్పర్యము: ఓ రుద్రదేవా! మమ్ము ఇహ పర లోకములందు రెండింటియందును సుఖపఱుచుము. మా పాపమును నశింపఁజేసిన నీకు నమస్కారముతో సేవ చేయుదుము. పాలకుఁడగు ప్రజాపతి సుఖమును దుఃఖ పృథగ్భావమును (దుఃఖ రహిత సుఖమును) ఏ కొంచెము సంపాదించెనో, ఓ రుద్రదేవా! నీ స్నేహాతిశయము కలుగుచుండఁగా ఆ సర్వమును పొందుదుము. ఇది చతుర్థ ఋక్కు.

5. అర్థము: హే రుద్రః=ఓ రుద్రదేవా!, నః=మాయొక్క, మహాన్తమ్=స్థవిరుఁడైన పురుషుని, మా రీరిషః=హింసింపకుము. ఉత=మఱియు, నః=మాయొక్క, అర్భకమ్=బాలుని, మా రీరిషః. ఉత=మఱియు, నః=మాయొక్క, ఉక్షన్తమ్=సేచన సమర్థుఁడైన యువకుని, మా రీరిషః. ఉత, నః, ఉక్షితమ్=గర్భస్థ పురుషుని, మా రీరిషః. నః=మాయొక్క, పితరమ్=తండ్రిని, మా వధీః=వధించకుము. ఉత, మాతరమ్=తల్లిని, మా వధీః. ఉత, నః, ప్రియాః తనువః=ప్రియములైన శరీరములను, మా రీరిషః=హింసింపకుము.

తాత్పర్యము: ఓ రుద్రదేవా! మా స్థవిర పురుషుని(ముసలివానిని), బాలుని, యువకుని, గర్భస్థుఁడైన పురుషుని హింసింపకుము. మా తల్లిద్రండులను వధించకుము. ప్రియములైన మా శరీరములను హింసింపకుము. ఇది పంచమ ఋక్కు.

6. అర్థము: హే రుద్ర!=ఓ రుద్రదేవా!, నః=మాయొక్క, తోకే=సంతానమునందు, తనయే=కుమారునియందు, మా రీరిషః=హింసను చేయకుము. నః=మాయొక్క, ఆయుషి=ఆయువునందు, మా రీరిషః=హింసను చేయకుము. నః=మాయొక్క, గోషు=గోవులయందు, మా రీరిషః. నః, అశ్వేషు=గుఱ్ఱములందు, మా రీరిషః. భామితః=క్రుద్ధుఁడ వగుచు, నః=మాయొక్క, వీరాన్=భృత్యులను, మా వధీః=చంపకుము. వయమ్=మేము, హవిష్మన్తః=హవిస్సు కలవారమై, తే=నీ కొఱకు. నమసా=నమస్కారముచే, విధేమ=పరిచర్య చేయుదుము. (అపత్యము=సంతాన సామాన్యము. తనయః=విశేషించి పుత్రుఁడు.)

తాత్పర్యము: ఓ రుద్రదేవా! నీవు మా సంతానమును, విశేషముగ కుమారుని, ఆయురాదులను హింసించకుము. క్రుద్ధుఁడ వగుచు మా భృత్యులను వధించకుము. మేము హవిర్యుక్తులమై నీకు నమస్కారముతో సేవ చేయుదుము. ఇది షష్ఠ ఋక్కు.

7. అర్థము: గోఘ్నే=గో హంతకుఁడవును, ఉత=మఱియు, పూరుషఘ్నే=పుత్ర పౌత్రాది రూప పురుష హంతకుఁడవును, క్షయద్వీరాయ=నశింపఁజేయఁబడిన భృత్యులు కలవాఁడవునగు, తే=నీయొక్క, (ఉగ్రమ్=ఉగ్రరూపము,) ఆరాత్=దూరమున, అస్తు=ఉండుఁగాక. తే=నీయొక్క, సుమ్నమ్=సుఖకరమైన రూపము, అస్మే=మా యందు, అస్తు=ఉండుఁగాక. చ=మఱియు, నః=మమ్ము, రక్షా(క్ష)=అంతటను పాలించుము, చ=మఱియు, హే దేవ!=ఓ రుద్రదేవా!, నః=మమ్ము, అధి బ్రూహి=ఇతర యజమానులకంటె అధికులనుగా దేవతలందు చెప్పుము. అథా చ=మఱియు, ద్విబర్హాః=రెండు లోకములను వృద్ధి నొందించునట్టి నీవు, నః=మాకొఱకు, శర్మ=సుఖమును, యచ్ఛ=ఒసఁగుము.

తాత్పర్యము: (రుద్రునకు ఉగ్రము, శాంతము అయిన రెండు శరీరములు కలవని పూర్వము చెప్పఁబడినది. ఉగ్ర శరీరముతో నున్నసమయమున రుద్రుఁడు గవాది ప్రాణులను నశింపఁజేయును. 'గోఘ్నే' 'పూరుషఘ్నే' 'క్షయద్వీరాయ' అను పదములు షష్ఠ్యంతమైన 'తే' అను పదమునకు విశేషణములు కనుక షష్ఠ్యంతార్థకములు.) ఓ రుద్రదేవా! గవాది సర్వప్రాణి జాతమును సంహరించునట్టి నీ ఉగ్ర రూపము దూరమున ఉండుఁగాక. సుఖకరమైన నీ శాంత రూపము మా యొద్దకు వచ్చుఁగాక. మఱియు మమ్ము అంతటను పాలించుము. ఓ రుద్రదేవా! మేము ఇతర యజమానులకంటె అధికులమని దేవతలతో చెప్పుము. మఱియు రెండు లోకములను వృద్ధి చేయునట్టి నీవు మాకు సుఖము నొసఁగుము. త్రిమూర్తులలో ఈశ్వరుఁడు లయకర్తకనుక రుద్ర రూపమున ఉగ్రుఁడై మహాప్రళయ కాలమున సర్వ ప్రాణి నాశము చేయునను విషయమిచట గ్రహింపఁదగినది. ఇది సప్తమ ఋక్కు.

8. అర్థము: (హే మదీయవచః!=నా సంబంధమైన ఓ వాగింద్రియమా!, త్వమ్=నీవు,) గర్తసదమ్=గర్త సదృశమైన హృదయ పుండరీకమునందు ఉంటున్నవాఁడును, యువానమ్=నిత్య తరుణుఁడును, ఉపహత్నుమ్=ప్రళయ కాలమున సర్వజగత్తును సంహరించుటకై, భీమం మృగం న=భయంకరమైన సింహమువలె, ఉగ్రమ్=ఉగ్రరూపుఁడును, క్రతుమ్=ప్రసిద్ధుఁడునగు రుద్రుని, స్తుహి=స్తుతించుము. హే రుద్ర!=ఓ రుద్రదేవా!, స్తవానః=మా వాక్కుచే స్తుతించఁబడుచున్నవాఁడవై, జరిత్రే=ప్రతిదినము క్షీణించుచున్న మా శరీరమునందు, మృడా=సుఖమును చేయుము. తే=నీయొక్క, సేనాః=సేనలు, అస్మత్=మాకంటె, అన్యమ్=ఇతరుఁడైన వైరిని, నివపన్తు=నశింపఁజేయుఁగాక.

తాత్పర్యము: ఈశ్వరుఁడు సర్వప్రాణులయొక్క హృదయ పుండరీకములందు వసించుచుండునని "ఈశ్వరః సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి" అను గీతాస్మృతి చెప్పినది. మఱియు నతఁడు నిత్యతరుణుఁడు. గజవిదారణము నకై సింహము భయంకర రూపమును ధరించు విధముగ ప్రళయ కాలమునందు సర్వ జగత్తును సంహరించుటకై ఉగ్ర రూపమును ధరించువాఁడు. ఓ వాగింద్రియమా! నీవు అట్టి ప్రసిద్ధుఁడైన

రుద్రుని స్తుతించుము. ఓ రుద్రదేవా! నీవు మా వాక్కుచే స్తుతించఁబడినవాఁడవై జరణ శీలమైన అనఁగా అనుదినము క్షీణించుచున్న మా శరీరమునందు సుఖమును కలుగఁజేయుము. నీ సేనలు మాకంటె ఇతరుఁడైన వైరిని నశింపఁజేయుఁగాక. ఇది అష్టమ ఋక్కు.

9. అర్థము: రుద్రస్య=రుద్రునియొక్క, హేతిః=ఆయుధమ్ము, నః=మమ్ము, పరి వృణక్తు=అంతటను విడుచుఁగాక. త్వేషస్య=క్రోధోజ్వలితుఁడును, అహూయోః=ప్రహార రూప పాపమును కోరుచున్నవాఁడునగు రుద్రుని యొక్క, దుర్మతిః=ఉగ్రబుద్ధి, నః=మమ్ము, పరి వృణక్తు=అంతటను విడుచుఁగాక. స్థిరా=విరోధి నాశమునకై దృఢమైన ఉగ్రబుద్ధిని, (ద్వితీయార్థే ప్రథమా.) మఘవద్భ్యః=హవిర్లక్షణమైన అన్నముతో కూడియున్న యజమానులనుండి, అవనుష్వ=తొలఁగింపఁజేయుము. హే మీఢ్వః!=కోరికలను వర్షించునట్టి ఓ రుద్రదేవా!, తోకాయ=మా పుత్రునికొఱకును, తనయాయ=తదీయ పుత్రునికొఱకు, మృడయ=సుఖము నొసఁగుము.

తాత్పర్యము: రుద్రుఁడు ఉగ్రబుద్ధి కలవాఁడై సర్వజగత్తును ప్రళయ కాలమున సంహరించును కనుక, అతఁడు ఆ సంహార మనెడి పాపమును కోరుచుండును. అట్టి రుద్రునియొక్క ఆయుధము మమ్ము విడుమఁగాక. ఓ రుద్రా! నీ ఉగ్రబుద్ధిని హవిర్యుక్తులయిన యజమానులనుండి తొలఁగునట్లుగాఁజేయుము. కోరికలను వర్షించునట్టి ఓ రుద్రదేవా! మా పుత్రునకు సుఖము నొసఁగుము. ఇది నవమ ఋక్కు.

10. అర్థము: మీఢుష్టమ!=అతిశయముగ కోరికలను వర్షించువాఁడవును, హే శివతమ!=అతిశయముగ శాంత స్వరూపుఁడవునగు ఓ యీశ్వరా!, నః=మమ్ముఁగూర్చి, శివః=శాంతుఁడవు, సుమనాః=స్నేహముతో కూడినవాఁడవును, భవ=అగుము. ఆయుధమ్=త్రిశూలాదికమైన ఆయుధమును, పరమే=అత్యున్నతమైన, వృక్షే=వటాశ్వత్థాది వృక్షమునందు, నిధాయ=ఉంచి, కృత్తిమ్=వ్యాఘ్ర చర్మమును, వసానః=ధరించినవాఁడవై, ఆచర=మా కభిముఖముగ రమ్ము. పినాకమ్=పినాక నామకమైన ధనువును, బిభ్రత్=(హస్తమునందు అలంకారార్థమే) ధరించుచున్న వాఁడ వగుచు, ఆగహి=రమ్ము.

తాత్పర్యము: ఓ యీశ్వరా! నీవు అధికముగ కోరికలు నొసఁగువాఁడవు. మిక్కిలి శాంత స్వరూపుఁడవు. అటువంటి నీవు మమ్ముఁగూర్చి శాంతుఁడవు, సౌమనస్యము కలవాఁడవు నగుము. త్రిశూలాయుధమును అత్యున్నతమైన వటాశ్వత్థాది వృక్షమునందు కనఁబడని విధముగ ఉంచి, వ్యాఘ్ర చర్మమును మాత్రము ధరించి, మా కభిముఖముగ రమ్ము. వచ్చుచున్నను పినాక మనెడి ధనువును అలంకారార్థమే హస్తమునందు ధరించి బాణాదికమును విడిచి రమ్ము. ఇది దశమ ఋక్కు.

11. అర్థము: వికిరిద!=విశేషముగ భక్తులకు ధనము నొసఁగువాఁడవును, విలోహిత!=లోహిత వర్ణ రహిత శ్వేత వర్ణము కలవాఁడవును, లేదా, విశేషముగ లోహిత వర్ణము కలవాఁడవును, హే భగవః!=షడ్గుణైశ్వర్య సంపన్నుఁడవునగు ఓ రుద్రదేవా!, తే=నీకొఱకు, నమః=నమస్కారము, అస్తు=అగుఁగాక. తే=నీకు, సహస్రమ్=సహస్ర సంఖ్యాకములైన, యాః హేతయః=ఏ ఆయుధములు, సన్తి=కలవో, తాః=ఆ ఆయుధములను, అస్మదన్యమ్=మాకంటె ఇతరుఁడైన విరోధిని, నివపన్తు=నశింపఁజేయుఁగాక.

తాత్పర్యము: ఓ రుద్రదేవా! నీవు భక్తులకు ధనము నొసఁగువాఁడవు. లోహిత వర్ణము లేని శ్వేత వర్ణము కలవాఁడవు. కనుకనే మాంత్రికులు పంచాక్షర ధ్యానమునందు "ధ్యేయో ముక్తాపరాగామృతరస కలితాద్రి ప్రభః" అని స్మరించుచున్నారు. లేదా, విశేషముగ లోహిత వర్ణము కలవాఁడవు. కనుకనే అష్టాక్షర ధ్యానమునందు "కాళ్చనాభో ధ్యేయః పద్మాసనస్థః" అని స్మరించుచున్నారు. షడ్గుణైశ్వర్య సంపన్నుఁడవు. "ఐశ్వర్యస్య సమగ్రస్య ధర్మస్య యశసః శ్రియః। జ్ఞానవైరాగ్యయోశ్చైవ షణ్ణాం భగ ఇతీరణా" అని భగ శబ్దమునకు

షడ్గుణ వాచిత్వము స్మరించఁబడినది. "ఉత్ప త్తిం చ వినాశం చ భూతానా మాగతిం గతిమ్। వే త్తి విద్యా మవిద్యాం చ స వాచ్యో భగవానితి" అని ప్రకారాంతరమునఁ గూడ భగవచ్ఛబ్దము నిర్వచింపఁబడినది. అట్టి నీకు నమస్కారము. సహస్ర సంఖ్యాకములై న నీ ఆయుధములు మా శత్రువును నశింపఁజేయుఁగాక. ఇది ఏకాదశ ఋక్కు.

12. అర్థము: హే రుద్రః=ఓ రుద్రదేవా!, తవ=నీయొక్క, బాహువోః=హ స్తములందు, హేతయః=ఆయుధములు, సహ స్రధా=సహస్ర విధములుగ, సహస్రాణి=సహస్ర సంఖ్యాకములు, విద్య స్తే=ఉంటున్నవి. హే భగవః=ఓ షడ్గుణై శ్వర్య సంపన్నా!, (త్వమ్=నీవు,) ఈశానః=సమర్థుఁడ వగుచు, తాసామ్=ఆ ఆయుధములయొక్క, ముఖా(ని)=శల్యములను, పరాచీనా(ని)=మానుండి పరాఙ్ముఖములుగా, కృధి=చేయుము.

తా త్పర్యము: ఓ రుద్రదేవా! నీ హ స్తములందు ఆయుధములు ధనువు, ఖడ్గము ఇత్యాది జాతి భేదముచే సహస్ర ప్రకారములుగను, ఒక్కొక్క జాతియందు సహస్ర సంఖ్యాకములుగను ఉంటున్నవి. షడ్గుణై శ్వర్యోపేతుఁడవై న ఓ రుద్రదేవా! ఆ ఆయుధములయొక్క శల్యములను మానుండి పరాఙ్ముఖములనుగా చేయుము. ఇది ఏకాదశ ఋక్కు.

దశమానువాకము సమా ప్తము.

అథ చతుర్థకాణ్డే పఞ్చమప్రపాఠక ఏకాదశోఽనువాకః

మూలము: [1]సహస్రాణి సహస్రశో యే రుద్రా అధి భూమ్యామ్। తేషాగ్ం సహస్రయోజనేఽవ ధన్వాని తన్మసి। [2]అస్మిన్మహత్యర్ణవే ఽన్తరిక్షే భవా అధి। [3]నీలగ్రీవాః శితికణ్ఠాః శర్వా అధఃక్షమాచరాః। [4]నీలగ్రీవాః శితికణ్ఠా దివగ్ం రుద్రా ఉపశ్రితాః। యే వృక్షేషు సస్పిఞ్జరా నీలగ్రీవా విలోహితాః। [5]యే భూతానా మధిపతయో విశిఖాసః కపర్దినః। [6]యే అన్నేషు వివిధ్యన్తి పాత్రేషు పిబతో జనాన్। [7]యే పథాం పథిరక్షయ ఐలబృదా యవ్యుధః। యే తీర్థాని (౧) ప్రచరన్తి సృకావన్తో నిషఙ్గిణః। [8]య ఏతావన్తశ్చ భూయాగ్ంసశ్చ దిశో రుద్రా వితస్థిరే। తేషాగ్ం సహస్రయోజనేఽవ ధన్వాని తన్మసి। [9]నమో రుద్రేభ్యో యే పృథివ్యాం యేఽన్తరిక్షే యే దివి యేషామన్నం వాతో వర్షమిషవస్తేభ్యో దశ ప్రాచీర్దశ దక్షిణా దశ ప్రతీచీ ర్దశోదీచీ ర్దశోర్ధ్వాస్తేభ్యో నమస్తే నో మృడయన్తు తే యం ద్విష్మో యశ్చ నో ద్వేష్టి తం వో జమ్భే దధామి ॥౨॥ (తీర్థాని యశ్చ షట్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే పఞ్చమప్రపాఠక ఏకాదశోఽనువాకః।

నమస్తే నమో నమో హిరణ్యబాహవే నమః సహమానాయ నమ ఆవ్యాధినీభ్యో నమో భవాయ చ నమో జ్యేష్ఠాయ చ నమో దున్దుభ్యాయ చ నమః సోమాయ చ నమ ఇరిణ్యాయ చ ద్రాపే సహస్రాణ్యేకాదశ ॥౧౧॥ నమస్తే నమో భవాయ చ ద్రాపే సప్తవిగ్ంశతిః ॥౨౭॥

హరిః ఓమ్

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే పఞ్చమః ప్రపాఠకః ॥౫॥

వేదార్థదీపిక

అవతారిక: దశమానువాకమునందు ఋగ్రూపములైన మంత్రములు కొన్ని చెప్పఁబడినవి. మిగిలిన ఋక్కులు యజుస్సులును ఈ ఏకాదశానువాకమునందు చెప్పఁబడుచున్నవి. వానిలో వది ఋక్కులు ప్రథమమున చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: భూమ్యామ్ అధి=భూమి కుపరిభాగమున, యే రుద్రాఃఏ రుద్రులు, సహస్రశఃసహస్ర ప్రకారులుగా, సహస్రాణిసహస్ర సంఖ్యాకులు, (సన్తి=కలరో,) తేషామ్=ఆ సర్వ రుద్రులయొక్క, ధన్వాని=ధనువులను, సహస్రయోజనే=సహస్ర యోజనముల దూరప్రదేశమునందు, అవతన్మసి=అవతతములైన అల్లెత్రాళ్లుగా స్థాపించుచున్నాము. జ్యా=వింటినారి, అల్లెత్రాడు.

తాత్పర్యము: రుద్రులు భూమికి ఉపరితలమున అవాంతర జాతిభేదముచే సహస్ర జాతీయులుగను, ఒక్కొక్క జాతియందు సహస్ర సంఖ్యాకులుగను కలరు. వినాయక ప్రమథ శైలాదులు జాతిభేదములు. వా రందఱు రుద్ర విశేషులు. ఆ సర్వ రుద్రుల ధనుస్సులను సహస్ర యోజనముల దూరప్రదేశమునందు అల్లెత్రాళ్లను అవత తములు (వ్యాప్తములు) చేసి ఉంచుచున్నాము. ఇది ప్రథమ ఋక్కు.

2. అర్థము: అస్మిన్=ఈ దృశ్యమానమైన, మహతి అర్ణవే=మహా సముద్ర సదృశమైన, అన్తరిక్షే=అంతరిక్షమునందు, అధి=అధిష్ఠించి, భవాఃరుద్ర మూర్తి విశేషులు, యే సన్తి=ఎవరు కలరో, తేషామ్, ధన్వాని, సహస్రయోజనే, అవతన్మసి. (ఈ వాక్యము ప్రథమ ఋక్కునుండి అనువృత్త మైనది. అర్థము అచ్చటనే వ్రాయఁబడినది. ఇది నవమ ఋక్కువఱకు అనువర్తించును.)

తాత్పర్యము: ఈ కనఁబడుచున్న మహా సముద్రమువంటి అంతరిక్షమునందు ఏ రుద్రులు కలరో, ఆ అందఱియొక్క ధనుస్సులను సహస్రయోజన దూర ప్రదేశమునందు అవతత జ్యాకములుగాఁ జేసి స్థాపించుచున్నాము. ఇది ద్వితీయ ఋక్కు.

3. అర్థము: నీలగ్రీవాఃకంఠైకదేశమునందు నీలవర్ణము కలవారును, శితికణ్ఠాఃకంఠైకదేశమునందు శ్వేతవర్ణము కలవారును, అధఃక్షమాచరాఃభూమికి అధోభాగములైన పాతాళములందు సంచరించువారునగు, శర్వాఃరుద్ర మూర్తివిశేషులు, యే సన్తి=ఎవరు కలరో, తేషామ్, ధన్వాని, సహస్రయోజనే, అవతన్మసి.

తాత్పర్యము: భూమికి అధోభాగములైన పాతాళములందు సహస్ర సంఖ్యాకులుగ రుద్ర మూర్తివిశేషులు కలరు. వారి కంఠములలో ఒక భాగమున నీలవర్ణము, మఱియొక భాగమున శ్వేతవర్ణమును ఉండును. అట్టి రుద్రుల యొక్క ధనువులను అవతత జ్యాకములుగాఁ జేసి సహస్ర యోజన ప్రదేశమునందు స్థాపించుచున్నాము. ఇది తృతీయ ఋక్కు.

4. అర్థము: నీలగ్రీవాఃశితికణ్ఠాఃరుద్రాఃరుద్ర మూర్తివిశేషులు, యే=ఎవరు, దివమ్ ఉపశ్రితాఃస్వర్గము నాశ్ర యించి యున్నవారు, సన్తి=కలరో, తేషామ్, ధన్వాని, సహస్రయోజనే, అవతన్మసి.

తాత్పర్యము: నీలకంఠులు, శ్వేతకంఠులునైన యే రుద్ర మూర్తివిశేషులు స్వర్గమునందు ఉంటున్నారో, వారి ధనుస్సు లను సహస్రయోజన ప్రదేశమునందు అవతత జ్యాకములుగ స్థాపించుచున్నాము. ఇది చతుర్థ ఋక్కు.

5. అర్థము: సస్పిఞ్జరాఃలేఁత వచ్చికవంటి పింజర వర్ణము కలవారును, నీలగ్రీవాఃకంఠైకదేశమునందు నీలవర్ణము కలవారును, విలోహితాఃవిశేషముగ లోహిత వర్ణము కలవారునగు, యే=ఏ రుద్ర మూర్తివిశేషులు, వృక్షేషుపృక్షములందు, సన్తి=కలరో, తేషామ్, ధన్వాని, సహస్రయోజనే, అవతన్మసి.

తాత్పర్యము: రుద్రులు లోకములందు ఏ విధముగ ఉన్నారో, ఆ విధముగ వృక్షములందు కూడ కలరు. ఆ రుద్రులలో కొందఱు లేత పచ్చికవలె పసుపు కలసిన యెఱుపు రంగు (పింజర వర్ణము) కలవారు. కొందఱు కంఠ దేశమున నీలవర్ణోపేతులు. మఱికొందఱు విశేషముగ లోహిత వర్ణము కలవారు. వా రందఱియొక్క ధనుస్సులను సహస్రయోజన దేశమునందు ఆవతత జ్యాకములుగాఁ జేసి స్థాపించుచున్నాము. ఇది పంచమ ఋక్కు.

6. అర్థము: భూతానామ్=అంతర్హిత శరీరులగుచు మనుష్యోపద్రవ కారకములైన గణవిశేషములకు, అధిపతయఃఅధిపతులను, విశిఖాసఃముండిత శిరస్కులను, కపర్దినఃజటా బంధోపేతులునగు, యే=ఏ రుద్ర మూర్తివిశేషులు, సన్తి=కలరో, తేషామ్, ధన్వాని, సహస్రయోజనే అవతన్మసి.

తాత్పర్యము: భూతగణముల శరీరములు కనఁబడవు. కాని, వారు మనుష్యులకు ఉపద్రవమును చేయుచుందురు. కొందఱు రుద్రులు ఆ భూతగణముల కధిపతులుగా నుందురు. వారిలో కొందఱు ముండిత శిరస్కులు. మఱికొందఱు జటాబంధోపేతులు. అట్టి వా రందఱియొక్క ధనుస్సులను సహస్ర యోజన దేశమునందు అవతత జ్యాకములుగఁ జేసి స్థాపించుచున్నాము. ఇది షష్ఠ ఋక్కు.

7. అర్థము: యే=ఏ రుద్రులు, అన్నేషు=అన్నములందు, (అవస్థితాఃగూఢముగ నున్నవారై,) జనాన్=అన్నమును భుజించునట్టి జనులను, పాత్రేషు=పాత్రములందలి, (క్షీరోదకాదిషు=క్షీరోదకాదులందు, అవస్థితాఃఉన్నవారై,) పిబతఃక్షీరాదికమును త్రాగుచున్న, జనాన్=జనులను, వివిధ్యన్తి=విశేషముగ ధాతువైషమ్యాదికముచే బాధించుచున్నారో, తేషామ్, ధన్వాని, సహస్రయోజనే, అవతన్మసి.

తాత్పర్యము: రుద్రులలో కొందఱు భుజింపఁబడు అన్నములందు గూఢముగ నున్నవారై ఆ అన్నములను భుజించునట్టి జనులను ధాతువైషమ్యాదికముచే బాధించుచున్నారు. మఱికొందఱు పాత్రములం దుంచఁబడిన క్షీరోదకాదులందు గూఢముగ నున్నవారై ఆ క్షీరోదకాదులను త్రాగునట్టి జనులను బాధించుచున్నారు. అట్టి రుద్ర మూర్తులయొక్క ధనుస్సులను సహస్ర యోజన దేశమునందు అవతత జ్యాకములుగాఁ జేసి స్థాపించుచున్నాము. ఇది సప్తమ ఋక్కు.

8. అర్థము: యే=ఏ రుద్రులు, పథాం పథిరక్షయఃసర్వ లౌకిక వైదిక మార్గములకు రక్షకులో, ఐలబృదాఃఅన్నప్రదానముచే పోషకులో, యవ్యుధఃశత్రువులతో యుద్ధము చేయువారో, తేషామ్, ధన్వాని, సహస్రయోజనే, అవతన్మసి.

తాత్పర్యము: కొందఱు రుద్రులు లౌకికములు వైదికములునైన సర్వమార్గములకు రక్షకులు. కొందఱు రుద్రులు అన్నము నొనఁగుటచే పోషకులు. మఱికొందఱు శత్రువులతో యుద్ధము చేయువారు. అనఁగా అస్మదనిష్ట నివారకులు. వా రందఱియొక్క ధనుస్సులను సహస్ర యోజన దేశమునందు అవతత జ్యాకములుగాఁ జేసి స్థాపించుచున్నాము. ఇరా=అన్నమ్. తస్య సమూహఃఐరమ్. ఐరమేవ ఐలమ్. తత్ బిభర్తీతి ఐలభృతఃఐలభృతఃఏవ ఐలబృదాఃఅన్నప్రదానేన పోషకా ఇత్యర్థఃయౌతి=మిశ్రీభవతి=విరోధం కరోతీతి యుఃశత్రుఃయుభిఃశత్రుభిఃసహ యుధ్యన్తీతి యవ్యుధఃఅస్మదనిష్ట నివారకా ఇత్యర్థఃఇది అష్టమ ఋక్కు.

9. అర్థము: యే=ఏ రుద్రులు, తీర్థాని=కాశీ ప్రయాగాది తీర్థములను, (రక్షితుమ్=రక్షించుటకై) సృకావన్తఃతీక్ష్ణాగ్రములైన ఆయుధవిశేషములు కలవారును, నిషఙ్గిణఃఖడ్గయుక్తులునై, ప్రచరన్తిప్రకర్షముగ సంచరించుచున్నారో, తేషామ్, ధన్వాని, సహస్రయోజనే, అవతన్మసి. సృకాఃచురకత్తులు.

తాత్పర్యము: కొందఱు రుద్రులు చురకత్తులను, మఱికొందఱు ఖడ్గములను హస్తమునందు ధరించినవారై కాశీ ప్రయాగాది తీర్థములను రక్షించుటకై తిరుగుచుందురు. వారి ధనుస్సులను సహస్రయోజన దేశమునందు అవతత జ్యాకములుగాఁ జేసి స్థాపించుచున్నాము. ఇది నవమ ఋక్కు.

10. అర్థము: యే రుద్రాఃఏ రుద్రులు, ఏతావన్తశ్చ=“సహస్రాణి సహస్రశః” ఇత్యాది ఋక్కులచే పూర్వము చెప్పఁబడినవారును, భూయాంసశ్చ=ఇంతకంటె అధికులును (ఇతరు లనేకులును), దిశఃవితస్థిరేసర్వ దిక్కులను ప్రవేశించి ఉన్నారో, తేషామ్, ధన్వాని, సహస్రయోజనే, అవతన్మసి.

తాత్పర్యము: ఏ రుద్రులు “సహస్రాణి సహస్రశః” ఇత్యాది ఋక్కులచే చెప్పఁబడినవారును, ఇంతకంటె అధికులును సర్వ దిక్కులను ప్రవేశించి ఉన్నారో, వా రందఱియొక్క ధనుస్సులను సహస్ర యోజన ప్రదేశమునందు అవతత జ్యాకములుగా స్థాపించుచున్నాము. “తేషాగ్ం సహస్రయోజనే” ఇత్యాది వాక్యము ద్వితీయ ఋక్కునుండి నవమ ఋక్కువఱకు అనుపృత్త మగునను విషయమును సూచించుటకై ఈ దశమ ఋక్కు నందు పునఃఉపాత్త మైనది. ఇది దశమ ఋక్కు.

11. అర్థము: i. యజుస్సు:– యే=ఏ రుద్రులు, పృథివ్యామ్=భూమియందు, వర్తన్తే=ఉంటున్నారో, యేషామ్=ఏ రుద్రులకు, అన్నమ్=అన్నము, ఇషవఃబాణములో, తేభ్యఃరుద్రేభ్యఃపృథివియందు ఉన్నట్టి ఆ రుద్రులకొఱకును, తేభ్యఃఅన్నమే బాణముగాఁ గల ఆ రుద్రులకొఱకును, దశ ప్రాచీఃపది అంగుళులు ప్రాగగ్రములుగాను, దశ దక్షిణాదశాంగుళులు దక్షిణ దిగగ్రములుగాను, దశ ప్రతీచీఃపది ప్రేళ్లు పశ్చిమ దిగగ్రములుగాను, దశ ఉదీచీఃదశాంగుళులు ఉత్తర దిగగ్రములుగాను, దశ ఊర్ధ్వాఃదశాంగుళులు ఊర్ధ్వ దిగగ్రములుగాను, నమఃనమస్కారము, అస్తుఅగుఁగాక. తేఆ రుద్రులు, నఃమమ్ము, మృడయన్తుసుఖింపఁజేయుదురు గాక. తేరుద్రులకు నమస్కరించిన ఆ మేము, యమ్=ఏ వైరిని, ద్విష్మఃద్వేషించుచున్నామో, యశ్చఎవఁడైతే, నఃమమ్ము, ద్వేష్టిద్వేషించుచున్నాఁడో, హే రుద్రాఃఓ రుద్రులారా!, తమ్=ఆ ఉభయవిధ వైరిని, వఃమీయొక్క, జమ్భేతెఱవఁబడిన నోటియందు, దధామిస్థాపించుచున్నాము.

ii. యజుస్సు:– యే=ఏ రుద్రులు, అన్తరిక్షేఅంతరిక్షమునందు, వర్తన్తే=ఉంటున్నారో, యేషామ్=ఏ రుద్రులకు, వాతఃవాయువు, ఇషవఃబాణములో, తేభ్యఃఆ అంతరిక్షమునందు ఉన్నట్టి రుద్రులకొఱకును, తేభ్యఃవాయువే బాణములుగాఁ గల రుద్రులకొఱకును, దశ ప్రాచీఃదశ దక్షిణాదశ ప్రతీచీఃదశ ఉదీచీఃదశ ఊర్ధ్వాఃనమఃఅస్తు. తే, నఃమృడయన్తు. తే (వయమ్), యమ్, ద్విష్మఃయశ్చ, నఃద్వేష్టి. హే రుద్రాఃతమ్, వఃజమ్భే, దధామి. (ఈ పదములకు 1 వ యజుస్సునందు అర్థమును చూడవలెను.)

iii. యజుస్సు:– యే=ఏ రుద్రులు, దివిద్యులోకమునందు, వర్తన్తే=ఉంటున్నారో, యేషామ్=ఏ రుద్రులకు, వర్షమ్=వర్షము, ఇషవఃబాణములో, తేభ్యఃవర్షము బాణములుగాఁ గల ఆ రుద్రులకొఱకును, దశ ప్రాచీఃదశ దక్షిణాదశ ప్రతీచీఃదశ ఉదీచీఃదశ ఊర్ధ్వాఃనమఃఅస్తు. తే, నఃమృడయన్తు. తే, (వయమ్), యమ్, ద్విష్మఃయశ్చ, నఃద్వేష్టి. హే రుద్రాఃతమ్, (వైరిణమ్,) వఃజమ్భే, దధామి. (అర్థము పూర్వోక్తము.)

తాత్పర్యము: "నమో రుద్రేభ్యః" ఇత్యాది మంత్రమును పృథివ్యాది లోకత్రయ భేదము ననుసరించి యజుస్త్రయముగాఁ జేసి ఇచట అర్థము వ్రాయఁబడినది. "నమో రుద్రేభ్యో యే పృథివ్యాం యేషా మన్న మిషవః" ఇత్యాదికము ప్రథమ యజుస్సు. "యేఽన్తరిక్షే యేషాం వాత ఇషవః" ఇత్యాదికము ద్వితీయ యజుస్సు. "యే దివి యేషాం వర్ష మిషవః" ఇత్యాదికము తృతీయ యజుస్సు. "తేభ్యో దశ ప్రాచీః" ఇత్యాదికము మూఁడు యజుస్సులకు సమానము.

రుద్రులు కొందఱు భూమియందును, కొందఱు అంతరిక్షమునందును, మఱికొందఱు దివియందును కలరు. భూమియందలి రుద్రులలో కొందఱు అన్నమే బాణముగాఁ గలవారై అపథ్యాన్న భక్షణమునందు ప్రవర్తించి కాని, అన్నము నిమిత్తము చౌర్యము చేయించి కాని, ప్రాణులను హింసించుచుందురు. అంతరిక్షమునఁగల రుద్రులలో కొందఱు వాయువే బాణముగాఁ గలవారై తీవ్రమైన వాయువుచే రోగమునను కలిగించి ప్రాణులను హింసించుచుందురు. దివియందుఁ గల రుద్రులలో కొందఱు వర్షమే బాణముగాఁ గల వారై అతివృష్ట్యనావృష్టులను కల్పించి ప్రాణులను హింసించుచుందురు. ఆ రుద్రుల కండఱకు ప్రాచ్యాది దిక్కులలో ఉన్నవారికి ఆ యా దిక్కుల కభిముఖముగ అంజలితో కూడిన నమస్కారము. వారు మమ్ము సుఖపెట్టుదురు గాక. ఆ రుద్రులకు నమస్కరించిన మేము ఏ శత్రువు ఉదాసీనుఁడుగ ఉన్నను ద్వేషించుచున్నామో, మేము ఉదాసీనులముగా ఉన్నను ఏ శత్రువు మమ్ము ద్వేషించుచున్నాఁడో, ఓ రుద్రులారా! ఆ ఉభయవిధ శత్రువును తెఱవఁబడిన మీ నోటియందు ఉంచుచున్నాను.

ఏకాదశానువాకము సమాప్తము.

చతుర్థాష్టకమునందు పంచమ ప్రపాఠకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే షష్ఠః ప్రపాఠకః।

తత్ర ప్రథమోఽనువాకః।

హరిః ఓమ్

మూలము: [1]అశ్మన్నూర్జం పర్వతే శిశ్రియాణాం వాతే పర్జన్యే వరుణస్య శుష్మే। అద్భ్య ఓషధీభ్యో వన స్పతిభ్యోఽధి సంభృతాం తాం న ఇషమూర్జం ధత్త మరుతః సగ్ం రరాణాః। [2]అశ్మగ్ంస్తే క్షుదముం తే శుగృచ్ఛతు యం ద్విష్మః। [3]సముద్రస్య త్వా ఽవాకయాఽగ్నే పరి వ్యయా మసి। పావకో అస్మభ్యగ్ం శివో భవ। [4]హిమస్య త్వా జరాయుణాఽగ్నే పరి వ్యయామసి। పావకో అస్మభ్యగ్ం శివో భవ। [5]ఉప (గ)జ్మన్నుప వేతసే ఽవత్తరం నదీష్వా। అగ్నే పిత్త మపామసి। [6]మణ్డూకి తాభిరా గహి సేమం నో యజ్ఞమ్। పావకవర్ణగ్ం శివం కృధి। [7]పావక ఆ చితయన్త్యా కృపా। క్షామన్రురుచ ఉషసో న భానునా। [8]తూర్వన్న యామన్నేతశస్య నూ రణ ఆ యో ఘృణే। న తృషాణో అజరః। [9]అగ్నే పావక రోచిషా మన్ద్రయా దేవ జిహ్వయా। ఆ దేవాన్ (అ)వక్షి యక్షి చ। [10]స నః పావక దీదివోఽగ్నే దేవాగ్ం ఇహాఽఽ వహ। ఉప యజ్ఞగ్ం హవిశ్చ నః। [11]అపామిదం న్యయనగ్ం సముద్రస్య నివేశనమ్। అన్యం తే అస్మత్తపన్తు హేతయః పావకో అస్మభ్యగ్ం శివో భవ। [12]నమస్తే హరసే శోచిషే నమస్తే అస్త్వర్చిషే। అన్యం తే అస్మత్తపన్తు హేతయః పావకో అస్మభ్యగ్ం శివో భవ। [13]నృషదే

వట్ (3)అప్సుషదే వడ్వనసదే వడ్బర్హిషదే వట్సువర్విదే వట్। [14]యే దేవా దేవానాం యజ్ఞియా యజ్ఞియానాగ్ం సంవత్సరీణముప భాగమాసతే। అహుతాదో హవిషో యజ్ఞే అస్మిన్నూర్వయం జుహుధ్వం మధునో ఘృతస్య। [15]యే దేవా దేవేష్వధి దేవత్వ మాయన్యే బ్రహ్మణః పుర ఏతారో అస్య। యేభ్యో నర్తే పవతే ధామ కిం చన న తే దివో న పృథివ్యా అధి స్నుషు। [16]ప్రాణదాః (4)అపానదా వ్యానదా శ్చక్షుర్దా వర్చోదా వరివోదాః అన్యం తే అస్మత్తపన్తు హేతయః పావకో అస్మభ్యగ్ం శివో భవ। [17]అగ్నిస్తిగ్మేన శోచిషా యగ్ంసద్విశ్వం న్యత్రిణమ్। అగ్నిర్నో వగ్ంసతే రయిమ్। [18]సైనాఽనీకేన సువిదత్రో అస్మే యష్టా దేవాగ్ం అయజిష్ఠః స్వస్తి। అదబ్ధో గోపా ఉత నః పరస్పా అగ్నే ద్యుమదుత రేవద్దీదిహి ॥ ౫ ॥

(ఉప దేవాన్వట్ ప్రాణదా శ్చతుశ్చత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే షష్ఠప్రపాఠకే ప్రథమోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: చితి సంపూర్తియైన పిమ్మట పంచమప్రపాఠకమున రుద్రహోమము పర్ణించబడినది. ఈ షష్ఠప్రపాఠకమునందు అగ్ని సంస్కృతి చెప్పఁబడియున్నది. పరిషేచనము మొదలు అగ్నిసంస్కారములు మొదటి ఆయిదు అనువాకములందు చెప్పఁబడినవి. శేషభాగము అశ్వమేధమునకు సంబంధించినది.

1. అర్థము: హే మరుతః!=ఓ వాయువులారా!, సంరరాణాః=బాగుగ దానశీలురైన మీరు, ఊర్జమ్=అగ్న్యాది గత బల హేతువును, అశ్మన్=మేరు వింధ్య హిమవదాది పర్వతమునందు, వాతే=ప్రచండ వాయువునందు, పర్జన్యే=వర్షింప సమర్థమైన ప్రౌఢమేఘమునందు, వరుణస్య శుష్మే=వరుణ సంబంధి జలమునందును, శ్రిశ్రియాణామ్=ఆశ్రిత మైనదియు, అద్భ్యః=జలములనుండి, ఓషధీభ్యః=వ్రీహి యవాదులనుండి, వనస్పతిభ్యః=ఉదుంబరాది వృక్షములనుండియు, అధిసంభృతామ్=అధికముగ సంపాదించఁబడినదియు, ఊర్జమ్=బల హేతువునగు, తామ్ ఇషమ్=ఆ అన్నమును, ధత్త=సంపాదించుఁడు.

తాత్పర్యము: ఓ వాయువులారా! పర్వతాదులందు ఆశ్రయించి సారముగా నున్నదియు, జలాదులనుండి సంపాదించఁబడినదియు, మాకు బలహేతు వైనదియునగు అన్నము నాసఁగుడు. ఆధ్వర్యుఁడు ఉదక పూర్ణమైన పాత్రమును తీసికొని, "అశ్మన్వార్జమ్" అను మంత్రమును పఠించుచు అగ్నికి ప్రదక్షిణముగ మూఁడు మారులు పరిషేచనము చేయుచు తాను అగ్నికి చుట్టు తిరుగవలెను.

2. అర్థము: హే అశ్మన్!=పాషాణ సదృశుఁడవైన ఓ అగ్నీ! తే=నీయొక్క, క్షుత్=క్షుద్బాధయు, తే=నీయొక్క, శుక్=సంతాపమును, యమ్=ఏ శత్రువును, ద్విష్మః=ద్వేషించుచున్నామో, తత్=ఆ ఉభయము, అముమ్=ఈ ద్వేషించఁబడుచున్న శత్రువును, ఋచ్ఛతు=పొందుఁగాక.

తాత్పర్యము: ఇష్టకాదులచే దృఢముగ నిష్పాదితుఁడ వగుటచే పాషాణ సదృశుఁడవైన ఓ యగ్నీ! నీ క్షుద్బాధ, నీ సంతాపము మేము ద్వేషించుచున్న శత్రువును పొందుఁగాక. అధ్వర్యుఁడు ఈ మంత్రమును పఠించుచు పరిషేచనము చేయకుండ అగ్నికి చుట్టు తిరుగవలెను.

3. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, త్వా=నిన్ను, సముద్రస్య=సముద్ర సంబంధియైన, అవాకయా=శైవాలముచే (నీటి పాఁచిచే), పరివ్యయామసి=అంతటను వివిధముగ ఆకర్షించుచున్నాను. (త్వమ్=నీవు,) అస్మభ్యమ్=మాకొఱకు, పావకః=శోధకుఁడవు, శివః=శాంతుఁడవును, భవ=కమ్మా.

తాత్పర్యము: ఓ అగ్నీ! నిన్ను సముద్ర సంబంధియైన శైవాలముచే అంతటను ఆకర్షించుచున్నాను. నీవు మా కొఱకు శోధకుఁడవు, శాంతుఁడవు నగుము. ఒక పొడవైన వెదురునందు శైవాలమును, వేతస శాఖను (ఒకానొక తీఁగను), మండూకమును కట్టి "సముద్రస్య త్వా" ఇత్యాదులైన ఏడు ఋక్కులచేఁగాని, ఎనిమిది ఋక్కులచేఁగాని అగ్నిని వివిధముగ లాగవలెను. ఇది ప్రథమ ఋక్కు.

4. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, త్వా=నిన్ను, హిమస్య=శైత్యమునకు, జరాయుణా=మావివలె ఉత్పత్తి స్థానమైన శైవాలముచే, పరివ్యయామి=అంతటను వివిధముగ లాగుచున్నాను. త్వమ్, అస్మభ్యమ్, పావకః, శివః భవ. (అర్థము 3వ మంత్రవ్యాఖ్యానమున ప్రాయబడినది.)

తాత్పర్యము: ఓ యగ్నీ! నిన్ను చల్లఁదనమునకు మావివలె ఉత్పత్తి స్థానమైన శైవాలముచే అంతటను వివిధముగ లాగుచున్నాము. నీవు మాకొఱకు శోధకుఁడవు శాంతుఁడవును కమ్మా. ఇది ద్వితీయ ఋక్కు. వినియోగము పూర్వము చెప్పఁబడినది.

5. అర్థము: హే అగ్నే!, త్వమ్, జ్మన్=పృథివియందు, ఉప=ఉపగతుఁడవై (చేరినవాఁడవై, వర్తసే=ఉంటున్నావు.) వేతసే=ప్రవ్బచెట్టునందు, ఉప=ఉపగతుఁడవై, వర్తసే. నధీష్వా=నదీ జలములందుఁ గూడ, అవ తరమ్=అతిశయముగ రక్షణము కలుగునట్లుగా, ఉప=చేరినవాఁడవై, వర్తసే=ఉంటున్నావు. త్వమ్=నీవు, అపామ్=ఉదకములయొక్క, పిత్తమ్=తేజస్సువు, అసి=అగుచున్నావు.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు పృథివియందు ప్రవ్బచెట్టునందును చేరి ఉంటున్నావు. ఆ విధముగ నదులయందుఁ గూడ రక్షణము కలుగునట్లుగ ఉంటున్నావు. మఱియు ఉదకములయొక్క తేజస్సు వగుచున్నావు. వినియోగము పూర్వోక్తము. ఇది తృతీయ ఋక్కు.

6. అర్థము: హే మణ్డూకి!=ఓ మండూక జాతీయమా!, తాభిః=సమనంతరోక్తములైన ఋక్కులతో కూడ, ఆగహి=రమ్ము. సా=అటువంటి నీవు, ఇమమ్=ఈ అనుష్ఠించఁబడుచున్న, నః=మాయొక్క, యజ్ఞమ్=యజ్ఞమును, పావక వర్ణమ్=అగ్నిసమాన తేజస్సు కలదిగాను, శివమ్=శాంతమునుగాను, కృధి=చేయుము. మణ్డూకి=ఆఁడు కప్ప. చిఱుకప్ప.

తాత్పర్యము: ఓ మండూక జాతీయమా! పమనంతరోక్తములైన ఋక్కులతో కూడ రమ్ము. ఆటువంటి నీవు మేము అనుష్ఠించుచున్న ఈ యజ్ఞమును అగ్నిసమాన తేజస్కముగాను, ఫలప్రద మగుటచే శాంతమునుగాను చేయుము. వినియోగము పూర్వోక్తము. ఇది చతుర్థ ఋక్కు.

7. అర్థము: హే మణ్డూకిః=ఓ మండూక జాతీయమా!, పావకే=ఈ యగ్ని విషయభూతుఁడగుచుండఁగా, చితయన్త్యా=చయనము చేయునట్టి, కృపా (కృపయా యుక్తా)=సామర్థ్యముతో కూడినదానవై, ఆ (గచ్ఛ)=రమ్ము. క్షామన్=భూమియందు, అయమ్=ఈ అగ్ని, ఉషసః న భానునా=ఉషఃకాల సంబంధి ప్రకాశముచేతవలె, రురుచే=ప్రకాశించెను.

తాత్పర్యము: ఓ మండూక జాతీయమా! ఈ యగ్ని విషయ చయనమునకై సామర్థ్యముతో కూడినదానవై ఇచ్చటకు రమ్ము. నీవు రాఁగానే ఈ యగ్ని ఉషఃకాల సంబంధి ప్రకాశముచే పదార్థములు ప్రకాశించువిధముగ భూమియందు ప్రకాశించెను. (మండూకమునకు అగ్ని వికర్షణ సాధనత్వము పంచమకాండము నందలి చతుర్థ ప్రపాఠకస్థ చతుర్థానువాకమునందు వివరించఁబడును. వినియోగము పూర్వోక్తము) ఇది పంచమ ఋక్కు.

8. అర్థము: యః=ఏ అగ్ని, ఏతనస్య=గమన కుశలమైన అశ్వమునకు, యామన్=నియామకమైన, రణే=యుద్ధమునందు, తూర్వన్న=పరసైన్యములను హింసించుచున్నవానివలె, ఆఘృణే ను=అంతటను దీపించుచున్నాఁడో, సః=ఆ అగ్ని, అజరః=జరా రహితుఁడు, తతృషాణః=తృష్ణాయుక్తుఁడును, న=అగుటలేదు.

తాత్పర్యము: లోకమునందు శీఘ్రగమన స్వభావము గల అశ్వమును ఎడమ చేతిలోని గుఱ్ఱపు కళ్లెముతో గట్టిగా నియమనము చేసి (నిలిపి) యుద్ధమునందు ప్రవర్తించు పురుషుఁడు పరసైన్యములను హింసించుచు త్వరపడుట లేని విధముగ ఈ యగ్ని ప్రజ్వలించుచున్నాఁడు. ఒకప్పుడును జీర్ణుఁ డగుట లేదు. తృష్ణాయుక్తుఁడగుట లేదు. తృప్తుఁ డగును. (తృష్ణ=దప్పి.) వినియోగము పూర్వోక్తము. ఇది షష్ఠ ఋక్కు.

9. అర్థము: హే పావకః=శోధకుఁడవైన ఓ యగ్నీ!, రోచిషా=దీప్తి కలదియు, మన్ద్రియా=పన్ననిదియునగు, జిహ్వయా=నాలుకతో (వాక్కుతో), దేవాన్=దేవతలను, ఆవక్షి=ఆవహించుము. చ=మఱియు, యక్షి=యజించుము.

తాత్పర్యము: ద్యోతనాత్మకుఁడవైన ఓ యగ్నీ! దీప్తిమంతము శ్లష్ణమునైన వాక్కుతో దేవత నావహించుము. యాగము చేయుము. ఇది సప్తమ ఋక్కు.

10. అర్థము: పావకః=శోధకుఁడవును, దీదివః=దీపించుచున్నవాఁడవునగు, హే అగ్నే!=ఓ అగ్నీ!, నః=మాకొఱకు, దేవాన్=దేవతలను, ఇహ=ఈ కర్మయందు, ఆవహ=ఆవహించుము. నః=మాయొక్క, యజ్ఞమ్=ఈ యజ్ఞమును, హవిశ్చ=హవిస్సును, ఉప=దేవ సమీపమునందు పొందించుము.

తాత్పర్యము: శోధకుఁడవు, ద్యోతనాత్మకుఁడవునగు ఓ యగ్నీ! మాకొఱకు దేవతలను ఈ యజ్ఞమునందు ఆవహించుము. మా యీ యజ్ఞమును, హవిస్సును దేవతల సమీపమున పొందించుము. ఇది అష్టమ ఋక్కు.

11. అర్థము: ఇదమ్=ఈ చిత్యాగ్నిస్థానము, అపామ్=ఉదకములకు, న్యయనమ్=నియమముగ ప్రాప్తిస్థానము. సముద్రస్య=సముద్రమునకు, నివేశనమ్=గృహ స్థానీయము. తద్రూపాః హే అగ్నే!=తద్రూపుఁడవైన ఓ యగ్నీ!, తే=నీయొక్క, హేతయః=ఆయుధములు, అస్మత్=మాకంటె, అన్యమ్=ఇతరుని(విరోధిని), తపన్తు=బాధించుఁగాక. అస్మభ్యమ్=మాకొఱకు, పావకః=శుద్ధుఁడవు, శివః=శాంతుఁడవును, భవ=అగుము.

తాత్పర్యము: యాగము ద్వారా కూడ ఉదకములు పొందఁబడుచున్నవి. కనుక, ఈ చిత్యాగ్ని స్థానము ఉదకములకు నియమముగ ప్రాప్తిస్థానము. ఉదకములు బహుశమ్ములు కనుక సముద్రమునకు గృహస్థానీయము. అటు వంటి ఓ అగ్నీ! నీ ఆయుధములు మా శత్రువును బాధించుఁగాక. మా కొఱకు నీవు శుద్ధుఁడవు, శాంతుఁడవు నగుము. ఈ మంత్రమును, నమస్తే హరసే" అను మంత్రమును పఠించుచు చిత్యాగ్నిని అధిరోహించవలెను.

12. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, తే=నీయొక్క, హరసే=రసములను హరించునదియు, శోచిషే=శోషణ హేతువునగు తేజస్సుకొఱకు, నమః=నమస్కారము, అస్తు=అగుఁగాక. (కిం చ=మఱియు,) తే=నీయొక్క, అర్చిషే=పదార్థములను ప్రకాశింపఁజేయు తేజస్సుకొఱకు, నమః, అస్తు. తే, హేతయః, అస్మత్, అన్యమ్, తపస్తు. అస్మభ్యమ్, పావకః, శివః, భవ. (ఈ వాక్యమునకు పూర్వమంత్రమున అర్థము వ్రాయఁబడినది.)

తాత్పర్యము: ఓ యగ్నీ! నీ తేజస్సు రసములను హరించునది. శోషణ హేతువు. పదార్థములను ప్రకాశింపఁజేయునది. అటువంటి నీ తేజస్సునకు నమస్కారము. శేషము పూర్వోక్తము. వినియోగము పూర్వోక్తము.

13. అర్థము: నృషదే=మనుష్యులందు జాఠరాగ్ని రూపమున ఉంటున్న అగ్నికొఱకు, వట్=హవిస్సు ఈయఁబడినది. అప్సుషదే=ఉదకములందు బాడబాగ్ని రూపమున ఉంటున్న అగ్నికొఱకు, వట్=హవిస్సు ఈయఁబడినది. వనసదే=వనమునందు దావాగ్ని రూపమున ఉంటున్న అగ్నికొఱకు, వట్. బర్హిషదే=యజ్ఞమునందు ఆహవనీయాది రూపమున ఉంటున్న అగ్నికొఱకు, వట్. సువర్విదే=ఆదిత్యరూపమున స్వర్గమున పొందిన అగ్నికొఱకు, వట్. నృషు=మనుష్యేషు, జాఠరాగ్నిరూపేణ సీదతీతి నృషత్. తస్మై నృషదే. అప్సు సీదతీతి అప్సుషత్, 'వనసత్' ఇత్యాదులకు కూడ వ్యుత్పత్తి ఈ విధముగనే గ్రహించవలెను.

తాత్పర్యము: తాత్పర్యము స్పష్టము. ఈ మంత్రమున "నృషదే వట్" ఇత్యాది వాక్యములు అయిదు కలవు. ఈ అయిదు వాక్యములను (మంత్రములను) పఠించుచు ఉత్తరవేది యందలి అగ్నియందు హోమము చేయవలెను.

14. అర్థము: యజ్ఞియానామ్=యజ్ఞసంబంధులైన, దేవానామ్=ఇంద్రాది దేవతల సంబంధములైన, యజ్ఞియాః=యజ్ఞ సంబంధములైన, యే=ఏ ప్రాణాదులు, సంవత్సరీణమ్=సంవత్సర సాధ్యమైన, భాగమ్=చిత్యాగ్ని భాగమును, ఉపాసతే=సేవించుచున్నవో, హే అహుతాదః!=అటువంటి అహుతాదులైన ఓ ప్రాణాదులారా!, అస్మిన్ యజ్ఞే=ఈ యజ్ఞమునందు, హవిషః=(మాచే హోమము చేయఁబడుచున్న) హవీరూపమైన, మధునః=మధురమైన, ఘృతస్య=ఆజ్యముయొక్క, భాగమ్=భాగమును, స్వయమ్=స్వయముగ, జుహుధ్వమ్=స్వీకరించుఁడు.

తాత్పర్యము: హవిర్భుక్కులైన ఇంద్రాదులు దేవతలే. శరీర నిర్వాహకములైన ప్రాణాపానాదులు దేవతలే. కనుక దేవతలు రెండు విధములుగా నున్నారు. 'దీవ్యన్తీతి దేవాః' అను వ్యుత్పత్తి ఉభయులకు వర్తించును. ఇంద్రాది దేవతలు యజ్ఞముచే పూజింపఁదగినవారు కనుక యజ్ఞియులు. ప్రాణాదులు యజ్ఞముచే పూజకములు కనుక యజ్ఞియములే. యజ్ఞియులైన ఇంద్రాది దేవతల సంబంధములైన యజ్ఞియములైన ప్రాణాదులు హుతమును భక్షించునవి కావు కనుక, అహుతాదులగును. హుతమును భక్షించువారు హుతాదులు

ఇంద్రాదులు. ఆహుతాదులైన ఓ ప్రాణాదులారా! ఈ యజ్ఞమునందు మాచే హోమము చేయఁబడుచున్న మధుర ఘృతముయొక్క భాగమును నేను చేయు స్వాహాకార సమర్పణము లేకుండనే స్వయముగ స్వీకరించుఁడు. రెండు ఋక్కులను పఠించుచు దర్భముష్టితో మధు మిశ్రితమైన దధిని అగ్నియందు అవోక్షణము చేయవలెను. అవోక్షణము=చల్లుట. ఆ రెండు ఋక్కులలో ఇది ప్రథమ ఋక్కు.

15. అర్థము: యే దేవాఃఏ ప్రాణములు, దేవేషుఇంద్రాది దేవతలందు, అధిఅధిష్ఠించి, దేవత్వమ్దేవతా ధర్మమును, ఆయన్పొందినవో, యేఏ ప్రాణములు, అస్య బ్రహ్మణఃపరివృఢుఁడైన ఈ అగ్నికి, పురఃఏతారఃనిర్వాహకములో, (కిం చమఱియు,) యేభ్యఃఋతేఏ ప్రాణములు లేకుండ, కిం చన ధామమనుష్యులకు కొంచెము స్థానము కూడ, న పవతేశుద్ధ మగుట లేదో, తేఆ ప్రాణ రూప దేవతలు, దివఃన=దివియందును ఉండుట లేదు. పృథివ్యాఃన=పృథివియందును ఉండుట లేదు. స్నుషు అధిపర్వత సానుసదృశములైన శరీర గత చక్షురాది గోళకములందు ఆశ్రయించి, వర్తన్తేఉంటున్నవి. దివఃదివి. పృథివ్యాఃపృథివ్యామ్.)

తాత్పర్యము: ప్రాణములు దేవతల నాశ్రయించి ఉండుటచే దేవత్వమును పొందినవి. ప్రాణములు ఉన్నప్పుడే ఇంద్రాది మూర్తులుగా వ్యవహరించఁబడుచున్నారు. పరివృఢుఁడైన చిత్యాగ్నిని ప్రాణములు లేనిచో నిర్వహింప సాధ్యము కాదు కనుక, ప్రాణములే చీయమానాగ్ని నిర్వాహకములగుచున్నవి. అట్టి ప్రాణరూప దేవతలు స్వర్గమునందుఁ గాని, భూమియందుఁ గాని ఉండుట లేదు. మఱేమనఁగా- పర్వత సానుసదృశములైన శరీరగత చక్షురాది గోళకములందు ఉంటున్నవి. పూర్వోక్త వినియోగమున ఇది ద్వితీయ ఋక్కు.

16. అర్థము: హే అగ్నేఃఓ అగ్నీ!, త్వమ్నీవు, ప్రాణదాఃయజమానునికొఱకు ప్రాణము నొసఁగువాఁడవు, అసిఅగుచున్నావు, అపానదాఃఅపానము నొసఁగువాఁడవు, అసి. వ్యానదాఃవ్యానము నొసఁగువాఁడవు, అసి. చక్షుర్దాఃచక్షురింద్రియము నొసఁగువాఁడవు, అసి. వర్చోదాఃబలము నొసఁగువాఁడవు అసి వరివోదాఃపూజ నొసఁగువాఁడవు, అసి. ఇచట బల వాచకమైన 'వర్చ' శబ్దముచే పుత్ర పౌత్రాది ప్రజలు, పూజా వాచకమైన 'వరివ' శబ్దముచే పశువులును ఉపలక్షింపఁబడుచున్నారు. తే, హేతయఃఅస్మత్, అన్యమ్, తపన్తు. త్వమ్, అస్మభ్యమ్, పావకఃశివఃభవ. అర్థము పూర్వోక్తము.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీవు యజమానునకు ప్రాణాపానాదుల నొసఁగువాఁడవు. నీ ఆయుధములు మా శత్రువును బాధించుఁగాక. నీవు మా కొఱకు శుద్ధుఁడవు, శాంతుఁడవును కమ్ము. ఈ మంత్రమును పఠించుచు అగ్నినుండి దిగవలెను.

17. అర్థము: అయమ్ఈ చీయమానాగ్ని, తిగ్మేనతీక్ష్ణమైన, శోచిషాజ్వాలచే, అత్త్రిణం విశ్వమ్రాక్షసాది సర్వ విరోధిని, నియంసన్నియమించుఁగాక (నశింపఁజేయుఁగాక). (కిం చమఱియు,) అగ్నిఃఈ యగ్ని, నఃమాకొఱకు, రయిమ్ధనమును, వంసతేకలుగఁజేయుటకు ఇచ్ఛయించుఁగాక. అత్త్రిమ్అదనశీలం బాధకమ్ అనిష్టమ్. తత్ అస్తీతి అత్త్రి, తమ్ అత్త్రిణమ్.

తాత్పర్యము: ఈ చీయమానాగ్ని తీక్ష్ణ జ్వాలచే రాక్షసాదులైన సర్వ విరోధులను నశింపఁజేయుఁగాక. మఱియు ఈ యగ్ని మాకు ధనము నొసఁగుటకు ఇచ్ఛయించుఁగాక. రెండు ఋక్కులను పఠించుచు అగ్నికి ఒక ఆహుతిని హోమము చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

18. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, ఏనా అనీకేన=ఈ జ్వాలా సమూహముచే, సువిదత్రః=బాగుగ తెలియఁబడువాఁడవును, అస్మే=మాకొఱకు, దేవాన్=దేవతల నుద్దేశించి, యష్టా=యాగనిష్పాదకుఁడవును, స్వస్తి=విఘ్న రాహిత్యము కలుగునట్లుగ, ఆయజిష్ఠః=సర్వ యాగమును సమాప్తము చేయువాఁడవును, అదబ్ధః=ఎవని చేతను హింసింపఁబడనివాఁడవును, గోపాః=మంత్ర రక్షకుఁడవును, ఊత=మఱియు, నః=మాకు, పరస్పాః=అతిశయముగ పాలకుఁడవునగు, సః (త్వమ్)=ఆ నీవు, ద్యుమత్=దీపించుచున్నదియు, ఊత=మఱియు, రేవత్=బహుధనయుక్తమునైన గృహ క్షేత్రాదికమును, దిదీహి=ప్రకాశింపఁజేయుము.

తాత్పర్యము: ఓ అగ్నీ! 'సువిదత్రః' ఇత్యాది విశేషణ విశిష్టుఁడవైన నీవు దీపించుచున్నదియు, బహుధన యుక్తమైన దియునగు గృహ క్షేత్రాదికమును ప్రకాశింపఁజేయుము. పూర్వోక్త వినియోగమున ఇది ద్వితీయ ఋక్కు. 'సః+ఏనా=స ఏనా' అని ఉండవలెను. ఏనా=ఏనేన. ఇవి వైదికైక ప్రయోగములు.

ప్రథమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే షష్ఠప్రపాఠకే ద్వితీయోఽనువాకః।

మూలము: [1]య ఇమా విశ్వా భువనాని జుహ్వదృషిర్హోతా నిషసాదా పితా నః। స ఆశిషా ద్రవిణ మిచ్ఛ మానః పరమచ్ఛదో వర ఆ వివేశ। [2]విశ్వకర్మా మనసా యద్విహాయా ధాతా విధాతా పరమోత సందృక్। తేషామిష్టాని సమిషా మదన్తి యత్ర సప్తర్షీన్పర ఏకమాహుః। [3]యో నః పితా జనితా యో విధాతా యో నః సతో అభ్యా సజ్జజాన (౧)యో దేవానాం నామధా ఏక ఏవ తగ్ం సంప్రశ్నం భువనా యన్త్యన్యా। [4]త ఆఽయజన్త ద్రవిణగ్ం సమస్మా ఋషయః పూర్వే జరితారో న భూనా। అసూర్తా సూర్తా రజసో విమానే యే భూతాని సమకృణ్వన్నిమాని। [5]న తం విదాథ య ఇదం జజానాన్య ద్యుష్మాక మన్తరం బభూవ। నీహారేణ ప్రావృతా జల్ప్యా చాసుతృప ఉక్థశాస శ్చరన్తి। [6]పరో దివా పర ఏనా (౨)పృథివ్యా పరో దేవేభి రసురైర్గుహా యత్। కగ్ంస్విద్గర్భం ప్రథమం దధ్ర ఆపో యత్ర దేవాః సమగచ్ఛన్త విశ్వే। [7]తమిద్గర్భం ప్రథమం దధ్ర ఆపో యత్ర దేవాః సమగచ్ఛన్త విశ్వే। అజస్య నాభావధ్యేక మర్పితం యస్మిన్నిదం విశ్వం భువనమధి శ్రితమ్। [8]విశ్వకర్మా హ్యజనిష్ట దేవ ఆదిద్గన్ధర్వో అభవద్ద్వితీయః। తృతీయః పితా జనితౌషధీనామ్ (౩)అపాం గర్భం వ్యదధా త్పురుత్రా। [9]చక్షుషః పితా మనసా హి ధీరో ఘృతమేనే అజనన్న్నమానే। యదేదన్తా అదదృగ్ంహన్త పూర్వ ఆదిద్ద్యావాపృథివీ అప్రథేతామ్। [10]విశ్వతశ్చక్షురుత విశ్వతోముఖో విశ్వతోహస్త ఉత

విశ్వతస్పాత్। సం బాహుభ్యాం నమతి సం పతత్రైర్ద్యావాపృథివీ జనయన్దేవ ఏకః। [11]కిగ్ంస్వి
దాసిదధిష్ఠాన మారమ్భణం కతమత్స్వ త్కిమాసీత్। యది భూమిం జనయన్ (ళ)విశ్వకర్మా
వి ద్యామౌర్ణోన్మహినా విశ్వచక్షాః। [12]కిగ్ంస్విద్వనం క ఉ స వృక్ష ఆసీద్యతో ద్యావాపృథివీ
నిష్టతక్షుః। మనీషిణో మనసా పృచ్ఛతేదు తద్యదధ్యతిష్ఠ ద్భువనాని ధారయన్। [13]యా తే
ధామాని పరమాణి యాఽవమా యా మధ్యమా విశ్వకర్మన్నుతేమా। శిక్షా సఖిభ్యో హవిషి
స్వధావః స్వయం యజస్వ తనువం జుషాణః। [14]వాచస్పతిం విశ్వకర్మాణ మూతయే (ఴ)
మనోయుజం వాజే అద్యా హువేమ। స నో నేదిష్ఠా హవనాని జోషతే విశ్వశంభూ రవసే
సాధుకర్మా। [15]విశ్వకర్మ న్హవిషా వావృధానః స్వయం యజస్వ తనువం జుషాణః। ముహ్య
న్త్వన్యే అభితః సపత్నా ఇహాస్మాకం మఘవా సూరిరస్తు। [16]విశ్వకర్మ న్హవిషా వర్ధనేన
త్రాతార మిన్ద్ర మకృణో రవధ్యమ్। తస్మై విశః సమనమన్త పూర్వీరయ ముగ్రో విహవ్యో
యథాఽసత్। [17]సముద్రాయ వయునాయ సిన్ధూనాం పతయే నమః। నదీనాగ్ం సర్వాసాం
పిత్రే జుహుతా విశ్వకర్మణే విశ్వాహాఽమర్త్యగ్ం హవిః ॥ ౬ ॥

(జజ్ఞానైనౌషధీనాం భూమిం జనయన్నుతయే నమో నవ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే షష్ఠప్రపాఠకే ద్వితీయోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: ప్రథమానువాకమునందు పరిషేచనాదికము అభిహిత మైనది. ద్వితీయానువాకమునందు సూక్తములచే హోమములు చెప్పఁబడుచున్నవి. ఈ ద్వితీయానువాకమునందు రెండు సూక్తములు కలవు. ప్రతి సూక్తమునందు ఎనిమిదేసి ఋక్కు- లున్నవి. ఈ సూక్తములచేత రెండు ఆహుతులను హోమము చేయవలెను. స్రుచములోనికి పదునాఱు మారులు ఆజ్యమును తీసికొని హోమము చేయవలెను. ఈ హోమములు వైశ్వకర్మణ నామకములు.

1. అర్థము: యఃఁ=ఏ విశ్వకర్మయైన పరమేశ్వరుఁడు, ఇమా విశ్వా భువనాని=ఈ పృథివ్యాది సర్వ లోకములను, జుహ్వత్=ప్రళయ కాలమున స్వాత్మయందు ఆహుతి ప్రక్షేపమువలె సంహరించుచు, ఋషిఃఁ=అతీంద్రియ ద్రష్టయైన సర్వజ్ఞుఁడును, హోతా=సంసార హోమకర్తయు, నఃఁ=మాకు, పితా=జనకుఁడునై, నిషసాదా(ద)=స్వయముగ ఉండెనో, సఃఁ=ఆ(అటువంటి) పరమేశ్వరుఁడు, ఆశిషా=“బహు స్యాం ప్రజాయేయ” అనెడి పునస్సృష్టిచే, ద్రవిణమ్=ధనోపలక్షితమైన జగద్భోగమును, ఇచ్ఛమానఃఁ=అపేక్షించుచున్నవాఁడగుచు, పరమచ్ఛదఃఁ=పరమమైన స్వకీయ పరమార్థ రూపమును ఆవరించుచున్నవాఁడై, పరే=తాను సృష్టించుకొనిన హృదయ మధ్యవర్తియగు పుండరీక స్థానమునందు, ఆవివేశ=జీవరూపమున ప్రవేశించెను.

తాత్పర్యము: పరమేశ్వరుఁడు ప్రళయ కాలమునందు ఈ పృథివ్యాది లోకముల నన్నింటిని ఆహుతి నగ్నియందు ఉంచిన విధముగ తనయందు సంహరించుచు (లయింపఁజేయుచు) అతీంద్రియ ద్రష్టగాను, సర్వజ్ఞుఁడుగాను, సంసార హోమకర్తగాను, మాకు తండ్రిగాను స్వయముగ ఉండెను. ప్రళయ కాలము రాఁగానే పరమేశ్వరుఁడు సర్వ లోకములను సంహరించి మనకు కూడ సంహర్తయు, మఱల సృష్టయు నగుచు స్వయముగ ఒక్కఁడుగా నుండెను. కనుకనే సర్వోపనిషత్తులు “ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీన్నాన్యత్కించన మిషత్స దేవ సోమ్యేదమగ్ర ఆసీత్” అని చెప్పుచున్నవి. అటువంటి పరమేశ్వరుఁడు “బహు స్యాం ప్రజాయేయేతి”=“మఱల సృష్టించవలెననెడి” ఇచ్ఛచే ధనోపలక్షితమైన జగద్భోగము నపేక్షించినవాఁడై తనదియేయైన పరమార్థ రూపమును ఆవరించుచు, తాను సృష్టించిన శరీర మధ్యవర్తియగు హృదయ పుండరీకమునందు జీవరూపమున ప్రవేశించెను. ఈ విషయ మంతయు ఉపనిషత్తునందు “సోఽకామయత। బహు స్యాం ప్రజాయేయేతి। స తపోఽతప్యత। స తపస్తప్త్వా। ఇదగ్ం సర్వమసృజత। యదిదం కిఞ్చ। తత్సృష్ట్వా। తదేవానుప్రావిశత్” ఈ విధముగ ఆమ్నాత మైనది. ఇది ప్రథమ సూక్తమునందు ప్రథమ ఋక్కు.

2. అర్థము: అయమ్=ఈ పరమేశ్వరుఁడు, యత్=ఏ కారణమువలన, మనసా=సంకల్పమాత్రముచే, విశ్వకర్మా=విశ్వ విషయములైన సృష్టి స్థితి సంహార రూప కర్మలు కలవాఁడో, తత్=ఆ కారణమువలన, ధాతా=ఉత్పాదకుఁడు, విధాతా=పోషకుఁడు, విహాయాఃఁ=సంహర్త, ఉత=మఱియు, పరమా=సర్వోత్కృష్టుఁడు, సందృక్=సర్వజ్ఞుఁడును, భవతి=అగుచున్నాఁడు. యత్ర పరే=ఏ పరమేశ్వరునియందు, సప్తర్షీన్=మరీచి, అత్రి ప్రభృతులైన సప్తర్షులను, ఏకమ్=ఏకీభూతులనుగా, ఆహుఃఁ=వేదాంత పారగులు చెప్పుచున్నారో, సఃఁ=ఆ పరమేశ్వరుఁడు, తేషామ్=ఆ సప్తర్షులకు,-ఇష్టాని=అపేక్షితములైన స్థానములను, ఇషా=స్వేచ్ఛామాత్రముచే, సంపాదయతీతి=సంపాదించుచున్నాఁడని, తే=ఆ మహర్షులు, మదయన్తి=సంతోషించుచున్నారు.

తాత్పర్యము: పరమేశ్వరుఁడు సత్యసంకల్పుఁడు కనుక, సంకల్పమాత్రముచే విశ్వవిషయములైన సృష్టి స్థితి సంహార రూప కర్మలను చేసెను. అతనికి ఆ కర్మలందు సత్యత్వాదులే సాధనములు. విశ్వకర్మఁడు కనుక ఆ పరమేశ్వరుఁడు ధాత, విధాత, విహాయసుఁడు, మఱియు సర్వోత్కృష్టుఁడు, సర్వజ్ఞుఁడును అని చెప్పఁబడుచున్నాఁడు. అనేకులుగా కనఁబడుచున్న మరీచి, అత్రి ప్రభృతులైన సప్తర్షులు సృష్టికి పూర్వము పరమేశ్వరునియందు ఏకీభూతులని వేదాంత పారగులు చెప్పుచున్నారు. ఆ పరమేశ్వరుఁడును ఆ సప్తర్షులకు అపేక్షితములైన స్థానములను స్వేచ్ఛామాత్రముచేతనే సంపాదించెనని ఆ మహర్షులు సంతోషించుచున్నారు. ఇది ప్రథమ సూక్తమునందు ద్వితీయ ఋక్కు.

3. అర్థము: యః=ఏ విశ్వకర్మ, నః=మాకు, పితా=పాలకుఁడో, జనితా=ఉత్పాదకుఁడో, యః=ఏ విశ్వకర్మ, విధాతా=పోషకుఁడో, యః=ఏ విశ్వకర్మ, నః=మాకు, సత్=వర్తమానమైన ఈ భోగ్యజాతమును, సతః='సత్' అయిన స్వ స్వరూపమునుండి, జజాన=పుట్టించెనో, యః=ఏ విశ్వకర్మ, దేవానామ్=దేవతలయొక్క, నామధాః=ఇంద్ర మిత్రాది నామములను ధరించినవాఁడై, ఏకః ఏవ=ఒక్కఁడుగానే, బభూవ=ఉండెనో, తమ్=ఆ విశ్వకర్మను (పరమేశ్వరుని) అన్యా(ని) భువనా(ని)=సృష్టములైన ఇతర సర్వ భువనములు, సంప్రశ్నం యథా తథా=ఎవఁడు పరమేశ్వరుఁడు? ఏవి భువనములు? అను ప్రశ్న కలుగునట్లుగా, యన్తి=పొందినవి.

తాత్పర్యము: విశ్వకర్మయైన పరమేశ్వరుఁడు మాకు పాలకుఁడు, ఉత్పాదకుఁడు కూడ. మాకే కాదు. సర్వజగత్తునకును ఉత్పాదకుఁడు. మఱియు నతఁడు పుట్టిన మా కందఱకు ఇప్పుడు ఉంటున్న భోజ్యజాతమును 'సత్' అయిన స్వ స్వరూపమునుండి పుట్టించెను. ఈ విశ్వకర్మ సర్వదేవ రూపమున ఆవిర్భవించి ఇంద్ర మిత్రాది దేవతా నామములను ధరించెను. ఈ విషయమే శ్రుతియందు "ఇదం మిత్రం వరుణ మగ్నిం మాహురథో దివ్యః స సువర్ణో గరుత్మాన్। ఏకం సద్విప్రా బహుధా వదన్త్యగ్నిం యమం మాతరిశ్వానమాహుః" అని చెప్పఁబడినది. కనుకనే బహు దేవతల నామములను ధరించినను వస్తుతః స్వయముగ ఒక్కఁడే. సృష్టములైన భువనము లన్నియు ప్రళయ కాలమునందు విశ్వకర్మయైన ఆ పరమేశ్వరునియందు ఏకత్వమును పొందుచున్నవి. ఏకీభావమును పొందఁగానే, ఈశ్వరుఁడు ఎవరు? భువనములు ఏవి? అను ప్రశ్న మిగిలియున్నది. విభాగము లేకుండుటచే శ్రుతి తెలియనివారు తెలిసికొనలేరు కదా! ఇది ప్రథమ సూక్తమునందు తృతీయ ఋక్కు.

4. అర్థము: యే=విశ్వకర్మచే ప్రథమమున ఉత్పాదితులైన ఏ సృష్టికర్తలు, అసూర్తా(ని)=ప్రాణములతో కూడినవియు, రజసః=రంజనాత్మకమైన జగత్తుయొక్క, విమానే=విశేషముగ ప్రమయందు (యథార్థ జ్ఞానమునందు), సూర్తా(ని)=స్వ స్వకర్మలచే బాగుగ ప్రేరితములైన, ఇమాని భూతాని=ఈ ప్రాణులను, సమకృణ్వన్=బాగుగ ఉత్పాదింపఁ (పుట్టింపఁ) జేసిరో, ఋషయః=సర్వజ్ఞులును (అతీంద్రియ ద్రష్టలును), భూనా=స్వకీయ మహత్త్వముచే, న జరితారః=ఒకప్పుడును జీర్ణులు కానివారునగు, తే పూర్వే=ఆ పూర్వ సృష్టికర్తలు, అస్మై=సృష్టమైన ఈ జగత్తుకొఱకు, ద్రవిణమ్=ధనరూపమైన భోగ్యజాతమును, సమాయజన్త=బాగుగ సంపాదించిరి.

తాత్పర్యము: విశ్వకర్మయైన పరమేశ్వరుఁడు ప్రథమమున కొందఱిని సృష్టికర్తలను సృజించెను. వారు స్వ స్వకర్మలచే ప్రేరితులును, ప్రాణయుక్తులునై ఈ కనఁబడుచున్న ప్రాణులను సృష్టించిరి. ఆ పూర్వ సృష్టికర్తలు అతీంద్రియ ద్రష్టలు. అనఁగా సర్వజ్ఞులు. తమ మహత్త్వముచే ఒకప్పుడును జీర్ణులు కానివారు. ఆ పూర్వ సృష్టికర్తలు సృజించఁబడిన ఈ జగత్తుకొఱకు ధనరూపమైన భోగ్యజాతమును పుట్టించిరి. ఇది ప్రథమ సూక్తమునందు చతుర్థ ఋక్కు.

5. అర్థము: యః=ఏ విశ్వకర్మయైన పరమేశ్వరుఁడు, ఇదమ్=ఈ సర్వ లోక జాతమును, జజాన=పుట్టించెనో, (హే జీవాః=ఓ జీవులారా!, యూయమ్=మీరు,) తమ్=ఆ పరమేశ్వరుని, న విదాథ=తెలిసికొనలేరు. యుష్మాకమ్=మీకు, అన్తరమ్=అహంప్రత్యయ గమ్యుఁడైన జీవునికంటె అతిరిక్తమైన ఈశ్వరతత్త్వము, భవాతి=ఉంటున్నది. (యూయమ్=మీరు,) నీహారేణ=నీహార (మంచు) సదృశమైన అజ్ఞానముచే, ప్రావృతాః=బాగుగ ఆవరించఁబడినవారై, జల్ప్యా(శి)=అసత్యమును వలుకుటయం దాసక్తులును, చ=మఱియు, అసుతృపః=ప్రాణములయందు తృప్తులును, ఉక్థశాసః=యజ్ఞములందు శస్త్రములను ప్రశంసించుచున్న వారునై, చరన్తి=సంచరించుచున్నారు.

తాత్పర్యము: ఓ జీవులారా! మీరు ఈ విశ్వమును సృష్టించిన విశ్వకర్మను (పరమేశ్వరుని) తెలిసికొనలేరు. "నేను దేవదత్తుఁడను, నేను యజ్ఞదత్తుఁడను" అని ఈ విధముగ మనము అందఱము కూడ ఆత్మయైన విశ్వకర్మను తెలిసికొనుచున్నామని చెప్పునట్టిది అసత్యము. అహంప్రత్యయ గమ్యమైన జీవరూపము విశ్వకర్మయైన పరమేశ్వరునిది కాదు. మఱేమనఁగా– మీకు అహంప్రత్యయ గమ్యుఁడైన జీవునికంటె అతిరిక్తము, సర్వవేదాంత వేద్యమునైన ఈశ్వర తత్త్వము కలదు. అయినను జీవరూపమువలె ఎందుకు తెలిసికొనలేము? అని అడిగినచో, సమాధానమును వినుఁడు.

నీహార సదృశమైన అజ్ఞానముచే ఆవరింపఁబడినవారై ఈశ్వరతత్త్వమును తెలిసికొనలేకున్నారు. నీహారము దృష్టికి ఆవరకముగా ఉన్నది కనుక, అది కేవలము అసత్తు కాదు. కాష్ఠ పాషాణాది రూపాంతరముతో బాగుగ బంధించుటకు యోగ్యము కాదు కనుక అది సత్తును కాదు. ఈ విధముగనే అజ్ఞానము కూడ ఈశ్వర తత్త్వమునకు ఆవరకముగ ఉన్నది. కనుక అత్యంతము అసత్తు కాదు. బాధమాత్ర నివర్త్యము కనుక, అది కేవలము సత్తు కూడ కాదు. ఇటువంటి అనిర్వచనీయమైన అజ్ఞానముచే జీవులైన మీ రందఱు బాగుగ ఆవరించఁబడియున్నారు. కాని నేను దేవదత్తుఁడను, నేను యజ్ఞదత్తుఁడను, ఈ క్షేత్రము నాది" అని యీవిధముగ అసత్యమును పలుకుచున్నారు. మఱియు ఏదో ఒక విధముగ ప్రాణములను పోషించుకొని ఆ మాత్రమునే తృప్తి లగుచున్నారు. కాని పరమేశ్వర తత్త్వమును తెలిసికొనుటకై ప్రవర్తించుట లేదు. కేవలము ఇహలోకమునందు భోగమాత్ర తృప్తియే చాలక, ఇంకను పర(స్వర్గ) లోకమునందుఁ గూడ భోగమును సంపాదించుటకై నానావిధములైన యజ్ఞములందు ఉక్థములను (స్తోత్రములను) ప్రశంసించుచు ఐహికాముష్మిక భోగమునందు సర్వదా ప్రవర్తించుచున్నారు. అందువలన అజ్ఞాన మిథ్యాజ్ఞాన వరాధీనులైన మీకు తత్త్వజ్ఞానము లేదు. ఇది ప్రథమ సూక్తమునందు పంచమ ఋక్కు.

6. అర్థము: యత్=ఏ ఈశ్వరతత్త్వము, గుహా=హృదయ పుండరీకమునందు గూఢమై, దివా=ద్యులోకమునకంటె, పరః=దూరమునందును, ఏనా పృథివ్యా=ఈ పృథివికంటె, పరః=దూరమునందును, దేవైః అసురైః=దేవాసురుల కంటె, పరః=దూరమందును, తిష్ఠతి=ఉంటున్నదో, (కిం చ=మఱియు,) యత్ర=ఏ గర్భమునందు, విశ్వే దేవాః=సర్వదేవతలు, సమగచ్ఛన్త=కలసి ఉన్నారో, తమ్=ఆ, కంస్విత్ గర్భమ్=ఒకానొక గర్భమును, ఆపః=ఉదకములు, ప్రథమమ్=ప్రథమమున, దధ్రే=ధరించెను.

తాత్పర్యము: ఈశ్వర తత్త్వము హృదయ పుండరీకమునందు గూఢమై యున్నది. ఆ తత్త్వము ద్యులోకమునకంటెను, ఈ భూమికంటెను, దేవాసురులకంటెను దూరముగ నున్నది. మఱియు ప్రథమమున ఉదకములచే ధరించఁబడిన గర్భమునందు దేవ మనుష్యాదులైన సర్వప్రాణులు కలసి ఉన్నారని శాస్త్రప్రసిద్ధి. ఆ గర్భము కూడ ఏది? అని తెలియఁబడుట లేదు. జగదాధారునియొక్క స్థూలాకారమే తెలియనవ్పుడు, అత్యంత సూక్ష్మతత్త్వము తెలియఁబడుట లేదని ఏమి చెప్పవలెను? ఇది ప్రథమ సూక్తమునందు షష్ఠ ఋక్కు.

7. అర్థము: యత్ర=ఏ బ్రహ్మాండ గర్భమునందు, విశ్వే దేవాః=సర్వ దేవతలు, సమగచ్ఛన్త=కలసి ఉండిరో, తమ్ ఇత్=ఆ గర్భమునే, ఆపః=ఉదకములు, ప్రథమమ్=ప్రథమమున, దధ్రే=ధరించినవి. యస్మిన్=ఏ బీజమునందు, ఇదం విశ్వం భువనమ్=ఈ సమస్త భువనము, అధి శ్రితమ్=అధికముగ స్థాపితమైనదో, తత్ ఏకమ్=ఆ కొంచెము బీజము, అజస్య=జన్మరహిత పరమేశ్వర తత్త్వముయొక్క, నాభౌ=నాభిస్థానీయమైన స్వరూప మధ్యమందు, అధి అర్పితమ్=అధికముగా స్థాపించఁబడినది.

తాత్పర్యము: సర్వ దేవతలు కలసియున్న గర్భమును ప్రథమమున ఉదకములు ధరించినవి. ధారణ ప్రకారము ఎట్లనఁగా?–జన్మరహిత పరమేశ్వర తత్త్వముయొక్క నాభి స్థానీయమైన స్వరూప మధ్యమందు ఒక బీజము అధికముగ అర్పించఁబడినది. ఆ బీజమునందే సమస్త భువనము అధికముగ స్థాపితమై యున్నది. ఈ విషయమునే స్మృతి యిట్లు చెప్పుచున్నది.–"అప ఏవ ససర్జాఽఽదౌ తాసు వీర్య మవాసృజత్।

తదణ్ణ మభవద్ధైమం కోటిసూర్య సమప్రభమ్" ॥ ఇది ప్రథమ సూక్తమునందు సప్తమ ఋక్కు.

8. అర్థము: ప్రథమమ్ అణ్ణమధ్యే=ప్రథమమున అండ మధ్యమందు, విశ్వకర్మా దేవః=దేవ తిర్యగాది విశ్వభేద కర్తయు, సత్యలోక నివాసియు, చతుర్ముఖుడునైన బ్రహ్మదేవుడు, అజనిష్ట హి=ఉత్పన్నుడయ్యెను. ఆదిత్=అనంతరమే, ద్వితీయః=తదపేక్షచే ద్వితీయుడైన, గన్ధర్వః=గంధర్వుడు, అభవత్=పుట్టెను. తతః=తదనంతరము, ఓషధీనామ్=ఓషధులకు, పితా=పాలకుడును, జనితా=ఉత్పాదకుడునగు, సోమః=సోముడు, తృతీయః=పూర్వోక్త ద్వయాపేక్షచే తృతీయుడుగా, అభవత్=పుట్టెను. (ఏవమ్=ఈ విధముగ, పరమేశ్వరః=పరమేశ్వరుడు,) గర్భమ్=బ్రహ్మాండమును, వ్యదధాత్=బహువిధములుగ వ్యక్తము చేసెను.

తాత్పర్యము: అండ మధ్యమందు ప్రథమమున దేవతిర్యగాది విశ్వభేదమునకు కర్తయు, సత్యలోక నివాసియు, చతుర్ముఖుడునైన బ్రహ్మదేవుడు ఉద్భవించెను. అనంతరమే గంధర్వుడు తదపేక్షచే ద్వితీయుడుగా పుట్టెను. తదనంతరము ఓషధులకు పాలకుడును, ఉత్పాదకుడును అగు సోముడు తదుభయాపేక్షచే తృతీయుడుగా పుట్టెను. ఈ విధముగ పరమేశ్వరుడు ఉదకముల గర్భమైన బ్రహ్మాండమును బహు విధములుగ వ్యక్తము చేసెను. ఇది ప్రథమ సూక్తమునందు అష్టమ ఋక్కు. ఈ విధముగ ఒక సూక్తము సమాప్త మైనది.

9. అర్థము: చక్షుషః=చక్షురాది ప్రాణసముదాయమునకు, పితా=ఉత్పాదకుడును, ధీరః=ధైర్యవంతుడునగు పరమేశ్వరుడు, మనసా=స్వేచ్ఛచే(గా), ఘృతమ్=ఘృతమువలె ప్రాణుల కుపభోగ సాధనములైన, ఏనే=ఈ ద్యావాభూములను, నన్నమానే=అనుకూలము లైనవిగా, అజనత్=పుట్టించెను. యదా ఇత్=ఎప్పుడైతే, పూర్వే=ప్రథమములైన చక్షురాది ప్రాణములు, అన్తాః=చేష్టావంతములై, అదదృహన్త=దృఢము లైనవో, ఆదిత్=అనంతరమే, ద్యావాపృథివీ=ద్యావాభూములు, అప్రథేతామ్=విస్తృతము లైనవి.

తాత్పర్యము: చక్షురాది ప్రాణ సముదాయమునకు ఉత్పాదకుడును, ధైర్యవంతుడునైన పరమేశ్వరుడు (విశ్వకర్మ) నేయివలె ప్రాణులకు ఉపభోగ సాధనములైన ఈ ద్యావాభూములను అనుకూలములనుగా పుట్టించెను. ద్యావాభూములకంటె పూర్వమునం దేర్పడిన చక్షురాది ప్రాణములు దృఢములైన పిమ్మటనే ద్యావాభూములు విస్తరించినవి. ఇది ద్వితీయ సూక్తమునందు ప్రథమ ఋక్కు. అన్తాః. "అన=ప్రాణనే" అను ధాతువు నుండి ఈ శబ్దము ఉత్పన్న మైనది. ఏనే. ఏతే, ఏనే, అని స్త్రీలింగమున ఏతచ్ఛబ్దముయొక్క ద్వితీయా ద్వివచనాంతము.

10. అర్థము: విశతశ్చక్షుః=అంతటను చక్షుస్సులు కలవాడును, ఉత=మఱియు, విశ్వతోముఖః=అంతటను ముఖము కలవాడును, విశ్వతోహస్తః=అంతటను హస్తములు కలవాడును, ఉత=మఱియు, విశ్వతస్పాత్=అంతటను పాదములు కలవాడునగు, ఏకః దేవః=ఒక్క దేవుడేయైన పరమేశ్వరుడు, ద్యావాపృథివీ=ద్యావాభూములను, జనయన్=పుట్టించుచు, బాహుభ్యామ్=బాహుస్థానీయములైన ధర్మాధర్మములచేత, సంనమతి=జగత్తును స్వాధీనము చేసికొనుచున్నాడు. (తథా=ఆవిధముగ,) పతత్రైః=పతన శీలములైన (అనిత్యము లైన) పంచభూతములచేతను, సంనమతి=జగత్తును స్వాధీనము చేసికొనుచున్నాడు.

తాత్పర్యము: చక్షురాది ప్రాణములను, ద్యావాభూములను సృష్టించిన యనంతరము విశ్వరూపధరుడైన పరమేశ్వరుడు విశ్వతశ్చక్షువుగాను, విశ్వముఖుడుగాను, విశ్వతోహస్తుడుగాను విశ్వతస్పాదుడుగాను భాసించుచు, తాను ఒక్కడేయై ధర్మాధర్మములచేతను, పంచభూతములచేతను జగత్తును స్వాధీనము చేసికొనుచున్నాడు. అనగా పరమేశ్వరుడు సర్వప్రాణి స్వరూపుడు కనుక, ప్రతి ప్రాణియొక్క చక్షువులు, ముఖము, హస్తములు కూడ ఆ ప్రాణికి ఉపాధిగా ఉన్న పరమేశ్వరునివే యగుటవలన అతడు విశ్వతశ్చక్షువు, విశ్వతోముఖుడు, విశ్వతోహస్తుడు, విశ్వతస్పాదుడునై తాను మాత్రము ఒక్కడుగానే ఉండి, జగత్తును

స్వాధీనము చేసికొనుటయందు నిమిత్త కారణములైన ధర్మాధర్మములను బాహ్యస్థానీయములుగా నుపయోగించుకొనెను. సశించు స్వభావము కల వంచభూతములు జగత్తును స్వాధీనము చేసికొనుటయందు ఉపాదాన కారణము లైనవి. ఇది ద్వితీయ సూక్తమునందు ద్వితీయ ఋక్కు.

11. అర్థము: (ద్యావాపృథివ్యోః ఉత్పాదనకాలే ఈశ్వరస్య=ద్యావాభూములను ఉత్పత్తి చేయు సమయమున ఈశ్వరునకు,) అధిష్ఠానమ్=నివాస స్థానము, కింస్విత్=ఏమి, ఆసీత్=ఉండెను? ఆరమ్భణమ్=ఉపాదాన కారణము, కతమత్స్విత్=ఎటువంటిది? కిమ్ ఆసీత్=ఏమి ఉండెను? విశ్వచక్షాః=సర్వద్రష్టయైన, విశ్వకర్మా=విశ్వకర్మ (పరమేశ్వరుడు), యది=ఏ కాలమునందు, భూమిమ్=భూమిని, జనయన్=పుట్టించుచు, వర్తతే=ఉంటున్నాడో, (తస్మిన్=ఆ కాలమందు, మహినా=స్వమహిమచేతనే, వి=విశేషముగ, ద్యామ్=దివిని, (సృష్ట్వా=సృష్టించి,) జౌర్ణోత్=ద్యావాభూములను ఆచ్ఛాదించెను.

తాత్పర్యము: లోకమునందు కుమ్మరి గృహాదికమునందు కొంచెము భాగమును నివాస స్థానముగ ఏర్పఱచుకొని, చక్రము మున్నగు ఉపకరణ సాధనములచే మట్టితో కుండను చేయుచున్నాడు. ఇచట కుండ కార్యము. మట్టి ఉపాదాన కారణము. చక్రము మున్నగునవి నిమిత్త కారణములు. ఆ విధముగ విశ్వకర్మయైన ఈశ్వరుడు ద్యావాభూములను సృష్టించు సమయమున అతనికి నివాస స్థానము ఏమి కలదు? సమర్థమైన ఉపాదాన కారణము కాని, నిమిత్త కారణము కాని ఏమి కలదు? ఏమియు లేదు. అతడు ఏ సమయమున భూమిని పుట్టించెనో, ఆ సమయముననే తనమహిమచేతనే అనగా- సాధనాంతరము లేకుండనే దివిని సృష్టించి ఆ ద్యావాభూములను ఆచ్ఛాదించెను. కనుక పరమేశ్వరుడు అచింత్య శక్తి కలవాడు. ఇది ద్వితీయ సూక్తమునందు తృతీయ ఋక్కు.

12. అర్థము: పరమేశ్వరః=పరమేశ్వరుడు, యతః=ఏ వనమునుండి, (యం వృక్షమ్ ఆదాయ=ఏ వృక్షమును తీసికొని,) ద్యావాపృథివీ=ద్యావాభూములను, నిష్టతక్షుః=తక్షణముచేత నిర్మించెనో, తత్ వనమ్=ఆ వనము, కింస్విత్ ఆసీత్=ఏమైయుండెను?, సః వృక్షః=ఆ వృక్షము, కః ఉ ఆసీత్=ఏదియై యుండెను?, హే మనీషిణః!=ఓ విద్వాంసులారా!, మనసా=మనస్సుచే, (విచిన్త్య=విశేషముగ ఆలోచించి,) వృచ్ఛత ఇత్=ఇది అంతయు అడుగుడు. సః=ఆ పరమేశ్వరుడు, భువనాని=లోకములను, ధారయన్=ధరించుచు, యత్ అధ్యతిష్ఠత్=ఏ స్థానము నధిష్ఠించెను?, తత్ ఉ=ఆ విషయమును కూడ, పృచ్ఛత=ప్రశ్నించుడు. (తక్షణము=కొయ్య చెక్కుట, కోయుట.)

తాత్పర్యము: లోకమునందు ఒక మహా ప్రాసాదమును నిర్మింపదలపోవు నతడు ఒకానొక మహావనమునందలి మహావృక్షమును తెచ్చి తక్షణాదికముచే దూలములు మున్నగు వానిని ఏర్పఱచుకొని ఆ భవనమును నిర్మించును కదా! విశ్వకర్మయైన పరమేశ్వరుడు ఏ వనమునుండి ఏ వృక్షమును తెచ్చి తక్షణాదికముచే ఈ ద్యావాభూములను నిర్మించెను? ఆ మహావన మేదియై ఉండును? ఆ మహావృక్షమేదియై ఉండును? ఓ విద్వాంసులారా! మీ మనస్సుతో బాగుగ ఆలోచించి ప్రశ్నించుడు. మఱియు ఆ పరమేశ్వరుడు భువనములను ధరించుచు ఏ చోట ఉండెనో? ఈ విషయమును కూడ ప్రశ్నించుడు. ఈ ప్రశ్నకు సమాధానము బ్రాహ్మణము నందలి సూక్తవాక ప్రపాఠకమునందు "బ్రహ్మ వనం బ్రహ్మ స వృక్ష ఆసీత్" అను ఋక్కునందు ఆమ్నాత మైనది, అనగా బ్రహ్మయే ఆ వనము. బ్రహ్మయే ఆ వృక్షము అని ఆ సమాధానము. స్వరూప వ్యతిరిక్త వస్త్వాది నిరపేక్షత్వమే ఆ సమాధానముయొక్క అంతరార్థము. మీరు ప్రశ్నించినను నిరపేక్షత్వమే యని అభిజ్ఞులు సమాధానము చెప్పుదు రని 'పృచ్ఛత' అనుదాని అభిప్రాయము. ఇది ద్వితీయ సూక్తమునందు చతుర్థ ఋక్కు.

13. అర్థము: హే విశ్వకర్మన్=ఓ విశ్వకర్మా!, తే=నీకు, ఉత్తమాని=ఉత్కృష్టములైన, యా(ని) ధామాని=ఏ స్థానములు, సన్తి=కలవో, యా(ని)మధ్యమా(ని)=ఏ మధ్యమ స్థానములు, సన్తి=కలవో, ఉత=మఱియు, యా(ని) అవమా (ని)=ఏ అధమ స్థానములును, సన్తి=కలవో, ఇమా(ని)=ఆ ఈ సర్వ స్థానములను, సఖిభ్యః=మిత్రులవలె ఇష్టు లైనవారికొఱకు, హవిషి=హవిష్ప్రదాన నిమిత్తము, శిక్షా=ఉపదేశించుము. హే స్వధావః!=స్వధోపలక్షిత హవీ రూపమైన అన్నము కల ఓ విశ్వకర్మా!, తనువమ్=యజమాన శరీరమును, జుషాణః=సేవించుచున్నవాఁడవై, స్వయమ్=స్వయముగ, యజస్వ=యాగము చేయుము.

తాత్పర్యము: ఓ విశ్వకర్మా! నీకుఁ గల ఉత్తమములు, మధ్యమములు, అధమములునైన స్థానములను మిత్రులవలె ఇష్టు లైనవారికి ఉపదేశించుము. హవీ రూపమైన అన్నము కల ఓ విశ్వకర్మా! నీవు యజమాన శరీరమును సేవించుచున్నవాఁడవై అనఁగా యజమానుని అనుగ్రహించినవాఁడవై యజ్ఞమును చేయుము. నీ యనుగ్రహము లేకుండ ఇతరుఁ డెవఁడు యాగము చేయుటకు సమర్థుఁ డగును: అని భావము. ఇది ద్వితీయ సూక్తమునందు పంచమ ఋక్కు.

14. అర్థము: వాచస్పతిమ్=మంత్రరూప వాక్కునకు పాలకుఁడును, మనోయుజమ్=కర్మయందు మనస్సును సంధానము చేయువాఁడునగు, విశ్వకర్మాణమ్=పరమేశ్వరుని, అద్యా(ద్య)=ఈ దినమునందు, వాజే=అన్నము నిమిత్తము, ఊతయే=భక్షణముకొఱకు, హువేమ=ఆహ్వానించెదము. విశ్వశంభూః=సర్వ జగత్తునందును సుఖమును భావన చేయువాఁడును, సాధుకర్మా=మాకు అనుకూలమైన వ్యాపారము కలవాఁడునగు, సః=ఆ విశ్వకర్మ, నః=మాయొక్క, నేదిష్ఠా(ని)=అత్యంత సమీపమున ఉన్నట్టి, హవనాని=హవిస్సులను, అవసే=మమ్ము రక్షించుటకై, జోషతే=సేవించుచున్నాఁడు.

తాత్పర్యము: విశ్వకర్మయైన పరమేశ్వరుఁడు మంత్రవాక్కులను పాలించువాఁడు. కర్మయందు మనస్సును సంధానము చేయువాఁడు. అట్టి విశ్వకర్మను ఈనాఁడు అన్నమును భక్షించుటకై ఆహ్వానింతుము. అతఁడు విశ్వమునందు సుఖమును భావన చేయువాఁడు. మా కనుకూలమైన వ్యాపారము కలవాఁడు. అట్టి విశ్వకర్మ అత్యంత సమీపస్థములైన మా హవిస్సులను సేవించుచున్నాఁడు. ఇది ద్వితీయ సూక్తమునందు షష్ఠ ఋక్కు.

15. అర్థము: హే విశ్వకర్మన్!=ఓ విశ్వకర్మా!, హవిషా=మా హవిస్సుచే, వావృధానః=అతిశయముగ వృద్ధి నొందుచున్న వాఁడవును, తనువమ్=శరీరమును, జుషాణః=స్వీకరించుచున్నవాఁడవునై, స్వయమ్=స్వయముగ, యజస్వ=యాగము చేయుము. అన్యే సపత్నాః=మాకంటె ఇతరులైన శత్రువులు, ఇహ=ఈ కర్మయందు, మహ్యన్తు=భ్రాంతు లగుదురు గాక. అస్మాకమ్=మాకు, మఘవా=అన్నము కలిగినవాఁడును, సూరిః=విద్వాంసుఁడునగు పుత్రుఁడు, అస్తు=కలుగుఁగాక.

తాత్పర్యము: ఓ విశ్వకర్మా! మా హవిస్సుచే అతిశయముగ వృద్ధి నొందుచున్నవాఁడవును, శరీరమును స్వీకరించిన వాఁడవునై స్వయముగ యాగము చేయుము. మాకంటె ఇతరులైన శత్రువులు ఈ కర్మయందు భ్రాంతు లగుదురు గాక. మాకు అన్నము కలిగియుండువాఁడును, పండితుఁడునైన పుత్రుఁడు కలుగుఁగాక. ఇది ద్వితీయ సూక్తమునందు సప్తమ ఋక్కు.

16. అర్థము: హే విశ్వకర్మన్!=ఓ విశ్వకర్మా!, హవిషా=మా హవిస్సుచేత, వర్ధనేన (యుక్తః)=వృద్ధితో కూడినవాఁడవై, ఇమమ్=ఈ యజమానుని, త్రాతారమ్=ఇతరులకు రక్షకునిగాను, ఇన్ద్రమ్=ఐశ్వర్యోపేతునిగాను, అవధ్యమ్=

ఎవనిచేతను హింసింపఁబడుట కశక్యునిగాను, అకృణోః=చేయుము. తస్మై=ఆ యజమానునికొఱకు, పూర్వీః విశః=వృద్ధిచే విస్తృతు లగుచున్న ప్రజలను, సమనమన్త=బాగుగ అధీనులనుగాఁ జేయుము. అయమ్=ఈ యజమానుఁడు, ఉగ్రః=తీవ్రశక్తి కలవాఁడగుచు, విహవ్యః=వివిధ యాగ యోగ్యుఁడు, యథా అసత్=ఎట్లు అగునో, (తథా కురు=ఆ విధముగ చేయుము.)

తాత్పర్యము: ఓ విశ్వకర్మా! మా హవిస్సుచే నీవు వృద్ధి నొందినవాఁడవై ఈ యజమానుని ఇతరులకు రక్షకునిగాను, పరమైశ్వర్యవంతునిగాను, ఇతరులచే హింసింపఁబడుట కసాధ్యునిగాను చేయుము. ఈ యజమానునకు వృద్ధిచే విస్తృతు లగుచున్న ప్రజలను స్వాధీనులను చేయుము. ఈ యజమానుఁడు తీవ్రశక్తి కలవాఁడగుచు ఎవనిచేతను తిరస్కరింపఁబడనివాఁడై వివిధ యాగ యోగ్యుఁడగునట్లు చేయుము. అకృణోః=కురు ఇతి విద్యారణ్యమ్. ఇది ద్వితీయ సూక్తమునందు అష్టమ ఋక్కు.

17. అర్థము సముద్రాయ=సముద్ర రూపుఁడును, వయునాయ=మనోహరుఁడును, సిన్ధూనాం పతయే=నదులకు భర్తయునైన విశ్వకర్మకొఱకు, నమః=నమస్కారము, అస్తు=అగుఁగాక. సర్వాసాం నదీనామ్=సర్వ నదులకు, పిత్రే=ఉత్పాదకుఁడగు, విశ్వకర్మణే=విశ్వకర్మకొఱకు, హే ఋత్విగ్యజమానాః=ఓ ఋత్విగ్యజమానులారా!, విశ్వాహా=సర్వదినములందు, అమర్త్యమ్=నశించనట్టి, హవిః=హవిస్సును, జుహుతా(త)=హోమము చేయుఁడు. స్యన్దతే ఇతి సిన్ధుః. "స్యన్దూ=ప్రస్రవణే" – ప్రవహించునది.

తాత్పర్యము: సముద్రాది విశేషణ విశిష్టుఁడైన విశ్వకర్మకు నమస్కారము. విశ్వకర్మ నదులకు భర్తగాను, తండ్రిగాను వర్ణించఁబడెను. విశ్వకర్మ సముద్ర రూపమున భర్త యనియు, విశ్వకర్మ రూపమున పిత(ఉత్పాదకుఁడు) అనియు భేదమును గ్రహించవలెను. ఓ ఋత్విగ్యజమానులారా! మీరు అట్టి విశ్వకర్మకు అనుదినము (నిరంతరము) అనశ్వరమైన హవిస్సును హోమము చేయుఁడు. ఉదకమును అంజలితో గ్రహించి ఈ ఋక్కును పఠించుచు హోమము చేయవలెను.

ద్వితీయానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే షష్ఠప్రపాఠకే తృతీయోఽనువాకః।

మూలము: [1]ఉదేన ముత్తరాం నయాగ్నే ఘృతేనాఽఽహుత। రాయస్పోషేణ సగ్ం సృజ ప్రజయా చ ధనేన చ। [2]ఇన్ద్రేమం ప్రతరాం కృధి సజాతానా మసద్వశీ। సమేనం వర్చసా సృజ దేవేభ్యో భాగధా అసత్। [3]యస్య కుర్మో హవిర్గృహే తమగ్నే వర్ధయా త్వమ్। తస్మై దేవా అధి బ్రవన్నయం చ బ్రహ్మణస్పతిః। [4]ఉదు త్వా విశ్వే దేవాః (౧)అగ్నే భరన్తు చిత్తిభిః। స నో భవ శివతమః సుప్రతీకో విభావసుః। [5]పళ్చ దిశో దైవీర్యజ్ఞ మవన్తు దేవీ రపామతిం దుర్మతిం బాధమానాః। రాయస్పోషే యజ్ఞపతి మాభజన్తీః। [6]రాయస్పోషే అధి యజ్ఞో అస్థాత్తమిద్ధే అగ్నావధి మామహానః। ఉత్తపత్ర ఈడ్యో గృభీతస్తప్తం ఘర్మం పరిగృహ్యాయ జన్త। [7]ఊర్జా యద్యజ్ఞ మశమన్త దేవా దైవ్యాయ ధర్త్రే జోష్ట్రే। దేవశ్రీః శ్రీమణాః శతపయాః (౨)పరిగృహ్య దేవా యజ్ఞమాయన్। [8]సూర్యరశ్మి ర్హరికేశః పురస్తా త్సవితా జ్యోతిరుదయాగ్ం అజస్రమ్। తస్య పూషా ప్రసవం యాతి దేవః సంపశ్యన్విశ్వా భువనాని గోపాః। [9]దేవా దేవేభ్యో అధ్వర్యన్తో అస్థుర్వితగ్ం శమిత్రే శమితా యజధ్యై। తురీయో యజ్ఞో యత్ర హవ్యమేతి తతః పావకా ఆశిషో నో జుషన్తామ్। [10]విమాన ఏష దివో మధ్య ఆస్త ఆపప్రివా న్రోదసీ అన్తరిక్షమ్। స విశ్వాచీరభి (౩)చష్టే ఘృతాచీరన్తరా పూర్వమపరం చ కేతుమ్। [11]ఉక్షా సముద్రో అరుణః సుపర్ణః పూర్వస్య యోనిం పితురా వివేశ। మధ్యే దివో నిహితః

పృశ్నిరశ్మా వి చక్రమే రజసః పాత్యన్తౌ। [12]ఇన్ద్రం విశ్వా అవీవృధ న్త్సముద్రవ్యచసం గిరః। రథీతమగ్ం రథీనాం వాజానాగ్ం సత్పతిం పతిమ్। [13]సుమ్నహూర్యజ్ఞో దేవాగ్ం ఆ చ వక్ష ద్యక్ష దగ్నిర్దేవో దేవాగ్ం ఆ చ వక్షత్। [14]వాజస్య మా ప్రసవేనోద్గ్రాభేణోదగ్రభీత్। అథా సపత్నాగ్ం ఇన్ద్రో మే నిగ్రాభేణాధరాగ్ం అకః। [15]ఉద్గ్రాభం చ నిగ్రాభం చ బ్రహ్మ దేవా అవీవృధన్। అథా సపత్నా నిన్ద్రాగ్నీ మే విషూచీనా న్వ్యస్యతామ్ ॥౪॥

(విశ్వే దేవాః శతపయా అభి వాజస్య షడ్వింశతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే షష్ఠప్రపాఠకే తృతీయోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: ద్వితీయానువాకమునందు వైశ్వకర్మణ హోమము అభిహిత మైనది. ఈ తృతీయానువాకమునందు అగ్నిప్రణయనము చెప్పఁబడుచున్నది.

1. అర్థము: ఘృతేన=ఆజ్యముచే, ఆహుత!=అంతటను హోమము చేయఁబడుచున్న, హే అగ్నే!=ఓ అగ్నీ!, ఏనమ్=ఈ యజమానుని, ఉత్తరామ్=అత్యుత్కృష్టైశ్వర్యమును గూర్చి, ఉన్నయ=ఉత్కర్షతో పొందించుము. రాయస్పోషేణ=ధనసమృద్ధిచేత, ప్రజయా చ=పుత్ర పౌత్రాది రూప ప్రజచేతను, ధనేన చ=గవాశ్వాదిరూప ధనము చేతను, సంసృజ=బాగుగ కూర్చుము.

తాత్పర్యము: అంతటను ఘృతముతో బాగుగ హోమము చేయఁబడుచున్న ఓ యగ్నీ! ఈ యజమానుని అత్యుత్కృష్ట మైన ఐశ్వర్యము కలవానిని చేయుము. అనఁగా ధనసమృద్ధితోను, పుత్ర పౌత్రాది సంతానముతోను, గవాశ్వాది రూప ధనముతోను సమకూర్చుము. ఇచట ఉత్కృష్టైశ్వర్యము 'రాయస్పోషేణే' త్యాది వాక్యముచేత వివరించఁబడినది. "ఉదేనముత్తరా" మిత్యాదులైన మూఁడు ఋక్కుల నుచ్చరించుచు మేడిచెట్టునకు సంబంధించిన మూఁడు సమిధలను ఉంచి వానిపైని అగ్ని నుంచవలెను. ఇది ప్రథమ ఋక్కు.

2. అర్థము: హే ఇన్ద్ర!=వరమైశ్వర్య యుక్తుఁడవైన ఓ అగ్నీ!, ఇమమ్=ఈ యజమానుని, ప్రతరామ్=అత్యంత ప్రకృష్టునిగా, కృధి=చేయుము. సజాతీనామ్=సహోత్పన్నులైన జ్ఞాతులలో, వశీ=నియమన సమర్థుఁడు,

అసత్=అగుఁగాక. ఏనమ్=ఈ యజమానుని, వర్చసా=బలముతో, సంసృజ=కలుపుము. అయమ్=ఈ యజమానుఁడు, దేవేభ్యఃదేవతలకొఱకు, భాగధాఃభాగము నొసఁగువాఁడు, అసత్=అగుఁగాక. (అసత్=అస్తు.)

తాత్పర్యము: ఓ అగ్నీ! నీవు వరమైశ్వర్యవంతుఁడవు. అట్టి నీవు ఈ యజమానుని మహోన్నతునిగాఁ జేయుము. మహోన్నత్యము అనఁగాఃసహోత్పన్నులైన సజాతులను నియమింప సమర్థుఁ డగుఁగాక అని యర్థము. బలవంతునిగాఁ జేయుము. ఇతఁడు దేవతలకు భాగప్రదుఁ డగుఁగాక. ఇది ద్వితీయ ఋక్కు.

3. అర్థము: యస్య=ఏ యజమానునియొక్క, గృహే=గృహమునందు, హవిఃహవిస్సును, కుర్మఃచేయుచున్నామో, హే అగ్నేః=ఓ యగ్నీ!, త్వమ్=నీవు, తమ్=ఆ యజమానుని, వర్ధయా(య)=వృద్ధి నొందించుము. దేవాఃదేవతలు, తస్మై=ఆ యజమానునికొఱకు, అధి బ్రవన్=ఈ యజమానుఁడు అందఱికంటె అధికుఁడని చెప్పుదురు గాక. అయం చ=ఈ యజమానుఁడును, బ్రహ్మణస్పతిఃవైదిక కర్మకు పాలకుఁడు, (భవతు=అగుఁగాక).

తాత్పర్యము: ఓ యగ్నీ! మేము హవిస్సును ఏ యజమానుని గృహమందు చేయుచున్నామో, నీవు ఆ యజమానుని వృద్ధి నొందించుము. వృద్ధిప్రకారముఃదేవతలు ఆ యజమానునిఁ గూర్చి 'ఈ యజమానుఁడు అందఱి కంటె అధికుఁడని చెప్పుదురు గాక. ఈ యజమానుఁడును వైదిక కర్మను పాలించువాఁ డగుఁగాక. ఇది తృతీయ ఋక్కు. (బ్రవన్=బ్రువన్తు.)

4. అర్థము: హే అగ్నేః=ఓ అగ్నీ!, విశ్వే దేవాఃప్రాణరూపులైన సర్వ దేవతలు, చిత్తిభిఃఉద్యమన కుశలములైన ఇంద్రియ వృత్తులచే, ఉదుఃఊర్ధ్వముననే, త్వాఁనిన్ను, ధరన్తుధరింపఁజేయుదురు గాక. సఃఅటువంటి నీవు, నఃమాకు, శివతమఃశాంతతముఁడవు, సుప్రతీకఃసుముఖుఁడవు, విభావసుఃప్రభవితవు, వాసయితవును, భవకమ్ము. (ప్రభవిత=పుట్టించువాఁడు. వాసయిత=నివసింపఁజేయువాఁడు.)

తాత్పర్యము: ఓ అగ్నీ! ప్రాణము లనెడి సర్వదేవతలు ఉద్యమన కుశలములైన ఇంద్రియ వృత్తులచే ఊర్ధ్వముననే నిన్ను ధరింపఁజేయుదురు గాక. అటువంటి నీవు మాకు మిక్కిలి శాంతుఁడవు, సుముఖుఁడవు, ప్రభవితవు, వాసయితవును అగుము. ఈ ఋక్కును పఠించుచు అగ్నిని పైకి ఎత్తవలెను.

5. అర్థము: వళ్చ దిశఃఈ ప్రాచ్యాది వంచ దిక్కులు, దైవీఃఇంద్ర యమాది దేవతలయొక్క దేవేరులు. దేవీఃస్వయముగ దేవతలు. ఏతాఃవీరు, అమతిమ్=మా ప్రజ్ఞామాంద్యమును, దుర్మతిమ్=పాపవిషయ బుద్ధిని, అపబాధ మానాఃనశింపఁజేయుచున్నవారును, రాయస్పోషే=ధన సమృద్ధియందు, యజ్ఞపతిమ్=యజమానుని, ఆ భజన్తీఃఅంతటను సేవించుచున్నవారునై, యజ్ఞమ్=ఈ యజ్ఞమును, అవన్తురక్షింతురు గాక.

తాత్పర్యము: ఈ ప్రాచ్యాది దిక్కులైదు ఇంద్ర యమాది దేవతల పత్నులు. స్వయముగ దేవతలును. వీరు మా ప్రజ్ఞామాంద్యమును, పాపవిషయ బుద్ధిని నశింపఁజేసి యజమానుని ధనసమృద్ధునిగాఁ జేయుచు ఈ యజ్ఞమును రక్షింతురు గాక. "వళ్చ దిశో దైవీఃఇత్యాదులైన అయిదు ఋక్కులను పఠించుచు అగ్నీధ్ర స్థానమునుండి అగ్నిని తీసికొనిపోవలెను. ఇది ప్రథమ ఋక్కు.

6. అర్థము: సమిద్ధే అగ్నౌ=బాగుగ జ్వలింపఁజేయఁబడిన అగ్నియందు, అధిమామహానఃఅధికముగ మాటి మాటికి పూజింపఁబడుచున్నదియు, ఉక్థపత్రఃశస్త్రములు (ఉక్థములు) వాహనముగాఁ గలదియు, ఈడ్యః=

స్తుతింపఁబడినదియు, గృభీతఃఁ=ఋత్విగ్యజమానులచే స్వీకరింపఁబడినదియునగు, యజ్ఞఃఁ=ఈ యజ్ఞము, రాయస్పోషే=ధన సమృద్ధియందు, అధి అస్థాత్=అధికముగ ఉంటున్నది. తే=ఆ ఋత్విగ్యజమానులు, తప్తం ఘర్మమ్=ప్రజ్వలితుఁడైన అగ్నిని, ఆయజన్త=సర్వదా పూజించుచున్నారు. (ఆయజన్త=సర్వదా యజన్తి.)

తాత్పర్యము: ఈ యజ్ఞము అధికముగ ధనపుష్టి నిచ్చుచున్నది. అగ్ని ప్రజ్వలించుచుండఁగా అధికముగ మాటి మాటికి పూజింపఁబడుచున్నది. ఉక్థములు (శస్త్రములు) వాహనముగాఁ గలది. అనఁగా యజ్ఞము దేవతా స్తోత్రములు కలిగియున్నదని భావము. స్తుతింపఁబడునది. ఋత్విగ్యజమానులచే గ్రహించఁబడినది. ఆ ఋత్విగ్యజమానులు ప్రజ్వలితాగ్నిని గ్రహించి సర్వదా యాగము చేయుచున్నారు.

7. అర్థము: దేవాఃఁ=వ్యవహరించుచున్న ఋత్విగ్యజమానులు, యత్=ఏ కాలమునందు, దైవ్యాయ=దేవతలకు హితుఁడును, ధర్త్రే=యాగము మూలమున జగత్తును ధరించువాఁడును, జోష్ట్రే=మేము ఒనఁగునట్టి హవిస్సును సేవించువాఁడునగు అగ్నికొఱకు, ఊర్జా=హవి స్స్వరూపమైన అన్నముచేత, యజ్ఞమ్=యజ్ఞమును, అశమన్త=శాంతముగా (తుష్టిహేతువుగా) చేసిరో, తస్మిన్ కాలే=ఆ కాలమునందు, అయమ్=ఈ అగ్ని, దేవశ్రీఃఁ=దేవతలను ఆశ్రయించువాఁడును, శ్రీమణాఃఁ=యజమానునియందు అనుగ్రహ రూప మనస్సు కలవాఁడును, శతపయాఃఁ=శత సంఖ్యాకములైన వయస్సు మొదలగు హవిస్సులు కలవాఁడును, భవతి=అగుచున్నాఁడు. తాదృశమ్ అగ్నిమ్=అటువంటి అగ్నిని, దేవాఃఁ=ఋత్విగ్యజమానులు, పరిగృహ్య=అంతటను స్వీకరించి, యజ్ఞమ్=యజ్ఞమును, ఆయన్=పొందుచున్నారు. (అనుష్ఠించుచున్నారు).

తాత్పర్యము: ఋత్విగ్యజమానులు అగ్నికొఱకు హవి స్స్వరూపమైన అన్నముచేత యజ్ఞమును శాంతముగా (తుష్టిహేతువుగా) చేసిరి. అగ్ని దేవతలకు హితుఁడు. యాగము మూలమున జగత్తును ధరించువాఁడు. మేము ఇచ్చునట్టి హవిస్సును సేవించువాఁడు. హవిస్సును వహించుటచే దేవతలనే ఆశ్రయించువాఁడు. యజమానుని యందు అనుగ్రహ రూపమైన మనస్సు కలవాఁడు. శత సంఖ్యాకములైన హవిస్సులు కలవాఁడు. ఋత్విగ్యజమానులు అటువంటి అగ్నిని గ్రహించి ఈ యజ్ఞము ననుష్ఠించుచున్నారు. దివ్యన్హి=వ్యవహరన్తి దేవాఃఁ=ఋత్విగ్యజమానులు. శ్రీమణాఃఁ. శ్రయతే=సేవతే ఇతి శ్రీఃఁ=యజమానఃఁ. తస్మిన్ అనుగ్రహ రూపం మనఃఁ యస్యాసౌ శ్రీమణాఃఁ=అగ్ని. శతపయాఃఁ. శతసంఖ్యాకాని పయఃఁ ప్రభృతీని హవీంషి యస్యాసౌ శతపయాఃఁ=అగ్ని. ఇది తృతీయ ఋక్కు.

8. అర్థము: హరికేశఃఁ=బంగారు వర్ణపు కేశస్థానీయములైన శిఖలు (జ్వాలలు) కల అగ్ని, సూర్యరశ్మిఃఁ=సూర్యరశ్మి అయి, సవితా=ప్రేరకుఁడైన, జ్యోతిఃఁ=జ్యోతిర్మండల స్వరూపుఁడగుచు, పురస్తాత్=తూర్పుదిక్కునందు, అజస్రమ్=ప్రతిదినము, ఉదయాన్=ఉదయించుచున్నాఁడు. గోపాఃఁ=రక్షకుఁడును, పూషా=పోషకుఁడునైన, దేవఃఁ=సూర్యదేవుఁడు, విశ్వా భువనాని=సర్వ లోకములను, సంపశ్యన్=బాగుగ చూచుచు, తస్య=ఆ జగత్తుయొక్క, ప్రసవమ్=ప్రేరణమును, యాతి=పొందుచున్నాఁడు.

తాత్పర్యము: అగ్నిజ్వాలలు బంగారు రంగు కలిగియుండును. ఆ జ్వాలలు అతనికి కేశ స్థానీయములు. అట్టి అగ్ని సూర్యరశ్మిగా అయి ప్రాణులకు ఆ యా వ్యవహారములందు ప్రేరణము చేయుచు జ్యోతిర్మండల రూపుఁడగుచు ప్రతిదినము తూర్పుదిక్కునందు ఉదయించుచున్నాఁడు. సూర్యోదయము అయినపుడు రక్షకుఁడును పోషకుఁడునైన ఆ సూర్యదేవుఁడు సర్వ లోకములను చూచుచు జగత్తుయొక్క ప్రేరణమును పొందుచున్నాఁడు. ఇది చతుర్థ ఋక్కు.

9. అర్థము: [1]దేవాఃబుత్విగ్యజమానులు, దేవేభ్యఃహవిస్సును స్వీకరించునట్టి దేవతలకొఱకు, అధ్వర్యవ్తఃయాగము చేయ నిచ్ఛయించినవారై, అస్థుఃఉంటున్నారు. [2](తతఃఅనంతరము,) శమిత్రేశామిత్ర ప్రదేశము నందు, వీతమ్పొందించఁబడిన పశురూప హవిస్సు, భవతిఅగుచున్నది. [3](తతఃఅనంతరము,) శమితాశమిత, యజధ్వైయాగముకొఱకు, సంస్కరోతిసంస్కారమును చేయుచున్నాఁడు. (ఉపరితనఃతదనంతర భావియైన,) తురీయఃయజ్ఞఃనాల్గవ యజ్ఞభాగము. యత్రఏ భాగ చతుష్టయోపేతమైన యజ్ఞమునందు, హవ్యమ్దేవతల హవిస్సును, ఏతిపొందుచున్నదో, తతఃఆ భాగ చతుష్టయోపేతమైన యజ్ఞమునుండి, పావకాఃఆహవనీయాదులైన అగ్నులు, నఃమాకు, ఆశిషఃఅపేక్షిత ఫలవిశేషములను, జుషన్తామ్సంపాదించుఁగాక.

తాత్పర్యము: పశుబంధ రూపమైన యజ్ఞము నాలుగు భాగములు కలిగి యున్నది. ఉపాకరణాంతము ప్రథమ భాగము. ఉపాకరణము చేయఁబడిన పశువును శామిత్ర ప్రదేశమునం దుంచుట ద్వితీయ భాగము. యాగము నిమిత్తము పశువును సంస్కరించుట తృతీయ భాగము. ఆ పశురూప హవిస్సును దేవతలకు హోమరూపమున ప్రదానము చేయుటవలనఁగల భాగము చతుర్థ భాగము. యజ్ఞముయొక్క ఈ భాగ చతుష్టయమిచట వర్ణించఁబడినది. అట్టి భాగ చతుష్టయముతో కూడిన యజ్ఞమునుండి ఆహవనీయాదులైన అగ్నులు మాకు ఆపేక్షితములైన ఫలవిశేషములను సంపాదించుఁగాక. ఇది పంచమ ఋక్కు.

10. అర్థము: రోదసిద్యావాభూములను, అన్తరిక్షం చఅంతరిక్షమును, ఆపప్రివాన్అంతటను పూరించినట్టి, ఏషఃఈ ఱాయి, విమానఃవివిధముగ జగత్తును నిర్మించుచున్న దగుచు, దివఃమధ్యేఅగ్నీధ్ర స్థానీయమైన ఆకాశముయొక్క మధ్యమందు, ఆస్తేఉంటున్నది. సఃఆ ఱాయి, విశ్వాచీఃవిశ్వవ్యాప్తములైన దిక్కులను, ఘృతాచీఃఘృతప్రాప్తికి హేతువులైన ధేనువులను, తథాఆ విధముగ, అన్తరాఁబ్రహ్మాండముయొక్క మధ్యమున, పూర్వమ్ అపరం చపూర్వ పశ్చిమ దిక్కులకు, కేతుమ్చిహ్నమైన సూర్యుని, అభిచష్టేఅంతటను ప్రకాశింపఁజేయుచున్నది.

తాత్పర్యము: అగ్నీధ్ర స్థానమునందు ఉంచఁబడిన ఈ ఱాయి జగత్తును నిర్మించుచు ద్యావాభూములను, అంతరిక్షమును పూరించునది. ఇది విశ్వవ్యాప్తములైన దిక్కులను, ఘృతప్రాప్తికి హేతువులైన ధేనువులను, సూర్యుని ప్రకాశింపఁజేయుచున్నది. సూర్యుఁడు బ్రహ్మాండముయొక్క మధ్యమందు ఉదయాస్తమయములచే పూర్వపశ్చిమ దిక్కులకు చిహ్నమైనవాఁడు. "విమాన ఏషఃఁ", "ఉక్షా సముద్రఃఁ" అను రెండు ఋక్కులను పఠించుచు అగ్నీధ్రస్థానమునందు ఱాతిని ఉంచవలెను. ఈ ఱాయి జగత్తును నిర్మించునది యనియు, లోకత్రయమును పూరించునది యనియు వర్ణించఁబడినది. పరమేశ్వర గుణములచే వర్ణించఁబడుటచే అట్లు వర్ణించుట విరుద్ధము కాదు. ఇది ప్రథమ ఋక్కు.

11. అర్థము: ఉక్షాయాగము మూలమున ఫలాభివర్షక మగుటచే మేఘ సదృశమును, సముద్రఃబహు ఫల ప్రద మగుటచే సముద్ర సదృశమును, అరుణఃఁ(పూర్వ మంత్రమున సర్వప్రకాశకమని వర్ణించఁబడుటచే,) సూర్య సదృశమును, సుపర్ణఃస్వర్గమును గూర్చి ఎగురుటకు హేతు వగుటచే పక్షి సదృశము నైన, అశ్మాఈ ఱాయి, పితుఃపాలకమైన, పూర్వస్యఁపూర్వ దిగ్వర్తియైన ఆహవనీయమునకు, యోనిమ్కారణమైన ఆగ్నీధ్రమును, ఆవివేశప్రవేశించెను. అయం పృశ్నిఃశ్వేతవర్ణము కల ఈ ఱాయి, దివఃమధ్యేద్యులోకముయొక్క మధ్యమందు, నిహితఃస్థాపించఁబడిన దగుచు, రజసఃరంజనీయమైన జగత్తుయొక్క, అన్త్యోత్పత్తి, ప్రళయము అనెడి రెండు అంచులను, పాతివరమేశ్వర రూపమున పాలించుచున్నది.

తాత్పర్యము: ఆగ్నీధ్ర స్థానమున ఉంచఁబడిన ఈ ఱాయి "ఉక్షా సముద్రఃఁ" ఇత్యాది విశేషణ విశిష్టయగుచు రంజనీయమైన జగత్తుయొక్క ఉత్పత్తి ప్రళయములను పరమేశ్వర రూపమున పాలించుచున్నది. ఇది ద్వితీయ ఋక్కు.

12. అర్థము: సముద్రవ్యచసమ్=సముద్రమువలె వ్యాపించినవాఁడును, రథీనామ్=రథము కలిగియుండునట్టి రాజామాత్యాదులలో, రథీతమమ్=అతిశయముగ రథియు, వాజానామ్=అన్నములకు, పతిమ్=పాలకుఁడును, సత్పతిమ్=సన్మార్గవర్తులగు యజమానులకు పాలకుఁడునగు, ఇన్ద్రమ్=పరమైశ్వర్యోపేతుఁడైన అగ్నిని, విశ్వాఃగిరః=సమస్తములైన స్తుతులు, అవీవృధన్=వృద్ధి నొందించినవి.

తాత్పర్యము: 'విశ్వవ్యచస' మిత్యాది విశేషణ విశిష్టుఁడైన అగ్నిని సర్వ స్తుతులు వృద్ధి నొందించినవి. ఈ ఋక్కునుండి నాలుగు ఋక్కులను పఠించుచు పక్షియొక్క ఆకారమున ఉన్న అగ్నియొక్క తోఁకవఱకు యజమానుఁడు నడువవలెను. ఇది ప్రథమ ఋక్కు.

13. అర్థము: సుమ్నహూఃప్రజా పశురూప సుఖమును సంపాదించునట్టి, యజ్ఞః చ=యజ్ఞము కూడ, దేవాన్=దేవతలను, ఆ వక్షత్=ఆవహించుఁ గాక. యక్షత్ అగ్నిః దేవశ్చ=యాగము చేయు అగ్నిదేవుఁడును, దేవాన్=దేవతలను, ఆ వక్షత్=ఆహ్వానించుఁగాక.

తాత్పర్యము: యజ్ఞము ప్రజను పశువులను ఇచ్చునట్టిది కనుక ప్రజా పశు రూప సుఖము నాసఁగునది. అట్టి యజ్ఞము దేవతల నావహించుఁగాక. యజ్ఞమునందు దేవతలు హవిస్సును గ్రహింతురు గాక యని యర్థము. పూర్వము అగ్ని యాగము చేయువాఁడని వర్ణించఁబడెను. అట్టి అగ్ని దేవతలను యజ్ఞమునందు ఆహ్వానించుఁగాక. ఇది ద్వితీయ ఋక్కు.

14. అర్థము: ఇన్ద్రిఃపరమైశ్వర్యోపేతుఁడైన అగ్ని, వాజస్య ప్రసవేన=అన్నముయొక్క ఉత్పత్తియందు నిమిత్తమైన, ఉద్గ్రాభేణ=సామర్థ్యముచే, మా=యజమానుఁడనైన నన్ను, ఉదగ్రభీత్=ఉత్కర్షమును పొందించెను. అథా=అనంతరము, ఇన్ద్రిఃపరమైశ్వర్య యుక్తుఁడైన ఈ యగ్ని, నిగ్రాభేణ=నిగ్రహ సామర్థ్యముచే, మే=నాయొక్క, సపత్నాన్=శత్రువులను, అధరాన్=నిగృహీతులనుగా, అకఃచేసెను.

తాత్పర్యము: వరమైశ్వర్య యుక్తుఁడైన అగ్ని అన్నోత్పత్తి నిమిత్తమైన సామర్థ్యముచే నాకు ఉత్కర్షమును కలుగఁ జేసెను. ఆ యగ్ని నిగ్రహ సామర్థ్యముచే నా శత్రువులను నిగృహీతులనుగాఁ జేసెను. ఇది తృతీయ ఋక్కు.

15. అర్థము: దేవాఃదేవతలు, బ్రహ్మపరివృఢమైన (సమర్థమైన), ఉద్గ్రాభం చనా ఉత్కర్షమును, నిగ్రాభం చశత్రువుయొక్క నికర్షమును, అవీవృధన్=వృద్ధి నొందించిరి. అథా=అనంతరము, ఇన్ద్రాగ్నీ=ఇంద్రాగ్నులు, విషూచీనాన్=అంతటను పాఱిపోవుచున్న, మే=నాయొక్క, సపత్నాన్=శత్రువులను, వ్యస్యతామ్=విశేషముగ నశింపఁజేయుదురు గాక.

తాత్పర్యము: సర్వదేవతలు పరివృఢమైన నా ఉత్కర్షమును, శత్రువుయొక్క నికర్షమును వృద్ధి నొందించిరి. అనంతరము ఇంద్రాగ్ని దేవతలు పాఱిపోవుచున్న నా శత్రువులను విశేషముగ నశింపఁజేయుదురు గాక.

తృతీయానువాకము సమాప్తము

———

అథ చతుర్థకాణ్డే షష్ఠప్రపాఠకే చతుర్థోఽనువాకః।

మూలము: [1]ఆశుః శిశానో వృషభో న యుధ్మో ఘనాఘనః క్షోభణ శ్చర్షణీనామ్। సంక్రన్దనోఽనిమిష ఏకవీరః శతగ్ం సేనా అజయ త్సాకమిన్ద్రఃి। [2]సంక్రన్దనేనానిమిషేణ జిష్ణునా యుత్కారేణ దుశ్చ్యవనేన ధృష్ణునా। తదిన్ద్రేణ జయత తత్సహధ్వం యుధో నర ఇషుహస్తేన వృష్ణా। [3]స ఇషుహస్తైఃి స నిషఙ్గిభిర్వశీ సగ్ంస్రష్టా స యుధ ఇన్ద్రో గణేన సగ్ంసృష్టజిత్సోమపా బాహుశర్ధ్యూర్ధ్వధన్వా ప్రతిహితాభిరస్తా। [4]బృహస్పతే పరి దీయ (ఓ)రథేన రక్షోఽమిత్రాగ్ం అపబాధమానఃి। ప్రభఞ్జన్సేనాఃి ప్రమృణో యుధా జయన్న్అస్మాక మేధ్యవితా రథానామ్। [5]గోత్రభిదం గోవిదం వజ్రబాహుం జయన్తమజ్మ ప్రమృణన్త మోజసా। ఇమగ్ం సజాతా అనువీరయధ్వ మిన్ద్రగ్ం సఖాయోఽను సగ్ం రభధ్వమ్। [6]బలవిజ్ఞాయఃి స్థవిరఃి ప్రవీరఃి సహస్వాన్వాజీ సహమాన ఉగ్రఃి। అభివీరో అభిసత్వా సహోజా జైత్రమిన్ద్ర రథమా తిష్ఠ గోవిత్। [7]అభి గోత్రాణి సహసా గాహమానోఽదాయఃి (అ)వీరఃి శతమన్యురిన్ద్రఃి। దుశ్చ్యవనఃి పృతనాషాడయుధ్యోఽస్మాకగ్ం సేనా అవతు ప్ర యుత్సు। [8]ఇన్ద్ర ఆసాం నేతా బృహస్పతి ర్దక్షిణా యజ్ఞఃి పుర ఏతు సోమఃి। దేవసేనానా మభిభఞ్జతీనాం జయన్తీనాం మరుతో యన్త్వగ్రేి। [9]ఇన్ద్రస్య వృష్ణో వరుణస్య రాజ్ఞ ఆదిత్యానాం మరుతాగ్ం శర్ధ ఉగ్రమ్। మహామనసాం భువనచ్యవానాం ఘోషో దేవానాం జయతా ముదస్థాత్। [10]అస్మాకమిన్ద్రఃి సమృతేషు ధ్వజేష్వ

స్మాకం యా ఇషవస్తా జయన్తు (3)అస్మాకం వీరా ఉత్తరే భవన్త్వస్మాను దేవా అవతా హవేషు। [11]ఉద్ధర్షయ మఘవన్నాయుధాన్యుత్సత్వనాం మామకానాం మహాగ్ంసి। ఉద్వృత్రహన్వాజినాం వాజినాన్యుద్రథానాం జయతా మేతు ఘోషః। [12]ఉప ప్రేత జయతా నరః స్థిరా వః సన్తు బాహవః। ఇన్ద్రో వః శర్మ యచ్ఛత్వనాధృష్యా యథాఽసథ। [13]అవసృష్టా పరా పత శరవ్యే బ్రహ్మసగ్ంశితా। గచ్ఛామిత్రాన్వ్ (4)విశ మైషాం కం చనోచ్ఛిషః। [14]మర్మాణి తే వర్మణా ఛాదయామి సోమస్త్వా రాజాఽమృతేనాభి వస్తామ్। ఉరోర్వరీయో వరివస్తే అస్తు జయన్తం త్వామను మదన్తు దేవాః। [15]యత్ర బాణాః సంపతన్తి కుమారా విశిఖా ఇవ। ఇన్ద్రో నస్తత్ర వృత్రహా విశ్వాహా శర్మ యచ్ఛతు ॥3॥

(దీయాదాయో జయన్త్వమిత్రాన్వ్ చత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే షష్ఠప్రపాఠకే చతుర్థోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: తృతీయానువాకమునందు అగ్నిప్రణయన మభిహిత మైనది. ఈ చతుర్థానువాకమున అప్రతిరథ సూక్తము చెప్పఁబడు చున్నది.

1. అర్థము: ఆశుఃశీఘ్రకారియు, యుధ్మఃవృషభః న=మఱియొక వృషభముతో యుద్ధము చేయుటకు ఉత్సుకమైన వృషభమువలె, శిశానఃఅత్యుగ్రుఁడును, ఘనాఘనఃశత్రువులకు హింసకుఁడును, చర్షణీనామ్=వరసేనలోని మనుష్యులకు, క్షోభణఃక్షోభ హేతువును, సంక్రన్దనఃవరభయ హేతువైన సమీచీన క్రందనము (ధ్వని విశేషము) కలవాఁడును, అనిమిషఃఒకప్పుడును ఱెప్పపాటు లేనివాఁడును (అత్యంత సావధానుఁడును), ఏకవీరఃవరాపేక్ష లేకుండ స్వయముగ ఒక్కఁడే జయించుటకు సమర్థుఁడైన శూరుఁడునగు, (అయమ్) ఇన్ద్రఃఈ ఇంద్రుఁడు, శతం సేనాఃశత సంఖ్యాకములైన, వరకీయ సేనలను, సాకమ్=ఒక ప్రయత్నముతో, అజయత్=జయించెను.

తాత్పర్యము: "అభుః శీశానః" ఇత్యాది విశేషణ విశిష్టుడును, పరమైశ్వర్యవంతుడునగు ఈ యింద్రుడు శత సంఖ్యాకములైన పరకీయ సేనలను ఒక ప్రయత్నముతో జయించెను. "అభుః శీశానః" ఇత్యాదులైన పది ఋక్కులను పఠించుచు ఋత్విజులలో బ్రహ్మ కాని, మైత్రావరుణుడు కాని, ప్రతిప్రస్థాత కాని అగ్నికి దక్షిణ భాగమున యజమానుని అనుసరించవలెను. ఇది ప్రథమ ఋక్కు. (విశేషణములన్నియు అర్థమునందే వివరించబడినవి.)

2. అర్థము: హే యుధః నరః=యుద్ధార్థులైన ఓ మనుష్యులారా!, సంక్రన్దనేన=పరభయ హేతువైన సమీచీన క్రందనము (ధ్వనివిశేషము) కలవాడును, అనిమిషేణ=ఱెప్పపాటు లేనివాడును, జిష్ణునా=జయశీలుడును, యుత్కారేణ=యుద్ధము చేయువాడును, దుశ్చ్యవనేన=పడిపోవునట్లు చేయుట కశక్యుడును (దుశ్శక్యుడును), ధృష్ణునా=భయము లేనివాడును, ఇషుహస్తేన=బాణాద్యాయుధములు హస్తమునందు కలవాడును, వృష్ణా=కోరికలను వర్షించువాడునగు, ఇన్ద్రేణ=ఇంద్రునిచే, అనుగృహీతాః=అనుగ్రహించబడినవారగుచు, తత్=ఆ పర బలమును, జయత=జయించుడు. (వశీకరించుడు. వశీకృత్య చ=వశీకరించియు,) తత్=ఆ పరబలమును, సహధ్వమ్=విశేషముగ నశింపఁజేయుడు.

తాత్పర్యము: యుద్ధమును కోరునట్టి ఓ మనుష్యులారా! మీరు సంక్రందనాది విశేషణ విశిష్టుడైన ఇంద్రుని అనుగ్రహమును పొంది పరబలమును స్వాధీనము చేసికొనుడు. స్వాధీనము చేసికొని ఆ పరబలమును బాగుగ నశింపఁజేయుడు. (విశేషణము లన్నియు అర్థమునందే వివరించబడినవి. ఇది ద్వితీయ ఋక్కు.)

3. అర్థము: ఇషుహస్తైః=బాణములు హస్తములందుఁ గల భటులతో కూడ, సః=ఆ ఇంద్రుడు, వశీ(కరోతి)=పరబలమును స్వాధీనముగా చేసికొనుచున్నాడు. నిషఙ్గిభిః=ఖడ్గములు హస్తములందుఁ గల భటులతో కూడ, వశీ(కరోతి)=పరబలమును స్వాధీనముగా చేసికొనుచున్నాడు. నః ఇన్ద్రః=ఆ యింద్రుడు, యుధఃయోద్ధ అగుచు, గణేన=పరకీయ భటగణముతో, సంప్రష్టా=బాగుగ కలసినవాడు, (భవతి=అగుచున్నాడు. మిశ్రీభూయ చ=కలసియు,) సంసృష్టజిత్=తనతో కలసిన పరభటులను జయించుచున్నవాడు, సోమపాః=యాగములందు సోమమును త్రాగువాడును, బాహుశర్ధీ=బాహుబలోపేతుడును, ఊర్ధ్వధన్వా=ఉద్యత ధనుష్కుడునై, ప్రతిహితాభిః=ప్రేరితములైన బాణములచే, అస్తా=పరబలమును త్రోయుచున్నాడు (నశింపఁజేయుచున్నాడు). "అసు=క్షేపణే" అను ధాతువునుండి 'అస్తా' అను రూప మేర్పడినది. అసితా అని ఉండవలెను. 'అస్తా' అను ఇడాగమ రహిత రూపము ఛాందసము.

తాత్పర్యము: ఆ యింద్రుడు తన సైన్యములోని ధానుష్కులతోను, ఖడ్గహస్తులతోను కూడి పరసైన్యమును స్వాధీనము చేసికొనుచున్నాడు. లేదా ధానుష్కులతోను, ఖడ్గహస్తులతోను కూడియున్న పరసైన్యమును స్వాధీనము చేసికొనుచున్నాడు. మఱియు ఆ ఇంద్రుడు సాహసముతో పరకీయ భట సమూహములోనికి పోయి వారితో కలసి, తనతో కలసిన వారి నందఱను జయించుచున్నాడు. యజమానుల యాగములందు సోమరసమును త్రాగి, ఆ త్రాగుబలమున బాహుబలోపేతుడై, నిరంతరము ఉద్యత ధనుష్కుడగుచు ధనువు చేత ప్రేరితములైన బాణములచే వరబలమును నశింపఁజేయుచున్నాడు. ఇది తృతీయ ఋక్కు.

4. అర్థము: హే బృహస్పతే!=ఓ ఇంద్రా!, రక్షోహా=రాక్షసులకు హంతకుడవగు, త్వమ్=నీవు, రథేన=రథముతో, పరిదీయ=అంతటను పొమ్ము. (కిం చ=మఱియు,) అమిత్రాన్=శత్రువులను, అవబాధమానః=తొలఁగించుచున్నవాడవై, సేనాః=పరకీయ సేనలను, ప్రభఞ్జన్=ప్రకర్షముతో భగ్నములనుగాఁ జేయుచు, ప్రమృణః=ప్రకర్షముగా హింసకుడవు, యుధా=యుద్ధముచే, జయన్=అంతటను విజయము పొందుచున్నవాడవునై, అస్మాకమ్=మాయొక్క, రథానామ్=రథములకు, అవితా ఏధి=రక్షకుడవగుము.

తాత్పర్యము: ఓ యింద్రా! రక్షోహంతకుఁడవైన నీవు రథముతో అంతటను పొమ్ము. మఱియు శత్రువులను తొలఁగించుచు పరకీయ సేనలను ప్రకర్షముతో భగ్నములను చేయుచు, ప్రకర్షముగ హంతకుఁడవు, యుద్ధముచే విజయుఁడవునై మా రథములకు రక్షకుఁడవగుము. బృహత్=వాక్. తస్యాఃపతిఃపాలకః, బృహస్పతిఃఇన్ద్రోః. బృహత్ అనఁగా వాక్కు. వాక్కును పాలించువాఁడు కనుక బృహస్పతి శబ్దమునకు ఇంద్రుఁడని అర్థము. ఈ యర్థము "వాగ్వై బృహత్తస్యా ఏష పతిస్తస్మా దబృహస్పతిరేషః" అను శ్రుతిచే వివరించఁబడినది. ఇంద్రుఁడు వ్యాకరణకర్త కనుక అతఁడు వాక్పతి యనుట సమంజసమే. ఇదియు "తే దేవా ఇన్ద్రమబ్రువన్నిమాం నో వాచం వ్యాకురు" అను మఱియొక శ్రుతియందు ఆమ్నాతమైనది. ఇంద్ర రచిత వ్యాకరణము ఐంద్రమని వ్యవహరించఁబడుచున్నది. నవవ్యాకరణములలో ఇది యొకటి. 'ఏధి'. "అస-భువి" అను ధాతువునకు లోడర్థమున మధ్యమ పురుషైకవచనాంతము.

5. అర్థము: హే సజాతాఃసమాన జన్మము కలిగిన ఓ జ్ఞాతులారా!, యూయమ్=మీరు, గోత్రభిదమ్=పర్వతముల (తెక్కల)ను భేదించినవాఁడును, గోవిదమ్=భూమిని పొందినవాఁడును, వజ్రబాహుమ్=వజ్రాయుధము బాహువునందు కలవాఁడును, అజ్మ జయన్తమ్=శత్రువులకు భూమి లేనివిధముగ విజయము పొందినవాఁడును, ఓజసా=బలముచే, ప్రమృణన్తమ్=ప్రకర్షముతో హింసించుచున్నవాఁడునగు, ఇమమ్ అను=ఈ ఇంద్రు ననుసరించి, వీరయధ్వమ్=శూరులు కండు. ఇన్ద్రమ్ అను=ఇంద్రు ననుసరించి, సంరభధ్వమ్=బాగుగ యుద్ధము నారంభించుఁడు.

తాత్పర్యము: మాతో సహజన్మము గల ఓ జ్ఞాతులారా! 'గోత్రభిదమ్' ఇత్యాది విశేషణ విశిష్టుఁడైన ఇంద్రు ననుసరించి మీరు వీరులు కండు. అనఁగా పురోభాగమున ఇంద్రుఁడు శూరుఁడాయెను. వెనుక భాగమున మీరు శూరులు కండు. శూరత్వమును ప్రదర్శించుఁడని యర్థము. ఆ విధముగనే ఇంద్రుడు ముందు యుద్ధము నారంభించుఁగాక. వెనుక మీరు యుద్ధము నారంభించుఁడు. ఇది పంచమ ఋక్కు.

6. అర్థము: హే ఇన్ద్రోఃఓ యింద్రా!, బలవిజ్ఞాయఃపరుల సామర్థ్యమును తెలిసికొనిన వాఁడవును, స్థవిరఃపురాతనుఁడవును, ప్రవీరఃశూరులందును అతిశూరుఁడవును, సహస్వాన్=బలవంతుఁడవును, వాజీ=అన్నము కలవాఁడవును, సహమానఃపరుల నభిభవించువాఁడవును, ఉగ్రఃయుద్ధములందు క్రూరుఁడవును, అభివీరఃఅంతటను శూర భటులు కలవాఁడవును, అభిసత్వా=అంతటను పరిచారకులైన ప్రాణులు కలవాఁడవును, సహోజాఃబలమునుండి పుట్టినవాఁడవును (బలాధికుఁడవును), గోవిత్=భూమిని పొందినవాఁడవునగు, త్వమ్=నీవు, జైత్రమ్=జయశీలమైన, రథమ్=రథమును, ఆతిష్ఠ=ఆరోహించుము.

తాత్పర్యము: ఓ యింద్రా! 'బలవిజ్ఞాయఃఇత్యాది విశేషణ విశిష్టుఁడవైన నీవు జయశీలమగు రథము నారోహించుము. విశేషణములు అర్థమునందు వివరించఁబడినవి. ఇది షష్ఠ ఋక్కు.

7. అర్థము: అభి=అంతటను ఉన్నట్టి, గోత్రాణి=యుద్ధక్షేత్రములను, సహసా=శీఘ్రముగ, గాహమానఃప్రవేశించుచున్నవాఁడును, అదాయఃజ్ఞాతి రహితుఁడును, వీరఃశూరుఁడును, శతమన్యుఃబహువిధ క్రోధ యుక్తుఁడును, దుశ్చ్యవనఃపడవేయుట కశక్యుఁడును, పృతనాషాట్=పరకీయ సేనల నభిభవించువాఁడును, అయుధ్యఃఎవనిచేతను యుద్ధము చేయుట కశక్యుఁడునగు, ఇన్ద్రోఃఈ ఇంద్రుఁడు, ప్రయుత్సుప్రకృష్టములైన యుద్ధములందు, అస్మాకమ్=మాయొక్క, సేనాఃసేనలను, అవతురక్షించుఁగాక.

తాత్పర్యము: 'శతమన్యుఃఇత్యాది విశేషణ విశిష్టుఁడైన ఈ యింద్రుఁడు గొప్ప యుద్ధములందు మా సేనలను రక్షించుఁగాక. విశేషణము లన్నియు అర్థమునందు వివరించఁబడినవి. ఇది సప్తమ ఋక్కు.

8. అర్థము: అసామ్–ఈ సేనలకు, ఇన్ద్రః–ఇంద్రుఁడు, నేతా–నాయకుఁడు (సేనను ముందుకు నడిపించువాఁడు), భవతు–అగుఁగాక. బృహస్పతిః–బృహస్పతి, దక్షిణా–దక్షిణాదేవి, యజ్ఞః–యజ్ఞము, సోమః–సోమము, ఏతేషు–వీరిలో, ఏకైకః–ఒక్కొక్కరు, పురః–ముందుగా, ఏతు–వెళ్లుదురుగాక, అభిభఞ్జతీనామ్–పర బలమును భంజింపఁజేయునట్టి, జయన్తీనాం దేవసేనానామ్–జయంతీ నామకములైన దేవసేనలకు, అగ్రే–పురోభాగమునందు, మరుతః–మరుద్గణములు, యన్తు–పోవుఁగాక.

తాత్పర్యము: మమ్ము అనుగ్రహించుటకై శత్రువుల మీఁదకు పోవుచున్న సేనలకు ఇంద్రుఁడు నాయకుఁడగుఁగాక. బృహస్పతి, దక్షిణాదేవి (యజ్ఞమునందు ఈయఁబడు దక్షిణ), యజ్ఞము, సోమము– వీరిలో ఒక్కొక్కరు సేనలకు పురోభాగమున వెళ్లుదురుగాక. ఏతత్సంబంధులును పరబలమును నశింపఁజేయునవియునగు జయంతి నామకములైన దేవసేనలకు పురోభాగమున మరుద్దేవతలు పోవుఁగాక. ఇది అష్టమ ఋక్కు.

9. అర్థము: వృష్ణః–కోరికలను వర్షించువాఁడును, ఇన్ద్రస్య–ఇంద్రునియొక్కయు, రాజ్ఞః–రాజ్యము చేయుచున్న, వాఁడగు, వరుణస్య–వరుణునియొక్కయు, ఆదిత్యానామ్–ఆదిత్యులయొక్కయు, మరుతామ్–మరుద్దేవతలయొక్కయు, శర్ధః–బలము, ఉగ్రమ్–యుద్ధములందు అతితీవ్రము, అస్తు–అగుఁగాక. మహామనసామ్–యుద్ధములందు స్థిరచిత్తులును, భువనచ్యవానామ్–శత్రువులను లోకములనుండి తొలఁగించుటకు సమర్థులును, జయతామ్–విజయము నొందుచున్నవారునగు, దేవానామ్–దేవతలయొక్క, ఘోషః–ధ్వని, ఉదస్థాత్–అంతటను ఉత్థిత మాయెను.

తాత్పర్యము: ఇంద్ర వరుణాదిత్య మరుద్దేవతల బలము యుద్ధములందు అతితీవ్ర మగుఁగాక. ఇంద్రుఁడు కోరికలను వర్షించువాఁడు. దేవతల యుద్ధఘోషము అంతటను ఉత్థిత మైనది. దేవతలు యుద్ధమునందు స్థిరచిత్తులు. శత్రువులను భువనములనుండి తొలఁగఁజేయువారు. విజయవంతులు. ఇది నవమ ఋక్కు.

10. అర్థము: ధ్వజేషు–సేనలు, సమృతేషు–పరసైన్యమును పొందిన వగుచుండఁగా, ఇన్ద్రః–ఇంద్రుఁడు, అస్మాకమ్–మాకు, (రక్షితా భవతు–రక్షకుఁడగుఁగాక). అస్మాకఘ్–మాకు, యాః ఇషవః–ఏ బాణములు, (సన్తి–కలవో,) తాః–అవి, జయన్తు–పరసైన్యములను బాధించుఁగాక. అస్మాకమ్–మాయొక్క, వీరాః–శూరులైన భటులు, ఉత్తరే–పరకీయ భటులకంటె ఉత్కృష్టులు, భవన్తు–అగుదురు గాక. దేవాః–దేవతలు, హవేషు–యుద్ధములందు, అస్మాను–మమ్మే, అవతా–రక్షింతురు గాక. అస్మాన్ + ఉ–అస్మాను.

తాత్పర్యము: మా సైన్యములు యుద్ధమునకై వరసైన్యమును పొందఁగా ఇంద్రుఁడు మమ్ము రక్షించుఁగాక. అప్పుడు మేము విడిచిన బాణములు పరసైన్యములను గ్రుచ్చుఁగాక. శూరులైన మా భటులు పరకీయ భటులకంటె ఉత్కృష్ట లగుదురు గాక. దేవతలు యుద్ధములందు మమ్మే రక్షింతురు గాక. ఇది దశమ ఋక్కు. ఈ విధముగ ఫది ఋక్కులు గల అప్రతిరథ సూక్తము సమాప్త మైనది.

11. అర్థము: హే మఘవన్!–ఓ యింద్రా!, ఆయుధాని–మా ఆయుధములను, ఉద్ధర్షయ–పరకీయములైన ఆయుధముల కంటె ఉత్కృష్టములనుగా చేసి మమ్ము సంతోషపెట్టుము. మామకానామ్–మదీయులైన, సత్వనామ్–ప్రాణులయొక్క, మహాంసి–తేజస్సులను, ఉద్ధర్షయ–ఉత్కృష్టములుగాఁ జేసి వారిని సంతోషపఱచుము. హే వృత్రహన్!–ఓ యింద్రా!, వాజినామ్–మా అశ్వములయొక్క, వాజినాని–శీఘ్రగమనములను, ఉద్ధర్షయ–ఉత్కృష్టములుగాఁ జేసి, సంతోషపఱచుము. జయతామ్–విజయము నొందుచున్న, రథానామ్–మా రథములయొక్క, ఘోషః–మహాధ్వని, ఉదేతు–పైకి వెళ్లుఁగాక.

తాత్పర్యము: ఓ యింద్రా! మా ఆయుధములను ఇతరుల ఆయుధములకంటె ఉత్కృష్టములుగాఁ జేసి మమ్ము సంతోష పఱచుము. మా మనుష్యులయొక్క తేజస్సులను ఉత్కృష్టములుగాఁ జేసి వారిని సంతోషపఱచుము. వృత్రుని సంహరించిన ఓ యింద్రా! మా గుఱ్ఱముల శీఘ్రగమనములను ఉత్కృష్టములుగాఁ జేసి సంతోష పఱచుము. విజయవంతములైన మా రథముయొక్క మహాధ్వని పైకి వెళ్లుఁగాక. పూర్వోక్తమైన అప్రతి రథ సూక్తమునందే ఇంకను అయిదు ఋక్కులు వికల్పముగ ఆమ్నాతము లైనవి. ఆ వికల్పిత ఋక్కులలో ఇది ప్రథమ ఋక్కు.

12. అర్థము: హే నరఃఁమా మనుష్యులారా!, ఉప ప్రేత=పరసైన్య సమీపమునందు ప్రకర్షముతో వెళ్లుఁడు. జయతా=జయించుఁడు. వఃఁమీయొక్క, బాహవఃఁబాహువులు, స్థిరాఃఁస్థిరములు, సన్తుఁఅగుఁగాక. యథాఁఏ విధముగ, యూయమ్ఁమీరు, అనాధృష్యాఃఁఎవనిచేతను తిరస్కరించఁబడనివారు, అసథఁఅగుచున్నారో (అగుదురో, తథాఁఆ విధముగ), ఇన్ద్రిఃఁఇంద్రుఁడు, వఃఁమీకు, శర్మఁసుఖమును, యచ్ఛతుఁఒసఁగుఁగాక.

తాత్పర్యము: ఓ మా మనుష్యులారా! మీరు పరసైన్య సమీపమునకు ప్రకర్షముగా వెళ్లుఁడు. అనంతరము జయమును పొందుఁడు. మీ బాహువులు మీ ఆయుధములచే దెబ్బలందు స్థిరములగుఁ గాక. మీరు ఎవనిచేతను తిరస్కరింపఁబడనివిధముగ ఇంద్రుఁడు మీకు సుఖము నొసఁగుఁగాక. ఇది ద్వితీయ ఋక్కు.

13. అర్థము: హే శరవ్యే!ఁహింసించునట్టి ఓ ఆయుధ విశేషమా!, బ్రహ్మసంశితాఁబ్రహ్మచే తీక్ష్ణీకృతమైన, త్వమ్ఁనీవు, అవసృష్టాఁమాచే విడువఁబడినదానవగుచు, పరావతఁశీఘ్రముగ పరసైన్యమునందు పడుము. అమిత్రాన్ఁశత్రువులను, గచ్ఛఁపొందుము. ప్రవిశఁశత్రు శరీర మధ్యమందు ప్రవేశించుము. ఏషామ్ఁఈ శత్రువులలో, కం చనఁఒక పురుషుని కూడ, మా ఉచ్ఛిషఃఁవిడువవలదు.

తాత్పర్యము: హింసించునట్టి ఓ ఆయుధ విశేషమా! బ్రహ్మచే తీక్ష్ణీకృతమైన నీవు మాచే విడువఁబడినదానవగుచు పరసైన్యమునందు శీఘ్రముగ పడుము. పడియు శత్రువులను పొందుము. పొందియు ఈ శత్రువుల శరీరమధ్యమందు ప్రవేశించుము. ప్రవేశించియు ఒక్క పురుషుని కూడ అవశిష్టునిగా చేయవద్దు. ఇది తృతీయ ఋక్కు.

14. అర్థము: (హే యజమానఃఁఓ యజమానుఁడా!,) తేఁనీయొక్క, మర్మాణిఁకీలకములైన స్థానములను, వర్మభిఃఁకవచముచే, ఛాదయామిఁకప్పుచున్నాను. సోమఃఁ రాజాఁసోమరాజు, త్వాఁనిన్ను, అమృతేనఁమరణ నివారకమైన కవచ విశేషముచే, అభివస్తామ్ఁఅంతటను ఆచ్ఛాదించుఁగాక. తేఁనీయొక్క, వరివఃఁధనము, ఉరోర్వరీయఃఁఇతరుని అధిక ధనము కంటెను అత్యంత మధికము, అస్తుఁఅగుఁగాక. జయన్తమ్ఁవిజయము పొందుచున్న, త్వామ్ఁనిన్ను గూర్చి, దేవాఃఁదేవతలు, అనుమదన్తుఁఅనుకూలులై సంతోషింతురు గాక. వర్మభిఃఁవర్మఁబా.

తాత్పర్యము: ఓ యజమానుఁడా! నీ శరీరమునొక్క కీలకములైన స్థానములను కవచముచే కప్పుచున్నాను. సోమరాజు నిన్ను మరణ నివారకమైన ఏదియేని ఒకానొక కవచ విశేషముచే ఆచ్ఛాదించుఁగాక. నీ ధనము ఇతరుల ధనముకంటె అత్యంత మధిక మగుఁగాక. విజయము పొందుచున్న నిన్నుఁ గూర్చి దేవతలు అనుకూలులై సంతోషింతురు గాక. ఇది చతుర్థ ఋక్కు.

15. అర్థము: యత్ర=ఏ యుద్ధమునందు, బాణాః=పరులచే విడువఁబడిన బాణములు, విశిఖాః కుమారాః ఇవ=విశీర్ణ కేశములు గల బాలుర వలె, సంపతన్తి=కలసి పడుచున్నవో, తత్ర=ఆ యుద్ధమునందు, ఇన్ద్రః=(ఈ) ఇంద్రుఁడు, విశ్వాహా=పరకీయ సర్వ ప్రాణులను నశింపఁజేయువాఁడును, వృత్రహా=విశేషముగ వైరి ఘాతియు నగుచు, అస్మభ్యమ్=మా కొఱకు, శర్మ=సుఖమును, యచ్ఛతు=ఒసఁగుఁగాక.

తాత్పర్యము: బాలురు చెదరిన కేశములు కలవారై ఇటునటు పడుచున్నవిధముగ బాణములు గుంపులుగా పడుచున్న యుద్ధమునందు ఈ యింద్రుఁడు పరకీయులైన సర్వప్రాణులను, విశేషముగ వైరులను హింసించుచు మాకు సుఖము నొసఁగుఁగాక. ఇది పంచమ ఋక్కు.

చతుర్థానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే షష్ఠప్రపాఠకే పఞ్చమోఽనువాకః।

మూలము: [1]ప్రాచీమను ప్రదిశం ప్రేహి విద్వానగ్నేరగ్నే పురోఅగ్నిర్భవేహ। విశ్వా ఆశా దీద్యానో విభాహ్యూర్జం నో ధేహి ద్విపదే చతుష్పదే। [2]క్రమధ్వ మగ్నినా నాక ముఖ్యగ్ం హస్తేషు బిభ్రతః। దివఃపృష్ఠగ్ం సువర్గత్వా మిశ్రా దేవేభిరాధ్వమ్। [3]పృథివ్యా అహ ముదన్తరిక్ష మారుహ మన్తరిక్షా ద్దివమారుహమ్। దివో నాకస్య పృష్ఠాత్సువ ర్జ్యోతిరగామ్ (౧)అహమ్ [4]సువర్యన్తో నాపేక్షన్త ఆ ద్యాగ్ం రోహన్తి రోదసీ। యజ్ఞం యే విశ్వతోధారగ్ం సువిద్వాగ్ంసో వితేనిరే। [5]అగ్నే ప్రేహి ప్రథమో దేవయతాం చక్షుర్దేవానా మృత మర్త్యానామ్। ఇయక్షమాణా భృగుభిః సజోషాః సువర్యన్తు యజమానాః స్వస్తి। [6]నక్తోషాసా సమనసా విరూపే ధాపయేతే శిశుమేకగ్ం సమీచీ। ద్యావా క్షామా రుక్మో అన్తర్వి భాతి దేవా అగ్నిం ధారయ న్ద్రవిణోదాః। [7]అగ్నే సహస్రాక్ష (౨)శతమూర్ధన్శతం తే ప్రాణాః సహస్ర మపానాః। త్వగ్ం సాహస్రస్య రాయ ఈశిషే తస్మై తే విధేమ వాజాయ స్వాహా। [8]సుపర్ణోఽసి గరుత్మా న్పృథివ్యాగ్ం సీద పృష్ఠి పృథివ్యాః సీద [9]భాసాఽన్తరిక్షమా పృణ జ్యోతిషా దివ ముత్తభాన తేజసా దిశ ఉద్దృగ్ంహ [10]ఆజుహ్వానః సుప్రతీకః పురస్తా దగ్నే స్యాం యోనిమా సీద సాధ్యా। అస్మిన్న ధస్థి అధ్యుత్తరస్మి న్విశ్వే దేవాః (౩)యజమానశ్చ సిదత। ప్రేద్ధో అగ్నే దీదిహి పురో నోఽజస్రయా సూర్మ్యా యవిష్ఠ। త్వాగ్ం శశ్వన్త ఉపయన్తి వాజాః [12]విధేమ తే పరమే

జన్మన్నగ్నే విధేమ స్తోమై రవరే సధస్థే। యస్మాద్యోనే రుదారథా యజే తం ప్ర త్వే
హవీగ్ంషి జుహురే సమిద్ధే। [13]తాగ్ం సవితు ర్వరేణ్యస్య చిత్రామాఽహం వృణే సుమతిం
విశ్వజన్యామ్। యామస్య కణ్వో అదుహ త్ప్రపీనాగ్ం సహస్రధారామ్ (ళ)పయసా మహీం
గామ్। [14]సప్త తే అగ్నే సమిధ్ధ సప్త జిహ్వాః సప్తర్షయ సప్త ధామ ప్రియాణి। సప్త
హోత్రాః సప్తధా త్వా యజన్తి సప్తయోనీరా పృణస్వా ఘృతేన। [15]ఈదృఙ్ చాన్యాదృఙ్
చైతాదృచ్చ ప్రతిదృచ్చ మితశ్చ సంమితశ్చ సభరాః। శుక్రజ్యోతిశ్చ చిత్రజ్యోతిశ్చ సత్యజ్యోతిశ్చ
జ్యోతిష్మాగ్ంశ్చ సత్యశ్చర్తపా శ్చత్యగ్ంహాః (ఽ)ఋతజిచ్చ సత్యజిచ్చ సేనజిచ్చ సుషేణ
శ్చాన్త్యమిత్రశ్చ దూరేఅమిత్రశ్చ గణాః। ఋతశ్చ సత్యశ్చ ధ్రువశ్చ ధరుణశ్చ ధర్తా చ
విధర్తా చ విధారయాః। ఈదృక్షస ఏతాదృక్షస ఊ షు ణ సదృక్షాసః ప్రతిసదృక్షాస ఏతన।
మితాసశ్చ సంమితాసశ్చ న ఊతయే సభరసో మరుతో యజ్ఞే అస్మిన్నిన్ద్రగ్ం దైవీర్విశో మరుతో
ఽనువర్త్మానో యథేన్ద్రగ్ం దైవీర్విశో మరుతోఽనువర్త్మన ఏవమిమం యజమానం దైవీశ్చ విశో
నూనుషీ శ్చానువర్త్మానో భవన్తు ॥ ౬ ॥

(అగాగ్ం సహస్రాక్ష దేవాః సహస్రధారామత్యగ్ంహా అనువర్త్మానః షోడశ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే షష్ఠప్రపాఠకే పఞ్చమోఽనువాకః। ॥ ౯ ॥

వేదార్థదీపిక

అవతారిక: చతుర్థానువాకమునందు అగ్నిప్రణయనాంగమైన అప్రతిరథ సూక్త మభిహిత మైనది. ఈ పంచమానువాకమునందు అగ్ని స్థాపనము చెప్పఁబడుచున్నది.

1. అర్థము: హే అగ్నే!=ఓ యగ్నీ!, ప్రాచీమ్=తూర్పుదైన, ప్రదిశమ్=ప్రకృష్టమైన దిక్కును, విద్వాన్=తెలిసికొనిన వాఁడవై, త్వమ్=నీవు, అనుప్రేహి=అనుక్రమముగ ప్రకర్షముతో వెళ్ళుము. త్వమ్=నీవు, అగ్నేః=ఇష్టకా నిష్పాదితమైన చితిరూపాగ్నికి, ఇహ=ఈ కర్మయందు, పురోఅగ్నిః=పురోభాగ వర్తివియైన వహ్నివిగా, భవ=అగుము. విశ్వాః ఆశాః=సర్వ దిక్కులను, దీద్యానః=ప్రకాశింపఁజేయుచున్న వాఁడవై, విభాహి=విశేష ముగ ప్రకాశించుము. నః=మాయొక్క, ద్విపదే=మనుష్యునికొఱకు, చతుష్పదే=పశువుకొఱకు, ఊర్జమ్=అన్నమును, ధేహి=సంపాదించుము.

తాత్పర్యము: ఇప్పుడు తీసికొనిరాఁబడిన ఓ అగ్నీ! ప్రకృష్టమైన తూర్పును తెలిసికొనినవాఁడవై అనుక్రమముగ ప్రకర్షముగ పొమ్ము. నీవు ఇష్టకలచే నిష్పాదితమైన చితిరూప వహ్నికి పురోభాగమున ఉంటున్న వహ్ని వగుము. లేదా ముఖ్య వహ్ని వగుము. సర్వ దిక్కులను ప్రకాశింపఁజేయుచు నీవు కూడ విశేషముగ ప్రకాశించుము. మా మనుష్యులకు పశువులకు అన్నమును ప్రసాదించుము. ఈ ఋక్కుతో కలసి ఐదు ఋక్కులను పఠించుచు అగ్ని నారోహించవలెను. ఇది ప్రథమ ఋక్కు.

2. అర్థము: హే ఋత్విగ్యజమానాః!=ఓ ఋత్విగ్యజమానులారా!, నాకమ్=స్వర్గ సాధనమైన, ఉఖ్యామ్=ఉభయందలి అగ్నిని, హస్తేషు=హస్తములందు, బిభ్రతః=ధరించుచున్నవారై, అగ్నినా=ఆ అగ్నితో కూడ, క్రమధ్వమ్=చిత్యాగ్నికి పై భాగమున పాదముల నుంచుఁడు. తతః=పిమ్మట, దివః పృష్ఠమ్=ఆకాశముయొక్క ఉపరిభాగమైన, సువః=స్వర్గలోకమును, గత్వా=పొంది, దేవేభిః మిశ్రాః=దేవతలలో ఏకీభవించినవారై, ఆధ్వమ్=కూర్చుండుఁడు.

తాత్పర్యము: ఓ ఋత్విగ్యజమానులారా! స్వర్గ సాధనమైన ఉఖ్యాగ్నిని (ఉభయందు పూర్వము సంపాదించఁబడిన అగ్నిని) హస్తములతో పట్టుకొని ఆ అగ్నితో కూడ చిత్యాగ్నికి ఉపరిభాగమున పాదముల నుంచుఁడు. అనంతరము ఆకాశమున కుపరిభాగమున ఉన్న స్వర్గలోకమును పొంది అచట దేవతలతో ఏకీభవించిన వారై కూర్చుండుఁడు. ఇది ద్వితీయ ఋక్కు.

3. అర్థము: అహమ్=యజమానుఁడనైన నేను, పృథివ్యాః=పృథివినుండి, ఉత్ (గతః)=బయలుపెడలినవాఁడనై, అన్తరిక్షమ్=ఈ అంతరిక్షమును, ఆరుహమ్=ఎక్కితిని, అన్తరిక్షాత్=అంతరిక్షమునుండి, దివమ్=ద్యులోకమును, ఆరుహమ్=ఎక్కితిని. దివః=ద్యులోక సంబంధియగు, నాకస్య=దుఃఖ రహిత ప్రదేశముయొక్క, పృష్ఠాత్=ఉపరిభాగమునుండి, సువర్జ్యోతిః=స్వర్గలోక వాసియైన జ్యోతిర్మండలమును, అహమ్=నేను, అగామ్=పొందితిని. (లేదా- పొందఁగలను.)

తాత్పర్యము: యజమానుఁడనైన నేను భూమినుండి పైకి వెడలినవాఁడనై అంతరిక్షమును (చిత్యాగ్నియొక్క పైభాగమును) ఎక్కితిని. ఆ అంతరిక్షము నుండియే పైకి వెడలినవాఁడనై ద్యులోకమును ఎక్కినవాఁడనగుచున్నాను. (ఎక్కఁగలను). పిమ్మట ద్యులోక సంబంధియగు దుఃఖ రహిత ప్రదేశమున కుపరిభాగమునుండి స్వర్గలోకము నందుఁగల ఆదిత్యరూప జ్యోతిర్మండలమును పొందినవాఁడ నగుచున్నాను (పొందఁగలను). ఇది తృతీయ ఋక్కు.

4. అర్థము: యే=ఏ విద్వాంసులు, సువిద్వాంసఃఁబాగుగ కర్మానుష్ఠాన ప్రకారమును తెలిసికొనుచున్నవారై, విశ్వతో ధారమ్=సర్వ జగత్తును ధరించుటకు హేతువైన, యజ్ఞమ్=యజ్ఞమును, వితేనిరే=విస్తరముగ అనుష్ఠించుచున్నారో, తే=ఆ యజమానులు, ద్యామ్=అంతరిక్షమును, ఆ రోహన్తి=ఆరోహించుచున్నారు. తథా=ఆ విధముగ, రోదసీ=ద్యావాభూములను, ఆరోహన్తి=ఆరోహించుచున్నారు. తతఃఁఅనంతరము, సువఃఁస్వర్గము నివాసముగాఁ గల ఆదిత్య మండలమును, యన్తఃఁపొందుచున్నవారై, నాపేక్షన్త=అపేక్షించుట లేదు.

తాత్పర్యము: యజ్ఞము జగత్తుయొక్క స్థితికి కారణ మైనది. అట్టి యజ్ఞమును అనుష్ఠించు విధమును బాగుగ తెలిసికొని ఆ యజ్ఞమును అధికముగ అనుష్ఠించిన విద్వాంసులు ఉఖ్యాగ్ని స్థాపనాంగముగ చిత్యాగ్నిపై నారోహించి తన్మూలమున ద్యావాభూములను, పిమ్మట స్వర్గలోకమునందలి ఆదిత్య మండలమును పొందుదురు. వారు ఇతరమును దేనిని కూడ అపేక్షించరు. ఇది చతుర్థ ఋక్కు.

5. అర్థము: హేఅగ్నే!=ఓ అగ్నీ!, దేవయతామ్=తాము దేవతలు కావలెనని కోరుచున్న యజమానులయొక్క, (ఉపకారాయ=ఉపకారముకొఱకు,) ప్రథమఃఁప్రథముఁడవుగా, ప్రేహి=ముందుకు పొమ్ము. (త్వమ్=నీవు,) దేవానామ్=దేవతలకు, ఉత=మఱియు, మనుష్యాణామ్=మనుష్యులకును, చక్షుఃఁచక్షుస్థానీయుఁడవు. ఇయక్షమాణాఃఁయాగము చేయుట కిచ్ఛయించుచున్న యజమానులు, భృగుభిఃఁభృగుమహర్షులతో, సజోషాఃఁసమాన ప్రీతి కలవా రగుచు, స్వస్తిఁకర్మలయందు సమర్థు లగునట్లుగా, సువఃఁయన్తఁస్వర్గమును పొందుదురు గాక.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీవు దేవతలకు మనుష్యులకు కూడ చక్షుస్థానీయుఁడవు కనుక, తాము దేవతలు కావలెనని కోరుచున్న యజమానుల ఉపకారము కొఱకు నీవు ప్రథముఁడవుగా ముందుకు పొమ్ము. లోకమునందు నడచుచున్న పురుషునియొక్క దృష్టి ముందుకు పోవుచుండును కదా! యాగము చేయవలెనని కోరుచున్న యజమానులు అనుష్ఠాన పరులైన భృగుమహర్షులతో సమాన ప్రీతి కలవారై కర్మక్షము లగునట్లుగ స్వర్గమును పొందుదురు గాక. ఇది పంచమ ఋక్కు.

6. అర్థము: నక్తోషాసాఁరాత్రి పగలు, సమనసాఁపరస్పర మైకమత్యము కలవియు, విరూపేఁవిలక్షణ రూపము కలవియు, సమీచీఁఅనుకూలములు నగుచు, ఏకం శిశుమ్=ఏక యజమాన కర్తృకమైన అగ్నిధారణమును, ధాపయేతేఁసంపాదించుచున్నవి. ద్యావాఁద్యులోకమునందు, క్షామాఁభూలోకమునందు, అన్తఃఁద్యావాభూముల మధ్యవర్తియైన అన్తరిక్షమునందును, రుక్మఃఁఅగ్ని, విభాతిఁవిశేషముగ ప్రకాశించుచున్నాఁడు, ద్రవిణోదాఃఁయాగముద్వారా ధనము నొసఁగునట్టి, దేవాఃఁయజమానుని ప్రాణములు, అగ్నిమ్=అగ్నిని, ధారయన్=ధరించుచున్నవి. దీవ్యన్తిఁవ్యవహరన్తీతి దేవాఃఁప్రాణాఃఁ. రుక్మఃఁరోచమానఃఁ అగ్నిఃఁ.

తాత్పర్యము: అహోరాత్రములు పరస్పరము ఐకమత్యము కలవి. రాత్రియొక్క రూపము కృష్ణవర్ణము. అహస్సుయొక్క రూపము శుక్లవర్ణము. కనుక అవి విలక్షణ రూపము కలవి. అట్టి అహోరాత్రములు అనుకూలము లగుచు యజమానునిచే అగ్నిధారణమును చేయించుచున్నవి. ఈ యగ్ని ద్యావాభూములందు అంతరిక్షమునందును విశేషముగ ప్రకాశించుచున్నాఁడు. యాగము ద్వారా ధనము నొసఁగు యజమానుని ప్రాణములు అట్టి ఈ యగ్నిని ధరించుచున్నవి. "నక్తోషాసా", "అగ్నే సహస్రాక్ష" అను రెండు ఋక్కులను పఠించుచు దధితో నిండిన ఔదుంబరి జుహువును స్వయమాతృణ్ణ యను ఇష్టకయందు హోమము చేయవలెను. ఔదమ్బరిఁమేడికఱ్ఱతో చేయఁబడినది. ఇది ప్రథమ ఋక్కు.

7. అర్థము సహస్రాక్ష!=అపరిమితములైన అక్షులు కలవాఁడవును, శతమూర్ధన్!=అపరిమిత శిరస్సులు కలవాఁడవునగు, హే అగ్నే!=ఓ అగ్నీ!, తే=నీ యొక్క, ప్రాణాఃఁప్రాణములు, శతమ్=అపరిమితములు. అపానాఃఁఅపాన

పృత్తులు, సహస్రమ్=అపరిమితములు. త్వమ్=నీవు, సాహస్రస్య=సహస్ర సమూహ పరిమితమైన, రాయః=ధనమునకు, ఈశిషే=ప్రభువు అగుచున్నావు. తస్మై=అటువంటి, తే=నీ కొఱకు, వాజాయ=అన్న సిద్ధికై, విధేమ=పరిచరింతుము. స్వాహా=ఈ హవిస్సు హుత మగుఁగాక.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీకు అక్షి మూర్ధ ప్రాణాపానములు అనేకములు కలవు. ఆ విధముగనే నీవు బహు సహస్ర సమూహ పరిమితమైన ధనమునకు ప్రభువు అగుచున్నావు. అన్నసిద్ధికై అటువంటి నీకు పరిచర్య చేయుదుము. ఈ హవిస్సు నీ కొఱకు హుత మగుఁగాక. ఇది ద్వితీయ ఋక్కు.

8. అర్థము: (హే అగ్నే!=ఓ అగ్నీ!, త్వమ్=నీవు,) సుపర్ణః=పక్ష్యాకారము కలిగిన, గరుత్మాన్=గరుత్మంతునితో సమానుఁడవు, అసి=అగుచున్నావు. (అతః=ఈ కారణమువలన,) పృథివ్యామ్=చితిరూప పృథివియందు, సీద=కూర్చుఁడుము. పృథివ్యాః=భూమియొక్క, పృష్ఠే=ఉపరిభాగమునందు, సీద=కూర్చుండుము.

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు పక్ష్యాకారము కల గరుత్మంతునితో సమానుఁడవు. కావున చితిరూపమైన పృథివియందు కూర్చుండుము. అచ్చట కూడ పృథివియొక్క ఉపరితలమున కూర్చుండుము. మూఁడు ఋక్కులను పఠించుచు స్వయమాతృణ్ణ యనెడి యిష్టకయందు అగ్నిని ప్రతిష్ఠించవలెను. ఇది ప్రథమ ఋక్కు.

9. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, భాసా=(నీ)ప్రకాశముచే, అన్తరిక్షమ్=అంతరిక్షమును, ఆ పృణ=అంతటను పూరించుము. జ్యోతిషా=(నీ)తేజస్సుచే, దివమ్=ద్యులోకమును, ఉత్తభాన=ఊర్ధ్వమున స్తంభింపఁజేయుము. తేజసా=స్వీయ సామర్థ్యముచే, దిశః=ప్రాచ్యాది దిక్కులను, ఉత్ దృంహ=ఉత్కర్షముతో దృఢముగఁ జేయుము.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీవు నీ ప్రకాశముచే అంతరిక్షము నంతటను పూరించుము. నీ తేజస్సు ద్యులోకమును ఊర్ధ్వమున కడలక ఉండునట్లు చేయుము. నీ సామర్థ్యముచే ప్రాచ్యాది దిక్కులను బాగుగ దృఢముగఁ జేయుము. ఇది ద్వితీయ ఋక్కు.

10. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, త్వమ్=నీవు, అజుహ్వానః=అభిముఖముగ ఆహ్వానించఁబడుచున్న వాఁడవును, సుప్రతీకః=సుముఖుఁడవు నగుచు, పురస్తాత్=తూర్పుదిక్కునందు, సాధ్యా=సమీచీనమైన, స్వాం యోనిమ్=స్వకీయ స్థానమును, ఆసీద=వచ్చి పొందుము. హే విశ్వే దేవాః!=ఓ సర్వ దేవతలారా!, యూయమ్=మీరు, యజమానశ్చ=యజమానుఁడును, అధ్యుత్తరస్మిన్=మిక్కిలి ఉత్కృష్ట మైనదియు, అస్మిన్ సధస్థే=అగ్నితో కూడ ఉండుటకు యోగ్యమునైన, ఈ యెదుట ఉన్న స్థానమునందు, సీదత=ఉపవసించుఁడు.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీవు అభిముఖముగ ఆహ్వానించఁబడినవాఁడవు, సుముఖుఁడవు నగుచు, వచ్చి తూర్పుదిక్కునందు సమీచీనమైన నీ స్థానమును పొందుము. ఓ సర్వ దేవతలారా! మీరు, యజమానుఁడును అగ్నితో కూడ ఉండుటకు యోగ్యమైన అత్యుత్కృష్ట స్థానమునందు కూర్చుండుఁడు. ఇది తృతీయ ఋక్కు.

11. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, ప్రేద్ధః=పూర్వము కూడ బాగుగ దీప్తుఁడవైన నీవు, నః=మాయొక్క, పురః=ఎదుట, అజస్రయా=నిరంతరము ఉంటున్న, సూర్మ్యా=సూర్మి సమానమైన జ్వాలతో, దీదిహి=మఱల కూడ దీపించుము. హే యవిష్ఠ!=యువతముఁడవైన ఓ యగ్నీ!, త్వామ్=నిన్ను, శశ్వన్తః=ఎల్లప్పుడు ఉండునట్టి, వాజాః=అన్నములు, ఉపయన్తి=సమీపమున పొందుచున్నవి.

తాత్పర్యము: ఓ యగ్నీ! పూర్వము కూడ ప్రకర్షముగా దీపించిన నీవు మా యెదుట నిరంతరము ఉండునట్టి సూర్మి సమానమైన జ్వాలతో మఱల దీపించుము. యువతముఁడవైన ఓ యగ్నీ! నిన్ను ఎల్లప్పుడు ఉండునట్టి

అన్నములు దగ్గఱలో పొందుచున్నవి. సూర్మి=మండుచున్న ఇనువ ప్రతిమ. ఈ మంత్రమును పఠించుచు మేడి చెట్టునకు సంబంధించిన సమిధను అగ్నియం దుంచవలెను.

12. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, తే=నీయొక్క, పరమే=ఉత్కృష్టమైన, జన్మన్=జన్మమందు, (వయమ్=మేము,) విధేమ=జ్ఞానముచే పరిచర్య చేయుదుము. సధస్థే=మాతో కూడ యోగ్యమైన, అవరే=నికృష్టమైన భూలోక వర్తియైన జన్మమందు, స్తోమైః=స్తోత్రములతో, విధేమ=పరిచర్య చేయుదుము. యస్మాత్ యోనేః=ఇష్టకా చితిరూపమైన ఏ స్థానమునుండి, ఉదారిథా=ఆవిర్భవించితివో, తమ్=అ స్థానమును, యజే=పూజించుచున్నాను. సమిద్ధే=బాగుగ జ్వలించిన, త్వే=నీయందు, హవీంషి=హవిస్సులను, ప్రజుహురే=ప్రకర్షముగ హోమము చేయుచున్నారు. (ఉదారిథా=ఉదారిథ.)

తాత్పర్యము: ఓ అగ్నీ! నీ ఉత్కృష్ట జన్మమందు జ్ఞానముచే పరిచర్య చేయుదుము. అనఁగా స్వర్గమునందలి నీకు జ్ఞానముచే పరిచర్య చేయుదుము. మాతో కూడ ఉండుటకు యోగ్యమైన భూలోకవర్తియగు నికృష్ట జన్మమందు స్తోత్రములచే పరిచర్య చేయుదుము. నీవు ఏ ఇష్టకా చితిరూప స్థానమునుండి ఆవిర్భవించితివో, ఆ స్థానమును పూజించుచున్నాను. ప్రజ్వలించిన నీయందు ఋత్విజులు హవిస్సులను ఉత్కర్షముతో హోమము చేయుచున్నారు. ఈ మంత్రమును పఠించుచు పుల్లవెలఁగ చెట్టుయొక్క సమిధను అగ్నియందు ఉంచవలెను.

13. అర్థము: కణ్వాః=కణ్వమహర్షి, అస్య=ఈ అగ్నియొక్క, చిత్రామ్=స్వాపేక్షిత బహువిధ ఫల ప్రదాన సమర్థమైన దియు, విశ్వజన్యామ్=సమస్తమైన ఉత్పాద్యము కలదియునగు, సుమతిమ్=అనుగ్రహ కారిణియైన బుద్ధిని, ప్రపీనామ్=ప్రభూతమైన స్తన సంఘము కలదియు, సహస్రధారామ్=సహస్ర సంఖ్యాకములైన ధారలు కలదియు, మహిమ్ పయసా=క్షీరముచే సంపూర్ణయునైన, గామ్(ఇవ) ధేనువునువలె, అదుహత్=పిదికెనో, వరేణ్యస్య=వరణీయుఁడైన, సవితుః=ప్రేరకుఁడైన అగ్నియొక్క, తామ్=కణ్వ దుగ్ధమైన ఆ బుద్ధిని, అహమ్=నేను, ఆవృణే=అంతటను ప్రార్థించుచున్నాను.

తాత్పర్యము: లోకమునందు పీన స్తనములు కలదియు, క్షీర సమృద్ధయునైన గోవును పాలు పిదుకుమాదిరిగ పూర్వము ఒకప్పుడు కణ్వమహర్షి అనుగ్రహ కారిణియైన అగ్నియొక్క బుద్ధిని ఫలము నొసఁగుదానినిగ చేసికొనెను. అనఁగా అగ్నియొక్క అనుగ్రహమును సంపాదించి తన యభీష్టమును సంపాదించుకొనెను. ఆ సుమతి బహువిధ ఫలప్రదాన సమర్థమైనది. జగదుత్పాదన సమర్థమైనది. పూజింపఁదగినవాఁడును, ప్రేరకుఁడునైన అగ్నియొక్క కణ్వదుగ్ధయైన ఆ సుమతిని నేను అంతటను ప్రార్థించుచున్నాను. ఈ మంత్రమును పఠించుచు జమ్మిచెట్టుయొక్క సమిధను అగ్నియందు ఉంచవలెను.

14. అర్థము: హే అగ్నే!=ఓఅగ్నీ!, తే=నీయొక్క, సమిధః=సమిధలు, సప్త=సప్త సంఖ్యాకములు. జిహ్వాః=జ్వాలారూపములైన నాలుకలు, సప్త=సప్త సంఖ్యాకములు. ఋషయః=మంత్రములు, సప్త=సప్త సంఖ్యాకములు. ప్రియాణి ధామ(మాని)=ప్రియములైన స్థానములు, సప్త=సప్త సంఖ్యాకములు. హోత్రాః=హోతృ ప్రముఖులైన వషట్కర్తలు, సప్త=సప్త సంఖ్యాకులు. (యజమానాః=యజమానులు,) త్వా=నిన్ను, సప్తధా=ఏడు విధములుగ, యజన్తి=పూజించుచున్నారు. (తాదృశః త్వమ్=అటువంటి నీవు,) సప్తయోనీః=ఆహవనీయాదులైన ఏడు స్థానములను, ఘృతేన=నేతితో, ఆవృణస్వ=అంతటను పూరించుము.

తాత్పర్యము: ఓ యగ్నీ నీకు అశ్వత్థము, ఉదుంబరము, వలాశము, శమి, వికంకతము, అశనిహతవృక్షము, పుష్కరపర్ణము అను సమిధలు ఏడు కలవు. నీకు కాలి, కరాలి, మనోజవ, సులోహిత, సుధూమ్రవర్ణ, స్ఫులింగిని, విశ్వరుచి అను జిహ్వలు ఏడు కలవు. పూర్వోక్త సమిత్సంపాదనార్థములైన "అశ్వో రూపం కృత్వా యదశ్వత్థేఽతిష్ఠః" ఇత్యాది మంత్రములు నీకు సప్త సంఖ్యాకములు కలవు. నీకు ఆహవనీయము, గార్హపత్యము, దక్షిణాగ్ని, సభ్యము, అవసథ్యము, ప్రాజహితము, ఆగ్నీధ్రీయము అనెడి ప్రియమైన స్థాన

ములు (సోమయాగమునందు వహ్నిధారకములు) ఏడు కలవు. నీకు హోత, ప్రశాస్త, బ్రాహ్మణాచ్ఛంసి, పోత, నేష్ట, ఆగ్నీధ్రుఁడు, అచ్ఛావాకుఁడు అను హోతృ ప్రముఖులైన వషట్కర్తలు ('వషట్' అని ఉచ్చరించి హోమము చేయువారు) ఏడుగురు కలరు. యజమానులు అగ్నిష్టోమము, అత్యగ్నిష్టోమము, ఉక్థ్యము, షోడశి, అతిరాత్రము, అప్తోర్యామము, వాజపేయము అనెడి ఏడు విధములుగ నిన్ను పూజించుచున్నారు. అటువంటి నీవు ఆహవనీయాది స్థానముల నేడింటిని అంతటను నేతితో పూరించుము. సప్త సప్తపద ఘటితయైన ఈ ఋక్కును పఠించుచు స్రుచములోనికి పండ్రెండు పర్యాయములు ఆజ్యమును తీసికొని పూర్ణాహుతిని హోమము చేయవలెను.

15. అర్థము: (ఈ మంత్రమునందు ఐదు మరుద్గణములు ఆమ్నాతము లైనవి.) ఈదృజ్, అన్యాదృజ్, ఏతాదృజ్, ప్రతిదృజ్, మితః, సంమితః, సంభరాః=ఈదృజ్ ఇత్యాదులు, మరుతాం నామాని=మరుత్తుల నామములు. ఏషః=ఇది, ప్రథమః గణః=ప్రథమ గణము. శుక్రజ్యోతిః, చిత్రజ్యోతిః, సత్యజ్యోతిః, జ్యోతిష్మాన్, సత్యః, ఋతపాః, అత్యంహాః=శుక్రజ్యోతి రిత్యాదులు, మరుతాం నామాని=మరుత్తుల నామములు. ఏషః ద్వితీయః గణః=ఇది ద్వితీయ గణము. [3]ఋతజిత్, సత్యజిత్, సేనజిత్, సుషేణః, అన్త్యమిత్రః, దూరేఅమిత్రః, గణః=ఋతజిదిత్యాదులు, మరుతాం నామాని=మరుత్తుల నామములు. ఏషః తృతీయః గణః=ఇది మూఁడవ మరుద్గణము. [4]ఋతః, సత్యః, ధ్రువః, ధరుణః, ధర్తా, విధర్తా, విధారయః=ఋతాదులు, మరుతాం నామాని. ఏషః చతుర్థః గణః=ఇది నాల్గవ మరుద్గణము. [5]ఈదృక్షాసః, ఏతాదృక్షాసః, సదృక్షాసః, ప్రతిసదృక్షాసః='ఈదృక్షాసః' ఇత్యాదులు, మరుతాం నామాని. ఏషః పఞ్చమః గణః=ఇది ఐదవ గణము. (చకారములు సముచ్చయార్థకములు.)

(హే గణపఞ్చకస్థాః మరుతః=గణ పంచకమునందలి ఓ మరుత్తులారా!, యూయం సర్వే=మీ రందఱు,) ఉ=సముచ్చయముగ, సు=సుష్ఠుగ, నః=మమ్ముఁగూర్చి, ఏతన=రండు. మితాసశ్చ=మొదటి గణ చతుష్టయముచే సప్త సంఖ్యచే లెక్కించఁబడినవారును,) సంమితాసశ్చ=పంచమ గణమునందు చతుస్సంఖ్యచే సంక్షేపముగ లెక్కించఁబడినవారును, నః=మాయొక్క, ఊతయే=రక్షణముకొఱకు, సభరసః=ఆదరముతో కూడినవారునగు, హే మరుతః=ఓ మరుత్తులారా!, అస్మిన్ యజ్ఞే=ఈ యజ్ఞమునందు, ఏతన=రండు. దైవీః విశః=దేవలోక ప్రజలైన, మరుతః=మరుత్తులు (మరుద్గణములు), ఇన్ద్రమ్=ఇంద్రుని, అనువర్త్మానః=అనుసరించి వర్తించుచున్నవారై, (వర్తన్తే=ఉంటున్నారు). దైవీః విశః=దేవలోక ప్రజలైన, మరుతః=మరుత్తులు, ఇన్ద్రమ్=ఇంద్రుని, యథా=ఏ విధముగ, అనువర్త్మానః=అనుసరించి వర్తించుచున్నారో, ఏవమ్=ఈ విధముగ, ఇమం యజమానమ్=ఈ యజమానుని, దైవీః విశశ్చ=దేవలోక ప్రజలును, మానుషీశ్చ=మనుష్యలోక ప్రజలును, అనువర్త్మానః=అనుసరించి వర్తించుచున్నవారు, భవన్తు=అగుదురు గాక.

తాత్పర్యము: మరుద్గణములు అయిదు అర్థమునందే వివరించఁబడినవి. అందు ప్రథమ గణచతుష్టయమునందలి మరుత్తులు సప్తసంఖ్యాకులుగాను, పంచమ గణమునందలి మరుత్తులు చతుస్సంఖ్యాకులుగాను సంక్షేపముగ చెప్పఁబడినారు. వారు ఋత్విగ్యజమానుల రక్షణముకొఱకు ఆదరముతో ఉన్నారు. వా రందఱు ఈ యజ్ఞమునందు రావలెనని అధ్వర్యునిచే ప్రార్థించఁబడినారు. దేవలోకమునందు ప్రజలైన మరుత్తులు ఇంద్రుని అనుసరించి వర్తించుచున్నారు. దేవలోక ప్రజలైన మరుత్తులు ఇంద్రు ననుసరించివర్తించుచున్నవిధముగ ఆ దేవలోక ప్రజలైన మరుత్తులు, మనుష్యలోక ప్రజలును ఈ యజమాను ననుసరించి వర్తించుదురు గాక. ఈ మంత్రమును ఉపాంశువుగా (మెల్లగా) నుచ్చరించుచు మరుద్గణముల నుద్దేశించి హోమము చేయవలెను.

పంచమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే షష్ఠప్రపాఠకే షష్ఠోఽనువాకః।

మూలము: [1]జీమూతస్యేవ భవతి ప్రతీకం యద్వర్మీ యాతి సమదా ముపస్థే। అనావిద్ధయా తనువా జయత్వగ్ం స కవ్యా వర్మణో మహిమా పిపర్తు। [2]ధన్వనా గా ధన్వనాఽఽజిం జయేమ ధన్వనా తీవ్రాః సమదో జయేమ। ధనుః శత్రోరపకామం కృణోతి ధన్వనా సర్వాః ప్రదిశో జయేమ। [3]వక్ష్యన్తీవేదా గనీగన్తి కర్ణం ప్రియగ్ం సఖాయం పరిషస్వజానా। యోషేవ శిఙ్క్తే వితతాధి ధన్వన్ (ఇ)జ్యా ఇయగ్ం సమనే పారయన్తీ। [4]తే అచరన్తీ సమనేవ యోషా మాతేవ పుత్రం బిభృతా ముపస్థే। అప శత్రూన్విధ్యతాగ్ం సంవిదానే ఆర్ఛ్నీ ఇమే విష్ఫురన్తీ అమిత్రాన్। [5]బహ్వీనాం పితా బహురస్య పుత్రశ్చశ్చ కృణోతి సమనాఽవగత్య। ఇషుధిః సఙ్కాః పృతనాశ్చ సర్వాః పృష్ఠే నిషద్ధో జయతి ప్రసూతః। రథే తిష్ఠన్నయతి వాజినః పురో యత్రయత్ర కామయతే సుషారథిః। అభీశూనాం మహిమానమ్ (ఎ)పనాయత మనః పశ్చాదను యచ్ఛన్తి రశ్మయః। [7]తీవ్రాన్ఘోషా న్కృణ్వతే వృషపాణయోఽశ్వా రథేభిః సహ వాజయన్తః। అవక్రామన్తః ప్రపదై రమిత్రా న్నిఘన్తి శత్రూగ్ం రనపవ్యయన్తః। [8]రథ వాహనగ్ం హవిరస్య నామ యత్రాఽఽయుధం నిహితమస్య వర్మ। తత్రా రథముప శగ్మగ్ం సదేమ విశ్వాహా వయగ్ం సుమనస్యమానాః। [9]స్వాదుషగ్ం సదః పితరో వయోధాః కృచ్ఛ్రశ్రితః శక్తీవన్తో గభీరాః। చిత్రసేనా ఇషుబలా అమృధ్రాః సతోవీరా ఉరవో వ్రాతసాహాః।

[10]బ్రాహ్మణాసః (3)పితరః సోమ్యాసః శివే నో ద్యావాపృథివీ అనేహసా। పూషా నః పాతు దురితాదృతావృధో రక్షా మాకిర్నో అఘశగ్ం స ఈశత। [11]సుపర్ణం వస్తే మృగో అస్యా దన్తో గోభిః సంనద్ధా పతతి ప్రసూతా। యత్రా నరః సం చ వి చ ద్రవన్తి తత్రాస్మభ్యమిషవః శర్మ యగ్ంసన్। [12]ఋజీతే పరి వృఙ్ధ్ది నోఽశ్మా భవతు నస్తనూపాః। సోమో అధి బ్రవీతు నోఽదితిః (4)శర్మ యచ్ఛతు। [13]ఆ జఘ్రన్తి సాన్వేషాం జఘనాగ్ం ఉప జిఘ్నతే। అశ్వాజని ప్రచేతసో ఽశ్వాన్నమత్సు చోదయ। [14]అహిరివ భోగైః పర్యేతి బాహుం జ్యాయా హేతిం పరిబాధమానః। హస్తఘ్నో విశ్వా వయునాని విద్వాన్పుమాన్పుమాగ్ంసం పరి పాతు విశ్వతః। [15]వనస్పతే వీడ్వఙ్గో హి భూయా అస్మత్సఖా ప్రతరణః సువీరః। గోభిః సంనద్ధో అసి వీడయస్వాఽఽస్థాతా తే జయతు జేత్వాని। [16]దివః పృథివ్యాః పరి (1)ఓజ ఉద్భృతం వనస్పతిభ్యః పర్యాభృతగ్ం సహః। అపామోజ్మానం పరి గోభి రావృత మిన్ద్రస్య వజ్రగ్ం హవిషా రథం యజ। [17]ఇన్ద్రస్య వజ్రో మరుతా మనీకం మిత్రస్య గర్భో వరుణస్య నాభిః। సేమాం నో హవ్యదాతిం జుషాణో దేవ రథ ప్రతి హవ్యా గృభాయ। [18]ఉప శ్వాసయ పృథివీముత ద్యాం పురుత్రా తే మనుతాం విష్టితం జగత్। స దున్దుభే సజూరిన్ద్రేణ దేవైర్దూరాన్ (5)దవీయో అప సేధ శత్రూన్। [19]ఆ క్రన్దయ బలమోజో న ఆ ధా నిష్టనిహి దురితా బాధమానః। అప ప్రోథ దున్దుభే దుచ్ఛునాగ్ం ఇత ఇన్ద్రస్య ముష్టిరసి వీడయస్వ।

[20]ఆఽమూరజ ప్రత్యావర్తయేమాఽ కేతుమద్దున్దుభి ర్వావదీతి। సమశ్వపర్ణా శ్చరన్తి నో నరో ఽస్మాకమిన్ద్ర రథినో జయన్తు ॥ 8 ॥

(ధన్వన్మహిమానం బ్రాహ్మణాసోఽదితిఃపృథివ్యాఃపరి దూరాదేకచత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే షష్ఠప్రపాఠకే షష్ఠోఽనువాకఃI

వేదార్థదీపిక

అవతారిక: పంచమానువాకమునందు చిత్యారోహణాదులు మారుత హోమాంతములైన అంగ విశేషములు చెప్పఁబడినవి. ఈ షష్ఠానువాకమునందు అశ్వమేధ కర్తకు సంబంధించిన రథసజ్జీకరణము, కవచ స్వీకారము మొదలగు అంగము లధిహితము లగుచున్నవి. ఈ విషయమునకు అగ్నిప్రకరణమునందు సంబంధము లేదు కనుక దీనికి అశ్వమేధ ప్రకరణమువందు సంబంధము చూడఁదగినది. ఈ పాఠము ఇచట కేవలము అధ్యయనముకొఱకే అమ్నాత మైనది.

1. అర్థము: యత్=ఎప్పుడు, వర్మీ=కవచ యుక్తుఁడైన రాజు, సమదామ్=శత్రువులయొక్క, ఉపస్థే=సమీపమునందు, యాతి=వెళ్లుచున్నాఁడో, (తదా=అప్పుడు,) జీమూతస్య=మేఘముయొక్క, ప్రతీకమ్ ఇవ=ముఖమువలె, భవతి=అగుచున్నది. తస్మిన్ కాలే=ఆ కాలమునందు, హే రాజన్=ఓ రాజా!, అనావిద్ధయా=పరకీయ ప్రహార రహితమైన, తనువా=స్వశరీరముచేత, యుక్తఃకూడినవాఁడవై, త్వమ్=నీవు, జయ=జయించుము. వర్మణఃకవచముయొక్క, సఃమహిమా=అటువంటి మహిమ, త్వా=నిన్ను, పిపర్తు=పాలించుఁగాక.

తాత్పర్యము: రాజు కవచధారియై శత్రువుల సమీపమునకు వెళ్లినపుడు ఎక్కడెక్కడనుండియో వచ్చిన ప్రౌఢమేఘములు అంతరిక్షమును సర్వమును ఆవరించు విధముగ సైన్యద్వయము యుద్ధమునకై మిళిత మగును. ఓ రాజా! ఆ సమయమున నీవు నీ శరీరమునకు శత్రువుల ఆయుధ ప్రహారములు తగులని విధముగ జయించుము. కవచముయొక్క అటువంటి మహిమ నిన్ను పాలించుఁగాక. అశ్వమేధ కర్తయైన రాజు కవచమును ధరించవలెను.

2. అర్థము: వయమ్=మేము, ధన్వనా=ధనువుచేత, గాఃగవాదులను, జయేమ=జయించెదము (హరించెదము). ధన్వనా=ధనువుచేత, ఆజిమ్=యుద్ధమును, జయేమ=జయింతుము. ధన్వనా=ధనువుచేత, తీవ్రాఃశూర భటోపేతములును, సమదాఃమద సహితములునగు శత్రుసైన్యములను, జయేమ=జయింతుము. ధనుఃఈ ధనువు, శత్రోఃశత్రువును, అపకామమ్=కోరికలనుండి తొలఁగువానినిగా, కృణోతిచేయుఁగాక.

తాత్పర్యము: మేము ధనువుచేత శత్రువుల గవాదులను హరింతుము. యుద్ధమున విజయమును పొందుదుము. శూర భటులతో కూడిన సైన్యమును జయించెదము. ఈ ధనువు శత్రువును కోరికలనుండి తొలఁగినవానినిగా చేయుఁగాక. వేయేలఃఉత్కృష్టమైన సర్వదిక్కులందలి శత్రువులను జయించెదము. ఈ మంత్రమును పఠించుచు అశ్వమేధ కర్త ధనువును ధరించవలెను. 'వయమ్' అనునది ఆత్మార్థమున బహువచనము.

3. అర్థము: అధిధన్వన్ వితతా-ధనువు పైని విశేషముగ ప్రసారితమును, సమనే-యుద్ధమునందు, పారయ న్తీ-సమాప్తిని పొందించునదియు నగు, ఇయం జ్యా-ఈ వింటినారి, ప్రియం సఖాయమ్-ప్రీతి యుక్తుఁడును, సఖిసమానుఁడునైన భర్తను, పరిషస్వజానా-ఆలింగనము చేసికొనుచున్న, యోషేవ-స్త్రీవలె, ఇత్-కొంచెము రహస్యమును, వక్ష్యన్తీవ-చెప్పుచున్నదివలె, కర్ణమ్-చెవిదగ్గఱకు, ఆ గనీగన్తి-వచ్చుచున్నది. శిఞ్జే-అవ్యక్త శబ్దమును చేయుచున్నది.

తాత్పర్యము: ధనువునందు ఆరోపించఁబడిన ఈ వింటినారి ప్రీతి యుక్తుఁడును, సఖి సమానుఁడునైన భర్తను, స్త్రీ (భార్య) కొంగిలించుకొనుచు తన యోగక్షేమమును చెవిదగ్గఱ రహస్యముగ చెప్పుచున్న విధముగ కర్షణమీవమునకు వచ్చి అవ్యక్త శబ్దమును చేయుచున్నది. అశ్వమేధ కర్తయైన యజమానుఁడు వింటినారిని అంతటను స్పృశించవలెను.

4. అర్థము: ఇమే ఆర్ష్ణి-ఈ ధనుఃకోటులు, సమనా-యుద్ధమునందు, యోషేవ-స్త్రీవలె, ఆచరన్తీ-ఆచరించుచున్నవియు, మాతా పుత్రమివ-తల్లి కొడుకునువలె, ఉపస్థే-సమీపమునందు, బిభృతామ్-హితమును చెప్పుచున్నవియు నగుచున్నవి. తే-ధనువుయొక్క ఆ అంచులు, విస్ఫుర న్తీ(న్తౌ)-మాటిమాటికి ప్రవర్తించుచున్న వగుచు, సంవిదానే-పరస్పరము ఐకమత్యమును పొందినవై, అమిత్రాన్-అత్యంత విరోధులైన, శత్రూన్-శత్రువులను, అపవిధ్యతామ్-నాటుకొనుఁగాక.

తాత్పర్యము: ఈ ధనువుయొక్క అంచులు యుద్ధమునందు స్త్రీ వలె మధుర శబ్దముచేత హితమును బోధించుచున్నవి వలెను, తల్లి పుత్రునకు సమీపమునందు హితమును చేయుచున్నదివలెను ఉన్నవి. ఆ ధనుఃకోటులు విశేషముగ స్ఫురించుచున్న వగుచు, పరస్పరము ఐకమత్యమును పొందినవై, అత్యంత విరోధులైన శత్రువులను గ్రుచ్చుఁగాక. ఈ మంత్రమును పఠించుచు అశ్వమేధ కర్త ధనువుయొక్క అంచులను తాఁకవలెను.

5. అర్థము: బహ్వీనామ్-అనేకములైన బాణములకు, పితా-పాలకమైన, ఇషుధిఃఈ అమ్ములపొది, సమనా౽వగత్య-యుద్ధమునందు పొంది, చిశ్చా కృణోతి-బాణాకర్షణ సమయమున 'చిశ్చా' అను అవ్యక్త ధ్వనిని చేయుచున్నది. అస్య-దీనియొక్క, పుత్రఃపుత్ర స్థానీయమైన ఇషు సంఘము, బహుఃబహువిధ మైనది. (నఃఅయమ్-ఆ ఈ ఇషుధి, పృష్ఠే-పృష్ఠభాగమునందు, నినద్ధఃబాగుగ కట్టఁబడినదియు, ప్రసూతఃధానుష్కునిచే ప్రేరితమునై, సఙ్కాశఃబాణాకర్షణమునందు వచ్చినవైన, సర్వాశ్చ పృతనాఃసమస్త సేనలను కూడ, జయతి-జయించుచున్నది.

తాత్పర్యము: ఈ అమ్ముల పొది యుద్ధమునందు వచ్చి బాణమును ఆకర్షించు సమయమున 'చిశ్చా' అను అవ్యక్త ధ్వనిని చేయుచున్నది. ఇది అనేక బాణములకు పిత(పాలకము). కనుకనే దీనియొక్క పుత్ర స్థానీయమైన ఇషు సంఘము బహువిధ మైనది. అటువంటి ఈ ఇషుధి వృష్ఠభాగమున గట్టిగా కట్టఁబడినదై ధానుష్కునిచే ప్రేరేపింపఁబడి బాణాకర్షణమున సంప్రాప్తములైన సర్వ సేనలను కూడ జయించుచున్నది. ఈ మంత్రమును పఠించుచు అశ్వమేధ కర్తయైన రాజు వీఁపునందు అమ్ముల పొదిని కట్టుకొనవలెను.

6. అర్థము: సుసారథిఃసుశిక్షితుఁడైన ఈ సారథి, రథేరథమునందు, తిష్ఠన్-ఉండుచు, యత్రయత్ర కామయతే-ఎచ్చటెచ్చట వెళ్లుటకు ఇచ్ఛయించుచున్నాఁడో, తత్రతత్ర-అచ్చటచ్చట, పురఃపురోభాగమున, వాజినఃగుఱ్ఱములను, నయతి-ప్రేరణ చేయుచున్నాఁడు. హే ఓ ఋత్విగ్యజమానాఃఋత్విగ్యజమానులారా, అభీశూనామ్-అశ్వధారణ హేతువులైన పగ్గములయొక్క, మహిమానమ్-మహిమను, పనాయత-వాక్కుచే స్తుతించుఁడు. రశ్మయఃపగ్గములు, మనఃసారథియొక్క మనస్సును, అను-అనుసరించి, పశ్చాత్-వెనుక, యచ్ఛన్తి-నియమము చేయుచున్నవి.

తాత్పర్యము: సుశిక్షితుఁడైన ఈ సారథి రథమునందు ఉండి తాను ఎచ్చటెచ్చటకు పోవలెనని తలఁచునో, అచ్చటచ్చటకు పురోభాగమున అశ్వములను ప్రేరించుచున్నాఁడు. ఓ ఋత్విగ్యజమానులారా! గుఱ్ఱముల వగ్గములు సారథి మనస్సు ననుసరించి గుఱ్ఱములను వెనుక నియమించుచున్నవని వగ్గముల మహిమను వాక్కుచే స్తుతించుఁడు. ఈ మంత్రమును పఠించుచు అశ్వమేధ కర్త సారథిని అభిమంత్రించవలెను.

7. అర్థము: వృషపాణయః=గమన శక్తి గల పాదములు కలవియు, రథేభిః(రథైః) సహ=రథములతో కూడ, వాజయన్తః=శీఘ్రముగ పోవుచున్నవియు, ప్రపదైః=పాదాగ్రములచే (గొరిజలచే), అమిత్రాన్=పైరులను, అవక్రామన్తః=అతిక్రమించుచున్నవియునగు, అశ్వాః=ఈ గుఱ్ఱములు, తీవ్రాన్=అత్యున్నతములైన, ఘోషాన్=హేషా రవములను, కృణ్వతే=చేయుచున్నవి. (తాదృశాః అశ్వాః=అటువంటి గుఱ్ఱములు), అనవవ్యయన్తః=వ్రత్యావత్తిని చేయనివై(భీతి రహితములై), శత్రూన్=శత్రువులను, క్షిణన్తి=హింసించుచున్నవి.

తాత్పర్యము: ఈ అశ్వములు అత్యుచ్చములైన హేషా రవములను చేయుచు భీతి లేనివై శత్రువులను హింసించుచున్నవి. ఈ అశ్వములు గమన శక్తిగల పాదములు కలవి. రథములతో కూడ పోవుచున్నవి. గొరిజలచే విరోధుల నతిక్రమించుచున్నవి. ఇచట సేచన వాచకమైన వృష శబ్దమునకు లక్షణచే శక్తి అర్థము. ఆ విధముగనే పాణి శబ్దమునకు పాద మర్థము. గుఱ్ఱము చేయు ధ్వనిని హేష యందురు. ఈ మంత్రమును పఠించుచు అశ్వమేధ కర్త అశ్వముల నభిమంత్రించవలెను.

8. అర్థము: యత్ర=ఏ అల్ప శకటమునందు, అస్య=ఈ యజమానునియొక్క, ఆయుధమ్=ధనురాదికమైన ఆయుధము, వర్మ చ=కవచము నున్నగునదియు, నిహితమ్=ఉంచఁబడినదియో; అస్య=ఈ శకటమునకు, రథవాహనం నామ=రథవాహన మనెడి నామధేయము, అస్య=దీనికి, హవిః=హవిస్సువలె ఉపకారక మగుటచే హవిష్త్వము, భవతః=ఏర్పడుచున్నవి. తత్రా(త్ర)=ఆ రథవాహనమైన శకటమునందు, విశ్వాహాః=అన్ని దినములందును, సుమనస్యమానాః=సౌమనస్యమును పొందినవారమై, వయమ్=మేము, శగ్మమ్=సుఖ గమన హేతువైన రథమును, ఉపనదేమ=వచ్చి స్థాపించెదము.

తాత్పర్యము: రథము ఒకటి. రథవాహనము మఱొకటి. రథము నుంచుటకు అర్హమైన శకటము రథవాహనము. దీని యందు అశ్వమేధ కర్తయైన రాజుయొక్క ధనురాద్యాయుధములు, కవచము ఉంచఁబడి యుండును. హవిస్సువలె ఉపకారక మగుటచే దీనికి హవిష్త్వము ఏర్పడుచున్నది. ఈ రథవాహనమునందు సర్వ దినములందును మంచి మనస్సు కలవారమై సుఖముగ పోవుటకు హేతువైన రథమును స్థాపించెదము. ఈ మంత్రమును పఠించుచు రథవాహనమైన శకటమునందు రథము నుంచవలెను.

9. అర్థము: పితరః=మా పితరులు, స్వాదుషంసదః=మే మర్పించిన స్వాదువైన అన్నమునందు బాగుగ తృప్తులు. వయోధాః=మా ఆయువును స్థాపించినవారు. కృచ్ఛ్రశ్రితః=ఆపద సమయమున ప్రాణులచే సేవించఁబడువారు. శక్తీవన్తః=శక్తియుక్తులు. గభీరాః=అగాధమైన బుద్ధి కలవారు. చిత్రసేనాః=వివిధములైన హస్త్యశ్వాది రూప సేన కలవారు. ఇషుబలాః=బాణములచే యుద్ధము చేయుటకు అతిప్రబలులు. అమృధ్రాః=ఇతరులచే యుద్ధము చేయుట కశక్యులు. సతోవీరాః=లోకమునందు ప్రసిద్ధుఁడుగ ఉన్న శూరునికంటెను అతిశూరులు. ఉరవః=విస్తీర్ణులు (ధనసేనాది సమృద్ధులు). వ్రాతసాహాః=పరభటుల సంఘమును పరిభవించువారు.

తాత్పర్యము: తాత్పర్యము అర్థమునందే వివరించఁబడినది. యజమానుఁడు మూఁడు ఋక్కులను పఠించుచు పితరులను ప్రార్థించవలెను. ఇది ప్రథమ ఋక్కు.

10. అర్థము: పితరః=మా పితరులు, బ్రాహ్మణాసః=వేదార్థమునందు ఆసక్తులు. సోమ్యాసః=(కనుకనే మాయందు) అనుగ్రహ పరులు. ద్యావాపృథివీ=(పితరులవలెనే) ద్యావాభూములు కూడ, అనేహసా(సి)=సర్వకాలమునందు, నః=మమ్ముఁగూర్చి, శివే=శాంతములు, (భవతామ్=అగుఁగాక). ఋతావృధః=యజ్ఞమును వృద్ధి బొందించునట్టి, పూషా=పోషకుఁడైన దేవుఁడు, నః=మమ్ము, దురితాత్=పాపమునుండి, పాతు=రక్షించుఁగాక. (హే పితృసమూహాః=ఓ పితృసమూహమాఃl), రక్షా(క్ష)=మమ్ము పాలించుము. నః=మాకు, అఘశంసః=పాపమును శంకించువారు(నిందకులు), మాకిః ఈశత=నిందించుటకు సమర్థులు కాకుందురు గాక.

తాత్పర్యము: మా పితరులు వేదార్థ పరులు. కనుకనే మాయందు అనుగ్రహ పరులు. పితరులవలెనే ద్యావాభూములు కూడ సర్వకాలమునందు మావిషయమున శాంతము అగుఁగాక. ఆ విధముగ యజ్ఞమును వృద్ధిచేయునట్టి పోషక దేవుఁడు మమ్ము పాపమునుండి పాలించుఁగాక. ఓ పితృసమూహమాl మమ్ము రక్షించుము. మమ్ము నిందించువారు నిందించుటకు సమర్థులు కాకుందురు గాక. ఇది ద్వితీయ ఋక్కు.

11. అర్థము: అస్యాఃపితృ సంబంధినియైన ఈ ఇషువుయొక్క, సువర్ణమ్=శోభనమైన ఱెక్క, వస్తే=పడుచున్న భాగమును ఆచ్ఛాదించుచున్నది. దన్తఃఈ ఇషువుయొక్క శల్యము, మృగఃమృగ దంతమువలె తీక్ష్ణ మైనది. (సా ఇయమ్=ఆ యీ ఇషువు,) గోభిఃగో సంబంధులచే, సంనద్ధా=దృఢముగ కట్టఁబడినదియు, ప్రసూతా=పితరులచే ప్రేరించఁబడినదియు నగుచు, నరఃయోధ్దలైన పురుషులు, యత్రా(త్ర)=ఏ పరసైన్యము నందు, సం చ వి చ ద్రవన్తి=ప్రథమమున ఉత్సాహ యుక్తులై వచ్చుచున్నారో, వచ్చి పిమ్మట భీతులై పాఱిపోవుచున్నారో, తత్ర=ఆ పరకీయ సైన్యమునందు, పతతి=శీఘ్రముగ పోవుచున్నది. (తాదృశ్యఃఅటువంటి పితరుల ఇషువులు,) అస్మభ్యమ్=మాకొఱకు, శర్మ=సుఖమును, యంసన్(యచ్ఛన్తు)=ఒసఁగుఁగాక.

తాత్పర్యము: మా పితరుల బాణమునొయొక్క శోభనమైన ఱెక్క పడుచున్న భాగమును ఆచ్ఛాదించుచున్నది. బాణము యొక్క శల్యము మృగదంతమువలె తీక్ష్ణ మైనది. అట్టి ఈ బాణము గో సంబంధులచే గట్టిగ బంధించఁబడినదియు, పితరులచే ప్రేరించఁబడినదియు నగుచు పర సైన్యమునందు శీఘ్రముగ పోవుచున్నది. ఆ పర సైన్యములోనికి యోధ్దలైన పురుషులు మొదట ఉత్సాహముతో వచ్చుచున్నారు. కాని తరువాత భీతులై పాఱిపోవుచున్నారు. అటువంటి పితరుల బాణములు మాకు సుఖము నొసఁగుఁగాక. ఇది తృతీయ ఋక్కు.

12. అర్థము: హే ఋజీతే=ఓ బాణమాl, నః=మమ్ము, పరివృఙ్ధి=అంతటను విడువుము. నః=మాయొక్క, తనూఃశరీరము, అశ్మా=పాషాణమువలె దృఢము, భవతు=అగుఁగాక. సోమఃసోమదేవుఁడు, నః అధిబ్రవీతు=మమ్ముఁగూర్చి అధికముగ చెప్పుఁగాక. అదితిఃఅదితి దేవి, శర్మ=సుఖమును యచ్ఛతు=ఒసఁగుఁగాక.

తాత్పర్యము: ఓ బాణమాl మమ్ము అంతటను విడువుము. మా శరీరము పాషాణమువలె దృఢ మగుఁగాక. మేము మాన్యుల మని సోమ దేవుఁడు చెప్పుఁగాక. అదితి దేవి మాకు సుఖము నొసఁగుఁగాక. యజమానుఁడు ఈ మంత్రమును పఠించుచు తనను అభిమర్శించుకొనవలెను.

13. అర్థము: (సారథయఃసారథులు,) ఏషామ్=ఈ అశ్వములయొక్క, సాను=పర్వత సాను సదృశమైన పార్శ్వమును, అజఙ్ఘన్తి=అంతటను కొట్టుచున్నారు. జఘనాన్=పృష్ఠభాగములను, ఉపజిఘ్నతే=సమీపించి కొట్టుచున్నారు. హే అశ్వాజనిఃఅశ్వ ప్రేరకమైన ఓ కొరడాl, ప్రచేతసఃకొట్టుటచే ప్రకృష్ట గమనమందు మనస్సు కలిగి యున్న, అశ్వాన్=గుఱ్ఱములను, సమత్సు=యుద్ధములందు, చోదయ=ప్రేరణ చేయుము,

తాత్పర్యము: కొరడాలను పట్టుకొనియున్న సారథులు పర్వత సాను సదృశమైన ఈ అశ్వముల పార్శ్వమును అంతటను కొట్టుచున్నారు. ఆ విధముగ దగ్గఱకు చేరి పృష్ఠభాగములను కొట్టుచున్నారు. అశ్వప్రేరకమైన ఓ కొరడా! కొట్టుటచే ఉత్తమ గమనమందు మనస్సు కలిగియున్న గుఱ్ఱములను యుద్ధములందు ప్రేరణ చేయుము. అశ్వమేధ కర్త ఈ మంత్రమును పఠించుచు కొరడాను తీసికొనవలెను.

14. అర్థము: హస్తఘ్నిః=హస్తమునందు ఉండి జ్యా ఘాతముచే కొట్టఁబడిన చర్మవిశేషము, భోగైః అహిరివ=శరీర వేష్టనములచే సర్పమువలె, జ్యాయాః=శీఘ్రముగ విడువఁబడిన వింటినారినుండి, హేతిమ్=ఆయుధము (బాణము)ను, పరిబాధమానః=అంతటను నివారించుచు, బాహుమ్=పురుషునియొక్క బాహువును, పర్యేతి=అంతటను వ్యాపించుచున్నది. సః=ఆ చర్మవిశేషము, విశ్వా(ని)వయునాని=సర్వ మార్గములను, విద్వాన్=తెలిసికొనిన, పుమాన్=పురుషుఁడు, పుమాంసమ్ ఇవ=ఇతరపురుషునివలె, విశ్వతః=సమస్తమైన ఉపద్రవము నుండి, (నః=మమ్ము,) పరిపాతు=అంతటను రక్షించుఁగాక.

తాత్పర్యము: ధానుష్కులు తమ ఎడమ చేతికి ఒకవిధమైన చర్మవిశేషమును హస్తరక్షణము నిమిత్తము ధరించుదురు. దానికి హస్తఘ్నమని వ్యవహారము. అనఁగా హస్తమున ఉండి జ్యాఘాతముచే కొట్టఁబడునది యని వ్యుత్పత్త్యర్థము. సర్పము తన శరీరవేష్టనములచే పురుషునియొక్క హస్తమును గాని, పాదమును గాని చుట్టుకొనువిధముగ చర్మవిశేషము పురుషునియొక్క బాహువును అంతటను చుట్టుకొని వింటినారినుండి చెవి వఱకు ఆకర్షించి విడువఁబడిన బాణమును బాధించుచుండును. వింటినారియొక్క దెబ్బ చర్మమునందే తగులును కాని బాహువులకు తగులదు. అన్నిమార్గములను బాగుగ తెలిసికొనిన ఒక పురుషుఁడు మార్గములను తెలియఁని ఇతర పురుషుని కాపాడు విధముగ ఆ చర్మవిశేషము సర్వోపద్రవమునుండి మమ్ము అంతటను కాపాడుఁగాక. అశ్వమేధ కర్త ఈ మంత్రమును పఠించుచు హస్తఘ్నమును అభిమంత్రించవలెను.

15. అర్థము: హే వనస్పతే!=వనస్పతినుండి నిష్పన్నమైన ఓ రథమా!, అస్మత్సఖా=మాయందు సఖివలె స్నేహము కల దానవును, ప్రతరణః=ప్రకృష్ట గమనమునకు సాధనమైనదానవును, సువీరః=శోభన భటులతో కూడినదానవు నగు నీవు, వీడ్వఙ్గః హి=దృఢమైన అంగములు కలదానవుగానే, భూయాః=అగుము. గోభిః=గవాదిచర్మ రజ్జువులచే, సంనద్ధః=బాగుగ కట్టఁబడినదానవు, అసి=అగుచున్నావు. వీడయస్వ=అత్యంతము దృఢ మగుము. తే ఆస్థాతా=నిన్ను అధిష్ఠించిన యతఁడు, జేత్వాని=జయింపఁదగిన పర సైన్యములను, జయతు=జయించుఁగాక.

తాత్పర్యము: వనస్పతి నిష్పన్నమైన ఓ రథమా! అస్మత్సఖేత్యాది విశేషణ సిశిష్టమైన నీవు దృఢాంగములు కలదానవే యగుము. నీవు గవాది చర్మ రజ్జువులచే బాగుగ కట్టఁబడినదానవు. అత్యంతము దృఢ మగుము. నిన్ను అధిష్ఠించిన యతఁడు జయింపఁదగిన పరకీయ సైన్యములను జయించుఁగాక. వనస్పతిః=పూవక కాచెడి చెట్టు. అశ్వమేధ కర్త ఐదు ఋక్కులను పఠించుచు రథమును అభిమంత్రించవలెను. ఇది ప్రథమ ఋక్కు.

16. అర్థము: (హే యజమానః=ఓ యజమానుఁడా!, త్వమ్=నీవు,) దివః=ద్యులోకమునుండియు, పృథివ్యాః=భూలోకము నుండియు, పరి=అంతటను, ఓజః(ఆనీయ)=బలమును తెచ్చి, ఉద్భృతమ్=సంపాదించఁబడినదియు, వనస్పతిభ్యః=వనస్పతులనుండియు, పరి=అంతటను, (బలమ్ ఆనీయ=బలమును తెచ్చి), ఆభృతమ్=సంపాదించఁబడినదియు, అపామ్=ఉదకముల సంబంధమైన, ఓజ్మానమ్=ఓజస్సును(బలమును), పరి=అంతటను, (ఆనీయ=తెచ్చి, నిష్పాదితమ్=సంపాదించఁబడినదియు), గోభిః=గవాది వికారములైన సన్నని నరముల చేతను, చర్మమయ రజ్జువులచేతను, పరి=అంతటను, ఆవృతమ్=ఆవరించఁబడినదియు, ఇన్ద్రస్య=ఇంద్రుని యొక్క, వజ్రమ్=వజ్రమువలె దృఢ మైనదియునగు, రథమ్=(ఈ)రథమును, హవిషా=హవిస్సుచే (బలి కర్మచే), యజ=పూజించుము.

తాత్పర్యము: ఓ యజమానుఁడా! నీవు ఏతద్విశేషణ విశిష్టమైన ఈ రథమును హవిస్సుచే పూజించుము. ఇది ద్వితీయ ఋక్కు.

17. అర్థము: ఇన్ద్రస్య=ఇంద్రునియొక్క, వజ్రః=వజ్రాయుధము, యథా దృఢః=ఏ విధముగ దృఢ మైనదో, మరు తామ్=మరుత్తులయొక్క, అనీకమ్=సైన్యము, యథా బహుభిః భటైః ఉపేతమ్=ఏ విధముగ బహు భటు లతో కూడినదో, మిత్రస్య=మిత్రదేవునియొక్క, గర్భః=గర్భము, యథా అత్యంతం సురక్షితః=ఏ విధముగ అత్యంతము సురక్షితమో, వరుణస్య=వరుణునియొక్క, నాభిః=నాభి, యథా తిరస్కర్తు మశక్యః=ఏ విధ ముగ తిరస్కరింప సాధ్యము కానిదో, హే దేవ! రథః=ప్రకాశించుచున్న ఓ రథమా!, సః త్వమ్=అటువంటి గుణములతో కూడియున్న నీవు, నః=మాయొక్క, ఇమామ్=ఈ, హవ్యదాతిమ్=హవిర్దానమును, జుషాణః= సేవించుచున్నదానివై, హవ్యా(ని)=మా హవిస్సులను, ప్రతి గృభ్ణాయ=ప్రత్యేకముగ గ్రహించుము.

తాత్పర్యము: ప్రకాశించుచున్న ఓ రథమా! ఇంద్రాదులయొక్క వజ్రాయుధాదులందఁగల గుణములు కలిగియున్న నీవు మేము ఒనఁగు హవిస్సును సేవించుచున్నదానివై అస్మద్దత్తములైన హవ్యములను ప్రత్యేకముగ స్వీకరించుము. ఇది తృతీయ ఋక్కు. సైసః+ఇమామ్=స ఇమామ్. 'సేమామ్' అను ప్రయోగము ఛాందసము.

18. అర్థము: హే దున్దుభే=ఓ దుందుభీ!, పృథివీమ్=భూమిని, ఉపశ్వాసయ=నీ శబ్దముచే పూరించుము. ఉత=మఱియు, ద్యామ్=ద్యులోకమును, ఉపశ్వాసయ=నీ శబ్దముచే పూరించుము. పురుత్రా=ద్యులోక భూలోకాది స్థానము లందు, విష్ఠితమ్=విశేషముగ ఉన్నటువంటి, జగత్=జగత్తు, తే=నీయొక్క, (శబ్దమ్=శబ్దమును,) మను తామ్=తెలిసికొనుఁగాక. సః=అ నీవు, ఇన్ద్రేణ=ఇంద్రునితోను, దేవైః=ఇతర దేవతలతోను, సజూః=సమాన ప్రీతి కలదాన వగుచు, శత్రూన్=మా శత్రువులను, దూరాత్=దూరముకంటెను, దవీయః=అత్యంత దూర ప్రదేశమును గూర్చి, అపసేధ=తొలఁగించుము.

తాత్పర్యము: ఓ దుందుభీ! ద్యులోక భూలోకములను నీ శబ్దముచే పూరించుము. ద్యులోక భూలోకాదులయందలి సర్వ జగత్తు నీ శబ్దమును తెలిసికొనుఁగాక. అటువంటి నీవు ఇంద్రునితోను, ఇతర దేవతలతోను సమాన ప్రీతి కలదాన వగుచు మా శత్రువులను దూరముకంటెను ఇంక అత్యంత దూరదేశమును గూర్చి తొలఁగించుము. ఇది చతుర్థ ఋక్కు. రథ సమీప వర్తియగు దుందుభి కూడ ఇంత మహిమ కలిగి యుండఁగా, రథము అత్యంత మహిమ కలదని వేఱుగ చెప్పవలెనా? అను వివక్షచే దుందుభి ఇచట ప్రశంసించఁబడినది.

19. అర్థము: హే దున్దుభేః=ఓ దుందుభీ!, బలమ్=పరకీయ సైన్యమును గూర్చి, ఆక్రన్దయ=ఆక్రోశించుము. నః=మాకు, ఓజః=బలమును, ఆధాః (ఆధేహి)=బాగుగ సంపాదించుము. దురితా(ని)=మా పాపములను, బాధమానః= నశింపఁజేయుచు, నిష్టనిహి=గర్జన సమానమును, మా ఉత్సాహమునకు హేతువునగు శబ్దమును చేయుము. దుచ్ఛునాన్=దుష్టచిత్తులైన పురుషులను, ఇతః=ఈ ప్రదేశమునుండి, అపప్రోథ=తొలఁగించుము. త్వమ్= నీవు, ఇన్ద్రస్య=ఇంద్రునియొక్క, ముష్టిః=వజ్రాయుధమును పట్టుకొనిన పిడికిలివి, అసి=అగుచున్నావు. వీడయస్వ=దృఢ మగుము.

తాత్పర్యము: ఓ దుందుభీ! "వీనిని విడువుము. వీనిని కొట్టుము" అని పరకీయ సైన్యమును గూర్చి అత్యంత భీతి హేతువైన శబ్దమును చేయుము. మాకు బలమును బాగుగ సంపాదించుము. మా పాపములను నశింపఁ జేయుచు గర్జన సమానమును, మా ఉత్సాహమునకు హేతువునగు శబ్దమును చేయుము. దుష్టచిత్తులైన పురుషులను ఇటనుండి తొలఁగించుము. నీవు ఇంద్రునియొక్క వజ్రాయుధమును పట్టుకొనిన పిడికిలి వగుచున్నావు. అందువలన దార్ఢ్యము కలదాన వగుము. ఇది పంచమ ఋక్కు. ఈ రథము ఇటువంటి దుందుభి ధ్వనులతో కూడినదై ప్రవర్తించుచున్నదని తాత్పర్యార్థము.

20. అర్థము: హే ఇన్ద్ర!=ఓ ఇంద్రుఁడా!, అమూ:=ఈ పరకీయ సేనలను, ఆ అజ=అంతటను ప్రేరించుము (పాఱిపోవునవిగా చేయుము). ఇమా:=ఈ మా సేనలను, ప్రత్యావర్తయ=క్షతి లేనివియై తిరిగి వచ్చునవిగాఁ జేయుము. దున్దుభి:=ఈ దుందుభి, కేతుమత్=మా జయము అందఱకు తెలియునట్లు చేయునదిగా, వావదీతి=ఎక్కువ ధ్వని చేయుచున్నది. అశ్వపర్ణా:=అశ్వవాహన యుక్తులైన, న: నర:=మా మనుష్యులు, సంచరన్తి=బాగుగ స్వేచ్ఛగా సంచరింతురు గాక. అస్మాకమ్=మా యొక్క, రథిన:=ముఖ్య పురుషులు, జయన్తు=జయింతురు గాక.

తాత్పర్యము: ఓ ఇంద్రా! ఈ పరకీయ సేనలను పాఱిపోవునట్లుగాను, మా సేనలను క్షతి లేకుండునట్లు తిరిగి వచ్చునట్లుగాను చేయుము. మా జయము అందఱకు తెలియునట్లుగా ఈ దుందుభి శబ్దము చేయుఁగాక. అశ్వవాహన యుక్తులైన మా మనుష్యులు స్వేచ్ఛగా సంచరింతురు గాక. మా రథికులు జయింతురు గాక. ఈ మంత్రమును పఠించుచు దుందుభిని ప్రయోగించవలెను.

షష్ఠానువాకము సమాప్తము

అథ చతుర్థకాణ్డే షష్ఠప్రపాఠకే సప్తమో2నువాకః।

మూలము: [1]యదక్రన్దః ప్రథమం జాయమాన ఉద్యన్త్సముద్రాదుత వా పురీషాత్। శ్యేనస్య పక్షా హరిణస్య బాహూ ఉపస్తుత్యం మహి జాతం తే అర్వన్। [2]యమేన దత్తం త్రిత ఏన మాయునగిన్ద్ర ఏణం ప్రథమో అధ్యతిష్ఠత్। గన్ధర్వో అస్య రశనా మగృభ్ణా త్సూరాదశ్వం వసవో నిరతష్ట। [3]అసి యమో అస్యాదిత్యో అర్వన్నసి త్రితో గుహ్యేన వ్రతేన। అసి సోమేన సమయా విపృక్తః (౧)ఆహుస్తే త్రీణి దివి బన్ధనాని। [4]త్రీణి త ఆహుర్దివి బన్ధనాని త్రీణ్యప్సు త్రీణ్యన్తఃసముద్రే। ఉతేవ మే వరుణ శ్రున్త్యర్వన్యత్రా త ఆహుః పరమం జనిత్రమ్। [5]ఇమా తే వాజిన్నవమార్జనానీమా శఫానాగ్ం సనితు ర్నిధానా। అత్రా తే భద్రా రశనా అపశ్య మృతస్య యా అభిరక్షన్తి గోపాః। [6]ఆత్మానం తే మనసాఽఽరాదజానామవో దివా (౨)పతయన్తం పతఙ్గమ్। శిరో అపశ్యం పథిభిః సుగేభి రరేణుభి ర్జేహమానం పతత్రి। [7]అత్రా తే రూప ముత్తమ మపశ్యం జిగీషమాణమిష ఆ పదే గోః। యదా తే మర్తో అను భోగమానడాదిద్ధ్రిస్థ ఓషధీ రజీగః। [8]అను త్వా రథో అను మర్యో అర్వన్నను గావోఽను భగః కనీనామ్। అను వ్రాతాస్తవ సవ్యమీయురను దేవా మమిరే వీర్యమ్ (౩)తే। [9]హిరణ్యశృఙ్గోఽయో అస్య పాదా మనోజవా అవర ఇన్ద్ర ఆసిత్। దేవా ఇదస్య హవిరద్యమాయన్యో అర్వన్తం ప్రథమో అధ్యతిష్ఠత్। [10]ఈర్మాన్తాసః సిలిక మధ్యమాసః సగ్ంశూరణాసో దివ్యాసో అత్యాః। హగ్ంసా ఇవ

శ్రేఠిశో యతస్తే యదాక్షిషు ర్దివ్య మజ్మమశ్వాः। [11]తవ శరీరం పతయిష్ణ్వర్వన్తవే చిత్తం వాత ఇవ ధ్రజీమాన్। తవ శృఙ్గాణి విష్ఠితా పురుత్రాఽరణ్యేషు జర్భురాణా చరన్తి। [12]ఉప ప్రాగాచ్ఛసనం వాజ్యర్వా దేవద్రీచా మనసా దీధ్యానः। అజः పురో నీయతే నాభిరస్యాను పశ్చాత్కవయో యన్తి రేభాः। [13]ఉప ప్రాగాత్పరమం యత్సధస్థ మర్వాగ్ం అచ్ఛా పితరం మాతరం చ। అద్యా దేవాఞ్జుష్టతమో హి గమ్యా అథాఽఽశాస్తే దాశుషే వార్యాణి ॥౫॥

(విపృక్తో దివా వీర్య ముపైకాన్న చత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే షష్ఠప్రపాఠకే సప్తమోఽనువాకः।

వేదార్థదీపిక

ఆవతారిక: షష్ఠానువాకమునందు రథ సజ్జీకరణాదికము అభిహిత మైనది. ఈ సప్తమాద్యనువాక త్రయమునందు హోమము చెప్పఁబడుచున్నది.

1. అర్థము: హే అర్వన్!-ఓ అశ్వమా!, యత్-ఏ కారణమువలన, సముద్రాత్-సముద్రోపలక్షితమైన ఉదకమునుండి, ఉత-లేదా, పురీషాత్ వా-పుంస్త్వ శక్తి సంపన్నమైన గొప్ప అశ్వమునుండి కాని, ఉద్యన్-ఉద్భవించుచు, జాయమానः ఏవ-పుట్టుచున్నదానవే అయి, ప్రథమమ్-ప్రథమమున, అక్రన్దः-ఆఱచితివో, తత్-ఆ కారణమువలన, తవ-నీయొక్క, జాతమ్-జన్మము, మహి-గొప్పది. శ్యేనస్య పక్షా ఇవ-డేగయొక్క ఱెక్కలవలె, హరిణస్య-జింకయొక్క, బాహూ ఇవ-పాదములవలెను, ఉపస్తుత్యమ్-మిక్కిలి స్తుతింపఁదగినది. (పక్షా-పక్షౌ. 'ఇవ' 'ఏవ' ఇవి అధ్యాహృతములు.)

తాత్పర్యము: ఓ అశ్వమా! నీవు ఉదకములనుండి పుట్టితివి. "అప్సు యోనిర్వా" అను శ్రుతివలన ఈ యర్థము వ్యక్తమగుచున్నది. లౌకిక దృష్టితో పరిశీలించినచో పుంస్త్వ శక్తి సంపన్నమైన గొప్ప అశ్వమునుండి పుట్టితివి. పుట్టుచునే "అహో! అగ్న్యాదులకు నేను సాధనము కదా" అని గట్టిగా అఱచితివి. కనుక నీ జన్మము గొప్పది. మఱియు డేగయొక్క ఱెక్కలు శీఘ్రోత్పతన హేతువు లగుటచే అందఱిచే మిక్కిలి స్తుతింపఁదగినవి. ఆ విధముగనే జింకయొక్క పాదములు శీఘ్ర గమన హేతువు లగుటచే ఉపస్తుత్యములు. ఆ విధముగ నీ జన్మము అందఱిచే స్తుతింపఁదగినది. ఈ సప్తమాద్యనువాక త్రయమునందు అశ్వమునకు సంబంధించిన ముప్పదియాఱు స్తోమీయము (స్తోత్రీయము) లైన ఋక్కులు కలవు. ఈ ముప్పదియాఱు ఋక్కులను పఠించుచు హోమములు చేయవలెను. ఇది ప్రథమ ఋక్కు.

2. అర్థము: యమేన=అగ్నిచేత, దత్తమ్=ఈయఁబడిన, ఏనమ్=ఈ అశ్వమును, త్రితః=వాయువు, అయునక్=రథమునందు సంధానము చేసెను. ఇన్ద్రియ=ఇంద్రుఁడు, ప్రథమః=ప్రథమ ప్రవృత్తుఁడగుచు, ఏనమ్=ఈ అశ్వమును, అధ్యతిష్ఠత్=అధిష్ఠించెను(అభిమానించెను). గన్ధర్వ=గంధర్వుఁడు, అస్య=ఈ అశ్వము యొక్క, రశానామ్=బంధన హేతువైన త్రాటిని, అగృభ్ణాత్=పట్టుకొనెను. హే వసవః=ఓ వసువులారా!, (యూయమ్=మీరు), సూరాత్=సూర్యునివలన, అశ్వమ్=అశ్వమును, నిరతష్ట=ప్రకాశింపఁజేసిరి.

తాత్పర్యము: "అగ్నిర్వావ యమః" అను శ్రుతి యమ శబ్దమును అగ్ని వాచకముగా చెప్పుచున్నది. త్రాయతే=విస్తృర్యతే ఇతి త్రితః=వాయువు. అగ్ని యిచ్చిన అశ్వమును వాయువు రథమునకు కూర్చెను(కట్టెను). ఇంద్రుఁడు దేవతలలో ప్రథమమున ప్రవృత్తుఁడై ఈ యశ్వమును అధిష్ఠించెను. అనగా యోగ క్షేమములను సంపాదించుటకు అభిమానమును చేసెను. ఒక గంధర్వుఁడు బంధన సాధనమైన దాని కళ్లెమును పట్టుకొనెను. వసువులు సూర్యునివలన దానిని ప్రకాశింపఁజేసిరి. ఈ అశ్వమునకు అగ్ని ఆనేత. వాయువు యోజయిత. ఇంద్రుఁడు అభిమంత. గంధర్వుఁడు రజ్జుగ్రహీత. వసువులు ప్రకాశయితలు. కనుక ఈ అశ్వము అంత విశిష్ట మైనది. ఇది ద్వితీయ ఋక్కు.

3. అర్థము: హే అర్వన్!=ఓ అశ్వమా!, (త్వమ్=నీవు,) యమః=అగ్నివి, అసి=అగుచున్నావు. ఆదిత్యః=ఆదిత్యుఁడవు, అసి=అగుచున్నావు. త్రితః=వాయువవు, అసి=అగుచున్నావు. గోప్యేన వ్రతేన=గుహ్యమైన అశ్వమేధ కర్మచేత, సోమేన=సోమునిచేతను, సమయా(యే)=ప్రాప్తకాలమునందు, విపృక్తః=విశేషముగ కూడిన దానవు. తే=అటువంటి నీకు, దివి=ద్యులోకమునందు, బన్ధనాని=బంధన సాధనములు, త్రీణి ఇతి=మూఁడు అని. ఆహుః=అభిజ్ఞులు చెప్పుచున్నారు.

తాత్పర్యము: ఓ అశ్వమా! నీవు యమ శబ్ద వాచ్యుఁడైన అగ్నియొక్క స్వరూపమగుచున్నావు. వాయ్వాదిత్యులచే అనుగ్రహించఁబడుటవలన వాయ్వాదిత్యుల స్వరూపమగుచున్నావు. సమయము ప్రాప్తమైనపుడు గోప్యమైన అశ్వమేధ కర్మతోను, ఆ కర్మయందలి సోమునితోను విశేషముగ సంబంధముఁ కలదానవు. ఇటువంటి నీకు ద్యులోకమునందు బంధన సాధనములైన మూఁడు దామములు (పసులఁ గట్టెడు పలుపులు) ఉన్నవని అభిజ్ఞులు చెప్పుచున్నారు. వ్యాపారము చేయువారు అధిక శక్తిమంత మగుటచే అత్యుగ్రమైన అశ్వమును విక్రయించుటకై గ్రామాంతరమునకు కొనిపోవుచున్నవారై దానిని మూఁడు త్రాళ్ళచే బంధించుచున్నారు. అశ్వముయొక్క పార్శ్వ ద్వయమునందు ఒక్కొక్క దామమును, కంఠమునందు ఒక దామమును కట్టి ఆ మూఁడు త్రాళ్ళను ముగ్గురు మనుష్యులు పట్టుకొందురు. ఆ అశ్వము దక్షిణ భాగమున ఉన్నవానిని చూచుటకు ఉద్యమించినచో వామభాగ వర్తియైన పురుషుఁడు త్రాటితో వామభాగమునకు లాగును. ఇట్లే వామభాగ వర్తియైన పురుషుని చూచుటకై ప్రయత్నించినచో దక్షిణ భాగ వర్తియైన పురుషుఁడు దక్షిణ భాగమునకు లాగును. ముందుకు పాఱిపోవుటకై ప్రయత్నించినచో వెనుక ఉన్న పురుషుఁడు కంఠమునందలి దామముతో అశ్వమును వెనుకకు లాగును. అశ్వమునకు ఈ విధముగ బంధన త్రయము ఉండునని అభిజ్ఞులు చెప్పుచున్నారు. లేదా శాస్త్ర ప్రసిద్ధమైన మఱియొక కారణత్రయము చూడఁడగినది. ఈ అశ్వము బంధన త్రయముచే అధిక శక్తి కలదని స్తుతింపఁబడుచున్నది. ఇది తృతీయ ఋక్కు.

4. అర్థము: హే అర్వన్!=ఓ అశ్వమా!, యథా=ఏ విధముగ, దివి=ద్యులోకమునందు, తే=నీకు, త్రీణి బన్ధనాని=మూఁడు బంధనములను, ఆహుః=చెప్పుచున్నారో, తథా=ఆ విధముగ, అప్సు=ఉదకములందు, అన్తః సముద్రే=సముద్ర మధ్యమందు, త్రీణి బన్ధనాని=మూఁడు బంధనములను, ఆహుః=చెప్పుచున్నారు. ఉత=మఱియు, హే అర్వన్!=ఓ అశ్వమా!, యత్రా(త్ర)=ఏ పితృవీర్యమునందు, తే=నీకు, పరమం జనిత్రమ్=ఉత్తమమైన జన్మము, ఇతి=అని, ఆహుః=చెప్పుచున్నారో, తత్=ఆ పితృవీర్యమైన, త్వమేవ=నీవే, వరుణః=వరుణుఁడవై, (త్రిభిః బన్ధనైః నివారణీయః భూత్వా=మూఁడు బంధనములచే నివారింపఁదగిన దానవై,) మే=నాకు, ధత్స్వ=చెప్పుచున్న దానవువలె ఉన్నావు.

తాత్పర్యము: ఓ అశ్వమా! ద్యులోకమునందు ఉచ్చైశ్శ్రవో రూపమైన నీకు మూడు బంధనము లున్నవని చెప్పిన విధముగ ఉదకములందు సముద్ర మధ్యమందును, వడవా రూపమైన నీకు మూడు బంధనములని చెప్పు చున్నారు. మఱియు నీకు ఏ పితృవీర్యమునందు ఉత్తమమైన జన్మము కలిగినదో ఆ పితృవీర్యమైన నీవు వరుఁడవై మూడు బంధనములచే నివారింపఁదగినదానవుగా అయి చెప్పుచున్నదానవువలె నున్నావు. అనఁగా:—అశ్వము పితృపక్షమునకు చెందిన దగుటవలన అశ్వ జన్మమునకు మాతృపక్షము కూడ స్వల్పముగ నున్నను, అశ్వము ప్రౌఢమైనదిగా కనఁబడినచో, ఈ అశ్వముయొక్క పిత ప్రౌఢమని ఊహించుటకు వీలు కలుగుచున్నదని అర్థము. ఇది చతుర్థ ఋక్కు.

5. అర్థము: హే వాజిన్!=ఓ అశ్వమా!, తే=నీకు, ఇమా(ని)=ఇవి, అవమార్జనాని=లోహమయములైన శరీర శోధన సాధనములు. శఫానామ్=గొరిజలను, సనితుః=పాషాణమయ ప్రదేశమునందు ఉంచునట్టి, తే=నీకు, ఇమా=ఇవి, నిధానా(ని)=లోహమయములైన ఆవరణ విశేషములు. (కిం చ=మఱియు,) ఋతస్య=బహుమూల్యార్హమైన, తే=నీకు, యాః=ఏ కళ్లెములు, గోపాః=పృష్ఠదేశమునందలి బాధను పోఁగొట్టుట మూలమున రక్షకములై, అభిరక్షన్తి=అశ్వారూఢుఁడైన పురుషుని అంతటను రక్షించుచున్నవో, తాః=అవి, అత్రా(త్ర)=ఈ ప్రదేశమునందే, స్థాపితాః=స్థాపించఁబడినవి. అపశ్యమ్=నేను కూడ చూచితిని.

తాత్పర్యము: ప్రౌతఃకాలాదులందు అశ్వముయొక్క ధూళి మొదలగుదానిని పోఁగొట్టుటకై శరీరమును బాగుగ రాపిడిచే శుభ్రము చేయుటకు ఉపయోగించునట్టి లోహమయ సాధనములు అవమార్జనము అనఁబడును. ఖాతినేలలో పోవునపుడు కాలి డెక్క(గిట్ట)లకు హాని కలుగకుండుటకై ఆ డెక్కలందు లోహమయములైన నాడాలను (ఇనుపముక్కలను) నాటుదురు. ఈ విధముగ గుఱ్ఱముయొక్క రక్షణమునకై ఉపయోగించు సాధన విశేష ములు ఇచట వర్ణించఁబడినవి. అట్టి సాధనములతో కూడుకొనినది ఈ యశ్వమని స్తుతి. ఇది పంచమ ఋక్కు.

6. అర్థము: హే అశ్వ!=ఓ అశ్వమా!, అవఃకరక్షకమును, దివా=ఆకాశమున, పతయన్తమ్=వరువెత్తుచున్నదియు, పతఙ్గమ్=పక్షి సదృశమునైన, తే=నీయొక్క, ఆత్మానమ్=స్వరూపమును, మనసా=మనస్సుచేత, ఆరాత్=సమీపమునందే, అజానామ్=తెలిసికొంటిని. తథా=ఆ విధముగ, సుగేభిః=సుఖముగ వెళ్లుటకు సాధ్యము లును, అరేణుభిః=ధూళి రహితములునైన, పథిభిః=ఆకాశ మార్గములచేత, జేహమానమ్=శీఘ్రగతి యుక్త మును, పతత్రిం=పక్షి సదృశమునైన, శిరఃశిరస్సును, అపశ్యమ్=చూచితిని.

తాత్పర్యము: ఓ అశ్వమా! నీ శరీరము పరసైన్యమును భంజించుటచే యజమానుని రక్షించుచున్నది. నీవు వేగముగ పరు గెత్తు సమయమున నీవు భూమి నాక్రమించుట ఎవ్వఁడును చూచుటకు సాధ్యము కానిది. నీవు ఆకాశగామివి కనుక నీ స్వరూపము పక్షి సదృశమైనది. అశ్వము భూమిస్పర్శము లేకుండ ఆకాశ మార్గమున పోవునపుడు ఆ ఆకాశ మార్గము పాషాణాది రహిత మగుటచే సుగమ మైనది, ధూళి రహిత మైనది కూడ. అటువంటి ఆకాశ మార్గమున పోవుచున్న అశ్వముయొక్క ఉపరివర్తియైన శిరస్సు సుఖముగ చూచుటకు సాధ్య మైనది. ఉన్నత దేశ వర్తిత్వము, ధూళ్యావరణము లేకుండుటయు ఇందుకు కారణములు. అశ్వము ఇటువంటి వేగము కలఁదని స్తుతి. ఇది షష్ఠ ఋక్కు.

7. అర్థము: హే అశ్వ!=ఓ అశ్వమా!, యదా=ఎప్పుడు, ఇషఃఅన్నములను, పదే=పొందుటకొఱకు, గోః=వెళ్ళుచున్న, తే=నీయొక్క, భోగమ్ అనుఘృత ముద్గ భక్షణాది రూప భోగము ననుసరించి, మర్తఃమనుష్యుఁడు,

ఆనట్=భోగము నొందెనో, ఆదిత్=ఈదృశ వృత్తాంతానంతరమే, ప్రగస్థిః=అతిశయముగ భుజింప నిచ్చు కల నీవు, ఓషధీః=సెనగలు మొదలగు ఓషధులను, ఆనట్=పొందించఁబడినదాన వగుచున్నావు. అత్ర=ఈ సమయమునందు, తే=నీయొక్క, జిగీషమాణమ్=జయింప నిచ్చు కల, రూపమ్=రూపము, ఉత్తమమ్=సర్వోత్కృష్టమని, అపశ్యమ్=చూచితిని (నిశ్చయించితిని).

తాత్పర్యము: గొప్ప రాజగృహాదులందు అశ్వము తినుటకై నేయి, పెసలు మొదలగు ఆహార ద్రవ్యములను పరిచారకులకు ఈయఁగా ఆ పరిచారకులు ఆ అశ్వాహార పదార్థములతో జీవించుచుందురు. అనంతరము ఆహార భక్షణేచ్ఛ కలదియైన అశ్వమును ఆహారమును తినుటకై సెనగ చేలలోనికి పంపుచుందురు. అనఁగా— అశ్వ పరిచారకులు ప్రౌఢ రాజగృహమునందు అశ్వభోగము ననుసరించి ఆ ఆహార పదార్థమును వా రందఱు భుజించుచుందురు. ఆ రాజాజ్ఞచే ఎవ్వనిచేతను నివారించఁబడనిది యగుచు అది చణకాది క్షేత్రములందు స్వేచ్ఛగా సంచరించుచుండును. ఈ సమయమున అశ్వముద్వారా సర్వ విధములైన అన్నములను పొందుటకు పరిచారకులకు సౌధ్య మగుచున్నది. విజయము కూడ కలుగును. ఈ విధముగ అశ్వమహిమను నిశ్చయించితినని అర్థము. ఇది నవ్తమ ఋక్కు.

8. అర్థము: హే అర్వన్=ఓ అశ్వమా!, త్వామ్ అను=నిన్ను అనుసరించి, రథః=రథము, (ప్రవర్తతే=ప్రవర్తించుచున్నది.) అను=నిన్ను అనుసరించి, మర్యః=మనుష్యుఁడు, (జీవతి=జీవించుచున్నాఁడు.) అను=నిన్ననుసరించి, గావః=గోవులు, జీవన్తి=జీవించుచున్నవి. కనీనామ్=కన్యకలయొక్కయు, బాలురయొక్కయు, దాసీజనుల యొక్కయు, భగః=సౌభాగ్యము, అను=నిన్ననుసరించి, సంపద్యతే=సంపన్న మగుచున్నది. వ్రాతాసః=సేనా రూపములైన మనుష్య సంఘములు, తవ=నీయొక్క, సఖ్యమ్ అను=సాహాయ్యము ననుసరించి, ఈయుః=విజయమును పొందుచున్నవి. దేవాః=ప్రజాపత్యాది దేవతలు, తే=నీయొక్క, వీర్యమ్ అను=సామర్థ్యము నుపలక్షించి, మమిరే=తమకు హవిస్సుగా గణించిరి.

తాత్పర్యము: అశ్వము లేకుండ రథము వెళ్ళలేదు. కనుక రథము అశ్వము ననుసరించి ప్రవర్తించుచున్నది. (అశ్వ) పరిచారకులు అశ్వము ననుసరించి జీవించుచున్నారు. (ఈ విషయము పూర్వ మంత్రమున వివరించఁబడినది.) అశ్వమును బాల్యమున గోవుయొక్క పాలు వెన్నలతో పోషింతురు. ప్రౌఢ వయస్సునందు నేతితో పోషింతురు. ఆ ఘృత క్షీర నవనీతముల నిమిత్తము గోవులను పోషించుచుందురు. కనుక గోవులు అశ్వము ననుసరించి జీవించుచున్నవి. అశ్వశాల పరిచర్యకై బాలురను కన్యకలను దాసీజనులను అన్నవస్త్రముల నిచ్చి పోషించు చుందురు. కనుక వారి సౌభాగ్యము అశ్వము వలన ఏర్పడుచున్నది. సేనా రూపములైన మనుష్య సంఘములు అశ్వ సాహాయ్యముచే విజయమును పొందుచున్నవి. ప్రజాపత్యాది దేవతలు అశ్వము యొక్క సామర్థ్యము నూహించియే అశ్వమేధ యాగమునందు అశ్వమును హవిస్సునుగా గణించిరి. అశ్వము ఇంతటి మహిమ కలదని స్తుతి. ఇది అష్టమ ఋక్కు.

9. అర్థము: (అయమ్ అశ్వః=ఈ అశ్వము,) హిరణ్యశృఙ్గః=బంగారపు వర్ణము కల శృంగస్థానీయమైన శిరస్సు కలది (హిరణ్యాంకిత మైనది). అయఃమయః=లోహమువలె అత్యంత దృఢ మైనది. అస్య=ఈ అశ్వముయొక్క, పాదాః పాదములు, మనోజవాః=మనోవృత్తితో సమానమైన వేగాతిశయముతో కూడినవి. (ఏతేన=ఈ అశ్వముచేత, ఊచైఃశ్రవసా వినా=ఊచైఃశ్రవము లేకుండ,) ఇన్ద్రః=ఇంద్రుఁడు, అవరః=నికృష్టుఁడు, ఆసీత్=ఆయెను. (ఊచైఃశ్రవము లేని ఇంద్రుఁడు కూడ ఈ అశ్వము చేత తక్కువవాఁడే యని అర్థము.) దేవాః ఇత్=సర్వ దేవతలును, అస్య=ఈ అశ్వముయొక్క, హవిః=హవిస్సును, అద్యమ్=భక్షింపఁదగినదానినిగా, ఆయన్=

పొందిరి (నిశ్చయించిరి). ప్రథమః=ఆద్యుఁడైన, యః=ఏ ప్రజాపతి, అర్వన్తమ్=ఈ అశ్వమును, అధ్యతిష్ఠత్=అధిష్ఠించెనో (స్వకీయముగ స్వీకరించెనో, సోఽపి=ఆ ప్రజాపతి కూడ, ఏతదీయమేవ హవిఃఈ అశ్వమునకు సంబంధించిన హవిస్సై, అద్యమితి=భక్షణ యోగ్యమని, నిశ్చితవాన్=నిశ్చయించెను).

తాత్పర్యము: తాత్పర్యము అర్థమునందే వివరించఁబడినది. ఇది నవమ ఋక్కు.

10. అర్థము: యత్=ఏ కారణమువలన, అశ్వాఃఅశ్వములు, దివ్యమ్ అజ్మమ్=క్రీడా విజిగీషాదుల నిమిత్తము, అక్షిప్తఃవ్యాప్తము లైనవో, తత్=ఆ కారణమువలన, ఊర్మ్నాస్రాసఃఉన్నతములైన గళ జఘన భాగములు కలవి. సిలికమధ్యమాసఃనిమ్న మైన పృష్ఠభాగము కలవి. సంహారవాసఃభాగుగ శౌర్యము కలవి. దివ్యాసఃగ్రామ గమనాది రూప వ్యవహారమును చేయునవి. అత్యాఃసంతత గమన శీలము కలవి. (తే=అవి,) హంసాఃఇవహంసలవలె, శ్రోణిశఃసంఘముగా, యతన్తే=వెళ్ళుచున్నవి.

తాత్పర్యము: అశ్వములు క్రీడా విజిగీషాదులకై వ్యాప్తములై ఉన్నవి కనుక, వాని గళ జఘన భాగములు ఉన్నతము లైనవి. మనుష్యులు ఎక్కి కూర్చుండునట్టి పృష్ఠ భాగము నిమ్న మైనది. అనఁగా గజమునకువలె అశ్వము యొక్క పృష్ఠ భాగము ఉన్నతము కాదు. జయహేతువు లగుటచే బాగుగ శౌర్యము కలవి. గ్రామ గమనాది రూప వ్యవహారమును నిర్వర్తించునవి. సంతత గమనము కలవి. హంసలు గుంపులుగా ఆకాశము నందు సంచరించువిధముగ అశ్వములు అనేకములు కలసి యుద్ధమునకై పోవునట్టివి. ఇది దశమ ఋక్కు.

11. అర్థము: హే అర్వన్ఃఓ అశ్వమా!, తవ=నీయొక్క, శరీరమ్=శరీరము, పతయిష్ణుపతనశీల మైనది (శీఘ్రగమన శీల మైనది). తవ=నీయొక్క, చిత్తమ్=మనస్సు, ధ్రజీమాన్=వేగము కలిగిన, వాతఃఇవ=వాయువు వంటిది. తవ=నీయొక్క, శృఙ్గాణి=శృంగ స్థానీయములైన (పైని ఉంచఁబడిన) ఆయుధములు, విష్టభా(ని)=విశేషముగ అచ్చటచ్చట ఉన్నవి. (తాని చ=అవియు,) పురుత్ర=అనేకములైన, అరణ్యేషు=అరణ్యములందు, జర్భురాణాఃఅతిశయముగ పరసైన్యములను ఎదుర్కొనువై, చరన్తి=ప్రవర్తించుచున్నవి.

తాత్పర్యము: ఓ అశ్వమా! నీ శరీరము శీఘ్రముగ పోవునట్టిది. నీ మనస్సు వేగవంతమైన వాయువువంటిది. నీ పైని ఉంచఁబడిన శృంగ స్థానీయములైన ఆయుధములు విశేషముగ అచ్చటచ్చట ఉన్నవి. అనఁగా అశ్వము పైని ఒకచోట ఇషుధి, మఱియొకచోట ఖడ్గము అనువిధముగ అనేకాయుధములు కలవు. అవియు గ్రామ బహిర్భూతములైన యుద్ధప్రదేశములందు అతిశయముగ పరసైన్యములను ఎదుర్కొనునట్టివియై ప్రవర్తించుచున్నవి. ఇది ఏకాదశ ఋక్కు.

12. అర్థము: వాజీఅన్న హేతువై న, అర్వా=ఈ అశ్వము, దేవద్రీచా=దేవవిషయమైన, మనసామనస్సుతో ధ్యానము చేయుచున్నదై, శపనమ్=వధ్యస్థానమును గూర్చి, ఉపప్రాగాత్=సమీపమున పొందెను. అజఃప్రజాపతి, పురఃఅశ్వముకంటె పూర్వము, నీయతేఋత్విక్కులచేత పొందించఁబడుచున్నాఁడు. అస్యఈ అశ్వము యొక్క, నాభిఃనాభ్యుపలక్షితమైన శరీరము, అనునీయతేప్రజాపతి ననుసరించి పొందించఁబడుచున్నది. కవయఃవిద్వాంసులైన ఋత్విజులు, పశ్చాత్=అశ్వమునకు వెనుక భాగమున, రేభాఃస్తుతి చేయుచున్నవారై, యన్తి=పోవుచున్నారు.

తాత్పర్యము: క్రతువు ద్వారా అన్నమునకు హేతువైన అశ్వము నిరంతరము దేవవిషయమైన మనస్సుతో ధ్యానము చేయుచున్నదై వధ్యస్థాన సమీపమునకు వెళ్లినది. పురోభాగమున వెళ్ళుచున్న ప్రజాపతిని ఋత్విజులు ధ్యానించుచున్నారు. లేదా, అశ్వమునకు పురోభాగమున మేక తీసికొనిపోబడుచున్నది. ఈ అశ్వముయొక్క శరీరము ప్రజావతి ననుసరించి తీసికొని పోబడుచున్నది.

13. అర్థము: అర్వాన్-శీఘ్ర గమనము కల ఈ అశ్వము, పరమమ్-ఉత్కృష్టమైన, యత్ సధస్థమ్-శమితలతో కూడ కూర్చుండుటకు యోగ్యమైన ఏ స్థానము, (అస్తి-కలదో), పితరం మాతరం చ-తండ్రిని తల్లిని కూడ, అచ్ఛా-పొందుటకై, తత్-ఆ సమీపమును, ప్రాగాత్-పొందెను. హే అశ్వ!-ఓ అశ్వమా!, అద్యా-ఈ దినమునందు, జుష్టతమ:-అత్యంతము ప్రీతి కలదాన వగుచు, దేవాన్-దేవతలను, గమ్యా:-పొందుము. అథా-అనంతరము, దాశుషే-హవిస్సు నొసగిన యజమానునికొఱకు, వార్యాణి-వరణీయములైన ఫలములను, అయమ్-ఈ ఋత్విక్సంఘము, ఆశాస్తే-ప్రార్థించుచున్నది.

తాత్పర్యము: ఈ అశ్వమేధీయమైన అశ్వము స్వర్గమునందలి తన తల్లిదండ్రులను చూచుటకై శమితలతో కూడ ఉండుటకు యోగ్యమైన వధ్యస్థాన సమీపమును పొందినది. ఓ అశ్వమా! ఈ దినమున నీవు సంతుష్ట మగుచు దేవతలను పొందుము. అనంతరము హవిస్సు నొసగిన యజమానికొఱకు వరములుగా పొందదగిన ఫలములను ఈ ఋత్విక్సంఘము ప్రార్థించుచున్నది. శమిత-వధించువాడు. ఇది తృతీయ ఋక్కు.

సప్తమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే షష్ఠప్రపాఠకే ఽష్టమోఽనువాకః।

మూలము: ¹మా నో మిత్రో వరుణో అర్యమాఽఽయురిన్ద్రꣳ ఋభుక్షా నురుతః పరి ఖ్యన్। యద్వాజినో దేవజాతస్య సప్తేః ప్రవక్ష్యామో విదథే వీర్యాణి। ²యన్నిర్ణిజా రేక్ణసా ప్రావృతస్య రాతిం గృభీతాం ముఖతో నయన్తి। సుప్రాఙజో మేమ్యద్విశ్వరూప ఇన్ద్రాపూష్ణోః ప్రియమప్యేతి పాథః। ³ఏష చ్ఛాగః పురో అశ్వేన వాజినా పూష్ణో భాగో నీయతే విశ్వదేవ్యః। అభిప్రియం యత్పురోడాశ మర్వతా త్వష్టేత్ (౧)ఏనగ్ం సౌశ్రవసాయ జిన్వతి। ⁴యద్ధవిష్య మృతుథో దేవయానం త్రిర్మానుషాః పరియన్తి। అత్రా పూష్ణః ప్రథమో భాగ ఏతి యజ్ఞం దేవేభ్యః ప్రతివేదయన్నజః। ⁵హోతాఽధ్వర్యు రావయా అగ్నిమిన్ధో గ్రావగ్రాభ ఉత శగ్ంస్తా సువిప్రః। తేన యజ్ఞేన స్వరంకృతేన స్విష్టేన వక్షణా ఆ పృణధ్వమ్। ⁶యూపవ్రస్కా ఉత యే యూపవాహా శ్చషాలం యే అశ్వయూపాయ తక్షతి। యే చార్వతే పచనగ్ం సంభరన్త్యుతో (ఒ)తేషా మభిగూర్తిర్న ఇన్వతు। ⁷ఉప ప్రాయాన్తుమన్మేఽధాయి మన్మ దేవానా మాశా ఉప వీతపృష్ఠః। అన్వేనం విప్రా ఋషయో మదన్తి దేవానాం పుష్టే చకృమా సుబన్ధుమ్। ⁸యద్వాజినో దామ సందాన మర్వతో యా శీర్షణ్యా రశనా రజ్జురస్య। యద్వా ఘాస్య ప్రభృత మాస్యే తృణగ్ం సర్వా తా తే అపి దేవేష్వస్తు। ⁹యదశ్వస్య క్రవిషః (౩) మక్షికాఽఽశ యద్వా స్వరౌ స్వధితౌ రిప్తమస్తి। యద్ధస్తయోః శమితు ర్యన్నఖేషు సర్వా తా

తే అపి దేవేష్వస్తు। [10]యద్వధ్య ముదరస్యాపవాతి య ఆమస్య క్రవిషో గన్ధో అస్తి। సుకృతా తచ్ఛమితారః కృణ్వన్తూత మేధగ్ం శృతపాకం పచన్తు। [11]యత్తే గాత్రా దగ్నినా పచ్యమానా దభి శూలం నిహతస్యావధావతి। మా తదూమ్యామా శ్రిషన్మా తృజేషు దేవేభ్య స్తదుశద్భ్యో రాతమస్తు ॥౪॥ (ఇదుతో క్రవిషః శ్రిషత్సప్త చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే షష్ఠప్రపాఠకే ఒష్టమోఒనువాకః।

వేదార్థదీపిక

అవతారికః నవమానువాకమునందు కొన్ని అశ్వస్తోమీయ మంత్రము లభిహితము లైనవి. అశ్వస్తోమ మనఁగా అశ్వస్తోత్రము. అశ్వస్తోమ ప్రతిపాదక మంత్రములు అశ్వస్తోమీయము లనఁబడుచున్నవి. ఈ అనువాకమునందు కూడ మఱికొన్ని అశ్వస్తోమీయ మంత్రములు చెప్పఁబడుచున్నవి. అనువాకభేదము సాంప్రదాయికమని చెప్పవలెను. లేదా- యజ్ఞ సంయుక్తములు కాని ప్రయోగములందు మంత్రభేదముకొఱకు వివక్షిత మైనదని గ్రహింపవలెను.

1. అర్థముః మిత్రఃమిత్రదేవుఁడు, వరుణఃవరుణుఁడు, అర్యమాసూర్యుఁడు, ఆయుఃవాయువు, ఇన్ద్రఃఇంద్రుఁడు, బృహస్పతిఃప్రజాపతి, మరుతఃమరుద్దేవతలు, నఃమమ్ము, మా పరిష్ఠన్నింది౦పకుందురు గాక. యత్ఏ కారణమువలన, వాజినఃఅన్నసాధనమైనవియు, దేవజాతస్యదేవతలకొఱకు ఉత్పన్న మైనవియునగు, సప్తేఃఅశ్వముయొక్క, వీర్యాణిసామర్థ్యములను, విదథేఈ యజ్ఞమునందు ప్రకర్షముగా చెప్పఁగలమో!

తాత్పర్యముః ఈ అశ్వము యాగముద్వారా అన్నసాధన మైనది. దేవతలకొఱకు పుట్టినది. అట్టి ఈ అశ్వముయొక్క సామర్థ్యములను ఈ యజ్ఞమునందు ప్రకర్షముగ చెప్పఁగలము. కనుక మిత్ర వరుణాది దేవతలు మమ్ము నిందింపకుందురు గాక. ఏతిగచ్ఛతీతి ఆయుఃవాయుఃఈ అనువాకమునందలి అశ్వస్తోమీయ ఋక్కులలో ఇది ప్రథమ ఋక్కు.

2. అర్థముః నిర్జిగ్రాక్షణాదికముచేఁ జేయఁబడిన శుద్ధచేతను, రేక్ణసఃసువర్ణ రజతాది మణిరూప ధనముచేతను, ప్రావృతస్యఆవరించఁబడిన (కూడియున్న) అశ్వముయొక్క, గృభీతాంహస్తమునందు గ్రహించఁబడిన, రాతిమ్హవిర్దానమును, ముఖతఃప్రథమమున, యత్ఎప్పుడు, నయన్తిఋత్విజులు సంపాదించుచున్నారో, తత్అప్పుడు, అజఃగతి (గమనము) కల అశ్వము, సుప్రాఙ్భాగుగ ప్రకృష్టులైన దేవతలను పొందుచు, మేమ్యత్హేషా శబ్దమును చేయుఁగాక. విశ్వరూపఃనానారూప మగుచు, ఇన్దాపూష్ణోఃఇంద్ర పూషాది దేవతలకు, ప్రియమ్ప్రీతికరమైన, పాథఃఅన్నభాగమును, అప్యేతిపొందుచున్నది.

తాత్పర్యము: అశ్వమేధమునందు నలుగురు ఋత్విజులు అశ్వమును ప్రోక్షణముచే శుద్ధి చేసి సువర్ణాది మణులచే అలంకరించుదురు. అట్టి ఈ అశ్వమునకు సంబంధించిన హవిస్సును ఋత్విజులు హోమము చేయుటకై హస్తములందు తీసికొనఁగానే గతి గల ఈ అశ్వము బాగుగ ప్రకృష్టులైన దేవతలను పొందుచు హేషా శబ్దమును చేయుఁగాక. మఱియు అది నానారూప మగుచు ఇంద్ర పూషాది దేవతలకు ప్రీతికరమైన అన్నముగా అగుఁగాక. 'మేమ్యత్' అనునది హేషా శబ్దమునకు అనుకరణము. ఇది ద్వితీయ ఋక్కు.

3. అర్థము: అభిప్రియమ్=అంతటను ప్రీతికరమైనదియు, పురోడాశమ్=పురోడాశమువలె స్వాదువై నదియునగు, ఏనమ్=ఈ మేఁకను, అర్వతా=అశ్వముతో కూడ, త్వష్టేత్=త్వష్ట దేవుఁడే, సౌశ్రవసాయ=బాగుగ శోభన స్థితి కొఱకు, యత్=ఏ కారణమువలన, జిన్వతి=సంతోషింపఁజేయుచున్నాఁడో, తత్=ఆ కారణమువలన, పూష్ణః భాగః=పూషదేవతకు భాగ మైనదియు, విశ్వదేవ్యః=సర్వదేవతలకు హిత మైనదియునగు, ఏషః భాగః=ఈ మేఁక, వాజినా=అన్న హేతువై న, అశ్వేన=అశ్వముతో కూడ, పురః నీయతే=పూర్వభాగమునందు తీసికొని పోఁబడుచున్నది.

తాత్పర్యము: అశ్వమేధ ప్రకరణమునందు "పౌష్ణమన్వఞ్చమ్" అను శ్రుతిచే పూషదేవతాకమైన అజము (మేఁక) విధించఁబడును. ఆ మేఁకను అశ్వమునకు పురోభాగమున తీసికొనిపోవలెను. కనుక పూర్వ మంత్రము కూడ అజ విషయముగానే యోజన చేయఁదగియున్నది. అంతటను ప్రీతికరమైనదియు పురోడాశమువలె స్వాదువై న దియునగు ఈ మేఁకను త్వష్టృదేవుఁడే బాగుగ శోభన స్థితికై అశ్వముతో కూడ సంతోష వఱచుచున్నాఁడు కనుక, పూషదేవతకు ప్రీతికరమును, సర్వదేవతలకు హితకరమునగు ఈ మేఁక అశ్వముతో కూడ తత్పురోభాగమునందు తీసికొనిపోఁబడుచున్నది. ఇది తృతీయ ఋక్కు.

4. అర్థము: యత్=ఏ ప్రదేశమందు, మానుషాః=ఋత్విజులు, హవిష్యమ్=హవిస్సునకు యోగ్య మైనదియు, ఋతుశః=ప్రతి ఋతువునందు, దేవయానమ్=దేవతలను గూర్చి పోవుచున్నదియునగు, అశ్వమ్=అశ్వమును, త్రిః=మూఁడు పర్యాయములు, పరిణయన్తి=ప్రదక్షిణము చేయించుచున్నారో, అత్రా=ఈ ప్రదేశమునందు, పూష్ణః భాగః=పూష దేవతకు భాగమైన, అజః=మేఁక, దేవేభ్యః=దేవతలకొఱకు, యజ్ఞమ్=యజ్ఞమును, ప్రతివేదయన్=తెలియవఱచుచు, ఏతి=వెళ్లుచున్నది.

తాత్పర్యము: ఋత్విజులు హవిర్యోగ్యమైనదియు, ప్రతి ఋతువునందు దేవతలను గూర్చి వెళ్లుచున్నదియునగు అశ్వమును మూఁడు మారులు ప్రదక్షిణము చేయించు ప్రదేశమున మేఁక "ఓ దేవతలారా! యజ్ఞము జరుగుచున్నది" అని దేవతలకు తెలియఁజేయుచు ముందు వెళ్లుచున్నది. ఇది చతుర్థ ఋక్కు.

5. అర్థము: హోతా=హోత, అవయాః=అచ్చటచ్చట అనుష్ఠానమునకై శీఘ్రముగ ప్రవర్తించుచున్న, అధ్వర్యుః=అధ్వర్యుఁడు, అగ్నిమిన్ధః=అగ్నిని జ్వలింపఁజేయునట్టి ఆగ్నీధ్రుఁడు, గ్రావగ్రాభః=గ్రావస్తుత్తు, ఉత=మఱియు, శంస్తా=ప్రశాస్త, సువిప్రః=ప్రస్తోత, అను ఋత్విజులు, స్వరంకృతేన=బాగుగ అలంకరించఁబడిన (అపేక్షిత ద్రవ్యములచే సంపూర్ణమైన), స్విష్టేన=బాగుగ అనుష్ఠించఁబడిన, యజ్ఞేన=అశ్వమేధ యజ్ఞముచేత, వక్షణాః=ఫలవాహినులను, ఆపృణధ్వమ్=ఓ హోతాదులారా! అంతటను పూరించుఁడు. (అసమన్తాత్, వేతి=గచ్ఛతి తత్ర తత్ర అనుష్ఠానాయ శీఘ్రం ప్రవర్తతే ఇతి అవయాః ఇతి వ్యుత్పత్తిః.)

తాత్పర్యము: ఓ హోత్రాది ఋత్విజులారా! అపేక్షిత ద్రవ్యములతో సంపూర్ణమై బాగుగ అనుష్ఠించఁబడిన ఫలవాహినులను (నేతికాలువలను) అంతటను పూరించుఁడు. ఇది పంచమ ఋక్కు.

6. అర్థము: యే=ఎవరు, యూపవ్రస్కాః=యాగమునకై యూపమును చెక్కెడివారో, ఉత=మఱియు, యే=ఎవరు, యూపవాహాః=ఛిన్నమైన యూపమును యజ్ఞభూమియందు తెచ్చెడివారో, యే=ఎవరు, అశ్వయూపాయ=అశ్వమును కట్టివేయు యూపముకొఱకు, ఛషాలమ్=యూపకటకమును, తక్షతి=సంస్కరించుచున్నారో, ఉతో చ=మఱియు, యే=ఎవరు, అర్వతే=అశ్వముకొఱకు, పచనమ్=పాక సాధన కాష్ఠమును, సంభరన్తి=సంపాదించుచున్నారో, తేషామ్=ఆ అందఱియొక్క, అభిగూర్తిః=సంకల్పము, నః=మమ్ము, ఇన్వతు=సంతోష పఱుచుఁగాక.

తాత్పర్యము: యూపమును చెక్కువారు, ఛిన్నమైన ఆ యూపమును యజ్ఞభూమియందు తెచ్చెడివారు, యూపముపై నిఁ తగిలించెడి కటకమును సంస్కరించువారు, అశ్వముకొఱకు పాక సాధన కాష్ఠమును సంపాదించువారును వేఱు వేఱుగా ఉందురు. ఆ అందఱియొక్క సంకల్పము మమ్ము సంతోషపఱుచుఁగాక. ఇది షష్ఠ ఋక్కు.

7. అర్థము: సుమత్=అతి హర్ష కారణమైన ఫలము, నః=మన్ము, ఉపప్రాగాత్=సమీపమున పొందుచున్నది. మన్మ=మననీయమైన ఫలము, మే=నాకొఱకు, అధాయి=దేవతలచే సంపాదించఁబడినది. ఉపవీతపృష్ఠః=కమనీయమైన పృష్ఠభాగము కల ఈ అశ్వము, దేవానామ్ ఆశా=దేవతల కభీష్టమైన (దేవతలచే కోరఁబడుచున్న) హవిస్సులను (హవీరూపమును), ఉపప్రాగాత్=పొందుచున్నది. ఋషయః విప్రాః=అభిజ్ఞులై నఋత్విజులు, ఏనమ్=ఈ అశ్వమును, అనుమదన్తి=అనుకూల స్తోత్రములచే సంతోషింపఁజేయుచున్నారు. దేవానాం పుష్టే=దేవతల పుష్టికొఱకు, సుబన్ధుమ్=ఈ అశ్వమును బంధువువలె అత్యంత ప్రియముగా, చకృమ=చేయుదుము.

తాత్పర్యము: అత్యంత హర్షకారణమైన ఫలము మా సమీపమును పొందుచున్నది. మననీయమైన ఫలము మా కొఱకు దేవతలచేఁ జేయఁబడినది. కమనీయ పృష్ఠభాగము కల ఈ అశ్వము దేవతలు ఆశించిన హవీరూపమును పొందుచున్నది. అంతటను తెలిసినవారైన ఋత్విజులు ఈ అశ్వమును అనుకూల స్తోత్రములచేత సంతోషింపఁ జేయుదురు గాక. దేవతల పుష్టికై ఈ అశ్వమును బంధువువలె అత్యంత ప్రియముగ చేయుదుము. ఇది సప్తమ ఋక్కు.

8. అర్థము: వాజినః=అశ్వమునకు, యత్ దామ=ఏ గళ బంధనము, అస్తి=కలదో, యత్ సందానమ్=పృష్ఠపాదము నందలి బంధన సాధనమైన ఏ త్రాడు, అస్తి=కలదో, అర్వతః=గుఱ్ఱమయొక్క, యా శీర్షణ్యా రశనా=శిరస్సునందు కట్టఁబడిన ఏ త్రాడు, అస్తి=కలదో, అస్య=ఈ అశ్వమయొక్క, యా రజ్జుః=పుచ్ఛలగ్నమైన త్రాడు ఏది, అస్తి=కలదో, అస్య=ఈ అశ్వమయొక్క, ఆస్యే=ముఖమునందు, ప్రభృతమ్=ఉంచఁబడిన, యత్ వా ఘ=ఏదియైనను, తృణమ్=తృణము, అస్తి=కలదో, సర్వా తా=అది యంతయు, దేవేషు అపి=దేవతలందు కూడ పొందఁబడిన, తే=యజమానుఁడవైన నీకు, అస్తు=ఉండుఁగాక.

తాత్పర్యము: లోకమునందు అశ్వమును కంఠమునందు పాదములందు శిరస్సునందు తోఁకయందు నోటియందును త్రాళ్ళతో బంధింతురు. నోటిలో గడ్డి మంచుదురు. తత్సర్వ సాధన సంపూర్ణమైన అశ్వము ఇహలోకమునందువలె దేవలోకమునందు కూడ యజమానునకు ఉండుఁగాక. ఇది అష్టమ ఋక్కు.

9. అర్థము: అశ్వస్య=అశ్వమయొక్క, క్రవిషః యత్=మాంసమయొక్క ఏ అంశమును, మక్షికా=ఈఁగ, ఆశ=భక్షించినదో, యద్వా=ఏదియైతే, రక్తమ్=రక్తము, స్వరౌ=స్వరువునందు, స్వధితౌ=స్వధితియందును, రిప్తమ్=అంటుకొనినది, అస్తి=కలదో, యచ్చ=ఏదియైతే, శమితుః=శమితయొక్క, హస్తయోః=హస్తములందు, యత్=ఏది, నఖేషు=గోళ్లయందును, రిప్తమ్=అంటుకొనినది, అస్తి=కలదో, సర్వా తా=అది యంతయు, దేవేష్వపి=దేవతలందు కూడ పొందిన, తే=యజమానుఁడవైన నీకు, అస్తు=ఉండుఁగాక. స్వరువు=యూపమును ఛేదించినపుడు తెగి పడిన రెండవ ముక్క. స్వధితి=ఛేదన సాధనమైన శస్త్రము.

తాత్పర్యము: అశ్వమేధమునందు దేవతల హవిస్సుకై అశ్వమును వధించినపుడు పడిన మాంసమును కొంతభాగమును ఈఁగలు గ్రహించవచ్చును. వధించినపుడు కాఱిన రక్తము దారుశకలమునందు శస్త్రమునందు శమిత యొక్క హస్తములందు గోళ్లయందును పడును. అదియంతయు దేవతలయందే అర్పితమై హుత మగుఁ గాక. గుఱ్ఱమును యూపమునందు బంధించు సమయమున అశ్వమునకుఁగల గళ శిరః పాదాది బంధన రజ్జువులు దేవతలందు సమర్పించఁబడినవిధముగ ఇచట మాంసలేశము కూడ దేవతలందు సమర్పించఁబడు చున్నది. ఇది నవమ ఋక్కు. శమిత=యజ్ఞపశువును వధించువాఁడు.

10. అర్థము: ఉదరస్య (మధ్యే)=ఉదర మధ్యమందు, యత్ ఊవధ్యమ్=అర్ధ జీర్ణ పక్వమైన మలాధికము ఏది, అవ వాతి=దుర్గంధ రూప వాయువుతో కూడ వచ్చుచున్నదో, ఆమస్య=అపక్వమైన, క్రవిషః=మాంసముయొక్క, యః గన్ధః=ఏ దుస్సహమైన గంధము, అస్తి=కలదో, తత్=ఆ సర్వమును, శమితారః=శమితలు, సుకృతా= సుకృత మగునట్లుగా, కృణ్వన్తు=చేయుదురు గాక. ఉత=మఱియు, మేధమ్=యజ్ఞ యోగ్యముగాను, శృతపాకమ్=బాగుగ పక్వమైనదిగాను, పచన్తు=వండుదురు గాక.

తాత్పర్యము: ఉదర మధ్యమందు దుర్గంధ రూప వాయువుతో కూడ వచ్చుచున్న మలాదికమును, పక్వము కాని మాంసము యొక్క దుర్గంధమును బాగుగ అగునట్లు శమితలు చేయుదురు గాక. పక్వము కానిదానిని, విశేషముగ పక్వమైన దానిని పరిత్యజించి యజ్ఞ యోగ్య మగునట్లు మాంసమును వండుదురు గాక. ఇది దశమ ఋక్కు.

11. అర్థము: హే అశ్వ!=ఓ అశ్వమా!, అగ్నినా=అగ్నిచేత, పచ్యమానాత్=వచన మగుచున్న, తే=నీయొక్క, గాత్రాత్= శరీరావయవ సమీపమునుండి, యత్=ఏ అల్పము, అవధావతి=పక్వము కానిదై భూమియందు పడుచున్నదో, నిహతస్య=అధికముగ వధింపఁబడుచున్న, తవ=నీయొక్క, యత్=ఏ అంగము, అభి శూలమ్=శూలము నందు లగ్నమై, అవధావతి=భూమియందు పడుచున్నదో, తత్=ఆ అంగము, భూమ్యామ్=భూమియందు కూడ, మా శ్రిషత్=లగ్నము కాకుండుఁగాక. తృణేషు (అపి)=తృణములందు కూడ, మా శ్రిషత్. తత్=అది, ఉశద్భ్యః=కోరుచున్న, దేవేభ్యః=దేవతలకొఱకు, రాతమ్ అస్తు=దత్త మగుఁగాక.

తాత్పర్యము: ఓ అశ్వమా! వచన మగుచున్న నీ శరీరమునుండి పక్వము కానిదై క్రింద పడిన అల్ప భాగము, బాగుగ వధింపఁబడుచున్న నీ శరీరముయొక్క ఏ అంగము శూలమునందు లగ్నమై భూమియందు పడుచున్నదో, అదియు, బర్హి రూపములైన తృణములందు పడినదియు, భూమియందు లగ్నము కానిదియై దానిని కోరుచున్న దేవతలకు దత్త మగుఁగాక. ఇది ఏకాదశ ఋక్కు.

అష్టమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే షష్ఠప్రపాఠకే నవమోఽనువాకః।

మూలము: [1]యే వాజినం పరిపశ్యన్తి పక్వం య ఈమాహుః సురభి ర్నిర్హరేతి। యే చార్వతో మాగ్ం
సభిక్షా ముపాసత ఉతో తేషా మభిగూర్తిర్న ఇన్వతు। [2]యన్నీక్షణం మాగ్ంస్పచన్యా ఉఖాయా
యా పాత్రాణి యూష్ణ ఆసేచనాని। ఊష్మణ్యాఽపిధానా చరూణామఙ్కాఃసూనాః పరి
భూషన్త్యశ్వమ్। [3]నిక్రమణం నిషదనం వివర్తనం యచ్చ పడ్బీశ మర్వతః। యచ్చ పపౌ
యచ్చ ఘాసిమ్ (౧)జఘాస సర్వా తా తే అపి దేవేష్వస్తు। [4]మా త్వాఽగ్ని ర్ధ్వనయిద్ధూమ
గన్ధి ర్మోఖా భ్రాజన్త్యభి విక్త జఘ్రిః। ఇష్టం వీత మభిగూర్తం వషట్కృతం తం దేవాసః
ప్రతి గృభ్ణన్త్యశ్వమ్। [5]యదశ్వాయ వాస ఉపస్తృణన్త్యధీవాసం యా హిరణ్యాన్యస్మై।
సందాన మర్వన్తం పడ్బీశం ప్రియా దేవేష్వా యమయన్తి। [6]యత్తే సాది మహసా
శూకృతస్య పార్ష్ణియా వా కశయా (౨)వా తుతోద। స్రుచేవ తా హవిషో అధ్వరేషు సర్వా
తా తే బ్రహ్మణా సూదయామి। [7]చతుస్త్రిగ్ంశద్వాజినో దేవబన్ధో ర్వఙ్క్రీరశ్వస్య స్వధితిః
సమేతి। అచ్ఛిద్రా గాత్రా వయునా కృణోత పరుష్పరు రనుఘుష్యా వి శస్త। [8]ఏక స్త్వష్ట
రశ్వస్యా విశస్తా ద్వా యన్తారా భవత స్తథర్తుః। యా తే గాత్రాణా మృతుథా కృణోమి
తాతా పిణ్డానాం ప్రజుహోమ్యగ్నౌ। [9]మా త్వా తపత్ (౩)ప్రియ ఆత్మాఽపియన్తం మా
స్వధితి స్తనువ ఆ తిష్ఠిపత్తే। మా తే గృధ్ను రవిశస్తాఽతిహాయ ఛిద్రా గాత్రాణ్యసినా

మిథూ కరః। [10]న వా ఉ ఏతన్మ్రియసే న రిష్యసి దేవాగ్ం ఇదేషి పథిభిః సుగేభిః। హరీ తే యుఞ్జా పృషతీ అభూతా ముపాస్థాద్వాజీ ధురి రాసభస్య। [11]సుగవ్యం నో వాజీ స్వశ్వ్యం పుగ్ంసః పుత్రాగ్ం ఉత విశ్వాపూషగ్ం రయిమ్। అనాగాస్త్వం నో అదితిః కృధోతు క్షత్రం నో అశ్వో వనతాగ్ం హవిష్మాన్ ॥ 4 ॥ (ధూసిం కశయా తపద్రయిం నవ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే షష్ఠప్రపాఠకే నవమోఽనువాకః।

అశ్మన్వ ఇమోదేన మాశుః శిశానః ప్రాచీం జీమూతస్య యదర్కన్దో మా నో మిత్రో వరుణో యే వాజినం నవ ॥ 5 ॥

అశ్మన్మనోయుజం ప్రాచీమను శర్మ యచ్ఛతు తేషామభిగూర్తిః షట్చత్వారిగ్ంశత్ ॥ 46 ॥

హరిః ఓమ్

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే షష్ఠః ప్రపాఠకః ॥ 3 ॥

వేదార్థదీపిక

అవతారికః అష్టమానువాకమునందు తత్పూర్వానువాకమునందువలె కొన్ని అశ్వస్తోమీయ మంత్రము లభిహితము లైనవి. ఈ నవమానువాకమునందు అవశిష్టములైన అశ్వస్తోత్ర మంత్రములు చెప్పఁబడుచున్నవి.

1. అర్థముః యే=ఏ పురుషులు, వాజినమ్=(ఈ)అశ్వమును, పక్వమ్=పాకము లభించినదానినిగా, పరిపశ్యన్తి=అంతటను వచ్చి ఆదరముతో చూచున్నారో. యే ఈమ్=ఏ ఇతరులు కూడ, సురభిః=ఈ అశ్వము సుగంధమైనది, నిర్హర=దీనినుండి అల్ప భాగమును వేఱు చేసి తెమ్ము, ఇతి=అని, ఆహుః=పలుకుచున్నారో, ఉతో=మఱియు, యే చ=ఏ ఇతరులును, అర్వతః=అశ్వ సంబంధమైన, మాంసభిక్షామ్=మాంసభిక్షను, ఉపాసతే=ప్రార్థించుచున్నారో, తేషామ్=వారియొక్క, అభిగూర్తిః=సంకల్పము, నః=మాయొక్క, ఇన్వతు=శ్రేయస్సుకొఱ కగుఁగాక.

తాత్పర్యముః ఈ అశ్వము బాగుగ పక్వస్థితిని పొందినదని కొందఱు వచ్చి ఆదరముతో చూచుచున్నారు. ఈ యశ్వము సుగంధ యుక్తము, దీనినుండి అల్పమైన కొంతభాగమును తెమ్ము అని మఱికొందఱు మాటలాడుకొను

చున్నారు. ఇంకను మఱికొండఱు ఈ యశ్వమునొక్క మాంసమును యాచించుచున్నారు. ఆ అందఱి సంకల్పము మాకు సంతోషమును కలుగఁజేయుఁగాక. ఈ నవమానువాకమునందలి అశ్వస్తోత్ర ప్రతిపాదక ఋక్కులలో ఇది ప్రథమ ఋక్కు.

2. అర్థము: మాంస్పచన్యాఃమాంసమును వండుటకు ఆధారమైన, ఊఖాయాఃఊఖయొక్క, యత్ నీక్షణమ్అత్యంతాదరముతో చూచుట యేది కలదో, యూష్ణఃరసముయొక్క, ఆసేచనానిఅంతటను సేచనమున కాధారములైన, యా(ని) పాత్రాణిఏ పాత్రములు కలవో, చరూణామ్మాంసాది హవిస్సులకు, అపిధానా(ని)అచ్ఛాదన పాత్రములు, ఊష్మణ్యా(ని)వేఁడిని కాపాడుటకైనవి ఏవి కలవో, అఙ్కాఃమాంసలేశముతో కూడియున్న, సూనాఃస్వధితి, వేతస శాఖమున్నగునవి ఏవి కలవో, (తాని సర్వాణి-అవి అన్నియు,) అశ్వం పరిభూషన్తిఅశ్వ కార్యమును చేయుచున్నవి.

తాత్పర్యము: అశ్వ మాంసమును ఊఖ యనెడి పాత్రమునందు వండుదురు. ఆ సమయమున ఆ మాంసము పక్వమైనదాఃలేదాఃఅని ఆదరముతో చూచుచుందురు. మాంసరసమును తడుపుటకు ఆధారములైన పాత్రములుండును. మాంసాది రూపములైన హవిస్సులను వేఁడి తగ్గకుండుటకై పాత్రములందుంచి పైని పాత్రములచే ఆచ్ఛాదించుచుందురు. మాంసమును అశ్వమునుండి తీయుటకై 'స్వధితి' అను కత్తిని ఉపయోగింతురు. మాంసమును వండునపుడు కలయపెట్టుటకై వేతస శాఖను(ప్రబ్బ చెట్టుయొక్క కొమ్మను)ఉపయోగింతురు. అప్పుడు ఆ స్వధితికి వేతస శాఖకును మాంస లేశము అంటుకొనియుండును. ఆ నిరీక్షణము, ఆ సేచన పాత్రములు మున్నగునవి అశ్వ కార్యమును చేయుచున్నవి. ఇది ద్వితీయ ఋక్కు.

3. అర్థము: నిక్రమణమ్అశ్వము పాదము నుంచిన స్థానము, నిషదనమ్అశ్వము నివసించు స్థానము, వివర్తనమ్అశ్వముయొక్క పరివర్తన స్థానము, అర్వతఃఅశ్వముయొక్క, పడ్బీశం చపాద బంధన స్థానమును, యత్ఏది, అస్తికలదో, చమఱియు, యత్ఏ ఉదకమును, పపౌత్రాగెనో, యచ్చ ఘాసిమ్ఏ తృణాదికమును, జఘాసభక్షించెనో, తత్ సర్వం (తత్ సర్వమ్)అది యంతయు, దేవేషు అపిదేవతలందే, అస్తుఅర్పిత మగుఁగాక.

తాత్పర్యము: అశ్వము పాదము నుంచిన స్థానము, నివాస స్థానము, పరివర్తన స్థానము మున్నగునవి యన్నియు దేవతలందే అర్పితము లగుఁగాక. పరివర్తనము-వెనుకకు తిరుగుట. ఇది తృతీయ ఋక్కు.

4. అర్థము: హే అశ్వ!ఓ అశ్వమా!, త్వానిన్ను, ధూమగన్ధిఃధూమ గంధమును (పొగవాసనను) కలుగఁజేయునట్టి, అగ్నిఃఅగ్ని, మా ధ్వనయిత్పాకశబ్దోపేతముగా చేయకుండుఁగాక. ప్రీణాజన్తిబాగుగ తప్తమైన, ఊఖాస్థాలి, మా అభివిక్తఅతిపాకముచేత అంతటను విశేషముగ దగ్ధము కాకుండుఁగాక. (త్వం తునీవైతే,) జఘ్రిఃఆఘ్రాణ యోగ్యము, (భవఅగుము.) ఇష్టమ్అత్యంతము ఇచ్ఛా విషయమైనదియు, కాన్తమ్రమణీయ పాకము కలదియు, అభిగూర్తమ్'దేవయోగ్య మగుఁగాక' అని యజమానులచే సంకల్పించఁబడినదియు, వషట్ కృతమ్వషట్కారముచే ఈయఁబడినదియునగు, అశ్వమ్అశ్వమును, దేవాసఃదేవతలు, ప్రతిగృభ్ణన్తుస్వీకరింతురు గాక.

తాత్పర్యము: ఓ అశ్వమా! నిన్ను ధూమగంధాపాదకమైన అగ్ని పాకశబ్దముతో కూడినదానినిగా చేయకుండుఁగాక. అనఁగా ఒక విధమైన కాష్ఠముల మంటతో అన్నము ఉడికినప్పుడు ఒక రకమైన పొగవాసన ఏర్పడును. పాకము దుష్టమైనప్పుడు ఒక రకమైన అపధ్వని వచ్చును. ఆ ఉభయమును కలుగకుండుఁగాక యని యర్థము. పక్వ మగుచున్న మాంసమున కాధారమైన స్థాలి అతిపాకముచే విశేషముగ దగ్ధము కాకుండుఁగాక. ఈ అశ్వము యొక్క మాంసము ఆఘ్రాణ యోగ్యమైన సుగంధము కలది అగుఁగాక. ఈ అశ్వము ఇచ్ఛా విషయమైన రమణీయ పాకము కలది. ఇది దేవయోగ్య మైనది కావలెనని యజమానులచే సంకల్పించఁబడినది. అట్టి ఈ అశ్వమును దేవతలు స్వీకరింతురు గాక. ఇది చతుర్థ ఋక్కు.

5. అర్థము: అశ్వాయ=హన్యనూనమైన అశ్వముకొఱకు, యత్ వాసః=క్రింది భాగమున ఏ వస్త్రమును, అధివాసం చ=పైని వస్త్రమును, ఉప స్తృణన్తి=పఱచుచున్నారో, అస్మై=ఈ అశ్వముకొఱకు, యా(ని)హిరణ్యాని=ఏ హిరణ్య మణ్యాదులు, (సంపాదితాని=సంపాదించఁబడినవో,) అర్వన్తమ్ (అర్వతః)=అశ్వముయొక్క, యత్ సందానమ్=బంధనమైన ఏ దామము కలదో, పడ్బీశం యత్=పాద బంధన స్థానమునందలి త్రాడు ఏది కలదో, (తాని సర్వాణి=అవి యన్నియు,) దేవేషు=దేవతలందు, ప్రియా(ణి)=ప్రియములై, ఆయామ యన్తి=అంతటను వ్యాపించుఁగాక.

తాత్పర్యము: అశ్వమును వధించునపుడు దాని క్రిందిభాగమునను, పైభాగమునను వస్త్రమును పఱచుదురు. ఆ సమయమున దాని కంఠమున ఒక బంధము(దామము)ను, కాళ్లకు ఒక త్రాటిని కట్టుదురు. అవి యన్నియు దేవతలకు ఇష్టములై అంతటను వ్యాపించుఁగాక. ఇది పంచమ ఋక్కు.

6. అర్థము: హే అశ్వ!=ఓ అశ్వమా!, సాదనే=గమనమునందు, మహసా=ఉత్సవముచేత(గర్వముచేత), శూకృతస్య='శూ' అను శబ్దముతో కూడిన, తే=నీకు, పార్ష్ణియా వా=స్వీయ పాద వృష్ఠభాగముచేఁ గాని, కశయా వా=హస్తమునందలి కొరడాతోఁ గాని, (ఉవరి అరూధః=నీ పై నధిష్ఠించిన పురుషుఁడు,) యత్ తుతోద=ఏ వ్యథను చేసెనో, తే=నీయొక్క, సర్వా తా=దాని నంతటిని, అధ్వరేషు=యాగములందు, హవిషః ఇవ=హవిస్సులను వలె, బ్రహ్మణా=మంత్రముచేత, సూదయామి=హోమము చేయుచున్నాను.

తాత్పర్యము: ప్రౌఢమైన అశ్వము గర్వముతో శీఘ్రముగ పరువెత్తునపుడు 'శూ' అని ధ్వని చేయును. ఇచట 'శూ' అనునది ధ్వన్యనుకరణము. ఆ అశ్వముపైని కూర్చునియుండిన పురుషుఁడు దానిని శీఘ్రముగ పరుగెత్తించుటకై తన పాదముచేఁగాని, చేతిలోని కొరడాతోఁగాని కొట్టును. దానివలన గుఱ్ఱమునకు బాధ కలుగును. యజ్ఞములందు హవిస్సంబంధులైన సమస్తములైన ఆజ్యాది విశేషములను స్రుక్కుచే హోమము చేయు విధముగ, ఓ అశ్వమా! పూర్వోక్తమైన నీ వ్యథాదికము నంతటిని మంత్రముచే హోమము చేయుచున్నాను. ఇది షష్ఠ ఋక్కు.

7. అర్థము: వాజినః=అన్నసాధన మైనదియు, దేవబన్ధోః=దేవతలకు ప్రియ మైనదియునగు, అశ్వస్య=అశ్వముయొక్క, చతుస్త్రింశత్=చతుస్త్రింశత్సంఖ్యాకములైన(ముప్పదినాలుగు), వడ్క్రిః=వక్రములైన ఉభయ పార్శ్వములందలి ఎముకలను, స్వధితిః=స్వధితి యను శస్త్రము, సమేతి=బాగుగ కలసికొనుఁగాక. హే శమితారః!=ఓ శమితలారా!, గాత్రా=హృదయాద్యంగములు, అచ్ఛిద్రా వయునా=చిద్ర రహితము లగునట్లుగా, కృణోత=చేయుఁడు. పరుష్పరుః=అనుఘుష్యా(ష్య)=తత్పర్వానుక్రమమున, విశ స్త=విశసనము చేయుఁడు.

తాత్పర్యము: అశ్వమునకు ఒక్కొక్క పార్శ్వమునందు పదునేడు చొప్పున ఉభయ పార్శ్వములందును ముప్పదినాలుగు ఎముక లుండును. ఇతర పశువుల పార్శ్వములందు ఇరువది యాఱు ఎముక లుండును. అశ్వము యజ్ఞము ద్వారా అన్నసాధన మగుచున్నది. దేవతలకు ప్రియమైనది. అటువంటి అశ్వముయొక్క ఉభయ పార్శ్వములందుఁ గల ముప్పదినాలుగు ఎముకలను స్వధితి యను ఆయుధ విశేషము బాగుగ కలసికొనుఁగాక. అనఁగా అస్థిలేశము కూడ హవిస్సులందు చేరకుండునట్లు వేఱుచేయుఁ గాక యని అర్థము. ఓ శమితలారా! అశ్వముయొక్క హృదయాద్యంగములను ఛిద్రము లేనివిధముగ చేయుఁడు. తత్పర్వానుక్రమమున 'అది ఇటువంటిది' అని బాగుగా తెలిసికొని విశసనము చేయుఁడు. విశసనము=వధించుట. ఇది సప్తమ ఋక్కు.

8. అర్థము: త్వష్టుఃదీప్తిమంతమైన, అశ్వస్యా(స్య)=అశ్వమునకు, ఋతుఃఋతూపలక్షిత కాలీనుఁడైన, విశస్తాహింసకుఁడు, ఏకఃఒకఁడు. తథాఆ విధముగ, యన్తారానియామకులు, ద్వా=ఇద్దఱు, భవతఃఉంటున్నారు. హే అశ్వఃఓ అశ్వమా!, తేనీయొక్క, గాత్రాణామ్శరీరములయొక్క, యా(ని)ఏ అంగములను, ఋతుథాఋతూపలక్షితమైన ఆ కాలమునందు, కృణోమిఛేదించుచున్నానో, తా తా (తాని తాన్)=ఆ యా అంగములను, పిణ్డానామ్మాంస పిండముల మధ్యమున, అగ్నౌఅగ్నియందు, ప్రజుహోమిప్రకర్షముగా హోమము చేయుచున్నాను. ఇచట ఋతు శబ్దము ఋపలక్షణచే కాలవాచకము.

తాత్పర్యము: అశ్వము దీప్తిమంతము. దానిని వధించునపుడు అది యిటునటు కదలకుండ ఉండుటకై దానిని ఇద్దఱు పట్టుకొందురు. వధించువాఁడు ఒకఁడు ఉండును. ఓ అశ్వమా! ఆ యా కాలమునందు ఛేదించిన నీ శరీరాంగములను మాంసపిండముల మధ్యమందు చేర్చి అగ్నియందు బాగుగా హోమము చేయుచున్నాను. ఇది అష్టమ ఋక్కు.

9. అర్థము: హే అశ్వఃఓ అశ్వమా!, అపియన్తమ్శరీరమును విడిచి దేవతలను గూర్చి వెళ్లుచున్న, త్వా=నిన్ను, ప్రియఃఆత్మాప్రీతిహేతువైన విగ్రహము, మా తపత్సంతాపమును కలుగఁజేయకుండుఁగాక. స్వధితిఃస్వధితి అను ఆయుధము, తేనీయొక్క, తనువఃఅవయవములను, మా ఆ తిష్ఠపత్ఉంచకుండుఁ గాక, అవిశస్తాఅవిశసన కౌశల రహితుఁడును, గృధ్నుఃకేవలము మాంస తృష్ణా యుక్తుఁడునైన విశసన కర్త, అతిహాయఅవిశసన రహిత ప్రకారము నతిక్రమించి, తేనీయొక్క, గాత్రాణిఅవయవములను, అసినా=కత్తిచే, మిథూఛిద్రములుగా, మా కఃచేయకుండుఁగాక.

తాత్పర్యము: ఓ అశ్వమా! శరీరమును విడిచి దేవతలను గూర్చి వెళ్లుచున్న నిన్ను ప్రీతి హేతువైన విగ్రహము తపింపఁజేయకుండుఁగాక. ఆవిధముగ స్వధితి అను ఆయుధము నీ అవయవములను మిగులకుండ ఛేదించుఁగాక. వధించుటయందు నైపుణ్యము లేనివాఁడుమ, కేవలము మాంసమునం దాసక్తియే కలవాఁడును అయిన విశసన కర్త విశసనమునందు నైపుణ్యము లేని విధము నతిక్రమించి (విడనాడి) నీ అంగములను కత్తిచే ఛిద్రములుగా చేయకుండుఁ గాక. ఇది నవమ ఋక్కు.

10. అర్థము: (హే అశ్వఃఓ అశ్వమా!, త్వమ్నీవు. లౌకిక దృష్ట్యాశాస్త్రమును తెలియని లౌకికుల దృష్టిచే,) ఏతత్ప్రత్యక్షముగానే, మ్రియసేశమితలచే చంపఁబడుచున్నావు. (శాస్త్రదృష్ట్యా తుశాస్త్ర దృష్టిచే అయినచో, త్వమ్నీవు,) న వా ఉఏతత్ మ్రియసేచంపఁబడుటయే లేదు (ఇది మరణమే కాదు). న రిష్యసిశమితలచే హింసింపఁబడుట లేదు. (కింతుమఱేమనఁగా,) సుగేభిఃపథిభిఃసుగమములైన మార్గములచే, దేవాన్ ఇత్దేవతలనే, ఏషిపొందుచున్నావు. తేనీకు, హరీహరి నామకములైన అశ్వములు, యుఞ్జారథమునందు కూర్చఁబడినవి. అభూతామ్కాఁగలవు. (భవిష్యదర్థమున భూతకాలిక ప్రయోగము ఛాందసము.) పృషతీచిత్రవర్ణము కల అశ్వస్త్రీలు, యుఞ్జా అభూతామ్రథమునందు కూర్చఁబడినవారు కాఁగలరు. (ఇదానీమ్ఇప్పుడు,) రాసభస్య ధురిగాడిదయొక్క భారమునందు, (వర్తమానస్య తేఉంటున్న నీకు,) వాజీ ఉపస్థాత్ప్రౌఢమైన ఒక అశ్వము ప్రాప్తించుఁగాక.

తాత్పర్యము: ఓ అశ్వమా! శాస్త్రము తెలియని లౌకికుల దృష్టిచే నీవు ప్రత్యక్షముగానే శమితలచే వధించఁబడుచున్నావు. కాని, శాస్త్ర దృష్టిచే అయినచో నీవు వధించఁబడుట లేదు. ఇది మరణమే కాదు. మఱేమనఁగా, నీవు

సుగమ మార్గములచే దేవతలనే పొందుచున్నావు. దేవ లోకమున ఇంద్రత్వమును పొందిన నీకు హరి నామకములైన అశ్వములు రథమునందు కూర్చఁబడఁగలవు. ఆ విధముగనే దేవత్వమును పొందిన నీకు చిత్రవర్ణము గల అశ్వ స్త్రీలు రథమునందు కూర్చఁబడఁగలరు. ఇప్పుడు గర్దభమువలె బరువుమ మోయునట్టి నిన్ను వహించుటకు ఒకానొక ప్రౌఢమైన అశ్వము నీకు లభించఁగలదు. ఇది దశమ ఋక్కు.

11. అర్థము: వాజీ-(ఈ)అశ్వము, నః-మాకు, సుగవ్యమ్-మంగళ కరమైన గో సమూహమును, స్వశ్వియమ్=కళ్యాణ కరమైన అశ్వ సమూహమును, పుంసః-పుంస్త్వ లక్షణ సంపన్నులైన, పుత్రాన్-పుత్రులను, ఉత-మఱియు, విశ్వాపుషమ్=విశ్వమును పోషించుటకు సమర్థమైన, రయిమ్-ధనమును, కృణోతు=చేయుఁగాక. అదితిః-(ఈ) భూమి, నః-మాకు, అనాగాస్త్వమ్-అపరాధ రాహిత్యమును, కృణోతు-చేయుఁగాక. హవిష్మాన్-హవీరూపమున నిష్పన్నమైన, అశ్వః-ఈ అశ్వము, నః-మాకు, క్షత్త్రిమ్-బలమును, వనతామ్-సంపాదించుఁ గాక.

తాత్పర్యము: ఈ అశ్వము మాకు మంగళ కరమైన గో సమూహమును, కళ్యాణ కరమైన అశ్వ సమూహమును పుంస్త్వ లక్షణములతో కూడిన పుత్రులను, విశ్వమును పోషించుటకు సమర్థమైన ధనమును కలుగఁజేయుఁగాక. ఈ భూమి మమ్ము అపరాధ రహితులనుగాఁ జేయుఁగాక. హవిస్సుగా రూపొందిన ఈ అశ్వము మాకు బలమును సంపాదించుఁగాక. ఇది ఏకాదశ ఋక్కు.

నవమానువాకము సమాప్తము.

చతుర్థాష్టకమునందు షష్ఠ ప్రపాఠకము పరిసమాప్తము.

అథ చతుర్థకాణ్డే సప్తమః ప్రపాఠకః।

తత్ర ప్రథమోఽనువాకః।

హరిః ఓమ్

మూలము: 1అగ్నావిష్ణూ సజోషసేమా వర్ధన్తు వాం గిరః। ద్యుమ్నైర్వాజేభిరా గతమ్। 2వాజశ్చ మే ప్రసవశ్చ మే ప్రయతిశ్చ మే ప్రసితిశ్చ మే ధీతిశ్చ మే క్రతుశ్చ మే స్వరశ్చ మే శ్లోకశ్చ మే శ్రావశ్చ మే శ్రుతిశ్చ మే జ్యోతిశ్చ మే సువశ్చ మే ప్రాణశ్చ మే ఽపానః (ం)చ మే వ్యానశ్చ మే ఽసుశ్చ మే చిత్తం చ మ ఆధీతం చ మే వాక్చ మే మనశ్చ మే చక్షుశ్చ మే శ్రోత్రం చ మే దక్షశ్చ మే బలం చ మ ఓజశ్చ మే నహశ్చ మ ఆయుశ్చ మే జరా చ మ ఆత్మా చ మే తనూశ్చ మే శర్మ చ మే వర్మ చ మేఽఙ్గాని చ మేఽస్థాని చ మే పరూగ్ంషి చ మే శరీరాణి చ మే ॥ అ ॥ (అపాన స్తనూశ్చ మేఽష్టాదశ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే సప్తమప్రపాఠకే ప్రథమోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారికః: షష్ఠప్రపాఠకమునందు పరిషేచనాది సంస్కారము లభిహితము లైనవి. శేషించిన పశోర్ధారదులు ఈ సప్తమ ప్రపాఠకమునందు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: హే అగ్నావిష్ణూ!-ఓ అగ్ని విష్ణు దేవతలారా!, (యువామ్-మీరు,) సజోషసా-సమాన ప్రీతి కలవారు, (భవేతమ్-కండు.) వామ్-మీయొక్క, ఇమాః గిరః-ఈ వాక్కులు, వర్ధన్తు-వృద్ధి నొందుఁగాక. (యువామపి-మీరు కూడ,) ద్యుమ్నైః-ధనములతోను, వాజేభిః-అన్నములతోను, (ఇహ-ఇచ్చటకు,) ఆగతమ్-రండు.

తాత్పర్యము: ఓ అగ్ని విష్ణు దేవతలారా! మీరు ఉభయులు ప్రీతియుక్తులు కండు. మీయొక్క ఈ స్తుతిరూప వాక్కులు వృద్ధి నొందుఁగాక. మీరు కూడ ధనములతోను, అన్నములతోను కూడినవారై ఇచ్చటకు రండు. యజమానుఁడు బొదుంబరి స్రుచములోనికి నాలుగుమారులు ఆజ్యమును తీసికొని పూరించి మంత్రము సమాప్త మగునంతవఱకు హోమము చేయవలెను. ఇచట పదునొకండు అనువాకములతో మంత్రము సమాప్త మగును.

2. అర్థము: వాజః=అన్నము, మే=నాకు, కల్పతామ్=సంపన్న మగుఁగాక ప్రసవః=అన్నముయొక్క అనుజ్ఞానము. (దశమానువాకమునందలి 'కల్పతామ్' అను క్రియాపదము ఈ విధముగ దశమానువాక పర్యంతము ప్రతి వాక్యమునందు అన్వయించును. చకారము వక్ష్యమాణ ద్రవ్యాపేక్షచే సముచ్చయార్థకము.) ప్రయతిః=శుద్ధి. ప్రసితిః=బంధనము (అన్నవిషయకమైన ఔత్సుక్యము). ధీతిః=అన్నధారణము. క్రతుః=అన్నహేతువైన యజ్ఞము. స్వరః=మంత్రగతమైన ఉదాత్తాది స్వరము. శ్లోకః=స్తుతి. శ్రావః=వినిపింపఁజేయుటకు తగిన సామర్థ్యము. శ్రుతిః=శ్రవణసామర్థ్యము. జ్యోతిః=ప్రకాశము. సువః=స్వర్గము. ప్రాణః, అపానః, వ్యానః, ప్రాణాపానవ్యానాః=వాయువృత్తి విశేషములు. అసుః=ప్రాణాది వృత్తులు కల వాయువు. చిత్తమ్=మనోజన్య జ్ఞానము. ఆధీతమ్=మనోజన్య జ్ఞానముచే సర్వదా విషయీకృతమైన ద్రవ్యము. వాక్. చక్షుః. శ్రోత్రమ్. (వాగాది శబ్దములు ప్రసిద్ధార్థకములు.) దక్షః=జ్ఞానేంద్రియ గతమైన కౌశలము. బలమ్=కర్మేంద్రియ గతమైన సామర్థ్యము. ఓజః=బలహేతువైన అష్టమ ధాతువిశేషము. సహః=వైరిని తిరస్కరించుట. ఆయుః=ఆయువు. జరా=శరీరము ముడుతలు పడుట. (శిరోజములు తెల్లఁబడుటవఱకుఁ గల ముసలితనము). ఆత్మా=శాస్త్రప్రసిద్ధ పరమాత్మ. తనూః=శోభన సంనివేశము కల శరీరము. శర్మ=సుఖము. వర్మ=శరీర రక్షకమైన కవచాదికము. అఙ్గాని=సంపూర్ణావయవములు. అస్థాని=ఆ యా స్థానములందలి అస్థులు. పరూంషి=అంగుళ్యాది పర్వములు. శరీరాణి=పూర్వము అనుక్తములైన శరీరావయవములు, మే, కల్పన్తామ్ అని ప్రతి వాక్యమునందు సమన్వయించుకొనవలెను.

తాత్పర్యము: ఓ అగ్ని విష్ణు దేవతలారా! యజమానుఁడనైన నాకు అన్నము మొదలగు పదార్థములను సమకూర్చుఁడు. ప్రతి పదము అర్థమునందే వివరించఁబడినది. ఇది ఏకాదశాత్మకమైన మంత్రము. యజ్ఞమునందు ఈ యేకాదశాత్మకమైన మంత్రమును ఒక్క మంత్రముగానే ఉచ్చరించుచు మంత్రపఠనము సంపూర్ణ మగువఱకు ఆజ్యము నగ్న్యందు హోమము చేయవలెను. యజ్ఞభిన్నమైన ఇతర కర్మలందు పృథఙ్మంత్రముగా (ఒక్కొక్క అనువాకమును ఒక్కొక్క మంత్రముగా) అనుష్ఠించవలెను.

ప్రథమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే సప్తమప్రపాఠకే ద్వితీయోఽనువాకః।

మూలము: జ్యైష్ఠ్యం చ మ ఆధిపత్యం చ మే మన్యుశ్చ మే భామశ్చ మేఽమశ్చ మేఽమ్భశ్చ మే జేమా చ మే మహిమా చ మే వరిమా చ మే ప్రథిమా చ మే వర్ష్మా చ మే ద్రాఘుయా చ మే వృద్ధం చ మే వృద్ధిశ్చ మే సత్యం చ మే శ్రద్ధా చ మే జగచ్చ (ఁ)మే ధనం చ మే వశశ్చ మే త్విషిశ్చ మే క్రీడా చ మే మోదశ్చ మే జాతం చ మే జనిష్యమాణం చ మే సూక్తం చ మే సుకృతం చ మే విత్తం చ మే వేద్యం చ మే భూతం చ మే భవిష్యచ్చ మే సుగం చ మే సువథం చ మ ఋద్ధం చ మ ఋద్ధిశ్చ మే క్లృప్తం చ మే క్లృప్తిశ్చ మే మతిశ్చ మే సుమతిశ్చ మే ॥ ౨ ॥ (జగచ్చర్ద్ధిశ్చతుర్దశ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే సప్తమప్రపాఠకే ద్వితీయోఽనువాకః।

వేదార్థదీపిక

1. అర్థము: హే అగ్నావిష్ణూ!-ఓ అగ్ని విష్ణు దేవతలారా!, జ్యైష్ఠ్యమ్-మిక్కిలి ప్రాశస్త్యము, మే=నాకు, కల్పతామ్-సంపన్న మగుఁగాక. ఆధిపత్యమ్-స్వామిత్వము. మన్యుః=మానసమైన క్రోధము. భామః-అసహనాదికము వలన కలుగునట్టి బాహ్యమైన క్రోధము. అమః-అప్రమేయత్వము ('ఇంత పరిమాణము కలది' అని శత్రువులు నిర్ణయించుటకు శక్యము కానిది). అమ్భః-సైన్య మాధుర్యములతో కూడిన ఉదకము. జేమా-జయ సామర్థ్యము. మహిమా-మహత్వము (జయ సంపాదిత ధనాది సంపత్తి). వరిమా-వరణీయత్వము (పూజ్యత్వము). ప్రథిమా-గృహక్షేత్రాది విస్తారము.వర్ష్మా-పుత్ర పౌత్రాది శరీరములు. ద్రాఘుయా-పుత్ర పౌత్రాది విషయమైన దీర్ఘత్వము (అవిచ్ఛిన్న సంతతి). వృద్ధమ్-గొప్ప అన్నము, ధనము. వృద్ధిః-విద్యాది గుణములచే ఉత్కర్షము. సత్యమ్-యథార్థ భాషణము. శ్రద్ధా-వరలోకము కలదనెడి బుద్ధి. జగత్-స్థావర జంగమాత్మకమైన జగత్తు. మే, కల్పతామ్ అని ప్రతివాక్యమునందు సమన్వయించుకొనవలెను.

ధనమ్-సువర్ణాది ధనము. వశః-సర్వ స్వాధీనత్వము. త్విషిః-శరీరకాంతి. క్రీడా=అక్ష ద్యూతాది క్రీడ. మోదః-ఆ అక్షద్యూతాది క్రీడవలన కలిగిన హర్షము. జాతమ్-పూర్వసిద్ధమైన అపత్యము (సంతానము). జనిష్యమాణమ్-కలుగఁబోవు సంతానము.సూక్తమ్-ఋక్సమూహము. సుకృతమ్=ఆ సూక్తమువలన కలిగిన

అపూర్వము (పుణ్యము). విత్తమ్=పూర్వము లబ్ధమైన ద్రవ్యము. వేద్యమ్=ఇంక ముందు పొందఁదగిన ద్రవ్యజాతము. భూతమ్=పూర్వసిద్ధమైన క్షేత్రాదికము. భవిష్యత్=కలుగఁబోవు క్షేత్రాదికము. సుగమ్=బాగుగా వెళ్లఁదగిన (పొందఁదగిన) బంధుజన యుక్త గ్రామాంతరాదికము. సుపథమ్=చోరాది రహిత మార్గము.ఋద్ధమ్=వృద్ధి చేయఁబడిన ధనాదికము. లేదా, అనుష్ఠిత కర్మ ఫలము. ఋద్ధిః=అనుష్ఠించఁబడఁబోవు సత్ర(యాగ) ఫలము. క్లృప్తమ్=సమర్థమైన (స్వ కార్యక్షమమైన) ద్రవ్యము. క్లృప్తిః=స్వకీయ సామర్థ్యము.మతిః=పదార్థమాత్ర నిశ్చయము.సుమతిః=దుర్ఘట రాజకార్యాది నిశ్చయము.

తాత్పర్యము: ఓ అగ్ని విష్ణు దేవతలారా! నాకు జ్యైష్ఠ్యాదికము సంపన్న మగుఁగాక. పదము లన్నియు అర్థమునందే వివరించఁబడినవి. వినియోగము పూర్వోక్తము. మే, కల్పతామ్ అని ప్రతివాక్యమునందు సమన్వయించుకొనవలెను.

ద్వితీయానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే సప్తమ ప్రపాఠకే తృతీయోఽనువాకః।

మూలము: [1]శం చ మే మయశ్చ మే ప్రియం చ మేఽనుకామశ్చ మే కామశ్చ మే సౌమనసశ్చ మే భద్రం చ మే శ్రేయశ్చ మే వస్యశ్చ మే యశశ్చ మే భగశ్చ మే ద్రవిణం చ మే యన్తా చ మే ధర్తా చ మే క్షేమశ్చ మే ధృతిశ్చ మే విశ్వం చ (౧)మే మహశ్చ మే సంవిచ్చ మే జ్ఞాత్రం చ మే సూశ్చ మే ప్రసూశ్చ మే సిరం చ మే లయశ్చ మ ఋతం చ మేఽమృతం చ మే ఽయక్ష్మం చ మేఽనామయశ్చ మే జీవాతుశ్చ మే దీర్ఘాయుత్వం చ మేఽనమిత్రం చ మేఽభయం చ మే సుగం చ మే శయనం చ మే సూషా చ మే సుదినం చ మే ॥ ౩ ॥ (విశ్వం చ శయనమష్టౌ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే సప్తమప్రపాఠకే తృతీయోఽనువాకః।

వేదార్థదీపిక

1. అర్థము: హే అగ్నివిష్ణూ!-ఓ అగ్ని విష్ణు దేవతలారా!, శమ్-ఐహిక సుఖము, మే-నాకు, కల్పతామ్-సంపన్న మగుఁగాక. మయః-ఆముష్మిక సుఖము. ప్రియమ్-ప్రీతి కారణమైన వస్తువు. అనుకామమ్-అనుకూల్యము నకై కోరఁబడు పదార్థము. (ఈ ఉభయము తారతమ్యముతో కూడిన ఐహికమే.) కామమ్-ఆముష్మికమైన స్వర్గాదికము. సౌమనసమ్-మనస్సునకు స్వస్థతను కలుగఁజేయు బంధువర్గము. భద్రమ్-ఇహలోకమున రమణీయమైనది. శ్రేయమ్-పరలోక హితము. వస్యమ్-నివాస హేతువైన గృహాదికము. యశమ్-కీర్తి. భగమ్-సౌభాగ్యము. ద్రవిణమ్-ధనము. యన్తా-నియామకమైన ఆచార్యాదికము. ధర్తా-పోషకమైన పిత్రాదికము. క్షేమమ్-విద్యమాన ధనమును రక్షించుకొను శక్తి. ధృతిమ్-ధైర్యము (ఆపదయందు కూడ నిశ్చలత్వము). విశ్వమ్-సర్వజనానుకూల్యము, మే, కల్పతామ్ అని ప్రతివాక్యముసందు సమన్వయించు కొనవలెను.

మహమ్-పూజ. సంవిత్-వేదశాస్త్రాది విజ్ఞానము. జ్ఞాత్రమ్-జ్ఞాపయితృత్వ సామర్థ్యము (జ్ఞాపకము చేయు సామర్థ్యము). సూమ్-పుత్రాది ప్రేరణ సామర్థ్యము. సిరమ్-లాంగలాది (నాఁగలి మొదలగు) కృషి సాధన సంపత్తి. లయమ్-తత్ప్రతిబంధ నివృత్తి (ఆ కృషి సాధన సంపత్తియొక్క ప్రతిబంధము తొలఁగిపోవుట).

ఋతమ్=యజ్ఞాది కర్మ. అమృతమ్=ఆ యజ్ఞఫలము. అయక్ష్మమ్=రాజయక్ష్మాది ప్రబల వ్యాధి రాహిత్యము. అనామయత్=జ్వరాద్యల్ప వ్యాధి రాహిత్యము. జీవాతుఃజీవనకారణమును, వ్యాధివరిహారార్థమునైన ఔషధము. దీర్ఘాయుత్వమ్=అపమృత్యు రాహిత్యము. అనమిత్రమ్=వైరి రాహిత్యము. అభయమ్=భయ రాహిత్యము. సుగమ్=శోభన గమనము (అందఱు అంగీకరించిన ఆచరణము). శయనమ్=శయ్యోపధానాది (పడుక తలగడ మొదలగు) సంపత్తి. సూషా=స్నాన సంధ్యావందనాది యుక్తమైన శోభన ప్రాతఃకాలము. సుదినమ్=యజ్ఞ దానాధ్యయనాది యుక్తమైన సమస్త కాలము. మే, కల్పతామ్ అని ప్రతివాక్యమునందు సమన్వయించుకొనవలెను.

తాత్పర్యము: ఓ అగ్ని విష్ణు దేవతలారా! ఐహికాముష్మిక సుఖాదులు నాకు సంభవించునట్లుగా మీరు అనుగ్రహించుఁడు. శేషము సులభము. వినియోగము పూర్వోక్తము.

తృతీయానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే సప్తమ ప్రపాఠకే చతుర్థోఽనువాకః।

మూలము: ¹ఊర్క్చ మే సూనృతా చ మే వయశ్చ మే రసశ్చ మే ఘృతం చ మే మధు చ మే సగ్ధిశ్చ మే సపీతిశ్చ మే కృషిశ్చ మే వృష్టిశ్చ మే జైత్రం చ మ ఔద్భిద్యం చ మే రయిశ్చ మే రాయశ్చ మే పుష్టం చ మే పుష్టిశ్చ మే విభు చ (౧)మే ప్రభు చ మే బహు చ మే భూయశ్చ మే పూర్ణం చ మే పూర్ణతరం చ మే అక్షితిశ్చ మే కూయవాశ్చ మేఽన్నం చ మే అక్షుచ్చ మే వ్రీహయశ్చ మే యవాశ్చ మే మాషాశ్చ మే తిలాశ్చ మే ముద్గాశ్చ మే ఖల్వాశ్చ మే గోధూమాశ్చ మే మసురాశ్చ మే ప్రియంగవశ్చ మేఽణవశ్చ మే శ్యామాకాశ్చ మే నీవారాశ్చ మే ॥ ౧ ॥ (విభు చ మసురాశ్చతుర్దశ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే సప్తమ ప్రపాఠకే చతుర్థోఽనువాకః।

వేదార్థదీపిక

1. అర్థము: హే అగ్నావిష్ణూ!=ఓ అగ్ని విష్ణు దేవతలారా!, ఊర్క్=అన్న సామాన్యము, మే=నాకు, కల్పతామ్=సంపన్న మగుఁగాక. మే, కల్పతామ్ అని ప్రతి వాక్యమునందు సమన్వయించు కొనవలెను. సూనృతా=ప్రియోక్తి. వయః=క్షీరము. రసః=క్షీరమునందలి సారము. ఘృతమ్=నేయి. మధు=తేనె. సగ్ధిః=బంధువులతో కూడ భోజనము. సపీతిః=బంధువులతోడి త్రాగుట. కృషిః=సేద్యము. వృష్టిః=వర్షము. (కృషి వృష్టులు అన్న హేతువులుగా ప్రసిద్ధములు.) జైత్రమ్=జయశీలము (నుక్షేత్రము). ఔద్భిద్యమ్=తరు గుల్మాదుల (చెట్లు పొదల) ఉత్పత్తి. రయిః=బంగారము. రాయః=మణి ముక్తాదులు. పుష్టమ్=అతినమృద్ధమైన సువర్ణము. పుష్టిః=శరీరముయొక్క బలుపు. విభు, ప్రభు, బహు, భూయః, పూర్ణమ్- పూర్ణతరమ్, అక్షితిః=ధాన్యములయొక్క ఉత్తరోత్తరాభివృద్ధులు. (ఇచట విభ్వాది శబ్దములు ఆ యా ధాన్యములయొక్క ఉత్తరోత్త

వృద్ధిని చెప్పునవి.) కూయవాఃప్రవృద్ధములైన ధాన్యములే గాక, కుత్సిత (అల్ప) ధాన్యములు కూడ. అన్నమ్అన్నము. అక్షుత్అన్నసాధ్యమైన క్షుత్పరిహారము(ఆఁకలి తీఱుట). వ్రీహయఃవడ్లు. యవాఃయవ లనెడి ధాన్యవిశేషములు. మాషాఃమినుములు. తిలాఃనువ్వులు. ముద్గాఃపెసలు. ఖల్వాఃలావు గింజలు కల పెసలు. గోధూమాఃగోధుమలు. మసురాఃపెసల వంటి పప్పుధాన్యములు. ప్రియంగవఃకొఱ్ఱలు. అణవఃసన్నని (వరి) ధాన్యములు. శ్యామాకాఃగ్రామ్యములైన ధాన్యవిశేషములు (తృణధాన్యములు). నీవారాఃనివ్వరి ధాన్యములు (తనంతనే పండెడి వరి. ఆరణ్యకములు).

తాత్పర్యముఃఓ అగ్ని విష్ణు దేవతలారా! ఊర్గాదులు మాకు సంవన్నము లగునట్లు అనుగ్రహించుఁడు. వినియోగము ప్రథమానువాకమున చెప్పఁబడినది.

చతుర్థానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే సప్తమ ప్రపాఠకే వఞ్చమోఽనువాకః।

మూలము: [1]అశ్మా చ మే మృత్తికా చ మే గిరయశ్చ మే పర్వతాశ్చ మే సికతాశ్చ మే వనస్పతయశ్చ మే హిరణ్యం చ మేఽయశ్చ మే సీసం చ మే త్రపుశ్చ మే శ్యామం చ మే లోహం చ మేఽగ్నిశ్చ మ ఆపశ్చ మే వీరుధశ్చ మ ఓషధయశ్చ మే కృష్టపచ్యం చ (౧)మేఽకృష్ట పచ్యం చ మే గ్రామ్యాశ్చ మే పశవ ఆరణ్యాశ్చ యజ్ఞేన కల్పన్తాం విత్తం చ మే విత్తిశ్చ మే భూతం చ మే భూతిశ్చ మే వసు చ మే వసతిశ్చ మే కర్మ చ మే శక్తిశ్చ మేఽర్థశ్చ మ ఏమశ్చ మ ఇతిశ్చ మే గతిశ్చ మే ॥ ౩॥

(కృష్టపచ్యం చాష్టాచత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే సప్తమ ప్రపాఠకే వఞ్చమోఽనువాకః।

వేదార్థదీపిక

1. అర్థము: హే అగ్నావిష్ణూ!-ఓ అగ్ని విష్ణు దేవతలారా!, అశ్మా-ఱాయి, మే-నాకు, కల్పతామ్-సంపన్న మగుఁగాక. మే, కల్పతామ్ అని ప్రతివాక్యమునందు సమన్వయింపు కొనవలెను. మృత్తికా-మన్ను. గిరయః పర్వతాః-కొండలు. సికతాః-ఇసుక(నేలలు). వనస్పతయః=పుష్పములు లేక, ఫలములు కలిగియుండు వనస మొదలగు చెట్లు. హిరణ్యమ్-బంగారము. అయః-ఇనుము. సీసమ్-సత్తు. త్రపుః-తగరము. శ్యామమ్-నల్లనైన ఇనుము(కాలాయసము). లోహమ్-కంచు, రాగి మొదలగు (కాంస్య తామ్రాది) లోహము. అగ్నిః-అగ్ని. ఆపః-ఉదకములు. వీరుధః-ఒకటితో నొకటి పెనవేసికొన్న ద్రాక్షతీఁగ లోనగు వాని పొదలు. ఓషధయః-ఫలించినతోడనే నశించెడి అరటి మొదలగు చెట్లు. (లేదా – మందుచెట్లు.) కృష్ట పచ్యమ్-ఒకమారు దున్నఁబడిన భూమియందు పండునట్టి ధాన్యవిశేషము.

అకృష్టవచ్యమ్=దున్నఁబడని భూమియందు వండునట్టి ధాన్యవిశేషము. గ్రామ్యాః పశవః=గ్రామ్యము లైన పశువులు. మే=నాకు, యజ్ఞేన=నిమిత్తమైన యజ్ఞముచేత, కల్పన్తామ్=సమర్థము అగుఁగాక. ఆరణ్యాఃఅరణ్యమునందు సంచరించునట్టి పశువులు. మే, యజ్ఞేన, కల్పన్తామ్. విత్తమ్=పూర్వము లబ్ధ మైనది. విత్తిః=భావిలాభము. భూతమ్=ఐశ్వర్యముతో కూడిన పుత్రాదికము. భూతిఃస్వకీయమైన ఐశ్వ ర్యాదికము. వసు=నివాస సాధనమైన గవాదికము. వసతిఃనివాసాధారమైన గృహాదికము. కర్మ=అగ్ని హోత్రాది కర్మ. శక్తిఃతత్కర్మానుష్ఠాన సామర్థ్యము. అర్థఃప్రయోజన విశేషము. ఏమఃప్రాప్తవ్యమైన సుఖము. ఇతిఃఅయనము) ఇష్టప్రాప్త్యుపాయము. గతిఃఇష్టప్రాప్తి.

తాత్పర్యము: ఓ అగ్ని విష్ణు దేవతలారా! అశ్మాదులు నాకు సంపన్నము అగుఁగాక. గిరి పర్వత శబ్దములు సమానార్థక ములే అయినను తత్సమృద్ధిని సూచించుటకై ఆ రెండు శబ్దములు ప్రయోగించఁబడినవి. వినియోగము ప్రథమానువాకమున చెప్పఁబడినది.

పంచమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే సప్తమ ప్రపాఠకే షష్ఠోఽనువాకః।

మూలము: అగ్నిశ్చ మ ఇన్ద్రశ్చ మే సోమశ్చ మ ఇన్ద్రశ్చ మే సవితా చ మ ఇన్ద్రశ్చ మే సరస్వతీ చ మ ఇన్ద్రశ్చ మే పూషా చ మ ఇన్ద్రశ్చ మే బృహస్పతిశ్చ మ ఇన్ద్రశ్చ మే మిత్రశ్చ మ ఇన్ద్రశ్చ మే వరుణశ్చ మ ఇన్ద్రశ్చ మే త్వష్టా చ (ఁ)మ ఇన్ద్రశ్చ మే ధాతా చ మ ఇన్ద్రశ్చ మే విష్ణుశ్చ మ ఇన్ద్రశ్చ మే ఽశ్వినౌ చ మ ఇన్ద్రశ్చ మే మరుతశ్చ మ ఇన్ద్రశ్చ మే విశ్వే చ మే దేవా ఇన్ద్రశ్చ మే పృథివీ చ మ ఇన్ద్రశ్చ మేఽన్తరిక్షం చ మ ఇన్ద్రశ్చ మే ద్యౌశ్చ మ ఇన్ద్రశ్చ మే దిశశ్చ మ ఇన్ద్రశ్చ మే మూర్ధా చ మ ఇన్ద్రశ్చ మే ప్రజాపతిశ్చ మ ఇన్ద్రశ్చ మే ॥ ఎ ॥

(త్వష్టా చ ద్యౌశ్చ మ ఏకవిగ్ంశతిశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే సప్తమప్రపాఠకే షష్ఠోఽనువాకః।

వేదార్థదీపిక

1. అర్థము: అగ్నిః-అగ్ని దేవుఁడు, మే-నాకు, కల్పతామ్-సంపన్నుఁడగుఁగాక (అనుగ్రహించుఁగాక). మే, కల్పతామ్ అని ప్రతివాక్యమందు సమన్వయించుకొనవలెను. ఇన్ద్రః-ఇంద్రుఁడు. సోమః-చంద్రుఁడు. సవితా-సూర్యుఁడు. సరస్వతీ=సరస్వతి. పూషా-పూష దేవుఁడు. (ద్వాదశాదిత్యులలో ఒకఁడు). బృహస్పతిః-బృహస్పతి. మిత్రః-మిత్ర దేవుఁడు. (ద్వాదశాదిత్యులలో నొకఁడు). వరుణః-వరుణ దేవుఁడు. త్వష్టా-త్వష్ట దేవుఁడు.

ధాతా=బ్రహ్మ (సృష్టికర్త). విష్ణుః=విష్ణు దేవుఁడు. అశ్వినౌ=అశ్వినీ దేవతలు. మరుతః=మరుత్ (వాయు) దేవతలు. విశ్వే దేవాః=విశ్వేదేవతలు. పృథివీ=భూమి (దేవి). అన్తరిక్షమ్=అంతరిక్షము. ద్యౌః=దివి. దిశః=ప్రాచ్యాది చతుర్దిక్కులు. మూర్ధా=ఊర్ధ్వదిక్కు. ప్రజాపతిః=ప్రజాపతి.

తాత్పర్యము: అగ్నీంద్రాది దేవతలు నాకు అనుకూలు రగుదురు గాక. హోమము చేయఁబడు హవిస్సు విషయమున ఇంద్రుఁడు సర్వదేవతలతోను సమాన భాగము కలవాఁడు కనుక ఇచట ప్రతి ఒక దేవతతో కూడ పఠించఁ బడెను. ప్రాచ్యాది దిక్కులు ఐదిందిలో ఊర్ధ్వ దిక్కు ముఖ్య మనెడి అభిప్రాయముచే 'మూర్ధా' అని ప్రత్యేక ముగ నిర్దిష్ట మైనది. వినియోగము ప్రథమానువాకమున చెప్పఁబడినది.

షష్ఠానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే సప్తమప్రపాఠకే సప్తమోఽనువాకః

మూలము: [1]అగ్ంశుశ్చ మే రశ్మిశ్చ మేఽదాభ్యశ్చ మేఽధిపతిశ్చ మ ఉపాగ్ంశుశ్చ మేఽన్తర్యామశ్చ మ ఐన్ద్రవాయవశ్చ మే మైత్రావరుణశ్చ మ ఆశ్వినశ్చ మే ప్రతిప్రస్థానశ్చ మే శుక్రశ్చ మే మన్థీ చ మ ఆగ్రయణశ్చ మే వైశ్వదేవశ్చ మే ధ్రువశ్చ మే వైశ్వానరశ్చ మ ఋతుగ్రహాశ్చ (౧)మేఽతిగ్రాహ్యాశ్చ మ ఐన్ద్రాగ్నశ్చ మే వైశ్వదేవశ్చ మే మరుత్వతీయాశ్చ మే మాహేన్ద్రశ్చ మ ఆదిత్యశ్చ మే సావిత్రశ్చ మే సారస్వతశ్చ మే పౌష్ణశ్చ మే పాత్నీవతశ్చ మే హారియోజనశ్చ మే ॥౨॥ (ఋతుగ్రహాశ్చ చతుస్త్రిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే సప్తమప్రపాఠకే సప్తమోఽనువాకః।

వేదార్థదీపిక

1. అర్థము: అంశుః=అంశుగ్రహము, మే=నాకు, కల్పతామ్=సంపన్న మగుఁగాక. మే, కల్పతామ్ అని ప్రతివాక్యము నందు సమన్వయించు కొనవలెను. రశ్మిః=రశ్మిగ్రహము. అదాభ్యః=అదాభ్య గ్రహము. అధిపతిః=అధిపతి గ్రహము. ఉపాంశుః=ఉపాంశుగ్రహము. అన్తర్యామః=అంతర్యామ గ్రహము. ఐన్ద్రవాయవః=ఇంద్ర వాయువులు దేవతలుగాఁ గల ఐంద్రవాయవ గ్రహము. మైత్రావరుణః=మిత్ర దేవుఁడు, వరుణ దేవుఁడు దేవతలుగాఁ గల మైత్రావరుణ గ్రహము. ఆశ్వినః=అశ్వినీదేవతలు దేవతలుగాఁగల ఆశ్విన గ్రహము. ప్రతిప్రస్థానః=ప్రతినిర్గాహ్య గ్రహము. శుక్రః=శుక్ర గ్రహము. మన్థీ=మంథి గ్రహము. ఆగ్రయణః=ఆగ్రయణ గ్రహము. వైశ్వదేవః=ప్రాతస్సవన గత వైశ్వదేవ గ్రహము (విశ్వేదేవతలు దేవతలుగాఁగల గ్రహము). ధ్రువః=ధ్రువ గ్రహము. వైశ్వానరః=వైశ్వానరాగ్ని దేవతగాఁ గల వైశ్వానర గ్రహము. ఋతుగ్రహాః=ఋతుదేవతలు దేవతలుగాఁగల ఋతుగ్రహములు.

అతిగ్రాహ్యాః=అతిగ్రాహ్య గ్రహములు. ఐన్ద్రాగ్నః=ఇంద్రుఁడు, అగ్నియు దేవతలుగాఁ గల ఐంద్రాగ్ని గ్రహము. వైశ్వదేవః=తృతీయ సవన గత వైశ్వదేవ గ్రహము. మరుత్వతీయాః=మరుత్వతీయ గ్రహములు.

మాహేన్ద్రః=మహేంద్ర దేవతాకమైన మహేంద్ర గ్రహము. ఆదిత్యః=ఆదిత్య గ్రహము. సావిత్రః=సవితృ దేవతాకమైన సావిత్ర గ్రహము. సారస్వతః=సరస్వద్దేవతాకమైన సారస్వత గ్రహము. పౌష్ణః=పూష దేవ దేవతాకమైన పౌష్ణ గ్రహము. పాత్నీవతః=పాత్నీవత గ్రహము. హారియోజనః=హారియోజన గ్రహము.

తాత్పర్యము: అంశ్వాది గ్రహములు నాకు సంపన్నము అగుఁగాక. ఇవి సోమరసముచే నింపఁబడినవి కనుక సోమగ్రహములుగా సోమప్రకరణమునందు ప్రసిద్ధము లైనవి. ఈ అంశ్వాది సోమగ్రహములు ప్రథమకాండమునందలి నాల్గవ ప్రపాఠకమునందు వివరించఁబడినవి. సోమప్రకరణమున రశ్మిగ్రహము లేకున్నను, అదాభ్య గ్రహమును గ్రహించు దశమ వేఱుచేసి రశ్మిశబ్దముచే నిర్దేశించఁబడినది. అదాభ్య గ్రహ గ్రహణమున సూర్య రశ్మలు సాధనములుగా చెప్పఁబడుటవలన ఈ విధముగ చెప్పఁబడినది. "శుక్రం తే శుక్రేణ గృహ్ణామ్యహ్నో రూపేణ సూర్యస్య రశ్మిభిః" అనునది గ్రహణమంత్రము. దధి గ్రహము శ్రేష్ఠ మైనదిగా పూర్వము వర్ణించఁబడుటచే ఇచట అధిపతి శబ్దముచే దధి గ్రహము వివక్షిత మైనది. ఇచట ప్రతిప్రస్థాపన శబ్దముచే ద్వితీయ గ్రహ సహభావియైన ప్రతినిర్గ్రాహ్య గ్రహము వివక్ష చేయఁబడినది. ధ్రువ గ్రహములోని సోమరసము వంచునపుడు వైశ్వానరసూక్తము పఠించఁబడుటవలన తదవస్థాపన్న మైన దధిగ్రహము వైశ్వానర శబ్దముచే చెప్పఁబడినది. ఇచట రెండు వైశ్వదేవ గ్రహములు ఉపాత్తము లైనవి. వీనిలో మొదటిది ప్రాతస్సవనమునందలి వైశ్వదేవ గ్రహమనియు, రెండవది తృతీయ సవనమునందలి వైశ్వదేవ గ్రహ మనియు చెప్పఁబడినవి. సారస్వత గ్రహము అభిషేచనీయ మనెడి వికృతియాగమునందలిది. "సారస్వతం గ్రహం గృహ్ణామి" అని అచట ఆమ్నాత మైనది. పౌష్ణ గ్రహము కూడ వికృతి యాగమునందలిదే యని గ్రహించవలెను.

సప్తమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే సప్తమ ప్రపాఠకే ఒష్టమోఒనువాకః।

మూలము: ఇధ్మశ్చ మే బర్హిశ్చ మే వేదిశ్చ మే ధిష్ణియాశ్చ మే స్రుచశ్చ మే చమసాశ్చ మే గ్రావాణశ్చ మే స్వరవశ్చ మ ఉపరవాశ్చ మేఒధిషవణే చ మే ద్రోణకలశశ్చ మే వాయవ్యాని చ మే పూతభృచ్చ మ ఆధవనీయశ్చ మ ఆగ్నీధ్రం చ మే హవిర్ధానం చ మే గృహాశ్చ మే సదశ్చ మే పురోడాశాశ్చ మే పచతాశ్చ మే ఒవభృథశ్చ మే స్వగాకారశ్చ మే ॥౧॥

(గృహాశ్చ షోడశ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే సప్తమప్రపాఠకే ఒష్టమోఒనువాకః।

వేదార్థదీపిక

1. అర్థము: ఇధ్మః=ఇధ్మము (సమిధ), మే=నాకు, కల్పతామ్=సంపన్న మగుఁగాక. ప్రతి వాక్యమునందును మే కల్పతామ్ అని సమన్వయించుకొనవలెను. బర్హిః=బర్హిస్సు. వేదిః=వేది. ధిష్ణియాః=అగ్నిస్థానములు. స్రుచః=హోమ సాధనములైన స్రుక్కు, స్రువము, జుహువు మొదలగునవి. చమసాః=చమస పాత్రములు. గ్రావాణః=సోమాభిషవ సాధనములైన రాలు. స్వరవః=యజ్ఞాంగ విశేషములు. ఉపరవాః=ఉపరవములు అధిషవణే=సోమాభిషవ సాధనములైన పలకలు. ద్రోణకలశః=ద్రోణకలశ మనెడి పాత్రవిశేషము. వాయవ్యాని=వాయుదేవతా సంబంధములైన స్తోత్రములు. పూతభృత్=పూతభృత్ అనెడి పాత్ర విశేషము. ఆధవనీయః=ఆధవనీయము. ఆగ్నీధ్రమ్=ఆగ్నీధ్రస్థానము. హవిర్ధానమ్=హవిస్సును వహించు శకటము. గృహాః=వత్సశాలాది గృహములు. సదః=సదో నామక మండపము. పురోడాశ హవిస్సులు. పచతాః=పాకపాత్రాదులు. స్వగాకారః=శంయువాకము.

తాత్పర్యము: ఇధ్మాదులు యజ్ఞాంగ ద్రవ్యములు. యజ్ఞప్రకరణమునందు ప్రసిద్ధములు. ఈ యజ్ఞోపకరణములచే యథాశక్తి దేవతలకు హవిస్సు చెందునట్లుగ చేయఁబడుచున్నదని భావము.

అష్టమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే తృతీయప్రపాఠకే నవమోఽనువాకః।

మూలము: [1]అగ్నిశ్చ మే ఘర్మశ్చ మేఽర్కశ్చ మే సూర్యశ్చ మే ప్రాణశ్చ మేఽశ్వమేధశ్చ మే పృథివీ చ మేఽదితిశ్చ మే దితిశ్చ మే ద్యౌశ్చ మే శక్వరీ రఙ్గులయో దిశశ్చ మే యజ్ఞేన కల్పన్తా మృక్చ మే సామ చ మే స్తోమశ్చ మే యజుశ్చ మే దీక్షా చ మే తపశ్చ మ ఋతుశ్చ మే వ్రతం చ మే ఽహోరాత్రయోర్వృష్ట్యా బృహద్రథంతరే చ మే యజ్ఞేన కల్పేతామ్ ॥ ౧॥ (దీక్షాఽష్టాదశ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే సప్తమప్రపాఠకే నవమోఽనువాకః।

వేదార్థదీపిక

1. అర్థము: అగ్నిః=చీయమానాగ్ని, మే=నాకు, కల్పతామ్=సంపన్న మగుఁగాక. ఈ విధముగనే ప్రతివాక్యము నందును మే కల్పతామ్ అను పదములను సమన్వయము చేసికొనవలెను. ఘర్మః=ప్రవర్గ్య మనెడి కర్మ విశేషము. అర్కః="ఇన్ద్రాయార్కవతే పురోడాశమ్" అను శ్రుతిచే విధించఁబడిన అర్క యాగము. సూర్యః="సౌర్యం చరుమ్" అను శ్రుతిచే విహితమైన సూర్య యాగము. ప్రాణః="ప్రాణాయ స్వాహా" అను శ్రుతిచే విహితమైన ప్రాణోద్దేశ్యకమైన హోమము. అశ్వమేధః=అశ్వమేధ యాగము. పృథివీ=పృథివీ దేవత. అదితిః=అదితి దేవత. దితిః=దితి దేవత. శక్వరీః=శక్వరీ చ్ఛందస్సులు. అఙ్గులయః=విరాట్ పురుషుని అవయవ విశేషములు. దిశః చ=ప్రాచ్యాది దిశలు, ఆగ్నేయాది విదిశలు. మే=నాయొక్క, యజ్ఞేన=యజ్ఞముచే, కల్పన్తామ్=స్వ స్వ వ్యాపార సమర్థము లగుఁగాక. ఋక్=ఋక్కు అను మంత్ర విశేషము. సామ=సామ మనెడి మంత్రవిశేషము. స్తోమః=సామా వృత్తి రూపమైన స్తోత్రము. యజుః=యజుస్సు అను మంత్రవిశేషము. దీక్షా=దీక్ష అనెడి యజమాన సంస్కారము. తపః=పాప క్షయమునకై చేయఁబడు అనశనాది రూపమైన తపస్సు. ఋతుః=యజ్ఞాంగభూత కాలము. వ్రతమ్=ఏక స్తనాది వ్రతము. అహోరాత్రయోః=అహోరాత్రములకు సంబంధించిన, వృష్ట్యా=వర్షముచేత, మే=నాయొక్క, (సస్యమ్=సస్యము, కల్పతామ్=సంపన్న మగుఁగాక.) బృహద్రథంతరే=బృహద్రథంతరము లనెడి సామములు, మే=నాయొక్క, యజ్ఞేన=యజ్ఞముచేత, కల్పేతామ్=స్వ స్వ వ్యాపార సమర్థము లగుఁగాక.

తాత్పర్యము: అగ్ని ఘర్మాదులు, పృథివ్యాది దేవతలు, ఋగ్యజుస్సామములు, దీక్షాదులు నా యజ్ఞముచే స్వ స్వ వ్యాపార సమర్థము లగుఁగాక. వినియోగము ప్రథమానువాకమున చెప్పఁబడినది.

నవమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే సప్తమప్రపాఠకే దశమోఽనువాకః।

మూలము: [1]గర్భాశ్చ మే వత్సాశ్చ మే త్ర్యవిశ్చ మే త్ర్యవీ చ మే దిత్యవాట్చ మే దిత్యౌహీ చ మే పఞ్చావిశ్చ మే పఞ్చావీ చ మే త్రివత్సశ్చ మే త్రివత్సా చ మే తుర్యవాట్చ మే తుర్యౌహీ చ మే పష్ఠవాచ్చ మే పష్ఠౌహీ చ మ ఉక్షా చ మే వశా చ మ ఋషభశ్చ (౧)మే వేహచ్చ మేఽనడ్వాహశ్చ మే ధేనుశ్చ మ ఆయుర్యజ్ఞేన కల్పతాం ప్రాణో యజ్ఞేన కల్పతా మపానో యజ్ఞేన కల్పతాం వ్యానో యజ్ఞేన కల్పతాం చక్షుర్యజ్ఞేన కల్పతాగ్ం శ్రోత్రం యజ్ఞేన కల్పతాం మనో యజ్ఞేన కల్పతాం వాగ్యజ్ఞేన కల్పతా మాత్మా యజ్ఞేన కల్పతాం యజ్ఞో యజ్ఞేన కల్పతామ్ ॥ ౯ ॥ (ఋషభశ్చ చత్వారిగ్ంశ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే సప్తమ ప్రపాఠకే దశమోఽనువాకః।

వేదార్థదీపిక

1. అర్థము: గర్భాః=కడుపులోని పిండములు, మే=నాకు, కల్పన్తామ్=సంపన్నము లగుఁగాక. ప్రతివాక్యమునందు మే కల్పతామ్ అను పదములను సమన్వయించుకొనవలెను. వత్సాః=ఏడాదిలోని దూడలు. త్ర్యవిః=సార్ధ సంవత్సర వత్సరూప పుంగవము. త్ర్యవీ=సార్ధ సంవత్సర వత్సరూప స్త్రీగోవు. దిత్యవాట్=ద్వి సంవత్సర ఋషభము, దిత్యౌహీ=ద్వి సంవత్సర స్త్రీ గోవు. పఞ్చావిః=సార్ధ ద్వి సంవత్సర ఋషభము, పఞ్చావీ=సార్ధ ద్వి సంవత్సర స్త్రీ గోవు. త్రివత్సః=మూఁడు వత్సరముల వయస్సు కల ఋషభము. త్రివత్సా=మూఁడు సంవత్సరముల వయస్సు కల ఆవు. తుర్యవాట్=సార్ధ త్రివత్సర ఋషభము. తుర్యౌహీ=సార్ధ త్రివత్సరయైన ఆవు. పష్ఠవాట్=చతుస్సంవత్సర ఋషభము. పష్ఠౌహీ=నాలుగు సంవత్సరముల వయస్సు కల ఆవు. ఉక్షా=సేచన సమర్థమైన ఋషభము. వశా=వంధ్యగోవు. ఋషభః='ఉక్షన్' శబ్ద వాచ్యమైన ఋషభముకంటె అధిక

వయస్సు కల ఋషభము (ఎద్దు). వేహత్=గర్భమును నశింపఁజేయునట్టి గోవు. అనడ్వాన్=శకటమును వహింపఁగల (ఈడ్వఁగల) ఎద్దు. ధేనుః=నవప్రసూతయైన గోవు. ఆయుఃఆయువు. మే=నాయొక్క, యజ్ఞేన=యజ్ఞముచే, కల్పతామ్=కార్యక్షమ మగుఁగాక. మిగిలిన వాక్యములను గూడ ఇట్లే సమన్వయించు కొనవలెను. ప్రాణఃప్రాణము (హృదయమునందు సంచరించు వాయు విశేషము). అపానఃపంచ ప్రాణము లలో ఒకటియైన అపాన మనెడి వాయు విశేషము. వ్యానఃశరీరములోని అన్ని నాడులందు సంచరించునట్టి వాయు విశేషము. చక్షుఃచక్షురింద్రియము. శ్రోత్రమ్=శ్రోత్రేంద్రియము. మనఃఅంతరింద్రియము. వాక్=వాగింద్రియము. ఆత్మాశరీరము. యజ్ఞఃకరిష్యమాణ (అశ్వమేధాది) యజ్ఞము.

తాత్పర్యము: గర్భాదులు ఈ యజ్ఞమును నిర్వహించుటయందు సమర్థము లగుఁగాక. వినియోగము ప్రథమానువాకమున చెప్పఁబడినది.

దశమానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే సప్తమప్రపాఠక ఏకాదశోఽనువాకః।

మూలము: [1]ఏకా॑ చ మే తిస్రశ్చ॑ మే పఞ్చ॑ చ మే సప్త॑ చ మే నవ॑ చ మ॒ ఏకా॑దశ చ మే త్రయో॑దశ చ మే పఞ్చ॑దశ చ మే సప్తద॑శ చ మే నవ॑దశ చ మ॒ ఏక॑విగ్ంశతిశ్చ మే త్రయో॑విగ్ంశతిశ్చ మే పఞ్చ॑విగ్ంశతిశ్చ మే సప్తవిగ్ంశతిశ్చ మే నవ॑విగ్ంశతిశ్చ మ॒ ఏక॑త్రిగ్ంశచ్చ మే త్రయ॑స్త్రిగ్ంశచ్చ (౧)మే చత॑స్రశ్చ మేఽష్టా॑ చ మే ద్వాద॑శ చ మే షోడ॑శ చ మే విగ్ంశతిశ్చ మే చతు॑ర్విగ్ంశతిశ్చ మే ఽష్టావిగ్ంశతిశ్చ మే ద్వాత్రిగ్ంశచ్చ మే షట్త్రిగ్ంశచ్చ మే చత్వా॑రిగ్ంశచ్చ మే చతు॑శ్చత్వా॑రిగ్ంశచ్చ మే ఽష్టాచ॑త్వారిగ్ంశచ్చ మే వా॑జశ్చ ప్రస॑వశ్చాపిజ॑శ్చ క్రతు॑శ్చ సు॑వశ్చ మూ॒ర్ధా చ॒ వ్యశ్నియ॑శ్చాఽన్త్యా॒యన॑శ్చాన్త్య॑శ్చ భౌ॒వన॑శ్చ భు॒వన॑శ్చాధిప॑తిశ్చ ॥ ౭ ॥ (త్రయ॑స్త్రిగ్ంశచ్చ॒ వ్యశ్నియ॑ ఏకా॑దశ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే సప్తమప్రపాఠక ఏకాదశోఽనువాకః।

వేదార్థదీపిక

1. అర్థము: (ఏకాది శబ్దములు సంఖ్యావాచకములు.) ఏకా=ఏకత్వ సంఖ్య, మే=నాకు, అస్తు=ఉండుగాక. తిస్రః=మూఁడు. పఞ్చ=ఐదు. సప్త=ఏడు. నవ=తొమ్మిది. ఏకాదశ=పదునొకండు. త్రయోదశ=పదుమూఁడు. పఞ్చదశ=పదునైదు. సప్తదశ=పదునేడు. నవదశ=వందొమ్మిది. ఏకవింశతిః=ఇరువదొకటి. త్రయోవింశతిః=ఇరువదిమూఁడు. పఞ్చవింశతిః=ఇరువదియైదు. నవవింశతిః=ఇరువదితొమ్మిది. ఏకత్రింశత్=ముప్పదియొకటి. త్రయస్త్రింశత్=ముప్పదిమూఁడు. చతస్రః=నాలుగు.

అష్టా=ఎనిమిది. ద్వాదశ=పండ్రెండు. షోడశ=పదునాఱు. వింశతిః=ఇరువది. చతుర్వింశతిః=ఇరువదినాలుగు అష్టావింశతిః=ఇరువదియెనిమిది. ద్వాత్రింశత్=ముప్పదిరెండు. షట్త్రింశత్=ముప్పదియాఱు. చత్వారింశత్=నలువది. చతుశ్చత్వారింశత్=నలువదినాలుగు. అష్టాచత్వారింశత్=నలువదియెనిమిది. ఏతాః సంఖ్యాఃఈ సంఖ్యలు, మే=నాకు, సన్తు=ఉండుఁగాక (అని సమన్వయము.).

వాజః=అన్నము. ప్రసవః=అన్నముయొక్క ఉత్పత్తి. అపిజః=మఱల మఱల అన్నముయొక్క ఉత్పత్తి. క్రతుః=యాగము లేక భోగాది విషయ సంకల్పము. సువః=యాగోత్పత్తియందు హేతువైన ఆదిత్యుఁడు. ఏతే సర్వే=ఈ వాజాదు లన్నియు, మే=నాకు, సన్తు=ఉండుఁగాక. లేదా, — వాజః=చైత్రమాసము. ప్రసవః=వైశాఖమాసము. అపిజః=జ్యేష్ఠమాసము. క్రతుః=ఆషాఢమాసము. సువః=శ్రావణమాసము. మూర్ధా=భాద్రపదము. వ్యశ్నియఃఆశ్వీజము. ఆన్త్యాయనఃకార్తికము. అన్త్యఃమార్గశీర్షము. భౌవనఃపుష్యము. భువనఃమాఘము. అధిపతిఃఫాల్గునము. ఏతే=ఈ చైత్రాది మాసములు, తదానీమ్=అప్పుడు, ప్రీణన్తు=తృప్తి పడుఁగాక. చకారములు పరస్పర సముచ్చయార్థకములు. లేదా, అనుక్త కాలాది దేవతా సముచ్చ యార్థకములు.

తాత్పర్యము: స్పష్టము. ఈ ఏకాదశానువాకాత్మక మంత్రము నుచ్చరించుచు అగ్నియందు ఆజ్యముచే హోమము చేయవలెను. ఈ ఆజ్యాహుతివలన వసుధార (ధనముయొక్క సాంతత్యము, అనఁగా — నిరంతరము ధన సమృద్ధి) కలుగును కనుక, ఈ ఆజ్యాహుతి వసోర్ధార యని ఇచట వ్యవహరించఁబడినది.

ఏకాదశానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే సప్తమప్రపాఠకే ద్వాదశోఽనువాకః।

మూలము: [1]వాజో నః సప్త ప్రదిశ శ్చత్రో వా పరావతః। వాజో నో విశ్వైర్దేవై ర్ధనసాతా విహవతు।
[2]విశ్వే అద్య మరుతో విశ్వ ఊతీ విశ్వే భవన్త్వగ్నయః సమిద్ధాః। విశ్వే నో దేవా అవసా
ఽఽగమన్తు విశ్వమస్తు ద్రవిణం వాజో అస్మే। [3]వాజస్య ప్రసవం దేవా రథైర్యాతా
హిరణ్యయైః। అగ్నిరిన్ద్రో బృహస్పతి ర్మరుతః సోమపీతయే। [4]వాజే వాజే ఽవత వాజినో
నో ధనేషు (ఇ)విప్రా అమృతా ఋతజ్ఞాః। అస్య మధ్వః పిబత మాదయధ్వం తృప్తా
యాత పథిభి ర్దేవయానైః। [5]వాజః పురస్తాదుత మధ్యతో నో వాజో దేవాగ్ం ఋతుభిః
కల్పయాతి। వాజస్య హి ప్రసవో నన్నమీతి విశ్వా ఆశా వాజపతి ర్భవేయమ్। [6]వయః
పృథివ్యాం పయ ఓషధీషు పయో దివ్యన్తరిక్షే పయో ధామ్। పయస్వతీః ప్రదిశః సన్తు
మహ్యమ్। [7]సం మా సృజామి వయసా ఘృతేన సం మా సృజామ్యపః (అ)ఓషధీభిః।
సోఽహం వాజగ్ం సనేయ మగ్నే। [8]నక్తోషాసా సమనసా విరూపే ధాపయేతే శిశుమేకగ్ం
సమీచీ। ద్యావా క్షామా రుక్మో అన్తర్వి భాతి దేవా అగ్నిం ధారయ న్ద్రవిణోదాః। [9]సముద్రోఽసి
నభస్వా నార్ద్రదానుః శంభూ ర్మయోభూరభి మా వాహి స్వాహా [10]మారుతోఽసి మరుతాం
గణః శంభూ ర్మయోభూరభి మా వాహి స్వాహాఽ[11]వస్యురసి దువస్వా ఽళ్శంభూ ర్మయో
భూరభి మా వాహి స్వాహా ॥౩॥ (ధనేష్వపో దువస్వా ఽళ్శంభూర్మయోభూరభి మా ద్వే చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే సప్తమప్రపాఠకే ద్వాదశోఽనువాకః।

వేదార్థదీపిక

ఆవతారిక: పూర్వోక్తములైన ఏకాదశానువాకములచే వసోర్ధారా హోమము చెప్పఁబడినది. ఈ ద్వాదశానువాకమునందు వాజప్రసవీయ హోమము చెప్పఁబడుచున్నది. వాజస్య=అన్నస్య, ప్రసవః=ఉత్పాదకః పరమేశ్వరః వాజప్రసవః. వాజప్రసవస్య సంబంధీ హోమః, వాజప్రసవీయః. అన్నమునకు ఉత్పాదకుఁడైన పరమేశ్వరునకు సంబంధించిన హోమము. అనఁగా పరమేశ్వరుఁడు అన్నము నిమిత్తము ఓషధులను సృష్టించెను. ఆ ఓషధులు గ్రామ్యములని, ఆరణ్యములని రెండు విధములుగా ఉన్నవి. వానిలో గ్రామ్యములైన ఓషధులు ఏడు రకములుగాను, ఆరణ్యములు ఏడు రకములు గాను ఉన్నవి. తిల మాష వ్రీహి యవ ప్రియంగ్వణు గోధూమము లనునవి గ్రామ్యములైన ఓషధులు. ప్రియంగువులు=కొఱ్ఱలు. అణువులు=చిఱుధాన్యము. వేణు శ్యామాక నీవార జ ర్తిల గవీధుక మార్క టక గార్ష్యతము లనునవి ఆరణ్యములైన ఓషధులు. గ్రామ్యములైన ఓషధులు దున్నిన భూమియందు ఉత్పన్నము లగును. ఆరణ్యములైన ఓషధులు దున్నకయే మొలచును. గ్రామ్యౌషధులనుండి ఉత్పన్నమైన అన్నమును హోమము చేయవలెనని ప్రథమ కాండమునందలి సప్తమ ప్రపాఠకమునందు చెప్పఁబడినది. ఆ హోమమునకు సంబంధించిన మంత్రములు అవటనే ఆమ్నాతము లైనవి. ఆరణ్యములకు సంబంధించిన మంత్రము లిచట ఆమ్నాతము లైనవి.

1. అర్థము: సప్త ప్రదిశః=సప్త సంఖ్యాకములైన ప్రాచ్యాదులైన ప్రకృష్ట దిశలు, పరావతః=అత్యంత దూరవర్తినులైన, చతస్రః వా=ఆగ్నేయాదులైన నాలుగు విదిశలును, నః=మాకు, వాజాః=అన్న స్వరూపములు (అన్న ప్రదములు), భవన్తు=అగుఁగాక. వాజాః=ఆ అన్నము, ఇహ ధనసౌ=ఈ ధనప్రదేశమైన యజ్ఞమునందు, విశ్వే దేవాః=సర్వ దేవతలచేత, (ప్రేరితాః సన్=ప్రేరణ చేయఁబడిన దగుచు,) నః=మమ్ము, అవతు=రక్షించుఁగాక.

తాత్పర్యము: ప్రాచ్యాది దిక్కులు నాలుగు, ఊర్ధ్వాధోమధ్యమ దిక్కులు మూఁడును కలసి ఏడు దిక్కులు ప్రకృష్ట దిక్కులు. ఆగ్నేయాది దిక్కులు (విదిశలు) నాలుగు దూరమున ఉన్నవిధముగ భాసించుచుండును. ఆ సప్త దిక్కులు, ఈ నాలుగు దిక్కులును అన్నస్వరూపములు, అనఁగా అన్నప్రదములు అగుఁగాక. ఆ అన్నము సర్వదేవత లచే ప్రేరించఁబడిన దగుచు ధనప్రదేశమైన ఈ యజ్ఞమునందు మమ్ము రక్షించుఁగాక. పూర్వోక్తములైన ఏడు గ్రామ్యౌషధులనుండి ఏర్పడిన వేఱు వేఱు అన్నములను ద్రవముగఁ జేసి ఔదుంబర స్రువముతో "వాజస్యేమం ప్రసవః" ఇత్యాది ప్రథమ కాండోక్త మంత్రములను పఠించుచు హోమము చేసి ఆ విధముగనే ఆరణ్యౌషధులనుండి ఏర్పడిన అన్నములను ద్రవముగాఁ జేసి "వాజో నః సప్త" ఇత్యాది మంత్రములను పఠించుచు హోమము చేయవలెను. ప్రథమమున ఈ ప్రథమ మంత్రముచే వేణుధాన్యము (వెదురు బియ్యము) నుండి నిష్పన్నమైన అన్నమును ద్రవముగాఁ జేసి ఔదుంబర స్రువముచే హోమము చేయుటకై ఈ ప్రథమ ఋక్కు అభిహిత మైనది.

2. అర్థము: అద్య=ఈ దినమునందు, విశ్వే మరుతః=సర్వ మరుత్తులు, విశ్వే=సర్వదేవతలు, ఊతీ (తై)=రక్షణము కొఱకు, భవన్తు=ప్రవర్తింతురుగాక. విశ్వే అగ్నయః=సర్వాగ్నులు, సమిద్ధాః=బాగుగ జ్వలించుచున్నవి, భవన్తు=అగుఁగాక. విశ్వే దేవాః=సర్వ దేవతలు, నః=మాయొక్క, అవసా=రక్షణముచే (రక్షణము నిమిత్తమై), ఆగమన్తు=వత్తురు గాక. విశ్వం ద్రవిణం వాజః=సమస్తమైన అన్నరూపమైన ధనము, అస్మే=మాయందు, అస్తు=ఉండుఁగాక.

తాత్పర్యము: సర్వ మరుత్తులు సర్వ దేవతలు మమ్ము రక్షించుటకై ప్రవర్తింతురు గాక. సర్వాగ్నులు బాగుగ ప్రజ్వలించుఁ గాక. సర్వ దేవతలు మా రక్షణను నిమిత్తము ఇచటకు వత్తురు గాక. అన్నరూపమైన సర్వ ధనము మా యందు ఉండుఁగాక. శ్యామాక ధాన్యము (తృణధాన్య విశేషము) నుండి నిష్పన్నమైన అన్నమును హోమము చేయుటకై ఈ ద్వితీయ ఋక్కు ఆమ్నాత మైనది.

3. అర్థము: వాజస్య ప్రసవమ్ (ఉద్దిశ్య)=మా అన్నముయొక్క ప్రేరణము నుద్దేశించి, అగ్నిః ఇన్ద్రాగ్నిః బృహస్పతిః దేవాః=అగ్నీంద్రబృహస్పతి దేవతలు, మరుతః=మరుత్తులు, సోమపీతయే=సోమపానముకొఱకు, హిరణ్యయైః రథైః=సువర్ణ నిర్మిత రథములతో కూడ, యాతా(త)=మా యాగ స్థానమును పొందుదురు గాక.

తాత్పర్యము: మాయొక్క అన్నమును ప్రేరణము చేయునుద్దేశముతో అగ్న్యాది దేవతలు, మరుత్తులు సోమపానమునకై బంగారపు రథముల నారోహించి మా యాగస్థానమునకు వత్తురు గాక. నీవార హోమమునకై ఈ తృతీయ ఋక్కు ఆమ్నాత మైనది. (నీవారము=విత్తక వండెడు దూసర్లు మొదలగు తృణధాన్య విశేషము. ఆ ధాన్యమునుండి ఏర్పడిన అన్నమును హోమము చేయుటకై ఈ ఋక్కు అభిహిత మైనది).

4. అర్థము: హే వాజినః=అన్న సంపాదకులైన ఓ దేవతలారా!, వాజేవాజే=ఆ యా అన్నము నిమిత్తము, ధనేషు=ధనముల నిమిత్తము, నః=మమ్ము, అవత=రక్షించుఁడు. విప్రాః=బ్రాహ్మణులవలె శుద్ధులును, అమృతాః=మరణ రహితులును, ఋతజ్ఞాః=సత్యమును (లేక, యజ్ఞమును) తెలిసినవారునగు ఓ దేవతలారా!, అస్య మధ్వః=ఈ మధురమైన అన్నమును, (కర్మణి షష్ఠీ.) పిబత=(పానోపలక్షితమైన) భోజనము చేయుఁడు. మాదయధ్వమ్=సంతుష్టులు కండు. తృప్తాః=తృప్తి చెందినవారై, దేవయానైః పథిభిః=దేవతలు సంచరించునట్టి మార్గములచే, యాత=స్వ స్థానమును పొందుఁడు.

తాత్పర్యము: అన్న సంపాదకులైన ఓ దేవతలారా! ఆ యా అన్నముల నిమిత్తము, ధనముల నిమిత్తమును మమ్ము రక్షించుఁడు. మీరు బ్రాహ్మణులవలె శుద్ధులు. మరణము లేనివారు. సత్యమును, లేదా యజ్ఞమును తెలిసినవారు. అటువంటి మీరు ఈ మధురమైన అన్నమును భుజించుఁడు. భుజించి సంతుష్టులు కండు. సంతృప్తులగుచు దేవతలు సంచరించునట్టి మార్గములచే మీ మీ స్థానములను పొందుఁడు. జర్తిల హోమమునకై ఈ చతుర్థ ఋక్కు ఆమ్నాత మైనది. జర్తిలములు=అడవి నువ్వులు.

5. అర్థము: నః=మాకు, పురస్తాత్=పూర్వ వయస్సునందు, ఉత=మఱియు, మధ్యతః=మధ్య వయస్సునందును, వాజః=అన్నము, (భవతు=ఉండుఁగాక). వాజః=అన్నము, ఋతుభిః=కాలవిశేషములచేత, దేవాన్=దేవతలను, కల్పయాతి=సంపాదించుచున్నది. వాజస్య=అన్నముయొక్క; ప్రసవః=ప్రేరణము(సమృద్ధి), విశ్వాః ఆశాః=సర్వ దిక్కులను, నన్నమీతి హి=స్వాధీనములుగా చేయుచున్నది కనుక, వాజపతిః=అన్నపతిని, భవేయమ్=అగుదును.

తాత్పర్యము: నాకు ప్రథమ వయస్సులోను, మధ్య వయస్సులోను అన్నము ఉండుఁగాక. అన్నము ఉన్నచో దేవతలనుద్దేశించియాగము చేయుటకు సాధ్యమగును కదా! మఱియు ఈ యన్నము ఆ యా కాలములందు యష్టవ్యులైన దేవతలను సంపాదించుచున్నది. అన్నముయొక్క సమృద్ధి ఉన్నప్పుడు సర్వ దిక్కులందలి ప్రాణులు స్వాధీను లగుదురు. కావున నేను వాజ(అన్న)పతిని అగుదును. గవీధుక హోమమునకై ఈ పంచమ ఋక్కు ఆమ్నాత మైనది. గవీధుకము=అడవిగోదుమలు.

6. అర్థము: (వాజసమృద్ధ్యై=అన్న సమృద్ధికొఱకు,) పృథివ్యామ్=భూమియందు, పయః=జలమును, ధామ్=స్థాపించుచున్నాను. ఓషధీషు=ఓషధులయందు, పయః, ధామ్. దివి=దివియందు, పయః, ధామ్. అన్తరిక్షే=అంతరిక్షమునందు, పయః, ధామ్. మహ్యామ్=నాకొఱకు, ప్రదిశః=ప్రకృష్టములైన ప్రాచ్యాది సర్వ దిశలు, పయస్వతీః=జలము కలవి, సన్తు=అగుఁగాక.

తాత్పర్యము: అన్న సమృద్ధికై నేను పృథివియందు, ద్యులోకమునందు, అంతరిక్షమునందును జలమును స్థాపించుచున్నాను. ప్రాచ్యాది సర్వ దిక్కులు నాకొఱకు జల సమృద్ధి కలవి అగుఁగాక. మర్కట కారము లనెడి ధాన్యమును హోమము చేయుటకై ఈ షష్ఠ ఋక్కు అభిహిత మైనది.

7. అర్థము: హే అగ్నే:=ఓ అగ్నీ!, (త్వత్ప్రసాదాత్=నీ యనుగ్రహమువలన,) అహమ్=నేను, పయసా=క్షీరముతో, మా=నన్ను, సంసృజామి=కలుపుకొనుచున్నాను. ఘృతేన=నేతితో, మా, సంసృజామి. అపః=ఉదకములను, ఓషధీభిః=ఓషధులతో, సంసృజామి=కలుపుచున్నాను. సః అహమ్=ఆ క్షీరాదులతో కలసిన నేను, వాజమ్=(నీవు ఇచ్చిన) అన్నమును, సనేయమ్=పొందుదును.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీ యనుగ్రహమువలన నేను నన్ను క్షీరాదులతో కలుపుకొనుచున్నాను. ఉదకములను ఓషధులతో కలుపుచున్నాను. క్షీరాదులతో సంసృష్టుఁడనైన నేను నీ వొసఁగిన అన్నమును పొందుదును. గార్మూత నామక ధాన్యవిశేష హోమమునకై ఈ సప్తమ ఋక్కు ఆమ్నాత మైనది.

8. అర్థము: సమనసా=సమాన మనస్సు (పరస్పర మైకమత్యము) కలవియు, విరూపే=విలక్షణ రూపము కలవియునగు, నక్తోషసా=రాత్రియు పగలును, సమీచీ=అనుకూలము లగుచు, ఏకం శిశుమ్=ఒక అగ్నిరూప శిశువును (యజమాన కర్తృకమైన అగ్నిరూప కర్మానుష్ఠానమును), ధాపయేతే=సంపాదించుచున్నవి. ద్యావా=ద్యులోకమునందు, క్షామా=భూలోకమునందు, అన్తః=ఏతదుభయ మధ్యవర్తియైన అంతరిక్షమునందును, రుక్మః=ప్రకాశమానుఁడైన అగ్ని, విభాతి=విశేషముగ ప్రకాశించుచున్నాఁడు. దేవాః=ప్రాణములు, ద్రవిణోదాః=యాగముద్వారా ధనరూప ఫలము నొసఁగుచున్నవై, అగ్నిమ్=(ఈ)అగ్నిని, ధారయన్=ధరించుచున్నవి.

తాత్పర్యము: రాత్రియు పగలును యజమాన కర్తృకమైన అగ్నిరూప కర్మానుష్ఠానమును సంపాదించుచున్నవి. యజమానుఁడు రాత్రియందు పగటియందు అగ్ని అనెడి కర్మను అనుష్ఠించుచున్నాఁడని అర్థము. అవి పరస్పరము ఐకమత్యము కలవి. రాత్రి రూపము నల్లనిది. పగటి రూపము తెల్లనిది. కనుక అవి విలక్షణ రూపము కలవి. ఈ అగ్ని ద్యావాపృథువులందు, అంతరిక్షమునందును విశేషముగ ప్రకాశించుచున్నాఁడు. యజమానుని ప్రాణములు ఈ అగ్నిని ధరించుచున్నవి. ఇవి యాగద్వారమున ధనరూప ఫలము నొసఁగునవి. దీవ్యన్తి=వ్యవహరన్తీతి దేవాః=ప్రాణాః. వ్యవహరించునవి అను వ్యుత్పత్తిచే దేవశబ్దమునకు ప్రాణములని అర్థము. నల్లనిదియు తెల్లనిదియునైన దూడకొఱకు పయస్సుతో హోమముచేయుటకై ఈ మంత్ర మభిహిత మైనది.

9. అర్థము: (హే వాతః=ఓ వాయువా:, త్వమ్=నీవు, దేవానామ్=దేవతలలో,) సముద్రః=సముద్రమువలె అధికుఁడవు, నభస్వాన్=విస్తీర్ణమైన ఆకాశము కలవాఁడవు, ఆర్ద్రదానుః=వర్షజలము నొసఁగువాఁడవు, శంభూ:=ఐహిక సుఖమును కలుగఁజేయువాఁడవు, మయోభూ:=ఆముష్మిక సుఖమును కలుగఁజేయువాఁడవును, అసి=ఆగుచున్నావు. (తాదృశః త్వమ్=అటువంటి నీవు,) మా అభి=నన్నుఁగూర్చి, వాహి=పొమ్ము. స్వాహా=ఈ హవిస్సు నీకు సమర్పించఁబడినది. 'వా=గతిగన్ధనయోః' ఇతి ధాతోః లోటి మధ్యమ పురుషై కవచనమ్.

తాత్పర్యము: ఓ వాయూ! నీవు దేవతలలో సముద్రమువలె అధికుఁడవు. విస్తీర్ణమైన ఆకాశము కలవాఁడవు. వర్షజలము నొసఁగువాఁడవు. ఐహికాముష్మిక సుఖముల నిచ్చువాఁడవు. అటువంటి నీవు నన్నుఁగూర్చి వెళ్ళుము. ఈ విధముగ సంచారముచేత చల్లఁదనమును కలుగఁజేయుమని అర్థము. వాయునామముల నుద్దేశించి హోమము చేయుటకై మూఁడు ఋక్కులు అభిహితము లైనవి. వానిలో ఇది ప్రథమ ఋక్కు.

10. అర్థము: (హే వాతః=ఓ వాయూ!, త్వమ్=నీవు,) మారుతః=మారుత శబ్దవాచ్యమైన, మరుతాం గణః=అనేక వాయు విశేషముల గణ స్వరూపుఁడవు, శంభూః, మయోభూః, అసి=అగుచున్నావు. మా అభి, వాహి. స్వాహా. (ఈ వదముల కర్థము పూర్వోక్తమే.)

తాత్పర్యము: బహుసంఖ్యాకముగ వాయువులు కలరు. ఆ వాయువుల గణము మారుత మనఁబడుచున్నది. ఇచట సంబుధ్యమానవాయువు తత్స్వరూపముగ వర్ణించఁబడెను. శేషము పూర్వవత్తు. ఇది ద్వితీయ ఋక్కు.

11. అర్థము: హే వాతః త్వమ్=ఓ వాయూ! నీవు, అవస్యుః=రక్షణమును కోరుచున్నవాఁడవు, దువస్వాన్=పరిచర్యతో కూడినవాఁడవు, శంభూః, మయోభూః, అసి. మా అభి, వాహి. స్వాహా. (ఈ వదముల కర్థము పూర్వోక్తమే.)

తాత్పర్యము: స్పష్టము. ఇది తృతీయ ఋక్కు.

ద్వాదశానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే సప్తమ ప్రపాఠకే త్రయోదశోఽనువాకః।

మూలము: [1]అగ్నిం యునజ్మి శవసా ఘృతేన దివ్యగ్ం సుపర్ణం వయసా బృహన్తమ్। తేన వయం పతేమ బ్రధ్నస్య విష్టపగ్ం సువో రుహాణా అధి నాక ఉత్తమే। [2]ఇమౌ తే పక్షావజరో పతత్రిణో యాభ్యాగ్ం రక్షాగ్ంస్యపహగ్ంస్యగ్నే। తాభ్యాం పతేమ సుకృతామ లోకం యత్రర్షయః ప్రథమజా యే పురాణాః। [3]చిదసి సముద్రయోని రిన్దర్దక్షః శ్యేన ఋతావా। హిరణ్యపక్షః శకునో భురణ్యు ర్మహాన్తన్తథస్థే ధ్రువః (౧)ఆ నిషత్తః। [4]నమస్తే అస్తు మా మా హిగ్ంసి ర్విశ్వస్య మూర్ధన్నధి తిష్ఠసి శ్రితః। సముద్రే తే హృదయ మన్తరాయు ర్ద్యావాపృథివీ భువనేష్వర్పితే। [5]ఉద్గో దత్తోదధిం భిన్త దివః పర్జన్యా దన్తరిక్షా త్పృథివ్యాస్తతో నో వృష్ట్యావత। దివో మూర్ధాఽసి పృథివ్యా నాభిరూర్గపా మోషధీనామ్। విశ్వాయుః శర్మ సప్రథా నమస్పథే। [6]యేనర్షయ స్తపసా సత్రమ్ (౨)ఆసతేన్ధానా అగ్నిగ్ం సువరాభరన్తః। తస్మిన్నహం ని దధే నాకే అగ్నిమేతం యమాహు ర్మనవః స్తిర్ణబర్హిషమ్। [7]తం పత్నీభిరను గచ్ఛేమ దేవాః పుత్ర ర్ఋతృభిరుత వా హిరణ్యైః। నాకం గృహ్ణానాః సుకృతస్య లోకే తృతీయే పృష్ఠే అధి రోచనే దివః। [8]ఆ వాచో మధ్యమరుహ ద్భురణ్యు రయమగ్నిః సత్పతి శ్చికేతానః। పృష్ఠే పృథివ్యా నిహితో దవిద్యుత దధస్పదం కృణుతే (౩)యే పృతన్యవః। [9]అయమగ్ని ర్వీరతమో వయోధాః సహస్రియో దివ్యతా మప్రయుచ్ఛన్। విభ్రాజమానః

సరిరస్య మధ్య ఉవ ప్ర యాత దివ్యాని ధామ। [10]సం ప్ర చ్యవధ్వమను సం ప్ర యాతాగ్నే పథో దేవయానా న్కృణుధ్వమ్। అస్మిన్నధస్థే అధ్యుత్తరస్మి న్విశ్వే దేవా యజమానశ్చ సీదత। [11]యేనా సహస్రం వహసి యేనాగ్నే సర్వవేదసమ్। తేనేమం యజ్ఞం నో వహ దేవయానో యః (ళ)ఉత్తమః। [12]ఉద్బుధ్యస్వాగ్నే ప్రతి జాగృహ్యేన మిష్టాపూర్తే సగ్ంసృజేథామయం చ। పునః కృణ్వగ్ం స్త్వా పితరం యువాన మన్వాతాగ్ంసీ త్వయి తన్తుమేతమ్। [13]అయం తే యోని ర్ఋత్వియో యతో జాతో అరోచథాః। తం జానన్నగ్న ఆ రోహాథా నో వర్ధయా రయిమ్। ॥౨॥ (ధ్రువః సత్రం కృణుతే యః సప్తత్రిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే సప్తమప్రపాఠకే త్రయోదశోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: ద్వాదశానువాకమునందు వాజప్రసవీయ హోమ మభిహిత మైనది. ఈ త్రయోదశానువాకమునందు అగ్నియోగము చెప్పబడుచున్నది. అగ్నిచయన మనెడి కర్మయందు చితమైన అగ్నిని మఱియొక కర్మయందు అను సంధానము చేయుట అగ్నియోగ మనబడును.

1. అర్థము: దివ్యమ్-ద్యోతనాత్మకమును, సువర్ణమ్-వజ్రాకారము కలదియు, వయసా-వయస్సుచే, బృహన్తమ్=గొప్పదియునగు, అగ్నిమ్-చితాగ్నిని, శవసా-బలముచే, ఘృతేన-ఆజ్యాది ద్రవ్య యుక్తమైన కర్మతో, యునజ్మి-కూర్చుచున్నాను. తేన-ఆ అగ్నిచేత, ఉత్తమే నాకే-అత్యుత్కృష్టమైన స్వర్గలోకమునందు, సువః-సుఖమును కలుగఁజేయు ప్రదేశమును, అధిరోహాణాః=అధిష్ఠించుటకు కోరిక కలవారమైన, వయమ్-మేము, (యజమానులము), బ్రధ్నస్య-ఆదిత్యునియొక్క, విష్టపమ్-తాప రహితమైన ప్రదేశమును, పతేమ-పొందుదుము.

తాత్పర్యము: నేను అగ్నిచయనమునందు చితమైన అగ్నిని బలముగ ఘృతయుక్తమైన కర్మతో రథముతో అశ్వమును వలె కూర్చుచున్నాను. ఈ అగ్ని ప్రకాశించునట్టిది. వజ్రాకారము కలది. చిరకాలము ఉండునట్టిది. యజమానులమైన మేము ఆ అగ్నిచే తాపరహితమైన ఆదిత్యుని స్థానమును పొందుదుము. మేము అత్యుత్కృష్టమైన స్వర్గలోకమునందలి సుఖప్రదమైన ప్రదేశమును అధిష్ఠించవలెననెడి కోరిక కలవారము. ప్రాతరనువాకమునకు పూర్వము మూఁడు ఋక్కులను పఠించుచు చితాగ్నిని స్పృశించుచు ఆ కర్మలతో సంధానము చేయవలెను. ఆ మూఁడు ఋక్కులలో ఇది ప్రథమ ఋక్కు.

2. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, పత్రతిభిః=పక్ష్యాకారుఁడవైన, తే=నీయొక్క, ఇమౌ పక్షౌ=ఈ రెక్కలు, అజరౌ=జీర్ణము (శిథిలము)లు కానివి. యాభ్యామ్=ఏ రెక్కలచే, (త్వమ్=నీవు,) రక్షాంసి=రాక్షసులను, అవహంసి=చంపుచున్నావో, పురాణాః=అనాదిసిద్ధులును, ప్రథమజాః=సృష్ట్యాదియందే ఉత్పన్నులైన, యే ఋషయః=ఏ మహర్షులు, యత్ర=ఏ లోకమునందు, (నివసన్తి=నివసించుచున్నారో), తాభ్యామ్=ఆ నీ రెక్కలచే, వయమ్=మేము, సుకృతామ్ ఉ=పుణ్యము చేసిన పురుషులకే, (యోగ్యమ్=యోగ్యమైన తమ్=ఆ,) లోకమ్=లోకమును, పతేమ=పొందుదుము.

తాత్పర్యము: ఓ అగ్నీ! పక్ష్యాకారుఁడవైన నీ యీ రెక్కలు శిథిలములు కానివి. ఈ రెక్కలచేత నీవు రాక్షసులను సంహరించుచున్నావు. ఆ రెక్కలచేత మేము పుణ్యపురుషులకే యోగ్యమైన లోకమును పొందుదుము. ఆ పుణ్యపురుషులకు యోగ్యమైన లోకమునందు అనాదిసిద్ధులును, సృష్ట్యాదియందే పుట్టినవారునగు మహర్షులు నివసించుచున్నారు. ఇది ద్వితీయ ఋక్కు.

3. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, త్వమ్=నీవు, చిత్=జగత్తును చైతన్యవంతముగ చేయువాఁడవు, లేదా యజమానులచే చయనింపఁబడినవాఁడవు, సముద్రయోనిః=సర్వ జలగ్రహములకు సముద్రమువలె సర్వ క్రతువులకు స్థానమైనవాఁడవు, ఇన్దుః=వరమైశ్వర్య యుక్తుఁడవు, దక్షః=క్రతు నిష్పాదన కుశలుఁడవు, శ్యేనః=డేగవంటి ఆకారము కలవాఁడవు, ఋతావా=సత్యవంతుఁడవు, హిరణ్య పక్షః=బంగారపు రెక్కలతో కూడిన వాఁడవు, శకునః=కామనా భేదముచే కంకాది పక్ష్యాకారుఁడవు, భురణ్యుః=సమస్తమును భరించుటకు సమర్థుఁడవు, మహాన్=అనేకములైన ఇష్టకలచే చితుఁడ వగుటచే శ్రోఢుఁడవు, సధస్థే=ఆదిత్యునితో కూడ ఒకచోట స్థితియోగ్యమైన మండలమునందు, ధ్రువః=స్థిరుఁడవు, ఆ నిషత్తః=అంతటను కూర్చున్నవాఁడవును, అసి=అగుచున్నావు.

తాత్పర్యము: అగ్ని ఇచట శ్యేనాకారముగను, శకునాకారముగను వర్ణించఁబడినాఁడు. కామనా భేదముచే అగ్నిని ఆ యా పక్షుల ఆకారములతో చయనము చేయుదురు. శ్యేనః=డేగ. శకునః=రాపులుఁగు (కంకపక్షి). ఓ అగ్నీ! నీవు చిదాది విశేషణ విశిష్టుఁడ వగుచున్నావు. మిగిలిన అంశములు అర్థమునందే వివరించఁబడినవి. ఇది తృతీయ ఋక్కు.

4. అర్థము: హే అగ్నే!, తే=నీకొఱకు, నమః=నమస్కారము, అస్తు=అగుఁగాక. (త్వమ్=నీవు,) మా=నన్ను, మా హింసీః=హింసింపకుము. విశ్వస్య=సర్వ జగత్తునకు, మూర్ధన్=శిరస్సువలె ఉత్తమమైన చితిప్రదేశమునందు, శ్రితః=ఆశ్రయించినవాఁడవై, అధితిష్ఠసి=అధికుఁడవై ఉంటున్నావు. తే=నీయొక్క, హృదయమ్=చిత్తము, సముద్రే=సముద్రమునందు, (వర్తతే=ఉంటున్నది.) అన్తరిక్షే=చిత్తముయొక్క మధ్యమందు, ఆయుః=సర్వప్రాణుల ఆయువు, (తిష్ఠతి=ఉంటున్నది.) భువనేషు=సర్వ లోకములందు, ద్యావాపృథివీ=ద్యావా భూములు, అర్పితే=(నీచే) స్థాపించఁబడినవి.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీకు నమస్కారము. నీ యాగమును చేయుమన్న నన్ను యాగకర్మయందు నశింపఁజేయవద్దు. నీవు సర్వజగత్తునకు శిరస్సువలె ఉత్తమమైన చితిప్రదేశమును ఆశ్రయించి అధికుఁడవుగా ఉంటున్నావు. నీ హృదయము సముద్రమునందు ఉంటున్నది. అనఁగా వర్షము ద్వారా సముద్ర సమానమైన జలమును సంపాదించఁగలనని సర్వదా నీ యనుగ్రహము ఉండును. ఆ విధముగ నీ మనస్సులో సర్వప్రాణుల ఆయువు కలదు. అనఁగా- ఈ ప్రాణు లందఱు చిరకాలము జీవింతురు గాక యని సదా స్మరించుచుందువు. కనుక వారికి సంపూర్ణమైన ఆయువే ఉండును. మఱియు సర్వ లోకములు నిమిత్తము లగుచుండఁగా ఊర్ధ్వభాగమున ద్యులోకము, అధోభాగమున భూమియు నీచే స్థాపించఁబడినవి. ఈ ద్యావా భూముల మధ్యమున సర్వలోకములు ఉండుఁగాక యని నీ యనుగ్రహము. రెండు ఋక్కులచే అగ్నిని అభిమర్శించవలెను. ఇది ప్రథమ ఋక్కు.

5. అర్థము: హే అగ్నయః=ఓ అగ్నులారా!, (పూజాయాం బహువచనమ్.) యూయమ్=మీరు, ఉద్గః=ఉదకములను, దత్త=ఒసఁగుఁడు. దివః=దివినుండి, అన్తరిక్షాత్=అంతరిక్షమునుండి, పృథివ్యాః=భూమినుండి, (ఈ లోకత్రయమును నిమిత్తముగాఁ జేసికొని,) ఉదధిమ్=మేఘమును, భిన్త=భేదించుఁడు. తతః=మేఘ విదారణానంతరము, పర్జన్యాత్=మేఘమునుండి, (ఆగతయా=వచ్చిన) పృష్ట్యా=వర్షముచే, నః=మమ్ము, అవత=రక్షించుఁడు. హే (అగ్నే!=ఓ యగ్నీ!, త్వమ్=నీవు,) దివః=ద్యులోకమునకు, మూర్ధా=శిరస్థానీయుఁడైన ఆదిత్య రూపుఁడవు, అసి=అగుచున్నావు. పృథివ్యాః=భూమికి, నాభిః అసి=నాభివలె మధ్య ప్రదేశమున ఉంటున్నావు. అపామ్=ఉదకములయొక్క, ఓషధీనామ్=ఓషధులయొక్కయు, ఊర్క్=రసము, అసి=అగుచున్నావు. (నీచే పాకము చేయఁబడఁగా అచట రసము పుట్టుచున్నదని అర్థము.) విశ్వాయుః=సర్వ జగత్తునకు ఆయువు నొసఁగువాఁడవు, శర్మ=శరణ భూతుఁడవు, సప్రథాః=సవిస్తారుఁడవును, అసి=అగుచున్నావు. పథే=పుణ్యలోక మార్గరూపుఁడవైన నీ కొఱకు, నమః=నమస్కారము.

తాత్పర్యము: ఇచట ఒక అగ్నియందే బహుత్వము నారోపించి నిర్దేశించఁబడెను. ఓ అగ్నులారా! మీరు ఉదకములఁ దెచ్చుఁడు. ఉదక దానమునందు ఉపాయము ఈ విధముగ చెప్పఁబడుచున్నది. పృథివ్యంతరిక్ష ద్యులోకములను నిమిత్తముగాఁ జేసికొని మేఘమును చీల్చుఁడు. అనంతరము మేఘమునుండి వచ్చిన వర్షముచే మమ్ము రక్షించుఁడు. ఓ అగ్నీ! (ఇచట ఏకత్వ నిర్దేశమే చేయఁబడినది.) నీవు ద్యులోకమునకు మూర్ధ స్థానీయుఁడైన ఆదిత్య రూపుఁడవగుచున్నావు. భూమికి నాభివలె మధ్యదేశమునందు ఉంటున్నావు. నీచే పాకము చేయఁబడినపుడు రసము పుట్టును కనుక నీవు ఉదకముల యొక్కయు, ఓషధులయొక్కయు రసమగుచున్నావు. సర్వ జగత్తునకు ఆయుష్ప్రదుఁడవు, రక్షఁ భూతుఁడవు, సవిస్తారుఁడవు, పుణ్యలోక మార్గరూపుఁడవునైన నీకు నమస్కారము. ఇది ద్వితీయ ఋక్కు.

6. అర్థము: యేన=ఏ స్వర్గము నిమిత్తముగా, అగ్నిమ్ ఇన్ధానాః=అగ్నిని జ్వలింపఁజేయుచున్నవారును, సువః ఆభరన్తః=స్వర్గమును తెచ్చుటకు ఉద్యమించినవారునగు, ఋషయః=మహర్షులు, తపసా=సంతాప యుక్తమైన అగ్నిచేత, సత్రమ్ ఆసత=యజ్ఞము ననుష్ఠించిరో, యమ్ అగ్నిమ్=ఏ అగ్నిని, మనవః=పూర్వ మనుష్యులు, స్తీర్ణ బర్హిషమ్=విస్తరింపఁజేయఁబడిన యజ్ఞము కలదిగా, ఆహుః=చెప్పిరో, అహమపి=నేను కూడ, తస్మిన్ నాకే=ఆ స్వర్గము నిమిత్తమగుచుండఁగా, ఏతమ్ అగ్నిమ్=ఈ అగ్నిని, నిదధే=స్థాపించుచున్నాను.

తాత్పర్యము: స్వర్గము నిమిత్తము పూర్వ మహర్షులు సంతాప యుక్తమైన అగ్నిచే (అగ్నిని స్థాపించి,) యజ్ఞము ననుషించిరి. పూర్వ మనుష్యులు ఈ యగ్నిని ప్రసారితమైన యజ్ఞము కలదానినిగా చెప్పిరి. కనుక నేను కూడ ఆ స్వర్గము నిమిత్తము ఈ యగ్నిని స్థాపించుచున్నాను. ఇష్టిని గాని, సోమయాగమును గాని, పశు యాగమును గాని చేయునపుడు యజమానుఁడు పునరగ్నిచయనము చేయవలెను. ఇది పునరాధానము వంటిది. ఈ పునరగ్నిచితి సమయమున అగ్నిని ఎనిమిది ఋక్కులు పఠించుచు ఉత్తరవేదియందు స్థాపించవలెను. ఆ ఎనిమిది ఋక్కులలో ఇది ప్రథమ ఋక్కు.

7. అర్థము: హే దేవాః!=ఓ ఋత్విజులారా!, సుకృతస్య లోకే=బాగుగ అనుష్ఠించఁబడిన కర్మకు ఫల మైనదియు, తృతీయే=వరుసలో పృథివినుండి మూఁడవదియు, అధిరోచనే=అధికముగ ప్రకాశించుచున్నదియునగు, దివః పృష్ఠే=స్వర్గముయొక్క ఉపరిభాగమున, నాకమ్=దుఃఖ రహితమైన స్థానమును, గృహ్ణానాః=గ్రహింపనిచ్చ గల, వయమ్=మనము, పత్నీభిః=భార్యలతోను, పుత్రైః=పుత్రులతోను, భ్రాతృభిః=సోదరులతోను, ఉత వా=మఱియు, హిరణ్యైః=హిరణ్యాది సాధన ద్రవ్యములతోను, సహితాః=కూడినవారలమై, తమ్ అను=ఆ అగ్నిని అనుసరించినవారల మగుచు, గచ్ఛేమ=ఫలమును పొందుదము.

తాత్పర్యము: ఓ ఋత్విజులారా! మన మందఱము పత్నీ పుత్ర భ్రాతలతోను, హిరణ్యాది సాధన ద్రవ్యములతోను కూడిన వారలమై ఆ అగ్ని ననుసరించుచు స్వర్గమున కుపరితలమునందలి దుఃఖ రహితమైన స్థానమును పొంద నిచ్ఛ కలవారమై ఫలమును పొందుదము. స్వర్గము బాగుగ అనుష్ఠించఁబడిన పుణ్యకర్మకు ఫల మైనది. వరుసలో భూమినుండి మూఁడవది. అధికముగ ప్రకాశించుచున్నది. ఇది ద్వితీయ ఋక్కు.

8. అర్థము: భురణ్యుఃజగత్తును భరించునట్టి శీలము కలవాఁడును, సత్పతిఃసత్పురుషులకు పాలకుఁడును, చేకితానఃఅభిజ్ఞానవంతుఁడునగు, అయమ్ అగ్నిఃఈ యగ్ని, వాచఃస్తోత్రరూప వాక్కుయొక్క, మధ్యమ్అర్థ ముగ, ఆరుహత్ఆరోహించెను. (స్తోత్ర గత సర్వగుణ యుక్తుఁడని భావము.) సఃఆ అగ్ని, పృథివ్యాఃపృష్ఠిభూమికి ఊపరిభాగమునందు, నిహితఃస్థాపించఁబడినవాఁడై, దవిద్యుతత్అతిశయ ముగ ప్రకాశించుచున్నాఁడు. యేఏ విరోధులు, పృతన్యవఃమాతో కలహము చేయుట కిచ్ఛయించు వారో, (తాన్వారిని,) అధస్పదమ్మా పాదములకు క్రింద ఉండువారినిగా, కృణుతేచేయుచున్నాఁడు.

తాత్పర్యము: ఈ పునశ్చితుఁడైన అగ్ని స్తోత్రరూప వాక్పుష్టిపాద్యమైన అర్థమును వహించెను. (స్తోత్రమునందలి సర్వ గుణములు కలవాఁడు.) ఇతఁడు జగత్తును భరించునట్టి శీలము కలవాఁడు. సత్పురుషులను పాలించు వాఁడు. అభిజ్ఞానము కలవాఁడు. భూమికి ఊపరిభాగమున స్థాపించఁబడినవాఁడై అతిశయముగ ప్రకాశించు చున్నాఁడు. మాతో కలహించు శత్రువులను మా పాదముల క్రింద ఉండువారినిగా చేయుచున్నాఁడు. ఇది తృతీయ ఋక్కు.

9. అర్థము: వీరతమఃమిక్కిలి శూరుఁడును, వయోధాఃఆయువును స్థాపించువాఁడును, సహస్రియఃఇష్టకా సహస్ర ముచే సంపాదించఁబడినవాఁడును, అప్రయుచ్ఛన్ఈ కర్మయందు ప్రమాద రహితుఁడును, సరిరస్య మధ్యే=జలముయొక్క మధ్యమందు, విభ్రాజమానఃవిశేషముగ ప్రకాశించుచున్న వాఁడునగు, అయమ్ అగ్నిఃఈ యగ్ని, దీప్యతామ్ఈ కర్మయందు ప్రకాశించుఁగాక. (హే ఋత్విగ్యజమానాఃఓ ఋత్వి గ్యజమానులారా!, తస్యఆ అగ్నియొక్క, ప్రసాదాత్అనుగ్రహమువలన,) దివ్యాని=దివ్యములైన, ధామ (మాని)=స్థానములను, ఉప ప్రయాతపొందుఁడు.

తాత్పర్యము: వీరతమాది విశేషణ విశిష్టుఁడైన ఈ యగ్ని ఈ కర్మయందు ప్రకాశించుఁగాక. ఓ ఋత్విగ్యజమాను లారా! ఈ యగ్నియొక్క అనుగ్రహమువలన దివ్యములైన స్థానములను పొందుఁడు. ఇది చతుర్థ ఋక్కు.

10. అర్థము: హే అగ్నేఃఓ అగ్నీ!, త్వమ్నీవు, విశ్వే దేవాఃసర్వదేవతలు, యజమానశ్చయజమానుఁడును, సంప్రచ్యవధ్వమ్ఈ కర్మయొక్క విఘ్నమును బాగుగ నశింపఁజేయుఁడు. అను సంప్రయాతఅను క్రమముగ కర్మసిద్ధిని పొందుఁడు. దేవయానాన్దేవలోక ప్రాప్తి హేతువులైన, పథఃమార్గములను, కృణుధ్వమ్చేయుఁడు. సధస్థేసహస్థితి యోగ్యమైన, అస్మిన్ఈ కర్మయందు, సీదతకూర్చుండుఁడు. ఉత్తరస్మిన్ఉత్తర లోకమునందు, అధి సీదతఅధికముగ కూర్చుండుఁడు.

తాత్పర్యము: ఓ అగ్నీ! నీవు, సర్వదేవతలు, యజమానుఁడును మీ రందఱు ఈ కర్మయొక్క విఘ్నమును నశింపఁ జేయుఁడు. అనుక్రమముగ కర్మసిద్ధిని పొందుఁడు. అనంతరము దేవలోక ప్రాప్తి హేతువులైన మార్గము లను చేయుఁడు. సహస్థితి యోగ్యమైన ఈ కర్మయందు కూర్చుండుఁడు. ఉత్తలోకమునందు అధికముగ కూర్చుండుఁడు. ఇది పంచమ ఋక్కు.

11. అర్థము: హే అగ్నేఃఓ అగ్నీ!, దేవయానఃదేవప్రాపకుఁడవైన, యఃత్వమ్ఏ నీవు, ఉత్తమఃఉత్తముఁడవో, యేనాఏ వ్యాపారముచేత, సహస్రమ్సహస్ర దక్షిణాకమైన యజ్ఞమును, వహసివహించుచున్నావో,

యేన=ఏ వ్యాపారముచేత. సర్వవేదసమ్=సర్వస్వ దక్షిణాకమైన యజ్ఞమును, వహసి=నిర్వహించుచున్నావో, తేన=ఆ వ్యాపారముచేత, నః=మాయొక్క, ఇమం యజ్ఞమ్=ఈ యజ్ఞమును, వహ=నిర్వహించుము (దేవతలకు పొందించుము).

తాత్పర్యము: ఓ యగ్నీ! నీవు దేవ ప్రాపకుడ వగుటచే ఉత్తముడవు. అనఁగా హవిస్సును దేవతలకు చెందునట్లు చేయువాఁడవు కనుక ఉత్తముఁడవు. అట్టి నీవు సహస్ర దక్షిణాక యజ్ఞమును, సర్వస్వ దక్షిణాక యజ్ఞమును ఏ వ్యాపారముచే నిర్వహించుచున్నావో, ఆ వ్యాపారముచే మా యీ యజ్ఞమును దేవతలకు పొందించుము. ఇది షష్ఠ ఋక్కు.

12. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, త్వమ్=నీవు, ఉద్బుధ్యస్వ=మా విషయమున సావధానుఁడవు కమ్ము. ఏనమ్=ఈ యజమానుని, ప్రతి జాగృహి=ప్రతిదినము సావధానునిగాఁ జేయుము. అయమ్=ఈ యజమానుఁడు, చ=నీవును, (మిలిత్వా=కలసి,) ఇష్టాపూర్తే=శ్రౌత స్మార్త కర్మలను, సంసృజేథామ్=సంపాదింపుఁడు. హే యజమానః=ఓ యజమానుఁడా!, త్వా=నిన్ను, పితరమ్=పాలకునిగాను, యువానమ్=యౌవనోపేతునిగాను, పునః కృణ్వన్=మాటి మాటికి చేయుచు, అయమ్=ఈ అగ్ని, త్వయి=నీవు నిమిత్త మాత్రుఁడ వగుచుండఁగా, ఏతం తన్తుమ్=ఈ యజ్ఞ ప్రవాహమును, అన్వాతాంసీత్=అనుక్రమముగ సంపాదించుఁగాక.

తాత్పర్యము: ఓ అగ్నీ!, నీవు మా విషయమున సావధానుఁడవు కమ్ము. ఈ యజమానుని ప్రతిదినము జాగరూకుని చేయుము. ఈ యజమానుఁడు, నీవును కలసి శ్రౌత స్మార్త కర్మలను సంపాదించుఁడు. ఓ యజమానుఁడా! ఈ యగ్ని నిన్ను పాలకునిగాను, యౌవనోపేతునిగాను మాటి మాటికి చేయుచు నీవు నిమిత్త మాత్రుఁడ వగుచుండఁగా ఈ యజ్ఞ ప్రవాహమును అనుక్రమముగ సంపాదించుఁగాక. ఇది సప్తమ ఋక్కు.

13. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, అయమ్=ఇది, తే=నీకు, ఋత్వియః=ఇష్టకా చితిరూప ప్రదేశమైన, యోనిః=స్థానము. యతః=ఏ స్థానమునుండి, జాతః=పుట్టినవాఁడవై, అరోచథాః=ప్రకాశించితివో, తమ్=ఆ స్థానమును, జానన్=స్వకీయముగ తెలిసికొనుచు, ఆరోహ=అధిష్ఠించుము. అథా=అనంతరము, నః=మాకు, రయిమ్=ధనమును, వర్ధయా=వృద్ధి నొందించుము. అథా=అథ. వర్ధయా=వర్ధయ.

తాత్పర్యము: ఓ యగ్నీ! ఇష్టకా చితిరూపమైన ఈ ప్రదేశము నీకు స్థానము. నీవు ఈ ఇష్టకా చితిరూప ప్రదేశమునుండి పుట్టి ప్రకాశించినావు. ఈ స్థానమును స్వకీయముగా తెలిసికొనుచు అధిష్ఠించుము. అనంతరము మాకు ధనమును వృద్ధినొందించుము. ఇది అష్టమ ఋక్కు.

॥ తయోదశానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే సప్తమప్రపాఠకే చతుర్దశోఽనువాకః।

మూలము: [1]మమాగ్నే వరో విహవేష్వస్తు వయం త్వేన్ధానాస్తనువం పుషేమ। మహ్యం నమన్తాం ప్రదిశశ్చతస్రస్త్వయాఽధ్యక్షేణ పృతనా జయేమ। [2]మమ దేవా విహవే సన్తు సర్వ ఇన్ద్రావన్తో మరుతో విష్ణురగ్నిః। మమాన్తరిక్షమురు గోపమస్తు మహ్యం వాతః పవతాం కామే అస్మిన్। [3]మయి దేవా ద్రవిణమా యజన్తాం మయ్యాశీరస్తు మయి దేవహూతిః। దైవ్యా హోతారా వనిషన్త (ఇ)పూర్వేఽరిష్టాః స్యామ తనువా సువీరాః। [4]మహ్యం యజన్తు మమ యాని హవ్యాఽఽకూతిః సత్యా మనసో మే అస్తు। ఏనో మా ని గాం కతమచ్చనాహం విశ్వే దేవాసో అధి వోచతా మే। [5]దేవీః షడుర్వీరురు ణః కృణోత విశ్వే దేవాస ఇహ వీరయధ్వమ్। మా హాస్మహి ప్రజయా మా తనూభిర్మా రధామ ద్విషతే సోమ రాజన్। [6]అగ్నిర్మన్యుం ప్రతినుదన్నరాన్త్ (ఎ)అదబ్ధో గోపాః పరి పాహి నస్త్వమ్। ప్రత్యఞ్చో యన్తు నిగుతః పునస్తేఽమైషాం చిత్తం ప్రబుధా వి నేశత్। [7]ధాతా ధాతౄణాం భువనస్య యస్పతిర్దేవగ్ం సవితారమభిమాతిషాహమ్। ఇమం యజ్ఞమశ్వినోభా బృహస్పతిర్దేవాః పాన్తు యజమానం న్యర్థాత్। [8]ఉరువ్యచా నో మహిషః శర్మ యగ్ం సదస్మిన్వవే పురుహూతః పురుక్షు। స నః ప్రజాయై హర్యశ్చ మృడయేన్ద్ర మా (ఒ)నో రిరిషో మా వరూథా దాః। [9]యే నః సపత్నా అప తే భవన్త్విన్ద్రాగ్నిభ్యామవ బాధామహే తాన్। వసవో రుద్రా ఆదిత్యా

ఉపరిస్పృశం మోగ్రం చేత్తార మధిరాజ మక్రన్। [10]అర్వాఞ్చమిన్ద్ర మముతో హవామహే
యో గోజిద్ధనజిదశ్వజిద్యః। ఇమం నో యజ్ఞం విహవే జుషస్వాస్య కుర్మో హరివో
మేదినం త్వా ॥౪॥ (వనిష్ఠ పురస్తాన్మా త్రిచత్వారిగ్ంశచ్చ।

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే సప్తమ ప్రపాఠకే చతుర్దశోఽనువాకః।

వేదార్థదీపిక

అవతారిక: త్రయోదశానువాకమునందు పునశ్చితి చెప్పఁబడినది. ఈ చతుర్దశానువాకమునందు 'విహవ్య' నామకములైన ఇష్టకలు చెప్పఁబడుచున్నవి.

1. అర్థము: హే అగ్నే!=ఓ అగ్నీ!, విహవేషు=యజ్ఞములందు, యత్ వర్చః=ఏ ఫలము, (అస్తి=కలదో, తత్=అది,) మమ=నాకు, అస్తు=కలుగుఁగాక. వయమ్=ఋత్విగ్యజమానులమైన మేము, త్వా=నిన్ను, ఇన్ధానాః=ప్రజ్వలింపఁజేయుచున్నవారమై, తనువమ్=నీ శరీరమును, పుషిమ=పుష్టి కలదిగా చేయుచున్నాము. మహ్యమ్=యజమానుఁడనైన నాకొఱకు, చతస్రః ప్రదిశః=ప్రాచ్యాది ప్రకృష్ట దిశలు నాలుగు, సమన్తామ్=వశ్యములగుఁగాక. అధ్యక్షేణ=స్వామివైన, త్వయా=నీతో, (సహితాః వయమ్=కూడిన మేము,) వృతనాః=విరోధి సేనలను, జయేమ=జయింతుము.

తాత్పర్యము: ఓ అగ్నీ! యజ్ఞములందు ఏ ఫలము ఉండునో, ఆ ఫలము నాకు కలుగుఁగాక. ఋత్విగ్యజమానులమైన మేము నిన్ను ప్రజ్వలింపఁ జేయుచున్నవారమై నీ శరీరమును పుష్టి కలదిగా చేయుచున్నాము. యజమానుఁడనైన నాకు ప్రాచ్యాదులైన నాలుగు దిక్కులందలి జనులు స్వాధీను లగుదురు గాక. అధ్యక్షుఁడవైన నీతో కూడినవారమై మేము విరోధి సేనలను జయింతుము. ఈ అనువాకమునందలి పది ఋక్కులను పఠించుచు ఆగ్నీధ్రీయ హోత్రీయాది స్థానములందు కల్పసూత్రోక్త విధముగ 'విహవ్య' నామకములైన ఇష్టకలను ఉపధానము చేయవలెను. దీనికి సంబంధించిన విశేషములు పంచమ కాండమున చతుర్థ ప్రపాఠకమునందలి ఏకాదశానువాకమునందు వివరించఁబడును. ఇది ప్రథమ ఋక్కు.

2. అర్థము: ఇన్ద్రావన్తః=ఇంద్రునితో కూడిన, మరుతః=మరుద్గణములు, విష్ణుః=విష్ణువు, అగ్నిః=అగ్ని, సర్వే దేవాః=సర్వ దేవతలు, మమ=నాయొక్క, విహవే=యజ్ఞమునందు, సన్తు=ఉందురు గాక. ఇదమ్ ఉరు=ఈ విస్తీర్ణమైన అంతరిక్షము, మమ=నాకు, గోపమ్=రక్షకము, అస్తు=అగుఁగాక. అయం వాతః=ఈ వాయువు, మహ్యమ్=నాకొఱకు, అస్మిన్ కామే=ఈ యజ్ఞఫలము నిమిత్తమగుచుండఁగా, పవతామ్=సంచరించుఁగాక.

తాత్పర్యము: ఇంద్రునితో కూడిన మరుద్గణములు, విష్ణువు, అగ్ని, ఈ పర్వదేవతలు నా యజ్ఞమునందు ఉందురు గాక. ఈ విస్తీర్ణమైన అంతరిక్షము నాకు రక్షక మగుఁగాక. ఈ వాయువు నాకొఱకు యజ్ఞఫలమును సాధించుఁగాక. ఇది ద్వితీయ ఋక్కు.

3. అర్థము: దేవాఃఁదేవతలు, మయిఁయజమానుఁడనైన నాయందు, ధనమ్=ధనమును, ఆయజన్తామ్ఁఅంతటను సంపాదింతురు గాక. ఆశీఃఁకోరఁబడుచున్న ఫలము, మయి=యజమానుఁడనైన నాయందు, అస్తు=సిద్ధ మగుఁగాక. దేవహూతిఃఁదేవతల ఆహ్వానము, మయి, అస్తు. దైవ్యాఃహోతారఃఁదేవసంబంధులైన ఋత్విజులు, పూర్వేఁఅనాది సిద్ధులై, వనిష్ణన్తఁమా యజ్ఞమును బాగుగ సేవింతురు గాక. (వయమ్ఁమేము,) తనువాఁశరీరముచే, అరిష్టాఃఁహింసా రహితులమై, సువీరాఃఁశోభన పుత్ర యుక్తులము, స్యామఁఅగుదుము.

తాత్పర్యము: ఈ దేవతలు యజమానుఁడనైన నాకై ధనమును అంతటను సంపాదింతురు గాక. ఆశాస్యమాన ఫలము నా యందు సిద్ధ మగుఁగాక. దేవతాహ్వానము నాయందు అగుఁగాక. అనాది సిద్ధులైన దేవతల ఋత్విజులు మా యజ్ఞమును బాగుగ సేవింతురు గాక. మేమును శరీరముచే హింసా రహితులమై శోభన పుత్ర యుక్తులము అగుదుము. ఇది తృతీయ ఋక్కు.

4. అర్థము: యాని హవ్యా(ని)ఁఏ హవిస్సులు, మమఁనాకు, సన్తిఁకలవో, తాని సర్వాణిఁఆ సర్వ హవిస్సులను, మహ్యమ్ఁనాకొఱకు, దైవ్యాఃఁదేవతల ఋత్విజులు, యజన్తుఁయజింతురు గాక. మేఁనాయొక్క, మనసఃఆకూతిఃఁమనస్సంబంధమైన సంకల్పము, సత్యా అస్తుఁసత్య మగుఁగాక. అహమ్ఁనేను, కతమచ్చన ఏనఃఁఏ పాపమునైనను, మా నిగామ్ఁఏ మాత్రము పొందకుందును గాక. హే విశ్వే దేవాసఃఁఓ విశ్వేదేవత లారా!, మేఁనా నిమిత్తము, అధివోచతఁఆధిక్యమును చెప్పుఁడు.

తాత్పర్యము: దేవతల ఋత్విజులు నాకొఱకు నా హవిస్సులను యజింతురు గాక. నేను సంకల్పించిన అర్థము సిద్ధించుఁ గాక. నేను ఎటువంటి పాపమును పొందకుందును గాక. ఓ విశ్వేదేవతలారా! నా నిమిత్తము యజమా నులలో నా ఆధిక్యమును చెప్పుఁడు. ఇది చతుర్థ ఋక్కు.

5. అర్థము: హే షట్ ఊర్వీఃదేవీఃఁషట్సంఖ్యాకలైన ఓ ఊర్వీ నామక దేవతలారా!, నఃఁమాయొక్క, (ఇదమ్ఁఈ కర్మను,) ఊరుఁవిస్తీర్ణ మైనదిగ, కృణోతఁచేయుఁడు. హే విశ్వే దేవాసఃఁఓ విశ్వే దేవతలారా!, ఇహఁఈ కర్మయందు, వీరయధ్వమ్ఁవీరులు కండు. (వయమ్ఁమేము,) ప్రజయాఁపుత్రాది ప్రజచేత, మా హాస్మహిఁపరిత్యజింపఁబడ కుందుము గాక. తనూభిఃఁపుష్టి కల శరీరములచేత, మా హాస్మహిఁపరిత్యజింపఁ బడ కుందుము గాక. హే సోమ రాజన్!ఁఓ సోమరాజా!, ద్విషతేఁశత్రువుకొఱకు, మా రధామఁకార్యసిద్ధిని చేయము.

తాత్పర్యము: "షణ్ణోర్వీ రంహస స్పాన్తు ద్యౌశ్చ పృథివీ చాఽఽప ఔషధయ శ్చోర్కశ్చ సూనృతా చ" అని శాఖాంతర మునందలి అగ్న్యుపస్థానమునందు దివి, పృథివి, ఉదకములు, ఓషధులు, ఊర్కు, సూనృతము అను దేవతలు ఆఱుగురని చెప్పఁబడినది. ఓ ఊర్వీ నామక దేవతలారా! మా యీ కర్మను విస్తీర్ణము చేయుఁడు. ఓ విశ్వే దేవతలారా! ఈ కర్మయందు వీరులు కండు. విఘ్నమును పోఁగొట్టుఁడని అర్థము. మేము పుత్రాది సంతానముచేతను, పుష్టి కల శరీరములచేతను పరిత్యజింపఁబడ కుందుము గాక. ఓ సోమరాజా! విరోధికి కార్యసిద్ధిని చేయము. ఇది పంచమ ఋక్కు.

6. అర్థము: అగ్నిఃఁఈ అగ్ని, మన్యుమ్ఁశత్రువుల కోపమును, ప్రతినుదన్ఁనిరాకరించుము, పురస్తాత్ఁమా యెదుట, (గచ్ఛతుఁవెళ్లుఁగాక). హే అగ్నే!ఁఓ అగ్నీ!, త్వమ్ఁనీవు, అదబ్ధఃఁఎవనిచేతను తిరస్కరించఁబడని వాఁడవై, గోపాఃఁరక్షణ సమర్థుఁడ వగుచు, నఃఁమమ్ము, పరి పాహిఁఅంతటను పాలించుము. తేఁఆ శత్రువులు, ప్రత్యఞ్చఃఁవిముఖు లగుచు, నిగుతఃఁమిక్కిలి పలాయన పరులై, పునఃయన్తుఁమాటిమాటికి ఎచ్చటికో పోవుదురు గాక. ఏషామ్ఁఈ శత్రువులయొక్క, చిత్తమ్=అంతఃకరణము, ప్రబుధా అమా వినే శత్ఁప్రబోధముతో కూడ నశించుఁగాక.

తాత్పర్యము : ఈ అగ్ని విరోధుల కోపమును నిరాకరించుచు మా ముందఱ వెళ్ళుఁగాక. ఓ అగ్నీ! నీవు ఎవనిచేతను తిరస్కరించఁబడనివాఁడవై రక్షణ సమర్థుఁడ వగుచు మమ్ము అంతటను పాలించుము. నీ పాలనము ఉండఁగా ఆ విరోధులు విముఖు లగుచు అత్యంతము వలాయన పరులై మాటిమాటికి ఎచ్చటెచ్చటికో పోవుదురు గాక. ఈ విరోధుల అంతఃకరణము ప్రబోధముతో కూడ నశించుఁగాక. ఇది షష్ఠ ఋక్కు.

7. అర్థము: ధాతృణామ్=జగత్కర్తలైన దక్షప్రజాపత్యాదులకును, యః=ఎవఁడు, ధాతా=ప్రస్టయో, భువనస్య=లోకమునకు, పతిః=పాలకుఁడునో, (తథా=ఆ విధముగ,) అశ్వినా ఉభా(అశ్వినౌ ఉభౌ)=అశ్వినీ దేవత లుభయులు, బృహస్పతిః=బృహస్పతియు, ఏతే దేవాః=ఈ దేవతలు, దేవమ్=తత్తన్మంత్ర వ్యవహార యుక్తమును, సవితారమ్=మహాఫల జనకమును, అభిమాతిషాహమ్=పాప లక్షణ శత్రువును తిరస్కరించునదియునగు, నః=మాయొక్క, ఇమం యజ్ఞమ్=ఈ యజ్ఞమును, యజమానమ్=యజమానుని, న్యర్థాత్=ఫల వైగుణ్య లక్షణ వైయర్థ్యమునుండి, పాన్తు=రక్షింతురు గాక.

తాత్పర్యము: జగత్కర్తలైన దక్షప్రజాపత్యాదులకు కూడ ప్రస్టయు, లోకమునకు పాలకుఁడునైన దేవుఁడు, అశ్విన్యాది దేవతలును మా యీ యజ్ఞమును, యజమానుని ఫలవైగుణ్యమనెడి వైయర్థ్యమునుండి రక్షింతురు గాక. ఈ యజ్ఞము తత్తన్మంత్ర వ్యవహార యుక్తము. మహాఫల జనకము. పాప మనెడి శత్రువును తిరస్కరించునది. ఇది సప్తమ ఋక్కు.

8. అర్థము: ఉరువ్యచాః=అత్యంతము వ్యాప్తుఁడును, మహిషః=గొప్పవాఁడును, పురుహూతః=బహుయజమానులచే ఆహ్వానించఁబడువాఁడునగు ఇంద్రుఁడు, అస్మిన్ హవే=ఈ యజ్ఞమునందు, నః=మాకు, శర్మ=సుఖమును, యంసత్=ఒసఁగుగాక. పురుక్షు=బహుమంత్ర ప్రతిపాద్యుఁడవును, హర్యశ్వ=హరి నామకములైన అశ్వములు కలవాఁడవు నగు, హే ఇన్ద్రి!=ఓ ఇంద్రుఁడా!, ప్రజాయై=పుత్రాది ప్రజా సిద్ధికై, నః త్వమ్=ఆ నీవు, నః=మమ్ము, మృడయ=సుఖపెట్టుము. నః=మమ్ము, మా రీరిషః=హింసింపకుము. మా పరాదాః=తిరస్కరించకుము.

తాత్పర్యము: అత్యంత వ్యాప్తుఁడును, (బహు దేశాధిపతి అని యర్థము) శౌర్యాది గుణ సంపన్నుఁడునగు ఇంద్రుడు ఈ యజ్ఞమునందు మాకు సుఖము సొసఁగుఁ గాక. ఓ యింద్రా! నీవు బహు మంత్రములచే ప్రతిపాదించఁ బడుచున్నావు. హరి నామకములైన గుఱ్ఱములు కలవాఁడవు. అటువంటి నీవు పుత్రాది ప్రజ సిద్ధించుటకై మమ్ము సుఖపెట్టుము. మమ్ము హింసింపకుము. (తిరస్కరించకుము)

విశేషాంశములు: పురుభిః=బహుభిః యజమానైః, హూతః=ఆహూతః, పురుహూతః=బహు యజమానుటచే ఆహ్వానించఁబడినవాఁడు. పురుషు=బహుమన్త్రేషు, హ్రూయతే=శబ్ద్యతే=ప్రతిపాద్యతే ఇతి, పురుక్షుః, తస్య సంబుద్ధిః, పురుక్షు=బహు మంత్రములందు ప్రతిపాదించఁబడినవాఁడు, ఇంద్రుఁడు. ఉరువ్యచాః=అత్యన్తం వ్యాప్తః, బహుదేశాధిపతి రిత్యర్థః. ఇది అష్టమ ఋక్కు.

9. అర్థము: యే కేచిత్=ఏ కొందఱు, నః=మాకు, సపత్నాః=శత్రువులు, సన్తి=కలరో, తే=వారు, అవభవన్తు=అవనయ యుక్తులగుదురుగాక. వయమ్=మేము, తాన్=ఆ శత్రువులను, ఇన్ద్రాగ్నిభ్యామ్=ఇంద్రాగ్నులతో, సహితాః=కూడినవారమై, అవబాధామహై=సర్వథా బాధితులనుగా చేయుచున్నాము. వసవః=వసువులు, రుద్రాః=రుద్రులు, ఆదిత్యాః=ఆదిత్యులు, మా=నమ్ము, ఉపరిస్పృశమ్=ఉపరితన స్వర్గమును స్పృశించువానినిగాను, ఉగ్రమ్=శత్రుతిరస్కార క్షమునిగాను, చేత్తారమ్=అభిజ్ఞునిగాను, అధిరాజమ్=సర్వులకు అధిపతిగాను, అక్రన్=చేయుదురు గాక.

తాత్పర్యము: ఏ కొందఱు మాకు శత్రువులు కలరో, వారు అవనయ యుక్తు లగుదురు గాక. మేము ఇంద్రాగ్నులతో కూడినవారమై ఆ శత్రువులను అన్ని విధముల బాధితులనుగా చేయుచున్నాము. వసు రుద్రాదిత్య దేవతలు నన్ను ఉపరి భాగమునఁగల స్వర్గమును తాఁకువానినిగాను (స్వర్గమును పొందువానినిగాను), శత్రువులను తిరస్కరించుటకు సమర్థునిగాను, అభిజ్ఞునిగాను, సర్వాధిపతిగాను చేయుదురు గాక. ఇది నవమ ఋక్కు.

10. అర్థము: యఃఁ=ఏ ఇంద్రుఁడు, గోజిత్=పరకీయ గోవులను జయించువాఁడో, యఃఁ=ఏ ఇంద్రుఁడు, అశ్వజిత్=అశ్వములను జయించువాఁడో, తమ్=ఆ యింద్రుని, అముతఃఁ=ఈ యజ్ఞమువలన, అర్వాఞ్చమ్=మా కభిముఖముగ, హవామహే=ఆహ్వానించుచున్నాము. హే ఇన్ద్ర!=ఓ ఇంద్రుఁడా!, విహవే సతి=వివిధాహ్వానము ఉండఁగా, నఃఁ=మాయొక్క, ఇమం యజ్ఞమ్=ఈ యజ్ఞమును, జుషస్వ=సేవించుము. హే హరివఃఁ=ఓ ఇంద్రా!, త్వా=నిన్ను, అస్య=ఈ యజమానునకు, మేదినమ్=స్నేహితునిగా, కుర్మఃఁ=చేయుచున్నాము.

తాత్పర్యము: ఇంద్రుఁడు వరకీయములైన గోవులను, ధనములను, అశ్వములను జయించినవాఁడు. అట్టి యింద్రుని యజ్ఞ నిమిత్తముగ మా కభిముఖముగ ఆహ్వానించుచున్నాము. ఓ ఇంద్రా! వివిధాహ్వానము ననుసరించి మా యీ యజ్ఞమును సేవించుము. హరి నామకములైన అశ్వములు కల ఓ యింద్రా! నిన్ను యజమానునకు స్నేహితునిగా చేయుచున్నాము. ఇది దశమ ఋక్కు.

చతుర్థానువాకము సమాప్తము.

అథ చతుర్థకాణ్డే సప్తమప్రపాఠకే పఞ్చదశోఽనువాకః।

మూలము: [1]అగ్నేర్మన్వే ప్రథమస్య ప్రచేతసో యే పాఞ్చజన్యం బహవః సమిన్ధతే। విశ్వస్యాం విశి ప్రవివిశివాగ్ం సమీమహే స నో ముఞ్చన్త్వగ్ంహసః। [2]యస్యేదం ప్రాణన్నిమిష ద్యదేజతి యస్య జాతం జనమానం చ కేవలమ్। స్తోమ్యగ్నిం నాథితో జోహవీమి స నో ముఞ్చ న్త్వగ్ంహసః। [3]ఇన్ద్రస్య మన్యే ప్రథమస్య ప్రచేతసో వృత్రఘ్నః స్తోమా ఉప మాముపాగుః। యో దాశుషః సుకృతో హవముప గన్తా (౧)స నో ముఞ్చన్త్వగ్ంహసః। [4]యః సఙ్గ్రామం నయతి సం వశీ యుధే యః పుష్టాని సగ్ంసృజతి ప్రయాణి। స్తోమిన్ద్రం నాథితో జోహవీమి స నో ముఞ్చన్త్వగ్ంహసః। [5]మన్యే వాం మిత్రావరుణా తస్య విత్తగ్ం సత్యౌజసా దృగ్ంహణా యం నుదేథే। యా రాజానగ్ం సరథం యాథ ఉగ్రా తా నో ముఞ్చత మాగసః। [6]యో వాగ్ం రథ ఋజురశ్మిః సత్యధర్మా మిథు శ్చరన్త ముపయాతి దూషయన్। స్తోమి (అ) మిత్రావరుణా నాథితో జోహవీమి తా నో ముఞ్చత మాగసః। [7]వాయోః సవితు ర్విదథాని మన్మహే యావాత్మన్వ ద్బిభృతో యౌ చ రక్షతః। యౌ విశ్వస్య పరిభూ బభూవతుస్తౌ నో ముఞ్చత మాగసః। [8]ఉప శ్రేష్ఠా న ఆశిషో దేవయోర్ధర్మే అస్థిరన్। స్తోమి వాయుగ్ం సవితారం నాథితో జోహవీమి తా నో ముఞ్చత మాగసః। [9]రథీతమౌ రథీనామహ్న ఊతయే శుభం గమిష్ఠా సుయమేభిరశ్వైః। యయోః (౨)వాం దేవౌ దేవేష్వనిశిత మోజస్తౌ నో

ముళ్ళత మాగంసః। [10]యదయాతం వహతుగ్ం సూర్యాయా స్త్రిచక్రేణ సగ్ంసద మిచ్ఛమానౌ। స్తౌమి దేవా వశ్వినౌ నాథితో జోహవీమి తౌ నో ముళ్ళత మాగంసః। [11]మరుతాం మన్వే అధి నో బ్రువన్తు ప్రేమాం వాచం విశ్వామవన్తు విశ్వే। ఆశూన్తువే సుయమానూతయే తే నో ముళ్ళన్త్వేనంసః। [12]తిగ్మ మాయుధం వీడితగ్ం సహస్వద్విషగ్ం శర్ధః (ళ)పృతనాసు జిష్ణు। స్తౌమి దేవాన్మరుతో నాథితో జోహవీమి తే నో ముళ్ళన్త్వేనంసః। [13]దేవానాం మన్వే అధి నో బ్రువస్తు ప్రేమాం వాచం విశ్వామవన్తు విశ్వే। ఆశూన్తువే సుయమా నూతయే తే నో ముళ్ళన్త్వే నంసః। [14]యదిదం మాఒభిశోచతి పౌరుషేయేణ దైవ్యేన। స్తౌమి విశ్వాన్దేవా న్నాథితో జోహవీమి తే నో ముళ్ళన్త్వేనంసః। [15]అను నో ఒద్యానుమతిరను (ఽ)ఇదనుమతే త్వం [16]వైశ్వానరో న ఊత్యా పృష్టో దివి। [17]యే అప్రథేతా మమితేభి రోజోభిర్యే ప్రతిష్ఠే అభవతాం వసూనామ్। స్తౌమి ద్యావాపృథివీ నాథితో జోహవీమి తే నో ముళ్ళత మగ్ంహసః। [18]ఉర్వీ రోదసీ వరివః కృణోతం క్షేత్రస్య పత్నీ అధి నో బ్రూయాతమ్। స్తౌమి ద్యావాపృథివీ నాథితో జోహవీమి తే నో ముళ్ళత మగ్ంహసః। [19]యత్తే వయం పురుషత్రా యవిష్ఠా విద్వాగ్ంస శ్చకృమా కచ్చన (ఓ)ఆగః। కృధీ స్వస్మాగ్ం అదితే రనాగా వ్యేనాగ్ంసి శిశ్రథో విష్వగగ్నే। [20]యథా హ తద్వసవో గౌర్యం చిత్పది షితామముళ్ళతా యజత్రాః। ఏవా త్వ మస్మత్పq్రముళ్ళావ్యగ్ంహః ప్రాతార్యగ్నే ప్రతరాం న ఆయుః ॥ 2 ॥

(గన్తా దూషయన్త్సామి యయోః శర్ధోఽను మతిరను చన చతుస్త్రిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే సప్తమప్రపాఠకే పఞ్చదశోఽనువాకః ॥ ౧౫ ॥

అగ్నావిష్ణూ జ్యైష్ఠ్యగ్ం శం చోర్మాశ్మాచాగ్నిశ్చాగ్ంశుశ్చేధ్మశ్చాగ్నిశ్చ ఘర్మ గర్భాశ్చైకా
చ వాజో నోఽగ్నిం యునజ్మి మమాగ్నేఽగ్నేర్మన్వే పఞ్చదశ ॥ ౧౫ ॥

(అగ్నావిష్ణూ అగ్నిశ్చ వాజో నో అదబ్ధో గోపా ఏకాన్నచత్వారిగ్ంశత్ ॥ ౩౯ ॥

హరిః ఓమ్

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకే సప్తమః ప్రపాఠకః ॥ ౭ ॥

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం చతుర్థాష్టకః ॥ ౪ ॥

వేదార్థదీపిక

అవతారిక: చతుర్దశానువాకమునందు విహవ్య నామకములైన ఇష్టకలు చెప్పఁబడినవి. అంతటితో ఇష్టకా చయన మంత్రములు సమాప్తము లైనవి. పిమ్మట ఈ పంచదశానువాకమునందు అశ్వమేధ యాగమునకు సంబంధించిన యాజ్యానువాక్యలు చెప్పఁబడుచున్నవి. ఈ కాండమునుండి ఈ అనువాకము ఉత్కర్షింపఁజేయవలసినది.

1. అర్థము: పాఞ్చజన్యమ్=పంచవర్ణములవారికి హితుఁడైన, యమ్ అగ్నిమ్=ఏ అగ్నిని, బహవఃబహు యజమానులు, సమిన్ధతే=బాగుగ దీపింపఁజేయుచున్నారో, ప్రథమస్య=సృష్ట్యాదియందు ఉత్పన్నుఁడును, ప్రచేతసఃప్రకృష్ట జ్ఞానవంతుఁడునగు, (తస్య) అగ్నేః=ఆ అగ్నియొక్క, (మూర్తిమ్=మూర్తిని,) మన్వే=మనస్సుచే ధ్యానించుచున్నాను. విశ్వస్యాం విశి=సమస్త ప్రజయందు, ప్రవివిశివాంసమ్=జాఠరాగ్ని రూపమున ప్రవేశించియున్న ఆ యగ్నిని, ఈ మహే=పొందుచున్నాము. సఃఆ అగ్ని, నఃమమ్ము, అంహసఃపాపమునుండి, ముఞ్చతు=ముక్తులనుగాఁజేయుఁగాక.

తాత్పర్యము: బహుయజమానులు ప్రజ్వలింపఁజేయుచున్న అగ్నిమూర్తిని యజమానుఁడనైన నేను మనస్సుచే ధ్యానించుచున్నాను. ఆ యగ్ని పంచవర్ణముల వారికి హితుఁడు. సృష్ట్యాదియందు పుట్టినవాఁడు. ప్రకృష్ట జ్ఞానవంతుఁడు. సర్వ ప్రజలందు జాఠరాగ్ని రూపమున ప్రవేశించియున్న ఆ యగ్నిని మేము పొందుచున్నాము. ఆ యగ్ని మమ్ము పాపమునుండి విముక్తులను చేయుఁగాక. నిషాద వర్ణముతో కలసి పంచ వర్ణములని ('నిషాద పంచమా వర్ణాః') విద్యారణ్య భాష్యము. కనుక "చాతుర్వర్ణ్యం మయా సృష్ట" మనెడి గీతావచనమున కిది అనుకూలముగానే యున్నది. మృగాదేష్టియందు "అగ్నయేఽగ్ంహోముచేఽష్టాకపాలః" అని విధించఁబడిన దశహవిస్సులలోని ప్రథమ హవిస్సున కిది పురోనువాక్య. పఞ్చజనాఃనిషాద పఞ్చమాః వర్ణాః. పఞ్చజనేభ్యఃహితఃపాఞ్చజన్యఃతమ్ పాఞ్చజన్యమ్.

2. అర్థము: ప్రాణన్=శ్వాసోపేతమును, నిమిషత్=నిమేషోపేతమునైన, యత్ ఇదమ్=ఏ ఈ జగత్తు, ఏజతి=చేష్ట కల దగుచున్నదో, తత్=ఆ జగత్తు అంతయు, యస్య=ఏ అగ్నికి, అధీనమ్=అధీన మైనదో, జాతమ్=పుట్టి నదియు, జనమానం చ=పుట్టఁబోవునదియునగు జగత్తు అంతయు, కేవలమ్=వరనిరపేక్ష మగుచు, యస్య అధీనమి=ఏ అగ్నికి అధీన మైనదో, తమ్ అగ్నిమ్=ఆ అగ్నిని, స్తౌమి=స్తుతించుచున్నాను. నాథితఃఫల యాచ్ఞా యుక్తుఁడనైన, అహమ్=నేను, జోహవీమి=మఱల మఱల హోమము చేయుచున్నాను. సఃఆ అగ్ని, నఃమమ్ము, అంహసఃపాపమునుండి, ముఞ్చతు=విముక్తులను చేయుఁగాక.

తాత్పర్యము: శ్వాసతో కూడినదియు, ఱెప్పపాటుతో కూడినదియునైన జగత్తు అంతయు కదలిక కల దగుచు, అగ్నికి అధీన మైనది. పుట్టినదియు, పుట్టఁబోవునదియునగు జగత్తు అంతయు పరనిరపేక్ష మగుచు అగ్నికి స్వాధీన మైనది. ఆ అగ్నిని నేను స్తుతించుచున్నాను. ఫలమును యాచించుచున్న నేను మఱల మఱల హోమము చేయుచున్నాను. ఆ అగ్ని మమ్ము పాపమునుండి విముక్తులను చేయుఁగాక. ఇది పూర్వోక్త హవిస్సునకు యాజ్య. "హు=దానాదనయోః" యజ్‌లుకి లటి ఉత్తమ పురుషైకవచనే జోహవీమీతి రూపమ్. దానమ్=ప్రక్షేపః. జోహవీమి=మఱల మఱల హవిస్సు నుంచుచున్నానని అర్థము.

3. అర్థము: ప్రథమస్య=సృష్ట్యాదియందు పుట్టినవాఁడును, ప్రచేతసఃప్రకృష్ట జ్ఞానవంతుఁడునగు, ఇన్ద్రియస్య=ఇంద్రుని యొక్క, (మూర్తిమ్=మూర్తిని,) మన్యే=మనస్సుచే ధ్యానించుచున్నాను. వృత్రఘ్నేఃశత్రు ఘాతియైన, ఇన్ద్రియస్య=ఇంద్రునియొక్క, ఉప=సమీపమును, (ప్రాప్తాఃపొందిన,) స్తోమాఃస్తోత్రములు, మామ్=యజమానుఁడనైన నన్ను, ఉపాగుఃపొందినవి. యఃఏ ఇంద్రుఁడు, దాశుషఃహవిస్సు నొసఁగినవాఁడును, సుకృతఃబాగుగ కర్మ ననుష్ఠించినవాఁడునగు యజమానునియొక్క, హవమ్=ఆహ్వానమును, లేదా, యజ్ఞమును, ఉపగన్తాపొందఁగలఁడో, సఃఆ యింద్రుఁడు, నఃమమ్ము, అంహసఃపాపము నుండి, ముఞ్చతు=విముక్తులను చేయుఁగాక.

తాత్పర్యము: సృష్ట్యాదియందు పుట్టినవాఁడును, ప్రకృష్ట జ్ఞానవంతుఁడునైన ఇంద్రుని నేను మనస్సుచే ధ్యానించుచున్నాను. ఇంద్ర గుణ కథన వరములైన స్తోత్రములు నా జిహ్వయందు ఉన్నవి. ఈ యజమానుఁడు ఇంద్రునకు హవిస్సు నొసఁగువాఁడు. బాగుగ కర్మానుష్ఠానము చేసినవాఁడు. అట్టి యజమానుని ఆహ్వానమును, లేదా, యజ్ఞమును పొందునట్టి యింద్రుఁడు మమ్ము పాపమునుండి విముక్తులను చేయుఁగాక. "ఇన్ద్రాయాగ్నీహోముచ ఏకాదశకపాలః" అని విహితమైన హవిస్సునకు ఇది పురోనువాక్య.

4. అర్థము: యఃఏ ఇంద్రుఁడు, యుధేయుద్ధము చేయుటకొఱకు, వశీతన కధీనమైన పరివారముతో కూడినవాఁడై, సఙ్గ్రామమ్=యుద్ధదేశమును గూర్చి, సంనయతితన సేనను బాగుగ పొందించుచున్నాఁడో, యఃఏ ఇంద్రుఁడు, పుష్టానిసంపూర్ణములైన, త్రయాణిగవాశ్వపురుషరూపములైన మూఁడింటిని, సంసృజతియజమానునితో కలుపుచున్నాఁడో, తమ్ ఇన్ద్రమ్=ఆ ఇంద్రుని, స్తౌమి=స్తుతించుచున్నాను. "నాథితో జోహవీమి" ఇత్యాది వాక్యము రెండవ మంత్రమున వ్యాఖ్యానించఁబడినది.

తాత్పర్యము: ఇంద్రుఁడు యుద్ధము చేయుటకై తన యధీనములోఁగల పరివారముతో కూడి యుద్ధప్రదేశమునకు తన సేనను బాగుగ తీసికొనిపోవును. అతఁడు సంపూర్ణములైన గోవులను, అశ్వములను, పురుషులను యజమానునకు ఒసఁగును. అట్టి యింద్రుని స్తుతించుచున్నాను. శేషము రెండవ మంత్రమునందువలె గ్రాహ్యము. ఇది పూర్వోక్త హవిస్సునకు యాజ్య.

5. అర్థము: హే మిత్రావరుణా (ద్యౌ)=ఓ మిత్రావరుణ దేవతలారాఃలు, వామ్=మీయొక్క, (మూర్తిమ్=మూర్తిని,) మన్యే=మనస్సుచే ధ్యానించుచున్నాను. సత్యౌజసౌ=కృత్రిమము కాని బలము కలవారును, దృంహణా=స్తంభింపఁ

జేయుచున్నవారునగు, (యువామ్=మీరు,) యమ్=ఏ ఘా వైరిని, నిదధే=నిరాకరించుచున్నారో, తస్య=ఆ వైరియొక్క, విత్తమ్=దుష్టబుద్ధిని, (జానీతమ్=తెలిసికొనుఁడు). యా (యౌ)=ఏ మీ రుభయులు, రాజానమ్=దీప్తిమంతుఁడును, సరథమ్=రథసహితుఁడునగు ఆదిత్యుని, యాథ:=పొందుచున్నారో, ఉగ్రా(గ్రౌ)=అత్యంత తీక్ష్ణులైన, తా (తౌ)=ఆ మీ రుభయులు, న:=మమ్ము, ఆగస:=పాపమునుండి, ముఞ్చతమ్=విముక్తులను చేయుఁడు.

తాత్పర్యము: ఓ మిత్రావరుణ దేవతలారా! మీ మూర్తిని మనస్సుచే ధ్యానించుచున్నాను. మీరు కృత్రిమము కాని బలము కలవారు. స్తంభింపఁజేయువారు. అట్టివంటి మీరు నిరాకరించుచున్న శత్రువుయొక్క దుష్టబుద్ధిని తెలిసికొనుఁడు. మీరు లోకోపకారమునకై వర్షమును కురియించుటకొఱకు దీప్తిమంతుఁడును, రథసహితుఁడునగు ఆదిత్యు నొద్దకు పోవుచుందురు. అట్టి మీరు మమ్ము పాపమునుండి విముక్తులను చేయుఁడు. "మిత్రావరుణాభ్యా మాగోముగ్భ్యం వయస్యా" అని విహితమైన హవిస్సున కిది పురోనువాక్య.

6. అర్థము: హే మిత్రావరుణౌ=ఓ మిత్రావరుణ దేవతలారా!, వామ్=మీయొక్క, యఃరథ:=ఏ రథము, ఋజురశ్మి:=కుటిలము కాని పగ్గము కలదియు, సత్యధర్మా=వ్యర్థము కాని ధారణము (ధరించుట) కలదియు, భవతి=అగుచున్నదో, స:=ఆ రథము, మిథుశ్చర్కృమ్=అన్యాయకారియైన (మిథ్యాచారియైన) శత్రువును, దూషయన్=దూషించుచు, ఉపయాతి=పొందుచున్నది. తౌ, మిత్రావరుణౌ, స్తౌమి. నాధితఃజోహవీమి. తౌ, నఃఆగసఃముఞ్చతమ్. అర్థము పూర్వవత్తు.

తాత్పర్యము: ఓ మిత్రావరుణ దేవతలారా! మీ రథము కుటిలము కాని పగ్గము (త్రాడు) కలది. వ్యర్థము కాని ధారణము కలది. ఆ రథము మిథ్యాచారియైన శత్రువును బాధించుచు పొందుచున్నది. అట్టి మిత్రావరుణులను స్తుతించుచున్నాను. శేషము పూర్వవత్తు. పూర్వోక్త హవిస్సునకు ఇది యాజ్య.

7. అర్థము: వాయోఃవాయువుయొక్క, సవితుఃసవితయొక్క, విదథానిఅభిప్రాయ విశేషములను, మన్మహేతెలిసికొనుచున్నాము. యౌఏ వాయు సవితృ దేవతలు, ఆత్మన్వత్తమ శరీరమునువలె, బిభృతఃసర్వజగత్తును ధరించుచున్నారో, చమఱియు, యౌఏ వాయు సవితృ దేవతలు, రక్షతఃసర్వ జగత్తును రక్షించుచున్నారో. యౌఏ వాయు సవితలు, విశ్వస్యసర్వ జగత్తునకు, పరిభూఃబభూవతుఃఅంతటను వ్యాపకులయిరో, తౌఆ వాయు సవితృ దేవతలు, నఃమమ్ము, ఆగసఃపాపమునుండి, ముఞ్చతమ్విముక్తులను చేయుదురు గాక.

తాత్పర్యము: వాయు దేవునియొక్కయు, సవితృ దేవునియొక్కయు అభిప్రాయ విశేషములను తెలిసికొనుచున్నాము. ఆ వాయు సవితృ దేవతలు తమ శరీరమువలె సర్వ జగత్తును ధరించుచున్నారు. మఱియు పాలించుచున్నారు. ఇంకను వారు సర్వ జగత్తునందంతటను వ్యాపించియున్నారు. అట్టి వాయు సవితృ దేవతలు మమ్ము పాపమునుండి విముక్తులను చేయుదురు గాక. "వాయో సావిత్ర ఆగోముగ్భ్యం చరుఃఅని విహితమైన హవిస్సునకు ఇది పురోనువాక్య.

8. అర్థము: శ్రేష్ఠాఃప్రశస్తములైన, నఃమాయొక్క, ఆశిషఃఫలవిశేషములు, దేవయోఃవాయు సవితృ దేవతల సంబంధియైన, ధర్మేకర్మయందు, ఉప అస్థిరన్ఉపస్థితము లైనవి. వాయుమ్ఆ వాయువును, సవితారమ్సవితను, స్తౌమిస్తుతించుచున్నాను. నాధితఃఫల యాచ్ఞా యుక్తుఁడనైన నేను, జోహవీమిఆ వాయు సవితల నుద్దేశించి మఱల మఱల హోమము చేయుచున్నాను. తౌఆ వాయు సవితలు, నఃమమ్ము, ఆగసఃపాపమునుండి, ముఞ్చతమ్విముక్తులను చేయుదురు గాక.

తాత్పర్యము: శ్రేష్ఠములైన మా ఫల విశేషములు (కోరికలు) వాయు సవితృ దేవతల సంబంధియైన కర్మయందు ఉన్నవి. తదధీనములని అర్థము. అట్టి వాయు సవితలను స్తుతించుచున్నాను. ఫలమును యాచించుచున్న నేను ఆ వాయు సవితల నుద్దేశించి మఱల మఱల హోమము చేయుచున్నాను. వారు మమ్ము పాపమునుండి విముక్తులను చేయుదురు గాక. పూర్వోక్త హవిస్సునకు ఇది యాజ్య.

9. అర్థము: రథీనామ్=రథికులైన దేవతలలో, రథీతమౌ=అత్యంత రథికులును, సుయమేభిః=బాగుగ నియమించుటకు శక్యములైన, అశ్వైఃగుఱ్ఱములచే, క్షభమ్=సమీచీన దేశమును, గమిష్ఠౌ=అతిశయముగ పోవువారునగు అశ్వినీ దేవతలను, ఊతయే=రక్షణముకొఱకు, అహ్వే=ఆహ్వానించుచున్నాను. హే దేవౌ!=ఓ అశ్వినీ దేవతలారా!, దేవేషు=దేవతలలో, యయోః వామ్=ఏ మీయొక్క, అనిశితమ్ ఓజః=ఎవనిచేతను తీక్ష్ణముగా చేయఁబడలేదో, తౌ=ఆ అశ్వినీ దేవతలు, నః=మమ్ము, ఆగసః=పాపమునుండి, ముఞ్చతమ్=విముక్తులను చేయుదురు గాక.

తాత్పర్యము: అశ్వినీ దేవతలు దేవతలలోని రథికులలో గొప్ప రథికులు. వారు సమర్థములైన అశ్వములచే బాగుగ గమ్య ప్రదేశమును చేరువారు. వారి ఓజస్సు సహజముగనే తీక్ష్ణమైనది. ఆ అశ్వినీ దేవతలు మమ్ము పాపమునుండి విముక్తులను చేయుదురుగాక. "అశ్విభ్యా మాగోముగ్భ్యం ధానాః" అను శ్రుతిచే విహితమైన హవిస్సునకు ఇది పురోనువాక్య.

10. అర్థము: యత్=ఏ కారణమువలన, సూర్యాయాఃసూర్యపత్నియైన తమ తల్లికి, సంసదమ్=సద్భావ స్థానమును, ఇచ్ఛమానౌ=కోరుచున్న, అశ్వినౌ=అశ్వినీ దేవతలు, త్రిచక్రేణ=మూఁడు చక్రములు కల రథముచే, వహతుమ్=వహింపఁజేయుటకొఱకు (తీసికొనిపోవుటకై), అయాతమ్=(రథముపైని) వెళ్లిరో, తత్=ఆ కారణమువలన, (తథావిధౌ) దేవౌ=అటువంటి అశ్వినీ దేవతలను, స్తోమి=స్తుతించుచున్నాను. నాధితఃజోహవీమి. తౌ, నః, ఆగసః, ముఞ్చతమ్. అర్థము పూర్వవత్తు.

తాత్పర్యము: అశ్వినీ దేవతలు సూర్యపత్నియైన తమతల్లికి సద్భావ స్థానమును కోరుచున్నవారై మూఁడు చక్రముల రథముచే తీసికొనిపోవుటకై రథము మీఁద వెళ్ళిరి. కనుక ఆ అశ్వినీ దేవతలను స్తుతించుచున్నాను. ఫలమును యాచించుచున్నవాఁడనై వారి నుద్దేశించి మఱల హోమము చేయుచున్నాను. ఆ అశ్వినీ దేవతలు మమ్ము పాపమునుండి విముక్తులను చేయుదురు గాక. పూర్వోక్త హవిస్సునకు ఇది యాజ్య.

11. అర్థము: మరుతామ్=మరుత్సంజ్ఞకులైన దేవతలయొక్క, (మూర్తిమ్=మూర్తిని,) మన్వే=మనస్సుచే ధ్యానించుచున్నాను. తే=ఆ మరుద్దేవతలు, నఃమమ్ము, అధి బ్రువన్తు=అధికులనుగా చెప్పుదురు గాక. తే విశ్వే=ఆ దేవత లందఱు, ఇమాం వాచమ్=నా యీ ప్రార్థనా రూపమైన వాక్కును, విశ్వామ్=సమస్తమును. ప్రావన్తు=ప్రకర్షముగ రక్షింతురు గాక. ఆశూన్=శీఘ్రగాములును, సుయమాన్=బాగుగ నియామకులునగు మరుద్దేవతలను, ఊతయే=రక్షణముకొఱకు, హువే=ఆహ్వానించుచున్నాను. తే=వారు, నఃమమ్ము, ఏనసఃపాపమునుండి, ముఞ్చతమ్=విముక్తులను చేయుదురు గాక.

తాత్పర్యము: 'మరుత్' అను పేరు కల దేవతల మూర్తిని మనస్సుచే ధ్యానించుచున్నాను. వారు మమ్ము అధికులనుగా చెప్పుదురు గాక. ఆ మరుద్దేవత లందఱు కూడ నా యీ ప్రార్థనా రూపమైన వాక్కును సమస్తమును రక్షింతురు గాక. శీఘ్రగాములు, నియామకులునైన ఆ మరుత్తులను రక్షణముకొఱకు ఆహ్వానించుచున్నాను, వారు మమ్ము పాపమునుండి రక్షింతురు గాక. "మరుద్భ్య ఏనోముగ్భ్యఃసప్తకపాలఃఅను శ్రుతిచే విహిత మైన హవిస్సునకు ఇది పురోనువాక్య.

12. అర్థము: ఆయుధమ్=మరుద్దేవతల ఆయుధము, తిగ్మమ్=తీక్ష్ణమైనది. వీడితమ్=దృఢ మైనది. శర్ధః=బలము, నవస్వత్=ఇతరులను తిరస్కరించునది. దివ్యమ్=యథోచిత వ్యవహార యోగ్య మైనది. వృతనాసు=పరకీయ సేనలందు, జిష్ణు=జయశీల మైనది. మరుతః దేవాన్=ఆ మరుద్దేవతలను, స్తౌమి=స్తుతించుచున్నాను. నాథితః=ఫలమును యాచించువాఁడనై, జోహవీమి=మఱల మఱల హోమము చేయుచున్నాను. తే=ఆ మరుద్దేవతలు, నః, ఏనసః, ముఞ్చన్తు. అర్థము పూర్వోక్తము.

తాత్పర్యము: మరుద్దేవతల ఆయుధము తీక్ష్ణ మైనది. దృఢ మైనది. వారి బలము శత్రువులను తిరస్కరించు నట్టిది. వ్యవహార యోగ్య మైనది. కనుకనే పరకీయ సేనలందు జయశీల మైనది. కనుక అట్టి మరుద్దేవతలను స్తుతించుచున్నాను. శేషము పూర్వవత్తు. పూర్వోక్త హవిస్సునకు ఇది యాజ్య.

13. అర్థ తాత్పర్యములు: దేవానామ్=సర్వ దేవతలయొక్క, మూర్తిమ్=మూర్తిని, మన్వే=మనస్సుచే ధ్యానించుచున్నాను. శేషము 11 వ మంత్ర వ్యాఖ్యానమున చూడఁదగినది. "విశ్వేభ్యో దేవేభ్య ఏనోముగ్భ్యో ద్వాదశకపాలః" అను శ్రుతిచే విహితమైన హవిస్సునకు ఇది పురోనువాక్య. 10 వ మంత్రము మరుద్దేవతలకు పురోనువాక్య. ఇది సర్వ దేవతలకు పురోనువాక్య.

14. అర్థము: పౌరుషేయేణ=మనుష్య వ్యాపారముచేత, దైవ్యేన=దేవ వ్యాపారముచేత, యత్ ఇదమ్=ఏ యీ దుఃఖము, మా నన్ను, అభిశోచతి=అంతటను క్లేశపెట్టుచున్నదో, (తదవనోదనార్థమ్=ఆ దుఃఖమును పోఁగొట్టుటకై, విశ్వాన్ దేవాన్=సర్వదేవతలను, స్తౌమి=స్తుతించుచున్నాను. నాథితః=ఫలమును యాచించువాఁడనై, జోహవీమి=మఱల మఱల హోమము చేయుచున్నాను. తే=ఆ దేవత లందఱు, నః=మమ్ము, ఏనసః=పాపము నుండి, ముఞ్చన్తు=విముక్తులను చేయుదురు గాక.

తాత్పర్యము: మనుష్య ప్రయత్నమువలన, దేవ వ్యాపారమువలన నన్ను బాధించుచున్న దుఃఖమును పోఁగొట్టుకొనుటకై సర్వ దేవతలను స్తుతించుచున్నాను. శేషము పూర్వవత్తు. పూర్వోక్త హవిస్సునకు ఇది యాజ్య.

15. అర్థ తాత్పర్యములు: "అను నోఽద్యానుమతిః" అనునది, "అను నోఽద్యానుమతిర్యజ్ఞమ్" అను పురోనువాక్యకు ప్రతీక. "అన్విదనుమతే త్వమ్" అనునది "అన్విదనుమతే త్వం మన్యాసై" అను యాజ్యకు ప్రతీక. ఈ ఉభయము "ఇదం వామాస్యే హవిః" అనెడి అనువాకమునందు వ్యాఖ్యానించఁబడినది.

16. అర్థ తాత్పర్యములు: "వైశ్వానరో న ఊత్యా" అనునది "వైశ్వానరో న ఊత్యా ప్ర యాతు" అను పురోనువాక్యకు ప్రతీక. "పుష్టో దివి" అనునది "పుష్టో దివి పుష్టో అగ్నిః" అను యాజ్యకు ప్రతీక. ఈ ఉభయము "వైశ్వానర వ ఊత్యా" అనెడి అనువాకమునందు వ్యాఖ్యాతము. "అగ్నయే వైశ్వానరాయ ద్వాదశకపాలః" అను శ్రుతిచే విహితమైన హవిస్సునకు సంబంధించిన యాజ్యాపురోనువాక్యలకు ఇవి ప్రతీకలు.

17. అర్థము యే=ఏ ద్యావాభూములు, అమితేభిః=అపరిమితములైన, ఓజోభిః=బలములచే, ప్రథేతామ్=ప్రఖ్యాతములైనవో, యే=ఏ ద్యావాభూములు, వసూనామ్=ధనములకు, ప్రతిష్ఠే=ఆశ్రయములు, అభవతామ్=అయినవో, తే ద్యావాపృథివీ=ఆ ద్యావాభూములను, స్తౌమి=స్తుతించుచున్నాను. నాథితః=ఫలమును యాచించువాఁడనై, జోహవీమి=మఱల మఱల హోమము చేయుచున్నాను. తే=ఆ ద్యావాపృథువులు, నః=మమ్ము, అంహసః=పాపమునుండి, ముఞ్చతమ్=విముక్తులను చేయుఁగాక.

తాత్పర్యము: ద్యావాపృథువులు అపరిమిత బలము కలవిగా ప్రసిద్ధము లైనవి. మఱియు అవి ధనములకు ఆశ్రయము లైనవి. అట్టి ద్యావాపృథువులను స్తుతించుచున్నాను. ఆ ద్యావాభూములు మమ్ము పాపమునుండి విముక్తులను చేయుఁగాక. "ద్యావాపృథివీభ్యా మగ్ంహోముగ్భ్యాం ద్వికపాలః" అను శ్రుతిచే విహితమైన హవిస్సునకు ఇది పురోనువాక్య.

18. అర్థము: ఉర్వి–అత్యంత విస్తృతములైన, హే రోదసీ!–ఓ ద్యావాపృథువులారా!, పరివః–ధనమును, లేదా, పూజను, కృణోతమ్–చేయుఁడు. హే క్షేత్రస్య పత్నీ!–ఓ ద్యావాభూములారా!, నః–మమ్ము, అధి బ్రూయాతమ్–అధికులనుగా చెప్పుఁడు. తదర్థమ్–అందుకై, ద్యావాపృథివీ–ద్యావాభూములను, స్తౌమి–స్తుతించుచున్నాను. నాథితః–ఫలమును యాచించుచున్నవాఁడనై, జోహవీమి–మఱల మఱల హోమము చేయుచున్నాను. తే–ఆ ద్యావాభూములు, నః–మమ్ము, అంహసః–పాపమునుండి, ముఞ్చతమ్–విముక్తులను చేయుఁగాక.

తాత్పర్యము: అత్యంత విస్తృతములైన ఓ ద్యావాభూములారా! ధనమును, లేదా, పూజను చేయుఁడు. మమ్ము అధికులనుగా చెప్పుఁడు. అందుకై ద్యావాభూములను స్తుతించుచున్నాను. శేషము పూర్వవత్తు. పూర్వోక్త హవిస్సునకు ఇది యాజ్య.

19. అర్థము: హే యవిష్ఠ!–ఓ యువతముఁడవైన అగ్నీ!, వయమ్–మేము, అవిద్వాంసః–జ్ఞాన రహితులమగుచు, తే–నీయొక్క, పురుషత్రా–పురుషులందు, యత్ కచ్చన–ఏదియేని, ఆగః–అపరాధమును, చకృమా(మ)–చేసితిమో, అదితేః–అఖండనీయుఁడవైన నీకు, అస్మాన్–మమ్ము, అనాగాః–అపరాధ రహితులనుగా, నుకృధీ(ధి)–బాగుగా చేయుము. హే అగ్నే!–ఓ అగ్నీ!, ఏనాంసి–మా పాపములను, విష్వక్–అన్నివిధములచేత, విశ్రథః–విశేషముగ నశింపఁజేయుము.

తాత్పర్యము: యువతముఁడవైన ఓ యగ్నీ! మేము జ్ఞాన రహితులమై నీ పురుషులందు ఏదియేని అపరాధమును చేసినచో, మమ్ము నీకు అపరాధము చేయనివారినిగా సుష్ఠుగా చేయుము. మా పాపములను సర్వథా విశేషముగ పోఁగొట్టుము. ఇది స్విష్టకృదగ్నికి సంబంధించిన పురోనువాక్య.

20. అర్థము: యజత్రాః–యష్టవ్యులను, వసవః–జగన్నివాస హేతువులునగు, (అగ్నినసహితాః!–అగ్నితో కూడిన ఓ దేవతలారా!), పది సీతామ్–పాదమునందు బద్ధమైన, గౌర్యం చిత్–గౌరవర్ణము కల గోవును కూడ, అముఞ్చత–బంధమునుండి విడిపించితిరి. హే అగ్నే!–ఓ అగ్నీ!, తత్ యథా వ–ఏ ప్రకారము చేతనైతే ఆ బంధ మోచనము చేయఁబడినదో, ఏవా త్వమ్–ఈ విధముగానే నీవు కూడ, అస్మత్–మానుండి, వ్యంహః–వివిధమైన పాపమును, ప్రముఞ్చ–ప్రకర్షముగా విడిపించుము. నః–మాయొక్క, ఆయుః–ఆయువును, ప్రతరామ్ అత్యంతము అధిక మగునట్లుగా, ప్ర అతారి–సంపాదించుము.

తాత్పర్యము: ఓ దేవతలారా! మీరు యాగోద్దిష్టులుగా పూజింపఁదగినవారు. జగన్నివాస హేతువులు. అట్టి మీరు అగ్నితో కూడినవారై పాదబద్ధమైన గౌరవర్ణము కల గోవును ఆ బంధమునుండి విడిపించితిరి. ఆ గోవు బంధన స్థానమునందు తనను కట్టివైచిన త్రాటిని ఆక్రమించుటచే ఆ త్రాడు దాని పాదమునందు బద్ధమైనది. ఓ అగ్నీ! ఆ బంధము విముక్తము చేయఁబడిన విధముగనే నీవు కూడ మా సమీపమునుండి వివిధమైన పాపమును ప్రకర్షముగా పోఁగొట్టుము. మా ఆయువును అత్యంతము అధిక మగునట్లు సంపాదించుము. పూర్వోక్త స్విష్టకృదగ్నికి ఇది యాజ్య.

పంచదశానువాకము సమాప్తము.

సప్తమ ప్రపాఠకము సమాప్తము.

చతుర్థకాండము పరిసమాప్తము.

చతుర్థకాండ గత విషయ సమీక్ష

చతుర్థ కాండమునందు అగ్నిచయనమునకు అంగములైన మంత్రముల పాఠము చెప్పఁబడినది. ఈ కాండమునకు అగ్నికాండ మనెడి వ్యవహారము కలదు. అగ్న్యుత్పాదనము, అగ్నిధారణము మొదలగాఁగలవి అగ్నికి సంబంధించిన విశేషములే ఇందు అధికముగ చెప్పఁబడుటచే ఈ కాండమునకు అగ్నికాండ మనెడి నామ మేర్పడినది. ఇందు ఏడు ప్రపాఠకములు కలవు. వానిలోని ప్రథమ ప్రపాఠకమునందు వదునొకండు అనువాకము లున్నవి. ఆ వదునొకండు అనువాకములందు వరుసగా అభ్యాదానము, మృదాక్రాంతి, ఖననము, హరణము, ఉఖానిర్మాణము, సంస్కారము, సామిధేనులు, ఆప్రీనామక ప్రయాజ యాజ్యలు, అగ్న్యుత్పాదనము, అగ్నిధారణము, యాజ్యానువాక్యలు చెప్పఁబడినవి. ప్రథమానువాకమునందు అభ్యాదానము వర్ణించఁబడినది. అభ్రి యనఁగా భూమిని త్రవ్వుటకై ఉపయోగించునట్టి కొయ్యతో నిర్మించఁబడిన త్రవ్వుకోల యనెడి సాధన విశేషము. అట్టి అభ్రిని భూమిని త్రవ్వుటకై నిర్దిష్ట ప్రదేశమునకు తీసికొనివచ్చుట అభ్యాదాన మనఁబడును. ద్వాదశాహాది సత్రయాగములందు అగ్నిచయనమునందలి చీయమానాగ్ని యొక్క అపేక్ష కలదు. ఆ అగ్నిచయనముకొఱకు ఇచట ప్రథమమున 'యుఞ్జానః' ఇత్యాది సావిత్ర హోమ మంత్రము లెనిమిది ఆమ్నాతము లైనవి.

ద్వితీయానువాకమునందు మృదాక్రాంతి చెప్పఁబడినది. అగ్నిచయన కర్మయందు అగ్ని నుంచుట కవసరమైన ఉఖ యను పాత్రమును నిర్మించుటకు కావలసిన మట్టి కల ప్రదేశమును అశ్వముచే త్రొక్కించఁజేయుదురు. మృదాక్రాంతి యనఁగా అశ్వముచే మృత్తును ఆక్రమింపఁజేయుట యని అర్థము. మట్టిని త్రొక్కించుటకై అశ్వమును, అ తీసికొని రాఁబడు మట్టిని మోయుటకై గర్దభమును, ఋత్విగ్యజమానులు తమతోఁ గూడ ఆ ప్రదేశమునకుఁ గొనిపోవుట ఈ యనువాకమునందు వర్ణించఁబడినది. ద్వితీయానువాకమునందు మృత్ఖననము (మట్టిని త్రవ్వుట) వివరించఁబడినది. అగ్ని నుంచుట కాధారమైన ఉఖా పాత్రము మట్టితో నిర్మించఁబడుటచే ఆ మట్టి అగ్ని హేతువుగాను, అగ్ని హేతు వగుటవలన అగ్నిరూపముగాను వర్ణించఁబడుట ఒక విశేషము. చతుర్థానువాకమునందు మృదాహరణము (మట్టిని తెచ్చుట) వర్ణించఁబడినది. త్రవ్వి తీసిన మట్టిని కృష్ణాజినమునందు ఉంచి దానిని పట్టు త్రాడుతోఁ గాని, దర్భల త్రాడుతోఁ గాని మూటకట్టి చయన ప్రదేశమునకు తెచ్చుట ఈ యనువాకమునందలి ముఖ్యాంశము. పంచమానువాకమునందు ఉఖా నిర్మాణము చెప్పఁబడినది. పూర్వము చెప్పఁబడిన మట్టితో అగ్ని నుంచుటకు వీలుగా ఒక పాత్రమును నిర్మాణము చేయుదురు. ఉఖా పాత్రము చేయఁదగిన విధానము, పాత్రముయొక్క ఆకారాది విశేషములు ఇందు వివరముగ వర్ణించఁబడినవి.

షష్ఠానువాకమునందు ఉఖా సంస్కారము చెప్పఁబడినది. ఉఖా సంస్కార మనఁగా ఉఖకు అగ్ని సంస్కారము. మృణ్మయమైన ఉఖా పాత్రమును ప్రథమమున ధూమముచే సంస్కరించి పిమ్మట గార్హపత్యాగ్ని కగ్రభాగమున అవటమును త్రవ్వి అందు ఉఖాపాత్రము మంచి అగ్ని సంస్కారము చేయుట ఈ యనువాకమునందు చెప్పఁబడినది. సప్తమానువాకమునందు అగ్నిదేవతాకములైన పది సామిధేని ఋక్కులు ఆమ్నాతము లైనవి. ఈ సామిధేని ఋక్కులలో అగ్ని ప్రార్థనయే వివిధ రీతులుగ చేయఁబడినది. ఈ ఋక్కులు అగ్నిచయనాంగమైన పశువునకు సంబంధించినది. అష్టమానువాకమునందు ఆప్రీ నామకములైన ప్రయాజ యాజ్యలు చెప్పఁబడినవి. ప్రయాజ హోమముల కన్నింటికి సమిత్, తనూనపాత్ ఇత్యాది అగ్ని మూర్తులు దేవతలు. ఇవి పండ్రెండు హోమములు. పిమ్మట చయనాంగముగ పశువపా హోమము చేయఁబడును. నవమానువాకమునందు అగ్న్యుత్పాదన మభిహిత మైనది. ఆహవనీయాగ్నియందు దీక్షాహుతులను హోమము చేసి యనంతరము పూర్ణాహుతి కూడ చేయుదురు. ఆ తరువాత ఉఖా పాత్రము నాహవనీయాగ్నియందు ఉంచుటచే అందు అగ్నిదేవుఁడుత్పన్నుఁడగును.

దశమానువాకమునందు అగ్న్యాధారణము చెప్పఁబడినది. అరణ్యమునందు సహజముగ రాలి పడిన మేడి మొదలగు కాష్ఠములను అగ్న్యాయం దుంచి ఆ కాష్ఠములను భక్షించుమని అగ్నిదేవుని ఋత్విగ్యజమానులు ప్రార్థింతురు. ఈ ప్రకరణమునందు ప్రసంగవశమున గుప్త చోరులు, ప్రకట చోరులు మొదలగు చోరులలోని విశేషములు వివరించఁబడినవి. అగ్న్యాయందు పుల్లవెలఁగ, రావి, మేడి పుల్లలను (సమిధలను) అగ్న్యాయందు ఉంచుచు ఆ యా చోరులను దగ్ధము చేయు మని ఉఖయందలి అగ్నిని ప్రార్థించి అనంతరము యజమానుఁడు ఉఖాగ్నిని తీసికొని ఆ స్థానమునుండి లేచును. ఇదియే అగ్న్యాధారణము. ఏకాదశానువాకమునందు చాతుర్మాస్య గతమైన వైశ్వదేవ మనెడి ప్రథమ పర్వమునందు విహితములైన హవిస్సులకు యాజ్యా పురోనువాక్యలు చెప్పఁబడినవి.

ద్వితీయ ప్రపాఠకమునందు చయనార్థము దేవయజన గ్రహము విస్తరింపఁబడినది. ఈ ప్రపాఠకమున పదునొకండు అనువాకములు కలవు. ప్రథమానువాకమునందు ఆసందియందు ఉఖాగ్ని స్థాపనము చేయఁబడినది. ఈ సందర్భమున యజమానుఁడు (చయనకర్త) త్రివిక్రమునితో పోల్పఁబడుట విశేషము. ద్వితీయానువాకమునందలి పదునొకండు ఋక్కులచేత అగ్న్యుపస్థానము (అగ్నిని ప్రార్థించుట) చెప్పఁబడినది. తృతీయానువాకమునందు చయనము నిమిత్తము దేవయజన పరిగ్రహము చెప్పఁబడినది. అనఁగా ఉఖ్యాగ్నిని చయన ప్రదేశమునకుఁ గొనిపోవుట. చయనము చేయుటకై దేవయజన ప్రదేశమును గ్రహించుట యని భావము. ఈ యనువాకమున ఉఖ్యాగ్ని ఓషధులకు, అరణులకు, సర్వ ప్రాణులకు, ఉదకములకును పుత్రుఁడుగా వర్ణించఁబడినాఁడు. అగ్నిపైని ఏర్పడిన బూడిదను తీసివేయుట మొదలగు ప్రక్రియలు వివరించఁబడినవి.

చతుర్థానువాకమునందు గార్హపత్య చయనము చెప్పఁబడినది. అందుకై గార్హపత్య చితియొక్క స్థానమున వ్యామమాత్రమును, చతురస్రమునైన పరిమండలమును త్రవ్వుట, ఆ త్రవ్విన ప్రదేశమున ఇసుకను, ఊకను చల్లి ఆ రెండింటిని పరస్పరము కలుపుట, పిమ్మట ఆ చతురస్రాకార పరిమండలమునందు ఇష్టకోవధానము (ఇటుకల నుంచుట) అను విషయములు చెప్పఁబడినవి. పంచమానువాకమునందు ఆహవనీయ చయనమునకై భూమికర్షణము (భూమిని దున్నుట) చెప్పఁబడినది, అనంతరము గార్హపత్య చితియందు ఉఖ్యాగ్ని మంచుట, శిక్య పాశమునుండి ఉఖను విడఁదీయుట, నల్లని ఇటుకలను ఉపధానము చేయుట, గార్హపత్యాగ్నిని కాని, ఆహవనీయాగ్నిని కాని ప్రార్థించుట, మొదలగు నంశములు వివరించఁబడినవి.

షష్ఠానువాకమునందు ఆహవనీయ చయనమునకై ఓషధీవాపము (ఓషధులను నాటుట) చెప్పఁబడినది. ఈ సందర్భమున ఓషధులలోని భేదములు, వాని గుణ విశేషములు మొదలగు నంశములు విపులముగ వర్ణించఁబడినవి. సప్తమానువాకమునందు లోష్ట క్షేపాదికము చెప్పఁబడినది. ఆ హవనీయాగ్ని చయనమునకై భూమిని దున్నుట పూర్వము చెప్పఁబడగా, దున్నినపుడు ఆహవనీయాగ్ని క్షేత్రము నుండి వెలువల పడిన లోష్టములను (మట్టిగడ్డలను) మఱల నాహవనీయక్షేత్రమందు పడవేయవలెనని యర్థము. లోష్టక్షేపము=మట్టిగడ్డ నుంచుట. ఆఱు ఋక్కులను పఠించుచు అగ్నిచయన క్షేత్రమునందు ఇసుకను చల్లుట మఱల ఇచటఁ గూడ చెప్పఁబడినది. ఇట్లే ఆహవనీయ చితికి ఆయతనముగ గులకఱాల నుంచుట, ఇసుకను ప్రోగుచేయుటయుఁ జెప్పఁబడినవి.

అష్టమానువాకమునందు అశ్వాక్రమణము చెప్పఁబడినది. అనఁగా అశ్వముయొక్క దక్షిణ పాదముచే దర్భస్తంబమును త్రొక్కించుట, అశ్వపాదమునందు తామరాకును ఉత్తానముగా నుంచుట ఆ తామరాకుపైని ఒత్తిడి లేకుండునట్లు పురుషాకారముగ బంగారము నుంచుట మొదలగు విషయములు చెప్పఁబడినవి. నవమానువాకమునందు స్వయమాతృణ్ణాది నామకములైన ఇష్టకల ఉపధానము చెప్పఁబడినది. అగ్నిచయన కర్మయందు అగ్నికి నలుదిక్కులందు ఇష్టకలమ కల్పోక్తవిధముగ పఱచవలెను (ఉంచవలెను). ఆ యిష్టకలలో స్వయమాతృణ్ణము లనెడి ఇష్టకల నుపధానము ఇచట చెప్పఁబడినది. స్వతస్సిద్ధముగ రంధ్రములు గల ఇష్టక స్వయమాతృణ్ణ మనఁబడును. అష్టమానువాకమునందు పుష్కర పర్ణాదులను ఇష్టకలుగా భావన చేసి తదుపధానము చేయవలెనని చెప్పఁబడినది. 'దూర్వ, అషాఢ ఇత్యాది నామములు గల ఇష్టకలు కూడ ఉపధేయములుగా చెప్పఁబడినవి. పురుష శీర్షోపధానము కూడ ఈ యనువాకమున అభిహిత మైనది.

దశమానువాకమునందు అశ్వము, ఋషభము, వృష్టి (పొట్టేలు), బస్తము (మేకపోతు) మొదలగు వశువుల శిరస్సుల ఉపధానము, ఆ అశ్వాదులను ప్రార్థించుట మున్నగు విషయములు చెప్పబడినవి. ఏకాదశానువాకమునందు తత్తద్దేవతాక హవిస్సులకు సంబంధించిన యాజ్యా పురోనువాక్యలు చెప్పబడినవి.

తృతీయ ప్రపాఠకమునందు చయనమునకు సంబంధించిన చితిక్షేత్రము నిరూపించబడినది. తృతీయ ప్రపాఠకమునందు పదుమూడు అనువాకములు కలవు. అందు మొదటి పండ్రెండు అనువాకములలో పంచ చితులు నిరూపించబడినవి. ఆ చితులకు నాలుగు దిక్కులందు కల్పసూత్రోక్త విధముగ నియమిత సంఖ్యాకములైన అపాస్య నామకములు, ప్రాణభృన్నామకములు, అపానభృన్నామకములు, అశ్వినీ నామకములు, ఋతవ్య నామకములు, వయస్య నామకములు, బృహతీ నామకములు, అక్షయ్యాస్తోమీయ నామకములు, సృష్టి నామకములు, వ్యుష్టి నామకములు, అసపత్న నామకములు మొదలగు నిష్టకల ఉపధానము చెప్పబడినది. త్రయోదశానువాకమునందు యాజ్యా పురోనువాక్య లభిహితములైనవి. ఈ విధముగ తృతీయ ప్రపాఠకమునందు చయన కర్మకు సంబంధించిన పంచచితులు చెప్పబడినవి.

చతుర్థ ప్రపాఠకమునందు పంచమ చితియొక్క శేషభాగము సర్వము విధించబడినది. ఈ ప్రపాఠకమునందు పండ్రెండు అనువాకములు కలవు. అందు ప్రథమానువాకమున స్తోమభాగ నామకములైన యిష్టకలు విహితములైనవి. త్రివృదాది స్తోమ యుక్తములైన బహిష్పవమానాది స్తోత్రములను పొందునట్టి "రశ్మిరసి" త్యాది మంత్రములు స్తోమభాగము లనబడుచున్నవి. ఆ స్తోమ భాగాఖ్యములైన మంత్రములచే ఉపధేయములైన యిష్టకలు కూడ స్తోమభాగములగును. ద్వితీయానువాకమునందు నాకసత్ అను ఇష్టకల ఉపధాన మభిహిత మైనది. "రాజ్ఞ్యసి ప్రాచీ దిగ్వసవస్తే దేవాః ఇత్యాది నాకసదిష్టకోపధాన మంత్రములచే దేవతలు నాకమును (స్వర్గమును) పొందిరి కనుక ఈ మంత్రములు నాకసన్నామకములు లైనవి. నాకసన్నామక మంత్రములచే ఉపధేయములైన ఇష్టకలు కూడ నాకసన్నామకములైనవి.

తృతీయానువాకమునందు చోడ నామకములైన ఇష్టకల ఉపధానము చెప్పబడినవి. పూర్వానువాకమునందు చెప్పబడిన నాకస దిష్టకలపైని ఈ చోడ నామకేష్టకలనుపధానము చేయవలెను. "చూడ-సంవరణే" అను ధాతువునుండి పుట్టిన చోడ శబ్దమునకు సంవరణ మని యర్థము. నాకస దిష్టకల పైని రంధ్రము నాచ్ఛాదించునవి కనుక ఈ యిష్టకలకు చోడ నామ మేర్పడినది. చతుర్థానువాకమునందు ఛందో నామకములైన ఇష్టకల ఉపధాన మభిహిత మైనది. "అగ్నిర్మూర్ధా దివః" ఇత్యాది గాయత్ర్యాది ఛందో యుక్తములైన మంత్రములచే ఉపధేయములైన ఇష్టకలు కనుక ఇవి ఛందో నామకేష్టకలుగా వ్యవహరించబడుచున్నవి. పంచమానువాకమునందు సంయుజేష్టకోపధానము, కృత్తికేష్టకోపధానము చెప్పబడినవి. అంబ, దుల, నితత్ని, అభ్రయంతి, మేఘయంతి, వర్షయంతి, చుపుడీక అనునవి కృత్తికా దేవతల నామములు. అంబేత్యాది కృత్తికల స్వరూపముగా వర్ణించబడినవి కనుక ఇవి కృత్తికేష్టక లనబడుచున్నవి.

షష్ఠానువాకమునందు విశ్వజ్యోతి ర్నామకములైన ఇష్టకల ఉపధానము, వృష్టిసని నామకములైన ఇష్టకల ఉపధానము చెప్పబడినవి. ఈ యనువాకమునందలి మొదటి మూడు మంత్రములు విశ్వశబ్దోపేతము లగుటచే ఆ మంత్రములు విశ్వజ్యోతిషము లనబడుచున్నవి. విశ్వజ్యోతిర్నామక మంత్రములచే ఉపధేయములైన యిష్టకలు కూడ విశ్వజ్యోతిర్నామకములైనవి. వృష్టిసని శబ్దముతో గూడిన మంత్రములచే ఉపధేయములైన ఇష్టకలు కనుక ఇవి వృష్టిసని నామకములైనవి. ఈ వృష్టిసనీష్టకల నుపధానము చేయుటచే వర్షము కురియునని "పురోవాతసని రస్యభ్రసనిరసి" అను మంత్రము చెప్పినది. అయితే ఈ మంత్రము వృష్టిసనీష్టకను పురోవాతమును, మబ్బును, మెఱపును, ఉఱుమును, వర్షమును ఇచ్చు దానినిగా వర్ణించినది. వర్షపాతమునకు ముందుగా వాయువు వీచును. పిమ్మట ఆకాశము మేఘావృతమై మెఱపులతోను, ఉఱుములతోను వర్షము కురియును. కనుక ఈ యిష్టకకు వృష్టిసని నామ మేర్పడినది. ఇంకను ఈ అనువాకమునందు సంయానీష్టకోపధానము, ఆదిత్యేష్టకోపధానము, ఘృతేష్టకోపధానము, యశోదేష్టకోపధానము చెప్పబడినవి. ఆ యా ఉపధాన మంత్రములు ఆదిత్యాది శబ్దములతో కూడియుండుటచే ఆ యిష్టకలకు ఆదిత్యాది నామము లేర్పడినవి. ఘృతపిండములే (నేతిముద్దలే) ఇష్టకలుగా ఉపధానము చేయబడుటవలన అవి ఘృతేష్టక లనబడినవి.

సప్తమానువాకమునందు భూయస్కృదిష్టకలు, అగ్నిరూపేష్టకలు, ద్రవిణోదేష్టకలు, ఆయుష్యేష్టకలు, ఉపధేయములుగాఁ జెప్పఁబడినవి. బాహుల్యముఁను చేయు నిష్టకలు భూయస్కృదిష్టక లగుచున్నవి. అగ్నిరూపమున వర్ణించఁబడిన యిష్టకలు అగ్నిరూపేష్టక లగుచున్నవి. అయుశ్శబ్దోపేతములైన మంత్రములచే ఉపధేయము లైనవి కనుక ఆయుష్యేష్టకలని వ్యవహరించఁబడుచున్నవి. "యా వా అయావాః" ఇత్యాది మంత్రములచే ఋతవ్యేష్టకల నుపధానము చేయవలెను. ఈ మంత్రమునందలి యావాః అయావాః ఇత్యాది పదములు వసంత గ్రీష్మాది ఋతు వాచకములు కనుక వీనికి ఋతవ్యేష్టక లనెడి వ్యవహార మేర్పడినది. అష్టమానువాకమునందు ఇంద్రతనూ నామకేష్టకోపధానము చెప్పఁబడినది. ఈ యిష్టక యింద్రునియొక్క ఇదువదిరెండు తనువులు (స్వరూపములు)గా వర్ణింపఁబడుటవలన ఈ యిష్టకలు ఇంద్రతనూ నామకము లైనవి.

నవమానువాకమునందు యజ్ఞతనూ నామకేష్టకోపధాన మభిహిత మైనది. ఇచట యజ్ఞసంకల్పము మొదలు కొని యజ్ఞపరిసమాప్తి వఱకుఁగల యజ్ఞమునందలి ప్రతియొక దశావిశేషము ఒక్కొక్క యజ్ఞతనువుగా వివరించఁబడినది. ఆ దశలు ముప్పదిమూఁడు. యజ్ఞముయొక్క ఆ ముప్పదిమూఁడు దశారూపములైన తనువులుగా ఇష్టకలు వర్ణించఁబడుటవలన ఈ యిష్టకలు యజ్ఞతనూ నామకము లైనవి. దశమానువాకమునందు నక్షత్రేష్టకలు చెప్పఁబడినవి. నక్షత్ర శబ్దోపేతము లైన మంత్రములచే ఉపధేయములు కనుక ఇవి నక్షత్ర నామకము లైనవి. ఏకాదశానువాకమునందు మఱల ఋతవ్యేష్టకోపధానము చెప్పఁబడినది. సప్తమానువాకమునందు వసంతాది ఋతువాచకములైన 'యావాః' ఇత్యాది పదములతోఁ గూడిన మంత్రములచే ఉపధేయము లైనవి ఆ ఋతవ్యేష్టకలు. ఈ ఋతవ్యేష్టకలు "మధుశ్చ మాధవశ్చ వాసన్తికావృతూ" అను సాక్షాదృతు శబ్దములతో కూడిన మంత్రములచే ఉపధేయము లైనవి. మఱియు వీనిని ధేనువులుగా భావన చేయవలెనని చెప్పఁబడినది. ద్వాదశానువాకమునందు యాజ్యా పురోనువాక్య లభిహితములైనవి. ఈ చతుర్థ ప్రపాఠకమునందు అగ్నిచయనమునకు సంబంధించిన ఇష్టకా చితు లన్నియు సమాప్తము లైనవి.

పంచమ ప్రపాఠకమునందు చిత్యగ్నిహోమము చెప్పఁబడినది. ఈ ప్రపాఠకమునకు రుద్రాధ్యాయ మనియు, నమక మనియు వ్యవహారము కలదు. ఈ రుద్రాధ్యాయము కర్మప్రకరణమందు ఉండుటవలన దీనికి కర్మాంగత్వము కూడ కలదని అంగీకరించఁబడినది. దీనికి జ్ఞానహేతుత్వము కలదని ఉపనిషత్తులందు చెప్పఁబడినది. ఈ శతరుద్రీయమును జపించుటచే అమృతత్వము లభించునని బాబాలులు (మునులు) వక్కాణించియున్నారు. స్మృత్యాగమ పురాణములందు రుద్రాధ్యాయ ప్రశంస బహుముఖముగఁ జేయఁబడినది. ఈ విషయము రుద్రకల్పమందు విస్తరముగ అభిహిత మైనది. ఇది బహుళముగ నమశ్శబ్ద ఘటితమై యుండుటవలన దీనికి నమక మనెడి లౌకిక వ్యవహారము కలిగినది.

అగ్ని చయనమునకు సంబంధించిన చిత్యగ్నియందు "శతరుద్రీయం జుహోతి" ఇత్యాది కల్పసూత్రోక్త విధముగ "నమస్తే రుద్ర మన్యవే"ఇత్యాదులైన అనువాకములను పఠించుచు హోమము చేయవలెను. శివుడు అష్టమూర్తి. ఆ అష్టమూర్తులలో అగ్నికూడ ఒక మూర్తి. అనఁగా శివునియొక్క మూర్తులలో ఒక మూర్తియైన చిత్యగ్నియందు ఈ ఋగ్యజూరూప మంత్రములను పఠించుచు హోమము చేయవలెనని యర్థము. ఈ శతరుద్రీయమందు పదునొకండు అనువాకములు కలవు. అందు ప్రథమానువాకమున పదునైదు ఋక్కులు కలవు. "రుద్రో వా ఏష యదగ్నిః" అను శ్రుతి అగ్నిరుద్రుఁడే యని చెప్పుచున్నది. ఆ అగ్నిరూపుఁడైన రుద్రునకు హింసకమైన శరీరము ఒకటి, అనుగ్రహించు శరీరము మఱొకటియుఁ గలవు. అనుగ్రహించు శరీరమే శాంతము. ఇది అఘోరము. అనఁగా హింసించునట్టిది కానిది. మఱియు హింసా రూప పాపమును (అనిష్టమును) ప్రకాశింపఁజేయునట్టిది కానిది. ఓ రుద్ర దేవా! నీ తనువు శివ. అఘోర. మఱియు అపాపకాశిని. ఓ గిరంతుఁడవైన శివా! ఆ శివతమయైన తనువును ప్రకాశింపఁజేసి నన్ను సుఖవంతుని చేయుమని "యా తే రుద్ర శివా తనూ రఘోరాఽపాపకాశినీ" అను తృతీయ ఋక్కు చెప్పుచున్నది.

ఈ శతరుద్రీయ ప్రథమానువాకమునందు భగవంతుఁడైన రుద్రదేవునియొక్క ప్రధాన తనువును గుఱించి బహువిధములుగ ప్రశంస చేయఁబడినది. జగన్నిర్వాహ హేతువులైన ఆ రుద్రదేవుని లీలావిగ్రహములు ఎనిమిది అనువాకములచే ప్రశంసించఁబడినవి. ఈ యెనిమిది అనువాకములందుఁ గల మంత్రము లన్నియు యజుస్సులే. ఉభయతో నమస్కార

ములు, అన్యతరతో నమస్కారములు అని అవి రెండు విధములుగా నున్నవి. అనఁగా యజుస్సుయొక్క ఆద్యంతములందు 'నమ' శబ్దము కలిగి యున్నవి ఉభయతో నమస్కారములు. "నమో హిరణ్యబాహవే సేనాన్యే దిశాం చ పతయే నమః" ఇత్యాదికము లందు కుదాహరణములు. ఆదియందుఁగాని, అంతమునందుఁ గాని 'నమః' శబ్దము కలిగి యున్నవి అన్యతరతో నమస్కారములు. ఈ యెనిమిది అనువాకములలోఁ గల ప్రతియొక యజుస్సు ఈ ఉదాహరించఁబడిన యజుస్సు వలె నమస్కారాదికము, నమస్కారాంతమునై యున్నది. మిగిలిన అయిదు అనువాకములలోఁ గల ప్రతి యజుస్సు నమస్కారాదికమై యున్నది. ఈ ద్వితీయానువాకమునందు వదుమూఁడు యజుస్సులు కలవు. ఈ వదుమూఁడు యజుస్సులలో నమ శబ్దాదికములైన వాక్యములలో సాధారణముగ రెండేసి విశేషములతోను, 'నమ' శబ్దాంతములలో ఒక్కొక్క విశేషముతోను రుద్రుని వర్ణించుట విశేషము.

తృతీయానువాకమునందు వదునేడు యజుస్సు లున్నవి. వానిలో పండ్రెండు యజుస్సులు అస్పష్టార్థములు, అయిదు యజుస్సులు స్పష్టార్థములును కలవు. అస్పష్టార్థము అనఁగా- లక్ష్యార్థము ప్రధానముగాఁ గల వనియర్థము ఉదా:- "నమః కపర్దినే క్షయతే నమః"। -రుద్రుఁడు శిఖరమువంటివాఁడు (ప్రధానభూతుఁడు). ఖడ్గహస్తుఁడు. అట్టి రుద్రునకు నమస్కారము. గుప్త చోరులకు పాలకుఁడైన రుద్రునకు నమస్కారము. రుద్రుఁడు లీలచే నటనచే ఆ యా వేషమును ధరించుచుండును. అతఁడు సర్వజగత్స్వరూపుఁడు, కనుక ఎవరు ఎచ్చట ఏ విధముగ పంచరించుచుందురో, అచ్చట ఆ విధముగ రుద్రుఁడు వర్తించుచుండును. కావున రుద్రునకు జగత్స్వరూపత్వము నను సంధానము చేయుటకు మంత్రములచే ఇట్లు చెప్పఁబడుచుండెను.

రుద్రుఁడు స్తేనాదుల శరీరములందు జీవ రూపముతోను, ఈశ్వర రూపముతోను, రెండు విధములుగ వర్తించుచుండును. అచట జీవరూపము స్తేనాది శబ్దములకు వాచ్యార్థము. ఆ యర్థమే కాస్త్రములందు నిందించఁబడినది. ఇఁక ఈశ్వర రూపము ఏది కలదో, అది స్తేనాది శబ్దములచే లక్షణచే చెప్పఁబడుచున్నది. అనఁగా ఉపలక్షించఁబడుచున్నది. తదనుసంధానము పాపక్షయ హేతువుగా పరమ పురుషార్థమని లక్ష్యార్థ వివక్షచే మంత్రములందు లౌకిక శబ్దములు ప్రయుక్తములైనవి. "శాఖాగ్రే చన్ద్రమాः" శాఖాగ్రమున చంద్రుఁడు అను వాక్యమునందలి ఉపలక్షక వాచ్యార్థము ద్వారా లక్ష్యార్థము సామాన్యులు కూడ శీఘ్రముగ బాగుగ తెలిసికొనుటకు సాధ్యమగును. అందువలన లక్ష్యార్థమే వివక్ష చేయవలసియున్నను, సుఖముగ తెలిసికొనుటకై ముఖ్యార్థ వాచక శబ్దములు ప్రయోక్తవ్యములు.

తృతీయానువాకమునందు చెప్పఁబడిన ఉభయతో నమస్కారములైన యజుస్సులకంటె భిన్నములైన మఱికొన్ని ఉభయతో నమస్కారములైన యజుస్సులు చతుర్థానువాకమునందు చెప్పఁబడినవి. ద్వితీయానువాకమునందు లీలార్థ దేవతామూర్తి ప్రధానముగ స్తుతి చేయఁబడినది. తృతీయానువాకమునందు చోరమూర్తి ప్రధానముగ స్తుతింపఁబడినది. చతుర్థానువాకమునందు నానాజాతిమూర్తి ప్రధానముగ స్తుతి చేయఁబడినది. (ఉదాహరణమునకు 255, 258 పుటలను చూడుఁడు.) పంచమానువాకము మొదలుకొని నవమానువాకాంతము వఱకుఁ గల అనువాకములందు నమస్కారోపక్రమ రూపములైన యజుస్సు లామ్నాతములైనవి. పంచమానువాకమునందు వదునైదు యజుస్సులు చెప్పఁబడినవి. షష్ఠానువాకమునందు పదునైదు యజుస్సులు, సప్తమానువాకమునందు పదునాఱు యజుస్సులు, అష్టమానువాకమునందు వదునేడు యజుస్సులు, నవమానువాకమునందు వందొమ్మిది యజుస్సులును అటువంటివే చెప్పఁబడినవి.

ద్వితీయానువాకము మొదలుకొని నవమానువాకాంతము వఱకు ఉభయతో నమస్కారములు, అన్యతో నమస్కారములునైన వివిధ యజుస్సు లభిహితములైనవి. దశమానువాకమునందు ఋగ్రూపములైన మంత్రములు చెప్పఁబడినవి. ఈ ఋక్కులు వదునొకండు. ఏకాదశానువాకమునందు వది ఋక్కులు, మూఁడు యజుస్సులును ఆమ్నాతములైనవి. ఈ దశమైకాదశానువాకములందు వివిధ రుద్రమూర్తులు స్తుతించఁబడినవి. ఏకాదశానువాకముతో రుద్రాధ్యాయము సమాప్తమైనది.

షష్ఠ ప్రపాఠకమునందు తొమ్మిది అనువాకములు కలవు. చతుర్థ ప్రపాఠకముతో అగ్నిచయన కర్మకు సంబంధించిన చితి పూర్తి అయిన పిమ్మట పంచమ ప్రపాఠకమున రుద్రహోమము వర్ణించఁబడినది. షష్ఠ ప్రపాఠకమున మొదటి అయిదు అనువాకములందు పరిషేచనాదులైన అగ్ని సంస్కారములు చెప్పఁబడినవి. శేషభాగము అశ్వమేధమునకు సంబంధించిన మంత్రము లామ్నాతము లైనవి. ఇందు ప్రథమానువాకమున పరిషేచనాదిక మభిహిత మైనది. ద్వితీయానువాకమునందు సూక్తములచేఁజేయు హోమములు చెప్పఁబడినవి. ఇందుఁ గల రెండు సూక్తములందును ఎనిమిదేసి ఋక్కులున్నవి. ఈ సూక్తములచేత రెండు ఆహుతులను హోమము చేయవలెను. స్రుచములోనికి వదునాఱు మారులు ఆజ్యమును తీసికొని హోమము చేయవలెను. ఈ హోమములు వైశ్వకర్మణ నామకములు. తృతీయానువాకమునందు అగ్ని ప్రణయనము, చతుర్థానువాకమునందు అప్రతిరథ సూక్తము, పంచమానువాకమునఁదు అగ్నిస్థాపనమును చెప్పఁబడినవి. మఱియు చిత్యారోహణాదులు, మారుత హోమాంతములులైన అగ్నిచయన కర్మయొక్క అంగవిశేషములు చెప్పఁబడినవి.

షష్ఠానువాకమునందు అశ్వమేధ కర్తకు సంబంధించిన రథ సజ్జీకరణము, కవచ స్వీకారము మొదలగు అంగము లభిహితము లైనవి. ఈ విషయమునకు అగ్నిప్రకరణమునందు సంబంధము లేదు కనుక దీనికి అశ్వమేధ ప్రకరణమునందు సంబంధము చూడఁదగినది. ఈ పాఠము ఇచట కేవలము అధ్యయనముకొఱకే ఆమ్నాత మైనది. సప్తమాద్యనువాక త్రయమునందు అశ్వమేధ యాగమునకు సంబంధించిన హోమము, అశ్వస్తోమీయ మంత్రములును అభిహితము లైనవి. అశ్వస్తోమ మనఁగా అశ్వస్తోత్రము. అశ్వస్తోమ ప్రతిపాదక మంత్రములు అశ్వస్తోమీయము అనఁబడుచున్నవి. అనువాక భేదము సాంప్రదాయికమని చెప్పవలెను. లేదా– యజ్ఞసంయుక్తములు కాని ప్రయోగములందు మంత్రభేదముకొఱకు వివక్షిత మైనదని గ్రహించవలెను.

సప్తమ ప్రపాఠకమునందు గల పదునొకండు అనువాకములచేతను అగ్ని విష్ణు దేవతల నుద్దేశించి వసుధారా హోమము చెప్పఁబడినది. ఇందలి ఏకాదశానువాకములలో "అగ్నావిష్ణూ సజోషసేమా వర్ధన్తు వాం గిరః" అనునది ప్రథమ మంత్రము. ఈ మంత్రము నుచ్చరించుచు ఔదుంబరి స్రుచములోనికి నాలుగు మారులు అజ్యమును తీసికొనవలెను. పిమ్మట "వాజశ్చ మే ప్రసవశ్చ మే" ఇత్యాదికము ద్వితీయ మంత్రము. ఇది ఏకాదశానువాకాంతముతో సమాప్త మగును. ఈ యేకాదశానువాకములను పఠించుచు అవిచ్ఛిన్నముగ హోమము చేయవలెను. అనువాక భేదము మాత్రము యజ్ఞభిన్న మైన కర్మయందు వేఱు వేఱు మంత్రములుగా అనుష్ఠేయములు కనుక ఉపపన్న మగును. ప్రతి వాక్యమునందు 'చ మే' అను నక్షరములు ఆవృత్తము లగుచుండుట వలన ఈ ప్రపాఠమునకు చమక మనెడి లౌకిక వ్యవహార మేర్పడినది. ఓ అగ్నావిష్ణు దేవతలారా! మీరు ఉభయులు సమాన ప్రీతి కలవారై ధనములతోను, అన్నములతోను వచ్చి నాకు వాజాదులను సమకూర్చవలసినదని అగ్నిచయనకర్త అగ్ని విష్ణులను ప్రార్థించుట ఇందలి సారాంశము. ఈ మంత్రముచే చేయు హోమము వసుధారా హోమముగాఁ బెర్కొనఁబడినది.

ద్వాదశానువాకమునందు వాజప్రసవీయ మభిహిత మైనది. గ్రామ్యములైన ఓషధులను ఏడింటిని, ఆరణ్యములైన ఓషధులను ఏడింటిని ద్రవరూపమున అన్నములుగాఁ జేసి ఔదుంబర స్రువముతో "వాజస్యేమం ప్రసవఃసుషువే" అను మంత్రములను పఠించుచు గ్రామ్యౌషధులను హోమము చేసి అనంతరము ఆరణ్యౌషధులను "వాజో నఃసప్త" ఇత్యాదులైన ఈ ద్వాదశానువాకోక్తములైన మంత్రములను పఠించుచు హోమము చేయవలెను. గ్రామ్యౌషధి హోమ మంత్రములు ప్రథమకాండమునందలి సప్తమ ప్రపాఠకములోని దశమానువాకమునం దామ్నాతము లైనవి. వేఱు (వెదురు), శ్యామాక, జర్తిల, గవీధుక, గార్ముతాది ధాన్యములు ఆరణ్యములు. త్రయోదశానువాకమునందు పునశ్చితి చెప్పఁబడినది. చతుర్దశానువాకమునందు విహవ్య నామకములైన ఇష్టకల ఉపధాన మభిహిత మైనది. ఈ యిష్టకలు ఆగ్నీధ్రీయాది దిష్ణియము లందు (స్థానములందు) ఉపధానము చేయఁబడును. దీనితో ఇష్టకా చయన మంత్రములు సమాప్తము లైనవి. పంచదశానువాకమునందు అశ్వమేధ యాగమునకు సంబంధించిన యాజ్యానువాక్యలు చెప్పఁబడినవి. అనఁగా ఆ యా హవిస్సులకు సంబంధించిన యాజ్యా పురోనువాక్యలు చెప్పఁబడివి. ఇష్టకోపధాన మంత్రములు ఆ యా ఇష్టకలు బహువిధ మహిమ కలవిగా వర్ణించుట గమనార్హము.

చతుర్థకాండ గత విషయ సమీక్ష సమాప్తము.

తప్పు ఒప్పుల పట్టిక

	తప్పు		ఒప్పు	పుట — పంక్తి
1.	వ్రమము	—	క్రమము	12 — 15
2.	మొలఁచు	—	మొలచు	14 — 5
3.	జాతవేద	—	జాతవేదః	45 — 24
4.	ఇచ్చుటకు	—	ఇచ్ఛటకు	52 — 19
5.	సౌషవము	—	సౌష్ఠవము	70 — 21
6.	జఃనా	—	జనాఃు	108 — 21
7.	చేయ	—	జేయ	124 — 24
8.	రుక్మాద్యుప ధానము	—	పురుషశీర్షాద్యుప ధానము	127 — 1
9.	ఋక్కులచీ	—	ఋక్కులచే	162 — 10
10.	మనుష	—	మనుష్య	171 — 23
11.	ఋక్కుల	—	ఋత్విక్కుల	205 — 22
12.	ఉపధానము	—	ఉపధానము	214 — 4
13.	శ్వరూపులు	—	స్వరూపులు	257 — 9
14.	అరమునందే	—	అర్థమునందే	260 — 7
15.	విశిష్టయగుచు	—	విశిష్టమగుచు	301 — 36
16.	అనుషించిరి	—	అనుష్ఠించిరి	372 — 27
17.	విహవా	—	విహవ్యా	377 — 1
18.	విహవా	—	విహవ్యా	379 — 1